మాసపత్రికలు

ఆరాధన

1955



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి, జ్ఞాన, ధర్మ ప్రచారార్ధం మహానుభావులైన శ్రీ డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన మాసపత్రికలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు.వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. ఈ మాసపత్రికలు క్రొత్తవా లేక పాతవా? అని చూడకుండ, అందులోగల రత్నాలలాంటి విషయాలను తెలుసుకోవటానికి ప్రయత్నం చేయగలరు అని మనవిచేసుకొంటున్నాము..

ఈ మాసపత్రికలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా వెబ్ సైట్: http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా వారి వెబ్ సైట్

http://www.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

हिरण्मयेन पात्रेण सत्यस्यापिहितं मुखम् ।
तत् त्वं पूषन्नपावृणु सत्यधर्माय दृष्टये ॥

Under a golden brilliance the face of Ttuth lies hidden. Do Thou, O protector, withdraw this cover, that I, devoted to Truth alone, may realise it.

ĀRĀDHANA

आनन्दरूपं
अमृतं
यद्विभाति

l. I FEBRUARY, 1955 No. 1

समानो मन्त्रस्समितिस्समानी ।
समानं मनस्सह चित्तमेषाम् ॥

Rig Veda. X. 191-3.

Common be your prayer.
Common be your end;
Common be your purpose.
Common be your deliberation.

समानी व आकूतिस्समाना हृदयानि वः ।
समानमस्तु वो मनो यथा वस्सुसहासति ॥

Rig Veda X. 191-4

Common be your desires;
Unified be your hearts.
United be your intentions.
Perfect be the union amongst you.

सर्गस्थितिप्रलयहेतुमचिन्त्यशक्तिं
विश्वेश्वरं विदितविश्वमनन्तमूर्तिम् ।
निर्मुक्तबन्धनमपारसुखाम्बुराशिं
श्रीवल्लभं विमलबोधघनं नमामि ॥

I bow down to that Pure Consciousness, an ocean of Uulimited happiness, which is Vishnu, the beloved of Sri, the all-knowing Lord of the Universe, assuming manifold forms yet bereft of all bondage, possessing an inscrutable power and (hence) the Cause of the Creation, Maintanance, and Dissolution of the Universe.

ĀRĀDHANA

Anent THE TEMPLES

FOR THE TEMPLES

BY THE TEMPLES

in Andhra State

(A RELEGIOUS MONTHLY MAGAZINE)

INAUGURAL NUMBER

(on the eve of Maha - Sivaratri)

" Go deep inside the temple and you will find me there"—MOTHER

EDITORIAL OFFICE :

V. VENKATAKRISHNAYYA, B.A., B.L.,
Editor

P. PERAYYA SASTRI, P.O.L.,
Sub - Editor

MASULIPATAM

PUBLICATION OFFICE :

" ĀRĀDHANA "

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administrative) Department (Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (inland)	Rs. 12/-
PER SINGLE COPY	Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign)	24 Sh.

ఆ రా ధ న

జయ　　　　మా స ప త్రి క　　　　మాఘము

విషయసూచిక　　　　పుట.

ĀRĀDHANA

A MONTHLY RELEGIOUS MAGAZINE, FEBRUARY 1955

CONTENTS



" ఆనందరూపమమృతం యద్విభాతి "

ఆరాధన

సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ ॥

సంపుటము ౧ | జయ - మాఘము | సంచిక ౧

గణపతి మంత్రము

ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే
కవిం కవీనాం ఉపమశ్రవ స్తమమ్ ।
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పతే
ఆ న శ్శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్ ॥

—కృష్ణయజుర్వేద సంహిత, ౨ వ కాండ,
౩ వ ప్రపాఠకము, ౧౪ వ అనువాకము.

ఈ మంత్రమునకు గృత్సమదుడు ఋషి; జగతీ ఛందస్సు. "బ్రాహ్మణస్పత్యమేకాదశ కపాలం నిర్వపేద్గ్రామకామః" అను బ్రాహ్మణవాక్యముచే గ్రామకామునకు విహితమగు బ్రాహ్మణస్పత్యేష్టి యందు 'పురోనువాక్య'గా నీ మంత్రమునకు వినియోగము చెప్పబడినది.

అర్థము :—సకలమంత్రములకును పతియగు ఓ దేవా! సకలదేవగణములకు స్వామియగు నిన్ను మేమిచటకు ఆహ్వానించుచుంటిమి. నీవు విద్వాంసులందరిలోనుత్తమవిద్వాంసుడవు. ఉపమానభూతమగు కీర్తికలవాడవు. రాజులందరిలో జ్యేష్ఠుడవు. అట్టి నిన్ను మేము ఆహ్వానించుచుంటిమి. యథోక్తగుణసంపన్నుడవైన నీవు మాయొక్క రక్షణతోకూడిన వాడవగుచు మాచే చేయబడు నీకర్మయందు సుఖాసీనుడవై మమ్ములను రక్షింపుము.

"మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని శాస్త్రాణి ప్రథంతే" అను వాక్యముచే మాయుద్యమము సఫలమగుటకును మంగళాదిగా నారంభింపబడుటకును, సర్వకార్యములు నిర్విఘ్నముగ సమాప్తి నొందుటకు కారణభూతుడగు గణపతిని మాయుద్యమము నిర్విఘ్నముగ కొనసాగుటకై ప్రార్థించుచున్నారము.

సర్వకార్యములయొక్క ప్రారంభములో గణపతినారాధించుట ప్రాచీనకాలమునుండియు భారతీయులగు వైదికమతావలంబులకే గాక, బౌద్ధులకును, జైనులకునుగూడ సంప్రదాయము.

ముఖచిత్రము

ఆంధ్రదేశమునందలి దేవాలయము లధికముగా తూర్పు చాళుక్యులనాటి శిల్పవిశేషమును సూచించునట్టివి; కావున తద్ద్యోతకమగు స్తంభములు, పైన దేవాలయవిమానము పొందుపరపబడి యున్నది. పైభాగమున శంఖ చక్రములు వైష్ణవ చిహ్నములేగాక, శంఖము నాదస్వరూపమగుటచే జ్ఞానమును సృష్టిని ప్రబోధించుచున్నది. జ్యోతిర్మయమగు చక్రము కాలమును సూచించుచున్నది. తదుభయ మధ్యగతమై విమానమునందు విలసితమగు హంస సర్వశుక్లమయియై శుద్ధసత్త్వగుణాశ్రయమగు స్థితిని సూచించును. రెండు స్తంభములయందు రెండు లింగములును, క్రిందనొక లింగమును, అధోముఖమగు ముక్కోణము. ఈయాకృతియే మన త్రిలింగదేశచిహ్నము.

గణపతి నృత్యము :—ప్రణవ స్వరూపము, మంత్ర సిద్ధి మాయుద్యమజయోన్ముఖతకు ప్రసన్నతయు ద్యోతకములగు చున్నవి.

స్వవిషయము

భారతదేశమునందలి రాష్ట్రములలో సర్వథా స్వనామమును, స్వభాష నామమును, స్వీయసంస్కృతిని, భగవదంకితము చేసికొన్నది మనమే. మన జాతిపేరు తెలుగు జాతి. మనభాష తెలుగు. మనదేశము త్రిలింగదేశము.

మనదేశము ముక్కోణాకారముగ నున్నది. దేవీ యంత్రములలో నీయాకృతి ప్రథమము. మూడు కోణములందును మూడు ప్రసిద్ధలింగములున్నవి. మొదటిది పశ్చిమమున శ్రీశైలలింగము, రెండవది ఉత్తరమున దక్షారామలింగము, మూడవది దక్షిణమున శ్రీ కాళహస్తీశ్వరలింగము, అనిప్రతీతి. ఈ కారణముననే మనదేశమునకు త్రిలింగ దేశమనియు, మనభాషకు తెలుగనియు, మన జాతికి తెలుగుజాతి యనియు పేరు వచ్చియుండును.

మతవిషయమున మనకెంత యావేశమున్నను తెలుగువారు సామరస్యసరసత నెఱింగినవారు. శాతవాహనుల కాలమున సనాతనవైదికధర్మమును బౌద్ధధర్మమును కూడ సమరసతతోచూచిరి. వీరశైవము, వీరవైష్ణవము మనదేశమునగొంతకాలము విజృంభించినను కడకు మధ్యస్థమార్గమునే తెలుగువారవలంబించిరి.

ఏదొయొక నూతనధర్మమునందైనను విజృంభణము తెగులువానిదే! బౌద్ధధర్మము, అనంతరమున పండిత త్రయమువారి వీరశైవము, తదుపరి పలనాటి బ్రహ్మనాయని వీరవైష్ణవము, ఇటీవల బ్రాహ్మధర్మము, నవీనములగు కుసుమహరనాథ సాయిబాబాల యారాధనము-అన్నిటియందును ముందంజ తెలుగువారిదే.

కాని మనకున్న యావేశమునకు తగిన యభినివేశము కొఱతయేమో?

మన భారతీయసంప్రదాయముననుసరించి ఉపాసనకు సాధనములు మూడు. ఒకటి దేవత; రెండవది దేవతోపాసనకు వలయు వస్తువు; మూడవది దేవతాహ్వానమునకు విహితమగు మంత్రము. ఈ విధముననే వైదిక మార్గమున దేవాలయోద్ధరణమునకును వలయు సాధనములు మూడు. మొదటిది దైవభక్తి యుతులగు ధర్మశీలురు. రెండవది దేవాలయములను గురించిన శాస్త్ర విధులందు పరిచయముగల ధర్మకర్తలు. ఇంక, శాస్త్ర విహిత పద్ధతి కనుగుణమున శ్రద్ధాభక్తులతోడను, పరిశుద్ధితోడను, పూజావిధుల నెరవేర్చుచు దేవాలయమందరి నాకర్షింప సమకూర్చెడు అర్చకాది పరిచారక బృందము, పైవిషయములయం దీషణ్మాత్రమైనను ప్రవేశము కలిగి ప్రభుత్వము తరపున నియుక్తులై దేవాలయ విషయములను శ్రద్ధతో పర్యవేక్షణచేయు పాలకవర్గమును, మూడవ సాధనము. ప్రస్తుతకాలమున శ్రద్ధాభక్తులున్నను దేవాల యాగమాదివిషయపరిజ్ఞానము పైవారియందసంపూర్ణముగా కానవచ్చును. కావున నీవిషయములనన్నిటి నాలోచించి దేవాలయములకు సంబంధించిన సకల విషయ పరిజ్ఞానమునకును, క్రింది ఆశయముల సంసిద్ధికని ఈ

"ఆరాధన"

పత్రిక వెలువడుచున్నది. ఈ పత్రికాశయములు:

1. ఆంధ్రదేశమునందలి పుణ్యక్షేత్రములు, వాటి యొక్క మహాత్మ్యము, చారిత్రిక ప్రశస్తి, ఆలయశిల్పకళా విజ్ఞాన విశేషములు, మున్నగువానిని ప్రచురించుట.
2. ఆగమోక్తమగు పద్ధతిని పూజావిధానముల వ్యాప్తి జేయుట.
3. హిందూ మత ధర్మాదాయ పరిపాలనా శాఖాధికృతుల నిత్యకార్యనిర్వహణమును, ఇందుకు సంబంధించిన శాసనముల నిబంధనలను, ప్రజలకెఱుకపరచి ధర్మకర్తలు మొదలగువారిని సమర్థులగు ధర్మపరిపాలకులుగ చేయుటయును, దేశమునందంతటను ముఖ్యముగ ఆంధ్రదేశముననున్న మతసంస్థలను గూర్చి యావశ్యకమగు పరిజ్ఞానమును వీలగునంతవరకు జనుల కందజేయుట.
4. మతవిషయక ప్రచారసాధనముగ నుండుట.
5. అర్చకులు, అధ్యాపకులు, వేదపారాయణ ప్రవక్తలు, మొదలగువారిని వారివారి విధుల నిర్వహణకు తగినట్లు శిక్షణము గరపుట.

ఈ పత్రికయందు సామాన్యముగ దేవాలయములకు సంబంధించు నీక్రింది విషయవిభాగమున వ్యాసములు ప్రచురింపబడును.

1. క్షేత్ర విషయములు.
2. శిల్ప విషయములు.
3. చారిత్రిక విషయములు.
4. ఆగమ విషయములు.
5. దేవాలయములకు సంబంధించిన లౌకిక విషయములు.
6. దార్శనిక విషయములు.
7. సంగీతాది కళా విషయములు.
8. భాగవతోత్తముల విషయములు.

ఇట్టి "ఆరాధన" పత్రికను ప్రాజ్ఞులగువారు సర్వ విధముల యథాశక్తి నారాధించి యీ యుద్యమమును సఫలముగ జేయ ప్రార్థితులు.

ఆశీస్సులు

శ్రీ జగద్గురు శ్రీ శృంగేరీ శారదాపీఠ
స్వామి పాదానామాశీర్వాక్యాని

ఆరాధన పత్రికా సంపాదక
శ్రీ వేంకటకృష్ణార్యేషు
సాదరావిజ్ఞప్తిః

౧౧-౮-౫౪ తమదివసే విలసితం భవతాం విజ్ఞాపనం యథావసరం శ్రీ జగద్గురు స్వామిపాదానాం సంనిధావుపాహరమ్, "కలియుగ మలీమసం స్వాంతం న పరిశుధ్యతి భక్తిమంతరేణ" తి ఆబాలగోపం భక్తిపథమవతారయితుం చిరంతనైః మహతా పరిశ్రమేణ దేవతాయతనాని నిరమాయిషత, తేషాం సంరిరక్షయా విశాలాని శాలిక్షేత్రాణి ఆరామాదీని చ ఉపాదీయంత, నిరదిశ్యంత సేవనసరణయః ఉత్సవరీతయశ్చ। సాంప్రతికాః కేచన ఐహికం సుఖమేవ పరమం పురుషార్థం మన్వానాః తాసన్యథాయితుం కృతప్రయతనా ఇతి మహత్ ఖేదస్థానమ్। ఆంధ్రజనపదీయ- దేవాలయ-ధర్మప్రద్రష్టారః సమేత్య మిళిత్వా ఇదం పర్యంతప్రవృత్త - దేవాలయీయ - పూజోత్సవాదిధర్మం యథాపురం పరిపాలయితుం ఆగమప్రతిపాదితోపాసనా-ప్రణాలిక-పరిచయాయ చ "ఆరాధన" నామ్నీం కామపి మాసిక-పత్రికాం ప్రకాశయిష్యంతీతి భవత్పత్రతో విజ్ఞాయ అపర్యాప్తప్రమోదాః శ్రీ జగద్గురు స్వామి పాదాః భవదుద్యమోఽయం శ్రీ శారదాయా అమందయా దయయా భవతాం సదభిప్సితం ఫలత్వితి ఆశాసతే ॥

ఇతి నివేదయితా
నరసింహయ్యా

శ్రీ జగద్గురు శ్రీ శృంగేరీ శారదా పీఠాధిపతి
స్వాములవారి
ఆశీస్సు •

౧౧-౮-౫౪ తేదీన వ్రాయబడిన మీ విజ్ఞాపనమును శ్రీ జగద్గురు స్వామి పాదముల సన్నిధియందు సరియగు సమయమున సమర్పించితిని. కలికాలమాలిన్యముచే మలినమగు మనస్సు భక్తిలేనిదే పరిశుద్ధినొందదని యుద్దేశించి ఆబాలగోపాలమగు జనులను భక్తిమార్గమున ప్రవర్తింపచేయుటకై ప్రాచీనులచే గొప్ప పరిశ్రమచేతను దేవాలయములు నిర్మింపబడినవి. వాటి రక్షణకై విశాలములగు సుక్షేత్రములగు భూములు తోటలు కూడ కల్పింపబడినవి. దేవుని సేవించెడుపద్ధతులు, ఉత్సవరీతులుకూడ నిర్దేశింపబడినవి. ఆధునాతనులగు కొంతమంది ఐహికసుఖమును మాత్రమే పరమపురుషార్థమునుగా తలంచుచున్నవారై ఆ దేవాలయములను, వాటికొరకు నిర్ణయింపబడిన క్షేత్రాములను మరియొక విధముగా మార్చుటకు ప్రయత్నించుచుండుట మిక్కిలి విచారింపతగిన విషయము. ఆంధ్రరాష్ట్రమునందలి దేవాలయ ధర్మములను పర్యవేక్షణ చేయు నధికారులందరును కలసి ఇంతవరకును జరిగిన దేవాలములకు సంబంధించిన పూజలు, ఉత్సవములు మొదలగు కార్యములను పూర్వమువలెనే జరిపించుచు దేవాలయ ధర్మమును రక్షించుటకును ఆగమములందు నిరూపింపబడిన దేవతోపాసన, ప్రణాళికలను సర్వజన సుగమముగ వ్యక్తపరచుటకును "ఆరాధన" యను నొక మాసపత్రికను ప్రకటించెదరని మీ లేఖ వలన తెలిసికొని శ్రీ జగద్గురుస్వామి చరణులు మిక్కిలి యానందించినవారై మీ యీ యుద్యమము శ్రీ శారద యొక్క అపారమగు కరుణచే మీయొక్క యభీప్సితమును ఫలింపచేయుగాక యని యాశించుచున్నారు.

ఇట్లు నివేదించు
నరసింహయ్యా

ఓం ద్యౌః శాంతిరంతరిక్షగ్ం శాంతిః పృథివీ శాంతిరాపః శాంతిః
ఓషధయః శాంతిర్వనస్పతయః శాంతిర్విశ్వేదేవాః శాంతిః
బ్రహ్మ శాంతిః సర్వగ్ం శాంతిః శాంతిరేవ శాంతిః ॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

శ్రీ శృంగేరీ విరూపాక్ష శ్రీ పీఠాధిపతీనాం
శ్రీ జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ
మాంతాచార్య స్వామినాం

ఆశిషః

విదుషాం చర్చాభిః దైవమానుష సంబంధాన్ కృత్స్నం ప్రకట యన్తీసదుపాసనాసంజాతయా తత్త్వదృష్ట్యాముము క్షూణాం నిజరూపం అనుగృహ్ణన్తీ భక్తేభ్యః సమగ్రాణి వరివస్యావిధానాని ప్రసాదయన్తీ విరాజమానా ఏషా "ఆరాధన" పత్రికా

శ్రౌతస్మార్త సత్సంప్రదాయ గతానాం అంతర్వాణివతం సానాం వ్యాసరాజైః సాంఖ్యయోగభేదభిన్నాం వైదికధర్మ నిష్ఠాం భారతె సర్వత్రాపి ప్రవర్తయన్తీ విశ్వానపి భారతీ యాన్ ధర్మతత్ప రాన్విధాయ భారతస్యాస్య అనుపమాం సేవాం కర్తుం స్థిరాం సత్ప్రతిష్ఠా మాప్నోతు; ఇతి వయం సుదృఢమాశాస్మహే.

ఇతి నారాయణస్మృతిః
(సం) జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ
మాంతాచార్యస్వామీ.

విద్వాంసుల చర్చల ద్వారా దైవమానుష సంబంధము లను సమగ్రముగఁ బ్రకటించుచు యోగ్యమగు నుపా సనచేఁ గలిగిన తత్త్వదృష్టితో ముముక్షుజనులకు స్వస్వరూపము ననుగ్రహించుచు భక్తులకు సంపూర్ణమగు నర్చనా విధానమును వెల్లడించుచు వెలుఁగొందునీ

"ఆరాధన" పత్రిక

శ్రౌతస్మార్త సత్సంప్రదాయములను బాగుగా నెఱిఁగిన విద్వదవతంసుల వ్యాసరాజములచే సాంఖ్యయోగభేద భిన్నమగు నుభయవిధవైదికనిష్ఠను భారతదేశమున నెల్లెడల వ్యాపింపఁజేయుచు సకల భారతీయులను ధర్మ తత్పరులుగఁజేసి ఈ భారతావనికి సాటిలేని సేవ చేయు టకై శాశ్వతమగు సత్ప్రతిష్ఠను బొందుఁగాక; యని మేము సుదృఢముగాఁగోరుచున్నాము.

ఇతి నారాయణస్మృతిః
(సం) జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ
మాంతాచార్యస్వామి.

శ్రీ కాంచీ కామకోటి పీఠాధిప
శ్రీ జగద్గురు శ్రీ మచ్చంద్ర శేఖరేంద్ర
సరస్వతీస్వామిపాదానాం

ఆశిషః

శ్రీః॥

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీ మచ్ఛంకర భగవత్పాదప్రతిష్ఠిత శ్రీ కాంచీ కామకోటీపీఠాధిపజగద్గురు శ్రీ మచ్చంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీపాదైః క్రియతే నారాయణస్మృతిః,

అద్యత్వే జనానాంమనసి తత్తద్దేవతాను భక్త్యతిశయం సన్మార్గ ప్రవృత్తించాభివర్ధయితుం దేవాలయేషు ఆరాధ కానాం పరిపాలకానాంచ శ్రద్ధాతిశయమాపాదయితుంచ 'ఆరాధన' నామ్నీ పత్రికా ఆరభ్యత ఇతి విజ్ఞాయామంద మానందం భజామః. మహాశివరాత్రి పర్వణి ప్రథమ ప్రకాశ మేష్యంతీయం పత్రికా సర్వతోఽపి విజయతామిత్యా శాస్మహె ॥

విజయయాత్రాస్థానమ్ శ్రీ కాంచీ క్షేత్రమ్. నారాయణస్మృతిః

శ్రీ జగద్గురు
శ్రీమచ్చంద్రశేఖరేంద్ర
సరస్వతీ శ్రీపాదులచే

నారయణస్మరణము చేయబడి యాశించునవి

ఈ కాలమున జనులమనంబున వారివారి దేవతల యెడల మిక్కిలి భక్తిని సన్మార్గ ప్రవృత్తిని అభివృద్ధి పరచుటకును దేవాలయములందలి యారాధకులకును, తత్పరిపాలకులకును విశేషమగు శ్రద్ధను సమకూర్చుట కును, "ఆరాధన" యను పత్రిక యారంభింపబడునని తెలిసికొని యమందా నందము నొందుచున్నాము. మహా శివరాత్రి పర్వదివసమున మొదటి వెలుపడుట నొందు యీ పత్రిక సర్వోత్కృష్టముగ విజయమునొందుగాక యని యాశించుచున్నారము.

బృందావన పురప్రతిష్ఠాపిత శ్రీగాయత్రీపీఠాధిపైః

శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర

భారతీపూజ్యపాదైరనుగృహీతం

నారాయణస్మరణపూర్వకం

శుభాశంసనమ్

యావదాంధ్రరాష్ట్రే వర్తమానానాం సర్వేషాం దేవాలయానాం సర్వతోముఖాభివృద్ధిప్రదానార్థం తత్తద్దేవ, దేవాలయక్షేత్రస్వరూపమాహాత్మ్యాదిప్రకటనార్థం బహువిధాగమతంత్రశాస్త్ర రహస్య ప్రబోధనార్థం, తద్ద్వారా సర్వేషాం జనానాం నాస్తిక్యదూరీకరణపూర్వకమాస్తిక్యప్రతిష్ఠాపనార్థం, సన్మార్గ ప్రవృత్త్యుత్పాదనార్థం, ధర్మార్థకామమోక్షరూపచతుర్విధపురుషార్థ ఫలసిద్ధ్యర్థంచ మాసపత్రికేయం ఆరాధననామ్నీ ఆంధ్రరాష్ట్రీయ ప్రభుత్వయాజమాన్యేనాద్య ప్రారభ్యత ఇతిమహదిదమస్మాకం సర్వేషాం భారతీయానాం ప్రమోదస్థానమ్.

"మోక్షకారణసామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ" ఇతి శ్రీశంకరభగవత్పాదైరుక్తరీత్యా భక్తిం వినా పరమపురుషార్థసిద్ధిర్నభవత్యేవేతి నిశ్చప్రచమ్। సర్వేషాం జనానాం తాదృశభక్త్యుత్పాదనార్థమేవహి దేవాలయాః ప్రతిష్ఠాపితాః। తథాపి కలిమహిమ్నా, ఆధునికనాగరకతావ్యామోహేనచ తత్తాదృశం ఫలం నానుభూయతే లోకైరితి శోచనీయమ్; తదేతత్పర్యాలోచ్యైవ ఆంధ్రరాష్ట్రీయ హిందూదేవాలయధర్మాదాయసంస్థాపరిపాలకైః ఉపర్యుక్త ఫలసిద్ధ్యర్థం ఏషా పత్రికా ప్రకటీక్రియమాణా నూనం లోకారాధనమేవావశ్యం కరోతీతి ప్రశంస్యోఽయముద్యమః.

సర్వేషాం విజ్ఞానానాం నిధేః విఘ్నానామధిపతేశ్చ శ్రీ మహాగణాధిపతేరనుగ్రహాతిరేకాదేషా "ఆరాధన" నామ్నీ పత్రికా నిర్విఘ్నం సఫలీకృతస్వాశయా, సర్వాసు దిక్షు వ్యాప్నువానా చిరస్థాయినీ విరాజతామిత్యేషా.

నారాయణస్మృతిః

శ్లో॥ "ఆరాధనా" పత్రికైషా భూయాదారాధితా జనైః।
దేవానురక్తా భూయాసురనయా బోధితాః ప్రజాః॥

బందరు పట్టణమునందు ప్రతిష్ఠింపచేయబడిన

శ్రీ గాయత్రీ పీఠమున కధిపతులగు

శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతీ పూజ్యపాదులచే

ననుగ్రహింపబడిన నారాయణస్మరణ పూర్వకమగు

శుభాశంసనము

ఆంధ్రరాష్ట్రమునందంతట నున్నట్టి సమస్త దేవాలయముల సర్వవిధములగు యభివృద్ధి కొరకును ఆయాదేవుల, దేవాలయముల, క్షేత్రముల స్వరూపము, మహాత్మ్యము, మొదలగు వాటిని ప్రకటించుటకును, అనేక విధములైన ఆగమములయొక్కయు, తంత్ర శాస్త్రములయొక్కయు రహస్యములను తెలుపుటకును, వాటివలన సర్వజనులకు నాస్తిక్యమును పారద్రోలి ఆస్తిక్యమును కలుగజేయుటకును సన్మార్గ ప్రవృత్తిని సమకూర్చుటకును ధర్మార్థకామమోక్షములగు నాలుగు పురుషార్థములఫలము సిద్ధించుటకును, "ఆరాధన"యను పేరుగల యీ మాసపత్రిక ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యమున ప్రారంభింపబడుట భారతీయులమగు మనకందరికిని మిక్కిలి ముదావహము.

"మోక్ష కారణ సామగ్రిలో భక్తియె గొప్పది" యను శ్రీ శంకరభగవత్పాదులు వచించినట్లు భక్తిలేనిదే పరమ పురుషార్థము సిద్ధింపదనుట నిశ్చయము. సమస్త జనులకు నట్టి భక్తిని కలుగజేయుటకే దేవాలయములు ప్రతిష్ఠింపబడినవి. అయినను కలికాలమహిమ చేతను అట్టి గొప్ప ఫలము జనులచే ననుభవింపబడక పోవుట శోచనీయము. ఈ విషయము నాలోచించియే ఆంధ్రరాష్ట్రమునందలి హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థను పరిపాలించువారిచే మీద నుదహరింపబడిన ఫలసిద్ధికై ప్రకటింప బడుచున్న యీ పత్రిక నిశ్చయముగ ప్రజాసేవనే తప్పక చేయుచున్నదని యీ యుద్యమము ప్రశంసింపతగినది.

సమస్తమగు విజ్ఞానములకునిధియును, విఘ్నములకు నధిపతియునగు శ్రీ మహాగణపతి యొక్క మిక్కిలి యనుగ్రహమువలన "ఆరాధన"యను పేరుగల యీ పత్రిక నిర్విఘ్నముగా తన సదాశయములను సఫలపరచుకొనుచు, అన్నిదిశలయందు వ్యాపించుచున్నదై, చిరస్థాయినియై విరజిల్లుగాక; యని

నారాయణస్మరణము

క॥ "ఆరాధన" యను పత్రిక యారాధితమగుట జనుల
కయ్యది తెల్పన్
పారగులు దేవరక్తిన్ సూరులగుత బోధగాంచి శుభమతి
సిద్ధిన్॥

కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు

శ్రీ త్రివిక్రమ రామానందభారతీ స్వాములవారు

శ్రీ ఓరుగంటి వెంకటకృష్ణయ్యగారిని నారాయణస్మరణపూర్వకముగ ఆశీర్వదించి వ్రాయు

సందేశము

ఆంధ్రదేశమందలి దేవాలయముల తరపున హిందూ దేవాదాయ ధర్మాదాయ నిర్వహణశాఖవారు ప్రభుత్వాను మోదముతో "ఆరాధన" అను మాసపత్రికను ప్రచురించబోవుచున్నారన్న వార్తను తమ లేఖద్వారా తెలుసుకుని ఆనందించితిని. ఈ పత్రికస్థాపనయొక్క ఆశయములు బాగా కొనియాడదగినవై యున్నవి. 'ఆరాధన' మాసపత్రికకు తమరిని సంపాదకునిగా నియ మించుట నాకు చాల ముదావహముగ నున్నది.

ఆసేతుహిమాచల పర్యంతము మన హిందూదేశములో శ్రీరామభజనమందిరముకూడ లేని గ్రామము లేదు. ధర్మార్థకామమోక్షములే పరమావధిగా పెట్టుకున్న మన పూర్వులు, లోకకళ్యాణముకొరకు స్థిరస్థాయిగా యుండు నట్లు పెద్దపెద్ద దేవస్థానములను నిర్మించి, ఆగమశాస్త్రము ననుసరించి మూర్తులను ప్రతిష్ఠించి, నిత్యధూప, దీప, నైవేద్యములకు గాను మడిమాన్యముల నిచ్చి వారివారి జన్మలను సార్థకము చేసుకుని తరించిరి. పాశ్చాత్యులు వచ్చి రాజ్యపరిపాలన చేసినను, దుర్మార్గులు దుష్కృ తములొనర్చినను నేటికిని పెక్కు దేవస్థానములు ఉత్కృష్టమైన మాహాత్మ్యములతో విరాజిల్లుచున్నవి. ఇందుకు కారణము ఆగమశాస్త్రములయొక్క యంత్ర బలమేనని చెప్పక తప్పదు.

ప్రస్తుతకాలములో ఆస్తికప్రచారమునకు మనదేశములో తావు కనుపడుట లేదు. పాశ్చాత్యనాగరికతా వ్యామోహము ఎక్కువగుచున్నది. ఇతర మతస్థులు మసీదులకు, చర్చిలకు, వెళ్లు రీతిగానైనను హిందువులు దేవాలయము లకు వెళ్లుటలేదు. అమెరికా మొదలగు దేశములనుండి మిషనరీలు వచ్చి హిందూమతమును తూలనాడుట కూడ జరుగుచున్నది. మనదేశములో హిందూ మతప్రచారకులే కాన్పించుటలేదు. సమాన హక్కులకు స్త్రీ పురుషాదులు కాలు దువ్వుదురుగాని, స్వవిధులను నిర్వర్తించుటకు కాలు వేయరు. భక్తివినా జ్ఞానమునకు ప్రాధాన్యమిచ్చి ప్రజలు మెట్ట వేదాంతు లగుచున్నారుగాని చక్కని కర్మా చరణపరులు కావటములేదు. మనుష్య జీవనమునకు 'నీతి', 'నియమము'లు ప్రధానము. ఇట్టి నీతి, నియమములు ఈశ్వర సేవవల్లగాని లభించవు. ప్రజా స్వాతంత్ర్య రాజ్యములో ప్రజలందరికి సుఖజీవనముండు టయే ముఖ్యోద్దేశమై యున్నది. మన హిందూమతము ప్రకారము ప్రపంచమంతయు జీవమయమై యున్నది. ఉపాధి భేదము తప్ప పశుపక్ష్యాదులును జీవులే అయి యున్నవి. కనుక ప్రతిజీవునకు తృప్తికరమైన సుఖము కావలయునన్న మనము ఏర్పర్చుకున్న 'లా' లు, కోర్టులు, పోలీసు బందోబస్తులు చాలవు. కేవలము పోలీసువారితో దేశములో శాంతి ఏర్పడదు. రాజ్యములో ప్రతి మనుజునకు "నేను జీవుడను, నిత్యుడను ధర్మా ధర్మములకు కర్తను, భోక్తను పరి పాలించేటటువంటి ఈశ్వరుడున్నాడు, ఆయన కర్మఫల ప్రదాత" అన్న జ్ఞానము ప్రతి మనుజునకు అలవడిన శాంతిభద్రతలకు లోపముండదు. ప్రతివ్యక్తికి తప్పుచేసిన దేవుడు శిక్షించునన్న భయముతో సదా మంచిపనియే చేయవలయునని కోరిక గలిగి, ప్రజలు దైవభక్తులై అహింసా పద్ధతిని వైపండిన జీవనము చేయుచుందురు.

"నేను జీవుడను" అని తెలుసుకొనుటకు గూడ దేవాల యములకు వెళ్లుట, దేవతలను భక్తితో పూజించుట జరుగవలయును. భక్తితో భగవంతుని పూజించిన చిత్త శుద్ధి కలుగును. కష్టములు పోవును. కోరికలు ఫలిం చును. జ్ఞాన వైరాగ్యసిద్ధి కలుగును.

ఈ కాలములో సాయంత్రమగునరికి జనసామాన్యము పార్కులకు వెళ్లుట, రేడియో వార్తలు వినుట, సంతో షించుట జరుగుచున్నది. పట్టణములోని జనులందరు ఒక్క పార్కువద్దకే వెళ్లుట తటస్థించదుగదా! జీవులు అనేకులుగనుక జీవులయొక్క కోరికలుకూడ అనంతము లాయె! కనుక ప్రతిదేవాలయములోను సాయంత్రమగు సరికి పురాణ కాలక్షేపములు, హరికథా కాలక్షేపములు, హిందూ మతోపన్యాసములు ఏర్పాటు చేసిన ఆస్తిక్యబుద్ధి కల వారందరు అచ్చటికివెళ్లి ఆ సత్కాలక్షేపములయొక్క ఫలమును పొందుదురు.

ఈ మా ఆశయములకు కావలసిన ప్రచారము మన యీ 'ఆరాధన' మాసపత్రిక ద్వారా జరుగవలెననియు, అందుకు దోహదము ఆంధ్ర ప్రజానీకము యివ్వవలయు

ననియు మేము మా శ్రీ సిద్ధేశ్వరపీఠమునకు ఇష్టదేవత అయిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని ప్రార్థించుచున్నాము. ఇంకను మా యిష్టదేవతను ప్రార్థించి యీ 'ఆరాధన' పత్రిక స్థాపనకు కారణభూతులైన కమిషనరు శ్రీ వెంకట రెడ్డిగారిని, డిప్యూటి కమిషనరు శ్రీ వరప్రసాదరావుగారిని, యీ పత్రికా సంపాదకులను, పత్రికా నిర్వహణమునకు కావలసిన అందరి మిత్రబృందమును నారాయణ స్మరణ పూర్వకముగ ఆశీర్వదించుచున్నాము.

ఇవియే నారాయణ స్మరణములు
శ్రీ త్రివిక్రమ రామానంద భారతీ స్వామీ,
శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతి, కుర్తాళము,
తిరునల్వేలి జిల్లా, మద్రాసుస్టేటు, 11-1-1955.

యస్యప్రసాదా దహమేవ శక్తిః మయ్యేవ సర్వం పరికల్పితం చ ।
ఇత్థం విజానామి సదాత్మరూపం తస్యాంఘ్రిపద్మం ప్రణతోఽస్మి నిత్యమ్ ॥

ప్రణామాంజలి

విద్యామతసంస్థలయున్నతికి ఉత్తమగురూపదేశము, విద్వద్వరేణ్యులసహకారము, ప్రభుత్వప్రోత్సాహము, పాలకులసుపరిపాలన, నియుక్తులకార్యతత్పరత, ప్రజాదరము; అనునవి ప్రధానకారణములు. విద్య, మతము, రెంటికిని సంబంధించిన యీ 'ఆరాధన' యభివృద్ధికి పై విధమున బేర్కొనబడిన సాధనసామగ్రిలో నగ్రశ్రేణికిచెందిన గురూపదేశము:

గురువులు పన్నెండు విధములు కీర్తింపబడిరి. వారు :—

1.	ధాతువాది.	2.	చందన.	3.	విచార.	4.	అనుగ్రహ.
5.	పారస.	6.	కచ్ఛప.	7.	చంద్ర.	8.	దర్పణ
9.	ఛాయానిధి.	10.	నాదనిధి.	11.	క్రౌంచపక్షి	12.	సూర్యకాంత.

గురువులు—ఈ పన్నెండు విధములగు గురువులలో నుత్తమశ్రేణికి చెందినట్టియు, మాకు కచ్ఛప, క్రౌంచపక్షి గురుపద్ధతిగ నదుపదేశముల నొసగిన శ్రీ కాంచీకామకోటి శ్రీ శృంగేరీశారదాపీఠాధిపతులకు మా మానసప్రణామములు. మాకు ముఖాముఖిగ యుపదేశమునొసగి మాయీ యుద్యమమున మాకు దర్పణగురువులగు శ్రీ శృంగేరీవిరూపాక్ష శ్రీ పీఠాధిపతులగు శ్రీ కళ్యాణానందభారతీ మహంతాచార్యస్వాములవారికిని, సర్వదామాకు నదుపదేశముల నొసగుచు ఛాయవలె మా యీయారాధన పత్రికను రక్షించు ఛాయానిధి గురువులగు శ్రీ గాయత్రీపీఠాధిపతులగు శ్రీ విద్యాశంకరభారతీస్వాముల వారికి త్రివిధములగు పరశ్శతప్రణామములు. ఇంక మాకు తేజస్సువలె నిశితమగు తమ యుపదేశములచే దూరమునందుండియు మాకు యీ యుద్యమమున జాగృతినొసంగుచున్న సూర్యకాంత గురువగు సిద్ధేశ్వరీపీఠాధిపతులగు శ్రీత్రివిక్రమరామానందభారతీస్వాములవారికి మామానసిక వాచికప్రణామముల నర్పించుచు, శ్రీ పీఠాధిపతులందరు మమ్ములను శ్రీ వారిసదుపదేశములచే మాయుద్యమమునందు కర్తవ్యతాజ్ఞానపరిపూర్ణులుగ నొనర్చెదరని ప్రణామాంజలి నర్పించుచున్నారము.

కృతజ్ఞత

మా ప్రార్థనను మన్నించి యీ "ఆరాధన"కు గౌరవసంపాదకులుగానుండి మా యుద్యమమును సత్పథమున నడిపించెడు గౌరవసంపాదకుల కందఱకిని కృతజ్ఞతాభివాదనముల నర్పించుచున్నారము.

మాకు సర్వవిధముల ప్రోత్సాహమునొసగు ఆంధ్రప్రభుత్వమును, ప్రభుత్వాధికారులను యభినందించుచు యీ 'ఆరాధన' పత్రిక సర్వతోముఖాభివృద్ధికి తగిన ప్రోత్సాహ మింకను మా కొసగవలెనని ప్రార్థించుచున్నారము.

మాయభ్యర్థన వినినంతనే మాకు తమ యమూల్య వ్యాసరాజములను సమకూర్చిన విద్వద్వరేణ్యులకు మా నమస్కారములు.

తమ సుపరిపాలనచే మాయీ 'ఆరాధన'కు నామరూపముల నొసగి సుప్రతిష్ఠిత యగుటకు సంకల్పించిన మా పరిపాలకులకు వందనములు.

ఇంక మేము కోరినవెంటనే మాయందాదరము చూపి మాకు చేయూత నొసగుచున్న సుజనులకందరికిని మా ధన్యవాదముల నర్పించుచు ఇతోధికతరమగు యాదరమును చూపి పత్రిక యౌన్నత్యమునకు సాహాయ్యపడవలెనని కోరుచున్నారము.

మంగళానుశాసనము

భారతీ సంప్రదాయ సార్వభౌమ జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీమహంతాచార్య స్వాములవారు
శ్రీ విద్యాశంకరభవనము, గుంటూరు.

నారాయణ సమారంభాం వ్యాసశంకర మధ్యమామ్ ।
శ్రీబోధానందపర్యంతాం వందే గురుపరంపరామ్ ॥

బ్రహ్మాదిస్తంబపర్యంతముగల సమస్త ప్రాణికోటి యందును మనుజులు మధ్యమ తరగతికిఁ జెందిన వారలు. దేవాదులవలె ఉన్నతస్థితినిఁ బొందకయుఁ దిర్యక్కులవలె నధమగతిని బొందకయు నుండుటచే వీరలు మధ్యమస్థితిని బొందినట్లు చెప్పఁబడియెను. కావుననే మనుజుఁడు శ్రుతిస్మృతి విహితమార్గము ననుసరించి స్వీయధర్మమును అవలంబించినచోఁ దనకుఁబైఁగల దేవాదిస్థితిని బొందఁగలఁడనియు, అట్లుగాక పూర్వోక్త మార్గమును ద్యజించి స్వీయధర్మము నవలంబింపక యుచ్ఛృంఖలవృత్తిగలవాఁడై చరించినచోఁ దనకంటె నధమమగు తిర్యగాదిభావములను బొందుననియు శాస్త్రము బోధించుచున్నది.

కావుననే మానుషౌన్నత్యమునకుఁ బ్రధానముగఁ బ్రవృత్తమగు శ్రుతిస్మృతి సదాచారసిద్ధమగు ధర్మమార్గము యథాధికారముగ భారతవర్షగతచాతుర్వర్ణ్యములవారలను వారివారిస్థితులకంటె నున్నతమగు స్థితినిబొందించుటకు జ్ఞానోపాసనకర్మభేదములచే ముత్తెఱఁగులఁ బరగుచున్నది. అందు—

జ్ఞానమార్గము — ఇద్దానియందు అధికృతులు కేవలాద్వైతజ్ఞాననిష్ఠులగు పరమహంస పరివ్రాజకులు. ఇయ్యది యుత్తమోత్తమమార్గము. ఇఁక రెండవదియగు—

ఉపాసనమార్గము—ఇది మఱలఁ దత్తదధికారి భేదముచే బహుభంగుల వెలయుచున్నది. అందుఁ దొలుత నియ్యది బాహ్యాభ్యంతరభేదమున ద్వివిధమగుచున్నది. అందాభ్యంతరోపాసనమనఁగా స్వహృదయ ప్రతిష్ఠితుఁడగు పరమేశ్వరుని యథావిధి గురూపసదనము గావించి యా సద్గురూక్తవిధానమునను పాసించుట. ఇయ్యది గుహ్యాతిగుహ్యమగు విషయమగుటచే గురుముఖైకవేద్యము. ఇఁక—

బాహ్యోపాసనము—అనఁగా ఏదేని బిందురూపమునుగాని కరచరణాదివిశిష్టమగు దేహాదికమునుగాని శాస్త్రోక్తవిధానముగ స్థూలముగఁ గల్పించుకొని అద్దానిని శాస్త్రోక్తములగు పవిత్రస్థలములందు శాస్త్రోక్తవిధానముననే ఆయతనాదులఁ గల్పించి యందుఁ బ్రతిష్ఠించి తన్మూర్తులను ధ్యానించుచు నుపాసించుట. ఇవ్వానిలోఁగూడఁ గరచరణాదివిశిష్టమూర్త్యుపాసనముకంటె బిందూపాసనమేయుత్తమమగుచున్నది.

ఇట్లు ప్రతిష్ఠితములయినవే నేఁడు 'దేవాలయముల'ను సుప్రసిద్ధిని గాంచుచున్నవి. వీనియొక్క యుత్పత్తి యనాదిసిద్ధమయినను ఇయ్యవి మనకుఁ బ్రధానముగాఁ ద్రేతాయుగమునుండి మాత్రము చారిత్రికప్రసిద్ధిని గనుచున్నవి. ఇయ్యది ఆయా ప్రతిష్ఠాకర్తల విభేదముచే— ౧ దైవములు ౨ ఆర్షములు ౩ ఆసురములు ౪ మానుషములు; అని నాల్గువిధములఁ బరగుచున్నవి. ఇందు మొదటి తరగతులకుఁ జెందినవి యుత్తమోత్తమములుగాఁ బరిగణింపఁబడుచున్నవి. ఎట్లనఁగా—

దేవతలనఁగా బ్రహ్మవిష్ణుమహేశ్వరరూపులగు త్రిమూర్తులు, ఇంద్రాదిదేవతలును. వీరిలోఁ ద్రిమూర్తులు దుష్కృతవినాశనపూర్వకముగ సాధుపరిత్రాణమును గావించి ధర్మోద్ధరణమునకుఁ బూని బహు విధములగు రూపములతో నవతరించి తమ యవతారసమయములయందుఁ బవిత్రతమ దేశములలోఁ గొన్ని దేవతామూర్తులను బ్రతిష్ఠించి యట్టి దేశములందుఁ దత్తన్మూర్తుల సన్నిధానమునఁ దమ కర్తవ్యసాధనమునకై తపం బొనరించి ధర్మప్రతిష్ఠాపనం బొనరించి కార్యసిద్ధినంది యితరులకు మార్గదర్శకులైరి. ఇట్టి దేశములు నేఁటికిని అట్టి గౌరవములనే యందుచు సుప్రసిద్ధములైనవి. బదరికాదు లట్టి తరగతిలోఁ జేరినవే.

అట్లే యింద్రాదిమహనీయులుగూడ నుత్తమోత్తమమగు నాత్మజ్ఞానోపలబ్ధికై గొన్ని దేవతారూపములఁ బ్రతిష్ఠించి యవ్వానిసన్నిధానమునఁ దపంబొనరించి స్వస్వరూపసాక్షాత్కారమునంది తరించియున్నట్లు గ్రంథములవలనఁ దెలియుచున్నది. కావునఁ బైనిఁ బేర్కొనఁబడిన యుభయవిధములగు దైవములచేఁ బ్రతిష్ఠితములైనవి మొదటి తరగతిలోఁ జేరుచు నుత్తమోత్తమములగుచున్నవి.

ఇఁక నార్షప్రతిష్ఠితము లనఁగా ఋషులచేఁ బ్రతిష్ఠింపఁబడినవి. అనఁగా సర్వకర్మసంన్యాసమును గావించి నిరేషణాత్రయులగు గురుమూర్తులు లోకానుగ్రహకాంక్షతో ధర్మసంస్థాపనమునకై గావించిన దేవతాప్రతిష్ఠలు. కామాదివిరహితులగు గురుమూర్తులచే నియ్యది ప్రతిష్ఠింపఁబడుచుండుటఁజేసి యియ్యవి మిక్కిలి మహత్త్వసంపన్నములై యాయాప్రదేశములందొప్పుచున్నవి. కావున

నియ్యవిగూడ దొలి ప్రతిష్ఠితములవలెనే యుత్తమోత్తమము లైయే యొప్పుచున్నవి.

వీనిలోఁ గొన్ని సామాన్య దేవతాస్థానములుగను మఱి కొన్ని వైదికమార్గ ప్రతిష్ఠాపనాసానములుగను బరగు చున్నవి.

ఇఁక మూఁడవ తరగతికిఁ జెందినవి యాసురప్రతి ష్ఠితములు. ఇయ్యవి మహాభక్తులగు బాణరావణాద్యసుర శ్రేష్ఠులచే మహాభక్తిపూర్వకముగఁ దమ తమ కామ్య ములు ఫలించుటకై అకుంఠిత దీక్షాపరత్వమున యథా శాస్త్రముగఁ బ్రతిష్ఠింపఁబడి ఫలసిద్ధిపర్యంతము ఉపా సనము గావింపఁబడిన మహామహిమసంపన్న స్థానములు. కాని యియ్యవి యాయా యసురపుంగవులచేఁ ద్రిలో కాధిపత్యాదిరాజసకామసఫలసంపాదనములకై ప్రతి ష్ఠింపఁబడి యుపాసింపఁబడిన ప్రదేశములగుటచేఁ దత్త త్కామనాసిద్ధికి ననురూపములగు పవిత్రస్థానములుగా నొప్పుచున్నవేకాని పరమపురుషార్థసాధనమునకై పై స్థాన ములంతటి యుత్తమస్థానములుగాఁ జెప్ప నవకాశము లేదు. అసురప్రకృతులు ఎంతటి క్రౌర్యసముపేతము లైనను వ్రతదీక్షాసమయములందు అట్టి క్రౌర్యమునకు మనసులందుఁ దావులేకపోవుటచేతను అట్టి దీక్షాసమయ ములయందే వారలచే నీ దేవతాప్రతిష్ఠలు గావింపఁబడి యుండుటచేతను ఈ దేవతామూర్తులయందు అసుర క్రౌర్యాదులు సంక్రమింప నెంతమాత్రమవకాశములేదు. కావున ఈ ప్రతిష్ఠితమూర్తు లుత్తమములై యుపాసనాదు లకుఁ బవిత్రస్థానములుగనే యొప్పుచున్నవి.

ఇఁకఁ జతుర్థములగు మానుషప్రతిష్ఠితములనుగూర్చి పరిశీలింతము. మనుజులనఁగా శ్రుతిస్మృతి సదాచారనిష్ఠ లగు గృహస్థులు, తత్పరిపాలకులగు రాజాధిరాజులును; వీరలు తామును దమబోఁటి యితరులును దరించుటకు శ్రుతిస్మృతిసదాచారాను ప్రాణితముగ నేవేని గొన్ని పవిత్ర దేశములందు దేవతాప్రతిష్ఠలను గావించి యవ్వానిని దాము శ్రద్ధాభక్తులతోఁ బ్రత్యహము నర్చించుచు నవ్వాని కైంకర్యాదులకుఁదగు ధనాదులకు శాశ్వతములగు నేర్పా టులను గావించి తాము తరించి యితరులను దరింపఁ జేసిరి. మన భారతభూమిని బరిశీలించినచో మనకిపుడుప లబ్ధములగు దేవతా ప్రతిష్ఠలలో మూఁడువంతు లీజాతికిఁ జెందినవే.

ఇట్లు మన దేశములో నాల్గు విధములగు ప్రతిష్ఠలు వైదిక మార్గప్రతిష్ఠితములై సకల జనేష్టసిద్ధికై పరగు చున్నవి. సామాన్యముగ దత్తత్ప్రతిష్ఠాతయొక్క నామము తోడనే తత్తద్దేవతామూర్తి వ్యవహరింపఁబడుటయు నొక యాచారమైయున్నది గావున నిద్దానినిబట్టిగూడ మన

మాయా దేవాయతన స్వరూపమును విమర్శించి దెలిసికొన నవకాశముగలదు.

ఇంతియగాదు. మన దేశమున నిపుడు శైవ వైష్ణవ శాక్తాది బహువిధములగు భేదములతో నొప్పు నాలయములు పెక్కులు గన్పట్టుచున్నవి. వీనిలో సనాతన ప్రతిష్ఠితము లగునవిగూడఁ జాలగలవు. వీని పౌర్వాపర్యమును విమ ర్శక దృష్టితో విమర్శించినచో ద్వాదశ జ్యోతిర్లింగములను పేరఁ బ్రసిద్ధినొందిన శైవ క్షేత్రములును అష్టాదశ శక్తి స్థానములని పేరొందిన శాక్త పీఠములును అన్నిటికంటెఁ జాల ప్రాచీనములని చెప్పనొప్పును. అందు ద్వాదశ జ్యోతిర్లింగములనఁగా—

౧. సోమనాథేశ్వరుఁడు — సౌరాష్ట్ర
౨. మల్లికార్జునేశ్వరుఁడు — శ్రీశైల
3. మహాకాలేశ్వరుఁడు — అవంతి.
౪. ఓంకారేశ్వరుఁడు — నర్మదాతీర.
౫. వైద్యనాథేశ్వరుఁడు — ప్రజ్వలికాక్షేత్ర.
౬. నాగనాథేశ్వరుఁడు — అంగనగర.
౭. కేదారేశ్వరుఁడు .... హిమాలయ.
౮. త్ర్యంబకేశ్వరుఁడు — సహ్యపర్వత.
౯. రామేశ్వరుఁడు — దక్షిణ సముద్రతీర.
౧౦. భీమేశ్వరుఁడు — దకవాటికా.
౧౧. విశ్వనాథేశ్వరుఁడు — ఆనందవాణి (కాశీ)
౧౨. ఘృణేశ్వరుఁడు — ఇలాపుర.

అనునవి. అట్లే పదునెనిమిది శాక్త పీఠములును—

"లంకాయాం శాంకరీ దేవీ కామాక్షీ కంచికాపురే।
ప్రద్యుమ్నే శృంఖలా దేవీ చాముండా క్రౌంచపట్టణే"

యను శ్లోకములచే నిర్వచింపఁబడియున్నవి. అందు ముఖ్యములు—

ప్రయాగ — యందు — మాధవేశ్వరీ.
వారణాశి — యందు — విశాలాక్షి.
ఉజ్జయినీ — యందు — మహాకాళీ.
శ్రీశైలము — నందు — భ్రమరాంబ.
వింధ్యాద్రి — యందు — వింధ్యవాసిని.
కంచి — యందు — కామాక్షి.

మొదలుగాఁగలవి.

ఇయ్యవి దేవర్షి ప్రతిష్ఠితములై తొలుతనుండియుఁ జాలకాలము శ్రుతిస్మృతిసంప్రదాయజ్ఞులగు ద్విజుల చేతనే యర్చింపఁబడుచుండెడివి. మానుష ప్రతిష్ఠితము లన్ననో గొంతకాలము ఆయా ప్రతిష్ఠాతలచేతను దద్వంశ జులచేతను బూజింపఁబడియుఁ గాలక్రమమున మన్వాది స్మృతులచేఁ దత్తత్పూజా నిర్వహణాధికారమునకు అభ్యనుజ్ఞ యీయఁబడిన శివార్చకులును వైఖానసు

లును శ్రుతిస్మృతి సదాచారానుప్రాణితముగనే ప్రత్యహము తత్తత్ప్రతిష్ఠాతలయొక్క నామగోత్రాదికముననర్చించుచుండిరి.

ఇవి యిట్లుండ జైనబౌద్ధాదిమతములు ప్రబలినకొలఁది యవ్వారల చైత్యవిహారములతో పాటు జైనబౌద్ధాది తంత్రానుసారమునఁ గొన్నిదేవతాయతనములు ప్రతిష్ఠితములైనవి. కాని వీనియందు జరుగు పూజాదిభేదమును మనము గమనించినచో వీనియొక్క యవైదికత్వము వైదికాపరిగ్రాహ్యత్వము సుస్పష్టమగుచునే యుండును. కావుననే మనదేశమునందలి వైదికధర్మ తత్పరులెవ్వరును నేఁటికిఁగూడ నట్టి యాలయములకు నర్చనదృష్టితోఁ బోనొల్లకపోవుట శిష్టులకు విదితమే.

ఇఁకఁ బ్రకృతకాలమున జరుగుచున్న ప్రతిష్ఠలను మనము జాగ్రత్తతో గమనించినచో నొకవిధమగు పరిణతి యీ ప్రతిష్ఠలయందుఁ గానవచ్చుచున్నది. ఈ పరిణతి మనదేశమునఁ గొన్నివందల సంవత్సరములనుండియే ప్రారంభమైనను వైదికాచారతత్పరులు దేశమునఁ బ్రాబల్యము నందినంతవఱకు విరళముగానుండి యవ్వారలు పలుచఁబడినవెనుక ఈ పరిణతి సాంద్రమైనది. శైవ వైష్ణవశాక్తాదిప్రతిష్ఠలలో మనప్రాచీనులవలంబించిన వైదికమార్గము కొంతవఱకు వెనకఁబడ నారంభించి నేఁటి కాలమున నెచటనోగాని గన్పట్టకపోవుటచే సాధారణముగ నియ్యది లుప్తప్రాయమైనదనియే చెప్పనొప్పును. సామాన్యముగ నేఁటికాలమున శైవప్రతిష్ఠలు పాశుపతమను నొక యాగముననుసరించి కల్పింపఁబడిన యొక కల్పమునుబట్టియు, వైష్ణవప్రతిష్ఠలు పాంచరాత్రమను నొక యాగమముననుసరించి కల్పింపఁబడిన కల్పమును బట్టియు, శాక్తప్రతిష్ఠలు కాలాచారసిద్ధములగు కొన్ని తంత్రములనుండి కల్పింపఁబడిన కల్పములనుబట్టియు నాచరింపఁబడుచున్నవి. పైనిపేర్కొనఁబడిన విధమున నియ్యవి చాలకాలమునుండి ప్రారంభమైనను ఆనాఁడవి యెంతటి వైరళ్యము నొందియుండినవో యీనాఁడవి వైదికాచారవైరళ్యముచేనంత ప్రాబల్యమునందినవి. కావుననే సర్వత్ర యిట్టి ప్రతిష్ఠలే గానవచ్చుచున్నవి. తుదికి నేఁటి కాలమున దేవతాప్రతిష్ఠ యనునది వైదికమార్గమునఁగాక పాశుపతాద్యాగమమార్గముననే చేయింపవలయును; లేనిచో అయ్యది యప్రతిష్ఠయే యగునను నొక యభిప్రాయము గూడ జనులలోఁ బ్రబలిపోయినది. దీనినిబట్టియే దేవాలయప్రతిష్ఠలు నేఁడు ఎట్టి స్థితినుండి యెట్టి స్థితినిబొంది నవో మన మూహింపవచ్చును. ఏది యెట్లయినను నేఁడు మాత్రము ఆయా యాలయములయందుఁ బ్రత్యహము జరుగు వ్యవహారములనుబట్టియే యయ్యది యెట్టి విధమునఁబ్రతిష్ఠితమైయుండుననునదిగాని లేదా యెట్లు సంస్కృతమైయుండు ననునదిగాని మన మూహింప శక్యమగును.

అనుశాసనము—

దేవాలయముల యారంభసమాప్తులు నిరూపింపఁబడినవి. దీనినిబట్టి దేవాలయములు యథావిధి ప్రవర్తింపఁ జేయఁబడినచోఁ బవిత్రతమములగు భారతీయవిజ్ఞానములకు సంపాదకములును సర్వకామపరిపూరకములును దేశశాంతిప్రదములును దప్పక కాఁగలవని చెప్పుటలో సందేహములేదు. నేఁటి దేవాలయముల పరిస్థితులు సర్వవిధములఁ దల్క్రిందైనవి. అవ్వానిని బ్రతిష్ఠించుటలోఁ బెద్దలు తలపెట్టిన యాశయములకు నాలయములు నేఁడు సుదూరములయినవి. కావున దేశస్వాతంత్ర్యమునంది ప్రాచీనభారతమున సర్వత్ర సంపూర్ణముగ నెలకొని యుండిన సత్యశాంతి ధర్మన్యాయములను మఱల నుద్ధరింపఁబూనిన "సత్యమేవజయతే" యను ముద్రాంకితమగు మన ప్రభుత్వము భారతదేశౌన్నత్యమునకుఁ బునాదియగు ధర్మమునకుఁ గోశాగారములగు నీ దేవాగారములను సర్వవిధముల శ్రుతిస్మృతిసదాచారానుప్రాణితములగు పద్ధతుల నవలంబించి తత్తదాచారకోవిదులగు ధర్మప్రవర్తకులను అవలంబనముగాఁ గైకొని దేవాలయముల నుద్ధరింపఁ బూనవలయును. ధర్మమునకు నిధానములగు వేదవేదాంగాది విద్యలనెల్లఁ బునరుద్ధరించి వానికిఁ జిరకాలమునుండి త్రుటితమైన దేవాలయసంబంధసూత్రమును మఱల దృఢతరముగ బంధింపవలయును. అట్టిదానికి వలయు ప్రయత్నములలోఁ బ్రతికాముఖమున దేవాలయవిజ్ఞాన ప్రచారము ప్రథమ కర్తవ్యము. కాని యియ్యది సశాస్త్రీయముగను అనపార్థముగను సంప్రదాయసిద్ధముగను శిష్టపరిగ్రాహ్యముగను జరుగుచుండవలయును. కానిచో నయ్యది సకలానర్థములకుఁ దావలమగును.

కావున భారతప్రభుత్వము తత్రాపి మన రాష్ట్రప్రభుత్వము సర్వవిధముల జాగ్రత్తను వహించి, మానుషశక్తికి నిధానములగు దేవాలయములను బైని మేము పేర్కొనిన విధమున నుద్ధరింతురనియు, అట్టి పూనికతోడనే తత్సాధనముగ వీరలు ప్రారంభించునట్టి దేవాయతన ధర్మప్రబోధినియగు నీ పత్రిక సర్వవిధముల సర్వతోముఖమగు నభివృద్ధినంది సనాతనవైదికధర్మమును బునరుద్ధరింపఁ గలదనియు మేము సర్వవిధముల నారాయణస్మరణములను గావించుచున్నారము. ఇతి నారాయణస్మృతిః

శ్రీ విద్యాశంకరభవనము, గుంటూరు.
శ్రీ జయ భాద్రపద పూర్ణిమా భానువాసరము **12-9-54.**

ఆగమ శాస్త్రములు - విగ్రహారాధనము

ఆకులమన్నాడు; పండిత పార్థసారథి భట్టాచార్యులు

నాల్గు వేదములు ఆరు వేదాంగములు పూర్వోత్తర మీమాంస న్యాయశాస్త్రము పురాణములు ధర్మశాస్త్రము నను నీ పదునాలుగు విద్యలను విద్యా స్థానములను పేరుతో ప్రాచీనులు వ్యవహరించిరి. విద్యలు అరువది నాలుగు విధములని మరియొక అవాంతరవిభాగము కూడ కలదు. ఇందు మొదటిదగు వేదములు తక్కిన గ్రంథము లందలి సామగ్రి కంతకును మూలమై యున్నవి. వేదము లందు ఇమిడియున్న బహుముఖమగు తత్త్వమును విషయ విభాగము చేసి ఒక్కొక్క ప్రత్యేక విషయమును ఆయా శాస్త్రములు విస్తరించి ప్రత్యేకముగ వ్యాఖ్యా నించుటచే అవి యన్నియు వేదమునకు ఉపకారకములై వేదార్థ ప్రతిపాదకములై వెలయుచున్నవి. అట్లు వేద వ్యాఖ్యానములగు వివిధ శాస్త్రములలో 'ఆగమశాస్త్రములు' ఒక విభాగమగును. ఈ శాస్త్రము వైష్ణవాగమములనియు శైవాగమములనియు ద్వివిధముగనుండి వైష్ణవాగమము వైఖానసము పాంచరాత్రము భాగవతమునని మూడు భేదములై యొప్పినది. ఇయ్యది దక్షిణ భారతమందలి వ్యవస్థయై యున్నది.

ఆగమ శాస్త్రములు భగవానుని సాకారపూజను గురించి చెప్పుచున్నవి. సాకారపూజ యనగా జగత్కారణుడగు సర్వేశ్వరునకు కరచరణాద్య వయవములను కల్పనచేసి అట్టి దివ్యావయవ విశిష్టమగు దివ్యమంగళ విగ్రహమునకు మంత్ర పూర్వకముగ అర్ఘ్యపాద్య నైవేద్య పుష్పాంజలి ప్రణామాదులచే యారాధించుట యని చెప్పదగును. పై విధానమాగమములందు ముఖ్యవిషయముగ నుప దేశింపబడినది. ఆరాధనోపదేశము ముఖ్యోద్దేశమైనను అట్టి యారాధనమున కాలంబమగు దివ్య మంగళ విగ్రహము యొక్క యునికికి వలయు మందిరము యొక్కయు ఆ మందిరముయొక్క కమనీయతకు వలయు నంగో పాంగములుగ నుండవలసిన విమానమండపగోపుర ప్రాకారారామ తటాకాదుల యొక్కయు నిర్మాణము ఆ నిర్మాణమునకు సాధనమైన వాస్తుశిల్పజ్యోతిష వ్యాఖ్యాన విస్తరము ఆగమములందు కలదు. ఒక్కొక్క జనావాస మునకు ఆలయము అంగమనియు ఆలయములేని గ్రామము నివాస యోగ్యము కాదనియు కౌటిల్యాదాది గల అర్థశాస్త్ర నిర్మాతలు చెప్పుదురు.

మరియు ఆలయములను నిర్మించి విగ్రహములను నిర్మించిన వెనుక ఆ విగ్రహములకు చేయదగిన ప్రతిష్ఠా విధి ప్రతిష్ఠాప్రయోగము మహోత్సవము స్నపనము వీట్లవిధానము ఉత్పాతాదులందు చేయదగిన శాంతి క్రమము మంత్రకల్పములు అనుష్ఠాన కల్పము మొద లగునవి కూడ ఆగమములందు కలవు. పాంచరాత్ర శైవాగమములలో షట్కర్మవిధానముపదేశింపబడినది. పాంచరాత్రాగమమందు వైష్ణవదీక్షాప్రకారము శైవాగమ మందు శైవదీక్షావిధి యను నొక విలక్షణ సంస్కారము చెప్పబడి ఆ రీతిగ దీక్షను పొందినవారలకు కొన్ని ప్రత్యేక సంస్కారములు కూడ చెప్పబడినవి.

వేదములందు పై చెప్పబడిన విగ్రహ నిర్మాణాది వివ రములు కంఠోక్తముగ చెప్పబడకపోయినను విగ్రహముల యొక్క స్వరూపమును పూజావిధిని విధించెడి ప్రమాణ ములు విస్తారముగ కలవు. గౌతముడు మనువు ఆదిగాగల స్మృతి కర్తలు పై వేదశ్రుతులను సంగ్రహించియు నున్నారు. ఆ వివరము మరియొక వ్యాసమందు వివ రింపబడును.

ఈ యాగమములు అన్నియు ఆంధ్ర ద్రవిడ కర్ణాట దేశములందు అధికముగా ప్రచారమందున్నవి. ఉత్తర హిందూస్థానమందీయాగమోక్తమగు పూజ జరుగుచు న్నట్లు లేదు.

మరియు, ఆలయ నిర్మాతలు, పరిపాలకులు, అర్చ కులు మొదలగు పరిజనములు, గ్రామస్థులు, భక్తులు, తటస్థులు, ఆపన్నులు, రాజులు మొదలగు వారలు నడుచుకొనదగిన విధులు చేయదగిన కైంకర్యముల వలని ఫలవిశేషము మొదలగు విశేషములును ఆగమము లందు చెప్పబడినవి.

ఆలయములు వాని ఆకర్షకతచే భక్తిని పెంపొందించు టకు మాత్రమే గాక చాల ప్రదేశములందు విభవము ననుసరించి గొప్ప విద్యానంస్థలుగ విద్యను వ్యాపింపచేసి యుండెను. అచ్చటచ్చట ఆలయపరిపాలకులు తమ యాలయములందు పాఠశాలలను స్థాపించి వానియందు సమస్త విద్యలను అధ్యయనము చేయుటకు ఏర్పాటులను గావించిరి. విద్యార్థులకు విద్యాధికులగు నుపాధ్యాయులకు ఉచిత వసతులను వేతనములను ఇచ్చి విద్యా సంస్థలను పోషించిరి. దక్షిణార్కాడు మండలములోని 'త్రిభువని' క్షేత్రమందు ప్రథమ రాజాధిరాజ రాజకేసరివర్మ క్రీస్తు శకము 1018-1050 సంవత్సరములలో కొన్నివేలమంది విద్యార్థులకు విద్యాభ్యాసమునకై ఒక సంస్కృత మహా

విద్యాశాలను స్థాపించి నడిపించిన విషయము శాసనరీతిగ తెలియవచ్చుచున్నది.

అయా గ్రామమందు నివసించెడి అన్ని వర్ణములవారికిని ఆలయముతో నిత్యసంబంధమును కల్పించుటకై వారలవారలకు జీవనమును కల్పించెడి వృత్తులు చాల చోటులందుఁ యేర్పరుపబడి నేటికిని జరుగుచు వచ్చుచున్నవి.

విశేషదినములందు ఉత్సవములను వ్యాజముతో దూరస్థులును సన్నిహితులునగు ప్రజానీకము నొక్కచోట సమావేశపడుట కవకాశము కల్పించబడినది. ఆ సమావేశమునందును అయా కళలందు వైదుష్యముగల విద్వాంసులు తమతమ కౌశలమును ప్రదర్శనము చేయుటకును కర్మకారులు శిల్పులు తమ శిల్పనైపుణిని వెల్లడించికొనుటకును దానయశస్సంపదల నార్జించికొనుటకును వర్తకులు తమతమ వాణిజ్యమును విరివిగా సాగించుకొనుటకును యెంతో సదవకాశము యేర్పడుట కవకాశము కలదు.

చారిత్రకదృష్టితో చూచినను విగ్రహారాధనము చాల పురాతనమై మానవసభ్యతతో సమకాలికముగను ఉండినదని తెలియనగును. విగ్రహారాధనమును ఖండించిన వారలలో క్రైస్తవులు మహమ్మదీయులు ముఖ్యులగుటచే నీ విధానము ఆ మతకర్తల నాటికంటె ప్రాచీనమైనది. ఖండాన్తరములందు విగ్రహములు ఉండియుండిన నిదర్శనములు కలవు. అవి మనదేశమందలి విగ్రహములవలె నియతముగ ఆలయములందుఁ విధివిహితముగ పూజింపబడెడివో కాదో నిర్ణయించుటకు ఆధారములు లేవని కొందరనుచున్నారు. పాణినినాటి విగ్రహములకు మన దేశమందు పూజ జరిగెడిది. కేవల జ్ఞాపకచిహ్నములుగ పూజ లేకుండెడి విగ్రహములుకూడ నేటివలెనె పూర్వమందును ఉండుట కవకాశము లేకపోలేదు. అట్టి జ్ఞాపకచిహ్నములగు సాధారణ వ్యక్తుల పూజ పురుషార్థపర్యవసాయిని కాకుండుటచే వాటి పూజ జరుగకపోవచ్చును. రామకృష్ణాద్యవతారములను మన పూర్వులు అసాధారణములుగ మన్నించుటచే వాటిపూజ జరిగియే తీరును. మరియు విగ్రహములవలెనే పూజకు అవలంబముగ ఖండాంతరములందును వేరువేరు ఆకారములుగల పదార్థములను ఉపయోగించుట కలదు. విచిత్రమగు ప్రస్తారములుగల రేఖలు అందు బీజాక్షరములు చెక్కబడిన యంత్రములు ఒక విధానము. ఇట్టి యంత్రములు లోపలిభాగమందు ఇమడ్చబడిన తాయెత్తులు, పవిత్రములగు రావి వేప మొదలగు వృక్షముల చేవతో చేయబడిన శూలాకారముగల దారుఖండములు మరియొక విధానము. ఇయ్యవి మాత్రమేగాక క్రైస్తవుల శిలువ పావురము మహమ్మదీయుల కామధేనువు పీర్లు మొదలగునవి పై జాతిలో చేర్చవచ్చును

మరియు మానవసభ్యత సృష్టితో ఆరంభమై విచ్ఛిత్తి లేక అనువర్తించుచున్నదని భారతీయులును పరిణామక్రమమున సృష్టి వివిధపరిణామములకులోనై సృష్టికి యెంతో వ్యవహితమై మానవసృష్టి జరిగి ఆ వెనుకగూడ యెంతో వ్యవహితమై మానవసభ్యత క్రమక్రమముగ వృద్ధియగుచువచ్చి ఇంకను ఉత్తరోత్తరమందు వృద్ధి కానున్నదని పాశ్చాత్యులును నేటి మన సభ్యతను విభిన్న దృక్పథముతో పరామర్శించి మానవసభ్యతను వేరువేరు విధముగ నిరూపించుచున్నారు. రెండవపక్షములో మానవులు తమ నిత్యజీవితావసరములై ప్రకృతి వికారములగు పంచభూతములను భయభక్తులతో ఆరాధించుచువచ్చుట సంభవించి అవల నాగరిక పెంపొందినకొలది సమష్టిగా సృష్టికర్త నొకనిని కల్పించికొని అతనికి సృష్టిసాధనోచితమగు దేహమును కల్పించి ఆ ప్రతిమ నారాధించుట సంగతము కావచ్చునని పాశ్చాత్యవాసనగల భారతీయులును సాధింతురు. మొదటిపక్షమువారు ముందు చెప్పిన రీతిని సమూర్తపూజనమును వేదచోదితముగజేసి సృష్ట్యాది యందుండియు ఏకరూపముగ నిది యాచరణమందున్నదని చెప్పుదురు.

మరియు వేదములు కర్మకాండమనియు బ్రహ్మకాండమనియు రెండు విభాగములుగ విభజింపబడి వేదత్రయరూపమగు కర్మకాండము భగవానుని అమూర్తరూపమగు అగ్నిహోత్రముఖముగను ఉపనిషద్రూపమగు బ్రహ్మకాండము భగవానుని సమూర్తరూపమును ప్రతిమాముఖముగను ఉపాసించుటను విధించుచున్నదని ఆగమశాస్త్రముల సారమైయున్నది. అగ్నిహోత్రసపర్యకు కావలసిన ప్రకారమంతయు వేదములందును వేదాంగమగు కల్పసూత్రములందును విస్తారముగ నుపదేశింపబడినది. ప్రతిమారాధనమునకు వలయు ప్రకారమంతయు ఆగమశాస్త్రములందు వివరించబడియున్నది.

ఇట్లుండినను అమూర్తసమూర్తపూజల ప్రయోగమునందును ఫలమందును యెంతో తరతమభావము కలదు. అమూర్తపూజవలని ఫలము ననుభవించెడివాడు ఆయజనమును చేసినట్టి యజమానుడు మాత్రమే లేక అతని కుటుంబము మాత్రమే యగును. ఆ యజమానుని కాలమునకు తరువాత ఆ యగ్ని నష్టమైపోవుటచే తరువాతివారికి ఫలదాయికాక పరిమితకాల ఫలప్రదమైయున్నది. సమూర్తయజనమట్టిదికాదు. ఇది శాశ్వతమై ఆ పూజను ప్రతిష్ఠించిన యజమానుని జీవితానంతరముకూడ అవిచ్ఛిన్నముగ ననువర్తింపు ఆ ప్రదేశమును సేవించెడి

లెక్కకు మిక్కిలియగు భక్తులకు తారకమై వెలయు చుండును. యెంతోకాలమునుండి నేటివరకు భారతావని యందు భక్తులసమూహములచే దర్శింపబడియెడి తిరుపతి శ్రీరంగమాదిగాగల పుణ్యక్షేత్రముల నీయెడ దృష్టాంతముగ చెప్పవచ్చును.

మరియు అమూర్తయజనము చేసెడి యజమానునకు ప్రతినిధి లేదు. అత డొక్కడే ఆయా నియమితకాలము లందు నియమిత కృత్యముల నాచరించి పరిచర్య చేయవలెను. సమూర్తయజనము అట్టిది కాదు. భగవానుని సేవించెడి అనేక భక్తులకు ఒకే ఒక అర్చకుడు ప్రతినిధిగ నుండి ఆ కైంకర్యము-కుపలయు నియమనిష్ఠలను ఆచరించుచు యథావిధిగ పూజలను చేసి ఆ పూజాఫలమును రాజరాష్ట్ర గ్రామ యజమానులకు అందచేయుచున్నాడు. ఒరులకుగాను మరియొక సమర్థుడగు నాతడు త్యాగము చేసి వారలను తరింపచేయుట యనునది భారతభూమి యందే గాక ఖండాంతరములందును ప్రసిద్ధమై యున్నది. ఇంద తిశయోక్తి లేదు. యేసుక్రీస్తు పాపుల నుద్ధరించుటకై తాను త్యాగము చేసి తన రక్తమును ధారపోసి శిలువపై మరణదండన ననుభవించిన కథ కలదు. మహమ్మదును గురించియు అట్టి కథయు చెప్పుదురు. బుద్ధ భగవానుడు సర్వసంగ పరిత్యాగము చేయుటయు పర దుఃఖాసహిష్ణుతవలననే నగుటయు ప్రసిద్ధమే.

శరణాగతి శాస్త్రమును ప్రచుర ప్రచారమునకు తెచ్చిన విశిష్టా ద్వైతమత ప్రవర్తకులును తమ శిష్యులకొరకై గురువులు భరన్యాసము చేయుట యనునది కూడ పై యర్థమును అనుసరించునదే అయియున్నది. అట్లేఆశక్తులు అనర్హులు, అలసులు తటస్థులు నగు ప్రజానీకమునకు సేవ చేయుటకై వారలకు ప్రతినిధియై అర్చకుడు ఆలయములందు భగవానుని పూజించి ఆ పూజచే తుష్టుడగు భగవానుని యనుగ్రహమును వారలందు ప్రసరింప చేయుచున్నాడు. ఇదియే ఆగమ శాస్త్రముల యొక్కయు విగ్రహారాధనము యొక్కయు వైశిష్ట్యము.

ఒక విషయము మాత్ర మిచ్చట మరువరానిది. భగవానుడు సర్వశక్తుడై సర్వవ్యాపి యగుటచే యాతడు భక్తు లారాధించెడి విగ్రహమందును సాన్నిధ్యము చెంది యుండుననుటలో ఎట్టి సందియముగాని లేదు. అట్లారాధించెడి భక్తు డెవ్వడుగాని భగవానుడా విగ్రహమునందే ఆదే రూపముగ మాత్రమే అనగా శిలాదారు లోహమయముగనే ఉన్నాడని యనుటలేదు. పిపీలికాది బ్రహ్మ పర్యంతముగల చరాచరమగు జగమంతయు భగవచ్ఛక్తిచే వ్యాప్తమై యున్నదని చెప్పెడి మన శాస్త్రములు సర్వవిధములచేతను విగ్రహారాధనమును సమర్థించగలవు.

యుక్తివాదము ననుసరించినను దిగువ రీతిని ఉపపత్తిని చెప్పవచ్చును. కార్యసిద్ధికొకలక్ష్యమవసరమైయుండును. ఏకలవ్యుని చరిత్ర మనమంద రెరిగిననదే. అతడు తన కార్యసిద్ధికై ద్రోణుని విగ్రహమును ముందుంచుకొని దానియందు గురుభావమును బెట్టి విలువిద్యను సాధించి దిట్టయయ్యెను. విగ్రహములందలి కార్యకారిత్వమునకు ఏకలవ్యుని చరిత్రమును సాధారణ దృష్టాంతముగ దీసికొనవచ్చును. ప్రతిమయందు భగవద్బుద్ధిని కల్పించికొని దానికి పూజాప్రణామాదుల చేసి తమ యభీష్టమును ప్రార్థించెడి భక్తులు ఇష్టార్థసిద్ధిని వడసిన ప్రకరణములను ఆయా క్షేత్రమహాత్మ్యములను పరిశీలించినప్పుడు మనకు తెలియ గలదు. కలియుగ దైవతమని ప్రసిద్ధి జెందిన తిరుపతి వేంకటేశ్వరుని దివ్యభాండాగారమాదేవుని వర ప్రసాదము నొంది సంతుష్టులగు భక్తులచే సమర్పింపబడిన ధనరాసులచే చరిత్రకందని ప్రాచీనకాలమందుండి నేటివరకు ప్రవర్ధమాన మగుచున్న విషయము పరోక్షము కాదు. భక్తిధనులగు మహనీయులకు ప్రతి ఆలయ మందలి విగ్రహముకూడ ఇట్టి మహిమ విశేషము కలదిగ గోచరించుచునే యుండును. ఆంధ్ర దేశమందు భద్రాచల రామదాసువంటి మహనీయులు విగ్రహారాధనచే తరించిరి. ద్రవిడ దేశమందును ఆళ్వారులు నాయనారులు మొదలగు పరమ భక్తులు తమ తమ సమకాలము లోను వ్యవహితకాలములందును వెలసియుండెడి పరశ్శతము లగు దివ్యక్షేత్రములయొక్కయు అందలి దేవతలయొక్కయు మహిమను పాడి తరించి వారి కీర్తనములచే మన బోటులను తరింప చేసిరి.

శ్రీ మహాగణపతి తత్త్వము

శ్రీ గాయత్రీ పీఠాధిపతిస్వామి

ఏ కార్యమైనను నిర్విఘ్నముగ పరిసమాప్తి చెందవలె ననిన, గణపతి మహాదేవుని సేవించుట మన భారతీయ సాంప్రదాయమై యున్నది. సర్వవిఘ్నములను నశింప జేసి రక్షింపగల దక్షత ఆయనయందున్నది. కనుకనే ప్రతికార్యమందును "ఆదౌ పూజ్యో గణాధిపః" యని వారిని ముందు పూజించుచున్నారు. ఇట్లు మహాశక్తిగల ఆ గణపతిదేవునియొక్క తత్త్వమేమై యుండును? అను విషయము గురించి యొకింత విచారింతము.

అష్టోత్తరశతోపనిషత్తులో (గణపత్యుపనిషత్) అనియొకటి కలదు. దానిలో గణపతితత్త్వమిట్లు వర్ణింపబడి యున్నది.

"సర్వంఖల్విదంబ్రహ్మ" అని శ్రుతిలోని బ్రహ్మశబ్ద వాచ్యుడు ఈ గణపతియే అనియు ఈ గణపతి సచ్చిదానందాద్వయుడనియు ఈతనినుండి ఈ జగత్తంతయు పుట్టి రక్షింపబడి ఈతనిలోనే లయమగుచున్నదనియు సృష్ట్యాదియందు ప్రకృతిపురుషసంయోగమువల్ల ఆవిర్భవించిన జగత్కారణతత్త్వమీతడే యనియును వర్ణింప బడి యున్నది. దీనిని బట్టిజూడ గణపతితత్త్వము సగుణబ్రహ్మమైన కేవలభగవత్తత్త్వమే యని స్పష్టమగు చున్నది.

ఇక వేదపూర్వభాగములు "గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనాముపమశ్రవస్తమమ్, జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతిభిస్సీదసాదనమ్" అని వర్ణింపబడియున్నది. ఈ మంత్రార్థమేమనగా:— హే బ్రహ్మణాం బ్రహ్మణస్పతే, అనగా సర్వవేద మంత్రములకు అధిపతి యగు దేవా, త్వాం: నిన్ను, గణానాం గణపతిం—సర్వవిధములగు దేవగణము లగు స్వామిగాను, కవిం కవీనాం, విద్వాంసులందరిలో నుత్తమ విద్వాంసునిగాను, ఉపమశ్రవస్తమం, అన్ని యుత్తమ గుణములునీయందు మూర్తీభవించి యుండుట చేత అన్ని విషయములలోను ఉపమానముగా చెప్పతగిన ఉత్తమవ్యక్తివి నీవే యని ఉత్తమమైనఖ్యాతి గలవానిని గాను జ్యేష్ఠరాజం, రాజులందరిలోను జ్యేష్ఠత్వము కల వానినిగాను తెలిసికొని హవామహే, ప్రార్థనాపూర్వకముగా ఆహ్వానించుచున్నాము. అట్టి ఉత్తమ లక్షణములు గల నీవు నః=మా యొక్క ప్రార్థనలను, శృణ్వన్= వినుచు ఊతిభిః=మా యొక్క విఘ్నములను పారదోలి మమ్ములను రక్షించుటకు కావలసిన అన్ని నిమిత్తభూతము లగు పాలన సాధనలతోను సాదనం=మేము సంకల్పించిన ఈకర్మయందు ఆసీద=దయచేసి ఆసీనులుకండి."

ఈ మంత్రములో గణపతి అను దేవుడు సర్వవేద మంత్రములకు అధిపతిగా సంబోధింప బడినాడు, గాని గణపతి అని సంబోధింప బడలేదు. గణపతిత్వము ఆయనకున్న అధికారములలో నొకటిగాని అసలు స్వరూప లక్షణము లేదు; అని తెలుచున్నది. ఇంకను ఈ మంత్రములో ఆయనకు లక్షణములుగా వర్ణింపబడిన మిగిలిన విశేషము లన్నిటిని బట్టి ఆయన కేవలము భగవంతుడే అయి యుండవలె ననియు, పురుషోత్తమ శబ్దవాచ్యు డనియు స్పష్ట మగుచున్నది. భగవద్గీతలో శ్రీ కృష్ణపరమాత్ముడు "వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః వేదాంతకృత్ వేదవిదేవచాహం" అనియు పురుషోత్తమునిగ తనను తెలిసికొని భజింపుమని బోధించునట్లుగనే ఈ మంత్రముగూడ 'గణపతి' అను దేవుని సర్వవేద వేద్యునిగను పురుషోత్తమునిగను వర్ణించి యున్నది. కనుక వేదములోని అంతిమ భాగమగు ఉపనిషత్తువలెనే పూర్వభాగముకూడ గణపతితత్త్వము కేవలము భగవత్తత్త్వమే యని ధ్రువపరచుచున్నది.

ఇంక పురాణములలో నెట్లు వర్ణింపబడినది పరిశీలింతము. శ్రీమదాదిగణేశ పురాణ గణేశగీతయందు గణేశుడు తనతత్త్వమును గురించి తన భక్తుడైన వరేణ్యుడను రాజు

"విఘ్నేశ్వర మహాబాహో సర్వవిద్యా విశారద।
సర్వశాస్త్రార్థ తత్త్వజ్ఞ యోగంమే వక్తు మర్హసి."

అని ప్రార్థించగా నీ క్రింది విధముగా బోధించెను.

శ్లో॥ అజోఽవ్యయోఽహం భూతాత్మాఽనాదిరీశ్వర ఏవచ।
అస్థాయ త్రిగుణాం మాయాం భవామి బహుయోనిషు॥
అహమేవ మహావిష్ణుః అహమేవ సదాశివః।
అహమేవ మహాశక్తిః అహమేవార్యమా ప్రియ॥
అహమేవ పరోబ్రహ్మ మహారుద్రోఽహమేవచ।
అహమేవ జగత్సర్వం స్థావరం జంగమంచయత్॥
అహమేవాఖిలం విశ్వం సృజామి విసృజామిచ।
ఓషధీస్తేజసా సర్వా విశ్వంచాప్యాయయామ్యహమ్॥
అహం సాక్షి జగచ్చక్షుః అలిప్తస్సర్వ కర్మభిః।
అవికారోఽప్రమేయోఽహం అవ్యక్తో విశ్వగోవ్యయః॥
అగ్నౌ సూర్యే తథా సోమే యచ్చ తారాసు సంస్థితం।
విదుషి బ్రాహ్మణే తేజో విద్ధి తన్మామకం నృప॥
శివే విష్ణౌ చ శక్తౌచ సూర్యే మయి నరాధిప।
యాఽభేదబుద్ధిర్యోగస్సః సమ్యగ్యో గోమతో మమ॥
తతశ్చ సర్వభావేన భజ త్వం మాం నరేశ్వర।
భక్త్యాచావ్యభిచారిణ్యా సర్వత్రైవచ సంస్థితమ్॥

ఈ పైశ్లోకములలోని భావమునుబట్టి చూడగా శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో అర్జునునికి తన స్వరూపమును గురించి ఎట్లు బోధించి యున్నాడో గణేశుడును వరేణ్యునికి అదియే విధముగ బోధించినట్లు స్పష్టమగుచున్నది.

ఇంకను ఇంకొక పురాణాంతర్గత గణేశాష్టోత్తర శతనామములలో "సమస్త జగదాధారాయనమః, సమస్తదేవతా మూర్తయేనమః, విశ్వధృతేనమః, పురాణ పురుషాయనమః, సర్వస్మైనమః," అను నామములను బట్టికూడ గణేశ తత్త్వము కేవలము భగవత్తత్త్వమే యని తెలుచున్నది.

ఇట్లు గణపతిదేవుడు సాక్షాద్భగవంతుడే అయినచో ఆయనకుఁ గజముఖము, లంబోదరము, మూషకవాహనము, నాగమేఖలా యజ్ఞోపవీతములు ఉండుటలో విశేషమేమి? అను విషయము విచారణీయమగు చున్నది.

గజముఖములోని భావమును గణేశగీత ఇట్లు వర్ణించినది.

"గచ్ఛంతి ప్రాప్తు వంత్యేనం ప్రలయకాలే జాయంతే చ యస్మాత్
సర్వాః ప్రజాః" ఇతికృత్స్న ప్రపంచయోనిరీశ్వరో గజ శబ్దార్థః

అనగా సర్వ ప్రపంచము సర్వప్రజలు ఎవరివల్ల పుట్టుచున్నారో ఎవరిలో లయమగుచున్నారో అట్టి జగత్కారణమే గజశబ్దముచే సూచింపబడినది. కనుక గణపతి దేవుని గజముఖునిగ వర్ణించుటలో భావము ఈయన సర్వజగత్తునకు సృష్టిస్థితిలయకర్త యని బోధించుటయే. ఇక లంబోదరత్వము సర్వజగత్తును అనగా పదునాలుగు భువనములనుగూడ కుక్షిలో నుంచుకొని రక్షించు మహావ్యక్తి అని బోధించుచున్నది. మూషక వాహనత్వ నాగ ధారిత్వములలో విశేషమునుకూడ పరిశీలింతము. మూషక శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము దొంగిలించు స్వభావముగలది యని. అందుకనియే ఎలుక ఎవరికంటను బడకుండ బిలములలోను చూరులలోను దాగికొనుచు రాత్రులయందు చీకటిలో నాయా వస్తువులను దొంగిలించుటకై తిరుగు స్వభావముగలది యని సర్వ విదితమే! ఇక పాములన్ననో విషపూరితములై అపాయమును కలుగజేయు దుష్టస్వభావముకలవి. ఎలుకలను పాములు భక్షించు స్వభావముగలవగుటచే యీరెంటికి శత్రుత్వము కలదు. ఇట్టి శత్రుత్వముగల యెలుక వాహనముగను, పాములను మేఖలాయజ్ఞోపవీతములుగను ధరించుట వలన ఆ గణపతిదేవుని అత్యద్భుతయోగ మాహాత్మ్యము ద్యోతితమగుచున్నది. "అహింసా ప్రతిష్ఠాయాం తత్సన్నిధౌ వైరత్యాగః" అని పాతంజల యోగసూత్రము. ఋష్యశృంగుడు జన్మించి తపంబొనరించిన శృంగగిరిలో నొకానొక మండు వేసవి మధ్యాహ్నమున ఒక మండూకము ప్రసవవేదనచే బాధపడుచుండ వేడిమిబాధను సహింపలేక యున్న తరినొక త్రాచుపాము తనపడగతో నద్దానికి ఎండ బాధ లేకుండ నీడను కల్పించి కాపాడిన దృశ్యమును చూచియేగదా శ్రీ శంకర భగత్పాదులవారు శృంగగిరిలో శ్రీ శారదాదేవిని ప్రతిష్ఠించుటకు కారణము. అట్టియద్భుత యోగమాహాత్మ్యముగల దేవునిగా శ్రీ గణపతిని ధ్యానించు వారికి అట్టి యోగ సిద్ధులుకూడ లభించును. విషపూరితములగు నాగుపాములే ఆయన కట్టి యలంకారములగుటచే నట్టి గణపతి యుపాసకులకు ఎంత దుష్టులైనను వశమగుదురు. సర్వజన వశీకరణసిద్ధి కూడ లభించును. ఇదియును కాక మహత్తరమై పూజ్యమైన ఏనుగు యొక్క ముఖమును, అల్పమై క్షుద్రమైన ఎలుకను వాహనముగను, విషపూరితములగు సర్పములను మేఖలాద్య లంకారములుగను ధరించుటవలన గీతోక్త 'విద్యావినయసంపన్నే' త్యాది శ్లోకభావమువలె సర్వ సమదర్శనత్వము ప్రకటితమగుచున్నది. అట్టి పరస్పర వైలక్షణ్యము వైరుధ్యము గన్పడు భేదములన్నియు, ఆయా ఉపాధి కల్పితములుగాని వాస్తవములుగావనియు, వాటన్నిటియందనుస్యూతమైన చైతన్యము సత్యజ్ఞానానంద స్వరూపమై ఏకమై యద్వితీయమై విరాజిల్లుచున్నదనియు ద్యోతితమగుచున్నది. "అణోరణీయాన్ మహతో మహీయాన్" అనునది ఆ పరబ్రహ్మ లక్షణమేగదా! ఆ గణపతి మహాదేవుని మౌఖిక గజత్వము, ఔదర్యలంబత్వము, వాహన మూషకత్వము, మేఖలాద్యాలంకారిక సర్పత్వముల వలనకూడ ఆయన తత్త్వము సాక్షాద్భగవత్తత్త్వమేయని ధ్రువపడుచున్నది.

ఇంకను ఆ పరమేశ్వరుని సాక్షాదవతార మూర్తులగు శ్రీమ దాది శంకర భగవత్పాదుల వారు తాము రచించిన మహాగణేశ పంచరత్న శ్లోకములలో గణేశుని "సదా విముక్తి సాధకం, సురేశ్వరం, నిధీశ్వరం, మహేశ్వరం, పరాత్పరం, యశస్కరం, మనస్కరం, అకించనార్తి మార్జనం, చిరంతనోక్తి భాజనం, ప్రపంచ నాశభీషణం, అచింత్యరూపం, అంతహీనం, హృదంతరే నిరంతరం వసంత మేవయోగినాం" ఇత్యాదిగా వర్ణించి ధ్యానించిరి. అపరశంకరులని ప్రసిద్ధి గాంచిన శృంగేరీ పీఠాధిష్ఠిత జగద్గురు శ్రీ సచ్చిదానంద శివాభినవనృసింహ భారతీస్వామి వారు రచించిన గణేశస్తోత్రమునందును, "సురాసురైర్నమస్కృతం జరాపమృత్యు నాశనం, గిరాగురుం శ్రియాహరిం జయంతి యత్పదార్చకాః శరీరకాంతి నిర్జితాబ్జ బంధు బాల సంతతిం, ప్రకాశితాత్మ తత్త్వకం, రమాధవాది పూజితం శమాదిషడ్గుణప్రదం" ఇత్యాదిగా వర్ణించినారు. ఈ వర్ణనద్వయము గణపతిదేవుడు ఆ పరాత్పరుడే యని స్పష్టపరచుచున్నది.

పై నుదహరించిన రీతిన గణపతి తత్త్వము కేవల భగవత్తత్త్వమేయైనచో శివుడు, విష్ణువు, శక్తి అను వారల

తత్త్వ మేమి ? అను సంశయముప యించును, శైవము, వైష్ణవము, గాణాపత్యము, సౌరము, శాక్తేయము, మున్నగు ప్రత్యేక ప్రత్యేక మతావలంబులకు ఈ సందేహ ముద యించుటయే కాక నివారింప నశక్యముకూడ నగును. శైవమతావంబులకు శివుడు ఆ భగవత్తత్త్వ మనియు మిగిలిన దేవతలందరు ఆ శివునికంటె తక్కువవారును, శివునికి భక్తకోటిలోని వారును, అనియు వారు చెప్పు దురు. అటులనే వైష్ణవులు విష్ణువే భగవత్తత్త్వమనియు, శాక్తేయులు శక్తియే భగవత్తత్త్వ మనియు, సౌరమతా వలంబులు సూర్యుడే భగవత్తత్త్వ మనియు ఇట్లు వారి వారి ఉపాస్యదైవమే భగవంతుడనియు, మిగిలినవారు వారికంటె తక్కువ వారనియు బేదదృష్టితో ప్రతిపాదించు చుందురు. వ్యాసభగవానుడు అష్టాదశ పురాణములను రచించి వానిలో కొన్నిటియందు శక్తియొక్క యసామా న్యతము, ఇంక కొన్నిటిలో గణపతియొక్క నిరుపమా నత్వము,—ఈ విధముగ వర్ణించియున్నాడు. ఇట్లు వర్ణించుట తత్త్వము తెలిసికొనలేనివారికి పరస్పరద్వేష కారణము కావచ్చును. కాని సాక్షాత్ నారాయణావతార మగు శ్రీ వ్యాస భగవానుడు ఇట్టి మతద్వేషములను కలి గించుటకై పురాణములను రచించె ననుట ఎవ్వరికిని అంగీకారము కాదు గదా! అట్లయినచో ఆ పురాణములలో శివాది దేవతలను అందరిని భగవత్తత్త్వ స్వరూపులుగనే వర్ణించుటలో వ్యాసుని యాశయమేమై యుండును? భగ వంతు డొక్కడే గాని యనేకులనుటకు వీలుగాదు. శివుడే భగవంతుడైన, విష్ణువు కాని, గణపతి కాని, శక్తి కాని, సూర్యుడు గాని భగవంతు డనుట కెన్నటికిని వీలు కానగును. అట్లే గణపతి భగవంతు డగుచో మిగిలినవారు భగవంతులు కానేరరు. కాని ఆయా పురాణములలో అటులనే వర్ణించుటలో వ్యాసుని భావమేమై యుండును ? ఉపనిషన్మతావలంబులగు నద్వైతులకీ విషయమున శంక బొడమదు. ఏలనన, ఉపనిషత్తులలో "ఏకమే వాద్వితీయంబ్రహ్మ, సదేవసౌమ్యేదమగ్ర ఆసీత్, సర్వంఖ ల్విదంబ్రహ్మ। ఈ శావాస్య మిదం సర్వం। సర్వం హ్యేత ద్బ్రహ్మ." ఈ మొదలగు మంత్రములవలన పరబ్రహ్మ తత్త్వము ఒక్కటే యని ఉద్ఘాటింపబడుచున్నది. నిర్గుణ తత్త్వము మాయాశబలితమై సగుణము కాగా ఆ సగుణ బ్రహ్మము వల్ల ఈ సృష్టి కార్యమంతయు కలిగినది. అని ఉపనిషన్మతము. ఆ సగుణబ్రహ్మనే వ్యాస భగవానుడు శివపురాణములో శివునిగను, విష్ణు పురాణములో విష్ణువుగను, శక్తి పురాణములో శక్తి గను, గణపతి పురాణములో గణపతిగను వర్ణించెను. ఇట్లేందుకు వర్ణించె ననగా వివిధ జీవుల యభిరుచివై చిత్ర్యమును బట్టి అందరిని తరింప చేయవలెనను మహ దాశయముతో అట్లు వర్ణించినాడు. కాని పరస్పరద్వేషముల కలిగింప వలెనని కాదు. ఆ సగుణ బ్రహ్మతత్త్వమైన భగవంతుని కేవలము శివునిగ వర్ణించినచో కొందరికి రుచింపక పోవచ్చును. విష్ణువుగ వర్ణించుచో మఱికొంద రికి రుచింపక పోవచ్చును. ఇట్లు ఏ ఒక్క స్వరూప ముగా వర్ణించినను మిగిలిన యభిరుచులు కలవారికి రుచింపదు. కొందరికి ఈ పురుషాకారము కాక లోకమాతృ స్వరూపముగా ధ్యానించిన హృదయము త్వరలో ద్రవించును. ఇట్లు "రుచీనాం వైచిత్ర్యాత్" అనగా అభిరుచులు వైచిత్ర్యమును బట్టి ఏ జీవునకు ఏ రూపమునందు హృదయము లగ్నమగునో ఆ రూపమునే ధ్యానించిన తరించుటకవకాశము కలుగును. ఉపని షన్మత ప్రకారము భగవంతుడొక్కడే, ఆభగవంతునే కొందరు శివుడనియు, కొందరు విష్ణువనియు, కొందరు గణపతి యనియు, మరికొందరు శక్తియనియు ఈవిధ ముగ తమతమ యభిరుచుల ననుసరించి నానావిధ నామ రూపములతో భజించుచున్నారు. ఇట్లు ఆయా నామముల లోను, రూపములలోను, భేదమేలేని భగవత్తత్త్వములో ఎట్టిభేదము లేక ఏకమై అయ్యది భాసించుచున్నది. ఇట్టి బేదబుద్ధి కలుగకుండుటకై శ్రీ శంకరభగవత్పాదులవారు గాణాపత్యముతో కలిపి షణ్మతముల స్థాపించియున్నారు. ఇంకను వివిధ మూర్తులను కలిపి పంచాయతనముగా దేవతార్చనను స్మార్త సాంప్రదాయము ననుసరించువార లకు నిర్ణయించిరి. వేదమే జీవులందరిని తరింపచేయు తలంపుతో ఆయామూర్తులను అక్కడక్కడ భగవంతునిగా వర్ణించి యున్నది. దీనినిబట్టియే వ్యాసపురాణ రచనము కూడ నేర్పడినది. కనుక గణపతిని గురించి ఉపనిషత్తు లోను, వేదపూర్వ భాగములోను, పురాణములయందును, శంకరాది మహాపురుషుల రచనల యందును, పై చెప్పిన విధమున భగవత్తత్త్వముగా వర్ణించుటలో నీవిధముగ నుపపత్తికలదు. ఇంతయేల ? గణేశ గీతయందు గణేశుడే

"శివే విష్ణౌ చ శక్తౌచ సూర్యే మయి నరాధిప ।
యాఽభేదబుద్ధిర్యోగస్సః సమ్యగ్యోగో మతోమమ ॥ "

అని బోధించి యున్నాడు.

కనుక గణపతి దేవునిగురించి శివాదీతర దేవతలకంటె తక్కువ యని భేదబుద్ధి లేక ఆ గణపతి తత్త్వము వేదప్రోక్తమై, ఉపనిషత్ప్రతిపాదితమై పురాణోపబృం హితమై మహాపురుషస్తుత్యమై విరాజిల్లుచున్న కేవల భగవత్తత్త్వమే కాని అన్యముకాదను దృఢవిశ్వాసముతో నందరు ఆ మూర్తిని ధ్యానించి తరించెదరుగాత.

ఇత్యేషా నారాయణ స్మృతిః.

మహా శివరాత్రి - శివక్షేత్రములు

ఓరుగంటి వేంకటకృష్ణయ్య (సంపాదకుడు)

శ్లో॥ చైతన్యం పరిపూర్ణ మేకమచలం జ్యోతిర్మయం వ్యాపకం
తత్పంచాక్షర మంత్రమాద్యమమలం సూక్ష్మాతి సూక్ష్మం పరం
లింగం బ్రహ్మ సనాతనం సుమనసా ధ్యాతవ్యరూపం సదా
బాహ్యాభ్యం తరసంస్థితం పరశివం ప్రాణేశ్వరం భావయేత్.

శివక్షేత్రము లన్నింటియందు బ్రహ్మోత్సవము తరువాత ప్రముఖమైన యుత్సవము శివరాత్రియే. ఈ శివరాత్రికథ యేమనగా బ్రహ్మవిష్ణువులలో నెవరధికులని వారిలో తగవు వచ్చెను. వారు తగవులాడుచుండఁగా నిద్దరి యెదుట దుస్సహకాంతితో నొకలింగాకారతేజస్సు కనవచ్చెను. దానికొనలు చూచివచ్చినవారధికులని వారు అప్రయత్నము చేసిరి. ఆ తేజస్సు కనవచ్చిన దినము కుంభమాసములో శివరాత్రి. ఆ కాలము నిశీథము, 'లింగోద్భవకాల' మని అప్పటిపూజ లధికఫలదాయకము లని భక్తుల విశ్వాసము.

ప్రాచీనకాలమునఁ బండితత్రయమని పేరుగాంచిన శివభక్తుల ప్రచారముచేత వైదిక శైవమతము (బసవేశ్వరుని లింగాయతమతము కాదు) మన త్రిలింగదేశమున నెంతో వ్యాప్తిలో నుండినది. బసవేశ్వరునికి వేదప్రామాణ్యము నందు నమ్మకము లేదు. వర్ణాశ్రమాచారములు కూడనివనియు భక్తి యొక్కటియే గణ్యమని యాయన తలంపు. పండితత్రయము వేదానుయాయులు. వర్ణము మీద వలపు కలదు. వైదిక శైవముతోఁ బాటు పెక్కు శైవక్షేత్రములు జనానురాగమును గాంచినవి. రెండు నదులు కలసినచోటున నెల్ల 'సంగమేశ్వరుఁ' డుండవలెనుగదా.

అన్ని శివక్షేత్రములందును ప్రాచీనకాలమునుండి ప్రసిద్ధికెక్కినవి ద్వాదశజ్యోతిర్లింగములు, పంచభూత లింగములు, పంచారామములు.

ద్వాదశ జ్యోతిర్లింగములను ఆదిశంకరులు స్తోత్రము చేసినారు. ఆస్తోత్రము 'ద్వాదశజ్యోతిర్లింగస్తోత్ర' మని యెంతో ప్రఖ్యాతికి వచ్చినది. ద్వాదశజ్యోతిర్లింగములలో ఆంధ్రదేశమున రెండున్నవి. ప్రథమము శ్రీశైలము:— 'శివానందలహరి' లో శంకరులు రెండుశ్లోకములలో దీనిని కీర్తించియున్నారు. 'సేవే శ్రీగిరి మల్లికార్జున మహాలింగం శివాలింగితమ్' అని ప్రతియొక్కనినోట నాడుచునేయుంఁడునుగదా. ఈక్షేత్రము కర్నూలుజిల్లా నంది కొట్కూరు తాలుకాలో నంద్యాలస్టేషను కీశాన్యమున దాదాపరువదిమైళ్ల దూరములో నల్లమలకొండలమధ్య కృష్ణ చెంతనే పర్వతపీఠికపై నున్నది. ఈక్షేత్రము లింగాయతులకుఁగూడ చాలముఖ్యము. ఇందు 'మల్లికార్జునుని' పూజారి జంగమయ్యే. దేవి భ్రమరాంబిక పూజారి బ్రాహ్మణుఁడు. 'శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే' యని ప్రఖ్యాతి. మామూలుదినములలో నిక్కడ ఆటవికులైన చెంచులు పూజారు లుందురు. ఉత్సవమునకు వేలజనులు కొండలలో అడవులలో సకలకష్టముల కోర్చి వత్తురు. ఆంధ్ర కర్ణాటక ద్రావిడ మహారాష్ట్ర శైవజన సమ్మేళనము కన్నులపండువుగా నుండును. రెండవది, ద్రాక్షారామభీమేశుఁడు. ద్రాక్షారామము తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకాయం దున్నది.

శ్రీనాథుని 'దక్షారామపురీవిహారవర....' యాన్దలమునకు సంబంధించినదే. అతిప్రాచీనక్షేత్రము. 'గాథాసప్తశతి' కర్త హాలునికిని సింహళరాజకన్య లీలావతికిని ఇక్కడనే పెండ్లి జరిగినదట. దేవాలయనిర్మాతలు పూర్వ చాళుక్యులు. అనాటిమొద లీనాటివరకు పావనక్షేత్రమే. విద్యానాథుని ప్రతాపరుద్రీయములో త్రిలింగములని పేర్కొన్న ద్రాక్షారామేశు డీయనయే అట. దీని అసలు పేరు దక్షారామమే వాడుకలో ద్రాక్షారామమయినది. ఇక్కడ ద్రాక్షలు లేవు. నైజాముదేశములో నింకొక దక్షారామ మున్నదందురు. అక్కడ నున్న వేమో? ఈక్షేత్రము పంచారామములలో నొక్కటియట.

'ఆరామము' లన్న పేరునుబట్టి వెంటనే కొందరు ఇవి మొదట బౌద్ధారామములని వీరావేశముతో శైవులు వీనిని శివక్షేత్రములుగ జేసినారని మొదలు పెట్టుదురు. మన శాస్త్రములో తపస్సునకు సరితూట తీర్థ ఆశ్రమ శైలారామములు అనుకూలములందురు. పురాణ పరికీర్తితములైన యా క్షేత్రములు బౌద్ధము లట.

పంచారామముల ప్రస్తావము స్కాంద పురాణములో కలదు. తారకాసురునిమెడలో నొకస్వయంభువు అమృత లింగ మొకటి యుండినదట. కుమారస్వామి ఆ లింగము భేదించినదనుక తారకుఁడు చావలేదు. లింగ

శకలము లయిదు నయిదు క్షేత్రములందుఁ బడినవి. అవి యెల్ల నారామము లయినవి. అందు మొదటిది ద్వాదశ జ్యోతిర్లింగములందును కీర్తింపబడిన దాక్షారామము.

రెండవది క్షీరారామము. దీనికి లౌకికనామము పాలకొల్లు. ఇక్కడను దేవుని పేరు భీమేశ్వరుడే. పాలకొల్లు పడమటిగోదావరిజిల్లా నరసాపూరుతాలుకా యందున్నది. ప్రాచీనక్షేత్రము. చాళుక్యులప్రతిష్ఠయే. శాసనము లెన్నో ఈ దేవాలయమున దొరికినవి. రాజమహేంద్రవర నగర రాజులు కోనవంశహైహయులు దీనికి పోషకులు.

మూడవది. భీమారామము. దీనినే గుఱుపూడి భీమవరము అందురు. ఇది పడమటిగోదావరిజిల్లా భీమవరము తాలుకాయం దున్నది.

నాల్గవది. సామర్లకోట దగ్గరి కుమారారామము. ఇక్కడ దేవుని సోమేశ్వరు డందురు.

అయిదవది. అమరారామము. దీనినే అమరావతి యందురు. కృష్ణాతీరమున గుంటూరు జిల్లాయందు గుంటూరునకు ముప్పదిమైళ్ళ దూరములో నున్నది. ఇది పురాతనస్థలమే. దీనికి దగ్గరనే మొదటి యాంధ్రరాజధాని యగు ధాన్యకటకము (ధరణికోట) బౌద్ధులకాలమునాటి అమరావతీస్తూపము చెంతనే యున్నది. శైవులు దీని విడియగొట్టలేదఁటగాని అమరారామమును శైవదేవాలయముగ జేసినారనుట యెంత హాస్యాస్పదమో. రెండుశతాబ్దులక్రింద వాసిరెడ్డి శ్రీవేంకటాద్రిప్రభువు ఈయమరావతిని తన రాజధానిని చేసికొన్నాడు. కోవేలను చక్కగ దీర్చినాడు. ఆయన నూటయెనిమిది శివాలయముల గట్టించిన గొప్పదొర. వారి యాస్థానములలోనే ఋలుసుపాపయారాధ్యులవారుండి ఆధునిక పోతనవలె వాసి కెక్కినారు.

మన దేశమే త్రిలింగము కదా. అనఁగా నిది మూడు లింగముల మధ్యనుండుచోటఁట. ఆ మూడు లింగములు నైజాము దేశములలోని వని కొందఱందురు. శ్రీ శైలము (మంథెన) కాళేశ్వరము. (వేములవాడ) భీమేశ్వరములని కొందరు. కాదు శ్రీశైలము. దాక్షారామ భీమేశ్వరలింగము శ్రీకాళహస్తీ శ్వరలింగము లని యింకొందఱు. ఇప్పటి కాలమునకు దగినట్లు మేమవి శ్రీశైల శ్రీకాళహస్తీశ్వర శ్రీముఖలింగేశ్వరులని యందుము. మొత్తము మీద త్రిలింగదేశము ముక్కోణాకృతినే తనరియున్నది.

పంచభూతలింగములలో శ్రీ కాళహస్తీశ్వరలింగము ఒక్కటియే ఆంధ్రదేశమునం దున్నది. శివుఁడు పంచ మహాభూతములరూపమున (భూమిజలతేజోవాయు ఆకాశములు) నొక్కొకచోట స్వయంవ్యక్త మయ్యెనట. శ్రీ కాళహస్తియం దాయనరూపము వాయులింగము; వాయువుగ గర్భగృహమునందిరువైపులనున్న రెండుదీపములను సతతమాడించుచునేయుండును. శ్రీ కాళహస్తికథ కన్నప్పకథ తెలియనివారుండరు. ఒకపాము, ఒకసాలీడు ఒకయేనుఁగు అడవిలో వ్యక్తమైయున్న లింగమును సేవించి తమపేరుల శ్రీ (సాలీడు) - కాళ (పాము) - హస్తి అని యీశ్వరుని కిచ్చినవి. కన్నప్పనాయనా రైనాఁడు. ఆయనకథ నీమధ్య సినిమాలోగూడ వెలసినది. ధూర్జటి 'కాళహస్తిమహత్మ్యమును' 'కాళహస్తీశ్వరశతకమును' వ్రాసినవాఁడు.

ఈ క్షేత్రము లన్నియుఁ బురాణప్రసిద్ధములే. కొన్ని క్షేత్రములకు ఇటీవల భక్తులవలననే మిక్కిలి ఖ్యాతివచ్చినది. అట్టివి 'ఆచంట' 'కోటప్పకొండ' గుంటూరుజిల్లా నరసారావుపేట తాలూకా; ఈ దేవునికిఁ ద్రికోటీశ్వరుఁ డని పేరు. బ్రహ్మవిష్ణుశివులు మూడుకొండలపై నావిర్భవించి యుండుటచే నీచోటుకు 'త్రికూటాద్రి' యనిపేరు. ఇక్కడ దేవేరి లేని దేవర 'దక్షిణామూర్తి' యున్నాడు. ఇక్కడ పేదభక్తులకథలే ముఖ్యము. లింగబలిజసాలంకయ్య ఒకాయన ఈయనపేరున స్వామిని సాలంకీశ్వరుఁ డన్నారు. గొల్లభామ పెద్దభక్తురాలు. పేరులేని పెద్ద మాను' గాలివానలో పడిపోగా దానిలోనుండి నెత్తురు కారినదఁట. ఆ చెట్టుకూడఁ ఒకభక్తునిరూప మేమో! కోటప్పకొండ ప్రభలు చాల ప్రసిద్ధము.

'ఆచంట'కథ ఇంకను ఒకచిత్రము. అజ్జరపుపేరయలింగ కవి 'ఒడయనంబి విలాసము'లో యీ యుదంతము వ్రాసియున్నాఁడు ఒడయనంబి అరవశివబ్రాహ్మణుడు. ఆయన పడమటిగోదావరిజిల్లా భీమవరము తాలూకా నీ గ్రామమునకు వచ్చి స్థిరనివాసము నేర్పరచుకొన్నాడు. ఒకదినము—ఆనాఁడు—తన వారకాంత—పరమనాచితో క్రీడించినాఁడు. అర్ధరాత్రమున మెలకువవచ్చినది. తాను పూజించులింగము వంటియింటిలో దేవతార్చనలో నున్నది. నాచి పైట తొలఁగి వక్షోజము కనబడుచుండఁగా అది లింగాకారమే యని దానియందే శివు నావాహనము చేసి పూజ మొదలుపెట్టగా ఆమె మేలుకాంచి 'స్వామీ యిది యేమి', టన్నది. 'శివుఁ డిందు లేఁడా'యని నంబి యన్నాఁడు. ఆమెకోరికపై ఆ'చంట'నే శివుని సాక్షాత్కారముచేసికొన్నాడు. ఆనాడు మొదలు మున్నటి 'మార్తాండపురము' 'ఆచంట'యయినది.

'నారుద్రో రుద్ర మర్చయే'త్.

భారతీయప్రభుత్వము - దేవాలయతత్త్వము

'తర్క వేదాంత విశారద' ముదికొండ వేంకటరామశాస్త్రి

శ్రీమద్భారతీయప్రభుత్వమునకు దేవాలయములకు ననాదికాలమునుండియుగాఢమగుసంబంధముగలిగియుండుట సర్వలోకవిదితము.

సకలలోకకళ్యాణకరములకు నాయావిశేషముల వెలువరించుటకే నేడు మన ప్రభుత్వమువారీ "ఆరాధన" యనెడి పత్రికారాజమును బ్రతిష్ఠించిరి.

భారతభూమినిపరిపాలించునట్టి స్వతంత్రప్రభువులు, సామంతప్రభువులు, సంపన్నగృహస్థులు యథావిభవముగా ప్రతిపట్టణమున ప్రతిగ్రామమున స్వస్వాభీష్ట దేవమందిరనిర్మాణములను, తత్తద్దేవతాకైంకర్యములను పెంపొందించి వాటినే తమప్రభుత్వమునకు, తమజీవితమునకు ముఖ్యకర్తవ్యములుగను, భారతీయప్రభుత్వమునకా దేవాలయములే ప్రధానాంగములుగనెంచి యట్లే చరించిరి.

అందుకు నిదర్శనములుగ నాసేతుశీతాచలభారతభూమిలో నాయామహానుభావులచే నిజమందిరసహస్రగుణాధికసౌష్టవములతో నిర్మితములైనట్టి యమూల్యాత్యద్భుత వివిధదేవమందిరములు, శ్రుతిస్మృతీతిహాసపురాణాగమతంత్రాది వివిధప్రబంధములు, తామ్రశిలాదిశాసనములు, ఆచంద్రతారార్కముగ తత్తద్దేవతాయత్తీకృతములై వివిధ రాజోపచారపర్యాప్తములగు స్వర్గశకములవంటి జమీలు, అగ్రహారములు, ఇండ్రికలు, ఈనాములు, అనేకదివ్యాభరణములు మున్నగునవి గానుపించుచున్నవి.

కామ్యఫలార్థులగు ప్రభువులు గృహస్థులు మాత్రమేగాక గాఢవైరాగ్యభాగ్యముతో దృణీకృతబ్రహ్మపురందరులైనట్టి యంతర్ముఖులగు గౌతమభరద్వాజవసిష్ఠాగస్త్యాది మహర్షులు, సర్వకర్మసన్యాసమొనర్చినట్టి బ్రహ్మణ్యులగు శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్య జగద్గురు శ్రీశంకరరామానుజాది వివిధవైదికమతసాంప్రదాయప్రవర్తకాచార్యవర్యులు, తుదకు సాక్షాద్భగవదవతారమూర్తులుగ సర్వసంప్రతిపన్నులగు శ్రీరామకృష్ణాదులుగూడ దేవాలయనిర్మాణములను దేవతాసపర్యలను భారతభూమిలో నాటినుండి నేటివరకు అవిచ్ఛిన్నముగ నడిపింపజేసిన సందర్భమును దూరదృష్టితో బాగుగపరికించినచో నాధ్యాత్మికసంపత్ప్రదానమగుటచే నిఖిలప్రపంచప్రశాంతి ప్రదానసమర్థమగు భారతీయప్రభుత్వమునకు దేవమందిరములు ప్రధానాంగములా? లేక తత్తద్దేవాలయ దివ్యసామ్రాజ్యమునకు భారతీయప్రభుత్వమే యంగభూతమా? యని శంకింపదగియున్నది.

అట్లు శంకింపనేల! వినుడు—దేవతాసామ్రాజ్యమునకంగమే భారతీయప్రభుత్వ మనుటనిక్కము. కారణమేమి యన్న భారతభూమిలోని వివిధప్రాంతీయప్రజలకు తత్తత్ప్రాంతీయ దేశీయప్రభువులు వేరువేరుగ నుండినను యావద్భారతీయప్రజలకు తత్తద్దేవతామూర్తులు సమాన స్వామ్యము కలిగియుండిరి. తరతరములు గడచినను, తత్తత్ప్రభువులు తదీయవైభవములు తారుమారులైనను, భారతీయదేవతాసామ్రాజ్యము మాత్రము చెక్కుచెదరదు. అసామ్రాజ్య మాధ్యాత్మికమగుటచే బాహ్యవైభవము లకించిత్కరములు. భారతీయప్రభువుల నెరుగని ప్రజలుందురుగాని యాసేతుశీతాచలస్థ వివిధదేవతామూర్తుల నెరుగని భారతీయులుండరు. గావున దేవతాప్రభుత్వమే భారతీయులదిగాని మానవప్రభుత్వముగాదు. ప్రజలకు ప్రభువులకుగూడ ప్రభువులు దేవతలే. దేవతానుగ్రహపాత్రులగు ప్రభువులే ప్రజాపరిపాలకులగుదురు. దేవతాసామ్రాజ్యమునకంగమే భారతీయప్రభుత్వము.

భారతభూమికి దక్షిణధ్రువముగానున్న యనంత పద్మనాభస్వామి, ఉత్తరధ్రువముగానున్న బదరీనారాయణ స్వామి, తూర్పుసముద్రమునందున్న జగన్నాథుడు, పశ్చిమ సముద్రముననున్న ద్వారకాపతియు సర్వభారతీయులకు సమానప్రభువులేగదా? తత్తద్దేవతాప్రాంత దేశీయప్రభువులన్ననో! తత్తద్దేవతా కింకరత్వమూనినట్టి ట్రస్టీలవలె వారివారి జీవితములనెల్ల నాయాదేవతాసపర్యలతో తత్తత్ప్రజానీకములను తత్తద్దేశములను సురక్షితములగను సుభిక్షములుగను పరిపాలించి తాము కృతకృత్యతనొందుచుంటిమని దలంచుచుండిరేగాని యాయాదేవతలకు తామే ప్రభువులమని దలంచుటలేదు. ఇట్లే కాశీలో విశ్వనాథుడు, రామేశ్వరములో రామలింగేశ్వరుడు, శ్రీశైలములో మల్లికార్జునుడు, గోకర్ణములో మహాబలేశ్వరుడు, శేషాచలములో వేంకటనాథుడు, ఆయాదివ్యక్షేత్రములలో మహాకాళేశ్వరుడు, సోమనాథుడు, అష్టాదశశక్తి పీఠములు, పంచమహాభూత లింగములు, వేదాద్రిసింహాద్ర్యహోబిలాదులలో వివిధ నారసింహమూర్తులు, ప్రతిగ్రామమున గ్రామదేవతలు, హనుమానులు, వైష్ణవ శైవ శాక్త గాణాపత్యాది వివిధదేవతా సాన్నిధ్యములు, ప్రతిగృహమున గృహదేవ

తలు, ఇట్లెన్ని క్షేత్రములను తీర్థములను పేర్కొనగలము? అనంతరూపములుగ యావద్భారతభూమిలో నడుగడుగున వెలుగొందు వివిధదేవతామూర్తులదే భారతీయ సామ్రాజ్యమనియు, తదంగముగ తదనుగ్రహసంపాదన ద్వారా సకలలోకకల్యాణార్థమె యనాదికాలమునుండి నేటి వరకు భారతీయప్రజలకు ప్రభువులకు సంబంధించినట్టి దేవతాప్రభుత్వము భారతభూమిలో సర్వానందకందముగ నడచుచున్నదనియు చెప్పదగియున్నది.

అయితే - దేవాలయములు ప్రజలకు ప్రభువులకు నొకవిధముగ విశ్రాంతిస్థానములనియో? విలాసస్థానములనియో? మూఢవిశ్వాసస్థానములనియో? అంధపరంపరాగతములగుటచే గతానుగతికములనియో? అనిన సరిపోవుచుండగా ప్రభుత్వాంగము లనుటకు కారణమెద్ది? దేవాలయములు లేనిచో భారతీయప్రభుత్వము నడువదా? బాలబాలికాపాఠశాలోపయుక్తములగునను దృష్టితోనో, గ్రంథపఠనాలయస్థానము లగునను దృష్టితోనో, పాంథావాసస్థానము లగుననుదృష్టితోనో, ప్రభుత్వకోశాభివృద్ధికి కించిదుపయుక్తము లగుననుదృష్టితోనో, మరొకదృష్టితోనో ఒకవిధముగ ప్రభుత్వమునకు దేవమందిరములు సామాన్యాంగము లనదగునేమోగాని ప్రధానాంగములెట్లగును? ప్రభుత్వాంగత్వమె సందిగ్ధమగుచుండ దేవాలయ సామ్రాజ్యమునకే ప్రభుత్వమంగమనెడి సాహసోక్తికి మూలమెద్ది? దేవతాసామ్రాజ్యమనగా—అందరుదేవతలకు కలసి యొకటేసామ్రాజ్యమనియా? అట్లైనచో శివవిష్ణ్వాది వివిధవిరుద్ధదేవతల కొక్కటేసామ్రాజ్య మెట్లు పొసగును? వివిధదేవతలకు వివిధసామ్రాజ్యములైనచో భారతీయ ప్రభుత్వమేదేవతాసామ్రాజ్యమున కంగమగును? అందరు దెవతలలో నొకేదేవతకు సామ్రాజ్యమన్నచో అందేదేవునిది సామ్రాజ్యము? అందుకు కారణమెద్ది? ఈ చిక్కులను తట్టుకొనలేక ఒకేదేవుడనెడి మతముగాని, ఏపీడలేకుండుటకు దేవుడెక్కడనెడి శూన్యవాదమునుగాని యాశ్రయించుటే యీబహునాయకత్వముగల భారతీయ వివిధదేవతా సామ్రాజ్యముకన్న సమంజసముగ నున్నది గదా అట్లొప్పిన బాధకమేమి? ఇదిగాక అసలీదెవాలయములు దేవతలు వీటినిగురించి నవీనములగు తంత్రాగమాదిగ్రంథములే ప్రమాణములా? ప్రాచీనములగు వేదములలో వీటివార్త యేమైన కలదా? ఇత్యాది వివిధాశంకలను దొలగించుకొనుటకు మున్ముందు భారతీయప్రభుత్వమును గురించియు, దేవాలయతత్త్వమును గురించియు విచారింపవలసియుండును.

ఆవిచారములో 1 భారతప్రభుత్వమునకు అనాదికాలమునుండిగల యనన్యసామాన్యములగు విలక్షణవైజ్ఞానిక శక్తివిశేషములు, 2 భారతీయేతరప్రభుత్వములలోని ఏకదెవాశ్రయణ శూన్యవాదాశ్రయణములకన్న భారతీయుల వివిధదేవతాశ్రయణములోని మహోన్నతసమరస విజ్ఞానరహస్యము, 3 వివిధ దెవతలను, వివిధవర్ణాశ్రమాచారములను, వివిధమతసంప్రదాయములను, అనుసరించెడి భారతీయప్రజలకుగల అనన్యసామాన్యములగు పరస్పరాంగాంగిభావసంబంధము, సహజ సర్వమానవ సోదరభావము, సర్వమత సామరస్యరహస్యము. 4. భారతీయుల వేదములకు స్మృతీతిహాసపురాణాగమాదులకు గల పరస్పరసంబంధావశ్యకత్వములు, 5. భారతీయ దివ్యప్రభుత్వమునకు మాత్రమే నిఖిలప్రపంచ ప్రశాంతి భిక్షాప్రదానసామర్థ్యము, 6, ప్రభుత్వాధికారులలో నెవరికి విజ్ఞాపనమొనర్చినను "ఆరాధన"కు యని పేర్కొనుటలోగల భారతీయప్రభుత్వదేవరహస్యము వంటిన్నగు విశేషములన్నియు నీ "ఆరాధన" లో మున్ముందు విశదీకరింపబడగలవు.

ఓం. భద్రం కర్ణేభిః శృణుయామ దెవాః ।
భద్రం పశ్యేమాక్ష భిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టు వాగ్ంస స్తనూభిః
వ్యశేమ దేవహితం యదాయుః ॥
స్వస్తిన ఇంద్రోవృద్ధశ్రవాః
స్వస్తినః పూషా విశ్వవేదాః
స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమిః
స్వస్తినో బృహస్పతిర్దధాతు ॥
ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః ।

సుప్రభేదాగమ సంహిత

*అథ సంకల్పః.

తతః శివస్య ప్రతిష్ఠోత్సవవిధిం వ్యాఖ్యాస్యామః । ఆచార్యః నిత్యకర్మ నిర్వర్త్య శుభదినే శుభముహూర్తే అస్త్రరాజ యజమానపురస్సరేణాచార్యః భస్మచందనతాంబూలసహిరణ్యకుసుమాక్షతపాత్రం గృహీత్వా యాగమంటపం త్రిః ప్రదక్షిణీకృత్య ప్రత్యగ్ద్వారేణాంతః ప్రవిశ్య అస్త్రరాజం అంతః వేదీమధ్యప్రదేశే ఆసీనం కృత్వా తత్పూర్వే సాధకః పూర్వానీతభస్మ చందనాదిపాత్రం సంగృహ్య,

"అస్మిన్ గ్రామే కృతవసతి బ్రాహ్మణానాం వేదవేదాంగాది సమస్తవిద్యాసమేత సంయతౌపాసనాగ్నిహోత్రయాగక్రియా సత్క్రియాయాగఫలసిద్ధ్యర్థం గావోఽపి వత్సరక్షణానంతరాపరిమితామృతప్రదానసమస్తజనసంతోషకరణార్థం తపస్విజనానాం పంచేంద్రియాభిజయార్థం శివధర్మపరాయణానాం నిర్విఘ్నశివపూజాఫలసిద్ధ్యర్థం రాజ్ఞాం కనకమణిమకుటకోటీరతారకేయూరబద్ధ దుకూలపట్టదేవ్యంగప్రధానహస్త్యశ్వరథాది వివిధైశ్వర్య దిగ్విజయలక్ష్మీనివాససిద్ధ్యర్థం లోకే పరచక్రభయనివారణార్థం సకల భూపతీనాం యథాన్యాయ పరిపాలనార్థం సకలప్రాణి కులాధారవర్షసమృద్ధ్యర్థం సకలప్రాణిహితసమయవాయుసంచరణార్థం అస్మిన్ రాష్ట్రే అస్మిన్ దేశే అస్మిన్ గ్రామే క్షామ డాంబర మహామారీప్రవేశ అగ్నిభయ జ్వర జారచోరాది సమస్తపీడాపరిహరణార్థం నిజకులాచారానుష్ఠాన తాత్పర్య పుత్రమిత్రకళత్ర దాసదాసీ జనసహిత విమలవిజ్ఞాన నానావిధ సౌఖ్యానుభవసిద్ధ్యర్థం త్రిగుణీకృతాగ్నిష్టోమాతిరాత్ర అప్తోర్యామవాజపేయ పౌండరీకాది శతక్రతూనాం సంపూర్ణసకలఫలావాప్త్యర్థం హరస్య సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్య పదప్రాప్త్యర్థం సకలసమృద్ధ్యర్థం సకలకళ్యాణ సమృద్ధ్యర్థం నృత్తమంటపాద్యాలయశుద్ధ్యర్థం పూజాద్రవ్యోపకరణశుద్ధ్యర్థం మయా కృతేన విఘ్నేశ్వరార్చన పూర్వక పుణ్యాహవాచన ఆచార్యబ్రాహ్మణ ఋత్విగ్వరణ కంకణధారణాఖండస్థాపన శాలావిహరణాస్త్ర పూజా వాస్తుపూజా వాస్తుహోమ వాస్తుబలి పర్యగ్నికరణ అంకురారోపణ కలశస్థాపన భేరీపూజా భేరీతాడన ధ్వజారోహణ అగ్ని ప్రతిష్ఠాపన నిత్యబలి ప్రదాన కళ్యాణమహోత్సవ మృగయాయాత్రావిధాన ధాన్యకుట్టన తైలాభ్యంజన తీర్థావగాహన వసంతోత్సవ సుగంధద్రవ్యానందోత్సవ చూర్ణోత్సవ చండయాగోత్స వాఖ్యైః కర్మభిః సగ్ంస్కరిష్యమాణః తదంగత్వేన తదాదౌ శుద్ధ్యర్థం వృద్ధ్యర్థం అభ్యుదయార్థం మహాజనైస్సహ స్వస్తిపుణ్యాహవాచనం కరిష్యే ॥

---

*ఈ సంకల్పమునుబట్టి దేవాలయ ప్రతిష్ఠార్చనాదులు, కేవలమొక వ్యక్తియొక్క సౌఖ్యమునకు కాదనియు, దేశము ప్రజలు చివరకు పశుసంతతికికూడ ఈతిబాధను పరిహరించి సుఖమును సమకూర్చుటకు చేయు కర్మలని స్పష్టపడుచున్నది.

ఓం శం నో మిత్రశ్శం వరుణః శం నో భవత్వర్యమా ।
శం న ఇంద్రో బృహస్పతిః । శం నో విష్ణురురుక్రమః । నమో బ్రహ్మణే । నమస్తే వాయో
త్వమేవ ప్రత్యక్షంబ్రహ్మాసి । త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి । ఋతం
వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామవతు । తద్వక్తారమవతు । అవతుమామ్ ।
అవతువక్తారమ్ ॥

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః ॥

ఓం నమోబ్రహ్మణే నమోఅస్త్వగ్నయే నమః పృథివ్యైనమ
ఓషధీభ్యః । నమోవాచే నమోవాచస్పతయే నమో విష్ణవే బృహతేకరోమి॥

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః ॥

శ్రీః

శ్రీ మదభినవగుప్త తంత్రాలోకము

జమ్ములమడక మాధవరామ శర్మ : గుంటూరు.

శ్రీమదభినవగుప్తపాదులు సుప్రసిద్ధులయిన మహామహేశ్వరులు. మహాదార్శనికులు. సాహితీ మూర్ధాభిషిక్తులు. అభినవగుప్తు డాలంకారికు డనియె లోకము తెలిసికొన్నది. సాహిత్య శాస్త్రమునందలి రససిద్ధాంతమును అభినవగుప్తుడే స్పష్టము చేసినాడు. ఆ రససిద్ధాంత రీతి యంతయు నాతని దర్శనతత్త్వమునకు సంబంధించియున్నది. అభినవగుప్త దర్శన సిద్ధాంత రహస్యమంతయు నాతడు రచించిన తంత్రగ్రంథములందు గూఢముగా నున్నది. తంత్రగ్రంథ విజ్ఞానమంతయు శ్రీ తంత్రాలోక మను మహాగ్రంథమున విశదముగా నున్నది. ఆ గ్రంథభావము స్పష్టముగా దెలియుట నే డావశ్యకము. తంత్రాలోకము విజ్ఞానసర్వస్వమని చెప్పదగిన యుత్తమ గ్రంథము. అవి దాదాపారువేల శ్లోకములతో నున్నది. ముప్పదియేడాహ్నికములుగా నది విభక్తము. జయరథుడను మహాపండితుడు తంత్రాలోకముపై చక్కని వ్యాఖ్య రచించినాడు. సాహిత్య శాస్త్రమున అలంకార సర్వస్వ మను గ్రంథముపై జయరథుడు "విమర్శిని" యను వ్యాఖ్యానము రచించెను. తంత్రాలోకముపై జయరథుని టీకాచాతుర్య మెన్నదగినది. "తంత్రాలోకమునందున్న విషయమె యితర గ్రంథములందున్నది. ఇతర గ్రంథములందు లేని యంశము తంత్రాలోకముననున్నది. ఇందు లేని యంశమెందును లేదు." అని తంత్రవిజ్ఞానులభావము. ఆ తంత్రాలోక విజ్ఞానమును క్రమముగా లోకమందుకొనవలెనని దీని నుపక్రమించుచున్నాను.

ప్రత్యభిజ్ఞావాదము, త్రికవాదము, స్పందవాదము, శైవాద్వైతవాదము అను నామములతో అభినవగుప్తాభిమతమయిన దర్శనవాదమును వ్యవహరింపవచ్చును. మానవులందరును తరించుట కిందుపాయములు సాధనములు కలవు. ఎట్టి మానవుడును దర్శనదూరుడు కాడు. సంసార జీవనమునందున్న మానవుడు దేనిని కాని పరిత్యజింపనక్కరలేదు. ఎట్టి యంగరంగ భోగములు కలవాడయినను, ఎంతగా లోకవ్యవహారములందు సంచరించువాడయినను తన తరణోపాయము నిందు గుర్తింప గలడు. అభినవగుప్తుడు తన ప్రతిభాపరాక్రమమున సర్వసమన్వయము నిరూపించినాడు. ఈ విశ్వమంతయు శివమయము. ప్రపంచము నంతను శివస్వరూపముగా భావింపవలెను. ఏ అంశము కాని శివాతిరిక్తముగా లేదు. అంతయు శివస్వరూపము. కాని పరశివుడు కేవలము విశ్వస్వరూపుడే కాడు. విశ్వస్వరూపుడైనను విశ్వోత్తీర్ణుడై శివుడున్నాడు. అందువలననే శివుని విశ్వమయునిగా విశ్వాతీతునిగా భావింపవలెను. అను ఈ తత్త్వము తంత్రాలోక రహస్యము. దీని విస్తరణమే గ్రంథమున నున్నది. ఈ సకల ప్రపంచము శివుని స్పందరూపముగా నున్నది. శివుడు బీజస్వరూపుడు. కొమ్మలు, ఆకులు, పల్లవములు, పుష్పములు, ఫలములు, సర్వము విశ్వము. మహావృక్షము నందేదియు బీజాతిరిక్తము కాదు. అట్టి ఈ విశ్వము ననుసరించి శివానుసంధాన మొనరింపవలెను. అనాసక్తితో ప్రకృతి పదార్థముల నవలంబింపవచ్చును. అనుభవింపవచ్చును. కేవలము భోగాసక్తులై తమ్ము తాము గోతిలో పడద్రోసికొనరాదు. శివాసక్తులై సర్వము సేకరింపవచ్చును. స్వీకరింపవచ్చును. లోకములోని జడపదార్థము చేతనముగా నొనర్చుట దీని తత్త్వము. తుచ్ఛ వస్తువు నతుచ్ఛముగా జేయుట దీని తాత్పర్యము. తుచ్ఛముగాని, అతుచ్ఛము గాని సర్వమ తుచ్ఛమె. శివేతరమగు భావమంతయు నశించిపోవుట దీని భావము. అందువలననే శివేతరక్షతి ప్రయోజనమని భావుకులు భావించినారు.

KAPOTESWARALAYA OF CHEZERLA

By

SRI. N. RAMESAN, M.A., I.A.S.
(Dt. Collector and Majistrate, Guntur.)

Temples in our country were not merely places of worship but were the main nerve-centres for the cultural and aesthetic lives and activities of the people. Elaborate rules of temple architecture were laid down and each area developed its won style. Successive *'sthapatis'* added the fruits of their genius to the beauty of the temples and their decorations; and in many cases, the temples became, in a few centuries, standing as it were, testimonies, to the genius of the race that produced them. Often it has happened that a small temple, during the course of centuries acquired not only a hoary tradition and sanctity, but also was enriched by a succession of enlightened kings with *'nrithyasalas'*, *'vimanas'*, *'gopuras'*, *'mantapas'*, *'pushkararanis'* and other accoutrements and became as time went by, a standing example of the artistic evolution of the people of the locality that produced it.

2. Many kings added immense riches to the temples during auspicious moments like *'Ardhōdaya'*, *'Sūrya-Grahōparūgā'*, *'Vishuvat-Sankrūnthi'*, etc., and as a permanent record of their meritorious acts, they have engraved upon stones these gifts that they made to the presiding deity. It is fortunately for the historian, a peculiar trait of our country that our kings were very proud of their lineage and generally added a long list of names of kings, in many cases starting from the Sun and Moon, who preceded them and sang their glories in lovely verses. This *'pracasti'* as it is technically called, is of immense value to work out the geneology of Kings and if we can locate the year of any one king correctly, the chronology also can be correctly fixed. Many astronomical data are susceptible of this fixation and there are many instances where the chronology and also the geneology of kings have been accurately derermined by this method. It was generally believed by all the common visitors of the temples that these stone inscriptions were sacred gift-records and any tampering with them would bring evil; and hence these inscriptions have been carefully preserved over a course of centuries and are as fresh and pristine even now as they were when they were first inscribed. There are inscriptions of as early as the 2nd, 3rd and 4th centuries A. D. in many temples, e. g., the only existing *Vishnukundin* record of *Madhavavarma*, in the Velpuru temple of *Ramalingeswara* in Sattenapalli Taluka, of Guntur district. It is an unfortunate and regrettable factor that in recent years, the sanctity of these inscriptions have been lost sight of and in many cases, due to ignorance, temple authorities are spoiling them by white washing etc.

3. By a careful study of thc temple architecture also, one can determine the forces and the predominant styles that have influenced the evolution of any temple; and this broad general study, can in many cases be either confirmed or corrected by a careful decipherment of the temple paleography. In such a study, it sometimes happens that very valuable historical data, which would be otherwise difficult to obtain, comes out.[1] The Kapoteswara temple at Chezerla, in Narasaraopeta taluka of Guntur district is one such,

1. Photo 1. Photos Page.


and it contains the only existing stone record of the Ānanda Kings of Kandarapura, whose debut into the political history of the Andhra country in the early centuries of the Christian era, is still a matter of historical doubt.

4. Chezerla is situated 14 miles east-north east of Narasaraopeta, a divisional headquarters in Guntur district. This is said to be the spot, according to the '*Sthala-Purana*' where King Sibi (renouned in the Mahabharata) sacrificed his own flesh, which he cut off from his body, as an offering to a vulture which was pursuing a pigeon or a '*Kapotha*', and which had taken refuge under the king. The deity is therefore called '*Kapotheswara*'. This story is not only renouned in Hindu Mythology but also in the Buddhist Jataka tales, which tell the lives of Siddhartha-the Buddha in his previous lives. 'Sibi Jātaka', is as hoary and sacred to the Buddhist as an embodiment of '*Saranāgata-vatsala*', as 'Sibi Chakravarthi' is to the Hindu, as a supreme symbol of "Rāja-Dharma", which enjoins a king to protect any refugee even at the cost of his own flesh. This is probably the only temple in the whole of India dedicated to 'Kapotheswara'. The temple therefore must have come into existense round about the 3rd century A.D., where Buddhism and Hinduism flourished side by side in Andhra with mutual tolerance. There are three caves in the rock and this probably indicates the early cave-origin of the temple; which style found eloquent expression, late under the Vishnukundin kings of Andhra desa (420A.D.-620A.D), and had its consummation in the famous Undavalli cave-temples on the southern banks of the river Krishna. The origin of the cave-temples has been ascribed by some scholars to the Pallavas of Kanchi from which, it is stated, it spread to Andhra. But such a renowned scholar as Prof. Dubrevil has come to the conclusion that the Uudavalli temple is of Vishnukundin origin, (mainly relying on the proof of the lion relief in the temple which is a Vishnukundin symbol) and it is more probable that this type of temple was later adopted by the Pallavas, culminating in the famous shore temple of Mamallapuram (Mahabalipuram) by that great Pallava, Mahendravarman, the author of '*Matthha-vilasa-Prahasini.*' In this view, we can conclude that the caves of Chezerla are a still earlier production of the cave-temple style, probably going as far back as 3rd century A,D., and from out of which evolved the Vishnukundin style. The fact that probably the only shrine dedicated to "Sibi", equally famous in Buddhist Jatakas as in Hindu Mythology, exists here, would lend support to this theory that it came into existense somewhere in the 3rd century, A. D., when Hinduism and Buddhism flourished in Andhra in a spirit of tolerance. There was a very old and ancient tree in the temple which was said to have its roots in an unknown subterranean cave. The deity is in *lingakara.* Curiously in the figure of the *Linga,* there are large cavities as if portions have been scooped or cut out, and these are said to be the places of the body from which Sibi cut off his flesh. The "*Aitihya*" of the temple states that the image is that of the 'Kalebara' of Sibi with the head cut off and on top of the *linga* there are two large vertical cavities. In one of these cavities, which incidentally helps to drain off the *Abhisheka Tirtha* to an unknown place, I was informed, even today the smell of raw flesh and blood comes out.


5. The temple is of the greatest importance to us not only from the architechtural point of view as it reflects a peculiar and uncommon style, but also

VARIOUS PHOTOS OF KAPOTESWARA-TEMPLE

Note Readers are requested to apply and see the photos where reference is made to them in the article



Temple of Kapoteswara-Chezerla



The main apsidal temple is seen in the background and marked X. The structures front are votive temples for Sivalingas. Tradition has it that (Kotilingalu) are representing the crore followers of Sibi.



The temple with the small linga temples in foreground



A back view of the apsidal temple of Kapoteswara



A front side view of the temple.



A close up view of the 'Sapthama-thrikas' with a linga temple and the gopura nearby.




The 'Sapthamathrikas' resembling a group at the seven Pagodas; Prof. Longhurst thinks them to be miniature votive shrines of Pallava origin. Better to ascribe it to Vishnukundins.




The famous inscribed stone of Ananda Gotra line of Kings. The author has identified this as an inscription of Kubja



The entrance to the temple with a gopura and a dwajasthambha. These are definitely of a later origin.



A close up view of the inscribed stone. The script is 6th century Chalukyan characters and the language is Sanskrit.



The slab contining the famous inscription of Ananda Gotra King Satsabhamalla. It is the opinion that it is really an inscription of "Prithvi Yuvaraja" alias Kubja - Vishnu - Vardhana founder of

from the epigraphical point of view as it contains the only extant inscription of the Ānanda Gōtra kings of Kandarapura. There are many other inscriptions ranging over many centuries in the temple including those of Kākathīyas and Vijayanagar, but most of them are private grants and do not yield any valuable historical data.

6. There are three types of temple architechture, recognised by the 'S'iipa-s'astras'; namely, the 'Nāgara', the 'Vēsara', and the 'Drāvida', and the main distinguishing feature of these is to be seen in the '*Vimana*' or the *shrine*. In the reign of the great medeival Cholas like Rājarāja the great, who were renouned temple-builders, the '*gopura*' attained greater importance than the '*Vimana*' and quite often dominated the entire motif. This was a peculiar development and belonged to that period only, e. g, in the great Brihadees'wara temple of Tanjore. But normally it is the *Vimana* that distinguishes a temple and its style, and the *Vimana* is usually square. or more or less rounded in plan, whereas a *Gopura* is more broad than it is deep. Further it is a popular misconception to think that Hindu temple decorative styles are in any way different or opposed to those of Jain or Buddhist temples. This is an error to which even such an eminent scholar as Fergusson fell a prey. Whatever may be the doctrinal differences either in liturgy or in metaphysics, a temple has always been a place of popular worship and architechturally speaking the same people, whether Buddhists or Hindus, contributed to its grandeur and decorations. The '*Sthapatis*' were actuated by a love of their professional skill and not by any sectarian differences, of their respective religions. Fergusson's separation of Indian Architechture into compartments as Buddhist, Jain and Hindu is essentially unsound as the sculptors and the style in one area were the same, whatever be the faiths of the persons. There is no reason why a Buddhist should not construct and decorate a Hindu temple any more than why a Hindu should not construct or decorate a Jain one. Architechture, which reflects professional skill, is not dependent on the religious faith of the persons. The differences between the existing Buddhist and Hindu temple architechture is thus wholly a difference due to chronology by a lapse of centuries and in any particular era, contemporaneous monuments do not reveal any architechtural differences. This point which is very important is just receiving the proper attention which it deserves, due to the researches of our Indian Archaeologists. This aspect is vividly illustrated in the architechture of Chezerla temple. The three orthodox classification of the style of temple architechture can be broadly called the Northern and the Southern and the latter can be subdivided into the Chalukyan and the Tamil styles. These different styles are distinguished mainly by the '*Vimana*' showing a predominance of the vertical motif to the horizontal one, and by the resemblance of the crown of the *Vimana* to an '*Amalaka*', which are the features of the Northern style, whereas the emphasis is on the 'horizontal' rather than in the 'vertical' in the Southern style, which includes the Chalukyan and Tamil. Among the latter two also the main difference, inter-se, is only in the method of decorative detail. The Tamil style *Vimana* is generally octagonal and has a window ornament in each face whereas in the other style it has it only on alternate faces and in later times the crown becomes square also. So far as Āndhra area goes, there is practically no evidence to show the style of architech-

ture that existed till after the Chālukyan times. The temple of Chezerla is one rare exception and the temple *being an* [1] *Apsidal one*, suggests a style, unique in itself, which has not come down to us in any other form. The temple has a long apsidal shrine, with a barrel vaulted roof and seems also to have a false roof inside supported by stone slabs. [2]The end of the temple takes the form of an apse and in its centre is the white marble Linga.[3] These apsidal temples are built on the Buddhist Chitya Hall pattern and are peculiar to the era in which they were built, The existence of this apsidal type of temple alone is enough to disprove Fergusson's theory of the separate evolution of Buddhist and Hindu temple architechture. Being probably a sole and unique protype not conforming to any type-design, it is invaluable to trace the history of the evolution of temple architecture in Andhra. Prof. Gravely, mentions several other such individual protypes though not of the apsidal type, as the '*Sahadeva*' and '*Draupadi*' '*Rathas*' of Mahabalipuram and the *Durga* temple of Aihole. In my opinion, apart from it's distinctive type, the fact that a temple after S'ibi who is sacred to both Buddhism and Hinduism is built in an unique style conforming both to the Chaitya Hall designs and the S'ilpa S'āstra rules, is proof positive that the temple must have come into existence at a period of mutual tolerance between the two great religions. On these three grounds viz., (*a*) the motif of the temple being common to Hinduism and Buddhism (*b*) the rock caves indicating a fore-runner of the Vishnukundin style of cave temples of the 4th century A.D.; and most important of all, (*c*) the style of temple architechuture not conforming to the orthodox type-designs, but showing a uniqueness, probably deliberate; I place the orign of the temple to that golden age of Andhra tolerance *viz.*, the 3rd century A.D. and prior, when the *Ikshvakus* and their successors ruled, and who showed their religious tolerance by the kings being Hindus and the Queens being devout Buddhists. It is in this that the importance of the Chezerla temple lies.

7. On paleographic grounds also, the Chezerla temple is of very great importance as it contains on a slab set up in front of the central shrine, the only extant stone inscription of the Ānanda Gōtra Kings of Khandarapura. A photo of the inscription in *situ* is published herewith. This inscription has not been fully edited as such and it is a matter of great regret that the inscribed stone which is such a valuable historical record, is exposed to the ravages of wind and sun and is not properly protected.[4] This inscription has been published in South Indian

1. The aspīdal plan and barrel-vaulted structure is classified as Hasthiprstha or 'elephant-back' in Vastu Sastra. It was readjusted for the purposes of Hindu worship by the introduction of internal walls so as to seclude the Garbhagriha from the rest or by a flat stone ceiling to exclude the vaulted roof in the brick temple of Kapoteswara at Chejerla (Report of the Southern circle, As I; 1917-18, P 35, PL 18).
P 142 of Hindu temple by Stella Kramreisch

2 No aspidal temple was cut into the rock for Vishnu, Siva, or any Brahmanical form of Divinity.
The aspidal plan was however adjusted to the use of Brahmanical worship in structural temple, such as Kapoteswara temple at Chejerla, and according to the 'Samaranganasutradhara must have been widely used.

3. The Kapota or roll cornice is frequently carved on the facades of rock-cut Chaitya Halls, for instance at Karle. Its outline is that of a quarter circle approximately. The cornice in structural building of stone, serves as a dripstone.

4. Temple is protected under The Ancient Monuments Act and Archaelogical Department, Government of India, is to protect th- ----

Inscriptions Vol. VI, as item 594. I give below the lines that are relevant only.

[1] 1 శ్రీ పిణ్ణీస్వరాయ
2. కాలీస్వరాపరవీర[కే]తోః స్వశక్తిశాతిత—
3. శాత్రవకరివరఘటాసంకటధాన్యకటరణ—
4. సప్తకోటేః ప్రథితాన్పృథివీయువరాజః ఆ—
5. నన్దకరానన్దమహహిన్ మహాగోత్రవియదమల—
6. సకలతు[హి]నకిరణస్య సమవగాఢాస్థ్రిసున్దరీ—
7. చన్దనాఙ్గనాలక్తకలోలమాలాపరిమోషప—
8. రిచయకృతాపరాధవైపుల్యాసితేతరబెణ్ణా—
9. నాథస్య త్రికూటపవ్వ౯ తపతేగ్గో౯ లాంగూలవిజ-
10. యకేతనస్య హాల్లీసకపటుపటహర వ]స
11. మప్యద్యోగస్య కన్దరపురవరజనపదద్వితయా—
12. ధిపతేః కన్దరరాజస్య ప్రియసుతాయామవనితలా-
13. న్తవత్యామ్మహాదేవ్యాం సఞ్జాతస్పృధురోప్తస్యాస్పంద
14 to 29 ....
30. ష్టుతగుణావాసస్సకలకలావిశారదస[త్స]భామల్లః

8. The inscription purports to be that of '*Satsabhamalla,*' the son of '*Avanitalantavati Mahadevi,*' the daughter of King Kandara of the Ānanda Gōtra. The purport of the grant is not known. We know of the Ānanda Gōtra Kings from two copper plate inscriptions of the dynasty. The first grant is known as the Gorantla grant of *Attivaran* (Prakrit of *Hastivarman*) edited by Dr. J. F. Fleet in Indian Antiquary IX and the other is the Mattepad grant of King Dāmōdaravarman edited by Dr. Hultzsch in Ep. Ind. Vol. XVII. The Chezerla inscription gives the name of King Kandara and hence we have a geneology of three Kings (1) Kandara (2) Damōdaravarman and (3) Attivarman. Our knowledge of this line of Kings is to be had only from these three grants. After the great S'āṭavāhanas, the region south of Krishna, was ruled by the Ikshvāku Kings, whose inscriptions are available in Nāgārjunakonda and Jaggayyapeta. The Ikshvākus were supplanted in power by the Pallavas of Kanchi in early 4th century as is evidenced by the Mayidavolu plates of S'ivaskandavarman. There must have been local resentment at this imposition of a foreign rule and local kings grew up, here and there; to throw off this foreign yoke and the Ananda Kings, as well as *Brahatpalāyana,* were in the vanguard for the struggle for freedom and political ascendancy in Andhradesa. They were succeeded by the Vishnukundins and later by the Chālukyas and in the early 7th century A.D., the lower regions of Krishna was a warring hot-bed between the Chālukyas of Bedami, Pallavas of Kanchi and the Vishnukundin Kings of Andhra. It is with this background of the political histoy of this part of Andhradesa that we must view the work of the Ānanda Kings. The two copper plate inscriptions, on paleographic grounds are anterior at least by 250 years if not more to the Chezerla stone inscription. One scholar has assigned to Dāmōdaravarma a reign from 295-315 A.D. and to Attivarman from 395 to 420 A.D. The Chezerla inscription which is in archaic Telugu script, though the language is Sanskrit, has been assigned by practically all scholars to the beginning of the 7th century A D. The intervening years are still shrouded in mystery and only further evidence can make us give a decided opinion on this subject.

9. The phrase 1 त्रिकूट पर्वत पतेर्गोलांगुल विजय has hitherto been interpreted, by splitting it into two phrases as त्रिकूट पर्वतपते: and गोलांगुलविजयकेतनस्य as referring to two separate adjectives to King Kandara, and interpreting it to read that King Kandara was the Lord of Trikūta Hill and was also having the *Golangula* (a species of monkey with the tail of a cow) as the symbol of his banner. In fact one scholar has identified the Trikuta Hill as

1. The inscription is not clear and so some letters are mispronounced.

Kotappakonda hill of Narasaraopeta. It appears to me that the above phrase is susceptible of another reading. Generally Kings are not referred to as the Lord of Mountains but only Gods. Take for example *Venkatachalapathi* which means the God on top of the Venkata Hill. Similarly *Trikuta Parvatha Pathi* must therefore refer to the presiding deity of the Hill of Trikūta. Further the phrases त्रिकूटपर्वतपते : and गोलांगूलविजयकेतनस्य are connected and the *Golangula Vijaya Kethana* must refer to the *Trikuta Parvatha Pathi* which immediately preceeds it, and the whole phrase can be interpreted as 'The victorious *Golangnla* banner of *Lord Trikuteswara.*' This view is supported by the next word which is *Hallisaka*, which according to Apte means, a kind of dance in rings. The reference is therefore to the dance in rings. The reference is therefore to the dancing (or waving) banner of Lord Trikuteswara and the King is probably making obesiance to it. From a correct and careful reading of the Sanskrit phrase, it looks to me, that it is incorrect to think of King Kandara, as the Lord of *Trikuta parvatha* or that he had *Golangula* symbol in his banner. It is more probable that the King was making obesiance to the dancing *Golangula* banner of *Trikuteswara* God. Unfortunately lines 10 and 11 are badly damaged and the inscription needs more careful scrutiny before a final opinion can be pronounced. In this view, identifying the Ānandas, with the *Golangulas* of Markandeya Purana fails.

10. Similarly the phrase *Kandara Puravara-Janapada-Dvitayadhipatheh* occuring in lines 11 and 12, has been interpreted to mean that King was overlord of two *Janapadas* and scholars have also attempted to locate the two *Janapadas*. If by *Janapada* we mean a kind of council in the accepted sense, the term *Puravara* can also mean an urban council and the word *dvitaya* (two) might refer to the two councils, *Puravara* and *Janapada* (urban and rural). Both *Puravara* and *Janapada* are accepted terms in the terminology of Hindu polity. In this view, which is based on strict grammar, the *dvitaya* does not apply to its immediately preceeding word alone viz., *Janapada* but refers to both the *Puravara* and *Janapada* and hence the phrases only mean the king is the Lord of *both Puravara* and *Janapada* of Kandara. Similarly the epithets कालेश्वर सार वीरकेतो: and स्वशक्ति शातित शात्रव करिवरघटसंकटधान्यकटरण सप्त कोटे; will in the usual course refer only to Prithvi Yuvaraja which immediately follows it and would seem to refer to him and not to King Kandara. This view is hinted at by Dr. D. N. Sirkar also at page 397 of his 'Successors of S'ātavāhanas.' In this view therefore the hero of the *Dhanya Kata Rana Saptha Koti* is Prithvi Yuvaraja and not King Kandara. This is fully suported by the word प्राथितान् which connects सप्तकोटे: and पृथिवी युवराज. This connecting word प्राथितान् which according to Apte (Page 658) means renowned, famous—— etc., clearly shows that Prithvi Yuvaraja was renowned by the exploits mentioned in lines 1 to 4. Also the inscription has been long ascribed to King *Satsabhamalla.* This occurs in line 30 as स(   ) भामल्ल: The word त्स is inserted in between स and भामल्ल:. South Indian Inscriptions Vol. VI. There seems to be no conclusive evidence why the word त्स should be introduced and in any case even the word सत्सभामल्ल: looks like an epithet (e.g. सत् सभामल्ल: a good debator) rather than a personal name and the empirical addition of a missing letter makes it all the more probable.

12. In view of all the above, it would seem that this is probably an inscription of the Chālukyan Kubja Vishnuwardhana, who had another name as 'Prithvi Yuva-

raja' and was also called Vishama Siddhi. I am fortified in this belief by the following further considerations. The only two known grants of the Ānanda Kings end with 420 A.D. On paleographic grounds, this inscription is definitely of the early 7th century. It is improbable that a petty local line of Kings should continue for so long an interval of nearly 250 years without leaving any other trace In the then disturbed political situation of Andhra, it is improbable that a small dynasty could have continued so long. Further we know from other evidence that at about 611 A. D., Satyāsraya Pulikēsin II, invaded Andhra and placed his general 'Prithvi Yuvaraja' later known as Kubja Vishnuvardhana in charge. In fact in the Kopparam plates of Pulakesin II edited in Ann. Bhand. Or. Res. Inst. IV, it is stated that some lands were granted in Karmarāstra (by which name Guntur district was then known) in the presence of Pulakesin II and the grant was dated in *Pravardhamana-Vijaya-Rajya-Samvatsara* 21. Dr. Hulzsch while re-editing the plates in Ep. Ind. XVIII, has proved that it belongs to the 21st, regnal year of Pulikesin II i.e., A.D. 629, and has identified 'Prithvi Yuvaraja' with Kubja Vishnuvardhana (founder of East Chālukyan dynasty) and who is styled as 'Prithvi-Vallbha-Vishnuvardhana Yuvaraja' in the Satara grant (Ind. Ant. XIX). This clearly shows that 'Prithvi Yuvaraja,' was ruling in Karmarastra (Guntur Dt.) in the first half of 7th century and the Chezerla inscription which on grounds of paleography, is to be attributed to early 7th century only, mentions not only "Prithvi-Yuvaraja" but also says he was renowned in the *Ranasaptakoti* of *Dhanya Kata* which is the same as *Dhanyakataka* (modern Dharanikota near Amaravathi) and which we learn from the Mayidavolu plates of S'ivaskandavarma was the provincial capital of the Pallavas. It is therefore probable that a war of conquest was fought there and Prithvi Yuvaraja distinguished himself in it. Any other explanation would be untenable and (*a*) the date of grant (early 7th century) (*b*) the battle of Dhānyakataka; and (*c*) the name 'Prithvi Yuvaraja,' point only to Kubja Vishnu-Vardhana. The inference of Sri V. S. Ramachandra Murty in J.A.H. R S. Vol XI, that the occurence of the 'Prithvi Yuvaraj,' which he admits is a Chālukyan one, shows that it was in use for a long time before the Chālukyas, seems to be not quite correct, in as much as all scholars are agreed that the Chezerla inscription belongs to early 7th century on paleographic grounds. This is therefore not earlier to the Chālukyan one but is contemporaneous and it is too much to expect that a subordinate insignificant King had this title, contemporaneously with a mighty warrior, who further was in Andhra during the same period. I am therefore of the opinion that the 'Prithvi Yuvaraja' mentioned here is no other than Kubja Vishnuvardhana and that this is an eastern Chālukyan record.

submited in time the assessment will be made after taking the returns into consideration, if not, the assessment will be made to the best of the judgment of the Commissioner and the amount so assessed shall be deemed to be the income of the Religious institution for the purpose of sec. 76 of the Act.

3. The Executive authorities of Religious institutions are informed that if the contribution for the services rendered to the Religious Institutions and audit fees due to the Government are not paid within a month from the receipt of notice of assessment, or, when objection has been preferred, within a month from the date of the decision of the Commissioner, Requisition to the Revenue Department will be issued for the collection of the amount and the Revenue Department will collect the amount as if it is an arrear of land revenue.

Act No. VII of 54

(Received by Governer on 15th March 1954 for Consideration by President.)
An act to amend The Madras Hindu Religious and charitable Endowments Act 1951.

Whereas it is expedient to amend the Madras Hindu Religious and Charitable Endowments Act 1951 (Madras Act XIX of 51) for the purposes hereinafter appearing; It is hereby enacted as follows:

(1) Short title, effect and commencement—(1) This Act may be called the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Amendment) Act 1954.

(2) It effects to the whole of the State of Andhra.

(3) It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Gazette, appoint.

(Recived assent of the President on 19th April 1954)

(Published in Part IV–B–Extraordinary. Wednesday April *21-1954* P. 59.

2. Amendment of Sec. 3 Madras Act XIX of 1951. Section 3 of the Madras Act XIX of 1951. (Madras Act XIX of 1951) (hereinafter referred to as the Principal Act) shall be renumberd as subsection (1) of that section and to that section as so renumbered, the following sub-section shall he added, namely :—

(2) "The Government may, at any time, on application made to them, or so review any notification issued under subsec. (1) on the ground there was mistake of fact or law, cancel such notification and restore to the original management, the endowment subject to any scheme or conditions which the Government may make or impose in the interests of endowment."

3. Amendment of Sec. 39, Madras Act XIX of 1951 :—In sec. 39, Sub-section (3)

of the Principal Act, for the words "five years", the words "three years" shall be substituted.

4. Amendment of sec. 59, Madras Act XIX of 1951 :—In sec. 59. sub-section (1) of the Principal Act, on the end of cl (j), the following words shall be added, namely :—

"or which reqiures renovation".

5. Amendment of sec. 80, Madras Act XIX of 1951 :—In sec. 80, sub-section (3), clause (a) of the Principal Act, for the words "five persons" the words and brackets" not exceeding eleven persons (of whom three shall be members of the Andhra Legislative and one shall be a member belonging to the scheduled castes)", and for the words "five years" the words. "three years" shall be substituted.

6. Amendment of sec. 99, Madras Act XIX of 1951. In section 99 of the Principal Act after subsection (2), the following sub-section shall be inserted, namely:—

"(3) The Government may *ses motu*, or on application from any person interested, in either case within ninety days of the passing of an order under subsec. (1), review any such order if it was passed by them under any mistake, whether of fact or of law, or in ignorance of any material fact. The provisions contained in the provision to subsection (1), and in subsection (2), shall apply in respect of any proceeding under this subsection as they apply to a proceeding under sub-section (1)"

7. Ammendment of schedule 1, Madras Act XIX of 1951 :—In schedule 1, item IV of the Principal Act, after the entry relating to sec. 99, the following entry shall be inserted, namely :—

"99. Application to Government for review—50"

8. Transitional provision :—Notwithstanding any thing contained in the Principal Act, or in the Principal Act, as ammended by this Act,—

(a) Every Trustee appointed, and every member of the Board of Trustee constituted, for any religious institution under sec 39 or sec 41 of the Principal Act, and

(b) Every member of the Board of Trustees constituted for the Tirumalai Tirupati Devasthanams under sec. 80, subsection (3), of the Principal Act, and holding office immediately before the commencement of this Act, shall cease to hold his office as a trustee or as a member of the Board of trustees, as the case may be, or on the date on which this Act comes into force; and with effect from that date the Commissioner or the Area Committee or the Government as the case may be, shall appoint a new trustee, or trustees or constitute a new Board of Trustees, in accordance with the provisions of the Principal Act, as amended by this Act.

(By order of the Governer)

M. K. NARAYANASWAMI,
Depeuty Secretary to Government,
Law Department.

B. Ch. NARAYANA MURTHY,
Secretary to Government,
Law Department.

Part IV B. Thursday, March 18, 54.

Received assent of Governer on 15th March 54.

Act No. IV of 54

An act further to amend the Madras Hindu Religious & Charitable Endowments Act 1951.

Whereas it is expedient further to amend the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951. (Madras Act XIX of 1951) for the purposes hereinafter appearing; it is hereby enacted as follows :—

1. Short title, Extent, and Commencement :—(1) This Act may be called the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951 (Madras Act XIX of 1951), for the purposes hereinafter appearing; It is hereby enacted as follows :—

(1) Short title, extent, and Commencement :—(1) This Act may be called the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Second Amendment) Act, 1954.

(2) It extends to the whole of the State of Andhra.

(3) It shall come into force at once.

2. Ammendment of sec. 76, Madras Act XIX of 1951 :—In sec. 76 of the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951 (Madras Act XIX of 1951)—

(1) In subsection (1), after the word "annually" the words "for meeting the cost of such services" shall be inserted, and the following sentence shall be added at the end, namely :—

"The contribution so paid shall be kept and administered as a seperate fund".

(2) After subsection (4) the following subsection shall he added namely.

"(5) The payment made by the Government under sub-section (4) (except in so far as such payments relate to the cost of auditing the accounts) shall be recouped from the fund referred to in subsection (1)".

(By order of the Governer)

M. K. NARAYANASWAMI.

ıty Secretary to Government,

Law Department.

An act further to amend the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951.

Whereas it is expedient further to amend the Madras Hindu Religious and Charitable Endowments Act 1951 (Madras Act of 1951) for the purposes hereinafter appearing; it is hereby enacted as follows :—

1. Short title—This Act may be called the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Third Amendment) Act, 1954.

2. Amendment of sec. 21, Madras Act XIX of 1951 :—To sec. 21, subsection (1), of the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951 (Madras Act XIX of 1951) (herein after referred to as the Principal Act), the following proviso shall be added, namely :—"Provided that before entering such premises or place of worship for a bonafide purpose, the offer or making the entry shall give reasonable notice to the trustee or head of the institution and shall have due regard to the religious practice or usage of the institution".

3. Amendment of sec. 30, Madras Act XIX of 1951 :—In sec. 30 of the Principal Act. In subsection (2), for the words "shall be granted", the words "may be granted" shall be substituted.

4. Amendment of sec. 31, Madras Act XIX of 1951 :—In sec. 31 of the Principal Act.

(1) In subsection (1) in the first paragraph, the words "or for the other religious, charitable social or educational purpose not inconsistent with the objects of such institution" shall be added at the end and

(2) after the second proviso, the following proviso shall be added namely :—"Provided also that the sanction aforesaid shall not be necessary in the case of a matth or a specific endowemnt attached to a matth".

5. Amendment of sec. 55, Madras Act XIX of 1951 :—In sec. 55 of the Principal Act.

(1) to subsection (1) the following shall be added, namely :—

"Such gifts of property or money which remain undisposed of during the life time of the trustee shall devolue on the matth as its assets".

(2) in subsection (2), for the words, brackets and figure "the trustee shall keep regular accounts of all receipts and disbursements of the nature referred to in subsection (1) the following shall be substituted, namely :—

"Where any such gifts of property or money are not made as personal gifts to the trustee but are intended either expressly or by custom or usage of the matth for its benefit, the trustee shall keep regular accounts of all receipts and disbursments of such gifts"

6. Amendment of sec. 56, Madras Act XIX of 1951 :—In section 56 af the Principal Act for subsection (1) the following subsection shall be substituted, namely :—

"(1) If the Commissioner has reason to believe that the property or trust funds of a matth are mismanaged or are used for purposes other than the purposes of the matth is satisfied that it is necessary in the interest of their administration to take action under this section, he may require the trustee to appoint a competent person as manager and in default of such appointment the Commissioner may himself make the appointment. The manager so appointed shall nor be liable to be punished or removed from office without the consent of the Commissioner."

7. Insertion of new sec. 59 - A in Madras Act XIX of 51 :—After sec. 59 of the Principal Act, the following section shall be inserted, namely :—"59 - A. Establishment of Common good fund :—

(1) It shall be lawful for the Government to create a fund called "The Hindu Religious and Charitable Endowments Common Good Fund" out of the contributions made by religious institutions from their surplus funds, for the promotion of all or any of the objects mentioned in sec 59, Subsection (1), in respect of any institution, or for the purposes and objects common to all the institutions.

(2) The said fund shall be vested in the Commissioner and shall be administered in accordance with the advise of a Committee to be appointed under this section and subject to such rules as may be made by the Government in this behalf. Such rules shall be laid for not less than fourteen days before the Legislative Assembly of the State as soon as possible after they are made, and shall be subject to such modifications, whether by way of appeal or amendment, as the Assembly may make during the session in which they are so laid".

8. Amendment of sec. 65, Madras Act XIX of sec. 1951 :—In section 65 of the Principal Act, after the words "Cancellation of the notification" the words, brackets and figures. "Under subsection (4) of sec. 64", shall be inserted.

9. Insertion of a new sec. 65 - A in Madras Act XIX of 1951—After sec. 65 of the Principal Act, the following section shall be inserted, namely :—

65 - A—Application to court against notification :—(1) Against any notification published under sec. 64, a trustee or any person having interest may, within thirty days from the date of notification, make an application to the court to set aside the notification and if the court decides that the notification should be cancelled, the Government shall cancel the notification and restore the institution to the original management.

(2) Any notification published under section 64 before the Commencement of the Madras Hindu Religious and Charitable Endowments (Andhra Third amendment) Act 1951 shall be as valid as if such notification had been published after such commencement, and the provisions of subsection (1) shall apply to every such notification subject to the modification that for reference to thirty days from the date of notification there had been substituted a reference to thirty days from the commencement of the Amendment Act aforesaid.

10. Amendment of schedule 1 to Madras Act XIX of 1951. In schedule 1 to the Principal Act:—

Under the heading "Application to court" after the entry relating to sec. 62 (3) (a) the following shall be inserted namely :—

"65 - A, Application to court against notification....25"

ĀRĀDHANA

(A RELEGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES

FOR THE TEMPLES

BY THE TEMPLES

(in Andhra State)

"Go deep inside the temple and you will find me there"—MOTHER

PUBLICATION OFFICE:

"ĀRĀDHANA"

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administrative) Department (Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (inland) Rs. 12/-

PER SINGLE COPY Re. 1/-

ANNUAL SUBSCRIPTION (Foreign) 24 Sh.

ఆ రా ధ న

జయ　　　　మా స ప త్రి క　　　　ఫాల్గుణము

విషయసూచిక　　　　పుట.

ĀRĀDHANA

A MONTHLY RELEGIOUS MAGAZINE, MARCH 1955

CONTENTS



"ఆనందరూపమమృతం యద్విభాతి"

ఆరాధన

సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ ॥

సంపుటము ౧ జయ - ఫాల్గుణము సంచిక ౨

సరస్వతీ మంత్రము

దేవీం వాచమజనయంత దేవాః
తాం విశ్వరూపాః పశవో వదంతి ॥
సా నో మంద్రేషమూర్జం దుహానా
ధేనుర్వాగస్మానుపసుష్టుతైతు ॥

—తైత్తిరీయ బ్రాహ్మణము - ౨వ కాండ, ౪వ ప్రపాఠకము,
౬వ అనువాకము - ౨౪వ మంత్రము.

ఈ మంత్రమునకు ఋషి భార్గవుడు, త్రిష్టుప్ ఛందస్సు, సరస్వతి దేవత. కల్పసూత్రకారునిచే "వాచే వేహతం" అని చెప్పబడిన పశువు సంబంధముగు వపాహోమమున పురోను వాక్యగా నీ మంత్రమునకు వినియోగము చెప్పబడినది.

అర్థము :—దేవతలందరును వాగ్దేవతను సృజించిరి. ద్విపాదచతుష్పాద తదవాంతర భేదముచే బహువిధములగు జీవులు యా వాగ్దేవతను తమతమ భాషారూపముచే నుచ్చరించుచుండిరి. అట్టి వాగ్రూపయగు కామధేనువు మాకొరకు అన్నమును, క్షీరాదిరసమును, సంపాదించుచు మాచే వేదసంబంధమైన స్తోత్రములచే ప్రస్తుతింపబడుచు మిక్కిలి సంతసించినదై మమ్ములను గురించి వచ్చుగాక.

ప్రణో దేవీ సరస్వతీ వాజేభిర్వాజినీవతీ ।
ధీనామవిత్ర్యవతు ॥

—తైత్తిరీయ సంహిత–౧వ కాండ, ౮వ ప్రపాఠకము. ౨౨ వ అనువాకము,

ఈ మంత్రమునకు భరద్వాజుడు ఋషి । గాయత్రి ఛందస్సు, సరస్వతి దేవత "అభిచరన్త్సరస్వత్యాజ్యభాగా స్యాత్" అని త్రిహవిష్కయగు నొక ఇష్టిలో ద్వితీయహవిస్సునకు పురోనువాక్యగా నీమంత్రమునకు వినియోగము చెప్పబడినది.

అర్థము :—సరస్వతీదేవి అన్నములచే మమ్ములను చక్కగా రక్షించుగాక. ఆమె అన్నాది భోగ్యవస్తువులనిచ్చు యాగ క్రియలు కలదియును, అట్టి యాగ విషయికములగు మా బుద్ధులను రక్షించునదియునై యున్నది. ఇట్టి గుణములుకల సరస్వతి మమ్ములను అన్నాది భోగ్యవస్తువులనిచ్చి రక్షించుగాక.

విద్యావిషయిక కార్యములయందు మొదట గణపతిని, అనంతరమున సరస్వతిని పూజించుట వైదికమతావలంబులగు భారతీయులందరికిని యాచారమై యున్నది. గనుక రెండవ సంచిక ప్రారంభమున సరస్వతి త్రివర్ణచిత్రము,

భారతీ తత్త్వము

శ్రీ జగద్గురు శ్రీ కళ్యాణానంద భారతీమహాంతాచార్య స్వాములవారు

"దేవీం వాచమజనయన్తదేవాః
తాం విశ్వరూపాః పశవోవదన్తి।
సానోమన్ద్రేషమూర్జం దుహానా
ధేనుర్వాగస్మానుపసుష్టు తైతు ॥"
"ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజినీవతీ।
ధీనామవిత్రియవత్
ఆనోదివో బృహతఃపర్వతా
దాసరస్వతీయజతాగన్తు యజ్ఞమ్ ॥
"పఞ్చాశద్వర్ణ భేదైర్విహితవదన దోఃపాద
యుక్కుక్షివక్షోదేశామ్।
భాస్వత్కపర్దాకలితశశి
కలామిన్దుకున్దావదాతామ్।
అక్షస్రక్కుంభ చిన్తాలిఖిత
వరకరాం త్రీక్షణాంపద్మసంస్థాం।
అక్షాకల్పామతుచ్ఛ
స్తనజఘన భరాంభారతీం తాంనమామి ॥

సామవేదమునకు సంబంధించిన తలవకారశాఖకు చెందియున్న కేనోపనిషత్తను గ్రంథమున నిట్లు ప్రతిపాదింపఁబడి యున్నది. జగత్తుయొక్క స్థితి పరిపాలనమునకై బ్రహ్మచే సృజింపఁబడినదేవతలును అసురులును నన్యోన్య మధికార వ్యామోహముచే నొక గొప్పయుద్ధమును చేసిరి. దేవతలన నీశ్వరునియొక్క యనుశాసనమగు శ్రుతిస్మృతులచే విధింపఁబడిన ధర్మము ననుసరించువారలు. అసురులన జగత్తునకు శత్రువులుగ నలరారుచు నీశ్వరునియొక్క సేతువును అనఁగా ధర్మస్థితిని భేదించువారలనియు స్వభావసిద్ధమగు విశేషవిభాగము. అట్టి యుద్ధమునందు దేవతల కొఱకు బ్రహ్మ తన మహిమాతిశయముచే విజయమును చేకూర్చెను. అసురులకుఁ బరాభవమున నపజయమును గలుగజేసెను. అట్టి యీశ్వరునియొక్క విజయమును గుర్తెరుంగజాలక దేవతలట్టి జయము దమయొక్క మహిమచేఁ గల్గెననుచు నన్యోన్యము దమ తమ సామర్థ్యవిశేషములను వర్ణించుకొనుచు నధికార విశేషములగూర్చి తమలోఁ దాము గలహింపసాగిరి. అట్టి దురభిమాన దురహంకారములనుండి దేవతలకు విముక్తి నొందించి సత్పథము ననుసరించునట్లు జేయ బ్రహ్మ యట్టి దేవతలకు ననతిదూరమునందొక యత్యంతమగు మహాతేజోరూపముతో నీశ్వరశక్తియగు మహామాయతో బాదురావము నొందెను. అట్టి యద్భుతరూపమును జూచిన దేవతలు విస్మయభయములు గలుగునట్టి విశేషము పూజింపఁబడవలసిన మహారూపమా యని సందియమును జెంది యట్టి సందియనివృత్తినిఁ బడయ నెవ్వరును శక్తిలేక వారలందరును దమకంటె నెక్కువవానిగ నగ్నిదేవునిఁ దలంచి యాతనితో నట్టి తేజోవిశేషము పూజనీయమా యను విశేషమును దెలిసికొని రావలయునని పలికిరి. అంత నగ్నిదేవుడట్టి తేజోవిశేషముకడకుఁ జనెను. అంత నాతేజస్సు అగ్నిని గూర్చి నీవెవ్వఁడవని ప్రశ్నించెను. అంత నగ్ని నేనగ్నియనువాఁడను, జాతవేద, యనువాడను అను దన నామద్వయ ప్రసిద్ధినిఁ బల్కెను. అంతట నట్టి నీయందలి వీర్యమేమియని ప్రశ్నింప నీజగత్తునందుండు సర్వమును దహింపఁగలవాఁడనని పల్కెను. అంత నాతేజస్సాకతృణము నగ్నిముందుట వైచి యద్దానిని దహింపుమని యానతిచ్చెను అగ్ని యన్ననో తన సామర్థ్యమంతటితో నద్దానిపైబడియుంచుకేనియుఁ జేతకాక యటనుండి లేచివచ్చి యొకమూలకు నొదిగియుండెను. అట్టి అగ్నియొక్క స్థితినిఁ జూచిన దేవతలు వాయుదేవునిఁ బిలిచి నీవు గనుఁగొని రావలయునని పంపిరి. వాయువుగూడ నగ్నివలెఁ జెంతఁ జేర నీవెవ్వండవని యాతేజస్సు పూర్వమట్లు బ్రశ్నించెను. అంత వాయువు దాను వాయువుననియు మాతరిశ్వుఁడననియు రెండు నామములతోఁ బ్రసిద్ధిగాంచుచున్నవాఁడననిఁ బలుక నీయందలి సామర్థ్యమెద్దియని మఱల ప్రశ్నించెను అంతనా వాయువు జగత్తునందలి ప్రతివస్తువు నెగురగొట్టి యాకర్షింపగలనని పలికెను. అంత నాతేజస్సు పూర్వమటులనే యాతృణమునచట వైచి యద్దాని నెగురగొట్ట మన వాయువు దనశక్తినంతయు వినియోగించి యాతృణము నెగురగొట్టలేకఁ దిరుగవచ్చి యగ్నివలె నొకమూలకు గ్రుగ్గియుండెను. అంత నాదేవతలింద్రునిఁ బిలిచి నీవు దెలిసికొనిరావలయునని కోరిరి. ఇచట యింద్రుఁడన నాదిత్యుడైనను గావచ్చును. దేవరాజైనను గావచ్చు. ఎవ్వరని యూహించినను బ్రత్యవాయములేదు. అంత నింద్రుఁ డచటికిఁ జేరఁబోవునరికి నామహాతేజం బన్తర్ధానము నొందెను—ఇంద్రుఁడన్ననో నివ్వెరబోయి యచటనే చతికిలఁబడి యొకింత సేపటికిఁ దెలివితెచ్చుకొని తనయొక్క సామర్థ్యవిశేషముచేఁ గర్తవ్యమును దెలిసికొని శ్రీసూక్తమును జపించుచుఁ గూర్చుండ నాతని తపోమహిమకు మెచ్చి—శ్రీదేవి యాతని కచటఁ బ్రత్యక్షమాయెనని.

"సతస్మిన్నే వాకాశే స్త్రియమాజగామ బహుశోభమానా ముమాం హైమవతీం తాంహోవాచ కి మేతద్యక్షమితి"

పై మన్త్రమునకు శ్రీ విద్యాశంకర భగవత్పాద భాష్యసమ్మత మగు నర్థ విశేషమిచట నిర్వచింపఁబడుచున్నది—

సః = ఆ యింద్రుఁడు, తస్మిన్నేవాకాశే = బ్రహ్మయొక్క తిరోధానకాలమునందేయాకశమునందుండెనో యా యాకాశమునందే యయ్యాది పూజనీయమాయని ధ్యానిం పుచు నుండెను. అటనుఁడి నించుకేనియు వెనుకకు మఱలుటలేదు. అప్పు డింద్రునకు యక్షమందలి భక్తినిఁ దెలిసికొని ఉమారూపిణియగు "విద్యా" దేవత స్త్రీరూప ములోఁ బ్రాదుర్భావము నొందెను. అప్పుడింద్రుఁడు బహు శోభమానాం = శోభమానములగు నందరిలోను శోభన తమ మైనట్టియు, ఉమాం = విద్యను హైమవతీం = హేమకృతా భరణములతోఁ బ్రకాశించుదానిని, లేదా, హిమవంతుని కూతురును నిత్యమీశ్వరునితోడనే యెడతెగకుండ నుండు టచే నాతని లెస్సగఁ దెలిసికొనుటకు సమర్థురాలని యెంచి తాం=ఆ విద్యారూపిణియగునుమను. ఉపజగామ— ప్రకృతమున నావిర్భవించి తిరోభూతమునొందిన తేజో విశేషము యక్షం = పూజనీయమా యని ప్రశ్నించెను.

సా = ఆ యుమ, బ్రహ్మేతి = బ్రహ్మయని, హ = నిశ్చయ ముగ ఉవాచ = పలికెను—తతః = అందువలన, హైవ = నిశ్చయముగ బ్రహ్మేతి = బ్రహ్మయని—విదాంచకార = ఇంద్రుఁడు దెలిసికొనిన వాడయ్యెను—ఇచట భాష్య కారుడిట్లు వ్రాసియున్నారలు—

"తాంచ పృష్ట్వా తస్యా ఏవ ఉమా వాక్యాదైవవచనా దేవ విదాంచకార విదితవాన్ బ్రహ్మేతీన్ద్రః। అతః ఇన్ద్రస్య బోధహేతు త్వాద్విద్యైవోమా। విద్యా సహాయవా నీశ్వర ఇతిస్మృతిః" స ఇన్ద్రః తస్మిన్నేవస్త్రియ మతిరూపిణీం విద్యామాజగామ । అభిప్రాయో ద్బోధ హేతుత్వాద్రు ద్రపత్న్యుమా హైమవతీవ సా శోభమానా విద్యైవ । విరూ పోపి విద్యా వాన్బహుశోభతే. "విద్యాసహాయవానీశ్వరః॥" ఇతి ॥

పై శ్రుతి భాష్యవచనములను బాగుగయోచించినచో విద్యాయను దేవతావిశేషము స్త్రీరూపధారిణియగునుమ యని యుపదేశింపఁబడియున్నట్లు సువిదితమగు చున్నది. ఇచ్చట నుమయను నామవిశేషరహస్య మెటులున్నను—విద్యయను దేవత స్త్రీరూపధారిణియని నిర్వచింపఁబడి యున్నది. ఇట్టి స్త్రీరూపధారిణియగు విద్యాదేవతనే సకలవేదములును 'దేవీ' శబ్దముతో నుప దేశింపుచు నయ్యాదియే సకలవేద ప్రతిపాదితంబగు నట్టియు నద్వితీయమైనట్టియు "దేవీంవాచమ్" "ప్రణో దేవీ" యను మంత్రద్వయముచే నుపదేశింపుచున్నది—

అట్టి దేవీస్వరూపము విశేషరూపముతో వర్ణింపఁబడుచు— "భారతీ" యనుపేర సంప్రదాయ మర్యాదలతో సర్వ విధముల నలరారుచున్నది—అట్టి భారతీ స్వరూపాది కమును ప్రాజ్ఞులు సంక్షేపముగ గ్రహింప నీయుపన్యాసము పరగుచున్నది.

భారతీ స్వరూపరహస్యము—భారతీదేవియొక్క స్వరూ పము స్థూలము, సూక్ష్మము, కారణమని మూడు విధములు; అందు స్థూలమన కరచరణాద్యవయములతో నొప్పురూప విశేషము. సూక్ష్మము మంత్రరూపము. కారణము యంత్ర రూపము. యంత్రరూపమే చక్రమని గూడ చెప్పఁబడును. మంత్రరూపమన్ననో పదబీజసంఖ్యాభేదములచే బహు భంగులఁ బరగుచుండును.

ప్రమాణగ్రంధములు—భారతీదేవి యొక్క స్వరూపరహస్యము, ఆరాధన విశేషము, మాహాత్మ్య విశేష ములు మొదలుగాఁగల విశేషములను లెస్సగఁ దెలిసికొన వలయుననినచో శ్రీ దేవీరహస్యనామస్తోత్రము, శ్రీదేవీ మాహాత్మ్యము; బ్రహ్మకళయను మూడు గ్రంథముల నవశ్యము సక్రమంబుగ గురుముఖమునుండి శ్రవణముఁ జేసి పఠింపవలయును. ఇఁక నారాధనావిశేష రహస్యము లను, విధానములను లెస్సగా గ్రహింపవలయుననినచో సకలదేవతోపాసనావిధానములను సమగ్రముగా బోధించు నట్టి మేరుతంత్రమునవశ్యము పఠించి తీరవలయును. పైగ్రంథముల నాధారముజేసికొనియే మేము సర్వవిషయ ముల నుపదేశించుచున్నారము; గావుననట్టి ప్రమాణరాజ ములవలన సువ్యక్తమగు విశేషములే ప్రకృతోపయోగ మున కనువగునట్లు ప్రదర్శింపబడును—

స్థూలస్వరూపము—స్థూలస్వరూపమన శిరస్సు దక్షో త్తర పక్షములు, ఆత్మా, పుచ్ఛమును నైదు విశేషములతో నొప్పు స్వరూపము. ఇచ్చట పక్షములన బాహువులు, ఆత్మ యన కళేబరము, పుచ్ఛమన పాదద్వంద్వమును. ఇట్టి స్వరూపరహస్యము "పఞ్చాశద్వర్ణ భేదైర్విహిత సువదనదోః పాదయుక్కుక్షి వక్షోదేశామ్ । భాస్వత్కపర్దా కలిత శశికలా మిన్దు కున్దావదాతామ్। అక్షస్రక్కుంభచిన్తాలిఖిత వర కరాం త్రీక్షణాం పద్మసంస్థామ్ । అచ్ఛాకల్పామతుచ్ఛ స్తనజ ఘనభరాం భారతీం తాం నమామి" యను శ్లోకముచే నుపదేశింపఁబడుచున్నది—

సూక్ష్మస్వరూపము—సూక్ష్మస్వరూపము మంత్రరూప మని చెప్పఁబడియెను. అట్టి మన్త్రరూపము శ్రీదేవీ రహస్య నామస్తోత్రమునందిట్లుపదేశింపఁబడి యున్నది—

"శ్రీమద్వాగ్భవకూటైక స్వరూపముఖపఙ్కజా ।
కంఠాథఃకటి పర్యన్త మధ్యకూటస్వరూపిణీ ।
శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణీ ।

మూలమన్త్రాత్మకా మూలకూటత్రయకలేబరా ॥”
యని—

కారణస్వరూపము—కారణస్వరూము యంత్రరూపమనియుఁ జక్రరూపమనియుఁ జెప్పఁబడి యెను. అట్టి యంత్రవిశేషము శ్రీ చక్రరాజమని యుపదేశింపఁబడుచున్నది. సుదర్శనచక్రమని వేరొకటి యుపదేశింపఁబడుచున్నది. బ్రహ్మకళయందీ చక్రవిశేషములు పుష్కలముగ నుపదేశింపఁబడిఁ యున్నవి—ఈ రెండుచక్రములకు నత్యద్భుతమగు సామ్యముగలదు—అందు శ్రీ చక్రమిట్లు సంక్షేపముగ నుపదేశింపఁబడియున్నది—
అదెట్లనిన—

“తత్రబిన్దుత్ర్యష్టదళదశమన్వస్ర నాగదళ వృత్తత్రయ భూపురాత్మకంహి శ్రీ చక్రమితి విజ్ఞాయతే” ॥ యని
“సుదర్శనేతు వృత్తత్ర యమధిష్ఠానమ్ ॥ ౧ ॥
“తత్ర దహరే సహస్రారమధ్యస్తమ్ ॥ ౨ ॥
“తారామణ్డలే ఉ ధ్యస్తం లోకతారాచతురస్రం శివే సదాశివ మితిచ” ॥ 3 ॥
“సహస్రారంతు పురుషః సహస్రశీర్షా” ॥ ౪ ॥
“శివాశివ శక్త్యైక్య రూపాహి నః” ॥ ౫ ॥
“చతురస్రద్వయంతు మాతృకారూపమ్” ॥ ౬ ॥
(సశేషము.)
ఇతి నారాయణస్మృతి.

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా । మనో మే వాచి ప్రతిష్ఠితం ।
ఆవి రావీర్మ ఏధి వేదస్య మ ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీః ।
అనేనాధీతేన । అహోరాత్రాన్ సందధామి ।
ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి ।
తన్మామవతు । తద్వక్తారమవతు ।
అవతుమాం! అవతు వక్తారమ్ ॥

తా ॥ నా వాక్కు, మనస్సున స్థిరమగుగాక. నా మనస్సు వాక్కునంగు నెలకొనియుండునుగాక. (వాఙ్మనస్సులు పరస్పరసహాయులై యుండుగాక) ఓ స్వయంప్రకాశపరమాత్మా! నా యజ్ఞానమును బారద్రోలి సాక్షాత్కరించుమా. ఓ మనోవాక్కులారా! మీరు ప్రతివేదమును గ్రహించు సమర్థములగుదురుగాక. నాయధ్యయనమును విస్మరింపకుండునుగాక. నాయధ్యయనమును రాత్రింబవలనుసంధానము చేయుదునుగాక. మానసిక, వాచిక, సత్యము లను చెప్పెదను. ఆ పరబ్రహ్మము శిష్యాచార్యులమగు మమ్మిరువురను రక్షించుగాక. మమ్మిరువురను రక్షించుగాక, మనోవాక్కులు రెండున్ను ఏకమగునుగాక. (అనగా మనస్సులోతలంచినట్లు చెప్పుటయు. చెప్పినట్లు చేయుటయు, గలుగును అను భావము). ఇదే నిజమైన త్రిపుటల యేకత్వమని గ్రహించేది. ఈ త్రికరణఏకత్వము అన్నిటికిని గొప్పది.

శ్రీ చైతన్యమహాప్రభుని ఆంధ్రదేశ పర్యటనము

నడిమింటి పతంజలిశాస్త్రి, బి. ఏ., బి. యల్., పార్వతీపురము

పూర్వాశ్రమమున శ్రీచైతన్యమహాప్రభువు "నిమాయీ" "గౌరాంగ" "గౌరసుందర" అను నామములతో విరాజిల్లుచుండెను సన్యాసదీక్ష పొందిన తరువాత ఈయన పేరు "శ్రీకృష్ణ చైతన్యుడు" కేవలము అవతారమూర్తి గావున "మహాప్రభు" అనునది సార్థకనామము.

చైతన్యుడుఆంధ్రదేశములో ప్రప్రథమమున దర్శించినది శ్రీ కూర్మక్షేత్రము. ఈ తీర్థస్థానము ఆంధ్రదేశమున శ్రీకాకుళం జిల్లాలో నున్నది. ఈ మహానుభావుడు కాలి నడకను "హరి హరి బోల్", "బోల్ హరి బోల్", "ముకుంద మాధవ గోవింద బోల్" అని హరినామ సంకీర్తనముచేసికొనుచు "కాలా కృష్ణదాస్" అను శిష్యుండు వెంటరా శ్రీ కూర్మక్షేత్రమున ప్రవేశించెను.*[1]

చైతన్యదేవుడు దేవాలయమందు ప్రవేశించి శ్రీ కూర్మ భగవానుని దర్శించి ఆనంద విహ్వలుడై నృత్యము చేయుచుండెను. శ్రీ కూర్మక్షేత్ర నివాసులగు స్త్రీపురుషు లెల్లరును చైతన్యప్రభువుయొక్క అలౌకిక నృత్యము తిలకించి విస్మితులైరి. ప్రభుని దేవదుర్లభదర్శనమును పొంది పావనులైరి.

శ్రీ కూర్మమున చైతన్యప్రభుండు కూర్మాచార్యులను భక్తుని యింట ఆతిథ్యము స్వీకరించెను. ప్రభువాతనికి శ్రీకృష్ణ నామ సంకీర్తనము నుపదేశించెను.

ఈగ్రామమునందే ప్రభుండు వాసుదేవుడను కుష్ఠురోగిని కనికరించి స్పృశింప, ఆతని రోగమంతయు పోయి పూర్ణారోగ్యవంతుడాయెను. ఆతనికి కూడ శ్రీకృష్ణ నామసంకీర్తము నుపదేశించెను.

శ్రీ కూర్మమునుండి బయలుదేరి మార్గమున అనేక గ్రామములు పర్యటించి శ్రీ చైతన్యప్రభువు శ్రీ సింహాచల*[2] క్షేత్రమున కరుదెంచెను. అనాయాసముగ నవలీల కొండ నెక్కి శ్రీ నృసింహస్వామిని దర్శించి స్తుతి ప్రార్థనల గావించి చాలకాలమువరకును సంకీర్తనమునందు నిమగ్నుడయ్యెను

ఈ సింహాచలక్షేత్రస్థిత శ్రీనృసింహ భగవానునినే గౌడీయులు "జియ్యరు నృసింహ" అని వ్యవహరించెదరు.

సింహాచలక్షేత్రమునుండి ప్రభుండు పాదచారియై పుణ్యగోదావరీ తీరమున కేగెను. అచటి ప్రకృతి సౌందర్యమును గాంచి నృత్యముచేయ నారంభించెను.*[3] ఆనాడాంధ్రదేశమున చిన్నచిన్న రాజ్యము లనేకములుండెను ఆందు "కోటదేశ" మనునది ఒక చిన్నరాజ్యము. దాని రాజధాని విద్యానగరము.

ఇయ్యది గోదావరీ నదియొక్క దక్షిణతీరమునం దుండెను. ఉత్కళదేశమునకు తత్కాలీన మహారాజగు శ్రీ పురుషోత్తమదేవు విద్యానగర రాజును యుద్ధమందు జయించి ఆతనిదేశమును తన రాజ్యములో కలుపుకొనెను. "రాయ్ రామానందు" డను గౌడీయ కాయస్థుడు పురుషోత్తమదేవ్‌ని రాజప్రతినిధి (Governer) గా విద్యానగర మందుండి ఆదేశమును పాలించుచుండెను. ఈతడే "రాజా రామానందరాయ్" అని కూడ పిలువబడు చుండెడివాడు. ఈతడు శూరుడు, సదాచారవంతుడు, పండితుడు, భక్తుడు.

గోదావరీ తీరమునందు 'రాయ్ రామానందుడు' శ్రీ చైతన్య మహాప్రభుని దర్శించి ఆతని ప్రార్థించి విద్యానగరమునకు తీసికొనిపోయెను. ప్రభుండు రాయ్ రామానందుని సంస్కృత సాహిత్యమును గూర్చియు, కృష్ణభక్తిని గూర్చియు, తాము శ్రీజగన్నాథమునుండి దక్షిణ

***1 Vide inscription on the wall of the Altar where the Foot Prints of Sri Chaitanya were installed. The inscriptions read as follows :**

Sanskrit : కల్యబ్దే ద్వికుశత్రివేదమితకే మేషం గతే భాస్కరే। శ్రీ చైతన్య దయానిధేః పదయుగం కూర్మాచలే సంబభౌ। శ్రీసిద్ధాంతసరస్వతోహి పరమోహంసః పదాంకం ప్రభోః। గౌడబ్దే నిదధౌ త్రివేదనిగమే గౌడీయసంరక్షకః॥

Inscription in Telugu : క్రీ॥ శ॥ 1512 ఏప్రిలునెలలో శ్రీ కూర్మమున విజయము చేసిన శ్రీ చైతన్యదేవులవారి పదచిహ్నములు పరమహంసస్వామి భక్తి సిద్ధాంతసరస్వతివారివలన చైతన్యశకము 443 సంవత్సరమున స్థాపింపబడినది.

Inscription in English : **"Sri Kurmam—Foot prints of Chaitanya Deva who visited Sri Kurmam in April 1512. A. D.—Installed by Goswami Bhakti Siddhanta saraswati in 443 Chaitanya Era."**

***2. The same Goswami Bhakti Siddhanta Saraswati who installed the foot-prints of Lord Chaitanya at Sri Kurmam on 26-12-1930 installed another set of Foot-prints at Simhachalam also on 27-12-1930. Vide the Book "Sri Chaitanya Mahaprabhu" by Bhakti Pradip Tirtha.**

***3. Mahaprabhu visited Godavari Ghat in 1512. A. D.—Chaitanya's Foot-prints were installed by Paramahamsa Bhakti Siddhanta Saraswati Goswami in 1930.—Vide the Book above referred.**

దేశయాత్రకు బయలుదేరునపుడే శ్రీజగన్నాథములో శ్రీ సార్వభౌమ భట్టాచార్యుని వలన వినియుండెను. అకారణ మున రాయ్ రామానందుని చూడవలెనని ప్రభువునకు కుతూహల ముండెను. వారిరువురి కలియక చిత్రముగా జరిగినది. ప్రాతఃకాలమున పుణ్యతోయ గోదావరీ స్రవంతి యందు ప్రభుండు స్నానమాచరించి తీరమునందొక చెట్టు క్రింద కూర్చుని "గోదావరిని యమునానదిగను, తత్తీరాట విని బృందావనముగను భావించి తిలకించుచుండెను. ఇయ్యది గోదావరి దక్షిణతీరమున కొవ్వూరువద్ద నున్న "గోష్పాదఘాట్" వద్దనే. తొలుతనే ప్రభుండు గోదావరిని దాటి ఆవలియొడ్డునకు పోయెను.

గోదావరికి పల్లకిపై పరివార సహితుడై స్నానమాచరింప వచ్చి రాయ్ రామానందుడు స్నానానంతర మాచెట్టుక్రింద భగవన్నామ సంకీర్తనము చేయుచున్న దివ్యమోహన విగ్రహుండైన శ్రీ చైతన్యప్రభుని తిలకించి హఠాత్తుగ పోయి ప్రభుని పాదములపై వ్రాలెను. "తమరే రాయ్ రామానందులా ?" యని ప్రభువడుగ "చిత్తము. నేనే" యని బదులు పలికెను. అంతట ప్రభుండాతనిని కౌగ లించుకొనెను. ఇరువురును శ్రీ కృష్ణ ప్రేమోన్మత్తులైరి. దివ్య సంభాషణానంతరము రాయ్ రామానందుని యాహ్వానమున ప్రభువు విద్యానగరము ప్రవేశించెను

శ్రీ చైతన్యప్రభువు రాయ్ రామానందునివద్ద కొన్ని దినములుండి యిరువురును కృష్ణభక్తి ప్రసంగములు చేసి కొనుచు తన్మయులై పరమానందము నొందిరి. ఈ యిరు వురకును జరిగిన ప్రసంగము లోకమున భక్తి గ్రంథమై గౌడీయులకు పరమ శిరోధార్యమాయెను. (గౌడీయులకు మాత్రమేగాదు, భారతీయులకెల్లరకును. అని కూడ చెప్పవచ్చును.) రాయ్ రామానందుడు ప్రభుని శరీరమున శ్రీరాధాకృష్ణుల దర్శించెను. ప్రభుండు కేవలము శ్రీకృష్ణావ తారమని తెలిసికొనియెను.

ఇట్లు ప్రభువు రాయ్ రామానందునివద్ద పదిదినములు గడపి చివరిదినమున "మహాశయా! మీరింక రాజకార్య ములను విడచిపెట్టి శ్రీజగన్నాథము రండు. అచట మన మిర్వురము ఆనందరసాబ్ధిని మునిగి తేలెదము." అని యనుశాసించెను. ఆ యనుశాసనమును రామానందుడు శిరసావహించెను.

విద్యానగరము విడచి పాదచారియై మార్గమున నెల్లెర కును శ్రీకృష్ణనామ సంకీర్తన మార్గము నుపదేశించుచు ప్రభుండు గుంటూరు జిల్లాలోని మంగళగిరి వచ్చెను.*

మంగళగిరి యందలి పానకాల నృసింహస్వామిని దర్శించి ప్రభువు తన్మయు డయ్యెను. పిమ్మట ప్రభువు కర్నూలు జిల్లాయందలి అహోబిలక్షేత్రమున కేగెను. ఆనంతరమున శ్రీశైలము, (మల్లికార్జున క్షేత్రము) ఫల్గు తీర్థము. పంచాప్సరస్తీర్థము, సిద్ధవటము, వేంకటాద్రి, శ్రీకాళహస్తి, తిరుపతి క్షేత్రములను దర్శించెను. ఇంత టితో శ్రీచైతన్యప్రభుని 'ఆంధ్ర' దేశయాత్ర ముగిసినది.*

అనంతరమున ప్రభువు కాంచీపురము మొదలగు దక్షిణదేశమునందలి పుణ్యక్షేత్రములకు కూడ నేగెను.

ప్రభుండు మార్గమున నడచి పోవుచున్నపుడు లక్షలాది జనులకు హరినామ సంకీర్తనమును ప్రసాదించుచు, భక్తి మార్గమును ప్రచారముచేయుచు ఎల్లప్పుడును ఈ దిగువ మంత్రము నుచ్చరించుచుండెడివారు.

> రామ రాఘవ! రామ రాఘవ!
> రామ రాఘవ! రక్ష మామ్!
> కృష్ణకేశవ! కృష్ణకేశవ!
> కృష్ణకేశవ! పాహి మామ్"

ప్రభుని ప్రాతఃసాయం ప్రార్థన ముఖ్యముగా యీదిగువ మంత్రమై యుండెను.

> హరి హరయేనమః!
> కృష్ణ యాదవాయనమః!
> గోవింద! గోపాల!
> రామ! శ్రీ మధుసూదన!"

> శ్లో॥ తృణాదపి సునీచేన తరోరపి సహిష్ణునా ।
> అమానినా మానదేన కీర్తనీయః సదా హరిః ॥


తృణముకంటె మిగుల చులకనయైనట్టియు, వృక్షము కంటె కూడ సహనశీలము కలిగినట్టియు, అహంకారము లేనట్టియు, ఇతరులను గౌరవించునట్టి (వ్యక్తి)చే యెల్లప్పు డును శ్రీహరి కీర్తింప తగినవాడు.

పై శ్లోకము శ్రీ చైతన్య మహాప్రభువుచే చెప్పబడిన "శిక్షాష్టకము" నకు తెలుగున ప్రతిపదార్థ తాత్పర్య వివ వివరణములు శ్రీ యల్లాపంతుల జగన్నాథం, బి. ఏ. గారు వ్రాసిరి. శ్రీ కొవ్వూరురామానంద గౌడీయ మఠాధ్యక్షుడగు శ్రీశ్రీ భక్తివిలాసతీర్థ మహారాజుచే ప్రకటింపబడినది.

---

* At Mangalagiri where lies the temple of Pāna Nrisimha Sri Chaitanya's Foot-prints were installed on December 31st 1930 by His Devine Grace Paramahamsa Sri Srimad Bhakti Siddhanta Saraswati Goswami Thakur.—Vide "Sri Chaitanya Mahaprabhu," by Bhakti Pradip Tritha

ఆంధ్రదేశపు పటము



ఇందు శ్రీ చైతన్యప్రభువు పర్యటించిన క్షేత్రములు సూచింపబడినవి.

దేవతలు

గా. హనుమచ్ఛాస్త్రులు గారు
సంస్కృత కళాశాలాధ్యక్షులు, నెల్లూరు.

"సాక్షీ చేతా కేవలో నిర్గుణోహం,
అగంధమస్పర్శమరూప మవ్యయం,
ఏకమేవాద్వితీయం, ఐతదాత్మ్యమిదం సర్వం"

మున్నగు శృతిశతముచే బోధింపబడిన పరమాత్మ ఏక రూపము, నిర్గుణము, నిరాకారము. ఇట్టి పరమాత్మ ఇచ్ఛామాత్రముచే సగుణము, నిరాకారము, సృష్ట్యున్ముఖము—సగుణ సాకారమై సత్వరజస్తమస్సులను గుణముల ప్రాధాన్యా ప్రాధాన్యములచే ఉపాధిభేదముల బొంది సృష్టిస్థితి లయముల నొనర్చుచుండును. "స ఏకధాభవత్, ద్విధాభవత్, త్రిధాభవత్, ఒకటి, రెండు మూడు విధములై ఈ స్వవిభూతులతో గూడ పదునొక్కటి విధములై అగ్ని, వాయు, సూర్య ప్రాధాన్యముచే జగత్కార్యము నిర్వహించుచుండును.

ఇంద్రాదిదేవతలు వీరి విభూతులే వీరు పూర్వకల్పమున ఆయా స్థానముల నలంకరించుటకర్హములగు కర్మల నొనర్చి ఈ కల్పమున లోకపాలక పదముల నధిష్ఠించిన మహానుభావులు. వీరి యానందము కర్మదేవతల యానందముకంటే నూరుమడుంగు లెక్కువ. కర్మదేవతలన, విధివిహితములగు కర్మల యథా శాస్త్రముగ నొనర్చి కర్మ ఫలానుగుణమగు దివ్యశరీరముల ధరించి దివ్యసుఖముల ననుభవించుచు దివ్యలోకముల నధిష్ఠించువారు. వీరికి ఇంద్రాదిదేవతలకున్నంత నిగ్రహానుగ్రహ సామర్థ్యముండదు. ఇంద్రాదులు ఏవేనిలోపములుండి స్వస్థానములనుండి తొలగింపబడుచో కర్మదేవతలు వారిస్థానముల నలంకరించి జగన్నిర్వహణము చేయుట కవకాశము కల్గియుందురు. నహుషుడు మున్నగువారలు అట్లు ఇంద్రాది స్థానముల నలంకరించి లోకకార్యముల నిర్వహించుట పురాణములయందు సుప్రసిద్ధము. రాజ్య నిర్వహణమున తరతమభావముచే నాయాస్థానముల నలంకరించిన యధికారులాయా కార్యముల నెరవేర్చుచున్నటుల జగన్నిర్వహణమునందు నియుక్తులగు దేవతలు సైతము స్వస్వకార్యములయందు సర్వ శక్తి, సర్వ నియంత సర్వేశ్వరునిచే నియమితులై యప్రమత్తులయి జగచ్చక్ర ప్రవర్తనముం జేయుచున్నారు. ఈయంశమునే "భీషాస్మాద్వాతః పవతే, భీషోదేతిసూర్యః" మున్నగు శృతులు నుడువుచున్నవి. ప్రాణికర్మానుగుణముగ నాయా ప్రాణుల సృష్టించుట యందు నియుక్తుడగు నలువ యెల్లకాలములయందు ప్రాణుల సృష్టించుచున్నాడు. అట్లే జగద్రక్షణమునందు నియుక్తుడగు త్రిలోకాధిపతి యింద్రుడు వర్షదానముచే లోకము సుభిక్షము నొనర్చి ప్రాణిసంరక్షణము నొనర్చుచున్నాడు. దిక్పాలకులందరు యింద్రుని యాధిపత్యమునకు లొంగి తమ తమ కార్యముల నప్రమత్తతో నిర్వహించుచున్నారు. మానుషానందము మొదలు బ్రహ్మానంద పర్యంతము సాతిశయానందము. బ్రహ్మానందము నిరతిశయము. ఈ విషయమంతయు తైత్తిరీయోపనిష దానంద వల్లియందు స్పష్టముగ నిరూపింప బడినది.

దేవతలకు దేవత పరదేవత

ఇంద్రాది దేవతలు సైతము పరదేవతానుగ్రహము లేనిదే స్వస్వకార్య నిర్వహణమునందు సమర్థులుగారు.

ఒకప్పుడు దేవాసుర యుద్ధమున దేవతలు విజయమును చూరగొనిరి. రాక్షసులు పరాజితులైరి. దేవతలు గర్వితులై "నేను జయించితిని, నేను జయించితి" నని బింకములు పల్కుచుండ "వీరిట్లహంకారపూరితులైన, ఆత్మావబోధమునుండి చెడుదురు" అని తలంచి పరతత్వము యక్షరూపముగవారి కంట్టెదుట సాక్షాత్కరించెను. అద్దానింజూచి చకితులై దేవతలు అగ్నిదేవుని ఈభూత మెద్దియో కనుగొనమని పంపగా నాభూతము అగ్నినిగూర్చి "నీవెవడవు. నీ శక్తియేమి?" యని ప్రశ్నించెను అంతట నాయగ్ని "భూమియందు గల ప్రతివస్తువును దహించు సామర్థ్యము నాకు గలదు" యని తెలియజేయ, నతని యెదుట నాభూతమొక శుష్క తృణముంచె. అగ్ని తన సామర్థ్యమునంతయును వినియోగించినను ఆ గడ్డిపరకను దహించుట యసాధ్యమయ్యె. అంతట నగ్ని లజ్జితుడై దేవతలను సమీపించి తనకొరగామిని వారల కెరింగించె. ఇట్లు వాయువుసైతము ఆ యక్షముచేఁ దనయెదుట నుంచబడిన తృణమును కదలించుటకు నసమర్థుడై దేవతలకు తన యశక్తతను వెల్లడించె. అపుడింద్రుడే స్వయముగ నాభూతమును సమీపింపగ నా భూతము తిరోహితంబయ్యె. గర్వభంగము నొంది యింద్రుడా పరతత్వమునే శరణుజొచ్చెను. అశరీర వాణిచే నుపదేశింపబడిన మాయా బీజమును పరిగ్రహించి చిరకాలముఁ బరతత్వము నుపాసించి పరదేవతా సాక్షాత్కారము నొందెను.

"ఉమాం హైమవతీంజగామ" అని శృతి. ఈయంశ మునే కేనోపనిషత్తు నందును, తదుప బృంహకమగు దేవీ భాగవతమున పంౘ్రెండవ యధ్యాయమునందును జూడ నగును ఇట్లె పరతత్వము భక్తశిఖామణి ప్రహ్లాదుని వాక్యమును సత్యము నొనర్చుటకు తన జగద్వ్యాపకత్వమును ప్రత్యక్షముగ నిరూపించుటకును హిరణ్యకశిపుని సభ యందలి స్తంభమునుండి నృసింహమూర్తియై యావిర్భవించెను. ఈ యంశము భాగవతమున సప్తమ స్కంధమున శ్లో॥ "సత్యం విధాతుం నిజభృత్య భాషితం వ్యాప్తించ భూతేష్వ ఖిలేషు చాత్మనః। అదృశ్యతాత్యద్భుత రూపము ద్వహన్ స్తంభే సభాయాం న మృగం న మానుషమ్॥ "అని చెప్పబడి యున్నది.

ఇట్లే సర్వజ్ఞము, సర్వశక్తి, సర్వవ్యాపకము, సర్వ నియంతయగు సగుణ నిరాకారము కార్యాపేక్షచే వివిధములగునప్రాకృత దివ్యమంగళ విగ్రహముల ధరించి తత్వమేకమైనను నటుడు బిన్నబిన్న భూమికల ధరించి రంగమున వివిధరూపము లభినయించు నటుల, నాయా కాలములయందు తత్కాలోచితములగు లోక కల్యాణముల నొనర్చు చుండును.

భక్తుల యభిరుచి బేదముచే కల్పిత దివ్యమూర్తుల నామరూపములు భిన్నభిన్నములుగ నుండుటచే అట్టి దివ్యమూర్తుల విక్షిప్త చిత్తులు ఆరాదించుటకు సాద్యము గాదను తలంపుతో శైవ కారణ వైష్ణవ వైఖానసా ద్యాగమముల ననుసరించి దేవతా ప్రతీకములుగా నాయాక్షేత్రములయందు మంత్రపూతముగ నర్చా మూర్తులు ప్రతిష్ఠితములైనవి.

ఇట్టి మూర్తుల నర్చకుడు తపస్వియై యాయా విధానము ననుసరించి సకాలమున పూజ నొనర్చుచు, బింబమును యంత్రమును నిర్మింప వలసిన రీతిగ నిర్మించి అన్ని సంస్కారముల సక్రమముగ నొనర్చుచుండిన ఆలయాదులయందలి మూర్తులయందు ఆయా దేవతలు సన్నిహితులై కామితార్థముల నొసగుచుందురు. ఇయ్యది యాగమ ప్రసిద్ధము.

శరన్నవరాత్రులు

శరద్వసంతములు మానవుల విషయాసక్తులగునటుల జేసి రోగములకాకరములై ప్రాణిసంహారకారకములు, యమదంష్ట్రలని పురాణ ప్రసిద్ధి, కావున యీదినములలో మనస్సును పరదేవతాప్రవణముగజేసి పరదేవతారాధనము నొనర్చిన పరమశుభములను బొందగలరను తలంపుతో సంవత్సరమున నలుబదిరోజుల కొకదినమువంతున శరదృతువు ప్రారంభమున తొమ్మిదిరోజులు (నవరాత్రులు) పరదేవతా పూజాకాలముగ నార్య సంప్రదాయమునందుపయోగింప బడునటుల తోచుచున్నదీ.

సత్వరజస్తమోగుణములు ఒక్కొక్క గుణము స్వస్వేతర ప్రధానమై ముప్విధములై నందున తొమ్మిది విధములు. నవవిధమగు నీ ప్రకృతియే సర్వ ప్రపంచో పాదానము. కావున తొమ్మిది విధములగు ప్రకృతిని యుపాసించుటకు తొమ్మిదిరాత్రులు (నవరాత్రులు) ఉపాసనా కాలముగ పరిగణింపబడినటులగూడ తోచుచున్నది. ఈ ప్రకృతి భేదములే శ్రీచక్రమున నవావరణములుగ వ్యవహరింప బడుచున్నవి. అవరణముల నతిక్రమించిన యుపాసన యనపేక్షితము అని విజ్ఞుల యభిప్రాయముగ నూహింపతగియున్నది. పూర్వము ఇతరులచే జయించుటకు సాధ్యముగాని లోకకంటకులగు బాష్కలుడు మున్నగు క్రూరరాక్షసుల అశ్వయుజ శుక్లపాడ్యమి మొదలు నవమి వరకు తొమ్మిది దినములలో పరాశక్తి శైలపుత్ర్యాది రూపముల ధరించి వదించుటచే ఈ నవరాత్రులు శుభదినములుగ, పరాశక్తి పూజాకాలముగను యుపయోగింపబడుచున్నవి. అందును నవమినాడర్ధరాత్రమున త్రిలోక కంటకుడు మహిషుడను మహాసురుడు పరాశక్తిచే వదింపబడుటచే నాడు మహానవమి యని ప్రసిద్ధికెక్కినది. రాక్షస జయము నొంది లోకమునకు కల్యాణము సంభవించుటచే మరునాడు విజయదశమియని ప్రసిద్ధి గాంచినది. ఇట్టి శుభదినములలో దేవతలకు సైతము దేవతయగు పరాశక్తి నారాధించి యెల్లరు శుభముల బడయుదురు గాత.

ఇతిశమ్.

విద్యాః సమస్తాః తవదేవి భేదాః
స్త్రియః సమస్తాః సకలా జగత్సు।
త్వయైకయా పూరితమంబయైతత్
కా తే స్తుతిః, స్తవ్యపరాపరోక్తిః॥

హేమచూడోపాఖ్యానము

"కృష్ణభిక్షు"

[త్రిపురారహస్యమునందలికథకు ఛాయానువాదము]

కథారూపమున తత్త్వవిషయముల బోధించు జ్ఞానవాసిష్ఠాదిగ్రంథజాలములో 'త్రిపురారహస్యము' గణనీయ గ్రంథము, భారతదేశమందెల్లెడను ఆదృత మైనదని చెప్పవచ్చును.

దీని ప్రవర్తకసంప్రదాయముకూడ చాలగొప్పదే! ఆదిని దీనిని మహాదేవుడు విష్ణువునకు, ఆయన బ్రహ్మకును, దత్తాత్రేయావతారము ధరించినపుడు పరశురామునికి నుపదేశించెను. హారీతునికుమారుడు సుమేధుడు పరశురాముని వలన దీనిని గ్రహించి గ్రంథరూపమునఁ బ్రవర్తింపఁజేసెను.

త్రిపురారహస్యమునకే హరితాయనసంహిత యనియు పేరు. ఇది మూడుఖండములు 'మాహాత్మ్యఖండము' 'జ్ఞానఖండము' 'చర్యాఖండము' అని. ప్రథమద్వితీయఖండము లుపలబ్ధములుగా నున్నవిగాని కడపటిది నష్టమైనది.

దీనిలో పరతత్త్వముగా ప్రవరింపఁబడిన తత్త్వము దేవి. కనుక నిది శాక్తాద్వైతగ్రంథములలోఁ బరిగణింపఁ బడవలసియున్నది. దీనికిఁ గలప్రఖ్యాతియు చాలగొప్పది. శంకరభగవత్పాదులు బ్రహ్మసూత్రభాష్యమునందు 'అపి చ స్మర్యతే' యనుసూత్రమునకు భాష్యమును వ్రాయుచు త్రిపురారహస్యమందలి సంవర్తునికథను అంగీకార్యముగాఁ బ్రస్తావించినారని తెలియుచున్నది.

జ్ఞానఖండమునందలి కొన్నికథలను ప్రచురింపఁబోవుచున్నాము. మొదటికథ 'హేమచూడోపాఖ్యానము'. ఇందు హేమలేఖయను నొకమునికన్య హేమచూడుఁడగు తనభర్తకు ఉపాయముగా మోక్షవిద్యను బోధించుట చెప్పఁబడి యున్నది. జ్ఞానవాసిష్ఠమందలి చూడాలోపాఖ్యానమునిట్టిదేకదా! ఈ కథయందు విచార (వివేకవిమర్శనము) మాహాత్మ్యములో సత్సంగమాహాత్మ్యము, తత్ఫలము, శ్రద్ధ, ఈశ్వరతత్త్వనిరూపణము, సంసారతత్త్వనిరూపణము, ఉపాసనా మార్గము, మున్నగు విషయము లుపదేశింపఁబడుచున్నవి.

పూర్వము దశార్ణదేశమునకు ముక్తాచూడుఁ డని యొక రా జుండెను. అతని కిద్దరుకుమారులు, హేమచూడుఁడు, మణిచూడుఁడు. ఇద్దఱును రూపవంతులు, గుణవంతులు, సర్వవిద్యావిశారదులు.

ఒకప్పుడు వారు వేటాడవలెనని సేనలతోఁ గూడి సింహవ్యాఘ్రాదిమృగములు నిండియున్న సహ్యాచలము నకు వెడలినారు. అది భయంకరము; అయినను మంచి బలవంతులు ధనుర్బాణములను జేత నుంచికొని దానిలోఁ బ్రవేశించిరి. అక్కడ అతిలాఘవముగా బాణముల నేసి మృగములను సింహములను అడవిపందులను మహిష ములను తోడేళ్లను ఎన్నిటినో వధించినారు.

ఇట్లీ రాజకుమారులు వన్యమృగములను జంపు చుండఁగా పెనుగాలి వచ్చినది; ఇసుక రాళ్లు గూడ వర్షింపనారంభించినది. ఆకాశ మంతయు దుమ్ము కమ్మి అమావాస్యరాత్రిచీకటివలె నైనది. బండయో చెట్టో మను ష్యుఁడో కనరాలేదు. కొండచుట్టు ఒకటే చీకటి. మిట్టు పల్లము లెట్లు కనవచ్చును? ఇసుకవానదెబ్బకు సేన పలాయనము చేసినది. చెట్లక్రింద బండలచాటున గుహలలోపల వారువారు దాగికొనిరి. రాజపుత్రులు గుఱ్ఱములమీద నున్నారు, అవికూడ అతిదూరము దౌడు తీసినవి.

అక్కడ ఒకచోట హేమచూడుని కొకతాపసాశ్రమ మగుపించినది. అరటితోఁటలతో ఖర్జూరవనముతో నెంతో సుందరముగా నున్నది. అక్కడ నితనికి నొకకన్య శుభాంగి అగ్నిశిఖవలె వెలగిపోవుచున్నది, కాచినబంగారు కాంతితో దేహమెల్ల మెఱసిపోవుచున్నది కననైనది.

లక్ష్మివలెనున్న ఆసుందరాంగిని చూచి రాజపుత్రుఁడు నగుమోముతో నడిగెను. "ఓ పద్మాననా, నీ వెవతెవు? ఎవ్వరు లేక వెఱపు కల్పించు నీయడవిలో నిర్భయముగా నొంటిగా నెటు లున్నావు? నీ వెవ్వరిదానవు? ఇట్లుండుట కేమి కారణము?" ఆయనిందిత రాజపుత్రునితో నడిగి నంతనే బదులుచెప్పినది "రాజకుమారా, స్వాగతము ....కూర్చుండుము. అతిథిని పూజించుట మాతపస్సు లకు ధర్మముగదా. ఈపెనుగాలిలో నీవు చాల కష్టపడి అలసిన ట్లున్నావు. ఖర్జూరపుఁజెట్టునకు గుఱ్ఱమును గట్టి వేసి ఇటఁ గూర్చుండి శ్రమ తీర్చుకొని నాకథను విందు వులే" అనఁగా నతఁ డట్లే చేసెను. తినుటకు పండ్లిచ్చి నది; త్రాగుటకు తీయని శుద్ధోదక మొసంగినది. ఇట్లు

విశ్రాంతి పొందినతరువాత నితనితో నామె తేనె లొలుకు సుందరపుఁబల్కుల ననినది.

“శివునిపదములే యాశ్రయముగాఁ గలవాఁడు వ్యాఘ్ర పాదుఁడని మునియున్నాఁడు, ఆయన తనతపశ్శక్తిచేత పుణ్యతమలోకములను గెలుచుకొన్నవాఁడు, ఇహపర ముల రెంటిని దెలిసికొన్నవాఁడు బ్రహ్మిష్ఠుఁడు. ముని నాయకులుఁగూడ ఆయన నెప్పుడును పూజించువారే. ధర్మమునుబట్టి నే నాయనకుమారితగా నందఱి కెఱుక పడియున్నాను.

విద్యుత్ప్రభ యని యొకవిద్యాధరి కలదు. సర్వాంగ మనోహర. ఈవేణానదిలో స్నానముచేయుట కొకప్పు డామె వచ్చినది. అప్పుడే అక్కడికి వచ్చినాఁడు వంగ రాజు సుషేణుఁడు. లోకసుందరి అమె నది నీటియందు క్రుంకులాడుచున్నది. చూచినాఁడు! తడిచీరనుండి నిండు పాలిండ్లు స్పష్టముగానే కనవచ్చుచున్నవి. కామునిబాణ ములవ్రేటు తిన్నాఁడు; ఆమెను కోరినాఁడు. ఆమెయు నతనిని గోరినది. అతనిసౌందర్యముచే నామెకు భ్రమపుట్టి నది. అతనిమాటకు సరి యన్నది. ఇరువురు కలసినారు, తననగరమున కాయన వెడలిపోయినాఁడు. విద్యాధరి ఆయన తేజస్సుచే గర్భము దాల్చినది. మగఁడు అప రాధము నోర్వఁడని భయపడి గర్భము నచ్చటనే విడిచి బయలుదేరినది. ఆరాజు అమోఘవీర్యుఁడు. నేను పుట్టితిని.

సంధ్య నుపాసింప వ్యాఘ్రపాదులవా రక్కడికే వచ్చి నన్నుఁ జూచిరి. దయచేత నన్నుఁ దీసికొనివచ్చి తల్లికన్న నెక్కుడుగ పాలించిరి. పాలకుఁడు ధర్మముప్రకారము తండ్రివంటివాఁడే యందురు. నే నామునికి ధర్మమున పుత్రిని. ఆయననే తత్పరతతో సేవించుకొనుచున్నాను. వారి మాహాత్మ్యముచేత నా కిచ్చట యెక్కడను నిర్భయ ముగానే యున్నది. దుష్టబుద్ధులైన దేవతలు రాక్షసు లును ఈయాశ్రమమున నడుగుపెట్టలేరు. అట్లు ప్రవే శించిరా నాశ మైనవారే.

నాయుదంతమును జెప్పినానుగదా? కొంతకాల ముండుము. ఆ నా పితఁగలఁడు. ఉండి యతనిఁ జూడుము. అతనికి నమస్కరించి వారివలన నీ యిష్ట మునుపొంది రే పుదయమునఁ బోవచ్చును.

రాజకుమారుఁడు హేమలేఖావచనములను విన్నాఁడు; ఆసౌందర్యమున మోహపడినాడు. కాని భయముకూడ జనించినది. అమెతో నే మనుటకును మనస్సుచెడినది కనుక పలుకలేకపోయెను. కామవశుఁడైన యతనిని జూచి అ కన్నె చక్కఁగాఁ దెలిసికొని యన్నది. “ధైర్యము పూనుఁడు, ఇప్పుడే తండ్రిగారు వత్తురు. తర్వాత మీ. కోర్కెను పొందుదురు.” అని యనుచున్నపుడే ఆమహాముని వ్యాఘ్రపాదుఁడును వచ్చిచేరెను. పూవులు, ఆకులు మొద లైనవి కావలసినవి తీసికొనివచ్చినాఁడు. ఆయనను చూడఁ గానే రాజకుమారుఁడు లేచి తనపేరు చెప్పుకొని ప్రణా మము చేసెను ఆయన కూర్చుండుమనఁగా గూర్చుం డెను. రాజపుత్రునిఁ బారచూడఁగా నాకృతియందు కామ వికారము కననగుచున్నది. అంత తనదివ్యదృష్టిచేత సర్వము నెరిగికొని ‘అదియు యుక్తమే’ యని తలంచి పెండ్లిచేసికొనుట కాహేమలేఖ నతని కొసంగెను. సంతోష ముతో రాజకుమారుఁ డామెతోఁగూడ తనపురమునకు తిరిగివచ్చెను

నాయన ముక్తాచూడునికి చాలసంతోష మైనది. పెద్ద మహోత్సవము జరిపి వారికి శాస్త్రప్రకారము పెండ్లి గావించి నాఁడు. రాజకుమారుఁ డామెతో సదా క్రీడాపరాయణుఁడై మేడలలో ఉపవనములలో సైకతతలులందుండి కాలము గడపుచుండెను.

కాని ఆమె భోగములందు ఎక్కువవాంఛ యుండనట్లు ఎప్పు డుదాసీనగా నుండునట్లు రాజకుమారునికిఁ దోఁచి నది. అతఁ డేకాంతమున నామె నడుగుచున్నాఁడు. “ప్రియా! నీయందు నా కింత యనురాగ ముండఁగా నీకు నాయం దనురాగము లేదేమి? తేటయెలనవ్వుదానా! నికు భోగములపై నంత యాసక్తి లే దేల? ఇక్కడ నీ మది కింపయిన భోగములు లేవా? మఱిదేల? భోగములా అత్యుత్తమములు. నీవో వానియం దాసక్తవుగాకున్నదాన వని నాకుఁ దోఁచుచున్నది. నీ కాసక్తి లేనపుడు నీతో క్రీడ నన్నెట్లుసుఖపెట్టును? నే నానక్తుఁ డగుదునుపో, నీ కెందో మన సున్నటు లుండును. మాటికి నేను మాటలాడు చున్నపుడును ఏమి విననట్లే యున్నావు. నేను వచ్చి కంఠమును కౌగిలించికొన్న యెంతోసేపటికి నన్ను చూతువు “నాథా యెపుడు వచ్చితి”వని తెలియనిదాని వలె యడుగుదువు. పేశలములైన దుర్లభములైన యుప భోగములందు ఒకపుడును నీ మనస్సు ఆసక్తిపడు చుండుట లేదు. దేనినిగురించియు కొంచెమును సంతో షింప వేమి?

భోగములందు విషయములందు నీవు విముఖవై యుండఁగా నాకుమాత్రము సుఖము కల్గునా? కొయ్యతోఁ జేసిన స్త్రీప్రతిమయందు సంగతునికివలె నుండును. ఇక చెప్పుము. నీ కభిమతమునుదప్ప నితరమును జేయు సంకల్పము నాకు లేనేలేదు. నీ కనుగతుఁడనే యెప్పు డును—వెన్నెలను విడిచి కుముదిని యెట్లుండఁగలదు. కావున నీచిత్తమెక్కడ నున్నది? చెప్పుము. ప్రాణాధిక ప్రియా? తెలిసికొన్నగాని నాకు మనస్సు తేటపడదు, నామీదనొట్టు” అనెను. కంఠాలింగనము చేసి ఆ రాజ.

పుత్రుఁ డీవిధముగా బలుకుచుండఁగా విని ఆ యనిందిత లేచిరునగవు మోముతో వానితో నన్నది. అనుటయు యుక్తిగా నతనికి బోధము కల్గించుటకే.

" రాజపుత్ర, వినుము; నేను నీయందు విరక్తను గాను. నాబుద్ధి నిత్యమును 'లోకమున ప్రియతమ మేది? అప్రియ మేది?' యని తదేకతత్పరయై విచారించుచున్నను అవిచారమున కంతము కనఁబడలేదు. చాలకాలముగా దీనినే నిత్యము ధ్యానించుచుంటిని. ఇట్టిది స్త్రీస్వభావము. నేను స్త్రీని. ఇది తెలియలేదు. ఉన్న తత్త్వమును నీవు నాకు చెప్పవలెను " అన్నది.

హేమచూడుఁడు పెద్దగా నవ్వి ప్రియతో ననుచున్నాఁడు. " స్త్రీలు మూఢబుద్ధులనుట సత్యమే. సంశయము లేదు. పశుపక్షిసరీసృపములుగూడ ఇది ప్రియ మిది యప్రియ మని తెలిసియే యున్నవి. ప్రియ మైన విషయముల కున్ముఖ మగును, అప్రియములైన విషయములనుండి వెనుదిరిగి పోవును. ఇందులో నింత విచారణ కవసరమేమి? దేనివలన సుఖమో అదీ ప్రియము. దేనివలన దుఃఖమో అది అప్రియము. ఇంత చిన్నవిషయమును గూర్చి నిత్యము బేలవై చింతించుచున్నావా ప్రియా!"

ప్రియవచనములను విని హేమలేఖ మరల నతనితో ననుచున్నది. " నిజమే! స్త్రీలు ముగ్ధభావలే! వారికి సద్విమర్శనాశక్తి యుండదు. అయినను నీవు చక్కగా నీవిషయములను విమర్శించి యున్నావు. గనుక నీకు తెలియఁ జెప్పవలసినదాననుగదా. నీ వెఱుఁగఁజెప్పఁగా తెలిసికొని నేను ఈ చింతను విడుతునుగాక! తర్వాత అనుదినము నీతో గూడి భోగములను సతతమనుభ వింతునుగాక! లేనిచో సుఖదుఃఖములు ఆ ప్రియాప్రియ ములు నీవు చక్కగా చూపి చెప్పఁగా నిట్లుండుటకు వీలగునుగదా.

కాలదేశ భేదముచేత ఒక వస్తువే సుఖదుఃఖములనిచ్చు చున్నది. కనుక ఎట్లు ఇదిసుఖమే ఇది దుఃఖమే అని నిశ్చయింపగలము. ఏమనగా అగ్ని కాలభేదముచేత వేరు వేరు ఫలములనిచ్చు చున్నాడు. అట్లే దేశభేదముచేతను, ఆకారభేదముచేత గూడా భిన్నఫల ప్రదాత అగుచున్నాడు. చలికాలములో ప్రియమైన అగ్ని ఉష్ణకాలములో మిక్కిలి అప్రియ వస్తువుకదా! అట్లే మంచుదేశము, ఉష్ణదేశము అను భేదముచేతను ప్రియము అప్రియము అగును. శీతలప్రకృతిజీవులకు ప్రియుడగును, ఉష్ణప్రకృతులకు అప్రియుడగును. అట్లే అధికమైన, అల్పమైన అగ్నులును ఇట్లే శీతము ధనము, భార్య, పుత్రులు, రాజ్యము, ప్రియము, అప్రియముగూడ నగుచున్నవి.

చూడుడు-మహారాజు దారాపుత్రధనములు మెండుగా కలవాడు కదా? అయస నిత్యము శోకించుచునే యున్నాడు. ఇతరులు శోకించుటలేదు. ఎందువలన? ఈ భోగమంతయు సుఖముకొరకే గదా? కాని ఆ సుఖము అనంతముగాకున్నదే? (దానికిని అంతము కలుగుచునే ఉన్నది) ఎవ్వనికిని దేనివలన సుఖము లబ్ధమగుచున్నదో అది పూర్ణముగా లబ్ధమగుట లేనేలేదు. దుఃఖముగూడా బాహ్యము అంతరము అని రెండు విధములుగా ఉన్నది. శరీరమున వాతపిత్తశ్లేష్మ ధాతుదోషాదికములవలన బాహ్య దుఃఖము శరీరమున పుట్టుచున్నది. మానసదుఃఖమును అంతరమని చెప్పుచున్నారు. అది వాంఛలవలన కలుగు చున్నది. రెంటిలో మానసదుఃఖమే మహత్తరము, దాని చేత ఈ జగత్తంతయుగ్రస్తమై ఉన్నది. వాంఛయే దుఃఖ మను చెట్టుకు అతిశయశక్తివంతమైన బీజము. ఆ వాంఛకే దాసులై రాత్రింబగళ్లు జనులేదో యొకటి చేయుచున్నారు. ఇంద్రాదిదేవతలును అనగా స్వర్గవాసులును దుఃఖప్రతీ కారముగా ఏదో ఒకటిఁ (అనగా మృత్యునివారకమగు అమృతపానాదికము) చేయుచునేయున్నారు వాంఛ పూర్ణముగ తీరకున్నను సుఖము ఉన్నదందువేని అట్టి దుఃఖసమ్మిశ్రసుఖము కృములకును గలదు; అది దుఃఖమే. కాని తిర్యక్కృమికీటాదులసుఖ మనునది అట్టి మనుజసుఖముకంటెను మేలే. ఏలయనఁగా వానికి స్వల్పవాంఛాసమ్మిళితమైనది. మనుష్యులకేమి సుఖమో నీవు చెప్పుము. నూరుకోర్కెలు తన్ను కట్టియున్నవి. అల్పవాంఛాపరిపూర్తిచేతనే సుఖ మున్న దన్నచో నిక లోకమున సుఖికానివాఁడెవడు? అదియే సాధ్యము అగుచో సర్వాంగములు దగ్ధమైన వానిపై నొకచిన్న చందన బిందువును జిలికి 'నీవు సుఖపడుచున్నావనవచ్చును. ప్రియా దృఢాలింగమున నరునికి సుఖముఁట! అదే విషమ బంధ మగుచో అన్నియంగములకును బాధ కలుగు చున్నది కదా! అందరికిని రత్యావేశమువలన నలయిక పుట్టుచున్నది. ఆ యలపు బరువుమోసిన పశువునకును బుట్టుచున్నదే! ఆ యలపు నీ కెట్లు సుఖ మని తోచు చున్నది? ప్రియాసంగమమున నాడీసంఘర్షణజనితమైన సుఖము నీ కెంతవర కుండునో అది శునకములకును గలుగు చున్నది.

అట్లుకాదు. ప్రియాసౌందర్యమును కన్నుతో చూచి సుఖించుట లేదా? యందువా, ఆ సుఖము కేవలము అభి మానమువలన పుట్టుచున్నది. స్వప్నమునందును స్త్రీ సుఖము కలిగినట్లే. దీని కొక యుదాహరణమున కొక కథ చెప్పెదను.

సుప్రభేదాగమ సంహిత

(పూర్వతోఽనువృత్తమ్)

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణపతిపూజాం కరిష్యే । తదంగకలశారాధనం కరిష్యే ॥ విఘ్నేశ్వరార్చన పుణ్యాహం కృత్వా ఆచార్య ఋత్విగ్వరణం కరిష్యే ఇతి సంకల్ప్య.

శ్రీ .... శ్రీమన్మహాదేవదేవస్య అస్మిన్ పంచదినభౌతికకళ్యాణమహోత్సవే సర్వయాగీయాధికారసిద్ధ్యర్థం ఆచార్యం త్వామహం వృణే, బ్రహ్మాణం త్వామహంవృణే, ఋత్విజం త్వామహంవృణే । తతో గురుః కంకణపూజాం కరిష్యే । షోడశోపచారపూజాం కరిష్యే. "విశ్వేత్తాతే"తి, "తత్పురుషాయే"తి ద్వాభ్యాం మంత్రాభ్యాం ఆచార్యస్య దక్షిణకరే కంకణం బధ్నీయాత్, నవ్యవస్త్రాణి ధృత్వా పునరాచమ్య, తదనంతరే అఖండ దీపారాధనం కరిష్యే ఇతి సంకల్ప్య, అఖండస్థాపనమ్.

శ్రీమద్దేవదేవ....శ్రీమన్మహాదేవదేవస్య భౌతికకళ్యాణ మహోత్సవమూర్తిస్థిరీకరణ సిద్ధ్యర్థం, సకల నిష్కళాత్మక తేజోభి వృద్ధ్యర్థం అఖండ దీపారాధనం కరిష్యే.

మంటపారాధనమ్

పూర్వోక్త ఏవం గుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ శుభేముహూర్తే శ్రీమద్దేవదేవ....శ్రీమన్మహాదేవదేవస్య అస్మిన్ పంచ దిన భౌతికకళ్యాణ మహోత్సవే సర్వదేవతాధిష్ఠాన సిద్ధ్యర్థం శాలావిహరణ మంటపపూజాం కరిష్యే.

ఓం తిర్యగ్యవోదరాణ్యష్టౌ ప్రమాణమేకం. ఊర్ధ్వగత వ్రీహిత్రయ ప్రమాణమేకం. ఏతద్ద్వయ మధ్యే దేశికః ఏకప్రమాణం గృహీత్వా, ద్వాదశాంగుళయోగం కృత్వాచేద్వితస్తిర్భవతి । తద్వితస్తియుగేన హస్తంభవతి । తద్ధస్తేన ద్వాదశైకాదశహస్తైర్మంట పత్రయం భవతి. తన్మంటపత్రయ సూత్రైకం గృహీత్వా తత్సూత్రం త్రిభాగం కృత్వా మధ్యమభాగే చతురస్రాకృతి చతుస్తంభాని స్థాప యేత్ । తన్మధ్యేముకుళాకృతి తోరణాని రచయిత్వా షోడశస్తంభావృతరూపేణ దర్భసూత్రం బద్ధ్వా దిగిష్టభాగే శ్యామ, రక్త, కృష్ణ, ముక్తాభ, పీత, నీల, స్ఫటిక, ధూమ్రవర్ణ వస్త్రాలంకృతధ్వజాష్టకం బద్ధ్వామంటపే ముక్తాస్రగ్దామైరలంకృత్వా సర్వమంటపస్థలేష్వష్టాంగు ళోన్నత వేద్యుపరి చతుస్తంభమధ్యే తాలమాత్రోన్నత వేద్యాదిసర్వస్థానేషు గోమయాలేపనం కృత్వాపిష్ట చూర్ణై రలంకృత్య సజల పూరితాలంకృతవస్త్రయుత షోడశపూర్ణకుంభాని ప్రతిస్తంభమూలే చదద్యాత్ । ఏవంవిధ సర్వాలంకారితమంటపే మూర్తిపైస్సాకం ఆచార్యః "నమ ఆవ్యాధినీభ్యో వివిధ్యంతీభ్యశ్చ" ఇత్యను వాక ముచ్చరన్ గురుగణాన్న మస్కృత్య తదఽజ్ఞయా మంటప పూజాం కరిష్యే ఇతిసంకల్ప్య షడంగమంత్రైర్మంటప సంస్కారం కుర్యాత్.

హ్రాం, హ్రీం, హ్రూం, హ్రైం, హ్రౌం హ్రః, పూర్వాదితోరణ పూజావిధిరుచ్యతే పూర్వే శాంతితోరణాయనమః ఓం రశ్మిరిత్యే తదితి । దక్షిణేభూతితోరణాయనమః । భూతికామో జాతోవా ఇతి । పశ్చిమే బలతోరణాయనమః । బలంబలేనేతి. ఉత్తరే ఆరోగ్యతోరణాయనమః । "స్వస్తినో మఘవాకరోత్వితి । తతః యత్కూర్మముపదధాత్వితి మంత్రేణ షోడశ స్తంభ మూలే ధాన్యస్థండిలోపరి కూర్మయంత్రాణి లిఖిత్వా. "ఆకలశేష్వి"తి కలశానా వాహ్య "ఇమంమే వరుణ" ఇత్యుదక పూర్వం "ఆపోవా" ఇత్యుదకమభిమంత్ర్య, "ప్రవో యజ్ఞేష్వి"తి పంచపల్లవానిదత్వా, "తరణిర్విశ్వ దర్శిత" ఇతిమంత్ర ముచ్చార్య, ద్వాదశాదిత్య నామాన్యుచ్చరన్ సన్యజేత్ । వంపైవర్తనాయనమః, విం వివస్వతేనమః, మం మార్తాండాయ నమః, భంభాస్కరాయనమః, రం రవయే నమః, లం లోకప్రకాశాయనమః, లం లోకసాక్షిణేనమః, త్రిం త్రివిక్రమాయనమః, అం ఆదిత్యాయనమః, సుం సూర్యాయనమః, అం అంశుమాలినేనమః, దిం దివాకరాయనమః, ఇతి కలశార్చనం కుర్యాత్, చతుః స్తంభ మూలస్థితకలశేష్వీ శానాదిధర్మాయనమః, ధర్మేణపాపమపనుదతి । అధర్మాయనమః, అధర్మాయస్వాహా, అద్భ్యః స్వాహా, ఓషధి వనస్పతిభ్యః స్వాహా । జ్ఞానాయనమః, వేదాంతవిజ్ఞాన ఇతివైరాగ్యాయనమః, ద్రహ్మం ఇతిపాపం, పూర్వాదిద్వారకుంభ పూజావిధిరుచ్యతే, పూర్వద్వార దక్షిణశాఖాదశే, ఓం నం నందినేనమః, తత్పురుషాయ విద్మహే చక్రతుండాయ ధీమహి । తన్నో నందిః ప్రబోతయాత్, పూర్వద్వారోత్తర శాఖాదశే, ఓం మంమహాకాళాయనమః, దేవా యుద్దేయాగే ఇతి, దక్షిణద్వార దక్షిణశాఖాదశే । ఓం విం వినాయకాయ నమః. ఓం భృం భృంగినేనమః, గణానాంత్వాఇతి, భృంగిశ్వరాయ విద్మహే తత్త్వపాదాయ ధీమహి । తన్నో భృంగిః ప్రచోదయాత్ । భృంగీశ్వరాయ తదుత్తర శాఖాదశే । ఓం విం వినాయకాయనమః, గణానాం త్వాఇతి । పశ్చిమద్వార దక్షిణ శాఖాదశే ఓం వుం వృషభాయ నమః, తీక్ష్ణశృంగాయ ఇతి. తదుత్తర శాఖాదశే ఓం సంస్కందాయనమః, యత్రబాణా ఇతి, ఉత్తరద్వార దక్షిణశాఖాదశే ఓం దందేవ్యై నమః, దేవీం వాచమజనయంత ఇతి । ఉత్తరద్వారోత్తర శాఖాదశే ఓం చం చండీశ్వరాయనమః, చండీశ్వరాయ ఇతి ప్రత్యగ్ద్వారోర్ధ్వ స్థానే, ఓం మం మహాలక్ష్మ్యైనమః, భవతి సాహస్రీవా ఏషా ఇతి । పూర్వే, ప్రశాంతాయనమః, శశిరాయనమః, దక్షిణే పర్జన్యాయనమః, అశోకాయనమః । పశ్చిమే భూతసంజీవనాయనమః, అమృతసంజీవనాయనమః । ఉత్తరే ధనదాయనమః, శ్రీప్రదాయనమః । పూర్వాద్యా యుధ పూజాంకుర్యాత్ కుముదాయనమః, కుముదాక్షాయనమః, పుండరీకాక్షాయనమః వామనాయనమః, శంఖకర్ణాయనమః, సర్వనేత్రాయ నమః, సుముఖాయనమః, సుప్రతిష్ఠాయనమః, ప్రదక్షిణం కృత్వా, నైరృతౌ వాస్త్వధిపతయే బ్రహ్మణేనమః । మంటపసంధిషు । పృధివీతత్త్వాయనమః, వితానే చంద్రాయనమః, దర్భమాలాయాం వాసుకియేనమః, పూర్వే శివతత్త్వకోశాయనమః, ఇతి మంట పారా ధనవిధిః. షోడశపూజాం కుర్యాత్, అనంతరే అస్త్రపూజాం కృత్వా. అస్త్రపూజా.

పూర్వోక్త ఏవంగుణ....తిథౌ, శ్రీమద్దేవదేవ మహాదేవ జగత్కుటుంబిన్యుమామహేశ్వరస్య....మహాదేవదేవస్య అస్మిన్ పంచదినభౌతిక కళ్యాణోత్సవాఖ్యే కర్మణి సమస్త యాగావలోకనార్థం సర్వదేవతామయాస్త్రరాజపూజాం కరిష్యే. తతః చూర్ణికాన్పఠేత్.

భగవదుపచారములు - తత్ప్రయోజనము

పండిత వేదాంతం విప్రనారాయణాచార్యులు

శ్లో॥ వైఖానసమునిం వందే । యత్ప్రసాదాదమీ వయమ్ ।
స్వర్గాదిమోక్షపర్యంతాం । వైదికీం సిద్ధిమాప్నుమః ॥

విగ్రహారాధనము, వేదచోదితమై, వేదార్థ ప్రతిపాదకములైన, యాగమశాస్త్రములచే విస్తరింపచేయబడినది. ఆ యాగమశాస్త్రములు శైవ వైష్ణవ భేదములచే రెండువిధములుగా నున్నవి. వైష్ణవాగమము వైఖానసము, పాంచరాత్రమునను భేదములచే రెండువిధములు. భాగవతముకూడ నొక యవాంతర భేదమని కొందరు చెప్పుదురు. ఇందు వైఖానసము తత్తత్సాహచర్యముచే ఆగమశబ్ద వ్యవహృతమగుచున్నదేకాని, తత్సంహితాకారులెచ్చటను నీపేరుతో, వ్యవహరించి యుండలేదు. సంహితాకారులైన భృగ్వాదులు, శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రమనియు, సంహితావాక్యముల సమన్వయపరచి, వినియోగమందు చూపుచూవచ్చిన శ్రీ నృసింహవాజపేయయాజి ప్రభృతులు, శ్రీ వైఖానసనిగమమనియు వ్యవహరించియుండిరి. నిగమమనగా 'నిర్నిశ్చయేన, బ్రహ్మధామ, గమయతీతి' నిగమః.

శ్లో॥ నిర్గతం హరివక్త్రాచ్చ గతం విఖనసాననం ।
మోక్షమేవాన్యప్రాధాన్యం, నిగమః పరికీర్తితః ॥

సకల లోకసృష్టి స్థితి సంహారకారకుండును. నఖిలహేయ ప్రత్యనీక కల్యాణగుణాకరుండును, నవాప్తసమస్తకాముండును నగు శ్రీమన్నారాయణునిచే నుపదేశింపబడి శ్రీ విఖనోము నీంద్రులచే నధ్యయనము చేయబడినట్టిన్ని, మోక్షప్రదమైనట్టి, యాశాస్త్రమునకు నిగమశబ్దము సార్థకమైనట్టిదియే! జీవి స్వకృతపుణ్యకార్యములతో, సత్యాదిలోకములను సాధించ కలిగినను పునరావృత్తి రహిత దివ్యలోకము చేరవలెనన్న శ్రీమన్నారాయణోపాసనమవశ్యాచరణీయమనుట నిర్వివాదము.

శ్లో॥'దేవాన్ దేవయజోయాంతి,మద్భక్తా యాంతిమామపి'ఇతి
భగవతైవ గీతాయాముక్తం, 'మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మ నవిద్యతే.' ఇతిచ; షడ్గుణైశ్వర్య

సంపన్నుండైన, శ్రీమన్నారాయణునుపాసించుమార్గములు జపహుతార్చన ధ్యానములని నాల్గువిధములుగానున్నవనియు నందర్చనము సర్వార్థ సాధకమనియు శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర ప్రవర్తకులైన భృగ్వాదులు కంఠోక్తిగా ప్రశంసించి యుండిరి. ఎట్లనగా, భగవత్సమారాధనం జపహుతార్చన ధ్యానాది భేదేన చతుర్విధం భవతి. తేష్వర్చనం సర్వార్థసాధకం స్యాత్. సర్వార్థసాధకమనగా ధర్మము, నర్థము, కామము మోక్షమునను చతుర్విధ పురుషార్థములను సమకూర్చునట్టిదనియు, పురుషార్థ సాధకమైన నీయర్చనమందు, జపము, హెూమము, ధ్యానము నను తక్కిన భగవత్ప్రాప్త్యుపాయములు మూడును సిద్ధించుచున్నవి కనుక నర్చనము సకలార్థ సాధకత్వము కలిగియున్నదనియు భావము. భగవత్ప్రాప్తికి సాధనభూతమైన యాయర్చనము నర్చావతారియై, దివ్యమంగళ విగ్రహరూపిగా వేంచేసియున్న భగవానునకు, సమర్పించదగి యున్నది. భగవదారాధనమువలన చతుర్విధ పురుషార్థ సాధకత్వము కలుగుచున్నదని చెప్పియుంటిమి. పరమపురుషార్థమైన మోక్షమీ యారాధనమువలన తప్పక సిద్ధించుచున్నదని మరీచి మహర్షి స్వకృత విమానార్చన కల్ప గ్రంథావసానమందు వ్రాసియున్నారు. ఎట్లనగా 'తదారాధనేన సంసారార్ణవనిమగ్నో జీవాత్మా పరమాత్మానం నారాయణం పశ్యతి. సోఽపి భక్తవత్సలత్వాద్భక్తానుకంపయా పునరావృత్తి రహితం దివ్యలోకం ప్రాపయతి. పశ్చాత్కృత కృత్యోభవతి.' అనగా, గభీరసం సారసాగర నిమగ్నుడైన జీవి విగ్రహారాధనముజేసి పరమాత్మ శబ్దవాచ్యుడైన శ్రీమన్నారాయణుని సందర్శింపగలుగు చున్నాడనియు, భగవత్సాక్షాత్కారము నొందిన జీవిని, భక్తవత్సలుడైన పరమాత్మ పునరావృత్తి రహితమైన శాశ్వత దివ్యలోకము చేరునట్లను గ్రహించుటచే జీవి తాజేయతగిన కార్యమునుచేసినవాడగుచున్నాడనియు భావము. భగవత్ప్రాప్తికి సాధనభూతమైన భగవదారాధనము మంత్ర పురస్సరమైన యుపచార విశేషములచే నర్చావతారియై దివ్యమంగళ విగ్రహరూపిగా వేంచేసియున్న భగవానునకు సమర్పింపబడుచున్నదిగదా, ఈ యుపచారములను సమర్పించుట యందలి భావమేమి? ఉపచారోపయుక్తమైన మంత్రార్థమేమి? యనునవి ప్రకృతములు. 'విగ్రహోప్చపచారార్చ బేరాఃపర్యాయ వాచకాః' విగ్రహములు, ఉపచారములు, బేరములు నను మూడు పదములును పర్యాయవాచకములై యున్నవి. ఇందుపచారమనునది సార్వజనీనము. ఉప=దివ్యమంగళ విగ్రహరూపిణః పరమాత్మనో నారాయణస్యసమీపే చరతి=క్రియత ఇత్యుపచారః. ఉపచారమనగా దివ్యమంగళ విగ్రహరూపియైన భగవానుని సమీపమందు భక్తుడు దాసభావముతో, ప్రదక్షిణ నమస్కారాది రూపమైన పరిచర్యచేయుట యని

చెప్పదగి యున్నది. అట్టి పరిచర్యలలో భగవదారాధనోపక్రమణమునకాలయముజొచ్చిన పూజకుడు మున్ముందు ప్రదక్షిణోపచారమును సమర్పించుచున్నాడు. "ప్రతద్విష్ణుస్తవత ఇతి దేవాలయం ద్విఃప్రదక్షిణీకృత్య," ప్రదక్షిణమనగా ప్రకర్షేణ స్వస్య దేవాయతనం, దక్షిణం యథాభవతి తథాక్రియమాణం పరిభ్రమణం ప్రదక్షిణమిత్యుచ్యతే. ప్రాకారాభ్యంతర ప్రవిష్టుడైన పూజకుడు బలిపీఠము వద్ద నుండి బయలుదేరి తనకుడి చేతివైపున కాలయమువచ్చునట్లుగా నాలయమును చుట్టివచ్చుట ప్రదక్షిణమనబడుచున్నది. దీనివలన ప్రయోజనము-'యానికానిచపాపాని జన్మాంతరకృతానిచ । తానితాని ప్రణశ్యన్తి ప్రదక్షిణపదేపదే ॥ ప్రదక్షిణసమోనాస్తి ప్రత్యక్షఫలదోవిధిః ॥ పాపములు మానసికములనియు, వాచికములనియు, కాయికములనియు, మూడువిధములు. త్రివిధపాపములలో కాయికములైన పాపముల తొలగించుకొనవలెనన్న కాయక్లేశకరములైన కర్మల నాచరించియే తీరవలెను. ప్రదక్షిణోపచారము కాయక్లేశకరమైనట్టిదని సర్వులకు విదితచరమేకదా. కాయక్లేశకరమైన ప్రదక్షిణోపచారముచే కాయికములైన సమస్తపాపములు పైదొలగగా పూజకుడు భగవానుని దివ్యమంగళ విగ్రహరూపమును దర్శించుటకు, నమస్కరించుటకు ననువైన తనువుకలవాడగుచున్నాడు. ప్రదక్షిణోపచారము చతురంగ సమన్వితమైనదని పెద్దలు చెప్పుదురు. చతురంగమనగా 'పాదౌ పాదాన్తరే యస్య కరౌచలనవర్జితౌ । స్తుతిర్వాచి హృదిధ్యానం చతురంగం ప్రదక్షిణం ॥ అను నాల్గవయవములతో కూడినదని భావము. ప్రదక్షిణ పరిభ్రమణముచేయు పూజకుడు తా ముందుప్రసారముచేసిన కుడికాలునకు వెనుకభాగమందే తన ఎడమకాలుంచబడునట్లు నడచుచూ చేతుల సూచక అంజలి బంధముచేసి ధ్యాననిష్ఠమైన తనహృదయకుహరమందుంచి నామసంకీర్తనము చేయుచూ పైచెప్పిన విధముగా నాలయముచుట్టునూ తిరిగిరావలయును. ఇవ్విధముగా నాలయముచుట్టును తిరిగి వచ్చుటను ప్రదక్షిణమందురు. ఇట్టి ప్రదక్షిణములు రెండు చేయవలయుననియు, అయుగ్మముగా నుండకూడదనియు శాస్త్రప్రమాణము. 'యుగ్మప్రదక్షిణం కుర్యాదయుగ్మం త్వాభిచారికమితి ।' 'స్తుతిర్వాచి' అని యుండుటచే వాచికపాపనోదనము కొరకు భగవత్స్తుతి రూపార్థమునే ప్రతిపాదించునట్టి ప్రదక్షిణ పరిభ్రమణకాలమందుచ్చరించవలసిన మంత్రార్థమై యున్నది.

ప్రతద్విష్ణుస్తవతే, వీర్యాయ మృగోనభీమః కుచరో గిరిష్ఠాః, యస్యోరుషు త్రిషు విక్రమణేష్వధిక్షియంతి భువనానివిశ్వం॥ ఈ మంత్రము యజుర్బ్రాహ్మణము ద్వితీయాష్టకములోని చతుర్థప్రపాఠకమందలి మూడవ యనువాకములోనిది. దీనికి వినియోగము శ్రీ వైఖానసకల్పసూత్రకారులొకతీరునను, శ్రీ వైఖానసభగవచ్ఛాస్త్రసంహితాకారులు, వేరొక తీరునను, చెప్పియుండిరి. శ్రీ వైఖానసకల్ప సూత్రకారులు, ప్రతద్విష్ణుస్తవత ఇతి కుశపుష్పాద్యన్యతమేనాసనం కల్పయిత్వా, అనియు, శ్రీ వైఖానసభగచ్ఛాస్త్ర సంహితాకారులు ప్రతద్విష్ణుస్తవత ఇతి దేవాలయం ప్రదక్షిణం కరోతి, అనియు చెప్పియుండిరి. ఈ వినియోగములందు భేదమున్నను మంత్రార్థముమాత్రమొక్క తీరుననే చెప్పదగియున్నది. ప్ర తత్ విష్ణుః, స్తవతే, వీర్యాయ, మృగః, న భీమః, కుచరః గిరిష్ఠాః, యస్య ఉరుషు, త్రిషు విక్రమణేషు, అధిక్షియంతి, భువనాని విశ్వం. దీని సమన్వయము, యథా, కుచరః, భూమౌ వర్తమానః భీమః, భయంకరః మృగః జంతుః, సింహో, న ఉత్ప్లుత్య, గిరిష్ఠాః పర్వతస్థోభవతి, సింహస్యోత్ప్లవనం, గిరిశిఖరగమనంచ సహజమేవ సింహాదన్యస్యాల్పమృగస్యోత్ప్లవన మాశ్చర్యావహంభవతి. తథైవ పూర్వం వామనరూపత్వేనావస్థితస్య యస్య విష్ణోః, ఉరుషు విస్తీర్ణేషు, త్రిషు విక్రమణేషు, విశ్వంభువనాని సర్వలోకాః, అధిక్షియంతి త్రివిక్రమత్వం గచ్ఛతః పరమాత్మనో నారాయణస్య త్రిభిః పాదైరాక్రాంతా భవంతి; యద్వా, త్రివిక్రమరూపిణః నారాయణస్య, మూర్ధోదరపాదేష్వవస్థితాస్సర్వే లోకా ఇతివా; యస్మాత్కారణాద్విష్ణుః పరాక్రమితః, తత్పరాక్రమితంకర్మ వీర్యాయ తదారాధకానాంతేజోవివర్ధనాయ ప్రస్తుతః ప్రస్తూయత ఇత్యర్థః, సింహముకన్న నల్పశరీరియై భూసంచారము చేయునొక భయంకర జంతువొక్క గెంతుతో కొండపై కెగయుటెట్లాశ్చర్యావహమో, తొలుత వామన రూపమునుండి, దానప్రతిగ్రహానంతరము, ఇంతింతై వటుడింతయైయన్నట్లు త్రివిక్రమరూపియై, మూడడుగులతోకాని మూడు దేహభాగములతోకాని, సకలలోకాక్రమణము చేసియుండుట, యాశ్చర్యావహము. ఇట్లుగా లోకముల నాక్రమించి, బలిసర్వస్వమును హరించిన యా విష్ణుమూర్తియొక్క పరాక్రమకర్మ తదారాధకులకు తేజోవివర్ధకముగాస్తుతించబడుచున్నదని భావము. ధ్యాననిష్ఠుడై ఈ మంత్రము నుచ్చరించుటచే యారాధకుడు మానసికవాచిక పాప వినిర్ముక్తుడై దివ్యమంగళ విగ్రహరూపియైన పరమాత్ముని, దర్శించుట కర్హుడగుచున్నాడు. అయితే (శ్లో) సదా సన్నిహితోవిష్ణుః ఛాయయోర్ధామబేరయోః॥ తస్మాన్నలంఘయేత్ప్రాజ్ఞః, ధామ్నోబేరస్య సత్వరః॥ అని చెప్పియుండుటచే, ఆలయముయొక్క నీడ నతిక్రమించకూడదుకదా;

ఇదెట్లు పొసగగలదని ప్రశ్నించెదరేమో. ప్రదక్షిణవిధానే తల్లంఘనంతున దోషకృత్, అనికూడ యున్నదికనుక ప్రదక్షిణకాలమందు, ఛాయాలంఘన దోషము పాటింప నక్కరలేదు రెండు ప్రదక్షిణములు చేసినపిమ్మట, బలి పీఠమువద్ద నాలయాభిముఖుడై నిలచి 'విమానం ప్రపద్యే, విష్ణుమయం ప్రపద్యే, దేవావాసం ప్రపద్యే, వైకుంఠోద్భవం ప్రపద్యే' అను మంత్రములతో విమానవందన మాచరించ వలెను. విమానమనగా భగవదావాసమును తెలియజేయు నట్టి, యొక చిహ్నవిశేషము. ఇయ్యది, కట్టడభేదములతో తొంబదియారు బేధములుగానున్నదని, మరీచివిమానార్చన కల్ప గ్రంథములో చెప్పబడియున్నది. దీని విషయ మిచ్చట ప్రకృతముకాదుగనుక, శిల్పసంబంధమైన వ్యాస ములో వ్రాయదలచి విడచినాము. విశేషేణమీయతే జ్ఞాయతే, భగవతోనివాసోఽనేనేతి, విమానం, ఇయ్యది సోప పీఠాధిష్టాన పాదబంధములతోకూడి, ఏక తలమైకాని ద్వితలమైకాని, త్రితలమైకాని, ద్వాదశతలముల వరకు నుండవచ్చును. నేలమట్టమునుండి శిఖరపర్యంతముకల భాగమునకంతకును విమానమను పేరు కలిగియున్నది. విమానం ప్రపద్యే అనుటతో సోపపీఠాధిష్టానములతోగూడి శిఖరసమేతమైన భగవదావాసమునుగూర్చి నమస్కరించు చున్నానని చెప్పుచున్నాడు. (శ్లో) దేహోదేవాలయః ప్రోక్తోజీవోదేవస్సనాతనః । ఇతి ఖల్వార్యోక్తిః; భౌతికదేహ మందలి జీవాత్మను దర్శించుటకు, ఉపాసకున కాధార, స్వాధిష్ఠాన మణిపూరకానాహత విశుద్ధాజ్ఞాచక్రముల దర్శనావశ్యకతయున్నట్లు, ఆలయమనెడి దేహమందు, దివ్యమంగళ విగ్రహరూపియై వెలుగందుచున్న, సర్వే శ్వరుని దర్శించుటకు సోపపీఠాధిష్ఠాన సహితమైన విమాన మును, శిరస్సుగా భావింపబడుచున్న శిఖరపర్యంతము, తిలకించిచూచి నమస్కరించి, పిమ్మట యాత్మోపాసకు డాజ్ఞాచక్రమందుసుఖానుభూతి నందినట్లు, భగవద్భక్తుడు సుఖమనుభవించునని భావము. అర్చావతారియైన పర మాత్మకావాసమైనదికనుక విష్ణుమయమనియు, అర్చావ తారియైన పరమాత్మను దర్శించుటకు సేవించుటకు బ్రహ్మాది సకలదేవతా సన్నివేశము కలిగియున్నదిగనుక దేవావాసమనియు. అర్చావతారియైన పరమాత్మ సకలచేత నోద్ధరణముకొరకై తానావిర్భవించునపుడు, వైకుంఠ లోకమునుండి యొక దృశ్యము నిచట తనకావసముగా నుద్భవింపచేసి యుండుటచే వైకుంఠోద్భవమనియు, వ్యవ హరింపబడుచున్నది. పిమ్మట నాలయాభ్యంతర ప్రవే శమునకుముందు ప్రధానద్వార దక్షిణ భాగాపస్థితుడైన మణికునకు వందనామాచరించవలెను. దీని భావమే మనగా, ఒక పౌరుడధికారి దర్శనమునకు పోయి, యచ్చట (ద్వారావస్థితుడైన) గేటుకాచువాని నుపాయనాదులతో తృప్తిపరచిన పిమ్మట అధికారి దర్శనము సుగముగా చేసినట్లు, ప్రధానద్వార పాలకుడైన మణికునభివాదన ముతో తృప్తిపరచిన పిమ్మట భగవద్దర్శనము సుగమము. ద్వారస్య దక్షిణదిగ్భాగే మణికం ప్రపద్య ఇతి మణికం ప్రణమ్య, మణికం ప్రపద్యే మహాబలం ప్రపద్యే, విమలం ప్రపద్యే, ద్వారపాలకం ప్రపద్యే, ఈ నాల్గును మణికునకు ప్రధానమంత్రములు.

> సాకారోపాసనంచైతత్కలికాలీనమానవాన్ ।
> సమ్యగుద్ధృత్య సంరక్షేదితి వేదవిదాం మతమ్ ॥

విజ్ఞులకు విన్నపము

> "అకాల మృత్యుహరణం సర్వవ్యాధినివారణం ।
> సమస్త పాపక్షయకరం శ్రీవిష్ణుపాదోదకం పావనం శుభమ్ ॥"

పై శ్లోకమును చదువుచు అర్చకులు దివ్యస్థలములలో తీర్థప్రసాదములు వైష్ణవ స్వాములకు వినియోగము చేయవచ్చునా ? కూడదా ?

పై విషయమున యభిప్రాయము పంపిన తరువాతి సంచికయందు ప్రకటింతుము.

[సంపాదకుడు]

తంత్రాలోకము

(పూర్వతోఽనువృత్తము)

జమ్మలమడక మాధవరామశర్మ

అభినవగుప్తుడు తన ప్రతిభా పరాక్రమమున సర్వసమన్వయము నిరూపించినాడు. 'ఈ విశ్వమంతయు శివమయము. ప్రపంచమునంతను శివస్వరూపముగా భావింపవలెను. ఏ అంశముకాని శివాతిరిక్తముగా లేదు. అంతయు శివస్వరూపము. కాని పరశివుడు కేవలము విశ్వరూపుడే కాడు. విశ్వస్వరూపుడైనను విశ్వోత్తీర్ణుడై శివుడున్నాడు. అందువలననే శివుని విశ్వమయునిగా విశ్వాతీతునిగా భావింపవలెను.' అను ఈ తత్త్వము తంత్రాలోకరహస్యము. దీని విస్తరణమే గ్రంథముననున్నది. ఈ సకల ప్రపంచము శివుని స్పందరూపముగానున్నది. శివుడు బీజస్వరూపుడు. కొమ్మలు, ఆకులు పల్లవములు, పుష్పములు, ఫలములు సర్వము విశ్వము. మహావృక్షము సందేదియు బీజాతిరిక్తముకాదు. అట్టి ఈ విశ్వము ననుసరించి శివానుసంధాన మొనరింపవలెను. అనాసక్తితో ప్రకృతి పదార్థముల నవలంబింపవచ్చును. అనుభవింపవచ్చును. కేవలము భోగాసక్తులై తమ్ముతాము గోతిలో పడద్రోసికొనరాదు. శివాసక్తులై సర్వము సేకరింపవచ్చును. స్వీకరింపవచ్చును. లోకములోని జడపదార్థము చేతనముగా నొనర్చుట దీని తత్త్వము. తుచ్ఛవస్తువు నతుచ్ఛముగా జేయుట దీని తాత్పర్యము. తుచ్ఛముగాని, అతుచ్ఛముగాని సర్వమతుచ్ఛమె. శివేతరమగు భావమంతయు నశించిపోవుట దీని భావము. అందువలననే శివేతరక్షతి ప్రయోజనమని భావుకులు భావించినారు.

శ్లో॥ అజ్ఞానం కిల బంధహేతురుదితః శాస్త్రం మలం తత్స్మృతం
పూర్ణజ్ఞానకలోదయేతదఖిలం నిర్మూలతాంగచ్ఛతి ।
ధ్వస్తాశేషమలాత్మసంవిదుదయే మోక్షశ్చ తేనామునా
శాస్త్రేణ ప్రకటీకరోమి నిఖిలం యత్జ్ఞేయ తత్త్వం భవేత్ ॥

జీవుడుగానున్న మానవునకు శివభావము గుర్తింపక పోవుట యనెడు అజ్ఞానము సంసారబంధహేతువని యనుచున్నారు. దీనినే శాస్త్రములందు "మల" మని పరిగణించిరి. పరిపూర్ణమగు జ్ఞానకల యుదయించినచో ఆ మలమంతయు నిర్మూలమై నశించును. సర్వమలము విధ్వంసముకాగా ఆత్మసంవిత్తుదయించును. దానిచే మోక్షముకల్గును. కావున ఈ తత్త్వమును ప్రకటింతునని జ్ఞేయతత్త్వమును విశదము చేయుదునని ప్రథమమున అభినవగుప్తుడు ప్రతిజ్ఞావచనమును నిరూపించినాడు. ఈ అంశమునే గ్రంథమంతట విశదముచేసినాడు. ఆరంభమున వ్యాఖ్యానించు జయరథుడుగూడ ఇట్లు చెప్పినాడు. గ్రంథకారపదం పొందవలెననిలేదు. వాక్కౌశలము ప్రదర్శింపవలెనని కాదు. మేము నిరూపించిన ఈ అంశమును బాగుగా పరిశీలించి మానవుడు చక్కని సంస్కారముగలవాడౌగాత. ఇదియే మా వాంఛితము.

శ్లో॥ యాతాయాతాః స్థితాః కేచిత్ అజ్ఞాః మత్సరిణః పరే
సందిగ్ధాః కేపి కింబ్రూయాం శ్రోతారో యదనాగతాః ॥

మేము నిరూపించు ఈ తత్త్వమును గుర్తింపక తెలుసుకొనదలచక కొందరిటు రానేరారు. మఱికొందరిటువచ్చినను ఇట్టెవచ్చి యట్టెపోదురు. కొందఱువచ్చి కూర్చొందురు. కాని వారికేమియు తెలియదు. కొందఱు కొంత తెలుసుకొందురు. కాని ఇదియేమని మాత్సర్యము వహింతురు. కొందఱేమెమో సందేహింతురు. తగినశ్రోత లభింపనే లభింపడే! నేనేమి చెప్పుదును. అని లోకులస్వభావముల నభినవగుప్తుడు మొదటగా కొంత సూచించినాడు. చిత్రవిచిత్రములైన బద్ధతులెన్నియో కలవు. ఎందఱో పెద్దలెన్నో విధముల వానిని నిరూపించినారు. నాశిష్యులు నన్నడిగిరి. వారి కోరికతీర్చుటకై ఈ పూర్ణార్థప్రక్రియను నిరూపించుచున్నాను. అని అభినవగుప్తుడు పూనిక పట్టినాడు.

పరమశివుడు తాను అణువైనాడు. అణుత్వము పొందిన తనకుతానే కలాదులసంబంధ మేర్పరచుకొనినాడు. అందుననే ఈ విశ్వమంతయు సకలకలమై యున్నది. జ్ఞానమనునది రెండువిధముల నుండును. మొదటిది బుద్ధికి సంబంధించిన జ్ఞానము. రెండవది పురుషునకు సంబంధించిన జ్ఞానము. వీనినే బౌద్ధజ్ఞానమని పౌరుషజ్ఞానమని యందురు. ఈ రెండు విధములైన జ్ఞానములులేకపోయినచో రెండజ్ఞానములు మానవులకున్నవని యర్థము. వీనిని బౌద్ధాజ్ఞానము పౌరుషాజ్ఞానము అని యందుము. గురుసమక్షమున దీక్ష స్వీకరించినచో పౌరుషమైన యజ్ఞానము నశించును. ఆయజ్ఞానము నశించినను ఆ శరీరముపోయినగాని జ్ఞానము వ్యక్తముకాదు.

శ్లో॥ బౌద్ధజ్ఞానేన తు యదా బౌద్ధమజ్ఞానజృంభితం ।
విలీయతే తదా జీవన్ముక్తిః కరతలే స్థితా ॥

బౌద్ధజ్ఞానము కలిగినవుడే బౌద్ధమైన యజ్ఞానవిజృంభ ణము నశించును. అట్లు బౌద్ధజ్ఞానము విలీనమైనపుడు జీవన్ముక్తికరతలమునందుండగలదు. ఈ దేహముండగనే మోక్షము లభించునని భావము. కావున పౌరుషజ్ఞానము కలుగుటయేగాక బౌద్ధజ్ఞానము కలుగవలయునని స్పష్ట ముగా సూచితమైనది.

గురునమక్షమున లభించు దీక్షకూడా బౌద్ధజ్ఞాన పూర్వకముగనే యుండవలయును. పౌరుషాజ్ఞానము దీక్షచేపోవచ్చును. ఐననేమి; అంతమాత్రమున ధీగతమైన యజ్ఞానము నశింపదు. ధీగతమైన యజ్ఞానము నశించి ననే మోక్షమున్నదని సారాంశము. ఇట్టి ఈ తత్త్వమున నెట్టి హేతువాదములను చేయనక్కరలేదు. ఇది హేతు వాదరహితమైన తత్త్వము. 'యోయదాత్మకతానిష్ఠః తద్భా వంస ప్రపద్యతే' ఎవడే నిష్ఠయందుండునో అతడు తద్భా వము పొందితీరును. ఎవని నెట్లును చలింపచేయనక్కర లేదు. కావుననే ఇందు హేతువాదములొనర్పరు. ఈ భూత భౌతికమైన భువనమును చింతనముచేయువాడు భువనే శత్వమును పొందును. బ్రహ్మాదుల స్వరూపమును ధ్యానించువాడు తన్మయత్వమును పొందును. మంత్ర జపహోమార్చనముల ననుసరించువాడు మంత్రసిద్ధి పొందును. జ్యోర్ధ్యానమొనరించువాడు యోగుల కధిపతి యగును. శూన్యధ్యానమొనరించిన శూన్యాత్మకుడగును. సమనాధ్యానమున సర్వజ్ఞత్వమునే పొందును. నానాకర్మల సంగములతో నుండువారలకు బుద్ధిభెదమేమాత్రము గూడదని గీతాగురువననె యనెను.

శివదేవుడు సర్వాకృతియగును. నిరాకృతియునగును. అతడే సర్వము వ్యాపించియున్నాడు. ఒకానొక వస్తు వున్నది. అది యద్దమున ప్రతిబింబిచినది. ప్రతిబిం బించి మనకు గోచరించును. గోచరించినను అద్దముకన్న నది వేఱుగాలేదు. కాని అద్దముకన్న వేరుగానున్నట్లు కన్పడును. ఎంతగా కనపడి ప్రకాశించునదైనను దర్ప ణాతిరిక్తముగాదు. అందుననే విశ్వమయుడైనను విశ్వో త్తీర్ణుడని విశ్వోత్తీర్ణుడైనను విశ్వమయుడని శివుని తత్త్వ మును గుర్తింపవలెను.

శివునికన్న వేఱొకటి శక్తికలదు. అది శివాతిరిక్తము కాదు. కాని శివాతిరిక్తముగా గోచరించును. తత్త్వమట్టిది కాదు. ప్రమాణముల ననుసరించి విషయములను గుర్తించు ప్రమాతలు శక్తినట్లు కల్పించుకొందురు. ఆ శక్తియన్నది శైవీముఖమని ఈ స్పందశాస్త్రమున నిర్ణ యము.

శ్లో॥ శక్తిశ్చ శక్తిమాంశ్చైవ పదార్థద్వయముచ్యతే।
శక్తయోస్య జగత్ కృత్స్నం శక్తిమాంస్తు మహేశ్వరః॥

శక్తియని శక్తికలవాడని రెండుపదార్థములను చెప్ప దురు. ఈ జగమంతయు శక్తి. మహేశ్వరుడే శక్తి మంతుడు. సంవిన్మయుడైన యా శివుని అంతరమైన ప్రతిభాశరీరమె ఈశక్తి. శివునకున్న శక్తి యతిరిక్తము కాదు.

శ్లో॥ ఏకస్య సంవిన్నాథస్య హ్యాంతరీ ప్రతిభా తనుః।

శివుడు సంవిన్నాథుడు. శక్తి సంవిన్మయీ దేవి. ఇట్టి శివశక్తులకు భేదమేమున్నది? సంవిన్నాథుడైన పరమేశ్వ రుని సంవిచ్ఛక్తితరంగములవలె స్ఫురించుచుండును. ఇదియొక సంవిదూర్మిచక్రము. ఈ సంవిదూర్మిచక్రము సౌమ్యముగా రౌద్రముగా గోచరించును. రుద్రశక్తి సమా వేశము రౌద్రము. అది పంచాశద్భేదభిన్నమై(50 భేదములు కలదై) గోచరించును. ఇట్టి ఈ తత్త్వములందుకొనుటకు నానోపాయములున్నవి. వాని నందుకొనుచు ధ్యానమొనర్చి నచో సాధకునకు పుష్టికల్గును. ధ్యానమనునది యెండి పోయిన సరస్సునకు పూర్ణత్వము సంపాదించు జలము వంటిది. మానవుడును శివదృష్టిలేక సంసార మాయా చక్రమునపడి పరిభ్రమించుచు శుష్కహృదయుడగు చున్నాడు. ధ్యానమొనర్చినచో నాతని హృదయము నిండు దనముకలదగును.

మంత్రాస్సంవిదం స్ఫుటయంతి తాం।

మంత్రము లాత్మసంవేదనమును స్ఫుటముచేయును. ధ్యానమొనరించి హృదయమును సరసము చేసుకొనిన వానికి మంత్రములు స్వసంవేదనము సంపాదించునవి యగును. అట్లా సంవేదనము కలుగగనే బోధభైరవుడగు విశ్వేశ్వరుని సముపాసించినట్లగును. ఈశివునియుపాస నము నియంత్రితమని నిరర్గళమని రెండువిధములు. నానా విధములగా యమ నియమములతోఁగూడినదై శాస్త్రీయాచార వ్యవహారములు కలిగిన యుపాసనము నియంత్రిత మందురు. ఇట్లుకానిది నిరర్గళమైన యుపాసనము. అందే విధి నిషేధములును లేవు.

సాధకానాం బుభుక్షూణాం విధిర్నియతియంత్రితః।
ముముక్షూణాం తత్త్వవిదాం సఏవతు నిరర్గళః॥

శివభావము తెలియదలచినవారు రెండువిధముల నుందురు. కొందరు కేవలము సాధకులు. నానావిధములగు భోగాభిలాషలు కలవారు. ఇట్టి సాధకులకు నానావిధి నియతిగలిగిన విధినిషేధములున్నవి. వారట్లు శాస్త్రీయా చార విచారముల ననుసరించి తీరవలయును; ముముక్షువు లగు సాధకులు రెండవవారు. వీరు భోగాసక్తులుకారు. మఱి మోక్షాసక్తులు. వీరు తత్త్వవిదులు, ఇట్టివీరలకు విధి నిరర్గళముగా నుండును. నియతమగు నాచారము వీరికి వేఱుగా నుండదు. భోగదృష్టితో నున్నపుడున్న యుపాస

నమే మోక్షదృష్టితో నున్నపుడు నిరర్గళ మగుచున్నది. శివభావప్రాప్తికి ఇట్లుపాసనమావశ్యకమగుచున్నది.

ఉపాసనమన్నది యొక యాగము. ఒకానొకదేవత నుద్దేశించి ద్రవ్యత్యాగముచేయుట యాగమని శాస్త్రభాష. ద్రవ్యత్యాగమునకై అందు దేవత యుద్దేశింపబడును. కాగా ప్రకృతాంశమున నీయాగమెట్లుపపన్నమగును? స్వాత్మతత్త్వమె ఇందు నుపాస్యము. అది తనకన్న నతిరిక్తముగాదు. అతిరిక్తమైనకాని యాగము కుదురదు. ఇందు దీనిని గుర్తింపవలెను. సంవిదుపాసనము అహం బోధ. ఇది విధి పూర్వము కానేకాదు. ఇదివాస్తవమే. ఐనను సాధకులగువారు స్పష్టముగా దీనిని గుర్తింపలేరు. "తం విదంతోపి నోవిదుః" శివుని తెలుసుకొనుచున్నట్లున్నను సరిగా తెలిసికొనలేరు. ఆందువలననే గీతా గురువిట్లనెను. "నతు మామభిజానంతి తత్త్వేనాతశ్చ్యవంతితే" యథార్థముగా నన్ను గుర్తించుటలేదు. అట్లు సరిగా గుర్తింపకుండుటచే వారు జారిపడి సంసారగతులు పొందుచున్నారు.

శ్లో॥ యేబోధాద్వ్యతిరిక్తం హి కించి ద్యాజ్యతయా విదుః ।
తేపి వేద్యం వివించానాః బోధాబేదేన మన్వతే ॥

కొందరు జనులు స్వసంవేదనముకన్న ఉపాసనములో నుండునది యాజ్యమగునది వ్యతిరిక్తమని భావించుచున్నారో, వారును, తెలియదగిన యంశమును బాగుగా వివేచనముచేసి తెలిసికొన్నచో స్వసంవేదనము కన్న నేదియు నతిరిక్తము కాదనియే గుర్తింపఁగలరు. మొదట మొదట తాముపాసించు తత్త్వము తమకు వెరుగా గోచరింపవచ్చును. కాని బాగుగా పర్యాలోచనముచేయగా నంతయు తమ స్వరూపమేయని గోచరించును.

శ్లో॥ వేద్యో వేదకతామాప్తో వేదక స్సంవిదాత్మతాం ।
సంవిత్తదాత్మాచేత్సత్యం తదిదం త్వన్మయం జగత్॥

పరశివా! వేద్యుడవగునీవు వేదకుడై తెలిసికొను నట్టి సాధకుని స్వరూపమే పొందితివి. వేదకుడైన సాధకుడు సంవిద్రూపమే పొందెను. సంవిద్రూపుడగుటనాతడాత్మయేకదా! కాగా జగమంతయు త్వన్మయమేయైనది. ఈ భావముగల ఈ పద్యమే తెలియదగు శివతత్త్వమును తెలిసికొను సాధకునికి తత్త్వమును స్పష్టము చేసినది. ఉపాసనాత్మకమైన యాగమొనరించు యజమానసంవేదనమె యాతని యాగమున సంవేద్యముగా నున్నది. ఆసంవిదతిరిక్తముగా నచట వేఱొకటిలేదు.

శ్లో॥ సోయమాత్మానమావృత్య స్థితో జడపదం గతః ।
ఆవృతానావృతాత్మాతు దేవాది స్థావరాంతగః ॥

శివుడే తనరూపము నావరించుకొని జడముగా కన్పడును. దేవాది స్థావరాంతమైన ఈ జగమంతయు నిండియావరింపబడియు నావరింపబడకయు గోచరించుచున్నాడు. ఈతత్త్వము నరిగతెలియని సాధకుడు దేహమున నానామలముల గూడి సంచరించుచున్నాడు. పరిజ్ఞానములేని యొకకీటకము సాలెగూడు పంజరములో చిక్కుకొని దారములన్నియు చుట్టు పొదుపుకొనగా నందే విహరించునుగదా! నానాకారములైన భావప్రభావముల గూడి ఇచ్ఛాక్షేమ బహిష్కృతుడై స్వబుద్ధిభావ రహితుడై, భ్రమించుచున్నాడు. సాధకుల చిత్తమునందు కర్మబంధములు మలబంధములు, మాయాబంధములు సంస్కారరూపముగా నెన్నియో యున్నవి. వాని నన్నిటిని పోగొట్టుకొనవలయును.

శ్లో॥ దీక్షైవ మోచయత్యూర్ధ్వంశైవం ధామ నయత్యపి ।

దీక్షయన్నది కర్మమలమాయాబంధములను విమోచింపజేయును. శివధామము పొందింపజేయును. ఈదీక్షా సిద్ధికై మూడుపాయములున్నవి. శాంభవోపాయము, శాక్తోపాయము, అణవోపాయము అని. వీనినే దీక్షలనియునందురు. ఇటుపై దీక్షార్థములను గుర్తింపవచ్చును.

(నశేషము)

ఓం యోబ్రహ్మాణం విదధాతి పూర్వం । యో వై వేదాంశ్చప్రహిణోతి తస్మై ।
తంహదేవమాత్మబుద్ధి ప్రకాశం । మముక్షుర్వై శరణమహం ప్రపద్యే ॥

ఓం శాంతిః శాంతిః శాంతిః.

తా॥ ఏపరమాత్మ బ్రహ్మదేవుని సృష్టించి వేదముల నొసంగుచున్నాడో, తేజోవంతుడై మనోబుద్ధులను ప్రకాశింపజేయునట్టి, ఆ పరమాత్మను ముముక్షువునగు నేను శరణు పొందుచున్నాను.

ఆహ్వానసంఘాధ్యక్షుని స్వాగతోపన్యాసము

1955 జనవరి 8, 9, తేదీలయందు రాజమహేంద్రవరమునందు జరుపబడిన భక్తివిషయక మహాసభ

మహాశయులారా!

ధర్మార్థ కామ మోక్షములనియెడు చతుర్విధ పురుషార్థములలో నిత్యమగుటచే మోక్షమే పరమపురుషార్థమనియు, అట్టి మోక్షమునకు భక్తియే సులభ సాధనమనియు, భక్తికి ముఖ్యావలంబమగు భగవానుని సకల జగన్మోహన దివ్యపరిపూర్ణ మంగళమయమధుర మనోహరస్వరూపజ్ఞానమునకు దేవాలయములు ముఖ్య ప్రతీకములనియు జెప్పబడుటచేతనే తద్భక్తివిషయిక పర్యాలోచనలకై యాహ్వానింపబడిన మీకెల్లరకును స్వాగతము.

భారతదేశము భూమండలమునకు హృదయమనియు, భగవదవతారలీలలకు ప్రధానరంగమనియు, ఆధ్యాత్మిక సామ్రాజ్యమునకు రాజధానియనియు, విజ్ఞానమునకు నిలయమనియు, విద్యలకు విశ్వవిద్యాలయమనియు, కళలకాలవాలమనియు, ధర్మమునకు జగద్గురుపీఠమనియు, తరతరములనుండియు ఖండఖండాంతరవాసులచే గుర్తింపబడుట జగద్విదితము.

కాని, కాలవాహినిలోని యావర్తములచే సత్త్వాదిగుణయుక్తులగు దేవదానవులకు హానివృద్ధులు గల్గుట ప్రకృతి స్వభావమగుటచే ప్రకృతమున భారతదేశమున స్వసాంప్రదాయత్యాగము, అన్య సాంప్రదాయాభిలాష ఆధ్యాత్మిక భ్రంశము, నైతిక పతనము ఆర్థిక దాస్యము, నాస్తికత్వము మున్నగు దోషములు గన్పడుట శోచనీయము.

సన్మార్గత్యాగమునను, పాపభీతిలేమిని పాపాచరణమునను అతివృష్ట్యనావృష్టులు, అగ్నిప్రమాదములు, వరదలు, భూకంపములు మున్నగు బాధలెన్నియో పొడసూపుచున్నవి. "సుజలాం, సుఫలాం, మలయజశీతలాం" అన్నమాటలు పాటలోననేగాని ప్రత్యక్షముగ గనుపించుట లేదు. స్వాతంత్ర్యము, సమృద్ధి, శాంతి, ఆనందము అని భారతీయ హృదయము నలుమూలలకును పరువులిడి ఫలితము గానరామి కృంగి కృశించుచున్నది.

లౌకికాభ్యుదయ పారలౌకిక నిశ్శ్రేయసములకు ధర్మము మూలభూతమనియు, ధర్మాచరణమున స్వర్గాపవర్గములే గాక సామ్రాజ్య, వైరాజ్య అనంత ధన ధాన్య, విజయ స్వాతంత్ర్యాదులు సైతము గల్గు ననెడి మహర్షుల నిర్వచనము లీనాటి మానవులకు రుచింపకున్నవి. నామమాత్రమగు నినాదములచే ప్రజలకు అన్న, వస్త్ర, విద్యా, వైద్య, న్యాయసౌకర్యముల జేకూర్చగలమను సంస్థలు కొన్ని శాస్త్ర దూరమగు స్వేచ్ఛాచరణ ప్రధానములై ప్రవర్తించుచున్నవి. పరిశీలించి చూచినచో లౌకిక పారలౌకిక నిశ్శ్రేయసముల కన్నిటికి భగవాను డధిపతియనియు, ఆ భగవంతుడు భక్తి సులభుడనియు తెలియనగును. అంతియ కాక భగవానుడు ధర్మస్వరూపుడనియు, భగవంతుని యందు ప్రేమ, భక్తియనినచో ధర్మాచరణమందు భక్తి యనియుగూడ తెలియనగును. భక్తుడగువాడెవ్వడును అధర్మాచరణమును జేయజాలడు. భక్తుని మనస్సు ధర్మపథమునుండి రవంతయైనను ప్రక్కకు తొలగజాలదు, తన అస్తిత్వమును ఖండించువానికిగూడ భద్రమును కలుగజేయువాడు భగవానుడు. అట్టి భగవానునియందు భక్తిగలవాడు మాత్రమే తన కపకారమొనరించినవానికి గూడ కల్యాణమును వాంఛించగలడు. "లోకాః సమస్తాః సుఖినోభవన్తు" అనెడిసూక్తి భగవద్భక్తుని విషయమున మాత్రమేపరిపూర్ణసార్థకమగుచున్నది. కనుక లోక కళ్యాణమును గోరువారందరికి భగవద్భక్తి యెంత యావశ్యకమో సువిదితమగుచున్నది. కాలము మారెననియు కాలప్రవాహమున మనము కొట్టుకొని పోవలసినదె యనియు జెప్పువారు, నియత గమ్యస్థానమునకు పూర్వాచార్యక్షుణ్ణమార్గమున పోవువారు కాలప్రవాహమునకు లోబడరనియు, ప్రవాహమున కొట్టుకొనిపోవునని నిర్జీవ శవములనియు, సచేతను డెదురీదియైన గమ్యస్థానమునకు జేరుననియు, పురుషకారమే కాలమునకు కారణమనియు గ్రహింపరైరి. ప్రాచీనతను రోయు నూతనప్రియులు, నూతన సూర్య చంద్రులను, నూతన పంచభూతములను సైతము కోరుట కంగీకరింపరైరి. వీరికి పౌరాణికసత్యములందు నమ్మకము లేకపోయినను చాణక్య, విక్రమాదిత్య, భోజాదుల చారిత్రకకాలపు ప్రజల ధార్మిక ప్రవృత్తులను వర్ణించు మెగస్తనీస్, ఫాహియాన్, హుయాన్త్సాంగ్ మున్నగు వైదేశిక యాత్రికుల వ్రాతలలోని సత్యమైనను గోచరింపకునికి శోచనీయము. భారతీయులను కాంతా కనకవస్తు వాహన వైద్య సౌకర్యములతో లోబఱచుకొని మతభ్రష్టులజేసి ఇహపర దూరుల జేయు సంస్థల యౌద్ధత్యమును గుర్తింపరైరి.

మహాజనులారా! ఇట్టివిషాదకర పరిస్థితులలో మన మింకెంతకాలముపేక్షించుట. అజ్ఞానాంధకారముల నలమటించుచు వంచకులచే పీడింపబడుచు నిరయాగ్ని జ్వాల కాహుతియగు దీనుల రక్షింప ప్రయత్నించుట మన విధి కాజాలదా?

ఇట్టితరి సమాహూతులగు పీఠాదిపతులు, మఠాధిపతులు, మహంతులు, సిద్ధులు, యోగులు, పండిత ప్రకాండులు, రాజకీయ ధురంధరులు మున్నగు మహానుభావులచే నలంకరింపబడిన యీ మహాసభకు మా వినయపూర్వక విన్నపమేమన; ఇప్పట్టున బహుముఖములగు సంస్థలలోని వ్యగ్రతకు కారణమగు యజ్ఞానమును పోగొట్టి మానవుని స్వార్ధరహితునిగజేయుడు. భారతదేశమునకు గల నైసర్గికోత్కృష్టతను గమనించి విశ్వోద్ధరణమునకు ప్రధాన కేంద్రమని చాటుటలో పటువులగు, వైజ్ఞానిక వటువులను తయారుజేయుడు. సర్వతోముఖవిశ్వకళ్యాణసాధనిర్మాణమున కావశ్యకమగు కర్మ, జ్ఞాన, భక్తిమార్గముల పునః ప్రతిష్ఠితములుగా జేయుడు.

అందునను ప్రధాన ధ్వజములుగానున్న మన దేవాలయములే అధ్యాత్మిక పరిపాలనా కేంద్రము లనియెడి చైతన్యమును గలుగ జేయుడు. లౌకిక రాజ్యనిర్వహణమునకు సైతము దేవాలయనిర్మాణ, నిర్వాహనముద్ధరణము లావశ్యకములని నిరూపింపుడు. ప్రజలలో దైవభక్తియు పాపభీతియు హెచ్చినకొలదియు అన్యోన్య ద్రోహములు నేరములు తగ్గి లోకమునకార్ధిక పారమార్థికాభివృద్ధులు గల్గునని చాటుడు.

సృష్ట్యాది ప్రళయావసానపర్యంత వ్యాప్తమగు యవిచ్ఛిన్న కాలాత్మక మహాకల్పమున ఆత్యంతిక. ప్రాకృతిక, నైమిత్తిక, నిత్యసృష్టులలోని యవాంతర కల్పములందు శ్రుతి స్మృతి సదాచారరూప ధర్మ నిర్ణేతలగు బ్రహ్మదు లీబ్రహ్మాండమునందలి యనంతకోటి సూర్యకుటుంబములలో నేకదేశమగు భూమండలాంతర్గత భరతవర్షమున తమ తమ దివ్యజ్యోతిర్మయ మూర్తులతో నభివ్యక్తమగు క్షేత్రరాజముల నాధ్యాత్మిక పరిపాలనా కేంద్రములుగ జేసికొని బ్రహ్మాండసామ్రాజ్యమును పరిపాలించుచుండిరిగదా! ఇట్టి పరిపాలనా సౌకర్యమునకు భారతవర్షము పంద్రెండు అధ్యాత్మిక రాష్ట్రములుగ విభజింపబడి (1) సౌరాష్ట్ర-సోమనాథము, (2) శ్రీశైల-మల్లికార్జునము, (3) ఉజ్జయినీ-మహాకాళము, (4) ఓంకార-అమలేశ్వరము, (5) హిమాలయ-కేదారము, (6) భీమారామము, (7) వారణాసీ-విశ్వేశ్వరము, (8) గౌతమీతట-త్ర్యంబకేశ్వరము, (9) పరేలీ - వైద్యనాథము, (10) దారుకా—నాగేశ్వరము, (11) సేతుబంధ-రామేశ్వరము, (12) ఏలారామము-ధిషణేశ్వరుడు (జుత్తిగ). అను పంద్రెండు రాజ్యాంగ కేంద్రములు గల్గియున్నదిగదా! ప్రతిరాష్ట్రమునను రాజ, యువరాజ, సేనాధ్యక్ష, మంత్రి, పురోహిత, ధర్మాధ్యక్ష, దండపాలాది సమస్త అధికారిక మూర్తులును బాహ్యములగు అర్చామూర్తులతో నిమిత్తములేకయే సంపూర్ణావరణ దేవతలతో యథాస్థానములయందుండి స్వకీయోపమండలాదిపతులగు బదరీనాథ, జగన్నాథ, పండరీ, శ్రీరంగాది దివ్యస్థలాధి దేవతలతోను, కాంచీకామాక్షీ, శ్రీశైల భ్రమరాంబికా, మధుర మీనాక్షీ, అలంపుర జోగులాంబా, కాశ్మీరశారదాంబాది శాక్తపీఠాధి దేవతలతోను భక్తుల తపోదాన జపహోమార్చనాభిషేకాదులకు యథాధికారముగ ఫలప్రదానము జేయుచు పరిపాలించుచున్నట్లు పెక్కుపురాణాగమ తంత్రాదులయందున్నదిగదా! ఈ దేవతా పరిపాలనా కేంద్రములకు సరిహద్దులుకూడ పురాణాది ప్రసిద్ధములుగదా! మరియు సంకల్పమాత్రముననే రోగాద్యుపద్రవశాంతికరములగు తిరుపతి, ఘుశ్మేశ్వర, అన్నవరాదులును, దర్శనసేవాదులచే గ్రహరోగాదుల పారద్రోలు ఘటికాద్రి, వేదాద్రి, రామేశ్వరము మున్నగు క్షేత్రముల మహిమలు వేరే చెప్పవలయునా? ఇంతియేగాక గంగా, గోదావరీ, కృష్ణా, కావేర్యాది పుణ్య తీర్థములును, గయా, ప్రయాగ, బ్రహ్మకపాలాది క్షేత్రరాజములును పితృదేవతారాధన యోగ్యములై వెలయుచున్నవిగదా. ఇట్టి నిసర్గసిద్ధములగు తీర్థక్షేత్రములేగాక రామాద్యవతారమూర్తుల చేతను, వశిష్ఠ పరాశరాది ఋషిసత్తములచేతను, శంకరరామానుజ మధ్వాది ధర్మోద్ధారకుల చేతను ఇతర భక్తశిఖామణులచేతను ప్రతిష్ఠితములై నేటికిని మహావైభవముగ రాగభోగముల నందుచు భక్తుల నుద్ధరించుట జగద్విదితమేగదా! ఇట్టి మహామహీమాన్వితములగు క్షేత్రరాజములచే నలంకరింపబడి హరిశ్చంద్రాది చక్రవర్తులచేతను, ధర్మరాజాది శకాధిపతుల చేతను ప్రకాశింపబడి, నేటికిని విద్యారణ్య, కృష్ణదేవరాయ, శివాజీ, ఝాన్సీ లక్ష్మీబాయి, రామదాస, త్యాగరాజ, రామకృష్ణ పరమహంస. మహాత్మా గాంధీ, సదాశివేంద్ర సరస్వతీ, చంద్రశేఖర భారతీ, చంద్రశేఖరేంద్ర సరస్వతీ, హరిహరానంద సరస్వతీ త్యాది పుణ్యమూర్తుల ప్రసవించుచున్న పుణ్యభూమియం దుద్భవించిన మనము ధర్మరక్షణకు వలయు ప్రయత్నమునైనను జేయవలయునుగదా !............

క్షేత్రముల సక్రమనిర్వహణమునకై బద్ధ కంకణులు కండు!

శైవ, వైష్ణవ, శాక్తేయాది వివిధ సిద్ధాంతములకు ననువగు ప్రత్యేకాలయములలో శిల్ప సంబంధమగు ప్రతిమాలక్షణములు, విగ్రహ ప్రమాణములు, భంగిమా విశేషములు, ధృవోత్సవాది బేర స్వరూపములు, కర చరణాది లక్షణములు, దృష్టి బేధములు, ప్రతిమాద్రవ్యములు, జల ధాన్య క్షీరాధివాసములు, గోపుర ప్రాకారాదులు, యంత్రోద్ధార పీఠస్థాపనాష్టబంధనాదులు, మాతృకాదిన్యాసభేద

ములు, కళావాహన ప్రాణప్రతిష్ఠాదులు, జపహోమార్చన మంత్రతంత్ర యంత్రాత్మక కర్షణాది ప్రతిష్ఠాంత ప్రక్రియలు పాటించుటయు, తత్తన్మర్యాదాతిక్రమణమువలన రాజ, రాష్ట్రగ్రామార్చకాచార్య బ్రాహ్మణాది సర్వులకును గలుగు క్షామ, డామర, మారీగణ, చోరాగ్నిభయ, దుర్భిక్ష రాష్ట్రభంగాదిమహోపద్రవములును తెలసి ప్రవర్తించుటయు ఇతరులను ప్రవర్తింప జేయుటయు మన కర్తవ్యమని యెరుంగుడు.

ప్రతిక్షేత్రమునకును గల క్షేత్ర పురాణమును, దేవతా మహిమలును, ప్రత్యేకముగ తరించిన పౌరాణిక చారిత్రక మహావ్యక్తుల చరిత్రలును నేటికిని పరిదృశ్యమానములగు దృశ్యవిశేషముల చిత్రపటములతోనహా ముద్రింపించి ప్రజలలో భక్తి ప్రపత్తు లధికమగునట్లు చేయుడు.

నిత్యమును దేవాలయములలో ప్రభాత, ప్రదోష, దైనందిన, నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, వర్షోత్సవాదులు సక్రమముగ జరుగునట్లేర్పరచి అందు గ్రామస్థులు స్వస్తి వాచకమంత్రపుష్పాదులయందు పాల్గొని తరించునట్లేర్పరచుడు.

మంగళవాద్యములతో నిత్యసేవలు చేయించి గ్రామములలోని యమంగళవాసనల దూరముగ పారద్రోలుడు. దేవాలయములందు రామాయణ, భారత, భాగవతాది పురాణములలోని భగదవతార విశేష కళ్యాణ గుణములను బోధించు చిత్ర నిర్మాణముచే ప్రజలను భక్తిపరాయణులుగను, మోక్షాయత్తులుగను జేయుడు.

దేవాలయములే వేద వేదాంగ ఉపవేదేతిహాస, పురాణ న్యాయ మీమాంసా యోగ సమయాది భారతీయ విద్యలకును నృత్తగీతాది చతుష్షష్టి కళలకును ప్రదర్శనశాలలై, శిక్షా కేంద్రములై పరీక్షాస్థానములై ప్రవర్ధకహేతువులై, పోషకప్రభుస్థానములై వెలయుచుండునను సత్యమును సార్ధకముజేయుడు.

ముముక్షుజనోపయోగముగ భగవత్ప్రణీతములైన శైవ, వైష్ణవ (వైఖానస, పాంచరాత్ర) ఆది ఆగమముల విధానభేదములను అందలి మూలసిద్ధాంత, తత్వములను బోధించు జ్ఞానభాగములను తత్త్వప్రేరకాది దేవతా విజ్ఞాన తద్వశీకరణోపాయాదుల దెల్పుక్రియాభాగములను, తత్త్వశోధన-అధ్వ మూర్త్యారాధన, జ్ఞానసాధక మనోవశ్యాదుల దెల్పు యోగ భాగములను, జ్ఞాన యోగావాప్తికి వలయునదాచారానుష్ఠానములను దెల్పు చర్యాభాగములను, సవిమర్శముగ బోధించు గురుకులములను స్థాపింపుడు.

దేవాదాయ, దర్మాదాయముల ధర్మ కర్తృత్వములకై పెనగులాడువారలకందలి బాధ్యతలను, ప్రమాదములను పరిణామములను బోధించి అర్హులైనవారిని ప్రోత్సహింపుడు. దేవాలయములకు పంచప్రాణములు నాబరగు ప్రాకార, గోపుర, ధ్వజ, మందిర విగ్రహదుల లక్షణములను బోధించి తత్తల్లోపములవలన గ్రామాదులకగు యరిష్టములను నిరూపించి సవరింపగల సమర్థులను నియోగింపుడు. అర్చకాచార్యాది పరివార నియమములను నిత్యోత్సవాది కార్యక్రమములను నేర్పుటకై శిక్షణాలయములను మండలమున కొక్కటియైనను నుండునట్లేర్పాటుజేయుడు.

మత ప్రచారమునకును, భక్తి ప్రచారమునకును సమర్థులగు పండిత ప్రచారకుల నొక్క పరిషత్తుగ నియమించి వారి మూలముగ ప్రచారము చేయించుటకు తగిన విధానముల నేర్పరచుడు.

దేవాలయములనియెడి విద్యా-ధర్మ పీఠములద్వారా యీ క్రింది కార్యక్రమములు జరుగునట్లేర్పరచుడు.

1. మత ప్రచారము, భక్తి ప్రచారము.
2. అగమ విద్యాలయాభివృద్ధి.
3. అర్చక ఆచార్య శిక్షణము.
4. దేవాలయ శిల్ప విద్యాలయ స్థాపనము.
5. ఆధ్యాత్మిక పత్రికా ప్రచురణము, ఆధ్యాత్మిక గ్రంధముల ముద్రణము తద్గ్రంథ వ్యాప్తికై కృషి.
6. దయా, సత్య, శౌచ, అధ్యాత్మిక జ్ఞాన శిక్షణాదులు.
7. నామ సంకీర్తన, గీతాపారాయణ, రామాయణ భారత భాగవతాది పురాణ ప్రవచన, జపహోమార్చనాభిషేక ప్రస్తావ హరికథా ధార్మికోపన్యాసాది సత్కాలక్షేపములు.
8. విద్యా, విజ్ఞాన, కళాపరిశ్రమారోగ్యాభివృద్ధికి వలయు సమాలోచనలు.
9. ఆధ్యాత్మిక విషయములనుగురించి విద్యార్థుల వ్యాస, వక్తృత్వపోటీ పరీక్షలు, బహుమతులు.
11. దేవాలయ, విద్యాలయ గ్రంధాలయ నిర్మాణ నిర్వహణ, సముద్ధరణాదులు.
11. కళ్యాణ, జయంతి, నవరాత్ర, సప్తాహాది వార్షికోత్సవాభివృద్ధి.
12. ధర్మదీక్ష, దేశభక్తి ప్రచారము.

ఈ పై యాశయముల పై సమావేశమున కాహూతులైన మహానుభావులు తమతమ యభిప్రాయములను లిఖిత రూపమున గాని, ఉపన్యాసరూపమునగాని దయజేసి కార్యరూపము నొందించి విశ్వకళ్యాణసౌధ నిర్మాణమునకు తోడ్పడ ప్రార్థితులు.

"లోకాః సమస్తాః సుఖినోభవన్తు"

రాజమహేంద్రవరము } కొండూరి అచ్యుతరామయ్య,
8-1-1955 } ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

EDITORIAL NOTES :—

Various effects in Temples in Guntur Dt. produced by the Hindu-Religious & Charitable Endowments (Adm.) Department.

1. Sri Bhavanarayanaswami Temple, Ponneri Village, Bapatla Taluq :— A Sanskrit College is being maintained by the Temple Funds. The recurring cost is Rs. 18,000/- every year. There are about 120 students reading in this College. The deserving students are also provided with stypends.

Besides the Sanskrit College, Agama Pathasala is maintained by the Devasthanam Funds in which students are being trained for the various duties in the Temples of Andhra.

2. Sri Chenna Malleswaraswami Temple, Bethapudy, Sattenapalli Taluq :— Two new temples were constructed, one for Sri Parvathamma and the other for Sri Veerabhadra.

3. Mukhamandapams were constructed for the following Temples :—
    1. Chennamalleswaraswami Temple, Bethapudy, Sattenapalli Taluq.
    2. Sri Govardhanaswami Temple, Nadendla.
    3. Sri Anjaneyaswami Temple, Satuluru.
    4. Sri Venugopalaswami Temple, Appapuram.
    5. Sri Malleswaraswami Temple, Doppalapudy.
    6. Sri Venkateswaraswami Temple, Appikatla.

4. Vimanagopurams were constructed for the following Temples.
    1. Sri Venugopalaswamı Temple, Jagarlamudi.
    2. Sri Agastheeswaraswami Temple, Mamillapalli.
    3. Sri Ramalingeswara Temple, Salapadu.

5. Dhwajasthambhams were installed in the following Temples.
    1. Sri Malleswaraswami Temple, Gorantla.
    2. Sri Chennakesavaswami Temple, Jagarlamudi, Sattenapalli Taluq.

6. The followiug Temples were renovated :—
    1. Sri Veerabhadraswamy Temple; Jagarlamudi.
    2. Sri Ramalingeswaraswami Temple, Rajapalem.

7. A big tank at a cost of Rs. 2000/- was constructed at Sri Trikuteswaraswami Temple, of Kotappakonda, for the supply of water to the pilgrims.

8. Besides the above constructions, the following amounts were spent for the educational purposes :—

    1. An amount of Rs. 500/- was sanctioned from the surplus funds of Sri Kesavaswami Temple, Kolluru, for the Religious Library.

    2. An amount of Rs. 300/- was sanctioned for T. Venkatnarayanasastri, Research Scholar in Telugu, Andhra University, from the surplus funds of Sri Venugopala-swami Temple, Kolluru.

    3. An amount of Rs. 500/- was sanctioned from the surplus funds of Sri Salihotra Maharshi temple of Chirala for stypends to deserving students of Padmasali Community.

In the East Godavarı District in the premises of Srı Pattabhıramaswsmi Temple at Avidi, Dhwajasthambham was installed by Sri Satyanandaswamy of Hrishikesh with a cost of Rs. 4000/- Four Thousand Rupees.

A separate Temple for Srı Anjaneyaswamı varu was constructed in the above temple premises, by Sri Peddınti Narasimhacharyulu of Avidi with a cost of Rs. 2000/- Rupees Two Thousand.

REPORTS

Under the auspicies of the authorities of Sri Veera Venkata Satyanarayana Swamy temple, a meeting was addressed by His Holiness Swami Ramananda Bharati (Sıdheswari Pitham) of Courtalam, during his visit to Annavaram on 26th Feb. 1955.

In the course of his address Hıs Holiness emphasized the need for the spread of spiritual knowledge in the people ın general and amongst the masses in partıcular for the progress and stability of our Welfare State. Since development of character of every citızen is the bedrock of the special well beıng of the nation on whıch the future of the entire State depends, no spirıtual teaching takes root in the minds of the masses, unless their character ıs moulded and buılt up. Mere material well-being which is only an existence and transient, is not the end and aim of human life. The people must be made to understand and realise thıs and that there a life after this death, and the JIVA in each physical body has no death and therefore eternal. The fear of the consequences of to day's immoral life in the inevitable next birth is a securıty against indiscipline, and irresponsibility of the individual citizen. The sum and total welfare of the State entirely depends on the character of the individual and his religious education and cultural life. To shape his character is the urgent need of the hour, he stressed, more urgent than the five year plan and projects.

With a vote of thanks to His Holiness by the Manager of the Devasthanam the meeting came to a close.

శ్రీ అంతర్వేది లక్ష్మీనృసింహస్వామివారి కళ్యాణమహోత్సవములు

ఈ సంవత్సరము శ్రీస్వామివారి కళ్యాణమహోత్సవములు ది 30-1-1955 తేదీనుండి ది 8-2-1955 తేదీ వరకు మిక్కిలి వైభవముగా జరిగినవి. దేవాదాయముల డిపార్టుమెంటువారితో రెవిన్యూ, పోలీసు, పి. డబ్ల్యు. శాఖలవారు సహకరించి యాత్రికుల సౌకర్యార్థము చక్కని ఏర్పాట్లు గావించిరి

గత సంవత్సరములోవలెగాక యీ తీర్థమునకు నీటివసతి పుష్కలముగా చేయబడినది. వచ్చిన యాత్రికు లందరూ సంతృప్తిపడి ఆనందపడిరి. పోలీసువారు మంచి బందోబస్తు ఏర్పాటుచేసిరి. శ్రీస్వామివారి రథయాత్ర ఏవిధమైన చిక్కులు కలుగక జయప్రదముగా జరిగినది. బహుకాలమునుండి జరుగుచున్న కళ్యాణములకు వేయబడని వెల్లపూతలుసయితం భక్తులవల్ల వేయబడుటచేత యాత్రికులు నేత్రోత్సవముగా సందర్శించి ఆనందమును పొందిరి. అదిన్నీగాక కళ్యాణవేదిక రంగుపూతలచేతను ఆకర్షణీయముగా అలంకరింపబడినది.

తీర్థయాత్ర వివరములు

అంతర్వేది తీర్థయాత్రికులు మాఖ శుద్ధసప్తమినాటికి అంతర్వేది పుణ్యక్షేత్రము చేరిరి. దశమినాడు పవిత్ర వశిష్టగోదావరియందును సాగరసంగమమందును స్నానములను గావించిరి. ఆ రాత్రి అనేకవేల భక్తులు దేవాలయ మంతయూ క్రిక్కిరిసిగా నిండి, శ్రీ రాజ్యలక్ష్మీనృసింహదేవులకు జరిగిన కళ్యాణమహోత్సవ వైభవమును భక్తి శ్రద్ధలతో కన్నులార వీక్షించి ధన్యులైరి. తరువాత పవిత్రమైన తలంబ్రాతుతలు స్వీకరించి భక్తితో శిరమున ధరించి

జన్మసార్థకము గావించుకొనిరి. మరునాడు ప్రాతఃకాలమున వేలాది భక్తులు భీష్మఏకాదశి పర్వోదయవేళ పవిత్రమైన సాగరసంగమమునను, సముద్రమునందునను, సంకల్పవిధిని స్నానముగావించి శక్త్యానుసారముగా దానధర్మములు గావించిరి. భక్తురాండ్రు పుణ్యమూశవాయనములు యిచ్చిరి. అటుపైని శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి దేవాలయమున ప్రవేశించి దేవదేవుని అభిషేక, సహస్రనామ, అష్టోత్తరశతనామ, పూజలతో యధాశక్తిని ఆరాధించిరి. తరువాత చుట్టూ నుండు కొవెలలయందలి దేవతామూర్తులను దర్శించిరి.

ఏకాదశిమధ్యాహ్నము గ. 3-30 లకు శ్రీస్వామివారి రథయాత్ర ప్రారంభమైనది, "రథస్థం కేశవందృష్ట్వా పునర్జన్మనవిద్యతే." యను ఆర్యోక్తిననుసరించి రథస్థితుడగు శ్రీ లక్ష్మీనరశింహులగాంచి, నిర్నిరోధ రథగమనమునకు సాయపడి జన్మసార్థకము గావించుకొనిరి. రథముతోపాటు ఏగి దేవాలయమునకు ఒక మైలు దూరమందుండు "అశ్వారూఢాంబను" సేవించుకొనిరి. మరునాడు ద్వాదశిరోజున యాత్రికులు సాగరసంగమమందు స్నానముగావించి పంచామృతములచేతను, శ్రీస్వామివారి అభిషేకాదులు గావించిరి, ద్వాదశినాడు సాయంత్రము గ. 3-0 లకు శ్రీస్వామి వారు రాజాధిరాజ వాహనముపై ఊరేగిరి. ఆనాటి రాత్రి వేలాది భక్తులు శ్రీస్వామివారి పొన్నవాహనోత్సవమును దర్శించిరి. త్రయోదశిరోజున రక్తకుల్యయందు స్నానమాచరించి రాత్రి సదస్యము జూచిరి. చతుర్దశియందు వశిష్ట గోదావరియందు స్నానముగావించి రాత్రి శ్రీస్వామివారు అశ్వవాహనారూఢులై యూరేగుచూవచ్చి పదహారు స్తంభముల మంటపముపై వేంచేశియుండగా అచ్చట చోరోత్సవము జరుగగా చూచిరి. అచ్చట పేరూరు బ్రాహ్మణోత్తములు గావించిన వేదపారాయణమును స్వాములు పఠించు చోరఉత్సవపు గాథను విని ఆనందించిరి. మాఘపౌర్ణమి ఆదివారం రోజున శ్రీస్వామివారితోపాటు సముద్రమునకు వెళ్ళి చక్రమునెత్తి పైనిడుకొని సంకల్పయుక్తముగా వేలాదివేలు భక్తులు సముద్రస్నానము గావించిరి.

బహుళపాడ్యమినాడు రాత్రి శ్రీ లక్ష్మీనృశింహదేవునకు పుష్పోత్సవము జరిగినది. సుజనులగు భక్తులు శ్రీస్వామివారి తీర్థప్రసాదములను స్వీకరించి యాత్రాఫలితమును పొంది ధన్యులైరి.

REVIEWS

శ్రీశైల మహాక్షేత్రము:— తెలుగు—రు. 0-10-0లు వెల—ప్రాప్తిస్థానము—శ్రీ లక్ష్మీగణేశ జ్యోతిషాలయము. రావిపాడు, కర్నూలు జిల్లా, రచయిత; వాడ్రేవు వేంకట శేషగిరి రావు.

English Rs. 0-10-0.—Sri Lakshmi Ganesha Jyothishalayam; Ravipadu; Cumbum Tq. Kurnool Dt. Author—V. V. Seshagiri Rao.

Both these books are intended to serve as guides to the important Saivaite pilgrim centre Sri Sailam so famed in *puranas* and they serve their purpose well. They are neatly printed and profusely illustrated and one gets a fair view of the wild grandeur of the part crumbling structures connected with Srisailam. We commend these books to the intending pilgrims.

ERRATUM

The Readers are requested to note that the designation of Dr. K. C. Varadachari, M. A. Ph. D. is "Professor of Philosophy & Head of the Department, Sri Venkateswara Art's Callege. Tirupati." but not as committed on page 37 of the first issue. We regret the mistake committed.

[Editor]

devoted men, the rest of even the enlightened men have only a second-hand knowledge of these great works The originals being written in the Sanskrit language, these are a sealed book to most of us. The immediate need is therefore to organise the schools and colleges for the study of the Sanskrit language and to devise ways and means to spread the knowledge of our great works among all classes of the people. The children who are the future hope of our country must call for the first attention in shaping this renaissance.

Before considering the practical ways and means to achieve the above, let us look at the results on our society of our continued neglect in the direction. While belonging to the Hindu religion, many do not seriously think of our religion, worship, or even of food and dress. Steeped in ignorance of the tenets and the ways of life prescribed in their own religion, they are forced to move in the present day society consisting of persons belonging to all other religious faiths and countries. The effects are often ludicrous and belittling to the great religion we profess. Whereas, all other religionists have got their organisations, which not only give practical directions to the common man about the mode of worship, rituals, food and dress, but also take active steps to spread their religion. We shall have no quarrel in their legitimate efforts but shall we not move our little finger to keep in tact our fold and safeguard their religious well-being? For this also, the only way is to remove ignorance by the spread of religious knowledge and to strengthen the faith and conviction in their own religion.

Now coming to the onerous task of suggesting measures for the present day society I have no other-go except to commend to you the all comprehensive institution of the temple, devised by our old seers in their practical wisdom for the benefit of the society. These temples are as old as our literature and culture and have successfully survived all the vicissitudes of ages, other religions and outside political domination, which in itself is a sufficient test of their potency Considering their influence and effects on the society at large in their religious, cultural, economical, historical, and political day to day life of the people, I venture to think that no other country or religion has conceived of a similar institution of usefulness of so comprehensive a nature. The kings, the rich and the issueless, all donated liberally in extensive grants of lands, gifts in jewels and money not only for the upkeep of the temple and the glorification of the deity, but also for the permanent maintenance of the various kinds of services connected with the temple. The immense wealth spent in erecting the temples with the rare architectural and sculptural works speaks volumes for their interest in the development of art and sculpture, which even today arouses the wonder and surprise of all foreigners. The vast grants of land to *Archakas*, *Vedaparayanikas* and *Adhyapakas* were intended to perpetuate the study of the *Vedas* and *Agama Sastras* and necessarily the *Sanskrit* language. Similarly the fine arts of music and dancing were encouraged and maintained. *Sanskrit* and *Veda* schools and libraries were and could be maintained in the institutions out of the endowments. Invariably choultries were built, not only for the feeding of the worshippers but also for the shelter of the thousands that gather during the special festivals. The distribution of delicious *prasadams* during the daily worships naturally attracted the young and the old, who were thus practically allured to spend some time in

a pure, peaceful and attractive surroundings, enjoying the music and *vedic* recitations. The deity itself was decorated beautifully and gloriously, the sight itself of which is a joy for the human mind. In the temple there was no difference between high and low. young and old or caste and creed. Such were the humanising, equalising and ennobling effects produced by these temples.

Again special *utsavams* attracted huge crowds from far and wide according to the importance of each temple, when *puranams, harikathas* and religious discourses really enlightened the masses of people who come hungering for divine grace and are thus in the most receptive mood. The political rulers and their advisers usually attended personally the temples and *utsavams*, which made them realise and demonstrate their equality, with every other in the eyes of God. Thus through erection, endowments and the upkeep of these temples in each village, in every nook and corner of the country, a well regulated distribution of land, wealth, charity and the study of Sanskrit language, Vedas and Sartras were assured, Fine arts encouraged, Knowledge of religion and Puranas spread to one and all and the ruler and the ruled were brought shoulder to shoulder; and, in short, if I may say so, helping the society in the ideal nonvoilent way to organise and maintain itself into socialistic order, which still remains the unrealised dream of all the statesmen of the present day world.

Therefore, Sisters and Brothers, let us put all our shoulders for the reviving of these age long institutions once again to their ancient glory, if we want to achieve any success in our efforts to revive divinity as we conceive. Of course, this requires every one to realise the fundamental tenets of the religion he professes such as fear of sin, adherence to truth, courage of conviction, etc., without which the results are bound to be poor. We know what is happening even in the existing temples. In most cases, the management of the properties, performance of the *archanas* and other services in these temples are unsatisfactory. Because neither the men entrusted with the duties, nor the public, take a religious view of things. If we make up our mind to treat temples and the worship as a religious duty, things will get alright. If a *Dharmakartha*, *archaka* or any other *servicedar* shows any remissness in his duties, the people must be able to stand up and challenge them openly. Without the people acquiring the courage of their convictions, at least, in regard to their religious affairs, much may not be achieved. There is the Government Department but if every one looks to his own interest and devises ways and means to further self-interest, how can the Department counteract these influences. Every rule and check is capable of being circumvented by the human ingenuity and so no better order can be evolved. But, I am hopeful despite the confussion prevailing at this initial stage of their democratic experience, the people will settle down to serious thinking, and sooner in respect of their religion, which still runs in their veins and is the ultimate force capable of extricating man out of frustration.

The Department is trying to renovate all temples by repairing, rebuilding and making them attractive, by recovering lost properties and tightening the administration and by even raising a common benefit fund to help the poorer ones. To inculcate interest in the *Archakas*, we are trying to give them lands, sufficient for their remuneration and to prescribe

conditions and qualifications to improve the tone of *Archakathvam service.* Wherever finance permits, Sanskrit, Veda and Agma schools and Libraries are being started, Agama Pandits appointed to supervise the rituals and even the services of religious and Puranic propagandists harnessed for propaganda. Hospitals, orphanages, leprosy asylums, poor homes and schools for the defective children are also the legitimate purposes and temple funds are being utilised for such purposes wherever feasible. But all these efforts will bear fruit only when the public take advantage and co-operate to make these efforts successful. In the very nature, these financial resources being limited, the extent of generous donations from public in the shape of lands, money and men will finally determine their suceess and public utility. I would even suggest that all domestic auspicious ceremonies now performed in the houses entailing great extravagance may be performed in the nearby temples, reducing the expenditure and paying a fraction of the savings to the temple. In southern districts, temples dedicated to *Pandavas* have been of great public benefit by way of popularising *Bharatam* by annual celebrations extending to several days when during the day, the *Puranam* is read and interpreted by learned pandits, and in the night, the drama is enacted. Huge concourses of people, literate and illiterate very devoutly attend them and, I have no doubt, they imbibe the spirit better than in any other way.

Other important and most useful institutions directly intended to serve the spiritual needs of the people are the *Mathams* and the *Asramams* which are unfortunately today existing, if at all, in name only and are not serving the object for which they were established. Unfortunately the existing laws do not permit close scrutiny by the Government and the only means for correcting and enlivening them is the public opinion. Some of the *Mathams* hold sway over large sections of the people. They are endowed with extensive properties and resources, which, if properly spent, can meet many of the above demands. This problem must be tackled only by the elderly and enlightened leaders of the Hindu Community.

Regarding the Religious *Asramams* started and run by the selfless *Sanyasis*, we must pay our homage for the services rendered by them, not only to their deciples but also to the general humanity by virtue of their *Tapas.* I would, in particular, refer to the varied and valuable services rendered all over India by the several great souls that have come under the rigid decipline of *Sri Ramakrishna Math.* We must fervently wish and hope that all other *Asramams* follow in the foot-steps, and that new *Asramams* would spring up to carry out similar purposes.

In conclusion, I only want to refer to the present stage of the public mind. We see all round us dissatisfaction and disgruntleness, hatred and suspicion, avarice and callousness and, in short, restiveness in all classes of people. What is the cause and solution ? My humble opinion is that the Indian mind with its essential background of spiritual heritage is now satiated with its pursuit after material thing, all the while forgetting its own nature is now getting the reaction and the present stage is only a precursor of what is to come, namely, assertion of its innate spiritual aspects. Let us all therefore strive and pray for its earlier consummation by our humble efforts.

Thanking you all, once again, for giving me patient hearing,

OM SHANTIH SHANTIH SHANTIH !!!

MUKHALINGAM TEMPLES

By

SRI N. RAMESAN, M. A., I. A. S.,
(Dt. Collector and Magistrate, Guntur.)

"नमो भवस्य हेत्वै जगतां पतये नमः"

Mukhalingam is a sacred place, situated on the banks of the lovely Vamsadhara river of Srikakulam District of Andhra. It has a hoary past and has been identified by scholars with 'Kalinganagara' the capital of the Eastern Ganga Kings of Kalinga, who ruled in an unbroken line for over a thousand years, from the 5th century A.D. to the 15th century A.D. It contains three shrines dedicated to Siva in Lingakara viz., the '*Madhukeswara*,' the '*Aniyanka-Bhimeswara*' and the '*Someswara*' temples. These temples are a perfect, and probably the earliest, specimen of the Northern or what Fergusson calls the Indo-Aryan style of temple Architecture, and on account of their geographical location on the border between the South and the North of the country, are of no little significance to us, to determine the transition from the 'Dravida' to the 'Nagara' style of temple architecture. The Madhukeswara temple, has, in addition, a wealth of inscriptions on its walls, running to more than a hundred, and forms a veritable source book for the historian of Kalinga, and especially of the reign of its most illustrious monarch, Anantavarma Gangachoda. The inscriptions also give us glimpses of the social life of the inhabitants and details about their festivals, their beliefs, their coinage etc. Thus from the point of view of their sanctity and also of their historical importance, these temples of Mukhalingam are of very great significance.

who conquerred Kalinga territories refers to importance of this temple in the 11th century, while another records that the queen of the Velanadu chief, Gonka III (1137–56 A.D.) covered the image with Gold. The Eastern Gangas of Kalinga, with their seats at Mukhalingam and Cuttack have also very richly beautified this shrine. King Narsimha I of this dynasty is credited according to one inscription, with the construction of the central shrine, the Mukhamandapa, the Natyamandapa and the outer enclosure, in beautifully polished blackstone in 1267–68 A.D. The Reddis of Rajahmundry, the Matsyas of Oddadi, the Vishnuvardhanachakravartins of Panchadarla and Suryavamsa Gajapathis of Cuttack, all in their pious zeal contributed their mite in enriching this temple. Early in the 16th century, the famous Ruler of Vijayanagara Empire, Krishna-Devaraya, in the course of his seven years war, against Gajapati Prataparudra of Orissa visited this temple twice in 1516 and 1519 A.D. to pay homage to Lord Nrisimha when he had offered very valuable jewellery as well as number of villages for maintenance of some Bhogams for worships. Some of the jewellery presented by that illustratious monarch (viz) Patchalapatakam etc. are still in existence, and display to us the height of artistic excellence attained by the Andhra artist in those bygone ages. After the fall of Gajapatis of Orissa who have been allowed to retain these territories by Emperor Krishnaraya, this area was overrun by the Qutb-Shahis of Golkonda, who in the course of their predatory raids infested this temple, smashed its fortifications (the only remanants of which can be seen now near the Hanuman Gate) and mutilated the images and fine carvings on the pillars. But soon, as Vassals of the Sultans of Golkonda, the local rulers of Vizianagaram revived the glory of Simhachalam by endowing it richly with grant of lands etc., for maintenance, and since then this temple was under their management. Sri Pusapati Viziarama Gajapati Raju, Rajah of Vizianagram, M.L.A. is its esteemed Trustee now.

Charities maintained by the Temple :—

Out of the annual average income of the temple of about three and a half lakhs of rupees and after meeting all charges for maintenance, the following charities are maintained.

	Annual cost Rs.
Agama Pathasala at Simhachalam	10,000/-
Free boarding for poor pilgrims	1,000/-
Hospital (free) at Simhachalam	10,000/-
Students free boarding house at Vizianagram	40,000/-
Poor Home at Vizianagram	5,000/-
Annual donation to other Religious and Charitable institutions under the Trusteeship of the Rajah of Vizianagaram which are needy	30,000/-

To sum up, this center of pilgrimage is well worth a visit. Nature and man have made it extremely attractive. To those who can see God in symbolised cosmos there is the inspring sandal pasted icon. To those who can see God in nature there is the Grandeour of the green hills. To those who can see God in service to Humanity there are the elementary amenities like cleanliness, water and light. To those who can see God in artistic beuty there is that unrivalled archetccture which is super human.

పీఠిక

ఈ నరసింహశతకము రచించిన కవి గోగులపాటి కూర్మనాథుడు. ఇతడు విశాఖపట్టణమండల నివాసి. లక్ష్మీనరసింహసంవాదము (పద్యకావ్యము) మృత్యుంజయవిలాసము (యక్షగానము) అను రెండు పొత్తములీకవి రచించినవి మేము చూచితిమి. కవి క్రీ॥శ॥ 1760 ప్రాంతమునందుండి యుండును. ఇతని ఇతర గ్రంథములవలన నితడు ఆపస్తంబుఁడగు ముద్గలగోత్రుఁడనియు నారువేల నియోగియనియుఁ బెద్దింటి సంపత్కుమార వేంకటాచార్యుల శిష్యుడని తెలియును.

ఆంధ్రదేశములో సింహాచలము సుప్రసిద్ధమగు నరసింహక్షేత్రము. తురకదండు ఆంధ్రదేశమునకు బయలువెడలి మార్గమధ్యముననున్న గ్రామములఁగాల్చుచు జనులఁ బీడించుచు సతుల మానభంగముగావించుచు పొట్నూరు, భీమసింగి, జామి, చోడవరములోనగు గ్రామములలోని దేవాలయ రూపు మాపి సింహాచలము ముట్టడించెను. ఆలయ మండపములో గోహత్యగావించి బ్రాహ్మణాదులఁ బరాభవించి సతులయభిమాన ధనములు చూఱగొని తురకలెన్నియో దుండగములకుఁ బాల్పడిరి.

కూర్మనాథుఁ డా సమయమున ధర్మరక్షణార్థము లెమ్మని సింహాద్రి నరసింహస్వామిని చురుకుపలుకులతోఁ బ్రోత్సహించి, నిందించి, కటూక్తులాడి ఆలయము ముందేకపాదమున నిలిచి యఱువదియెనిమిది పద్యములను రచించెను. తురకలీ పేదబాపని లక్ష్యపెట్టక దురంతములు గావింపసాగిరి. కూర్మనాథుని పలుకు వాడికినొచ్చి నృసింహస్వామి కందిరీఁగలతెట్టెను లేపగా నది తురకలఁగుట్టి నానావస్థలఁ బెట్టి దిక్కుచెడి తలకొకదిక్కై నిలువనీడలేక యవనులు పారిపోయిరి.

జనపరంపర చెప్పుకొను నీ కథ విశ్వాసపాత్రమనుటకు అరువదియెనిమిదవ పద్యము మొదలు "నీదుకరుణఁ గంటి మిప్పుడు" "జయమాయె యవనరాట్సంతమసము మాసె" అని నృహసింహుని కవి సంకల్ప సిద్ధుడై ప్రశంసించుటయే దృష్టాంతముఁ గాగలదు.

కూర్మనాథ కవి మృదుపదగుంభితము ఇతని నుడిపొందికలో శిలలకైన జీవశక్తి గలిగించునొక యమోఘ శక్తిగలదు. లోపముల నెత్తిపొడిచి యచేతనమగు శిలావిగ్రహముచేఁ బని గొన్న ఈ కవిశక్తి ప్రశంసార్హము. కార్యాంతమున భగవంతుని కటువచోహతిచే నొప్పించితినని కవి పరితపించు దీనవాక్యములు హృదయదారణములు. ఏతదుత్తమ శతక రచనమూలమున నీ కవికీర్తి యాచంద్రతారమై వెలుగుచున్నది.

ఈ శతకము యుక్తియుక్తములగు సామెతలతో మృదుమధురములగు మాటపొందికలతో శతకవాఙ్మయమునకు భూషణప్రాయముగనున్నది. ఆంధ్రదేశమును యవనదళములు ముట్టడించిచేసిన కల్లోలములకు దేశీయులు లంచగొండులై వారిధాటి కవకాశములొసంగి యాత్మహత్యాసమమగు నాత్మవంచనమునకు బాలుపడినందుల కీ శతకంబు తార్కాణము కాగలదు.

ఇట్లు
భాషాసేవకులు,
శేషాద్రి రమణకవులు.

ఇందుదహరించిన రీతిగ, శ్రీ సింహాద్రినారసింహుడు యవనుల దండును తుమ్మెదలసేనరూపమున వెంటాడి తరిమి వాల్తేరుసమీపముననున్న "తుమ్మెదలమెట్ట"వద్ద హతమొనర్చెను. అందువలననే ఈ గుట్టకు "తుమ్మెదలమెట్ట" యని పేరువచ్చెను. యవనులందరు నిచటనే చంపబడుటచే యిప్పటికిని విశాఖపట్టణమునకంతయు యీ మెట్టయే శ్మశానభూమిగ వాడబడుచున్నది. (సంపాదకుడు)

శ్రీరస్తు.

సింహాద్రి నారసింహ శతకము

సీ. శ్రీమద్రమారమణీమణీరమణీయ
సరసచిత్తాబ్జబంభరపరాకు
శంఖచక్రగదాసిశార్ఙ్గచాపాది భా
సురదివ్యసాధనకరపరాకు
ప్రహ్లాదనారదవ్యాసశుకాదిక
భక్తసంరక్షణధురపరాకు
బహుతరబ్రహ్మాండ భాండపరంపరా
భరణలీలాదురంధరపరాకు
తే. నీకు సాష్టాంగవినతు లనేకగతుల
జేసివిన్నపమొనరింతు జిత్తగింపు
చెనటిపీడని మదిలోనగినుకమాని
వైరిహరరంహసింహాద్రి నారసింహా! 1

సీ. అవధారుదేవచిత్తావధానత గాను
వనజాదులు సేయువందనములు
సెలవేరాత్రిందివస్థితిగతు ల్దెలుపగా
సోమపద్మాప్తు లిచ్చోనిలిచిరి
మందారతరుసూనమాల్యము గ్గొని యింద్రు
డేతెంచె నిందులకేమి యాజ్ఞ
గంధర్వకిన్నరు ల్కరగతవీణులై
తడవాయె వచ్చిరి దర్శనేచ్ఛ
తే. ననుచు జయవిజయములు దెల్పహోయి యనుచు
నిందిరనుగూడియుంటివి వింటికన్న
గుడిపదిలమంచు యవనులగొట్టవయ్య ॥ వైరి ॥ 2

సీ. చటులసోమకహార స్ఫుటతరాటోపంబు
కుంభినీ భరణవిజృంభణంబు
ఖలహిరణ్యాక్షశిక్షణ దూక్షదక్షత
క్షుభితహిరణ్యరక్షోభిదాత్మ
బలిమహావైభవ భంజనమహిమంబు
నుర్వీశగర్వాంతకోర్వతిశయ
మతిసుష్టదశకంఠహరణబాహాశక్తి
ప్రబలప్రలంబ దారణవిధంబు
తే. పురవధూవ్రతభంగవిస్ఫురణసరణి
భువనములు బ్రోవగావించి జవనయవన
సేన నణచుట కిటుజాగుసేయదగునె ॥ వైరి ॥ 3

సీ. మొఱఁగవోయెనో నక్రముఖ నక్రహరమహా
సంపర్కనిర్వక్రచక్రధార.
వాడి దప్పెనో హతోద్భాసిసుమాలి మ
హాసురశార్ఙ్గబాణాసనంబు
పదనువాసెనో మధుప్రముఖేంద్రరిపురాజు
బృందాంతకారక నందకంబు
కడిమిదప్పెనో సౌంభకమథనప్రవిధాన
చండమై తగుగదాదండపటిమ
తే. జబ్బుఁడియుంటివేల మాయబ్బయొక్క
దెబ్బదీయక తురకలయుబ్బుచెడదు
గొబ్బునజెలంగు మికనైన నిబ్బరముగ
వైరిహరరంహసింహాద్రి నారసింహా!

సీ. చుట్టబెట్టెను మహారట్టజంబుల తోడ
నిఖిల రాజ్యము పఠానీలపౌజు
మట్టినుల్లాడెను మదసామజంబుల
బురజనపదములు తురకబలము
కొట్టి కొల్లలు వెట్టె గురు విప్రమానినీ
ఘన గోగణంబుల ఖానసమితి
పట్టి చల్లార్చిరి బహుదుర్గ వర్గముల్
సరభ సోద్ధత్య పాశ్చాత్యచయము
తే. మించి భూస్థలి నిటు లాక్రమించిరాగ
నలుకరాదేమి నగరివారలను దోచ
బొంచియుంటివి యవనులద్రుంచుమికను ॥ వైరి ॥

సీ. మొగిసి రక్కసుని బొందుగజించు నీగోళ్లు
చిటివెనో శిరికుచ శిఖరి దాకి
యరులపై భగ భగలాడు కోపజ్వాల
లారెనో శ్రీకటాక్షామృతమున
బరవీర గర్భముల్వగిలించు బొబ్బ ప
ల్కదో రమానంద గద్గదికచేత
ఖలుల దండింపగా గఠినమా నీగుండె
కరగెనో శ్రీలక్ష్మి సరసకేళి.
తే. నహహ నీభీకరోద్వృత్తి నల్పులనక
యవనరాజుల నడచి వ్రేయంగవలయు
పిన్నపామునకైనను పెద్దదెబ్బ ॥ వైరి ॥

సీ. పొదలలో దాగినో పొట్నూరులో నున్న
రమణీయ కోదండ రామమూర్తి
యెక్కడి కేగెనో యెలుగంగరాదుగా
పటు భీమశింగి గోపాలమూర్తి
సాధ్వసోద్వృత్తి నెచ్చటి కేగియుండునో
జామి జనార్దనస్వామిమూర్తి
యెన్నిపాట్లను బడుచున్నాడొ చోడవ
రంబులో గేశవరాయమూర్తి
తే. నిబిడ యవనుల భయశంక నీవునింక
బరుల కగపడకుండు మీప్రక్కనున్న
గాయమిప్పటికిని మానదాయె నయయొ ॥ వైరి ॥ 7

సీ॥ పాశ్చాత్యుల సమాజముపై బుద్ధిపుట్టెనో
మౌనల జపముపై మనసుపోసి
యవనులకందూరి యందిచ్చ చెందెనో
విప్రయజ్ఞములపై విసువుబుట్టి
ఖానజాతిసలాముపై నింపుబుట్టెనో
దేవతాప్రణతిపై భావమెడలి
తురకల యీదునందు ముదంబుగల్గెనో
భక్త నిత్యోత్సవపరతమాని
తే. వాండ్రు దుర్మార్గులయ్యయో వ్రతము చెడ్డ
సుఖుడుదక్కడు నడిఢిల్లి చొరగదోలు
పారసీకాధిపుల పటాపంచలుగను ॥ వైరి ॥ 8

సీ. నీ కొండపైనెక్కి నియతులౌభక్తుల
గొట్టి నానావస్థ బెట్టకుండ
గాంగధారాతీర కలిత మండపముల
మద్యపానము జేసి మలయకుండ
నీ వంటశాలలో నిశ్శంకతో మాంస
ఖండము ల్మెండుగా వండకుండ
నీగుడిజొచ్చి దుర్నీతి గామాంధులై
పరవధూటుల భంగపఱుపకుండ
తే. పౌరుషంబున దురకల బాఱదఱుము
వేటకాడిల మెత్తనావేళలేడి
మూడుకాళ్లను నడుచు నిర్మూలితాంహ వైరి. 9

సీ. సెలవైన నధైరవుండలుకచే వైరుల
నెత్తిబల్లదచేత మొత్తలేడె
యాజ్ఞ యిచ్చిన వీరహనుమంతు డహితుల
ఘన వాలమున నేల గలుపలేడె
యంపించితె త్రిపురాంతకుం డరిసే:
ఘోరశూలమ్మున గ్రుమ్మలేడె
కనుసన్న జేసిన వినతాతనూజుండు
విమతుల నెగిరిపో విసరలేడె
తే. యింతతాలిమిచేయుదే యిప్పటికిని
మట్టుకొనివచ్చె శత్రుసమాజమెల్ల
ప్రజలరక్షింపు యవనేశు బలముగూల్ప ॥ వైరి ॥ 10

సీ. యవనేశుధాటికిన్ పాడలి సర్వస్వమ్ము
విడచిమందిరములు వెడలువారు
వెడలియు దలదాచ వెదవేమిగానక
నడవుల నిడుముల బడెడువారు.
బడియు నెచ్చట కూడు బట్ట గానక తమ
శిశువులతో వెతజెందువారు
జెందిడెందముగుంద గాందిశీకత నభి
మానార్ధ్రులై ఖేదమునువారు
తే. వైరియొక్కొక్క భార్యతో నవనిప్రజలు
అష్టమహిషులపై పదియాఱువేల
సతులతో నీవువలస కెచ్చటికరిగెదు ॥ వైరి ॥ 11

సీ. దర్పణాకృతి తళత్తళలాడుకంబాలు
డంబైచెలంగు బేడాహారంగు
చెప్పజూపగరాని యొప్పూన నుప్పరం
బప్పళింగెడు వంకకొప్పుచొప్పు
చిత్రవిచిత్రమౌ చిత్రంపు బొమ్మల
గులుకు చక్కనిగుళ్లు గోపురములు
నవ్వుతో సమానమై యలరారుగాంగధా
రాముఖ్యసకలధారాజలంబు
తే. నెంతముచ్చటపడి సృజియించినావొ
యిల్లుచెడగొట్టుకొనకు నన్నేవినయ్య
ఘనతురుష్కుల బడగొట్ట మనసుబెట్టు ॥ వైరి ॥ 12

సీ. యవనధాటికి భయమందియే కాబోలు,
నక్కజంబుగ గొండ యెక్కినావు,
ఖానుల కడలియే కాబోలు, సంపూర్ణ
పౌరుషంబున గత్తిబట్టవైతి
నఖిలపాశ్చాత్యుల నలమలేకయెపోలు
తాపసగతి జడదాల్చినావు.
మ్లేచ్ఛనాయకబలాలికిజంకి కాబోలు
మిక్కిలి గంధంబు మెత్తినావు

తే. గట్టిగా నీవు తురకలమట్టకుండ
నవవరాహాకృతి ధరించినావు సామి
వలదునిందలబడ తురుష్కుల వధింపు, వైరి. 13

సీ. పటుతర స్తంభంబు పటపటబ్రద్దలు
గాజనించిన నీయఖండ మహిమ
చటులతరంబుగా చెటపెటదంష్ట్రిలు
కొఱుకుచు వచ్చునీ ఘోరవృత్తి
స్ఫుట తరోద్భటవృత్తి జిటచిటధ్వని మీరు
నీ నిటలాక్షు వహ్నిక్రమంబు
కుటిల నఖంబుల సొటసొట నెత్తురు
సింద రక్కసిరొమ్ము జించు కినుక
తే. యెందుబోయెనో నేడు మహీజనంబు
గుంద యౌద్ధత్యమున వచ్చు ఘోర యవన
బృందములయందు జూపుభీకరగతి ॥ వైరి ॥ 14

సీ. నట్టువల్ ద్రొక్కగా నవయామునీయ కా
లంబుగాదు రణస్థలంబుగాని
కొట్టితోలగ నీకు గోవృషభంబుల
బాజుగాదు గుఱ్ఱాల పౌజుగాని
పట్టి చూడగ నీకు పసిగాపు జెలుల పా
లిండ్లుగావు ఫిరంగిగుండ్లుగాని
ముట్టి ముక్కలుసేయ మురిసిన యర్జున
తరులుగా వరివీర తరులుగాని
తే. యవన బలములు తోడ బోరాడవీవు
కూరుడౌ జరాసంధుండు చుట్టికొనిన
నాటి తీరయ్యె మేల్నీకు నవ్వుగాదు ॥ వైరి ॥ 15

సీ. కౌంతల జెఱబట్ట గనుగొను చుంటివి
పాంచాలివెత యెట్లు నాపినావు
గోవధసేయ గన్గొనుచుంటి విప్పుడు
కరుణతో గరినెట్లు కాచినావొ
ద్విజులు బాధలుపడ తిలకించుచుంటివి
భువి గుచేలుని నెట్లు ప్రోచినావొ
సత్ప్రభు రాజ్యనాశనమొంద గంటివి
ధ్రువుని కెట్లిచ్చితో దొడ్డపదవి
తే. దుష్టశిక్షణ మొనరించి శిష్టరక్ష
చేయకుండిన పూర్వప్రసిద్ధి జెడును
ఆర్తరక్షణ బిరుదంబు హానిజెందు ॥ వైరి ॥ 16

సీ. సముదగ్రమగు సముద్రముజొచ్చి యీదు టొ
కొండ నెత్తినిబెట్టుకొంటి యొక్క
ధారుణీస్థ లిద్రవ్వితల నెత్తుకొంటయో
గొబ్బున సింగంపుబొబ్బ యిడుటొ
యడు గిడి త్రైలోక్యమాక్రమించుట యొక్క
వేయిచేతులవాని వేయుటొక్క
యొక శరాగ్రమ్మున నురధి నింకించుటొ
కరిపురంబెల్ల చెగట్చుటొక్క
తే. కరుణ జగముల బ్రోచుటో తురగమెక్కి
ఘనరిపుల గొట్టుటో తురుష్క వధయెంత
కొండయెక్కుదు బ్రతిమాలుకొనిన కొలది ॥ వైరి ॥ 17

సీ. కుఱుపాలు ద్రొద్దునగ్రోలక నొక క్షణ
మైన దాళవుగదా యాకటికిని
బాగుగా మెయి మలాకీగంధమలదక
నింపు పుట్టదుగదా యెప్పటికిని
తనువునిండగ ధగద్ధగిత పట్టాంబరం
బవధరింపక మానవహరహంబు
నాటపాటలు మొదలగు వినోదంబుల
నుబుసు బుచ్చుచుగాని యుండలేవు
తే. భక్తులెల్లరు దుర్మార్గ పరతురుష్క
రాజిచే బొందిరిదె పడరానిపాట్లు
భోగరాగంబు లిక నీకు బొసగుటెట్లు ॥ వైరి ॥ 18

సీ. పుట్టినప్పుడు పీక బోకార్చితివి భళీ
పూతనాఖ్యోపేత యాతుధాని
బుడమిపై కదుతప్పటడు గిడునప్పుడు
బండిరక్కసు మేను చెండినావు
ఆటప్రాయమున తృణావర్త బకధేను
కాదిదైత్యకులంబు నణచినావు
యౌవనంబున నృశంసావతంసక కంసు
విధ్వంసనరిరంసు వెలసినావు
తే. భూసురుల బ్రోవవేమి మహాసురారి
యిప్పుడేటికి ద్రుంపవేండ్లెగసనైన
బుద్ధిదిగసనవచ్చెనో పోమతేమి ॥ వైరి ॥ 19

సీ. ఎలమితో సోమయాజుల పెద్దఝూరీలు
గుడిగుడీలుగ జేసికొనెడువారు
యజ్ఞవాటికలలో నగ్నిహోత్రంబుల
ధూమపానముజేసి త్రుళ్లువారు

యాగపాత్రలుదెచ్చి హౌసుగావడిలుడి
కీచిప్పలుగజేసి కేరువారు
స్రుక్స్రువముఖ్యదారుమయోప కరణముల్
గొనివంటపొయి నిడుకొనెడువారు
తే. నగుచు యవనులు విప్రులదెగడుచుండ
సవనభోక్తవు నీ విట్లు సైపదగునె
తినదినగ గారెలైనను కనరువేయు ॥ వైరి ॥ 20

సీ. చింపికుళాయైన శిరమునుదాలిచి
దివ్యకిరీటంబుదీసిదాచు
వనమాలికయచాలు వక్షంబున ధరింప
గౌస్తుభరత్నంబు గట్టిసేయు
పూడకుండగ జెవిపుడకైన నిడుకొని
మకరకుండలములు మాటుసేయు
కటిధగద్ధగితమౌకనకచేలంచేల
మొలచుట్టుమొకపాటి ముతుకగుడ్డ
తే. దొడ్డసరకులు తురకలు దోచుకొనిన
గష్టమా కొనివేళ జగత్కుటుంబి
నీవువేషంబుచెడిన నీకెట్లుగడుచు ॥ వైరి ॥ 21

సీ. నామొఱాలింపవు నారదగానంబు
వినుచుంటివో వేడ్కవీనులలర
గరుణజూడవుమమ్ము గమలామహాదేవి
కన్నులుమూసెనో కౌతుకమున
మముబ్రోవరావేమి కమలభవాదులు
భక్తితోబాదముల్ పట్టుకొనిరో
ఆదరకలన మాటాడవు భూనీళ
లలరగా ముచ్చటలాడుచుంద్రో
తే. యిట్టులున్ననసాథలకేది దిక్కు
సమయమాయిదికేళికౌసౌఖ్యమునకు
దుష్టులవధించిప్రోవు సాధువులనెల్ల ॥ వైరి ॥ 22

సీ. పాలీయవచ్చిన భామిని ప్రాణంబు
లపహరించి చెలంగినట్లుగాదు
యాగోత్సవంబున కలిమోదమున బిల్వ
నపుడు మామనుద్రుంచినట్లుగాదు
చేతగాకొక నరుచేత జుట్టంబుల
నందర జంపించినట్లుగాదు
తుంగ గల్పించి యుత్తుంగవంశద్రోహ
మాచరించి చెలంగునట్లుగాదు
తే. పరబలంబిది నీప్రజ్ఞ పనికిరాదు
లెమ్మికనుమీనమేషములెక్కయిడక
చొరవతురకలగొట్టగా జుక్క లెదురె ॥ వైరి ॥ 23

సీ. అవని మూడడుగు లిమ్మని వేడనిచ్చిన
బలినణంచినదేమి ప్రాభవంబు
ఇన కుమారుని మది కిచ్ఛకంబుగ బొంచి
వాలిని జంపుటే వీలు నీకు
గడు కౌలయవనున కడలి యాముచుకుంద
పాలి కేతెంచుటే పౌరుషంబు
భువి జరాసంధుతో బోరాడగాలేక
ద్వారక జేరుటే ధైర్యవృత్తి
తే. యౌర నిజమాడ నిష్ఠురం బౌనటంద్రు
కాక రోషంబు గలిగిన గఠినయవన
సేననిర్జించి యీయాంధ్రసృష్టి నిల్పు ॥ వైరి ॥ 24

సీ. నీకు 'హుకాం పకడ్డోరె' గద్దాయని
యా హింతాగ్నుల నెత్తుల ణచకుండ
'పాము దోనేకు తుం పాని లాకే' యని
తివిరిశ్రోత్రియుల మర్దింపకుండ
'ఘాసులాకే అరేగాండూ' యనుచు శిష్ట
తతులపైబడి వశి దన్నకుండ
'కులితీ పకావురే జలిదీ' యటంచు మా
ధ్వుల మెడ వడిబట్టి త్రోయకుండ
తే. బహుళహాలామదావిల పరుషయవన
రాజినిర్జింపు నీవంటి ప్రభువుగల్గ
బ్రాహ్మణుల కిన్నిపాట్లు రారాదు గాద ॥ వైరి ॥ 25

సీ. అగ్రజపీడితుండైన విభీషణు
కీవి మున్ దయ జూచినావుగావో
అలముని భీతుడౌనంబరీషుని యార్త
నాదంబు మున్ను విన్నావుగావో
బహు బాధితుండైన ప్రహ్లాదునకును ము
న్నీవు ప్రత్యక్షమైనావు కావో
ధ్రువముఖ్యులైన భక్తులనెల్ల మున్ను సం
తసమున రక్షించినావు గావో
తే. నాటి మదిలేదొ కరుణ ననునీవు వినవు
రావుబ్రోవవు వేగపురాణ పురుష
తాత తాతవు ముదిమది దప్పినావొ ॥ వైరి ॥ 26

సీ. గ్రామంబులన్నియు గాల్చి దీపారాధ
నలు చేసి రర యానందముగను
వడిసాధు జనుల సర్వస్వమ్ముగొని శత
గోపంబు బెట్టిరి గురుతరముగ
పటఘటాదులు పోవ బ్రతిమాలువారికే
మియ్యక ఘంట వాయించి రహహ
పెద్దల కడ దుడ్డుపెట్టి ప్రసాదంబు
వడ్డించి తగపరవశుల జేసి
తే. రవుర యవనార్చకులు నీకు నాప్తులైరి
భూసురులు సేయుపూజలు పొసగవొక్కొ
అకటయిది యేమి పాపమునకు వెఱువవు ॥వైరి॥ 27

సీ. వాసవ పిడుగుల వానకు వెఱవవు
కడు ఫిరంగి గుండ్ల కడల నేల
వెఱవవు భీష్మాది భీష్మబాణాలికి
బాణాలకేటికి భయపడంగ
దవ వహ్ని దిగ్రమింగితివిగాని జంకవు
భయమేల యీయరబ్బులకు నీకు
గణియింప కధిక రాక్షసుల శిక్షించితే
మ్లేచ్ఛుల నణుచుటే లెక్కనీకు.
తే. నీ కలమి నీవెఱుంగవుగాక లోక
కర్తవగు నీకొకయసాధ్య కార్యమేది
పామరులు నవ్వకుండగ బరులదఱుము ॥ వైరి ॥ 28

సీ. సమధికప్రేమచే శబరియెంగిలిజేసి
యొసగినపండ్లెల్ల మెసగిమెసగి
చెలగి కుచేలుండు జీర్ణచేలంబున
బొదవు ముక్కటుకులు బొక్కిబొక్కి
వనములో బాంచాలి వండిన శాకభాం
డములోని బలుసాకు నమలినమలి
పొంచి యాదుగ్గన బోయనిపోటిలో
కొట్టగింజలు కొన్నికొఱికికొఱికి
తే. పొందితిప్పుడు భక్తుల పుణ్యమునను
భోగమోయప్ప యాతిప్పబోర్లపడిన
యేమితినియెద పీరులయుద్వృత్తి నడపు ॥వైరి॥ 29

సీ. తనుదానె కౌగిలించెను నిన్ను రుక్మిణి
యలసత్యయును పొలయలుకమానె
క్షణమైన బాయరు జాంబవతీదేవి
మేను మేనదియించె మిత్రవింద
భద్రయు భవదూరు భద్రధపీఠిక నెక్కె
వదలకుండెనుదంత వామకరము
కాళింది నిజపాదకమల మొత్తుచునుండె
లక్షణమెయి తీగెలాగుపెనగె
తే. రాగనోపవొ పాశ్చాత్యరాడ్బలంబు
సాధుతతిగొట్టి దోచగాచకితులయిరి
తుదిపనికి వచ్చెనే తురకగుద్దు ॥ వైరి ॥ 30

సీ. తపనీయ కశిపుండు దండించు తరువాత
కాని ప్రహ్లాదుని గావలేదు
కురురాజు పాంచాలి కొప్పుపట్టీడిపిం
చిన వెన్కగాని రక్షింపలేదు
కరిరాజు మొసలిచే గడుకష్టపడిన పి
మ్మటగాని వేంచేశి మనుపలేదు
పాండవుల్బాధల బడినయనంతరం
బునగాని సిరులిచ్చి ప్రోవలేదు
తే. భక్తులిప్పుడు కొన్నియాపదలబడక
ముందుపోషింపనట్లయా కొందఱికిని
మునుశిశువు నేడిపింపకముద్దురాదు ॥ వైరి ॥ 31

సీ. జడవిప్పిజులపాలు సవరింపు మిరువంక
బలుకిటికీదారు సాగజుట్టు
బొట్టునెన్నుదుటుపై బొత్తిగా దుడుచుకో
పోగులూడ్చుము చెవు ల్బ్రూడవిడువు
వడిగనంగీయిజార్దొడుగు దట్టుజుట్టు
కైజారుదోపు డాల్కత్తిబట్టి
బీబినాంచారిని బిలిపింపువేగమే
తుదకభ్యసింపు మీతురకభాష
తే. శక్తిలేకున్ననిట్టి వేషంబుపూను
మన్నసరి లోకవంద్యుడవైననీవు
నీచులకును సలాంసేయనే సహింప ॥ వైరి॥ 32

సీ. గోవర్ధన నగంబు గొడుగుగాబట్టిన
నాడుకేలుననొప్పి నాటెనొక్కొ
సరిదెబ్బలాడుచో జాంబవంతునిగ్రుద్దు
కోరెక్కలో గుట్లుపోరెనొక్కొ
నరుని సారథివైననాడు భీష్మునిచేతి
కఱకుటమ్ముల బొమ్మ కవిసెనొక్కొ
దుగ్గనబోయని తూపునాటినప్రక్క
గాయమిప్పటికి బోదాయెనొక్కొ

తే. యొక్కటయవనరాత్మైన జక్కజేసి
యొక్కనాప నెందుచేత నీ వోపలేవు
పేదపుండెల్ల బయలను బెట్టవలయు ॥ వైరి ॥ 33

సీ. కనిపించు కోవుగా ఖలులు మార్గస్థుల
గొంకక ముక్కులు గోయునపుడు
ఆలకింపవుగదా యయ్యయో ప్రజఘోష
ధూర్తులు వడినిళ్లు దోచునపుడు
జాలిగాదాయెగా చటుల తురుష్కులు
భామినులను చెఱపట్టినపుడు
అలుక రాదాయెగా యవనులు సత్ప్రభు
వసుమతి ముట్టుకోవచ్చునపుడు
తే. మంకుతనమేమి మాతండ్రి మఱచినాడ
మానునే గొల్లపాల్ ద్రావ మందబుద్ధి
దేవకీ దేవిపాల్ ద్రావ దెలివిరాద ॥ వైరి ॥ 34

సీ. అల విప్రభార్యయౌనదితి పాల్ ద్రావుట
బలియాచనావృత్తి సాదుకొనియె
క్షత్రియ కన్యయౌ కౌసల్య పాల్ ద్రావ
రావణాదులద్రుంచి ప్రబలినావు
గొల్లయౌ నందుని కులసతి పాల్ ద్రావ
బసుల గాచెడుబుద్ధి పట్టువడియె
నిసుమంత విసపురక్కసి పాలు చవిచూడ
గాబోలు మాపట్ల కఠినవృత్తి
తే. పాలకాగ్రణి యైన గోపాలబాల
పాల బుద్ధులు మాని మాపాలగలిగి
పాలన మొనర్పవయ్య కృపాలవాల ॥ వైరి ॥ 35

సీ. ‘బేగి అరే అరబ్బీ పడోరె’ యని
బోడి సన్యాసుల బొడుచువారు
‘మత్రఖో మూపరు మాటి’ యనుచు వైష్ణ
వుల బొట్లుదుడువగ బోవువారు
‘పత్తరు కాయకు బందియారె చోడు
దే వ’ ని శైవుల దిట్టువారు
‘కాల టీకాతూ నికాల్దేవ’ టంచు మా
ధ్వుల బ్రల్లదములాడి త్రోయువారు
తే. వైరి యవనులు మిమ్ము నిట్లడల జేయ
నట్టివాండ్రకు ద్విజులెంత యౌగద గుడి
మ్రింగువానికి లింగ మూర్బిండి వడెము ॥ వైరి ॥ 36

సీ. విషవహ్ని బ్రజకెల్ల వెతజేయు కాళియు
పడగలు వడిద్రొక్కు పటిమయేది
వడిగ బిడౌజుండు పిడుగులు వర్షింప
శైల మెత్తిననాటి శక్తియేది
దుర్యోధనాదులు దొరలించుకొను వేళ
విశ్వరూపము జూపు వింతయేది
మురనరకాది ముష్కర దుష్కరాదుల
మర్దించి చెలగు నీమహిమయేది
తే. యిట్లు ఖలులేచ దీనుల నెన్నటికిని
గరుణ జూచెదు కలవాడు గాదెదీయు
దనుక బీదల ప్రాణముల్ తాళుటెట్లు ॥ వైరి ॥ 37

సీ. ఆభీరగృహములు నార గాగిన పాల
మీగడ ల్వడి దిగమ్రింగగలవు
తల్లియిచ్చిన చల్దితగ బ్రహ్మవచ్చిన
వెనుక జూడక వేగవిసరగలవు
రాధికా మధురాధరామృతధారలు
గుటుకు గుటుక్కన గ్రోలగలవు
భక్తులెల్లరు దిరుపణ్యారము లొసంగ
జెలగి లోలోన భక్షింపగలవు
తే. గాని యవనులపై వడిబూనలేవు
కబళ మననోరు దెఱుతువు కళ్లెమన్న
మోముద్రిప్పు హయగ్రీవమూర్తి వహహ ॥ వైరి ॥ 38

సీ. అలవిభీషణుపల్కు లాదరించినవాడె
యతిదుష్టుడౌ రావణాసురుండు
వసుదేవ ముఖ్యులవరబోధ వినియెనే
దుండగీడైన కంసుండునాడు
విదురాదిబుధుల వివేకము ద్దెలిసెనే
క్రోధాత్ముడైన దుర్యోధనుండు
భీష్మాదులెంత చెప్పిన నిచ్చగించెనే
బాలిశుడగు శిశుపాలకుండు
తే. కొట్టకుండగ ధూర్తులవట్టిశాంతి
తాలిమేటికి తురకలు తరిమిరాగ
నొదిగిచూచెదు కవిబోయనుల్ల దిక్కు ॥ వైరి ॥ 39

సీ. నిదురించినావో నిర్నిద్ర భద్రాకార
కలితభోగీంద్ర భోగంబుమీద
శయనించినావో శైశవమూర్తితో బయః
పాథోధి పటువట పత్రసీమ

బవళించినావో శ్రీభామినీదోర్మూల
కూలంకష స్తన కుంభయుగళి
బడక గావించితో భక్తసమ్మాన్మన
స్సంకల్పితానల్పశయ్యయందు
తే. నిబిడపాశ్చాత్యభీతు వై నిఖిలజనులు
కలసి మొఱవెట్ట నీకెట్లు నిదురపట్టె
లెమ్ము నాసామి జాగేమి చిమ్మరిపుల ॥ వైరి ॥ 40

సీ. నినుబూజ గావింప ఘనవిప్రులేటికి
గోదువ గాకుండ సయ్యదు లెకలరు
వినుతింపశాస్త్రజ్ఞ విద్వాంసులేటికి
వీలుగామించు మౌల్వీలెకలరు
ఆత్మకీర్తనజేయ హరిభక్తులేటికి
గేకలువేయ పకీర్లుకలరు
పూతాత్ములగు నను స్నాతలు నీకేల
తఱుచుగా పీరుజాదాలె కలరు
తే. వట్టియాసల నిటు మెడవట్టి త్రోయ
చూరుపట్టుకొ వ్రేళ్లాడి నారమిట్టి
ముచ్చటకె నీవు పశ్చిమముఖుడవౌట ॥ వైరి ॥ 41

సీ. జయవిజయీభవ జగదావనాసక్త
జయవిజయీభవ శౌర్యయుక్త
జయవిజయీభవ శాశ్వతకళ్యాణ
జయవిజయీభవ నయధురీణ
జయవిజయీభవ సర్వంకషప్రజ్ఞ
జయవిజయీభవ సన్మనోజ్ఞ
జయవిజయీభవ సాధుజనాధార
జయవిజయీభవ భయవిదూర
తే. యనుచు జయవాక్యముల జనుల్వినుతిసేయ
జక్రహస్తుడవై రిపుక్షయ మొనర్చి
ధరణిబాలింపు మాచంద్రతారకముగ ॥ వైరి ॥ 42

సీ. చాటకపో జామీ చాల బ్రోవక యున్న
నాటి వ్రేపల్లెలో బోటిమాట
ప్రకటింతు జామి మమ్ము రక్షింపకుండిన
దగగొల్ల చెలులవస్త్రముల మాట
దాచనుజామీ మమ్ముదరి జేర్పకుండిన
గొంకక మధురలో కుబ్జమాట
బైటబెట్టెద జామీపాలింపకుండిన
గాలయవను నాటికౌని మాట
తే. మర్మమెఱిగినవారితో మానువాదు
బైసిపోగొట్టుకోకు మాపాలగలిగి
సాధురక్షణదుష్టశిక్షణ మొనర్పు ॥ వైరి ॥ 43

సీ. ఖల పదార్థమునందు నిలయ మొందితి వంటి
నల వెన్న దొంగిలి వనుట లేదు
లక్ష్మియా రుక్మిణీలలన గూడితివంటి
నలరాధ మరగితి వనుట లేదు
అవని బాలింపగా నవతరించితి వంటి
పశుపాలకుడవని పలుక లేదు
దుష్టులౌ రాజదైత్యుల హరించి వంటి
నల నరసారధి వనుట లేదు.
తే. అయ్యయొద గాడ నామాటలనకమున్నె
ఖలుల వధియించి నీసిగ్గు నిలుపుకొమ్ము
పరులు నవ్వగ నపకీర్తిపాలుగాక ॥ వైరి ॥ 44

సీ. గ్రామదాహక కర్మగతి మానుపుమటన్న
వెసనదేమఱియు గావింపెదీవు
పథికుల దోపించు పగమానుపుమటన్న
వెసనదేమఱియు గావించెదీవు
చెఱలు జాఱలునట్టు నేగి మాన్పుమటన్న
వెసనదే మఱియు గావించుదీవు
బహుసస్యనాశనార్భటి మానుపుమటన్న
వెసనదే మఱియు గావించెదవు
తే. వేడుకొనుకొద్ది లావాయె వెఱ్ఱివాడ
యోడముంచకుమనురీతి యొనరె మాకు
బుద్ధిదెచ్చుకో యవనుల పొంకమణచు ॥ వైరి ॥ 45

సీ. మామిడి చిగురు సొంపేమి లక్ష్యంబన
కరచరణాంబుజ కాంతి వెలుగ
గలకలనవ్వు చక్కని ముద్దు నెమ్మోము
పద్మ సౌభాగ్యంబు బరిహసింప
వెలి దమ్మిరేకుల వెలవెలబోజేయు
సోగ కన్నులచూపు చోద్యపఱుప
నిద్దంపునును జెక్కుటద్దంబులందుల
మొలక నవ్వుల తేట ముద్దుగులుక
తే. నపుడుబుట్టిన పసిబిడ్డ డనగ బాల
కడలి మఱ్ఱాకుపైబండి కరుణ జగము
బ్రోతువట మమ్ముగావ విప్పాడదియేమి ॥ వైరి ॥ 46

సీ. ప్రథమమిపై నడుగిడి నడువ నేరని వారి
తీవ్రత బరువు లెత్తించినావు
పైమీది దుప్పటి బరువను వారిచే
మించైన మూట మోయించినావు
గడపదాటని కుల గాంతామణుల పృథ్వి
నెల్లెడ గలయ ద్రిప్పించినావు
షడ్రసోపేతాన్న సంభోక్తృ జనపరం
పర బలుసాకు పాల్పఱచినావు.
తే. ఘటిత యఘటనఘటనప్రభావ మెల్ల
దీనజనులందె చూపితి వెలసి వచ్చె
నయ్య సామెల్లనింట నే యన్నమాట॥ వైరి ॥ 47

సీ. భవదీయముఖభవ బ్రాహ్మణోత్తములకా ?
యవనులచేత నాయాసపడుట
భవదీయ బాహుసంభవ రాజవరులకా ?
మ్లేచ్ఛనాథుల గెల్వలేక యుంట
భవదూరుసంభవ బహువైశ్యకోటికా ?
తురకలచే నిట్లు దోపుబడుట
భవదీయ పాదసంభవ శూద్ర జనులకౌ ?
విమతులౌ తురకల వెట్టిచేత
తే. మాకు జెప్పను మెట్టైన మంచిదిగద
లోకకర్తకు నపకీర్తి నీకువచ్చు
వలదు నాయన్న యికనైన ఖలులనణచు ॥ వైరి ॥ 48

సీ. రాఘవ మముబ్రోవ రావయ్య ఖగయాన
రాకున్న మాదశరథుని యాన
శీఘ్రంబు మమ్ము రక్షింపు శేషశయాన
జాగు చేసినను గౌసల్యయాన
మది కఠినత మాని మనుపుము మాయాన
మనుపకున్న వశిష్ఠమౌనియాన
పాలింపు మమ్మునీ పరమసత్కృపయాన
పాలింపకున్న శ్రీభామయాన
తే. యానబూన సమర్థుడ వఖిలజగము
నానదప్పక పోషింపుమా నతారి
తగవుదప్పి నటింపగా ధర్మమగునె ॥ వైరి ॥ 49

సీ. అరుల గొట్టకసింహగిరి గుహదాగిన
నవనిని నే బిఱికివాడందురయ్య
నీవు రక్షింపక నీలాద్రి కేగిన
నవనినిన్నొండివాడందురయ్య
పోషింపగాకాక శేషాద్రి కేగిన
నతిలోభివనుచు నిన్నందురయ్య
తగనాదరింప కంతర్వేది కేగిన
నత్యుగ్రుడంచు నిన్నందురయ్య
తే. నాథ! యిటులోక నటనం బొనర్చునీకు
నహహానిందలు వచ్చునునదియు విడచి
యొడ్డుకొనబోకు వెసబ్రోవు ముర్విజనుల ॥ వైరి ॥ 50

సీ. అరిసైన్యధూళి సూర్యాక్రాంతమైమించె
నికనేమిదయజూచెదవు మమ్ము
పరభేరిబాంకృతు ల్వగలించె దిశలనిం
కేమి నామొఱవినియెదవు నీవు
ధరశత్రుహరిఖురీదళితమయ్యెనికేమి
వచ్చెదవయ్య ప్రోవంగమమ్ము
వైరి తేజము శిఖివారగా నింకేమి
మొగమున జూచెదు జగతిజనుల
తే. నీపయికివచ్చునప్పుడు నీవెఱుంగ
వేమి మసలకుమింక దిక్కేది మాకు
జాగరూకుడవై రిపుతక్షయమొనర్చు ॥ వైరి ॥ 51

సీ. ప్రజలెల్ల విసికిరి పాశ్చాత్యరాట్చమూ
భీతులై మిమ్ముల బిలిచిపిలిచి
జనులువేసారిరి సమదతురుష్కుల
వెతలచే మిమ్ముల వేడివేడి
నరులెల్లస్రుక్కిరి నానాయవనహృత
ముఖ్యార్థులై మిమ్ము మ్రొక్కిమ్రొక్కి
ప్రాణిసంతతి భంగపడియె ఖానులు సేయు
దరిలేని వెతమిమ్ము దలచితలచి
తే. యిందుగలడందు లేడను సందియంబు
జెందవలదన వేదవాగ్బృందమెల్ల
నెందువెదకిన గానరావేమి యిపుడు ॥ వైరి ॥ 52

సీ. బహుఫణాదీప్తుడౌ ఫణిరాజుపై బంపి
గాలివారకయుండ గాచెదీవు
వరగరుద్విస్ఫురద్గరుడునిపై జెంది
చిరసుఖగతుల రక్షించెదీవు
వేత్రాధిగతజగద్విత్తతివిష్వక్సేను
దరిజేర్చిబిలయుక్తిదనిపెదీవు
ఘనభుజాబలవంతు హనుమంతు నెదజేరి
యెలిమిబ్రహ్మానంద మిచ్చెదీవు

తే. పోసఁగ నీరీతి దలపోయ పోడుగుచేతి
వాని పణ్యారమాయెగాదీనపాల
పృధుబిరుదలీల యే మూలఁ బెట్టినావు. ॥ వైరి ॥ 53

సీ. మా మొఖాసాకు గ్రామంబు లిమ్మనలేదు
కొంపలు గాల్పింప కూడదంటి
గరి హయాదులమేము గాంక్షింపగాలేదు
గోవధమాన్పించి బ్రోవుమంటి
మాకు మిమ్ములను సామ్రాజ్యమిమ్మనలేదు
జనులను దోపింప జనదటంటి
స్వామి మాకొఅకేమి కామింపగాలేదు
క్షితిలోనప్రజల రక్షింపమంటి
తే. జెలగి నీపద సేవలుజేయుమాకు
వేఱెకోరిక లేటికి వెన్నగలుగ
నహహ నేటికి నేతికినంగలార్ప ॥ వైరి ॥ 54

సీ. భక్తసంరక్ష కృపాపర జలజాక్ష
నరహరి గోవిందహరి ముకుంద
సంసార తారక సజ్జనాధారక
సత్యసంకల్ప శేషాహితల్ప
నీలాంబుదశ్యామ నిఖిల దైవలలామ
సర్వపాపవినాశ జగదధీశ
శ్రీరమానాయక శ్రితఫలదాయక
శృంగార దరహాస చిద్విలాస.
తే. భవదచలపాదగతులైరి యవనులయయొ
అలుకమానక తరుము వాంఛ్రదండు నికయు
నందకుండిన గాల్బట్టుకుందురయ్య ॥ వైరి ॥ 55

సీ. దశ కంఠకంఠ మర్దన దుర్దమాటోప
రామనామకమా ఫిరంగిదెబ్బ
తతమేఘనాధ భేదకమో లక్ష్మణ
ప్రకటనామకమా ఫిరంగిదెబ్బ
ఖర హిరణ్యాక్ష శిక్షురాక్ష నిజన్పహ
ర్యక్ష నామకమా ఫిరంగిదెబ్బ
కుంభినీభరణ విజృంభణ శ్రీకూర్మ
రమ్య నామకమా ఫిరంగిదెబ్బ
తే. తగిలి వచ్చియు జావక ధరణిదిరిగె
యవనబలము సుదర్శనాహతమహోగ్ర
రాహువననట్లు గాకుండ రహిజయింపు ॥ వైరి ॥ 56

సీ. గ్రామముల్ నిర్ధూమధామము లాయెను
సస్యంబులెల్ల నాశనము జెందె
దొడ్లలో శాకముల్ దుంపశుద్ధిగ బోయె
దోచిరి సర్వంబు గోచి దక్క
చెట్టొకపిట్టయై చెదరిరి దిక్కుల
బలువెత బడరానిపాట్లు బడిరి
యన్నమందరకును నమృతోపమం బయ్యె
వరుసగా నటమీద నానలేరు
తే. ప్రజలు పసతీఱెనిక మొదల్పదిలమయ్యె
దరిదరికి వచ్చెనిదె మెండు తురకదండు
చిత్తమును జూచుకోవయ్య శీఘ్రబుద్ధి ॥ వైరి ॥ 57

సీ. శ్రీదేవి మఱి తను జేరరానీదని
భూదేవి వదలకపోడివె ననగ
మోక్షధనంబని మునులు మహాపేక్ష
చేతినిక్షేపంబు జేసిరనగ
భక్తాగ్ర గణ్యుడౌ బలిపూజ సేయగా
బలి పద్మమునుండి వెలసెననగ
బ్రహ్మాది హృదయసారసములతోడ దా
గుడుమూత లాడుచుండెడు ననంగ.
తే. ధరణి గుప్తములయిన పాదములతోడ
బాఱిపోలేవుగద యేది బ్రతుకుదోవ
పౌరుషము చాలదు తురుష్కబలము ద్రుంప ॥ వైరి ॥ 58

సీ. నిఖిల విశ్వంబును నీయందణగియుండు
విశ్వంబులో నీవు వెలసినావు
విశ్వరూపకుడవు విశ్వమయుండవు
విశ్వసాక్షివి విశ్వవిభుడవీవు
విశ్వసర్గస్థితి విదళనకరుడవు
విశ్వంబునకు నీవు వేరుకాదు
కినుక విశ్వద్రోహ మొనరించుదుష్టుల
శిక్షించి ప్రజల రక్షింపవేమి
తే. యింతబలిమాల మీకేల యెట్టులైన
గాని శుభకంద కందకులేని దూల
బచ్చలికి నేలగల్గునో పరమపురుష ॥ వై ॥ 59

సీ. ఉరమున శ్రీదేవి యొఱపైన మెఱుపుగా
గంభీరవాగ్ధార గర్జితముగ
హారమౌక్తికకళలల వడగండ్లుగా
భ్రూలత హరిచాపలీల మెరయ

కోరికఁ దత్తమయూరముల్ నటియింప
దీనచాతకపంక్తి తృప్తిజెంద
దమవదనప్రభ దశదిశల్ నిండగా
పృథివీస్థలిని కృపావృష్టినించి
తే. సత్ప్రజాసస్య సంరక్ష సలుపనిదియె
సమయమోయయ్య యికహానుజాగుసేయ
నన్నుగన్నయ్యరక్షింపు నల్లనయ్య ॥ వైరి ॥ 60

సీ. నిడుదకడానిశా ల్నడుమున బిగియించి
తీరైన గండపెండేరమూని
రమణీయమణి శిరస్త్రాణమూదలబూని
స్ఫుటవజ్రమయమైన జోడుదొడగి
తూణంబు లిరువంక తోరణంబుగగట్టి
విలసితశరమైన విల్లుబట్టి
పరవైరిహరమైన తరవారి ధరియించి
దాపల చికిలి కటారిచెక్కి
తే. రామవేషంబుతో సుమిత్రాసుతుండు
నీవు రణరంగమున నిల్చి నిబిడశత్రు
జాలముల నేల పాల్సేయులీల నెఱపు ॥ వైరి ॥ 61

సీ. గాధేయయజ్ఞవిఘ్నకరాసురావళి
జక్కజేసినయట్టి శౌర్యనిధివి
వరవీరభీకర పరశురాముని పరా
క్రమము బెండుగజేయు ఘనభుజుడవు
పదునాల్గువేల దుర్మదరాక్షసులతోడ
ఖరునిమర్దించిన వరబలుడవు
బంతులాడినరీతి పంక్తికంఠుని తల
లండించు చండప్రచండరుచివి
తే. నీకు నొకదొడ్డకార్యంబె నీచయవన
సేననిర్జించు పనిప్రజల్చెసికొనిన
కర్మమున నీదుచిత్తంబు కరగదాయె ॥ వైరి ॥ 62

సీ. కోటిసూర్యోజ్జ్వలకోటీరమణులతో
రమణీయమణికుండలములతోడ
శంఖచక్రగదాసి శార్ఙ్గాయుధములతో
బ్రస్తుతప్రభ కౌస్తుభంబుతోడ
వలిపెబంగరునల్లువలె వాటునీటుతో
బొక్కిలితామర పువ్వుతోడ
గంగను గన్నచక్కని పదాబ్జములతో
మిసిమి చామనచాయ మేనితోడ
తే. బక్కగుఱ్ఱంబుమీదను నెక్కినాదు
మ్రొక్కుగైకొని శౌర్యంబు పిక్కటిల్ల
నొక్కటయవనరాట్సేన జక్కసేయు ॥ వైరి ॥ 63

సీ. దండంబు నీకు నుద్దండ తేజశ్చంద్ర
జోహారుభక్త దుర్మోహనాశ
మ్రొక్కెదగొను జలముక్కాయరుక్కాంత
వందనంబిదె చిదానందకంద
నుతిజేతు శతధృతిస్తుతియుతోన్నీతచర్య
ప్రణుతిజేసెదముని ప్రణుతచరణ
సాష్టంగమిదె నీకు సాష్టాపదాంబర
కేలుమోడ్చెదజగత్కేళిలోల
తే. వలదువలదు పరాకుభావమున నీకు
దీనజనుల కృపబ్రోవదిక్కునీవ
దుష్టుల వధించి పోషింపు శిష్టజనుల ॥ వైరి ॥ 64

సీ. గరుడాచలంబుపై గడకతో వసియించి
సత్యభామా తటిచ్ఛాయనలరి
వరచాప మనియెడి హరిచాప మమరించి
వివిధభక్తుల గృపావృష్టి ముంచి
అమర మయూరనారము మోదమందించి
దీన చాతకముల దృప్తినించి
క్షత్ర కన్యాకామ సస్యము ల్పండించి
జగములు చల్లనై నెగడజేసి
తే. నవఘన స్ఫూర్తిచే మురనరకధేను
ఖరదవానల మార్చిన కడకనిపుడు
రిపుల శిక్షించి రక్షించు పృథివిజనుల ॥ వైరి ॥ 65

సీ. నీపాదరజమున నిమిషంబులోపల
బాపురే సతియయ్యె చాపఱాయి
నీబాహుబలమున నిలవక ప్రెల్లున
ముక్కంటి చాపంబు ముక్కలయ్యె
నీయాజ్ఞచే గిరుల్ నీటదెప్పన దేలె
వేడగ సముద్రంబు గట్టివడియె
నీప్రతాపాగ్నిచే నిఖిలరాక్షసకోటి
మాడి దోమలపోల్కి మడసిపోయె
తే. బాగులే యిట్టి నెరవైన ప్రాపుగల్గి
యల్పులకు లొంగి తిరుగలేమయ్య మేము
కర్మ మా మాకు గజమెక్కి కంతదూర ॥ వైరి ॥ 66

సీ. మున్ను తాటక ప్రాణముల్గొన్న బాణంబు
మెఱసి సుబాహు దున్మిన విశిఖము
మించివిరాధు ఖండించి ప్రహరంబు
ఖరదూషణాది సంహరణ శరము
మాయలమారీచు మర్మ మణంచినతూపు
ఘోర కబంధుని గూల్చుచిలుకు
వాలిని బలశాలి గూల నేసిన కోల
జలధి నింకించిన సాయకంబు
తే. రావణాది మహాసురరాజినణచు
చండ కాండంబు లేమాయె జటుల యవన
ఖండనము సేయ నియ్యంబకముల బిఱపు ॥ వై ॥ 67

సీ. ఖల హిరణ్యాక్షు ముఖ్యుల నెల్ల ఖండించి
దేవతాతతి బ్రోచు దివ్యమహిమ
రావణ కుంభకర్ణ ప్రముఖుల నెల్ల
గొట్టి మానుల బ్రోచు దిట్టతనము
శిశుపాలకాది దుశ్శీలుర బరిమార్చి
క్షితి దీనజనుల రక్షించు కడక
కంసాది దుష్ట విధ్వంసనం బొనరించి
ధరణిపాలించు నుదారకరుణ
తే. వినుటయే కాని కన్నుల గనుటలేదు
గంటిమిప్పుడు యవనుల గర్వమణచి
ప్రజల రక్షించు నీదుప్రభావ మెల్ల ॥ వైరి ॥ 68

సీ. కారుణ్యదృష్టిచే గనిమిమ్ము రక్షింప
నీరజేక్షణ నేడు నీవు బంప
బారసీకుల దండుపై గొండలోనుండి
గండుతుమ్మెదలు నుద్దండలీల
గల్పాంతమున మిన్నుగప్పి భీకరమైన
కాఱుమేఘంబులు గలిసినట్లు
డాకిభోరునరక్తధారలు గురియగా
గఱచి నెత్తురుపీల్చికండ లెల్ల
గీ. నూడిపడ నుక్కుమూతుల వాడిమెఱసి
చించిచెండాడి వధియించె జిత్రముగను
నొక్కొకని చుట్టుమట్టు బల్మిక్కుటముగ ॥ వైరి॥ 69

పద్యగీతము

అరులబరిమార్చివై శాఖపురసమీప
గిరిబిలంబునడాగి బంభరములెల్ల
ఆదిమొదలే తుమ్మెదల మెట్టయంద్రుదాని
వైరిహరరంహ సింహాద్రినారసింహ ॥ 70

సీ. జయమాయె యవనరాట్సంభ్రమము బాసె
భవదీయభాస్వత్ప్రభా బలమున
భువనజాతంబులు గెలుపుచే జెన్నొందె
దిక్చక్రములు చాల తెలివినొందె
కమలజాదులు నుతుల్గణన సేయని నీవు
లీలనామానవి చెల్లించినావు
బ్రహ్మాండభాండ సంహరణలీలాఘను
నిలనిన్ను మెచ్చియేమియ్యగలను
తే. తోచదిక నెట్టులిదనాకు దోచినట్టు
తులసిదళమొక్కటిత్తు సంతోషమొందు
మదియె యగణిత పూజగా నవధరింపు ॥ వైరి ॥ 71

సీ. అపరాధి నపరాధి నార్తరక్షణదీక్ష
యపరాధి నపరాధి నంబుజాక్ష
యపరాధి నపరాధి నద్భుత గుణధుర్య
యపరాధి నపరాధి నధికశౌర్య
యపరాధి నపరాధి నంభోధిగంభీర
యపరాధి నపరాధి నత్యుదార
యపరాధి నపరాధి నానందపరిపూర్ణ
యపరాధి నపరాధి నభ్రవర్ణ
తే. నేర్చినైనను మిక్కిలి నేరకైన
నిష్ఠురోక్తులు పల్కితి నిన్ను నాదు
తప్పుసైరించి దాసునిదయదలంపు ॥ వైరి ॥ 72

సీ. వీరాధివీరుడవై రాజిలెడునిన్ను
బిఱికివాడంటిని భీతిలేక
జగదేకవితరణాశ్రయ మూర్తివగునిన్ను
బహులోభివనుచును పలికినాడ
పరిపూర్ణకరుణాస్వభావుండవగునిన్ను
నిర్దయుండంచు నిందించినాడ
నద్భుతానంద కళ్యాణగుణుండవౌ
నినుగూర్చి పలికితి నిర్గుణుడని
తే. యలుక జనియించి దుష్టుల నణచుకొఱకు
బడుచుదనమున నిటులంటి భక్తవరద
మదపరాధ సహస్రములేమది క్షమింపు ॥ వైరి ॥ 73

సీ. పరమమోహాంధుడ చపలస్వభావుండ
దుశ్శీలపరుడను దుర్మదుండ
దుష్కామయుక్తుండ దుర్మార్గసక్తుండ
క్రోధాంతరంగుడ కుటిలమతిని

లోభినియింద్రియ లోలుండ జపలుడ
దంభవృత్తుండ మాత్సర్యయుతుడ
దుష్టుండ దుస్సంగదూష్యుండ శమదమ
హీనుడశౌర్య విధానపరుడ

తే. నైన శరణొందితిని నన్ను నాదరింపు
సజ్జనసక్తె మిగుల దుర్జనసక్తైన
సౌఖ్యమొసగదె కల్పవృక్షంబు నీడ ॥ వైరి ॥ 74

సీ. తే నమో రక్షిత దేవతాయా మహేంద్ర
సేవితాయ మునీంద్ర భావితాయ
తే నమో నిత్యసుధీరతాయ సుమేరు
ధీరతాయ యశుభవారణాయ
తే నమో నిర్జిత దీనతాయ భృతాప్త
మానవాయ దళితదానవాయ
తే నమో జ్ఞానసంధీహితాయ స్మరాయు
తాకృతాయ బుధోరరీ కృతాయ

తే. పాహి మాం పాహిమామన్యథాహినాస్తి
శరణ మరుణాబ్జ దృక్కోణకరుణ యనుచు
వందనము చేసి కొలుతు భావముననిన్ను ॥ వైరి ॥ 75

సీ. స్నాన సంధ్యానుష్ఠాన శక్తుడగాను
పరమ యోగాభ్యాస పరుడగాను
విమల దివ్యక్షేత్ర గమన దక్షుడగాను
ఘన వరదాన సంగతుడగాను
భవదీయ పదపద్మ భక్తియుక్తుడగాను
నిరుపమజ్ఞాన మానితుడగాను
పరమోపకార సంభరిత చిత్తుడగాను
శమదమ నిత్యనిశ్చలుడగాను

తే. వినుము దీనావన యనాథజనుడనయ్య
నేను మిక్కిలి తెలియనా నేరనయ్య
దేవ నిర్హేతు కృప నన్ను బ్రోవవయ్య ॥ వైరి ॥ 76

సీ. ధరణి గుప్తంబైన చరణయుగ్మముతోడ
నలరారు పక్కగాయంబు తోడ
రమణీయమైన వరాహాననముతోడ
ఘన తల ఫాలలోచనముతోడ
నిగనిగలాడు బల్నిడుప కొల్లడతోడ
నవ్యగోక్షీరవర్ణంబు తోడ
మైనిండ నలదిన మంచిగంధము తోడ
నమిత భక్తానుగ్రహంబు తోడ

తే. నఖిలలోకావనము సేయ నవతరించి
యున్నమిమ్ముల వినుతింపనోపలేరు
హిమకరకిరీటముఖులు నేనెంతవాడ ॥ వైరి ॥ 77

సీ. సోమకాభిఖ్యరక్షో నేత ధృతిచేత
నామ్నాయ జాతము లపహరించి
మధ్యేన దీనాథమగ్నుడై దాగిన
తతలు దునిమి వేదములు మఱల
ధాత కొసంగగాదలచి నీవల మత్స్య
మూర్తివౌటను దపస్ఫూర్తి వేళ
దొడరి ధీవరులు సద్గుణజాలముల నెంచి
నిలుపుదు రాత్మమందిరములందు

తే. గాన భక్తిరసపూరకలితలలిత
మామకీనమనస్సరో మహితుజేతు
శీఘ్రమిష్ట మొసంగ వేంచేయు మయ్య ॥ వైరి ॥ 78

సీ. చలువగా పన్నీట జలకంబు లొనరించి
విలువలేని కడాని వలువగట్టి
కలికి మానికముల గులుకు గద్దియనిల్పి
తిలకంబు నొసట జెన్నలర దిద్ది
కలపంబుమైనిండ నలది బల్మగరాల
తళతళలాడు సొమ్ములు ధరించి
యలరు నెత్తావిదండలు వీలుగావేశి
కలితరసాన్నమిం పొలయబెట్టి

తే. విడెమొసగి పదముపడుదు వేడ్కతోడ
బవ్వళింపుము మన్మనఃపద్మశయ్య
నలరిపుల మర్దించి యలశినావు. ॥ వైరి ॥ 79

సీ. భువనము లుక్కుక్షిలో బూనిరక్షించి తా
భువనంబులో నిక్కముగ జరింతు
పరమాణురూప విభ్రాజమానుడవయ్యు
తామేటిరూపంబు దాల్ప నేర్తు
వసమవైరాగ్యమానసుడవయ్యు వినోద
గతితోనమందరాగము ధరింతు
వతినిర్భరాత్ముడవై వెలిగియు నీవ
నంతరూపంబు ధరింతువెప్పు

తే. డనుచు లోకోపకారార్థమవతరించి
మించియాక్రియ లొనరించి మిగులజెలగు
కూర్మనాయకునన్నేలు కొనగదయ్య ॥ వైరి ॥ 80

సీ. అతితిగ్మరుచి మండలాక్షి యుగ్మచ్ఛాయ
వలయాద్రిదావాగ్ని వలె వెలుంగ
రిక్కించప తనురుహశ్రేణి గాడిన యఖం
డాళినూచ్యగ్రముక్తాంచితముగ
గురుదిశాభేదక ఘుర్ఘురధ్వని క్షయ
స్తనయిత్ను గర్జఁ గంజదువు చెప్ప
పదఘట్టనల జిమ్ము ప్రళయోదకము నభ
స్థ్సలము నామ్రేడితార్థముగ జేయ
తే. కిటితనువుతో హిరణ్యాక్షు గీటణంచి
క్ష్మధరించితి చర్వణసమయలగ్న
మేఘశకలంబుగతి దంష్ట్రిమీదనదరి ॥ వైరి ॥ 81

సీ. నతిజేతునిదె నీకు నాసికానిస్సృత
జంఝూనిలోద్ధూత శైలజాత
వందనంబిదె నీకు బ్రహ్లాదశుకపరా
శరధీరహృదయగహ్వర విహార
సాష్టాంగమిదె నీకు స్వర్భాను హిమధామ
జేతృప్రతాప నృసింహరూప
మ్రొక్కెదనిదె నీకు క్రూరసంహారక
సాగరపూర కోదారకరుణ
తే. పాలనమొనర్పు నఖరకుద్దాలదళిత
కనకకశ్యపముఖ్యదానవవిదళన
జాతకీలాల పరితృప్తభూతనివహ ॥ వైరి ॥ 82

సీ. దేవతాతతికోర్కె దీర్పగా సమకట్టి
జనకతార్థికి గశ్యపునకుబుట్టి
యొదుటుగానుదుట మృద్దూర్ధ్వపుండ్రము బెట్టి
కింశుకదండంబు కేలబట్టి
పసపువిగ్గులుదేరు పచ్చగోచియుగట్టి
మధ్యస్థలంబున మౌంజిజుట్టు
వర్ణనీయద్విజవర్ణి పై పొడకట్టి
బాలార్కశతశతాభగనుపట్టి
తే. ధరణి గగనము రెండుపాదములుమట్టి
మతితృతీయాంఘ్రి నబ్బలిమట్టునట్టి
వామనప్రేమ నామనస్సీమనుండు ॥ వైరి ॥ 83

సీ. కార్తవీర్యార్జున కరచయారణ్యంబు
దారుణాగ్రకుఠారధారదునిమి
చిరతరక్షత్రియ క్షేత్రముల్ సొంపుగా
ధీమేకుహలముల బెగడదున్ని
తన్నృప మస్తకతతులు గుట్టలువైచి
మిగుల చిత్రంబుగా మెట్లుగట్టి
తత్తను కీలాల ధారాసరిత్తుల
నవనవంబులుగ గాలువలు దిద్ది
తే. ఘన యశస్సస్య మవని యాకసము నాఁడ
ప్రబల చేసితి వౌ భళిపాదు కొనియె
భావిహలమూర్తి పరశురామావతార ॥ వైరి ॥ 84

సీ. మనువంశ భూషణమహిమచే జెన్నొంది
ఘన కళాసాంగత్య కలన జెంది
సకల సాయకవర్ణ సంగతి నింపొంది
సద్గుణరీతి ప్రశస్తినొంది
యాత్రాసపటల లీలాత్మత జెలువొంది
నిర్ధోషగతులచే నెరవు జెంది
సకల జగన్నుత సంపద జెన్నొంది
సుకుమారరత్న సంశుద్ధినొంది
తే. సరసదశరథపత్ని కౌసల్య గర్భ
మనెడు గనియందు హరినీల మనజనించి
రామసంజ్ఞ మెలంగునిన్ బ్రస్తుతింతు ॥ వైరి ॥ 85

సీ. ఫణిరాజశయ్యపై బవ్వళించెడు నీవు
పండితి కౌసల్యప్రక్కలోన
బ్రహ్మాండ గోళముల్ బ్రాకియాడెడు నీవు
రహి బ్రాకితివి దశరథునియింట
బహువేదశాస్త్ర భావుండవౌ నీవు
నవ్యక్త వాక్యములాడినావు
సకల చరచార సంచారి వగునీవు
మహిదప్పటడుగుల మసలినావు
తే. తల్లి భాగ్యముననొ తండ్రితపముగతినొ
పురజనంబులు తొల్లిటి పుణ్యముననొ
భూవ్రతంబుననొ యిట్లు బుట్టితీవు ॥ వైరి ॥ 86

సీ. చిఱుత కూకటి ఘటించిన రావిరేక ము
త్యములు నెన్నొసటిపై దుముకుచుండ
నిద్దంపుచెవుల జెందిన పెద్దమగఱాల
మద్దికాయల జత ముద్దుగులుక
బులిగోరు నాటిన బలుపద్మరాగంబు
హారమక్కున తళుక్కనుచు మెఱయ
గంకణధ్వని మొలఘంటలరొదయు కిం
కిణీరావమూలును నేకీభవింప

తే. భరత లక్ష్మణ శత్రుఘ్న బాలకేళి
వనరు నినుగన్న తలిదండ్రుల లఘువెన్న
చిన్నిరామన్న నన్ను రక్షింపుమన్న ॥ వైరి ॥ 87

సీ. రత్నకీలితతను త్రాణంబు ధరియించి
కస్తూరికాతిలకంబు దిద్ది
బాణాసన సబాణతూణీరమును దాల్చి
యందంపుజాచిరాగంధమలది
మొసవివా నెరచాకు మొల జక్కగాజెక్కి
కలికిబంగరురంగు కౌసెగట్టు
భీకరంబుగ గండపిండేరములు బూని
నవరత్నమయభూషణములుదాల్చి
తే. వీరశృంగారరసములు వెలయనీవు
కౌశికునితోడ జనుట తాటకవధంబు
సలుపజానకి బెండ్లాడదలచియెకద ॥ వైరి ॥ 88

సీ. శిలదాకినప్పుడె చికురభావముతోచె
బదపద్మకలిత షట్పదములనగ
నడుగిడినప్పుడె యాననంబేర్పడె
నఖతారగతినిశానాథుడనగ
నంజవేయ గుచద్వయముగనుపట్టెను
రతియుక్తకోకదంపతు లనదగి
కలయగుమ్మరువేళ గాంతయయ్యెదనూజ
నొసగనల్లునిజూచు నుర్వియనగ
తే. నంతగౌతముగీతినయహల్యయగుచు
నతిథిసత్కారములు సల్పెనట త్వదంఘ్రి
నుతిసేయదరమె శ్రీరామచంద్ర ॥ వైరి ॥ 89

సీ. జనకరాజన్య సంసన్మధ్యముననుండి
గొబ్బునలేచి దేనిబ్బరముగ
మణిలసత్కంకణమంజులధ్వనులచే
రాజన్యమనములు రగులజేసి
సామిలంచుగ కంఠసరములు దాలిచి
యీశ్వరచాపంబు నెత్తిహరి
హస్తాగ్రమున చాపమవలీల గొనులీల
గొనినారి దివియ ఫెళ్లునను విఱిగె
తే. విఱిగె రాఘవ తధ్వని దరులుగిరులు
విఱిగె నృపతులు మనములు విఱిగె రిపుల
నడుము ఫెళ్లున నీభుజౌన్నత్యగరిమ ॥ వైరి ॥ 90

సీ. కనకశలాక శృంగారతరంగంబు
రాజమరాళి సామ్రాజ్యలక్ష్మి
మదనబాణము వనమాలిక మాణిక్య
వల్లరీచంచలావల్లి చంద్ర
కళధగద్ధగిత నక్షత్రంబు నవరత్న
మంజరీకందర్ప మదగజంబు
లావణ్యసరసవిలాసపేటిక మనో
జవనవాటిక ఘనసారఘుటిక
తే. జాతరూపసమేత భూజాతజనక
జాతదృగ్జాత నవనవజాతసీత
పరిణయంబగు నీమూర్తి ప్రస్తుతింతు ॥ వైరి ॥ 91

సీ. కళ్యాణవేదిక కౌతుకంబులు దాల్చి
యందంపు మైగందమలది ప్రేమ
తెరవైచి బాపవాక్తిరవలు దీవింప
లోలోనజూచు మేల్జూపుసొగసు
తోరంపు ముత్యాలుదోసిళ్ల గీలించి
తలబ్రాలుబోయు చిత్తరపుకోపు
మంగళసూత్ర సంబంధవేళాన్యోన్య
పులకితూర్విన్నాంగముల మెఱుంగు
తే. చెట్టపట్టులతో నలసీత నీవు
గురువులకు వందనముసేయు కూర్మిభక్తి
రంగుమీఱంగ మిథిలాపురంబునందు
జూచుపుణ్యాత్ము లేనోము నోచినారొ
భద్రయుత కీర్తి శ్రీరామభద్రమూర్తి ॥ వైరి ॥ 92

సీ. తమ్ములు నీవు నందమ్ములతో బెండ్లి
కొడుకులై సతులతోగూడి చనుచు
బరశురాముని భంగపఱచి యయోధ్యపు
రంబు వైభవము మీఱంగజేరి
కోరికల్మీఱగా కొన్నాళ్ళు వసియింప
దశరథేశుండు మీకు ధర్మనియతి
యువరాజ్య పట్టణోద్యోగంబు గావింప
కీడు జూడజాలక కైక మిమ్ము
తే. సకల లోకైకనిందకు జడియువకట
యడవులకు నేగుమనగ నోరాడనెట్లు
కైక నన నేలనీదు సంకల్పమట్లు ॥ వైరి ॥ 93

సీ. అంటి నగంబెడు నడుగు తమ్ములతోడ
నడవి జానకియెట్లు నడచెనయ్యొ

పుడమి యేలుట మాని జడదారులగు మిమ్ము
తల్లి గన్గొని యెట్లు తాళెనయ్య
యనుగు దమ్ముడు సుమిత్రాత్మ జుండొక్కఁడె
మిముగొల్చి వ్రతమూని మెలగనయ్య
నీదుపావలు రాజ్య నేతలుగా గొల్చె
భరతు డకట యెంత భక్తుడయ్య
తే॥ చిత్రకూటాద్రి గడుతప్పు చేసినట్టు
చెడుగు కాకము మఱల రక్షించినావు
రామనీవెంత కరుణాంబురాశివయ్య ॥ వైరి॥ 94

సీ. దండకారణ్య దైత్యావళి బరిమార్చి
సాపరాధు విరాధురూపు మాపి
మునుహేతి జుప్పనాతిని విరూపినిజేసి
ఖరకృత్యు ఖరదైత్యు గండణంచి
మాయాతి నీచుని మారీచు బరిమార్చి
దుర్మదాంధుని గబంధుని వధించి
తత వక్రశీలముల్తాళముల్ ఖండించి
వాలిమహాశాలి గూల నేసి
తే. తోడరి సుగ్రీవహనుమ దాదులను గూడి
వనధి గర్వమడంచి రావణుని ద్రుంచి
ఘనవిజయమొందు వీరరాఘవుడవు. ॥ వైరి ॥ 95

సీ. శాశ్వతంబుగ విభీషణునకు లంకని
శ్చల కృపనొసగుట దలచుకొన్న
జెఱబడ్డ సురసిద్ధ గరుడ గంధర్వ కాం
తల విడిపించుట దలచుకొన్న
నిఖిలలోకంబులు నిష్కంటకములుగా
వలరబ్రోచిన వింత దలచుకొన్న
గొలిచినవారికి గొంగు బంగారమై
తగు కోరునిచ్చుట దలచుకొన్న
తే. ముదముగొని ధరాసుత ముద్దరాలి
బరమపావని వినరాని పలుకులాడి
యగ్ని చొఱచేయుటకె మాకునలుక పుట్టె ॥ వైరి॥ 96

సీ. అభినవాయోధ్య పురాంతఃపురము నందు
మిసిమి బంగరు రంగు మేడలోన
జిలుగుమేల్ రతనాల సింహాసనము మీద
వామాంకమున సీత ప్రేమగులుక
హనుమంతు డగ్రంబునందు భక్తి జెలంగ
ఛత్రంబు వెనుక లక్ష్మణుడు బట్ట
భరత శత్రుఘ్నులు పార్శ్వస్థులై వీవ
వాయువ్యతతి జాంబవ ద్విభీష
తే. ణేన జాంగద ముఖులు పెంపెసగమధ్య
నీలజలరుహ రుచి మీరు నిన్ను రాము
రమ్యగుణధాము పట్టాభిరాము గొల్తు ॥ వైరి॥ 97

సీ. మానితమూర్తియై మహిమచే జెన్నొంది
కామపాలాభిఖ్య గరిమజెంది
పంకజాతంబుల బరిమార్చుకళమించి
యరిభయంకరగతి నధిగమించి
శుభకరధవళాంగ శోభచేనలరారి
రేవతీరమణాంకరీతిమఱి
సద్బలభద్రప్రశస్తిచే జెన్నొంది
ఘనతరరామాకృతినిజెలంగి
తే. చంద్రుడన భూజనాహ్లాదసరణి మీరు
నిన్నుగొనియాడదరమె వాఙ్నేతకైన
నతులసంకర్షణస్వరూపాభిరామ ॥ వైరి॥ 98

సీ. నీ మహామహిమ వర్ణింపగా దరమౌనె
ఫణిపతికైన వాక్పతికినైన
సకలలోకంబులు జననంబు నొందింప
రక్షింప శిక్షింప రాజవీవ
యఖిలజగత్కంటకాకృతి నుగ్రులా
త్రిపురరాక్షసుల మర్దించుకొఱకు
దద్వధూనికరవ్రతంబులు భంగించి
దుష్టసంశిక్షయు శిష్టరక్ష
తే. జేయగా బుద్ధమూర్తి ప్రసిద్ధిగన్న
యతుల కారుణ్యమూర్తి నిన్న భినుతింతు
నీ పదంబులపై భక్తి నిలుపజేయు ॥ వైరి ॥ 99

సీ. అయ్యారె నెమ్మోము నొయారమౌ బళీ
నిక్కువీనుల ముక్కు చక్కదనము
జొరకైజా మోరయల్లార్చు నుద్ధతి
సెభాసు రొమ్ములో జిగిబెడంగు
అన్నన్న చిత్రతరాంఘ్రి ధారాగతి
వాహువాసుందర బాహులీల
అహో సమస్త శుభావర్త విస్ఫూర్తి
బాపురే విపులమౌ వీపుకోపు
తే. అనుచు సకల జనుల్ చోద్యమంది పొగడ
ఘనతరాశ్వంబుపై నెక్కి కలికమూర్తి
నగుచు పాశ్చాత్య పరులను నడచెదీవు ॥ వైరి ॥ 100

సీ. దేవకీసతి వసుదేవనందనుడవై
నందయశోదలా నందమొంద
సమదాత్మ పూతనాశకట తృణావర్త
ధేనుక ముష్టికాది కులద్రుంచి
గొల్ల చేడెలవల్వలుల్లంబుల హరించి
మామ కంసునిద్రుంచి మధురనలరి
రుక్మణీ ముఖ్య సరోజేక్షణలగూడి
ద్వారక వసియించి ధర్మసరణి.
తే. పాండవులఁబ్రోచి కౌరవబలము నడంచి
భక్తరక్షణ శిక్షచే బ్రబలినట్టి
కృష్ణగోవిందమాధవ కేశవహరి ॥ వైరి ॥ 101

సీ. మాణిక్యపీఠికా మధ్యపద్మస్థితు
రవికోటి తేజోవిరాజమాను
గంధర్వ శతకోటి సుందరాకారుని
శంఖచక్రగ దాసి శార్ఙ్గధరుని
శ్రీభూమియువతి సంశోభి పార్శ్వద్వయు
నంచితపుండరీ కాయతాక్షు
శ్రీవత్సకౌస్తుభ శ్రీహారయుతవక్షు
గటిలసన్మణి కాంతు కనక చేలు
తే. మకుటకుండల కేయూరమహిత కంక
ణాంగుళీయక ముఖ్యభూషాంగు విశ్వ
నిలయు నారాయణస్వామి నిన్ను గొలుతు ॥ వైరి ॥ 102

సీ. తిరుమల పెద్దింటి ధీరసంపత్కుమా
రార్యసద్వేంకటాచార్య శిష్య
సురుచిరాపస్తంబసూత్ర మౌద్గల్యస
గోత్రుగోగులపాటి కులజగౌర
మాంబికాశ్రిత బుచ్చనామాత్య వరపుత్రు
కూర్మదాసాఖ్యునన్ గూర్మినీదు
చరణదాస్యమొసంగి సంతరించితి భళీ
యే రచించిన యట్టి యీశతకము
తే. వినిన జదివిన వ్రాసిన వివిధ జనుల
కాయురారోగ్య మైశ్వర్య మతిశుభంబు
కరుణ దయచేసి పాలింపు కమలనాభ
వైరిహర రంహసింహాద్రి నారసింహ ॥

సింహాద్రి నారసింహశతకము

(సంపూర్ణము)

ĀRĀDHANA

(A RELEGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES

FOR THE TEMPLES

BY THE TEMPLES

(in Andhra State)

" Go deep inside the temple and you will find me there"—MOTHER

EDITORIAL OFFICE:

V. VENKATAKRISHNAYYA, B.A., B.L.,
Editor

P. PERAYYA SASTRI, P.O.L.,
Sub-Editor

MASULIPATAM

PUBLICATION OFFICE:

" ĀRĀDHANA "

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administration) Department
(Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (inland) Rs. 12/-
PER SINGLE COPY Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign) 24 Sh.

ఆరాధన

మన్మథ · మాసపత్రిక · చైత్రము

విషయసూచిక

పుట

ĀRĀDHANA

A MONTLY RELEGIOUS MAGAZINE, APRIL 1955

CONTENTS



“[illegible]”

ఆరాధన

సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ ॥

సంపుటము ౧ | మన్మథ - చైత్రము | సంచిక 3

హయగ్రీవమంత్రము

సారస్వతో వా ఏష దేవోఽయం న వా హయః పారమాత్మికః ॥
భయోఽభయో వా సర్వం సంధుషే స్వాహా ॥

పారమాత్మికోపనిషత్ - తృతీయానువాకము.

ఈ మంత్రమునకు ఋషి బ్రహ్మ, గాయత్రి ఛందస్సు, హయగ్రీవ పరమాత్మ దేవత. ఈ మంత్రము ఖిలమంత్ర భాగములోని దగుటచె దీనికి బ్రాహ్మణముగాని వినియోగముగాని మిగిలిన మంత్రములవలె కనబడదు.

అర్థము :— ఏషః లీలావిభూతౌ హయగ్రీవరూపేణ స్థితః, సారస్వతః నిఖిలవిద్యాధారరూపీ, దేవః సర్వవ్యాపకః, ప్రకాశమానశ్చ, అయం ఉపాస్యమానః హయో వా న హయరూపఏవ న భవతి. కింతు పారమాత్మికః పరమాత్మ రూపత్వమాపన్నః భవతి. అయం ఉపాస్యమానః, భయః అభక్తానాం భయంకరః; అభయోవా తదుపాసకానాం అభయప్రద ఏవసన్ సర్వం (విశ్వం) సంధుషే కటాక్షవీక్షణేన ప్రేక్షతే. తస్మై స్వాహా నమః (అస్తు).

లీలావిభూతియందు హయగ్రీవరూపమును ధరించి యున్నట్టియు, సమస్త విద్యలకును అధారభూతుడగునట్టియు, సర్వవ్యాపకుడై ప్రకాశించునట్టియు, ఉపాసకులచేనుపాసింపబడుచున్నట్టి యాతడు హయరూపుడేగాడు. ఇంకేమన, పరమాత్మస్వరూపుడగు యా మహావిష్ణువే. ఈతడు తన భక్తులుకాని వారికి భయంకరరూపుడుగను, తన్నుపాసించు వారికి అభయమునిచ్చువాడునై సమస్తప్రపంచమును తన కటాక్షవీక్షణముచే చూచుచున్నాడు. అట్టి యాతనికి నమస్కారము.

విద్యావిషయికకార్యములయందు, గణపతిని, సరస్వతిని వలె హయగ్రీవుని, దక్షిణామూర్తినికూడ యారాధించుట సంప్రదాయమగుటచే యీ హయగ్రీవమంత్రమును ప్రారంభమున నుదహరించితిమి ; హయగ్రీవ త్రివర్ణ చిత్రమునుకూడ నిందు పొందుపరచితిమి. ఈ క్రిందను ధ్యానశ్లోకములను, హయగ్రీవగాయత్రినికూడ పాఠకులకు సమకూర్చితిమి.

శ్లో॥ విద్యామూర్తిమఖండ చంద్రధవలయశ్వేతారవిందస్థితం
హృద్యాభం స్ఫటికాద్రినిర్మలతనుం విద్యోతమానం శ్రియా ।
వామాంకస్థిత వల్లభాం ప్రతి సదా వ్యాఖ్యాంతమామ్నాయవా
గర్థానాదిమపూరుషం హయముఖం ధ్యాయామి హంసాత్మకమ్ ॥

గాయత్రి ॥ హయగ్రీవాయ విద్మహే వాగీశ్వరాయ ధీమహి ।
తన్నో హంసః ప్రచోదయాత్ ॥.

ఉపాసనము - మన్త్రయోగాదులు

నాగపట్ల కుటుంబరాయ శాస్త్రి

1. మన్త్రయోగము

ఉపాసనమెందుకు?—లోకమున ప్రతి ప్రాణియును శాశ్వతమగు నానందమును కోరును. చిరకాలము బ్రతికి యుండవలయుననుకొనును. సర్వము తెలియవలెనని యభిలషించును—ఇట్లు కోరుటకు హేతువేమై యుండును? ప్రకృతియందే యొక దృష్టాంతమును మనము చూడవచ్చును. ఒక చేపను నీటిబైట పడవేసి నాము అది గిలగిలకొట్టుకొనును. తిరిగి నీటిలో వేసినచో సుఖముగ నుండును—జలములో నుండుట చేపకు స్వభావము; జలమునుండి బైటకు వచ్చినపుడు తిరిగి జలమునే పొందవలయునని కోరును; అటులే సత్త్వము, చిత్త్వము, ఆనందము ననునవి మన సహజస్వరూపము. ఏదేనొక కారణమువలన నాస్వరూపమునకు భంగము కలిగినది. వానిని తిరిగి పొందుటకు ప్రతిజీవియు యత్నించును.

ఇపుడొక ప్రశ్న కలుగవచ్చును—శాశ్వతముగ బ్రతుకుట యను విషయమును వదలుచో, జ్ఞానముకొఱకును ఆనందముకొఱకును యత్నించు మనుజుడు, ఏదియో విధమగు జ్ఞానమును నానందమును పొందుచున్నాడు గదా! ఇట్లు లోకముననే యానందమును పొందుట కవకాశముండగా, మన యానందస్వరూపమునకు భంగము కలిగినదనుట యెట్లు?—మన మజ్ఞానులమనుటలో సామంజస్యమేమియున్నది?

సత్యమే! ప్రపంచములో మనమానందము ననుభవించుచున్నాము. కాని యది శాశ్వతముగాదు. దుఃఖాసమ్మిశ్రితమును గాదు—లోకమున మనకు గలుగు నానందము లౌకికవిషయములపై నాధారపడియున్నది. లోకములోని విషయములన్నియును అశాశ్వతములు; విషయములు నశించుటతోడనే ఆ విషయసుఖముగూడ నశించును; తుదకు దుఃఖమే గలుగును. తిరిగి మఱియొక విషయమునాశ్రయించి కొంతకాలము మనము సుఖము ననుభవింతుము; అదియును నాశనమగును. కావున లోకములోని సుఖములన్నియును దుఃఖాన్తములే దుఃఖమూలములే. ఇటులే మనకు గలుగు జ్ఞానముగూడ పరిమితమే; సర్వజ్ఞత్వము మనకు లేదు. అందుచే, ప్రతిప్రాణియు, తనకు తెలియకయైనను, తెలిసియైనను సచ్చిదానందములఁ బొందుటకై యత్నించుచునేయుండును.

వానందములను పొందుటకు యత్నింపడు. సచ్చిదానందాత్మకమగుపరమాత్మనాశ్రయించి, తానే పరమాత్మ యగుటకు యత్నించును.

> "యే హి సంస్పర్శజా భోగాః దుఃఖయోనయ ఏవతే।
> ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః ॥"

పరబ్రహ్మ యొక్కటియే సచ్చిదానందాత్మకమగుచో, మనము ప్రపంచములో ననుభవించు నానందమెచ్చటిది? ఈ విషయానంద మెచ్చటిది? ఈ విషయానందముకూడ బ్రహ్మానందముయొక్క యంశయే—

1. "ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవన్తి"—
2. "అథాత్ర విషయానందో బ్రహ్మానందాంశ రూపభాక్।
   నిరూప్యతే ద్వారభూతస్తదంశత్వం శ్రుతిర్జగౌ॥"
3. "విషయ సుఖమపి స్వరూప సుఖాన్నాతిరిచ్యతే, విషయప్రాప్త్యా సత్యామన్తర్ముఖే మనసి స్వరూప సుఖస్యైవ ప్రతిబింబనాత్ స్వాభిముఖే దర్పణే ముఖప్రతిబింబవత్"—

బ్రహ్మానందాంశభూతమగు నానందమే మనకింత ప్రియాసక్తిని గల్గింపగా, నిజమగు బ్రహ్మానందమెంత యానందము నీయవలెను? ఇటులే జ్ఞానాదులవిషయమున నూహసేయవలయును. కావున నిజమగు సచ్చిదానందములనొందవలయునన్నచో సచ్చిదానందాత్మకమగు పరమాత్మనే మన మాశ్రయింపవలయును. ఆ తత్వమునే మనము తెలిసికొనవలయును. మనమే యదియని తెలియవలయును. అట్లు తెలియనివారికి శాశ్వతసుఖము లేదు—ఆ తత్వ మెచ్చటనైన విడిగనున్నదా, మనము దానిని పొందుటకును తెలియుటకును?—లేదు; మన నైజ స్వరూపమే యది. అది యట్లని అనుభవమున తెలిసిన చాలును.

> "తమాత్మస్థం యేనుపశ్యన్తి ధీరాస్తేషాం సుఖం శాశ్వతం నేతరేషాం"

ఆత్మస్థమగునీపరమాత్మానుసంధానమున కుపయోగించు మార్గమే "యుపాసనము."—"తమాత్మేత్యేవోపాసీత, తదాత్మానమేవావేత్, తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి, నాన్యఃపన్థా విద్యతేఽయనాయ"

ఉపాసనమననేమి?: "ఉప"యన సమీపమనియు, "ఆసనమ్" అన, ఉండుటయనియు, శబ్దమున

ముగ శబ్దముచకర్తమగును—తైలధార నిలవచ్చిన్నముగ నుండును. అటులే మనమొక దైవతమునుపాసించు నపుడు మన చిత్తవృత్తి యాదైవతాకారమునొందపలయును; —ఈ చిత్తవృత్తికి తుల్యములగు నితరచిత్తవృత్తులు గాని, బిన్నములగునితరభావములుగాని, ఈ దైవతాకార రూపమునొందిన చిత్తవృత్తికి ప్రతిబంధకములు కారాదు. ఇట్లుసజాతీయవిజాతీయభావనలచేనతిరస్కృతమై, ధ్యేయ విషయాకారాక్రాంతమై, తైలధారవలెననవచ్చిన్నమగు చిత్త వృత్తి ప్రవాహమునకు కలిగినపుడే యుపాసనమునందు మనకు ప్రవేశము లభించినట్లగును. ఇట్టి చిత్తవృత్తిని సాధించుటయే సామాన్యముగ నుపాసనమగునని చెప్ప వచ్చును.

ఉపాసనమానందభావాలంబనము :— పరబ్రహ్మము సచ్చిదానందాత్మకము; అందు సద్భావమునాశ్రయించినది కర్మకాండము, చిద్భావము నాశ్రయించినదిజ్ఞానకాండము, ఆనందభావము నాశ్రయించినది ఉపాసనాకాండము, అనియును పెద్దలు చెప్పుచున్నారు.

పరమాత్మస్వరూపము :—శ్రుత్యాదులయందు పర బ్రహ్మము సామాన్యముగ మూడువిధముల నిరూపిత మైనది. బ్రహ్మ, ఈశ్వరుడు, విరాట్.

"సోయమాత్మా చతుష్పాత్, పాదోఽస్య విశ్వాభూతాని।
త్రిపాదస్యామృతం దివి."

పరమాత్మకు నాలుగుపాదములు—సృష్టియే ఒకపాదము —సృష్టికి బాహ్యమై మూడుపాదములున్నవి.

(1) ఏభావముతోనున్నపుడు పరమాత్మకు మాయా సంబంధములేదో, ఏ పరమాత్మ మాయకతీతమో, అవాఙ్మా నసగోచరమో ఆపరమాత్మను నిర్గుణబ్రహ్మమని పిలు తుము—ఈ పరమాత్మస్వరూపమునే ఉపనిషత్తులిట్లు వర్ణించుచున్నవి.

"న తత్ర చక్షుర్గచ్ఛతి, న వాగ్గచ్ఛతి, న మనో, న విద్మో న జానీమః॥

నేత్రము గాని, వాక్కుగాని, మనస్సుగాని ఆ బ్రహ్మను పొంద లేవు"—ఈయర్థమే భాగవతమునందతిరమణీయముగ వర్ణితమైనది;

"శబ్దో న యత్ర పురుకారకవాన్ క్రియార్థో
మాయా పరైత్యభిముఖేచ విలజ్జమానా।
తద్వై పదం భగవతః పరమస్య పుంసః
బ్రహ్మేతి యద్విదురజస్రసుఖం విశోకమ్॥"

లోకమున సర్వ వ్యవహారసాధకమగు శబ్దము దేనిని తెలు పుట యందునిష్క్రియమగునో, దేని యెదుటనుండుటకు లజ్జించి మాయతొలగించనగునో, ఆభగవత్పదమునే బ్రహ్మ యని పిలుతుము. అదియే విశోకము, అజస్రసుఖము.

(2) మాయాసంబంధమువలన లోకమును సృష్టించు నప్పుడా పరమాత్మను యీశ్వరుడని యందుము. ఇతనే సగుణ బ్రహ్మయనియు నందురు.

(3) విరాడ్రూపము మూడవది. అనన్తకోటి బ్రహ్మాం డములే విరాట్పురుషశరీరము. ఇందే కటిభాగమునకు పైనేడు లోకములును, క్రిందనేడు లోకములును నున్నవని శ్రుతులు స్మృతులును వర్ణించుచున్నవి.

2 ఈశ్వరుడు

"మాయాన్తు ప్రకృతిం విద్యాన్మాయినంతు మహేశ్వరమ్।
తస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదంజగత్॥"
"కవిర్మనీషి పరిభూస్స్వయంభూర్యాథా
తథ్యతోఽర్థాన్ వ్యదధాత్ శాశ్వతీభ్యస్సమాభ్యః॥"

3 విరాట్

"సర్వతః పాణిపాదం తత్ సర్వతోక్షిశిరోముఖమ్"
"విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖో విశ్వతో బాహురుత విశ్వతస్పాత్"

ఇట్లుమూడుగ భావితమైనబ్రహ్మమునే, అధ్యాత్మము, అధిదైవము, అధిభూతము ననిగూడ వర్ణించుచున్నారు.

1. "యత్తద్బ్రహ్మ మనోవాచామగోచరమితీరితమ్।
తత్సర్వకారణం విద్ధి సర్వాధ్యాత్మిక మిత్యపి॥
అనాద్యన్తమజం దివ్యమజరం ధ్రువమవ్యయమ్।
అప్రతర్క్యమవిజ్ఞేయం బ్రహ్మాగ్రేసంప్రవర్తతే॥
2. "స్వేచ్ఛామాయాఖ్యయా యత్తజ్జగజ్జన్మాదికారణం।
ఈశ్వరాఖ్యంతు తత్తత్త్వం అధిదైవమితిస్మృతమ్॥
సర్వజ్ఞస్సద్గురుర్నిత్యోహ్యన్తర్యామి కృపానిధిః।
సర్వసద్గుణసారాత్మా దోషశూన్యః పరఃపుమాన్॥
3. యత్కార్యబ్రహ్మ విశ్వస్య విధానం ప్రాకృతాత్మకమ్।
విరాడాఖ్యం స్థూలతరమధిభూతం తదుచ్యతే॥
యస్యేహావయవైర్లోకాన్ కల్పయన్తి మనీషిణః।
కట్యాదిభిరధస్సప్త సప్తోర్ధ్వం జఘనాదిభిః॥

ఇట్లు మూడువిధములుగనున్న బ్రహ్మనుపాసించుట కయియే శాస్త్రములయందు కొన్ని మార్గము లుపదిష్టము లైనవి —1. మన్త్రయోగము 2. హఠయోగము 3. లయ యోగము 4. రాజయోగము:—ఇందుమన్త్రయోగములో స్థూలమూర్తిధ్యానము అభ్యసింపబడును. హఠయోగ ములో జ్యోతిర్ధ్యానాదులవలన సాధకునిమనస్సు సూక్ష్మ వస్తువునందు కేంద్రీకృతమగును. లయయోగమునందు బిందుధ్యానాదులవలనచిత్తమునకింకను సూక్ష్మతరవస్తువు నందేకాగ్రత పరిశుద్ధమగును. ఆటుతరువాత సాధకుడు క్రమముగ రాజయోగమునందు నిర్గుణబ్రహ్మోపాసనను చేయుట కధికారము కల్గినవాడగును. నిర్గుణ బ్రహ్మోపా

ననచే సాధకుడు నిర్వికల్పసమాధినొంది స్వస్వరూపాను సంధానముఁ జేసికొనగల్గును.

అవతారాద్యుపాసనలు:—వేదములయందు ప్రతిపాదిత మైన పహరోపాసనాదిద్వాత్రింశదుపాసనలును, పైనిపేర్కొనిన మన్త్రయోగాదులును గాక, మన్త్రయోగాదులకు సంబంధించినవియే అవతార, ఋషి, దేవతా, పితృపాస నాదులుగూడఁగలవు — ఇవి యన్నియు సకామముతో చేసినచో లౌకికకామములనిచ్చును — నిష్కామముతోఁ జేసినచో సాక్షాత్తుగనో క్రమముగనో మోక్షమునిచ్చును.

ఇప్పటికి ఉపాసనయొక్క యావశ్యకతయు, అందలి సాధారణభేదములను తెలిసికొంటిమి. ఇపుడొక విషయ మును మనము తప్పక గుర్తుంచుకొనవలయును. ఏ యుపాసనకైనను, భక్తియనునది ప్రాణము. యోగమను నది శరీరము. భక్తిలేనిదే యేయుపాసనయును సిద్ధింప దను విషయమును ప్రతిసాధకుడును తెలిసికొనవలయును.

1 మన్త్రయోగము

మన్త్రయోగనిర్వచనము:—యోగమనచిత్తవృత్తినిరోధమునకును, ఆత్మసాక్షాత్కారమునకును, భగవత్సాన్నిధ్యము నొందుటకును నుపకరించు సాధనములనేకము లున్నవి. అవియన్నియు ప్రధానముగ నాల్గువిధములలో జేరును. మన్త్రయోగము, లయయోగము, హఠయోగము, రాజయోగము.

"యోగో హి బహుధా బ్రహ్మన్ భిద్యతే వ్యవహారతః।
మన్త్రయోగో లయశ్చైవ హఠోసౌ రాజయోగకః" ॥

మన్త్రయోగమునుగుఱించి మన్త్రయోగసంహితయందిట్లు న్నది.

"నామరూపాత్మికా సృష్టి ర్యస్మాత్తదవలంబనాత్।
బంధనాన్ముచ్యమానోయం ముక్తిమాప్నోతి సాధకః॥
తామేవ భూమిమాలంబ్య స్ఖలనం యత్రజాయతే।
ఉత్తిష్ఠతి జనస్సర్వో ధ్యక్షైషై తత్సమీక్ష్యతే॥
నామరూపాత్మకై ర్భావైర్బధ్యన్తే నిఖిలా జనాః।
అవిద్యాగ్రసితాశ్చైవ తాదృక్ ప్రకృతివైభవాత్॥
ఆత్మనస్సూక్ష్మ ప్రకృతిం ప్రవృత్తిం చానుసృత్య వై।
నామరూపాత్మనో శ్శబ్దభావయో రవలంబనాత్॥
యో యోగస్సాధ్యతే సోఽయం మన్త్రయోగః
ప్రకీర్తితః"॥

పరమాత్మకు "ఏకోహం బహు స్యాం ప్రజాయేయ" అని సంకల్పము కలిగినది. ఈ భావముయొక్క పరిణామమే యీ నామరూపాత్మకమగు ప్రపంచము. "నామ రూపే వ్యాకరవాణి" "సర్వాణి రూపాణి విచిత్య ధీరా నామాని కృత్వాభివదన్ యదాస్తే" ఆకాశోహవైనామ రూప యోర్నిర్వహితా" అస్తి భాతి ప్రియం రూపం నామ చేత్యంశ పంచకం। ఆద్యత్రయం బ్రహ్మరూపం జగ ద్రూపం తతో ద్వయం॥" అను వాక్యముల ననుసరించి సృష్టియంతయు నామరూపాత్మకమె యనియు, నీ నామ రూపము లీశ్వరసంకల్పవికాసములు, లేక, పరిణామ ములే యనియుఁ దెలియుచున్నది. ఈ నామరూపములే మనకు బంధములు—వీనిని దాటినచో అస్తిభాతిప్రియ ముల నొందఁగలము. ఇక భూమిమీదఁ బడిన మను జుఁడు పైకి లేవవలయునన్న, సాక్షాత్తుగనో పరంపరితము గనో భూమినే యాలంబనముచేసికొని లేవవలయును. అటులే నామరూపాత్మకమగు సృష్టిలో బద్ధులైన వారా నామరూపములనే యాధారముగఁ జేసికొని, అనగా; నామ రూపములకు మూలములగు శబ్దమును, భావమును, ఆధారముగఁ జేసికొని పరమేశ్వర ప్రాప్తిని సాధించు యోగమే మన్త్రయోగము—కావున మన్త్రయోగమునందు శబ్దమునకును రూపమునకును ప్రాధాన్యమున్నదని తేలు చున్నది.

ప్రతిమలు:—ఇచట నామము లేక శబ్దమనగా మన్త్ర మనియు, రూపమనగా ప్రతిమాదులనియును గ్రహింప వలయును. ప్రతిమలు ఎనిమిది విధములుగ నుండ వచ్చునని శ్రీమద్భాగవతమున నున్నది.

శైలీ దారుమయీ లౌహీ లేప్యా లేఖ్యా చ సైకతీ।
మనోమయీ మణిమయీ ప్రతిమాష్టవిధా స్మృతా॥

రాతిప్రతిమలు, కొయ్యతోఁ జేయఁబడిన ప్రతిమలు, లోహ మయ ప్రతిమలు నుండవచ్చును. లేపనము (పూత) వలనను, రేఖలవలనను (గీతలతో) ప్రతిమను తయారు చేయవచ్చును. ఇసుకతోగాని మణులతోగాని నిర్మింప వచ్చును. లేదా మనసుననే యొక రూపమును భావన సేయవచ్చును—ప్రతిమలనుటతోడనే యనేక ప్రశ్నలు వచ్చుచున్నవి — నిర్గుణబ్రహ్మకు ప్రతిమయనునదెట్లు పొసగును? సగుణబ్రహ్మారాధనము శాస్త్రనిషిద్ధముగాదా? ప్రాచీనకాలమున విగ్రహారాధనమున్నదా?—అసలు విగ్ర హారాధన మావశ్యకమా? ఒకవేళ విగ్రహారాధనము మంచిదేయైనను, శాస్త్రములయందుండు విగ్రహములనే యర్చింపవలయునా? మనమేల కల్పింపఁగూడదు? ఈ విగ్రహములను సాధకు డెట్లు భావన సేయవలయును?— ఈ ప్రశ్నలకు కొంతవఱకైనను సమాధానము తెలియుట మనకు ధర్మమగును.

విగ్రహారాధనావశ్యకత:—ఏ సాధనమైనను మనసున కేకాగ్రత కుదురవలయును. మనస్సతిచంచలమైనది. ఏదియో యొక స్థూలలక్ష్యము లేనిదే మనసు నిలుచుట కష్టము. స్థూలలక్ష్యముమీదనైనను మనసెక్కువకాల ముండనేయుండ దనుట సర్వజనానుభవసిద్ధము—అందు

వలన నొక రూపముపై మనసును నిల్పి, క్రమముగ నేకాగ్రతను సాధింపవలయును.

"అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః-" మహాయోగులకు మాత్రమే నిర్గుణబ్రహ్మోపాసనము సాధ్యమగును; సామాన్యులకు సాధ్యముకాదు. అల్పమతులగు సామాన్యుల నుద్దేశించియే ప్రతిమారాధనము విహితమైనది.

1. "శివమాత్మని పశ్యన్తి ప్రతిమాసు న యోగినః ।
అజ్ఞానాం భావనార్థాయ ప్రతిమాః పరికల్పితాః ॥"
2. యే మన్దాస్తేనుకంప్యన్తే సగుణబ్రహ్మ రూపకైః ॥
3. ఉపాసకానాం చిన్తార్థం బ్రహ్మణో రూపకల్పనా॥"
4. క్లేశోదికతరస్తేషామవ్యక్తాసక్తచేతసామ్, ॥
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే"

ఈ వచనములన్నియు నీ పైయర్థమునే నిరూపించును.

మతములు-విగ్రహారాధనములు :—శ్రీశంకరు లెచటను సాధకులకు విగ్రహారాధనము పనికిరాదని తెలుపలేదు. శ్రీశంకరులే సగుణరూపములపై నెన్నియో స్తోత్రములను రచించినారు. శ్రీరామానుజ మతముననుసరించి—పరా, వ్యూహ, విభవాన్తర్యామ్యర్చావతారములు భగవంతునకుఁ గలవు. అందులో నీ యర్చావతారారాధనముననె విగ్రహారాధనమన్తర్భావము నొందును—శ్రీశంకరులమతము ననుసరించి విగ్రహము భగవంతున కొక ప్రతీకము—అ యారాధనము ప్రతీకోపాసనమగును—ప్రతిమయే విష్ణువుకాదు, ప్రతిమయందు విష్ణుబుద్ధి నుంచవలయును. శ్రీరామానుజులమతమున, "అర్చ" లేక ప్రతిమయనునది భగవంతుడే. భగవదవతారమే; ప్రతిమ భగవంతుడు—లేక ప్రతిమయందు భగవద్బుద్ధి నుంచవలయుననియేకాని, ప్రతిమేతరమున భగవంతుడు లేడని నిషేధించుట శ్రీశంకరులకుగాని తదితరులకుగాని యభిమతముగాదు—సర్వవ్యాపియగు భగవంతుడు ప్రతిమాదులయందు విశేషముగఁ జూడనగును. ప్రతిమామూలమున భగవంతుని మనము సులభముగ నుపాసింపగలము. అంతటనున్న విద్యుత్తు, ఆయా పరికరము లున్నచోట ప్రకటముగ భాసించును. ఆవుపాలు పొదుగునుంచి గ్రహింప వీలగును. అట్లే భగవత్త్వము నుపాసింపవీలగు తావులలో ప్రతిమయొకటి అని మనము గ్రహింపవలయును.

మానవుని మనస్తత్త్వముననుసరించి ప్రతిమారాధనము మంచిదగుటచేతనే ప్రపంచమున నన్ని మతములయందును, యేదియోవిధమగు ప్రతిమ (Symbol) ఉండనేయున్నది. అది క్రాస్ కావచ్చును. "కాబా" (Kaba stone) అను రాయి కావచ్చును. అవి ప్రతిమలు కాకపోలేదు.

విగ్రహారాధన మద్వైతమునకు భంగకారకముగాదా?:— సామాన్యముగ నేను (సాధకుడు) అపకృష్టుడను; నీవు (సాధ్యమగు దైవము) ఉత్కృష్టుడవు; అను భేదబుద్ధియు నుత్కృష్టాపకృష్ట బుద్ధియు ప్రధానముగ గలది యుపాసన యగును—ఇట్టి భేదబుద్ధి ద్వైతులకు చెల్లినచెల్ల వచ్చునుగాని, అద్వైతుల కెట్లు కుదురునను ప్రశ్న యుదయింపవచ్చును. ఆయా మతస్థులు వారి వారి మతముల ననుసరించి మతములకు విరోధము లేకుండునట్లుగనే వారి వారి సాధనప్రణాళికల నేర్పాటుచేసికొనినారు.

ఉపనిషత్తులయందు నీ వాక్యమును చూడుడు— "యోఽన్యాం దేవతాముపాస్తే సోఽన్యోఽహమస్మీతి, యథా పశురేవ స దేవానాం" ఉపాస్యమైన దేవత తన కంటె భిన్నమని భావించు సాధకుని, దేవతలందఱును పశువుగ భావింతురట—ఈ వాక్యార్థమువలన సాధకుడగు నతడుపాస్యోపాసకులకభేదమును గుర్తింపవలయునని తెలుచున్నది. "నారుద్రో రుద్రమర్చయేత్" అను విధియు, అంగన్యాసకరన్యాస, మాతృకాన్యాసాదులును విగ్రహప్రాణప్రతిష్ఠయందు సాధకుడు చేయు విన్యాసాదికములును, ఈ యుపాస్యోపాసకాభేదభావనమునే దృఢపఱచును. ఈ భావనవలన దేవతాత్మైక్యసిద్ధి సులభమగుట, శ్రీ రామకృష్ణ పరమహంస జీవితమునుగాని, శ్రీ భాస్కరాచార్యజీవితమునుగాని చదివినవారికి విశదమగును. ఇట్లు విచారించినచో విగ్రహారాధనము నిర్గుణోపాసనమునకును, అద్వైతభావసాధనకును, సాధనమే యగునుగాని ప్రతిబంధకము గాదని తెలియఁగలదు.

రాతియందు చైతన్యముండునా?—రాయిని తీసికొని వచ్చి దీనియందు దేవుడున్నాడనిన యుక్తిసహముగ నుండునా? కొద్దిశక్తులుగలిగినబైరాగి రాయిని నడిపించును. మనశ్శక్తిని సాధించిన "మెస్మరిస్టు" ఒకరి రోగమునొకరికి సంక్రమింపఁజేయును. సామాన్యులకే యింతటి శక్తులుండ, మహాత్ములకెంతటిశక్తు లుండవలయును? మహర్షి ప్రతిష్ఠితములైన విగ్రహములకును, మహర్షి దృష్టములైన మన్త్రములకును నెంతటి మహిమ యుండవలయును!—పాశ్చాత్త్యదేశములయందు భూతప్రేతములనాహ్వానము సేయగల వారనేకులున్నారు (Occults). వారు తమ మనశ్శక్తివలన చనిపోయినవారి భూతములను ఒకరిమీదికాహ్వానించి వారివలననేక విషయములను తెలిసికొనుచున్నారు.—ఈనన్నివేశముల ననుసరించి పరిశీలించినచో, ప్రతిమయందు భగవచ్చైతన్యమును ప్రతిష్ఠసేయుట దుర్లభముకాదు. ప్రతిష్ఠావిధానమంతయు మానసిక శక్తి సహకృతమైనదనియు, చైతన్యమును, యన్త్రమన్త్ర సహాయములవలన ప్రతిమ

యందుంచుటకుచేయు ప్రయత్నమే యనియు నావిధాన మును పరిశీలించినవారికి తెలియును. ఇంతయేల; శ్రీ రామకృష్ణపరమహంస, శ్రీ కాళీ ప్రతిమయందుచ్ఛ్వాస నిశ్వాసములను చూపించిరావని చరిత్ర ప్రసిద్ధము, ఆధునికమును; అంతచే సమర్థులగువారు ప్రతిష్ఠించి నచో నాప్రతిమ జీవమయమగుననుటలో సందేహములేదు. ప్రతిదినమర్చనలు సేయు పూజానీరాజనాదులవలనఁగూడ నాతేజస్సుస్థిరమగుచుండును. కావున దేవాలయమనునది యొక తేజఃకేంద్రము. పవర్‌హౌసువంటిది. కొన్నినియ మములను పాటించినంతకాలమే విద్యుద్గారమున నా విద్యుత్తుండును. లేనిచో విద్యుత్తు నశించును. అటులే దేవాలయములయందుఁగూడ శాస్త్రోక్త నియమములు పాటింపఁబడుచున్నంతకాలమే యాచైతన్య మా ప్రతిమ యందుండును. ఆనియమభంగము కల్గిననాడా తేజస్సు నకుచ్యుతి కలుగును. అప్పుడవి వట్టి రాళ్లయగును. శిల్ప సౌందర్యమును మాత్రమే మనము చూడవలసి యుండును. విగ్రహారాధనమును నమ్ముదునుగాని, శాస్త్ర నియమోల్లంఘనమువలన నందలి చైతన్యము నశించునని నమ్మననుట 'వెత్తిపాయినది తలకు రోకలిచుట్టు' మన్న ట్లగును—ఇంకనుపదుపముగఁజెప్పవలయుచో "అర్ధ జరతీయ" మగును.—

ఇక విగ్రహారాధనము ప్రాచీనకాలమునందున్నదా? యనుప్రశ్నకు సమాధానమును పరిశీలింతము.—ఇతర దేశములలో 6000 B.C. నాటికే విగ్రహారాధనమున్నది. ఈజిప్టు ద్వితీయరాజకాలములోనే ఈజిప్టువారు వారి దేవతలకు మానవరూపమునొసగినారట. మఱి కొంత కాలమునకే "రా" యను సూర్యదేవునారాధన వారి దేశమున ప్రసిద్ధిగాంచినది.

బాబిలోనియన్ మతమునందును నిది ప్రసిద్ధమే. సుమేరియనులు 4000 B.C. నాడు బాబిలోనియాకు వచ్చినపుడే వారి దేవతావిగ్రహములను వారితో తీసికొని వచ్చినారట.

అస్సీరియనులు 1500 B.C. నాడు "ఇష్టార్" అను తమ యిష్టదైవతప్రతిమను మెసపటోమియానుండి ఈజిప్టు నకు తీసికొనిపోయిరి.

6000 B.C. నాటి శాసనములు కొన్ని ప్రాచీన దేవా లయములలో దొఱకినవి. ఆ శాసనములయందే దేవతల కీయబడిన కానుకలు వర్ణితమైనవి:—

మోహింజోదారోయందు (3000 B.C.) పశుపతి విగ్రహమును, మఱికొన్ని దేవతావిగ్రహములు నున్నవి.

ఇక మన ప్రాచీనవాఙ్మయమునందు విగ్రహారాధన మును సూచించు ప్రమాణము లనేకములున్నవి.

1 "క ఇమం దశభిః క్రీణాతి మమేన్ద్రం ధేనుభిః(ఋగ్)

"నా యింద్రుని పదియావులిచ్చి యెవడు కొనునో" ఇచట ఇంద్రుండనఁగా—ఇంద్రప్రతిమయేయై యుండవల యును.

2. "మహే చ న త్వామద్రివః పరాశుల్కాయదేయామ్
న సహస్రాయ నాయుతాయ వజ్రివో న శతాయ శతామఘ"

ఇచట గూడ "ఎన్నివేల శుల్కమిచ్చినను, ఓ ఇంద్రా! నిన్నితరులకీయను" అను వాక్యార్థము ననుసరించి, ఇంద్రప్రతిమయే నిర్దిష్టమైనది.

3. (1) అశ్రీరమ్ చిత్కృణుత సుప్రతీకమ్.

(2) ఇన్ద్రస్య కర్తాస్వపస్తమోఽభూత్

(3) ఇన్ద్రకారిణమ్ వృధన్తః—ఈ ఋక్కులన్నియును విగ్రహములను పాతపోయుట, లేక నిర్మించుటను సూచించుచున్నవి.

4. (1) "సూర్మ్యం సుషిరమివ"—(అంతమగు రంధ్ర ములు గల ప్రతిమవలె)

(2) "అయస్మయమ్ విశ్రృత బన్ధమేతమ్" (ఈ లోహ బన్ధమునందు ప్రవేశింపుము).

ఇవి లోహమయప్రతిమల యునికిని సూచించును.

5. "దేవతాయతనాని కమ్పన్తే, దైవతప్రతిమా హసన్తి రుదన్తి నృత్యన్తి"—దేవాలయములు కమ్పించుచున్నవి దైవత ప్రతిమలు నవ్వుచున్నవి—ఏడ్చుచున్నవి—నర్త నము సేయుచున్నవి. ఈ వాక్యములు దేవాలయము లున్నవని తెలుపును.

6. "హిరణ్మయేనమణినా శుంభమానః"—బంగారున పొదిగిన మణులతో ప్రకాశించుచు—అను వాక్యము విగ్ర హముల నలంకరించుటను తెల్పుచున్నది.

ఇటులే విగ్రహముల నూరేగించుట మొదలగు విషయ ములనుగూడ సూచించు వేదవాక్యములుపలబ్ధములగు చున్నవి.

7. "ఏ హ్యశ్మానమాతిష్ఠా శ్మాభవతు తే తనుః" రమ్ము, రాతి నధిష్ఠింపుము—ఈ రాయియే నీ శరీరమగుగాక— ఈ యధర్వవాక్యము శిలావిగ్రహప్రతిష్ఠను సూచించును.

8. "కాసీత్ప్రమా, ప్రతిమా, కింనిదానమాజ్యం"—
"న తస్య ప్రతిమాస్తి యస్య నామ మహత్ యశః"

ఈ ఋగ్వచనములలో గూడ ప్రతిమార్థము నిరూపిత మగుచున్నది.

9. "జీవికార్థేచాపణ్యే" యనుపాణిని సూత్రముప్రాచీన కాలమున మూర్తిపూజయున్నట్లుప్రమాణీకరించుచున్నది.

సంక్షిప్తముగనుదాహృతములగు నీప్రమాణములవలన మూర్తి పూజయనునది ప్రాచీనకాల సిద్ధమనియు, వైదిక మతవిరుద్ధము కాదనియును తెలియుచున్నది.

విగ్రహము లూహాకల్పితములా ? ఈ విగ్రహమిట్లుండ వలయునని నిర్ణయము చేయవలసినదెవరు ?—ఎవరికి వారొక యాకృతిని సృష్టించుకొనవచ్చునా ?—మనమేయే రూపమున భగవన్తుని భావించి యుపాసించినను, ఆ రూపమున మనకు భగవన్తుడు సాక్షాత్కరించును. సత్యమే—అయినను శాస్త్రమునందున్న రూప ధ్యానము వలన సులభశ్శీఘ్రసిద్ధి కలుగును. మహర్షులు యోగ సమాధియందున్నప్పుడు భగవన్తుని దివ్యలీలలను చూచినారు. ఆ లీలకొక రూపమునిచ్చినారు. ఆ రూపముతో నవినాభావముగనుండు నలౌకికమగు శబ్దమునుగూడ విని మన్త్రరూపమున సేకరించినారు. ఆ దివ్యరూపమునకును నాదమునకును సంబంధముండును. ఆ మన్త్రోచ్చారణ సమయమున నట్టియలౌకికమగు దివ్యరూప మావిర్భవించి తీరును. శబ్దార్థములు నిత్యసంబద్ధములై యుండుటయే యిందుకు కారణము. ఒకరాగము పాడునపుడు, రాగాధిష్ఠాన దైవతరూపము వాయుపథమున చూడవచ్చునని నేటి భౌతికశాస్త్రజ్ఞులంగీకరించు చున్నారు. మన్త్రములకుగూడ సూక్ష్మతమములగు నధిష్ఠాతృదేవతలయొక్క రూపములట్లే యేర్పడుటకవకాశముగలదని లెడ్‌బీటరు మొదలగువా రనుభవపూర్వకముగ చెప్పినారు—ఇట్లు శబ్దార్థములకు గల సంబంధముననుసరించియు, మహర్షులసమాధి దర్శనముననుసరించియు మన్త్ర, రూపము లేర్పడినవని తెలిసికొనవలయును—అందుచే "యే యథా మాం ప్రపద్యన్తే తాంస్తథైవ భజామ్యహం" అను వచనమున్నను, కేవలము సామాన్యమానవకల్పితమైన నామరూపములు శీఘ్రసిద్ధిదములు కావనియు నందుచే మన యూహలతో నిర్మితములగు ప్రతిమలంతగా నుపకరింపవనియు, నందుచేతనే, రాతికి జవసత్వముల నీయగలిగిన మహాశిల్పులుగూడ శాస్త్రీయములగు రూపములనే చెక్కినారు కాని స్వకపోల కల్పితమగు ప్రతిమను చెక్కలేదనియు అందువలననే భారతీయ శిల్పులకు స్వతన్త్రశక్తి లేదని యనుట యవిచార మూలమనియు, దైవతేతరశిల్పములయందు శిల్పుల నైపుణ్యము చూడదగుననియు, మనము గుర్తుంచుకొనవలయును. ముందు వివరింపనున్న రూపభావనయందింక కొంతవిశేషమును మనము తెలిసికొనగలము.

రూపభావనము :—పాశ్చాత్య విమర్శకులు మన శిల్పముల నధిక్షేపించినారు. మన శిల్పములయందు వాస్తవికత లేదు; పదితలలు ఇరువదిచేతులూ ఏవియో ఆయుధములు—నివియన్నియు నవాస్తవములేగాని, లోకసహజములు గావు; గ్రీసుదేశపు శిల్పములందన్నియో వాస్తవికత యుట్టిపడుచుండును; కండరములు, నరములు, నాళములు, మొదలగునవన్నియు ప్రతిమయందు కన్పడుచుండును—ఆ ప్రతిమలను చూచిన వ్యక్తి వానిని ప్రతిమలని భావింపడు. సత్యస్వరూపములనియే భ్రమించును. అట్టి శిల్పము భారతీయులకు లేదని పాశ్చాత్యుల యాక్షేపము—సత్యమే—భారతీయుల శిల్పములు లోకవస్తువుల ప్రతిబింబములుగా నుద్దిష్టము కాలేదు. అట్లుద్దిష్టమైన భారతీయ శిల్పము వాస్తవమునకు సరిపోవుచునే యున్నది. ఉపాసనకై నిర్మితములగు శిల్పములు దివ్యలీలా విభూతికి సూచకములగుటచే లోకదూరములగుటలో దోషములేదు. నటరాజశిల్పము ప్రపంచమునందున్న యుత్తమోత్తమ శిల్పము. ప్రతిక్షణాయమానమాన సర్వప్రపంచ స్పందనమునకిది ప్రతిబింబము. సృష్టిస్థితి సంహార తిరోధానానుగ్రహ కృత్యములకిది సూచకము. పరమేశ్వర విలాసము సంతయు నీ శిల్పము పుణికిపుచ్చుకొనినది—ఈభావనతో నటరాజ శిల్పమును భావన చేయంగల భావుకుడు ధన్యుడు.

శ్రీలలితారూపము:—శ్రీలలితారూపమును భావనచేయు విధానము శ్రీలలితాసహస్ర నామములలోనే క్లప్తముగ సూచితమైనది.—ఆమె ఆయుధముల భావమీ విధముగ నున్నది.

"రాగస్వరూపపాశాఢ్యా, క్రోధాకారాంకుశోజ్జ్వలా ।
మనోరూపేక్షుకోదండా పంచతన్మాత్రసాయకా,
నిజారుణప్రభాపూర మజ్జద్బ్రహ్మాండ మండలా ।"

శ్రీలలితధరించు "పాశ"మనునాయుధము "రాగము"—అంకుశము—క్రోధము. చెఱకుగడ—మనస్సు, బాణములు—పంచతన్మాత్రలు. సంప్రదాయరహస్యములను గుర్తెఱిగినవారికి "రాగస్వరూప పాశాఢ్యా"—మొదలగునీవాక్యములు, మన్త్రశాస్త్రప్రసిద్ధములగు కొన్ని యక్షరములను తెలుపును. అందుచే సాధకులగువారు వానిని గూడ భావనచేతురు. ఇట్లు సాధకులగువారు తమయధికారమునననుసరించి స్థూలరూపమునో, భావరూపమునో, మన్త్రరూపమునో ధ్యానింతురు - ధ్యానింపవలయును.

శ్రీ దుర్గారూపము:—మహిషాసురుడు - పైనసింహము - సింహముపైన శ్రీ దుర్గ పదిచేతులు - ఆయుధములు - ఈ రూపమున శ్రీ దుర్గను ధ్యానింపవలయును. ఇందు మహిషాసురుడు—తమోగుణము; సింహము - రజోగుణము, శుద్ధసత్వ రూపిణి, బ్రహ్మమయి శ్రీదుర్గాదేవి—ఆమె దశదిగ్రూపిణి — సర్వశక్తులుగలది, పదిహస్తములును, ఆయుధములును, ఈభావమునే తెల్పును.

శ్రీ కాళీరూపము :

"మేఘాంగీం శశిశేఖరాం త్రిణయనాం రక్తాంబరం బిభ్రతీమ్
పాణిభ్యామభయం వరంచ వికసద్రక్తారవిన్దస్థితామ్ ।

నృత్యన్తం పురతోనిపీయ మధురం మాధ్వీకమద్యం మహా
కాలం వీక్ష్య వికాసితాననవరామాద్యాం భజే కాళికామ్॥"

శ్రీకాళికాదేవి శరీరము మేఘమువలె నల్లనిది. చంద్రుడు శిరోభూషణము - మూడు నేత్రములున్నవి - ఎఱ్ఱనివస్త్రమును ధరించును. ఒకచేతితోనభయముద్రను, మఱియొకచేతితో "వరద" ముద్రను ధరించినది, — వికసించిన యెఱ్ఱనిపద్మమునకూర్చున్నది. ఇప్పపూవుల మద్యమును త్రాగి, మహాకాలుని (ఈశ్వరుని) యెదుట నృత్యము సేయుచున్నది.—శ్రీ కాళికాదేవి యొక్క స్థూలరూపమిందు వర్ణితమైనది. సాధకు డీరూపమునిట్లు బావనసేయవలయును.

"శ్వేతపీతాదికో వర్ణో యథా కృష్ణే విలీయతే।
ప్రవిశన్తి తథా కాల్యాం సర్వభూతాని శైలజే।
అతస్తస్యాః కాలశక్తేర్నిర్గుణాయాః నిరాకృతేః।
హితాయ ప్రాప్తయోగానాం వర్ణః కృష్ణో నిరూపితః।
నిత్యాయాః కాలరూపాయాః అవ్యయాయాః శివాత్మనః।
అమృతత్వాల్లలాటేఽస్యాః శశిచిహ్నం నిరూపితమ్।
శశిసూర్యాగ్నిభిర్నిత్యైరఖిలం కాలికా జగత్।
సమ్పశ్యతి యతస్తస్మాత్ కల్పితం నయనత్రయమ్।
గ్రసనాత్సర్వసత్వానాం కాలదన్తేన చర్వణాత్।
తద్రక్తవాసోరూపేణ బావితం సకలం జగత్।
సమయే సమయే జీవరక్షణం విపదః శివే।
ప్రేరణం సర్వకార్యేషు వరంచాభయ మిరితమ్।
రజోజనితవిశ్వాని విష్టభ్య పరితిష్ఠతి।
అతో హి కదితం భద్రే రక్తపద్మాసనస్థితా।
క్రీడన్తం కాలికం కాలం పీత్వామోహమయీంసురాం।
పశ్యన్తీ చిన్మయే దేవీ సర్వసాక్షిస్వరూపిణీ।
ఏవం గుణానుసారేణ రూపాణి వివిధానిచ।
కల్పితాని హితార్థాయ భక్తానామల్పమేదసాం॥"

"తెలుపు, పసుపురంగులన్నియును నలుపులో కలిసిపోవును.—అటులే, భూతము లన్నియును, కాళికాదేవియందు ప్రవేశించును —ఈ భావమును తెలియచేయుటకయియే, రూపము గుణములులేని కాళికాదేవికి, సాదకుల హితమునుగోరి మహర్షులు నలుపురంగును కల్పించినారు. విచారింపగా నిత్యయు, కాలరూపయు, శివాత్మకయునగు కాళిక, యమృతస్వరూపమేయగును. అందుచే నామెలలాటమునందు చంద్రచిహ్నము వర్ణితమైనది—కాళిక యెల్లప్పుడును, శశిసూర్యాగ్నులతో లోకమును చూచుచుండును. అందుచే మూడు నేత్రములున్నవి–సర్వలోకములను, సర్వభూతములను సంహరించును. ఆ భూతములయొక్క రక్తమే, ఎఱ్ఱని వస్త్రము. ఆపదలనుండి రక్షించును. మంచి కార్యములకు ప్రేరణముచేయును. వరదాభయహస్తములీ భావము నభివ్యక్తముచేయును రజోగుణోత్పన్నములైన ప్రపంచములనీమె యావరించియుండును. అందుచే నీమె రక్తపద్మాసనస్థయని వర్ణితయైనది. "మోహ"మను మద్యమును త్రాగి క్రీడించు మహాకాలుని, చిద్రూపిణియగు కాళికాదేవి చూచి నవ్వుచుండును. అదియే మందహాసమునకు హేతువు. ఇట్టి భావములను మననముచేయుసాధకునకు కాళి భయమును గొలుపదు. భక్తిమాత్రమే రగుల్కొల్పును—

ఇట్లే, మన్త్రశాస్త్రమునందును, శిల్పశాస్త్రమునందును వర్ణితములగు రూపముల కొక్కొక యాధ్యాత్మికబావమో, ఆదిదైవికభావమో యుండుననియు నుపాసకుడాబావనను చేయువలయుననియు శాస్త్రములు బోధించుచున్నవి.

ఈశ్వరుడు :—

"ధ్యాయేన్నిత్యం మహేశం రజతగిరినిభం చారు చంద్రావతంసమ్।
రత్నాకల్పోజ్జ్వలాంగం పరశుమృగవరాభీతిహస్తం ప్రసన్నమ్।
పద్మాసీనం సమన్తాత్ స్తుతమమరగణైః వ్యాఘ్రకృత్తిం వసానమ్।
విశ్వాద్యం విశ్వబీజం నిఖిలభయహరం పంచవక్త్రం త్రినేత్రమ్॥"

మహేశ్వరుడు :—వెండికొండవలె తెల్లనిమూర్తి గలవాడు. చంద్రుడే యలంకారముగ గలవాడు—రత్నముల యొక్క ఉజ్జ్వలమైన కాంతిగలవాడు —నాలుగు చేతులున్నవి–వానిలో, పరశువు, మృగము (లేడి), వరదముద్ర, అభయముద్రయు నుండును. పద్మాసనాసీనుడు–వ్యాఘ్రచర్మధారి. అమరులచే స్తుతింపఁబడుచుండును. సంసారమునకాదికారణుడు – నిఖిలభయహరుడు – అయిదుముఖములు, మూడు నేత్రములును కలవాడు.

సృష్టి సంహారముల ననుసరించి యీశ్వరమూర్తి స్వరూపము మారుచుండును. ఇందు సృష్టి సంబద్ధమైన స్వరూపము వర్ణితమైనది. తెల్లనిరంగుమీదనే, మిగిలిన రంగులతో చిత్రములను వేయుదుము. ప్రపంచమున కధిష్ఠానము ఈశ్వరుడు—ప్రకృతివిలాసమే ప్రపంచము—తెల్లని రంగుగల యీశ్వరుడను నధిష్ఠానముపైని ప్రకృతి తన లీలలను చిత్రించుచున్నది. ఈశ్వరుని పంచముఖములు ప్రకృతియందు కన్పడు పంచతత్త్వములయొక్క రూపములే. ఈశ్వరుని హాసమే బ్రహ్మాండ వికాసమునకు మూలమయిన దివ్యహాసము—దివ్యేక్షణము—సూర్యచంద్రాగ్నులే త్రినేత్రములు. అమృతస్వరూపుడు,మృత్యుంజయుడునగు నీశ్వరు డమృతమూర్తియగు చంద్రుని భూషణముగ ధరించుటయే యుచితము. మృగము

కామము — పశువు— అర్థము — వరదముద్ర— పద్మము; అభయము— మోక్షము. చతుర్విధ పురుషార్థముల నిచ్చువాఁడగుఁడు. వ్యాఘ్రచర్మము— ప్రపంచము — అది శివునకు బాహ్యమే— సహజరూపము గాదు. దిగంబరతయే సహజము. ఆవావృతత్త్వము సహజము. తమోగుణాదిసూచకమగు వ్యాఘ్రచర్మము కల్పితావరణమే—

ఒకచో శివుడు సర్పములు, కపాలములు, భస్మము మొదలగువానితో నలంకృతుడగును. అది సంహారరూపమగు రుద్రవర్ణనమని గ్రహింపవలయును. క్రూరతమము లగు సర్పాదులుగూడ ప్రళయకాలమున శివునకు కైవసముకావలసినదే. భస్మావశేషము కావలసినదే— ఇట్లు సాధకుడాయామూర్తులనుచితరీతిని బావనచేసి ధన్యుడగుచున్నాడు.

పంచవిధోపాసనము :— ఇట్లు బావనావిశేషములచే సాధింపవలసిన యుపాసనము ప్రధానముగ నైదువిధము లుగ నున్నది—

వేదమునందు :—"విష్ణోర్నుకం వీర్యాణి ప్రవోచమ్", సూర్య ఆత్మా జగతస్తస్థుషశ్చ॥ తామగ్నివర్ణాం....దుర్గాం దేవీం శరణమహంప్రపద్యే॥ గణానాం త్వా గణపతిం హవామహే॥" త్ర్యంబకం యజామహే॥"—మొదలగు వాక్యములు సగుణోపాసనను సూచించుచు, సగుణ బ్రహ్మోపాసనకు మార్గదర్శకము లగుచున్నవి—అందు వలననే "ఉపాసనాని సగుణబ్రహ్మవిషయ మానస వ్యాపారాణి" అను వాక్యము-ప్రసిద్ధమైయున్నది. ఈ అయిదుపాసనలును బ్రహ్మోపాసనమనియే చెప్పవలెను—
"ఉపాసనం పంచవిధం బ్రహ్మోపాసన మేవ తత్."

భూతము లయిదు. ఒక్కొక్క భూతమునకొక యధి దైవము కలదు. ఈ సంబంధమునననుసరించి, పంచాయతన పూజకు ప్రారంభముకల్గినది. ఆకాశమున కధిపుడు విష్ణువు. అగ్నికి మహేశ్వరి. వాయువునకు సూర్యుడు. పృథివి కీశ్వరుడు. జలమునకు గణాధిపతి మానవులలో గూడ నొక్కొకనియం దొక్కొక భూతతత్త్వ మధికముగ నుండుచు. ఎవరిలో నేభూతతత్త్వ మధికముగనుండునో, వారా భూతమునకదిదైవతమగు దేవత నుపాసించుచో, వారికి శీఘ్రసిద్ధికలుగును. ఋతంభర ప్రజ్ఞగల గురువు శిష్యునియొక్క ప్రధానతత్త్వమును కనుగొనగలడు— ఇట్లయిదు మూర్తులుగ నున్నను, యథార్థమున నివి యన్నియు నేకదైవమే యను విషయమునుమఱువరాదు

"దేవ పంచక మిత్యాహురేకం దేవం సుధీవరాః।
ఏకమేవ, పరంబ్రహ్మ పరమాత్మాపరాభిధమ్॥"
"ఆకాశస్యాధిపో విష్ణురగ్నేశ్చైవ మహేశ్వరీ।
వాయోస్సూర్యః క్షితేరీశః జీవనస్య గణాధిపః॥
గురవె యోగనిష్ఠాత్మా ప్రకృతిం పంచధా గతామ్।
పరీక్ష్య కుర్యాః శిష్యాణామ్ అధికారవినిర్ణయమ్॥"

ఇట్లు ఋతంభరాప్రజ్ఞగల గురువు, తన శక్తిచేతను, తదితరులు అర్చావక్రాది సాహాయ్యముచేతను, ఎవరికేదైవతోపాసనము శీఘ్రసిద్ధిదమో చెప్పగలిగియుందురు. అట్లా దైవతము నుపాసించినవారికి సగుణోపాసనాసిద్ధియు తదనంతరము తద్దేవతాలోక ప్రాప్తియు, క్రమముగ ముక్తియును కలుగును.

ఇప్పటికి ప్రతిమారాధనమును గుఱించి క్లుప్తముగఁ దెలిసికొంటిమి. మన్త్రతత్త్వమునుగూడ కొంతగాఁ దెలిసికొందము.

మన్త్రతత్త్వము :—ప్రకృతియందు కననగు దివ్యలీలల నాధారముగఁ జేసికొని యుపవిష్టములగుటచే నర్చారూపములను, లేక శాస్త్రప్రతిపాదితమైన యుపాస్యరూపములను దివ్యరూపములని యనుచున్నాము. అటులే దైవీరాజ్యము నందుఁ గల్గిన దివ్య స్పందనమునుండి యుద్భవించిన శబ్దములను దివ్యనామము లనియు, మన్త్రములనియు, ననుచున్నాము—మన్త్రతత్త్వ మిట్లు మన్త్రయోగసంహిత యందు ప్రతిపాదితమైనది, ఒక స్పందము (Vibration) లేనిదే యే క్రియయును జరుగదు. స్పందమున్న చోట శబ్దము తప్పక కల్గును. సృష్టిసమయమునఁగూడ నొక స్పందము, దానివలన నొకశబ్దమును కలుగును. ప్రథమ సృష్టి సమయమునఁ గల్గిన యా శబ్దమే ఓంకారము— లేక ప్రణవము—సామ్యావస్థయందున్న ప్రకృతియందు వైషమ్యము కల్గినది—త్రిగుణములు వైషమ్యమునొంది నపుడు మొదటఁ గల్గిన శబ్దము-బ్రహ్మవిష్ణుశివాత్మకమగు ఓంకారము-తరువాత నొక్కొకస్పందమువలన నొక్కొక శబ్దము పుట్టినది. అవియే బీజమన్త్రములు-ఆ స్పందము వలన పుట్టిన శబ్దమా స్పందనసమయమున పుట్టిన యర్థమునకు వాచకమై, యా యర్థముయొక్క శక్తిని తనలో నిముడ్చుకొని యుండును. ఆ రెంటికిని వాచ్యవాచకభావ ముండును. ఆ యర్థమునకుఁగల రూపమునకును శబ్దమునకుఁగూడ సంబంధమీ విధముగనే యేర్పడు చున్నది.

"కార్యం యత్ర విభావ్యతే కిమపి తత్ స్పన్దేన న వ్యాపకమ్।
స్పన్దశ్చాపి తథా జగత్సువిదితః శబ్దాన్వయీ సర్వదా।
సృష్టిశ్చాపి తథాదిమా కృతివిశేషత్వాదభూత్ స్పన్దినీ।
శబ్దశ్చోదభవత్ తదా ప్రణవ ఇత్యోంకారరూపశ్శివః॥
సామ్యస్థప్రకృతేర్యదైవ విదితః శబ్దో మహానోమితి।
బ్రహ్మాదిత్రితయాత్మకస్య పరమం రూపం శివం బ్రహ్మణః॥

[illegible] [illegible]
[illegible] [illegible]
యథా ॥"

సృష్టిసా ప్రతిపాదమగుచున్న త్రిమూర్త్యాత్మకమగు ప్రణవము ప్పష్టిపరచి చెప్పబడె. ఇది పరమాత్మకు వాచకమనియు, ప్రణవ[illegible] విఘ్నవినాశనమునకు ఈశ్వర ప్రాప్తికి [illegible]. పతంజలి మహర్షి చెప్పియున్నారు.

"తస్య వాచకః ప్రణవః"—తజ్జపస్తదర్థభావనమ్"
—"తతఃప్రత్యక్చేతనాధిగమోఽప్యన్తరాయాభావశ్చ"
—ప్రియనామగ్రహణమువలన లోకులు సంతసించువిధమున, ప్రణవానుసంధానమువలన ఈశ్వరుడు ప్రసన్నుడగునని శంకరులుగూడ జెప్పియున్నారు.

"యథా హి ప్రయుజ్యమానే న ప్రసీదతి ప్రియనామ గ్రహణేనేవలోకాః"

ప్రకృతియొక్క ద్వితీయ స్వరూపమగు ఎనిమిది బీజమంత్రము లుద్భవించినవి. పరమేశ్వరుడష్టప్రకృతియైనవిధమునగనె, పరబ్రహ్మకుగూడ నెనిమిది బీజమంత్రము లున్నవి. అష్టప్రకృతులవికాసమే ప్రపంచము - అష్టబీజాక్షరముల వికాసమే మంత్రరాశి.—

"బీజమన్త్రాస్త్రయః పూర్వే అతోఽష్టౌ పరికీర్తితాః ।
గురుబీజం శక్తిబీజం, రమాబీజం తతో భవేత్ ।
కామబీజం యోగబీజం తేజోబీజమథాపరమ్ ।
శాన్తిబీజం చ రక్షాచ ప్రోక్తాచైషాం ప్రధానతా ॥"
అష్టౌప్రకృతయః ప్రోక్తాః కారణబ్రహ్మణోయథా ।
యాభిరావిర్భవదిదం కార్యబ్రహ్మ సనాతనమ్ ।
తథాప్రధానభూతాని బీజాన్యష్టౌ మనీషిభిః ॥
అష్టౌ ప్రకృతయః ప్రోక్తాః కార్యరూపస్య బ్రహ్మణః॥"—

ఇంకొక విషయము గూడ గుర్తుంచుకొనవలయును. శరీరమునందే సర్వదైవతములకును, శక్తులకును, కేంద్రములుగలవు. ఆకేంద్రములలో మనసును నిల్పినపుడా యా దైవతములకు సంబంధించిన మంత్రములు విననగును. ఇది ఇప్పటికిని యోగులయనుభవములోనున్న రహస్యము—మాతృకాచక్ర వివేకము, షట్చక్ర వివరణము మొదలగు గ్రంథములీ విషయములను వర్ణించును— ఈ రహస్యమును తెలిసికొని, మంత్రము, దైవము, ఆత్మ, గురువులనేకరూపముగ భావనచేయఁ గలిగిన వ్యక్తికి సిద్ధియు, మహిమలును గలుగును,

మంత్రములవలన సిద్ధికలుగునను విషయమును పతంజలి మహర్షి "జన్మౌషధిమన్త్రతపస్సమాధిజాస్సిద్ధయః—"అను సూత్రమునఁ జెప్పినారు. యోగశాస్త్రమునందుగూడనీ విషయమే యిట్లునిరూపితమైనది.

"మన్త్రయోగి, మన్త్రసిద్ధ్యా, తపస్సిద్ధ్యా హఠాన్వితః ।
జరాం విజిత్యామృత్యుం ప్రాప్నోతి లయయోగిచ సంయమైః ॥
మన్త్రసాధనతో దేవా దేవ్యః సంయాన్తి వశ్యతామ్ ।
పితరశ్చైవ జగతో యాన్తి తస్యైవ భోగ్యతామ్. ॥"

కాని యీ మన్త్రయోగరూపమగునుపాసన ఫలింపవలయునన్నచో, సాధకుడు శాస్త్రనియమములను పాటింపవలెను. ఈ సాధనగూడ విజ్ఞాన శాస్త్రపరిశోధనమువలె, నొకపరిశోధనమే యనియు, నియమశీలవంతులకే యిందును సిద్ధి లభించుననియు, నూరక మన్త్రావృత్తివలన నభిలషిత ఫలము సిద్ధింపదనియు తెలియవలయును.

షోడశాంగములు:—మన్త్రయోగసిద్ధికి 16 అంగములు కలవు.

"భవన్తి మన్త్రయోగస్య షోడశాంగాని నిశ్చితమ్ ।
యథా సుధాంశోర్జాయన్తే కలాః షోడశ శోభనాః॥"
భక్తిశ్శుద్ధిశ్చాసనం చ పంచాంగస్యాపి సేవనమ్ ।
ఆచారధారణే దివ్యదేశసేవన మిత్యపి ॥
ప్రాణక్రియా తథా ముద్రా తర్పణం హవనం బలిః ।
యోగో జపస్తథా ధ్యానం సమాధిశ్చేతి షోడశ ॥"

(1) భక్తి (2) శుద్ధి :—దిక్శుద్ధి, కాయశుద్ధి, స్థానశుద్ధి, అన్తశ్శుద్ధి, (3) ఆసనము, (4) పంచాంగసేవనము—గీత, సహస్రనామము, స్తవము, కవచము, హృదయము నను వానిని పఠించుట. (5) ఆచారము దివ్య, దక్షిణ, వామాచారములు. (6) ధారణము, అభ్యన్తరబాహ్యధారణములు. (7) దివ్యదేశసేవనము; తన్త్రములయందు 16 దివ్యదేశములు చెప్పబడినవి. వహ్ని, జలము, లింగము, స్థండిలము, కుడ్యము, పటము, మండలము, విశిఖము, నిత్యయన్త్రము, భావయన్త్రము, పీఠము, విగ్రహము, విభూతి, నాభి, హృదయము, శిరస్సు—వీనియందాయా దేవతోపాసనముజేయవలయును. (8) ప్రాణక్రియ, (9) ముద్రలు. (10) తర్పణము. (11) హవనము. (12) బలి. (13) యాగము. (14) జపము. (15) ధ్యానము. (16) సమాధి.

ఇట్లు షోడశాంగయుతమగు మన్త్రయోగసాధనము వలనను, ప్రతిమాద్యారాధనము వలనను, లోకశాన్తియు, నాత్మానుభూతియు కలుగునని పూర్వాచార సిద్ధాన్తము.

1. జపాత్సిద్ధిః జపాత్సిద్ధిః జపాత్సిద్ధిర్నసంశయః ।
2. అభిరూప్యాచ్చ బింబస్య పూజాయాశ్చ విశేషతః ।
సాధకస్య చ విశ్వాసాత్ దేవతాసన్నిధిర్భవేత్ ॥

॥ ఓం తత్సత్ ॥

నందిమండలము

జనపనేని వెంకట్రావు

పరమశివుని పరివారంలో ప్రధానం ప్రమథగణాలు ప్రమథగణముఖ్యుడు నందీశ్వరుడు. ఈశ్వర సాహాయ్య సిద్ధుడు. శివాలయ ప్రవేశానికి ముందు మనం దర్శించేది నందీశ్వరునే. నందిని ప్రార్థించికొని నంది శృంగమధ్యం నుంచి మన దృష్టులు సారిస్తేనే మనకు శివదర్శనప్రాప్తి. శివుడు శివంకరుడు. సిరిసంపదలకు శ్రేయస్సుకు నిధానమైన శివప్రీతికి ముందుమెట్టు నందిదేవుడు. శివునివాహనం పాడిపంటలకు మూలమైన వృషరూపధారి. ఈ కల్యాణ మూర్తి హిందువుల యిష్టదైవం గావడం శోచనీయమా ?

నవనందులు గల భూమి నందిమండలం. ఇది ప్రస్తుతం కర్నూలు జిల్లా నంద్యాల తాలూకాలోనిది. నంద్యాల అనే పేరు 'నంది ఆలయం' శబ్దానికి భిన్నరూపమేనట. సత్యమే కావచ్చు; మహానందిక్షేత్రం నంద్యాల తాలూకా లోనిదే. మహానందిచుట్టూ సుమారు 10 మైళ్లలోపున గల భూవలయంలోనే నవనందు లున్నాయి. 1. ప్రథమనంది, 2. నాగనంది, 3. వినాయకనంది, 4. గరుడనంది, 5. బ్రహ్మనంది, 6. సూర్యనంది, 7. విష్ణునంది, 8. సోమ నంది, 9. శివనంది అని నవనందుల పేర్లు.

నంద్యాల పట్టణ మధ్యంలోనిది బ్రహ్మనంది. సంవత్సర మంతా మహానంది విగ్రహాలకు మహదుత్సవాలు జరిగేది యిక్కడ. మహాశివరాత్రిరోజుల్లోమాత్రం మహానందితీసుకు పోతా రూరేగిస్తూ. శ్రీశైలనాథుని దర్శించి వచ్చే యాత్రికు లంతా యిక్కడికి వస్తారు. అందుచేతనే శివరాత్రి దాటిన రెండవనాటినుండి అయిదవనాటివరకు నంద్యాల పట్టణం పరమ యాత్రాస్థల మౌతుంది. ఊరేగింపుతో ఉత్సవాలతో శోభాయమానంగా ఉంటుంది.

నంద్యాలకూ మహానందికీ మధ్యలో ఒక చిన్నగ్రామం. ఆ గ్రామం దగ్గర సూర్యనంది క్షేత్రం. ఈ దేవాలయంలో ఒక లింగం మరొక రావిచెట్టు. రావిచెట్టు సూర్యచిహ్నం. దీని మహిమ కొలతలేనిదట. ఈనాటికీ యిది మహర్షుల నివాసస్థలమట. యోగ్యతగల భక్తులకే యీ మహర్షుల దర్శన భాగ్యం లభిస్తుందట. ఈయశ్వత్థప్రదర్శన మాత్రం చేత భక్తుల పాపపంకిలాలు భస్మీభూతమైపోతాయట.

విష్ణునంది లేక కృష్ణనంది అనే పుణ్యస్థలం నంద్యాల కవతల రెండుమైళ్ల దూరంలోని అడవిలో ఉన్నది. ఇక్కడ ఒక చెరువు దగ్గర బుగ్గలోనుంచి వస్తుందట యీ చెరువు లోనికి నీరు. ఎక్కడో మూడుచెట్ల అడుగుభాగంలో మూడు వృక్షాలు. స్ఫటికంవలె స్వచ్ఛమై పవిత్రమైన నీరు. మహానంది చెరువు నీటిని మించిపోతుంది.

నంద్యాల నగరంలోనే మరిమూడు నందిక్షేత్రా లున్నాయి. రైలుస్టేషనుకు దగ్గరగా ఉన్నదొక గుడి. దాని చుట్టూ సెలయేరు.

ఈ గుడినే ప్రథమ నందిగుడి అంటారు. ప్రతిరోజూ రాత్రి పెద్ద తాచుపామొకటి ఆలయగర్భంలోకి ప్రవేశించే దనీ శివలింగానికి పడగతో నీడపట్టేదనీ తాము ప్రతిరాత్రీ చూచేవారమని యీనాటి నంద్యాలలో వయోవృద్ధులు చెబుతారు. ఈ దేవస్థానం యీనాటికి పెద్ద పెద్ద నెఱలు విచ్చిపోయింది. ధనాభావంచేత మరమ్మతులు చేయించడం జరుగలేదు.

బ్రహ్మనందికి ఫర్లాంగుదూరంలో సోమనంద్యాలయం. దీనిలోని లింగం పసుపు తెలుపులు గలిసిన పవిత్ర వర్ణంతో చూడ సొంపుగా ఉంటుంది.

నంద్యాలకు పడమరగా ఆంజనేయస్వామివారి ఆలయం ఉన్నది. దీనిలోని నంది నాగనంది. ఈ లింగం వేరొక ఆలయంలోనిదనీ మ్లేచ్ఛుల దురహంకారాని కత్తె పోయిన తవాలయంనుండి యీ లింగాన్ని తెచ్చి యీ ఆలయంలో ప్రతిష్ఠించినారనీ చెప్పుకొంటా రిక్కడి పౌరులు.

కనుమాల కాలువగట్టున నంద్యాల కీశాన్యంగా వెలి సింది శివనందిక్షేత్రం. ఈ స్థలం పరమపవిత్రమైనది. దేవతలిక్కడ దివ్వెల్లా తిరుగుతుంటారని ప్రతీతి.

మహానందికి పడమరగా మైలుదూరంలో గరుడనందీశ్వ రాలయం. దీనినే నాగనంది అంటారుకూడా. ఇక్కడే ఉన్నది మహానందీశ్వరుని రథశాల ప్రస్తుతం.

నంద్యాలకు దక్షిణదిక్కుగా పూర్వం కోట ఉండేది. ఈనాడు కోటదిబ్బలుమాత్రం గానవస్తాయి ఈ దిబ్బలు క్రింద భువనేశ్వరంలో మరొక ముఖ్యాలయం ఉన్నది. దీనిలోని లింగంకూడా మల్లికార్జునస్వామివారే. దీని యిరువైపుల తలుపులు మూసి కనబడతాయి. ఒకతలుపు తెరిస్తే అక్కడశక్త్యాలయం ఉన్నదనీ యీరెండాలయాల్లో దైవాలు పూర్వపురాజుల యిష్టదైవాలై పూజింపబడ్డారనీ యీ చుట్టుప్రక్కల ప్రతీతి.

నవనందియాత్రలకు ముఖ్యకాలం కార్తికమాఘమాస ములు. ఆకాలం యీ క్షేత్రాల్లో భక్తయాత్రికులు వేలాది

వారిని పూజించడం. అక్కడి నెలవుతీసుకోవడం. రెండు మైళ్ళలో గరుడనందిని చేరడం. అక్కడికి దగ్గరగా మైలులో నాగనందిని దర్శించడం. అప్పుడు నగర మధ్యంలో బ్రహ్మనందిని సేవించడం. అక్కడికి తూర్పుగా పద్మాంగుళాకారంలో సోమనందికి మ్రొక్కడం. తదుపరి ఆగ్నేయంగా శివనందికి పోవడం. పైన రెండుమైళ్ళలో విష్ణునంది నారాధించడం. ఆపైన వినాయకనంది. ఆపైన మహానంది. తుట్టతుదకు సూర్యనందిని చూడడం. యాత్ర పూర్తిచెయ్యడం భక్తుల మామూలు.

నందిమండలాన్నిగూర్చి పూర్వగాథలున్నాయి. ఒక కథ చెబుతుంది. కృతయుగారంభంలొ పర్వతుడనేవానికి యిద్దరు కొడుకు లుండేవారు. వారి పేర్లు శిలాదుడు, నంది. అన్నాహారాలు విసర్జించి శిలాభక్షణ మాత్రం చేస్తూ శివదేవుని గూర్చి తీవ్రతపస్సు చేయడం చేత పెద్ద వానికి శిలాదుడనే పేరు సార్థక మయింది. శివుడు మెచ్చి శిలాదునికి పర్వతాకారం ప్రసాదించి తానా పర్వతంమీదనే నివసింప మొదలు పెట్టినాడు. ఈపర్వతమే నేటి శ్రీశైలం నంది కూడ యీ విధంగానే పరమశివునిగూర్చి పరమ తపస్సు చేశాడు. శివుడు మెచ్చి నందినితన ప్రసిద్ధ వాహనంగా చేసికొన్నాడు. నంది తపస్సుచేసిన చోటే యీనాటి నవనందులున్నచోటు నందులనే భారతదేశరాజు లీ ప్రదేశాన్ని క్రీస్తుశకం 11 వ శతాబ్దంలో పరిపాలించినప్పుడు వా రనేక దేవాలయాలను కట్టించి వానిలో తమ యిష్ట దైవమైన నందులను ప్రతిష్ఠించారనీ నవనందులు వారి ప్రతిష్ఠయనీ యీ నవనందులున్నచోటు నంది మండల మనీ చరిత్ర ప్రసిద్ధి.

మన పూర్వయుగాల్లో మహర్షులు తపస్సుచేసిన లలితా శ్రమాలీనాటికీలేకపోలేదు. అజంతా గుహల్లోను నాగార్జున కొండల్లోనూ మన పూర్వశిల్పులు ప్రదర్శించిన పరిపూర్ణ కళాపాటవ మింకా నశించిపోలేదు. ఆంధ్రదేశములో ముఖ్యమైన దేవాలయాల కొకసారి పోయి చూడండి. దుర్గమారణ్యాల మధ్యనున్నాయి. మాటుపడి ప్రవహించే నీటి బుగ్గలతో రమ్యమైన చెఱువులతొ మనోహరమైన సెల యేళ్లతో అరుదైన కళాశిల్పాలతో నిండిన కొండల మధ్య నున్నాయి, అటు ఉత్తరాదిని సింహాచలం, యిటు దక్షిణాదిని మహానంది; పోయి చూడండి. కానల్లో ఖాళీస్థలాలన్నీ తపోవనాలైపోయిన వానాడు. వెలసిన దేవస్థానాలన్నీ దేవస్థానాలే గాక శిల్పస్థానాలై కళానిలయా లయినవానాడు. కళలూరి జయ చిహ్నాంకితమైన మన పెద్దలనాటి కాలాన్ని స్ఫురణకు తెస్తాయి మనకి దృశ్యాలు సింహాచలంలోని శిల్పం మన పూర్వులది. ప్రకృతి రమణిలోని ప్రతిరూపం ప్రతిసౌందర్యం యిక్కడ ప్రత్యక్షంగా చూసాం. మహానందిలో కళాచాతుర్యం సజీవశిల్పియొక్క పని. పలు రకాల మానవరూపభంగిమ లిక్కడ భావపరిపక్వంగా ప్రకృతిని మేళవించి పరికల్పింపబడ్డాయన్నమాట కళోపాసకులంతా గమనించగలరు. మహానందీశ్వరాలయం లోని ప్రతిభాగం మనకీ సత్యాన్ని చాటగలదు. మననం చేసిచూడండి.

మహానంది కర్నూలు జిల్లా నంద్యాలకు 10 మైళ్ల దూరం మాత్రం. నంద్యాలనుండి యిక్కడికి మోటారు మీద సుఖ ప్రయాణం చెయ్య దగ్గ మార్గం గలదు మహానంది అడవిమధ్య ఉన్నది. పలుదిశలా పచ్చని చెట్లూ, కదళీవనాలు, నారింజతోపులు, కొబ్బరితోటలు చుట్టూ ఉన్నాయి. ఫలభానమైన పర్వతాలగుట్టకర్నూలు జిల్లా, చలిదేశం, ఇందులో మహానంది నందన వనం ఎంత తారతమ్యం !

మహానంది దేవాలయం అపురూపం, అద్వితీయం, గర్భాలయంమీది విమానం స్వచ్ఛమైన ఉత్తరభారత నాగర సాంప్రదాయం; జైనదేవాలయాలవలే వక్రరేఖా వృతమైన శిఖరం, ఎంతో క్రమపడి చేసిన చక్కని అలంకారం ఆకాశానికంటుతుంది తిన్నగా, చదునైన ప్రక్కలతో చతురాకారమైన గర్భగృహంమీద నిలిచింది. సమరేఖలు కలిగి పోనుపోను సన్నబడి అనేకాంతస్థులతో తిన్నెపై తిన్నెవలె మిన్నుతుండే ద్రవిడ విమానం గాదిది. ఈ విమానాన్ని గూర్చిన పూర్వకథ విని ఉంటారు.

పూర్వకాలంలో ఉత్తరాదినుంచి వచ్చిన రససిద్ధుడొక డీ విమానాన్ని కట్టినాడట. కూలి యివ్వవలసి వచ్చినదట. కూలివాళ్లందరిచేతనూ కుప్పలు పెట్టించాడట యిసుక. ఒక్క మంత్రం చదివినాడట. కూలీలపనికి చాలినంత ధనం సృష్టించాడట. ఈకథ కనుగుణంగా యీ విమానసింహద్వారం పశ్చిమముఖంగా ఉన్నది. పశ్చిమద్వారాలు గల ఆలయాలు భగవన్నిర్మితాలనీ ఋషుల కట్టడాలనీ ప్రతీతి.

గర్భాలయంలో లింగం అద్వితీయమైనది. భారత దేశంలో యిటువంటిదింకొకటిలేదు. ఇది రెండు గుంటలుగల చక్కని మోటుశిల. కాని దీనిలో సాల గ్రామాలు విష్ణుచిహ్నాలుగా గణిస్తారు వైష్ణవులు. అందు జేత యీ లింగం చాలా మహిమ గలదట.

స్వామివారి భార్య కామేశ్వరీదేవి. ఈమె కొక ప్రత్యేకాలయం ఉన్నది. విగ్రహం మిక్కిలి గంభీరమైనది. నాలుగు భుజాలు, పైరెండు చేతుల్లోనూ లక్ష్మీదేవికివలె తామరపువ్వులుంటాయి. దేవి యెదుట శ్రీచక్రం మహా పురుషుడు కేవలం శంకరాచార్యులవారి ప్రతిష్ఠ. అమ్మవారికనుల మీదను యీ చక్రం మీదనూ దృష్టి కేంద్రీ

సరించి కన్నులు మూసికొన్నవారికి తమతమ సంస్కారాలకు తగ్గ దర్శనం లభిస్తుందట. దేవాలయముఖమంటపం యిటీవల కట్టినది. భైరవజోస్యుల మహానందయ్యగారి ప్రేరేపణవల్ల యీ ముఖమంటపనిర్మాణ మయింది. ఇందలి కళ శ్రేష్ఠమైనది. కళాప్రపంచంలో మన పూర్వపుహక్కు లింకా పోలేదని గర్వపడడానికి మనకిది తార్కాణం. లలిత సుకుమారరేఖలు. అతి సూక్ష్మ వివరవిస్పష్టాలు - తూచిపంచిన వైఖరులు-ఎన్ని సౌంపర్యాలో యేకభవించి కనబడతా యిక్కడ. ఒక దివ్యకళ- ఒక దివ్యఫలం యేర్పరుస్తాయి. సులభంగా మరిచి పోలేము.

శ్రీశైలంలోవలే మహనందిలో లింగం గూడా భూమికి కొంచెం యెత్తుగా ఉంటుంది. తల లొగ్గి ముట్టుకొని తమిదీరసేవింప వచ్చు భక్తులందరూ. ఈ లింగాన్ని గూర్చి ఒక చిత్రగాథ. కపిలగోవు ఒక పుట్టమీద పాలు వర్షిస్తుండేది. పుట్టక్రింద బాల కృష్ణుడు నోరు తెరిచి నిలిచి పాలు త్రాగేవాడు. గొల్లడొక డిది చూచాడు. ఊరి పెద్ద నందుని చెవున వేశాడు. చూదామని నందుడు పరువున వచ్చాడు.

ఒక మాటున నిలచి చూడబోయాడు. కాని యీ అద్భుత దర్శనంతో తబ్బిబ్బులు పడ్డాడు. వెలుపలికి తూలేడు. ఇది చూచి గోవు భయపడింది. పుట్టను త్రొక్కేసింది. గోవుగిట్ట పుట్టమీద ముద్రిత మయింది శాశ్వతంగా. తన అపరాధానికి నందుడు చాలా విచారించాడు. ఇష్టదైవమైన సందిని పూజించాడు. నంది ప్రత్యక్షమయింది. గోవు త్రొక్కిన పుట్ట శిలాలింగ మయ్యేటట్టు ప్రసాదించింది. ఊరిపెద్ద దగ్గరచెలమలో స్నానం చేశాడు. మహానంది తీర్థం యిలాగయిందుత్పత్తి; ఏమైతేనేమి? నిరాడంబర మైన కథ. భక్తివిశ్వాసపూరితం! "యే యథామాం ప్రపద్యంతే తాన్ తదైవ భజామ్యహం" అనే గీతా సూత్రాన్ని ఋజువు చేస్తుంది.

గర్భాలయం యెదుట పెద్దనంది. ఈ నందివల్లనూ దీని యెదుట చెరువువల్లనూ యీ క్షేత్రానికీ మహానంది తీర్థం అనే పేరు వచ్చింది. దేవాలయ ప్రాకారాని కవ్వల విష్ణుకుండం బ్రహ్మకుండం అనే మరోరెండు చెఱువు లున్నాయి. హిందూదైవత శ్రేణిలో త్రిమూర్తిత్వానికి గుడి లోని స్వామివారతీతుడని యీ చెరువులే నిరూపిస్తాయి, ఇదే విధంగా లింగ మేర్పడిన వంకలు ప్రకృతి పురుష తత్వాలను తెలుపు తుంటాయి. ఈ రెండు వంకలూ కలిస్తే వృత్త మేర్పడుతుంది. 'పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా వశిష్యతే' అనే ఉపనిషచ్ఛ్రుతి యిదే. ప్రకృతి రేఖలో రంధ్ర మొకటున్నది. తరిచి చూస్తే బాహ్య ప్రపంచం వట్టి శూన్యమేనని సూచిస్తుందీరంధ్రం. ఈ విధంగా భగవంతుడు త్రిగుణ త్రిలోకాతీతుడైన యేకైక మూర్తి అని బోధిస్తుంది యీ ఆలయం.

ప్రధానమైన చెఱువు రుద్రకుండం. దూరదూరదేశ యాత్రికులు వస్తుంటారీచెఱువులో స్నానమాడడానికి స్ఫటిక స్వచ్ఛ సమృద్ధతీర్థం. ఎక్కడిదో మాటుపడ్డ మంచి మంచి బుగ్గలలోనుంచి ప్రవహించి వస్తుంది. మహానంది సమస్త హిందూదేశ జనసమ్మతం కావడానికిచెఱువే కారణమేమో! శరీరానికీ జలస్పర్శ విద్యుత్స్పర్శఅంటారు, ఏకాగ్రత కలవాటు పడ్డవారు. ఉదారమూర్తి పరమేశ్వరుడే భక్తుల పాపపంకిల పరిహారార్థం యీ పవిత్రజల ప్రవాహాన్ని పంపిస్తున్నా డంటారు వాడుకగా. ఈ చెఱువులోనికి 5 ధారలు వస్తుంటాయి ఒక్కొకటి 4 అంగుళాల చతురం గలది. అన్నీ గర్భాలయం ప్రక్కనుంచి బయలు దేరినవి. శ్రీశైలధార, నరసింహధార, వైవోనిధిధార, నంది తీర్థం, కాశీతీర్థం, అంటారు వీటిని. నందినోట వచ్చేతీర్థం ప్రశస్తమైనది. దీనిలోనుంచి వచ్చేనీరు సామాన్యం గాదు. అతిమధురమే కాదు, ఆరోగ్యప్రదం, చుట్టుప్రక్కల యిరువదివేలు గెకరాల భూమి సాగవుతుందీ నీటితో. ఇది జీవధార ఎన్నడూ ఎండిపోదు. స్ఫటికంవలె స్వచ్ఛమైన నీరు. పైనుంచి అడుగుభాగం గనబడుతుందద్దంలాగు. ఈ చెఱువు 60 అడుగుల చతురం కలది. నలువైపులా గుమ్మాలూ లోనికి మెట్లూ ఉన్నాయి. చెఱువు లోనికీ బైటకీ మహాచాతుర్యంగా మార్గాలేర్పరుప బడ్డాయి.

ఎప్పుడు చూచినా చెఱువులో నాలుగున్నర అడుగుల నీరుంటుంది. మునిగిపోతామనే భయంలేదు. అందరూ యథేచ్ఛగా స్నానాలు చేయవచ్చు. ఈ చెఱువులో ఒక్కసారి మునిగితే చాలు. ఐహికబాధలన్నీ అంతరించి పోతాయి. గంటలకొలది దీనిలోనే ఉండా లనిపిస్తుంది. ఈవలికి రావడం యిష్టంకాదు. చెఱువుమధ్యలో ఓరాతి మంటపం. దీనిలో 5 శివలింగాలు బ్రతిష్ఠింపబడ్డాయి, ఇది శ్రీశైలంలోని మంగళగౌరి మాదిరి. ప్రతి యాత్రికుడూ యథేచ్ఛగా అభిషేకం చేసికోవచ్చు. చెఱువు గోడలు చక్కగాచెక్కిన రాతి కట్టడాలు. గణేశ్వరుడు నటరాజు వరాహావతారం రాసక్రీడ మున్నగు శిల్పచిత్రా లీ గోడల మీద చూడగలం.

ఈ చెఱువు కొకప్రక్కన శిలాశాసన మొకటున్నది. దురదృష్టవశాత్తూ సరిగా కనుపించడంలేదు దీనిమీదక్షరాలు. మహానంద్యాలయాన్ని గూర్చిగాని మహానందిని గూర్చిగాని తగినన్ని వివరాలు దొరుకవు. శివనందివద్ద క్రీస్తుశకం 1046 నాటి శిలాశాసనం మహానంది తీర్థాన్ని గూర్చి కొంచెం చెబుతుంది. విజయనగర సామ్రాట్టు

[illegible] సాక్షాత్కారం యా తీర్థపిపాసుల [illegible]

[illegible] మహాద్వారం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బొమ్మలు [illegible] [illegible] [illegible] [illegible] ప్రాకా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యాత్రికు [illegible] [illegible] ప్రాకారానికి వెలుపల కూడా [illegible] [illegible] ఈ మంటపాల్లో [illegible] [illegible] యాత్రికులుబసచేస్తుంటారు. [illegible] వెనుక చిన్నగుడులు మూడున్నాయి. [illegible] మనస్ఫూర్తిగా పూజం [illegible] [illegible] తుర్యావస్థకు తీసుకు [illegible] యా లింగాలు. మధ్యలో [illegible] లింగం [illegible] ముఖం గలది. [illegible] సహజమైన బావోద్రేక ముద్రలు ప్రతిఫలింపజేస్తుంది. ఈ ఆలయముల ప్రక్క [illegible] రాముల వారి ఆలయం. పైజెప్పిన శిల్పియే యా ఆలయాన్ని నిర్మించాడుట. పూజ్యులు మహానందయ్యగారి భార్యయే యా ఆలయనిర్మాణ కారకురాలు. ఈ ఆలయ ముఖ మంటపంలో అవతారాలూ మహర్షుల చిత్రాలూ చిత్రించాడు పైజెప్పినశిల్పి. పూజార్థ ఫలపుష్పాలు గొనిపోయే [illegible] పుపప ప్రతిమలను గూడా చిత్రించాడు. ఈ శిల్పం [illegible] చాతుర్యాల ననుకరించడమేకాదు. వానిలో ఉత్తమ [illegible] జంగమలను ప్రదర్శించింది. అందంగా వంచిన తల [illegible] చోట. [illegible] కట్టుగాని చేతివ్రేలుగాని మహాచతురంగా [illegible] ఒకచోట. త్రిభంగజంగిమ మరొకచోట. [illegible] కలదిద్దిన చిత్రాలు. ఈబొమ్మలు [illegible] కళాప్రపూర్ణుడు [illegible] దగినవాడు [illegible]!

నందిమండల [illegible] అనేకమార్పులకు లోనయింది. [illegible] రాజుల తరువాత విజయనగర సామ్రాట్టులు సంప్యాలయాలకు మిక్కిలి పోషించి వృద్ధి చేశారు. ఆ వెనుక మహమ్మదీయుల దాడులలో శిథిలమై [illegible] వచ్చాయివి. అయినా మిగిలి [illegible] న్నంటుతున్న [illegible] త్రాలింకా యెన్నో ఉన్నాయి. రాజవంశాలు రావచ్చు, [illegible] వచ్చు. [illegible] విగ్రహనాశనం చెయ్యవచ్చు. భక్తి తత్వాన్ని భంగపరచలేదు మాత్రం. అనుగ్రహిస్తే కొద్దీ ఆకాశ [illegible] తుందది.

సౌఖ్యం! నందిమండలం, సంప్యాలయాలు.

(Land of Nava Nandis" "నవనంది క్షేత్రము" అను ఆంగ్లవ్యాసమునకు తెలుగున స్వేచ్ఛానువాద మీ వ్యాసము. "మహానంది"ని గురించి అందరకును తెలియుటకే యీ వ్యాస మిందు ప్రచురింపబడినది. గాన పునరుక్తాశంకావకాశముండదని యాశయము. ఇట్లే ఆంగ్ల మున ప్రచురితములగు ప్రసిద్ధదేవాలయములను గురిం చిన వ్యాసములనుగూడ అందరికిని అందుబాటుగ తెలు గులో మున్ముందు ప్రచురింపబడును.)

(సంపాదకుడు)

ఆరాధనపత్రిక జయపాల్గుణ సంచికయందు పదునేనవపుటలో విజ్ఞులకు విన్నపమను శీర్షికక్రింద సంశయమును చూచితిని. ఈ ఉదహరించిన, శ్లోకమంలిప, ఉత్తరార్ధము, చందో బద్ధముగా లేదు, ఇయ్యది అత్రికృత, సమూర్తార్చనాదికరణములోనిది. దీని నిజస్వరూపము (శ్లో) అకాలమృత్యుహరణం, సర్వవ్యాధి నివారణం। సర్వపాపక్షయ శమనం, విష్ణోఃపాదోదకం శుభం॥ అని యున్నది. ఇయ్యది తీర్థగ్రహణమునకు మాత్రమే ఉపయుక్తమైనది. ప్రసాదస్వీకార కాలమందీ శ్లోకపఠనమునావశ్యకము. ఇక వైష్ణవస్వాములకు తీర్థవినియోగకాలమందీ శ్లోక పఠనమావశ్యకమా యనునది యున్నది. తీర్థగ్రహణమందు, వైష్ణవస్వాములకొక తీరునను, ఇతరుల కింకొక తీరునను శాస్త్రకారులు చెప్పియుండలేము; కనుక కులమత విభేదము లేక తీర్థగ్రహణమావశ్యమైయున్న ప్రతివ్యక్తియు నీ శ్లోకము నుచ్చరించుచు తీర్థగ్రహణము చేయవలెను.

ఇక, నీ శ్లోకమర్చకుడెందుల కుచ్చరించుచున్నాడని, యడుగవచ్చును. అర్చకుడు, పూజకప్రతినిధిగా, ఆలయార్చనమందుండి యుండుటచే ఈ శ్లోకము నుచ్చరించుట కనముఖ్యు లైన పూజకులవిషయమందుచ్చరించుచున్నాడని గమనించవగియున్నది,

వేదాంతం శేషాచార్యులు.
ఆంధ్రజాతీయకళాశాల విద్యార్థి, మచిలీపట్నము

భగవదుపచారములు - తత్ప్రయోజనము ౨

పండిత వేదాంతం సత్యనారాయణాచార్యులు

క్రిందటి వ్యాసములో ప్రధానద్వారపాలకుడైన మణికునకు నమస్కరించుటవరకు వ్రాసియుంటిని. మణికాభివాదనమునకు పిమ్మట పూజకుడు మణికునొద్దనుండి యంత్రికాదానము చేయతగియున్నది; యంత్రిక యనగా (కవాటోద్ఘాటనమునకు ఉపయుక్తమైన ఆయససాధనము) దీనినే కుంచిక యనియు కుంచెకోల యనియు చెప్పుదురు. దీనిసహాయముతో తలుపులకు లోపలిభాగమందు వేయబడియున్న గడియ తీయబడుచున్నది. అధునాతన నాగరికప్రపంచమందు ప్రస్తుతమున ఇట్టి సాధనములు విరళమై తాళములు తాళపుచెవులు విరివిగా నుపయోగింపబడుచున్నవి. ఈ యంత్రిక ద్వార రక్షణార్థమై వేచియున్న మణికునకు ఆయుధవిశేషముగా నుపయోగపడుచున్నది.

'మణికో యంత్రికాయుధ' ఇతిమరీచిః; యంత్రికాం 'నిరస్తంరక్ష' ఇత్యాదాయ; ఆదాయ, అనగా తీసికొని అని యర్థము. దీనిపై ఎవరివద్దనుండి? యను ప్రశ్ననిష్పన్నమగునుకదా, అప్పుడు 'యంత్రికాయుధుడైన మణికునొద్దనుండి' యని చెప్పదగియున్నది. శ్రీవైఖానసభగవచ్ఛాస్త్రానుసారమర్చింపబడుచున్న తిరుమల వగైరా క్షేత్రములందీసాంప్రదాయము చూడదగియున్నది. పూజకుడు మణికాభివందనము జేసినపిమ్మట తనవద్దనున్న కుంచికను మణికునొద్దనుంచి 'నిరస్తం రక్షః' అను మంత్రము నుచ్చరించుచు తిరిగి తీసికొనును.

(మం) నిరస్తగ్ం రక్షో నిరస్తోఽఘశగ్ంసో నిరస్తా అరాతయః। ససోమా దేవా రక్షధ్వం। నిరస్తం, రక్షః, నిరస్తః, అఘశంసః, నిరస్తాః, అరాతయః, ససోమాః, దేవాః, రక్షధ్వం, హేమణిక ఇత్యధ్యాహార్యః; రక్షఃకర్మవిఘ్నకరం, యాతునిరస్తంఖలు; అఘాని పాపాని శంసతీత్యఘశంసః భగవదారాధనరూపయజనకర్మణోవిఘ్నకర్తా పాపసమాచారః నిరస్తఃఖలు; అరాతయః, ఈశ్వరోపాసకస్య మమ శత్రవః నిరస్తాః భవంతు, మయా క్రియమాణే సగుణారాధనే కర్మణి ససోమాః దేవాః రక్షధ్వం; మాం రక్షంత్విత్యర్థః.

(తా) ఓ మణికా, వైదికకర్మలను ద్వేషించునట్టి రక్షస్సులను పారద్రోలితివిగదా! భగవద్యజనమును ప్రశాంతముగా కొనసాగనీయక పాపసమాచారములను చెప్పువారినీ ప్రాంతములకు చేరనీయలేదుకదా! మోక్షైకసాధనమైన ఈశ్వరోపాసనము చేయు నాయొక్క శత్రువులు నిరస్తులగుచుందురుగాక: నే చేయుచుండు భగవద్యజనమందు సోమునితో కలిసియుండు దేవతలు నాకు రక్షకులయ్యెదరు గాక; 'యంత్రికాయాం మార్తాండమావాహయామి' యంత్రికకధిదేవత మార్తాండుడు. అధిదేవత యనగా ఆయా వస్తువును ధరించి పూజకునకు సహాయభూతుడుగా నుండువాడని భావము.

(శ్లో) తత్తద్ద్రవ్యధరాః దేవాః తత్తద్ద్రవ్యాధిదేవతాః। తత్తద్ద్రవ్యధరాః స్మృత్వా పూజయేత్తు యథావిధి॥ ఇతి భృగుః. మార్తాండుని యంత్రికయందావహించి 'హిరణ్యపాణి' మితికవాటే సంయోజ్య (మం) హిరణ్యపాణిమూతయే సవితారముపహ్వయే। సచేత్తా దేవతాపదమ్॥ ఈ మంత్రముచ్చరించుచు యంత్రికను కవాటఛిద్రమందుంచవలెను.

మంత్రార్థము: హిరణ్యపాణిం, ఊతయే, సవితారం ఉపహ్వయే, సః, చేత్తా, దేవతా పదమ్, హిరణ్యం పాణౌ యస్యసః హిరణ్యపాణిః తం సవితారం, ఊతయే = అస్మాకంరక్షణాయ, ఉపహ్వయే = సమాహ్వయే; కిమర్థం సవితార మాహ్వయసి? సః = సవితా దేవతా పదమస్మదాదీనాం భగవదారాధకానాం యోగ్యంస్థానం, చేత్తా = జ్ఞాతా; తస్మాత్కారణాత్కర్మసాక్షిణం సవితారమాహూయ పునరావృత్తిరహితం శాశ్వతదివ్యలోకప్రాపకం భగవదారాధనం కర్మ కర్తుం కవాటోద్ఘాటనం కరోమితి భావః. సవితయనగా కర్మప్రేరకుడని యర్థము. భగవదారాధనరూపమైన సత్కర్మకరణమునకు మమ్ముల ప్రేరించి తదారాధకులమైన మాకు యోగ్యస్థానము, నిర్ణయము చేయునమర్థుడైనట్టిన్ని హిరణ్మయములైన కరణములుగల—అనగా బంగారమువలె ప్రకాశవంతములైన చేతుల్గల సూర్యభగవానుని మాకు రక్షకునిగా కోరి యాహ్వానముచేయుచున్నాము.

'దివంవివృణోత్వితి' కవాటావుద్ఘాటయతి; (మం) దివం వివృణోతు దివి స్వర్గం పిహితద్వారం వివృణోతు। దివ్యంతరిక్షే దేవతానాం సాప్సరోగణమభివర్షయతామ్॥' ఈ మంత్రముచ్చరించుచు తలుపులు తెరచుచున్నాడు.

దివం, వివృణోతు, దివి, స్వర్గం, పిహితద్వారం, వివృణోతు దివి,అంతరిక్షే, దేవతానాం, సాప్సరోగణం, అభివర్షయతామ్, దివమాకాశం వివృణోతు-విగతావరణం కరోతు, దివి అంతరిక్షే స్వర్గం-స్వర్గసంబంధి పిహితద్వారం పాపిప్రవేశ నిరసనాయావృతద్వారం, వివృణోతు దివి = స్వర్గే

[illegible] = ఆకాశేచ విమలానాం సప్తర్షిగణ పుష్ప [illegible] విగతావరణమపవర్గయతామ్॥ తలు [illegible] పుణ్యమంత్రమునుచ్చరించుటలో భావ [illegible] మాయయను గర్భాలయద్వారము తెరచుటలో నాకాశతత్త్వమైన గర్భాలయాంతర్భాగము తమోరూపమైన చీకటితో వ్యాపించినదై ద్వారోద్ఘాటనానంతర మట్టి చీకటి తొలగి దివ్యమంగళవిగ్రహరూపమైన పరమాత్మను సందర్శించుట కవకాశము కల్పించుచున్నది. 'దివం వివృణోతు' అనగా ఆకాశము వితతావరణమైనదగుగాక; యని అర్థము. ఆకాశమనగా గర్భాలయావకాశము, విగతావరణమనగా చీకటిని కోల్పోయినదగుగాక, యని భావము. గర్భాలయ ద్వారము తెరచినపిమ్మట స్వర్గసదృశమైన గర్భాలయావకాశమందు దివ్యమంగళవిగ్రహరూపియైన దేవదేవుని దర్శింపగలుగుచున్నారము. దేవదేవుని సందర్శనము సమస్త పాపవినిర్మోచకమైనది.

(శ్లో) అహరేకం హరెర్బింబమాపాదమవలోకయేత్। పాతకాన్యాశు నశ్యంతి సంప్రస్తూపపాతక, మితి ఖల్వార్యోక్తిః; రోజుకొకమారైనను దివ్యమంగళవిగ్రహరూపియైన సర్వేశ్వరు నాపాదమస్తకము తిలకించినచో బ్రహ్మహత్యాది మహాపాతకములు సైతము తొలగిపోవును. పాపవినిర్ముక్తుడైన జీవి దివ్యలోకప్రాప్తి కర్హుడగుచున్నాడు. దివ్యలోకప్రాప్తి కర్హములైన శరీరములుగలమాకు అంతరిక్షమందలి దేవయోనిసంజాతులైన నాట్యకళావిశారదులగు నప్సరస్త్రీగణంబులను గానకళావిశారదులైన కిన్నరగంధర్వాదిగణంబులను మేము చూడగలుగునట్లు భగవాను డనుగ్రహించుగాక; యని భావము

ప్రబోధనవాద్యాదిభిః ప్రబోధ్యమానే భగవతి, ద్వారదేవై రనుజ్ఞాతో దక్షిణేన పదాస్తః ప్రవిశ్య అతోదేవాదినా దేవస్య ముఖం సమవీక్ష్య ప్రణమ్య; మేల్కొలుపులతోను మృదంగమురజపణవానకగోముఖాది వాద్యవిశేషములతోను, దేవదేవుని మేల్కొలిపినపిమ్మట ద్వారదేవాభ్యనుజ్ఞతో పూజకుడు గర్భాలయప్రవేశము చేయవలెను. గర్భాలయ ప్రవేశకాలమందు ముందుగా, కుడికాలు పెట్టవలెననుట సత్సంప్రదాయము. ద్వారదేవతలనగా,

(శ్లో) భువంగశ్చ పతంగశ్చ పతిరో వరణస్తథా। ఏతే ద్వారాధిదేవాస్స్యుః తాననుజ్ఞాప్య సంప్రవిశేత్॥ భువంగుడు, పతంగుడు, పతిరుడు, వరణుడునను నల్వురు ద్వారశాఖలకధిదేవతలు; ఇందు ద్వారస్య దక్షిణే భాగే భువంగం బోధయేద్బుధః। భువంగశ్చాప్యకాలేతు పాదాభ్యాం సంప్రసారితః॥ కుంచితస్త్వర్చనాకాలే దేవేశస్య విశేషతః। అర్చాకాలావసానేతు అసీనస్స్వపితి ప్రభుః॥ ద్వారబంధముకధిదేవతయైన భువంగుడు ద్వారదక్షిణభాగమందు శిరస్సునుంచి కాలు చాచిద్వారబంధమునకడ్డముగా అర్చనాకాలవ్యతిరిక్తకాలమందు పరుండియుండును కనుక అతనిని మేల్కొలిపి ఆతనియభ్యనుజ్ఞతో లోన ప్రవేశించవలెననియమము; ద్వారదేవాభ్యనుజ్ఞతోనభ్యంతరప్రవిష్టుడైనపూజకుడు అతోదేవాది, షణ్మంత్రములఠించుచు దివ్యచిన్మయశరీరియైన పరాత్పరుని పాదములనుండి శిరః పర్యంతము భక్తి భావముతోచూచి నమస్కరించవలెను; ప్రణమ్య-అనగా ప్రకర్షేణ నమనము (మిక్కిలి లొంగుబాటు చెందియని భావము.

(శ్లో) భగవాన్మేవరో నిత్యమహం ప్రత్యవరస్సదా। ఇతి భావో నమః ప్రోక్తః నమనః కారణం హినః॥ షడ్గుణైశ్వర్య సంపన్నుండైన సర్వేశ్వరుడు నాకన్న గొప్పవాడను భావముతో జీవి తత్పాదపంకేరుహములందు మ్రోలుట ప్రణామమనబడుచున్నది. ఈ నమనము వాఙ్మనఃకాయ కృతమైనచో పరిపూర్ణమైనదగుచున్నది. పరిపూర్ణనమస్కృతితో శరణాగతుడైన జీవిని భక్తవత్సలుడైన భగవానుడు భక్తానుకంపాజనితవాత్సల్యాతిరేకముతో గభీర సంసారసాగరమునుండి దరిచేర్చి శాశ్వత దివ్యలోకమును ప్రసాదించుచున్నాడు. ప్రకృతిరూపిణియైన శ్రీ మహాలక్ష్మి యాతనావిశేషంబులననుభవించుచున్నజీవులంజూచి, జాలినొంది ఏకాంతమందు శ్రీ మహావిష్ణువు నిట్లడిగెను. "స్వామి! ఈ యాతనావిశేషంబులననుభవించుచున్న జీవులెట్లుతరింతురు; వీరలకెన్నాటకైన శాశ్వతదివ్యలోకము లభించునా? "యనిప్రశ్నించగా భగవానుడిట్లు సమాధానము చెప్పెను.

(శ్లో) మత్పదద్వంద్వమేవైకం ప్రపద్యంతే పరాయణం। ఉద్ధరిష్యామ్యహం దేవి సంసారాత్స్వయమేవతాన్॥ నాపదపంకేరుహములనేనెరనమ్మికొల్చినవారలను సంసరణమంది యాతనావిశేషంబులను అనుభవింపకుండునట్లను గ్రహించి రక్షించెదను.

మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే॥ ఏజీవులు నన్నుగూర్చి నమస్కరింతురో వారీ వైష్ణవమాయ నతితరించగల రని స్వాపభక్తుడైన పాండవమధ్యమునకు భగవానుడు చెప్పియుండెనుగదా!

(మం) అతో దేవా అవంతు నో యతో విష్ణుర్విచక్రమే। పృధివ్యాస్సప్తధామభిః॥ అతః, దేవాః, అవంతు, నః, యతః, విష్ణుః, విచక్రమే, పృధివ్యాః, సప్తధామభిః, విష్ణుః-విశ్వవ్యాపనశీలః పరమేశ్వరః, సప్తధామభిః - గాయత్ర్యుష్ణిగనుష్టుబ్బృహతీ పంక్తిత్రిష్టుబ్జగతీభిస్సప్తభిశ్ఛందోభిస్సాధనభూతైః, యతః 'పృధివ్యాః = యస్మాద్భూప్రదేశాత్, విచక్రమే - త్రివిధపాదక్రమణం కృతవాన్, అతః = అస్మాద్భూ

ప్రదేశాత్, సః = అస్మాన్, దేవాః, అవంతు-రక్షంతు; త్రివిక్రమావతారియైన శ్రీ మహావిష్ణువు మూడడుగులతో ఏలోకత్రయము నాక్రమించుటకు పరాక్రమించెనో అభూభాగమందున్న మమ్ములను దేవతలు రక్షించెదరుగాక.

(మం) ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్। సమూఢమస్యపాగ్ంసురే॥ ఇదం, విష్ణుః, విచక్రమే, త్రేధా, నిదధే, పదమ్, సమూఢమ్, అస్య, పాంసురే ; విష్ణుస్త్రివిక్రమావతారీ, ఇదం = ప్రతీయమానం జగదుద్దిశ్య, విచక్రమే = విశేషేణ క్రమణం కృతవాన్, తదా త్రిభిః ప్రకారైః పదమ్ = స్వకీయం పాదం నిదధే = ప్రక్షిప్తవాన్; అస్య విష్ణోః పాంసురే - ధూళియుక్తే పాదస్థానే, జగత్సర్వమ్ సమూఢమ్ = సమ్యగంతర్వ్యాప్తమభూత్.

త్రివిక్రమావతారియైన శ్రీమహావిష్ణువు పరిదృశ్యమానమగుచున్న జగత్తును మూడడుగులతో నాక్రమించు సమయమందు చెలరేగిన ధూళిచే కప్పబడిన ఈ జగత్తునుండి దేవతలు మమ్ము రక్షించెదరుగాక.

(మం) త్రీణి పదా విచక్రమే విష్ణుర్గోపా అదాభ్యః। తతో ధర్మాణి ధారయన్॥ త్రీణి, పదా, విచక్రమే, విష్ణుః, గోపాః, అదాభ్యః, తతః, ధర్మాణి, ధారయన్; గోపాః = సర్వస్య జగతో రక్షకః, అదాభ్యః = కేనాప్యతిరస్కార్యో విష్ణుః, తతః = తస్మాత్పాదత్రయాత్, ధర్మాణి = ధారయితవ్యాని సర్వాణి వస్తూని ధారయన్ = సంరక్షయన్, కృత్స్నేఽపిజగతి త్రీణి పదా విచక్రమే = పదత్రయం నిహితవానిత్యర్థః.

విశ్వవ్యాపనశీలుడై సకల జగద్రక్షకత్వము వహించిన శ్రీ మహావిష్ణువు తానుంచదలచిన పాదత్రయ స్థానముల నుండి రక్షణీయమైన సకలవస్తునిచయమును స్వయముగా రక్షించుచు పాదప్రక్షేపణము చేసినవాడాయెను. ఇట్టి కరుణాసింధువైన సమ్మహనీయునకు నమస్కారమని భావము.

(మం) విష్ణోః కర్మాణి పశ్యత యతో వ్రతాని పస్పశే। ఇంద్రస్య యుజ్యస్సఖా॥ విష్ణోః, కర్మాణి, పశ్యత, యతః, వ్రతాని, పస్పశే, ఇంద్రస్య, యుజ్యః, సఖా; హేజనాః విష్ణోః కర్మాణి = సృష్టిస్థితిసంహారచరితాని; పశ్యత, యతః = యైః కర్మభిః వ్రతాని = భవదీయ లౌకిక వైదిక కర్మాణి పస్పశే = స్పృష్టవాన్ ; సవిష్ణుః ఇంద్రస్య యుజ్యో యోగ్యస్సఖా; అత ఏవబలిమాచ్ఛిద్య లోకత్రయైశ్వర్యమింద్రాయదత్తవాన్; తాదృశ్యపరాక్రమవంతం స్వపక్షభక్తత్రాణతత్పరం విష్ణుం నమస్కుర్మహే॥ ఓజనులారా! ఏమహావిష్ణువు సృష్టిస్థితిలయములకైకనాయకుడై తన ప్రభావములచే మనయొంట్ల లౌకిక వైదిక వ్యాపారములను నడుపుచున్నాడో యట్టి విష్ణుదేవుడు స్వపక్షభక్తుడైన దేవేంద్రునకు త్రైలోక్యాధిపత్యమును తన పరాక్రమముచే సమకూర్చెను. భక్తత్రాణ తత్పరుండైన శ్రీమహావిష్ణువునకు ప్రణమిల్లినచో నీప్సితార్థములనొందెదరుగాన ప్రణమిల్లుడని భావము.

(మం) తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః। దివీవ చక్షురాతతమ్॥ తత్, విష్ణోః, పరమం, పదమ్, సదా, పశ్యంతి, సూరయః, దివి, ఇవ చక్షుః, ఆతతమ్, సూరయః జ్ఞానినః, విష్ణోస్తత్పరమం పదమ్, దివి నిరావరణే అంతరిక్షే, ఆతతమ్ చక్షురివ, సదా పశ్యంతి; వేదాంతమోక్షైకచింతనులైన జ్ఞానులు, విష్ణుమూర్తియొక్క పరత్వరూపమునుగాని విష్ణుదేవునకావాసస్థానమైన వైకుంఠలోకమునుగాని ప్రావరణరహితమైన యాకసమందలి దృశ్యములను మాంసచక్షువుచూడగలిగినట్లుచూడగలుగుచున్నారు. అట్లు జ్ఞానులు మాత్రమే చూడగలిగిన పరస్వరూపియగు నాపరమాత్మ భక్తవాత్సల్యముచే నర్చావతారియై దివ్యమంగళవిగ్రహరూపిగా మాంసచక్షుర్గోచరుడగుచున్నాడు ; గానమీరందరు చూచితరించెదరుగాకయని భావము.

(మం) తద్విప్రాసో విపన్యవో జాగృవాంసస్సమింధతే విష్ణోర్యత్పరమంపదమ్॥ తత్, విప్రాసః, విపన్యవః, జాగృవాంసః, సమింధతే, విష్ణోః, యత్, పరమం, పదమ్ ; విష్ణోర్యత్పరమంపదమస్తి తత్పదం, విపన్యవః = స్తోతారః, జాగృవాంసః జాగరూకాః-విప్రాసః, మేధావినః-సమింధతే, సమ్యగ్దీపయంతి జ్ఞానచక్షుషా స్వేషాం జ్ఞానచక్షువుచే ప్రకాశింపజేయుచున్నారు. అనగాతమ జ్ఞాననేత్రముతో చూడగలుగుచున్నారని భావము; జ్ఞానమునుతేమహనీయుని సందర్శనార్థము యోగనిష్ఠులగుచుందురోనమ్మహనీయమూర్తి భక్తానుకంపచే నర్చావతారియై సకలచేతనోద్ధరణము కొరకు వేచియుండ నాదివ్యచిన్మయసుందరాకారుని సందర్శింపకుందురే! యను భావముకూడ ద్యోతకమగుచున్నది.

(సశేషము)

హేమచూడోపాఖ్యానము

మునుపు మన్మథాధికసుందరుడైన రాజకుమారుడొక డుండెను. సర్వమనోహరసురూపిణియగు నొక యువతిని బడసి యా రాజకుమారుడామెయందత్యంతమనురక్తుడై యుండెను. రాజకుమారా! ఆమెకు వేఱొకనియందు అనగా—తన భృత్యునియందు మనస్సు మిక్కిలి యాసక్తి యుండినది. ఆభృత్యుడా రాజకుమారుని యుక్తిచే వంచించెను; అతనికి గైపెక్కుటకు ఆభృత్యుడు మద్యమును అతిమాత్రముగా నతనికిచ్చి యంత మదాంధుడైన యతనికడకు కురూపిణియగు నొకచేటిని బంపి తానాతని పత్నిని సర్వలోకైకసుందరిని ఒక్కడే చాలసేపు యనుభవించుచుండెను. అట్టి మదాంధుడా రాజకుమారుడు నిత్యము చేటిని గూడుచు తన్నుగూర్చి "నేను ధన్యుడను! ఇట్టి లోకసుందరిని ప్రాణప్రేయసిని నిత్యము నేననుభవింతును! ఎటను నాకు సాటిలేడు!" అని యనుకొనుచుండెను.

ఇట్లు చిరకాలము జరుగగా నొకప్పుడు దైవయోగమున నా భృత్యుడు పానకార్యమునందుండక వేఱొక ముఖ్య కార్యమున మఱియొకచోటికి జనెను. అంత రాజకుమారుడు ఆ పానమును చాలమిక్కిలిగాఁ ద్రావగలేఁడు. రతియందు ఉత్సుక మానసముతో నా కారణమున శీఘ్రముగా సర్వభోగసంయుతము, మనఃకాంతమునగు శయనీయమునకు నందనోద్యాన సంస్థితమగు శచీగృహమునకు దేవపతివలె చనెను. అంత మహార్హపర్యంకగతయై యున్న యాచేటి దగ్గరజేరి కామవేగమున నొడలుదెలియక వివశుడై అత్యంత హర్షముతో దానితో భోగించి రత్యంతమున జూడగా నది వికృతాకృతిగల చేటియని దెలిసినది. సందేహపడి యమర్షముతో 'ఏమిది!' యని యాలోచించుచు "ఎక్కడ యది, నాప్రియతమ? యని యిట్లా చేటినే యడిగెను. అతడిట్లడుగగా నాచేటి యతనికి మత్తులేకుండుట గని భయపడి వణకుచు నపుడతనికి కొంచెమైనను బదులు చెప్పకపోయెను. అంత నీవిషయ మతను తనకైన వంచనమునుగాజూచి క్రోధముచే నెఱ్ఱచూపులు కలవాడై ఆరాజ నందనుడు ఎడమచేత నాచేటి జుట్టుపట్టుకొని కుడిచేత కృపాణమును గైకొని దానిని బెదరించుచు దానితో నిట్లనెను, "ఉన్నదున్నట్లు చెప్పుము! చెప్పవా! లేదా! నీవు క్షణమాత్రమును జీవితధారణమును ధరించలేవు!" ఇట్లాతని యామాటలను విని యామె భయపడి ప్రాణమందలి తీపి యానచేత యథావత్తుగా ఆ సత్యమును చిరకాలము జరుగుచున్న యతని ప్రియురాలి యువృత్తమును చెప్పెను; భృత్యునితో బాగుగగూడియున్న యాతని భార్యను ఆతనికా చేటి చూపించినది. దగ్గఱనే ఒకచోట భూమియందు భృత్యుడు—నల్లనివాడు, పింగళ నేత్రములవాడు, పొడుగువాడు, అన్ని యంగములు మలినములుగ నున్నవాడు, ఎలుగు మూతివాడు, అసహ్యుడు; అట్టివానిని ప్రేమభావముచే సర్వాంగములతోఁగౌగలించుకొని తన మృదుబాహులతలాతని కంఠమును జుట్టుకొని యుండగా వాని ముఖమునందు తనవక్త్రకమలమునుంచి రతశ్రాంతయై గాఢముగ తన కాళ్లను వాని యూరుయుగ్మమును చెనవైచి వాడు తన నిండు వలుదగుబ్బలను గట్టిగా బట్టకొనియుండగా కుసుమకోరకములావరించిన వాసంతి కాలతవలె రాహువుతో గూడియున్న రోహిణినివలె నిద్రచే స్మృతిపోయిన యిట్టివానినిజూచి ఆ రాజకుమారుడు క్షణము అత్యంతము భ్రమసిపోయి వెనుక ధైర్యమును దెచ్చుకొనెను. ఆతడేమనినది నేను చెప్పెదను; వినుము.

"ఛీ! ఛీ! నేననార్యుడను. మిక్కిలి మూఢుడను. మదవిమోహితుడను. స్త్రీలయందవిసంప్రీతులు వారెల్ల ఛీ! ఛీ! కామినులేయొక్కని సొత్తునుగారు. శారికలు మంచి వృక్షమునకెట్లో యట్లే! దున్నపోతు గున్నవంటి మొద్దును; నన్ను గుఱించి నేనే మనుకొందును! సుచిరకాలమునుండి ఇది నా ప్రాణములకన్న ప్రియతమ యనుకొంటినే? స్త్రీలెవరివారునుగారు. విటునికి వేశ్యలవంటివారు. ఎవనిమనస్సు స్త్రీలను విశ్వసించియుండునో వాడు అడవిగాడిదయే. శరత్కాలాభ్రమునకు స్థితి క్షణికము, ఒకచోటను నిలుకడలేదు. అంతకంటెను స్త్రీలస్థితి యత్యంతచంచలము, పేలవము అహో! నేనింతవరకు స్త్రీస్వభావమిట్టిదని యెఱుగనైతినిగదా! నేను సర్వాత్మనా నిండు మనస్సుతో దీనియందాసక్తి వహించియుంటిని; ఇది నన్నువదలి భృత్యుననువర్తించినది. అన్యాసక్తయై గూఢభావముతో నాయందనురాగమున్నట్లు వేషమువేసి విటమండలమున నటివలె తన భక్తిని ప్రదర్శించుచుండిన దీనిని లేశమైనను మద్యపాన మత్తుడనై నేనెఱుంగక పోయితిని. ఛాయవలె నాతోనే యున్నదని నమ్మియుంటిని. చూడఁదగని చేటియయ్యెను! దానిని చిరకాలము వంచితుడనై కూడుచుంటిని. నిజము! నిజము! నాకంటె మూఢుడీజగతీతలమున నెవడుండును? ఇట్టి నమ్మకము నిండుగ గల్గి యిట్లు దీనిచే చిరకాలము వంచితుడనైతిని, ఆహా! ఈ

భృత్యహతకుడు సర్వాంగవికారాకృతి. వీనియందు సర్వతోఽధిక సౌందర్యము నిది యేమి చూచినది? నేను అన్నివిధముల అనురక్తుడను. నా సౌందర్యమున లోకుల చూపుల నపహరించినవాడను. నన్ను వదలి వీనిని వగుల్కొన్నది. ”

అపుడిట్లనేక విధముల బ్రలపించి యతి నిర్విణ్ణుడై సర్వసంగ వివర్జనము చేసి రాజపుత్రుడు వనమునకు బోయెను. కావున రాజకుమారా! ఈ సౌందర్యము మనస్సున బుట్టినది. నీవెట్లు మహోత్సవపూర్వకముగా నత్యంత సుందరినైన నాయందు బ్రీతి పొందుచున్నావో అట్లే అంత కంటె నెక్కువనో వికృతాకృతులైన స్త్రీలయందు జనులుఁ బ్రీతిఁబొందుచున్నారు. ఇందు నీకు నమ్మకముసకై గుర్తుచెప్పెదను; వినుము. “ప్రియుడా, ఏకాగ్రచిత్తముతో ఏస్త్రీచూడబడుచున్నదో అది బయట చక్కగానున్నది. దాని ప్రతిబింబాకారము రూపముగానొకతె సంకల్పరూపిణి చిత్తము నాశ్రయించియున్నది. ఆమె సౌష్ఠవమును మనస్సుచే మాటిమాటికినుల్లేఖించుచు దానియందు వాంఛను బొందుచున్నారు. ఇంద్రియముకలఁగిన వాడు సర్వతః దానియందు బ్రీతిని బొందుచున్నాడు. ఇంద్రియము క్షోభపడవేని సుందరియందును బ్రీతియుండదు. ఆ సౌష్ఠవమునకు మూలము మాటి మాటి కుల్లేఖనము; కావుననే బాలురయందు యోగులయందును క్షోభము కనబడుటలేదు. ఎవడెవడు దేనిదేనియందు బ్రీతి బొందునో, సుందరిగానీ, యితరయేగానీ అక్కడ మానవుడు సౌందర్యమును ఉల్లేఖించును. అత్యంతబీభత్సాకార విగ్రహులైన స్త్రీలు కనవచ్చుచున్నారు. ప్రీతివిరూపఅనుల్లేఖనమో సౌష్ఠవోల్లేఖనమో అగునేని నరులకు వారియందును ఎట్లు ప్రీతి జనించుచున్నది? చెప్పవలసినదేమున్నది? అహో! మనస్సు ఎగురగొట్టబడిన నరులకు కాముకులకు జఘన్యాంగమునందును సౌందర్యము ప్రకాశించుచున్నది. మలమూత్రములు దడియునంగమున సౌందర్యమును గాంచుమేని మనకు సౌందర్యమెక్కడ గానరాదో నాకుఁ జెప్పుము. కావున నీ సౌందర్యము — రాజపుత్రా! చూడుము. అభిమానము లేకున్ననెటను ఈషత్సుఖహేతువును గాజాలదు. తేనేయందు తీపివలె సౌందర్యము సహజమగునేని అది బాలురలో బిడ్డలలో మనకు బ్రకాశింపదేకారణమునసో? చెప్పుము; వివిధదేశములందు వివిధాకారులు నరులు కానవచ్చుచున్నారు. ఒక్క పాదము, ఒక్కకన్నువారు, వ్రేలాడు చెవులవారు, గుజ్జుపుమూతివారు, దొప్పచెవులవారు, మొకమునసోరు - అందుండివెలికి వచ్చుకోఱలవారు, ముక్కిడులు, పెద్దముక్కులవారు, దేహమును రోమములు గప్పినవారు, రోమములేలేనివారు, పింగకేశులు, తెల్లజుట్టువారు, బట్టతలవారు పిరుసు వెంట్రుకలవారు, పొట్టిదేహమువారు, కాకిరంగువారు, పింగళాంగులు, లోహితాంగులు; ఇట్లు బహువిధముల జనులును వారిసజాతిస్త్రీలయందు వారు ప్రతినిపొందుచున్నారు. నీవలెనే - రాజపుత్ర!—చూడుము. సుఖసాధనభూతవస్తువులలో పురుషులకు స్త్రీలతనువు ముఖ్యము, సర్వప్రియము, అత్యంతసుందరము. యథాస్థితముగాఁ జక్కని బుద్ధితో - రాజపుత్ర!—ఆలోచింపుము. మాంసలిప్తము, రక్తక్లిన్నము, సిరాబద్ధము, త్వగాతతమును, అస్థిపంజరము దానిని రోమములు కప్పియున్నవి. పిత్తకఫాహితమును, మలమూత్ర కుశూలము. అదియు శుక్రశోణితసంభవము మూత్రద్వారమునుండి బయటకు వచ్చునది. ఇక్కడ నయ్యో! ప్రియమని యిష్టపడుచున్నారు. ఇట్లతిబీభత్సమైన దీనియందేనరులు రతిని పెట్టుకొనుచున్నారో వారికిని విష్ఠాక్రిమునకును అంతరమేమి? నాకు చెప్పుము; రాజపుత్ర! ఈతనువు నీకు మిక్కిలి ప్రియముగదా! ధాతువులు వేఱువేఱుగానున్నట్లు భావింపుము. అట్లే అన్యత్ర ఉపయుక్తమగు మధురాన్నాది పదార్థముల పరిణామస్వభావమును సూక్ష్మదృష్టితోనాలోచింపుము. భక్షితమైన సర్వమునకును బరిణామమున విడ్భావమే; సర్వథా యిందు సందేహములేదు. అందఱకిని దెలిసియేయున్నది. చెప్పుము; లోకమిట్లుండగా, ఏది ప్రియము? ఏది యప్రియము?” ఇట్లుచెప్పగా హేమచూడుడు ఆ యపూర్వవాక్యజాలములనువిని విస్మితుడై విషయములందు రసములేదని తెలిసికొనెను - హేమలేఖ చెప్పిన ఆయుపదేశమునే మరల మరల బాగుగ విచారించి వైరాగ్యమును పొందెను.

విషయములు రసహీనములని యెరింగి వానియందు నిర్వేదముకలుగుటచే విమనస్కుడై వానిననుభవింపను లేడు; చిరకాలమునుండియున్న విషయవాసనకువశంవదుడై విడువనులేడు. అత్యంతము లజ్జాన్వితుడై యీ తనస్థితిని ప్రియురాలికి చెప్పనులేడు. విషయభోగములు ప్రాప్తించునవుడెల్ల ప్రియురాలు చెప్పినదానినే స్మరించుచునే తన్ను గర్హించుకొనుచు నీవాసనావేగముననను భవించుచుండెను. అతని హృదయము శోకసంవిగ్నమై అతనిచిత్తము డోలాయమానమై అతనికి భోజ్యమూ, వస్త్రము, భూషణము, స్త్రీ, వాహనము, మిత్రులు, సుహృదులు, ఎవ్వరును, యేదియుకూడ అతనికి సుఖమును కలుగ జేయలేక పోయెను. అన్నియు ఒక్కపెట్టున మునిగి పోయినట్లుండెను. త్యజింపనుగాని, అనుభవింపనుగాని శక్తుడుగాక అతడు సర్వథా శోకించుటచేత అతని ముఖము కన్నులు వన్నెతప్పినవి (సశేషము)

విష్ణుతిలకము

(పాంచరాత్రాగమము)

వేదాల తిరువేంగళాచార్యులు

భగవానుడగు శ్రీమన్నారాయణునర్చించుటకుపాయము శ్రీపాంచరాత్రాగమము. వేదవేద్యుడగు భగవాను నర్చించుటకు వైదికములగు నాగమములే ప్రశస్తములుకదా! ఇతరవిధములగు విధానములకన్న శ్రీపాంచరాత్రాగమ విధానము సామ్ప్రదాయికమైనది; భగవదర్చనము పరమవైదికులగు శ్రీ విశిష్టాద్వైతులకు నిత్యానుష్ఠేయము. శ్రీ విశిష్టా ద్వైతప్రవర్తకపరమాచార్యులగు భగవద్యామునమునులు ఆగమప్రామాణ్యమునందును భగవద్రామానుజులు బ్రహ్మ సూత్రభాష్యమునందును శ్రీ రామానుజసిద్ధాన్తవిజయధ్వజమగు శ్రీ వేదాన్తదేశికులు పాంచరాత్రరక్షయందును ప్రబలములగు సకలవిధపూర్వపక్షములను నిరసించి నిష్కంపముగా బాంచరాత్రాగమమును ప్రమాణమని సిద్ధాంతీకరించిరి. ఆ పాంచరాత్రాగమము సార్వకోటిప్రమాణము. అందనేక సంహితలున్నవి: వానిలో "ఖగేశ్వరసంహిత" యొకటి. దీనిలోని యీ "శ్రీవిష్ణుతిలకము"ను ప్రమాణమూర్ధన్యముగా వైదికశిష్టులు తలంతురు. ఇందు భగవదర్చనా విధానము తెల్పబడినది. దేవాలయములలోని అర్చనావిధానమును సంస్కరింప బ్రయత్నించు నీ యవసరమున నీ గ్రంథప్రకటనావశ్యకత అపరిహార్యము. ఇది సరళముగా మనవారందరికిని తెలిసినచో పరిశుద్ధమగు భగవదర్చనమేర్పడును. అది సకలవిధములగు నిహపరశ్రేయస్సులకును పరమోపాయముకదా! అది కారణముగా మొదట శ్రీ విష్ణుతిలకము తెలుగున చెప్పబడినది.

బృహస్పతి, ఇంద్రుడు, వ్యాసుడు, గౌతముడు, విశ్వామిత్రుడు, వసిష్ఠుడు, కణ్వుడు, చ్యవనుడు, శాండిల్యుడు, పరశురాముడు, భారద్వాజుడు, అత్రి, జాబాలి, భరతుడు, అగస్త్యుడు, శౌనకుడు, ఇంకను ఇతర ఋషులు అందరును దేవతలందరితోగూడ లోకకర్తయగు బ్రహ్మనుకడ లడుగ నారంభించిరి.

"ఎల్ల దేవతలకును బ్రభువగునో బ్రహ్మదేవుడా! దేహధారులనందరిని నీవే సృజించితివి. నీకు గనబడనిదికాని, అట్లుండవగినదికాని లేదు. నీవు చదువనివేదియు లేదు. ఆ పరబ్రహ్మముకూడ నీవారాధింపనిదికాదు. నీవన్నియు నెరుంగుదువు. శ్రీమన్నారాయణునినాభిజాతుడవైన నీవే మాసంశయముల నన్నింటిని చెట్లను నరికినట్లు నరుకగలవు. మరెవ్వరును చేయలేరు కనుక బృహస్పతి మొదలుకొని మేమందరమును నీవేదిక్కని చేరితిమి,"

ఈ తీరున దేవేంద్రుని మున్నిడుకొని విప్రులందరును ఇట్లు ప్రార్థింపుచుండగా జాలికల్గి చిరునగవుతోడి మొగము గమలముననుకరింపగా బ్రహ్మదేవు డిట్లనెను.

"మీరందరును వేదముల నన్నింటి నెరింగి భగవంతుని ధ్యానముననాసక్తి గలిగియుందురు. దేవతలందరనుకూడమీరుతపసుచే ననకృత్తుగా నారాధించితిరి. లోకముల నన్నింటిని మీరు జయించితిరి. ఇందు సందియమేమియులేదు. ఇట్టి చరిత్రముగల తాపసులందరునిటకేల జనుదెంచితిరి."

బ్రహ్మదేవు డిట్లడుగుచుండగా దేవరాజగు నింద్రుడు ప్రేరేపింపగా బృహస్పతి దోసిలొగ్గి సందియము లడుగుటకు మొదలిడెను.

"స్వామీ! వేదములను సాంగముగా నధ్యయనమొనర్చితిమి; సందేహములేదు. కాని వానియందు నిష్ఠ కుదురక నీవేశరణని వచ్చితిమి. ఈ జగమును నిర్మించుట కెవని నెవరు నియమించిరి? ఈ జగమెచటనుండి వచ్చినది? ఇది యిట రాకమున్నెట నుండెను? ఇది యిట నుండి ఎటకు బోవును? ఇదియెవ్వని యధీనమున నున్నది? ఎల్లపుడును అతడొక్కని యధీనముననే యుండువా? అని మాకు చాల గొప్పసంశయము."

ఇట్లన్న బృహస్పతి మాటలను విని భగవానుడగు బ్రహ్మదేవుడు తన ప్రక్కనున్న రుద్రునిజూచి ప్రసన్నుడగుచు నీమాటనెను.

"నిరంతరము తపసు నొనరించుచున్న మీరందరును ధర్మ్యమైన నిశ్రేయసమునందానగలిగి అన్నింటికన్నను గొప్ప రహస్యమును సభయందు వినదలచి యున్నారా?" బ్రహ్మమాటను విని సకల లోకములకును సుఖమొనర్చు భగవానుడగు రుద్రుడు బృహస్పతి తెలిపినదానినే తానును అనువదించెను.

కరుణా వరుణాలయుడగు బ్రహ్మభగవానుడు ఆమాట నామోదించి తత్త్వమును ఋషులకు దెల్పుటకు చక్కగా మొదలిడెను.

మీరంపరిపృచ్ఛడిగినదానిని శ్రద్ధతోవినుడు. "పరబ్రహ్మమునందు ఈ జగమంతయు నుండెను. దీనిని నతడు సృజించెను; అతడేవిశ్వమునంతను కాపాడుచున్నాడు. తిరిగి అతనియందే ఈజగము లీనమగును. కావున నతని యందాధారపడియున్న యీ చరాచరాత్మకమగు జగము అంతయు అరాజకముగాలేదు. అతడు లేనిచో నీజగము నడుపనేజాలదు. కావున మనకందరకును ఆ పర బ్రహ్మమే గొప్పరక్షకము." బ్రహ్మచెప్పిన యీమాటనువిని దేవతలు బ్రహ్మదేవుని బృచ్ఛసేయుమని గౌతముని బ్రేరేపించిరి, అతనికి మనసులో నడుగవలెనను కోరిక ప్రేరేచెను. అప్పుడిట్లనెను.

"అయ్యా! బ్రహ్మమననేమి? దాని నతవడియేమి? అది యెటనున్నది? దేనివలన నదికలిగినది? అది ప్రపంచమునేలపోయును? అది యెట లయ మొందును."

ఈ గౌతముని మాటను చతురాననుడు రుద్రునితోకూడ విని గౌతముడు మొదలగు ఋషిపుంగవులతో మాటాడుట కుపక్రమించెను.

"ఈ సమస్తమును ఏమియు మిగులకుండ వ్యాపించి యుండునదేదియో అదియే బ్రహ్మమని తెలియుడు. దాని నతిక్రమించి యేదియు నుండదు. ఆ బ్రహ్మమునకు పుట్టుకగాని చావుగాని ఎన్నడును లేదు. అదియొకయెడ నుండుటగాని, మరియొకయెడ లేకపోవుటగాని యెన్నడును సంభవింపదు. అతడు లేనిదే చరాచరములతోడి యీ జగమంతయు నొకప్పుడుగూడ నడువదు. ఆ పర బ్రహ్మమే జగమునెల్లప్పుడును భరించును. ఈ జగమంతయు నా పరబ్రహ్మమునందే యుండి అతని యిష్టము చొప్పున అతనినుండ బయల్వెడలి బాగుగా వికసించి తిరిగి ముడుచుకొనిపోవును. అతనియందే విశ్వమంతయు లయమొందును. తిరిగి అతనినుండియే దీని రాక. సంకోచము వికాసములుమాత్రమేకాని ఈ జగమునకుగూడ నాశము లేదు."

ఈ మాటను విని మహాముని భారద్వాజుడు అంజలి సంధించి కమలాసను నిట్లడిగెను: "మనకు జీవిపుట్టుట ప్రత్యక్షముగానున్నది. కొంతకాలము వెలయుటయు నగుపడుచునేయుండును. తరువాత మరణమొంది యీ లోకమున నది కనబడకపోవుటయును మన కనులారా గాంచుచున్నాము. ఈ లోకమున జంతువులు మాకీ తీరుననే యగుపడుచున్నవి. అంతేకాక తపస్వులగు మహానుభావులును ఇదే యథార్థమని తెల్పుచున్నారు. పుట్టిన, గిట్టుట తప్పనిసరి. ఇందులో సంశయమే లేదు. కావుననే క్షణభంగురమగు నీశరీరమును నమ్ముకొని యుండక ధర్మమును ఆరించుటకు తప్పక ప్రయత్నింపవలెను. ఈజగమంతయు అనిత్యమే ప్రళయకాలమున నాశనమొందును. కనుక ముక్తి నభిలషింపవలెను. అందుకై వివేకరూపుడైన పరమేశ్వరుని ధ్యానింపవలెను. ఆ పరబ్రహ్మమొక్క ఆనందమును అభ్యసించి బ్రహ్మత్వమునొందవలెను. ఇది యేనా, విషయము?"

అది విని లోకపితామహుడగు విధాత యిట్లనెను. "జగమునకు నాశములేదు; నిజము. జీవునితోడి సంబంధము వలన నది నశింపదు. ఈ పంచభూతములును కలిసి యొక విచిత్రమగు పాకమొందుటవలననే దేహము ప్రాణికి ఏర్పడును. కాలక్రమమున నది వృద్ధినొందును. జీవుడు విడిచినతోడనే యీదేహము ప్రాణములేక పడిపోవును. అప్పుడు అగ్నిలో అగ్నియు, జలములో జలమును, వాయువులో వాయువును, భూమియందు భూమియు, నాకాశమం దాకాశమును గలసిపోవును. చనిపోయిన కట్టె మట్టికాబోవుచు జనులకంటబడును, జీవుడింకొక దేహముచేరి వెనుకటివలె ప్రాణియగును."

"ఓ మునీశ్వరులారా! లోకపుసృష్టికి తోవయిదే. పిపీలిక మొదలుకొని జంగమములు స్థావరములునగు సకలప్రాణులకును శరీరము మారునేకాని ఆత్మకు మార్పులేదు. భూతములుకూడ నశింపవు; నిజమిది. నేను మీకు నిజమే చెప్పుచున్నాను."

ఈ బ్రహ్మమాట విని కుతూహలముగల్గి మహేంద్రుడిట్లడుగ దొడగెను.

"భగవానుడా! లోకములన్నింటికి ప్రభువా! ప్రాణులందరికిని మూలము నీవు - మాకీసంశయముల తొలగించుటకు నీవుదప్ప వేరొకరు కనుపడరు. ప్రాణి పుట్టునపుడు కొద్దిదేహముతో పుట్టును. తరువాత పెద్ద శరీరముతో నుండును. కారణమేమీ తెలియదు. మాకీసంశయము తొలగింపుము. పంచభూతములు కలియునపుడు జీవునకు కూడ వానితో కలయికయున్నచో శరీరమునకు ప్రాణముండి అనేక చేష్టలుండవలెను, ఇట్లు చేష్టలుదయించిన శరీరమునందు ఈ యైదుభూతములకు సంబంధించిన అగ్ని పార్థివశరీరమును దహించును. అదియేకదా ఆకలి యందురు? ఆకలితో నవసినప్రాణి అన్నముతో నాకలిని అడచుకొనును. ప్రాణి సంపాదించునన్నము పంచభూతమయమే, పంచభూతమయమైన యీశరీరము పృథివ్యాది శరీరము నొంది తమయందలి ఆయా రసభాగములచే దానిని వృద్ధిచేయును. ఇంకొక తోవలేదు. అన్నపానములు లేనిచో ప్రాణి పెరుగకపోవుటయేకాక అతని శరీరముకూడ కృశించి నశించి పోవును. ఇందులో సంశయము లేదుకదా!"

ఇంతలో నత్రి తొందరగాలేచి బ్రహ్మనడుగదలచి దోసిలి పట్టి మాటాడసాగెను.

"పంచభూతములకును పాకమెట్లు కల్గును? ఆలోపల జీవుడెట్లు కలియును? వాని నెవ్వరైన యొసంగించునా? లేక వానంతట నదియే కల్గునా?"

ఈ ప్రశ్నమాట నాదరముతో విని చతురాననుడు పరమ మిగ్లఘమైన రహస్యమును దానికి జవాబు చెప్పెను.

"పరవాసుదేవుని మాయ యొకటి యున్నది. అది యీ భూతముల నైదింటిని కలుపును. వానిని పక్వమొనర్చును. జీవుని అందుకూర్చును. అంతేకాక ఆయా ప్రాణులను ఆయా జాతులనుబట్టి విభజించి ఆయా శరీరములతో గూర్చును అంత జీవునకు చేష్ట లేర్పడును."

అత్రి సాంజలి బంధుడై నమస్కరించి "ఇదేమి స్వామి! లోకమును సృజించినది తామేకదా! 'మాయ దేహమును కూర్చును. దీనివలన జీవుని దేహవంతునిగా నొనర్చును. అన్నముచే శరీరము పెరుగును.' అని తాము ఇప్పుడన్నారే! ఇక తమరు సృష్టికి కర్త లెట్లగుదురు? తాము ఏమి సృజించితిరి? యాజ్ఞవల్క్యుడు మొదలగు పెద్ద లందరును తమను సృష్టికర్తయని తెల్పుచున్నారు. ముఖ్యమగు నీవిషయమును చెప్పి నాసంశయమును పార ద్రోలుడు."

అత్రి యడిగిన యీమాటకు బ్రహ్మ అత్రిమొదలగు వారు వినుచుండగా నిట్లు సమాధానమిచ్చెను.

"సనాతనుడగు పరవాసుదేవుడు మమ్ముల నిద్దరను సృజించెను. మేమొనర్పవలసిన సృష్టి సంహారములకు ముఖ్యముగా సాధనమైన మాయనుగూడ నిర్మించి జగత్తును సృజింపమని తెల్పెను. అపుడు పరమ ప్రభువగు శ్రీ వాసుదేవుని నేను అడిగితిని. "మేము ఈపనిచేయుటకు సాధనమేది? దీని నెవడు నెరవేర్చును? నాకు స్పష్టముగా చెల్పుము. తెలుసుకొనవలెనను గోరికయున్నది', నేనిట్లడుగగా జగన్నాథు డిట్లనెను—నీవు జగమును సృజింపుము. ఆయాపనుల కూర్పులో నామాయ యిది నీ కుపకరణమగును. పంచభూతాత్మకమగు నీవిశ్వమంతయు ఎప్పుడును నాయందే యాధారపడియున్నది. నీ శరీరము—పృథివ్యప్తేజోవాయ్వాకాశములని పేరొందిన పంచ భూతములును నేకటిగా రూపొంది నీశరీర మేర్పడినది ఇది యంతయు నాయందు విశ్రమించి యున్నది. నానుండీ విస్తరించును. మనసు, బుద్ధి, ఇంద్రియములు మొదలగు సాధనములుగూడ నన్నియు మాయ యధీనములు నీయందున్నవి. నీవు సృష్టికి ప్రయత్నమొనర్చుచుండునపుడు ఈమాయ నీకు అన్ని విధములను సేవచేయుచుండును. నీవెట్లు తలంచిన నట్లొనర్పగలదు. సంశయపడవలదు."

దేవదేవుడిట్లు బోధించిన పిమ్మట నేను సనకాదులను సృజించితిని. వారు సృష్టి యొనర్చు దలంపు గొనరైరి. అందువలన పిమ్మట శివుని సృజించితిని. ఇతడు సగమాడు శరీరముతో నా కనుబొమలనుండి బయల్వెడలి శక్తిమంతుడై స్త్రీపురుషులను సృజించెను.

తరువాత నేను ప్రజాపతులను సృజించి కృతకృత్యుడనైతిని. ప్రజాపతులు నాయానతితో ప్రజలను సృజించిరి. ఆ ప్రజలకు పసనట్లు లోకములో ఆహారములును సృజింప బడినవి. విశేషించి పదునాలుగు లోకములను నేను సృజించితిని. పృధివ్యాది పంచభూతములును ప్రజల కాహారమునకై విస్తరించినవి. ఈపై జెప్పిన తీరున నీ ప్రపంచమునంతను వ్యాపించిన ఆ పరబ్రహ్మ ఈ సృష్టి కంతకును గారణమైనది. నేను కర్తను. మాయ నాకుపకరణము. అంతయు మీకు తెలిపితిని."

ఇట్లు పద్మజుడు తెలుపగావిని అత్రి యిట్లనెను. శాస్త్రములు మహాతపస్వులగు ఋషులందరునుగూడ మహానుభావుడగు నీ రుద్రుని జగములు సంహరించుటకు గారణమని తెల్పుచున్నారు. (సశేషము)

గుర్జనః సజ్జనో భూయాత్ సజ్జనః శాంతిమాప్నుయాత్ ।
శాంతోముచ్యేత బంధేభ్యో ముక్తశ్చాన్యాన్ విమోచయేత్ ॥

ప్రీయతాం పుండరీకాక్షః సర్వయజ్ఞేశ్వరోహరిః ।
తస్మింస్తుష్టే జగత్తుష్టం ప్రీణితే ప్రీణితం జగత్ ॥

సర్వే భవంతు సుఖినః సర్వే సంతు నిరామయాః ।
సర్వే భద్రాణి పశ్యంతు మా కశ్చిత్ దుఃఖభాగ్భవేత్ ॥

శ్రీరామతీర్థం

బులుసు వేంకటరమణయ్య

ఆంధ్రదేశంలో ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రాలు చాలా ఉన్నవి. వాటిలో రామతీర్థం ఒకటి. ఇది విశాఖపట్నం జిల్లా విజయనగరం తాలూకాలో ఉన్నది. విజయనగరానికి ఎనిమిది మైళ్లదూరంలో ఈశాన్యదిశను ఉన్నది. నెల్లిమర్లదగ్గర ప్రవహిస్తూ వున్న చంపావతీనదికి ఇది రెండున్నరమైళ్లలో ఉన్నది.

ఈ వూరికి ప్రక్కనే బోడికొండ, గురుభక్తుని కొండ, దుర్గికొండ మొదలైన పర్వతాల వరుస ఉన్నది. పూర్వం యిది గొప్ప బౌద్ధక్షేత్రంగానూ, జైనక్షేత్రంగానూ కూడా వుండేదనీ, ఆకాలంలో ఇది ఆరామక్షేత్రం (బౌద్ధారామాలు ఉన్నందువల్ల) అని చెప్పబడేదనీ చెప్పుదురు.

ఇక్కడి గురుభక్తుడి కొండమీద జైన తీర్థంకరుల విగ్రహా లున్నవి. కొండశిఖరంవద్ద చెడిపోయిన జైన విగ్రహం ఉన్నది. గుర్తు పట్టడానికి వీలుకాని కొన్ని శాసనా లున్నవి. చిన్నచిన్న బౌద్ధస్తూపాలూ, ఆరామాలూ కొన్ని కనబడుతున్నవి. ఇక్కడి బౌద్ధస్తూపాల కళాసాంప్రదాయాన్ని బట్టి చూచినట్లయితే బౌద్ధమతంయొక్క కడపటి రోజుల్లో యివి వెలసినట్లు ఊహించవచ్చును. ఆ కాలంలో యిది బౌద్ధ, జైనమతాలకు కేంద్రంగా వుండేది. ఈ యిరవయ్యోశతాబ్ది ప్రారంభంలోనే యిక్కడి శిథిలాలను త్రవ్వి ఆర్కియాలజీ శాఖవారు ఇక్కడి అనేక కళాఖండాలను మద్రాసు వస్తుప్రదర్శనశాలలో చేర్చారు.

పూర్వకాలంలో కళింగదేశం నాస్తికమతాలైన బౌద్ధ, జైనమతాలకు ఆశ్రయం యిచ్చి, వాటి ప్రచారానికి అన్ని విధాలా సహకరించిన సంగతీ, ఆ మతాలకు పవిత్రక్షేత్రంగా వున్నందున ఆస్తికమతాల బహిష్కరణను పొందిన సంగతీ చరిత్రకారులకూ, మత సంప్రదాయవేత్తలకూ క్రొత్త కాదు. తర్వాత బౌద్ధ, జైనాలు పతనావస్థపొంది, ఆస్తికమతాలు విజృంభించడంతో, కళింగప్రాంతంలో కూడా అవి ప్రచారము పొందినవి; కాని అంకమాత్రం చాలాకాలంవరకూ తొలగినట్లు కానరాదు. కాని బౌద్ధ, జైనమతాల పతనంతో కళింగదేశంమీద వుండే హేయభావం కొంతవరకూ తగ్గినది. ఆ మతాలకు సంబంధించిన శిథిలాలు మాత్రం మనకు దక్కినవి!

వీటితో పాటు విమలాదిత్య చాళుక్యునినాటి శాసనం ఒకటి యిక్కడ లభించినదట!

పూర్వకాలంలో బౌద్ధక్షేత్రంగానూ, జైనక్షేత్రంగానూ వుండిన యీ వూరు యిపుడు విష్ణుదేవుడగు శ్రీరామచంద్రునికి నివాసమై శ్రీరామతీర్థమైనది. దీనికి 'రామతీర్థాలు' అనే పేరు ప్రసిద్ధమైనది. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలోనున్న కొందరు గ్రామీణులు 'రామగుళ్లు' అని వ్యవహరించడం కూడా కద్దు.

17–వ శతాబ్ది అపరార్ధంలో విజయనగరప్రభువుల పూర్వులు యీ వూరికి అయిదారు మైళ్లు దక్షిణంగా ఉన్న 'కుమిలి' లో వుండి రాజ్యం చేస్తూ వుండేవారు. అప్పుడీప్రాంతం అరణ్యంగా వుండినది. ఇక్కడికి కట్టెలు కొట్టుకొనే నిమిత్తం కుమిలినుంచి జనం వస్తూ వుండేవారు. ఒకనాడు వాళ్లతో పుల్లలు ఏరుకోవడానికి ఒక మూగది వచ్చినదట! అప్పుడు బ్రహ్మాండంగా పెద్ద గాలివాన వచ్చినది. వచ్చినవాళ్లంతా చెల్లాచెదరై పారిపోయినారు! మూగదిమాత్రం అక్కడ చిక్కుకొని దిక్కూదిశా తెలియక యేడుస్తూ వుండినదట! ఆ రాత్రి సీతారామలక్ష్మణులు ఆ అడవిలో తిరుగుతూ, దీని యేడ్పు విని, దగ్గిరకు వచ్చి యేడ్పుకు కారణం అడిగారట! మూగది 'తనకు మాటలు రా'వంటూ సైగచేసి చెప్పగా శ్రీరామచంద్రుడు దాన్ని నాలుక చాచుమని కోరి, ఏవేవో బీజాక్షరాలు వ్రాయగా, దానికి ఉన్నపాటున మాటలు వచ్చి తన వృత్తాంతం యావత్తూ చెప్పినదట! అంతట శ్రీరాముడు 'సరే! నీవు మీ వూరు వెళ్లి మేము యిక్కడవున్న సంగతి మీ మహారాజుగారికి తెలియచెయ్యి. మాకోసం యిక్కడ నివాసం కల్పించాలని కోరినట్లుకూడా చెప్పుము' అని చెప్పి వంపివేయగా ఆమె భగవంతుడు తనవంటి దరిద్రురాలికి ప్రత్యక్షమైనందుకు మిక్కిలీ సంతోషించి ఎక్కడ లేని ధైర్యము కలుగగా, వెంటనే తన వూరికి పోయి, తన వృత్తాంతాన్ని చెప్పి, అక్కడివారి కందరికీ ఆశ్చర్యం కలిగించింది. వెంటనే కోటలోకి పోయి మహారాజుగారికి యీ సమాచారం తెలియజేసింది. ఆయన వెంటనే అత్యుత్సాహంతో దివిటీలవారినీ, కొందరు నౌకర్లనూ, మంత్రి, పురోహిత, సామంతులనూ వెంటబెట్టుకొని ఆ అరణ్యానికి వచ్చి ఎంత వెతికినా సీతారామలక్ష్మణులు, కానరాలేదు. వెతగ్గా, వెతగ్గా చివరకు ఒకచోట జటావల్కలధారిన్నీ, ధనుర్బాణములు ధరించినవాడున్నూ అయిన వనవాస రాముని విగ్రహమున్నూ, సీతాలక్ష్మణుల విగ్రహాలున్నూ కనిపించాయి. కుమిలిలోని జనులు యిదివరలో ఎన్నివేల సార్లయినా ఆ ప్రదేశాలు చూచి వుంటారు. కాని యెవ్వరికీ కూడా, అవి కనబడలేదు. అందువల్ల ఆ విగ్రహాలు నాడు

వెలసినది అని మహారాజుగారు నిశ్చయించి, పరిసర ప్రాంతాలనుంచి గొప్ప శిల్పులను రప్పించి అద్భుతమనే గొప్ప దేవాలయం కట్టించి, ఆ విగ్రహాలకు అందు ప్రతిష్ఠ చేశారు. దానికి రామతీర్థమనే పేరు వచ్చినది. ఇది స్థల పురాణంలోని కథాసారం.

ఇందలి సత్యాసత్యాల పరిశీలనసంగతి అటుంచి చూస్తే ఈ క్షేత్రం 17–వ శతాబ్ది చివర ఏర్పడినదనీ, విజయ నగరం పుట్టకకంటె ప్రాచీనమని చెప్పటకు వీలు ఉన్నది.

దేవాలయం అంత పెద్దది కాకపోయినా చూచుటకు ఆకర్షణీయంగా వుంటుంది. గోపురాది నిర్మాణంలో దక్షిణాది సంప్రదాయం ఎక్కువ కానరాదు. శిల్పకళ కూడా అంత విశిష్టమైనది కాదు. దీని నిర్మాణంలో ఒరియా శిల్పకారులు పనిచేసినట్లుగా అనుకొంటారు.

గ్రామంమాత్రం దక్షిణదేశ సంప్రదాయాన్ని అనుసరించి ఉన్నది. దేవాలయానికి ఎదురుగా పెద్దవీది ఉన్నది. కృష్ణదేవరాయలు ఆముక్త మాల్యదలో వర్ణించినట్లుగా వీది రెండువరుసలా ఆకర్షణీయమైన ఇండ్లూ, వానిముందు కొబ్బరిచెట్లూ చూడటానికి ఎంతో ముచ్చటగా ఉంటుంది. గ్రామవాసు లంతా జీవికకోసం నగరాలు చేరడంమూలాన గ్రామం చాలావరకూ క్షీణావస్థకు వచ్చినా, వెనుకటి ఔన్నత్యాన్ని స్పష్టం చేస్తూనే ఉంటుంది. ఇక్కడి బ్రాహ్మణ్యంలో ఎక్కువమంది తెంగలె (దక్షిణాది) వైష్ణవులు: ఈ క్షేత్రం నిర్మింపబడినతర్వాత దాని నిర్వహణకోసం దక్షిణదేశంనుంచి కొన్ని కుటుంబాలు రప్పింపబడినవి. అందువల్ల ఆ కుటుంబములే చుట్టుపట్ల సింహాచలం, పద్మనాభం, శ్రీకూర్మం క్షేత్రాల్లో వ్యాపించి సంబంధ బాంధవ్యములచే తామరతంపర అయినవి.

దేవాలయానికి దక్షిణంగా, ప్రక్కనే తామరకొలను ఒకటి ఉన్నది. అది అందంగా వుంటుంది దానికి మూడు వైపుల గట్టుమీద మర్రి, పనస, రావి మొదలైన చెట్లు ఒక అందాన్ని చేకూరుస్తూ ఉంటవి. ఉత్తరపు దిక్కున గట్టు కాకుండా పెద్ద బండలు గట్టుగా ఏర్పడినవి కావున చెరువులోనికి దిగునప్పుడు ఎక్కువ జాగ్రతగా ఉండవలసి వుంటుంది.

ఊరికి ప్రక్కనె బోడికొండ అనే కొండ ఉన్నది. అది ఒకేఒక పెద్ద రాయిగా కనబడుతుంది. దానిపైని కోదండ రామస్వామి దేవాలయం ఉన్నది. ప్రతిదినమూ అర్చకులు మొదలైనవారు అక్కడికి వెళ్లి దేవతారాధన చేసి వస్తూ వుందురు.

ఈక్షేత్రంలోని ముఖ్యమైన ఉత్సవాలు శ్రీరాముని కల్యాణమూ, శివరాత్రియున్నూ. కల్యాణం మాఘశుద్ధఏకాదశినాడు జరుగుతుంది. రథోత్సవంకూడా కల్యాణసందర్భంలోనిదే!

ఇక్కడ ఒక విశేషం గమనించదగినది. శివరాత్రి శైవ క్షేత్రాల్లో జరిగేది. కాని విష్ణుక్షేత్రమైన యిక్కడ శివరాత్రి ఎక్కువ వైభవంగా జరుపుకుంటారు పల్లెజనం! ఈ ఉత్సవానికి వేల సంఖ్యలలో లెక్కింపదగిన జనం వస్తారు. అందరూ శ్రీరామునే దర్శించి ధన్యులమైనట్లు తలుస్తారు. ప్రక్కనున్న శివాలయానికి నూటికి ఒక్కరూ కూడా వెళ్లరా? అనేది సందేహమే! చాలమంది జనం తమ మొక్కుబడులను చెల్లిస్తారు. దేవస్థానానికి ఈ ఉత్సవసందర్భంలో వచ్చిన ఆదాయమే అత్యధికం! తర్వాత వైశాఖమాసం కూడా యాత్రాసమయమే! సింహాచలంలో అక్షయతృతీయకు—చందనోత్సవానికి వెళ్లే జనమూ, అక్కడి కల్యాణానికి వెళ్లే జనమూ తప్పకుండా ఇక్కడికి కూడా వచ్చి తమ మొక్కుబళ్లు చెల్లించుకొని వెళ్లుదురు.

ఈ విధంగా క్షేత్రం కావడంబట్టే కాకుండా రామతీర్థానికి మరొక ప్రాముఖ్యం ఉన్నది. అది ప్రకృతిశోభ! అది కొండలమీద ఎక్కువగా కనబడుతుంది. కోదండరామ స్వామి దేవాలయం వున్న బోడికొండ ఎక్కితే చాలా ఆనందంగా ఉంటుంది. అక్కడ దేవాలయానికి ప్రక్కనే సీతగుండం అనే పేరు గల గుండం ఉన్నది. నీరు చాలా పరిశుద్ధంగా వుంటుంది. ఎంత వేసవిలో అయినా ఎండిపోదు. అలాంటిదే రామగుండం అనే పేరు గల మరొక గుండం కొంత దిగే దారిలో ఉన్నది. అందులోనూ, మరికొన్ని చిన్న గుండాలలోనూ—సామాన్యంగా ఎక్కడా లభించని నల్ల కలువపూవులు (Blue water lillies) ఉంటాయి. అవి కమ్మని సువాసన కలిగి, ఎంతో మనోహరంగా ఉంటాయి! రామగుండంప్రక్క బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ముగ్గురూ వున్న ఒక ఆలయం చాలా శిదిలావస్థలో వున్నది. అందలి విగ్రహాలూ కొంత శిదిలమై ఉన్నవి. త్రిమూర్తులకూ ఒక్క గుడిలో ఆరాధన జరుగడం విశిష్టమే!

కోదండరామాలయం నుంచి కొంచెం మీదికి వెళ్లి ప్రక్కగా వెళ్లగా ఒక ఇరుకుదారి రాళ్లమధ్య కనబడుతుంది. దాన్నే 'ఇరుకురాయి' అంటారు. అది సొరంగం మార్గం. అందులో దూరి నాలుగైదు అడుగులు నడిచేసరికి వందమందికి పైగా విశాలంగా కూర్చోడానికి వీలయిన ప్రదేశం వస్తుంది. అది విశాలంగా వుంటుందేగాని, నిలుచోడానికి వీలుకాదు. పైకప్పు చాలా కిందికి వుండడంవల్ల వంగి నడవాలి. స్వేచ్ఛగా కూర్చోవచ్చును ఆ స్థలం కొండకు పార్శ్వభాగం కావడంవల్ల కావలసినంత వెలుతురూ గాలీ, వుంటాయి. పూర్వం మరాఠీల దండు వూళ్లమీద పడి దోచుకుంటూ, జనాన్ని హింసించేటప్పుడు ఆ వూరి జనులు యిక్కడ దాగుకునేవారని చెప్తూ వుంటారు. 'ఇరుకురాయి' వంటిదే—'మరాఠీకొండ' అనేది దీనికి

దగ్గరగానే ఉన్నది. సామాన్యంగా ఎవ్వరూ అక్కడికి వెళ్లలేరు!

త్రిమూర్తుల దేవాలయానికి ఎదురుగా పది గజాల దూరం కొంత అంచుదగ్గిరికి వెళ్లి నిలిచి కేక వేస్తే, తర్వాత ముమ్మారు ప్రతిధ్వని వస్తుంది. స్థలసన్నివేశం, ఎదురుగా వుండే కొండలూ, వాతావరణం దానికి కారణాలు

అక్కడినుంచి కొంత క్రిందికి దిగితే 'పాండవుల పంచలు' కనబడతాయి. ఒక చిన్న గుహ కొంత పొడుగుగా వుండగా, ఎప్పుడో దానిని నడుమ గోడలు పెట్టి పంచలుగా మార్చి వుంటారు. 'పాండవుల పంచలు' అనే పేరు ఉన్నా, మహాభారతములోని పాండవులకూ దీనికి సంబంధము ఎలా ఉన్నదీ బోధపడడం లేదు.

మిగిలిన కొండలమీది బౌద్ధ, జైనవిహారాలూ, అవీ చూచి తీరవలసినదే! వాటిని వివరంగా తెల్పాలంటే ఒక గ్రంథం తయారవుతుంది. విహారాలున్నచోట నీటి సౌకర్యం కూడా ఉండడం విశేషం!

మరొక సంగతి! రామతీర్థంలో శ్రీరాముని దేవాలయమే కాకుండా శ్రీరంగనాదస్వామి, గోదాదేవి వేంచేసి ఉన్న దేవాలయం ఒకటి ఉన్నది. అది విజయనగర ప్రభువుల గురువులు శ్రీ అయ్యావార్లంగారివల్ల యిరవయ్యో శతాబ్ది ప్రారంభంలో నిర్మింపబడినది! అక్కడకూడా సక్రమంగా రాగ, భోగాలూ, ఉత్సవాలూ జరుగుతూ ఉన్నవి.

భాషా, వాఙ్మయాల విషయంలో కూడా ఈక్షేత్రం పేరు పెంపులు సంపాదించినది. విద్యానాథుని ప్రతాపరుద్రీయానికి 'రత్నశాణ' మనే వ్యాఖ్య రచించిన శ్రీచిలకమర్రి తిరుమలాచార్యులుగా రిక్కడివారే! సుప్రసిద్ధ విద్వత్కవీ శతకకర్తలలో అందెవేసిన చేయి అయిన శ్రీ గోగులపాటి కూర్మనాథకవి యీవూరివాడే! ఈక్షేత్రం వెలసిన క్రొత్తలో అప్పటి కవులు చాలామంది తమ గ్రంథాలను శ్రీరామతీర్థ శ్రీరామునికే కృతి యివ్వడం కద్దు. అడిదము సూరకవి తండ్రి బాలభాస్కరకవి రచించిన ఛందోలక్షణగ్రంథం ఈ దేవునకే అంకితమివ్వబడినది! నాటినుండి నేటివరకూ సంస్కృతాంధ్ర ద్రావిడభాషల్లో ఆరితేరిన విద్వాంసులూ, సంస్కృతాంధ్రాల్లో కవిత్వం చెప్పగలవారూ అనుస్యూతంగా వుంటూనే వున్నారు.

విజయనగరసంస్థానమును పరిపాలించెడు పూసపాటివారు ఈ రామతీర్థక్షేత్రమును ప్రతిష్ఠించినందున ఆ వంశమువారే ఈ ఆలయమునకు ధర్మకర్తలుగా నుండి ఆలయమును మూర్తులను సరియగు పద్ధతిలోనుంచి ఇచటి దేవతారాధనకు యేలోపము లేకుండా యిప్పటికిని నడిపించుచున్నారు. ప్రస్తుతము ఈ రామతీర్థదేవాలయమునకు శ్రీ పూసపాటి విజయరామగజపతిరాజు, యమ్. యల్. ఏ. గారు ధర్మకర్తలుగా నుండి దేవాలయ నిర్వహణమునందు తమతరపున అధికారులను నియమించి సక్రమముగా నిర్వహించుచున్నారు. విజయనగరసంస్థానాదిపతులగు పూసపాటివారి ధర్మకర్తృత్వమున నిర్వహింపబడు ప్రాచీనములగు ప్రసిద్ధ దేవాలయములు, సింహాచలం, పద్మనాభం, శ్రీకూర్మం, మొదలగు వైష్ణవ క్షేత్రములు, కోటిఫలి (గోదావరి జిల్లా) మొదలగు శైవక్షేత్రములు యనేకములు గలవు. వీటినిగురించిన చారిత్రికాంశములు మొదలగు విషయములు తెలియదగినవి.

ఇంక ఈ రామతీర్థక్షేత్రమునందు దేవస్థానముతరపున సంస్కృత పాఠశాలకూడ గలదు. ఇందు చదుకొవును విద్యార్థుల కుచితముగ భోజనవసతి సదుపాయములు జరుపబడుచుండెడివి. ఇప్పటికిని ఇచటి పాఠశాలయందు శాస్త్రపాఠములు, ఆగమము భగద్విషయము శ్రీభాష్యము మొదలగు విశిష్టాద్వైత మతగ్రంథములను అధ్యాపన మొనర్చు సమర్థులగు పండితులు గలరు. గాని అధ్యయనముచేయు విద్యార్థులు అరుదుగా నున్నారనుట శోచనీయము.

ప్రస్తుతము, దేవాలయములందు నియుక్తులగు అధ్యాపకులు, పారాయణపరులు, అర్చకులు మొదలగువారు తమ విధిని సక్రమముగ నిర్వహింపవలెననిన అందుకు కావలసిన పరికరమును సంపాదించుకొని యర్హులైయుండవలెను. లేనిచో ప్రభుత్వముచే నియోగింపబడిన దేవాలయ ధర్మాదాయ పరిపాలనా శాఖవారు ఒత్తిడి కలిగించెదరు — గాన శ్రీరామతీర్థక్షేత్రమునందు అర్చనాదులకు నియోగింపబడువారు తగిన యర్హతను సంపాదించుకొనుటకైనను పాఠశాలయందు విద్యనభ్యసించుచు విద్యార్థులు లేరను యపవాదును రానీయరని విశ్వసించెదను.

తంత్రాలోకము

(పూర్వతోఽనువృత్తమ్)

[illegible]

శ్లో॥ అకించిచ్చింతకస్యైవ గురుణా ప్రతిబోధతః
ఉత్పద్యతే య ఆవేశః శాంభవః పరికీర్తితః ॥

సాధకుడేమియు చింతన మొనరింప నక్కరలేదు. నిస్తరంగాంతరంగమున నుండుట చాలును. విద్యాజన్మ పొందుటకర్హుడయిన యాతని గురువు సమీక్షించి ప్రతిబోధించును. అట్టి యా ప్రబోధము ప్రతిబోధము. శిష్యుని యందంతర్లీనమై సూక్ష్మముగనున్న సంవేదనమంతట నుల్లాసము పొందును. అప్పుడు సాధకుడయిన శిష్యునం దొక సమావేశ ముత్పన్నమయినది. ఆ యావేశము శాంభవావేశము. శం=సుఖము సుఖమన్న నది సంవిత్సుఖము. తదావిర్భూతియుండుట నిది "శంభు" పదమున వ్యపదేశార్హ మయినది.

శ్లో॥ ఉచ్చారరహితం వస్తు చేతసైవ విచింతయన్ ।
యం సమావేశమాప్నోతి శాక్తః స పరికీర్తితః ॥

సాధకుడొకప్పుడంతరంగస్పందభావమున ననుసరించి వర్ణోచ్చారణ సంబంధములేని సంవిద్వస్తువును చేతమున చింతించును. అతని యా చిత్తచింతనము చిదంశమును సంభావించునదియై యుండును. అప్పటి యా చిచ్చింతనమున చితిశక్తిసమావిర్భావ ముదయించును. సాధకుడు చిత్సమావేశము పొందును. అది శాక్తావేశము. ప్రస్పందమానశక్తి స్ఫురణముండునుగావున దీని నిట్లనుట సముచితము.

శ్లో॥ ఉచ్చారకరణ ధ్యానవర్ణస్థానప్రకల్పనైః ।
యో భవేత్స సమావేశ ఆణవః పరికీర్త్యతే ॥

సాధకుని దేహమున నుచ్చారణసాధనములున్నవి. అతడు బుద్ధిసువ్యవసాయమున ధ్యాన మొనర్పగలడు. కంఠతాల్వాద్యూర్ధ్వాదులుచ్చారణసాధనములు. ఆయావర్ణములకు నియతములగు స్థానములును ప్రసిద్ధములు కదా! ఈయీ సాధనధ్యానస్థానప్రకల్పనములను సాధకుడు మనోనిశ్చయమున సంభావింపగా గలుగు సంవిత్సమావేశ మాణవమందురు. సాధకజీవుడణువు. అతని సాధనోపాయ మాణవోపాయము. ఈ యుపాయత్రయము విపుల వ్యాఖ్యేయము.

శాంభవోపాయము

శాంభవోపాయమున వికల్పములేవియు నుపయోగింపవు. తెలియదగిన జ్ఞేయమువ్రాతము ముఖ్యము. వెంటనే జ్ఞేయసమాపత్తి కలుగును. సాధకుని బోధ నిత్యము జ్ఞేయాభిముఖమై యుండును. ఆ బోధ జ్ఞేయము విశదాదటు. ఈ సమావేశమునందు సాధకు డప్రధానమగును. తన యాత్మను గుణీకరించుకొనును. పరబోధలో పరవశత్వమొందును. తాదాత్మ్య మనుభవించును. అప్పటి సంవిత్ప్రభావమె యట్టిది. అందే వికల్పము నుండదు. అవికల్పసంవేదనములో సాధకుడు సాగరబిందువగును.

శ్లో॥ అవికల్పపథారూఢో యేన యేన పథా విశేత్ ।
ధరాసదాశివాంతేన తేన తేన శివీ భవేత్ ॥

సాధకుడు సంకల్పపథములన్నిటి దాటవలెను. అవికల్పపదము ప్రవేశింపవలెను. అట్టి నిర్వికల్పకమయిన స్వసంవిత్పదము చేరుట శాంభవస్థితి. ఏయే విధమున ఏయే పదమున వికల్పరాహిత్యము పొందునో ఆయా విధమున నాతడచలుడగును. ధరాదిసదాశివాంతము లయిన తత్త్వప్రక్రియలన్నియు నాతని శిలీకరించును. నిరంతరము శివసంవేదనమున శాంభవావేశఫలమనుభవించును సర్వాభేదసంవేదనము శాంభవము. భేదాభేదములు గోచరించుట శాక్తము. స్ఫుటభేదమాణవోపాయము అణువు స్ఫుటభేదము కాగా ఆణవము తదుపాయమని తెలును. వికల్పములు పోగా పోగా నిశ్చయప్రథ కల్గును నిశ్చయ ప్రత్యయమే పర్యంతమున నిర్వికల్పకమగును. ఇంతకు నభేదోపాయము శాంభవమని, భేదాభేదోపాయము శాక్తమని, భేదోపాయమాణవమని సారాంశ కలనము.

పరశివదీక్షయున్ననే ముక్తియున్నది. శాంకరయోగమున దీక్షలేకున్న అధికారము లేదు. అదీక్షితున కిది యగమ్యము. శాంకరయోగమునకు శాంభవదీక్ష యావశ్యకము. దీక్షయనునది మలహంత్రిక్రియ. సర్వమలములు దీక్షచే నశించును. అనుత్తర స్థితి లభించును. ఆనంద శక్తి విశ్రాంతి కలుగును. ఇది సర్వముపాయాది వివర్జితము. గురు ప్రతిబోధమున గలుగుననుటచే గురువక్త్రము శక్తిచక్రమని భావము. అవయవప్రవిభాగ మేమాత్రము లేని సంవిత్ప్రకాశ మాత్మావబోధము. సాధకుని శక్తులన్నియు నేకప్రవణములు సక్తములు శక్తములగుట సంవిత్ప్రకాశము. శక్తిచక్రమొకటియై సంవిద్ద్వార చేరవల

మను: స్వప్రభానమహస్సు సంభావితము కాగా సాధ కాత్మ జడపసంబంధమున వికసించదు. ఆత్మజ్యోతిః స్వభావప్రకటనవిధానమున సాధకునకు మోక్షము లభిం చును. ఇదియంతయు చిత్రాకారమయిన చిత్రము. ఇట్టి విచిత్రావభాసమంతయు శాంభవ ముదయింపగా ప్రతిభా సింపదు.

శ్లో॥ మిథ్యాజ్ఞానం తిమిరమసమాన్ దృష్టిదోషాన్ప్రసూతే
తత్సద్భావాద్విమలమపి తత్ భాతిమాలిన్యధామ ।
యత్తుప్రేక్ష్యం దృగ్ పరిగతం తైమిరీం దోషముద్రాం
దూరం రుంధేత్స్వవహతు కథం తత్రమాలిన్యశంకా ?॥

శాంకరమయిన జ్ఞానము లేక మిథ్యాజ్ఞానమున్న నది యొక తిమిరము. చిమ్మచీకటి. అది దృష్టిదోషముల సృజించును. ఆ యసమదోషమున విమలధామమును మాలిన్యధామమై యవభాసింపును. శాంభవావేశము కలు గగా సర్వదృశ్యము దృగనుగతమగును. ప్రేక్ష్యము గోచ రించును. జ్ఞేయము జ్ఞాతమగును అప్పుడు తిమిరదోష ముద్రయుండదు. పూర్వతిమిరమెచటనో దూరమున గిర వాటు పొందును. ఇక నదియేమియు ప్రసరింపదు. ఇక మాలిన్య శంకావేశకలంకము నుండదు. అప్పుడు సాధకు డాత్మప్రత్యయమున నుండును. "నాహంప్రాణః, నైవ శరీరం మనోహం, నాహంబుద్ధిః, నాహమహంకారధి యౌచ" నేను ప్రాణముకాను, శరీరముకాను, మనసుకాను, బుద్ధికాను, అహంకారధీయాపుడనుకాను అని తలచును. ఇంకను "యోఽత్ర జ్ఞాంశః సోస్మ్యహమేవ" యని యాత్మా హం ప్రత్యయమున నుండును. అనాత్మయందాత్మాభి మానము దోషముద్రా ప్రభావము. అది మిథ్యాజ్ఞానమున జనించును. అట్టి దోషముద్రను దూరమున విడువ వలయును. కాననె యభియుక్తు లిట్లనిరి.

శ్లో॥ సంసారోఽస్తి న తత్త్వతః తనుభృతాం బంధస్య వార్తైవ కా?
బంధోయస్య న జాతుతస్య వితథా ముక్తస్య ముక్తిక్రియా।
మిథ్యామోహకృదేష రజ్జుభుజగచ్ఛాయాపిశాచ భ్రమః
మాకించిత్ త్యజ! మాగృహాణ! విరమ! స్వస్థో
యథావస్థితః ॥

సాధకులగు దెహధారులేరికిని వాస్తవముగ సంసార మనునది లేనేలేదు. బంధవార్తయెట్లు? బంధమనునదే లేదుకదా! ముక్తునకు ముక్తిక్రియ యంతయు వితథమె. రజ్జుభుజగభ్రమ, ఛాయాపిశాచ భ్రమ; ఈ భ్రమజాల మంతయు మిథ్యామోహము కలిగించును. కావున నేవియు విడువవలదు ఏదియు గ్రహింపవలదు. ఏదియు విర మింపవలదు. నీవెట్లుంటివో యట్లే యుండుము. మాత్యజ! మాగృహాణ! మావిరమ! శాంభవోపాయమున పరిస్థితి యిట్లున్నది. కొందరుత్తానిస్తులు పల్కుదురు. అందు కుదురేది? అది యంతయు పరిహాస్యము.

శ్లో॥ భావవ్రాత! హఠాజ్జనస్య హృదయా న్యాక్రమ్య
యన్నర్తయన్
భంగీభిర్వివిధాభిరాత్మ హృదయం ప్రచ్ఛాద్య సంక్రీడసే।
యస్త్వామాహ జడం జడః సహృదయం మన్యత్వదుశ్శిక్షితః
మన్యేఽముష్య జడాత్మతాస్తుతిపదం త్వత్సామ్య
సంభావనాత్ ॥

భావవ్రాతమా! జనుల హృదయముల హఠాదాక్రమించి తివి. అందర నర్తింప చేయుచుంటివి. వివిధభంగిమల నీయాత్మహృదయ మాచ్ఛాదించి క్రీడింతువు. నటింతువు. నిన్నెవడో జడుడు జడమనినాడు. వాడు సహృదయుం మన్యుడు. తానంతట తానే యట్లు భావించు దుశ్శిక్షితుడు. ఉత్తజడుడు. నిన్ను జడమని తలచి తలచి నీసామ్య సంభావనమున జడాత్మకుడయినాడని నేను తలంతును. భావతత్త్వ మెవడు గుర్తించును? భావము జడమనువారి కేమియు తెలియదు. వాడు తత్త్వము తెలియడు. తెలియక పోనీ! అట్లూరుకొనడుకదా! ప్రత్యుత ఏదియో యన్యథా వదించును! వాడు జడుడు? వాని దోష మేమున్నదిలే! వాడట్లనక ఎట్లనును? మేము చెప్పినది చెప్పనది తత్త్వము. దీని జడు డెట్లు గుర్తించును? జడులు గుర్తింపలేకున్న నేమాయె! దీని గుర్తింపుడని జడులు కానివారల మేమేల అర్థింపవలెను? లోకమున మానవులు రెండు విధముల నుందురు. కొందరు శక్తిపాతము పొందలేదు. కొందరు శక్తిపాత మనుభవించిరి. ప్రథముల నాయాతశక్తిపాతులు మేము చెప్పు తత్త్వమున మనమును ప్రసరింపజేయుటకు సమర్థులు కారు. మేమభ్యర్థించినను వారు గుర్తించుటకు మనఃప్రసారమునకు సామర్థ్యమేది? ద్వితీయులద్వితీ యులు. ఆయత శక్తిపాతులు. మేము వారీ నభ్యర్థింప నక్కరలేదు. వారు స్వయమీ తత్త్వమున ప్రవర్తింతురు. అసమర్థులని కొందర నభ్యర్థింపము. వ్యర్థమని మరికొందర నభ్యర్థింపము. మా తత్త్వము తత్త్వము.

శ్లో॥ ఇహ గలితమలాః పరావరజ్ఞాః శివసద్భావమయా
అధిక్రియంతే।
గురవః ప్రవిచారణే యతస్తత్ విఫలా దోషకలంకహాని
యాచ్ఞా॥

మాయా శివతత్త్వ సంరంభమున మలరహితులు పరా వరముల గుర్తించినవారు శివసద్భావు లధికారులు. వారు గురువులు. తత్త్వవిచార మొనరింపగలరు. దోష కలంక ముల పోగొట్టుడని మేము వారి యాచించుట విఫలము. గుర్తింపగలవారు గురువులు. (సశేషము)

ఈశ్వర శతకము

రచన: "కౌండిన్య"

ఆహ్వానము

శ్రీ సోమేశ్వర, యూర్పుగాలి మలసెన్, చిత్తంబు వెన్నెంచె, వే*
గా సారాభినిసేచనంబుల చవిన్ నిత్యంబు సేవించు నీ
పీ హాసస్య హిమప్రసంతి కలయంచీ ధర్మవేగన్ సుభ
శ్రీ సంపాదనకుద్యమింపఁదగవో, గ్రీడింపరావే ప్రభూ ॥ ౧ ॥

సోమఁలాతలిన్ బొదము సోనలఁ గోనల గాలిపాటలన్
ప్రేమరహస్యముల్ పలుకు పెన్నమృదూక్తులఁగూర్చి యుండు నీ
నీమము మార్చి వాక్కులవనిన్ నిను లాగిన తప్పు సైపవో
యా: మది గుప్తరీతి ధరియింపఁగనేరికి సాధ్యమీశ్వరా ॥ ౨ ॥

కౌండిన్యాంకుఁడు కృష్ణభిక్షువునకే కామ్యమ్ము నీవిచ్చినన్
పాండిత్యాదర బుద్ధిఁగాదు; రససంభావ్యైక నిష్ఠన్ గృపా
సౌందర్యంబులఁ బాసఁ బాద వినుచున్ జాలిన్ ననున్ గాచు బ్ర
హ్మాండాధీశుని యావి నాతఁడవె బ్రహ్మాండంబు సోమేశ్వరా ॥౩॥

గ్రంథము

శ్రీ సోమాద్రిపతీ, ప్రతిన్ బడునె గౌరీనర్మమైరేయ లీ
లా సౌరభ్యవహానిలవ్యవహృతిన్ బ్రాణార్త నులోక్రిగా
ఘా సంతానము నాడు తాపమునఁ ద్వద్వాసంబైన ప్రాలేయశై
లాసాహార్యము నీరుగాక వినుటేలా గల్గు సోమేశ్వరా ॥ ౧ ॥

యోషారత్నముఁ బాసి యావనటనీయోజన్ బ్రలాపింపనేఁ
బాషాణ ప్రతిమానమీ భవము సర్వంబంచుఁ దెల్లంబు, రేఁ
బాషాణప్రతిమానమైన హృదయంబైనన్ బ్రసాదింపు మే
ఖాషన్నే వివరింపనేర నెదలోఁ బాకంబు సోమేశ్వరా ॥ ౨ ॥

వెలకున్ మారని జీవితంబొసగి, తీవేకొన్మ దుగ్గానికేన్
గలదో మూల్యము, లేదొ తండ్రి "యిపుడా కష్టం"బనన్ బోకు, నీ
వలనన్ దీరితి నిట్లు గాన బరువౌ ప్రారబ్ధముల్ గల్గె గం
దులు పేలాలును వేఁగ నీ మొగమునన్ దోసంబు సోమేశ్వరా
॥ ౩ ॥

అమృతానందతరంగసంచలన మీపై సర్వ పాషండ సం
క్రమితానంత దురంత సంక్షుభిత నైరాశ్యాకులంబైన చి
త్తమునన్ గ్రుంగెడువాడనై యునికి విద్వాంసుల్ సదా చాటినన్
భ్రమగాఁ నెంచెదఁ దత్త్వమేకమను నవ్వాదంబు సోమేశ్వరా
॥ ౪ ॥

నిరతాసార పరంపరావ్యధితమౌ నీరేజషండంబు సొం
పరి మన్మానసభూమి పోలెడిన సిద్ధాత్మంబు నిశ్శ్రీకమై
చరణాంభోజసమాశ్రితాద్ధి తనయా సన్మేర ధీరేషతన్
చరణ ద్వంద్వరసాప్తి నేనొసగుమా సల్దీరు సర్వేశ్వరా ॥ ౫ ॥

అనువౌ రీతని కింగళంబు నిగళంబై దారపుత్రాదికం
బను సంసారము లేమిఁ ధన్యుఁడని, యా యాలాపముల్ గల్లు: త్రెం
పను గష్టాధికమౌ మృణాళసరముల్ బాహాలతా బంధముల్
తగు తత్సంస్మృతి జాల మీ క్రమమునన్ ధన్యత్వమె ట్లీశ్వరా
॥ ౬ ॥

పిడికెడు కూడు చాలు పదివేలుగ నెంచెద నీ యశస్స్ఫూర్తిన్
మడులుగఁ దీర్చి తెల్గుపాలమారఁ గనింపెద ముక్తకంఠతన్
నడిపెద శ్రావ్యసుందర మనోహర గీతుల నాఁటి నాఁటికా
పిడికెడు నాకు నీయ వరి పేదయొనర్చునదేమి యీశ్వరా ॥ ౭ ॥

చెవులన్ బెట్టవు సత్యవాణులు ఋషుల్ సెప్పంగ నవ్వేదముల్
కవిరాజోక్తమహేతి హాసముల, భక్త్యైకాంతగీతంబులన్
చవియై యా మొఱ నీ కృపల్ గలుగు నాసంగాదు నాచేత: తా
నవియన్ గూడియ యంగలార్చు పులు పద్యాలయ్యె సోమేశ్వరా
॥ ౮ ॥

అమరన్ గాంగ విగాహనంబలరు దే యస్మత్కృతాసేచనన్
ఉమకై దండవసించి యాచకునికయ్యున్ దండనర్పింతువే
ప్రమథాళీకృత సామవిశ్రుతివి, నా పాఠంబు పాటింతె సా
పమహీయఃఫల మీ దృశంబుగద మా పాలింట సోమేశ్వరా
॥ ౯ ॥

వితథంబయ్యెఁ గులాయమున్ విడువ నన్వేషించు నా యత్నముల్
వెతలన్ గూలితి, తెక్కదార్ఢ్యమురకేళీలన్ నభోయానముల్
బతనౌ నీ చిరునండజంబులకునున్ సామర్థ్యమిప్పింతువో
పతితున్ జేసెదొ భారముంచితిని నీపై నెద్ద సోమేశ్వరా ॥ ౧౦ ॥

ఒనరున్ నిష్క్రియమాత్మయిందురగుచో నూహాపిశాచంబులో
ఘనవాత్యాప్రళయోగ్ర సంకుల మహాగంభీరవారాశి వీ
చిని కాయంబులఁబోలు సంస్మృతిజవై చిత్ర్యంబులున్ సాదునే
చుని కారంబులు? కల్గుటే నిజమునన్ శోధింప సోమేశ్వరా
॥ ౧౧ ॥

అంతా కల్పన, గాలిమేడ యగునా, యట్లైన నీ పల్కువా
కంతా, పల్కుల తేనెతక్కులు రసవ్యాపారముల్ వంతకే?
సుంతైనన్ స్థిరమై రహింపవలె? కటా? శోకానికా యత్నమీ
యంతా, వేదము శాశ్వతమ్మనుదురెట్లే పల్కవే యీశ్వరా
॥ ౧౨ ॥

TEMPLE

BY

" యథార్థవాది "

It is generally believed and propagated unwillingly that temples are intended to impart spiritual education for the undeveloped minds. The way in which the temple developed as a combination of religion, architecture art and social education, shows that it was meant to educate mainly the lower strata of people and inculcate devotion to God in their minds. The average Hindu knows that God resides in the hearts of all beings. But one cannot propitiate the God in the Heart and express one's thankfulness to Him whenever the need for it arises. It is human nature to be dissatisfied unless one gets an oppurtunity to express one's gratitude to the helper. The common man or woman believes that God saves one from danger whenever His help is called for. When one is actually saved, one's faith in God increases. The saved individual wants to propitiate God to his heart's content. The propitiation is mostly in the form of a sacrifice. It will carry with the offerring of one's hairs on the head to God upto breaking a cocoanut before God. For all this, an incarnation of God is necessary with a temple for him to reside and be available for prayer and propitiation, at all time. In olden days, the *pujari* used to be an adept in the occult sciences, mantras, tantras, medicine, astrology and yoga and generally the most respected man of the village on account of his selflessness. He is supposed to be high pure due to his frequent contact with divinity. People even believed that the *pujari* would be able to converse with God in private, express the needs of the devotee and obtain God's assurance for helping the devotee. It was also beleived that the pujari by installing particular Yantram could make the God very powerful and attract large crouds of devotees. Equally well he could reduce the power of God by tampering with the yantra or the idol. The pujari always took care to see that the God in his temple was feared most by the public. It was the fear element that was more important for the uneducated women and children to make them come to the temple as often as possible with more austere bows everytime. He used to play some tricks if necessary to make the people believe the actual existence of the personal God who does everything like a Lord except talking.

The story goes that in one of the South Indian Temples, every day eight big '*mashapupams*' were offered to God. After the *nivedhanam* is over, there used to be only six left. The Paricharaka places 8 vadais, put on the screen for a few moments & removes the screen & finds to see in amazement only 6. What has happened to the other two. There is no other possibility of their disappearance except the Archaka or the God

to have eaten them. How could the Archaka eat them in a twice. The Archaka and Paricharaka were together all the time except for a twice when the Archaka offered the vadais to God inside the screen. So the only possibility is that God alone could have eaten them. The Archaka told the public how powerful the God is, and how he was actually eating away two of eight vadais every day. This spread like wild fire and the God became more popular. Devotees rushed in greater numbers every day to see the God. The Archaka was also able to get more Kannikas and became rich in course of time.

The story further goes that nobody was able to decipher the mystery of the disappearance of the vadais till one Tahasildar kept close watch over the Archaka without his knowledge at the time of nivedana and found that the Archaka lifted the idol and secreted the two vadais under the peetham of God and took home after everybody had gone home.

Thus the sanctity of the temple and the power of God was enhanced or decreased according as the pujari played his part tactfully and played on the faith of the innocent and ignorant public. If the temple is intended for this kind of education we would better not have it at all in these days of advancement of science and general education. The temple was intended for something far better than all this. What is it—we shall see in the next.

DRAKSHARAMA TEMPLE

By

SRI N. RAMESAN, M. A., I. A. S.,

(Deputy Secretary, Home Dept., Kurnool)

"ओं नम उग्राय च भीमाय च नमः"

Draksharama, situated, four miles south by east of Ramachandrapuram, a taluk Headquartes of East Godavari District is an ancient and sacred place. It houses the temple of Bhimeswara, which is famous not only for its beauty but also for its sanctity and holiness, and which attracts pilgrims in large numbers from all over India. The temple depicts in its architechture, a perfect and harmonious blend of the Chalukyan and Chola styles of temple architechture, and in its wealth of inscriptions, on its walls, stands unrivalled by any other place. The epigraphy of the temple is perhaps the richest amongst all the temples of Andhra and there are in its walls as many as 381 Inscriptions ranging from Saka 1002 (1080 A. D.) to Saka 1356 (1434 A. D.) There are inscriptions of the chalukyan, chola, Kalinga, and western chalukyan kings and queens, in addition to the innumerable votive offerings of their ministers, generals etc. This wealth of inscriptions help us to solve many a knotty problem, about the political history of this place, during the 11th and 12th centuries A. D.

The name 'Draksharama' is said to be a latter corrupted form of 'Daksha-Arama' or the garden of Daksha Prajapathi. According to the well-known story of the Siva purana, Daksha Prajapathi, had given his daughter, Dakshayani, in marriage to lord Siva. Thinking that he had not been properly treated by that deity, he performed a yagna without inviting Siva. Dakshayani, though uninvited, still on account of filial love, attended it, but found that she was not received and respected properly. In high dudgeon and seething with emotion, she plunged into the fire and put an end to herself. Siva, while he heard it, began to sweat in fury, and out of that sweat, was born Virabhadra, who killed Daksha and thus avenged the insult to Lord Siva. Draksharama, is said to be the seat of that yagna of Daksha. In memory of it, even today, orthodox Brahmins, do not perform any yagna or such ceremonies within Draksharama.

There is yet another story about the origin of the temple. Curiously, there are five temples in Andhra, where the deity is Siva in Lingakara, and the linga is a long vertical, cylindrical pillar, some 20 or 25" high. This peculiar similarity in the 'Akrithi' of the "Moola-Virat", had led some scholars to think that these five temples were originally the seats of Buddhist chaityas, later converted into Hindu shrines, and that in all these cases, the 'Āyaka-Sthambha' of the chaitya, has been used to represent the Linga. There is much force in this argument, when we consider the 'Garbha-griha', of the Amareswara temple in Amaravathi of Guntur District. To this day, Buddhist bricks are seen in the foundations, and inside the Garbha-griha, one sees a lotus-onedallion, in white marble, embedded with plaster and other materials. This clearly proves that the site must have originally been a chaitya, and parts of its ornamentations must have been used in constructing the temple later. A close scrutiny of the "moola-virat" also shows, that it is made of the characteristic white marble stone, from out of which the 'Āyaka-Sthambhas,' are generally made. This is equally true


of Drakshārama also. Another legend about these lingams, is that they are parts of a lingam which was broken into five pieces and which fell at five different places, namely in Bhimavaram or Bhimarama in Kakinada, Pālakollu or Kshīrarāma in West Godavari Amaravathi or Amararāma in Guntur, and Kumarārāma, which is unidentified in addition to Drāksharama. The original lingam, which thus broke into five pieces, is said to have been erected by the Sun god and worshipped by the seven sages, who are said to have made the seven branches of the Godavari, on its march to the sea. The traditional seven are, the Kasyapa or Tulya, Atri Gautama, Bharadwaja, Kausika or Visvamitra, the Jamadagni and the Vasishta. The Bharadwaja, Viswamitra and Jamadagni Godavaris no longer exist. It is customary for the pious to undertake a bath in these seven Godavaris, or the 'sapta-sāgara-yātra', which is said to confer merit. The seven sages are supposed to have each brought the water, from their respective rivers, underground to the tank at Draksharama, called the 'Saptha-Godavari'. There is a sacred bathing ghat in this tank and a dip in it, is said to confer, all the sanctity which is to be derived by a separate bath in each of the rivers.

Like many other important and holy places, Draksharama is also called 'Dakshina-Kasi' or the southern Benares. Saint Vyāsa, is said to have founded this, and a rāvi tree and lingam planted by him, are still shown. The most important festival of the temple is on every Māgha, and lasts five days beginning on the eleventh day after the amavāsya. The temple is an imposing one. In the porch round the shrine in the first floor are black granite pillars, which are rare in East Godavary Dt. On the northern side of the temple, a Jain Tirthankara's image is carved on a stone slab, sitting cross-legged. Within the temple is a curious well, the mouth of which is in the shape of a strung bow. It is called "Rudra-Tirtham", and a lingam at the side of the western gate, is said to make a daily pilgrimage to Benares.


The age of the temple can be determined by the internal evidence of the epigraphy of the temple. On a detached slab in the store-house of the Bhimeswara temple, occurs the following inscription. This has been published as No. 1006 in S. I. Inscriptions. Vol. IV. The script is the later chalukyan one and the language is Telugu.

1. ....
2. ....ఒణపతిశితి, నామదేయు, ఎదితా, జయతి.
3. ....
4. ....
5. ....॥ శకవరుష ౧౦౦౩, స్వస్తి,
6. సవ్వఁలోకాశ్రయ, శ్రీవిష్ణువద్ధఁన, మహారాజుల, ప్రవద్ధఁమాన, విజయరాజ్యసంవ
7. ....త్రికలింగాధిపతియయ్న రాజరాజదేవప్రధాని, రాజేంద్ర
8. ....హ్మచక్రవత్తిఁ, పెండ్లాము, పద్మావతి, ఉత్తరాయన సంక్రాంతి, నిమిత్యము
9. స, శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన, అఖండవత్తిఁ లోహపు....etc. etc.


This inscription shows that on the occasion of uttarayana, and in the regin of Sarvalokasraya Sri Vishnuvardhana (is Rajendrachola II, son of Raja Raja Narendra of Vengi), Banapati, the minister of Tri-Kalingādhipathi, Raja Raja Deva, and his wife Padmavathi, endowed God Bhimeswara with a perpetual lamp. The inscription goes on to add that they endowed 50 she-buffalos also for supplying ghee to the temple. This same minister Banapathi is known to us from another inscription, called the Dirghasi inscription. He was the minister



The Western Gopura of the Temple with seven stories. The style and architecture are typical of the cholas




A view of the Top of the "mula virat decorated and with the garland on




A view of the "Mula-Virat" in lingakara. Some people think that this must have been an "Ayaka-Stambha" of Buddhistic Chaitya.



The main "Vimana" of the Garbha-Gruha
This is pure Chola Type of Temple architechture




A pillar of the 'Mukha-mantapa' depicting "Kiratarjuneeya" sculpture.




A "Model" of the Temple done in single stone found inside the Temple.




The Tank called "Sapta-Godavari". Tradition has it that the water of the seven Godavaris is brought to this by the seven sages.



A Nandi in the Temple. The sculpture and wealth of detail done in stone are worth noting,



A pillared mantapa round the shrine.



The Southern Gopura of the Temple.

and general of King Raja Raja of Kalinga (1069 A. D.—1076 A. D.). This commander did praise-worthy deeds by conquering Vengi, Kimidi, Kosala and Oddadesa, and in honour of his valorous deeds was made a minister. In commemoration of this honour conferred upon him, commander Banapathi who was the son of Gokarna of Ātreya Gotra, and his wife Padmavathi, built a 'mukha-mantapa', 'prakara', and 'Nātya-Sala', to the Goddess of Dirghasi. This is clear to us from a stone inscription of Dirghasi village, in Narasannapeta taluk of Sri-Kakulam District. Incidentally the importance of this inscription lies in the fact that it is the earliest known piece of Telugu poetry that we have. The identity of this Banapathi with the doner of the Draksharamam Temple, which is evident by comparing both the inscriptions gives us a very important historical fact, namely the contemporaniety of chalukya Rajendara chola VI and the Kalinga Raja Raja, and incidentally proves that the temple must have been in existence at least befor Saka 1003, or 1081 A. D.. If we allow a minimum of 100 years for the temple to acquire a certain reputation for sanctity we can conclude that the temple must have come into existence, at least by the 10th century A. D. and hence is at least a thousand years old. Tradition has it, that the chalukyan king "Chalukya Bhima I or Vishnuvardhana VI, who was the nephew of Gunaga Vijayaditya, and son of his younger brother Yuvaraja Vikramaditya, who ruled Vengi from 892 A.D.-922 A.D. built this temple. This chalukya Bhima, during the earlier part of his reign, was much troubled by his dāyādas, who never ceased to plot against him in secret, and by the Rāshtrakutas who were ever ready to pounce on his kingdom. This kings son Irimartiganda, a lad of 16 years, achieved resounding victories in the battle fields of Niravadyapura and Peruvangūragrama (identified with Nidadavole and pedavangūru of W. Godavari Dt.) and thus brought peace to his father, in the later years of his life. Secure in his throne, king Calukya Bhima I undertook temple building and built a shrine at Chalukya-Bhimavaram, near Samarlakota of East Godavari Dt. and dedicated it to Lord Shiva whom he called chalukya-Bhimeswara. Similarly he also biult the temple at Draksharama and dedicated it to lord Bhimeswara. There is of course no clear proof that Chalukya Bhimā I actually built it, but tradition is strongly in favour of it. (vide Journal of the Telugu Academy XI P. 251, and Rajarajendra Pattābhisheka Samchika, p. 9.). The name of the temple and its antiquity, and the inscriptional evidence that it must have been built in the 10th century A. D. however, fully support this theory.

The inscriptions of Draksharama also help us to resolve many a knotty problem of the history of the 10th, 11th and 12th Centuries. As is well known, the Eastern Chalukyas, who started their reign with Kubja-Vishnuvardhana, brother of Pulikesin II, were ruling 'Vengi' (the area comprising the land between Krishna and Godavari) with 'Vegi' as their capital, which was later shifted to Rajamahendravaram or Rajahmundry. Rajaraja Narendra, the patron of Nannaya Bhatta, the author of the Telugu Bharatam, was its most illustrious monarch and after his reign 1063 A. D. the Chalukyans lost their distinctive character, on account of close matrimonial alliances with the Cholas of Tamilnad, and the kingdom came to be ruled by what is called the 'chola-chalukya' kings. At the same time Kalinga (roughly modern Vizag

and Srikakulam Dts. and parts of Berhampore) which was ruled by the Eastern Gangas in an unbroken line from the 5th century A.D. also contracted alliances with the Cholas. The Cholas of Tamilnad were at the height of their military power and influence. Rajendra Chola, who after the death of Raja Raja the great in A.D. 1016, ascended the Chola throne. realised the strategic importance of Vēngi, in his imperialistic ambitions. Raja Raja I (vengi king), who was his own nephew, was driven out by his half-brother, Vijayadityā, with the help of Jayasimha, the Western Chalukya King. Rajendra chola, came to the aid of his nephew, and made a double-pronged attack, one at the western Chalukyas and the other at Vengi. This superb strategy, which prevented any combination of the two different hostile forces, succeeded brilliantly and Rajaraja was given back his kingdom. This enormously increased the prestige and influence of the Cholas. In fact, Kulottunga Chola led an expedition to Kalinga described in Jayamgondar's 'Kalingathuparani', and a Draksharama inscription refers to him as "Ganga Kaveri Paryanta Dharitrapathi." The Vengi and Kalinga kings came to adopt characteristic Chola titles like "Raja-Raja" etc; and began to construct temples in Chola style. On account of this similarity of names among the kings, a lot of confusion exists among the history of the 11th and 12th centuries, of the Chola kings of Tamilnad, the Chola, Chalukya King of Vengi, and the Ganga kings of Kalinga. A careful sifting of the inscriptions at Draksharama helps to solve many a riddle here.

Every religion and the consciousness of every race has envisaged the existence of such evolved beings, Devas in Hindu lore, ARCHANGELS and ANGELS in the Christian belief, and MONADS in Theosphy. The early consciousness of each race records the existence of such beings, who partook, at fairly rememberable past, in the affairs of men, and walked literally on this earth, mingling, and sometimes even mating with human beings, and producing heroes whose tales and deeds adorn the pages of Homer, Virgil and Dente, Vyasa and Firdousi, and ITHIHASAS of India and the pages of Shanamah of Persia. The chronicles of so many races cannot be untrue: the tales of every race speak of a past which was glorious and men surpassed even Gods in prowess and powers. But to modern mind all this is a silly tale of warbling minstrels and is dismissed with a shrug of disbelief. Yet in our own times, we have seen saints and prophets wielding domain over men and elements apparently with no other means except their spiritual power. Any one acquainted with the lives of Ramakrishna, Vivekananda, Sai Baba, Kusum Harnadh, Arabindo and Sri Ramana would certainly agree that they transcend time, space, life and matter. The spiritual creed of Sri Arabindo systematises these possibilities and envisages a higher stage in evolution, when every man is a realised soul and is so God-conscious as to be a willing, and capable instrument in the hands of the Divine, exhibiting in his thoughts and actions, the plenitude of spiritual knowledge and power.

What will be possible in future might as well have happened in the past. The fact of the birth of great personality like Buddha, far above the average level of humanity, and far ahead of his times, can never be denied. Such evolved souls were called in our scriptures as Devas, Yakshas, Gandharvas, Vidyadharas and Siddhas accordidg to the heights of evolution they had reached. Hence to doubt their existence is to wipe off the knowledge and experience so far gathered. To start with a clean slate simply because we have not the patience, capacity, vigour, and the skill at least to practise what our ancients have taught, before we condemn them, is to commit a spiritual suicide. Here need we only refer to Sir John Wood-Roffe's introduction to Dr. V. G. Rele's "Mysterious Kundalini", where he remarked that "there is more in them than some English Educated Indians have supposed is the conclusion at which I have long ago arrived."

Here let us dwell on two distinct and opposing views on the question of creation. One is of the west: i. e., the creed of evolution. They start with the inanimate matter: they state, that, from this, some-how, life began to pulsate and evolve, though they are not clear how inanimate existence transcened itself into the animate. Nor are they able to explain where this individual consciousness had its origin. But they say that once having begun its conscious carreer, the individual consciousness adapting itself to the surroundings and transmitting its powers of adaptability to the succeeding generations has gradually reached the form of man through the anthropoid ape.

The Hindu view is just the contrary it holds that the creation is a single act, a conscious act of a creator, which is just one act in a series of similar creations each creation dissolving back into the primordial matter in each *Pralaya* and manifesting itself into a universe of similar mould at the beginning of next *Kalp* धाता यथापूर्वमकल्पयत्. Thus the universe before it became a fact in matter was a reality in the finer sphere of conception of the creator; that is, for each manifested creation there are four stages in its manifestation. Primordial matter in which is inbedded the germ of creation is the first state: matter at this stage is sometimes called '*Nāra* or *Jala*', to put it in the language of modern science it is the ultimate vibration in the finer form of force in space, force in space in a state of perfect equilibrium. The second stage is that of an idea: the creator in his mind caught the mould of the form in which the archetype of each category of existence was existing prior to *Pralaya* or the dissolution. This is again called the '*Karana*' state of creation in which there are eight *Prakritis* i. e., the five causal elements, *Anthah-Karana*, *Maya* and *Purusha*. The succeeding forms, either gross or subtle are all *Vikritis*, i. e, they are the combination of the eight *Prakritis* in varying proportions. The third stage of creation is the '*Sukshma*' stage when each form is slowly gathering mass out of the matter, whether animate or inanimate (for we believe that all matter whether animate or inanimate represents the finer and the more solid stages of a single vibration in primordial matter). Thus a Deva is the finest form of the first vibration emanating from the creator, and its grosser manifestations are the Brahmin among men, the cow in the animals, and white-diamond among rocks, and the *Thulasi*, *Udumbara* (fig) and the *Rudraksha* among trees—being the archetypes of the respective species. The gross manifold creation is the last stage of creation. Thus the manifold creation is a descent from the finer existence which is more developed, active and powerful, vibrating at a greater speed, because of its proximity to the centre of creation. Thirty-three such fine forms of Devas have been created, each capable again of his own volition, to create subsidiary forms of individuals. Their places in the creation are merely posts of duty, as each place of Deva is occupied by a highly evolved soul descending into the form, from the previous creation: they are called *Adhikarastathanas*. They are the progenitors of several manifestations in this physical universe. Thus the Sun God is the highly evolved soul of the previous creation, whose physical body is the orb of the Sun, we see glowing in the sky every day giving heat and light. Similarly the man has an evolved soul existing in a physical body which merely serves as his garb for outward manifestation and so the garb should not be mistaken for the personality within. So *Devatha* is a finer form of existence unfettered by limitations of physical existence, but having attributes, necessary for performing its appointed task in the universe till it dissolves itself in the ultimate reality at the time of dissolution.

Let us pause and note the difference between these deities and the concept of God as we understand it. God is formless, universal all pervading, supreme consciousness: whereas the deities or Devathas are egocentric beings of existence having their own restricted spheres of activity, performing certain functions as ordained by God. God is infinite and everlasting: whereas the Devathas are finite in *sukshma* forms though invisible to the common

man subject to all laws of cosmic existence. God has no name, for a name is only a symbol of some function or quality or *Guna* or birth or distinctive mark which means limitation. Deities can be talked to or heard but God cannot be. God has no birth nor death but these deities are finite, limited by birth and death, God therefore is eternal and none of our senses can ever grasp Him. And He exists in a state described in Kathopanishad,

"न तत्र सूर्यो भाति न चन्द्रतारकम्......"
नेमा विद्युतो भान्ति कुतोऽयमग्निः ॥

"There the sun does not shine—neither the moon nor the stars: nor the lightnings blaze. Wherefrom can Agni subsist ?"
But deities are comprehensible and to mortals they alone are the powers that can be worshipped ; for how can one worship an essence without name or form and which cannot be comprehended ? Again Bhagavata puts it thus :

"प्रकाशते यस्यच येन वाऽगुण......"

"How can the attribute—less be comprehended and if comprehension were not possible, worship is much less."

And then how and where do these Gods function? An entity must have a location. And what is the relationship between them and the humanity which is directed in the Hindu Sastras to worship them ?

We would ask the readers to remember now the grand Sarga of the Pusushasuktha here.

सहस्रशीर्षा पुरुषः । सहस्राक्षः सहस्रपात् ॥
स भूमिं विश्वतो वृत्वा । अत्यतिष्ठद्दशांगुलम् ॥
पुरुषएवेदं सर्वं, यद्भूतं यच्च भव्यम् ।
उतामृतत्वस्येशानः । यदन्नेनातिरोहति ॥

* * *

चन्द्रमा मनसो जातः । चक्षोस्सूर्यो अजायत ।
मुखादिन्द्रश्चाग्निश्च । प्राणाद्वायुरजायत ।
नाभ्या आसीदन्तरिक्षम् । शीर्ष्णो द्यौस्समवर्तत ।
पद्भयां भूमिर्दिशः श्रोत्रात् । तथालोकाँ अकल्पयत् ॥

The entire cosmos was described as the *Sukshma Sareera* of the Purusha and the creator therein to give it life and personality prior to him. The Devas were shown other forms but they would not enter. So the cosmic form of Purusha was shaped. Each cosmic phenomenon is described as the limb of the Purusha. The Sun is the eye ; the moon, the mind, and the mountains are the bones the rivers the vascular vessels, the seas the navel, trees are the hair on the body and the clouds are the hair on the head ". Devas entered this form. Indra took his abode in the BĀHUS (arms and hands), Moon in the mind, Surya in the eye, Vayu in the breath, and so on. The meaning of the song is clear that what duties these limbs perform in man, Gods perform in the cosmos. The same idea is pictorially presented in the Puranas also.

But the objection may be taken that this is a mere poetic description not the reality. We then point out that this is not a mere description. The cosmos is verily the body of the creator.

सर्वं खल्विदं ब्रह्म । ईशावास्यमिदं सर्वम् । If every thing be *Brahma* whom you conceive of as a person, the cosmos, therefore, must be his body. तदेवानुप्रविशत्

The Christian belief that the concecrated bread is verily the body of the Lord supports these Hindu Scriptures.

The questioner may ask can stones which are inanimate, be the body of the Lord ?

(To be continued)

EDITORIAL REPORTS

1-4-55 తేదీ మన్మథనామ సంవత్సర చైత్రశుద్ధనవమీ శుక్రవారం ఉదయం 8-0 గంటల సమయమునందు బందరు శ్రీ శంకరమఠమునందు హిందూదేవాదాయ ధర్మాదాయ పరిపాలనాశాఖ డిప్యూటి కమిషనరు, శ్రీ సి. వి. యల్. వరప్రసాదరావు, బి. ఎ. బి. యల్. వారి యధ్యక్షతను, శ్రీ వైఖానసాగమశాఖ ప్రారంభింపబడెను. ప్రథమమున స్వస్తి వాచనము జరుపబడెను. అనంతరమున శ్రీమాన్ పండిత వేదాంతం విప్రనారాయణాచార్యులవారు స్వాగతోపన్యాసము నొనంగిరి. వారు యుపన్యాసమున వైఖానసాగమముయొక్క ప్రాచీనత్వము, అర్షత్వము, మొదలగు నంశములు విపులముగా వివరించిరి. ప్రస్తుతమున దేవాలయములయందు వైఖానసాగమపద్ధతిని జరుపబడు యర్చన నిర్దుష్టముగా నుండవలెనన్న అర్చకులు సంప్రదాయసిద్ధముగ సక్రమముగ వైఖానసాగమము నభ్యసింపవలెననియు దేవాదాయధర్మాదాయ పరిపాలనాశాఖవారు అందుకు కావలసిన సౌకర్యములను సర్వధానమకూర్చుచున్నారనియు, ఈ సౌకర్యములను సరిగా వినియోగించుకొని అర్చకులు తమకు వలయు అర్హతలను సంపాదింపవలెనని కోరుచు అధ్యక్షులవారిని ప్రారంభోపన్యాసపూర్వకముగ వైఖానసాగమశాఖను ప్రారంభింపమని కోరిరి.

అంతట అధ్యక్షులగు శ్రీ వరప్రసాదరావుగారు తమ యుపన్యాసమున ప్రస్తుతము దేవాలయముల దుస్థితికి కారణము కొంతవరకు విక్టోరియారాణివారి మతవిషయక ప్రతిజ్ఞాపత్రము అనియు, దాని నాధారముగాచేసికొని స్థానికులు దేవాలయములను తమ చేతిక్రిందకు తీసికొని స్వార్థపరత్వముచే దేవాలయ ద్రవ్యమును సక్రమముగ నిర్వహింపకపోవుట యొక కారణమనియు, అర్చకులు తమ విధిని సక్రమముగ నిర్వహింపకుండుట రెండవ కారణమనియు, దేవాలయములు సర్వజనాకర్షములు కావలెనన్న, ఆలయ నిర్మాణప్రాశస్త్యము, ఆలయమునందలి విగ్రహప్రతిష్ఠ, విగ్రహ మాహాత్మ్యము, యెట్లు ముఖ్యమో అంతకంటెకూడ దేవాలయమునందలి అర్చనాపద్ధతికూడ ముఖ్యమగు కారణమనియు, అర్చనానిర్వాహకులు తమ విధ్యుక్తధర్మమును సరిగ నెరవేర్చక తమకు దైవసంక్రమితమగు హక్కుగలదని భావించుట పొరబాటనియు, ఏ పనియందు నియుక్తుడు ఆ పనిని సక్రమముగ నిర్వహింపకపోయిన ఆ పనివలన కలుగు లాభమును పొందజాలడనియు, అందువలన యర్చకులు తమ స్థితి బాగుండుటకు ముఖ్యకారణమగు తమ విధిని యుక్తముగా నిర్వహింపవలెననియు, అందుకు వలయు సాధనసంపత్తిని, అర్హతను సంపాదించుకొనుట వారి కర్తవ్యమనియు, అట్లు చేయక యుపేక్షించినచో ప్రజాప్రభుత్వమునందిప్పటి ప్రజలే అందుకు వలయు శాసనములు చేయవలెనని ప్రభుత్వమున కొత్తిడి కలిగించి శాసనరూపమున నట్టి కార్యములు సక్రమముగ జరుగునట్లొనర్చెదరనియు, గాన, అర్చకులు తమ విధులను సక్రమముగ నిర్వహించుటకై వారికి వలయు యర్హతకొరకు యిట్టి ఆగమపాఠశాలలను ప్రారంభించి నడుపుచుంటిమనియు, సింహాచలమునందు, పాంచరాత్రాగమము, శైవాగమము, వైఖానసాగమముకూడ నేర్పుదురనియు, విద్యార్థుల కుచితవేతనములుకూడ నొసగుచున్నారనియు, ఇట్లే పొన్నూరు శ్రీ భావనారాయణస్వామివారి దేవస్థానమునందుగూడ ఆగమపాఠశాల నడుపబడుచున్నదనియు, ప్రభుత్వమువారు త్వరలో ఆయా శాఖలయందు పరీక్షలుగూడ జరిపి అందుత్తీర్ణులైనవారినే యర్హులుగా పరిగణించెదరనియు, అందుకనియే అర్చకుల సౌకర్యముకొరకు అచ్చటచ్చట యీ పాఠశాలలు ప్రారంభింపబడి నడుపబడుచున్నవనియు ఇట్టి యవకాశమును అర్చకులు సద్వినియోగపరచుకొందురని ఆశించుచు యీ బందరునందు "ఈ వైఖానసాగమశాఖ"ను ప్రారంభించుచుంటిమని నుడివి, వేదసంఖ్యయగు మాణవకులతో పాఠశాలను ప్రారంభించిరి.

పిదప డివి శ్రీనివాసాచార్యులుగారు వందనసమర్పణమొనర్చుచు ప్రభుత్వసహకారమును తప్పక సద్వినియోగపరచుకొనవలెనని కోరుచు ముగించిరి.

*　　　　*　　　　*　　　　*

బందరుపురమునందు సుమారు నెలదినములు శ్రీ ఓరుగంటి నరసింహయోగిగారు యోగమునుగురించి, భక్తిని గురించి విపులముగా ప్రతిరోజు సాయంకాలము శ్రీ నాగేశ్వరాలయమునం దుపన్యాసములను గావించిరి. ప్రతిదినము, పురప్రముఖులనేకులు వచ్చి ఉపన్యాసములను విని యానందించిరి. చివరిరోజున శ్రీ నరసింహయోగిగారిని శ్రీ నాగేశ్వరాల యాధికారులు, పురప్రముఖులు, ఉచితరీతిన సమ్మానించి గౌరవించిరి.

శ్రీ నరసింహయోగిగారు తమ గురువులగు శ్రీ రామలాల్‌ప్రభువుల వర్ధంతికూడ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయమున మూడురోజులు జరిపిరి. మూడవరోజున శ్రీ సర్వా సూర్యనారాయణగారు (వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్తలు) వచ్చిన అతిథులందరికిని ఆతిథ్యమునొసగిరి. శ్రీ నరసింహయోగిగారు బందరుపురమునందు యోగసాధనశాఖనుకూడ ప్రారంభించిరి.

ĀRĀDHANA

(A RELEGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES

FOR THE TEMPLES

BY THE TEMPLES

(in Andhra State)

"Go deep inside the temple and you will find me there"—MOTHER

PUBLICATION OFFICE:

"ĀRĀDHANA"

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administration) Department
(Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (inland)	Rs. 12/-
PER SINGLE COPY	Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign)	24 Sh.

ఆ రా ధ న

మన్మథ　　　　**మా స ప త్రి క**　　　　వైశాఖము

విషయసూచిక

పుట

ĀRĀDHANA

A MONTHLY RELEGIOUS MAGAZINE, MAY 1955

CONTENTS



శ్రీ దేవ ఆదిలక్ష్మీసహిత శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామివారు, అన్నవరం

"ఆనందరూప మమృతం య ద్విభాతి"

ఆరాధన

సకృదేవ ప్రపన్నాయ 'తవాస్మీ'తి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ ॥

సంపుటము ౧ | మన్మథ - వైశాఖము | సంచిక ౪

శ్రీ ఆదిలక్ష్మీ సహిత సత్యనారాయణ స్వామినే నమః

శ్లో॥ ధ్యాయే న్నారాయణం సత్యం అవాఙ్మానసగోచరమ్ ।
కామితార్థప్రదం విష్ణుం బ్రహ్మరుద్రస్వరూపిణమ్ ॥
ఆద్యాది శ్రీమహాలక్ష్మీం లలితాపరమేశ్వరీమ్ ।
శ్రీవాగ్గౌరీస్వరూపాం తాం నమామి జగదీశ్వరీమ్ ॥

"సత్య మేవ జయతే" అను భారతీయ ప్రభుత్వచిహ్నమునందలి ప్రమాణాలంబన వాక్యమును ధ్రువపరచెడు సత్యస్వరూపుడు శ్రీ అన్నవరం వీర వేంకట సత్యనారాయణ స్వామి. "సత్యదేవః కలౌ యుగే" అని కలియుగమున సకలజనులకును పూజింపతగినవాడై సత్యపరిపాలనమున కోరిన వరముల నొసంగు వరదమూర్తి.

సుమేరు నగమునకు భద్ర, పట్టన, పద్మ, నీల, సింహ, శ్వేత, హేమ, వృషభ, శేష, రత్న, అరుణ, తోత, మంగళ, గరుడు లను, తనూజులు కలరట. వీ రెల్లరును తపంబాచరించి హరి హర భక్తులై పర్వతరూపమున వారి వారి యుపాస్యదేవతలను ఔదల ధరించిరి. ఇందు పద్మ, పట్టన, వృషభ, హేమాద్రులు హరభక్తులును, భద్ర, నీల, సింహ, శేష, రత్న, అరుణ, మంగళ, గరుడాద్రులు హరిభక్తులనియు ఐతిహ్యము. దీని కుపష్టంభకముగ సింహాద్రియందు వరాహ నారసింహుడు, భద్రాద్రియందు శ్రీరామచంద్రుడు, శేషాచలమందు వేంకటనాథుడు, మంగళగిరియందు నృసింహమూర్తి తమస్థితిని కల్పించుకొని భక్తులగు యాగిరుల కనుగ్రహమును సమకూర్చిరి, సత్యస్వరూపుడగు శ్రీమన్నారాయణుండు రత్నగిరిని అనుగ్రహించుటకై తన స్థానమును రత్నగిరియందు కల్పించుకొనెను. ఈ రత్నగిరియే అన్నవరక్షేత్రము.

ఈ క్షేత్రమునందలి విశేషము. ఇచట మిగిలిన వైష్ణవాలయములందువలె పాంచరాత్రమున గాని, వైఖానసమున గాని అర్చన చేయబడదు. విష్ణుప్రధానమగు పంచాయతన దేవతార్చనయే యిచటి విశేషము. ఈ ఆలయము - ఆలయము నందలి యంత్రములు, త్రిపాద్విభూతి మహానారాయణోపనిషత్తునందు వర్ణింపబడిన పద్ధతిని స్థాపింపబడి ప్రతిష్ఠితము లైనవి.

దక్షిణభారతదేశమున ఇట్టి విశిష్టక్షేత్ర మిది యొక్కటియే యని చెప్పవచ్చును. ఇట్టి విశిష్టక్షేత్రమునందలి దేవతా విగ్రహము సర్వజనోపలభ్య మని యెంచి ఈ త్రివర్ణచిత్ర మిందు పొందుపరుపబడినది.

శ్రీ మన్త్రశాస్త్ర మీమాంస

శుద్ధస్ఫటికసంకాశం సచ్చిదానన్దవిగ్రహమ్॥ దాతారం సర్వకామానాం కామేశ్వర ముపాస్మహే॥
కామేశ్వరీం పరాం నిత్యాం కాదిహాదిస్వరూపిణీమ్। మాతృకావర్ణలిప్తాఙ్గీం మహాశ్రీచక్రమధ్యగామ్॥
వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనమ్। దేవకీపరమానన్దం కృష్ణం వన్దే జగద్గురుమ్॥

శ్రీవిద్యాశంకరపదపద్మావేశప్రకాశిత జగద్గురు శ్రీకల్యాణానంద భారతీమహంతాచార్యస్వాములవారు

వస్తుగతి

ఈ పరిదృశ్యమానమగు మనుష్యలోకమునందుఁ బురుషులయొక్క స్వభావము ప్రవృత్తిస్వభావము నివృత్తిస్వభావము అని రెండువిధములుగఁ దెలియఁబడుచున్నది. నివృత్తిస్వభావము గలవారల బుద్ధి యేకముఖముగ నలరాచుచుండును.

"వ్యవసాయాత్మికా బుద్ధి రేకేహ కురునన్దన" అని శ్రీ కృష్ణభగవద్వాక్యము. ప్రవృత్తిస్వభావము గలవారల బుద్ధు లన్ననో నానాశాఖలుగా నొప్పుచు ననంతములుగ నలరారుచున్నవి—"బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్" అనియును భగవద్వాక్యము సువిదితమే. అవ్యవసాయులయొక్క బుద్ధు లనంతములుగ నలరారుచున్నను శాస్త్రాధికారపరితుష్టికొఱకు నిచట వ్యవస్థ చేయఁబడుచున్నది. అదెట్టు లనిన—ప్రవృత్తిస్వభావము మఱల దైవ మనియు నాసుర మనియును రెండువిధములు. "ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మి న్దైవ ఆసుర ఏవ చ" యని యీశ్వరగీతము సుప్రసిద్ధముగా స్మరింపఁబడియున్నది కద! అందు దైవము మఱల సాత్త్వికము, రాజసము, తామసము అని మూఁడువిధములు. ఆసుర మన్ననో యాస్తికము నాస్తికమనియుఁ గూడ రెండువిధములు. నాస్తికుఁడన్ననో యీపరిదృశ్యమానమగు కరచరణాద్యవయవములతోఁ గూడిన మాంసపిండమాత్రమునే తనయొక్క వాస్తవరూపముగాఁ దలంచుకొనుచు శ్రోత్రత్వగక్షిజిహ్వాఘ్రాణములను నైదు జ్ఞానేంద్రియములచేఁ దెలియవచ్చెడు శబ్దస్పర్శరూపరసగంధములను అట్టి శబ్దాదులకు నాశ్రయములగు విషయములను మాత్రమే వాస్తవములని తలంచుచు విషయములందలి సుఖైకనిరతుఁడై వ్యవహరించుచుండును. ఏతద్విషయము శ్రీ కృష్ణభగవానులచే నిట్లు నిర్వచింపఁబడియున్నది :—

"ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదు రాసురాః।
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే॥
అసత్య మప్రతిష్ఠం తే జగ దాహు రనీశ్వరమ్।
అపరస్పరసంభూతం కి మన్య త్కామహైతుకమ్॥ అని.

సకలమైన పురుషులయొక్క ప్రవృత్తి యన్ననో యవ్వారియొక్క నైసర్గికమైన కామనాపూర్వకముగనే కలుగుచుండుటయే వస్తుగతి యని—"సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతే ర్జ్ఞానవా నపి" అని జగద్గురువుల వచనము. కామనభేదమువలన ప్రవృత్తిభేదము, ప్రవృత్తిభేదమువలన నుపాయభేదము, వ్యాపారభేదమును, నైసర్గికమగు లోకవ్యవహారము.

మన్త్ర శాస్త్రము

నాస్తికులకంటె భిన్నులగు సర్వజనులును తరుచుగాఁ దమతమ కోరికల సిద్ధికొఱకు నెద్దియేని యొక్కొక దేవతావిశేషముయొక్క యనుగ్రహముయొక్క యావశ్యకత నభిలషింపుచుందురు. అయ్యది యీశ్వరగీతయం దిట్లు నిర్వచింపఁబడియున్నది.

"అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్।
వివిధాశ్చ పృథ క్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్॥ అని.

అంతియ కాదు—ఫలప్రాప్తియందు దేవతకే పుష్కలమగు నధికారము గలదు గాని కర్తకు నెంతమాత్రము లేదని "ఫల మత ఉపపత్తేః" అను సూత్రముచే వేదాన్తమీమాంసాశాస్త్రమునందు శ్రీకృష్ణద్వైపాయన వేదవ్యాసభగవానులు స్మరించియున్నారు. "సర్వవేదాన్తేషు చేశ్వరహేతుకా ఏత సృష్టయో వ్యపదిశ్యన్తే, తదేవ చేశ్వరస్య ఫలహేతుత్వం య త్స్వకర్మానురూపాః ప్రజాః సృజతీతి" యని యీయధికరణభాష్యమున నిర్వచించియున్నారలు. దానంజేసి అర్థము నభిలషించువానిచే ఫలసిద్ధికొఱకు దేవతానుగ్రహముకొఱకుఁ బుష్కలముగఁ బ్రయత్నము సేయఁబడుచుండును. అట్టిప్రయత్నమే ఉపాయసాధనము తంత్రము అని బహుభంగులఁ జెప్పఁబడుచుండినను నయ్యది తంత్రమను పేర రూఢిగా వ్యవహరింపఁబడుచున్నది. తంత్ర మనఁగాఁ గర్తయందుఁ గల కామనయొక్క సిద్ధికి హేతుభూతమగు దేవతానుగ్రహము మొదలుగాఁ గల విశేషములను సంపాదించుటకుఁ దగు పురుషవ్యాపారము. అట్టి తంత్రమే ప్రతిపత్తి, ఉపాసనము, తపస్సు, యోగము, విద్య యని విద్వాంసులచే బహువిధముగ నిర్వచింపఁబడుచున్నది. అట్టి తంత్రమును ప్రతిపాదించు శాస్త్రము మన్త్రశాస్త్రమని బుధులచే వ్యవహరింపఁబడుచున్నది. ఏలయన నట్టి తంత్రమంతయును మంత్రమూలక మగుచు మంత్రములచే నిర్వహింపఁబడుచున్నది. మంత్రములతో

నాచరింపఁబడక నిర్మన్త్రకముగ నెద్దియో యొకవిధమున నాచరింపఁబడు పురుషవ్యాపారము తంత్ర మని చెప్పఁబడుటకు నించుకేనియు యోగ్యత లేకపోవుట యటుండ నయ్యది కుతంత్రమనియును దుష్టతంత్ర మనియును క్షుద్రతంత్ర మనియును జెప్పఁబడును. అట్టి క్షుద్రతంత్రములు గ్రామోపాంత్యప్రదేశములందుండు మాలమాదిగలు, ఆరణ్యములందుండు కోయవాండ్రు, బొమ్మరులు, ఎఱుకలవాండ్రు, బుడబుడక్కలవాండ్రు, లంబాడీలు, ఏనాదులు మొదలుగాఁగల నికృష్టజాతులవార లాచరించుచుండు గ్రామదేవతోత్సవములు మొదలుగాఁగలవి. ద్విజులచేతను ద్విజసములచేతను నాచరింపఁబడు వైదికతంత్రములును, శూద్రులు శూద్రసములచేతను నాచరింపఁబడు పౌరాణికతంత్రములును శిష్టసమ్మతములగుటంజేసి శాస్త్రీయము లనంబడుచు మంత్రశాస్త్రమునందు విషయవిశేషములుగఁ బరగుచుండును. కావునఁ జాతుర్వర్ణ్యము వారలకును దేవతానుగ్రహసంపాదకము లగునట్టి తంత్రములనెడి విధానముల విధించు శాస్త్రము మంత్రశాస్త్ర మనఁబడుచున్నది.

మంత్రశాస్త్రమునకుఁ బ్రమాణగ్రంథములు

శిష్టసమ్మతముతో నొప్పు ప్రమాణగ్రంథములు లేని సకలవ్యవహారములును పురుషబుద్ధిప్రకల్పితములగుచు నాయాయి పురుషులయొక్క బుద్ధివైచిత్ర్యమునుబట్టి నానావిధములుగా నుండుటంజేసి యట్టి పురుషులందే యేకారణములచేఁ గాని గౌరవమును గలవారలచే నుపాదేయములగుచు నెట్టి ప్రయోజనమును బడయునో యేరికిని దెలిసికొన నవకాశము లేక జనసామాన్యమునకు సర్వవిధముల ననర్థప్రాయములే యగును. శిష్టసమ్మతమగు ప్రమాణగ్రంథప్రతిపాదితములగు విశేషముల గుణదోషములు యుక్తిప్రయుక్తులచే గ్రహింప నవకాశము గల్గును గావున ప్రమాణగ్రంథముల నిర్వచన మగ్రగణ్యము. ప్రకృతము చాతుర్వర్ణ్యముల వారలకును ప్రయోజనము నొసంగునట్టి యుప్రతిహతప్రమాణగ్రంథములు సర్వజనలభ్యము లగునవి యిచ్చట నిర్వచింపఁబడుచున్నవి. ౧. శ్రీకృష్ణద్వైపాయన మహర్షిప్రణీతములగు బ్రహ్మసూత్రములు, ౨. శ్రీకృష్ణభగవానులచే నర్జునునకు నుపదేశింపఁబడిన గీతాశాస్త్రము. ౩. కల్యాణశ్రీకల యను శ్రీలలితారహస్యనామవ్యాఖ్య. ౪. బ్రహ్మకళ. ౫. తంత్రజ్యోత్స్న. ౬. శ్రీగుణనికాదీధితియను నారుగంథములును మంత్రశాస్త్రమునకు పరమప్రమాణములు.

శ్రీవిద్యా

పైనఁ బేర్కొనఁబడిన గ్రంథరాజములచేఁ బ్రతిపాదింపఁబడు విషయము నంగ్రహముగను సార్థకముగను శ్రీవిద్య యని సుప్రసిద్ధముగా మన భారతభూమియందు వ్యవహారమును గనుచున్నది. అద్దాని విశేషస్వరూపము సప్రమాణముగ నిర్వచింపఁబడుచున్నవి.

సకలవేదసమధిగతంబగు పరమపురుషార్థమును తత్సాధనమును బోధించు శ్రుతిరాజ మిట్లు పరగుచున్నది.

"బ్రహ్మవిదాప్నోతి పరమ్, తదేషా బ్యుక్తా, సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ, యో వేద నిహితం గుహాయాం పరమే వ్యోమన్ సోఽశ్నుతే సర్వా న్కామా న్సహ బ్రహ్మణా విపశ్చి తేతి"—యని.

ఈ శ్రుతివలన బ్రహ్మవిద్య యనునది చతుర్విధపురుషార్థముల నఖిలషించు వైదికధర్మానుయాయులకు నత్యంతోపాదేయముగా సేవింపఁదగు ననాదిగాఁ బరగుచున్నది. అట్టి బ్రహ్మవిద్య పరాపరభేదముచే ద్వైవిధ్యము నొందియున్నదని ముండకోపనిషత్తునందు నిట్లు ప్రపర్శింపఁబడియున్నది.

"ద్వే విద్యే వేదితవ్యే ఇతి హ స్మ య ద్బ్రహ్మవిదో
వదన్తి పరా చైవాపరా చ"

యని. అందు నపరావిద్య యనునదియే అవిద్య యను నామాంతరముచే గ్రహింపఁబడి విద్యావైవిధ్యావబోధకముగా నీశావాస్యోపనిషత్తునందు నిట్లు వినవచ్చుచున్నది.

"అన్ధం తమః ప్రవిశన్తి యే ఽవిద్యా ముపాసతే, తత్ భూయ ఇవ తే తమో య అవిద్యాయాగ్ం రతాః ॥ అన్య దేవాహు ర్విద్యయా న్య దాహురవిద్యయా ఇతి శుశ్రుమ. ధీరాణాం యేన స్తద్విచచక్షిరే ॥ విద్యాం చావిద్యాం చ య స్తద్వే దోభయగ్ం సహ। అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్య యామృత మశ్నుతే ॥

ఈ విద్యావిద్యలే కఠవల్లియందుఁగూడ నిట్లు చెప్పఁబడినవి.

"దూర మేతే విపరీతౌ విషూచీ అవిద్యా, యా చ
విద్యేతి జ్ఞాతా ॥"

ఇట్లే శ్రుతుల తాత్పర్యమును. శ్రీకృష్ణభగవానులు—

"లో కేస్మి న్ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయాఽనఘ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్"

అని వాక్రుచ్చియున్నారు.

పై శ్రుతులయందు వినవచ్చెడి యవిద్య యను శబ్దముచేఁ దెలియవచ్చెడి యభిప్రాయమును ఉపాసనమను పారిభాషికపదముచే బ్రహ్మవిదులు వాడుచున్నారు. ఇట్టి యుపాసనమే తపశ్శబ్దముచేఁ గూడ నచ్చటచ్చట శ్రుతులందు వ్యవహరింపఁబడుచున్నది. శ్రుతిసమ్మతములగు నుపాసనావిశేషములను బుష్కలముగ నుపదేశించుటయే పరమతాత్పర్యముగాఁ గల్గి ఛాందోగ్యోపనిషత్తును బృహదారణ్యకోపనిషత్తును ప్రవర్తించుచున్నవి. దానం జేసియే శ్రీగుణనిక యను శ్రీరహస్యనామస్తోత్రము సామ

వేదసంబద్ధమగు నుపనిషద్రూపముగా నలరారుచున్నది. అందు నుపదేశింపఁబడునట్టి యుపాసనము బ్రహ్మవిద్యోప దేష్ట్రి యనఁగ శ్రీదేవి యుపాసనమగుటచే నయ్యది శ్రీవిద్య యను పవిత్రాభిధానముచే వ్యవహరింపఁబడుచున్నది. శ్రీ విద్య సంప్రదాయప్రవర్తనముచేతను ఉపాసనములచేతను ఇట్లు స్తుతింపఁబడుచున్నది.

"ధ్యాయే పద్మాసనస్థాం వికసితవదనాం పద్మపత్త్రాయతాక్షీం హేమాభాం పీతవస్త్రాం కరకలితలసద్ధేమపద్మాం వరాంగీమ్ శ్రీవిద్యాం శాస్త్రమూర్తిం సకలసురనుతాం సర్వసమ్పత్ప్రదాత్రీం

బ్రహ్మవిద్యోపదేష్ట్రి యగు నీ శ్రీవిద్యను గూర్చి కేనోపనిషత్తునం దిట్లు వర్ణింపఁబడియున్నది.

"అథేన్ద్ర మబ్రువ 'న్మఘవ న్నేత ద్విజానీహి కిమేతద్యక్షమితి తథేతి, తదభ్యద్రవ త్తస్మాత్తిరోదధే స తస్మిన్నేవాకాశే స్త్రియ మాజగామ బహుశోభమానాముమాంగ్ం హైమవతీం తాగ్ం హోవాచ కిమేతద్యక్షమితి సా బ్రహ్మేతి హోవాచ బ్రహ్మణో వా ఏతద్విజయే మహీయధ్వమితి తతో హైవ విదాంచకార బ్రహ్మేతి తస్మాద్వా ఏతే దేవా అతితరామి వాన్యాన్దేవాన్ యదగ్ని ర్వాయు రిన్ద్ర స్తేహ్యేతన్నేదిష్టం పస్పృశు స్తే హ్యేన త్ప్రథమో విదాంచకార బ్రహ్మేతి తస్యై ష ఆదేశో యదేత ద్విద్యుతో వ్యద్యు తదా ఇతన్న్య మీమిషదా ఇత్యధిదైవతమ్। అథాధ్యాత్మమ్—యదేత ద్గచ్ఛతీవ చ మనో నేన చైతదుపస్మరత్యభీక్ష్ణగ్ం సకల్పః తద్ధతద్వనం నామ తద్వన మిత్యుపాసితవ్యం స యఏత దేవం వే దాభిహైనగ్ం సర్వాణి భూతాని సంవాంఛన్తి ఉపనిషదం భో బ్రూహీత్యుక్తా త ఉపనిషద్బ్రాహ్మీం వావ త ఉపనిషద మబ్రూమేతి తస్యైతపో దమః కర్మేతి ప్రతిష్ఠా వేదాః సర్వాంగాని సత్య మాయతనం యో వా ఏతా మేవం వేదాపహత్య పాప్మాన మనన్తే స్వర్గే లోకే జ్యేయే ప్రతితిష్ఠతి"॥ ఇతి

ఈ శ్రుతియందు వినఁబడుచున్న 'బహుశోభమానా ముమాం హైమవతీం "అను పదములచే వినవచ్చెడి శ్రీవిద్యయే శ్రీసూక్తముచే సంక్షేపముగా వర్ణింపఁబడు చున్నది. పురుషసూక్తముగూడ నీ శ్రీదేవియొక్క స్వరూప వర్ణనావిశేషమే యని సంప్రదాయవిదు లుపదేశింపు చున్నారు. ఈ శ్రీదేవియొక్క పవిత్రమగు నామాంతరము లుగ గాయత్రీసంధ్యాశబ్దము లుదాహరింపఁబడుచున్నవి. వేయేల, వైదికధర్మముచేఁ బవిత్రముగ నెన్నఁబడు బ్రహ్మ చర్యగార్హస్థ్యవానప్రస్థసంన్యాసాశ్రమములు నాలుగును శ్రీవిద్యానుష్ఠానమునందలి శ్రీవిద్యానిష్ఠయందు సోపానవిశే షములే. శ్రీవిద్య అగ్ని వాయువు ఆదిత్యుఁడు అను మహా దేవతోపాధు లుపాస్యస్థానములుగాఁ గల్గి బ్రహ్మచర్య గార్హస్థ్యవానప్రస్థాశ్రమములందు నపరవిద్యారూప మె వెందుచు గాయత్ర్యుపాసనము ప్రధానముగాఁ గల్గి యలరారుచున్నది. ఇచట గాయత్రి యనునది ప్రకట యనియు గుప్త యనియు ద్వివిధము. ప్రకట యనగా విద్యార్థియొక్క యర్థిత్వ మక్కరలేకయే ద్విజు లనఁబడు బ్రాహ్మణ క్షత్రియవైశ్యబాలురకు ద్విజత్వమను రెండవజన్మకు వ్యంజకముగ నుపదేశింపఁబడు చతుర్వింశత్యక్షరరూప మగు గాయత్రీ మంత్రమని యర్థము. గుప్త యనఁగ విద్యార్థి తన యర్థిత్వసామర్థ్య విద్వత్తుల ననుసరించి—"తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా" యని విధి ననుగుణముగా విద్యార్థిచే గురూపసదనపూర్వకముగ నుప దేశము నొందఁబడవలసిన విశేషవిద్య. ప్రకటగాయత్ర్యుప దేశము ద్విజత్వసిద్ధికి నియతమగు మంత్రోపదేశము. ప్రకటగాయత్ర్యుపదేశము సేయఁబడువరకును ద్విజ సుతుఁడను ద్విజబాలునకు పుత్రత్వసిద్ధిగాని పుత్రప్రయుక్త కర్మాధికారయోగ్యతగాని యెంతమాత్రమును గలుగ నేరదు. ఉపనయనానంతరమె మాతాపితలకుఁ దమ సుతుఁడగు బాలుఁడు పుత్రుఁడను యోగ్యతను బడయు చున్నాఁడు. అటులనే బాలిక యన కన్య పరిణయమున వైవాహికవిధిచే సంస్కారముఁ జేయఁబడిన పిమ్మటనే పుత్రికాత్వమును బడసి మాతాపితరులకుఁ బుత్రిక యగును. ఏతద్విషయము మనువుచే నిట్లు స్మరింపఁబడియున్నది.

"ఏష ప్రోక్తో ద్విజాతీనా మౌపనాయనికో విధిః।
ఉత్పత్తివ్యంజకః పుణ్యః కర్మయోగం నిబోధత॥
మనుస్మృతి॥అ॥ ౨. శ్లో॥ ౬౮॥

పై శ్లోకమునకు కుల్లూకభట్టు వ్యాఖ్యానము—

"ఏష ఇతి॥ ఔపనాయనిక ఇత్యనశతికాదిత్వా దు భయపదవృద్ధిః॥ అయం ద్విజాతీనా ముపనయనసంబన్ధీ కర్మకలాప ఉక్తః ఉత్పత్తే ర్ద్వితీయజన్మనో వ్యంజకః" అని.

ద్విజత్వస్వారస్యమును గ్రహించుటకు ద్విజు లనఁబడు పక్షులయొక్క యుత్పత్తివిశేషమును యోచించినచో సువ్యక్త మగును. పక్షులు అండజకోటిలోని భూతవిశే షములు. పక్షులు మున్ముందు అండములను అనగా గ్రుడ్డు లను బెట్టును. అట్టి గ్రుడ్డునకు తావన్మాత్రముచేఁ బక్షిత్వము సిద్ధింపనేరదు. పిమ్మట గ్రుడ్డును పొదిగి యట్లు పొదు గుటచే బయలు వెడలినట్టి రూపురేఖలులేని కందువులను క్రమముగా సంస్కరింపుచు నట్టి కందువులు స్వతంత్ర ముగా నెగిరి జీవింప నర్హత కలుగఁజేయును. అట్టి సంస్కారముచే నయ్యది పక్షి యగుచు నాపక్షికి పుత్ర భావమునో పుత్రికాభావమునో పడయును. అతీరుననే ద్విజు లందరును. మాతృగర్భమునుండి శిశువు జన్మమాత్ర ముచే బాలుఁడుగనో బాలికగనో జన్మించి పుత్రత్వ

యోగ్యతను గాని పుత్రికాత్వయోగ్యతనుగాని బడయునేరదు. పిమ్మట జాతికర్మ మొదలుగాఁగల్గి కేశాన్తమన్త్రముగాఁ గల్గిన సంస్కారములు విధింపఁబడి మనువుచే నిట్లు స్మరింపఁబడియున్నవి.

"అమన్త్రికా తు కార్యేయం స్త్రీణా మావృ దశేషతః।
సంస్కారార్థం శరీరస్య యథాకాలం యథాక్రమమ్॥
వైవాహికో విధిః స్త్రీణాం సంస్కారో వైదికః స్మృతః।
పతిసేవా గురౌ వాసో గృహార్థో ఽగ్నిపరిక్రియా॥
ఏష ప్రోక్తో ద్విజాతీనా మౌపనాయనికో విధిః।
ఉత్పత్తివ్యంజకః పుణ్యః కర్మయోగం నిబోధత॥
మను ॥అ॥ ౨ ॥శ్లో॥ ౬౬ ॥౬౭। ౬౮ ॥

దీనింబట్టి పదునారువత్సరములవరకును విధింపఁ బడిన సంస్కారములు జరుపఁబడకపోయినచో పుత్రత్వ యోగ్యతకు దగు ద్వితీయజన్మ లభింపనేరదని సంసిద్ధ మగుచున్నది. దానం జేసియే—

"ఆషోడశా ద్బ్రాహ్మణస్య సావిత్రీ నాతివర్తతే।
ఆద్వావింశాత్ క్షత్రబన్ధో రాచతుర్వింశతే ర్విశః॥
అత ఊర్ధ్వం త్రయోప్యేతే యథాకాల మసంస్కృతాః।
సావిత్రీపతితా వ్రాత్యా భవ న్త్యార్యవిగర్హితాః॥
నైతై రపూతై ర్విధివ దాపద్యపి హి కర్హిచిత్।
బ్రాహ్మ్యాన్ యౌనాంశ్చ సంబన్ధా నాచరే ద్బ్రాహ్మణః॥
అ ॥౨॥శ్లో॥ ౩౭। ౩౮। ౪౦॥

అను బహిష్కారశాసనము స్మరింపఁబడుచున్నది. ఇత్యాదిప్రసంగానుప్రసక్తి. ప్రకృతము ననుసరింతము—

ఇఁక పరావిద్య యన్ననో పరాపరబ్రహ్మప్రతీకం బగు ప్రణవోపాసనముతో నొప్పు శ్రీవిద్య.

ఇట్లు ప్రకటగాయత్రి మొదలుగాఁగల్గి ప్రణవ మంత్రముగాఁ గల మంత్రసముదాయముయొక్క యుపాసనమే శ్రీ విద్యోపాసన మనియు నట్టి యుపాసనావిశేషముల నుప దేశించు శాస్త్రమే మన్త్రశాస్త్ర మనియును శ్రుతిస్మృతిసదాచార సంప్రదాయమగు విషయము. శ్రీవిద్యావిశేషము లుప నిషత్తులయందుఁ బలువిధముల నుపదేశింపఁబడి యుండుటచే నుపాసకులకుఁ దద్ధర్మములు సుగమముగఁ దెలియుటకై శ్రీవిద్యాధిష్ఠానదేవత యగు పరదేవతనుండి.

"శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ। చిదగ్ని కుండసంభూతా దేవకార్యసముద్యతా॥" యను గీత మాదిగా గల్గి—"శ్రీచక్రరాజనిలయా శ్రీమత్త్రిపురసున్దరీ। శ్రీశివా శివశక్త్యైక్యరూపిణీ లలితాంబికా॥" యను గీత మంతముగాఁ గల్గిన రహస్యనామగీతములు వెలువడినవి. కావున శ్రీవిద్యోపాసకులకు శ్రీమద్భగవద్గీతము లెట్లు ప్రమాణపదవి నొందుచున్నవో యటులనే ప్రమాణపదవి నొందియున్నవని సర్వవిధములఁ దెలిసికొనవలయును.

శ్రీ విద్యాసంప్రదాయము

"మాతృమా న్పితృమా నాచార్యవా న్పురుషో వేద"— "మాతృదేవో భవ" "పితృదేవో భవ" "ఆచార్యదేవో భవ" యనెడి శ్రుతిసూక్తులవలన సంప్రదాయవిషయ మున మాతృపిత్రాచార్యులు మువ్వురును ప్రమాణ భూతులుగా చెప్పుచున్నారలు. అందుఁ బురుషునకు శాస్త్రాధికారయోగ్యమగు నుత్తమజన్మమునందు జననియు ద్విజత్వాధికారయోగ్యమగు నుపనయనమునందు జనకుఁ డును సర్వవిద్యాప్రాప్తియందు నాచార్యుఁడును ప్రధాన ములగు కారణముల గుచున్నారలు. ఈ మువ్వురియందు నన్యతముఁడగు నాచార్యుఁడు గూడ మాతృపిత్రాచార్యశుద్ధి గల్గియుండవలయును. అట్టి యాచార్యుఁడే లోకమున ననాద్యవిచ్ఛిన్న గురుపరంపరాప్రాప్త సంప్రదాయపవిత్రుఁ డని చెప్పఁబడుచు నుభయకులపవిత్రుఁడని పేర్కొనఁ బడుచున్నాఁడు. ఉభయకులపవిత్రుఁడన విద్యావంశము జన్మవంశమను రెండుకులములును బుణ్యాతమము లెవ్వ నికో యట్టివాఁడను వ్యుత్పత్తిచే విద్యావంశజన్మవంశముల రెండిటిచేతను బవిత్రుఁడన తల్లివలనను దండ్రివలనను సత్కులప్రసూనుఁడును సద్గురువువలన విద్యను బడసిన వాఁడును. ఏతద్విషయమున పతంజలి మహాభాష్యము నందు "వంశో ద్విధా, విద్యయా జన్మనా చేతి" యని స్మరించియున్నాఁడు. విద్యావంశములేనిచో "గురుపఙ్క్తి విహీనస్తు భవే త్పఙ్క్తివర్జితః" అని ప్రత్యవాయము జ్ఞానార్ణవ తంత్రమునందుఁ జెప్పఁబడియున్నది. శ్రీ విద్యాశంకర భగవత్పాదాచార్యానుయాయులకు ననాద్యవిచ్ఛిన్నసద్గురు పరంపరాప్రాప్తమగు భారతీసంప్రదాయమే. ఈ భారతీ సంప్రదాయమే భారతవర్షమునకుఁగల గొప్ప నిధానమని విష్ణుపురాణమున నిట్లు నిర్వచింపఁబడియున్నది—

"ఉత్తరం యత్సముద్రస్య, హిమాద్రేశ్చైవ దక్షిణమ్।
వర్షం తద్భారతం నామ, భారతీ యత్ర సంతతిః॥
నవయోజనసాహస్రో విస్తారోఽస్య మహామునే।
కర్మభూమి రియం స్వర్గ మపవర్గం చ గచ్ఛతామితి".

భారతీవంశ మిట్లు శ్రుతిస్మృతిసదాచారానుయాయులచేఁ బ్రతిదినము బవిత్రముగ స్మరింపఁబడుచున్నది—

నారాయణం పద్మభువం వసిష్ఠం శక్తిం చ తత్పుత్ర పరాశరం చ।
వ్యాసం శుకం గౌడపదం మహాన్తం గోవిన్దయోగీన్ద్ర మథాస్య శిష్యమ్।
శ్రీశంకరాచార్య మథాస్య పద్మపాదం చ హస్తామలకం చ శిష్యమ్
తం త్రోటకం వార్తికకార మన్యా నస్మద్గురూ న్సంతత మానతోఽస్మి॥

యుని. ఇంతియుకాదు, కలివ్యాపకసంధియందుఁ బ్రవర్తించిన శ్రీకృష్ణద్వైపాయన వేదవ్యాసమహర్షి — "భారతీవంశ విద్ధసుఁ" అను యశమును గనుమంతుఁడుచే భారతీసంప్రదాయమహత్త్వము ముల్లోకములకును వెలితెల్లము గుచునే యున్నది.

అట్టి పవిత్రతమంబగు విద్యావంశమైన భారతీసంప్రదాయము నేటి కాలమున శ్రీవిద్యాశంకరపదమావేశ ప్రకాశిత జగద్గురు శ్రీకల్యాణానందభారతీమహాంతాచార్య స్వాములవారియందును వారిశిష్యపరంపరయందును సుప్రతిష్ఠితమై వెలుఁగొందుచున్నది. శ్రుతిస్మృతిసదాచారానుయాయులు సమవిద్యావంశగౌరవసిద్ధికై యవశ్యము తెలియఁదగిన విశేషవిషయము.

ఈ భారతీసంప్రదాయముచేఁ బ్రవర్తింపఁజేయఁబడు చుండెడి శ్రీవిద్యాక్రమము మార్గాన్తర వ్యావర్తనమునకై దక్షిణాచారమనియు దక్షమార్గమనియును జెప్పఁబడు చున్నది. అయ్యది ఐదువిధముల నలరారుచున్నటుల మేరుతంత్రమున నిట్లు స్మరింపఁబడియున్నది—

"కర్తవ్యా వైదికీ శ్రేష్ఠా, స్మార్తీ స్యాన్మధ్యమోత్తమా ।
పౌరాణీ మధ్యమా ఖ్యాతా, తాంత్రికీ త్వవరా స్మృతా ।
దైనీ చ కాలీ జాతీయా కనిష్ఠా స్యా దుపాసనా ॥" ఇతి

విద్యాస్థానములు

శ్రీవిద్యయందు నదికృతులగు ద్విజులకు నంతఃకరణ పరిపాకవశముచే నాలుగు విద్యాస్థానములు సోపానక్రమముచే నొప్పుచున్నవి. అయ్యవి జన్మములనిఁ గూడ నిర్వచింపఁబడుచున్నవి. ఎట్లన—"మాతు రగ్రేదిజననం ద్వితీయం మౌంజిబన్ధనే । తృతీయం యజ్ఞదీక్షాయాం చతుర్థం న్యాసకర్మణి ॥" యని, అందు మొట్టమొదటిది జన్మాంతరమున నార్జింపఁబడిన పుణ్యకర్మపరిపాకవశమున లభించునది. ఏతద్విషయము—

"న హి కల్యాణకృత్కశ్చి ద్దుర్గతిం తాత గచ్ఛతి ।
ప్రాప్య పుణ్యకృతా ల్లోకా నుషిత్వా శాశ్వతీ స్సమాః ॥
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ।
అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ ॥
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ య దీదృశమ్ ॥"

అనియును "రమణీయచరణా రమణీయాం యోనిమాపద్యేరన్, బ్రాహ్మణయోనింవా క్షత్రియయోనింవా వైశ్యయోనింవా॥ యనియును స్మృతిశ్రుతులు వల్కుచున్నవి.

రెండవజన్మ పిత్రధీన మని. "అష్టవర్షం బ్రాహ్మణ ముపనయీత। త మధ్యాపయీత" యని స్మృతి విధించుచున్నది.

మూఁడు నాలుగు జన్మములు ఐచ్ఛికములును స్వాయత్తములయ్యును ఆచార్యానుగ్రహమువలన నంపాదింపఁబడవలసినవే. మూఁడవజన్మము నభిలషించునట్టి విద్యార్థి లాభి సాధకుఁడని చెప్పఁబడును. అట్టి సాధకుఁడు విద్యార్థి కావలయోగ్యతను సంపత్తినిఁ బడసి గురువుయొక్క యనుగ్రహమును సంపాదించుటకుఁ బ్రయత్నమును జేయవలయును.

తంత్రముల యొక్క నానాత్వము

అధికృతులవైచిత్ర్యము ననుసరించి యట్టిఫలము నొందించునట్లు దేవతావైచిత్ర్యమును ఆయాయి దేవతానుగ్రహము మొదలగువానికి హేతుభూతములగు తంత్రములయొక్క వైచిత్ర్యమునుగూడ దెలియవచ్చుచున్నది. ఏతద్విషయము భగవద్గీతలందు నిట్లు నిర్వచింపఁబడియున్నది.

"యజన్తే సాత్త్వికా దేవా న్యక్షరక్షాంసి రాజసాః ।
ప్రేతా న్భూతగణాం శ్చాన్యే యజన్తే తామసా జనాః" అని.

కావున తంత్రముల వైచిత్ర్యము దెలియవచ్చుచున్నది. ఇట్టి తంత్రము లీశ్వరునిచే నుపదేశింపఁబడినట్లు మేరుతంత్రమువలన నిట్లు నిర్వచింపఁబడియున్నది—

"మయా కృతాని తంత్రాణి సంఖ్యయాష్టోత్తరం శతమ్ ।
యేన యేన ప్రార్థితోఽహం దేవి సంప్రార్థితా మయా ॥
దేవిభిః ప్రమదై ర్దైవైః తత్ర స్మైక శ్చతుర్విధః ।
యేన మార్గేణ భవతి స స మార్గః ప్రకాశితః ॥
తస్మాద్దేవేశి తే దేవా అహంకారేణ మోహితాః
అన్యా న్దేవా న్విరిన్దన్తి షట్కర్మనిరతా స్సదా ।
కలినా హృతసౌభాగ్యా భక్ష్యే పానే చ మైథునే
జాయన్తే నిరతా స్తేన నిర్ధనాః ప్రేతరూపిణః ॥" అని

అటులనే సూతసంహితయందు — "కామికాది ప్రభేదానాం యథా దేవో మహేశ్వరః" అని తంత్రముల నీశ్వరుఁడు రచించినట్లుఁ జెప్పబడియున్నది. అటులనే స్వచ్ఛన్ద భైరవతంత్రమునందు—

"గురుశిష్యపదే స్థిత్వా స్వయమేవ సదాశివః । ప్రశ్నోత్తరపరై ర్వాక్యై స్తన్త్రం సమవతారయత్ ॥" అని నిర్వచింపఁబడియున్నది.

ఈ తంత్రములందుఁ బ్రధానముగా వర్ణింపఁబడు విషయములు వశ్య—ఆకర్షణ—విద్వేషణ—సంమోహన—ఉచ్చాటన—మారణము లనెడి షట్కర్మలును, రసాయన యోగములును ఐన్ద్రజాలికవిశేషములును ప్రయోగోపసంహారవిధులును మొదలగుఁగల లోకవ్యామోహకరములగు విషయములు తత్సాధనములు మున్నగునవి. ఈ తంత్రములందుఁ దెలియవచ్చెడు యుపాసనాక్రమమంతయును "వామాచారము" అను పేరుతో వ్యవహారము గనుచున్నది. ఈ వామాచారమునకును దక్షిణాచారమునకును గల భేదము వామాచారులయందలి మందమధ్యమోత్తమ భావములును మేరుతంత్రమునందిట్లు నిర్వచింపఁబడి యున్నవి—

"యస్మి న్మార్గే ప్రధానోఽయం సతు వామపథః స్మృతః ।
మద్యం మాంసం చ మత్స్యశ్చ ముద్రా మైథునమేవచ॥
కులమార్గప్రవిష్టేన సదా సేవ్యం సుహర్షిణా ।
కౌల కోఽప్యుత్తమాం ప్రాప్తో వామః స్యా త్తర్జనీసమః ॥
చీనక్రమో మధ్యమః స్యా త్సిద్ధాన్తో యో వరో భవేత్ ।
కనిష్ఠ శ్శాబరో మార్గ ఇతి వామస్తు పఞ్చధా ॥

దేవతారాధనాస్థానములు - దేవతలు

తంత్రములందలి విశ్వాసముచేతను నాతంత్రములందుఁ జెప్పఁబడిన యుపాసనములను యథాశ్రుతముగ నాచరించుచు వ్యవహరించువారలు శ్రుతిస్మృతి సదాచారప్రమాణ సిద్ధమగు శ్రీవిద్యోపాసకులచే నవైదికులుగను నింద్యులుగను సర్వవిధములఁ బరిగణింపఁబడుచుండుటవలన నవ్వారలు తమ యాచరణమునకు వైదికత్వమును సంపాదించుకొనవలయునను కారణముచే సామాన్యజనులకు వ్యామోహము గల్గునట్లు న్యాయవైశేషికసాంఖ్యయోగ పాశుపతపాంచరాత్రాది తంత్రములను శరణ్యములుగఁ గైకొని వ్యవహరించుచుండెడివారు. అట్టివారి దుర్వాదములనుండి వైదికధర్మానుయాయులను రక్షించి శ్రుతిస్మృతి సదాచారసిద్ధమగు శ్రీవిద్య నుపాసించుచు వేదాన్త విజ్ఞానసునిశ్చితార్థులుగ నభివృద్ధిఁజెంద శ్రీకృష్ణద్వైపాయన వేదవ్యాసభగవానులు వేదాంతమీమాంసాశాస్త్రమును ప్రవర్తింపఁజేసియున్నారలు. అట్టి మీమాంసాశాస్త్రమున రెండవయధ్యాయపు రెండవపాదమునందు వామాచారులు శరణ్యముగాఁ దలచు సాంఖ్యయోగ న్యాయవైశేషిక జైన బౌద్ధ పాశుపత పాంచరాత్ర తంత్రములను సర్వవిధముల హేయములుగ బహిష్కరించియున్నారు. ఈ తంత్రములను ముందిడుకొని వ్యవహరింపు నుపాసకులే శైవులు, శాక్తేయులు, గాణాపత్యులు, కాపాలికులు, సౌరులు, వైష్ణవులు అను ప్రత్యేక ప్రత్యేక మతస్థులుగఁ బరగియుండెడివారలు. ఆయాయి మతస్థులు తమకు యోగ్యమని తలంచెడి దేవతావిశేషములను అచ్చటచ్చట తీర్థములందును క్షేత్రములందును ప్రతిష్ఠించుచు ఆయాస్థానములను దమకుఁ బీఠస్థానములుగఁ బ్రకటించుకొనుచు వ్యవహరించుచుండెడివారలు. అట్టి పీఠములలో నగ్రగణ్యములుగఁ బదునెనిమిది శాక్తస్థానములును, బదునేడు శైవస్థానములును సర్వసామాన్యముగ నందరకును దెలిసిన విషయమే. క్రమక్రమముగ నూటయెనిమిది దివ్యతిరుపతులను పేర వైష్ణవస్థానములు మధ్యకాలమున రామానుజునివలనఁ బయలువెడలినవి.

అందు నష్టాదశ శాక్తస్థానము లెవ్వియన :—

౧. శాంకరీ-లంకాపురీ, ౨. కామాక్షి-కాంచీపురీ, ౩. హింగుళా-సింహళము, ౪. కాలరూపిణీ-హయక్షేత్రము, ౫. పురుహూతికా-పిఠాపురము, ౬. ఏకవీరికా-మాహురీ, ౭. మాధవీ-ప్రయాగ, ౮. మహాజ్వాలా-జాలంధరపురము, ౯. మాంగల్యగౌరి-గయా, ౧౦ మహామాయా-హరిద్వారము, ౧౧. వింధ్యవాసినీ-మీర్జాపురము, ౧౨. మహాకాళీ-ఉజ్జయిని, ౧౩. భ్రమరాంబా-శ్రీశైలము, ౧౪. మహాలక్ష్మి-కొల్లాపురము, ౧౫. జోగులాంబా-అలంపురీ, ౧౬. త్రిపురసుందరీ-కామరూపపురము, ౧౭. అన్నపూర్ణేశ్వరీ-వారాణశీ, ౧౮. రేణుకా-కురుక్షేత్రము.

అష్టాదశ శాక్తస్థానములయొక్క ప్రతీతి సుప్రసిద్ధముగ నున్నను అట్టి స్థానములకు సజాతీయస్థానములుగఁ బెక్కులుపస్థానములు క్రమక్రమముగా వెలయుచు స్థానముల సంఖ్య యభివృద్ధిఁజెందియున్నది ఇఁక శైవస్థానములలో ద్వాదశజ్యోతిర్లింగస్థానము లగ్రగణ్యములు. అవెవ్వియన .—

౧. కాశీ-విశ్వేశ్వరుఁడు, ౨. హిమాలయము-కేదారేశ్వరుఁడు, ౩ ఉజ్జయినీ-మహాకాళేశ్వరుఁడు, ౪. దారుకావనము-నాగేశ్వరుఁడు, ౫. సౌరాష్ట్రము-సోమనాథేశ్వరుఁడు, ౬. గౌతమీతటము-త్ర్యంబకేశ్వరుఁడు, ౭. పరళీ-వైద్యనాథుఁడు, ౮. నర్మదాతీరము-అమలేశ్వరుఁడు, ౯. శ్రీశైలము-మల్లికార్జునుఁడు, ౧౦. సేతువు-రామలింగేశ్వరుఁడు, ౧౧. డాకినీ-భీమశంకరుఁడు, ౧౨. కురుక్షేత్రము-స్థానేశ్వరుఁడు.

ఇట్టి శైవక్షేత్రముల ననుకరించు శైవస్థానములు గూడఁ బెక్కు లుత్పన్నము లాయెను. అందు హిమాలయమునందుఁ దెలియవచ్చువానిలోఁ బ్రధానములు—

౧. తుంగనాథము, ౨. రుద్రనాథము, ౩ గోపేశ్వరము, ౪. మధుమహేశ్వరము, ౫. పశుపతీశ్వరము—ఇట్లే యాంధ్రదేశమునఁ దెలియవచ్చెడి పంచారామములు—

౧. అమరారామము, ౨. క్షీరారామము, ౩. భీమారామము, ౪. కుమారారామము, ౫. సర్పారామము.

ఇఁక వైష్ణవస్థానములలో నగ్రగణ్యములు :—

౧. శ్రీకూర్మము, ౨. పద్మనాభము, ౩. సింహాచలము, ౪. రామతీర్థము, ౫. ఉప్మాక, ౬. అన్తర్వేది, ౭. మంగళగిరి, ౮. తిరుపతి, ౯. అహోబలము, ౧౦. శ్రీరంగము, ౧౧. విష్ణుకంచి మొదలుగాఁగలవి.

ఇవి యిట్లుండ నూరూర ద్విజసములగు వైఖానసులచే నారాధింపఁబడు విష్ణ్వాలయములును హరద్విజులచే నారాధింపఁబడు శివాలయములు నసంఖ్యాకములుగ నున్నయవి.

ఇట్టి స్థానములందుఁ బ్రధానులగు సంప్రదాయస్థులు తత్తద్దేవతాభక్తిఖ్యాపకంబులగు గ్రంథముల నప్పుడప్పుడు తంత్రరూపములుగను స్తోత్రరూపములుగను నుభయరూప

ములుగను తత్తత్ఖ్యాపకంబులుగను నిట్లు నాలుగువిధం బుల వెలువడెను. ఈ నాలుగువిధంబులగు గ్రంథముల కంటె విస్తృతములగు వ్యాఖ్యానగ్రంథములుగూడఁ బెక్కులు రచియింపఁబడి యున్నవి. ఇట్టి పురుషప్రోక్త గ్రంథముల నన్నిటిని ఈశ్వరప్రోక్తములగు నష్టోత్తరశత తంత్రముల కంటె వేఱగు తరగతిలోఁ దత్త్వభావమునుబట్టి చేర్ప వలయుండును.

ఇట్లు శ్రుతికంటె విలక్షణమగు తాంత్రిక గ్రంథ సముదాయము ఈశ్వరప్రోక్త తంత్రములు, పౌరుష తంత్రములు, వ్యాఖ్యానములు నను విభాగముచే నేఁటివఱకు నభివృద్ధిఁ జెందుచున్నవి. ఈగ్రంథములన్నియు సంప్రదాయవిశేషముచే విభాగము నొందింపఁబడినచో శైవ శాక్త వైష్ణవములనెడి మూడు తరగతులుగ విభాగము నొందుచున్నవి.

మతముల పరిస్థితులు

ఇట్లు శైవ శాక్త వైష్ణవ భేదములతో నొప్పు గ్రంథములు పలువిధములుగఁ దెలియవచ్చుచున్నను అట్టి గ్రంథముల నాధారముగఁ జేకొని సంప్రదాయములను ప్రవర్తింపఁ జేయు స్థానములను ఇదమిత్థమ్మని నిర్వచించుటకుఁ దగు నవకాశ మించుకేనియును లేక సంప్రదాయములన్నియును నించుమించుగ విశీర్ణములై ప్రకృతమున భ్రష్టములైనవని చెప్పనొప్పును. ఏది యెట్టులయ్యును శైవ వైష్ణవ సంప్రదాయములను సూచించెడి ప్రజావిశేషములును వ్యవహార విశేషములును సుస్పష్టముగఁ దెలుపు సంప్రదాయములు నిలిచియున్నవి. అందుఁ బాంచరాత్రతంత్రము ప్రధానముగాఁగల్గి ప్రారబ్ధమైన వైష్ణవసంప్రదాయము తెంగలి వడగలి యను భేదముచే ద్వివిధముగా నున్నది. మాధ్వ సంప్రదాయమునకుఁ జెందిన ఉత్తరాదిమఠము, రామ చంద్రమఠము, వ్యాసరాయమఠము మొదలుగాఁగల మఠ సంప్రదాయములును వైష్ణవమునకుఁ దెలియవచ్చు చున్నవి. రామానుజ సంప్రదాయములు శ్రీవైష్ణవమనియు మధ్వసంప్రదాయము వైష్ణవమనియు వాదవిభేదముంబట్టి వ్యవహరింపఁబడుచున్నవి. రామానుజానువర్తులు విశిష్టాద్వైతులనియు మాధ్వులు ద్వైతులనియును వ్యవహరింపఁబడుటయు నెల్లరకును దెలిసినవిషయమే కదా. వైష్ణవు లందుఁ దెలియవచ్చు విభేదములవలెనే శైవమందుఁగూడ ద్వైతవిశిష్టాద్వైతభేదము గానవచ్చుచున్నది. ద్వైతవిశిష్టాద్వైత భేదముకంటె భిన్నముగఁ బరమశివాద్వైతమను వాదవిశేషము గూడ శైవులందుఁ గలదు. కాని ప్రకృతమున శైవమునందు సిద్ధాంతవిభేదములను దెలిసికొనఁ దగు నవకాశము లేనందున శైవసంప్రదాయములు సీకాకు నొందియున్నవని చెప్పితీరవలయును. వైష్ణవులకుఁ బాంచరాత్రమట్లు శైవులకుఁ బాశుపతతంత్రము పరమప్రమాణముగా గల్గి ప్రవర్తించిన శైవ సంప్రదాయములన్నిటికినిఁ బ్రధానలింగముగ లింగధారణము పరమ ప్రమాణముగఁ గల్గిన ప్రజలే ముఖ్యలింగములు. పాంచరాత్రోక్త వైష్ణవమునకుఁ దప్తశంఖచక్రాదికమెట్లు ఐకాన్తికనియమమో యటులనే పాశుపత తంత్రానుయాయులగు శైవులకు లింగధారణము ఐకాన్తిక నియమ మగుచున్నది. తప్త శంఖచక్రాదిసంస్కారము హేయమని తలంచు వైష్ణవ సంప్రదాయములు గూడఁ గొన్ని గలవు. అట్టి సంప్రదాయములు ప్రకృతమున వైఖానసులనియుఁ గొందరు వల్లభులనియుఁ గొందరుఁ జైతన్యులనియు సుప్రసిద్ధముగఁ దెలియవచ్చుచున్నారు.

ఇఁక శాక్తేయమును గూర్చి యోజింతుమ మనినచో శైవులట్లుగాని వైష్ణవులట్లుగాని ప్రత్యక్షముగా శాక్తేయులమని వ్యవహరింపు విశేషము దేశమునఁ దెలియవచ్చుటకు నవకాశమించుకేనియు లేదు. శాక్తేయమన్న వామాచారనిష్ఠతో నొప్పారు స్త్రీదేవతారాధకుల సంప్రదాయములు. అట్టి యారాధనము శాక్తప్రమోదమను గ్రంథమున వివరింపఁబడిన దేవతలలో నెద్దానినేని యుపాసించుటయే ముఖ్యముగాఁ గలది. అట్టి యుపాసనము లుపాసకులచే సాధారణముగ మహావిద్యలనుపేర వ్యవహారమును గనుచున్నవి. అయ్యవి ౧. కాళీ. ౨. తారా, 3. షోడశీత్రిపురసుందరీ, ౪. భువనేశ్వరీ, ౫. ఛిన్నమస్తా, ౬. త్రిపురభైరవీ, ౭. ధూమావతీ, ౮. బగళాముఖీ, ౧౦. కమలాత్మికా, ౧౧. కుమారీ, ౧౨. దుర్గా యను దేవతలలో దేనినైనను ప్రధానముగాఁ గల్గియున్నవి. అందులోఁ గాళిని ప్రధానముగాఁ జేసికొని యుత్తరదేశీయులును త్రిపురసుందరిని ప్రధానముగాఁ జేసికొని దాక్షిణాత్యులును దుర్గను ప్రధానముగాఁ జేసికొని సామాన్యముగ నందరు నుపాసించుచున్నారలు. ఇట్టి దేవతోపాసనమును వామాచారవిధానమున నుపాసించువార లెల్లకాలములందును వైదికనిష్ఠాగరిష్ఠులగు శ్రీవిద్యోపాసకులచే నటఁగా భారతీసంప్రదాయమువారిచే నెల్లకాలములందును వైదికవిదూరులుగఁ బరిగణింపఁబడుచునే యున్నారు. అట్టి నిందనుండి తమ్ముఁ గాచికొనుటకై తమకు వైదికత్వభావమును సంపాదించుకొనఁ గొందరు పండితులు ప్రయత్నములును జేయుచుండుట యొకవింతగాదు. అట్టి యుద్యమము కాశ్మీరమునందు సోమానందునిచేఁ బ్రారంభము సేయఁబడ క్రీస్తుతరువాత పదునెనిమిదవశతాబ్దియందు లలితాసహస్రనామవ్యాఖ్యానమునుగావించిన భాస్కరునితోఁ బూర్తియయ్యెనని చెప్పవచ్చును. ఈ భాస్కరుఁడనువాఁడు శ్రుతిస్మృతిసదాచారవిరుద్ధములగు దురాచారముల విశే

పములను జొప్పించి యత్యంతము గలుషీకృతమైన యసద్వ్యాఖ్యానము నొకదాని సౌభాగ్యభాస్కరమను పేర లలితాసహస్రనామవ్యాఖ్యానముగఁ జిత్రించియున్నాఁడు. అట్టి యసద్వ్యాఖ్యానమును శ్రుతిస్మృతిసదాచారానుప్రాణితంబగు శ్రీవిద్యోపాసకులు సర్వవిధముల హేయమని త్రోసిపుచ్చి మాచే రచింపఁబడిన "కల్యాణశ్రీకల" యను భాష్యమును" శ్రీగుణనికాదీధితిని " పరమప్రమాణంబులుగ నభ్యసింపుచు నైహికాముష్మికనిశ్శ్రేయసములఁ బడయుదురుగాక ! ఇతి నారాయణస్మృతిః.

మార్గవ్యవస్థ

శ్రీవిద్యకంటె బిన్నములగు నితరవిద్యలు ప్రాయశః రజోగుణప్రధానములును దమోగుణప్రధానములును. శ్రీవిద్యయన్ననో శుద్ధసత్త్వప్రధానమేయైయున్నను ననుష్ఠాతల యొక్క యంతఃకరణప్రవృత్తిచే సాత్త్వికము రాజసము తామసము అను మూడువిధములుగ భేదము నొంది యున్నది. అయ్యది మఱల వామమని దక్షిణమనియును రెండువిధములు. అందు వామము శూద్రులకును శూద్రసములకును ననుసరణయోగ్యము. దక్షిణమన్ననో ద్విజులకు ననుసరణీయమని హయగ్రీవశిష్యాగ్రణియగు నగస్త్య మహామునిచే శక్తిజిజ్ఞాసయను గ్రన్థమున నాలుగవ అధ్యాయమున నిట్లు నిర్వచింపఁబడియున్నది—

"ఏష దక్షిణః పన్థా బ్రాహ్మణాదీనాం త్రయాణాం తారతమ్యేనోచితః" "శూద్రపాషణ్డప్రభృతీనాం వామః పన్థాః॥" అని ॥ ౬౪ । ౬౫ ॥ ఇట్టి విభాగము శ్రుతిస్మృతి సదాచారప్రమాణానుప్రాణితమగు వర్ణాశ్రమాదిధర్మమునకు సేతుబన్ధము గావున సర్వవిధముల ద్విజులకు నభ్యర్హితము. వామ మన్ననో సర్వవిధముల హేయము.

వామ దక్షిణ వ్యవస్థాపకవచనవిశేషములు

వామదక్షిణమార్గవ్యవస్థాపకవచనములు జిజ్ఞాసువులకు నత్యంతోపకారములుగా నొప్పును గావున నయ్యది యొకింత ప్రదర్శింపఁబడును. అందుఁ బ్రప్రథమమునఁ దంత్రములో మేరుత్వము నొందియున్న మేరుతంత్రమునందలి వచనములు ప్రదర్శింపఁబడుచున్నవి. అవెట్లన—

"వామమార్గ స్తత శ్చాద్యవర్ణం హిత్వా ప్రశస్యతే।
ఏషా పద్యా తు సంప్రోక్తా వామదక్షిణయోః పరా॥౧-౧౦౭
గోపితా సర్వతస్త్రేషు కిమన్యచ్ఛ్రోతు మిచ్ఛసి॥౧-౧౦౮
వామదక్షిణభేదేన తేషాం కర్తవ్యతాం శ్రుణు ।
ఆజ్యస్థానే సురాం, వామే హెూమాద్యర్థం ప్రకల్పయేత్।
పాకాదిషు చ మాంసం స్యా చ్ఛిలాదౌ నియమాః
స్మృతాః ॥

మైథునం బ్రహ్మచర్యం న ముద్రా స్తత్కర్మికా
స్తథా॥ ౨౬-౯
వామమార్గే వేదమన్త్రో వజ్రపాతసమః స్మృతః ।
బ్రాహ్మణానాం వామమార్గో నరకాయైవ జాయతే॥౩-౭౨
యావ న్న మద్యమాంసాభ్యాం జన స్తావ దలోలుపః ।
యజ్ఞే తస్మిం స్తన్మనః స్యా, త్క్వ జపః క్వ చ దేవతాః
॥ ౩-౧౮౪
బ్రాహ్మణ్యహానికృ త్తేషాం మద్యం మాంసం చ
మైథునమ్।
అబ్రాహ్మణానాం వామమార్గే ప్రవృత్తా స్తైస్తు సేవితమ్।
కాలేన వాథ వామేన సిద్ధ్యత్యేవ న సంశయః॥ ౫-౪౮౪
కల్యంశసంభవై ర్విప్రై ర్వైర్నామ్నా కీర్తితాని తు।
కలినా ప్రేరితా విప్రా స్తత్తన్త్రపదగామినః॥ ౫౧-౯౧౯
కామలోభాదిభి ర్గ్రస్తా బ్రాహ్మణ్యరహితా నరాః ।
మ్లేచ్ఛా స్తే తు భవిష్యన్తి క్షీణపుణ్యాశ్చ రౌరవే॥౫-౯౨౦
యే నరాః కులసంశుద్ధాః కల్పోక్తేనైవ సంస్కృతాః।
తే చే న్నిపతితా వామే పాతకం కిమతః పరమ్॥ ౭-౨౦-౯
పఞ్చలక్షణసంయుక్తో బ్రాహ్మణః కాల ఏవ సః ।
అహం బ్రహ్మా తథా విష్ణుః తస్యాజ్ఞా వశవర్తినః॥ ౧౦-౪౭
స చే ద్వామపథం ప్రాప్తః పునః శ్వా చాపి జాయతి ।
శూద్రాది యవనాన్తానాం సిద్ధి ర్వామపథే స్థితా॥ ౧౦-౫౩
మద్యమాంసం సురాపానం మత్స్యస్త్రీబాన్ధవాః స్థితా ।
అనేకే యత్ర జాయన్తే తత్ర వామోగతిప్రదః॥ ౧౦-౫౯
స్థిత్వా తు దక్షిణే మార్గే గుప్తభుక్తం పలాదికమ్ ।
స యాతి నరకం ఘోరం విష్ఠాయాం జాయతే కృమిః॥
సర్వకర్మవిహీనా యే వర్ణాశ్రమవివర్జితాః ।
కౌలే వా వామమార్గేతే భుక్తిముక్త్యోశ్చ భాజనమ్ ॥
గురూపదేశరహితా మహాన్త ఇతి కేచన ।
మోహయన్తి జనా న్కేచిత్స్వయం పూర్వవిమోహితాః॥
పేయం మద్యం, పలం ఖాద్యం, సమాలోక్యం
ప్రియాసుఖమ్ ।
ఇత్యేవాచరణం ప్రోక్తం పామరాః ప్రవదన్తిచ॥ ౧౦-౭౨
మద్యపానేన మునయో యది సిద్ధిం లభన్తి చేత్ ।
మద్యపానరతాస్సర్వే కిం సిద్ధా న భవన్తి వై॥౧౦-౭౩
మాంసభక్షణమాత్రేణ యది పుణ్యా గతి ర్భవేత్ ।
క్రవ్యాదానాం తదా మోక్షో మాంసాదన్య న్న భుంజతే॥
స్త్రీసంభోగేన భో దేవాః యది ముక్తిః ప్రజాయతే ।
తథాపి సర్వేపి ముక్తాః స్యుః, కస్య జన్మ భవిష్యతి॥
తస్మాద్విప్రో హి రాజన్యో వైశ్యశ్చ న సురాంపిబేత్ ॥
సురాదర్శన మాత్రేణ కుర్యాత్సూర్యావలోకనమ్ ॥
౧౦-౮౦

విష్ణుతిలకము

(పూర్వతో అనువృత్తము)

శ్రీ వేదాల తిరువేంగళాచార్యులుగారు

పూర్వము అట్టి రుద్రుడు ప్రపంచమును నిర్మించెనని నీవు తెల్పితివి. అందువలన నది యెట్లో తెలియవలెనను కోరిక గల్గినది. మాయందు అనుగ్రహ మున్నయెడల తెల్పుము.''

ప్రజలు దీర్ఘాయుష్మంతులు

అత్రిమాటను విని బ్రహ్మ నవ్వుచు నిట్లనియెను "ఓ ఋషీ! ఈ రుద్రుఁడు పూర్వకాలమున నగ మూడు రూపుతో నుండెను. సృష్టించుటలోని కుతూహలముతో నపుడు ప్రపంచమును సృజించెను. ప్రజ లందరును దీర్ఘాయుష్యులు. లోకము లన్నియు వారితో నిండిపోయినవి. సముద్రములతోను, అడవులతోను అసలే బరువుగానున్న యీ భూమి, యీ ప్రాణుల బరువును మోయఁజాలక పోయెను. అపుడు దేవతలు నన్ను వేడుకొనిరి. "ఈ భూమి బరువు మోయలేకున్నది. నీటిలో మునిగిపోవును. ఓ దేవతా ప్రభూ! కాపాడుము. ఆకాశము కూడ ప్రాణులతో నిండి యిరుకై పోయినది."

అని దేవతలు ప్రార్థింపఁగా, వారిని "భయముపడ వలదు" అని చెప్పి నేను, మేరుగిరిశిఖరముచివర భగవంతుని ధ్యానించుచు కూర్చొనియుంటిని.

రుద్రుడు ప్రాణులను తినుట

అపు డొకగొప్ప తేజము నా కనులు మూతపడునట్లు మెరయుచు,చూచుచుండగా నేనాకుపచార మొనర్చుచున్న శివునియొద్ద కరుదెంచెను. అది అతని బ్రహ్మరంధ్రము గుండా అతనికుక్షిలోనికి జొరబడి అటనున్న పార్థివమగు భాగమును, అంతను గాల్చివైచుట కుపక్రమించెను. అపు డీరుద్రుడు, ఆకలి తనను మిక్కిలి బాధించుచుండగా "నేనేమి చేయుదును? ఈ యాకలి నెట్లు చల్లార్చుకొందును? ఏమిగతి?'' అని యార్తుడై యేడ్చుచు దీనుడై మేరువుకొండమీది చెట్లను గూడ పెరికి తిన నారంభించెను. అట్లుచెట్ల నన్నిటిని దినినను లోని మంట అణగిపోవక పోగా, పసుజాతులను భక్షించెను. అందువలన భూదేవి బరువు తీరి శరీరము తేలికపడి సుఖముగా నుండెను. రుద్రుడు, ఈ భూమిమీద ప్రాణు లేమియు నగుపడకపోగా నాకసమువంక జూచెను. అట దేవత లగుపడిరి. ఆ యాకసమునం దున్న వారిని దిన మొదలిడెను. వారిలో అమృతమును దిన్నవారు రుద్రుని కడుపులోనికి పోయి జీర్ణముగాక కాలాగ్నులవలె వెలుగుచు నతనిపాయువు గుండా బయటకు వెడలి వచ్చిరి. అమృతము దిననివారు మాత్రము రుద్రుని కడుపులోనికి పోయి జీర్ణమైపోయిరి.

ఓ మునీశ్వరులారా! దేవలోకమునకు గల్గిన యీ కష్టము నంతను యముడు చూచెను. పాతాళాదిలోకములం దంతటను పసుజాతులన్నియు దినివేయబడినవి. ఇవియన్నియుఁ జూచి యతనికి మిక్కిలిభయము కల్గినది. జగముల నెందును అడ్డులేక యిట్లతితీవ్రముగానున్న శివుని జూచి, దక్షిణదిక్కునేలు నాపరేతరాజు నాయొద్దకుపరువెత్తి వచ్చెను. నన్నే శరణుఁజొచ్చెను. మాటిమాటికీ నన్నే స్తుతించెను.

యముడు బ్రహ్మను ప్రార్థించుట

"ఓ పరంధామా! నీవు భక్తుల బాధలను హరించువాడవు కదా! అంతయును సృజించిన తండ్రివి కదా నీవు! ఓ ప్రభువా! నిన్నే శర ణొందితిని. నాకు నీకన్న వేరే గతి లేదు. ప్రాణు లనేకములు నశించిపోయినవి. యము నింటికి చేరినవి కూడా! అన్ని లోకములందు నుండెడి వారు అందరును నన్ను ఇరుకు పెట్టుచున్నారు. వా రందరూ అచట నుండుటకు చోటు చాలలేదు. అంతేకాక ఊపిరి పీల్చుటకు గూడా అవకాశములేదు. ఇక నితర కార్యముల విషయ మేమని చెప్పవలయును? ఓ జగన్నాథా! నా లోకములో రాకపోక లాగిపోయినవి. అచట వారందరు నొకచోట చేరుటవలన నొకరితో నొకరు సంఘర్షణ పడుచున్నారు. వారిని శాసించుటకు నాకు శక్తి చాలదు. నిన్నే శరణు జొచ్చితిని."

యమధర్మరా జిట్లు దైన్యముతో వేడగా, అతని ననేక విధముల నాశ్వాసించి నేను నామానసయాగముతోనే (ఏకాగ్రమగు ధ్యానముతోనే) శ్రీ వాసుదేవుని సంతసింపఁజేసితిని. శివుని బ్రహ్మరంధ్రమునుండి (అవెనుకప్రవేశించిన) తేజస్సు బయటికి వెడలి వచ్చెను. శివునియెదుట నొటనప్రవేలంతటి పురుషుడుగా నయ్యెను, అపుడు ఆకలినుండి విడువబడి ఆ శివుడు తనయెదుటనున్న పురుషుని జూచి నమస్కరించి యడిగెను.

శివునకును పురుషునకును సంవాదము

"ఓ పురుషోత్తమా! నీ వెవరవు? ఈలోకమునంతను నిట్లు తల్లక్రిందు లొనర్చిన యీ యాకలి నా కేల కలిగెను?

నేనేమి యపరాధ మొనర్చితి నని యీయాకలి నన్ను ఇంతయెక్కువగా బాధించినది?" ఇట్లడుగగా నాపురుషుడు శంకరునితో నిట్లని పలికెను. "నీ యపరాధ మేమున్నది? భూమి ప్రజలబరువు మోయలేక బాధపడినది. ఆ బరువు తొలగించుటకై యీ ప్రజాపతి యాలోచించుచున్నాడు. అతనిసంకల్పము నెరవేరుటకై నీ కాకలి నుద్భోదించునట్టి తేజస్సు నైతిని. నీ యాకలివలన ప్రజలు నశించిరి. భూమికి బరువు తొలగినది.

(శివుడు రుద్రుండగుటయు మృత్యువు బ్రహ్మలిపియు సంహార సాధనములు)

నీవు ప్రజలవిషయమున నిట్లు క్రూరమైన పనిని (సంహారమును) జేసితివి కనుక దేవతలు నిన్ను రుద్రుడని యిక ముందు పిలుతురు. ఇకమీద నీవు సంహారము నొనర్పుము. ప్రాణులకు కాలము దీరినపుడు వారిని సంహరింపుము. ప్రలయాదికాలములందుకూడ ప్రాణులను సంహరింపుము. బ్రహ్మవ్రాసిన వ్రాతకారణముగా నీవు ఈ ప్రాణులను సంహరించుటలో మృత్యుదేవత నీకు సాధనముగా నుపయోగింపగలదు. ఆసమయములలో నీ హృదయమునందును కుక్షిలోను ఆకలి నుద్భోధించుచునే నుందును."

అని చెప్పి యా పురుషుడు బడబముఖమున ప్రవేశించెను. అదివరలో శంభు వనబడుచున్న యీతడు, అది మొదలుకొని 'రుద్రుడు' అను పేరున బెద్దలచే బిలువబడును. అన్నిజంతువులను, వానిమునలితనమున మృత్యువుతో గూడి యితడు సంహరించును. నేను ప్రాణుల మొగమున వ్రాసిన వ్రాతలక్రమమునుబట్టి మృత్యువుతో గూడి యీతడు తాను సంహరించును."

ఈ బ్రహ్మమాటను విని అత్రిమనసునకు సంతృప్తి కలిగెను. మాటలాడుటలో నేర్పు కలవాడు కనుక అతడు తిరిగి మరొకమాట నడిగెను.

"ఓ ప్రజాపతీ! పరబ్రహ్మ నిత్యమనియు, ఈ జగత్తు నిత్యమనియు నీవు తెల్పితివి. ఉత్పత్తి లయము అనునవి ఈ జగముయొక్క రూపములు. అవి దీని సంకోచము, వికాసము నంటివి. పంచభూతములు నెకవిధముగా బరిపాక మొందుటచే బ్రాణులకు దేహ మేర్పడు నంటివి. పురుషు డందు ప్రవేశించుటవలన దేహమునకు బ్రాణ మేర్పడు నంటివి కదా! ఈ పురుషు డెవరు? దేనినుండి కల్గినాడు? ఇతని నడవడి యెట్టిది? దేనివలన నితడు లయ మొందును? ఈతనిరూప మెట్టిది? దీని వాస్తవ మేమో స్పష్టముగా తెల్పుము."

ఇట్లడిగిన యత్రికి బ్రహ్మదేవు డిట్లు జబాబు చెప్పెను.

జీవుడు

"జీవుడే "పురుషుడు" అని చెప్పబడును. అతనిస్వరూపము చిత్తు అనగా జ్ఞానము. అతడు స్వయముగానే వెలుగొందును. కాని మరొకరి సహాయమున వెలయ బనిలేదు. అతడు పరిశుద్ధమైన స్ఫటికమువలె వెలుగొందును. అతడు లయ మొందడు పరబ్రహ్మ యెట్లు నశింపడో, నిత్యమో, ఈ జీవుడును, అట్లే నశింపడు. నిత్యుడు. ఒకదీపమునుండి మరొకదీపము పుట్టి వెనుకటిదానికన్న గూడ బాగా పెద్దగా వెల్గునుకదా! చెట్టునుండి యొక కొమ్మను నరకి చక్కగా నేలను బాతినచో నది చాల చిలవలు పలవలు వేసి, చివురులు, పూవులు, పండ్లు, వీనితో విలసిల్లును కదా! అట్లే యీ జీవనస్థానమంతయు దేహము ననుసరించి వెలయును. (శరీరము నశించునపుడు) ఈ పురుషుడు లయ మొందక దేహము నాశ్రయించి అతనికి శేషముగా నగును. ఈ జీవుడు మాయవలన దిరోధానమొంది దేహములందు దిరుగుచుండును. కొంతకాల మిట్లు గడువగా దేవు నారాధించి యెక్కువగా తప మొనరించుటవలన పరవాసుదేవుని కృప కలిగి యీమాయను దాటగల్గుటకూడ సంభవించును. ఆ పరబ్రహ్మ నారాధించి దానినే శరణుజొచ్చినచో ఈ శరీరము నశించిన తరువాత పరబ్రహ్మయందు లీన మగును. ఆ పరబ్రహ్మను సాక్షాత్కరించుకొనుటయే చేయవలసిన పని. అతనికన్న ఇంకొక గతి లేదు. సుఖమును దుఃఖమును సమముగా జేసికొని శీతోష్ణముల నోర్చుకొనుచు పరమమగు నాబ్రహ్మమును ధ్యాన మొనర్పవలెను. దానివలన శరీరావసాన మొందునపుడు పరమాకాశమైన పరబ్రహ్మయందు తనంతటనే లీన మగును. ఈ జగ మంతయు పరబ్రహ్మయం దెట్లుండునో అట్లే యీ జీవుడుగూడా అచ్చట నుల్లాసముతో నుండగల్గును. కనుక నతనికి లయములేదు."

ఇట్లు చెప్పిన బ్రహ్మ పలుకులు విని చ్యవనుడను ఋషిశ్రేష్ఠుడు శరీరము వణకుచుండగా బ్రహ్మ నిట్లడుగ మొదలిడెను.

"దేవదేవా! ఓ జగన్నాథా! దక్షిణదిశ కధిపతియైన యముడు నిన్నే శరణు జొచ్చెను కదా! విపద్దతిమీద యింటి కేగెను?" ఆమాట విని భగవానుడగు బ్రహ్మ యిట్లు జవా బిచ్చెను. "లోకములందంతటను ప్రాణులు నశించి యమధర్మరాజు నగరి కేగిరి. అటనుండి వేరు దేహముల ధరించి అక్కడక్కడ తిరిగిరి. [అందువలన నట నంకటము దీరగా] యముడు (తనంత తానే) తిరిగి తనలోకమును బాలించుట కేగెను."

ఆమాట విని కౌశికు డిట్లడుగుట కారంభించెను. "శివుడు ఇదివరలో ప్రాణులదేహములను దినెనుకదా! అతడు వానిని తనకడుపులో నెట్లుంచుకొన గల్గెను? అవి

మాంసము, ఎముకలు, తోళ్ళు, ఇవి గుట్టలు కదా! ప్రాణి పుట్టి, అటునుంచి పెరుగును, పిమ్మట మరణ మొందును. పుట్టినప్పుడు ప్రాణి చిన్నదిగా నున్నను క్రమముగా నతని దేహము పెరుగును. చచ్చినపుడు ఇంకను శరీర ముబ్బగా లావై యుండును కదా! ఇవేతీరున నీ భూమిలో చాల జంతువులు మరణించుచుండును. ఆ శరీరములు కనపడవు. భూమియు పెరిగినట్లు కన్పడదు. ఇదియంతయు నెక్కడ అణగి యున్నది? ఓ చతురాననుడా! నా కావిషయమంతయు స్పష్టపరుపుము."

బ్రహ్మ, యామాటను విని సమాధానము నుడువ నారంభించెను. "ప్రాణిశరీరములోని తేజస్సు పోవగానే పృథివీ భాగము పృథివితోను, నీటిభాగము నీటితోను, వాయువు వాయువుతోను, ఆకాశము ఆకాశముతోను అక్కడక్కడ లయ మొంది దేహము ఏమియు లేకుండ పోవును. పుట్టుటకు పూర్వ మెట్లుండెనో, చనిపోయినతరువాతగూడా అంతే. అయిదు భూతములును [పృథివ్యాపస్తేజోవాయురాకాశములు] వీడిపోగానే శరీరము శూన్య మగును. కనుక, పరమేశుడగు శివుని కుక్షిలోని ఆప్రాణుల శరీరము పరమ పురుషాగ్నిచేత నపుడు దహింపబడెను. జీర్ణమయ్యెను. ఏమియు మిగులలేదు."

మోక్షోపాయము

ఈమాటను విని మునిశ్రేష్ఠుడగు శౌనకుడు విశేషముగా తెలిసినవాడు గనుక అందరికిని రుచించునట్లుగా పరమేశ్వరుడగు బ్రహ్మ నిట్లడిగెను :—"ప్రాణులు మోక్ష మొందుట కేయుపాయ మెక్కుడు కష్టములేకుండ సాధింపనగును? ఏది జగములను అనుగ్రహించునది? నీవే దాని నుపనుపదేశించుటకు తగుదువు." సభామధ్యమున శౌనకయోగి ఇట్లడుగగా విశ్వస్రష్ట యగు బ్రహ్మదేవుడు వశిష్ఠుని క్రేగంటజూచి నవ్వుచు నిట్లనెను. "ఓ శౌనకయోగీ! నీవు తపోధనులగు ఋషులలో శ్రేష్ఠుడవు. నీ వడిగిన దత్యంతగోప్యమయిన విషయము. అయినను నీ కుపదేశింతును.

ప్రపత్తి

పరమేశ్వరుని గూర్చిన ప్రపత్తియే శ్రేష్ఠమయినది. అదియే మోక్షోపాయము సులభముగా దొరకుటకు గతి. ఆపరమపితనే శరణొందుడు. మరొకరిని మనసునందు పెట్టుకొనకుడు. పంచరాత్రమున చెప్పిన మార్గమున నా పురుషు నర్చించుము. ప్రపన్నుడగువానిని భగవంతుడు రక్షించును. ఈవిషయములో విచారణ యక్కరలేదు. ఈవిషయమున ఆ పురుషోత్తముడు తప్ప మరియొక ఉపాయము ఏదియు లేదు. కనుక సనాతనుడగు నా పరబ్రహ్మను శరణొందుము. పరమాత్మను గూర్చి చక్కగా ప్రపత్తి యొనర్చి శేముడగువాని పాపములన్నియు దొలగిపోవును. ఆజీవుడు శరీరము తొలగగానే పరబ్రహ్మను పొందితీరును."

బ్రహ్మ యీమాట చెప్పగానే మునిపుంగవుడగు శాండిల్యుడు తానే దోసిలి పట్టి బ్రహ్మను అడుగ నారంభించెను.

పంచరాత్రము

"పంచరాత్రమునందలి సంహితలు అనేకభేదములుగా నున్నవి. అవి ఒకదానితో నొకటి విరుద్ధముగా నుండును. అందువలన నొకనిష్ఠ (నిశ్చయ) మేర్పడు నవకాశము లేదు. అట్టియెడ దానిని బట్టి దేవు నర్చించుట కవకాశమేది? వేదముల నన్నింటిని అధ్యయన మొనరించితిని. వేదాంగములను నేర్చుకొంటిని. ఉపనిషత్తుల నేర్చితిని. నాకు నిష్ఠ కుదురలేదు. పంచరాత్రమును అధ్యయన మొనరించితిని. నా మనసునకు దృప్తి గలిగించగల యంతటి నిష్ఠ యీపంచరాత్రమున గూడ లేదు. కనుక నింతకన్న గొప్పగా విలసిల్లు మరొకదానిని ఉపదేశించుమని నిన్ను బ్రార్థించుచున్నాను. పంచరాత్రములోని వాక్యములు కోటిన్నరలెక్క నున్నవి. కాని యవి యన్నియు నొకదానితో నొకటి విరోధించును. ఇచట నిష్ఠ కుదరదు. కనుక నీలోకు లందరు ఈవిషయము నెట్లు జక్కగా తెలిసికొనగల్గుదురో, వారికి ముక్తి కరతలామలక మెట్లగునో అట్లుపదేశ మొనర్చుము.

అని యిట్లు మహానుభావుడగు శాండిల్యుడు అడుగగా బ్రహ్మదేవుడు పంచరాత్రమును సమగ్రముగా నుపదేశించుటకు ఆరంభించెను.

"యోగులలో మేటివగు నోశాండిల్యుడా! నీవు పంచరాత్రమున నెక్కుడు పరిశ్రమ మొనరించితివి. నీ వడుగునది దానియందే యున్నది. కనుక పంచరాత్రమును నీకు స్పష్టముగా బోధపరతును. నీవు నన్నడుగునది పంచరాత్రమే. కనుకనే దానిని నీ కుపదేశింతును.

పంచరాత్రము కోటిన్నర లెక్క గలది

కోటిన్నర లెక్క గల్గియున్న పంచరాత్రపుమాటలను గూడ అధ్యయన మొనర్చి భగవంతుని తన్మయతతో నర్చించుచు నే నానందమును ననుభవించితిని. ఋషుల కుపదేశించితిని. వ్రతములను జక్కగా నడిపిన మునులు నాయొద్దనుండి పంచరాత్రమును సరిగా తెలసికొనిరి. శ్రీమహావిష్ణువునే పూజించుచు వారందరు తమ శిష్యుల కుపదేశించిరి. (సశేషము)

తంత్రాలోకము

(పూర్వాత అనువృత్తము)

ఎమ్. - ఎస్. కె. మాధవరామశర్మ

శ్లో॥ గురో ర్లక్షణ మేతావ దాదిమాంత్యం చ వేదయేత్।
పూజ్యః సోఽహ మివ జ్ఞానీ భైరవో దేవతాత్మకః ॥

మొదలు తుది గుర్తించువాడె గురువు. గురులక్షణ మిదియె. అతడు పూజ్యుడు. నావలె నాతడు పూజ్యుడు. జ్ఞాని, పరశివభట్టారకుడు. "అహం"లోని యాదిమ మ కారమును అంత్య హకారమును గుర్తించిననే మంత్రచేత నత సమావిర్భావము పొందును. శ్రీమదభినవగుప్త డహంప్రత్యయుడు. అదిమాంతవేది. సోహంజ్ఞాని, దేవ తాత్మకుడు.

ఇది యిప్పటికి ప్రథమాహ్నిక తత్త్వసారము. ఇం దిది నిర్గలితార్థము. పరమశివుడు మాయాశక్తి పేరిట స్వస్వాతంత్ర్యమున స్వాత్మను సంకుచితముగ నవభాసింపఁజేయును. మలావరణమున భిన్నముగ, లీలచే నటుడువలె నగును అజ్ఞానమె బంధహేతువు. అణువగు సాధకునకు జ్ఞానావాప్తి నిరుపాయము సోపాయమని రెండు విధములు. సోపాయప్రాప్తి శాంభవము—శాక్తము—ఆణవమని మూడు విధములు. వీని సమావేశమున స్వస్వరూపసమావేశ మార్గ ప్రవేశము లభించును.

అజ్ఞానవిరోధకమగు సజ్ఞానము మోక్షకారణము. అజ్ఞానము బుద్ధిగతమని పౌరుషమని రెండు విధములు. అదియే సంసార మూలకారణము. దీక్షచే నజ్ఞానము నివర్తించును. బుద్ధినిష్ఠమయిన జ్ఞానమె ప్రధానము. పరమేశ్వరభాషిత శాస్త్రపూర్వకజ్ఞాన ముపాదేయము. పరమేశ్వరశాస్త్రము సర్వవిమోచకము. సోపాయసమావేశము త్రివిధము, అదియె శాంభవాది విధానము. అనుపాయ సమావేశము శివరసము. ఇదిగో శివరసము!

శ్లో॥ ఆత్మా ప్రకాశవపు, రేష శివః స్వతంత్రః
స్వాతంత్ర్యనర్మరభసేన నిజం స్వరూపం
సంఛాద్య య త్పునరపి ప్రథయేత పూర్ణం
తచ్చ క్రమాక్రమవశా దథవా త్రిభేదాత్ ॥

ఇది ప్రథమాహ్నికము

అనుపాయస్థితి

ఒకానొకనికి స్వయంసిద్ధముగా శక్తిపాత ముండును. ఆతని దది దృఢశక్తిపాతము. అట్టివాడు స్వయముగ సువివేచన మొనర్చును. గురువచన మొక్క పరిమాత్ర మవధరించును. ఇక నాతని కుపాయ మపేక్షితము కాదు. గురువచనమె సర్వస్వ మిచ్చినది. అది సంప్రదాయ విజ్ఞాన సర్వస్వము. వా డుల్లసిత నిత్యప్రతిభుడు. వాని సమావేశము నిత్యోదితము. తర్కమె యోగాంగమని యాత డెట్లు వివేచన మొనరించు నని మన మను కొందుము.? పరమేశ్వరుడు స్వప్రకాశరూపుడు, స్వాత్మ. స్వాత్మ కుపాయము లేల? వానిచే నగునది యేమి? స్వరూపలాభము నిత్యము. సర్వదా యున్నది. నిత్యమున కుపాయ మక్కఱ లేదు. జ్ఞప్తి స్వయంప్రకాశమానము. అదియు నుపాయముల కా నవసరము లేదు. అవరణ భంగమందురా? అవరణ మెక్కడిది? అది యెవరికి గలదు? స్వప్రకాశ పరమేశ్వరున కావరణము సంభవించునా? అనుప్రవేశము సంవిద్గర్భప్రవేశ ముపాయ సిద్ధ మగునని కొంద రనుకొందురు. అనుప్రవేష్ట కతిరిక్తముగ ప్రవేశింప దగినది యేదియు లేదు గదా! కావున స్వరూపసిద్ధికై యుపాయము లక్కఱ లేదని సారము. స్వరూపలాభము, జ్ఞప్తి, ఆవరణవిగమము, అనుప్రవేశము అనునివి యేవియు నుపాయముల గలుగునవి కావు. ఉపాయ మనునదియు వ్యతిరిక్త మేని యుపపన్నము కాదు. ఈ సమస్త మొక్కటి చిన్మాత్రతత్త్వము. ఇందు కాలకలనము లేదు. దేశపరిచ్ఛేదము లేదు. ఏ యుపాధియు దీని మ్లానపెట్టదు. ఏ యాకృతియు దీని నియంత్రితము చేయ జాలదు. ఏ శబ్దము కాని దీని సందేశింప లేదు. ప్రమాణము లేవి కాని, యెన్ని కాని దీని ప్రపంచింప జాలవు. కాల దేశోపాధ్యాకృతి శబ్ద ప్రయాణము లన్నియు దీననే స్వరూపలాభము కల వయినవి. ఇది యిది. ఇది స్వతంత్రము. అనందఘనమగు తత్త్వము. అదియె "అహం" పదవాచ్యము. "నా యం దీ విశ్వ మంతయు ప్రతిబింబితము." అని దృఢముగ వివేచనము చేయు వానికి ఈ పారమేశ్వర సమావేశము నిత్యము కలుగును. ఇట్టి యిది నిరుపాయము. ఇందు మంత్రము లేదు. పూజ

యున్నట్లు లేదు. ద్వైత మవసరము కాదు. ఆచరణ మపేక్షితము కాదు. "ఇది యగును. ఇది కాదను" నియంత్రణ మెట్టిదియు నిందు లేదు. ఇందున్న దేదియు లేదు. లేనిదియు లేదు.

శ్లో॥ ఉపాయజాలం న శివం ప్రకాశయేత్
ఘటేన కిం భాతి సహస్రదీధితిః ?
వివేచయన్నిత్థ ముదారదర్శనః
స్వయంప్రకాశం శివ మావిశేత్ క్షణాత్ ॥

ఏ యుపాయమును శివుని ప్రకాశింపజేయ నేరదు. కుండవొచ్చె భాస్కరుని బాసింప జేయునా? ఇట్లు వివేచన మొనరించు నుదారదర్శనుడు స్వయంప్రకాశమాను డగు శివుని క్షణమున ప్రవేశించును. ఎచ్చటెచ్చట నేది స్ఫురించునో యది సకలము విమలామల పరమేశ్వరుడే. పరమార్థముగా నది యంతయు నాత్మ. ఇట్లనవరత మనుగతము చేసికొనినచో నిక వలయునది లేదు. ఇంతకన్న చేయదగినది లేదు. ఇది యనుపాయస్థితి. "గురువచన ముపాయము కదా?" అను సంశయము తలయెత్త నక్కఱ లేదు. అది యేమంతటి యుపాయము? ఈ యనుపాయ స్థితి యనుదరకన్య. కన్య కుదర మున్నది. కాని లేదు. ఈషదర్థమున నున్నది. గురు ప్రతిబోధన మీషత్కరము. అందుచే నది యుపాయము కాదందుము; ఉపాయము కా కున్నను అది యావశ్యకము. అదియే సంప్రదాయరక్ష.

ఆణవాద్యుపాయములం దుత్తరోత్తర ముత్కర్ష యున్నది. అనుపాయస్థితి సర్వోత్కృష్టము. ఉపదేశాదిక మిం దపేక్షితము కాదు. అంతియే కాదు. సిద్ధదర్శనాదులును ఇం దక్కరలేదు.

శ్లో॥ సిద్ధానాం యోగినీనాం చ దర్శనం చరుభోజనం
కథనం సంక్రమః శాస్త్రే సాధనం గురుసేవనం ॥

సిద్ధపురుషుల దర్శనము కొందర కుపాయము. ఒకానొక మహనీయుని దర్శనము సాధకునకు సమావేశగతి నిచ్చును. అంతమాత్రమున నాతడు సాధనపథ విహారి కాగలడు. మరికొందఱకు యోగినీదర్శనము సిద్ధిప్రదము. దేవీయాగపాత్ర యందలి యమృతప్రాశనము కొందరకిష్టప్రదము. ఒకప్పుడు వాగ్దేవతావతారు డేమేని చెప్పును. అది చాలును. ఇక నన్య మక్కర లేదు. ఒకానొక విశిష్టుడు సికసితప్రజ్ఞుడై శాస్త్రమున బుద్ధిసంక్రమము పొందగలడు. అప్పు డట్టె యాతడు సాధకు డగును. ఒక డొకడు శనైశ్శనైః సాధన ముపక్రమించి లక్ష్యగామి యగును. ఒక్క సంప్రదాయశీలి గురుసేవనము చేయును. చర్యారహస్యము గుర్తించును. సాధన మవలంబించును. ఇవి యన్నియు నుపేయప్రాప్తి కుపాయములు, అనుపాయస్థితికున నీ యుపాయములు నపేక్షితములు కావు. గురుప్రతిబోధ మొక్క పర్యాయము చాలును. అంతియ చాలును. పౌనఃపున్యమున నుపాయానుభవము కూడ వలదు. ఆణవాద్యుపాయములలో గురుదేశనాదులను మాటిమాటికి బావింపవలసిన యావశ్యకత యున్నది. అట్టి భావనమె యుపేయప్రాప్తి గూర్చును. ఇందట్లు కాదు. ప్రాప్తవ్యము ప్రాప్తము కాగా నిరర్థకము లాయాసకారులు భావనాదులేల ?

"ఉపాయైర్న శివో భాతి, భాంతి తే తత్ప్రసాదతః"

ఉపాయములచే శివు డవబాసింపడు. శివప్రసాదమున నుపాయములు బాసించును. ఇట్టి యిది యనుపాయతత్త్వము. లోకమతులు కొంద రంతకు నుపాయములు కావలె నందురు. అనుపాయప్రకాశు లయిన మహానుభావుల కుపాయము లేల? శాస్త్రములు వారిని శాసింపవు. వారి నుద్దేశించి శాస్త్రములు ప్రవర్తించుటయు లేదు. "తత్త్వజ్ఞస్య తృణం శాస్త్రం" ఇక శాస్త్రాధికారి యెవ డందురు కాబోలు !

శ్లో॥ సంసారాంబునిధిం యః స్యాత్ తితీర్షుః కశ్చి దుత్తమః
నాత్యంత తజ్జ్ఞో నో మూర్ఖః సోఽస్మిన్ శాస్త్రేఽధికారవాన్॥

సంసారసాగరము తరింపవలెనని తలచువాడు శాస్త్రమునం దధికారి. అత్యంతము తత్త్వము తెలిసిన వా డధికారి కాడు మూర్ఖుడు నధికారి కాడు. అరురుక్షువులు శాస్త్రైక దివ్యచక్షువులు సంప్రాప్తశక్తిపాతుల కేమేని యుపాయము చెప్పుట యుక్తము. వారల కుపాయము లేక ఉపేయము లభింపదు. భారము మోయలేని దుర్బలమనస్కులగు కొందరు సుకుమారమతులు "మే మా యాసపడలేము. అల్ప ముపాయాంశ మేదేని యుపదేశింపుడు. సుఖ ముపాయమున నుపేయము పొందుదుము" అన జూతురు. వారల కిది యౌషధి. ఆ విజ్ఞానవిభురూపము అనుపాయాదిభేదమున చతుర్విధము కదా ? అది యంతయు పరమేశ్వరుని స్వాతంత్ర్యము. దానిచే నాత డుపదేశ్యరూపమున స్ఫురించును. తదనుసారమున నుపాయవైచిత్ర్య మేర్పడినది. విభు వాతడు నిత్యోదితుడు. అప్రచ్యుత ప్రాచ్యస్వరూపుడు. నిర్మలాత్మకులు తీవ్రతీవ్రశక్తిపాతానువిద్ధులై వికల్పకలంక విముక్తులై యనుపాయాత్మసంవిదావేశము పొందుదురు. ఇందు క్రియాయోగ మన్న దేదియు లేదు. ఆ యనుపాయసంవిత్తత్త్వమున గలుగు సాధనమును లేదు. సంవిత్తత్త్వము స్వప్రకాశము. అదియే లేకున్న విశ్వవిశ్వ మప్రకాశమగును. బాహ్యాభ్యంతరము లే యుపాయము లయినను దానినె యనుసరించును. సంవిద ధీనసిద్ధికము లయిన యివి అం దుపాయములు కాజాలవు.

శ్లో॥ త్యా జాపదానాని సను క్ర నామ ఫత్సే ఉపధానం
పి చిను! స్వయం తత్
పూర్ణే ఉవధానే స హ నామ యుక్తం నాపూర్ణ మప్యేతి
చ సత్యభావం ॥

మే ముపదేశించు దీని స్వయము చక్కగ పరామర్శించు టయె యుక్తము. అవధాన మని యేకాగ్రత యని యిం దేదియు లేదు. పరిపూర్ణమునం దవధానమున్న దే మున్నది ? అపూర్ణావధానము సత్యభావ మిచ్చునా ? చిత్త మొకచో చిక్కబట్టుట యవధానము కదా ! అంతయు సంవిదాత్మకము కాగా నియతావధాన మేమియు నుండదు. ఈ స్థితి కన్న నితరములగు నవి యన్నియు నవధాన ప్రాణము లయిన భావనలు. ఈ పూర్ణము నం దవి కుదు రవు. కొంద రేమో యనుసరించి యది యొక యుపాయ మని భావింతురు. అది వారలకు సూర్యుని జూపు మెఱుగు పురుగు.

శ్లో॥ అపరోక్షే భవత్తత్త్వే సర్వతః ప్రకటే స్థితే
యై రుపాయాః ప్రతన్యంతె నూనం త్వాం న విదంతి తే ॥

శివా ! నీ తత్త్వమంతట ప్రకటము నిత్యసాక్షాద్భూతము ప్రత్యక్షమై యుండగా, ఉపాయములని కొన్నిటి విస్తరించు వారు నిన్ను నిశ్చయముగ తెలియలేరయ్యా ! ఈ బాహ్యాంతర మంతయు శివవపువె. నీలపీతము లేవియయినను శివ ప్రకాశమె. పరమాద్వైత మయిన యీ ప్రకాశాత్మలో నితర మెమున్నది. ఉపాయ మది, ఉపేయము నది. ఇది ద్వైత మని యిది భేదమని యిది యద్వైతమని యందురు గాని సర్వము ప్రకాశవపు వయిన యా పరశివుడే.

శ్లో॥ అస్యాం భూమౌ సుఖం దుఃఖం బంధో మోక్ష శ్చితి ర్జడః
ఘటకుంభవ దేకార్థాః శబ్దా స్తే ప్యేక మేవ చ ॥

ఈ పరమాద్వయ దశలో సుఖము దుఃఖము బంధము మోక్షము చితి జడము అనునవి యన్నియు కుండ, కడవ, ఘటము అనినట్లుగా పర్యాయపదములు. ఈ పరసం విద్భూమి యెట్టి దందుము ? ఇది శక్తియా ? శక్తమా ? ధ్యేయమా ? ధ్యాతయా ? పూజ్యమా ? పూజకమా ? స్వభా వమా ? ఏదియు కాదు. అన్నియు నగును. ఇం దావాహ నము లేదు. విసర్జనము లేదు. ఇది యొక దుర్విజ్ఞేయా వస్థ. ఇది యనుత్తరస్థితి. "విశ్వస్య జీవితం సత్యం" ఇది యనుపాయస్థితి. భేదవికారకాలుష్య మంతయు పోగా పరమాద్వయపాత్రులై యాత్మవృత్తిమార్గమున సాధకులు విశ్రమింతురు. ఆనందశక్తి విశ్రాంతుడై యోగి సమరసు డగును. స్వసత్తావగమనముకన్న నుపాయ మేదియు లేదు. అందుచే నిది యుపదేశము.

శ్లో॥ యదా స్థితః తదైవాస్య మా గా బాహ్య మథాంతరం
కేవలం చిద్వికాసేన వికారనికరాన్ జహి ! ॥

నీ వెట్లుంటివో యట్లే యుండుము. బాహ్యాంతర మేదియు నీకు లేదు. చిద్వికాసముచే నుండుము. వికారనికరముల బోగొట్టుకొనుము. ఇది యనుపాయ సమావేశ శీలుర స్థితి. వారలకు గోచరించు నీ భావమండల మంతయు వారి యాత్మసంవిదగ్నివిలాపము పొందును. అంతయు వార లకు పూర్ణసంవిన్మయముగ గోచరించును.

శ్లో॥ ఏషాం న మంత్రో న ధ్యానం న పూజా నాపి కల్పనా
న సమయ్యాదికాచార్య పర్యంతః కోపి విభ్రమః ॥

వీరలకు మంత్రము ధ్యానము పూజ కల్పనము ఏమియు లేదు. ఆచారములు లేవు. ఆచరణము లేదు. శాస్త్రమును లేదు. శాస్త్రము లారురుక్షువులకె గాని యిట్టి యారూఢులకు గాదు. లోకానుగ్రహము మాత్రమె వీరి యపరిమ్లాన కృత్యము. పరానుగ్రహమొనర్చుట రెండు విధముల నుండును. నిర్మలసంవిదులు కొందరు. కొంద రనిర్మల సంవిదులు. నిర్మలసంవిదు లెవరిని చూచిన వారందరు నిరుపాయసమావేశము పొందుదురు. దీపమున దీపమువలె వారంద రాత్మసంవేదనము పొందుదురు. అందుననె కొందరు సిద్ధుల దర్శనము యోగినీదర్శన మపేక్షింతురు. ఈ యనుపాయసమావేశ తత్త్వపరిజ్ఞానమునకె యాగ హోమాదులు దీక్ష వలయు నని శ్రీసిద్ధయోగీశ్వరీమతము. అనిర్మలసంవిదుల ననుగ్రహింపవలని యున్నపుడు శాస్త్రీయ యంత్రణ మావశ్యకము. అనుగ్రాహ్యు లనేకరీతుల నుందురు. వారి యనుసారమున శాస్త్రీయవిధి యనేక రూపము లగును. అందు పరోపాయము శాంభవము. అప రోపాయ మాణవము. పరాపరము శాక్తోపాయము. ఆరు రుక్షువులకు శాస్త్ర ముపాదేయము.

శ్లో॥ శంకాశూన్యోపి తత్త్వజ్ఞో ముముక్షుప్రక్రియాం ప్రతి
న త్యజేత్ శాస్త్రమర్యాదాం ఇత్యాజ్ఞా పారమేశ్వరీ ॥

తత్త్వజ్ఞునకు ముముక్షుప్రక్రియలో శంకాకలంక మేమియు నుండదు. అయినను శాస్త్రమర్యాద నాతడు వీడరాదని పరమేశ్వరి యాజ్ఞ. స్వతంత్రసంవిదుడు శాస్త్రమర్యాద పాటిం చును. అతడు దేనిగూడ ఖండింపడు. అనిర్మల చిత్తుల కీయుపాయము లావశ్యకము లని యాతడు భావించును. కాదనడు. కాగా నిక నిది నిగమనము. (సశేషము)

హేమచూడోపాఖ్యానము

"కృష్ణభిక్షు"

(పూర్వాతో ఉనువృత్తము)

దీనిని చూచి హేమలేఖ ఒకప్పుడేకాంతమున పతనితో యిట్లనెను. "నాథా! నీవు పూర్వమునందు వలె హర్షించుచున్నట్లు లేవు; నిన్ను చూడగా దుఃఖించుచున్న వానివలె నున్నావు. ఏల? నీ విట్టులైతివి? ఆదివ్యాధులచే నీమనస్సుకుగాని దేహమునకుగాని గాసి లేదుగదా! బుద్ధిమంతులు "భోగే రోగభయం" అందురు, దేహము త్రిదోషయుతముగానే యున్నది. ధాతువైషమ్యమున రోగములు అన్ని దేహములయందును వ్యాపించియే యున్నవి. ఏవిధముననువానికి ప్రతీకారము చేయలేము. ఆహారముచేత, వస్త్రములచేత, వాక్కులచేత, చూపులచేత, స్పర్శచేత, క్రియచేత, దేశముచేత త్రిదోషవైషమ్యము కలుగుచుగాని, పుట్టినపుడు ఈవైషమ్యము యెవ్వరికిని అప్రత్యక్షముగానే యున్నది. వైషమ్యము కలిగినపుడెల్ల చికిత్స చేయవలెనని చెప్పబడియున్నది. వైషమ్యమే లేనపుడు ఎవడును చికిత్సను చెప్పడు. ఇట్లే అప్రియమునందును చూడ తగును. మఱి నీకు శోకము కల్గనేల?"

అనగా ఆరాజపుత్రుడు హేమలేఖతో ఇట్లనెను. "నా శోకకారణమును చెప్పెదను. మునుపు నా కేవేది సుఖదముగా నుండునో అది యెల్ల నాశనమైనది. ఇంక సుఖము నిచ్చునదేదియో నాకు కనబడకున్నది. భోగార్థము రాజు నాకు అన్నివిషయములను ఇచ్చియున్నాడు. అందరికిని సుఖదము లయినవే నాకు త్యజింపవలసినదిగా నున్నవి. కనుక పూర్వమునందువలె వానితో నేనిక సుఖపడలేను. ప్రియా! చెప్పుము. ఏమి చేసి నేను సుఖపడుదును."

హేమలేఖ తనలో నిట్లనుకొనుచున్నది. "నామాట విని ఇతడు నిజముగా సంపూర్ణమగు నిర్వేదమును పొందినాడు. ఇట్టివాడు కావున తప్పక ఇతనియందు శ్రేయోబీజము కలదని నిశ్చయింప దగియున్నది. ఎవరు శ్రేయస్సును పొందగలరు అని యోచించుటకు సాధ్యముకాదో అట్టివారికి మాటలమాత్రము చేత ఇట్టి పూర్ణనిర్వేదము కలుగుట పొసగదు. మాటలచేత అట్టివారు మార్పుచెందరు. త్రిపురాదేవి చిరకాలము స్వాత్మ దేవతగా మనసున చక్కగా కొలువబడి ఆమె యెవరికి ప్రసన్నురాలగునో వారియందే ఇట్టి నిర్వేదస్థితి చూడనగును" అని యాలోచించి ఆ విదుషీమణి తన ప్రియునికి జ్ఞానబోధ మీయఁగోరి తన వైదుష్యమునే దాచి అన్యాపదేశపద్ధతిలో నిట్లు చెప్పెను.

"రాజకుమారా! నా పూర్వకథను వినుము: మా తల్లి నాకు క్రీడార్థము ఒక సఖిని ఒసగెను. దానికి మంచి స్వభావమే గాని అది యొక దుష్టురాలితో చేరికొన్నది. ఆ దుష్టురాలు ఎన్నివిధముల యాశ్చర్యసృష్టులనో చేయ కలిగినది. ఈ చెలిమి నాజననికి తెలిసినది గాదు. కనుక నా చెలికత్తెయు ఆదుష్టురాలు దాదాపు ఒక్కటియైపోయిరి. ఆ చెలియో నాకు ప్రాణప్రియ. నిర్మలస్వభావ. ఆ సఖి లేక నాకు క్షణార్ధమైనను గడవదు. నేను కేవలము దాని వశమునం దుంటిని. కనుక త్వరలోనే నా స్వభావము మారిపోయినది.

నా చెలితో కలసిన దుర్మార్గురాలికి ఒక కొడుకు కలడు. వాడు అతి మూఢాత్ముడు. మద్యపానముచేత వానికన్నులెప్పుడును తిరుగుడు పడుచుండును. ఆ దుర్మార్గురాలు నాచెలిని రహస్యముగా ఈ మూఢాత్మునితో కూర్చినది. కొంతకాలమునకు ఆ మూఢాత్ముడు ధైర్యముగా నాయెదుటనే నాచెలిని ఉపభోగింప నారంభించెను. అట్లయ్యు నాచెలి నన్ను విడువదు. అతని యుపభోగమును కూడ విడువ నశక్తురాలయ్యెను కనుక నేనును వారితోనే యుంటిని.

ఆ మూఢాత్మునకు నా చెలికత్తెయందట్టివాడే యొక కుమారుడు కలిగెను అతిచంచలుడు. ఒకచోటను నిలువ నేరడు త్వరలోనే పెద్దవాడైనాడు. తండ్రిమౌఢ్యము, అవ్వ దౌష్ట్యము—చిత్రనిర్మాణసామర్థ్యమును, అతని కబ్బినవి. అవ్వ, తండ్రి పెంపకములో ఆనేర్పరి బిడ్డడు శిక్షితుడై తన కడ్డులేనివాడాయెను.

ఈ లోపల జన్మచేత శుద్ధస్వచ్ఛస్వభావయైన నా చెలికి ఆదుష్టురాలితోటి స్నేహమున మాలిన్యము సంప్రాప్తించినను ఆ ప్రియునియందు పుత్రునియందు దృఢానురక్తయై నాయందు అనురాగమునుకూడ కోల్పోయెను. సహజముగా నాది సరళబుద్ధి కనుక నాచెలికత్తెను వీడలేకపోతిని. ఆమూఢుడు సదా నాచెలి ననుభవించుటయే గాక నన్ను కూడ బలాత్కరించుట కుద్యుక్తుడయ్యెను. స్వభావశుద్ధురాలినిగాన వస్తుతః నేను వాని వశము కాలేదు. కాని లోకములో నాకు గొప్ప యపవాదము కలిగినది. అందరును ఆ మూఢుడు నన్నుకూడ అనుభవించుచున్నాడని యనసాగిరి. నాచెలి, తనబిడ్డను, అనగా అచంచలుని నాకప్పగించి ప్రియుని కౌగిలిని వీడకయే యుండెను.

ఈ చంచలుని లాలనపాలనలు నావి. వాడును త్వరలో పెరిగి ఒక ప్రౌఢస్త్రీతో తగులాట పడెను. అది వాని యిచ్ఛకు సమ్మతమే.

ఈ చంచలుని ప్రేయసిపేరు చపల. క్షణక్షణము ఆది ప్రియునకు నింపగునట్లు మనోహరమైన ఆశ్చర్యజనకమైన క్రొంగ్రొత్త రూపులను దాల్చును. తన నేర్పుచేత ప్రియుని కైవసము చేసుకొని క్షణములో యోజనశతములు పోవును. వానితో యెక్కడనో రమించును. ఇట్లు అతనితో సంగాతమున అయిదుగురు బిడ్డలను అన్నివిధముల తమ్ము పోలినవారినే కన్నది. వారు అయిదుగురు అయిదు విధము లగువారు—వారినిసైతము నాచెలి పెంచుటకు నాకే ఒప్పగించినది. నేనును వారిని పెంచి పెద్దచేసి బలవత్తరులను జేసితిని.

ఆ అయిదుగురును ఎప్పుడును వేరువేరుగనే యుండెడివారు. వేరువేరుగా చిత్రములైన విస్తృతములైన గృహములను కట్టుకొనిరి. వారలను తల్లి చాల గారవించును. కనుక తండ్రినిగూడ తమవశము గావించుకొనిరి. అతండ్రి క్షణక్షణము ఒక్కొక్కరి యింటి కేగుచుండును.

ఈ చంచలుడు పెద్దకుమారు నింటికి పోయి వివిధశబ్దములను వినును—కొన్ని సుశబ్దములు, కొన్ని ఘోరశబ్దములు, మధురసంగీతమొకనాడు, మంగళవాద్యము లొకనాడు, ఒక్కనాడు ఋగ్యజురాదిమాత్రములు, ఒకనాడు శాస్త్రాగమేతిహాసములు, భూషాశింజిత మొకప్పుడు, భృంగసంఘ సంగీత మొకప్పుడు, పికపంచమ సుస్వరాద్యనేకమనోహరశబ్దములను పుత్రునిపంపున వినుచు ప్రీతుడై పుత్రునికి వశు డయ్యెను. అంత ఆ కుమారుడు ఇంకొకవిధముగ నాజ్ఞ నీయగా నీచంచలుడు విరుద్ధములు, కర్ణకంటకములు, భైరవములు అగు రావములను, సింహాదుల గర్జనములను, మేఘనిర్ఘోషములను అశని ప్రమోతలను అతిభయంకర బ్రహ్మాండనిర్భేదక గర్భస్రావకఘోషలను వినవలసి వచ్చెను. భయపడి యింకొకచోటికి పోయినను అక్కడను రోదనములు, విలాపములు; చిత్రవిచిత్రములను శోకరావాదులను వినెను. ఇంతలో రెండవకొడుకు తన యింటికి చంచలుని గొంపోయెను.

అందు మృదుస్పర్శముగల శుభాసనములు కానవచ్చినవి. అట్టివే యగు శయనములును, వస్త్రములును, కానవచ్చినవి. కొంతకాలమునకు కఠినస్పర్శములు, శీతస్పర్శములు, వివిధమగు స్పర్శము లేనివి, అట్టివస్తువులను చూచెను. హితములను చూచిన చంచలుడు సంతోషించును. అహితములను చూచిన దుఃఖించును.

అంత మూడవకొడుకింటి కేగి యా యస్థిరుడు అందు రుచిరాకారములు, వివిధవర్ణములు, ఎఱ్ఱనివి, తెల్లనివి, పీతనీలములు, హరితపాటలములు, ధూమ్రములు, కడారములు, కపిశములు, మేచకములు, కర్బురాదికములగు వస్తువులను జూచెను. స్థూలములు కొన్ని, కృశములు కొన్ని అణువులుకొన్ని, దీర్ఘములుకొన్ని, ఆయతములుకొన్ని, వర్తులము లింకకొన్ని, అర్ధవృత్తములు, దీర్ఘవృత్తములు, సుందరములు కొన్ని, భీషణములుకొన్ని, బీభత్సములు, భాస్వరములు, రౌద్రములు, కంటిని మూతపెట్టు నానాలోకములను జూచెను. ఒకచోట హిత మింకొకచోట తద్వితరము చూచుచున్న తండ్రిని ఆయన నాల్గవకొడుకు తనభవనమునకు దీసికొనిపోయెను.

అది విచిత్రము. అందు క్రమముగా ఫలములు, అన్యములు కానవచ్చినవి. పేయములు, లేహ్యములు, చోష్యములు, భక్ష్యములు, సరసములు, సుధామధురములు, మధురములు కొన్ని, అమ్లములు కొన్ని, కటువులు కొన్ని, తిక్తములు కొన్ని కషాయములు మఱికొన్ని క్షారములు, వేఱొకకొన్ని మధురామ్లకట్వామ్లలవణములును, కటుచిత్రాత్మరసములు వివిధములను తనయు డాస్వాదింప జేయగా రుచిచూచెను.

అంత కడపటిబిడ్డ అత్యంతవిచిత్రమగు తనచోటికి తీసికొని పోయెను. అం దనేకపుష్పములు విచ్చినవియు లభించెను. అందు తృణములు, అన్నములు, ఓషధులు, అన్నివస్తువులు అన్నియెడల నున్నవి. సుగంధులు, హేయగంధములు, వెగటువాసనలవి, ఉగ్రసౌరభములవి, కైపువాసనలు కొన్నిటికి, తేటవాసనలు కొన్నింటికి, కొన్నింటిచే మూర్ఛ వచ్చును. కొన్ని చిత్రములు.

ఇట్లు పుత్రాగారములు ప్రవేశించుచు నిర్గమించుచు ఒకచోట హితమైన సుఖించును. ఒకచోట నహితమైన విషాదపడును. వచ్చుచుపోవుచు బిడ్డలిండ్లలో నుండెను. అందఱికిని పితృవాత్సల్యము గావున నొకప్పుడును తండ్రిని వీడరు. ఎప్పుడో ఒకప్పుడు అల్పముగా నైనను విషయములనుఁ దాకుదురు. అస్థిరుడు పుత్రగృహమున నావిషయముల బెక్కింటి ననుభవించును. అన్యవిషయములఁ గికురించి రహస్యముగా తనపదమునకు గొంపోవును. పుత్రులులేనిచో ఏకాంతమున భార్య చపలతో తాను ఎక్కువగా ననుభవించును. (సశేషము)

ఓం.

శ్రీ రామలాల్ సద్గురు పరబ్రహ్మణేనమః

యోగసాధన

శ్రీ ఓరుగంటి నరసింహయోగి

ధర్మార్థకామమోక్షములనే చతుర్విధపురుషార్థములే మానవజీవితమునకు ముఖ్యములు. ధర్మార్థకామములు శాస్త్రోక్తప్రవృత్తిమార్గసాధనాసాధ్యములు. మోక్షపురుషార్థముమాత్రము శాస్త్రోక్తనివృత్తిమార్గసాధనాసాధ్యము. నివృత్తిమార్గసాధనయం దనేకవిధములైన యాధ్యాత్మికసాధనావిధానములు అధికారిభేదము ననుసరించి చెప్పబడినవి. "త మేవం విదిత్వా ఽతిమృత్యుమేతి । నాఽన్యః పంథా విద్యతే ఽయనాయ ॥" ఇత్యాది శ్రుతిప్రమాణములచేత అఖండపరబ్రహ్మానుభవరూప జ్ఞానముద్వారా మాత్రమే మోక్షము సాధ్య మగునని చెప్పబడినది. అట్టి దివ్యానుభవ జ్ఞానము సాధనచతుష్టయ సంపన్నులగు నుత్తమాధికారులకు శ్రవణమనననిదిధ్యాసాత్మకమగు సాంఖ్యమార్గసాధనవల్ల లభ్య మగుననియు రజస్తమోవాసనావాసితాంతః కరణులగు మధ్యమాధికారులకు యోగసాధనవల్ల లభ్యమగుననియు వేదాంతపంచదశియందు పరమపూజ్యులగు శ్రీ విద్యారణ్యస్వామివా రుపదేశించియున్నారు. సాంఖ్యమార్గసాధనము ద్వారా మాత్రమేకాక బ్రహ్మసాక్షాత్కారమెట్లు యోగమార్గసాధనద్వారాకూడ సాధ్యమని భగవద్గీత షష్ఠాధ్యాయమందును శ్వేతాశ్వతరాద్యుపనిషత్తులందును "అపిచసంరాధనే ప్రత్యక్షానుమానాభ్యాం" ఇత్యాది సూత్రములకు శ్రీ పరమపూజ్యులగు శంకరభగవత్పాదులవారు చేసిన బ్రహ్మసూత్రభాష్యమందును స్పష్టముగా నిరూపింపబడినది.

యోగసాధన సహాయము లేనిదే సాంఖ్యమార్గసాధనకు పూర్వాంగమైన సాధన చతుష్టయ సంపత్తి సిద్ధించుట దుర్లభము. ఉపాసనమార్గము లన్నింటియందును యోగమార్గమునకు చెందిన ప్రాణాయామము, ధ్యానము ముఖ్యాంగములై యున్నవి. యోగసహాయములేనిదే వివిధ భగవత్ప్రాప్తి మార్గములయందు శీఘ్రసిద్ధి కలుగుట దుర్లభము. అట్టి యోగ మార్గములందు కుండలినీ జాగరణము షట్చక్రభేదనము మరల ప్రధానములై యున్నవి. ఈ కుండలినీశక్తి ప్రాధాన్యము యోగమార్గమునందే కాక వివిధమైన భగవత్ప్రాప్తి మార్గములయందునుగలదు. ఇతరమార్గములకంటె యోగమార్గమునందు మంత్రమార్గమునందు కుండలినీశక్తి ప్రాధాన్యముకలదు. యోగమార్గమునందువలె మంత్రమార్గమునందుకూడ కుండలినీ జాగరణమునకు షట్చక్రభేదమునకు ఎంతో ప్రాధాన్యముకలదు. కుండలినీ జాగరణము లేకుండ మంత్రపురశ్చరణ లెన్నిచేసినను మంత్రమార్గమందు పూర్ణసిద్ధిదుర్లభము. యోగమార్గమందు స్పష్టముగ కుండలినీజాగరణము తెలియుచున్నది అనియు అదియే అవిజ్ఞాతముగ భక్తిజ్ఞానమార్గములందుకూడ జరుగునని కొందరు మహాపురుషుల యభిప్రాయము. ఇతరమార్గములం దెట్లున్నను మంత్రజ్ఞానమార్గములందు కుండలినీజాగరణప్రాధాన్యము స్పష్టముగ కనవచ్చుచున్నది.

కుండలినీలక్షణము—ఈ జగత్తునందు అధిభౌతిక అధిదైవిక, అధ్యాత్మిక, సమస్త శక్తులకు కారణభూతమైన పరాశక్తియే కుండలినీశక్తి. సుషుమ్నామార్గాంతర్వర్తియైన కుండలినీశక్తియే వివిధోపాసనలయందు ఉపాస్య దేవతారూపముల ధరించి సాధకుని కిష్టకామ్యఫలసిద్ధి ననుగ్రహించుచున్నది. యోగమార్గమునందుకూడ వివిధములైన దివ్యదర్శనములు ఈ కుండలినీ శక్తి మార్గముననే కలుగుచున్నవి, అట్టి కుండలినీశక్తి మేరుదండము (అనగా వెన్నెముక) యొక్క చివరభాగమునందున్న మూలాధార చక్రమునందు స్వయంభూలింగమును ఆచ్ఛాదించి సార్ధత్రి వలయాకారముగ (మూడున్నర చుట్లుగా) తన యూర్ధ్వముఖముతో సుషుమ్నా నాడీమార్గద్వారమును పట్టుకొనియున్నది. అనగా నాడియే యనుటకాదు. నాడ్యంతర్వ్యామినిగనున్న పరాశక్తియే కుండలినీశక్తి. ఆశక్తి యెపుడును నిద్రావస్థలోనుండుననియు దానిని వివిధసాధనల ద్వారా మేల్కొల్పి సుషుమ్నా మార్గముద్వారా షట్చక్రముల నారోహింపచేసి సహస్రారకమలమునందు తీసికొని వెడలి అక్కడ

స్థిరముగా నుంచిననాడు పరబ్రహ్మానందానుభవము కలుగును, యోగసాధనలయొక్క పరమలక్ష్యము షైవిధమగు కుండలినీ జాగరణమేకాని కొందరు తలచినట్లు నౌళీత్యాది షట్కర్మలుగాని ఆసనబంధ ముద్రాప్రాణాయామాది కేవల శారీర సాధనలుమాత్రమేగాదు. కుండలినీ జాగరణ సాధన చేయవలసినవారికి పాంచభౌతికమైన దేహశుద్ధికూడ పరమావశ్యకమై యున్నది. అట్టిదేహశుద్ధికి హఠయోగ ప్రోక్తమైన ఆసనబంధ ముద్రాషట్కర్మ సాధనలు శీఘ్రసిద్ధిప్రదములు. గాన హఠయోగ సాధనలకు కొంత సముచితమైన స్థాన మున్నను యోగసాధనా పరమలక్ష్యము కుండలినీ జాగరణముద్వారా పరిపూర్ణప్రాప్తియే.

మంత్రమార్గమునందు మంత్రపురశ్చరణ ముఖ్యమైయున్నను యంత్రతంత్ర ముద్రాన్యాససాధనలు సాధనాంగములై యున్నవి. అర్చనాక్రమము ప్రథమసంభావ్యము. అందు-అనగా-అర్చనాక్రమమునందు వామాచారము దక్షిణాచారము రెండువిధముల కనబడుచున్నది. అందు దక్షిణాచారము మాత్రమే వైదికులకు పరిగ్రాహ్యము. కాని ఈనాడు దేశమునందు వామాచారుల సంఖ్యయే యెక్కువగ కన్పించుచున్నది. కొందరు ప్రత్యక్షముగ వామాచారము నాచరించుచున్నారు. మరికొందరుపైకి దక్షిణాచారులవలె కన్పించుచు ప్రచ్ఛన్నముగ వామాచారమునే ఆచరించుచున్నారు. ఇట్టి పరిస్థితులందు బ్రహ్మీభూతులగు శ్రీ శృంగేరీ విరూపాక్ష శ్రీ పీఠాధిపులగు శ్రీ జగద్గురు శ్రీ బోధానంద భారతీ మహాంతాచార్య మహాస్వాములవారు (పూర్వాశ్రమమునందు బ్రహ్మశ్రీ రాణీనృసింహచయనులుగారు) శుద్ధమైన దక్షిణాచారమును ఆంధ్రదేశమునందు ప్రచారముచేయ నారంభించిరి. శ్రీవారి యనంతరమునందు వారి యనంతర పీఠాధిపతులు వ్యాఖ్యానసింహాసనా ధీశ్వర శ్రీ జగద్గురు శ్రీ కళ్యాణానందభారతీ మహాంతాచార్యస్వాములవారు వామాచారముయొక్క అవైదికత్వమును దక్షిణాచారముయొక్క వైదికత్వమును నిరూపించుచు లలితాసహస్రనామములకు భాస్కరరాయలు చేసిన భాష్యమునందు వామాచార సమర్థకాంశములున్న కారణముచేత దానిని ఖండించి దక్షిణాచారానుగుణమైన అపూర్వమైన వ్యాఖ్యానమును స్వయముగా రచించి పంచమకారసేవన భయముచే శ్రీ విద్యాసంప్రదాయమునందు ప్రవేశించుటకుకూడ భయపడుచున్నట్టి వైదికలోకమునకు నూతనోత్సాహమును ఆశాజ్యోతిని ప్రసాదించి మహోపకారమొనర్చిరి. ఈ విషయమహత్త్వము నవరాత్రులలో గుంటూరు అరండేలుపేట శ్రీసదనమునకు వెడలి అక్కడజరుగు అర్చనాపద్ధతిని చూచినవారికే బోధపడగలదు. కాన వైదిక మార్గమందు ప్రామాణ్యము కలవారికి దక్షిణాచారమందు శ్రీవారి విద్యాకుటుంబమే శరణ్యమైయున్నది.

ఇట్టి మంత్రమార్గమునందు యోగగ్రంథములందు చెప్పబడిన బంధత్రయ సాధనకూడ చేయుచు పురశ్చరణ తీవ్రముగా జపానుష్ఠానము చేయువారికి మేరుదండమునందు విద్యుచ్ఛక్తి స్పర్శవంటి అనుభూతులు ప్రారంభమై క్రమముగ కుండలినీ జాగరణము కలుగును.

SREEKURMAM

By

N. RAMESAN M.A., I.A.S.
(*Deputy Secretary, Home Dept. Kurnool*)

Sreekurmam is a famous temple situated at a distance of 8 miles east of Srikakulam at the extreme south of the taluk, and very near the coast. The village itself derives its name from the temple, which is dedicated to Lord Vishnu, in the avatara of Sri Kurma i.e, the tortoise and hence the deity is called Sri Kurmanatha. In some of the inscriptions, the Deity is referred to as Srikurmeswara also. There is a good motorable road to the temple. The temple has beautiful pillared mantapas, and some of the pieces of sculpture done in granite are masterpieces of workmanship. The vimana of the temple is built in the orthodox and the characteristic chola type of architecture, though the outer gates beyond the prakara, are definitely of a later date, probably as late as the 15th and 16th centuries.

There is a sthalapurana of the temple, which is said to be of very great antiquity, but it is a purely mythological collection of no great historical or even literary value. The temple is of very great sanctity, being probably the only important temple to Vishnu in Kurmāvatāra in the whole of India. The temple pillars contain many hundreds of inscriptions, mostly of the later line of the Ganga kings of Kalinga. These inscriptions, along with those of Simhachalam, are perhaps the only pieces of evidence we have to reconstruct the history of this later line of the Gangas, starting with that most illustrious monarch of that line, Anantavarma Ganga Chola, who ruled for over eighty years from 1076 A.D. to 1147 A.D. The last of this line of kings was Bhanudeva IV who ruled from 1424 A.D.—1434 A.D., and the inscriptions of Sri Kurmam span the entire ambit of this line of kings. It is perhaps a measure of the littleness of our lives and the lines of emperors and empires, that the columns of a single temple, help to span a whole dynasty completely. It will not be an exaggeration to say, that but for these inscriptions of Sri Kurmam, the entire history of the later Gangas, would be a closed book to us. In addition to the political history of the period, these inscriptions serve to give us a very detailed idea of the methods of political divisions of the kingdom, the different public officers, their functions, the fiscal policy, the literary and religious movements of the times etc. In short, Sri Kurmam is the only beaconlight for us to understand the life and history of Kalinga from the 11th to the 15th centuries A.D.

The temple is said to have been originally a Saivite one, and to have been changed into a Vaishnavite shrine by Sri Ramanujacharya. Reference to this incident is also said to be available in the Sanskrit work Prapannāmrita (Adhyaya 36). Many interesting stories are also told of a great debate between Ramanuja and the advaitin thinkers, in which the latter were worsted. But it must be noted that there is no authentic historical evidence to prove this. However Sri Kurmam was in the limelight, during the lifetime of that great saint Sri Narahari Tirtha, a follower of Madhvacharya, who is said to have reigned as a regent in Kalinga during the 13th century, and who installed the deities of Rama, Lakshmana,

and Sita in Sri Kurmam during a precipitate flight from the country.

Kalinga, comprising the territory from Vaitarani to Varāhanadī, comprising the modern Vizag and Srikakulam Districts and parts of Orissa, was ruled by the Eastern Ganga dynasty, in an unbroken line for over 1000 years from the 5th to the 15th centuries A. D. This line of kings is broadly divisible into the earlier Ganga line, which ended with Gunamahārnava A. D. 894; and the later Ganga line starts from this and continues in an unbroken line upto Bhanudeva IV 1424 A. D.--1434 A. D.. The earlier kings were devout Saivites and were worshippers of Lord Gokarna of Mahendragiri. The pracasti of this earlier line, in all their copper plate grants starts with

स्वस्तिश्री सर्वर्त्तु सुरव रमणीयद्विजयकलिंगनगरात्
सकल भुवन निर्माणैकसूत्रधारस्य भगवतो
गोगर्णस्वामिन. चरण कमल युगल प्रणामात्
अपगत कलिकलांक: etc...

The temples to Bhimeswara and Someswara came to be built during their time at their capital Mukhalingam. There was not much of Vaishnavism during their reigns. It was only during the time of the later Gangas that Vaishnavism came to have any sway in Kalinga. The most valorous and noteworthy king of this later Ganga line was Anantavarma Chodaganga (A. D. 1076—A. D. 1147), and he expressly states in many copper plate inscriptions that he belongs to the Ātreya Gotra and the lunar Vamsa. An inscription of this emperor in the temple of Sri Kurmam, expressly states that having subdued the Eastern, Northern, and Southern countries, he satisfied by means of rich oblations, the Rishis, Devas, Pitrus, and Brahmanas. He conquered Utkala in 1132 A. D. and came into contact with the prevailing cult of Vaishnavism there, and being a great catholic monarch, he adopted it and at the same time continued his patronage of Saivite temples also. It was after this, viz. his conquest of Utkala that he must have built Sri Kurmam temple dedicated to Lord Vishnu and he showed his religious tolerance, by continuing his benefactions to the Mukhalingam and Draksharama Saivite temples also. It was after this admixture of Utkala culture that this monarch came to build Vaishnava temples at Sri Kurmam and Simhachalam. In 1135 A. D. he shifted his capital also to Cuttack, where also he built lofty temples.

The absence of the epigraph of any earlier monarch on the walls of the temple, in an age and place, where stone inscriptions were the order of the day, lends full support to this theory. The architechture of the temple also leads one to the same opinion. The main Vimana over the Garbha-Griha, is decidedly of the Chola type, and of that peculiar pyramidal tapering design that characterised the temples of Raja Rajachola, as for e.g. the Gopuras of the Brihadeeswara temple of Tanjore. As is well known, there were close and intimate matrimonial and other alliances, between the Cholas, the Chalukyas and the Gangas and there was much cultural intercourse also. The Gangas themselves have been suspected to be Tamil monarchs, on account of their very close relationship with the Cholas; Chola titles, like Raja Raja came to be adopted widely (in fact Anantavarma Chodaganga's father was known as Raja Raja Kalinga) and Chola type of temple architechture also came to be much in vogue. In view of this, and in view of the fact that the design of the Vimānā, over the Garbha-Griha, is of that peculiar tapering variety, which prevailed only during the days of

the medieval Cholas, we can conclude that the temple came to be constructed in the early part of the 12th century. The absence of any inscription of any previous King, especially that of Vajrahasta (A. D. 1038-A. D. 1069), who has left us such illumining pieces on the temples of Mukhalingam etc., show that Srikurmam did not exist then. We can therefore safely conclude that the temple is the result of the religious catholicity of Anantavarma Chodaganga, and that the temple came to be constructed sometime after 1132 A.D., the conquest of Utkala. If one can let one's imagination get away with one, one can also conclude that the temple must have been built in 1133 and 1134 A.D., before the shifting of the capital to Cuttack in 1135 A.D., as with the shift of the capital, the incentive to construct temples in remote parts of the kingdom would have been less

There is nothing very important about the architechture of the temple Except the 'Garbha-Griha Vimana, the gopuras are definitely of a later origin and even show signs of Muslim style of architecture. The front is drab and colourless. The temple has pillared mantapas. The pillars are made of exquisite granite and the finish and polish are still a wonder. Very delicate and beautiful carvings of stone are found on these. But one sees only the richness and detail of a sophisticated artist, rather than the elegance and grace of a free and untrammelled artist. In literature, one hears of the Nārikela-Paka of Naishadha, and the Drāksha-Paka of a Kalidasa. The former follows strictly all the prescribed rules of Grammar. The prosody is faultless and the richness of learning and scholarship leaves one replete; but in the latter, occasional lapses from rule may occur here & there, but one feels the throb of a free and pulsating artist. The former is full, stately, and correct; the latter, more human, thrilling, and exciting. The former is a cultivated genius; the latter is a born one though slightly erratic. One sees this difference in the field of sculpture also, in the heavy, and ornate sculptures of Srikurmam, with their studied beauty and devotion to detail, and in the free & easy sculptures of the Pallavas and Vishnukundins. This is also symptomatic of the age, viz. The 12th of 13th centuries. when in all fields of art, people were beginning to have set ideals and notions. It was an age of set critics and not of free poets.

The epigraphy of the temple is of very great historical value. As stated already, this temple palaeography, with fragments from Simhachalam temple is the only source of the history of the kings and peoples of Kalinga from the 12th to 15th centuries. The Sri Kurmam inscriptions also throw a flood of light on that great Madhwa Teacher Sri Narahari Tirtha, whose debut into the political and religious history of Kalinga is not settled fully as yet. We can trace on the walls of Sri Kurmam, the lives and careers of each of the later Ganga kings, from Anantavarma Chodaganga to Bhanudeva IV 1424—1434 A. D., and it is in this that the importance of the temple lies.

One important inscription of Sri Kurmam has led to a controversy over the authenticity of the authorship of Telugu Bharatam, which is attributed to that great poet Nannayya Bhatta, who was the court-poet of the Chalukyan king Raja Raja Narendra. A prince of the Eastern Chalurkyan line, by name Vijayaditya, belonging to another collateral branch of the royal line, has left an enigmatic inscription in Sri Kurmam in 1273 A. D. as follows :—

"Sri Raja Raja nṛipathihi, Pravisāla-kīrthihi,
yas-sūribhis-saha, kila, Smritijālasaram,
Andhrī-chakāra vara Bhārata vamsa. vrittam"
Up. Ind. Vol. p. 31.

The inscription as it stands, would read that Rajarajanripathi, was the person who translated Bharatam, into Andhri. (Incidentally it is interesting to note that as late as the 13th century, Telugu language went by the name of Andhri.) We know, of course, that Nannayya Bhatta, the court-poet of Raja Raja Narendra, did the Telugu translation. The above inscription is hardly two centuries later than the time of Raja Raja Narendra, and hence it cannot be dismissed off-hand as spurious. Whether the relationship between Raja Raja Narendra and Nannayya Bhatta, was like the relationship, between Harsha and Bana, or in any other way, we do not know. One way of interpreting the phrase "Andhrī chakara", would be to read it as, that he caused the translation to be produced *i.e.* of interpreting the verb 'chakāra', in a casual way as "చేయించారు" instead of "చేసినారు". This would be straining a plain grammar, to suit a preconceived theory. The inscription remains an enigma, and has to be so until fresh evidence is unearthed.

The inscriptions of Srikurmam also throw considerable light on the teachings of Sri Narahari Tirtha, a disciple of Madhwacharya, in Kalinga. From these inscriptions of Srikurmam, we learn that Narahari Tirtha, was the disciple of Ananda Tirtha, who in turn was the disciple of Purushothama Mahā Tirtha, and that he lived and preached the Madhwa faith in Kalinga between 1264 A. D. and 1294 A.D. In his purvā-srama, Narahari Tirtha was known as Syama Sastry and he was born in one of the ministerial families of Kalinga. From one of the Srikurmam inscriptions, we learn that he was well-versed in statecraft as well as in military science. At a very early age, he became an accredited authority on the Adwaita system of philosophy of Ādi Sankara. There was another Adwaitic scholar, Sobhana Bhatta, whom Syama Sastry defeated in debate, and the latter became an apostolic successor of the Acharya under the name of Padmanabha Tīrtha. Sri Madhwa Acharya, the founder of the Dwaita school of philosophy was born in 1238 A. D. and during his tour he came to Kalinga. There Syama Sastry challenged him to a debate, which lasted for several days and at the end of which he was worsted. He then got himself initiated into the Madhwa system at the hands of the great teacher, and came to be known as Sri Narahari Tīrtha, and accompanied the Madhwacharya to Udipi.

Very soon after this, Narahari Tirtha was commissioned to go once more to Kalinga to be its ruler, and to fetch the images of Rama and Sita which were lying neglected in the treasury of the Ganga kings. Tradition asserts that as soon as Narahari Tirtha entered the Kalinga kingdom, and was sitting in meditation on the banks of Langulini river, the royal elephant, which had been set free with a garland, to select a regent for the boy prince, came and selected Narahari Tirtha. He accepted the post and at the end of his twelve year period of regency, obtained the two idols and went away. These two idols are still preserved in the Uttaradi Mutt and are the chief objects of worship there.

Srikurmam inscriptions of Narahari Tirtha, are between the years 1264 A.D. and 1294 A.D. The last of the inscriptions, which can be correctly put down to the date 3rd January 1294


mentions that Sri Narahari Tirtha, installed in the local Vaishnava temple, the images of Sita, Rama and Lakshmana. These idols are very beautifully carved and are objects of worship even today. This inscription actually mentions that Narahari, the disciple of Ananda, set up the idols of Srī Rāmanātha, Seethaparameswari, and Sree Lakshmanadēvara, in Srikurmam and endowed towards the cost of the flowers and sandal needed for the worship of the deities, in Srikurmanatha's treasury, 51 Ganda mādas, 16 Kalasapanās and other utensils and also 19 sarees. Sri Narahari Tirtha was flourishing mostly during the reigns of Bhānudeva I (1264 A.D. —1278 A.D.) and of his son Nrisimha II (1278 A.D.—1305 A.D.). One inscription states that the village of Khonna (modern Korni village) was granted to 15 Vaishnavite Brahmins by the order of Naraharimuni, the protege of King Bhanudeva. Another of Saka 1186 (1246 A.D.) states that Narahari Tirtha, granted to Sreekurmánatha, certain valuable gifts, both for his own punya, and for the happy delivery of Dēvaki Devi. Another of Saka 1204 (1282 A.D.) states, that Narahari Tirtha was employed as a Mandalika (or provincial governor) and that in his presence, certain gifts were made to Sreekurmanatha and this inscription is dated in the 7th 'ankā' or 5th actual regnal year of King Nrisimha II.

It is clear from the Sri Kurmam inscriptions that Narasimha mahamuni reached Kalinga before 1152 Saka (1230 A. D.) during the regin of Ananga Bhimadeva III and converted the king and people to his faith. As a result of this conversion, we find that most of the kings were Vaishnavites and made gifts to Vaishnavite Brahmins. It is also interesting to note that the kings came hereafter to be called as Nrisimhadeva or Bhanudeva, which are both Vaishnava names. This complete change from Saivism to Vaishnavism was due to Narahari Tirtha, Vasudeva yati, Vasudeva Bharati etc.. The work of revival in spiritual ideals, done by Ramanuja in South India, came to be done by these Madhvacharyas in Kalinga, and Kalinga owes much to them.

The Sri Kurmam inscriptions give us also, by the variety of the technical terms used therein, an idea of the polity and administration of the kingdom. The emperor was called महाराजाधिराजा and had absolute powers subject only to the over ruling doctrines of the Dharma Sastras. The empire was divided into महामण्डला and ruled by महाराणक or महामण्डलिका This was subdivided into a मण्डल ruled by a राणक or मण्डलिका. These were again subdivided into a number of विषया or नाडु or भोगा (a district) under a विषयपति. These were divided into a number of ग्रामा or villages which had a number of 'Pallis' or hamlets, each under a ग्रामिका, village head. In addition there were नगरा's under separate heads. We learn of a number of 'nadus' as for e.g. Chodanadu (modern Chodavaram Taluk) Bobbili Varadarapu Vishayam (modern Bobbili Taluk), Rūpavartani (modern Tekkali), Potnuru (modern Vizianagaram town), Vōmkarabhōga and Prakkinadu (modern Cheepurupalli). In addition, we also hear of the following public officers of the state. साहिनी (military officer), दण्डनायका (magistrate), गुडिशानि (a temple maid), लवणकराधिकारि (a salt tax officer), प्रधानि (minister), मूलबन्धारसुन मुद्रहस्त (controller of the reserve seals), राचपदिहस्त (controller of Royal measures), ब्रह्मंमारायाण्डु (a Brahmin with powers of a king), शासनकुड्ड (an inscriber of royal orders), रड्डाडि (head of a village from which came the word Reddy), सेनाधिपाग्रेशारि (Commander-in-Chief), सेनापति (head of an army), गजसाहनि (leader of the




Vimana over garbha griha medieval architecture Chola Type




A front view of the temple, The architecture is decidedly modern




Another view of the temple front—one would hardly suspect that this is the front of a temple.



An inner shrine



A pillared mantapa-see the elaborate and intricate design in the granite pillar.



One of the innumerable inscriptions on the pillars-13th century Telugu script



A stone sculpture of a Yali in the temple

elephant forces), महादण्डवासि (Inspector general of police) etc. etc.. These we learn from a careful reading and sifting of Sreekurmam inscriptions and these show that the administration was a highly centralised and beaureaucratic one, with different departments. Modern proto-ganists of regional languages, who are in search of terms in local languages, for the English Equivalents, may usefully spend sometime in Sreekurmam where they will learn many more things than are dreamt of in our modern administration.

We can study usefully the Sri Kurmam inscriptions so far as the political history of Kalinga is concerned. One inscription of Saka 1071 states that it corresponds to the 4th regnal year of the king Anantavarma Madhukāmārnava Devara, and that the king's Commander-in-Chief, Kuppana Sāhini, made a gift to the temple. That would give S. 1068 as the date of the king, who is otherwise known as Kāmārnava VII. His successor was Rāghava, and two inscriptions in Saka 1084, belonging to the 6th actual regnal year of the king, mention the grant of 5 mādas (gold coin) for an अखण्ड दीप to God Sri Kurmeswara on the occasion of a solar eclipse. We can determine Raghava's year from this. His successor was Raja Raja II, and a Sri Kurmam inscription in S. 1104, corresponding to the 14th ankā or 12th actual year of the king, stating that a certain Māmkama Nāyakurālu, endowed Sri Kurmeswara with 5 madas, helps us to determine his age. His successor was Aniyanka Bhima, and though no inscription of this king is found, that of his successor Raja Raja III found in the Sri Kurmam temple, tells us that the first year of Raja Raja's reign fell in S. 1120 and we can conclude that Aniyanka Bhima reigned till then. His successor was Ananga Bhima who was a valiant king. He was succeeded by Narasimha I, and there are 12 inscriptions of his in the temple. One of them states that Saka 1176 corresponds to the king's reigning anka year 19, or in other words his accession took place in Saka 1160. It is interesting to find in another inscription that a certain Bhāgalla Dēvi, endowed for punya an अखण्ड दीप, to Sri Kurmeswara and that she was the daughter of Ajjakesava Deva of Ceylon. At that time Sri Kurmam was perhaps well known even in Ceylon. He was succeeded by Bhanudeva I who in turn was succeeded by Nirisimhadeva II and it is during the reign of the latter two that Sri Narahari Tirtha reigned in Kalinga. They were succeeded by Bhanudeva II who had several titles like Dēvādideva. Purushottamadeva, Jagannathadeva etc., Nrisimhadeva III, succeeded him and a full account of his reign is found in the Sri Kurmam inscriptions. He had queens by name Gangadevi or Gangambika and Kommidevi, who had a daughter by name Sitadevi. His son Bhanudeva III presented the images of Nrisimha and Gangamba, holding lamps to Sri Kurmanatha. An inscripition of Saka 1263, records the gifts by Nārāyana Dalapāthi (Head of cavalry) of 12 gold Nishkas for Dhūpam to the swami. Since this is equated, in the inscription, to the 18th anka or 15th regnal year of प्रताप श्री वीर नर नरसिंहदेव, we can arrive at the year of Narasimha III. After him came Bhanudeva III, Narasimha IV, and Bhanudeva IV in order of succession. The last named was the last of Ganga kings and after him, his minister Kapilendra founded the Surya Vamsa Dynasty, after usurping the throne, and thus Kalinga which was ruled from 5th to 15th century A. D. is for 1000 years in an unbroken line, passed on to the

Gajapathi kings of Orissa, As a matter of fact a Sri Kurmam inscription itself reveals that Saka 1382 corresponds to Kapileswaradeva's 32nd anka year. Thus Sri Kurmam maps on its walls the history of the later Gangas, and putting these inscriptions together, and collating them, we arrive at the following genalogy and chronology of the Later Ganga kings.

Sri Kurmam is thus a very valuable temple being the only source book for a history of the later Gangas. The place is also a sacred one and attracts pilgrims from all over India even now. It is unfortunate that those inscribed pillars are not properly protected. The temple also does not attract as many visitors as it should.

GENEALOGY OF LATER GANGA KINGS

ANANTAVARMA CHODAGANGADEVA

(Builder of Sri Kurmam Temple)

A D. 1076-1150

(By wife Kasturikāmodini)
Kamarnava VII
A.D. 1147-1153
(He ruled along with Anantavarma for some years)

(By wife Indirādevi)
Raghava
A.D. 1156-1170

(By wife chandralekha)
Raja Raja II
A.D. 1170-1194

Aniyanka Bhima
A.D. 1194-1198

Raja Raja III A. D. 1198-1211
Ananga Bhima A. D. 1221-1245
Nrisimhadeva I A. D. 1245-1264
Bhanudeva I A. D. 1264-1279
Nrisimhadeva II A. D. 1279-1306
Bhanudeva II A. D. 1306-1327
Nrisimhadeva III A. D. 1327-1353
Bhanudeva III A. D. 1353-1378
Nrisimhadeva IV A. D. 1378-1424
Bhanudeva IV A. D. 1424-1434.

SRI RAMANA AND ARUNACHALA

By

G. V. SUBBARAMAYA, M.A. (Hons.)

Lecturer V. R College, Nellore

The relationship between Sri Ramana and Arunachala is a grand mystery. To view it from our level ascribing an individuality to both, it was surely antenatal and supramundane. In terms of human relationship, it was that of son and father. That is why Kavyakantha Ganapati Muni has described Sri Ramana as the human incarnation of God Skanda, the Son of the Supreme Lord Siva.

It is commonly supposed that Sri Ramana heard the *first* mention of ARUNACHALA from a relative who just returned from Tiruvannamalai to Madura, and that the hearing of the name sent a thrill through Sri Ramana's veins. Sri Bhagavan himself told this writer that this version was somewhat erroneous. Even from childhood, he had been hearing the Sanskrit verse that "the mere remembrance of ARUNACHALA confers Mukti (salvation)." But he had no definite notion of what ARUNACHALA meant. He had a vague idea that ARUNACHALA might be some holiest form of God Almighty. When his relative casually said that he returned from Arunachala, the very thought that a mortal could come from that Supreme Being was to him a thrilling revelation. When the visitor further explained that 'Arunachala' was only Tiruvannamalai which the boy had already known as the name of a place, it had the effect of an anticlimax. It was like a fall from the sublime to the ludicrous, and the thrill at once subsided.

With the death-like trance which instantly snapped the thread of the ego and gave him Self-Realisation, there arose in the person of Sri Ramana an unaccountable pang which grew in time till it became unbearable agony. It created an aversion in him to his school-lessons and other routine activities. It inclined him to study the lives of saints, to visit the temple of Meenakshi near by and pray for Divine Grace and to sit still in Samadhi (Self-absorption) every now and then. Thus it transformed the nature of the boy Ramana completely and it finally disappeared only when he entered the *sanctum sanctorum* of the great shrine at Tiruvannamalai and beheld the 'Lingam' of Arunachala.

తెలుగువారికి తమవారియెడల నభిమానము తక్కువ. వారికి పెరటిచెట్టు మందు గాదు. ప్రాచీనకాలముననుశ్లోకాబోలు. ఆపస్తంబుడాది భవభూతి పండితరాయల వరకు ఆంధ్రవిద్వాంసులు పరదేశములందే తమపాండిత్య ప్రభావమును ప్రకాశింపచేసిరి. అట్లు ఈకాలమున పెనర్పిన తెలుగువారు శ్రీ మహామహోపాధ్యాయ తాతాసుబ్బారాయ శాస్త్రులవారు. శ్రీ పిసుపాటి చిదంబరశాస్త్రులవారు.

పద్మపురాణమును శ్రీ చిదంబర శాస్త్రులవారు తెలిగించిరేకాని ప్రకటించలేదు. వారి తమ్ములు ఆ యుద్యమమును బూని యిప్పటికి రెండు సంపుటములఁ బ్రకటించినారు. శ్రీవారి యసదృశ వాగ్ధారా విజృంభణ విశేషముల వారిశతావధానములద్వారా పరిచయముకల తెనుగు లోకమునకు మేము చూప యత్నించుట "దివసకర నీరాజనవిధి" యగును. వారి తమ్ములు రచించిన యీ క్రింది పద్యములు వారి విషయమున సనవద్యములుగా నున్నవి.

ఆంధ్ర పద్మపురాణ ప్రశంస

పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి

సీ॥ సంస్కృతాంధ్రములందు సవిమర్శ సాహిత్య
మార్జించి ప్రకటించి యశము నించె
పాపాపహంబైన శ్రీపాదుకాదీక్ష
చేకొని తేజంబుచేత మించె
పాణిని గౌతమబాదరాయణ శాస్త్ర
పాండిత్యమునఁ బేరు పాదుకొలిపె
శతసహస్రము లష్టశతవధానములందు
నవనవోన్మేష ధీజవము నెఱపె।

గీ॥ నేమహామహుఁడీవిధి దీమహత్త్వ
పావనత్వవిపశ్చిత్త్వ భాసురుండొ।
యతఁడు మాపూర్వపుణ్యంబు కతనమాకు
భ్రాత యయ్యె చిదంబర ప్రాజ్ఞమౌళి ॥ ౧ ॥

సీ॥ వ్యాసమౌనీంద్రకృతాష్టాదశపురాణ
సంహితాద్యంబు విజ్ఞానదంబు
పద్మకల్పోదంత పారిజాతవనంబు
మాధవహృదయంబు మంజులంబు
కల్పమహాకల్పగాధాది బహుళంబు
విశ్వలోక చరిత్ర విస్తృతంబు
శ్రీహరిపారమ్య వాహినీపూతంబు
పద్మపురాణంబు భవ్యదంబు

గీ॥ దానిఁ దెనుఁగుపద్యాలలోఁ దేనెసోన
గురియ రచియించి శ్రీ చిదంబరకవీంద్రుఁ
డతులమహిమాన్వితుండు విద్యాధనుండు
విశ్వనాథున కర్పించి వెడలె దివికి ॥ ౨ ॥

సీ॥ ఎగుడుదిగుడుబాట యెగిరిపోయెడిమాట
యాంధ్ర పద్మపురాణమందు లేదు।
ఎగఁదీత దిగఁదీత వెగటుమాటలమోత
యాంధ్ర పద్మపురాణమందు లేదు।
అతుకు బొతుకు క్రోవ యలవరింపని త్రోవ
యాంధ్ర పద్మపురాణమందు లేదు।
అవకతవక తీర్పు నాకలింపని మార్పు
నాంధ్ర పద్మపురాణమందు లేదు॥

గీ॥ ఆంధ్రభారత భాగవతాదులట్లు
రచనమందును బురుషార్థ వచనమందు
ఆంధ్రపద్మపురాణంబు ననుపమంబు
దానిఁ బఠియించువారలు ధన్యతములు ॥ 3 ॥

సీ॥ తీర్థసార్థము లుండి దివ్యమంత్రము లుండి
క్షేత్రరాజము లుండి క్షేమ ముండి।
ధర్మశాస్త్రము లుండి దర్శనార్థము లుండి
వేదవైభవ ముండి విద్య యుండి।
మన్వంతరము లుండి మౌనివృత్తము లుండి
సర్గకల్పము లుండి సత్య ముండి।
రాజ్యతంత్రము లుండి రాజవంశము లుండి
యవతారకథ లుండి యఖిల ముండి॥

గీ॥ శ్రీచిదంబరకవిచంద్రసృష్టమైన
యాంధ్ర పద్మపురాణంపుటమరతరువు
వెలసె నీనాఁట నేటికి వినియు కనియు
కలిమి గలవారు దీనిని నిలుపవలయు ॥ ४ ॥

గీ॥ సౌకుమార్య మాధుర్య ప్రసాద సహిత
లను గుణంబులఁ బొదలిన యతులమణులు
వాణి యొయ్యారములఁదరముల వఱలుమణులు
ఆంధ్రిమెడలోని హారంపుటలరుమణులు
సూర్యచంద్రులఁ బురుడించు సొగసుమణులు
హృదయ మాలిన్యపర్వత హీరమణులు
చిత్తదీపిక వెలిగించు చిత్రమణులు
ముగితి ముత్తైదుఁ గయిసేయు మురువుమణులు
ప్రాతపల్కుల మెఱయించు పూతమణులు
విశ్వనాథుని తొడవుల వెలుగుమణులు
విష్ణుహృదయంబు వివరించు విజ్ఞమణులు
బాదరాయణు తలఁపులఁ బలుకుమణులు
శ్రీ చిదంబరకవిచంద్ర ప్రసిద్ధమణులు
ఆంధ్ర పద్మపురాణ రత్నాకరంపు
మణులు సానలఁ దీరిన మణులు మణులు
మణులు మణులో హెూ ! యో హెూహెూ ! మణులు
మణులు ॥

పద్మపురాణము విష్ణుహృదయమే యని పెద్దలు చెప్పినారు. కృతికర్త శ్రీ చిదంబరుడు, కృతిపతి శ్రీ కాశీవిశ్వేశ్వరుడు ప్రకటయిత పిశుపాటి విశ్వేశ్వరుడు. ఇట్టి గుణ సంయోగ మెందు గల్గును ?

ఈ కవితామృతము ఆంధ్రజనులు తనవి తీర గ్రోలెదరుగాక !

2. గజపతులనాటి గాథలు

రచయిత: బులుసు వేంకటరమణయ్యగారు, పబ్లిషర్సు. బుక్ మన్స్ - మద్రాసు - 7.

గజపతులనగా మన విజయనగరము గజపతులే, విజయరామ గజపతి అనంద గజపతులు వెలసిననాటి గాథావిశేషములను రచనలో సిద్ధహస్తులైన బులుసు వేంకటరమణయ్యగారు మనకన్నులకు ఈ గ్రంథములో చూపించినారు. తినతినను తీపిగానున్నట్లు ఈగాథ లున్నవి. ఇదివరకే ఇవి వేఱుచోట్ల ప్రచురితములైనను అన్నీ కలిపి అచ్చువేయడంవల్ల ఆనాటి విజయనగర సంస్థానము దృగ్గోచరమగుచున్నది. రెండోభాగముకోసము తహతహపడుచున్నాము.

నృసింహ సిద్ధాంతగణితము — వెల 4-8-0
నృసింహ శ్రీపతి — వెల 4-8-0

ప్రకాశకులు: కొమాండూరు పార్థసారది అయ్యంగారు, రంగనాయకపేట, నెల్లూరు. జ్యోతిశ్శాస్త్రమున నున్నవి మూడు కాండలు. వానిలో సిద్ధాంతము (Astronomy) ముహూర్త జాతక భాగములకు పునాది. మనప్రాచీనులు సూర్యసిద్ధాంతము ననుక్రమించి గ్రహస్థితుల గుణించుచున్నారు. కాని ఇటీవల దృక్సిద్ధాంత గణితముకూడ ప్రబల మగుచున్నది. భాస్కరులుకూడ గణితస్థితిని ప్రత్యక్షమునకు సరిచూచుట మంచిదనినట్లు తెలియుచున్నది. ఈ గణితముల నూర్జితపరచి శ్రీ కొమాండూరు నరసింహాచార్యులవారు సులభమార్గమున గ్రహస్థితుల నిర్ణయించు పద్ధతిని "సిద్ధాంతగణితము"న జూపిరి. అది ఎక్కువగా సంస్కృతభాషయందుండుటచే దానిని వారి కుమారులగు నీప్రకాశకులు తెనుగున విపులీకరించి సంస్కృత పరిచయములేని జ్యోతిశ్శాస్త్ర సాధకుల కందుబాటులో నుండునట్లు చేసిరి. అమూల్యమైన గ్రహస్థితి సాధనము యీగ్రంథముద్వారా నిష్కృష్టముగ లభించుననుటలో సందేహము లేదు.

మనలో "జాతక" భాగమున ఫలముల చెప్పుట కనేక మార్గములు గలవు. జైమినీయ పద్ధతి, పారాశరపద్ధతి, వరాహమిహిరపద్ధతి ; దీనికితోడు శ్రీపతి పద్ధతికూడ ప్రశంసనీయముగనే యున్నది. ఆ "శ్రీపతి" పద్ధతిని అచార్యులవా రవలంబించి వ్యాఖ్యానముతో సులభగమ్యముగ రచించిరి. కాని అదియు నెక్కువగ సంస్కృతమందే కలదు గావున దాని ప్రచార బాహుళ్యమునకు సంకల్పించి ఈ ప్రకాశకులు "నృసింహ శ్రీపతి"ని వెలువరించి యున్నారు. ఇందు పార్యాంశములు సులభమైన తెనుగున విస్పష్టముగ నున్నవి.

ఈ రెండు గ్రంథములును జ్యోతిశ్శాస్త్ర వేత్తల కమూల్య సహాయ్యము నొనర్చు ననుటకు సందేహము లేదు.

"తావ ద్రాగాదయః స్తేనాః, తావ త్కారాగృహమ్ గృహమ్
తావ న్మోహోఽంఘ్రినిగళో, యావ త్కృష్ణ న తే జనాః"

భాగవతము - దశమస్కంధము.

కృష్ణా, జనములు నీవారు కానంతవరకే వారికి రాగాదికములు దొంగలవలె నుండును ; గృహము కారాగృహమువలెఁ దోఁచును. మోహము కాలికి సంకెళ్లగును.

EDITORIAL NOTES:

జీర్ణదేవాలయ పునరుద్ధరణ ఆంధ్ర ప్రభుత్వపు ప్రణాళికలు

19-4-55 తేదీన రాజధాని నగరమగు కర్నూలునందు పత్రికావిలేఖరుల గోష్ఠియందు గౌరవనీయులగు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు క్రింది విధముగ వచించిరి.

"ఆంధ్రదేశమునందు పురాతనమగునట్టియు, ప్రసిద్ధమగునట్టియు కొన్ని దేవాలయములు, సంవత్సరముల తరబడి ఉపేక్షింపబడుటవలన శిథిలావస్థయందున్నవి. ఇందుకు నిదర్శనము అనంతపురము జిల్లాలోని లేపాక్షి ఆలయము. విశీర్ణములగు దేవాలయములను పునరుద్ధరించుట కొక ప్రణాళికను ఆలయముల ప్రాముఖ్యము ననుక్రమణికగా ప్రభుత్వము తలపెట్టినది. ఇందుకని రాబోవు మేనెల కడపటి వారములో దేవాదాయ ధర్మాదాయ పరిపాలనాశాఖ కమిషనరుగారు, డిప్యూటీ కమిషనరుగారు, అసిస్టెంటు కమిషనర్లతో నొక సమావేశము నేర్పరచి విశీర్ణదేవాలయముల ఆర్థికపరిస్థితిని గమనించి జీర్ణదేవాలయములను ఫునరుద్ధరించుటలో పౌర్వాపర్యమున ప్రాముఖ్యము నిర్ణయింపబడగలదు. అనంతరము ఈ మతసంస్థలను సక్రమముగ నిర్వహించుటకు ప్రజాసామాన్యముతో సంబంధము కల అనధికార సంస్థను నెలకొల్పుదురు.

ఇట్టి పవిత్రోద్యమమునకు తోడ్పడ ఉదారులగు ఆస్తికమహాశయు లెల్లరు భూరివిరాళముల నొసగి ఆర్థికకొఱత గలిగి జీర్ణావస్థలోనున్న పవిత్రాలయముల పరిరక్షణమునందు ప్రభుత్వమునకు చేయూత నొసగుదురని శ్రీ గౌరవనీయులగు మంత్రిమహాశయులు యాశించుచున్నారు. ఖర్చు పోను అదనము రాబడి కలిగియున్న దేవాలయములు తమ సామాన్యోపకారకనిధి (Common Good Fund) నుండి ఉచితమగు విరాళముల నొసగి యిట్టి పవిత్రకార్యమునకు తోడ్పడగలవు. ఇదిగాక, భారతప్రభుత్వపు పురాతనవస్తు తత్త్వపరిశోధక శాఖవారి యాజమాన్యమున కొన్ని యాలయములు నిర్వహింపబడుచున్నవి. ఇయ్యవి కేవలము శిల్పప్రాధాన్యము కలవి మాత్రమే, ఇట్టి శిల్పప్రాముఖ్యము, జాతీయతాప్రాశస్త్యము గల దేవాలయములలో ముఖ్యమైనది గుంటూరు జిల్లా నరసారావుపేట తాలూకాలోని చేజెర్ల దేవాలయము. భారతీయప్రభుత్వపు పురాతత్త్వశాఖవారు కూడ శిల్పప్రాశస్త్యము, చరిత్రప్రాశస్త్యము గల యిట్టి దేవాలయముల పునరుద్ధరణమునకు కొంత సాహాయ్యము చేయవచ్చును. ఆర్థికస్తోమతచే స్వయంసమృద్ధములగు దేవాలయముల పునరుద్ధరణము సులభముగ స్వీకరింప తగును.

ఈ విషయమున గడచిన రెండురోజులును గౌరవనీయులగు శ్రీ మంత్రివర్యులు కమిషనరుగారగు, శ్రీ వెంకటరెడ్డిగారితోను, డిప్యూటీ కమిషనరుగారగు శ్రీ వరప్రసాదరావుగారితోను సంప్రతింపులు జరిపిరి.

ప్రభుత్వమునకు సమర్పింపబడిన వివరములవలన ఆంధ్రదేశమున చిన్నవి, పెద్దవి కలిసి 183 దేవాలయములు 14 లక్షల 83 వేల రూపాయల ఖర్చుతో పునరుద్ధరణము చేయవలసియున్నవి. ఇందు ముఖ్యమైనవి:—

లేపాక్షి వీరభద్రస్వామి ఆలయము—పునరుద్ధరణమునకు ఖర్చు రు. 75,000 అనంతపురం జిల్లా.

మంగాపురం వేంకటేశ్వరస్వామివారి ఆలయము—చిత్తూరు జిల్లా. ఖర్చు రు. 20,000.

విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామివారి దేవాలయము - కృష్ణాజిల్లా. ఖర్చు రు. 48,000.

సింహాచలం వీరరాహ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయము—విశాఖపట్నం జిల్లా. ఖర్చు 72,000.

బల్లిపాడు మదనగోపాలస్వామి ఆలయము—తణుకు తాలూకా పశ్చిమగోదావరి జిల్లా. ఖర్చు రు. 1,28,000.

జిల్లావారీగా ఆలయముల పునరుద్ధరణము ఖర్చు యీ క్రింద నీయబడినది:

	ఆలయములు	ఖర్చు
అనంతపురం జిల్లా	14	రు. 3,60,000
చిత్తూరు జిల్లా	1	రు. 20,000
కడప జిల్లా	13	రు. 74,000
గుంటూరు జిల్లా	13	రు. 1,38,000
కర్నూలు జిల్లా	14	రు. 54,000
కృష్ణా జిల్లా	4	రు. 76,000
నెల్లూరు జిల్లా	16	రు. 1,45,000
శ్రీకాకుళం జిల్లా	8	రు. 46,000
విశాఖపట్నం జిల్లా	1	రు. 72,000
పశ్చిమ గోదావరి జిల్లా	75	రు. 3,00,000
తూర్పు గోదావరి జిల్లా	24	రు. 2,02,000
	183	

శ్రీ గౌరవనీయామాత్యులీక్రింది విధముగను పలికిరి.

జిల్లా ప్రాంతీయ సంఘములు, దేవాలయ నిర్వహణమును పర్యవేక్షించుటకు నియోగించబడినవి. ఇదివరకు ఉపయుక్తమగు పనులను నెరవేర్చుచుండెడివి. కొన్ని

కారణమువలన కొన్ని జిల్లాలలోని ప్రాంతీయ సంఘములు వాటంతటనే పోయినవి. తిరిగి ప్రభుత్వము అట్టి ప్రాంతీయ సంఘములను నియోగించును.

శ్రీ గౌరవనీయామాత్యులు యీ నెల 26, 27 తేదీలలో జీర్ణదేవాలయ పునరోద్ధరణ, దేవాలయముల సక్రమ నిర్వహణ. సక్రమముగ అర్చనా పద్ధతులను జరుపుట మున్నగు విషయములను చర్చించుటకు రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ పరిపాలనా శాఖ కమిషనరుగారు, డిప్యూటీ కమిషనరుగారు, అసిస్టెంటు కమిషనరులుతోను, ఆ యా ఆగమశాఖలందు నిపుణులగు విద్వాంసులతోను, ఒక సమావేశమును తిరుపతిలో యేర్పాటుచేయనున్నారు.

శాస్త్రపద్ధతికి అవిరుద్ధముగను, నేటియుగమునకు సరిపడునట్లు దేవాలయములు-ఒకే వర్గమునకు మాత్రమేగాక ప్రజాసామాన్యమున కందుబాటులో నుండి, ఆస్తిక్య బుద్ధి, దైవచింతన, అందరికిని కలుగ జేయునట్లు దేవాలయములు దివ్యమందిరములవలె కన్పట్టుట కనువగు మార్గములను యోచించుట దేవాలయముల యందలి అర్చనాదులను నిర్వహించుటకై అర్చకులకు—పరిపాలకులకు సన్నిహితత్త్వమును సమకూర్చు మార్గములను యోచించుట కూడ ఈ సమావేశమునందు చర్చింపబడును.

విద్వత్ పరిషత్తు

7-5-55 తేదీన శ్రీ అన్నవరం వీర వేంకట సత్యనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవ సందర్భమున శ్రీవారి యాస్థానమున విద్వత్‌మహాసభ జరుపబడెను. సభ కరుదెంచినవారిలో క్రింది వారు ముఖ్యులు.

1. శ్రీ శ్రీ శ్రీ గాయత్రీ పీఠాధిపతులు—శ్రీ విద్యాశంకర భారత స్వాములవారు, బందరు.
2. కళాప్రపూర్ణ, కవిసార్వభౌమ, మహామహోపాధ్యాయ, బ్రహ్మశ్రీ. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులవారు, ఆంధ్ర ప్రభుత్వాస్థానకవి—రాజమహేంద్రవరం.
3. బ్రహ్మశ్రీ తర్క వేదాంతాలంకార విశారద, శ్రీ కొల్లూరు సోమశేఖరశాస్త్రులుగారు.
4. బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యఘనపాఠిగారు.
5. బ్రహ్మశ్రీ పౌరాణిక పంచానన, మేడూరి అప్పల నరసింహశాస్త్రిగారు—విశాఖపట్టం.
6. బ్రహ్మశ్రీ శ్రీయుత కొండముది శ్రీరాములుగారు—అడ్వకేటు, తెనాలి.
7. బ్రహ్మశ్రీ బ్రహ్మశ్రీ ఓరుగంటి నరసింహయోగిగారు.
8. బ్రహ్మశ్రీ బులుసు అప్పన్నశాస్త్రులవారు, భట్నవిల్లి
9. బ్రహ్మశ్రీ కొంపెల్ల దక్షిణామూర్తి, తిరుపతి.
10. బ్రహ్మశ్రీ పిడపర్తి కృష్ణమూర్తి, పొడగట్లపల్లె.
11. బ్రహ్మశ్రీ వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రులుగారు పిఠాపురం.
12. ఓరుగంటి వేంకట కృష్ణయ్యగారు, బందరు.

ఇంకను అనేకమంది పండితులు, గాయకులు, కవులు, పురప్రముఖులు మహాసభ కరుదెంచిరి. మహాసభ కధ్యక్షులుగా గ్రీశ్రీశ్రీవిద్యా శంకర భారత స్వాములవారెన్నుకొనబడిరి. అనంతర మీ క్రింది తీర్మానము లేకగ్రీవముగా నామోదింపబడెను.

1. దేవాలయముల సుస్థితికి, జీర్ణోద్ధరణము, సక్రమ, పూజా విధానము, ధర్మప్రచారము, ప్రధానములు. కనుక అందుకు వలయు సర్వ ప్రయత్నములను చేయ వలయునని ఈ సభవారు ఆస్తిక మహాజనుల నందరిని హెచ్చరించుచున్నారు.
2. కామన్ గుడ్ ఫండును ఎర్పరచి జీర్ణములై యున్న శ్రీశైలాది దేవాలయముల నుద్ధరించు ప్రయత్నమును, మత ధర్మదాయముల శాఖవారు చేయుటను ఈ సభవారు ఆమోదించుచున్నారు.
3. పూజాదికము సక్రమముగా జరుగుటకు తగు రాబడి లేని దేవాలయములను ద్రవ్యవసతియున్న దేవాలయములకు అనుబద్ధములుగా జేసి పూజాదులు సక్రమముగా జరిపింప H. R. E. డిపార్టుమెంటు వారిని ఈ సభవారు కోరుచున్నారు.
4. దేవాలయములు సక్రమముగా నిర్వర్తింపబడుటకు యోగ్యత గల అర్చకాదిపరిచారకవర్గము, పర్యవేక్షక వర్గము, ధర్మకర్తృవర్గము కావలయును కనుక దీనికి ఆగమాది శాస్త్రజ్ఞాన మవసరము. కనుకను, ఆ జ్ఞాన మందఱికిని అందుబాటులో నుండవలయు కనుకను.
   - (A) ఆగమాది సకల మత గ్రంథములు నొక కేంద్రమున జేర్చి ఒక గ్రంథాలయమును నెలకొల్ప వలయుననియు, ఈ సభవారు డిపార్టుమెంటు వారిని కోరుచున్నారు.
   - (B) అముద్రితులై జీర్ణములగుచున్న యా గ మా ది శాస్త్రగ్రంథములను వ్యాఖ్యానయుతముగా దెలుగులో ప్రకటింపc జేయమని డిపార్టుమెంటువారిని యీ సభవారు కోరుచు దానికై దేవాలయముల తరపున ముద్రణ ప్రచురణ శాఖలను ఏర్పాటు చేయవలయుననియు ఈ సభవారు కోరుచున్నారు.
   - (C) డిపార్టుమెంటువారి యాదరణమున దేవాలయములకు సంబంధించిన సకలవిషయములను జనులకుc దెలియ జేయుటకు దేవాలయములతరపున "ఆరాధన" యను పత్రిక ప్రచురింపబడుటను ఈ సభవారు హర్షించుచున్నారు. ఈ యుద్య

మమును ప్రోత్సహింపవలసినదిగా అంద‌ఱు దేవాలయాధికారులను ఈ సభవారు కోరుచున్నారు.

5. అర్చకులకు స్వస్తివాచకులకు వేదపారాయణ చేయువారలకు కావలసిన పాండిత్యమును సమకూర్చుటకు డిపార్టుమెంటువారు శాఖానుగుణముగా
   (a) జిల్లాకొక విద్యాలయమును నెలకొల్పవలయును.

5. (b) సమర్థులగు పండితులచేత పాఠ్యగ్రంథములు వ్రాయించవలయును. తగు పరీక్షల నేర్పాటు చేసి వారినందరిని ఆయా పరీక్షలయం దుత్తీర్ణులు కావలయునని నిర్బంధింపవలసినదిగా ఎండౌమెంట్సువారిని కోరుచున్నారు.
   (c) అట్టి యోగ్యతలు సంపాదించినవారికే దేవాలయోద్యోగములు ఉంచవలయును, ఈయవలయుననియు యీ సభవారు ఎండౌమెంట్సువారిని కోరుచున్నాము.

6. (a) పవిత్రదేవాలయములు చరిత్రాత్మకములై అనేక భక్తజనులు వచ్చి దర్శనాదికములచే తరించుటయు, తద్వారా దేవాలయములకు మిక్కిలి ధనాదాయము వచ్చుటయు జరుగుచున్నది. పూర్వము పండితులు, భక్తులు, గాయకులు చేసిన భగవన్మహత్త్వప్రచారమే ఈ పూర్వోక్త వైభవమునకు ముఖ్యహేతువు. కనుక శాస్త్రపండితులను, కవులను, ఉపన్యాసకులను, గాయకులను, హరికథకులను, దేవాలయములవలన జీవనభృతి నిచ్చి పోషించి వారి ద్వారా భగవన్మహత్త్వమును ప్రచారము చేయించి యిప్పుడు ప్రబలుచున్న అజ్ఞాన విప్లవములనెదుర్కొని, నైతికముగను, ధర్మబద్ధముగను, ప్రజాసముదాయమునకు వైజ్ఞానిక తేజమును ప్రసాదించి భారత సంస్కృతీ సంప్రదాయములను నిలబెట్టుటకున్ను డిపార్టుమెంటు వారిని కోరుచున్నారు.
   (b) దీనికిగాను విద్వాంసులను ఒక కేంద్రసమితిగా నేర్పరచి, ఆసమితి ద్వారా విద్వత్పరీక్షలను యేర్పాటుచేసి, అట్టి పరీక్షలలో నుత్తీర్ణులైన వారినే దేవాలయములు ప్రోత్సహింపవలెనని డిపార్టుమెంటువారిని కోరుచున్నారు.
   (c) జీతముమీద నియమింపబడే అర్చకులకు వీలయినంత హెచ్చు జీతముల నిచ్చి వారిని ప్రోత్సహింపవలసినదిగా డిపార్టుమెంటువారిని ఈసభవారు కోరుచున్నారు.

7. దేశములో గలపండితులెల్ల ముఖ్యపట్టణములలో తాలూకాలలో ధర్మప్రచారకులుగా నేర్పాటు వలయుననియు, వారికి ఖర్చులు తగిన సత్కారము, Common Good Fund ద్వారా ఇప్పించవలయునని డిపార్టుమెంటువారిని ఈసభవారు కోరుచున్నారు.

8. మతాదరము తగ్గిపోవుచున్నది కనుక సాధ్యమగు చోట్లనెల్ల దేవాలయములందు (a) వేదపారాయణవార్లు, పౌరాణికులు, ప్రచారకులు, విధిగా నుద్యోగివర్గములో నుండవలయుననియు, యిట్టివారిని తయారుచేయుటకు సెంట్రల్ ప్రయివేటుగు స్కూళ్ళు ఏర్పాటు చేయవలయునని ఈ సభవారు కోరుచున్నారు.

9. పై నిర్ణయములు సక్రమముగా నిర్వహింపబడుటకు గాను మూడు నెలల కొకసారి ఈ సభను యేదో యొక ప్రదేశములో ఏర్పాటుచేయుటకు ఈ సభవారు తీర్మానించడమైనది

10 ఈ తీర్మానములను అధికారులకు పంపవలసినదిగా అధ్యక్షులను అభ్యర్థించడమైనది.

బౌద్ధసంస్కృతీశేషములు

ఆంధ్రదేశమునందు నాగార్జునకొండ, అమరావతి, ఘంటశాల—ఈ ప్రదేశములందే గాక ఈ క్రింది ప్రదేశములందు గూడ బౌద్ధ చిహ్న విశేషములుగల చిన్న గుట్టలు తలవు.

1. ఔదుమ్రు-రాజోలు తాలూకా, తూర్పు గోదావరి జిల్లా.
2. కన్వరం - రాజమంధ్రీ తాలూకా.
3. కొడవలి - పిఠాపురం తాలూకా.
4. గుంటుపల్లి - పశ్చిమ గోదావరి జిల్లా.
5. భట్టిప్రోలు - రేపల్లె తాలూకా.
6. మంచికల్లు - పల్నాడు తాలూకా.
7. బూడివాడ - కృష్ణా జిల్లా.
8. బుమ్మడిదుమ్రు-జగ్గయ్యపేట: నందిగామ తాలూకా.
9. శాలిహుండం - శ్రీకాకుళం జిల్లా.
10. కొత్తూరు - యలమంచిలి తాలూకా.
11. రామతీర్థం-విజయనగరం తాలూకా.
12. నంకరాం - అనకాపల్లి తాలూకా.

అని విశాఖపట్నం దక్షిణమండలపు పురావస్తుతత్త్వశాఖాధ్యక్షులగు శ్రీ ఎ. యస్. గాద్రే, యమ్. ఏ. వారు వ్రాయుచున్నారు.


శ్రీ కామకోటిస్వాములవారి యాదేశములు

ఇపుడిపుడు శ్రీకామకోటి పీఠాధిపతులగు శ్రీచంద్రశేఖ రేంద్రసరస్వతీస్వాములవారు హిందూజనసామాన్యమున కును ముఖ్యముగఁ బరమాస్తికజనములకును నిశ్శ్రేయస సాధనముగఁ గొన్నిమైహికకృత్యములను ఆవశ్యముగఁ జేయవలయునవానిని ఆదేశించుచున్నారు; పత్రికలయందుఁ బ్రచురింపఁబడుచునున్నవి. ఐహికజీవితమునఁ గర్తవ్య తావిమూఢజనమునకు గురువులయాదేశముకాక వేరొక చుక్కాని కన్పట్టదు. 'శిష్య స్తే ఽహం, శాధి మాం త్వాం ప్రపన్నమ్' అన్నతర్వాతనే అర్జునునికి శ్రీకృష్ణుఁడు ఆచార్యత్వమును వహించి 'మా మేకం శరణం వ్రజ' అని చెప్పియున్నాఁడు. శ్రీవార లంతకన్నను కృపాళు వులై తప్పుత్రోవలఁ బోవుచున్న తమశిష్యబృందమునందు పుత్రవాత్సల్యము నుంచి ఉత్తమమార్గములఁ జూపుట ద్వారా కుమార్గవిముఖులఁ గావించుచున్నారు. ఇది యాస్తికజనముల కనేకవిధముల సహాయకారిగా నున్న దనుట నిస్సంశయము. శ్రీశృంగేరిపెద్దస్వాములు దేహ త్యాగము చేసిన యనంతరము జగద్గురుత్వము శ్రీవారి యందె సార్థకమై యున్న దనుటకు వేరు ప్రమాణము అక్కర లేదు.

ఇటీవల సనాతనధర్మవ్యాప్తికి ద్రవ్యము దుర్లభము కాఁబోవుచున్నదనియును పూర్వము మతప్రచారకులగు బ్రాహ్మణ, సన్న్యాసజనములఁ బోషించుచుండిన మహా రాజులకు రాజ్యములు పోయిన కారణమున వా రట్లు చేయ నిఁకమీదట నశక్తులై యుందు రనియు జమీందారీ లనుగూడ గవర్నమెంటువారు రిజ్యూము చేసినకారణ మున నామూలముగ ధర్మవ్యాప్తికిలభించుచుండిన ఆదా యముకూడ కరవై పోఁగలదనియు అంతేకాక ఇఁకమీద భూస్వామ్యమునుగురించి యేర్పడఁబోవు చట్టముల ప్రణాళికలను దిలకింపఁగా ధనికులగు భూస్వామివర్గము గూడ నిఁక యుండఁబోవదు గనుక సాధనికుల నిపుడే సనాతనధర్మాచరణప్రచారకనిధుల నేర్పరచవలసినదిగా శ్రీవారు హెచ్చరించియున్నారు.

ఆస్తికజనమునకు ధర్మవిషయమున నధీతిబోధాచరణ ప్రసంగము లట్లే వేదఋక్బ్రాహ్మణోపనిషత్ సంరక్షణ మును ఆవశ్యకమైయున్నది. అనఁగా కేవలము ప్రమాణ గ్రంథసంరక్షణమున కుపలక్షణముగ ననుచున్నాము. ఆగమాది సకలమత వాఙ్మయమును బరిరక్షింపఁబడ వలసినదే. ఎన్నో ప్రమాణగ్రంథములు తాటాకుగ్రంథ ములలోనున్నవి. ఆ గ్రంథములఁ జూచువారు లేరు. పురుగులపాలైపోవుచున్నవి. వాని నుద్ధరించుట ఆస్తిక జనుల ప్రథమ కర్తవ్యము. వాని నొకచోటఁ జేర్చి కేంద్ర గ్రంథాలయము నేర్పరచుట శ్రేష్ఠము ఈ విషయమునే అన్నవరమున నిటీవల జరిగిన విద్వత్పరిషత్తువారును ఆలోచించి తీర్మానము నొకదానిని చేసియున్నారు. దానిని వేరొకచోటఁ బ్రచురించి యున్నాము. సమర్థులగు పండితు లున్నను గ్రంథములు లేకపోయినయెడల వారు చేయ గలుగునది యుండదు. సంప్రదాయజ్ఞులగు పండితులు ద్రవ్యాభావముచేత ముద్రితములైన గ్రంథములనే గొనలే కున్నారు. వారి భారమును వహించలేరనుట ఎల్లరెరిగిన విషయమే. కనుక మామనవి దేవాలయముల యధికా రులు దాతలగు నితరాస్తికజనములు ఆంధ్రదేశమున కేంద్ర మతగ్రంథాలయమును నెలకొల్పవలెనని,

ఇట్టి గ్రంథాలయమునకు సుమారు పదివేలరూపా యలు ప్రదేశముకొఱకు, భవనమునకు ముప్పదివేల రూపాయలు, గ్రంథములకు ముప్పదివేల రూప్యములు, సంవత్సరమున కయిదువేల రూప్యముల రికరింగు కర్చులు కావలసియుండును. ఈ మొత్తమును తలచు కొన్నచో నుదారులగు శ్రీ సింహాచలదేవాలయ ధర్మకర్తలు శ్రీ విజయరామ గజపతిరాజులుంగారుకాని శ్రీ యన్నవర దేవాలయ ధర్మకర్తలు రాజా శ్రీ ఇనుగంటి గోపాలరాయనిం గారుకాని ఒక్కరే సమకూర్చగలరు. ఆంధ్రదేశ మింకను విజ్ఞానదాతలకు గొడ్డుపోలేదని దాతలెల్లరు నిరూపింతురు గాక. ఈలోపల జీర్ణగ్రంథములను మా తావున కంపి నచో మేము వానిని జాగ్రత్తపరుపఁగలము. అమూల్యము లగు గ్రంథములు పురుగులపాలగుట మేలో పండితుల కిచ్చుట మేలో చెప్పనవసరము లేదు. గ్రంథముల వ్యాప్తికిఁ దెచ్చుట వ్యాఖ్యానయుతముగఁ బరిష్కరిం పించి ముద్రితములఁ గావించుట తర్వాతిపని. మే మిది వరకే 'విష్ణుతిలక' 'తంత్రాలోక' 'త్రిపురారహస్య' 'సుప్రభేదాగమ'ము లను గ్రంథములనీ పత్రికయందుఁ బ్రచురించుచున్నాము. వలసిన ద్రవ్యము లభించినచోట ఆయా పుస్తకములను వ్యాఖ్యానముతో తెలుగున ముద్రిత ములఁ జేసి ధర్మగ్రంథమాలను నెలకొల్పు కోర్కెయు నున్నది. అది గవర్నమెంటువారి యాజ్ఞకు లోఁబడి జరుగవలసిన పని. కాని యీలోపల గ్రంథములస్వరూప నాశనము అయినచో తర్వాత చేతులు నలుపుకొనుచ కూర్చుండవలసినదే గద. ఆస్తికజనములు మా మనవి నాదరింతురని మా నమ్మకము.



ĀRĀDHANA

(A RELEGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES

FOR THE TEMPLES

BY THE TEMPLES

(in Andhra State)

"Go deep inside the temple and you will find me there"—MOTHER

PUBLICATION OFFICE:

"ĀRĀDHANA"

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administration) Department
(Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (inland)	Rs. 12/-
PER SINGLE COPY	Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign)	24 Sh.

ఆరాధన

మన్మథ　　మాసపత్రిక　　జ్యేష్ఠము

విషయసూచిక　　పుట

ĀRĀDHANA

A MONTHLY RELEGIOUS MAGAZINE, JUNE 1955

CONTENTS

ఆరాధన

సకృ దేవ ప్రపన్నాయ 'త వాస్మీ'తి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ ॥

సంపుటము ౧ | మన్మథ - జ్యేష్ఠము | సంచిక ౫

శ్రీ మోహినీకేశవస్వామి - ర్యాలి

"శ్రీః"

శ్లో॥ వేదాంతప్రతిపాదితాయ హరయే విశ్వాత్మనే విష్ణవే
శ్రీదేవీదయితాయ పంకజదృశే శేషాహిరాట్ఛాయినే
భూదారాద్యవతారపాలితజగత్పూర్ణోదరా యోల్లసత్
పాదోత్పన్నసురాపగాయ మహసే భవ్యాయ తుభ్యం నమః.

"ఆంధ్రదేశమునందలి అమూల్యదేవాలయశిల్పసంపదకు అనర్ఘరత్నము ర్యాలి మోహినీకేశవస్వామి విగ్రహము." అని గౌరవనీయులు మధ్యప్రదేశ్ గవర్నరు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యా పంతులుగారు ర్యాలి మోహినీకేశవస్వామి విగ్రహమును గురించి నుడివిన వాక్యము.

రాజమహేంద్రవరమునకు దక్షిణమున 15 మైళ్ళదూరమున నున్నదీ ర్యాలి. ఉభయగోదావరీమధ్యమున వసిష్ఠా తీరమునం దుండుటచే పావనత్వము, దేవదానవులకు అమృతమును పంచి యిచ్చుటకు మోహినీప్రాదుర్భావమునకై తపోయాగ మొనరించిన బ్రహ్మకుండ సామీప్యమున మహిమాన్వితత్వము, మోహినీ రూపమును ధరించిన శ్రీమహావిష్ణువు మోహినీరూపమున ముగ్ధుడైన శివుని పరిహసించుటకు సుదూరగమనమున శ్రమ నొందుటచే నుదుటనుండి రాలిన స్వేదబిందువు పుష్కరిణీ తీర్థముగ విలసిల్లుటచే మలాపహారకత్వము, విగ్రహము అభిముఖముగ శంఖచక్రగదాధరుడగు విష్ణురూపమున నుండి వెనుకభాగము మోహినీ రూపముగనుండుట, ఎదుట పశ్చిమాభిముఖముగ శివు డుండుట యివన్నియు యీ క్షేత్రముయొక్క విశిష్టతను తెలుపును. ఈ క్షేత్రమునందలి విగ్రహము సాలగ్రామశిలచే ననుపమానశిల్ప నైపుణ్యముచే నిర్మింపబడినది. ఇట్టి శిల్పనిర్మాణకౌశలము ఆంధ్రదేశమునందే కాదు. భారతమునందే అరుదు. ఈ క్షేత్రమునకు "ర్యాలి" అను పేరు మోహినీరూపధారియగు శ్రీమహావిష్ణువు ఫాలమునుండి స్వేదబిందువు రాలి పడి పుష్కరిణి యావిర్భవించుటచే ప్రథమమున "రాలి"గా వ్యవహరింపబడి క్రమముగ "ర్యాలి" యైనదని వాడుక. అభ్యుదయగండడని ప్రఖ్యాతుడు, చోళవంశీయుడగు చక్రవర్తి ఈ క్షేత్రమునందు ఈ విగ్రహనిర్మాణమును ఆలయనిర్మాణము నొనర్చెను.

పైన వివరించిన విషయములు—ఈక్షేత్రముయొక్క ప్రాచీనత్వము, పావనత్వము, మహిమాన్వితత్వము, ప్రాచీనాంధ్రవైదగ్ధ్యప్రాభవమును వేనోళ్ళ చాటుచున్నవి.

అభినందనమ్

శ్రీమాన్ యస్. టి. జి. వరదాచార్యులుగారు ఎమ్. ఏ. (ఆనర్సు)
ప్రిన్సిపల్, ఆంధ్రజాతీయకళాశాల, మచిలీపట్నము.

నవే తస్మి న్మహీపాలే సర్వం నవ మి వాభవత్॥ (కాళిదాస మహాకవిః.)

మహ దిద మస్మాక మాస్తికజనానాం భాగధేయం య దాస్తికవరేణ్యాః సుగృహీతనామానః అమాత్యవర్యాః శ్రీ కల్లూరి చంద్రమౌళి మహాశయాః స్వాధికారస్థ దేవాలయపునరుజ్జీవనాయ పండితసభాం కాంచన ప్రవర్తయామాసు రితి। "ఆపద్బంధుః ప్రతిజ్ఞాభంగాసహిష్ణుః, ప్రత్యక్షదైవమ్॥" ఇతి చిరా త్ప్రఖ్యాతస్య శ్రీ వేంకటాచాలాధీశితుః శ్రీనివాసస్య సన్నిధౌ ఏషా సభా ప్రవర్తనీయేతి, తత్ర చ రాజాధికృతైః, దేవాలయార్చకైశ్చ సన్నిధాతవ్య మితి చ నిర్ణయః మంత్రివరాణాం కార్యచాతుర్యం ప్రకటయతి।

అతీతస్య 'మే' మాసస్య షడ్వింశసప్తవింశదివసౌ* అవిరామేణ మంత్రివరైః సభా ప్రచలి తేతి, సర్వేఽపి సామాజికాః తత్త్వబుభుత్సూతామే వాశ్రితాః న విజీగిషుతాం నవా వైతండికత్వం ఇతి ప్రశంసాస్పదం మహత్.

ఆదౌ చ సభాధ్యక్షాః సచివోత్తమాః స్వీయోపక్రమోపన్యాసే దేవాలయభవనానాం దర్శనీయతయా రమణీయతాపాదనం, దేవతాయతనేషు ఆధ్యాత్మికవిద్యోపదేశసాధనసామగ్రీం, తత్రాపి అనితరసాధారణ్యాః భారతీయనాగరకతాయాః నిధేః సంస్కృతభాషాయాః అన్యాదృక్ప్రాధాన్యం, అర్చకానాం స్వధర్మే అర్చనావిధౌ అస్ఖలితం ప్రావీణ్యం, ప్రభుత్వాధికృతైః దేవాలయవిషయేషు తత్తద్జ్ఞానపూర్వకం సభక్తికంచ స్వీయనియోగనిర్వహణం, భక్తానాం పౌరజానపదానాం దేవాలయేషు ఔదాసీన్యవర్జం అపేక్షాబుద్ధిశ్చ, ఇత్యాదీన్ విషయా నధికృత్య సహృదయం స్వాశయం స్వైర మావిశ్చక్రుః

తత్కార్యదర్శి కల్పాః (Deputy Secretary) శ్రీవేటూరి కామేశ్వరరాయ మహోదయాః, దేవాదాయ ధర్మాదాయ పరిపాలనా శాఖాధ్యక్షాః (Commisioner, Hindu Religious and Charitable Endowments) శ్రీ వేంకటరెడ్డి మహాశయాః, తదధ్యక్షదేశ్యాః (Deputy Commisioner) శ్రీ వరప్రసాదరాయ మహోదారాశ్చ దేవాలయపరిపాలనే ఽనిశం అనుభూయమానాన్ క్లేశాన్ తత్కారణాని తత్ప్రతీకారాంశ్చ సవిస్తర ముపన్యాసిషత।

ఉపసంహారోపన్యాసే చ మంత్రివరాః సర్వేషాం సహకార మవయాచ్య సభాం సమాపయామాసుః।

శ్రీ వేంకటేశ్వర సన్నిధావివ తత్సమక్షం ప్రచలితాయాం అస్యాం పరిషద్యపి సమవేతైః సర్వైః ఆత్మదోషోద్భావన మేవ కృతం. న తు పరపరీవాదః ఇతి సర్వేపి సంతుష్టమానసా స్సమభూవన్.

వక్ష్యమాణా నిర్ణయాః ఐకకంఠ్యేన సర్వైరప్యంగీకృతాః।

1. జీర్ణాః నాతిసమృద్ధాశ్చ దేవాలయాః తదతిరిక్తానాం సాహాయ్యే నోద్ధరణీయాః.
2. హైందవమతప్రతిపాదికాయాః సంస్కృతభాషాయాః ప్రచారాయ సర్వేషు దేవాలయేషు సుదృఢో యత్నః కార్యం।
3. దేవాలయేషు నిర్వర్తనీయస్య శైవ, పాంచరాత్ర, వైఖాన సాదిరూపస్య అర్చనావిధానస్య శిక్షణం అర్చకేభ్యో దాతవ్యమ్। పరీక్షాశ్చ కాశ్చన ప్రచలనీయాః, ఏతదర్థమపి కాచన తత్తదాగమనిష్ణాతానాం పరిషత్ ప్రకల్పితా।
4. హైందవమతప్రచారాయ ప్రచారకాః సమృద్ధదేవాలయేషు నియోజ్యాః।
5. దేవాలయ పరిపాలనా నియుక్తైః రాజాధికృతైః హైందవమతే పూజావిధిషుచ అవశ్యకం జ్ఞానం సంపాదనీయమ్। తదర్థం పరీక్షాఽపి ప్రవేష్టవ్యా ఇతి.।

"ఆరాధనా" పత్రికాయా మస్యాం గైర్వాణ్యామపి వ్యాసాః ప్రకాశనీయాః ఇత్యధికారిణాం నిర్ణయః సంస్కృతప్రచారాయ కరిష్యమాణస్య తదీయ యత్నస్య సూచక ఇతి పరం సంతుష్యతే।

మహతా పూర్వపుణ్యేన సమాసాదితం దేవాలయాధికారం సమ్యఙ్నిర్వర్తయంతం ఆత్మానమివ పరాన ప్యుత్తారయం త్వధికారిణ ఇతి భగవాన్ ప్రార్థ్యతే॥

ఇతి శమ్॥

---

* కాలాధ్వనో రత్యంత సంయోగే ఇతి ద్వితీయావిభక్తిః.

తిరుమల పండిత పరిషదధ్యక్షులు



గౌరవనీయులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు
ఆంధ్రరాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు

శ్రీ తిరుమల పండిత పరిషత్తు

అమాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి యధ్యక్షోపన్యాసము

[దివ్యక్షేత్రము తిరుమల, శ్రీ శ్రీనివాససన్నిధిని, వసంతమండపమున శ్రీ శ్రీ శ్రీగాయత్రి మఠాధిపతి విద్యా శంకర భారతీస్వాములవారును, శ్రీ శ్రీ శ్రీ రాజేశ్వరీపీఠాధిపతి శ్రీ త్రివిక్రమరామానంద భారతీస్వాముల వారును తమ శుభంకరాశీస్సులను ప్రత్యక్షముగ దయచేయుచుండగా మేనెల తే-26,27 తేదీలలో శ్రీ కాశీ కృష్ణాచార్యాది ప్రాక్పండితవర్గమును హిందూ దేవాదాయ ధర్మాదాయ పరిపాలనాశాఖ కమిషనరాద్యుద్యోగివర్గ మును దేవాలయములను బునరుద్ధరించి, తొల్లింటివలె సకలశిల్పకళాసంపత్తితో భగవదుపచారాది వైభవ ములతో నతిజాజ్జ్వల్యముగా వెలింగిపోవున ట్లొనర్చు సంకల్పదీక్షలతో సభ కూడినారు. ఈ సభ నాహ్వానించి నది మన ప్రభుత్వ మగుటయే ఒక యపూర్వాంశము. ఈ దేవాదాయశాఖామాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళి గా రధ్యక్షించుట ఒక రమణీయాంశము. మహోదారభారతీపరిమళితమగు వారి ప్రథమోపన్యాసము మరియు నొక మనోహరాంశము. ఆ యుపన్యాసవాహినియందు గొన్నిమధురవేణికల నిందు గ్రహించితిమి.]

మహాశయులారా !

మన యీసమావేశము చిత్రము. ఇం దొకప్రత్యేక విశిష్టత గలదని నాభావము. సనాతనధర్మమును భక్తి జ్ఞానములతో దీర్చి దిద్దు ఆధ్యాత్మిక చింతనా తత్పరు లొక వంక, దేవాదాయముల పాలనా యంత్రమును నడపు పరి పాలకు లింకొకవంక దేవభాషయని గీర్తింపబడు సంస్కృత భాషామతల్లి నాదరించు ప్రముఖపండితసత్తములు వేరొకవంక తమపరిపాలనా బాధ్యతను పరభాషయగు ఆంగ్లమున కడు సమర్థతతో నిర్వహించుచుండమను ఉద్యోగులు మరియొకవంక నేకరంగస్థలిపై సమావేశ మగుట విచిత్రము. శుభోదయ సూచకము. అందునను విశ్వవిఖ్యాత దివ్యక్షేత్రమగు శ్రీ వేంకటేశ్వరాలయ ప్రాం గణమునందీ సభ జరుగుటలో విశిష్టతగలదు. ఇది మన అదృష్టము. కాబట్టి మన యీ సమావేశమును చిత్తశుద్ధితో పవిత్రహృదయములతో నిర్వహించి విజయమును ప్రాపించుకొందముగాక !

బ్రహ్మ సృష్టికర్త, సృష్టిభర్త. సృష్టి వైచిత్ర్యమును బొంది ప్రకృతిగ ప్రకాశించుచున్నది. కాబట్టి భగవంతుడు సృష్టిభారమును భరించు భర్త, భరింపబడు ప్రకృతి భార్య. వీరి సంతతి భారతీయులు. ఆ సంతతి నివసించుదేశము భారతి. వారి సంస్కృతి భారతీయసంస్కృతి. కావుననే భగవంతుని పితగ—ప్రకృతిని మాతగ భావించి భజించు చుంటిమి.

యుగయుగములుగ - చరిత్ర కందని ప్రాచీనకాలము నుండియు, భారతదేశము ఆధ్యాత్మికతేజోనిలయముగ(గీర్తింపబడుచున్నది. విశ్వకల్యాణమును, శాంతిని బ్రసా దించు తన దివ్యసందేశమును ప్రపంచమున కందించుచు నేయున్నది. కటికదరిద్రుడు, నిరక్షరాస్యుడు, కుగ్రామ కుటీరవాసిగనున్న భారతీయుడును, ఆధ్యాత్మిక విజ్ఞాన మున, విదేశీయులకు మిన్నగ వెలుగొందుచుండునను ప్రతీతి నేటికిని గలదు.

మానవ జీవిత పరమ లక్ష్యము

వేదము అనంతము, అపౌరుషేయము, సనాతనధర్మము నిత్యసత్యము. ఆ సత్యము ననుభూతికి దెచ్చుకొని, ప్రత్యక్షముగ గాంచుట . మానవజీవితపరమలక్ష్యము. ఉగ్రతపస్సుచే ఋషులు భగవంతుని ప్రత్యక్ష మొనర్చు కొనిరి. ఋషి యన మంత్రద్రష్ట. ఆధ్యాత్మికసంపన్ను డగుఋషి వాణి దివ్యము. దీనినే 'ఆప్తవాక్కు' అందుము. అరణ్యకములు ఉపనిషత్తులు వీరి అను భూతులు, ఆగమములు వీరి ప్రోక్తములు.

రామాయణ, భారత, భాగవతములు వీరి దివ్య వాక్కులు. ఋషుల భావములకు సరళసుందర రూప రేఖలను దిద్దునవి వాఙ్మయము, నీతిని మతమును బోధించు దార్శనికాది తత్వశాస్త్రములు, భౌతికశాస్త్రములు, నృత్త, నాట్య, గాన, శిల్పాది లలితకళలు. ఇవి ప్రపంచ మున్నంతకాలము వెలుగొందుచునే యుండును. ఇవి యిహపరసుఖముల - భౌతిక సంపదలను - ఆధ్యాత్మి కానందము నందించునవిగ నుండవలెను. ఇదియే నిక్కువ మగు సంస్కృతి. వేదము నాలించుడు !

"మానవులందు ఒకరు గొప్ప, మరియొకరు తక్కువ అనునదిలేదు, అందరు సోదరులే. పరస్పరసహకారం ముతో అభివృద్ధిని - వికాసమును బడయుదురు. భగవం తుడు వీరికి పిత. ప్రకృతి మాతయై వీరికి సర్వసంపదలను శాంతిని అందించును." ఋ. 4-8-25.

"ఓ నిత్యశాంతినిలయా ! నీవు మా కొసగినదానిని ఇత రులతో వడా పంచుకొని అనుభవింపనిమ్ము. ఇదియే మా ప్రార్థన."

ఇది నిష్కామ్యకర్మ, స్వార్థరహితము, త్యాగపూరితసేవ. త్యాగము, విశ్వప్రేమను వికసింపజేయును. 'సత్యం వద, ధర్మం చర.' అనునవి విశ్వవ్యాప్తసత్యములు. ఇందు ప్రాక్పశ్చిమ విభేదములకు తావు లేదు. మానవుల హృదయములందు ఆత్మ సామ్రాజ్యమును స్థాపించునది స్వారాజ్యము. మహాత్మాగాంధి సత్యాహింసల సాధనములతో సాధించిన మన స్వరాజ్యము రామరాజ్యముగ స్వారాజ్యముగ విలసిల్లినదే తడవుగ శాంతిసుఖములు - సేవా త్యాగములు తాండవ మాడును.

దే వా ల య ము లు

నేటి మన సమావేశము దేవాలయములు, తత్సంబంధ విధుల నిర్వహణమును గూర్చినదియే. ప్రజలలో భక్తి ప్రబలించి భగవంతుని వంకకు పయనింపజేయు పవిత్ర భావముతో దేవాలయములు నిర్మింపబడినవి. "దేహో దేవాలయః ప్రోక్తో, జీవో దేవః సనాతనః"

వీటి బాహ్యనిర్మాణము ఉన్నతకళామయము. శోభాయమానము, ఆకర్షణీయము. వాస్తు, శిల్ప చిత్ర లేఖ నాది కళాకాంతు లిం దుట్టిపడుచుండును. గర్భాలయము నందలి మూర్తి ఆధ్యాత్మికతేజో విదళితము. దివ్య మంగళ సుందరరూపి.

ప్రథమమున దేవాలయములకు అర్చకు లున్నట్లు గన్పింపదు. ఋషియను స్థాపకుని ఆధ్యాత్మికశక్తియే విగ్రహమునకు దైవత్వము నొసంగినది. కాని క్రమముగ నట్టి ఋషిసత్తములు అరుదగుటచేత, గర్భాలయమున నిత్య నైమిత్తిక ధూపదీపారాధనములను మంత్రసహితముగ గావించు అర్చకులు యేర్పడిరి. పూజారులు బ్రహ్మచర్య దీక్షాప్రతిష్ఠులుగ పవిత్ర హృదయులుగ భగవత్సాన్నిధ్యమున నుండి వాని నారాధించుచుండెడివారు.

భక్తులు, యాత్రికులు, నిత్యము యీ పవిత్రాలయములు దర్శించు సదవకాశము లేనందున, యీ దేవాలయ విగ్రహములందలి దివ్యశక్తిని గాపాడుచు, తమకు పవిత్రతను జేకూర్ప అర్చకులు దోడ్పడుచుండిరి గావున దైవ సాన్నిధ్యమున వారికి కానుకల నొసంగి తమ ధర్మనిర్వహణమును గావించుచుండిరి.

> "స్థాపకస్య తపోయోగాత్
> పూజాయా శ్చాతిశాయనాత్
> అభిరూప స్యాన్య బింబస్య
> దేవ స్సాన్నిధ్య మృచ్ఛతి"

దేవాలయముల శిల్పకళాసంపదను గాపాడుచు, అందలి విగ్రహమును పవిత్రముగ ఓజోశక్తిరాశిగ విరాజిల్లఁజేయుటకు రాజులు, భక్తులు, దేవునిపేర మాన్యములను, యీనాములను, ఆభరణములను, నిధులను ఒసంగిరి, మరియు శంకర, రామానుజ, మధ్వాది ఆచార్యవర్యులు తమతమశాఖల కనుగుణ్యముగ పీఠముల స్థాపించి మఠముల నేర్పరచి, ఆ సాంప్రదాయముల ప్రబోధప్రచారములకు వలయు నిధుల నేర్పరచి వంశానుగతముగ ఆయా పీఠాధిపతుల నెలకొల్పు సదవకాశముల నొసంగిరి. కాని దురదృష్టవశమున పూజారులు, పీఠాధిపతులు మత ప్రచారకులయందు క్రమముగ పవిత్రభావములు పలచబారి సదాచారములు సన్నగిల్ల సాగెను. సంకుచితభావములు, స్వార్థపరత్వము ప్రబలసాగెను. అధికారదర్పము, ఆర్థికతృష్ణ, భోగజీవితములు వ్యాప్తముగా దొడంగెను. ఈ స్థితి ప్రమాదకరము, అనాదరణీయము. దేవాలయములకు మఠములకు సంబంధించిన మాన్యములు, నిధులు మన సొత్తుగా దనుభావమును మరువకుడు. ఇది దేవద్రవ్యము. పవిత్ర హృదయముల సమర్పణము. ఎట్టి పవిత్రభావముతోనే దైవకార్యనిర్వహణార్థము నిధు లేర్పడినవో అట్టి పవిత్రతా వ్యాప్తికే వీనిని సద్వినియోగ మొనర్పనగును.

ఉ ద్ధ ర ణ ము

దేవాలయముల పవిత్రహృదయములతో భక్తిశ్రద్ధలతో పునరుద్ధరించుట వాని పవిత్రాశయముల ఆదర్శముల నుద్దీపింపఁజేయుట మన ప్రథమధర్మము. ప్రాచీనకాలము నుండియు కళాసంపన్నములై, దివ్యత్వమును దీపించు దేవాలయములు పోషణము లేక జీర్ణించుచున్నవి.

విదేశీయులచేగూడ నైకకంఠ్యముగ గీర్తింపబడిన మన దేవాలయ శిల్పకళయు, శిల్పులును మరుగుపడు దుఃస్థితి యేర్పడుచున్నది. కావున వీనిని సక్రమస్థితియం దుంచవలెను. కాని శిథిలదేవాలయముల బాగు జేయుటలో నే దొక ప్రమాదము జరుగుచున్నది. సిమెంటు పూతలు, వక్రపుటతుకులు ఉన్న కళను వెక్కిరించుచు వికార రూపముల జేకూర్చుచున్నవి. ఇది జరుగజనదు. ఈదేవాలయముల నిర్మించిన శిల్పకళా నైపుణ్యాత నేటి మన యింజనీర్లకు లేదు. ప్రాచీన శిల్పుల సంతతికి జెంది ఆదరణలేక మరుగుపడియున్న శిల్పుల నన్వేషించి, వారి నాదరించి, ఈ దేవాలయముల మరమ్మత్తులు గావింపవలెను. ప్రతి దేవాలయాదాయములనుండి కొంతభాగమును నీ కార్యమునకు 'ప్రత్యేక నిధిగ' విభాగించనగును. మరియు భాగ్యవంతులు ఉదారులునగు దాతలీ కార్యమునకు పూనుకొనవలెనని నా మనవి.

దీనిని ఆచరణమునం దిడుటకు వలయు సాధన సంపత్తిని జేకూర్చుటకు ఉచితాలోచనములు జరుగుచున్నవి. త్వరలోనే యీ కార్యప్రారంభోత్సవము జరుగు శుభసమయ మేతెంచునని ఆశించుచున్నాను.

చున్నవి. వీటిని ప్రభుత్వము సహింపదు. ఇట్టి అవినీతికి పాల్పడు దేవాలయోద్యోగులు, ధర్మకర్తలు కఠినముగ శిక్షింపబడుదురని హెచ్చరించుచున్నాను. ఆయాపదవులనుండి అవినీతిపరులను పదభ్రష్టులజేయుటకు ప్రభుత్వము వెనుకంజవేయదు.

ధర్మకర్తలు, ఉద్యోగులు తమపదవుల సార్థక మొనర్చుకొనవలెను. దేవాలయముల మరమ్మత్తులకు, ఉత్సవములకు ధనమును సక్రమముగ వినియోగింపవలెను. ప్రతి గ్రామమునకు మతప్రబోధమును గావించి నీతిని, ధర్మమును వర్ధిల్లజేయు కృషికి గడంగవలెను. భక్తిని-ప్రేమను ప్రబలింపజేయవలెను. పండుగలు-ఉత్సవములు మున్నగువాని యథార్థతత్త్వమును ప్రబోధించు సాధన సంపత్తితో సదాచారములను, శీలమును గాపాడవలెను. వామాచారముల నశింపజేయవలెను. ఆట, పాటలతో గ్రామములను ఆనందనిలయములుగఁ గావింపవలెను.

ఒక్క ప్రధాన విషయమును ఉదాహరణముగ తమ యెదుట నుంచదలంచుచున్నాను. శ్రీరామకృష్ణపరమహంస మనకాలమున జన్మించిన మహాత్ముడు. తన ఆధ్యాత్మిక తేజోవికాసమును ప్రపంచమునం దంతటను ప్రసరింపజేసి, ప్రాక్పశ్చిమముల కన్నులు విప్పిన అవతారమూర్తి. ఈ పురుషోత్తముని ప్రియశిష్యుడు వివేకానందస్వామి అస్ఖలిత బ్రహ్మచారి. యోగి. ఉగ్రతపస్వి. సన్యాసి. తన గురువర్యుని దివ్యశక్తిప్రసాదఫలితముగ భగవంతుని ప్రత్యక్షముగ గాంచజాలెను. కాషాయవస్త్రధారియగు నీ సన్యాసి తన ఆధ్యాత్మికవిజ్ఞాన ప్రతిభతో పాశ్చాత్యుల దిగ్భ్రమ నొందించి ముగ్ధుల గావించెను. విజ్ఞానవేత్తల మని విర్రవీగు భౌతికశాస్త్రపండితులు బెక్కురీ మహాత్ముని బోధనములనాలించి, వశులైరి. సనాతనధర్మము-వైదిక మతము ఈ మహాత్ముని నోట మృదుమధురగంభీరభావముల బ్రకటింపజేసి, విశ్వవిఖ్యాతి నందుకొన్నది. తన గురువగు శ్రీరామకృష్ణ పరమహంస (పేర) నామమున స్వదేశమునను—ఖండఖండాంతరములందునను మఠములను-ఆశ్రమములను స్థాపించెను. అందు బెక్కురు సన్న్యాసాశ్రమమును స్వీకరించిన స్వాములు సేవాత్యాగముల జీర్ణింపజేసికొని, మానవ సేవయే మాధవసేవ యను న్యాయానుసారము దరిద్రనారాయణులసేవ లొనర్చుచున్నారు. ఆధ్యాత్మిక సత్యముల నెల్లర కందించుచున్నారు. ఈ మఠములు-ఆశ్రమములు తమ అకుంఠిత సేవాదీక్షతో ఆధ్యాత్మిక శక్తిప్రసరణమును వ్యాప్త మొనరించుచు, నిష్కామ్యకర్మకు నిలయములుగ వెలుగొందుచుండుట గమనార్హము. పవిత్రత కాలవాలములుగ ఆధ్యాత్మిక శక్తిభాండారములుగ ప్రదీపించుచుండుట- మన భాగ్యము. మన దేవాలయపాలకులు-ధర్మకర్తలు, మఠాధిపతులు - పూజారులు - పండితులు - వీనిని దృష్టి నిడుకొని తమ విధ్యుక్తధర్మమును ప్రశంసనీయముగ నిర్వహించు సత్యసంకల్పమును-అనుష్ఠానబలమును బడయుదురుగాక!

పాశ్చాత్యపద్ధతులపై నడుపబడు విద్యాలయములు భౌతికశాస్త్రములను ప్రబోధించుచు భోగలాలసల జీవితముల ప్రబలించుచున్నవి. ఇట మతప్రబోధముల కాస్కారము లేదు. నీతిశీలముల బ్రబలించు శిక్షణమును లేదు. గుణ-శీలములమధ్య నొక పెద్ద అగాధమేర్పడి 'యెవరికి వారే యమునాతీరే' యను విధముగ సంచరించుచున్నారు. సృజనశక్తిని, స్వావలంబనమును గోల్పోయి అంధానుకరణమునకు గుఱియై ఉద్యోగములకు ప్రాకులాడుచున్నారు. ఈ విద్యావిధానము పూర్తిగ మార్పును జెందవలెను. భౌతికశాస్త్రవిజ్ఞానమునను ఆధ్యాత్మిక శక్తి ప్రసారములేనిచో అణ్వస్త్రములు — మారణాస్త్రములు మానవవాసముల శ్మశానములుగావించు దుఃస్థితియేర్పడును! కావున భౌతికశాస్త్రవిజ్ఞానమును, నీతిశీలముల, ప్రేమత్యాగముల నందించు మతమునకు జోడింపవలెను.

ఈసమావేశమునకు కొందరు ప్రముఖపండితు లాహ్వానింపబడిరి.

సంస్కృత వాఙ్మయమునందు వారిపాండిత్యమపారము. వారి పాండిత్యము, అంజలి అమూల్య విజ్ఞానప్రబోధ ప్రచారములు, అర్చకులకు ఉద్యోగులకు వలయు శిక్షణా ప్రణాళికలు, భగవదారాధనలు, ఆధ్యాత్మిక విషయముల ప్రచారము మున్నగు పెక్కు విషయములందు వారి సహకారము, మనకెంతయు నావశ్యకము. మన మత సత్యముల ప్రజలయందు విరివిగ ప్రబోధ మొనర్చుటకు వారు దోడ్పడుదురని విశ్వసించుచున్నాను. ముఖ్యముగ దేవాదాయముల ఉద్యోగులు—అర్చకులు—ధర్మకర్తలు పరస్పరసహన సఖ్యములతో తమ విధ్యుక్తధర్మముల నిర్వహించు విధానముల నమలుజరుపుటకు వీరు తల.

మా ఆహ్వానముల నాదరించి, శ్రమ యనుకొనక యీ సభ నలంకరించిన పండితసత్తములకు నమస్కారములు. దేవాలయ సంబంధవిధుల నిర్వహించువారియందు నీతిశీలములు, భక్తిత్యాగములు ప్రసరించి దేవాలయముల పవిత్రతను పోషించి—ప్రదీపింపజేయు బెక్కువిషయములగూర్చి వీరు ముచ్చటింపనున్నారు. శిక్షణాప్రణాళికల సంస్తవనీయముగ నిర్ణయించి, వాని నమలుజఱుపు విధానములకు చేయూత నొసగుదురని ఆశించుచున్నాను. ఇంతియేగాదు ప్రజలలో భక్తిజ్ఞానముల ప్రబోధించి—ప్రసరింపజేయు ప్రచారమునకు తమ సహకారము నందింపుడని కోరుచున్నాను. వారి సహకారము మనకు—

మనసహకారము వారికి నే డెంతయు వాంఛనీయము. అంతియేగాదు, మన ఉభయుల సహనసహకారములతో ప్రజలకు శుభమును జేకూర్చు సేవల నందింతుముగాక! మన ప్రభుత్వము మతములందు జోక్యము గలిగించు కొనని ప్రజాస్వామ్య ప్రభుత్వము. అన్ని మతములయెడ సహనమునుగలిగియుండుట దీనిలక్ష్యము. ఇక మన విశ్వ విద్యాలయములు వాని అధీనమునందలి కళాశాలలు ఆంగ్లవిద్యాలయముల కనుకరణములుగ స్థాపింపబడుటచే నట సంస్కృతభాషకు గాని, మతమునకు, మన సంస్కృతికి స్థానములేదు. ఆదరణము అరుదు.

ఇది విచారకరము. విశాల మతసత్యములను. నీతి శీలములను—భక్తిసహనములను ప్రబోధింపనివిద్య భౌతిక సంపదల జేకూర్చుకొనుటకు దోడ్పడవచ్చు నేమోగాని, మానవులను పశుతుల్యులుగ గావించును.

భగవత్సేవకు సమర్పించని లలితకళలు, పరమసత్యముల నందింపని సారస్వతము, శీలమును వర్ధిల్లజేయజాలని విద్య, నైతికపునాదులులేని రాచకీయము, ఆధ్యాత్మికశక్తి వికాసము నందింపజాలని మత సాంప్రదాయ ధర్మము. అనుష్ఠింపజాలని ప్రభుత్వము, మానవసంక్షోభమును అశాంతిని జేకూర్చును. పాశ్చాత్యదేశముల దుస్థితి యిదియే. ఇట్టి వినాశకర, విధ్వంసకస్థితికి భారతి గుఱిగాకుండుగాక యనునదియే మన తారకమంత్రము.

ఓమ్ ద్యౌః శాంతి, రంతరిక్షగ్ం శాంతిః
పృథివీ శాంతి రాపః శాంతిః
ఓషధయః శాంతి ర్వనస్పతయః శాంతి
ర్విశ్వేదేవాః శాంతిః
బ్రహ్మ శాంతిః సర్వగ్ం శాంతిః శాంతి రేవ శాంతిః
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

శ్రీ మంత్రశాస్త్ర మీమాంస ౨

న భజే ద్వామమార్గం తు యతో నిష్ఠా దురత్యయః ।
తన్మార్గిణాం మహాపాపం పాపాత్మానోఽత్ర యే స్థితాః ॥ ఇతి మేరుతన్త్రే ॥
గోక్షీరం బ్రాహ్మణో దద్యా ద్గవ్య మాజ్యం చ బాహుదః ।
వైశ్యస్య మాక్షికం దేయం శూద్రః పౌష్ట్యాదికం చరేత్ ॥ ఇతి శ్రీక్రమే—
"క్షీరై ర్విప్రాః । ఘృతేన క్షత్రాః మధునా విశః ।
మద్యేన తదస్యే" ॥ ఇతి శక్తిజిజ్ఞాసాయాం మగస్త్యః ॥
"బ్రాహ్మణేన సదా దేయం కూష్మాణ్డం బలికర్మణి ।
శ్రీఫలం వా సురాధీశ భేదం నైవ తు కారయేత్ ॥ ఇతి రుద్రయామళే ॥

శ్రీవిద్యాశంకరపదమావేశప్రకాశిత జగద్గురు శ్రీకల్యాణానందభారతీమాంతాచార్యస్వాములవారు

ఏతద్విషయమునందు నిర్ణయము

కులార్ణవము మొదలుగాఁ గల తంత్రములును కల్పసూత్రమును మపంచకస్వీకారము కౌలమార్గావలంబనము అను రెండిటి యొక్క యావశ్యకతను సర్వవర్ణముల వారలకు నాశ్రమములవారలకును సమముగా విధింపు చున్నవి. మేరుతంత్రము మొదలుగాఁ గల తంత్రములును అగస్త్యాదులయొక్క సూత్రములును శ్రీయాగసూత్రమును మపంచకస్వీకారకౌలమార్గావలంబనములు రెండును శూద్రులు మొదలుగాఁ గల్గి యవనులంతముగాఁ గల జనులకే యాచరణయోగ్యములనియు వైదికధర్మము ననుసరించు ద్విజులకు నెంతమాత్రము నుపాదేయములు గావనియు నిర్వచింపుచున్నవి. ద్విజులలోఁ గూడ నవకాశమున్నదా యనినచో నయ్యది క్షత్రియవైశ్యులకు మాత్రమే కాని బ్రాహ్మణులకు సర్వవిధముల హేయమును

గర్హ్యము నని సర్వవిధములచేఁ దెలియ వచ్చుచున్నది. గావున బ్రాహ్మణులకు కౌలాచారమును మపంచకస్వీకార మును సర్వవిధముల నింద్యమే యని రాద్ధాంతము. కావున శ్రేయస్కాము లెవ్వరు నవ్వాని గ్రహింపఁ గూడదు.

గురులక్షణము

మేరుతంత్రమునందు సద్గురు లక్షణ మిట్లు నిర్వచింపఁ బడియున్నది—

"వింశద్విశ్వోపకగుణై ర్యుక్తో యః స గురు ర్భవేత్
యోత్యుత్కృష్టో యదేక్షాజ్ఞః శుద్ధవేషో మనోహరః
సర్వాగమాంగతత్త్వజ్ఞః సర్వమంత్రవిధానవిత్
ఇంగితాకారచేష్టావిదూరతః కృతదుజ్జనః
అన్తర్ముఖో బహి ర్దృష్టః సర్వజ్ఞో దేశకాలవిత్
ఆజ్ఞాసిద్ధో దయాయుక్తః శాన్తో వేదాఙ్గవేదవిత్
నిత్యే నైమిత్తికే కామ్యే రతః కర్మ ణ్యనిందితే
అలోలుపా ఽహింసకశ్చ పక్షపాతీ గురు ర్మతః

శ్రీ విద్యాదర్శనమునందు—"గురుః శ్రోత్రియో బ్రహ్మ నిష్ఠ శ్శాన్తో దాన్తః కులినః శుద్ధాచారః సుప్రసిద్ధ మన్త్ర తంత్రవిచక్షణః ఆశ్రమీ ధ్యాననిష్ఠోవా॥

సూతసంహిత యందు నిట్లు నిర్వచింపఁ బడియున్నది—

"ఉత్తమః పంచధా ప్రోక్తో గురు ర్బ్రహ్మాత్మవేదిభిః।
బ్రహ్మచారీ గృహస్థశ్చ వానప్రస్థశ్చ బిక్షుకః।
అతివర్ణాశ్రమీ క్రమాచ్ఛ్రేష్ఠ విచక్షణః॥—

శిష్యలక్షణము

మేరుతంత్రమునందు సాదక లక్షణ మిట్లు నిర్వచింపఁ బడియున్నది—

"గురువాక్యప్రమాణజ్ఞం గురుశుశ్రూషణే రతమ్
లబ్ధాభిమానగర్వాదివర్జితం కులనాయకమ్
నిరపేక్షం గురుద్రవ్యే తత్ప్రసాదాభికాంక్షిణమ్
జపధ్యానాభినిరతం మోక్షమార్గాభిమానినమ్
సమాధిసాధనోపేతం శుద్ధదేహం చ ధార్మికమ్
దృఢవ్రతం సదాచారం శ్రద్ధాభక్తిసమన్వితమ్
దీన సత్య మిత స్నిగ్ధ భాషిణమ్ సాధుసమ్మతమ్
అనుకూలప్రియాయుక్తం దీరం సర్వోపకారకమ్.
సదైవ సుముఖం కుర్యా చ్ఛిష్యం దైవతతుష్టయే

పై తొమ్మిది చరణములందు నిర్వచింపఁ బడిన సుగుణ సంపత్తిగలవానికి సద్గురువు దేవతాతుష్టికొఱకును దేవ తానుగ్రహముకొఱకును సదుపదేశమును చేయవలయు నని శిష్యుని యొక్క పరీక్షకొఱకు శిష్యలక్షణ ముప దేశింపఁబడి యున్నది.

శ్రీ విద్యాదర్శనమునందు సూత్రప్రాయముగ శిష్యలక్షణ మిట్లు స్మరింపఁ బడియున్నది—

"శాన్తో దాన్తో వినీతః శుద్ధాత్మా శ్రద్ధావాన్కులీనః సచ్చరితో దనీ" యని—

గురుశుశ్రూషా

ప్రకృతమున నుపదేశింపఁబడిన గుణములతో నొప్పు సాధకుఁడు పూర్వము నిర్వచింపఁబడిన లక్షణములతో నొప్పు గురువును దన మనోభీష్టసిద్ధికొఱకు నాశ్రయించవల యును ఏతద్విషయమును "తద్విద్ధి ప్రణిపాతేన పరి ప్రశ్నేన సేవయా" యను భగవద్గీత ముద్ఘోషింపుచున్నది.

విద్యాసంపాదనమునకు సాధనవిశేషము లిట్లు నిర్వ చింపఁబడియున్నవి—

"గురుశుశ్రూషయా విద్యా పుష్కలేన ధనేన వా
అథవా విద్యయా విద్యా చతుర్థం నోపలభ్యతే॥"

యని గురుశుశ్రూష, పుష్కలమగు ధనమునిచ్చుట, వేఱొక విద్య నుపదేశించుటయును మూడు సాధనములు యుపదే శింపఁబడుచున్నను భగవంతునిచే శుశ్రూష యొక్కటియే సాధనముగా నుపదేశింపఁబడుటకుఁ గారణమేమన, శ్రీవిద్యతోఁ దుల్యమగు విద్య వేఱొకటి లేకపోవుటచే నెట్టి విద్యచేఁ గూడఁ దెచ్చికొనుటకు నవకాశ మించుకేనియు లేదను విశేషము "నిత్యాషోడశికార్ణవము" నందు నిర్వచిం పఁబడి యున్నది. అది యెట్లన—

"వాగురామూలవలయే సూత్రాద్యాః కబలీకృతాః
తథా మన్త్రాః సమస్తాశ్చ విద్యాయా మత్ర సంస్థితాః
అత్ర సర్వే మహామన్త్రా బీజాస్తర్వ్యృక్షగాత్రవత్
సంస్థితాస్తు మహేశాని తస్మా చ్ఛ్రేష్ఠతమా భవేత్." అని

బ్రహ్మాణ్డపురాణమునం దిట్లు స్మరింపఁబడి యున్నది—

"యస్యా న్యదేవతానామకీర్తనం జన్మకోటిషు
తస్యైవ భవతి శ్రద్ధా శ్రీదేవీనామకీర్తనే
చరమే జన్మని యథా శ్రీవిద్యోపాసకో భవేత్." అని

శ్రీదేవీనామమన "శ్రీగుణనిక" యను సామవేదాంతర్గత శ్రీదేవీరహస్యనామస్తోత్ర మని గ్రహించునది.

బ్రహ్మలోకావాప్తినిఁ గాని బ్రహ్మభావమును గాని బడయుటకుఁ దగు యోగ్యతతో నొప్పు జన్మము చరమ జన్మ మనఁబడును. అట్టి చరమ జన్మమునందే శ్రీవిద్యో పదేశమునకును తదనుష్ఠానమునకును దగు యోగ్యత గల్గు నని యభిప్రాయము.

ఇఁక పుష్కల ధన ప్రదానముఁ గూడ శ్రీవిద్యావిషయ మున నెంతమాత్రమును ఘటింప నేఱదు. ఏలనన— ఈశ్వరులతోడను లోకములతోడను నొప్పుచుండు పదు న్నాలుగు భువనములు గూడ శ్రీవిద్యయందలి యొక

వర్ణాశ్రమయొక్క పదునారవభాగముతోఁ గూడఁ దులఁ దూగ నేరవని శిష్టోక్తి యిట్లుఁ బరగుచున్నది—

"సేశ్వరాణి సలోకాని భువనాని చతుర్దశ
శ్రీవిద్యార్ణస్య చైకస్య కలాం నార్హన్తి షోడశీమ్"

కావున శ్రద్ధాభక్తి పురస్సరమగు శుశ్రూషయే గుర్వను గ్రహమునకు ముఖ్యకారణము గాని వేరొండు కానేరదని శ్రీ కృష్ణభగవానులు శుశ్రూషను మాత్రమే యుపదేశించి యున్నారలు.

ఏతద్విషయమున సాధకుఁ డవశ్యము గ్రహింపవలసిన విశేషమొండుఁ గలదు. విద్యాసంగ్రహోపాయమాత్రమే కాదు శుశ్రూష; మఱి యేమన, విద్యాఫలప్రాప్తికిఁ గూడ గుర్వనుగ్రహమే సర్వవిధములఁ గారణ మగుచున్నది. ఇందులకు శిష్టోక్తు లిట్లుఁ బరగుచున్నవి.

"యస్య దేవే పరా భక్తి ర్యథా దేవే తథా గురౌ
తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశన్తే మహాత్మనః
గురుభక్తివిహీనస్య తపో విద్యా కులం వ్రతమ్
సర్వం నశ్యతి తత్రైవ భూషణం లోకరంజనమ్
గురౌ మనుష్యబుద్ధిం చ మన్త్రే చాక్షర బుద్ధికమ్
ప్రతిమాసు శిలాబుద్ధిం కుర్వాణో నరకం వ్రజేత్" అని.

గుర్వన్వేషణము

విద్యాసంగ్రహమునందు సాధకుఁడు సర్వవిధముల ప్రయత్నపూర్వకముగ సద్గురువు నన్వేషణముఁ జేయ వలయును. లేనిచోఁ బ్రమాదవశమున నసద్గురునికడఁ జేరినచో ననర్థముల పాల్పడును. ఏల నన స్వార్థాభిలాషులు తరచుగా దాంభికులు ఆచార్యవేషములతో బాహుల్యముగఁ జరింపుచుందురు. ఏతద్విషయమున శిష్టోక్తు లిట్లు బరగుచున్నవి.

"గురవో బహవ స్సన్తి దీపవచ్చ గృహే గృహే
దుర్లభోయం గురు ర్దేవి సూర్యవ త్సర్వదీపకః
గురవో బహవ స్సన్తి వేదశాస్త్రాదిపారగాః
దుర్లభోయం గురు ర్దేవి పరతత్త్వార్థపారగః
గురవో బహవ స్సన్తి కుమన్త్రౌషధివేదినః
నిగమాగమశాస్త్రోక్తమన్త్రజ్ఞో దుర్లభో భువి
గురవో బహవ స్సన్తి శిష్యవిత్తాపహారకాః
దుర్లభోయం గురు ర్దేవి శిష్యదుఃఖాపహారకః
శివాదిగురుపర్యన్తం పారంపర్యక్రమేణ యః
అవాప్తతత్త్వసంభారః స గురు ర్నాపరః ప్రియే
శూద్రాణాం చ తథా స్త్రీణాం గురుత్వం న కదాచన
వైశ్యస్యాపి తథా రాజ్ఞో విద్యోత్కర్షబలేన చ
గురుత్వం కేచి దిచ్ఛన్తి స్తోత్తమం ప్రతి కేశవ
త్తమః పంచథా ప్రోక్తో గురు ర్బ్రహ్మాత్మవేదిభిః
బ్రహ్మచారీ గృహస్థశ్చ వానప్రస్థశ్చ భిక్షుకః
అతివర్ణాశ్రమీ చేతి క్రమా చ్ఛ్రేష్ఠా విచక్షణ
విద్యోత్కర్ష బలేనైవ గురు ర్భవతి నాన్యథా
అతివర్ణాశ్రమి ప్రోక్తో గురు స్సర్వాధికారిణామ్." అని

గురూపదేశరహితమగు విద్య నిరర్థకమును నిష్ప్రయోజనమును అగుట యటుండ సర్వవిధముల ననర్థదాయకమని వివరింపఁ బడుచున్నది—

"విద్యాభిలాషి రాగాదినా గుర్వన్వేషణా దుపరమం కృత్వా యేన కేనాపి మార్గేణ విద్యారంభం న కుర్యాత్ తతో మహా ననర్థః స్మర్యతే స్వాయత్తాదివ్యాపారేషు— తథాహి—

"యదృచ్ఛయా శ్రుతం మన్త్రం వృష్టేనాపి ఛలేన చ
పత్రే స్థితం చ వాథ్యాప్య తజ్జపః స్యా దనర్థకృత్
పుస్తకే లిఖితా న్మన్త్రా న్విలోక్య ప్రజపన్తి యే
బ్రహ్మహత్యాసమం తేషాం పాతకం వ్యాధిదుఃఖదమితి"

అనాద్య విచ్ఛిన్న పారంపర్య ప్రాప్తమగు సద్గురూపదిష్ట మన్త్రానుష్ఠానము వలన మహాఫల మలవడునని వినవచ్చుచున్నది.

"ఉపదేశస్య సామర్థ్యా చ్ఛ్రీగురోశ్చ ప్రసాదతః
మన్త్రప్రభావా ద్భక్త్యా చ మన్త్రసిద్ధిః ప్రజాయతే
సిద్ధమన్త్రా ద్గురో ర్లబ్ధా మన్త్రో య స్సిద్ధిభా గ్భవేత్
పూర్వజన్మకృతాభ్యాసా న్మన్త్రో వా శీఘ్రసిద్ధిదః
దీక్షాపూర్వం కులేశాని పారంపర్య క్రమాగతమ్
న్యాయలబ్ధశ్చైవ మన్త్రః న చ సిద్ధో న సంశయ
దేవి దీక్షావిహీనస్య న సిద్ధి ర్నచ సద్గతిః
తస్మా త్సర్వప్రయత్నేన గురుణా దీక్షితో భవే" దితి."

సద్గురువువలన దీక్షను బొందిన విద్యాభిలాషికి విద్యాఫలప్రాప్తి గల్గును, తద్విపరీతునకు ననర్థఫలప్రాప్తియు గల్గునని శ్రుతిస్మృతులు ఘోషింపుచున్నవి కావున విద్యాభిలాషిచే సద్గురువు అన్వేషణము సేయఁబడి యట్టి గురువువలన దీక్షను బడయవలయును—

—దీక్ష—

దీక్ష యనునది విద్యానుష్ఠానమునకుఁ దగు యోగ్యతను గలుగఁజేయు సంస్కారవిశేషము. అట్టి దీక్ష సద్గురువువలన నవశ్యము సంగ్రహింపఁబడవలసిన విశేషమే. అయ్యది విద్యార్థియొక్క యంతఃకరణపరిపాకవశముచేమందమధ్యోత్తమభేదముచే మూడు విధముల నలరారుచున్నది. గ్రహింపఁబడిన మంత్రానుష్ఠాన యోగ్యతను గలుగజేయునది మందమనఁబడును. పంచామ్నాయ మంత్రానుష్ఠాన యోగ్యతా స్థితికిఁ గారణమగు దీక్ష మధ్యమ మనంబడును ప్రణవము వినాగా సకల మంత్రానుష్ఠాన యోగ్యతా హేతు వుత్తమ మనంబడును.

ఇయ్యది యుపదేశాధికారయోగ్యతకుఁగూడ హేతువగును. ఇట్టి యుత్తమ దీక్షయే పూర్ణాదీక్షయని శిష్యులచేఁ బేర్కొనఁ బడుచున్నది. ఇట్టి దీక్షయందు సాధకునకుఁ బూర్ణాభిషేకము లభించును. అట్టి పూర్ణాభిషేకమును బొందని వానికిఁ బూర్ణాధికారము లభించదు. ఏతద్విషయ మిట్లు నిర్వచింపఁబడి యున్నది.

"ఏవం దత్వా గురుర్దీక్షాం కుర్యాత్పూర్ణాభిషేచనమ్ ।
వినా యేనాభిషేకేణ సాధకః పూర్ణభోధతామ్ ॥
ఆచార్యత్వం చ నాప్నోతి సద్గతిం చ సమీహితామ్"

అని. దీక్షయందలి త్రైవిధ్యము దెలియవచ్చుచున్నది—

ఇట్టి దీక్షచే ద్విజునకు మూడవ జన్మ లభించుచున్నది.

జన్మచతుష్టయము

ద్విజులని స్మరింపఁబడు బ్రాహ్మణక్షత్రియవైశ్యులకు యోగ్యతను బట్టి జన్మచతుష్టయము గల్గుచున్నదను శిష్టోక్తి యిట్లు బరగుచున్నది—

"మాతు రగ్రేఽధిజననమ్ ద్వితీయం మౌంజిబన్ధనే ।
తృతీయం యజ్ఞదీక్షాయాం చతుర్థం న్యాసకర్మణి ॥

యజ్ఞదీక్షయందు మూడవ జన్మయనునది యజ్ఞభేదముచే రెండు విధములుగ నొప్పుచున్నది. యజ్ఞము కర్మయజ్ఞము జపయజ్ఞమని ద్వివిధము. అందు దీక్షాప్రకరణమున నిచట జపయజ్ఞ మని గ్రహింపఁ బడవలయును. ఇట్టి జపయజ్ఞము భగవత్స్వరూపవిశేషమే యని "యజ్ఞానాం జపయజ్ఞోస్మి" యను భగవత్ప్రతిజ్ఞ సువిదితమే కదా. ఇఁక నాలవ జన్మ మన్ననో సన్న్యాసదీక్షచే లభించుచున్నది. ఇట్టి దీక్షావిభాగప్రక్రియ అనాద్యవిచ్ఛిన్న గురుపరంపరాప్రాప్త భారతీ సంప్రదాయ మర్యాద యని రేణుకాతంత్రమున స్మరింపఁబడి యున్నది—

"భారతీయతయ స్సర్వే యతీనాం గురవః స్మృతాః
ద్విమాసంవా త్రిమాసం వా గ్రామే గ్రామే స్థితిః స్మృతా
గీతాదిపాఠం సర్వేషాం సమ ఏవోదితః సదా
భారతీనాం విశేషస్తు సర్వమన్త్రజపః సదా
ఆదిత్యాదిషు భక్తిశ్చ తత్పూజా తన్నివేదనమ్
ఏవంవిధాని కర్మాణి యతీనాం విహితాని హి
బాలాదిపాదుకాన్తానాం మన్త్రాణా ముత్తమం జపమ్
భారతీయతిభిః కార్యం నిత్యమేవ న సంశయః
ఓంకారజపమాత్రం త్వన్యేషాం తు విధీయతే
ప్రణవా దన్యమన్త్రాణా మనుష్ఠానంతు నాచరేత్
ఆచరే ద్యది మూఢాత్మా రౌరవం నరకం వ్రజేత్
భారతీనాం యతీశానాం ధర్మ ఉక్తః సనాతనః అని.

విద్యాధికారయోగ్యత

దీక్షకు పరమప్రయోజనము విద్యాధికారయోగ్యతాసిద్ధి యని చెప్పఁబడెను. విద్యాధికార యోగ్యత యన నేమి? అయ్యది యెట్లు లభించు నను విశేష మొకింత చెప్పఁబడుచున్నది. "దేవో భూత్వా దేవా న్యజేత్" "నారుద్రో రుద్ర మర్చయేత్" అను విధినిషేధములచే నాయాయి దేవతాభావము నొందినవాడే ఆయాయి దేవతోపాసనమున కధికారి యనియు నట్టివాఁడే ఆ యాయి దేవతోపాసనమును జేయుటకు యోగ్యుఁడనియు నట్టివాఁడే యట్టి యుపాసనా ఫలమును బొందుననియు శ్రుతి స్మృతిశాసనము.

అదెట్లనిన—"అగ్నిర్వై దీక్షితః" అను శ్రుతిచే జ్యోతిష్టోమదీక్షచే నధ్వర్యునిచే దీక్ష నీయఁబడిన యజమానుఁడు అగ్నియే యని చెప్పఁబడుచు జ్యోతిష్టోమమునం దధికృతుఁ డగుచున్నాడు. అట్టి న్యాయము ననుసరించియే జప యజ్ఞ దీక్ష యందుఁ గూడ సద్గురువువలన దీక్ష నొందిన సాధకుఁ డట్టి దేవతాభావము నొందునని శ్రుతి స్మృతి న్యాయ సమ్మతము. అయితే దీక్షవలన దేవతాభావ మెట్లు లభించు నన్నచోఁ జెప్పఁబడుచున్నది. జప యజ్ఞమునందు సాధనములు మనోవాక్కాయములని మూడు విధములుగఁ బరగుచున్నవి. అయ్యవి స్వభావముచే మానుషములని చెప్పఁబడుచున్నవి. అవ్వానికి దేవతాభావము నాపాదింపఁ బడనప్పుడు జపకర్తకుఁగూడ దేవతాభావము సంభవించును. దీక్షాప్రకరణములందలి విధానములు నానావిధములుగ నలరారుచున్నను, అన్నిటి యందును శక్తిపాతమగు సంస్కారము హస్తమస్తకసంయోగముచే ననన్యముగఁ దెలియవచ్చుచున్నది. అట్టి శక్తిపాతముచే గురువువలన శిష్యునియొక్క మనోవాక్కాయములు సంస్కరింపఁబడును. అద్దానిచే శిష్యుఁడు దేవతాభావమును బొందును. అను విషయమునందు శ్రుతి స్మృతి సదాచారములు పరమప్రమాణము. ఏతద్విషయ మిట్లు నిర్వచింపఁబడి యున్నది.—

"పరిపక్వమలా యే తా నుత్సాదనహేతుశక్తిపాతేన పరే తత్త్వే యోజయతి స దీక్షయా ఆచార్యమూర్తిస్థ" యని॥ ఇంకను—శాక్తీ శాంభవీ మాన్త్రీ యని దీక్షలు మూడు విధములు. అందు శక్తిప్రవేశనదీక్ష శాక్తీ యనఁబడును. చరణవిన్యాసము శాంభవీ దీక్ష యనంబడును. మంత్రోపదేశము మాన్త్రీ యనంబడును. అభిషేకాదికముచేఁ గాయము కళాగ్రహణముచే నంతఃకరణము గురూచ్చారణపూర్వక మన్త్రోచ్చారణముచే వాక్కును పవిత్రములుగాఁ జేయఁబడును. అంతియకాదు. దీక్షావిధి యందు గురువుచే శిష్యునియందు దేవతాప్రతిష్ఠ చేయఁబడునని తంత్రరాజమున నిట్లు నిర్వచింపఁబడియున్నది.

"చక్రే దేవ్యాం తథా శిష్యే ప్రతిష్ఠా త్రివిధోచ్యతే ।
సా తు తత్త్వవిదా కార్యా సంప్రదాయానురోధినా ॥"
యని దేవత గుర్వధీనము గావున దేవతాప్రతిష్ఠాధికారి గురువే. ఏతద్విషయము శ్రీరామచంద్రమూర్తిచే నిట్లు దాహరింపబడియున్నది.
"దైవాధీనం జగత్సర్వం మన్త్రాధీనం తు దైవతమ్ ।
తన్మన్త్రం బ్రాహ్మణాధీనం బ్రాహ్మణో మమ దేవతా ॥ యని ॥

జపకర్తృలక్షణము

కాఠకశ్రుతి రథరూపకకల్పనచేఁ గర్తృలక్షణము నిట్లు నిర్వచింపఁబడి యున్నది.—
"ఆత్మానం రథినం విద్ధి శరీరం రథ మేవ తు ।
బుద్ధిన్తు సారథిం విద్ధి మనః ప్రగ్రహ మేవచ ।
ఇన్ద్రియాణి హయా నాహుర్విషయాం స్తేషు గోచరాన్
ఆత్మేన్ద్రియమనోయుక్తం భోక్తే త్యాహుర్మనీషిణః ॥"
అని—"దేహము ఇంద్రియములు మనస్సు అగు మూడింటితోఁ గూడి వ్యవహరించు నాత్మయన దేహి. భోక్త యనఁ బడు. భోక్త యన ఫలముల నభిలషింపుచు నట్టి ఫలములకు నియతకారణములగుఁ గర్మములను యథోచితవిధి నాచరింప సమకట్టినవాఁడని యభిప్రాయము. అనుపేతులగు ననగా నుపనయనసంస్కారరహితులగు ద్విజులకు స్వోచితములగుఁ గర్మలయందును అధ్యయనాదులందును నధికార మెట్లుఁ గలుగదో యాతీరుననే యదీక్షితులకు మంత్రానుష్ఠానము దేవార్చనము మొదలుగాఁగల విశేషములందు నించుకేనియు నధికారము గలుగనేరదు. గావున సుపానకుఁడు మంత్రసంస్కారమును బడయ వలయును. దీక్షా శబ్దార్థ మిట్లు నిర్వచింపఁబడి యున్నది.
"దీయతే జ్ఞానవిజ్ఞానం క్షీయన్తే పాపరాశయః ।
తేన దీక్షా ఇతి ప్రోక్తా ప్రాప్తా చే త్సద్గురో ర్ముఖాత్ ॥
అసద్గురుః స్వయం నష్టః కథం తారయతే పరమ్ ।
వింశ ద్విశ్వోపక గుణై ర్యుక్తో య స్స గురు ర్భవేత్ ॥-
గుర్వనుజ్ఞామృతే మోహా ల్లోభాద్వా కురుతే యది ।
సపుత్రదారో నిధనం ప్రాప్నువ న్నిరయం వ్రజేత్ ।
తస్మా త్పూర్ణాభిషేకేణ ప్రాప్తానుజ్ఞః సమాచరేత్॥అని
దీక్షావిశేషము వ్యతిరేకముఖమున స్తవముసేయఁబడుచున్నది.

దీక్షాధికారమునకు యోగ్యత

ద్విజులకు దీక్షాధికారయోగ్యతకు హేతు వుపనయనమును తీవ్రవేదనయును, ద్విజస్త్రీలకు వివాహము తీవ్రవేదనయును, శూద్రులకు నాచార్యానుగ్రహమే యోగ్యతకుఁ గారణమని సర్వతంత్రములయొక్కయు పుష్కలమగు నిర్ణయము.

ఆచార్యునకు హితోపదేశము

విద్యాభిలాషియు, దీక్షాభిలాషియు నగు శిష్యుని లెస్సగఁ బరీక్షించి యాచార్యుఁడు దీక నొసంగవలయును. లేనిచో గొప్ప యనర్థమునకుఁ గారణము గల్గునని స్మరింపఁ బడుచున్నది. మేరుతంత్రమునందు—
"ధనార్థినః గురవః శిష్యాః సిద్ధ్యర్థినః కలౌ ।
తస్మా న్న చోభయో స్సిద్ధి ర్దేవతానాం విడంబనమ్॥
దత్త్వా దీక్షాం తు లోభాద్యై ర్దేవతాశాప మాప్నుయాత్ ।
పరశిష్యే చేష్టవంశే ధూర్తే పణ్డితమానిని॥
స్త్రీద్విష్టే సామయే త్రస్తే వ్యంగే దీక్షా తు నిష్ఫలా ॥"
యని—ఇటులనే వామకేశ్వరతంత్రమునందు—
"శృణు దేవి మహాగుహ్యం యోగినీహృదయం పరమ్।
త్వత్ప్రీత్యా కథయా మ్యద్య గోపితవ్యం విశేషతః ॥
ఏవం త్వయాహ మాజ్ఞప్తో మదిచ్ఛారూపయా ప్రభో ।
కర్ణాత్కర్ణోపదేశేన సంప్రాప్త మవనీతలమ్ ॥
న దేయం పరశిష్యేభ్యో నాస్తికానాం న చేశ్వరి ।
న శుశ్రూషాలసానాం చ నైవా నర్థప్రదాయినామ్ ॥
పరీక్షితాయ దాతవ్యం వత్సరోర్ధ్వోషితాయ చ ।
ఏతత్ జ్ఞాత్వా వరారోహే సద్యః ఖేచరతాం వ్రజేత్॥"
అని.
యాస్క నిరుక్తమున నిట్లు స్మరింపఁబడి యున్నది—
"ఏతేన విద్యా హవై బ్రాహ్మణ మాజగామ ।
గోపాయ మా శేవధిష్టేహ మస్మి । అసూయకాయా నృజవే యతాయ న మా బ్రూయా వీర్యవతీ తథా స్యామ్ ॥" అని.

ఆత్మపురాణమునందు

"బ్రహ్మవిద్యాతినంభిన్నే బ్రహ్మిష్ఠం బ్రాహ్మణం యయౌ ।
వరాంగనా సమాం మా హ మాకృథాః సర్వసేవినామ్ ॥
శేవధి స్త్వక్షయ స్తేహ మిహ లోకే పరత్రచ ॥" యని ప్రారంభించి—
"నిన్దా గుణవతాం తద్య త్సర్వథా ర్జవశూన్యతా ।
ఇన్ద్రియాధీనతా నిత్యం స్త్రీసంగ శ్చావినీతతా ॥
కర్మణా మనసా వాచా గురౌ భక్తివివర్జనమ్ ।
ఏవమాద్యా యేషు దోషా స్తేభ్యో వర్జయ మాం సదా ॥
ఏవంహి కుర్వతో నిత్యం కామధేను రివాస్మితే ।
వంధ్యాన్యథా భవిష్యామి లతేవ ఫలవర్జితా ॥" యని
తస్మా దేవంవిధం శిష్యం న గృహ్ణీయా త్కథంచన ।
యది గృహ్ణాతి మోహేన తత్పాపై ర్వ్యాప్యతే గురుః॥"
యని—

గుర్వనుగ్రహ సంపాదమునకు గురుదక్షిణ

విద్యాభిలాషి శాస్త్రముచే నుపదేశింపఁబడినట్టి సద్గురువును వెదకికొని యాతనిచెంతఁ జేరి యథావిధిగ నాతనిచేఁ

బరీక్షితుఁడై దీక్షను బడసి యథాశక్తి గురువునకు దక్షిణ నొసంగవలయును. లేనిచో నాతని శక్తి శిష్యునకు సంక్రమింపదని తంత్రరాజమున నిట్లు నిర్వచింపఁబడి యున్నది

"ఏవం దేవి ప్రతిష్ఠాయాం క్రమః సాన్నిధ్యకారకః ।
గురవే దక్షిణాం దద్యాత్ప్రత్యక్షాయ శివాత్మనే ॥
సర్వస్వం వా తదర్ధం వా తదర్ధం వా తదాజ్ఞయా ।
న చేత్తచ్ఛక్తిసంక్రాన్తిః కథ మస్య భవిష్యతి ।
గజాశ్వమహిషీ మేషపశుదాసమహీమయమ్ ।
సువర్ణం భూషణం వాసో భవనం వాన్యదీప్సితమ్ ।
దద్యాత్స్వశక్తితో భక్త్యా త్వశక్తో యపి సర్వదా ।
సర్వదాసౌ సదాయత్తః తేన సిద్ధి ర్భవిష్యతి ॥" యని.

ఇట్లు వర్తించు గురుశిష్యులు ఇహలోకమునందును బరలోకమునందును మహదైశ్వర్యమును బొందుదురను టకు నించుకేనియు సందియము లేదని మేరుతంత్రము నందు స్మరింపఁబడియున్నది—

"భక్తిశ్రద్ధాన్వితౌ శిష్యగురూ సంపూర్ణలక్షణౌ ।
సర్వోపి మార్గ స్తత్కాలం భుక్తిముక్తిప్రదాయకః ॥"

మేరుతంత్రమునందు—

స్త్రీశూద్రాదులకుఁ గూడ నధికార విశేషము ఇట్లు నిర్వచింపఁబడుచున్నది-

"స్వాగమోక్తేన మార్గేణ స్త్రీశూద్రైరపి పూజనమ్ ।
కర్తవ్యం సంస్కృతై స్తైశ్చ స్వాగమోక్తేన వర్త్మనా ।
విధవాయా స్సుతాదేశా త్కన్యాయాః పితు రాజ్ఞయా ।
భర్త్రైవ దీక్ష్యతే భార్యా యతోసౌ సర్వదా గురుః ।
తయాపి పూజ్యో దేవస్య బుద్ధ్యాసౌ సర్వసాధనైః ॥"

తన్త్రస్వరూపము

విద్యాభిలాషి సద్గురువుచే లెస్సగ దీక్షను బడసి అభీష్టదేవతానుగ్రహముకొఱకు దేవతోపాసనాతంత్రమును యథావిధి నారంభించి నిత్యము యథోచితముగను యథాశక్తిగను నాచరింపుచుండవలయును.

తంత్రమన్నని నిత్యము నైమిత్తికము కామ్యము అని ముత్తెరంగులు. అందు నిత్యము మఱల ప్రధానము అంగము అని రెండు విధములు. అందు ప్రధానతంత్రమునకు దేవత గాయత్రి యని చెప్పఁబడుచున్నది. అయ్యది ప్రకట యనియు గుప్త యనియు రెండు విధములు. అందు ప్రకట యనునది యిరువదినాలు గక్షరములతో నొప్పారుచు నుపనయనదీక్షచే ద్విజులకు సంప్రాప్తమగుచున్నది. అయ్యది ద్విజత్వాధికారహేతువగుచు శ్రౌతము స్మార్తము మొదలుగాఁ గల సకల విద్యలకును అధికారహేతు వగుచున్నది. అయ్యది యథోచితకాలమున నుపదేశము సేయఁబడవలయును. లేనిచో ద్విజత్వము లభింపకపోవుట యటుండ శ్రౌతస్మార్తాదికర్మలయం దెట్టి యధికారమును లేకపోవుట యటుండ వ్రాత్యత యను ప్రత్యవాయము గూడఁ గల్గుచుండుటచే నట్టివాడు గేవలము పశుతుల్యుఁడె యగుచు సర్వకర్మ బహిష్కృతుఁడగుచున్నాఁడని శ్రుతిస్మృతిసదాచారప్రమాణము లుద్ఘోషింపుచున్నవి. అట్టివారలతో ద్విజు లెంతమాత్రమును యౌనధర్మములనుగాని బ్రహ్మధర్మములనుగాని నాచరింపకఁబోవుట యటుండ వారలు సంఘమునందు సర్వవిధముల నికృష్టులుగఁ ద్రోసివేయఁ బడుచుందురు. ఇఁక గుప్త యన్నని యుపనీతునిచే వేదనాపూర్వకముగ నభ్యుదయనిశ్శ్రేయసనసాధనముగ యథోచితవిధిచే నన్వేషణముఁ జేసి గుర్వనుగ్రహముచేఁ బడయవలసిన విశేషము. అంతవఱకు నయ్యది గోప్యమె యగుటచే గుప్త మని జెప్పఁబడుచున్నది. అయ్యది మందమధ్యమోత్తమ భేదములచె మూడువిధములుగ నలరారుచున్నది. అందలి యుత్తమదీక్ష పూర్ణదీక్ష యని పండితపామరసామాన్యముగఁ జెప్పఁబడుచున్నది. అయ్యది సకలవిద్యాధికార హేతువును పరోపదేశాధికారహేతువునుగూడ నగుచున్నది.

ఇఁక సంగమన్నని గాణాపత్యము, శైవము, వైష్ణవ, సౌరము అని నాల్గు విధములు; ప్రధాన మంగసహితమగుచు పంచాయతనోపాసనమని కొనియాడఁబడుచున్నది. ఇట్టి పంచాయతనవిద్యయే శ్రీవిద్యయని బుధులచేఁ గొనియాడఁబడుచున్నది. పంచాయతనోపాసనాఫలము పద్మపురాణమున పుష్కరఖండమున నాహ్నికప్రకరణము నందు నిట్లు నిర్వచింపఁబడుచున్నది.

"అతః పరంచ దేవానా ముచ్చనం కారయే ద్బుధః ।
గణేశం పూజయే ద్యస్తు విఘ్న స్తస్య న బాధతే ॥
ఆరోగ్యార్థేఽర్చయే త్సూర్యం ధర్మమోక్షాయ మాధవమ్ ।
శివం ధర్మార్థమోక్షాయ చతుర్వర్గాయ చణ్డికామ్ ॥ యని.
అన్యచ్చ :—
ఆరోగ్యం భాస్కరా దిచ్ఛే ద్ధన మిచ్ఛే త్పరామ్బయా ।
ఐశ్వర్య మీశ్వరా దిచ్ఛే న్మోక్ష మిచ్ఛే జ్జనార్దనాత్ ॥
నిర్విఘ్నార్థసిద్ధిః స్యా ద్గణనాథస్య చాజ్ఞయా ॥ యని

పర్వములు మొదలుగాఁగల కాలభేదములచే విధింపఁబడునది నైమిత్తికమని చెప్పఁబడుచున్నది. కామ్యమన్ననో యైచ్ఛికము. అయ్యది అభ్యుదయము, శాన్తికము పౌష్టికము అను బలుతెరంగుల బరగుచున్నది.

నిత్యవిశేషము—నిత్యము సాధారణము అసాధారణము అని రెండువిధములు. సాధారణము మన్వాదులచే స్మృతులచే నుపదేశింపఁబడినది. అసాధారణమన్ననో దీక్షచే గురువువలనఁ బొందబడినది యని విశేషము.

అందు మొట్టమొదట సాధారణమును బిమ్మట సాధారణా సాధారణరూపమును సామాన్యముగ నిర్వచింపఁబడు చున్నది—

ఉపాసనాతంత్రమన్ననో బ్రాహ్మముహూర్తమున సుషుప్తి నుండి మేల్కొనినది మొదలు మఱల రాత్రి రెండవ యామమున నిద్రించువఱకును వ్యాపించియున్నటులఁ దెలియవచ్చెడిని. దీక్షితునిచే మనస్సుచేతను వాక్కు చేతను కర్మచేతను నెయ్యది స్మరింపఁబడునో యెయ్యది పలుకఁబడునో యెయ్యది చేయఁబడునో యయ్యది యంత యుఁ దంత్రమని సంప్రదాయవిదులచేఁ జెప్పఁబడు చున్నది. అందులకు నిదర్శనము—"ప్రాణబుద్ధిదేహ ధర్మాధికారజాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థాసు మనసా వాచా కర్మణా యచ్చ స్మృతం యదుక్తం యత్కృతంతత్సర్వం బ్రహ్మార్పణం భవేత్" అను నాశీస్సు—ఉపాసకులకు సువిదితమేకదా!

తంత్రము:—సద్గురువువలన దీక్షను బడసిన సాధ కుఁడు తంత్రమును లెస్సగఁ దెలిసికొని యాచరింపవల యును. అయ్యది సూత్రరూపమున నిట్లు నిర్వచింపఁబడు చున్నది.

"బ్రాహ్మే ముహూర్తే చోత్థాయేష్టదేవతాం స్మృత్వా హస్తౌ పాదౌ చ ప్రక్షాల్యాన్యవస్త్రం పరిధీయాచమ్య బ్రహ్మరన్ధ్రే నిజగురుం ధ్యాత్వా మానసోపచారై స్సంపూజ్య "ప్రాతఃప్రభృతి సాయాన్తం సాయాదిప్రాతరన్తతః యత్క రోమి జగన్నాథ తదస్తు తవ పూజనమ్" ఇతి గురవే సర్వం నివేద్య త్రిపురసున్దరీం ధ్యాత్వా గురుమన్త్రదేవతాత్మనా మైక్యం విభావ్య జపాం కుర్యాత్॥ తతః—"త్రైలో క్యచైతన్యమయి త్రిశక్తే విశ్వస్య మాత ర్భవదాజ్ఞయైవ। ప్రాతః సముత్థాయ తవ ప్రియార్థం సంసారయాత్రా మను వర్తయామీ"తి దేవీం సంప్రార్థ్య। "సముద్రమేఖలే దేవి పర్వత స్తనమండలే। విష్ణుపత్ని నమ స్తుభ్యం పాదస్ప ర్శం క్షమస్వమే" ఇతి భూమిం సంప్రార్థ్య శ్వాసయుక్తం పాదం నిధాయ గృహా ద్బహి ర్వ్యాప్యాం నైరృతీం వా దిశం వ్రజేత్। అథ మౌనీ దక్షిణకర్ణోపవీతవాన్ నివీతం పృష్ఠతః కృత్వా సంవృతమస్తకో మూర్ధాన మస్పృశన్ రహస్యే మలం విసృజ్య మృత్తికయా జలేనచ యథావిధి శౌచం కృత్వా పశ్చా ద్దేశాన్తరం గత్వోపవీతవా నాచామేత్। అథావ్యగ్రః ప్రాఙ్ముఖో నిషణ్ణో దంతధావనం కుర్యాత్। పున రాచమ్యారుణోదయే తీర్థస్నానం కుర్యాత్। తీర్థ స్నానాశక్తౌ గృహస్నానం కుర్యా ద్యథావిధి। అథ నవశ మఖణ్డం శ్వేతం ధౌతవస్త్రద్వయం ధృత్వా స్నానవస్త్రం పరిపీడ్యాచమ్య తిలకం ధృత్వా స్థిరమనాః ప్రాఙ్ముఖ ఉపవిశ్య పవిత్రపాణిస్సన్నాచమ్య ప్రాణానాయమ్య స్వశాఖోక్తవిధినా సన్ధ్యా ముపాసీత। అథ సూర్యాయార్ఘ్యం దత్వా తీర్థతోయం సమాదాయాత్మనో మన్దిరం గత్వా స్వశాఖోక్తవిధినా సత్యహోమం కృత్వా బ్రహ్మయజ్ఞం నిర్వర్త్య తర్పణ మాచరేత్। తతః పూజాసంభారవా న్యాగమన్దిరం గత్వోపవిశ్యాసనే శుద్ధె గురూపదిష్టవిధినా పఞ్చాయతనమర్చయే ద్యథాధికారమ్। తతో మాధ్యా హ్నికవిధిం కృత్వా భుఞ్జీత। భుక్త్వా చాచమ్య తాంబూలం భక్షయేత్। దివాస్వాపం మైథునంచ న కుర్వీత। అథా సాయం సిద్ధాన్తచిన్తనం కుర్యాత్। కాలే సమనుప్రాప్తే సాయ న్తనీం సంధ్యాం హోమం చ విదధ్యాత్। తతో దేవార్చన మాచరే ద్గురూపదిష్టేన విధినాథ భోజనం కుర్యాత్। తతః పుష్పానులేపనం కృత్వా శుద్ధశయ్యాయాం శయీత। ప్రాప్తే నిమిత్తే సపర్యావిధినా భార్యయా సహ శయీత యావన్నిద్రే తఃపాతః। తదపి నిషిద్ధదివసేషు వర్జయేత్। ఏవ మహ రహః సమాచారత స్సిద్ధి ర్భవతి సిద్ధిర్భవతి॥"

ఆహారనిద్రాభయమైథునాదికర్మలు పశ్వాదులకు వలెనే మనుష్యులకుఁగూడ నైసర్గికముగ సమానములే యైనను అధికారవంతులగు పురుషులచే సకలక్రియలును శాస్త్ర చోదితవిధిచే యథాకాలము మంత్రములచే సంస్కరింపఁ బడి నిర్వర్తింపఁబడినచో పురుషులు పశుభావమువలనఁ దొలగి దేవతాభావమును బడయుదు రనుటకు శ్రుతిస్మృతి సదాచారములు పరమప్రమాణము.

తంత్రసూత్రవ్యాఖ్యానము

పై తంత్రసూత్రముచే నుపదేశింపఁబడిన కర్మలయొక్క విశేషము జిజ్ఞాసువులయొక్క పరమప్రయోజనమునకై సంక్షేపముగా వ్యాఖ్యానము సేయఁబడుచున్నది.—

గురుశబ్దార్థ మిట్లు నిర్వచింపఁబడుచున్నది—

"గుశబ్ద స్త్వన్ధకారః స్యాత్ రుశబ్ద స్తన్నిరోధకః।
అన్ధకారనిరోధత్వా ద్గురు రిత్యభిధీయతే॥
గకార స్సిద్ధిదః ప్రోక్తో రేఫః పాపస్య దాహకః।
ఉకారో విష్ణు రిత్యుక్త స్త్రితయాత్మా గురుః పరః॥
గకారో జ్ఞానసంపత్తి రేఫ స్తత్ర ప్రకాశకః।
ఉకారః శివతాదాత్మ్యం గురు రిత్యభిధీయతే॥
గుహ్యాగమార్థతత్త్వానాం బోధనాదపి।
రుద్రాదిదేవరూపత్వా ద్గురు రిత్యభిధీయతే॥—
"వింశద్విశ్వోపకగుణై ర్యుక్తో య స్స గురు ర్భవేత్॥

అను శ్లోకముచేఁ జెప్పఁబడిన విశేషములుగూడ నిచట ననుసన్ధానమును జేసి సద్గురులక్షణమును దెలిసికొనునది.

దీక్ష—దీక్షాశబ్దార్థ మిట్లుఁ జెప్పఁబడుచున్నది.

దివ్యభావప్రదానాచ్చ క్షాలనా త్కల్మషస్య చ।
దీక్షేతి కథితా సద్భి ర్భవబన్ధవిమోచనాత్"॥ అని॥

దీక్ష ఉపనయనదీక్ష, వివాహదీక్ష, యజ్ఞదీక్ష, సంన్యాస దీక్ష యని దీక్షలు పలువిధములఁ దెలియవచ్చుచున్నవి. ఉపనయనదీక్షచే నధికారికి ద్విజత్వము లభించి జన్మసిద్ధి యగును. ఉపనయనదీక్షనొందనిచో ద్విజునకు రెండవజన్మ సిద్ధింపకపోవుట యటుండ నెట్టికర్మమునకు నించుకేనియు నధికారములేక వ్రాత్యతఁ జెందును. దానంజేసి పశు తుల్యుఁడగును. పశువులకంటె వైలక్షణ్యము ద్విపాత్త్వము మాత్రమే. అట్టివాఁడు పితరులకుఁ బుత్రుఁడనికూడ యనిపించుకొన జాలఁడు. దానంజేసి యట్టిసుతుని వేరొకనికి దానమిచ్చుటకుఁగాని, విక్రయించుటకుఁగాని లేదా యసూయతోఁ బరిత్యజించుటకుగాని యర్హులు గానేరరు. ఉపనయనముచే ద్విజత్వము లభింప మాతా పితరులచే నొకరికి దానమిచ్చుటకును విక్రయించుటకును లేదా త్రోసిపుచ్చుటకును యోగ్యతగల పుత్రత్వము నొందు చున్నాడు. దీక్షితుఁడగు వటువునకు విద్యాగ్రహణాధి కారము గలుగుచున్నది. వివాహదీక్షయందు దీక్షితయగు కన్యకకు పుత్రికాత్వము కర్మాధికారమును గల్గును. వివాహదీక్షచే నాడుపిల్లకు ద్విజత్వము లభించుటచేఁ బుత్రికవలన మాతాపితరులు బొందవలసిన కార్యములకు నధికృతు లగుదురు. యజ్ఞదీక్షచే యాగాధికారము గలు గును. సంన్యాసదీక్షచే జ్ఞాననిష్ఠకుఁ దగు నధికారము గలుగును. దీక్షావిధులు సుగోప్యములును గురుముఖైక వేద్యములును. దానం జేసియే "పూర్ణదీక్షాక్రమం దేవి యస్య కస్యాపి నోచ్చరేత్। ద్వాదశాబ్దం గురుశ్శిష్యం శోధ్యానంతర ముచ్చరే"త్త నువిధి బరగుచున్నది.

సాధకుఁడు :—సాధకశబ్దార్థ మిట్లు స్మరింపఁబడు చున్నది—

"సారసంగ్రహణాచ్చైవ ధర్మమార్గప్రవర్తనాత్।
కరణగ్రామనియమా త్సాధక స్సోఽభిధీయతే ॥" యని.

తంత్రము :—తంత్రమనఁ గర్తయొక్క కామనాసిద్ధికి హేతుభూతమగు దేవతానుగ్రహమును సంపాదించుటకు ననుకూలమగు పురుషవ్యాపారమని లక్షణము. అయ్యది సద్గురువువలనఁ బొందఁబడవలసిన విశేషములలో నగ్రగణ్యము,

బ్రాహ్మీముహూర్తము :—ఉషఃకాలము. "పంచపంచ ఉషఃకాలః సప్తపఞ్చారుణోదయః ః అష్టపఞ్చ భవే త్ప్రాతః శేషః సూర్యోదయః స్మృతః" అనుచు నుషః కాలము నిరూపింపఁబడెను. అట్టికాలము రాత్రియందు పశ్చిమయామమని కూడ చెప్పఁబడును. అయ్యదియే పిపీలికాదిబ్రహ్మపర్యంతముఁగల సకలప్రాణులకును నైసర్గికముగ సుషుప్తినుండి మేల్కొను కాలముగా నల రారుచున్నది.

ఇష్టదేవత :—దేవతాశబ్దార్థ మిట్లు నిర్వచింపఁబడు చున్నది.

"దేహ మాస్థాయ భక్తానాం వరదానాచ్చ పార్వతి।
తాపత్రయాదిశమనా ద్దేవతా పరికీర్తితా ॥" యని—

ఏ దేవతయందుఁ దనకుఁ బరమప్రీతి యుండునో యయ్యది యభీష్టదేవత యని చెప్పఁబడును. నిద్రలేచిన వానికి ప్రాతఃస్మరణము అధికారమునుబట్టి దేవతాభేద ముచే భేదించుచుండును.

ఆచమనము :—"అన్తర్జాను శ్శుచౌ దేశే ఉదఙ్ముఖో పవిష్టో బ్రాహ్మేణ తీర్థేన శనైశ్శనై స్తోయం త్రిః పిబేత్। తతోఽంగుష్ఠమూలే నాస్యం ద్వి రున్మృజ్య సకృ దుప స్పృశే దాస్యమ్। అథ దక్షిణేన తోయం గృహీత్వా సవ్య హస్తే పాదయోః శిరసి సంప్రోక్ష్య ఖానిచోపస్పృశేత్। చక్షుషీ నాసికే శ్రోత్రే హృదయ మాలభతే।" ఇట్లు ఆచ మనవిధాయక స్థలములన్నిటియందు నాచమనము సేయఁ బడవలయును.

బ్రహ్మరంధ్రము :—మూర్ధ్నిప్రదేశము సహస్రారచక్ర మని యుపాసకులచేఁ జెప్పఁబడుచున్నది. అయ్యది శ్రీగురువుల స్థానముగా విధింపఁబడుచున్నది.

నిజగురువు :—తనకు మన్త్రోపదేశమును గావించిన గురువే నిజగురువని చెప్పఁబడును. అట్టి గురుధ్యానమ నిన నాతని పాదుకాధ్యానము; పాదుక యన్ననో గురువుచే నుపదేశింపఁబడిన మంత్రస్వరూపము. పాదుక యనః

"పాలనా ద్దురితచ్ఛేదా త్కామితార్థస్య వర్ధనాత్।
పాదుకేతి సమాఖ్యాతా మమ తత్త్వం తవప్రియే ॥"

మానసోపచారములు :—విధినాచరణం ప్రోక్త ముప చార మితి స్మృతమ్। ఇచ్చట—లమిత్యాది బీజములచే మానసికముగఁ జేయఁబడు గంధ పుష్ప ధూప దీప నైవేద్యములే మానసికోపచారము లనఁబడును.

త్రిపురసున్దరీధ్యానము:—త్రిపురసున్దరీధ్యానము యథా ధికారము గురూపదిష్టమార్గమున నాచరింపఁబడ వలయును.

గురుమన్త్ర దేవతాత్మలకు నైక్యము :—గుర్వాదులకు భావనచే నేకత్వమును సంపాదింపవలయును. అద్దానిచే నంతరాత్మవేదనము గల్గును ఆత్మకును దేవతకును నుపా ధినిరాసముచే నేకత్వ మలవడును. దేవతకును మంత్ర మునకు వాచ్యవాచకభావముచే నైక్యము సహజము. అటులనే గురువునకుఁగూడ ఒకానొకవేళ నిట్టి భావన యుపాసనాకాలమునందుఁ గల్గుటకు నవకాశము చాలక పోయినను నియ్యది క్షణమాత్రమైనను నుపాసనాంగముగ సంపాదించినచో నయ్యది పురుషసంస్కారహేతువుగా నలరారును. మహాఫలప్రదమగును. కావున సాధకుఁడు

ప్రాజ్ఞత మీఱ నిట్టి యైక్యజ్ఞానమును సంపాదింప వలయును.

అజపావిధానము :—జపమునది పురుషప్రవృత్త్యధీనమైనట్టి మానసికముగాని వాచికముగాని లేకాయుభయ రూపమైనట్టి కాని మన్త్రావృత్తి. అజప యన్ననేతద్భిన్నమును సహజసిద్ధమును సకలప్రాణిజీవనాధారభూతమును సకలకరణవృత్తి హేతుభూతమును 'హంసస్సోహ' మను స్వరూపమగు నుచ్ఛ్వాసనిశ్వాసాత్మకమగు ముఖ్యప్రాణవృత్తిరూపమగు గాయత్రి యని విఖ్యాతమగుచున్నది. అయ్యది యిట్లు నిర్వచింపఁబడియున్నది.

"శ్వాసోచ్ఛ్వాసతయా దేవి షట్చతాన్యేకవింశతిః ।
సహస్రాణి దివారాత్రౌ హంసః శబ్దజపో భవేత్ ॥
స్పందనత్వేన సకలం వ్యాప్య తిష్ఠతి సర్వతః ।
ఆత్మత్వే నాజపా జ్ఞేయా సూర్యసోమస్వరూపిణీ ॥
నిరంజనస్వరూపా చ నిరాభాసస్వరూపిణీ ।
అతనుత్వతనుత్వాభ్యాం సూక్ష్మత్వేన వరాననే ॥
ప్రబోధాపాదనేనాపి మణ్డితా వహ్నిజాయయా ।
షడఙ్గైః శోభితాం దేవీం హంసేనైవ ప్రపూజ్యతామ్ ॥
అవ్యక్తరూపగాయత్రీం ఛందోవక్త్రాం వరాననే ।
సాక్షాత్పరమహంసాఖ్యాం దేవతాం పరమేశ్వరీమ్॥" అని-

అట్టి యజపాగాయత్రిని కేవల ముచ్ఛ్వాసనిశ్వాసాత్మకమైన వాయువృత్తిమాత్రమే యని యజ్ఞులు దలంచుచుందురు. అట్టి యజపాగాయత్రి నాశ్రయించియే సకలమంత్రములు, సకలక్రియలు లౌకికవైదికములన్నియును ప్రవర్తింపుచున్నవి. "గాయన్తం త్రాయతే" యను వ్యుత్పత్తిచే నీయజపాగాయత్రి యని గూడఁ జెప్పఁబడుచున్నది. ఎంతకాల మీయజపాగాయత్రి ప్రవర్తించి యుండునో యంతకాలమును ప్రాణులకు వ్యవహారక్షమత్వము. లేనిచో వ్యవహారలోపమును సకలజనవిదితమే. అజపావిధానమన్ననో గురుముఖైకవేద్యము.

భూప్రార్థనము :—సర్వకార్యములందును దనకు నాధారభూతమగు భూదేవతయొక్క యనుజ్ఞ యనుల్లంఘనీయము. అట్టి యవజ్ఞతచే భూదేవతకుఁ గోపము గల్గెనేని హద్దులేని యనర్థము గల్గుటకు సందియము లేదు. కావున నట్టి యవజ్ఞతనుండి తన్ను క్షమించి తనకు శ్రేయస్సు నొనర్చుటకుగాను భూదేవతాప్రార్థన మవశ్యకరణీయము.

శ్వాసయుక్తపాదము :—తాను నిదురలేచిన వెంటనే మొట్టమొదట భూమియందు పాదనిక్షేపణసమయమునఁ దన నాసాపుటమున నెద్దానినుండి శ్వాసము చలించుచుండునో యాపాదమే మొట్టమొదటనుంచి నడువవలయును. అద్దానిచే స్వరప్రచారమన శ్వాసప్రచార మాదిన మంతయును సక్రమముగ నడుచుచుండును. దానంజేసి త్రికరణములగు మనోవాక్కాయముల ప్రవృత్తి సక్రమముగ నుండి నియతవ్యాపారమునకుఁ గారణము గలుగును. లేనిచో శ్వాసమునకును దదనుసారి గమనమునకును వైపరీత్యము గలుగఁ ద్రికరణములకును సామరస్యము గలుగనేరదు. దానంజేసి పురుషుఁడు వ్యాకులచిత్తుఁ డగును. దానంజేసి కార్యదక్షుఁడు గాకపోవును గావునఁ జిత్తప్రసాదమునకు శ్వాసయుక్తపాదప్రక్షేపణ మావశ్యకము గావున నయ్యది విధింపఁబడుచున్నది.

బహిర్గమనమునందు దిగ్వ్యవస్థ—ప్రకృతము సయామ్యదిగ్గమనమో నిర్‌ఋతిదిగ్గమనమో విధింపఁబడుచున్నది. ప్రకృతగమనము మలచ్యుతికొఱకు. మలము దేవతలకు హేయమును అసహ్యకరమును, మలభక్షకులగు నసురాదులకుఁ బ్రీతికరము. గావున మలచ్యుతి యాసురస్థానమునందుఁ జేయఁబడవలయును. యామ్యనిర్‌ఋతి దిశలు అసురసేవితములు గావున నట్టి దిగ్గమన మచట విధింపఁబడుచున్నది.

మలచ్యుతికాలమునఁ జేయవలసిన కార్యవిశేషములు—"అథ మౌనీ" యనునది మొదలుగాగల్గి "శౌచం కృత్వా" యనునది యంతముగాఁగల వాక్యముచే మలచ్యుతికాలమున నాచరింపవలసిన విషయము పదేశింపఁబడుచున్నది. మలచ్యుతి యపవిత్రమగు కర్మము; అట్టి కాలమునం దుపవీతము ధరింపఁబడెనేని యపవిత్రమగును, ధరింపఁబడకపోయినచో శూద్రత్వమలవడును గావున ధరింపవలయును. అట్లు ధరించుటయం దపవిత్రమెట్లు గాకుండునో యట్లు ధరింపవలయును—అందుచే "దక్షిణకర్ణోపవీతవా న్నివీతం పృష్ఠతో కృత్వా" యని చెప్పఁబడియెను. దక్షిణకర్ణతలము సర్వవిధములచేత నెల్లయపుడును పవిత్రమేయగుటచే యథోచితవిధిచే ధరింపఁబడినచోఁ బవిత్రతకు లోపముండదు. మలచ్యుతికి ననంతరము మృత్తికచేతను జలముచేతను శౌచము విధింపఁబడుచున్నది—

"ఏకా లింగే గుదే సప్త దశ వామకరే తథా ।
ఉభయోః సప్త దాతవ్యా స్తిస్రో జ్ఞేయాశ్చాపి మృత్తికాః॥
గన్ధలేపక్షయకరం మనోగ్లానిహరం పరం ।
కుర్యా ద్ద్వాదశ గణ్డూషా న్పురీషోత్సర్జనాన్తరే ॥" యని-

స్త్రీశూద్రాదులకుఁ గూడ గంధలేపాదిక్షయకరముగ శౌచము విధింపఁబడుచున్నది. —ఇతి నారాయణస్మృతిః

లౌకిక రాజ్యాంగము - మతప్రాశస్త్యము

కొండముది శ్రీరాములుగారు అడ్వొకేటు, తెనాలి.

ఆర్యమత ధర్మాదాయముల పరిపాలనమునకై ఆంధ్ర రాష్ట్రపాలకవర్గముచే నియమింపఁబడిన అధికారిసమితిలో నుపాధ్యక్షపదవి నలంకరించియున్న శ్రీ సి. వి. ఎల్. వరప్రసాదరావుగారియాదేశమున అన్నవర శ్రీ సత్యనారాయణస్వామివారి ధర్మకర్త మున్నగు వారిచే నాహూతులై భక్తిప్రబోధ మొనర్చుట కొక ప్రణాళిక నేర్పరచుటకు సమీహితులైన పండితులలో కొందఱు ఉపన్యసించుచు మన కేంద్రప్రభుత్వము మతాభిమానము లేని దగుటచే నార్యమత ధర్మములు వికాసము నొందుటకు తగిన వాతావరణము లేదను నిస్పృహను వెలిబుచ్చియున్నారు. అట్టి నిస్పృహ జనసామాన్యమునందును గలదు. అది సమంజసము కాదని నేను నుడివియున్నాను. నే నుపన్యసించు సమయమునఁ గొందఱు పండితులు లేరు. ఆ విషయమును అచ్చట నేను వివరించిన మరి కొన్ని విషయములను విపులీకరించుట యుచితమని నే నీ వ్యాసమును వ్రాయుచున్నాను.

పండితపామరులు నిస్పృహులగుటకు కారణము లేక పోలేదు. ఆర్యావర్తమును దిలీపరఘుశ్రీరామాది సూర్య వంశజులును బురూరవ భరత యుధిష్ఠిరాది చంద్ర వంశీయులును జిరకాలము పరిపాలించిరి. వారు రాజర్షులు. వారికి శ్రుతి స్మృతి సదాచారములు పరమ ప్రమాణములు. పిమ్మట క్షత్రియులును క్షత్రియేతరులును దొర లైరి. కాని వారలకుఁ గూడ నవియే ప్రమాణములు. మధ్యకాలమున నశోకాదులు చక్రవర్తు లైరి. వారు బౌద్ధులు. బౌద్ధధర్మ మపుడు రాజధర్మ మైనది. అటుపిమ్మట మహమ్మదీయులును మొగలాయీలును పరిపాలించిరి. వారు మహమ్మదీయమతస్థులు. ఇస్లామ్ వారిమతధర్మము, రాజదర్మమును అయినది. తరువాత పోర్చుగీసు ఫ్రెంచి బ్రిటిష్ వారు పాలకులైరి. క్రైస్తవము వారి మతధర్మమును రాజధర్మమునుగ విలసిల్లినది. భారతీయుల భాగ్యవశమున భరత ఖండము ఖండితమయ్యును ఎట్టకేలకు వారిచేఁ జిక్కనది. కాన శ్రుతి స్మృతి సమ్మతమైన వైదికమతము రాజధర్మమని వారేల ప్రకటించుకొనరాదు ? పాకిస్తానీయులు ఇస్లాము తమ రాజధర్మ మని ప్రకటించుకొన లేదా ? యని పండిత పామరు లేకగ్రీవముగ ప్రశ్నించుచున్నారు.

వారి సంప్రశ్న మనుచితమని త్రోసివేయఁదగినదికాదు. కాని మన రాజ్యాంగ మెట్లు ప్రసవావస్థఁజెంది జననమైనదో వారు గమనించుటలేదు. మనరాజ్యాంగము ప్రజాస్వామికము. ప్రజాప్రతినిధులవలన నిర్మాణము చేయఁబడినది. ప్రజాప్రతినిధు లప్పటి శాసనసభ్యులు. వారు ప్రజలచే నెన్నుకొనఁబడినవారు. వారు రాజ్యాంగనిర్మాణము నందతికుశలులైన శాస్త్రజ్ఞుల సహాయముతో వివిధ దేశ రాజ్యాంగములను శోధించియు వాటిపై విమర్శకులు నిర్దాక్షిణ్యముగ వ్రాసిన గ్రంథజాలమును బరికించియు చిరకాల మాలోచించి మన రాజ్యాంగనిర్మాణము చేసియున్నారు. ప్రజాప్రతినిధులలో కొందఱు హిందువులు, మరికొందఱు క్రైస్తవులు, ఇంకను గొందఱు మహమ్మదీయులు, పారసీలు మున్నగువారై యుండిరి. ప్రభుత్వ-ధర్మము వైదికధర్మ మన్న హిందువులు కానివా రందఱకును గడుపుమంటయేకదా? అట్లే క్రీస్తవమో ఇస్లామో ప్రభుత్వమతధర్మమన్న హిందువు లంగీకరించరుగదా ? కాన నాసేతు శీతాచలపర్యంతము మనదేశమునఁగల మత ధర్మములన్నియు రాజధర్మములనియైనను జెప్పవలె, లేదా ఏమతధర్మమును రాజధర్మము కాదనియైనను జెప్పవలెను. అన్నియు రాజధర్మములని చెప్పుట కేమతాభిమానులు సమ్మతింపరు. సమ్మతించినను అది ఆచరణయోగ్యము కానేరదు. కాన రెండవదియే అనుసరణీయమైనది. ప్రపంచమున అనేకదేశముల ప్రాముఖ్యముగఁ బ్రజాస్వామికములుగల దేశముల రాజ్యాంగములఁ బరిశీలించినచో రాజ్యాంగములు మతాచారములతో ముడిపెట్టబడియుండనట్లు మనము గ్రహించఁగలము. మతము వ్యక్తిగత మనియుఁ బ్రజల ఆర్థిక సాంఘికనైతిక రాజకీయ వ్యవహారములతో సంబంధముగల రాజ్యతంత్రమునకును వ్యక్తిగతమైన మతమునకును సంబంధము లేదనియును ఆయాదేశ రాజ్యతంత్రనిర్మాతల యభిప్రాయమైనట్లు తెలియవచ్చుచున్నది. ఆ సూత్రమునే మనప్రజాప్రతినిధులు ప్రమాణముగ నంగీకరించినట్లుకూడఁ దెలియవచ్చుచున్నది. మన మెన్నుకొన్న ప్రతినిధు లొనరించిన శాసనమును మనము ఉల్లంఘించుట రాజనీతి కాదు. మన ప్రతినిధివర్గముచేతనే రాజ్యాంగము సవరణ చేయించుటయు అంతదనుక దానికి కట్టుబడియుండుటయును రాజనీతియై యున్నది. సవరణ దేశకాలస్థితులను బట్టి ప్రయత్నించ దగినదా కాదా యను విషయము గాఢముగ యోచించవలసినదై యున్నది.

ప్రభుత్వము మతధర్మాభిమానము లేనిదైనను రాజ్యాంగమునఁ బ్రజలు వ్యక్తులుగఁగాని సంఘముగఁగాని తమ తమ మతాచారముల స్వేచ్ఛగ ననువర్తించ వచ్చుననియు

సహజముగ వారి కావిషయమునఁగల స్వత్వమును బ్రభుత్వము పరిపాలించుననియు రాజ్యాంగముననే ఒక నియమ మంగీకరింపఁ బడియున్నది. ప్రభుత్వమునకు మతాభినివేశము లేని కారణమునఁ బ్రజలలో నానాటి కభివృద్ధి చెందుచున్న మతమునందలి యౌదాసీన్యము ప్రమాదకరముగఁ బరిణమించ గలదను భయముతోనే కేంద్ర ప్రభుత్వ సర్వాధికారియైన శ్రీ బాబు రాజేంద్రప్రసాదు గారు తామేగిన చోట్లనెల్ల మున్ముందుగ దేవాలయముల స్వామిదర్శనము చేసికొనుచు నర్చించి తీర్థప్రసాదములఁ గైకొనుచు మఠాధిపతులను భక్తిపూర్వకముగ సేవించి వారి ఆశీర్వాదములను బొందుచునున్నారు. ఆంధ్రరాష్ట్ర మంత్రులలో శ్రీ చంద్రమౌళిగారును అట్లే చేయుచున్నారు. తక్కినవారుకూడ వారి అడుగుజాడలలో నడిచిన యెడల ప్రజల కుత్సాహము కల్గఁగలదు.

"యద్య దాచరతి శ్రేష్ఠః త త్తదే వేతరో జనః
స యత్ప్రమాణం కురుతే లోక స్త దనువర్తతే। అని
కదా శ్రీ కృష్ణభగవానుని యుపదేశము.

మరియొక విషయము. వైదికధర్మమునందు భక్తి శ్రద్ధలను బురికొల్పు పండితులు తమ యుపన్యాసములలో వైదికమతములలోనే ఒక దానిని భూషించుటయు మరియొకదానిని దూషించుటయును వదలివేయుట యవసరము. ఆంధ్రదేశమున ద్వైతము అద్వైతము విశిష్టాద్వైతము నను వైదికమతములు ప్రబలియున్నవి. అందు విశిష్టాద్వైతము వైష్ణవ శైవభేదములతో నొప్పుచున్నది. కేవలవైష్ణవులకు వైష్ణవక్షేత్రములు మాత్రమే సేవ్యములు అట్లే కేవలశైవులకు శైవక్షేత్రములు మాత్రమే సేవింపఁ దగినవి. విశిష్టాద్వైత ద్వైతమత స్వరూపములలో భేదమున్నను మధ్వమతావలంబులు వైష్ణవులుగనే పరిగణింపఁబడుచున్నారు. అద్వైతులకు మాత్రము శివకేశవ భేదములేదు. మతభేదము లెట్లున్నను సగుణబ్రహ్మోపాసనము మువ్వురకును ఉపాదేయమే. ఉపాసనాదియందును అంతగా భేదములేదు. కావుననే విశాలహృదయులైన ధీమంతులును భగవద్భక్తులును భిన్నమార్గములొకే గమ్యస్థానమును బోధించునట్లు భిన్నమతములు కూడ నధికారి భేదమునుబట్టి క్రమముగనో సాక్షాత్తుగనో ఒకే బ్రహ్మమును బోధించునని బోధించియున్నారు. మహిమ్నస్తవములోని క్రింది శ్లోకమును బరికించిన ఆ విషయము తేటపడఁగలదు.

త్రయీ సాంఖ్యం యోగః పశుపతిమతం వైష్ణవమితి
ప్రభిన్నే ప్రస్థానే పర మిద మదః పథ్య మితిచ
రుచీనాం వైచిత్ర్యాత్ ఋజుకుటిల నానాపథజుషాం
నృణా మేకో గమ్యః త్వమసి పయసా మర్ణవ ఇవ."

దురదృష్టవశమున నొకానొకప్పుడు మన మాతృదేశమున మతవైషమ్యములు విపరీతముగఁ బ్రబలియుండియుండుట వాస్తవము, మత సామరస్యము బోధించవలసిన కాలమిది యని పలువురు గ్రహించియున్నారు. అట్లు చేయనియెడల వాటిల్లు అనర్థకములును గుర్తించియున్నారు. కాన మతవిషయములంగూర్చి యుపన్యసించు పండితులు తమ శ్రోతలకు ఒక మతము ఉత్కృష్టమైనదనికాని మరియొకటి నికృష్టమైనదనిగాని బోధించి వైషమ్యములు పెంపొందించక భిన్నమతముల సామరస్యమును ప్రపంచించుట కర్తవ్యమని మనవిచేయుచున్నాను. భిన్నమతస్వరూప నిరూపణము చేయఁగూడదని నా యభిప్రాయము కాదు. చేయవచ్చును. ముండనమండనములు చేయుట తగ దనియే నాతలంపు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

హేమచూడోపాఖ్యానము

"కృష్ణభిక్షు"

(పూర్వతో ఽనువృత్తము)

తర్వాత, చపలచెల్లెలింకొకతె కలదు. దానిపేరు మహాశన. అది మనస్సు కింపని అయస్థిరునే మగనిగా గోరెను. అస్థిరు డెపు డామెయందు ఎక్కువగా మేలుపడెనో అపుడు దానిప్రీతికొఱకతడు భోగముల తెచ్చుకార్యమున తత్పరుడాయెను. ఎంతతెచ్చినను క్షణమాత్రమున దానిని మ్రింగి మఱల నాకలి పీడింపగా భోగముల దెమ్మని ఎప్పుడును ప్రియుని నాజ్ఞాపించును. అతడును ఎప్పుడును తెచ్చుటకే చూచును. అయిదుగురు బిడ్డలు తెచ్చినదానిని, మగడు మోసి తెచ్చినదానిని, క్షణమున మ్రింగి మఱల నాకలిపీడచేఁ గ్రుంగును. ఎప్పుడు భోగవిషయముల దెండని బిడ్డలను పతిని అజ్ఞాపించును. స్వల్పకాలములోనే అదియు నిద్దరు బిడ్డలఁ గన్నది. వారిలో బెద్ద 'జ్వాలా

ముఖుడు.' పిన్న 'నింద్యవృత్తుడు.' ఎల్లకాలమును తల్లికి ప్రియతము లిద్దరు పుత్రులును. మహాశనయం దాసక్తిచే నస్థిరు డామెను గౌగిలించునో అపుడు జ్వాలాముఖుని జ్వాల యతని దేహమునం దంతట నెగయును. అస్థిరుడు మిక్కిలి పీడింపబడి గాఢమూర్ఛలో మునుగును. ఒకప్పుడు ప్రియసూనుడైన నింద్యవృత్తునితో గూడుకొని మృత తుల్యు డగును.

ఇట్లు అస్థిరు డెప్పుడు దుఃఖభోగములందు తత్పరు డాయెనో అప్పుడే స్వభావశుద్ధయైన నానఖి పుత్రవాత్సల్యము చేత దుఃఖభారము గైకొన్నది. మనుమలు నింద్యవృత్తుడు జ్వాలాముఖులతో చేరికొని ఆ మనుమలు తన్ను కౌగలించు కొనగా దేహము అంతయు తగులబడి నట్లయి లోకుల చేతను నిందితయై మృతప్రాయయైనది. ఎప్పుడును దాని ననుసరించియే నే నుండుటంబట్టి నేనును అట్లే యైతిని. ఇట్లు నఖిదుఃఖముతో ఎన్నోయేండ్లు నేనును దుఃఖపడు చుంటిని.

ఇంతకు ఆ అస్థిరుడు ఈ మహాశనను గ్రహించుటచేతనే అస్వతంత్రు డయ్యెను. ఆ మహాశన జ్వాలాముఖ నింద్య వృత్త సమేతయై సవతి చపల తన్ను వర్ధిల్లజేయగా అవ్వ శూన్య పోషింపగా మామ మూఢుడు అభినందింపగా మగని యగ్రమున నిలచి అతనిం దనకట్టిడిలో పెట్టుకొని నది. ఆ అస్థిరున కేదో కర్మముపట్టి కర్మము చేవలె నేదో శరీరమును పొందినట్లై, కోరునది సుఖమే అయినను అనుభ వించునది దుఃఖమే కాగా దివానిశము బాధపడుచుండెను. అతని దుఃఖముచేత అతనితల్లి నాచెలి అట్లే యైనది. దాని దుఃఖముచేత నేనును అందరిని రక్షింప నుద్యుక్త నైతిని. శూన్యతోపాటు శూన్యనై మూఢునితోపాటు మూఢనై చపలతోపాటు చపలనై జ్వాలాముఖునితోపాటు తగుల బడుచు నింద్యవృత్తునితోబాటు నింద్యవృత్తనై తత్తదాకార ములదాల్చి ఈ విధముగా నైతిని. ఒక క్షణము నఖిని విడిచి యుండినచో ఆనఖి నాశన మయ్యెడిది. వారితో కూడినందున జనులు నన్నును వ్యభిచారిణి యనిరి. వా రందరు మూఢులే గదా! నేర్పరులు మాత్రము కొందరు నన్ను శుద్ధయని తెలిసియుండిరి.

నా జనని మహాసతి, విశుద్ధ, నిర్మలాకార, అకాశమున కంటె విస్తీర్ణ, అణువుకంటె సూక్ష్మ, సర్వజ్ఞ, అజ్ఞ, సర్వ క్రియారూపిణి, నిష్క్రియ, సర్వాశ్రయ, నిరాశ్రయ, సర్వా ధార నిరాధార, సర్వరూప అరూప, సర్వయుక్త అయుక్త, సర్వదా భాసమాన, అయినను ఎచ్చటను ఎప్పుడును ఎవ్వని కిని లక్షింపరానిది, మహానంద నిరానంద; మాతాపితృవర్జిత, కాని నావంటి తనయలు ఆమెకు సంఖ్యకు మీఱిగలరు. జలధియందు తరంగములట్లు నా సోదరీగణము అసం ఖ్యము. మే మందఱమును మహామంత్రవేదులము. మేము దేనితో కూడి తత్పరులమైనను స్వరూపమున మాత్ర తుల్యలము.

అస్థిరుడు ఎపుడు అలయునో ఇక చాలునని అత డపుడే తల్లియొడిలో నిర్భరుడై శయనించును. అతడు నిద్రింప గనే అతని కుమారులు నిద్రింతురు. ఎవ్వడును మేల్కొని యుండడు. అపుడు అస్థిరుని పురమును అతని సఖుడు ప్రచారాఖ్యుడు పూర్వద్వారద్వయమున దిరుగుచు రక్షిం చును. తనయునితోడ అతని తల్లి దానితో స్నేహితురాల నైన నేనును నిద్రింతుము. అందరు నిద్రింపగా చిరకాల మునకు నేను స్వస్థానమును బొంది తల్లి కౌగలింపగా అనిందితను అగుదును. మరల వారు లేవగనే వారిని వెంటనంటియే యుందునుగదా!

ఆ అస్థిరుని చెలికాడు మహాబలుడు ప్రచారుడు అస్థి రాదుల నందరిని అనుదినము పోషించును. వారినేగాదు. పురము, నా పురవాసుల నందరిని తనకౌగిలియందే రక్షిం చును. ఒక్కడయ్యు అనేకవిధముల కనబడును. దారము తెగిపోయిన మాలయందలి మణులు చెల్లాచెదరగునట్లు వాడు లేకపోయిన అందరును నాశనమై పోవుదురు. అసలు అతడే నాదగ్గరకు వచ్చి వారందరితోను కలుపును. ఆ పుర మున వాడు సూత్రధారుడు. అయినను వాడు నా మూలక ముగనే జీవించువాడు. ఆ పురము జీర్ణించినపుడు వారి నింకొక పురమునకు శీఘ్రముగా పంపును.

ఇట్లు ప్రచారుని ఆశ్రయించి అస్థిరుడు ఎన్నోపురములకు వరుసగా రాజై యుండును. సతీపుత్రులతో ఆ అస్థిరుడు ఆ మహాబలుని ఆశ్రయించినను నేనెంత యెక్కువగా గారవించినను దుఃఖభాగుడుగనే యున్నాడు. చపలా మహాశనలతో కూడుకొనుటవలనను పుత్రులు జ్వాలాముఖ నింద్యవృత్తులతో కూడుకొనుటవలనను. ఇక యితరు లైదు గురు పుత్రులతో చేరెనా? వారందరన్నివైపుల లాగు చుండగా మహాక్లేశపరీతాత్ముడై సుఖలేశమును లేక యుండెను. ఒకొప్పుడు చపలచేత చాలితుడై ఖేదమును పొంది మహాశన కారణముగా అశనార్థము పరుగిడుచు జ్వాలాముఖునిచే ఆక్షిప్తుడై ఆపాదమస్తకము తగులబడు చున్నవాడై ప్రతిక్రియ నెరుగక మహామూర్ఛను పొందుచు నింద్యవృత్తునితో కలసి పరులచే గర్హింపబడుచు ఎప్పుడు యెక్కడను శోకమే కాగా తన్ను మృతతుల్యునిగా తలంచు కొనును. దుష్టులోద్భవుడు దుష్టపత్నీసుతులచే మోహి తుడు; వారే యెప్పుడును తన్ను నడుపువారు, వారితోపాటు అతడు చిత్రవిచిత్రములైన ఉచ్చనీచపురములందు ఉండును. ఒకప్పుడు క్రవ్యాదాదుల భూములందు కాంతార కీర్ణదేశముల, వేరొకకాలమున మిక్కిలి వేగుచోట, ఇంకొక

కాలమున జడశీతల ప్రదేశమునందు, ఒక్కొక కాలమున పూతిగంధవహమునందు, గాఢతమస్సులం దొకప్పుడు, ఇట్లెక్కువగా తన తనయుడు తపించుచుండగా సదా దుస్సంగమున నాచెలి దుఃఖమూఢ యయినది. ప్రియా, నేను స్వభావశుద్ధనయినను నిత్యము వ్యర్థముగా దానితో మూఢవలె నెక్కువగా తత్కుటుంబపరాయణ నైతిని. దుస్సంగతు డెవడు ఎక్కడనేని సౌఖ్యమును కొంచె మైనను పొందగలడు. మరుస్థలమున గ్రీష్మకాలమున నరుడెట్లు తృష్ణాశాంతిని పొందును? ఇట్లు చాలకాలము కాగా అత్యంతఖేదముచే నాయాచెలి భ్రమపడి మోహితయై నాతో నేకాంతమున నుండి ఉపాయ మెఱిగినది. ఇపు డది సరియైన పతిని పొందినది. తనయుని గెలిచి వాని తన యాదులను గట్టివైచి చంపి నాతోగూడి త్వరగా నా తల్లి పురమునకు వచ్చినది. నా తల్లిని మాటిమాటికి కౌగిలించి కల్మషరహితయైనది త్వరగా ఆనందసముద్రమున మునిగి స్వభావ యైనది.

ఇట్లు చెలిమిని బట్టి దుర్వృత్తి అని గ్రహించి నీవును నాథా, స్వమాతను బొంది నిత్యము సుఖమును బొందుము. నాథా, దీనిని స్వానుభవమును సుఖాస్పదమును నీకు జెప్పితిని.

తంత్రాలోకము

(పూర్వతో ఽనువృత్తము)

జమ్మలమడక మాధవరామశర్మ

శ్లో॥ గురో ర్వాక్యా, ద్యుక్తిప్రచయరచనోన్మార్జనవశాత్
సమాశ్వాసాత్ శాస్త్రం ప్రతి ప్రముదితా ద్వాపి కథితాత్
విలీనే శంకాభ్రే హృదయగగనోద్భాసిమహసః
ప్రభోః సూర్యస్యేవ స్పృశత చరణాన్ ధ్వాంతజయినః

గురువు వచనమున, యుక్తికల్పనమున శాస్త్రపరిపాటి విశదముగ గోచరింపగా స్వపక్షనిశ్చయము కలుగును. అపుడు బుద్ధిగతమయిన యజ్ఞానము పోవును. బౌద్ధజ్ఞాన ముదయించును. పరామర్శదార్ఢ్యము కలుగును. శివసం మిత మయిన తంత్రమున విశ్వాస ముదయించును. ఇట్లివి మూడురీతులు. కొందరు గురువచనమున, కొందరు శాస్త్రమున, కొందరు స్వయముగ సప్రతిభు లగుదురు. కొందరు మూడిటివలన నట్టి వా రగుదురు. వారు తీవ్ర తీవ్ర శక్తిభాజనులై శంకావికల్పము విడిచిపెట్టుదురు. వారి హృదయాకాశమున శంకామేఘము లుండవు. ఇక పరమాత్మోపాయము లందుకొందురు. క్రమముగా నా యుపాయముల నిరూపింతుము.

శాంభవోపాయము

శివతత్త్వము ప్రకాశరూప మంటిమి. అది యఖండ మండలము. అందను ప్రవేశ మనుపాయసమావేశమున గల్గును. అనుపాయస్థితి లేని యాతడు ప్రకాశరూప శివ తత్త్వమున ప్రవేశము పొందనేరడు. అప్పు డాతడు స్వాతం త్ర్యశక్తి సర్వాధిక మని సంభావించును. అధికసంభావన మనునది కేవలకల్పనాప్రసవము. కల్పనాసారము గ నది యధికమని భావించు నాతడు నిర్వికల్పక సమావేశ మనుభవించును. ఇది యాతని యుపదేశము. "ఈ గోచ రించు సర్వము బోధగగనము ప్రతిబింబమాత్రమె. ప్రతి బింబ లక్షణ మిందు సుష్ఠు సమన్వయించును. ముఖము దర్పణమున ప్రతిబింబించును గదా! ప్రతిబింబ మది భేదమున భాసితము. వేరుగా గోచరించును. శక్తము కాదు. అన్యవ్యామిశ్రమయియే భాసించును. అద్దములో ముఖ మట్టిది. నో రూరినప్పటి దంతోదకమున రసము తాదృశము. ప్రాణమున గంధము, ఆనందేంద్రియమున మిథునస్పర్శము, యాకాశమున ప్రతిధ్వని యన్నియు నీదృశములు. ఈ ప్రతిబింబిత మగునటులనే యా విశ్వ విశ్వము పరమేశ్వరప్రకాశమున ప్రకాశించునని సారము.

ఇక దీని ప్రస్పంద మిట్టిది.

శ్లో॥ స్వాత్మన్యేపి విచిత్రం
నిఖిల మిదం వాచ్య వాచకాత్మ జగత్।
దర్పణనగరవ దాత్మని
విభాసయన్ విజయతే విజయః ॥

వాచ్యవాచకమయిన ఈవిచిత్ర జగమంతయు, స్వాత్మ విజయు డాశివుడు దర్పణమున నగరము వలె జగమం తయు నాత్మలో నవభాసింప జేయును. విజయశివోపలబ్ధికి శాంభవ ముపాయ మిందు వివేచింతుము. పరోపాయమని శాంభవోపాయమునకు పర్యాయ నామము. ఇదియు నను త్తరరూపమయిన నిట చెప్పడు. అహ్నికాంతరమున జెప్పుట ద్దాని జెప్పుటకె.

యః ప్రకాశః స సర్వస్య
ప్రకాశత్వం ప్రయచ్ఛతి

ప్రకాశనక్రియలో పరశివుడు కర్త. అతడె పరప్రమాత. ఆత్మ అనుత్తరుడు. ప్రకాశాత్ముడు. అతడె ప్రమాతృ ప్రమేయాత్మకమయిన విశ్వమున కంతకు ప్రకాశమానత నిచ్చును. విశ్వము నంతటిని స్వాత్మైకాత్మ్యమున నవ భాసింప జేయును. అంతియకాని విశ్వ మన్నది ప్రకాశించుటకన్న వేరుగా నొకటి లేదు. అదియె వేరుగా నున్నచో ప్రకాశమానత్వమె కుదురదు. భావమె యుండదు. పరమేశ్వరుడే యనర్గలమగు తన స్వాతంత్ర్యమహాత్మ్యమున స్వాత్మభిత్తిలో విశ్వవైచిత్ర్యము ప్రదర్శించును. విశ్వమిది శివాతిరిక్తము కాదు. కాని యతిరిక్తముగ నుండును. ఇది యిందలి విచిత్రత. ఈవిశ్వము చిత్ప్రతిబింబమని తేలినది.

శ్లో॥ నిర్మలే ముకురే యద్వత్
భాంతి భూమిజలాదయః।
అమిశ్రా స్తద్వ దేకస్మిన్
చిన్నాథే విశ్వవృత్తయః॥

అమలినమయిన యద్దమున భూమిజలాదు లవభాసించునట్లు ఆ యొక చిన్నాథునం దీవిశ్వవృత్తు లమిశ్రములై భాసించును. ప్రతిబింబించుటలో నిది విభాగము. ఎందుగాని సదృశమె యవభాసించును. నిర్మల రూపమున రూపమె యవభాసించును. ఎందెం దేగుణము స్వచ్ఛముగ నుండునో యందం దది ప్రతిసంక్రాంత మగును. రూప మున్నచోట రూపమె సంక్రమించును. అన్య మతుకదు. ఇది యసంబద్ధము కాదు. దీని భావింపుడు!

శ్లో॥ ప్రచ్ఛన్నరాగిణీ కాంతా
ప్రతిబింబితసుందరం।
దర్పణం కుచకుంభాభ్యాం
స్పృశంత్యపి న తృప్యతి॥

ఒక రాగభరితహృదయ వనిత రాగిణీ యయినది. ఆమెరాగము రహస్యము, ఆమె ప్రచ్ఛన్నరాగిణి. దర్పణము చూచినది. కాంతుడందు ప్రతిబింబించెను. అది సుందర మయినది. కుచకుంభములతో గట్టిగ నాని పట్టినది. కాని యేమున్నది? తాకునె గాని తృప్తిపడలేదు. పెద్దలు దగ్గరలో నున్నారని యది యదను కాదని సాక్షాద్దర్శనము పొందలేక పోయినది. అయినను దర్పణప్రతిబింబద్వారమున "అప్పు! నేను చూచితిని!" అని సంతోషము భావింపగలదు. తద్దర్శనమున నున్మిషితాహ్లాదయు కాగలదు. ఇంత యిది యిట్లయినవదని యాముగ్ధ "ఏరికి తెలియకుండు నట్లు స్పర్శసుఖము కూడ పొందుదు" నని సహస్రజపము చేసినను ఫలమేమి? దర్పణమున ప్రియుని రూపసంక్రాంతి యున్నదే కాని స్పర్శసంక్రాంతి లేదు. అది యామెకు లేదు. సుప్రీత కాదు. ఏ మయినది? రూపమునందె రూపము పరిక్రమించు ననిన ట్లయినది.

శ్లో॥ నైర్మల్యం ముఖ్య మేకస్య
సంవిన్నాథస్య సర్వతః
అంశాంశికాంతః క్వా ప్యన్యత్
విమలం తత్తదిచ్ఛయా॥


ఈ విశ్వ మంతయు సంవిత్సంలగ్నమై సంవేద్య మగును. సంవిన్నాథు డొకడే సర్వనిర్మలుడు. సర్వతః స్వచ్ఛుడు. దర్పణాదులందలి విమలత యంశాంశ రూపము. రూపాది రూపమగు నంశ మంశ మవలంబించి దర్పణాదులు స్వచ్ఛములుగ నుండును. ఒకచో రూపము విమలముగా నున్న వేరొకచో రసము విమలము. మరి యొకచో స్పర్శము విమలము. లోకమున నన్నియునొకచో నుండవు. ఉన్నచో "సర్వత్ర సర్వం భాయాత్" అంతట నన్నియు భాసించేని. ఆమె యద్దములో స్పర్శసుఖము కూడ పొందేని. పరశివుని సంవిచ్ఛక్తియే యట్లట్లు ప్రసరించును. పరమేశ్వరుడే స్వస్వాతంత్ర్యమాహాత్మ్యమున బింబ ప్రతిబింబా ద్యాభాస విచిత్రముగ నవభాసించును.

శ్లో॥ భావానాం యత్ప్రతీఘాతి
వపు ర్మాయాత్మకం హి తత్
తేషా మేవా స్తి సద్విద్యా
మయం త్వప్రతిఘాతకం॥


లోకమున పదార్థములు కొన్ని ప్రతిఘాత మొనర్చును. ఇతరానుప్రవేశము నవి సహింపవు. అవి మాయాస్వరూప గోపనకారు లగుట పరమేశ్వర క్రియాశక్తి రూపములు. అవి యస్వచ్ఛములగుట ప్రతిబింబము గ్రహింపవు. మఱికొన్ని యున్నవి. అవి ప్రతిఘాత మొనర్పవు. వాని వపువు సద్విద్యామయము. జ్ఞానశక్తి స్వభావము। కావుననె యిట్టివి స్వచ్ఛములు, ప్రతిబింబగ్రహణసమర్థములు. ప్రతీఘాతి కాని యప్రతీఘాతికాని యాభానమాత్రసారము. తాత్వికము కాదు.

తస్మా దేకో మహాదేవః
స్వాతంత్ర్యోపహితస్థితిః
ద్విత్వేన భా త్యసౌ బింబ
ప్రతిబింబోదయాత్మనా॥

ఆ మహాదేవు డొక్కడే తన స్వాతంత్ర్యమున స్థితి పొంది బింబమని ప్రతిబింబమని రెండుగా భాసించునే. కాని యంతయును సద్వయము. భావముల యవభాస మెంతేని



దేవాలయ నిర్మాణచాతురి - తిరువాలంగాడు



గోపుర శిల్పసంపద - తిరువాలంగాడు



తిరువాలంగాడు - నటరాజస్వామి

యాభానమాత్రసారము. అట్లె సంవిన్మయముగ గోచరించునవియు యాభానసారములు. వీనికి బహిరూపమున నునికి లేదు. కావున బాహ్యార్థమున నభినివేశము వలదు. అది లేకున్న ద్వైతమోహము గతించును.

శ్లో॥ న దేశో న రూపం న చ సమయయోగో న పరిమా
న చా న్యోన్యాసఙ్గో న చ తదపహానిః న ఘనతా॥
న చావస్తుత్వం, స్యా న్నచ కిమపి సారం నిజ మితి
ధ్రువం మోహః శామ్యే దితి నిరదిశ ద్దర్పణవిధిః॥

ప్రతిబింబము దర్పణమునకు వేరుగా నుండదు. కావుననే ప్రతిబింబమునకు దర్పణాతిరేకమున వేరు దేశమును లేదు. దర్పణమునకున్న కాఠిన్యము లేదు. వేరు రూపమును లేదు. మూర్తమయిన వేరు రూపమున్నచో నమాన దేశత్వమె కుదరదుకదా! ప్రతిబింబమునకు కాలసంబంధమును లేదు. దర్పణముకన్న పృథక్సత్తయే లేనప్పుడే సమయసంబంధ మెట్లుండును? ప్రతిబింబమునకు పరిమాణమును లేదు. పరిమితమయిన దర్పణమున మహాగారము పర్వతము ప్రతిసంక్రాంత మగుచున్నది. ప్రతిబింబములం దన్యోన్యసంగమును లేదు. అనేక పదార్థములు సహప్రతిభాతములయినను పరస్పరము నిబిడ సంశ్లేష మేమియు లేదు. సర్వార్థములు వివిక్తముగ భాసించును. ఒకటొకటి యంటుకొనవు. రూపహాని లేదు. భాత మభాతము కానందున ప్రతిబింబ మవస్తువు కాదు. ప్రతిభాసించుచున్నది కదా! యని దాని తత్స్వరూపము కల వస్తు వనరాదు. నిజసార మేదియు లేదు. అంతయు నాభానమాత్రసారము. బాహ్యార్థవాదులు ద్వైతప్రథ గలిగి సంకుచితప్రజ్ఞు లగుచున్నారు. వారి సంకుచితజ్ఞానము శమింపవలెననియె దర్పణవిధి వ్యాఖ్యానించినది. కాగా; ఈ విశ్వము దర్పణ ప్రతిబింబమువిధమున సంవిదవస్థితమై యున్నది. తదతిరిక్తముగ లేదు. అం దభినివిష్టులు కావలదని భావసారము తెలినది.

తిరువాలంగాడు (వటారణ్య క్షేత్రము)

ఎక్జిక్యూటివ్ ఆఫీసరు రిపోర్టుబట్టి రచితము—'సబ్ ఎడిటర్'

ఉత్తరభారతమున బదరికారణ్యమువలె దక్షిణ భారతమున వటారణ్యక్షేత్రము ప్రసిద్ధమగు దివ్యక్షేత్రము. భారతదేశమున అరణ్యాంతనామములతో ప్రసిద్ధములగు దివ్యక్షేత్రములు దైవప్రతిష్ఠితములుగాఁ గన్పట్టును. ఉత్తరమున బదరికారణ్యము, బ్రహ్మారణ్యము, కేదారారణ్యము, నైమిశారణ్యముల వలె దక్షిణమున, వటారణ్యము, వేదారణ్యము, శ్వేతారణ్యము, సిద్ధారణ్యములు ప్రసిద్ధములు. విష్ణుక్షేత్రముగ బదరికారణ్యమున కెంత ప్రతీతియో శివక్షేత్రముగ వటారణ్యమునకును నంత ప్రతీతి గలదు. బదరికారణ్యమున శివుని జటాజూటమునందలి గంగ మందాకినీ, అలకనందలై ప్రవహించును. వటారణ్యమున గల మోక్షపుష్కరిణియం దీగంగ పడునని ప్రతీతి. ఈ క్షేత్రమునకు "తిరువాలంగాడు" అని నామము. తిరు = శ్రీ. ఆలం = మఱ్ఱి, కాడు = అడవి అని వచ్చినది.

ఈ క్షేత్రము ఆంధ్రరాష్ట్రమునందలి చిత్తూరు జిల్లా తిరుత్తని తాలూకాలోనిది. మద్రాసు-రేణిగుంట రైలు మార్గములో మద్రాసుకు 35 మైళ్ల దూరమున తిరువాలంగాడు రైలుస్టేషను కలదు. యాత్రికు లిచట దిగి క్షేత్రమునకు పోగలరు.

ఈక్షేత్రమునందలి ప్రతిష్ఠితుడగు స్వామి వటారణ్యేశ్వర స్వామి యని యందురు. కాని స్థలపురాణమును బట్టిచూడ శివుడు తాండవరూపమున యిచట తపస్సుచేసిన తన భక్తులగు సునందునకు (తరువాతను ముంజికేశుడుగా పిలువబడెను—) కర్కోటకునకు దర్శనానుగ్రహమొసగినందున యీమూర్తిని నటరాజమూర్తి యని కూడ వ్యవహరింపవచ్చును. పంచ భూతమయ లింగములలో వాయు లింగముగ చిదంబరమున నుండునట్లు యిచటను ఆకాశ లింగముగ నటరాజమూర్తి యున్నట్లు ఐతిహ్యము. "పంచారం చక్రం పరివర్తతే పృథు" ఇత్యాది తైత్తిరీయారణ్యకభాగములో వివరింపబడిన పృథివ్యప్తేజోవాయ్వాకాశతత్త్వాత్మకలింగములలో నాల్గవది యగు కనక సభ చిదంబరమున శివుని తాండవక్షేత్రమువలె అయిదవది యగురత్నసభయు వటారణ్యమున శివుని తాండవక్షేత్రము. ఇచటి యమ్మవారు భ్రమరాలకాంబ—ఆవరణదేవత భద్రకాళి. ఈ ఆలయ నిర్మాణము యొక్క కాలము సరిగ తెలియదు.గాని క్రీస్తుశకం 1200 సంవత్సరపు శాసనముల వలన చోళ, పాండ్య, పల్లవ రాజులు ఈ ఆలయమును అభివృద్ధి పరచిరనియు, తరువాత కృష్ణదేవరాయలు అయి

దంతస్తులుగల పెద్దగోపురమును నిర్మించినట్లును, ఆల యమునందలి శాసనములవలన తెలియదగును. అర్కి యాలజీ డిపార్టుమెంటు వారి సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్సు లోని 383-439 పేజీలలోని శాసనముల వలన క్రీస్తుశకం 1173 సంవత్సరంలో రాజేంద్రచోళుడు యీక్షేత్రనిర్వ హణమునకై కొన్నిగ్రామములు, సంవత్సరమునకు 3280 బస్తాల ధాన్యం వచ్చు మాన్యములు, 193 కళంజీలు (కళంజీ అనగా తూకపుమానము) బంగారం యిచ్చినట్లు కానవచ్చుచున్నది. ఈ ఆలయమునందలి శిల్పసంపద హంపీక్షేత్ర శిల్పసంపదను కూడ మించి యున్నది—

శ్రీకృష్ణదేవరాయల యనంతరము ఈ ఆలయమును పాళయపట్టు సంస్థానాధీశులు నిర్వహించుచుండిరి. అనం తరమున ఈ ఆలయనిర్వహణము యిచటి శైవపీఠాధి పతులు చేకొనిరి. ఇచట యీ క్రింది నాలుగు శైవపీఠ ములు, తదధిపతులు కలరు—

1. కార్కోటకమఠం—అధిపతి—శైవపండారం అను శైవాచార్యులు—వీరు ప్రాతఃకాల పూజావిధులను నిర్వ హించుచుండిరి.

2. కారెక్కాలమ్మ పీఠం — శైవాచార్యులు — వీరు మధ్యాహ్న పూజావిధులను నిర్వహించుచుండిరి.

3. నాట్టుమఠం—దీనికికూడ కార్కోటకపీఠాధిపతియే అధిపతులు—వీరు రాత్రిపూజను నిర్వహించుచుండిరి.

4. శ్రీ ముంజికేశస్వామి మఠం. అధిపతి—ధర్మశివా చార్యులవారు వీరు సాయంకాలపూజలను నిర్వహించు చుండెడివారు—

పైవారిలో స్పర్థలు పెరిగి పూజావిధులు సరిగ నిర్వ హింపబడక పోవుటచే శ్రీ కార్వేటినగరం రాజువారు యీ క్షేత్రమును నిర్వహించుచుండిరి. అనంతరము ఈఆలయ నిర్వహణాధికారము దేవాదాయ ధర్మాదాయశాఖకు ఒప్ప గింపబడెను.

పౌరాణిక ప్రశస్తి

సునందు డను మహాముని తన యుగ్ర తపస్సుచే శివుని ప్రసన్నునిగా జేసికొనెను—అతని తీవ్రతపంబునకు ప్రసన్నుడై శివు డాతనికి ప్రత్యక్షమయ్యెను. సునందుడు ప్రణమిల్లి యిట్లు ప్రార్థించెను—" దేవదేవా! నీవుతక్క అన్యదేవతలను నేనారాధించి యెరుగను—త్వదేకధ్యాన నిష్ఠతో దివ్య తేజోరూపముగ, చిద్రూపమైన, నీసగుణాకార మగు రూపతాండవమును నేత్రములతో ననుభవించి యానందమును పొందగోరుచున్నాను. ఈ నా కోరిక నెర వేరునట్లనుగ్రహింపవలెనని ప్రార్థించుచున్నాను. అ భక్తుని కోరిక విని శివు డిట్లనుగ్రహించెను—" ఓయీ! దక్షిణ మున వటారణ్యమను క్షేత్రముగలదు.—ఆ క్షేత్రమునందు, మూర్తి, సభ, తీర్థము మూడును అత్యుత్తమ మైనవి. నీ వచటికి పోయి తపం బాచరించుము. నీ కోరిక నెర వేరును." అని.

శివుడు జీవాత్మముక్తికొరకై సర్వకాలము, సూక్ష్మశరీర ముగా (అంతర్ముఖముగా) యీ క్రింది స్థలములందు తాండవము చేయుచుండునటుల ప్రతీతి గలదు.

1. కైలాసము, 2. శివలోకము, 3. హిమోద్గారి, 4. దేవలోకము, 5. భద్రపీఠము, 6.నేపాళము, 7. కాశీ, 8. కామరూపము, 9. నైమిశారణ్యము, 10. కురుక్షేత్రము, 11. మందరగిరి, 12. కమలానందగిరి, 13. భుజంగ కులపర్వతము, 14. సౌరాష్ట్రము, 15. కేరళస్థానము, 16. కేదారము, 17. బదరికాశ్రమము, 18. చంద్ర స్థానము, 19. సుమంత్రము, 20. వీరాపురంధరము, 21. విశాలాక్షము, 22. మేరుపర్వతము, 23. పణ్ణగ వనము, 24. చోడమారము; 25. ఆమ్రకము, 26. తులసీ వనము, 27. ఆయవంది, 28. శూలవరము, 29. శిఖం డము, 30. ఆసారము, 31. మంజరి, 32. గాంభీర్యము, 33. అవృతము, 34. బ్రహ్మాండము, 35. ఐరావతి, 36. మాయూరము, 37. చిత్రసేనాకరము, 38. పుష్క రిణి, 39. పాతాళము, 40. మంత్రాశ్రయము, 41. హేమ కూటము, 42. కమలమణి, 43.శివాశ్రమము, 44.సిద్ధా శ్రమము, 45. చిత్రకూటము, 46. మల్లికార్జునము, 47. గంగానదీద్వారము, 48. పుష్పరథము, 49.ఉదయ గిరి, 50. పున్నాగవనము, 51. నందిపురం, 52. కుంభ కోణము, 53. నాళరక్తము, 54. సీర్కాళి, 55. సోమ పీఠము, 56. సాలగ్రామము, 57. ఋషభాచలము, 58. సరస్వతీ తీర్థము, 59. చిదంబరము. 60 యవది ముముక్షువుల హృదయ స్థానము.

పురాణములలో చెప్పబడిన పై అరువది స్థానములలో కొన్నింటిని మాత్రమే నేటికాలమున ఆ యా నామములతో గుర్తెరుగ గలము. ప్రాచీన భారత దేశము నందలి దేశ ములు, నదులు, క్షేత్రములు, నగరములు—ఇవి పురాణ ములలోను, ఇతిహాసములలోను వర్ణింపబడిన నామములు. నేటికాలమున మారినందున గుర్తెరుంగుట కష్టము. అయి నను తెలిసిన వారెవ్వరైన నుందురనియు, శివుడు ఈ విధముగా లోకసంగ్రహార్థమై అంతర్ముఖముగా జీవుల యందు తాండవము చేయునని సూచించుటకే యీ అరు వది స్థానముల నిందు పొందుపరిచితిమి.

ఇట్లు వటారణ్యమున సునందుడు తపస్సు చేయు చుండెను. అక్కడకే కర్కోటకుడు కూడ తపమాచరిం చుట కరుదెంచెను. కారణము:—శ్రీపరమశివుని హస్త మునకు కంకణభూషణమగు కర్కోటకు డొకనాడు విషము

క్రక్క ఆ విషము శివుని చేతిమీద పడెను. ఆమాలిన్య మునకు శివుడాగ్రహపడి యింకను కర్కోటకునికి పూర్వ జన్మ సంచితానుభవమున్నదని యాకర్కోటకుని తననుండి మానవలోకమునకు పొమ్మనియెను. అంత నాకర్కోటకుడు శివుని తన ప్రారబ్ధకర్మము నశించుట కనుగ్రహింపమనియు తాను తిరిగి నరలోకమునకు పోనిచ్చగించ ననియు ప్రార్థించెను. కరుణామయుడును, భక్తపరతంత్రుడును నగు పరమశివుడు కనికరించి కర్కోటకునితో నిట్లనెను. "ఓయీ! వటారణ్యమున సునందుడు తపం బొనరించు చున్నాడు. నీవును అచటికి పొమ్ము. కొంత కాలము నన్ను గురించి తపం బొనరింపుము. నా తాండవనృత్యమును సునందునికి చూపి యనుగ్రహించునపుడు అతనితో కూడ నిన్ను కూడ ననుగ్రహించెదను." అది విని కర్కోటకుడు యిట్లు ప్రార్థించెను. "మహాప్రభో! సర్వసమర్థులగు మీచేతి కంకణముగా నున్నందున నాకు గరుడునివలన భయము లేకపోయినది. తమ చేతినుండి విడువబడిన నాకు వెనువెంటనే గరుడునివలన నాపద కలుగును. దీనిని నెట్లు తప్పించుకొనెదను." అనిన సర్వజ్ఞుడగు శివు డిట్లు పలికెను. "కర్కోటకా! భయపడకుము. నా జటాజూటము నందలి గంగయందు నీవు మునిగిన తిన్నగా వటారణ్య క్షేత్రమునందలి ముక్తితీర్థమునందు తేలగలవు. నీకు గరుడుని వలని భయము లేకపోవుటయే గాక నీ అంతర బాహిరమాలిన్యములు కూడ తొలగును." అనిన కర్కోటకు డట్లే చేసెను.

ఇట్లు వటారణ్యమునందలి ముక్తితీర్థమునకు పవిత్రత పురాణములందు చెప్పబడినది. ఇందు స్నానమాచరించిన కుష్ఠ్వాదిమహారోగములు కూడ నశించునని ప్రఖ్యాతి గలదు.

ఇట్లు కర్కోటకుడును, సునందుడును వటారణ్యమున తీవ్రమగు తపము చేయుచుండిరి.

శుంభ నిశుంభాసురులను సంహరించిన పిదప చాముండి, అనంతరము రక్తబీజుని సంహరించుట కవతరించిన శక్తిరూపిణియగు భద్రకాళియై యీవటారణ్యమున పార్వతియానతిచే శివతాండవమునకై వేచియుండి యచటి పశు పక్ష్యాది రక్తపానము జేయుచు తమోరూపిణి యగుటచే ప్రాణులకు హింసను కలుగ జేయుచుండెను. ఈహింసానివృత్తి నొనర్పవలెనని బ్రహ్మాదిదేవతలు శివుని ప్రార్థించిరి. అంతట శివు డుగ్రరూపముదాల్చి, నిత్యప్రళయము, నిమిత్తప్రళయము, ప్రాకృతప్రళయము, అను అవస్థలను దాటి అష్టభుజములతో, కపాలము, శూలము, అంకుశము, పాశము, పట్టిశము, ఖడ్గము, వేలాయుధము, ఘంట ఈ యెనిమిది ఆయుధములను ధరించి, పార్వతీ, గణేశ, సుబ్రహ్మణ్య, భైరవ, వీరభద్ర, శాక్త, భృంగి, నంది, చండీశ, భూతగణ, పరివారములతో బయలుదేరి స్వైరవిహారమొనరించు భద్రకాళీ నివాస భూతమగు వటారణ్యమున కేగెను. అచట యిరు పక్షముల సైన్యములకు యుద్ధము జరిగెను. ఆ సమయమున భద్రకాళికి పార్వతి పూర్వము వచించిన మాట జ్ఞప్తికి రాగా "ఓహో! శివుడే వచ్చియున్నాడు; నేను అతనిని కలియుదును." అని మనస్సునందు తలంచి శివుని వద్దకు పోయి అహంకారముతో నిట్లనెను. "ఓయీ! నీవెవ్వరవు? నా యాజ్ఞ లేనిదే యీ యరణ్యమున ప్రవేశించితివి. ఈ యరణ్యము నా భుజబలార్జితము. నన్ను జయింపనిదే యిందు ప్రవేశింప శక్యము కాదు." అనిన పరమశివుడు కొంచెము చిరునవ్వుతో యిట్లు పలికెను. "ఓహో! నీవు కేవలము తమోగుణప్రధానమగు నహంకారముతో నిండి నేనెవ్వరినో గుర్తించ లేకున్నావు. యుద్ధమును కాంక్షించు చున్నావు. అట్లే నీ యభీష్టమేల కాకూడదు? నీవు కోరుకొనుము. ఎట్టి యుద్ధము నీకు కావలయును?" అనిన భద్రకాళి "నృత్తయుద్ధములో నన్నోడించిన సంతసించెదను." అనిన వెంటనే పరమశివుడు తమ యిరువురి తాండవ నృత్త యుద్ధమునందు జయాపజయములను నిర్ణయించుటకై తపంబాచరించు మన్న సునందముని కర్కోటకులను పిలువ బంపెను. సునందమహర్షి ధ్యాననిమగ్నుడై తీవ్రతపంబున నుండ నతనిపై పుట్ట పెరిగి అందు ముంజిగడ్డి మొలచెను. అది చూచి పరమేశ్వరు డాతని "ముంజికేశా! లెమ్ము! నీ తపంబునకు మెచ్చితిని. నీవు కోరిన తాండవదర్శన వరమునొందితివి. రమ్ము. తాండవమును జూచెదవుగాక!" అని బిగ్గరగా పిలువ సునందుడు కర్కోటకునితో నాసభ కరుదెంచెను. అచట బ్రహ్మాదిదేవతలు, ఇంద్రాది దిక్పాలురు, ద్వాదశాదిత్యులు, అష్టవసువులు యక్షగంధర్వకిన్నరులు వచ్చి సభ నలంకరించిరి.

సభయందు భద్రకాళియు, శివుడును, నవ రస భావాలంకారములతో, భావ రాగ తాళ యుక్తముగా నృత్యము చేయుచు పరమశివుడు మేఖలాభరణము కదలక నటించుటను భద్రకాళి చూచి తనదే జయమను భావముతో చూడగా శివుడది గ్రహించి చండతాండవమును (అనగా దక్షిణపాదమును క్రింద నిలువబెట్టి వామపాదమును పైకెత్తి అందుపై హస్తమును బెట్టి ఉగ్రముగా నటించుట) చూపిరి. ఈ తాండవమునం దొకరికిని తెలియని విచిత్ర సంఘటన కలదు. పరమేశ్వరుని యెడమ చెవి యందలి కుండలము క్రింద పడగా దానిని తాండవములోనున్న పాదముతో తీసి చేతి కందించుకొని చెవికి ధరించిరి. ఈ యుగ్రతాండవమును భద్రకాళి చూచి కొంచెము భయపడి

తరువాత సిగ్గుపడి జయకాంక్షతో తానుకూడ వామపాదము నెత్తుట కాయత్తపడగా పార్వతి అమెను కోపపడి నృత్యమును అపమని శివుని ప్రార్థించెను. లోకకళ్యాణమును కోరు శివుడు తన ఉగ్రతాండవము నుపసంహరించెను. భద్రకాళియు సిగ్గుతో తలవంచుకొనెను. అంత శివుడామెను చూచి యిట్లనెను. "నీవు మహాశక్తి స్వరూపిణివి. నీవు తప్ప నాతో తాండవమొనర్చు వారెవ్వరునులేరు. గనుక నీవు యిప్పటినుండి తమోగుణమును విడచి కేవలము సత్త్వగుణప్రధానురాలవు కమ్ము! ఈ క్షేత్రమునందు భక్తులు ముందుగా నిన్ను పూజించినగాని నాకడకు రారు. ఇదియే నీకు నావరము." అని భద్రకాళికి ప్రసన్నుడై వర మొసంగెను.

సునందమహర్షికి "ముంజికేశుడ"ని పేరొసగి తన ప్రక్కనే యుండవలయునని యానతిచ్చి కర్కోటకుని తిరిగి తన కంకణముగా స్వీకరించెను.

ఈ స్థలపురాణమువలన యీ వటారణ్యస్వామి యెట్టి దుర్మార్గులనుకూడ చేర దీసి ముక్తినొసగుననియు, తమోఽహంకారముఅను పారద్రోలి సత్త్వగుణమును ప్రసాదించుననియు తెలియనగును.

ఇట్టి మహత్త్వము కల పవిత్రక్షేత్రము—ఈ వటారణ్యము. (తిరువాలంగాడు) ఇందు నటరాజస్వామి—అకాశలింగము—శాంత్యతీత కలా రూప మీ రత్నసభ· భక్తులకు వరముల నొసగుగాక!

శ్లో॥ సేతు ర్వ్యాదపురీ చిదంబరసభా గోకర్ణ పంపాపురీ
శ్వేతారణ్య వటాటవీ శ్రుతిపురీ శోణాద్రి వృద్ధాచలా।
కాంచీ శ్రీగిరి కాళహస్తి నిలయాః కేదార వారాణసీ
కైలాసా ఇతి శంకరస్య నిలయాః ఖ్యాతా హి ముక్తిప్రదాః ॥

శ్లో॥ నిరాకారజ్యోతిర్మయ మకల మత్యంత మమలం
మహాదీర్ఘం స్థూలం నిరవయవ మత్యంతరుచిరం।
మహానాదం లింగం శమధనమునిధ్యేయ మతులం
మనోమార్గాతీతం హరిహరనుతం నౌమి హృదయే ॥
కార్కోటకార్చితం దేవం ముంజికేశతపఃఫలం।
పరశంభుమహాదేవం వటారణ్య మహం భజే ॥

సిందూరాభాం త్రినేత్రాం అమృతకలధరాం శేఖరీం రక్తవస్త్రాం।
పీనోత్తుంగప్రవృత్తస్తనభరణమితాం యౌవనారంభరూఢాం।
నానాలంకారయుక్తాం సరసిజనిలయాం బీజసంక్రాంత మూర్తిం
దేవీం పాశాంకుశాఢ్యాం అభయవరకరాం అంబికాం త్వాం నమామి ॥

ఆగమములు

శ్రీవేదాల తిరువేంగళాచార్యులుగారు, గుంటూరు.

తంత్రములను నామాంతరము గల ఆగమములు హిందువులచే అత్యంతపవిత్రములైన ప్రమాణగ్రంథములుగా నెన్నబడుచున్నవి. ఆగమమనగా సాధనశాస్త్రమనిగాని, ఆత్మసాక్షాత్కారమున కుపయోగపడు విద్యయని గాని, చెప్పవచ్చును. సాధకుల యుపయోగార్థము ఒకానొక శిక్షాబద్ధమగు జీవితవిధానము ఇందు ప్రతిపాదింపబడి యున్నది. దేవాలయములయందలి పూజావిధానమును, మనయిండ్లలో నిత్యానుష్ఠానములును, కొంతవరకు ఈయాగమముల ననుసరించియే జరుపబడుచున్నవి.

ఈయాగమములయందలి విషయములను నాలుగు విధములుగా విభజించిరి.

1. జ్ఞానము. (మోక్షసాధనమగు పరమాత్మజ్ఞానము).
2. యోగము. (ఏకాగ్రతాధ్యానము)
3. క్రియ. (దేవాలయములు కట్టుటకు పునాదులు వేయుట, దేవాలయములను పూర్తిచేయుట. శాస్త్రానుసారము విగ్రహములను స్థాపించుట మొదలగునవి)
4. చర్య. (నిత్యము చేయవలసిన పూజలు ఉత్సవములు మొదలగునవి.)

ఇది సామాన్యమగు విషయవిభాగము. ఒక్కొక్క తెగవారు ఒక్కొక్కవిషయమునకు ఎక్కువ ప్రాధాన్యము నిచ్చియున్నారు. చాల గ్రంథములందు క్రియ, చర్య, అను నీరెండు విషయములు విపులముగా విచారింపబడినవి.

ఆత్మతత్త్వమును ప్రతిపాదించుటలో అన్ని తెగలవారును ఒకే మార్గమును అనుసరించుచున్నారు.

1. పరమాత్మ. 2. జీవాత్మ. 3. పరిదృశ్యమానమగు ప్రపంచము. ఇది సామాన్యమగు విభాగము. వీటినే

నామాంతరములతో కొన్ని తెగలవారు వ్యవహరింతురు. ప్రపంచమంతయు సత్యమే యనియు, మిథ్య కాదనియు, ఈయాగమములు చెప్పుచున్నవి. ప్రపంచమంతయు మిథ్యయను మాయావాదుల సిద్ధాంతము ఇందు ఎచటను కానరాదు. జగన్మాతకుగాని, జగత్పితకుగాని భక్తి చూప వలయును అనునది అన్ని అగమములకును సమ్మతమగు విషయము.

అగమములు విస్తరించిన కొలదియు, ఒకే దేవుని భక్తి ప్రపత్తులతో నారాధించవలయు నను భావము ప్రజలలో వ్యాపించెను. ఈభక్తిభావము కళాభివృద్ధికి కడుంగడు దోహదము నిచ్చినది. అర్చింపబడు విగ్రహములు, దేవాలయములు, వానికి వాహనప్రాకారాదులు మొదలగు వాని నిర్మాణము ప్రారంభమైనది. సంగీతము, నాట్యము, అభినయము, మొదలగు నితరకళలుకూడ, ఈభక్తిభావము వలననే యభివృద్ధిపొందినవని చాలమందియభిప్రాయము.

ఈయాగమములు రహస్యవిద్యలను ప్రతిపాదించును. శైవాగమములు, శాక్తాగమములు, వైష్ణవాగమములు అను మూడుతెగలకు సంబంధించిన యాగమములు మనకు లభ్యము లగుచున్నవి. బ్రహ్మయొక్క దేవాలయ ములు, అటనట (గుంటూరుజిల్లా, చేబ్రోలు) నున్నను వానిలోని యారాధన యేయాగమములనుబట్టి జరుగునో తెలియదు.

శైవాగమములు : శైవాగమములును, శాక్తాగమ ములును అత్యంతము సన్నిహితములై యున్నవి. శైవాగ మముల సిద్ధాంతములు శివుడే జగత్పిత యనియు, ప్రపంచమునకు మూలకారణమనియు, చెప్పుచున్నవి. అందువలననే వీటికి శైవాగమములను పేరు వచ్చినది. ఈయాగమములకు మహేశ్వరాగమములను నామాం తరము కలదు. ఈయాగముల ననుసరించువారు మూడు తెగలుగా నున్నారు.

1. పాశుపతమతము : హరదత్తాచార్యుడు, లాకులీశుడు రచించిన పాశుపతసూత్రములు, వీరికి ప్రమాణగ్రంథ ములుగా నున్నవి.

2. సిద్ధాంతము లేక శైవసిద్ధాంతము రెండవమతము. ఈ మతమును దక్షిణదేశమందున్న చాలమంది అరవలు అవలంబించుచున్నారు. వీరికి ప్రసిద్ధికెక్కినవి ఇరువది యెనిమిది శైవాగమములు కలవు. వేదాంతసూత్రములకు రచింపబడిన నీలకంఠభాష్యము, వీరి ప్రమాణగ్రంథ ములలో అత్యంత ప్రమాణమగు గ్రంథము. కామికము, కారణము, సుప్రభేదము, వాథూలము, ఇరువదియెనిమిది అగమములలోను ముఖ్యములగు ప్రమాణ గ్రంథములు.

3. కాశ్మీరులయొక్క ప్రత్యభిజ్ఞామతము మూడవది : వసుగుప్తుడు రచించిన శివసూత్రములు, కల్లటుని స్పందకారిక, సోమానందనాథుని శివదృష్టి, ఉత్పలుని ప్రత్యభిజ్ఞాసూత్రములు వీరి ప్రమాణగ్రంథములు (మాహేశ్వరులలోని, కాపాల, కాలాముఖుల శివార్చన యే యాగమములననుసరించి నడుచునో యా మతస్థులు ప్రకృత మీ దేశమున గానకుండుటవలన దెలియరాదు.)

శాక్తాగమములు : ఈ శాక్తులు జగన్మాతయగు శక్తినే ఆరాధింతురు; కాన ఈ మతమునకు శాక్తమను పేరు వచ్చినది. ఐదు శుభాగమములు, అరువదినాలుగు కాలాగమములు, ఎనిమిది మిశ్రాగమములు ఈ మతము నకు సంబంధించినవియే. ఇంకను శక్తసూత్రములు, శంకరభగవత్పాదులు రచించిన గ్రంథమనబడుచున్న సౌందర్యలహరి (ఈ సౌందర్యలహరి ఉపాసన కను దినము ఉపయుక్తమగుచున్నది) ఈ మత గ్రంథములే.

వైష్ణవ అగమములు : విష్ణువు లేక వాసుదేవుడు లేక నారాయణుడు లేక శ్రీమన్నారాయణుడు, ఈ మతము వారియొక్క పరమాత్మ. ఈ వైష్ణవాగమములు, వైఖాన సాగమములనియు, పాంచరాత్రాగమములనియు, రెండు విధములుగా నున్నవి. వైష్ణవాలయములలో జరుగు నేటి పూజావిధానము, ఈ యాగమముల ననుసరించియే యున్నది. వైఖానసులు ముఖ్యముగా వేదముల ననుస రింతురు. పాంచరాత్రులు తంత్రముల ననుసరింతురు. విఖనసుడు లేక బ్రహ్మయే వైఖానసాగమమును తన శిష్యులగు, అత్రి, మరీచి, కశ్యపుడు, భృగువులకు చెప్పె ననియు, వారు నల్వురును, వేరువేరు సంహితలను రచించిరనియు, మనకు తెలియుచున్నది. అత్రి, మరీచి సంహితలు మనకు నేడు లభ్యము లగుచున్నవి. ఇవి తిరుపతి దేవస్థానమువారిచే నచ్చువేయబడినవి. తిరు పతిలో పూజావిధానము వైఖానసాగమము ననుసరించియే జరుపబడుచున్నది.

పాంచరాత్ర అగమమును శ్రీమన్నారాయణుడు, నార దునకు, శాండిల్యునకు, ఇతర ఋషులకు చెప్పెనట.

ఛాందోగ్యోపనిషత్తు; శతపథబ్రాహ్మణము, రామాయ ణము, మహాభారతము, ఈ పాంచరాత్ర అగమమును గూర్చి చెప్పుచున్నవి. పాంచరాత్రాగమము అగమము లన్నిటిలోను చాల ప్రాచీనమైనదని తెలియుచున్నది.

పంచరాత్రాగమమునకు భాగవతమనియు, సాత్వత మనియు, భగవచ్ఛాస్త్రమనియు గూడ బేరులు కలవు. ఐతరేయబ్రాహ్మణము, శతపథబ్రాహ్మణము ఈశ్వర సంహిత మొదలగువానియందు సాత్వతమను పేరుతో నిది వ్యవహరింపబడియున్నది. వేదాంతదేశికులు దీనిని భగవ

చ్ఛాస్త్రమని వ్యవహరించిరి. దీని నవలంబించువారు పాంచరాత్రులు, భాగవతులు, వాసుదేవులు, సాత్వతులు పరమైకాంతులు నని వ్యవహరింపబడుదురు. మొట్ట మొదట పంచరాత్ర మను పేరు శతపథబ్రాహ్మణములో "స ఏతం పురుషమేధం పంచరాత్రం యజ్ఞక్రతు మపశ్యత్" అని కన్పడుచున్నది. ఐతరేయబ్రాహ్మణము వగైరాలలో సాత్వత మను పేరు కన్పడుచున్నది. రామాయణము త్తరకాండమందును భారతమునందును, ఇంకను సంహితలయందును, పాంచరాత్రమను పేరు కన్పడుచున్నది. భగవంతుడును శుద్ధసత్త్వమయుడును నగు శ్రీమన్నారాయణునిచే తెల్పబడుటయు, భగవానుని పాంచకాలిక పూజల విధానమును దెల్పునది యగుటయు, కారణముగా నీ పంచరాత్రము భాగవతమనియు, సాత్త్వతమనియు, పిలువబడును. ఇందులో వాసుదేవ సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధులను, సంస్థలు కల పరమాత్మయొక్క నాల్గు వ్యూహములను విధిగా నుపాసించుట యిందు తెల్పబడును. కనుక నిది యాగమమని

"కర్తవ్యత్వేన వై యత్ర చాతురాత్మ్య ముపాసతే।
క్రమాగతై స్స్వసంజ్ఞాభిః, బ్రాహ్మణై రాగమం తు తత్॥"

అను ప్రమాణవాక్యము తెల్పును

ఆ యుపాసనము, అభిగమనమనియు, ఉపాదానమనియు, ఇజ్య యనియు, స్వాధ్యాయ మనియు, యోగ మనియు, నైదు విధములు; వీని నైదు కాలములందు పరమైకాంతులగు శ్రీవైష్ణవులు అనుష్ఠింపవలసిన విధానమును వివరముగా దెల్పుటకు అనేక సంహితలు అనగా సుమారు రెండువందల పైచిల్లరవరకు నున్నవని షోడరు మహాశయుడు అహిర్బుధ్న్యసంహితయొక్క పీఠికలో వ్రాసియున్నాడు. పౌష్కరము, పాద్మము, జయము, సాత్వతము, కాలాంతరము, ఈశ్వరసంహిత, శ్రీవిష్ణుతిలకము, పురుషోత్తమము, కపింజలసంహిత, పరమేశ్వర సంహిత, అహిర్బుధ్న్యసంహిత, మొదలగు పేరులతో చాల సంహితలు ఇప్పుడు కన్పడుచున్నవి. కాని వీనిని గూర్చి బాగుగా పర్యాలోచన మాత్రము మనవారు చేసియుండ లేదు. దీనికి చతుర్వేదవిభాగమునకు పూర్వమందున్న ఏకాయనశాఖ మూలమని తెలియుచున్నది. ఈ విషయము అనగా పాంచరాత్రము వేదైకమూలకమను విషయము మహాభారతము శాంతిపర్వమునందుకూడ తెలుపబడి యున్నది. క్రీస్తుశకము తొమ్మిదవశతాబ్దముచివర కాశ్మీర దేశములో ప్రసిద్ధికెక్కిన భట్టోత్పలాచార్యులు స్పంద ప్రదీపిక యను పాంచరాత్రాగమవిచారగ్రంథమును వ్రాసెను. అందులో పాంచరాత్రశ్రుతు లుదాహరింపబడినవి. అందువలన దానినిబట్టి చూడగా ఈపాంచరాత్ర మునకు మూలమగు నేకాయనము, పాంచరాత్రశ్రుతి యని యిప్పుడు ప్రసిద్ధిగా నుండెనని తెలియును. ఇది శ్రుతి, సంహిత ఉపనిషత్తు, అని మూడువిధములుగా కన్పడుచున్నది. ఇందులోని శ్రుతులు, శ్రుతప్రకాశికలోను, స్పందప్రదీపికలోను గూడ నుదాహరింపబడియున్నవి. ఆ శ్రుతులే ఏకాయన మనుపేరుతో నీపంచరాత్రాగమ మునకు మూలముగా నున్నవి. మహాభారతము శాంతి పర్వములోని

"ఇదం మహోపనిషదం చతుర్వేదసమన్వితం।
సాంఖ్యయోగకృతాం తేన పంచరాత్రానుశబ్దితం।
నారాయణముఖోద్గీర్ణం నారదో శ్రావయత్ పురా॥"

అని 347 అధ్యాయములో 62, 63 శ్లోకములలో శ్రీమన్నారాయణుడు నాల్గువేదములలోని విషయములను సమన్వయించి జ్ఞానయోగ కర్మయోగనిష్ఠతో నేర్పడునట్లుగా పంచరాత్ర మను పేరు గల యీమహోపనిషత్తును నారదునకు విన్పించెనని తెల్పబడినది బ్రహ్మసూత్రములం దిది రెండవ యధ్యాయము రెండవపాదము చిట్టచివర నాల్గు సూత్రములందును పూర్వపక్షనిరాసముగా ప్రమాణతమమని సిద్ధాంతీకరింపబడుట చూడగా దీని ప్రాచీనత విషయమై సంశయింప నావశ్యకత లేదని తెలియును.

పాంచరాత్ర మని పేరు

దీనికి పాంచరాత్ర మను పేరు వచ్చుటకు చాల కారణములు తెల్పబడినవి.

1. పంచరాత్రము లనగా శబ్ద స్పర్శ రూప రస గంధములను నైదు విషయములు లేవా పంచభూతములు, ఇవి యన్నియు పరమతేజస్సగు పరమాత్మప్రాప్తి కల్గినంతనే సూర్యుని ప్రాప్తి కల్గినంతనే రాత్రి తొలగిపోవునట్లు తొలగిపోవును కనుక పాంచరాత్రమని విష్ణుసంహిత తెల్పును

2. శ్రీమన్నారాయణుని శంఖ చక్ర గదా ఖడ్గ ధనుస్సులైదింటి యంశములనుండియు నుదయించిన శాండిల్యుడు, ఔపగాయనుడు, మౌంజాయనుడు, కౌశికుడు, భరద్వాజుడు, వీరైదుగురును వేరువేరుగా సకల జగన్నాథుడగు శ్రీమన్నారాయణునుండి యొక్కొక్క అహోరాత్రమునందీ యాగమమును నేర్చుకొనిరి. కనుక నిది పాంచరాత్రమనబడును; అని యీశ్వరసంహితలో నున్నది.

3. సాంఖ్యము, యోగము, వైశేషికము, న్యాయము, మీమాంస యీ యైదు శాస్త్రములును ఈ యాగమము ముందర రాత్రివంటివి గనుక అనగా ప్రకాశశూన్యము లగును గనుక పంచరాత్రము అని పాద్మసంహిత తెల్పును.

4. పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చ యను పరవాసుదేవుని యైదు రూపముల స్వభావమును నిరూపించి మోక్షఫలమును సమకూర్చును కనుక పంచరాత్ర మని అహిర్బుధ్న్య సంహిత తలంపు. శతపథబ్రాహ్మణము లోని "స ఏతం పురుషమేధం పంచరాత్రం యజ్ఞక్రతు మపశ్యత్" అను వాక్యమునకు పూర్వము "పురుషో హ, నారాయణోఽకామయత" అను మంత్రమున్నది, పురుష సూక్తమునందును, నారాయణోపనిషత్తునందును, తెల్పబడిన శ్రీమన్నారాయణుని స్వరూపమే పైమంత్రమువలన దెలుపబడుచున్నదనియు, పరమాత్మ వాసుదేవుని యిచ్ఛ చేతనే యేర్పడిన పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చ, అను నైదుమూర్తుల స్వరూపమును నిరూపించు భగవచ్ఛాస్త్రము - పాంచరాత్రశాస్త్రమును శ్రీమన్నారాయణుడు రచించెనని, శతపథబ్రాహ్మణమున దెల్పిన తీరున యజ్ఞరూపధరుడైన ఆ పరవాసుదేవుడె పాంచరాత్ర యజ్ఞరూపుడగు పురుషుడుగా నగునని పోడరుదొర తలంపునకీ క్రింది శ్లోక మాధారము.

యజ్ఞరూపధరం దేవం యజతే స్వాత్మనైవ యః ।
తేన సర్వే కృతా యజ్ఞాః భవంతి, స్వయమాత్మనా ॥
అహిర్బుధ్న్యసంహిత.

5. అయిదు కాలములందు పరమాత్మ నుపాసనను నిత్యము అనుష్ఠించు విధానమును తెల్పునది పాంచరాత్ర మని వేదాంతదేశికులు.

6. ఇవి యన్నియు గాక మహాభారతములో దెల్పిన యీ క్రింది వ్యుత్పత్తిని భగవద్రామానుజులు శ్రీభాష్యములో నిరూపించియున్నారు. "ఏవ మేకం సాంఖ్యయోగం వేదారణ్యక మేవచ పరస్పరాంగా న్యేతాని పాంచరాత్రం తు కథ్యతే ।" జ్ఞానయోగ కర్మయోగములు వేదోక్తకర్మలు అరణ్యకములలో తెల్పబడిన సకలతత్త్వములకు శ్రీమన్నారాయణాత్మకత్వము, సకలకర్మలకు శ్రీమన్నారాయణ కైంకర్యరూపత్వమును సమన్వయించి పై నాల్గు సిద్ధాంతములకు తరువాతిదియైన యిది పంచ రాత్రమనబడును. (ఇదియే చాలవరకు సమంజసము. ఈ విషయము దర్శనసమీక్షలో విస్తరించి నిరూపించి యున్నాము.)

ఇందులోని విషయము

పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చ లను నైదు రూపములందును అర్చరూపము దక్క మిగిలినవన్నియు, చర్మచక్షుష్కులమును, అల్పప్రజ్ఞులమును నగు మనకు కన్పడవు, దొరకవు. కనుక విభవములగు శ్రీకృష్ణాదుల రూపములను బంగారు, వెండి, రాగి, రత్నము, కొయ్య, మొదలగువానితో నేర్పరచి ఆ యర్చారూపములను నరిగా నర్చించి అనగా విభవార్చన చేసి దానికి పైరూపమగు వ్యూహమును బొందవలయును, వ్యూహమునుండి దాని పైరూపమగు పరవాసుదేవుని పొంది మోక్షలక్ష్మి ననుభవింపవలయునని మార్గము. అందుకై యర్చావతారమును అర్చించుటకు కావలసిన విధానమునంతయు సరియగు వైదికపద్ధతిలో నిరూపించుట యీ యాగమము యొక్క పరమార్థము. ఇందులో, అర్చన చేయవలసి యున్నది కనుక, అందు కవసరమగు విగ్రహములు, దేవాలయములు వాటి నిర్మాణప్రకారము, విన్యాసరీతులు, వాని ప్రతిష్ఠించుట, పూజోపకరణములు, పూజాపద్ధతి, ధ్యానము, తదంగమగు మంత్రములు, దాని కవసరమగు యోగము, మొదలగున దంతయు, నీ యాగమములందు విస్తరించి నిరూపింపబడును. ఈ యర్చావిధినే సంగ్రహముగా కర్షణాది ప్రతిష్ఠాంత మందురు. (పరుడుగాని, అతని నాల్గు వ్యూహములుగాని, మన శరీరములో అంతర్యామిగా నున్న యాత్మస్వరూపము గాని మనకు దుర్లభములే కదా!)

దీని విభాగములు

ఈ పాంచరాత్రము అగమసిద్ధాంతము, దివ్యసిద్ధాంతము, తంత్రసిద్ధాంతము, తంత్రాంతరసిద్ధాంతము అని నాల్గు విధములు. ఈ నాల్గింటికే స్వయంవ్యక్తసిద్ధాంతము, దివ్యసిద్ధాంతము, సైద్ధసిద్ధాంతము, ఆర్షసిద్ధాంతము నని వేరే పేరులున్నవి. ఈ నాల్గురకముల సిద్ధాంతములును వేదోపబృంహణములే, ఈ యభిప్రాయమునే "మహతో వేదవృక్షస్య మూలభూతో మహానయం" అని మహాభారతము తెల్పుచున్నది.

నాలుగుగా విభజింపబడుటకు పూర్వమున్న వేదరాశికి ఏకాయనవేద మని పేరు. దానినుండి యీ పాంచరాత్రాగమ మేర్పడినది ఈ యేకాయనముప్రశంస ఛాందోగ్యములో నారద సనత్కుమార సంవాదములో "ఋగ్వేదం భగవోఽధ్యేమి యజుర్వేదం, సామవేదం, అథర్వణం, చతుర్థం. ఇతిహాసపురాణం పంచమం, వేదానాం వేదం, పిత్ర్యం రాశిం దైవం నిధిం వాకోవాక్యం ఏకాయనం (6-1-2; 6-1-4) అని కన్పడును. ఈ యేకాయనమున కొన్ని శ్రుతివాక్యములు శ్రీసుదర్శనసూరులు కటాక్షించిన శ్రీశ్రుతప్రకాశికలోను ఇప్పటికి సుమారు వేయి సంవత్సరముల కింకను పూర్వమున ఉన్న ఉత్పలవైష్ణవుని స్పంద ప్రదీపికలోను ఉదాహరింపబడియున్నవి. దీనినిబట్టియే పాంచరాత్రశ్రుతి, పాంచరాత్రోపనిషత్తు, పాంచరాత్ర సంహిత, యని మూడువిధములుగా నీశాస్త్ర మగుపడు చున్నదని తెల్పితిమి. ఇందులోని శ్రుతులు ఉద్యోగ పర్వములో నుపబృంహితములై యున్నవి. ఈసంహితలు

నాల్గు రకములుగా నున్నవి. దివ్యములు, సాత్త్వికములు, రాజసములు, తామసములు నని.

1. దివ్యములు—సాత్వతము, పౌష్కరము, జయ సంహితలు ;

2. సాత్వికములు—ఈశ్వర, భారద్వాజ, సీమ స్తము మొదలగునవి.

3. రాజసములు—సనత్కుమార, పద్మోద్భవ, శాతా తపము మొదలగునవి.

4. పంచప్రశ్నము, శుకప్రశ్నము, తత్త్వసాగరము మొదలగునవి తామసములు.

ఈ సంహితలన్నిటిలోను కూడ, జయము పౌష్కరము సాత్వతము అను, మూడు సంహితలును సాక్షాత్తుగా శ్రీమన్నారాయణుని నోటిగుండ తెలుపబడుటవలన రత్న త్రయమని ప్రశంసింపబడును. ఈపంచరాత్రసిద్ధాంతము లన్నియు, ఒక ప్రయోజనవిశేషమును బట్టి స్వయం వ్యక్తము, సైద్ధము, దివ్యము, ఆర్షము నని నాల్గురక ములుగా అగును. వేదాంతసిద్ధాంతము, దివ్యసిద్ధాంతము, తంత్రసిద్ధాంతము, పురాణసిద్ధాంతము ననియు మరియొక విభాగమున్నది.

అర్చనీయులగు దేవులున్న క్షేత్రములు స్వయం వ్యక్తములనియు, దివ్యములనియు సైద్ధములనియు మానషములనియు నాల్గు రకములు. వానిని బట్టియే సిద్ధాంతములకు గూడ మొదట చెప్పిన విభాగమేర్పడిన దని తోచుచున్నది; అట్లే యీ పాంచరాత్రాగమమునందలి పూజయు వైదికము, తాంత్రికము, శ్రౌతము. మిశ్రముననీ నాల్గు రకములు. దానిని తెల్పు శాస్త్రముకూడ స్వయం వ్యక్తము, దివ్యము, మునిభాషితము మానుషము నని నాల్గు రకములు. స్వయంవ్యక్తమైన శాస్త్రమనగా మూల మైన యాగమము. దివ్యమనగా భగవానుడగు శ్రీమన్నారా యణునిచే సాక్షాత్తుగా తెలుపబడి బ్రహ్మరుద్రాదులచే ప్రవర్తింప చేయబడినది. మునిభాషితము, సాత్త్వికము, రాజసము, తామసము నని మూడురకములు. భగవానుని నోటినుండి వినినదానినే తెలుపునట్టి శాస్త్రము సాత్త్వికము, భగవంతుడు తెల్పినది కొంతయు, ఋషుల యోగమహిమ వలన కనుగొనినది కొంతయు గలసియుండునది రాజ సము, కేవలము తన యోగమహిమవలననే కనుగొనిన యర్థములనే మునులు గూర్చినచో నది తామసము, దివ్య మునుకాక మునులు తెల్పినదియునుకాక మనుజులు రచించినది మానుషము.

అర్చనవిధానము

ఈ యాగమమున దెల్పబడిన యర్చనవిధానమే ప్రశస్త మని చాలమంది మహర్షులు శాండిల్యవ్యాసాదులు, వైష్ణవ ధర్మశాస్త్రములందు తెల్పియున్నారు. అయర్చన యిట్లుం డును. అబిగమనము ఉపాదానము, ఇజ్య, స్వాధ్యా యము, యోగము అని యైదు తీరులు.

1. **అభిగమనము :** బ్రాహ్మముహూర్తమున లేచి మనోవాక్కాయముల నియమముతో జపము, ధ్యానము. అర్చనము, స్తోత్రము నొనరించుచు సకలజగత్కారణ మగు పరవాసుదేవుని భగవంతుని అభిగమించుట, ఇది బ్రాహ్మముహూర్తము ననగా తెలతెలవారునపు డొనరింప వలసినది.

ఉపాదానము : అతరువాత లేచి యొక జాము లోపల పూవులు పండ్లు మొదలగువానిని భగవంతు నర్చిం చుటకై సంపాదింపవలెను. ఇది మొదటి జాములో చేయ వలసిన పని.

3 **ఇజ్య :** ఆతరువాత యెన్మిది యంగములలో గూడ భగవంతుని జాముకన్న నెక్కువసేపు పూజింప వలెను. దీనినే యాగమనియు, ఇజ్య యనియు నందురు. ఇది మొదటిజాములో ప్రారంభమై రెండవజాము ముగియు వరకు జరుగవలసినది.

4. **స్వాధ్యాయము :** శ్రుతి స్మృతి పురాణాముల నెవరినుండియైనను వినుటయు, మనన మొనరించుటయు, ఇతరులకు వానిని వివరించుటయు స్వాధ్యాయ మన బడును. ఇది యాగ మనబడు భగవదర్చన తరువాత అనుయాగ మనబడు భోజనాదికమును ముగించిన తరు వాత మూడవజామున నొనరింపవలసిన పని.

5. **యోగము :** సాయంకాలము కాగానే సంధ్యా వందనము భగవదర్చనము హోమము మొదలగు దాని నొనర్చినతరువాత భోజనమొనర్చి నిదురించి ఇంక తెల్ల వారుచున్నదనగా మనసు నేకాగ్రమొనర్చి భగవంతుని ధ్యానించుట. ఇది రాత్రితుదిజామున నొనర్పవలసినది.

ఈ పైని చెప్పిన పంచకృత్యములనుబట్టియే అవి యొనర్పవలసిన పంచకాలముల వివరముగా దెల్పుచున్న యీ శాస్త్రము పాంచరాత్రశాస్త్ర మనబడును. ఇచట రాత్రియనగా వేళ యనియర్థము. యాగముయొక్క యెనిమిదియంగము లేవనగా అభిగమనము, భోగము, పూజ, అన్నార్పణము, సంప్రదానము, వహ్నిసంతర్ప ణము, పితృయాగము, ప్రాణాగ్నిహోమము, లేక అను యాగము అని యష్టవిధముల నున్నది.

1. **అభిగమనము :** ఇది యాగాంగమగు నభిగమ నము. అంతఃకరణయాగముమొదలు ఆత్మనివేదనము పర్యంతమున్న యిది, యాగాంగమునకు మొదటి యంగ మగు నభిగమనము. అనగా మొదట నంతఃకరణమున

నేకాగ్రతతో పరమాత్ముని వాసుదేవమూర్తిని ధ్యానించి, ఆ పరంజ్యోతియందు తనయాత్మను సమర్పించునట్టి యధ్యవసాయముతో ధ్యాననిష్ఠ కల్గియుండుట. ఇది యన్ని యాగాంగములలో గొప్పది, మొదటిది.

2. **భోగము :** అర్ఘ్యము, పాద్యము, పుష్పములు మొదలగు బాహ్యోపచారములను శ్రీపరవాసుదేవునకు భోగరూపములుగా సమర్పించుట.

3. **పూజ :** తేనె, నెయ్యి, పెరుగు కలిపి గోవుతోకూడ దేవునకు సమర్పించుట. అనగా మధుపర్కపూజ.

4. **అన్నపూజ :** అన్నము మొదలగువానిని సమర్పించి నివేదించుట.

5. **సంప్రదానము :** దేవునకు నివేదించిన యన్నమును ఇతరుల కొనము ప్రసాదముల వినియోగము.

6. **వహ్నిసంతర్పణము :** అగ్నియందు హోమ మొనర్చి అగ్నితృప్తి చేయుట.

7. **పితృయాగము :** పితృతర్పణము మొదలగునవి యొనర్చుట.

8. **అనుయాగము :** ప్రాణాగ్ని హోమము అనగా ప్రాణాహుతి పురస్సరముగా దేవనివేదితాన్నమును భోజన మొనర్చుట. ఈతీరున నున్న యర్చనాక్రమముతో అనగా జ్ఞానపూర్వకమగు కర్మతో—ఇంకను వివరించుచో జ్ఞాన యోగసహితమగు కర్మయోగముతో నర్చించువారికి పర వాసుదేవుని ప్రాప్తి కల్గును. ఈ విషయమును బోధించు నీపంచరాత్రసిద్ధాంతము వాసుదేవసిద్ధాంతమే. విభవార్చన మునుండి వ్యూహము, వ్యూహమునుండి పరవాసుదేవుని పొందజేయు నర్చన యీశాస్త్రమునందు సమారాధనమను పేరుతో కర్షణాదిప్రతిష్ఠాంత మని తెలుపబడును. అయితే ఈ నాల్గు సిద్ధాంతములలో సంకరము పనికిరాదు. ఆగమ సిద్ధాంతముల వారివారి పితృపైతామహమగు సాంప్రదాయమే యనుసరింపదగును. గాని అనగా దానిప్రకారమే దీక్షాదుల నొందిననే భగవదర్చనాధికారము కల్గునుకాని యొకసిద్ధాంతమువాడు తన తండ్రితాతలమార్గము వీడి మరొకసిద్ధాంతమునుబట్టి దీక్షనొందినచో నతనికి నర్చనాధి కారము లేకపోవుటయే కాక పాపము కూడ సంభవించును. కనుక నీశాస్త్రములలో సాంకర్యము, సాంప్రదాయత్యాగము కూడదు. అంతేకాక వైఖానససాంప్రదాయముతో కూడ సాంకర్యము ఎంతమాత్రము కూడదు. ఆయాగమమునకు మాత్రము పాంచరాత్రముతో అట నావశ్యకత తప్పదు. కనుక వైఖానసమునకు పాంచరాత్ర ముతో సాంకర్యము తప్పదు. ఇంతేకాక యీపాంచరాత్రా గమము సకలాగమములకును గూడ నుపజీవకమే.

ఆగమములసమయము

"ప్రతిమాస్వల్పబుద్ధీనాం" అను ప్రమాణవాక్యమును బట్టి వైవస్వతమనువుకాలమునకన్న ప్రాచీనమైన సమయముననే యీప్రతిమల విగ్రహముల యారాధన మున్నట్లు తెలియుచున్నది. "అగ్నిహోత్రం ద్విజాతీనాం" అను వాక్యమును బట్టి మొదట అగ్నిహోత్రమునందే ఈశ్వర బుద్ధితో నుపాసన ముండెడిదని యూహించుట కవకాశము కలుగుచున్నది. దీనికి సరిపోయినట్లు బైబిలులో నొకచోట నొకభక్తునకు మండుచున్న పొదమంటలో దేవుని దర్శన మైనట్లు తెల్పబడియున్నది. దీనివలన చాలప్రాచీనకాల మున చాలమందిలో అగ్నిహోత్రునందు భగవద్రూపోపాసనమున్నట్లు తోచును. ఇందు కనుగుణముగా మనకు "అగ్నే నయ సుపథా రాయే అస్మాన్, విశ్వాని దేవ వయునాని విద్వాన్ యుయోధ్యస్మ జ్జుహురాణ మేనో భూయిష్ఠాంతే నమ ఉక్తిం విధేమ" అను నీశావాస్యోపనిషత్తు చివరనున్న అగ్న్యుపస్థాపనమంత్రము ఈ విషయమును సూచించుచున్నది.

కాలక్రమముగ బుద్ధిబలము తగ్గి అందు ఈశ్వరభావన నొనరింపలేకపోవుటయు నందువలన మూర్తియర్చన మొనరింపవలసివచ్చినదనియు దెలుచున్నది "చిన్మయ స్యాద్వితీయస్య నిష్కల స్యాశరీరిణః ఉపాసకానాం పూజార్థం బ్రహ్మణో రూపకల్పనా" అను శ్లోకము కూడ మొదట సత్యజ్ఞానానందరూపునిగా బ్రహ్మను సాసించి రనియు గాలక్రమమున నట్టి మనోబలము క్షీణించి భావన దుర్బలముకాగా పరమేశ్వరునకు రూపము నాయాయుపాసకులు తమతమ యిచ్చకొలది కల్పనచేసి రనియు అది వాస్తవము గాక కల్పనమాత్రమేననియు దెల్పుచున్నది. కాని యీశ్లోకము ప్రమాణ మనుటకు తగిన యుపపత్తికాని యోగ్యతకాని యగుపడుట లేదు. ఏమనగా—శ్రుతులందు, పరబ్రహ్మమునకు—జగత్పితకు రూపమున్నట్లే కన్పట్టుచున్నది.

ఈశావాస్యములో "యత్తే కళ్యాణతమం తత్తే రూపం పశ్యామి" యని చెప్పబడినది. ఛాందోగ్యములో "య ఏషో న్తరాదిత్యే హిరణ్మయః పురుషః హిరణ్యశ్మశ్రుః హిరణ్యకేశః అప్రణఖాత్సర్వ ఏవ హిరణ్యః తస్య యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ తస్మా దితి నామ" యని జగత్పితకు మీసములు గడ్డము తలవెండ్రుకలు రవికరవికసితమగు నెత్తమ్మిదామరవంటి కనులున్నట్లు చెప్పుటయేకాక శిరసు మొదలు చివరిపాదమువరకును దివ్యోజ్జ్వలమగు హిరణ్యమువంటి రూప మున్నదని తెల్పబడినది.

బృహదారణ్యకములో "యథాపాణ్డ్వావేక........మాహార జనం వాసః" ఇత్యాదిగ్రంథముచే పరమాత్ముని వస్త్రాభరణాదిసమ్పత్తి తెల్పబడినది.

ఇక కౌషీతక్యుపనిషత్తులో శ్రీవైకుంఠము అట సహస్ర స్థూణాపరిచితమైన తిరుమామణిమంటపము అందు అనన్త శేషశాయియగు జగజ్జనకుని వైభవము దివ్యమంగళ విగ్రహసంపత్తి అంతయు వర్ణింపబడినది.

నారాయణములో "నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా, నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వ త్యణూపమా" అని పరమాత్మని రూపమును నీలతోయద భాస్వరముగా వర్ణించెను. "రుక్మాభం స్వప్నధీగమ్యం" అని మనువు నారాయణుని రూపమును వర్ణించెను. తైత్తిరీయములో నింకకొంచెము ముందుకేగినచో "నమో హిరణ్యబాహవే" యని బాణాదినమ్పత్తి వర్ణింపబడినది.

విష్ణుపురాణములో యోగనిష్ఠయందు శుభాశ్రయముగా బ్రహ్మరుద్రాదుల రూపములు పనికిరావని నిరసించి పరమపితయైన శ్రీమన్నారాయణుని దివ్యమంగళవిగ్రహమే పాదాదికేశాన్తముగా వర్ణించి నిరూపించి యిదియే యోగనిష్ఠయందు శుభాశ్రయముగా స్వీకరింపదగునని తెల్పబడియున్నది.

శ్రీమహాభారతములో పరమాత్మని రూపము అత్యంత మనోహరముగా తెల్పబడినది.

ఇక పరమేశ్వరి—జగన్మాతరూపమును గూర్చి కేనోపనిషత్తులో "స్త్రియం ఉమాం హైమవతీం" అని ఉన్నది. ఇందులో "స్త్రియం" అని యీామెరూపమును లక్షిత మొనర్చెను, "హైమవతీం" అని హిరణ్యాభరణభూషితురాలని తెల్పెను.

శ్రీసూక్తములో "హిరణ్యవర్ణాం" అని యీామె రూపమును పత్యనురూపముగానున్నదని తెల్పుటయే కాక 'హరిణీం' అని హరిణజాతిస్త్రీ యని చెప్పబడినది. సువర్ణ రజతస్రజాం యని అభరణసమ్పత్తి యున్నది." ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్" యనియు "హిరణ్మయః" అనియు "ఈశావాస్యమిదం సర్వం" అన్తఃప్రతిష్ఠ శ్శాస్తా జనానాం "ఈశాన స్సర్వవిద్యానాం" ఇత్యాదులందు తెల్పబడిన పతి కనురూపముగా "ఆదిత్యవర్ణే" హిరణ్మయీాం, అస్యేశానా జగతో విష్ణుపత్నీ" యనియు నీమె తెల్పబడినది. "హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ" యని యీామె జగజ్జనకుని పత్నిగా తెల్పబడెను కదా! "పద్మే స్థితాం" అని యీామెనెలవు తెల్పబడినది. సుప్రసిద్ధములైన ఈశాద్యుపనిషత్తులందును పురుషసూక్తశ్రీసూక్తాదులందును ఇట్లు శ్రీపరమేశ్వరిరూపము స్పష్టముగా దెల్పబడియుండగా మనుష్యుల కల్పనకు చోటేది? అట్లనుట కేవల మనంగతము కదా! అది యెవరో జగన్మిథ్యాత్వవాది వ్రాసుకొన్న శ్లోకము. అస లామిథ్యాసిద్ధాన్తమునకు అగమములందు చోటే లేదని ఈవ్యాసము మొదట్లోనే తెల్పియుంటిమికదా!

అంత మిథ్యావాదికి తల్లి యుండునా? తండ్రియుండునా? జగత్తునకు తల్లిదండ్రుల నుపాసించుట అవశ్యకర్తవ్యమను పరమసత్యసిద్ధాంతముతో ప్రవర్తించిన అగమములందు మిథ్యావాదమునకు స్థాన మెంత మాత్రమును లేదు. "మాతృదేవో భవ, పితృదేవో భవ" అను శ్రుతివిహితమగు మాతాపితరుల యారాధనము మొదట వ్యక్తిగతముగా నారంభమై రానురాను దృష్టి విశాలమైనకొలదియు సకలజగత్తులకును మాతాపితరులయందు విశ్రాంతమైనది. ఆ తల్లితండ్రులు శ్రీశ్రియఃపతులు కావచ్చును. లేక పార్వతీ పరమేశ్వరులు కావచ్చును. నామభేదమున కేమి? వారికి విస్పష్టముగా నామరూపసంప్రతిపత్తి శ్రుతియందు తెలుపబడియే యున్నది. కనుక అది కల్పన యనుట ఆత్మవంచనయే. "యథాభూతవాది హి శాస్త్రం। మాతాపితృసహస్రేభ్యోపి వత్సలతరం శాస్త్రం" అని ప్రామాణికమూర్ధన్యు లంగీకరించిన వేదశాస్త్రములు అసత్యమైన కల్పనను మనకు తెల్పు ననుట యుక్తముగాదు. అది "సర్వం వాక్యం అప్రమాణమ్" అన్నట్లగును.. అట్టి పెద్దమనుష్యులను గూర్చియే భగవానుడు "అసత్యమప్రతిష్ఠ తే జగ దాహు రనీశ్వరమ్। అపరస్పరసంభూతం కి మన్య త్కామహైతుకమ్" అన్నాడు. కానిచో వారికి తల్లిదండ్రులు సత్యముగా నున్నట్లు నమ్మకమున్నయెడల వారిరూపమును కల్పనయందురా? వారిపూజలను కల్పనాప్రవృత్తము లందురా? ఈయభిప్రాయముతోనే వేదవేత్తలకు "సత్సంప్రదాయప్రసూత" యను విశేషణమును పెద్దలు వాడుదురు. "యథా సాలగ్రామశిలాయాం పరిభావనా" అని సూత్రభాష్యములో అనుగ్రహించిన భగవత్పాదుల పరమతాత్పర్యమును గ్రహింపక యిట్టి శ్లోకములుత్పన్నము లగును. అట్టివారినిగూర్చి "అసత్య" మిత్యాదిగా తెల్పిన భగవానుడే "యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితు మిచ్ఛతి। తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధా మ్యహమ్" అని తత్తదంగ దేవతాపూజను తెల్పి "మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు"అని తనపూజను విధించెను. "యజ—దేవపూజాయాం" అని కదా! అంతెందుకు? "పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి। భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః' అని తన మూర్తిపూజను అవశ్యకర్తవ్యమునుగా తెల్పినాడు. అర్చామూర్తి గాక తదితరరీతిలో పైజెప్పినపూజగాని పత్రపుష్పసమర్పణముగాని కుదురదుగదా! గనుక "చిన్మయస్యాద్వితీయస్య నిష్కల స్యాశరీరిణః। ఉపాసకానాం పూజార్థం బ్రహ్మణో రూపకల్పనా" అను శ్లోకము ప్రమాణోపహతము.

ప్రకృతములో ఈమూర్తిపూజకు పాశ్చాత్యవిమర్శకులు వారికి తోచినట్లుగా కాలనిర్ణయమొనర్చిరి. క్రీస్తుపూర్వము 7వ శతాబ్దమువెనుక ఈదేశములో మూర్తిపూజయు దేవాలయనిర్మాణము లేదని. ఇది తప్పెననుట భగవద్గీతవల్లనే తెలును. వారి నిర్ణయమును బట్టియు భారతయుద్ధము క్రీస్తుపూర్వము 1400 సంవత్సరమునకు ముందుగానే జరిగినదిగదా! మన ప్రమాణములనుబట్టి వేదములందే యున్నదనుట స్పష్టము. "తా మగ్నివర్ణాం"—ఇత్యాది శ్రుతులందు దేవతాస్వరూపము స్పష్టప్రతిపాదితమే.

బౌద్ధులకాలములో గౌతమబుద్ధుడు మైత్రేయనాధుడు మొదలగువారి రూపమును నిర్మించి పూజించుచుండిరని తెలియుచున్నది. 'సమ్యక్సంబుద్ధలక్షణ' మను బౌద్ధ గ్రంధములో విగ్రహముల నిర్మించు రీతులు వ్రాయబడినవి. ఆ బౌద్ధులనుండియే శ్రీవిద్య నవీనమాయావాది మతములో ప్రవేశించినది. "తథాగతగుహ్యసమాజము" అను నొక బౌద్ధమతగ్రంథమును పరిశీలించుచో ఈవిషయము తెలియవచ్చును. శ్రీవిద్యలోని వామాచారము బౌద్ధులు పాశుపతులు మొదలగువారి సంప్రదాయము నుండియే శ్రీవిద్యోపాసకులలో ప్రవేశించినది. ఈవిద్యలో యంత్రార్చనతోపాటు వామాచారప్రసక్తి యున్నది.

జైనులు కూడ మహావీరుని మూర్తిపూజలు చేయుదురు. పాతంజలభాష్యములో మౌర్యులు అను నొకతెగవారు విగ్రహములను చేసి అమ్ముచున్నట్లున్నది. మనవారు శ్రీమద్రామాయణములోని "ఇక్ష్వాకూణాం కులధనం" అను శ్లోకములో 'కులధనం' అను పదము శ్రీరంగనాయకుని తెలుపు ననుచున్నారు. ఇందువలన ఇక్ష్వాకులకాలముననే ఈఅర్చన యున్నట్లు కన్పట్టును! 'మనురిక్ష్వాకవే బ్రవీత్' అను గీతనుబట్టి అప్పుడే ఆగమములు అర్చనకై ఉపయోగింపబడినవి. ఇట్లతిప్రాచీనమైన ఈఆగమములు హైందవసంస్కృతియొక్క బీజవిస్తరణరూపములు. అవి ఆస్తికుల కందరకును శిరోమాల్యము వలె అత్యంత మాదరణీయములు.

ఈఆగమములందు హైందవుల సర్వవ్యవహారములును, ఇదిఅది అననేల? ఈవ్యాసము మొదటిలో చెప్పినట్లుగా భారతీయుల నిత్యజీవితవిధానము గూడ క్రమబద్ధముగా నువదేశింపబడినది. అంతతో నిలిచిపోక అధీతిబోధాచరణములందు తగినంత పరిపూర్ణతతో ఆదరింపబడి ఒకకాలమున హైందవుల నందరను ఆర్యుల నొనర్చినది. సకలదేశములవారిచేతను సమాదరణీయులుగాను,అత్యంత నాగరికులుగను చేసినవి. కనుక హైందవసంఘనిర్మాణమునకై, భారతజాతీయసంస్కృతిసమారాధనకై, తత్ప్రవర్తనకై, తదభ్యాసమునకై, తత్ప్రతిష్ఠాపనకై ప్రకృతకాలములో ప్రయత్నమొనర్చించుచున్న మన ప్రభుత్వము సకలకళ్యాణగుణసంపన్నులగు పరమేశ్వరీ పరమేశ్వరుల ఆరాధనను విధించి తద్వారా సంఘమునందు ఆ కళ్యాణగుణములను సమాధానమొనర్పింప సామర్థ్యముగా ఈ ఆగమశాస్త్రములను ముఖ్యముగా నాదరింపవలెను. భగవానుని సూక్తి యిది—

"యే యథా మామ్ ప్రపద్యంతే తాం స్తథైవ భజామ్యహం"
"యాదృశీ భావనా యత్ర సిద్ధి ర్భవతి తాదృశీ."

విష్ణుతిలకము

(పూర్వతో ఽనువృత్తము)

శ్రీ వేదాల తిరువేంగళాచార్యులుగారు

అందరును పంచరాత్రులు

ప్రాణు లందరును పంచరాత్రసంహితల నధ్యయనమొనర్చి నిరతిశయానందము నొంది ముక్తులైరి. కొందరు స్వర్గనివాసులైరి. నారకప్రదేశమంతయు శూన్య మయ్యెను. యముని కింకరులు పని లేక తమ యిచ్చ వచ్చినట్లు ఆటలాడుకొనుచుండిరి. అపుడు నేను తపస్సు నొనరించి శ్రీహరి యనుగ్రహము వలన నతని సాక్షాత్కారము నొందితిని. అపుడు శ్రీమన్నారాయణుడు నన్ను, రుద్రుని, కపిలదేవుని, అత్రిని జూచి యనెను.

మాయా శాస్త్రముచే నందరును మోహితులగుట

"స్వల్పమగు నాయాసముతో నల్పఫలము నొదవించునట్టి శాస్త్రములను మీరు రచించుడు. ఆ శాస్త్రములు ఉత్తమమగు పరిశోధనలకు విరోధములుగా నుండవలెను. నేనుకూడ అట్లే బౌద్ధశాస్త్రమును నిర్మింతును."

ఆ శ్రీహరియాజ్ఞచేత మే మందరమును ఈ తీరుగానే వేరువేరుగా శాస్త్రముల రచించితిమి. ఆ శాస్త్రములను జదివి ఫలముల నొంది ప్రాణులు పంచరాత్రములను నిందించి మాటిమాటికి దూషించుచుందురు. పంచ రాత్రమున బాగుగా పరిశ్రమ జేయక, పాషండుల యుప దేశమున జెడిపోయిన ఆ ప్రాణులందరును, ముక్తికి ఏది యుపాయమో సరిగా గుర్తింపలేకున్నారు.

పంచరాత్రాగమము అనేకములగు సంహితలతో నున్నది. అభాగములు పరస్పరము వేరువేరుగా నుండును. ఏయే తంత్రమునం దెవడెవడు నిష్ఠ గలిగి యుండునో వాడు అతంత్రముప్రకారముగా శ్రీహరిని భక్తితో నారా ధించినచో ముక్తిమార్గమును జేరగలడు. ఒక తంత్రము ప్రకారము దీక్ష నొందినవాడు మరొకతంత్రము నెక్కుడుగా నాశ్రయింపరాదు. ఒక తంత్రమునందు దీక్ష నొందియు తెలివిలేక పరతంత్రము నాశ్రయించుచో తప్పక నరకము నొందును. కనుక నొకతంత్రమునందే నిష్ఠ కలిగి పరమ పురుషుని ఆరాధింపవలెను. తనతంత్రమున జెప్పిన పద్ధతి గాక మరొక తంత్రముగతి అతనికి కూడదు.''

ఇట్లు పంచరాత్రులందరిని కష్టము లేకుండ బ్రతికించు నట్టి యీమాటను విని తంత్రములోని విశేషములు నెరిగి యున్న కుమారుడు వశిష్ఠుడు తండ్రిని అడుగ మొద లిడెను.

స్వతంత్రమున దెల్పనిది పరతంత్రమున గ్రహింప నగును

''అన్ని తంత్రములను నీ వెరుగుదువు. తంత్రములు అనేకములుగా నున్నవి. తనతంత్రములో దెల్పని దానిని పరతంత్రముననుండి సాధింపవలెను. ఒక తంత్రమున ప్రకాశించి యుండుచు నితరతంత్రములను గూడ నభ్య సింపవలెను. లేనిచో నత డొనర్చు పని సరిగా నేర్పడదు. అందువలన అతడు పనిచేసినను చేయనివాడే యగును. పంచరాత్రతంత్రముల నన్నింటను వైశారద్యము కలిగిన నీవు తెల్పినది ఈతీరేనా? ఒకతంత్రమున దీక్ష నొందిన వాడు సరిగా క్రియ నొనర్చుటకై తంత్రాంతరములను గూడ చక్కగా నభ్యసింపవలెను. అనేకతంత్రములను సరిగా నేర్చుటవలననే అతనికి స్వతంత్రమునందు చెప్ప బడిన క్రియలందు సరియగు నధికార మేర్పడునా? కాని తంత్రాంతరముల ననుసరించిన ప్రతిష్ఠాదులందు ఇతని కేమియు అధికారము గలుగదా!'' అని ఇట్లు కుమారు డడుగుచుండగా నాలుగు మొగములను నవ్వు లొలుక భగవానుడు బ్రహ్మదేవుడు వసిష్ఠుడు మొదలగు ఋషు లతో నిట్లనెను.

ఒక తంత్రమున దీక్ష నొందినచో నంతటను చేయనగును

''ఓ ఋషులారా! సాత్వతతంత్రమున దీక్ష నొందిన వాడు తన తంత్రమునందును ఇతరుల తంత్రమునందును గూడ అధికారి యగును.

పౌష్కర తంత్రములో ప్రవేశించి దీక్ష నొందినను అతనికి అధికార మేర్పడును. పంచసంస్కార మొందెనేని అదీక్షతో అత డన్నితంత్రములందును ధ్రువముగా అధికారి యగును. దీక్ష లన్నింటిలోను గూడ పంచసంస్కారమని పేరు వడసిన దీక్ష చాల శ్రేష్ఠమైనదిగ మునులు స్మరించిరి. అదియే శ్రీహరికి ప్రీతికరమైన దీక్ష.

తాపము (అగ్నియందు వెచ్చచేయబడిన శంఖచక్ర ముల రెండిటిచేతను భుజమూలములను తపింపజేయుట) పుండ్రము (తిరుమణి శ్రీచూర్ణములతో ద్వాదశ ఊర్ధ్వ పుండ్రముల ధరించుట) నామము (శ్రీహరిదాసుడని ఈ తీరుగా భగవ ద్దాస్యనామమును పెట్టుకొనుట) మంత్రము (అష్టాక్షరిమంత్రము ఆచార్యు నొద్ద నుపదేశ మొందుట) యాగము (నిత్యము భగవంతుని పూజించుట) ఇది పంచ సంస్కార దీక్ష. ఈ దీక్షను దేవదేవుడగు శ్రీహరి చాల ప్రేమించును. ఈదీక్ష నెవడు పరిగ్రహించునో వాడు అన్ని తంత్రములందును క్రియల నొనర్ప వచ్చును. ఈదీక్ష నొంది ఆరాదించిననే దేవదేవుడు భుక్తిని ముక్తిని గూడ చక్కగా నమకూర్చును.''

పిమ్మట మునిశ్రేష్ఠుడగు అగస్త్యుడు భగవానుడగు పితామహునకు ప్రదక్షిణ మొనర్చి నమస్కరించి అడుగ మొదలు పెట్టెను. ''పంచరాత్రము అని పేరొందిన ఈ శాస్త్రము చాల విస్తారమైనది. దీనిని హృదయమున ధరిం చుట చాల కష్టము. శాస్త్రమును కష్టము లేకుండ మాకు తెలియున ట్లుపదేశింపుము.

శాస్త్రము మొదలిడుట

అగస్త్యుని మాటను విని అన్ని లోకములకును పితా మహుడగు బ్రహ్మదేవుడు భగవానుడగు శ్రీమన్నారాయ ణుడు తనకు చెప్పినదానిని వీరికి చెప్పుట కారంభించెను. ''పూర్వకాలమున నేను పంచరాత్రము నభ్యసించితిని. అది చాల గొప్పదగుట వలన దానియందు నిశ్చయము నెరుగక తిరిగి సర్వేశ్వరునే వేడుకొంటిని,

''ఓస్వామీ! అన్ని జగములకు బ్రభువా! అన్ని చేతన ములకును బ్రియమును కూర్చువాడా! తాము చాల యెక్కువగా నుపదేశించుట వలన నాకు దానియందు స్థైర్యబుద్ధి కలుగలేదు. పరబ్రహ్మమా! నాయందు అను గ్రహమున్నచో సరిగా తెలియునట్లుగా చెప్పుము.''

ఇట్లు నేను వేడగా నన్ని భూతములకును హితము నొనరించుటయందే ప్రీతి కలవాడు కనుక సర్వసమర్థుడగు నాదేవుడు తెలుసుకొనవలెనను కోరికతో నుండిన నా కుపదేశింప మొదలిడెను.

శ్రీ పాంచరాత్రములో శ్రీవిష్ణుతిలకమున బ్రహ్మోపదేశమునందు శాస్త్రావతరణ మను మొదటి యధ్యాయము ముగిసినది.

తరువాత స్వర్గాదుల వర్ణనాత్మకమైన
ద్వితీయాధ్యాయము ప్రారంభము.

భగవానునకును బ్రహ్మకును సంవాదము

''ఓ చతుర్ముఖుడా! మనసు నేకాగ్రముగా నుంచుకొని వినుము. శాస్త్రము నుపదేశింతును. ఇదివరకు కోటిన్నర ప్రమాణముగ శాస్త్రము నుపదేశించి యుంటిని కదా! అందరికిని శ్రేయస్సు కలుగవలె ననియు, మిక్కిలి యధికముగా భుక్తి సమకూడవలె ననియు నది యుపదేశించితిని. ఇపు డందరికిని సులభముగా దెలియుటకై ఆపంచరాత్ర ప్రసారము ఇట దెల్పుదును. మనసు నితరములందు చెదరనీక నన్ను బూజించి నాయందు భక్తి కలిగియున్నచో నెవ్వడైన ముక్తి నొందును. అంతే కాక విశేషించి భుక్తిని గూడ నొందును. బ్రహ్మను దెలియనగునదియే జ్ఞానము.నిరంతరము నాధ్యానమును గావించు చున్నచో బ్రహ్మము నెరుంగ గల్గును

బ్రహ్మస్వరూపము

ఇక బ్రహ్మ మెట్టి దనగా అది యెవ్వరికి స్పష్టముగా నెరుగ బడదు. తన స్వభావమునుండి తొలగదు, దానికి మార్పు లేదు. ఆదిమధ్యములు లేనిది. ఎల్లప్పుడును లో టేమియు లేక నంతృప్తిగా నుండును. దానితో బోల్పదగిన దేదియు లేదు. ఇట్టి దోషమును లేని గొప్ప తేజస్సు. వర్ణముల వికారము లేమియు దానికి సంభవింపవు. తమస్సున కవ్వల నుండును. అన్నింటికన్నను గూడ గొప్పది. అట వేడి, చలువ, ఈ రెండింటి కలయిక యేదియు లేదు. సర్వాకారము, నిరామయము. ఎట్టి యాకారమును లేనిది. లోకోత్తరమైన తత్త్వమది. దాని నెరిగిన వా డెవ్వడును లేడు. ముముక్షువులు మాత్రమే దాని నెరుంగ గల్గుదురు. అది యంతటను వ్యాపించి యుండును.

భగవానుని సృష్టి స్వరూపము

ఆ బ్రహ్మ మొక కారణము వలన జ్ఞానఘనముగాను, స్ఫటికము వంటి కాంతి కల్గియు, అనేకమంది సూర్యులు, చంద్రులు, అగ్నులు, వీని తేజస్సుల గుట్టవలె నిర్మలముగాను అయ్యెను. తేజోమండలము నడుమను రెండు చేతులతోను చక్రములను ధరించి కిరీటము, హారము, కేయూరములు, శ్రీవత్సము, వనమాలయు కలిగి, కాలికి అందెలను బెట్టి, కటి యందు పచ్చని పట్టుబట్టను కట్టి, చెవుల కందమైన కుండలములను దొడిగి యుండును. అది వాసుదేవుడని పేరొందిన తేజస్సు. దానిని యోగనిష్ఠులు నిత్యము ధ్యానింపవలెను.

వ్యూహ భేదము

ఆ పరవాసుదేవునుండి పురుషోత్తములు నాలుగు వ్యూహముల పేరుతో నేర్పడిరి. ఆపురుషోత్తములు అన్ని యలంకారములతో గూడి యుండుటయే కాక అన్ని సామర్థ్యములును గలిగియుండిరి. వారి రొమ్ములందు కౌస్తుభము వెలుగొందు చుండెను. శ్రీవత్సము నుండెను. వారి స్వరూపమునందు నిత్యము ఆనందము విలసిల్లు చుండెను. మొదటి వ్యూహము పురుషోత్తముడు చీకటి పూవురంగుగాను, రెండవ వ్యూహము రెల్లుపూవురంగు గాను, మూడవవ్యూహము ఇంద్రనీలము రంగుగాను, నాలవది తామరపూవురంగుగాను నుండెను.

నారాయణుడు

నాల్గు చేతులతో నున్న వాసుదేవుడు నారాయణుడనబడును. అవాసుదేవుడు మొదలగు వారందరును కేశవుడు మొదలగువారి నుదయింప జేసిరి, నారసింహుడు, మత్స్యావతారము మొదలగు రూపములతో నున్నవారును పై వారినుండి యేర్పడిరి. మొదటి వ్యూహము వాసుదేవుడు, రెండవది సంకర్షణుడు. ప్రద్యుమ్నుడు మూడవది, అనిరుద్ధుడు నాలవది. ఆ తరువాత సముద్రమును, మాయను, పద్మనాభుని మఱ్ఱిచెట్టును నారాయణుడు నిర్మించెను. అనిరుద్ధుడు మాయను నిర్మించగా నది నీకు కదమువానిని సృష్టించుట కుపకరణ మయ్యెను. మహానుభావుడగు అనిరుద్ధునుండి పరుడు పద్మనాభు డుదయించెను. అనేక శాఖలతోడి మఱ్ఱియగు మాయ నతడు నిర్మించెను. నారాయణునుండి ఎన్మిది బ్రాహ్మ్యాది దివ్యరూపములున్నూ, మత్స్యాదిరూపము లన్నియు వాసుదేవునుండియు నుదయించినవి. సంకర్షణుడు పురుషుడు మొదలగు నల్వురను నిర్మించెను. జ్ఞానైకరూపుడైన శ్రీహరి హయగ్రీవుడుగా నంకర్షణునుండి జనించెను.

హయగ్రీవుడు, అనంతుడు, గరుడుడు,
దేవులు పార్షదులు

సర్వచక్రవర్తి యగు అనన్తుడు చక్రాదులైన ఆయుధము లన్నియు, పక్షీంద్రుడు వాహనగరుడుడును నగలు శ్రీదేవి

మొదలైన యెనిమిదిమంది దేవులును, దివ్యలాంఛనమగు శ్రీవత్సమునుండి యుదయించిరి. మహాత్ముడగు అనిరుద్ధునుండి కుముదాదులైన పార్షదులు కల్గిరి. అతని పాదమునుండి వేలకువేలు గుంపు లుదయించినవి. ఆయనిరుద్ధుడు స్వయముగానే గొప్పయాకారముతో నీసకలప్రపంచపురూపమున నేర్పడెను. లనేకములైన తలలు పాదమును, చేతులు, కనులు, ముక్కులు, చెవులతో తనశరీరమునుండి యీవిశ్వమును సృజించెను ఓకమలాసనుడా వినుచున్నావా? ప్రపంచపు టాకారమును దాల్చిన యాయనిరుద్ధుని ముఖపద్మమునుండి అగ్నియు, నింద్రుడు నుదయించిరి. శిక్షాదులగు ఆరు వేదాంగములును అటనుండియే కల్గినవి. శిరమునుండి దివ్యలోకమును, కన్నునుండి సూర్యుడును, మనసునుండి చంద్రుడును నేర్పడిరి. చెవులనుండి దిక్కులును, బొడ్డునుండి నీవును, పాదములనుండి భూమియు, ప్రాణమునుండి వాయువు అపానమునుండి మృత్యువు, వెంద్రుకలనుండి మబ్బులు, తలంపునుండి కాలములు, అడవిలోనుండు చెట్లు ఓషధులును రోమకూపములనుండియు మొగమునుండి బ్రాహ్మణులు, భుజములనుండి క్షత్రియులు, తొడలనుండి కోమటులు, పాదములనుండి శూద్రులు నుదయించిరి. ఇంత విస్తృతమగు నీజగమంతయు నామహానుభావుని తేజస్సునందు పరమాణువువలె విశ్రమించినది. తిరిగి అటనుండి యిట్లు విస్తరించినది.

జీవుడు

జీవుడు బ్రహ్మతేజస్సునందు కౌస్తుభమణిగా విశ్రాంతి నొందెను, పరవాసుదేవుని యిచ్ఛచే నీజగత్తునందు విస్తరించినాడు. ధ్యానము, యాగము, అర్చనము వీనిచేత నన్ను ఎల్లపుడును చక్కగా నుపాసించునట్టి జీవుడు జగత్తునుండి వెలికి వచ్చి నాకౌస్తుభమును జేరును. నిరామయుడును, చిద్ఘనుడునునగు జీవుడు కౌస్తుభమను పేర్వడిన మణి యయ్యెను. ఆద్యన్తములు లేని యారత్నము నాయందెల్లపుడు నుండును. ఒకదీపమునుండి మరొకదీపము అంతకంతకు పెద్దదైవెలుగొందునట్లుగా జగమున జీవునివృద్ధి యిపుడు విస్తరించినది— జీవుడు జగమున విస్తరించును. నాయందు సంకోచము నొందురు. ఓచతురాననుడా! అంతేకాని జీవున కుత్పత్తియు వినాశమును లేవు.

జగత్తు

బ్రహ్మము, జీవుడు, జగత్తు, అని మూడు తీరులిట నున్నవి. తేజస్సుల రాశి బ్రహ్మ, భూతముల రాశి, జగత్తు జ్ఞానముల రాశి జీవుడు. అతని కుత్పత్తియు లయమును లేదు. ఈజగము తనకర్తయగు పరబ్రహ్మమునకు ప్రకరణమగు) ద్రవ్య మయ్యెను. మణిశ్రేష్ఠమగు కౌస్తుభము ప్రభావము చేత నీజగమంత యు వికసించును. జీవుడు తొలగగానే జగమంతయు ముడుచుకొని పోవును. ఇట్లు సంకోచము నొంది యీజగము పరమాణువువలె నగును.

అట్లణువంత యల్పతనొంది బ్రహ్మమునందు లీనమగును. ఇట్లు ఈజగమునంతయు సృజించిన యాయనిరుద్ధుడు విశ్వము రూపమున నుండి దీనిమీద ప్రభుత్వము నెరపును. శ్రీలక్ష్మి మొదలగు దేవులతో గూడశేషపీఠమున నుండును. అంతటను జలముపొంగి వెల్లువగా నున్న సముద్రములోని యా మఱ్ఱిచిగురుటాకున శేషునియందు శయనించి అనిరుద్ధబ్రహ్మముజగము నింద్రాదులతో పరిపాలించెను. ఇంతవరకును అనిరుద్ధుని సృష్టిని తెల్పితిని.

नमस्तुभ्यं नमो मह्यं तुभ्यं मह्यं नमो नमः ।
अहं त्वं त्वमहं सर्वं जगदेतच्चराचरम् ॥

O Lord, salutations to Thee; salutation to Me; salutations to both Thee and Me. For, I am verily Thyself and Thou art Myself. Nay, Thou art the whole world, the moving and non-moving.

AMARAVATI

By

N. RAMESAN, M. A. I. A. S.

(Deputy Secretary, Home Department, Andhra Government Kurnool)

Amaravathi, which has made Andhra sculpture a by-word among the leading plastic arts of the world, is also the seat of a famous temple to Lord Siva, worshipped as Amareswara. It is situated twenty miles north north-west of Guntur and is connected with it by a good motorable road. Amaravathi and Dharanikota which adjoins it, were the seats of ancient Andhra empires, and the place is full of antiquities of much archaeological value. The lofty temple of Amareswara stands on the banks of the holy river Krishna, and is situated at a spot on the river, where it takes a north-south course. The origin of the temple is shrouded in mystery, though there are many legends, puranic and otherwise about it, but the sanctity and holiness of the place, attract even now thousands of people. The temple is full of medieval inscriptions of local chieftains, like the Kota chiefs of Amaravathi, and this paleography helps us to reconstruct the local history of the tract, when there was confusion and anarchy after the fall the Chola-Chalukyas and before the advent of the Kakathiyas. The inscriptions are roughly from the 11th century A.D. onwards only and include these of Ana Vema Reddy of the Kondavidu line, a wife of a chieftain of Kulottunga I, alias Koppara Kesarivarma and of Krishnadeva Raya of Vijianagar dynasty. Inscriptions prior to the 10th century are very rare here.

Amaravathi had a very ancient and varied history. It was the seat of the empire of the early Andhra Kings and later became celebrated as the seat of a very famous university. Dharanikota, which adjoins it, was the seat of the Andhra kings in the 3rd century A.D. The earliest reference to this contained in that famous copper-plate grant of the Pallava king Sivaskandavarman, which is known to all historians as the 'Mayidavolu grant,' called after Mayidavolu village of Narasaraopeta taluk of Guntur Dt., where the copper-plate was unearthed. By the date of this grant which may be assigned to roughly 260 A.D., Andhradesa, upto river Krishna had already been annexed to the Pallava kingdom. The edict was addressed to the Vyāpṛta (Prakrit Vyāpita), i.e. the viceroy stationed at Dhanakataka which is identified with the present Dharanikota. The grant was made by Yuvamahārāja Sivaskandavarman, for victory in war and for increasing his Punya, Āyur, and Vīrya. It was a record of a gift of the village 'Viripara' in the Āndhrapatha, to two Brahmanas, 'Puvakotuja' and 'Gonandija' (These two Prakrit names can be read as Pūrvakōtyārya and Gōnandyāryā in Sanskrit) of the 'Agnivesya Gotra.' This is a very vital and important grant, which helps us in the reconstruction of Pallava early history. The village was granted as a 'brahmadeya', and the grant was given in person by the heir-apparent and was carried out by himself as the 'ājñapti' (executor). This is probably the earliest reference to Amaravathi we have and it speaks of the place as the seat of the viceroy. There is also a pillar inscription at Amaravathi which records a love-affair between Madani and Ashwathama, which has been intrepreted by some scholars as referring to the union of Ashwathama, with a Nāga maiden; the off-spring of which was

"Pallava" (lit. sprout), and which denotes the origin of the Pallavas. Amaravathi was thus an important place historically, from the beginnings of this century.

Dharanikota cum Amaravathi continued in importance in the 7th to 9th centuries A.D. also. The earliest stone record which refers to Dharanikota is in the Chezerla inscription of the Kandara Kings of Ānanda gotra line. This inscription is found in the Kapoteswara temple of Chezerla (a village in Narasaraopeta taluk of Guntur Dt.) This enigmatic inscription written in the 7th century script, has been ascribed to an unknown scion of the Ānanda Gotra line of kings who were living in Kandarapura. While describing the valour of the king, the following phrase occurs in the prasasti.

"स्व शक्ति शाभित शात्रव करि वर घट
संकट धान्यवट रणसप्तकोटे:"

It refers to the 'rana-sapta-koti' of Dhanyakata' or Dharanikota. The place was then so important as to be the ground for many imperial battles.

Amaravathi seems to have lost its importance and sunk into the background with the establishment of the Vengi and Chalukyan empires, when the capital was at Vegi and later at Rajahmahendravaram. Still the Amareswara temple retained its sanctity and holiness and petty chieftains and others who ruled over the area still continued to make endowments to the temple. Belonging to this later type of inscriptions is that of Komma Nayaka, made in Saka 1011 or 1089 A.D., which inscription is still found well preserved on the walls of the temple. The text is as follows:

స్వస్తి శ్రీశకవర్షంబులు ౧౦౧౧ అగు నేటి విష్ణు సంక్రాంతి నిమిత్తమున వెలమనాడు మహీమండలమండనంబైన దావులూరి విభుండును, ఈవన కంట్రివాటివిషయవిపక్షకంబైన కుఱుగంటి శాసనుండును, చతుర్థకుల తిలకుండును, శ్రీ మన్మహామండలేశ్వర కులోత్తుంగచోడ గొంగనరేశ్వర శ్రీపాదారాధకుండునునైన కొమ్మనాయకుండు శ్రీ మదమరేశ్వర మహాదేవరకు నఖండ వత్తిదీపమున కిచ్చిన గొరియలు యేబదియేను లెక్కను ౫౫. వీనిం జేకొని కొండపడుమటిలోని చాంబలూరి అంగరిక పెద్దిబోయిన కొడుకు గొమరబోయుండు దన పుత్రాను పౌత్రక మాచంద్రార్కము నఖండవత్తిదీపమునకు నిత్యం మానెండు నెయ్యి పోయెంగలవాడు.

The grant refers to the offering of sheep by Komma Nayaka, whose pedigree is described in detail, for endowing a perpetual lamp to Lord Amareswara. On the pillar to the west of the gopura of the temple are three inscriptions of Kota Kethu Raju, in Saka 1104 ie 1182 A.D. The grantor claims to be a conqueror of both Chola and Chalukya sovereigns, and to have acquired the country south of the river Krishna by the favour of Trinayana Pallava. These inscriptions which are quite interesting, run as follows:

స్వస్తి చతుస్సముద్ర ముద్రిత నిఖిలవసుంధరాపరిపాలక శ్రీ మత్త్రినయనపల్లవ, ప్రసాదాసాదిత కృష్ణవేణ్ణానదీ దక్షిణే, షట్సహస్రానివల్లభ, భయ, లోభ, దుర్లభ, చోడ చాళుక్యసామంతమదానేకప మృగేంద్ర, విభవామరేంద్ర, శ్రీమదమరేశ్వరదేవదివ్య శ్రీపాదపద్మారాధక పరబల సాధక, శ్రీధాన్యకటకపురవరాధీశ్వర, ప్రతాపలంకేశ్వర, కవిగడ, మోగడ, కైగండరగండ గండభేరుండ, జగమచ్చుగండ, నన్నిమార్తాండనామాది సమస్తప్రశస్తసహితం శ్రీ మన్మహామండలేశ్వర కోట కేతరాజులు శకవర్షంబులు ౧౧౦౪గు నందు మాఖ శు ౧౦ గురువారమునాడు దమ తల్లి సుబ్బమదేవులకు ధర్మార్థముగా శ్రీ మదమరేశ్వర మహాదేవర కాచంద్రార్క మఖండ వత్తిదీపమున కిచ్చిన యెనుప ఎడ్లు ౫౫ వీనిం జేకొని బోగము నెఱియ బోయుండు దన పుత్రానుపౌత్రికము నిత్యం మానెండు నేయి పోయంగలవాడు. తండ్రి భీమరాజునకు ధర్మార్థముగా శ్రీమదమేశ్వర మహాదేవరకాచంద్రార్క మఖండ వత్తిదీపంబున కిచ్చిన యెనుపయెడ్లు ౫౫. వీనిం జేకొని మత్తిబోయిన నమరయ దన పుత్రానుపౌత్రికము నిత్యం మానెండు నేయి పోయంగలవాడు. అన్నచోడరాజునకు

ధర్మార్థముగా శ్రీమదమరేశ్వర మహాదేవర కాచంద్రార్క మఖండ వత్తి దీపంబున కిచ్చిన యెనుపయెడ్లు ౫౫. వీనిం జేకొని బయనబోయున కొడుకు బొల్లెబోయుండు వన పుత్రానుపౌత్రికము నిత్యం మానెండు నెయి పోయం గలవాడు. తనకు ధర్మార్ధముగా శ్రీ మదమరేశ్వర మహా దేవర కాచంద్రార్క మఖండ వత్తి దీపంబుల యేడింటికి నిచ్చిన యెనుపయెడ్లు ౨౧౫. వీనిం జేకొని మఙ్టిబోయిన కొమ్మన యల్లుండు ఎఙ్టంబ్రోవ బోయిండు........

౨

స్వస్తి చతుస్సముద్రముద్రిత నిఖిలవసుంధరాపరిపాలక శ్రీ మత్రినయన పల్లవప్రసాదాసాదిత, కృష్ణవేణ్ణానదీ దక్షిణో, షడ్సహస్రాని వల్లభ, భయ, లోభ, దుర్లభ, చోడచాళుక్యసామంతమదానేకప మృగేంద్ర, విభవామ రేంద్ర శ్రీ మదమరేశ్వరదేవదివ్య శ్రీ పాదపద్మారాధక. పరబలసాధక, శ్రీ ధాన్యకటక, పురవరాధీశ్వర ప్రతాప లంకేశ్వర, కవిగడ, మోగడ, కైబడుఘరిగివ, కైగండర గండభేరుండ, జగమచ్చుగండ, నన్నిమార్తాండనామాది సమస్తప్రశస్తసహితం, శ్రీ మన్మహామండలేశ్వర కోట కేత రాజు శకవర్షంబులు ౧౧౦౪గు నేటి మాఖ శు ౧౦ గురు వారమున శ్రీ మద్బుద్ధదేవరకు సుంకములోనుగ సచ్ఛాయ ముతో నా చంద్రార్కముగా నిచ్చిన ఊళ్ళు. కంద్రవాటి లోని క్రంతేఱు, కొండపడుమటిలోని మేడికొండూరును, డొంకిపఱ్టును. ఈ ధర్మము నడపనివారు పంచమహాపాత కములు చేసినవారు వారణాసిని వ్రచ్చినవారు. తమ పెద్ద కొడుకు కపాలమునం గుడిచినవారు.

శ్లో॥ స్వదత్తాం పరదత్తాంవా యో హరేత వసుంధరామ్;
షష్టిం వర్షసహస్రాణి విష్ఠాయాం జాయతే క్రిమిః.

3

స్వస్తి సమస్తప్రశస్తసహితం శ్రీ మన్మహమండలేశ్వర కోట కేతరాజులు తమ తల్లి సుబ్బమ్మదేవులకు ధర్మార్థ ముగా శ్రీమద్బ్రహ్మణోత్తములకుం గొండనాతవాడిలో నిచ్చిన యూరు కొంకల్లు. దీని పేరు సుబ్బాంబికాపురము. తమ తండ్రి భీమరాజునకు ధర్మార్థముగా శ్రీమద్బ్రాహ్మ ణోత్తములకుం గొడవనాటివాడిలో నిచ్చిన యూళ్లు. గింజి పాడు, చల్లగరా, తాడివాయ, ఇవి భీమపురములు. తమన్న చోడరాజునకు ధర్మార్థముగా శ్రీమద్బ్రాహ్మణోత్త ములకుం గొండనాతవాడిలో నిచ్చిన యూరు అమ్మల ఘండి. దీని పేరు చోడాపురము. తనకు ధర్మార్థముగా శ్రీమద్బ్రాహ్మణోత్తములకుం గొండనాతవాడిలో నిచ్చిన యూళ్ళు కొండమద్ది, ఉప్పలపాడు, కొండపడుమటిలోని నత్తెనపల్లి, చింతపల్లి, కొత్తపల్లి, ఎఱ్ఱగుండలు దొడ్డి కంద్రవారు అండుడింకకొన, ఇవి జగమచ్చుపురములు. ఈ యగ్రహారములు సర్వతోపపరిహారముగా మన్నించితిమి.

The above three inscriptions give us a good idea of the Kota chiefs of Amaravathi, which is discussed separately.

There is an inscription of Ana Vema Reddi of the Kondaveedu line, on a stone east of the mandapam of the temple, and also one of Krishnadeva Raya of the Vijayanagar line of S.S. 1437 (A.D. 1515), recording the grant of two villages and the erection of a mandapam. On a pillar south-west of the mukhamandapam, there is an inscription of the wife of Prōli Nāyudu, a dependent of Kulottunga Chola alias Koppara Kesarivarma, in Saka 1030 (1108 A.D.). The latest of the inscriptions is that of Raja Vasireddi Venkatadri Nayudu, who renovated the temple. It is dated Saka 1735 (1813 A.D.) and records the erection of a pillar and is found on the 'dwaja sthamba' of a Siva temple, south of the town. Thus Amaravathi, preserves in the inscriptions on copper and stone, its history from the 3rd century to the 18th century A.D.

The temple is situated on the banks of the river Krishna and is surrounded on the four sides by towering Gopuras, done in the usual Dravidian type. The vimana of the temple also shows the same style of architechture. There is a school of thought that the temple was originally a chaitya, and later on, with the decadence of the Buddhist faith, and the emergence of a militant type of Hinduism, the chaitya was forcibly converted into a temple. There is some force in this contention but how far the conversion spread, and what were its original causes etc. are still a matter of conjecture and surmise only. There is one body of opinion which holds that the great Advaitin Sankara, in his meteoric career of reviving the faith of the Vaidika

Dharma, was responsible, for this widespread conversion of Buddha chaityas into Hindu temples. For example, the site on which the ruins of the famous Nagarjunakonda stupa stand, still belongs to the Puspagiri Mutt, which came in the line of Sankaracharya. But there is no authentic proof for this. However, in the Amareswara temple, one can still see, the foundations laid with the characteristic Buddhist slabs. Also just above the 'moola virat,' in the darkness that surrounds the area, one can still see, if sufficient camphor is used, a full white-marble lotus medallion, done in the delicate and ornate style of Buddhist architechture. This slab which is nereby one foot in diameter, is embedded in the structure and is part and parcel of the wall, but its distinctive features are clearly seen, if sufficient light is used, by even a layman. I had the privilege of examining this personally, in the company of my esteemed friend, and one of the leading archaeologists of the world, Sri T. N. Ramachandran, Joint-Director general of archaeology. The 'moola-virat' itself, is a long vertical cylinder, made of the white marble, so characteristic of Buddhist monuments. The length of the Vigraham which will be 15 feet or so approximately, and the white marble in which it is made, suggest that it may have been an 'ayakasthamba' (or āyaka pillar), which is usually found in a chaitya, and which might later have been used to represent the Vigraha in the temple. But the temple as it stands now, looks a perfect specimen of the Drāvida type of temple architechture. This and the gopuras, which came into prominence only in the medieval times, and the absence of any stone epigraph earlier than 11th century A.D., in the temple itself, would suggest that the temple was of a comparatively late origin. From Komma Nayaka's inscription of 1089 A.D., which is perhaps the earliest in the temple, we can conclude that the temple is at least one thousand years old. But considering the importance or Amaravathi—Dharanikota, from the very dawn of the Christian era, one is tempted to hold that the place must have had an earlier origin, and as Amaravathi has for so long been associated with Buddhism, one would not be far wrong in holding that a famous Chaitya of the place, must have been converted into the temple during a revival of Hindu faith. This can, at the present state of our knowledge, only rest on surmises and conjectures and has to remain so, till fresh evidence turns up.

From the legendary point of view also, Amaravathi has had an ancient past. The Skanda Purāna, gives a complete picture of the place and temple. According to this, all the sages approached Narada, to devise a method of getting over the evil effects of 'Kali,' before Kaliyuga began. Nārada, advised them to go to Amarā·vathi, on pilgrimage, as that holy place, in which Indra himself had dwelt, and which was thrice-blessed, which would give them immunity from Kali. The temple was situated in the great 'Dhanyakataka' (modern Amaravathi Dharanikota.) Amareswara was said to be Lord Viswanatha himself, Dhanyakataka was Kasi, and the river Krishna was Ganga. The place was specially holy because Siva was worshipped, in all five manifestations as Praneswara, Agasteswara, Kosaleswara, Someswara, and Parthiveswara. The place Dhanyakataka, or Dhanyavati, was also called Amaravati, because it was the refuge of the Amaras, while they were persecuted by the demon Taraka. A prolonged war between Indra and Taraka took place, during which time the Ama-

ras lived here and hence it was called Amaravati. Taraka was a devout Saiva Bhaktha, and carried the image of Siva in his throat, and so long as it was there, nobody could overcome him. At last, Kumara, the son of Siva himself, took the field, smashed the Linga into five pieces, and killed the demon. The places where these pieces fell have grown into Pancha Aramas, viz. Amararama (Amaravathi), Komararama (Kotipalli in E. Godavari Dt.), Draksharama (also in E. Godavari Dt.,) Bhimarama (unidentified), and Ksheerarama (Palakollu). The first piece fell at Dhanyavati, where Indra, the Amareswara, worshipped it and hence the deity is called Amareswaraswami. The Lord and his consort Bala Chamundika, considered as the fourth of the eighteen goddesses, are the chief deities, though there are some other minor deities inside the temple.

The three inscriptions of Kota Kethu Raju, quoted in extenso earlier, are very important. to determine the history of the tract in the 11th and 12th centuries A.D. The whole of Andhra was being ruled, by the Eastern Chalukya line of kings, established by Kubja Vishnuvardhana. This distinctive line, got mixed up, with the Cholas of Tondaimandalam, on account of close matrimonial and other alliances, and finally a new line of kings called Chola-Chalukyas evolved. Even this ended, with the accession of Kulottunga Chola I, and from that time, Andhra called Vengirajya, came to be ruled by viceroys, the emperor remaining in Chola country only. Initially these viceroys came from the ruling family itself, but later on they were selected from the 'Mahamandaleswaras'. Kulottunga I adopted a wise policy of raising the status of the local chieftans, who alone could control the local people, to the rank of Mahamandaleswaras. This proved successful, so long as the central authority was strong, with a mobile striking force, which can put down any rising by these chieftains. But once the power of the central authority declined, the country became a hot bed for these warring chieftains, till they were swept away, by another strong hand, viz. the Kakatiyas of Warangal. It was in these circumstances that the Kota chiefs of Amaravathi came to prominence, and carved out a small kingdom in the west of present Guntur Dt. The three inscriptions of Kota Kethu Raju at Amaravathi, help us to fix our ideas, on the movements of these times.

The Kotas appear to have settled down in Dharanikota during the 11th century and in fact they appear to have been called Kotas only because of their overlordship over Dharanikota. The area is known as 'Shat-Sahasra-Vishaya' and the Kota chiefs also called themselves as rulers of "Aruvelu-nadu." The pracāsti or "birudu-gadya" of Kota Kethu Raju, quoted in extenso earlier, gives us interesting details about their family. The phrase "श्रीम त्रिनयन पल्लव प्रसादासादित, कृष्णवेन्न नदी, रक्षण, षट्, सहस्रा वणी वल्लभ etc. etc. suggests that the original chieftain obtained the 'Śhat-Sahasra-rajya' (or āru-velu-nadu), through Trinayana Pallava. This Trinayana-Pallava, who occurs during many intriguing historical problems, is regarded as a half-mythical figure by historians, as his debut into the history of this period, is still not known. However it is clear that they were beholden to the Pallavas. The phrase चोल चालुक्य सामन्त मदानेकाप मृगेन्द्र विभवामरेंद्र also suggests, that they were enemies of Cholas and Chalukyas, who tried to uproot the Pallava family, and hence were friends of Pallavas.

The earliest record of the family comes from Pedamakkena of Sattenapalli Taluk


of Guntur Dt., very near Amaravathi. Ketaraju of Amaravathi inscription was Keta II, son of Bhima II. It was the 'Bhogastris' of this king, Amaramma and Ketamma, who along with their father, Yerrama Nayaka, made a gift of a piece of land and perpetual lamp to God Anantasayana at Undavalli, very near Mangalagiri of Guntur Dt., as per the inscriptions found there. Though he was a devout Saivaite, many of his queens for e.g. Bay—Yambika and 'Bhogastris,' Gasavi Suramadēvi and Prolamadevi followed Buddhism and were devout Buddhists. The king was a tolerant king and gave benefactions to both. Gaṇapāmba says of him in her grant, forty years later, that he founded many temples, constructed tanks, gardens, satralayas etc. and it is also stated that he built several temples to Siva in Velpuru (in Sattenapalli Taluk), and reconstructed the Amareswaraswami temple. The Sri Ramalingaswamy temple at Velpura, is a pucca Buddhist Chaitya mound, and all the ingredients are clearly visible there even today. A small vimana is built over an Āyaka Sthamba, and it is worshipped as Lord Siva. Since Kota Kethuraju is said to have built this, and since it is stated that he reconstructed the Amareswaraswami temple, it would not be far wrong, if we conclude that he employed the same modus operandi at Amaravathi also, and converted a ruined Buddha Chaitya into a temple. This is a very possible theory, well-fitting in all the known evidence available to us.

Any account of Amaravathi will not be complete without reference to the Stupa site there. In fact Amaravathi is synonymous with the Buddhist ruins that remain there, and the equally important temple, is not as well known as it should be. The beautiful pieces of sculpture in marble, that were unearthed, are a marvel and wonder of the world, and a distinctive school of sculpture called the Amaravathi school has sprung up. For sheer beauty of execution, for the perfection of the calligraphy in the several inscriptions, for that fine delineation of human emotions in stone, as for e.g., the surrender of Prajapathi-Gowtami to Siddhartha, the subjugation of the wild elephant by the Tathāgatha, the scene on the night before the Mahābhinishkramana, the scene of the Dharma-Chakra-Pravartana in the deer-park, etc. etc., Amaravathi has no equal and has been justly recognised as the very perfection of plastic art. The distinct classifications of the type of stupa architecture, and the several component parts of the same, like the Andā. the Vedika, the Harmika, the chātra, the pradakshina-patha, the āyaka-pata, the āyaka-sthamba etc-etc. and also the several stones that go to make up a stupa, like the sūchi, the Urdhva-pattā, the Ushnisā, etc., are all well known to us from Amaravathi. There was also a flourishing 'Vidyapeetha' (University) at Amaravathi, with students from China, Japan, Tibet, Siam and Ceylon. The great scientist Siddha Nāgarjuna, was the chief professor of the University, which had 2000 Āchāryas. The exact time, when this world-famous chaitya, became ruined is not known. But on the top of the right pillar of the Amaraswaraswami temple, as one gets up the stairs, there is an inscription of the 11th century A.D. which describes Dharanikota as

"चैत्यं अत्युन्नतं यत्र नाना चित्रसुचित्रितं"

This reference to a decorated chaitya, clearly shows that existed upto the 11 or 12th century A.D.

The present temple of Amaravathi owes much to Raja Sri Vasireddi Venkatadri Naidu, who was born in 176 A.D. It is stated that he once ordered the



Sri Soundaryavalli



Jambavathi *Sri Alaghu Mallari Krishna Swami* *Satyabhama*

Mannar Polur

whole-sale massacre of the chenchus, whereby he lost his mental peace, which he regained only when he came to Amaravathi. Raja Vasireddi, was a perpetual running sore to the British, and his exploits, though not so well-known, are as heroic as the stout resistance of Katta Bomma in the south. He built Jaggyyapeta in memory of his father, Atchammapeta or Atchampeta in memory of his mother, and Rajapeta, Mannesultanpeta (as he was so called by the Nizam) and Nayanipeta, in his own name. Raja Vasireddy shifted his palace from Chintapalli to Amaravathi in 1796 and devoted his entire time and revenue to the building of 101 temples for Lord Siva. He renovated the Amareswaraswami temple, got nine learned Archakas to be brought for the daily worship of the Lord and provided them with all needs including the grant of 12 acres of land to each. Much of the renovation of the temple is due to him only.

ALAGHU MALLARI KRISHNASWAMI

MANNARPOLURU NELLORE DISTRICT

By

C. V. L. VARAPRASADAROW, B.A, B.L.,

(Deputy Commissioner, Hindu Religious & Charitable Endowments Administration Dept. Masulipatam)

AMONG the 108 Divyathirupathis, praised by the Azwars Sri ALAGHU MALLARI KRISHNASWAMI temple at Mannarpolur, 2 miles off Sulurpet, is considered as the holy spot where Lord KRISHNA in search of SYAMANTHAKAMANI wrestled with JAMBAVANTHA, and finally, not only secured that famous jewel, but also the hand of JAMBAVATHI. In memory of that sacred event, the Mulavars installed in the main shrine are Sri Krishna, with a flute in his hand, and on either side, his consorts, SATYABHAMA and JAMBAVATHI. Behind the main shrine, there lies the shrine of JAMBAVANTHA, one and only one of its kind, in the whole of India. Facing the main deities is the image of GARUDA, a megalith, 6'–0" in height, very beautifully carved, and true to life. Not only the image stands as if perpetually worshipping the Lord, but also to this day, drops of tears drip from the pin-holes of the pupils of the eyes, and constantly wet the cheeks of the image. Indeed it is a marvel of sculpture, reflecting Bhakthirasa and art at its best.

As if to remind that in the previous 'Yuga', 'Jambavantha' served Lord Rama and obtained a boon of longevity, there is a separate shrine room for Kothandaramaswami Varu. The idols are also very finely carved and bring forth the dharmic qualities of the 'Purana Purusha'.

A little away from these 2 shrines, there is a separate shrine for the Devi, known here as 'Soundaryavalli'. Actually one feels the Divine Presence, so long as he stands within the range of the 'dristi' of the Devi.

Thus this temple rouses all the finer instincts in man 'Karunarasa' of the Divine mother, 'Bhakthirasa' of Garuda, 'Anandarasa' flowing from the enchanting wafts and notes of the Divine Flute and 'Veera Rasa' from the 'Powranica' background of the *Lord*, wrestling with 'Jambavantha'.

Since the mother is called 'Soundaryavalli', the Lord has taken the prefix, "Alaghu". As he wrestled with 'Jambavantha', he got the title, "Mallari". Hence the deity goes by the name "Sri Alaghu Mallari Krishnaswami".

The epigraphic records disclose that this ancient temple was in existence from at least 13th century A. D. On a floor in the main gopuram, there is an inscription, chisled on stone, in Grandhic characters, disclosing that one Allam Thikka Maharaj endowed for worship in the temple. It is traced that this Allam Thikka Maharaj was the son-in-law of the famous Manumasiddhi, ruler of Nellore, in 12th century; it was the latter's 'Asthana kavi' 'Thikkanna' that translated the major portion of Andhra "MAHA BHARATAM".

For a long time, the temple received the royal patronage of Venkatagiri dynasty and it is even said that no less than 90 seers of rice were offered as daily bhogam for the deity. It was once a seat of fine arts and literature. The Venkatagiri kings held their 'Durbar' and the place was a beehive of activity: now it is a tiny village, presenting a deserted appearance.

For want of funds even the temple stood closed for a number of years. The whole compound had a wild growth of prickly pear and bushes. By diversion of funds, the Deputy Commissioner, Hindu Religious and Charitable Endowments, got the temple recently opened and pujas performed. Arrangements were made to see that pujah is performed for at least a year. It is hoped that public, and Rajah saheb of Venkatagri, would render necessary assistance in seeing that this ancient temple occupies the place, it once had, as a seat of piety, learning and art.

VIJAYESWARA TEMPLE OF VIJAYAWADA

By

SRI VEMURU VISWANADHA SARMA
(Retired D.E.O. Bapatla)

There are three ancient temples in Vijayawada—Kanaka Durga, Malleswara and Vijayeswarā. These may be said to be the sacred trio of Vijayavada.

The origin of the installation of Durga Devi is unknown. She is said to be स्वयंभू: and takes the aspect of चण्डी the destroyer of the Demon दुर्गम who was causing havoc among the peace-loving inhabitants of दक्षिणापथ.

According to puranic tradition मल्लिकार्जुन is also known as मल्लेश्वर—the existing temple being constructed by त्रिभुवनमल्ल of the tenth century, A. D.—was installed by युधिष्ठिर, the eldest of the Pandava princes, as a token of their victory of the South.

The installation of विजयेश्वर by Arjuna records a different story. In their अरण्यवास (forest sojourn) the Pandavas were living, in what are known as Pandava Caves adjoining the Vijayeswara Temple. The caves are a protected monument under the control of Archeological Department. One day Arjuna went up the adjacent इन्द्रकीलाद्रि Hill for hunting. There he attacked and killed a wild boar with his unerring arrow. But God Siva, in the guise of a boar hunter, claimed the prize, and in the quarrel that ensued, Arjuna refused to part with his quarry for the whole world and invited the hunter to

led himself, and in appreciation of Arjuna's bravery, presented him with the mighty पाशुपतास्त्र. In token of his victory, Arjuna established a pillar on the top of the hill with the whole incident depicted on it and described by Poet Bharavi, in his famous poem किरातार्जुनीयम्.

As an expression of gratitude to God Siva, Arjuna installed the deity in the form of Linga, on the top of a low hillock, an off-shoot of the इन्द्रकीलाद्रि. But as time went on, the temple was completely buried under the debris of the adjoining hill and when the P.W.D. began quarrying for stone and road metal, the शिखर of the गर्भगृह revealed itself out of the debris and the Government of India declared the site a protected monument.

In 1908, the late पण्डितभूषण, शतावधानी, Vemuri Sri Rama Sastri famous as a Vedic and Sanskrit scholar and for his feats of memory on hundred different subjects at the same time toured all over India and settled at Vijayavada. Supported by 500 prominent citizens of the place, he secured permission of the Government of India to excavate and renovate the Vijayeswara Temple and spent about Rs. 25,000/-for the purpose, out of his own earnings.

The architecture of the temple is peculiar in some respects, and unlike that of other South Indian temples, the *Vimana* over the *Garbhagriha* is hollow from bottom to top, and the hooded Dwarapalakas—allowed only to guard महादेव and इन्द्र according to Agama Sastra, reveal special reverence shown to विजयेश्वर. The last installation of the Linga was by सिद्धेन्द्रयोगिन्—as revealed by the यन्त्र fixed underneath and about a thousand years old-as he is one of the famous नवनाथसिद्धा of भारतवर्ष.

After the renovation ceremony, the founder registered a society in June 1936 under the Societies Act of 1860 with the name of विजयेश्वरालयम् and गुरुकुलाश्रममण्डलि with a three-fold object. (1) to make provision for the daily worship of विजयेश्वर and his patron Goddess ब्रह्मारम्बेश्वरी (2) to establish a religious library for the study of Vedas and Sastras and to train qualified Purohits and Temple Priests according to Sastras and (3) to institute daily evening lectures on Hindu Dharma and Culture for the benefit of the public.

He constructed विजयेश्वरभवनम्—a terraced building for residence of the याजमान्यंदार (hereditary Managing Trustee) and secured quarrying rights for stone and metal for future structures in the temple premises from the P. W. D., free of seniorage. There are also large vacant sites to the north and east of the temple, which, with suitable godowns, will fetch considerable amount of rent. His object was to raise an up-stair hall over the godowns for locating the library and holding daily lectures. Recently the Brass Merchants Association of Vijayavada subscribed and effected some improvements to the temple and constructed a flight of steps.

About a year back, Sri Patibanda Ramamurty Garu, Legal Advisor and Advocate, Vijayavada, installed the image of पार्वतीदेवी in the main temple and endowed Rs. 2,000/- for Her daily worship.

At the time of the founder's death in 1945, all the temple properties were in his own name. But his adopted son and legal heir Sri Vemuri Ambikacharana Sarma has, out of his own free will, recently executed a settlement deed, donating all the above properties to विजयेश्वर and handed over the institution to be managed by the Hindu Religious and Charitable Endowments (Adm.) Dept. as an ancient temple of Archaeological interest and to implement his father's object by developing it into a centre for promotion of tolerant Hinduism, Universal Dharma and Oriental Culture.

EDITORIAL NOTES :

1. వ్యాసములు :—ఈ పత్రిక ఏయొక్క సంప్రదాయమును అవలంబించునది గాదు. హిందూధర్మశాఖ లెన్నో యున్నవి. శాఖానుయాయులు తమసంప్రదాయమే యుత్తమ మని ఇతరములు సరిగా వని తలంచుట సహజము. వారిందు ప్రచురించు వ్యాసములలో వారి విశ్వాసములు వారి రిసెర్చిప్రకారము వారుచేసికొన్న సిద్ధాంతములు ప్రతిబింబితములు అగుచుండును. అది ఆరాధనా పత్రికాసంపాదకవర్గాభిప్రాయము కాఁజాలదు. మా యుద్దేశ్యము తమతమసంప్రదాయజ్ఞానము లేని ఆయా శాఖల జనులకు వారిసంప్రదాయముల నెరిగించుటయే కావున ఒకసంప్రదాయమువారి యభిప్రాయములు వ్యాసరూపమున నీపత్రికయందు ప్రకటిత మైనంతమాత్రమున మేమును వానినే హర్షించి యితరసంప్రదాయములు నిందించినా మని భావింపకూడ దని పాఠకమహాశయులకు సవినయముగా మనవిచేయుచున్నాము. విలేఖరుల యభిప్రాయములకు వారే యుత్తరవాదులు కాని మా పత్రికకం దేబాధ్యతయు లేదు.

వ్యాసకర్తల కొకమనవి. సంప్రదాయములు నాశన మగుచున్న యీకాలమున బిన్నసంప్రదాయమువా రొకరి నొకరు నాడుట ప్రధానముగాభావింపగూడదు. ఎవ్వరిమనస్సును నొవ్వనివిధముననే మనఘనసంప్రదాయసిద్ధాంతముల ప్రకటింప సాధ్యము గాదా? మా వ్యాసకర్తలు భిన్నత్వము నందుకన్న ఏకత్వమునందే తాత్పర్యము గలిగియుందురు గాక యని మాయాశయము.

'న కోరే మనా వాద, హా భేదకారీ
న కోరే మనా భేద హా ఖేదకారీ'

సమర్థులు రామదాసస్వాములు.

ఓమనస్సా, వాదము చేయకుము భేదము కల్గును. ఓ మనస్సా భేదముపెట్టుకొనకుము. ఖేదము కల్గును.

2 సంస్కృతవిభాగప్రారంభము :-తిరుమలపండిత పరిషత్తు సంస్కృతభాష నితోధికముగా ప్రోత్సహింపవలయు నని యభ్యర్థించినది. మన అమాత్యులును దాని కంగీకరించి 'ఆరాధన' యందు పర్యాయమున కొక్క సంస్కృతవ్యాసమునేని ప్రచురింపవలెనని ఆజ్ఞాపించి యున్నారు. తదనుసారము మేము ఈసంచికయందు ఒక సంస్కృతవ్యాసముఁ బ్రకటించుచున్నాము. సంస్కృత విద్వాంసులు దేవాలయములగురించి సంస్కృత భాషా రచనలు పంపి మాయుద్యమమును బ్రోత్సాహింతురు గాక.

3. తిరుమల పండితపరిషత్తు :- గవర్నమెంటువారి యాహ్వానము ననుసరించి గౌరవనీయులు శ్రీకల్లూరి చంద్రమౌళిగారి యధ్యక్ష్యమున తిరుమలయందు ఈనెల **26,27** తేదులందు కూడిన పండితపరిషత్తు వృత్తాంతము:- ఐహికాముష్మికములు పరస్పరసహకారులుగ నుండవలెనే గాని రెండింటికిని వైరుధ్య ముండరా దని గుర్తించి మన గవర్నమెంటువా రీసభామూలముగా ప్రాచ్యపండితులను పరిపాలనాశాఖాధికారులను దగ్గరకు చేర్చుటయు పండితుల నడిగి పూజాదిసకలకైంకర్యముల శాస్త్రోక్తక్రమమున జరపింపుడని హెచ్చరించుటయు మంత్రిచంద్రమౌళిగారి హృదయసుమమున నుద్భవించిన సౌరభతరంగములు. పండితులు అమాత్యులు సెలవిచ్చినట్లు తమనిరుత్సాహదైన్యముల విడనాడి దేవాలయముల సుస్థితికిఁ దోడ్పడుదురుగాక. ఇట్టిది ఈ పాలనాశాఖ ప్రారంభమైన ముప్పది యేండ్లుగ నొక్కసారియైన సమకూడి యుండలేదు. ఈ సభను కూర్చు సంకల్పము గల్గుటే ఈ శాఖా కార్యములందు ఇంకొకనూత్నశకము ప్రారంభమైనదనుటకు సూచకము. ఇదివరకు కేవలము దేవాలయాస్తులను గురించి విచారించుటయే ప్రధానలక్ష్యముగా నుండినది. ఇకమీద దానితోఁబాటు దేవాలయ పూజాక్రమపాలనము కూడ ప్రధాన మని ఈసభ వేముఖముల చాటినది. అర్చకులు తమకార్యమునకు వలయు సంస్కృత వేద శాస్త్ర ఆగమజ్ఞానము కలిగియుండవలయు నని, అధికారులకును కించిదూనముగ నైన పూజాసంప్రదాయములు తెలిసియుండవలె నని దాదా పందరు నంగీకరించుట సాధారణవిషయముగాదు.

పరిపాలనాశాఖవారికిని సంప్రదాయక్రమము సంస్కృతము తెలిసియుండవలయు ననుటతో నొకవిశిష్టభావము వ్యక్త మగుచున్నది. ప్రజారాజ్యమున అమాత్యులు ప్రజల కధికారులు గాక ప్రధానసేవకులు అనుట లక్ష్యము. అట్లే ఇకమీద పాలనాశాఖ దేవాలయముల కధికారులుగాక దేవతాసేవకులు గావలయు నను నూత్నలక్ష్యము ఈ పరిషత్తున నిర్వచింపఁబడియున్నది. ఈమహోదారాశయము క్రియారూపమున పరిణమింపచేయుటయందే ఇక మాపరిపాలనాశాఖ సార్థక్య మున్నది.

ఈ క్రిందితీర్మానములు ప్రతిపాదింపబడి ఆమోదింపబడినవి :-

శిల్పవైశిష్ట్యము కలిగి దేశీయ సంస్కృతికి చిహ్నములై నేడు క్రమముగా జీర్ణించిపోవుచున్న దేవాలయాలు ఆంధ్రదేశమున పలుప్రాంతాలలో బహుసంఖ్యాకములుగా నుండుటను ఈ సభవారు గుర్తించి వాని పునరుద్ధరణము సర్వవిధముల వాంఛనీయమని భావిస్తూ ఏతత్ కార్యమును లక్ష్యముగా పెట్టుకొను సంఘములను ఆంధ్ర ప్రాంతమందంతటను నెలకొల్పి వానిద్వారా జీర్ణాలయ పునరుద్ధరణను

గావించుటను కర్తవ్యముగా నీ సభవారు నిర్ణయించు చున్నారు.

ఈ విధముగా జరుగు ఆలయపునరుద్ధరణములు పూర్వసంస్కృతికిని, శిల్పకళ సంప్రదాయమునకును అనుకూలముగ నుండవలయునని యీ సభవారు తీర్మా నించు చున్నారు.

దేవాలయ ప్రాంగణభూములలో దురాక్రమణను తొలగించి అశాస్త్రీయముగా బయలుదేరిన వికారములైన కట్టడములను తీసివేసి జనాకర్షకములును భక్త్యుద్బోధక ములును నగు నిర్మాణములను గావించుట యవసర మని యీ సభవారు భావించుచున్నారు.

దేవాలయపరిసర ప్రాంతములందు పూలతోటలను నిర్మిం చుట, కొలనులను త్రవ్వించుట, బాగుచేయుట ప్రశాంత వాతావరణమును కల్పించుట మిక్కిలి యవసరమని యీ సభవారు గుర్తించుచున్నారు.

దేవాలయాంతర్భాగములను, పరిసరప్రాంతములను పరిశుభ్రముగ నుంచుటకు ప్రత్యేకశ్రద్ధ యవసర మని యీ సభవారు భావించుచున్నారు,

మత ప్రమాణగ్రంథములను, మత ప్రబోధగ్రంథము లను, గల్గియుండు గ్రంథాలయములను ముఖ్యదేవాలయ ములయందును వేరుగా జిల్లా కొకటి చొప్పునను నెల కొల్పుట యవసరమని యీ సభవారు గుర్తించు చున్నారు.

మత గ్రంథపాండిత్యము, వక్తృత్వము, శీలసంపత్తి గలిగి సర్వజనరంజకముగా హిందూమతమును ప్రబో ధింపగలవారిద్వారా పల్లెలలోను పట్టణములలోను మత ప్రచారము గావించడము అత్యవశ్యముగ నీ సభవారు గుర్తించుచున్నారు. ఇట్టి సమర్థులను మెలకువతో నెంచు కొనవలసియున్నది. ఈ యెంచుకొనుటలో అనుభవజ్ఞులైన మతప్రచారకుల సలహాను తీసుకొనవలెను. ఈ రీతిగా నియమింపబడు ప్రబోధకులకు మార్గవ్యయముతోబాటు గౌరవవేతనము నీయవలయునని గూడ యీ సభవారు అభిప్రాయపడుచున్నారు.

దేవాలయాలలో పూజావిధానము శాస్త్రీయముగా శ్రద్ధతో నడచునట్లు చూడవలసి యున్నది. దాని కనుగుణ ముగా అర్చకులు విజ్ఞానవంతులుగా నుండగలందులకై అర్చక గురుకులములను నెలకొల్పవలసియున్నది. ఆ గురుకులములలోని ఆగమాది పాఠ్య క్రమమును పండిత పరిషత్తు ద్వారా నిర్ణయింపవలయును.

ప్రతిదేవాలయములోను ఆర్థిక శక్తికిని విచ్చేయు భక్తుల సంఖ్యకు అనుగుణముగా పురాణ హరికథాది కాలక్షేప ముల నేర్పాటు చేయుచుండవలెను. అట్లే కల్యాణ సమ యములయందు సమర్థులైనవారిచేత భక్తి ప్రబోధకోప న్యాసముల నిప్పించుచుండవలెను.

విజ్ఞానసంబంధమైన విలువ తక్కువగాను వినోద సంబంధము హెచ్చుగాను గల కాలక్షేపములకు దేవాల యాధికారులు ఖర్చులను తగ్గించవలెను. విజ్ఞానదాయ కములను ప్రోత్సహించవలెను.

ఆంధ్రదేశములో లబ్ధములైన దేవాలయములకు సంబం ధించిన ప్రాచీన శాసనములను సేకరించి వీని ప్రతికృతు లను కలిగిన గ్రంథము నొక దానిని ప్రచురించుట వాంఛ నీయమని యీ సభవా రభిప్రాయపడుచున్నారు.

ఆంధ్రదేశములోని దేవాలయములకు సంబంధించిన శిల్ప కళా విజ్ఞాన విశేషములను చారిత్రదృష్టితో పరిశీలించి వానివాని కాలనిర్ణయాదులను గావించగల పరిశోధకుల నియమించి యీ విషయములో విజ్ఞానవ్యాప్తి ప్రచార ప్రచురణములకు పూనుకొనుట యవసరమని యీ సభ వారు గుర్తించుచున్నారు.

దేశవ్యాప్తముగా సర్వహిందువులలోను సంస్కృత భాషాజ్ఞానము, హిందూమతజ్ఞానము ఒకేసారి వ్యాపింప చేయగల పరీక్షావిధానము నొకదానిని ప్రారంభించుట అవసరమని యీ సభవారు భావించుచున్నారు. ఈ విధాన మును ప్రముఖపండితుల సలహా ననుసరించి నిర్ణయించ బడవలయునని యీ సభవారు సూచించుచున్నారు.

(ఈ క్రిందివారితో ఒక సంఘం నియమించినారు. శ్రీయుతులు కాశీ కృష్ణాచార్యులు, వేదాంతం జగన్నాథా చార్యులు, యస్. టి. జి. వరదాచార్యులు, పరవస్తు రామానుజస్వామి, ఓరుగంటి నరసింహయోగి, జటావల్ల భుల పురుషోత్తం, వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి)

దేవాలయ పాలకోద్యోగుల నియమించుటలో సంస్కృత భాష. దేవాలయసంబంధ విషయ నియమావళి మున్నగు వానియందు ఉత్తీర్ణులైనవారినే యికమీదట నియమించ వలెను.

దేవాలయములకు అర్చకులకు మధ్యగల వివాదములను సామరస్యముగ సెటిలు జేసుకొనుట అత్యావసరమని ఈ సభవారు భావించుచున్నారు.

సంస్కృతభాష అర్చకులు, ఉద్యోగస్థులు మున్నగు వారికి వలయు విద్యాప్రబోధ ప్రణాళికలు దేవాలయ పున రుద్ధరణము మున్నగు విషయములను పరిశీలించి ఉచిత ప్రణాళికలు నిర్ణయించుటకు యీ క్రిందివారిని ఒకసంఘ ముగా ఈ సభవారు ఏర్పాటు చేయుచున్నారు. వైఖానసం.

(1) వేదాంతం జగన్నాథాచార్యులు, (2) ఆర్. పార్థసారథి అయ్యంగార్, పాంచరాత్రము :—(1) నండూరి అప్పలా చార్యులుగారు, (2) ఎస్. టి. జి. వరదాచార్యులుగారు

ఆదిశైవ - (1) ఎస్. సుబ్రహ్మణ్య దీక్షితులు, (2) నాగ లింగం వెంకటేశ్వర శాస్త్రిగారు.

స్మార్త - (1) శ్రీభాగవతులు అన్నపూర్ణయ్య శాస్త్రిగారు.

గౌరవ పర్యవేక్షకులు - (1) సిద్ధేశ్వరి పీఠాధిపతి (2) గాయత్రి పీఠాధిపతి. కరస్పాండెంటు - ఓరుగంటి వేంకట కృష్ణయ్యగారు.

ఉద్యోగరీత్యా కార్యదర్శి సి. వి. ఎల్. వరప్రసాద రావుగారు.

4. అధికారులసభ :- పండితసభానంతరము 28 యుద యమున మంత్రివర్యులును కమీషనరు, డిప్యూటికమీష నరు, అసిస్టెంటుకమీషనరులు కలసి డిపార్టుమెంటువారు దేవాలయపరిపాలన నేవిధముగ చేయదగు నని చేసిన సభలో సర్వవృత్తాంతముల పర్యాలోచించి యీ క్రింది నిర్ణయముల చేసి రని తెలియుచున్నది.

దేవాలయముల ఆస్తులు :—(1) మునిసిపాలిటీలు, పంచాయతులు, యిట్టిగ్రామములమధ్య నుండు నివేశన స్థలముల నమ్మి వచ్చినద్రవ్యమును సరియగు విధముల యిన్వెస్టు చేయవలెను.

2. ధర్మకర్తలు ట్రస్టీలు సాధ్యమగునంతవఱకు మక్తా లన్నియు వసూలగునట్లు చూడవలెను. రైతు బకాయిపెట్టి నచో అతనిస్వాధీనమునుండి భూమిని తప్పించి మరల వేలము పెట్టవలెను.

3. సాగుకు సాధ్యమైన భూమిని చక్కచేసి మక్తాల కమరకము చేయవలెను.

4. దేవాలయద్రవ్యములు దేవాలయప్రయోజనములకే ఖర్చుపెట్టుట బాగుగాని అన్నత్రులు ఆరోగ్యశాలలకు పెట్టి దేవాలయ జీర్ణోద్ధరణాదుల నలక్ష్యముచేయుట బాగుగాదు. దేవాలయద్రవ్యములను జీర్ణోద్ధరము చేయుటకు సంస్కృత విద్యావ్యాప్తికి అర్చకాదుల క్రమశిక్షణకు పూజా బాహుళ్య మునకు ఉపయోగపెట్టి (ఒకప్లానుప్రకారము) మిగిలిన ద్రవ్యముతో భూముల గొనుట మంచిది. 'దేవాలయము లకు గొప్పపూజ లెందు కనుట, నగ లెందుకు అనుట, భావ్యము కాదు.

5. జీర్ణోద్ధారము చేయించుటలో నీకాలపు ఇంజనీయర్ల సాహాయ్యముకోరి ప్రాచీనశిల్పసంప్రదాయముల నాశనము చేయగూడదు. సమర్థులగు శిల్పు లెం దున్నారో వెదకించి వారిని ప్రోత్సహింపవలెను. శిల్పుల జాబితా తయారు చేయించవలెను.

6. సెక్యూరిటి లేక భూములను మక్తాల కీయగూడదు.

7. తక్కువజీతములు తీసికొనుచున్న 5 & 6 గ్రేడ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లను తీసివేసి దేవాలయములను గ్రూపు చేయవలెను. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు మరీ చిన్నవారుగా నుండరాదు. దైవభక్తి యోగ్యత లోకానుభవము కల వారిని వయస్సుతో నిమిత్తము లేక అపాయంటు చేయ వచ్చును.

8. ఈ డిపార్టుమెంటునం దికమీద సంస్కృతము తెలి సిన వారికే ఉద్యోగములిచ్చుట మంచిది. వారికిని మత సంప్రదాయములలో ట్రయినిం గిచ్చుటమంచిది.

9. ఎక్కువగ జనసహకారముతో కార్యముల జరుప వలెను.

10. ఇన్స్పెక్టర్లసంఖ్య నెక్కువ చేయవలెను.

11. ఏరియా కమిటీల చర్య దేవాలయాభివృద్ధుల కనుకూలముగ లే దని అసిస్టెంటు కమీషనరు లభిప్రాయ పడుచో వెంటనే పైవారికి వ్రాసి అట్టి తీర్మానము రద్దు చేయించవలెనుగాని యుపేక్షించి యూరకుండరాదు.

5. దేవాలయ చట్టసవరణ :- దేవాదాయ పరిపాలనా సౌష్ఠవమునకై ప్రస్తుతపుచట్టంలో చేయతగు మార్పులను సవరణలను గురించి సమాలోచించుటకు దేవాలయ ధర్మకర్తలు, అర్చకులు అధికార ప్రతినిధులుతో కూడిన సభ ఈ నెలాఖరున తే 25 ది గుంటూరులో జరుపబడును.

ఇందు పరిపాలనయందలి కష్టనిష్ఠురములుగూడ పరిశీ లింపబడును.

6. జీర్ణదేవాలయోద్ధరణము :- ఆంధ్రప్రాంతమునందలి ప్రతి జిల్లాలోను జిల్లాకొక దేవాలయము చొప్పున ఉద్ధరణ కార్యము ప్రారంభింపబడును.

4. శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారి "ఆగమ పాఠ శాల":- సింహాచలము విశాఖపట్టం జిల్లా. వేసవిసెలవు తరువాత తిరిగి 15-6-55 దిని పైపాఠశాల తెరువబడును. పాంచరాత్రాగమ, వైఖానసాగమ, శైవాగమములు, ఋగ్ యజుస్సామవేదములు, ద్రావిడప్రబంధములు, స్మార్త ము సంస్కృతము, ఉభయవేదాన్తములు, పై పాఠశాలలో బోధింపబడగలవు. విద్యార్థులకు, విద్యార్థివేతనము ప్రతి ఒక్కరికి రూ 15/-లు చొప్పున యివ్వబడగలదు. విద్యా ర్థులుగ చేరగోరువారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి 10-6-55 ది లోపుగ చేరునట్లు దరఖాస్తులు పంపవలెనని పత్రికలలో ప్రచురింపబడుచున్నది. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య స్వల్పమైనందున రానురాను ప్రస్తుత ప్రభుత్వ ప్రోత్సాహమువల్లను, పాఠశాలలో నభ్యసింపబడుచున్న విద్యయొక్క ఔన్నత్యమును, అవసరము ననుసరించిన్ని, యీసంఖ్య హెచ్చినందువల్ల కోస్తాజిల్లాల ప్రాంతమందు, ప్రతి దేవాలయములోను సక్రమమైన పూజావిధానము జరిగే యవకాశము గలుగగలదు.

సింహాచలము
తే 22-5-55

D. L. N. RAJU
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

ĀRĀDHANA

(A RELIGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES
FOR THE TEMPLES
BY THE TEMPLES

(in Andhra State)

"Go deep inside the temple and you will find me there"—MOTHER

PUBLICATION OFFICE:

"ĀRĀDHANA"

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administration) Department
(Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (inland)	Rs. 12/-
PER SINGLE COPY	Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign)	24 Sh.

ఆరాధన

మన్మథ   మాసపత్రిక   ఆషాఢము

విషయసూచిక   పుట

తెనుగు

సంస్కృతమ్

ENGLISH



శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి (ఉత్సవమూర్తి) - తిరుత్తని.

"ఆనందరూప మమృతం య ద్విభాతి"

ఆరాధన

సకృ దేవ ప్రపన్నాయ 'త వాస్మీ 'తి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ ॥

సంపుటము ౧ — మన్మథ - ఆషాఢము — సంచిక ౬

స్కందదేవుఁడు - తిరుత్తని

'కృష్ణభిక్షు'

[తిరుత్తని ఆదిశైవ (శైవసిద్ధాంతము) వారికి ముఖ్యక్షేత్రము. ఇం దారాధ్యదైవము కుమారుఁడు (సుబ్రహ్మణ్యుఁడు) ఈయన కృత్తికానక్షత్రమున నవతరించిన వాఁడు. దేవసేనాపతి. వల్లినాథుఁడు. మురుహ(గ)ర్ = అందగాఁడు. ప్రతికృత్తిక కీయనకు పుట్టినదినమే. తిరుత్తనియం దఖండవైభవముతో నిర్వర్తింపఁబడును. 'అడి' కృత్తిక మరియు పెద్దపండుగ.

ఇక్కడ కుమారతంత్రమును కారణకామికాగమముల నవలంబింతురు. ఆయాగమములలో నెల కొక పూజాద్రవ్యము నియమితమై యున్నది. అన్ని ద్రవ్యములలో నుత్తమోత్తమ ద్రవ్యములు పూలు, తేనె. ఆషాఢ (కర్కాటక) మాసములో నీదేవునికి పూలకావడులు పలనిలో వచ్చు తేనెవలె నర్పితము లగుచుండును. కావున నీ'యాడి' కృత్తికకు ప్రాధాన్యము కల్గినది.

వల్లితో నీయన పెండ్లి చైత్రములో నయినది. కొత్త పెండ్లికొడుకును ఆషాఢములో లభించు గమగపు వాసనల క్రొంబూలమాలలతో నలంకరించినారేమో. అది యెంతగా పెండ్లికొమరునికి మనస్సునకు నచ్చినదో. ఆ పండుగ ఆడికృత్తిక. ఆడి యనఁగ సూర్యుఁడు కర్కాటకమున నుండు నెల, దక్షిణాయన ప్రారంభము.

ఆయుత్సవప్రభావములో మునుఁగఁగోరుదురేని ఈ ఆగస్టు పదమూడవ తేదికి చిత్తూరుజిల్లాయందలి తిరుత్తని క్షేత్రమును సేవించుకొనుఁడు. ఈయన ఆటవికజాతుల దేవుఁడో ఆర్యజాతుల కారాధ్యదైవమో తెలియఁగోరువారు ఈ వ్యాసమును బఠింపుఁడు. ఎదురుగ నున్న చిత్రము ఈ సుందరాంగుని యుత్సవమూర్తి. చిరునవ్వు దొంతరలో భూషణముల జిగిమెఱుగులతో మెఱసి పోవుచున్నవి.]

I

ఆటవికప్రభువు

అవి జాతిశక్తి చావని దినములు. పరపాలనలో చేవ చెడి ఉల్లాసము ఇంకను నాశన మప్పటికి కాలేదు. సర్వము దుఃఖము క్షణికమన్న వైరాగ్యసిద్ధాంతములు జీవితము నందలి యానందమును గ్రసించలేదు. జాతులు నవనవోన్మేషభరితములై జీవితమును బంగరుతళుకులలో పచ్చనికాంతులలో చూచుచుండిన మహత్తరక్షణము లవి. జాతుల కప్పుడు వీర, శృంగారరసములే ఉపాస్యము లైనవి. మహోత్సాహముతో యుద్ధమన్న ముందుకు చెంగలించువారే. పెండ్లికివలె చందనాలంకృతితో మల్లెపూలదండలతో పసుపుబట్టలతో యుద్ధమునకు ముందంజ వేయువారే.

ఒక్కొకరసమున కొక యధిదైవతము కలదు. శృంగారమునకు లలితతముఁడు మన్మథుఁడు. ఆ యుపాసనకుఁ దగినకాలము చైత్రము. వీరరసమునకు అధిదైవతము ఆయాప్రాంతమున కొక్కొక్కరైనారు. తెనుగువారికి వీరరసాధిదైవతము నరసింహుడు. తెనుగుదేశమున నే కొండమీదఁ జూచినను నరసింహుఁడే. నవనరసింహు లున్నారు. తెనుఁగునాటిలో వారి యుత్సవము లన్నియు వసంతమునందే. తెనుగుకవి తన రాజు 'వీరావతారుఁ'డని

మురిసిపోయినాఁడు. మన మార్యుల మట (తెనుఁగువారు). సోదరులు అరవలు ద్రావిడులఁట, అని యనుచున్నారు ఆధునిక లైతిహాసికులు. ఈ పంపకము లట్లుండనిండు. అరవవారికి వీరరసాదిదైవతము 'కుమారుఁడు' ఈయనకే పలునామములు గలవు. మురుగడు, షణ్ముఖుడు, వేలాయుధుడు, సుబ్రహ్మణ్యుఁడు, స్కందుఁడు (కందన్). ఇట్లెన్నెన్నో. ఈయనకు చందనము మల్లెపూవులు చాల యిష్టములైనవి. ఈయనకు చైత్రమాసమునందు కల్యాణోత్సవము. అరవనాడునసే కొండమీపను ఈయన సాక్షాత్కరించును.

ఈయన పెద్ద సైన్యాధిపతి. తన సేనలకు పాళెములు కావలయునుగదా. ఈయనపాళెము లారు....తిరుచ్చెందూరు; (తిరునెల్వేలి జిల్లా) తిరుప్పరన్కున్రము (మధురచెంత); పలని (దిండిగల్ తాలూకా); తిరుప్పూరూరు; స్వామిమలై (తంజావూరు జిల్లా); తిరుత్తని (చిత్తూరు జిల్లా). దక్షిణసాగరునినుండి వేంకటాద్రివరకు ఈయన జెండా ఎగురుచునే యున్నది.

ఈయన తెనుగునాటికి సుబ్రహ్మణ్యుడుగానే కొంత పరిచితుడు. సర్కారులందు అప్పల నరసింహుడట్లే నెల్లూరు చిత్తూరు ప్రాంతములలో సుబ్బయ్య సుబ్రహ్మణ్య నామములలో ఈయన ప్రత్యక్ష మగును. పనిపాటులఁ జేయువారెల్ల ముఖ్యముగా అనాదిజాతులందు సుబ్బడో సుబ్బియో. ఈయన ఎవరో? ద్రావిడజాతుల దైవమో, ఆర్యజాతుల దైవమో.

అరవజాతు లయిదట. ఆర్యజాతులును 'పంచజను' లని వేదమున నుల్లేఖనము కలదు. వారే వీరన్న కొత్త చరిత్రకారు లూరకుండరు. వా రాశ్రయించిన ప్రాంతములను బట్టి వారు అరణ్యవాసులు పర్వతవాసులు మైదానవాసులు నదీతీరవాసులు సముద్రతీరవాసులు. వీ రందరు కలసినపుడు అరవజాతి యేర్పడినదని ఐతిహాసికు లనుచున్నారు. మొదట ఎవరి యాచారములు వారివి. ఒకరి కొకరికి సంబంధబాంధవ్యములు లేవు. ఎవరిదైవములు వారివి. తమిళులలో ఆటవికులకు దైవముకూడ ఆరణ్యవాసియే. ఆయన పేరు 'కాటన్.' కొండవారికి దైవము 'మురుగన్' ఈయన సంగతినే మనము ఆలోచించుచున్నాము. 'ఇ దేమి దైవములురా' అని మన మాశ్చర్యపడ నక్కర లేదు. మన 'శివయ్య' గారిని మనము 'తస్కరాణాం పతయే నమో నమో' యని స్మరించుచున్నాము గదా.!

ఈయనరూపము మొదట మనుష్యరూపము కాదట. ఈయన సర్పాకృతి యట. కనుక 'మురుఁగు (కంకణము) వలె నున్నాఁ డనియో లేక 'ముఱుకు' (చక్కిలము)' వలె చుట్టలు చుట్టుకొని యున్నాడనియో ఈయన యాకారమునుబట్టి ఈయనను 'మురుగన్' అని యందురని కొందరియూహ. దీనినిబట్టి ఈయన నాగజాతివారి దైవ మని కొందరియూహ. 'నాగజాతియే' తర్వాత కాంచీపురియందు ప్రబలసామ్రాజ్యమును నిర్మించిన 'పల్లవజాతి'గా పల్లవించిన దని కొందరియూహ. పల్లవుల భూమికే 'తొండమనాడు-తొండమండలము' అని పేరు. 'తొండై' యనఁగా పల్లవమని యర్థ మందురు. ఈమండలము వేంకటాద్రి మొదలు కాంచివరకు వ్యాపించియున్నది. దీనికే 'అరవభూమి' అనియు పేరు. అరవలు చారిత్రకులదృష్టిని 'తమిళుల'లో నొకభాగము. ఇప్పటికిని 'అరవభూమి' పేరియింటివా రున్నారు. 'అరవభూమి' కుటుంబము నెల్లూరుజిల్లాయందు గోసంపదకు పేరుగన్నది.

ఈయన క్రమముగా తమిళులకు శివునితర్వాత యుపాస్యుడైనాడు. ఈయనతండ్రి 'అగ్ని.' అడవిలో నున్నవారికి తప్పించుకొనలేని భయము 'దావాగ్ని.' ఈ యగ్నిలో నుద్భవించిన 'కొమర'నును సేవించిన అభయము తొలగునని ఆప్రాచీనుల (అరణ్యవాసుల) విశ్వాసము కాఁబోలు. ఎప్పటికప్పుడు పుట్టు నీయనపేరు కుమారన్. సనత్ = ఎప్పుడు కుమారుడు = చిన్నవాడు.

మైదానవాసుల కీయన వేల్పయిన తర్వాత నను కొందము, ఈయనపేరు మారినది. ఇపు డీయన 'వేలాయుధుఁడు' 'వేల్' అనఁగా దండము. కొంత కొంత సామ్యత్వరేఖ లుదయించుచున్నట్లున్నది.

ఈయనకు 'సుబ్బ' నామము మొదట యున్నట్లు లేదు. 'సుబ్రహ్మణ్య' పదమునకు వికృతి యని నాయూహ. వివరము ఒంగోలు వేంకటరంగయ్యగారు 'భారతి' మున్పటి సంచికలో వ్రాసిన 'సుబ్బ' శబ్దవిచారమున జూచుకోవచ్చును.

ఈయనధ్వజము 'కుక్కుటము' (కోడి). కోడి పౌరుషమునకు ప్రఖ్యాతి గన్నదిగదా. తెనుగువారి 'పలనాటి' రాజ్యము బ్రహ్మయనాగమ్మలమూలముగా 'కోడిపోరు' లకై గదా నాశన మైనది. ఇంగ్లీషువారును ఊరక తగవులాడు పౌరుషశాలిని Fighting Cock అందురు. ఈ యర్థమును మనమును చెప్పవచ్చు నేమో.

ఈయనకు పా లిచ్చిన తల్లు లార్గురట. ఆయార్వురి స్తన్యమును ఈయన ఏకకాలమునందు ఆరుముఖములు దాల్చి త్రాగినాఁడఁట. కనుక ఈయన 'ఆర్ముగము' 'షణ్ముఖుఁడు' 'మాతృకల' గణము మనకును పరిచితమైనదే. 'అక్కల' పూజ కొందరి యిండ్లలో ఈనాఁడును జరుపుచునే యున్నారు. దక్షిణదేశములో 'అర్గురుకన్నికల'

పూజ ఇటువంటిదే. శక్తి ఆరువిధములుగ సుద్భవించిన దని ఈగణముపూజ శక్తి పూజావిధానభాగ మని విద్వాంసులయూహ. 'కన్నిక' మనకు క్రొత్తదైవతము కాదు. 'కన్యకాపరమేశ్వరి' భావము మనకు సుపరిచితమే.

ఈయనపుట్టిన నక్షత్రము 'కృత్తిక.' ఆకాశమున కృత్తికానక్షత్ర మొకచుక్కలగుంపు. ఆరుచుక్క లందుఁ బ్రధానములు. వీరే ఆయారుగురుకన్నెలేమో. ఈనక్షత్రమున సూర్యుఁ డుదయించుట చైత్రమాసముననే గదా. ఈనక్షత్రమునకును యుద్ధకాలమున కెత్తిన వసంతకాలమునకును అవినాభావము కావున నీయన 'కృత్తికా' నక్షత్రజాతకుఁ డన్నారని మాయూహ. తల్లులనుబట్టి ఈయన కింకొకపేరు 'కార్తికేయుఁడు'.

ఈయన వాహనము మయూరము 'నెమలి.' నెమలికిని పాములకును వైరము జగత్ప్రసిద్ధముగదా. పాములను జయించిన నెమలిపై ఈదేవుఁడు వెలయును మాకు తోఁచుచున్నది, కొండలలో దాఁగియుండి (కలుగులయందు పాములవలె) తటాలున పైదూకి శత్రువుల నమయించు పార్వతీయులకు మొదటిజాతినామము 'నాగు' లనియును వారిదైవ మీయన యనియు, నాగులను జయించిన 'మయూర' ధ్వజులగు నింకొకజాతివారిని ఈప్రభువు జయించి వారి 'మయూరము'ను తా నెక్కి 'మయూరవాహను' డైనాడనియు నూహింపవచ్చును.

శృంగార గాథ

ఈ వీరకుమారుఁడు శృంగారరసాధిదైవతముకూడ చక్కని వాఁడు. పలుచని యెఱ్ఱని రంగు. చందనాలంకృతుఁడు. పూలమాల లొంటినిండుగ వైచుకొని విలాసము చేయుట కీయన తగినవాఁడు. క్షీరాభిషేక మన్న తండ్రి శివునివలెను ఈయనయు చెవి కోసుకొనును. మొన్న మొన్నటివరకు 'తిరుప్పరఁగున్రము'లో నీయనకు నిత్యము వెయ్యికడవలపాలతో నభిషేకము జరుగుచుండెడిది.

ఈయన కిద్దరు భార్యలు. 'దేవసేన' ఇంద్రుని కూతురు. ఈయన దేవతలకు సైన్యాధిపతియై తారకాసురుని జయించినందులకు సంతోషించి ఇంద్రుడు కుమారితను 'దేవసేన'ను ఈయన కిచ్చె నని ఈ కథ యున్నది. ఇంకొక కథయు నున్నది. ఈయన ఉదయించి ప్రవృద్ధతేజుఁ డగుచుండగా దేవేంద్రుఁ డింకను ఈయన వృద్ధిపొందిన యెడల తనమీదికి వచ్చు నేమో యని భయపడి ఈయన పైన తన వజ్రాయుధమును ప్రయోగించినాఁడట. ఈయన దేహమున 'శాఖ విశాఖు' లని ఇద్దరు మహావీరు లుద్భవించిరి. ఇంద్రుఁడు భయముతో ఈయనకు తన కూతురు నిచ్చి వివాహము చేసెనని ఇంకొక కథ. ఇది జరిగినది తిరుప్పరన్కున్రములో.

దేవసేన చక్కనిచుక్క. తన యందమ్ము తనకుఁ దెలియును. ఆ కారణమున గర్వపడినది. లక్ష్మినిగూడ లక్ష్యపెట్టలేదు. లక్ష్మి యూరకుండునా! 'నీకు సవతి వచ్చు' నని శాపము పెట్టినది. ఒకనాఁడు కుమారప్రభువు వేఁటకేఁగినాఁడు. ఒక యాటవికస్త్రీ వల్లికన్య. వల్లి యందము చందము ఆయనకు మైమరపు తెచ్చినవి. తానెవరో మరచిపోయి అన్న విఘ్నేశ్వరుని సాయముతో ఆమెను పెండ్లియాడి ఇల్లటపు టల్లుఁడై యున్నాఁడు. పాపము దేవసేన నానాదేశములు వెదకి వెదకి కడకు కనుగొన్నది. తర్వాత చెప్పవలసిన దేమున్నది. సవతుల పోట్లాట. పెద్దలు కల్పించుకొని రాజీచేసి ఇల్లటపుటల్లుని మరల స్వరాజ్యమునకుఁ బోవునట్లు చేసినారు. ఈ వల్లీ పరిణయవృత్తాంతము తమిళమున హరికథలలో నాటకములలో సినిమాలలో మొదటి యాకర్షక కథ. ఇంత కథ ఈయన చక్కదనముబట్టియే నడచినది. ఇది జరిగినది తిరుత్తనిలో. మఱచితిమి, ఈ వల్లి నారణ్యకన్యయైనను దేవత లంగీకరించినారు. ఈమె కల్యాణోత్సవమును పెక్కు చోటుల జరుగుచున్నది.

మన 'నరసింహుని' కథయు నింతేకద. 'నరసింహు'నికి లక్ష్మి చాలలేదు. ఏనాఁడో వేట లాడుచు ఒక చెంచెతను జూచి మోహించినాఁడు. దానిని గ్రహించుటకు ఆయన పడినపాట్లు 'చెంచెత' పాటలో స్త్రీలకు తెలిసినవే. లక్ష్మిగారి యాగ్రహము ఆమె కోపోపశమనము. ఈలాటి కథయేగదా.

అన్నదమ్ములు

ఈయన తన తల్లిదండ్రులకు పెద్దకుమారుఁడు గాఁడు. అన్న 'వినాయకుఁ' డుత్త తిండిపోతు. 'బలరామయ్య' గారి వలె తిని త్రాగి ఒకచోట పడియుండువాఁడు. లంబోదరుఁడు. కదలలేడు. ఆయనకుఁ గాదని ఈయనకు పట్టాభిషేక మయినది. ఈ యన్నదమ్ము లిద్దరికిని తగవులు వచ్చును. తల్లికి పార్వతికి పెద్ద కుమారునిమీద పక్షపాతము. తండ్రికి శివునికి చిన్న కుమారునిమీద. ఒకనా డొక పండు దొరకినది. అన్నదమ్ము లిద్దరు తమకే కావలె నన్నారు. సర్వలోకప్రదక్షిణము చేసివచ్చినవారి కిత్తు మని తల్లిదండ్రు లన్నారు. ఈయన మయూరవాహన మెక్కి ప్రదక్షిణ మొనర్పఁ బోయినాఁడు, వినాయకులవారు యుక్తిప్రధానులు. సర్వలోకములు శివునిలో నున్నవే యని ఆయనకు ప్రదక్షిణముచేసి పం డిమ్మన్నాడు. ఇచ్చినారు. తిరిగి తిరిగి వచ్చి కుమారుఁడు ఈ సంగతి తెలుసుకొని కోపగించి నేను సన్యాసి నౌదునని పలసి

కొండకుం బోయి భిక్షుకుం డయినాండు. పలని 'పండార' మీయనే. అమ్మ పోయి బ్రతిమాలి బుజ్జగించి 'అన్ని తపస్సులకు ఫలము నీవె గదా. నీకు ఫల మేమి ''యని తేల్చి యింటకి తెచ్చినది. ఇది పలని కథ.

ఉద్భవము

ఈయన దేవసేనాపతిగా ఎందరో అసురులతో యుద్ధము చేయవలసివచ్చినది. మొదట ఈయన యుద్భవించినదే అందుకట. మొదట దేవతల సేనాపతి శివుండు. ఆయన మొదటి భార్య దక్షునికూతురు సతి. శివుని శ్మశానవాసిత్వము ఆచారము కర్మనిష్ఠుండైన దక్షునికి నరిపడక ద్వేషములు పెరిగినవి. దక్షుండు యజ్ఞము చేయుచు కూతురిని అల్లుని పిలువలేదు. సతికి కోపము వచ్చినది. తండ్రితో తగవులాడ నందు పోయినది. శివుడు వద్దన్నను వినలేదు. తండ్రి అనుకొన్నట్లే యనాదరించినాండు. 'మరల నేముఖము పెట్టుకొని మగనిదగ్గరకుం బోదు'నని నిప్పులో తన దేహమును దహించుకొన్నది. శివునికి కోపము వచ్చి దక్షునితల వీరభద్రునిచే దరిగించి యజ్ఞమును నాశనము చేసినాడు. కాని విరక్తిచేత యోగి యైనాండు. దేవతలకు వేఱు సేనాపతి లేకపోయినారు. అసురులు 'తారకాసురు'ని యాధిపత్యమున విజృంభించినారు. అతనికి శివునిమీద నెంతో భక్తి. శివుడు అయనను చంపడు. శివునికొడుకు తప్ప నెవ్వరతని చంపలేరు. ఎట్లో దేవతలంద రాయన నొప్పించి పర్వతరాజు కుమారితను అయన కిప్పించి వివాహము చేసినారు. శివుండు పార్వతితో పుత్రోత్పాదనమునకై రమించుచుండగా నెంతకాలమునకును ఆ క్రీడ ముగియకపోయెను. ఆ యుద్భవించు కుమారుని లోక మెట్లు భరించునని దేవతలే భయపడి యింక క్రీడ నుడుగుమని శివుని వేడిరి. ఆయన యట్లే చేసినాడుగాని అదివరకే యింద్రియము కొంత స్కన్న (జాఱ) మయియుండినది దాని నేమి చేయుదు నన్నాండు శివుండు. ఆ తేజోధారణము అగ్నికిం దక్క నితరులకు సాధ్యముగాదు. అగ్ని యా తేజస్సును ధరించెనుగాని యా వేడి కోర్వలేక పోయెను. గంగయం దుంచుమని యన్నారట. గంగయు భరించలేక పోయినది. అమె హిమవత్పర్వతపాదమున నా తేజస్సును విసర్జించినది, తెల్లుమధ్యమున. అక్కడ కుమారస్వామి యుదయించినాండు. స్కన్నమైన రేతస్సున నుద్భవించినాండు గనుక నీయనకు స్కందుండని పేరు. అరవమున కందన్. కృత్తికానక్షత్రము లార్వురు నీయనకు తల్లులై పాలిచ్చినారు. ఆరుమొగములతో నందఱి పాలను ద్రావి అరుదినములలోం బెరిగి పెద్దవాడాయెను అని యొక కథ. కనుక ఈయన శివునికి పార్వతికి అగ్నికి గంగకు శరవన(ఱ)మునకు (తెల్లుదుబ్బుకు) కృత్తికలకు వరుసంగాం బుత్రుండు.

ఇంకొక కథలో అగ్ని రుద్రవీర్యతాపమున కోర్వలేక పోయినాండు. సూక్ష్మ తేజోంశరూపమున హోమార్థము తన దగ్గఱకు వచ్చిన ఋషిపత్ను లార్వురియందు దానిని నిక్షిప్తము చేసినాండు. లోకమెల్ల అగ్ని ఋషిపత్నులకు గర్భము చేసినాండని ఘోషించినది. ఋషులు తమ పత్నులను బరిత్యజించిరి. వారి గర్భములను అందరును తెల్లుదుబ్బులు ప్రబలముగానున్న యొకకుండమునం ద్యజింపంగా నక్కడ యొక కుమారుం డుద్భవించినాండని యొక కథ. ఆయనయే స్కందదేవుండు.

ఇంకొకటి ఋషిపత్నుల నగ్ని వలచియుండినాండు. ఆయన భార్య స్వాహాదేవి కీగుట్టు తెలిసినది. అమె ఋషిపత్నుల రూపమును దాల్చి అగ్నితో సంగమించి ఆ వీర్యమును నొక తెల్లునందు విసర్జించినది. అందు కుమారుండుదయించినాండు. లోకనిందయేమో ఏపాప మెఱుంగని ఋషిపత్నులను జుట్టుకొన్నది. భర్తలు వారిని త్యజించినారు. కుమారుం డుదయించినతర్వాత వా రాయనకుం దల్లులై స్తన్య మిచ్చి కృత్తికానక్షత్రము లారుగా నైనారని యింకొక కథ. పెండ్లికాలమున వధూవరులకు సప్తర్షిధ్రువ సందర్శనము చేయించునపుడు 'షట్కృత్తికా ముఖ్యా యోగం వహంతీయ మస్మాక మేధ త్వష్టమీ' అని కృత్తికా నక్షత్రములయొక్క ప్రాధాన్యమును వచించియున్నారు.

ఆ కొండలలో కుమారుం డుద్భవించి పెరిగి తారకాసురునితో యుద్ధము చేసినాడు. తారకునికంఠమున నొక యమృతలింగ మున్నది. తాను దానిని నైదుఖండములు చేసిన దాక వాడు చావలేదు. అయైదుఖండము లయిదు చోట్ల బడినవి. అవియే మనయాంధ్రదేశ మందలి పంచారామములు. అమరావతి (అమరారామము), మొదలగునవి. కొంతకాలమునకు శూరపద్ముడని యింకొక యసురుండు ప్రబలుం డయినాండు. కుమారుం డాయనను జయించి ఒక క్షణము ఒకకొండ మీద విశ్రమించినాండు. అదియే క్షణికాచలము. అరవములో తన్నికాచల మందురు. అదియే తిరుత్తని చిత్తూరుజిల్లా తిరుపతికి ఆగ్నేయముగా యేబది మైళ్ళలో నున్నది.

ఈ కథ లన్నియు నాలోచించిన చరిత్రకారు లిట్లు సర్వమును సమన్వయపఱచి చెప్పవచ్చును.

చారిత్రక దృష్టిని శివగాథ

శివుండని యొక ఆటవికప్రభువు. ఆయన తండ్రి యొక బ్రాహ్మణుడు. (బ్రహ్మ) తల్లి నాగకన్య. అనాగ జాతి నాయన పెరిగి నాగభూషణు డైనాడు. ఆయన

వృద్ధికి వచ్చినతర్వాత పిశాచకిరాతాది సకలాటవిక సైన్యప్రభు వైనాఁడు. సముద్రమున కవ్వలనున్న సింహళాదిభూములలోను పడమటి దెసనున్న యసురులతోను (అస్సీరియనులతో) ఆర్యావర్తమునం దున్న రాజులకు ఘోరయుద్ధములు జరుగుచుండినవి. ఆర్యరాజులకు దక్ష ప్రజాపతి నాయకుఁడు. ఈయుద్ధములలో శివుని సాహయ్యము కావలసివచ్చినది. ప్రజాపతి కిష్టము లేకున్నను బ్రహ్మ బలవంతపెట్టి ఆయన కూతురు సతిని శివుని కిచ్చి పెండ్లి చేయించెను. శివుడు ఆర్యరాజులపక్షమున నిలిచి యసురులను సంహరించెను. కాని ఆర్యప్రజాపతికిని శివునికిని సఖ్యము చాలకాలము నిలువలేదు, ఆచార వ్యవహారములు భిన్నము లైనవి. శివునికి కోపము హెచ్చె కానిండు, మామగా రాయనను చాల నిందించి 'రుద్రుఁ' డని (ఏడుపుగొట్టు) తామసుఁ డని ఏమో ఏమో యని వెలి వేసినాఁడు. సతికిని తాను చేయుచున్న యజ్ఞమునకు తాను పిలువకయే వచ్చినను అవమానము చేసినాడు. ఆమె అగ్నిప్రవేశము చేసినది. శివునకు కోపము వచ్చినది. ఆటవికబలముతో వచ్చి యజ్ఞమును ధ్వంసము చేసినాఁడు. ఆవిరాగములో రాజ్యమును పరిత్యజించి యోగియై ముక్కుమూసికొని కూర్చున్నాడు. దేవతలకు అనఁగా ఆర్యరాజులకు బలము చాలలేదు. నలువైపుల నుండి అసురులు కమ్ముకొన్నారు. బ్రహ్మ ఎట్లో శివుని అనునయించి ఈపర్యాయము జాగ్రత్తగా కొండరాజు కూతురునే పార్వతిని పెండ్లి చేసెను. ఈదంపతులకు మొదటికొడుకు వికారాకారుఁడు. మఱుగుజ్జు. బహుబుద్ధిశాలి కాని యుద్ధవీరుఁడు కాఁడు. తరువాత సంతానము కుమారుడు. ఆయన కొండలలోనే పెరిగి చిన్నతనమునందే అగ్నివలె విజృంభించి అసురులను దహనము చేసినాడు. ఆర్యరాజు దేవేంద్రుని కూతురు దేవసేన నిచ్చి వివాహము చేసి ఆర్య ద్రావిడ జాతులసఖ్యమును స్థిరము చేసినాఁడు. కుమారుని రాజ్యము తొండమనాడు మొదలు దక్షిణసముద్రపర్యంతము. ఆయనను ఆర్యసంస్కారసమ్మితునిగా పెంచినా రార్వురు ఋషిపత్నులు. వారు ఆయనకు సర్వజ్ఞానము నుగ్గుపాలతో పోసి పెంచినారు. నాయన మహాయోధుఁడు జ్ఞాని. సమస్తకళలకు నిధి. అట్లే కుమారుఁడును. ఆటవికజాతులకు వా రిచ్చినవే తంత్రములు ఆగమములు. వారు అనగ శివకుమారులిర్వురు ఆటవికజాతులకే కాక ఆర్యులకును దైవస్వరూపు లైనారు. సమస్తవిద్యలు యోగములు వ్యాకరణాది సర్వశాస్త్రములు వారు అనుగ్రహించినవే.

మనకును ఇట్టికథ యున్నది. మనకు నిశుంభాసురుని సంహరించిన ఆంధ్రవిష్ణు వున్నాడు. ఆయన యసురులపట్టయిన కృష్ణా గోదావరీ మధ్యస్థ—అరణ్యమును అగ్నితో వేగించి (దహించి) దానిని వేంగినాడును సృజించి అంధమును (చీకట్లను) బోగొట్టి అంధ-చీకటిని-ర (అగ్నిబీజము) దహించిన యాంధ్రు డైనాఁడని చెప్పవచ్చునుగదా.

II

చరిత్రకారుల సిద్ధాంతములు

భారతమున నాప్రాచీనకాలము దృశ్యాదృశ్యము. అపుడేమి జరిగినదో తెలిసికొనుట కాధారములు లేవు. ఉన్నవన్న వేదములు పురాణము లితిహాసములు, జనులలో వేరూనిన విశ్వాసములు సంప్రదాయములు, చరిత్రకారులు వీనిని నమ్మరు. యథాస్థితముగ జరిగినవని నమ్మువా రరుదు. ఇవన్నియు అభూతకల్పన లందురు. తదుపరి నిమిషనిమిషమునకును వ్యక్తివ్యక్తికిని మారు తమయూహలే సత్యము లందురు. వీరిలో నొకశాఖ యున్నారు. వారు కొంతనిజ మున్నను పురాణములు గోరంత కొండంత చేసి వ్రాయబడిన వందురు. పురాణములలో వ్రాసినదానిలో నేది నిజము అని వీరు పరీక్ష చేయుదురు.

వీరియూహలప్రకారము నాగభూషణుఁడు శివుఁడన్న శివునికి నాగములు భూషణము లనరాదు. నాగులకు శివుఁడు భూషణ మనవలెను. నాగుఁడన్న నాగపతాకము కల రాజులు లేక నాగముద్రాచిహ్నితులగు (totem) జాతి. శివునికి పరివారములైన పిశాచకిన్నరయక్షాదులు పూర్వకాలమునందలి జాతులు. అవన్నియు గలసి యిప్పటి తమిళజాతులైనవి. వా రనార్యులు, ద్రావిడులు. ద్రావిడజాతీయత వేరు, ఆర్యనాగరికత వేరు. శివషణ్ముఖులనార్యదైవములు. తరువాత తరువాత ఆర్యులు వీరి నంగీకరించి పురాణములలో వేదములలో వారిస్తుతులను నింపినారు. అని వీరి సిద్ధాంతము.

మొదట పురాణగాథలు భూమిపై జరిగిస విషయములుగా వనుట వీరిమూలసూత్రము. వీరికి చుక్కెదురు ప్రాచ్య పండితులు. తుచ తప్పక సర్వపురాణగాథ లీభూమిపై జరిగిన వని వీరివాదము. పురాణములే చెప్పుచున్నవి. ఆయాకాలములతో పదునాల్గుభువనములలో ముల్లోకములలో నానాకల్పములలో జరిగిన సంఘటనములను క్రోడీకరించి వేదచోదితములగు ధర్మములకు లక్ష్యములుగా పురాణములు రచింపఁబడినవని. కావున పురాణములు పూర్ణములుగావు (not exhaustive). లక్ష్యమాత్రములు. (Illustrative). మూడులోకముల అనఁగా సూక్ష్మకారణ స్థూలజగత్తులలో జరిగిన గాథానివేదనలు. మరి వీరి కల్పగణన అత్యాశ్చర్యకర మగు కాల

విభాగము గ్రహాదిజ్యోతిస్సుల (stars) బట్టి నిర్ణీత మైనది. గణితసిద్ధము. పాశ్చాత్యోపకులకు ప్రాచ్య జ్యోతిషప్రవేశము సున్న. మరి మనపురాణములలో ఆయా ఘటనల గ్రహస్థితి నీయని సంవత్సరములు దాదాపు లేవు. ఇట్టిపరిస్థితులలో నీ చరిత్రకారులయూహాసిద్ధాంతములను మనము దర్శించి ప్రయోజన మేమి? తర్క మనవసర మైనట్టి ప్రత్యక్షసిద్ధమైన దేవాలయ మొకటి తిరుత్తనియం దున్నది. అమూర్తి యెల్లరకుపాస్యము. కావున నాదేవాల యమును చూచిన తర్వాత నూహాప్రపంచమునంబడు దుము గాక.

III

తిరుత్తని క్షేత్రము

గూడూరు-రేణిగుంటరైలుమార్గమున నెడమవైపున శ్రీ కాళహస్తీశ్వరునిదేవాలయము కనవచ్చును. రేణిగుంటస్టేష నుండి చూచిన కుడివైపున నొకటియిరువదిమైళ్ళలో తిరు పతివేంకటేశ్వరుని నివాసమైన శేషాచలశ్రేణి యున్నది. రేణిగుంటనుండి మద్రాసునకుఁ బోవుమార్గమున ముప్పది రెండుమైళ్లలో తిరుత్తని యున్నది. స్టేషనుకుఁ బడమట నొకకొండపై నీసుబ్రహ్మణ్యేశ్వరుఁడు వెలసి యున్నాఁడు.

ఇదిగో! దేవాలయ మొక్కతిప్పపైనున్నది. తిప్పయం తయుఁ బాషాణమయము. ఉత్తరమున నొకకొండ, చూచుటకు తెల్లగ నుండుటనుబట్టి కాఁబోలు 'పచ్చి బియ్యముకొండ,' దక్షిణమున నొకటి చిరునలుపుంబట్టి దానిపేరు 'గానుగుపిండికొండ' సఖులవలెనున్నవి. పచ్చిక, చెట్లు, చీమ కొండపై సమృద్ధిగానే యున్నవి. స్టేషను నుండి బాట సరాసరి కొండపాదముదగ్గరికిఁ తీసికొని పోవును. అక్కడ నొక 'కుమారతీర్థ' మున్నది. దాని ప్రక్కనే కొండమీది దేవాలయమునకుఁ బోవు మెట్లు షుమారు 365; ఈ మధ్యనే రిపేరు చేయించినారు. కొండ నెక్కుచుఁ బోయిన నగముదారిలో 'బ్రహ్మతీర్థము'. దాని చెంతనే 'బ్రహ్మలింగము', విఘ్నేశ్వరుఁడు. వీనిని గురించి కథ; బ్రహ్మ భవభవానులకు మ్రొక్కి చిన్నవాఁ డని కుమారుని గౌరవించలేఁదట. ఆయనకు కోపము వచ్చి బ్రహ్మకు సృష్టిశక్తి లేకుండునట్లు శపించెను. బ్రహ్మ శివుని వేడుకొన్నాఁడుగాని ఈ శాపమునకుఁ బ్రతిక్రియ చేయుట కాయనకును శక్తి చాలలేదు. కడకు కుమా రునే బ్రహ్మ శరణు వేఁడి ఈ తీర్థమున ఆయన యాజ్ఞచే స్నానము చేసి తన శాపమునుండి తప్పించుకొన్నాఁడు. మొత్తముమీద నెత్తురు నెత్తురే. పరుల కిద్దరు అబ్బ కొడుకు లొక్కరె.

కొండమీఁద రథవీదికి దక్షిణమున దక్షిణద్వారము దగ్గర నున్న పుష్కరిణిలోనుండి స్వామి కభిషేకతీర్థమును తీసి కొనిపోవుదురు. దీని పేరు 'ఇంద్రతీర్థము'. ఈ తీర్థములో నొకప్పుడు ఎఱ్ఱకలువలు విరియబూచియుండినవఁట. వానితో నింద్రుఁడు కుమారుని బూజించి చింతామణి మొదలగు నవనిధులు పొందెను. ఆకారణమున నీతీర్థ మునకు 'చెంగల్వతీర్థ' మని కుమారునికి 'చెంగల్వరాయ' డని పేరు వచ్చినది.

దేవాలయునిర్మాణ విన్యాసములో విశేషము కనరాదు. గర్భగృహము చాల పాతదట. దానిలో గోడలో నొకక్రింద రాయిమీద ఎనిమిదవ శతాబ్దినాటి పరాంతక 1 నామధారి, చోళరాజు పరకేసరి మధురకొండఁ రాజ్యవర్షములు 32 నాఁటి శాసన మున్నది. భూదానము, దాత పరకేసరి ముత్తరాయన్. అప్పు డీ యూరి పేరు తిరుత్తనిగల్. జయంగొండ చోళమండలములో మేలూరుకొట్టము విష యములో ఓగవలనాడులో పెరుంగంజియూరి తూర్పు మజరా అగుపూరుచెంత నికొండ అని వర్ణన. కాని శాసన లిపి అధునికముగా నుండుట యనుమానమునకుఁ గారణమగుచున్నది. ముఖమండపమును కృష్ణదేవ రాయఁడు కట్టించెనాఁ డందురు. కథలను నమ్ముదుమేని దక్షిణదేశమునందు సర్వమండపము లాయన కట్టించిన వనియే జనఘోష; అదియే ఆయన జయఘోష.

దేవాలయమున నుత్తరభాగమున 'రుద్రాక్షమండప' మున్నది. ఉత్సవమూర్తుల కివి ఉండుచోటు. మంట పోపరిభాగము రుద్రాక్షములతో కట్టియున్నారు. (కొయ్య చట్టము) మధ్యభాగ మెల్ల రుద్రాక్షలు.

కొంచెముదూరమున కొండవాఁ గొకటి 'నందినది' అందురు, దానిచెంత 'వీరట్టేశ్వర' దేవాలయము కలదు. ఇక్కడ బ్రహ్మకు కుమారుఁడు ప్రణవార్థ ముపదేశించె నందురు. ఇంక కొంతదూరములో వల్లిమల కలదు. వల్లి తండ్రి నంబిరా జుండినచోటు కాఁబోలు. సేలము జిల్లాలో నొక 'వల్లిమల' కలదు.

కొండమీఁద దేవాలయములో నొకమూల 'ఆపత్సహాయ' విఘ్నేశ్వరు కోవెల గలదు. వల్లిని వరించుటకు కుమా రుఁడు వృద్ధునివేషమున బోయి—ఆమె తలిదండ్రులు కనుగొన్నయెడల నిరాకరింతురని భయము కాఁబోలు— వల్లిచే చీవాట్లు తిన్నాఁడు. ముసలిని ఏకన్నె వరించును? ఇఁక నన్నగారే తమ్మునికి దిక్కయినాఁడు. వల్లిమీదికి ఏనుగురూపములో దుమికినాఁడు. వల్లి భయపడి ముసలి వానినే కవుఁగొన్నది. ఏనుగు దూరము పోయినది. వల్లి ముసలివానిని మరల నిరాకరించినది. మరల ఏనుగు వల్లిమీదికి వచ్చినది. వల్లి ముసలివానిని కౌగిలించికొనక-

భయమున—తప్పలేదు. కౌగిలిలోనే ఆ పెద్ద, పడుచువాఁడయి వల్లి వలపులదైవము కుమారుఁడై ప్రియతో ఆకాశమున కెగసినాఁడు. తమ్మునికిఁ జేసిన యీ సహాయమునకు గుర్తుగా నీ 'యాపత్సహాయుఁడు' ఇట కుదురుకొన్నాఁడు. 'ప్రియదర్శిక'లో హర్షుడును భయపీడితగౌరీ పరిష్వక్తుఁడు హరుడు నిల్లే యానందించినాఁ డని వర్ణించినాఁడు. ఆయనయంశమేగదా కుమారుఁడు.

దేవాలయములో నొక రాతిసాన కలదు. ఇంద్రునిదగ్గర ఆయనసనూతురు కుమరయ్యగారి పెద్దపెండ్లాము దేవసేన-ఇక్కడ నామెను దేవయాని యనియు నందురు, అరణము తెచ్చుకొన్నదఁట. తాతలనాఁటినుండి కాదు—ఆపెండ్లినాఁటినుండి ఆసానమీదఁ చందనముచెక్కతో గంధము తీయుచునే యున్నారు. స్వామికిఁ బూయుచునే యున్నారు. సాన యరుగలేదు. ఆగంధము పూసికొన్న లోనికి తీసికొన్న రోగములు అసాధ్యములుకూడ సాధ్యములే యగునఁట. భక్తిప్రబావమో ; దేవప్రభావమో. ఏటవాలుగఁ జూచిన సాన వజ్రఖచితమా యన్నట్లు తళతళలాడిపోవుచుండును.

శూరపద్మని జంపి స్వామి యిక్కడే విశ్రామము పొందినందువల్ల నిది క్షేత్రమైనది. మొదటిపేరు 'శాంతి' పురి. 'క్షణికాచలము' తర్వాత తన్నికాచలము. తర్వాత తనిగై.

ఇది యొక గొప్పవరముల క్షేత్రము. తిరుపతి వేంకటేశ్వరునికివలె ఈయనకును మొక్కు లర్పింతురు. ఆ మొక్కులలో విచిత్ర మైనవి కావడిమొక్కులు. ఆ మొక్కు తీర్చువారు కాషాయములు ధరింతురు. ఒంటికి గంధము పూలు ధరింతురు. కావడికుండలలో పాలుచక్కెర పూలు మోసికొనివచ్చి తల బోడి చేయించుకొని రుద్రాక్షమంటపము లోని యుత్సవమూర్తి కర్పింతురు. ప్రతికృత్తికకు వందలకొలది వత్తురు. ఆనాఁటి దేవాలయము రాబడి రెండు వే లుండును. ఆషాఢకృత్తిక మిక్కిలి విశిష్ట దినము గనుక ఇరువదిముప్పదివేల కావడులు వచ్చును. స్వామి కాదాయము రు. 40000. దీనినే ఆడి (అరవ నెల) కృత్తిక యందురు.

మహాశివరాత్రినాడు 1008 శంఖాభిషేకము జరుగును. కాని భక్త్యుద్రేక గీతములు వేలాదిజనుల 'హరోం హరహరహర' నాదాలతో వినవలెనా, డిసంజరు ముప్పది యొకటవతేది జనవరి ఒకటవతేది రండు. ఇరువదివేల జను లైకకంఠ్యమునఁ జేయు భజనలయఖండరావము దిగంతములకు సాగిపోవుచుండును.

ఈ క్షేత్రములో వైష్ణవాంశ బాగుగనే యున్నది. స్వామికి ధనుర్మాసములో తులసిపూజ ప్రధానము. వారి పాదచిహ్నముద్రితము శఠారిని భక్తులశిరములపై దాకింతురు. వారివలెనే తీర్థ మిత్తురు. కుమారుఁడు విష్ణువు నామభేదములే గాని వ్యక్తి యొక్కడే యనిగదా తత్త్వజ్ఞుల నిర్ణయము.

స్వామికి గర్భాలయములో నిరువైపుల భోగశక్తి యోగశక్తి యున్నారు. వారే దేవసేన వల్లి యని కొందరు. ఈ స్వామి ఇరువైపుల ఇచ్ఛాక్రియాశక్తు లొప్పఁగా వేలాయుధరూపమగు జ్ఞానశక్తితో విరాజిల్లుచున్నాడు.

కుమారునికి 'జ్ఞానశక్తిధర' అని యొకనామము. వల్లి క్రియాశక్తి యనియు దేవసేన యిచ్ఛాశక్తి యనియు సంప్రదాయజ్ఞులనుచున్నారు. అన్నిటికన్న ఆయన కృపయే అద్భుతముగ నున్నది. శూరపద్మని శక్తిచే రెండుఖండములు చేసినపు డొక ఖండము కోడి యైనది. ఒకటి నెమిలి యయినది. స్వామి మొదటిదానిని ధ్వజముగా రెండవదానిని వాహనముగా నంగీకరించుట కేవలము కృపావిశేషము కాక మరేమి ?

వీరట్టేశ్వరదేవాలయములోని 'దక్షిణామూర్తి'ని జూడని వారి 'కన్ను లేలే, కన్నుమిన్న లేలే'

IV

స్కందభక్తులు—అరుణగిరినాథ—దీక్షితులు

దక్షిణదేశమున శివభక్తులగు అప్పర్, సుందరర్, జ్ఞానసంబంధర్ మాణిక్యవాచకర్ పాడిన కీర్తనలకువలె వైష్ణవాళ్వారులు పాడిననాల్వాయిరప్రబంధములకువలె కుమారునిపై అరుణగిరినాథకవి పాడిన 'తిరుప్పుగళ్'నకును నత్యంతప్రాముఖ్యము కలదు. రసానుభూతికి పారవశ్యమునకు స్కందభక్తులు బృందములు తీరి 'తిరుప్పుగళ్'ను తాళరాగవిన్యాసములతోఁ బాడుచుండఁగా వినవలెను. ఈనడుమ 'తిరుప్పావై తిరుప్పుగ' ళుద్యమము అనఁగా వీనిని వ్యాప్తి నొందించుప్రయత్నము ప్రబల మగుచున్నది.

తిరుప్పుగళ్ రచించిన మహాకవి అరుణగిరినాథుఁడు. ఈతనితల్లి యొకవేశ్య. ఈతని కొకయక్క గలదు. అరుణగిరినాథుఁడు చిన్నవాఁడై యుండఁగా తల్లి మరణించుచు కూతురునకు వాని నప్పగించి 'వా డడిగిన దంతయు ని' మ్మనెను. యౌవనము రాఁగానే అరుణగిరినాథుఁడు విశృంఖలవృత్తి నవలంబించెను. అక్క ఎంత చెప్పినను వినలేదు. అతనియుంపుడుకత్తెలకుఁగా నతనితల్లి చేర్చి పెట్టిన ధనరాసులేగాక అక్క సర్వస్వమును కొల్లపోయినది. అటుపై నైన నతడు దుర్వృత్తి మానక యొకనాఁ డామెను తనచెలిమికత్తెకుఁగా ధన మిమ్మనెను. ఆమె 'నాయనా, నాయొద్దనా ధనము లేదు: అమ్మయా నీకోర్కెలను తీర్చు మన్నది. నీకోర్కె స్త్రీసంభోగమే. ఆకోర్కె తీర్చుటకు నేను సిద్ధముగా నున్నాను. నీ కేమి? మనకుఁ దల్లి

యొకతె గాని తంద్రులు వెఱుగవా! త ప్పండడు లే.' యని తాఁకనాడినది. అరుణగిరినాడునికి కన్నుపొరలు వీడి పశ్చాత్తాపమున నతఁ డరుణాచలమునందు దేవాలయమున 'బల్లాలగోపురము' నెక్కి యాత్మహత్యకే దుమికెను. గోపురసుబ్రహ్మణుఁ డాయనను మధ్యముననే పట్టుకొని రక్షించి జపమాలయు షడక్షరీమహామంత్రము నొసంగెనఁట. అరుణగిరినాథుఁ డంత మహాకవిగాఁ బరిణమించినాఁడు.

ఆయన రచించిన కీర్తనలసంపుటికి 'తిరుప్పుగళ్' అని నామము. భక్తులవలంబించు సర్వవిధభక్తుల యుద్వేగములు ఈకావ్యమునఁ బ్రతిబింబితములగు చున్నవి. వాని ననుభవించి పాడి తాము కృతార్థులై లోకమును దరింపించినవా రీకాలమున 'వళ్లిమలై మురుగర్'ను తిరుప్పుగళ్ మణియు. మొదటివారు సేలముజిల్లావాసి. పాండిత్యమించుకయు లేని పామరభక్తవతంసుఁడు. రెండవవారు మద్రాసునందు న్యాయవాదిశిరోమణులలో నొకరు. లోకజ్ఞులు పండితులు. అనుభవరసికులెల్లవారిలో నుందురు గదా.

ద్రావిడలోకము నిట్లు మురుగనిపాటల తీపిలో అరుణగిరినాథర్ ముంచెత్తగా సంస్కృతమున 'గురుగుహరూపుని' భజించి కృతార్థుడై సంగీతసుధాబ్ధిగా సంగీతము న్త్రితయములో మధ్యముడై రాజిల్లినవాఁడు ముత్తుస్వామి దీక్షితుఁడు. ఈయన గుహవరప్రసాదమునఁ బుట్టి తద్వరమున సంగీతవేత్తయై గుహుడే గురువుగా భాసిల్లు పరమ భక్తుఁడు. 19 వశతాబ్ది ప్రారంభమున వెలసినవాఁడు. 'మానస, గురుగుహరూపం భజరే' వినని సంగీతజ్ఞుఁ డెవఁ డుండును? ఈయన రచించినది సంస్కృతభాషయందు. ఒక్కొక్కకీర్తనకును 'గురుగుహ' ముద్ర యుండును. వీరు రచించు లయ, ఆనందోన్మాదావస్థలో తన్మయతలో మందమందసరణిని అప్రయత్నముగ పై బొంగిన నాదతంతు వన్నట్లుండు స్వరరచన మైమరపును గల్గించును. ఈయన కర్మిష్ఠి భక్తుఁడు. భక్తికిని కర్మకు వైరుధ్యము కాదని నిరూపించినవాఁ డీమహావేత్త. పొంగులు లేవు, కుంగులు లేవు. గంగామహాప్రవాహము రెండొడ్డు లొరసి గంభీరనాదముతో బారుచున్నట్లువలె ఈయన కీర్తనల గతి యొప్పారుచుండును.

V

కుమారుఁడు - వైదికవాఙ్మయము

వైదికవాఙ్మయములోని కుమారుని వృత్తాంతము పురాణములలోని వృత్తాంతమునకు బిన్నముగా నున్నది ఛాందోగ్యోపనిషత్తున సప్తమప్రపాఠకమున శిష్యుఁడు నారదుఁ డడుగఁగా సనత్కుమారుఁడు ఆయన కాత్మవిద్య నుపదేశించును. ఆయనయే స్కందుఁడని అందు చెప్పియున్నారు. "పారం దర్శయతి భగవాన్ సనత్కుమారః; తగ్ం స్కంద ఇత్యాచక్షతే, తగ్ం స్కంద ఇత్యాచక్షతే,

నారాయణవల్లిలో స్కందగాయత్రి ఉద్ధారమున్నది.

"తత్పురుషాయ విద్మహే మహాసేనాయ ధీమహి
తన్నః షణ్ముఖః ప్రచోదయాత్."

కర్మకాండమున నరుణకౌతుకచయన మని యొక క్రతువు. అందొక్కొక్క దేవత నాహ్వానించుచు నిష్టికాధానము (ఇటికలను నిర్ణీతపద్ధతి నుంచుట) చేయుదురు. అందు సుబ్రహ్మణ్యా నామమున నొక దేవత కాహ్వానము గలదు. 'సుబ్రహ్మణ్యోగ్ం సుబ్రహ్మణ్యోగ్ం సుబ్రహ్మణ్యోగ్ం' దీని కర్థము. శోభనం బ్రహ్మ సుబ్రహ్మ=వేదః, తస్మై హితః సుబ్రహ్మణ్యః=యింద్రః ఓ మితి సంబోదనమ్. అనగా పరమమంగళ మగు బ్రహ్మము శబ్దబ్రహ్మమైన వేదము. అది యెవరికి హితముగా నున్నదో అతఁడు సుబ్రహ్మణ్యుఁడు. అతఁ డింద్రుఁడని భావము. ఈ సుబ్రహ్మణ్యుఁడు మన మనుకొను సుబ్రహ్మణ్యుఁడు కానేకాఁడు. భాష్య మీయాహ్వాన మింద్రుని కని వివరించుచున్నది.

కావున నీప్రకారము పర్యాలోచించినపు డీనామము ఇంద్రపరమే. ఉపనిషత్తున నింద్రుఁడు దేవతానేతగాఁ గాక జ్ఞానదాయకుఁ డను నర్థమున నున్నది.

వాసిష్ఠులు ఋగ్వేదసంహితనుండి స్కందపరముగ నింకొక మంత్రము నుద్ధరించియున్నారు.

'వృషా జజాన వృషణం రణాయ
తం ఉ చిన్నారీ నర్యంస సూవ
ప్రయః సేనానీ రధ నృభ్యో అ
స్తీనః సత్వా గవేషణః స ధృష్ణుః

వృషా=అనఁగా విజ్ఞానమును వర్షించు రుద్రుఁడు, వృషణం=జ్వాలలను వర్షించు దేవుని, రణాయ=యుద్ధముకొఱకు జజాన=పుట్టించెను. తం=అయనను, నారీచిత్=దేవీశక్తి (నరులయందున్నది నారి, అనఁగా గుప్తమైన కుండలినీ శక్తి,) ససూవ=కనెను. అయన ఎట్టివాడు? నర్యం=సిద్ధపురుషులందు నేతను. సేనానీః=సేనాపతిని. కనుట దేవతలకొఱకు. నృభ్యో=నేతలకొఱకు అస్తి=సహాయభూతుఁ డనుట. ఇనః=స్వామీ సత్వా=సత్యశక్తిమంతుఁడు, గవేషణః=అన్వేష్టా సర్వమును పరిశీలించువాఁడు, ధృష్ణుః=శత్రువులను జయించువాఁడు. విజ్ఞానదాయకుఁ డగు శివుడు యుద్ధము చేయుటకుఁగా అగ్నిజ్వాలలను వర్షించు సేనాపతిని సిద్ధపురుషనాయకుని

దేవతలకొఱకు గనెను. చిచ్ఛక్తి కుండలిని ఆయనమాత. ఆయన ప్రభువు. సత్యశక్తిమంతుఁడు. సర్వమును బరిశీలించువాఁడు, శత్రుజేత యని చెని తాత్పర్య మేమనఁగా అగ్నికే స్కందుఁడని పేరు కలదు అనియు, వాసిష్ఠ వచనము.

'వవ్రాజసీ మన దతిర దభ్దా
దేవో యహ్వో రవసానా అనగ్నాః
సనా అత్ర యువతయః సయోనీ
రేకం గర్భం దధిరే సప్తవాణీః

సప్తవాణీః = సప్తమాతృకలు సప్తఛందస్సులు. ఇవి అగ్నిని కల్పించెను అని యర్థము. ఆ యగ్ని అస్త్రాగ్ని యని ఆ అస్త్రాగ్నియే కుమారుఁడు. అని సిద్ధాంతము.

వైదికవాఙ్మయోద్ధారములవలన కుమారుఁడు సనత్ = శాశ్వతుఁడు, సేనాని = దేవతల సేనాని అస్త్రాగ్నిరూపుడు. శక్తి = కుండలినీ శక్తిధరుఁడు రుద్రకుమారుఁడు.

VI

సనత్కుమారుఁడు

సనత్కుమారుని పురాణములు బ్రహ్మమానసపుత్రులం దొక్కనినిగ స్మరించుచున్నవి. సనక, సనందన సనత్కుమార సనత్సుజాతులను నల్వురు బ్రహ్మమానసపుత్రులు. ఎప్పుడును కుమారదశయం దుండు వారు. వారియం దంచరును జ్ఞానోపదేశకులే. వారి కీశ్వరుఁడే దక్షిణామూర్తి రూపమున తోఁచి వారి సంశయములను మౌనవ్యాఖ్యచేతనే చిన్ముద్రను ధరించుటచేత, జీవబ్రహ్మైక్య సూచకము అగు ముద్రను ధరించి, తీర్చె నని యైతిహ్యము.

భాగవతమున నేకాదశస్కంధమునందుకూడ సనకాదులకు విష్ణువు సందేహములను హంసరూపమున నివారించె నని యున్నది.

ఎట్లు చూచినను కుమార నామమున వ్యవహృతుఁడైన దేవుఁడు ఒకవంక యుద్ధవీరుఁడు, ఇంకొకవంక జ్ఞాన స్వరూపుఁడు.

VII

స్కందుఁడే విష్ణువు—"శెఱ విడు అతాంది"

తమిళవాఙ్మయమున కుమారునిగూర్చిన కథలలో నొకటి. 'శెఱైవిడు అంతాది' అని ప్రఖ్యాతమగు పద్యావళి కుమారునిపైఁ గలదు. దీనిని రచించినవాఁ డొక వీరవైష్ణవుఁడఁట. ఆయన విష్ణుమూర్తులందును తన యూరిలో తాను సేవించు నర్చామూర్తినిదక్క రెండవ మూర్తిని తలఁపడు. ఆయన తనయూరి దేవాలయము నందే నిద్రించువాఁడు. ఇట్టి ఛాందసునికి జ్ఞాన మొసఁగవలెనని స్కందునికి తోఁచినది. ఒకనాఁటి రాత్రి దేవాలయమున నిద్రించుచున్న నాతనికి కలలో కుమారుఁ డగపడి తనపేరున పద్యములను రచింపు మని అడిగెన్మ ఆవైష్ణవుఁ డంతమంచికవి. ఆయనకు స్కందరూపము తోఁచఁగానే అతఁ డులికిపడి లేచి వీరవైష్ణవునికి తనకు ఈ శివతనయుఁడేల యగపడును? తా నేదే దైవాపచారము చేసియుండుటచేతనే యని తీర్మానించుకొని క్షమాపణము చెప్పుకొని మరల నిద్రింపఁబూనెను. ఈసారి కలలో కనపడినరూపము సగము విష్ణువు, సగము కుమారుఁడు. ఈ రూపమును ఆ వైష్ణవుని స్కందుని గీర్తింపు మన్నది. మరల నులికిపడి లేచి ఆయన "ఇ దేమి ప్రారబ్ధము? ఆబూడిదమేనివానికొడుకు ఇన్నిరూపుల నా వెంట బడుచున్నాఁ డేమి? నానాలుక కోసినను నే నా యకార్యమును జేయుదునా? నావేల్పు నన్ను రక్షించును గాఁక" యని మరల స్వామిని బ్రార్థించుకొని నిద్రింపఁ బూనినాఁడు. ఈ పర్యాయము తోఁచినది తా నుపాసించు విష్ణుదేవతామూర్తియే. విష్ణువే ఆయన నుద్బోధించినాఁడు, 'ఏరా తండ్రీ, నీ కింత యజ్ఞాన మేమి? కుమారుఁడును నేనును వేరా? అతఁడే నేను, నేనే యతఁడు. మాయిరువుర కభేదము. కనుక నతనిపై కీర్తనల రచింపుము" అన్నాఁడు. బ్రాహ్మణునికి దుఃఖ ముప్పొంగి 'నేను కొలిచిన దేవుఁడే న న్నీయకార్యమును చేయు మన్నాఁడు. ఇఁక నేను బ్రదికియుండి యేమి ఫలము?' అని యాత్మహత్య చేసికొన నిశ్చయించి, అది కోవెలలో చేసిన కోవెలకు సంప్రోక్షణ చేయవలసియుండునని భయపడికాఁబోలు, కోవెలతలుపులు తెఱచి బయటి కడుగుపెట్టఁగానే రాజభటులు లిరుచేతులను గట్టిగఁ బట్టుకొని బంగారు సంకెళ్లు తగిలించినారు. వారు చెప్పుకొన్న మనవి. ఆ క్రిందిదిన మా యూరికి చోళసేనాపతి వచ్చియుండెను. ఆయనకు కుమారస్వామి కలలో కనపడి "ఫలానివైష్ణవు డాత్మహత్యకుఁ బూని కోవెలబయటికి వచ్చును. ఆయనను తన్ను చంపుకొన నీయరాదు. బంగారుసంకెళ్లు ఫలాని కమసాలిదగ్గర నున్నవి. వానిని వేయించవలసినది. అన్నివిధముల సగౌరవముగాఁ జూచి పూజించవలెను" అని. ఆ ప్రకారము తాము పట్టుకొన్నా రావైష్ణవుని.

తాను విష్ణువును నిష్కల్మషముగా సేవించినందు కీ ఫలము వచ్చినది. ఇదేమి కర్మమని ఆ వైష్ణవోత్తముఁ డాచెరలో మూడుదినములు తపించిపోయెను. కడకు ఆయనకు తాను చేసిన యపరాధస్వరూపము తెలిసినది. తాను పరతంత్రుఁడు. తనకు విష్ణువు పాలకుఁడు నియంత. ఆయనయే తనసర్వము, తాను, తనయింద్రియాదులు. తనవాక్కుమ అయ్యనదే. ఆయన యేమి

యాజ్ఞాపించిన నది చేయక స్వతంత్రించినదాని కీ చెఱ ఫలము.* కనుక ఆయన కోరినట్లే తాను కుమారునిపై పద్యావళిని రచించును.

ఇట్లనుకొన్నాఁడో లేదో బంగారునంకెళ్లు తెగిపోయినవి. ఆ క్షణముననే రాజభటులు వచ్చి విన్నవించుకొన్నారు. 'స్వామీ మాసేనానికి కుమారుఁడు కలలో తోఁచి ఆజ్ఞాపించినాఁడట, తమ రాయసపై పద్దెము లల్లుదురని. తమ్ము పల్లకిలో తిరుచ్చెందూరునకు కొంపోయి మంటప మునఁ గూర్చుండఁబెట్టవలెను. అక్కడ తమరు కీర్తనల రచింతురు. తమరిని తర్వాత చోళరాజుసభకుఁ దీసికొని పోవలెను. అక్కడ తమకు సత్కారము చేయుదురు." అట్లే సర్వమును జరిగినది. శెఱవిడు=చెఱను వీడు అంతాది=ముక్తపదగ్రస్తాలంకారసహితపద్యావళి. పూర్వ పద్యము కడపటిపదమే తర్వాతిపద్యమునకు మొదటిపద మనుట.

ఈ కథవలన నిర్ణీతాంశము. కుమారుఁడే విష్ణువు. విష్ణువే కుమారుఁడు. ఇది కథమాత్రము గాదు. కుమారుని కిని దక్షిణదేశమువారు మనము తిరుపతివేంకటేశ్వరునికి మ్రొక్కుకొన్నట్లే మ్రొక్కుకొందురు. ఆ మ్రొక్కుల తీర్చుటకు ఆదేవుని సన్నిధికిఁ బోవలెనుగదా. మధురకు పదునైదుమైళ్లదూరములో 'కళ్లళఘర్' దొంగ-సుందరస్వామి యని యొకవిష్ణ్వాలయ మొకకొండకోనలో నున్నది. అక్కడకుఁ బోయి తమమొక్కులను తీర్చుకొందురు. దీనినిబట్టియు కేశవకుమారుల కభేదము జనుల కంగీకృతమే యని నిష్కృష్ట మగుచున్నది.

స్కందోపనిషత్తు అని యజుర్వేదమున నొకయుపనిషత్తు గలదు.† దానియందు స్కందుఁడే తానే విష్ణువని చెప్పుట తాత్పర్యముగాఁ దోఁచుచున్నది. ఇది చాల చిన్నయుపనిషత్తు. స్కందుడే విష్ణువు విష్ణువే స్కందుఁడు. ఈ దేవుఁడే సర్వవ్యాపియగు పరమేశ్వరుఁడు. సగుణబ్రహ్మము నిర్గుణబ్రహ్మముకూడ.

VIII

స్కందోపాసన—తంత్రశాస్త్రము

తంత్రశాస్త్రమున నీదేవు నుపాసించుట కనేకమంత్రము లున్నవి. ఒక మంత్రమునకు ధ్యానశ్లోకము.

"తమో వినిఘ్నంత మకల్మషాణం
గుహం గుహావాసిన మప్రమేయం
జ్యోతిర్మయం విశ్వసృజః కుమారం
ప్రజ్ఞాన శక్త్యాయుధవంత మీడే.

తమో=చీకటిని వినిఘ్నంతం=నాశనము చేయువాడు జ్యోతిర్మయమ్ = ప్రకాశస్వరూపుడు. ఆ ది భౌ తి క ము గ నర్థము చెప్పినయెడల చీకటిని నాశనము చేయుట సూర్యునిపని కాదా అగ్నిపని. జ్యోతులు వారేగదా. సూర్యుడు నారాయణుడని యొకభావము. "ఆదిత్యహృదయము"నకు అదిష్ఠాత అనఁగా నుపాసనాలక్ష్యము ఆదిత్యమండలాంతర్వర్తియగు పురుషుఁడు. సూర్యుడే శివుఁడని యింకొకయుపాసనము గలదు. 'నీలలోహితుఁ' డనియు 'అరుణుఁ' డనియు శివు నుపాసింతురు గదా. తత్స్వరూపుఁడు. అకల్మషాణం=శుద్ధుడు దోషరహితుఁడు సత్వగుణుఁడు గుహం=రహస్యముగ నుండువాడు గుహావాసి, విశ్వసృజః కుమారం=విశ్వమును సృజించిన వాని యొక్క కుమారుఁడు అసృజించినది బ్రహ్మయైనఁ గావచ్చును. పరమశివుఁడైన గావచ్చును సంప్రదాయభేదములఁబట్టి, ప్రజ్ఞానశక్తి యాయుధముగాఁ గలవాడు. కనుక మహాజ్ఞాని ఉపదేశకు డనుట. ఇందీయన యుద్ధవీరత్వము స్ఫురించుట లేదు.

ఇంకొకటి మంత్రము కలదు. ఈ మంత్రోపాసనలో హస్తన్యాసమున ఈయన పరాపరుఁడు బ్రహ్మమయుఁడు విద్యాదేహుఁడు. బ్రహ్మచారి (పలనికుమారస్వామి బ్రహ్మచారి, సన్న్యాసి.) ద్వాదశనేత్రుఁడు స్కందుఁడు కుమారుఁడు బ్రహ్మతేజోమయుడు మూఁడుకన్నులవాఁడు (ఇందీయన శివుని కభిన్నుఁడుగనే స్ఫురించుచున్నాఁడు) బ్రహ్మరుద్రతేజోమయుఁడును. (కనుక పురాణములలోఁ చెప్పినట్లు బ్రహ్మకుమారుఁడు=సనత్కుమారుఁడు, రుద్రకుమారుఁడు = స్కందుఁడు). ఇందును ఈయన ఉపదేశక మూర్తియే. ధ్యానశ్లోకముమాత్ర మీపద్భిన్నముగ నున్నది.

"శక్తిహస్తం విరూపాక్షం శిఖివాహం షడాననం
దారుణం రిపురోగఘ్నం భావయే కుక్కుటధ్వజం"

ఈ శ్లోకమున నీయన వీరుఁడే. శక్తిహస్తుని శత్రువులను రోగములను నాశము చేయువానిని మూఁడు నేత్రముల వానిని నెమిలివాహనమువానిని ఆరుమొగములవానిని కోడి టెక్కెమువానిని దారుణుని ఈ శ్లోకము స్మరించుచున్నది.

---

* సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచ ఇతి గీతాప్రవచనమ్.

† అనుబంధము 'స్కందోపనిషత్' చూడుడు.

IX

స్కందోపాసన—హైరణ్యగర్భులు

ఈవిషయముల కన్నిటికి సమన్వయమెట్లు? పురాణములకు వైదికమంత్రములకు తంత్రగ్రంథములకు భావములందు పరమసామ్యము, నామములందు వైరుధ్యము స్పష్టముగా గోచరించుచున్నది.

అన్నియు నొకడే దేవతావిశేషమును వర్ణించుచున్నవి. ఆదేవత తేజోమయుఁడు. వీరుఁడు జ్ఞానమయుఁడు సృష్టికర్త పరమేశ్వరుని కుమారుఁడు. ఆయన సాధారణముగ రహస్యముగ నుండును (గుహ్యుడు హృద్గుహయందు నివసించును. శత్రూద్భవమునఁదు వారిని నాశన మొనర్చును. ఆయన గురువు, బ్రహ్మవిద్యోపదేష్ట.

త్రిమూర్తులలో బ్రహ్మ నుపాసించువా రాయన పుట్టుక నిట్లు వర్ణించిరి. బ్రహ్మ సృష్టికర్త. ఆయన భార్య వాణి. (నాదము) వాణి అనుచ్యమాన మైనపుడు రహస్యముగ నుండును. వాణి యొక్కటియు సప్తరూపముల సప్త ఛందస్సుల నున్నది. నాదము ఈ స్థితియం దుచ్యమానావస్థయం దున్నది. అనాహతనాదమునుండి యుద్భవించి స్వరరూపమును దాల్చియున్నది. సృష్టకర్త సృష్టికే వాణిని సేవింపఁగా మొదట మంత్రగ్రామ ముద్భవించెను. దానికే బృహస్పతి బ్రహ్మణస్పతి యను నామమున నేత. ఈ మంత్రములు సౌమ్యములు. వీనిమూలమున నగు కార్యమును సౌమ్యమే. శత్రుశక్తులు జడశక్తు లుద్భవించినపుఁడు అనఁగా తమస్సు రజస్సు ప్రకోపించినవుడు వానిని చంపుటకు సౌమ్యమంత్రములు చాలకపోయినవి. పటుతర మంత్రములు కావలసివచ్చినవి,

అపుడు సనత్కుమారుఁ డుద్భవించెను. ఆయన ఎప్పటి కప్పు డుద్భవించువాఁడు. కార్య మైనవెంటనే తొలఁగువాఁడు కావున ఇంద్రసూక్తమున 'అర్భకో న కుమారకః' అని యున్నదఁట. సనత్=ఎప్పుడును కుమారుఁడే. సనకః = శాశ్వతుఁడు, సనత్సుజాతుఁడు = ఎప్పుడును సుజాతుఁడు = చక్కగా పుట్టియుండువాడే. సనందనః = తోడు బుట్టిన కొడుకు=బృహస్పతితోఁ బుట్టినవాఁడు. ఈయనయే 'సుబ్రహ్మణ్యుఁడు'. శోభనాత్ = చక్కని బ్రహ్మణః = బ్రహ్మనుండి శబ్ద+బ్రహ్మనుండి యుత్పన్నుడు. 'బ్రహ్మగర్భుఁ' డనియే ఈయనను కోశకారుఁడు చెప్పియున్నాఁడు. ఈయన రోగములను (శరీరాశ్రితములు) మనస్సు నాశ్రయించు నాసురశక్తులను జ్ఞాననిరోధకము లగు శక్తులను నాశనముచేసి ఆధ్యాత్మికాధిదైవికాధిభూతములందు జీవిని రక్షించును.

X

స్కందోపాసన - వైష్ణవులు

విష్ణువు నుపాసించువారును ఈతత్త్వము నిట్లభివర్ణించియున్నారు. విష్ణువు లోకపాలకుడు. లక్ష్మిని పొందినంత సృష్టికర్త బ్రహ్మయు కాముఁడు జన్మించిరి. కాముఁడనఁగా విషయోపభోగమునకుఁ బ్రేరేపించువాఁడు. ఆయన రుద్రాగ్నిలో జ్ఞానమయాగ్నిలో గ్రాగిపోయి జగద్గురువగు శ్రీకృష్ణునియుదరమున జన్మించెను. చాతుర్వ్యూహ సిద్ధాంతమున నాప్రద్యుమ్నుఁడు బుద్ధి కధిదైవతము. తన్మూలకముగ నాచార్యత్వ మీయనకు సిద్ధించినది. మాయామయులైన శంబరాదుల గెల్చిన మహాజేత. మంత్రమార్గమున నీతత్త్వము వైష్ణవమతావలంబులచేత నృసింహరూపమున నుపాస్య మగుచున్నది.

XI

స్కందోపాసన - శైవులు

శివు నుపాసించువారి సంప్రదాయ మిట్లు. పరమేశ్వరుఁడు ఆకాశతనువు. దానిధర్మము నాదము. అనాహతనాదమే తార (ప్రణవము). జీవుల దేహములందు నాదము భైరవీరూపమున (కుండలినీ) మూలాధారమున నున్నది. శక్తిశక్తుల సంయోగమున నాకాశమున ప్రథమమున శబ్దముత్పన్న మయినది. దాని కధిపతి గణపతి. ఈ గణపతియే 'కవి' ఋషి, మంత్రద్రష్ట. వైదికుల భాషలో బృహస్పతి. ఈయన తరువాత వాయు వుత్పన్న మైనది. ఈయనయు శబ్దము చేయువాఁడే కావున రుద్రసూనులు మరుత్తులని కథ చెప్పినారు. తర్వాత తేజ స్సుద్భవించినది. ఇది యగ్ని సూర్యసోమాత్మకముగా ముల్లోకములందు భాసించినది. ఈ యగ్ని వాగింద్రియమునందు అస్త్రమంత్రాధిదేవతగా భాసించినది. కుమారస్వరూపము దాల్చినది. శరము లనఁగా నొకవిధమగు వేణువులు. వానితో బాణములు చేయుచున్నారు. ఆ బాణములందు నస్త్రాగ్నిని యోజించువారు, ప్రయోగించువారు. కనుక నీయన శరవణ(న)భవుఁడు. అగ్ని వేణువులం దుప్పతిల్లుట యెల్లరకు తెలిసినదే. ఆ యగ్ని వరుణరూపమునఁ బరిణమించెను. వరుణుఁడు జలాధిదైవతము. జలమునకు ధర్మము రుచి. రసము. రసస్వరూపమగు శబ్దము కావ్యము జనించినది. ఈ జనించుట ప్రచేతస్సు (వరుణుఁడు) కుమారుఁడగు వాల్మీకియందు. ఇదివరకు జ్ఞానరూపముగా భావించినది బృహస్పతి (గణపతి) రూపమున, కుమారరూపమున లోకమున విజ్ఞాన, అస్త్రమంత్రమయముగా లోకమున నుపదిష్టమై ఉపాస్యమైనది ఇవుడు

రసమయమగు కావ్యరూపమున నుపాస్యమైనది. ఈ కావ్యమే గంగ. ఈ గంగ యెందుఁ జేరును, రసమయుఁడగు వరుణునియందుఁ దక్క? తర్వాత నీ యగ్నిని భూలోకమునకు అంగిరసులు తెచ్చిరి. తమ తపశ్శక్తిచే అంగిరసులే ఆగ్నేయులగు దేవతలుకూడ నైనారు. అంగిరసుడు కొంతకాలము అగ్ని దేవతాధిపత్యము నెఱపినవాఁడు.

XII

స్కందోపాసన - యోగులు

అరుమొగములదేవర కుమారుఁ డనుట ప్రౌఢవాక్కు. కుండలినియం దుద్భవించిన శక్తి షట్చక్రములను భేదించి కొని రుద్రగ్రంధి అగ్ని, ఆజ్ఞాచక్రమునఁ జేరునప్పటికి విజ్ఞానము లభించినను తర్వాత దాని విలాసము అరు విధములనై కడ కది సహస్రారము చేరుచున్నదఁట. ఈ యారువిధముల యుద్గతికే అరుమొగముల దేవత అధినాథుఁడు. ఇట్లుగా యోగులచే నీ షణ్ముఖుఁ డుపాస్యుఁడైనాఁడు. కుండలిని సర్పగతికి వల్లి (తీగ) రూపమునకు సాటి కలదు.

XIII

స్కందోపాసన - శాక్తులు

పరమతత్త్వమును శక్తిగా దేవిగా నుపాసించువారు శాక్తులు ఈ తత్త్వమును గుర్తించియున్నారు. పరమేశ్వరి త్రిపురాదేవి. ఆమె లోకసృష్టిఁ గాను భువనేశ్వరీ తనువును దాల్చినది. భువనేశ్వరీ రూపము అనఁగా ఆకాశ తనుత్వమునకు సమానము. అందు అనాహతనాద రూపమున నీమె ప్రణవమయీ దేవీ. ఆమెనే తారాదేవిగా నుపాసించుచున్నారు. యుద్ధదేవతగా తరువాత పరిణమించిన దీమె. ఆమెను దుర్గా చండీత్యాది నామముల వ్యవహరింతురు. అస్త్రమంత్రమున కధిష్ఠానముగా చండీదేవిని గొలువవచ్చును. అప్పు డుపయోగించు నక్షరములు 'హూం, ఫట్,' అగ్నిమయముగా నేమంత్రము నుపాసింప దలంచినను 'స్వాహా' పదము నవక విది లేదు.

XIV

ఆచార్య స్కందుఁడు

ఈ స్కందదేవుఁడు తాల్చిన యుపదేశకావతారములు పెక్కులు. మనకు దెలిసి శైవసంప్రదాయములో కుమారిల భట్టు జ్ఞానసంబంధమూర్తి శ్రీరమణమహర్షి ముఖ్యావతారములు అని భక్తుల యభిప్రాయము.

అవతారములు దాల్చుమున్నె యీయన యితరులకు ఉపదేశమీయ నారంభించె నని యైతిహ్యములు కలవు. బ్రహ్మ యొకనాఁడు శివదర్శనార్థము కైలాసమున కేగఁగా అక్కడ ఆటలాడుకొనుచున్న కుమారుఁ డాయన సద్దగించి యర్హత తేవనెను. బ్రహ్మ హఠమున లోనికి పోనుంతఁగా కుమారుఁ డాయనను బట్టి చెఱలో బంధించెను. శివునికీ సంగతి తెలిసి కుమారుని కారణ మడుగఁగా 'ఓంకారార్థము తెలియనివానికి నీ దర్శనార్హత యేమి' టన్నారు. "నీకుఁ దెలియునా?" యన్నాఁడు శివుఁడు. 'ఓ' అన్నాఁడు సుపుత్రుఁడు. "చెప్పు" మన్నాఁడు శివుఁడు. 'అది గురుశిష్యపద్ధతిగా చెప్పవలసినదిగదా' యన్నా డబ్బాయి. 'అయినచో నేను శిష్యుఁడనైతిని' అని తండ్రి యనఁగా నేకాంతమునకుఁ దీసికొని పోయి "ఓంకారార్థము నీవేగదా" యన్నాఁడు కుమారుఁడు. తర్వాత బ్రహ్మకుఁగూడ క్రమముగా నుపదేశించినాఁడట. ఈ కథ స్వామిమలలో జరిగినది.

ఈ కథచేత కుమారుని జ్ఞానము ఎంత పరిరూఢమో తెలియుచున్నది. వాచకార్థముకన్న వాచ్యార్థము ముఖ్యమనియు, వాచ్యార్థముకంటె లక్ష్యార్థ మనియు అన్నిటికంటె వ్యంగ్యార్థము ఉత్తమ మని పరోక్షజ్ఞానముకంటె అపరోక్షము ప్రధానమని. కుమారు ననుభవ మాపరాకాష్ఠను బొందియుండెనని నిర్ణయము.

ఈ కథను గణపతి కవిగారు

"ఓంకారార్థ ముపాదిశో భగవతే వాణీమనోహారిణే తాతాయా ప్యుపదేష్టు ముద్యత మభూత్ కించిత్త్వదీయం ముఖం" అని చెప్పినారు.

ఏకం సత్, విప్రా బహుధా వదంతి.

नम स्तस्मै नम स्तस्मै नम स्तस्मै महात्मने ।
नामरूपं न यस्यैको योऽस्तित्वे नोपलभ्यते ॥

స్కందోపనిషత్

(యాజుషీ)

సహ నా వవ త్వితి శాంతిః

ఓం. అచ్యు తోస్మి మహాదేవ తవ కారుణ్యావేశతః
విజ్ఞానఘన ఏ వాస్మి. శివోస్మి కి మతఃపరం ?
న నిజం నిజవ ద్భాతి అంతఃకరణ జృంభణాత్,
అంతఃకరణనాశేన సంవిన్మాత్రస్థితో హరిః.
సంవిన్మాత్రస్థిత శ్చాహ మజోస్మి కి మతఃపరం
వ్యతిరిక్తం జడవ త్సర్వం స్వప్నవచ్చ వినశ్యతి
చిజ్జడానాం తు యో ద్రష్టా సోచ్యుతో జ్ఞానవిగ్రహః
స ఏవహి మహాదేవః స్స ఏవ హి మహాహరిః
స ఏవ జ్యోతిషాం జ్యోతిః స ఏవ పరమేశ్వరః
స ఏవ హి పర బ్రహ్మ, త ద్బ్రహ్మాహం న సంశయః
జీవ శ్శివః శివో జీవః స జీవః కేవల శ్శివః
తుషేణ బద్ధో వ్రీహిః స్యాత్ తుషాభావే తు తండులః
ఏవం బద్ధ స్తథా జీవః కర్మనాశే సదాశివః
పాశబద్ధ స్తథా జీవః పాశముక్త స్తదా శివః
శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుః విష్ణోశ్చ హృదయగ్ం శివః
యథాంతరం న పశ్యామి తదా మే స్వస్తి రాయుషి
యథాంతరం న భేదాః స్యుః శివకేశవయో స్తథా
దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవః సదాశివః
త్యజే దజ్ఞాన నిర్మాల్యం సోహంభావేన పూజయేత్
అభేదదర్శనం జ్ఞానం, ధ్యానం నిర్విషయం మనః
స్నానం మనోమలత్యాగ శ్శౌచ మింద్రియనిగ్రహః
బ్రహ్మామృతం పిబే ద్భైక్ష మాచరే ద్దేహరక్షణే
వసే దేకాంతికో భూత్వా చైకాంతే ద్వైతవర్జితే
ఇత్యేవ మాచరే ద్ధీమా న్స ఏవం ముక్తి మాప్నుయాత్
శ్రీమత్పరమధామ్నే స్వస్తి చిరాయు ష్యోం నమ ఇతి.
విరించినారాయణశంకరాత్మక
నృసింహ దేవేశ తవ ప్రసాదతః
అచింత్య మవ్యక్త మనంత మవ్యయం
దేవాత్మకం బ్రహ్మ నిజం విజానతే
తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః
దివీవ చక్షు రాతతం తద్విప్రా సోవిపన్యవో
జాగృవాంస స్సమింధతే విష్ణో ర్య త్పరమం పదం
ఇత్యేవ నిర్వాణానుశాసనం వేదానుశాసనమి త్యుపనిషత్

సహ నా వవ త్వితి శాంతిః

ఇతి స్కందోపనిష త్సమాప్తా

ఓం తత్సత్.

(యజుర్వేదము)

'సహ నా వవతు' అని శాంతి.

ఓం. ఓమహాదేవుడా నీ కారుణ్యావేశమున నచ్యుతుడనైతిని. విజ్ఞానఘనుడనే అయితిని. ఇఁక తర్వాత నేమున్నది. నిజము నిజమువలె అంతఃకరణము విజృంభణ చేత తోఁచదు. అది నాశనమైన జ్ఞానమాత్రముగా నున్న హరియే. నేనును సంవిన్మాత్రముగా నుండు వాఁడనే అజుఁడనే. తర్వాత నేమున్నది. ఇతరమంతయు జడము, స్వప్నమువలె నశించును. చిజ్జడముల జూచువాడు జ్ఞానవిగ్రహుఁడైన యచ్యుతుఁడు. ఆయనే మహాదేవుడు. ఆయనయే మహాహరి. జ్యోతిస్సులకు జ్యోతి. పరమేశ్వరుడు. పరబ్రహ్మము. ఆ పరబ్రహ్మమే నేను. సందేహము లేదు. జీవుఁడే శివుఁడు, శివుఁడే జీవుఁడు. కేవలజీవుఁడు శివుడే. పొట్టున్నప్పుడు ధ్యానము, పొట్టు లేకున్న బియ్యము. ఇట్లే బద్ధుడైన జీవుఁడు, కర్మ నాశన మైన శివుఁడు జీవుడు పాశబద్ధుడు. అపుడు శివుడు పాశముక్తుఁడు. విష్ణురూపుడైన శివునికి శివరూపుడైన విష్ణువునకు నమస్సు. శివుని హృదయము విష్ణువు, విష్ణు హృదయము శివుడు. వీరిలో నంతరము కనను గనుక నాకు స్వస్తి ఆయుస్సు కల్గునుగాక. వారిలో శివకేశవులలో భేదములు లేవు. అట్లే దేహము దేవాలయ మన్నారు. జీవుఁడు దేవుడైన సదాశివుడు. అజ్ఞాన నిర్మాల్యము విడువవలెను. సోహంభావముతో పూజింపవలెను అభేదమును జూచుటే జ్ఞానము. మనస్సు నిర్విషయమైన అదియే ధ్యానము. మనోమలత్యాగమే స్నానము. ఇంద్రియనిగ్రహమే శౌచము. వేదమను నమృతమే త్రాగవలెను. దేహరక్షణము కొఱకు భైక్ష మెత్తవలెను. రెండవ వస్తువు లేని ఏకాంతమున నేకాంతియై జీవించవలెను. ధీమంతు డిట్లు చేయవలెను. అప్పడే అతనికి ముక్తి అనగా పరమధామమున మంగళము చిరాయుస్సు. ఓం నమః బ్రహ్మవిష్ణుశివరూపా దేవేశ నృసింహా నీకరుణచే అచింత్య మక్త మనంత మవ్యయము దేవాత్మకము ఆత్మ బ్రహ్మము తెలియనగుచున్నది. అది విష్ణువు పరమపదము. విద్వాంసు లెప్పుడు కనుచున్నారు. ఆకాశమునందు చూచు కన్నువలె విస్తృతము. కర్మత్యాగులై విష్ణువుపరపదమున హెచ్చరిక యందుండి వృద్ధి నొందుచున్నారు. అని నిర్వాణాను శాసనము వేదానుశాసన మని యుపనిషత్తు.

'సహ నా వవ' తని శాంతి

ఇట్లు స్కందోపనిషత్తు ముగిసినది.

ఓం తత్సత్.

విష్ణుతిలకము

(పూర్వతో ఒనువృత్తము)

శ్రీ వేదాల తిరువేంగళాచార్యులుగారు

బ్రహ్మసృష్టి

ఓ కమలాసనుడా! ఇక నీ సృష్టినిగూర్చి చెప్పెదను వినుము. అనిరుద్ధుని యంశమున నుదయించిన పద్మనాభుఁడు, నారాయణు నంశమున గల్గిన గొప్పసముద్రమునందు పటచ్ఛదము (పాత్తిళ్లు) నందువలె పరుండియుండఁగా అతని బొడ్డునుండి గొప్పపద్మము వెలసెను. దానికి చుట్టును రేకులు వేయింటివరకు నున్నవి. దాని నడుమనుండి సూర్యచంద్రాగ్నులు మూవురు కలసి వెలుగుచున్నట్లు బంగారపు గ్రుడ్డొకటి దిక్కుల నన్నింటిని వెలుగొందఁ జేయుచుండెను. అది రెండుగా జీలి దాని మధ్యమున నాల్గుమొగములతోడ నీవు విశ్వేశ్వరుని యిచ్ఛవలన నుదయించితివి. నిన్నిట్లు సృజించిన వెంటనే పెద్దధ్యానమున నిలిచిపోతివి. నీ వట్లు ధ్యానించుచుండగా నీముందట మెఱపులగుంపు మెఱసెను. వాని నడుమ నొకపురుషుడు పచ్చనిబట్టతో నాల్గుజేతులతో రొమ్మున శ్రీవత్సకౌస్తుభములతో కిరీటాదుల నలంకరించుకొని యాయుదము లన్నియు దనను బరివేష్టించియుండగా గొప్పసిరితో వేదములను వైష్ణవాగమములను నుపదేశించి యదృశ్యు డయ్యెను. అంతటినుండి నీవు సృజించువాడవైతివి.

నాల్గుగుణములు

నీ కొకరహస్యము నెరిగింతును. సత్త్వము, రజస్సు, తమస్సు, దీనికి తరువాత ఆనందము ఈ నాల్గుగుణములును ఈ ప్రపంచపు వృద్ధికి—పెరుగుటకు, హ్రాసమునకు-తరుగుటకు కారణము లగును. ఈ వృద్ధిహ్రాసములకివియే కారణములు కాని మరొండు కావు. మొదటి మూడుగుణములనుండియు సంసార మేర్పడి జగము పెరుగును. అనందమను దానివలన, నీ పెరిగిన జగమంతయు దరిగిపోవును. నేను రజస్సుతో సృజింతును. సత్త్వముతోఁ బాలింతును. తమస్సుతో సంహరింతును. కనుక నీమూడును సంసారమును సమకూర్చు గుణములు. నాలవది యగు ఆనందముతో నీసంసారమును విడిపింతును. ఈనాల్గింటిలో మొదటిదానిని (సత్త్వము) అవలంబించి నడుమవి రెండును (రజస్తమస్సులను) విడువవలెను. నాలవదానిని బాగుగా పొందుటవలన నాకౌస్తుభరత్నములోఁ జేరును. నడుమవి రెండుగుణముల నవలంబించుచో నీలోకముననే దొరలుచుండును. కనుక నడుమవానిని జులుకన చేసి సత్త్వగుణమున నభివృద్ధి నొంది న న్నుపాసించుచో నాతో సమానమగు రూపము నొంది లోకమున గొప్పవారిచే నారాధింప బడును. నా యొక్క కౌస్తుభమణిశ్రేష్ఠములో జేరినవారికి సాయుజ్యమార్గము సమకూడును. అతనికి భగవానుని రూపము సంప్రాప్తించును. ఇతరు లందరు నితని సర్చింతురు. అది సారూప్యమార్గము. అందులోని విశేషములే "సాలోక్యము" అనియు, "సామీప్యము" అనియు చెప్పఁబడును. గుణత్రయము (సత్త్వరజః తమస్సులు) వలన జీవుఁడు బద్ధుఁ డగును. అవి తొలగినచో నా సంసారబంధమునుండి ముక్తు డగును. ఈసంసారరూపమైన ప్రకృతి సత్వాదిగుణములతో, విడివడకుండ పెనవేసుకొని యున్నది. ఈజీవుడు స్వభావతః నిర్గుణుడు. ఇతడు బ్రహ్మానందము నొందఁగల్గును. ఇఁక జగము స్వభావమన్నచో సత్త్వరజ స్తమస్సు లను మూడుగుణముల తొను నిండియున్నది. ఇట్టి ప్రకృతిచే బంధింపఁబడియుండు జీవుఁడు ఆయాకర్మల నాచరించుచుండును.

ప్రకృతిసన్తానము

అకర్మయే ప్రకృతిసన్తాన మనఁబడును. ఈకర్మ బలీయమై జీవుని మాటిమాటికి తాడువలె బంధించును. కర్మబంధముతో ఈజీవునకు జన్మసంతానము కల్గును. అందును మంచికర్మ యొనరించుచో దాని ఫలమును (సుఖమును) జీవు డనుభవించును. చెడ్డకర్మ నొనరించుచో నతడు దుఃఖము ననుభవించును. కావున నేమియు నొనరింపక ప్రకృతి సన్తానమును—అనఁగా 'కర్మను' ఛేదించి మోక్షముమీది కోరికతో తపస్సులను, ధ్యానములను, చేయుచు నన్ను సేవింపవలెను. ఓ బ్రహ్మ! 'పురుషుఁడు, ప్రకృతి' యనునవి రెండును నాయొక్క నిత్యములగు రెండురూపము లని తెలిసికొనుము. జీవుల కందరికిని నేనే దిక్కు.

తత్త్వసృష్టి

ప్రకృతి పురుషప్రేరితయై 'మహ'త్తను తత్త్వమును సృష్టించును. అది జీవుని మోహపెట్టునట్టి గుణములతో నుదయించినది. దానినుండి అహంకారములు ఏర్పడినవి. వైకారికము, తేజస్కము, భౌతికము, అని యవి మూడు.

వైకారికమను నహంకారము జ్ఞానేన్ద్రియములను (త్వక్కు, చక్షుస్సు, శ్రోత్రము, జిహ్వ, ఘ్రాణము) ఐదిందింటిని కల్గించెను. తేజసాహంకారమునుండి "వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థము" అను నైదు కర్మేన్ద్రియములు పుట్టెను. భౌతికాహంకారము శబ్దతన్మాత్రమును కల్గించెను. అది యాకాశమును సృజించెను. ఆకాశమునుండి స్పర్శతన్మాత్ర ముదయించెను. స్పర్శతన్మాత్రమునుండి వాయువు జనించెను. వాయువునుండి రూపతన్మాత్ర ముదయించెను. రూపతన్మాత్రమునుండి అగ్ని కల్గెను. అగ్నినుండి రసతన్మాత్ర ముదయించెను. రసతన్మాత్రమునుండి అప్పులు కల్గినవి. అప్పులనుండి గన్ధతన్మాత్రము జనించెను. గన్ధతన్మాత్రమునుండి పృథివి పుట్టినది. ఆకాశమునం దొక్క శబ్దముమాత్రమే గుణము. వాయువునందు శబ్దమును స్పర్శయును రెండు గుణములు. అగ్నికి శబ్దము, స్పర్శ, రూపము మూడును గుణములు. ఈ మూడును రసముతో గలసి అప్పులందుండును. ఈ శబ్దస్పర్శరూపరసములును, గంధమును కలిసి యైదును గుణములు. పృథివియం దుండును. ఈతత్త్వముల కలయికలోని యొక గొప్పదనమువలన ప్రజ లుదయించిరి. ఈభూతము లన్నియు (పృథివి, అప్పులు, అగ్ని, వాయువు, ఆకాశము అని యైదు) సరిగా కూడుకొనుచోటికి జీవుడు కొనిపోబడుచుండును.

రెండురకములుగా నున్న జ్ఞానము

ఓ బ్రహ్మదేవుడా! సత్త్వ మనియు, క్రియ యనియు జ్ఞానము రెండు రకములు. సత్త్వము క్రియచేత సిద్ధించును. ఆసిద్ధియు నంతటను వ్యాపించునదియే. క్రియ యనునది, 'యమ' మనియు, 'నియమ' మనియు రెండు రకములు. జీవు డీరెండు రకముల క్రియచేతను జ్ఞానము నొందును. ఆపొందబడునది సత్త్వమను జ్ఞానము. ఆ సత్త్వమనబడు జ్ఞానము పరబ్రహ్మమునకు కడుగూర్చునది యని తెలియుము. అందువలన బ్రహ్మ మెఱుకపడును. ఎట్లనఁగా ఆసత్త్వజ్ఞానము యమనియమముల సాయమున గ్రమముగా శర్మమును ఆనందమును నగు తేజస్సును గోచరించును. అదియే బ్రహ్మము.

బ్రహ్మలక్షణము

ఆ బ్రహ్మ మెట్టిదో తెలియుటకు దాని లక్షణమును దెల్పెదను వినుము, మనసును ఇతరవిషయములందు బోనీయక దీనియందే శ్రద్ధ యుంచుము.

ఎట్టి వికారమును లేక దివ్యమగు రూపముతో దనను దానే తెలుసుకొనుచు, నిరంజనమై ఎట్టిదోషమును లేక అపరిమితమై దేనిస్పర్శయును లేనిదై నిర్వికల్పకమై బ్రహ్మ ముండును. సుఖదుఃఖాదిద్వంద్వములు లేక క్షీణింపక శాన్తమై అస్తమయమే లేని సూర్యునితేజస్సువలె నుండి చిదానందరూపముతో నది విలసిల్లును. దానికి ఎట్టిబుద్ధియు లేదు. దేనితోడను దానిని బోల్చి తెలుసుకొనుటకు వీలు లేదు. సహజముగానే ఎట్టి మలసంపర్కమును లేక శుద్ధమై రాకపోకలు కలుగక 'యింత' యని మితి లేనిదై తరగలు లేని కడలివలె వికృతి లేక నిరామయముగా నుండును ఆతేజస్సునకే వాసుదేవుఁ డను పేరు. వానినుండియే సకలభూతములు నుదయించినవి. మోక్షమునందు గోరిక యున్నను, అప్రశస్తు లగువారు ఆతేజస్సును సేవింపఁజాలరు సరి కదా యూహింపను గూడ జాలరు. యోగు లెల్లపుడును ధ్యానించుచున్నను గోచరము కాదు. ధ్యానించుటకు వలనుపడక యుండును. ప్రధానమగు ప్రకృతికంటె వేఱుగా భోగ్య మగును. భోక్తలతో నెట్టిసంబంధమును కల్గియుండదు ఆతేజోరూపమైన వాసుదేవపరబ్రహ్మమునకు అంతటను, కనులు, తలలు, నోళులు, చెవులు, చేతులు, కాళులు నుండును. వెలుపలను లోపలనుగూడ దనంత దానే వ్యాపించుయుండును. గొప్ప ప్రకాశము కలిగి విలసిల్లు నాతేజము చాల గొప్పది. అది ఓంకారము, అక్షరము, వ్యక్తము, విచిత్రరూప మైనది. దానివలన శుభములు సమకూడును. దాని స్వరూపము మూలమంత్రమే. అది నిత్యము, అవ్యక్తము, దానికి పుట్టుక లేదు. చ్యుతియు లేదు. లోకములోని గొప్పవాని యన్నిటికన్నను గొప్పది. అట్లే చిన్నవాని యన్నిటికన్నను చిన్నది. మెత్తని వన్నింటికన్నను ఇంకను మిక్కలి మెత్తనిది. మోసపురూపేమియు లేనిది. జ్ఞానపుగడ్డ. మూర్తమును అమూర్తమునుగూడ అగునది యా పరబ్రహ్మము.

బ్రహ్మకు అంగము లున్న వని సమర్థించుట

అట్టి బ్రహ్మను పాంచరాత్రశాస్త్రమున నేర్పుగలవారు జ్ఞాననేత్రములతోఁ జూడగల్గుదురు. ఈ సమస్తజగత్తును సృజించిన యాబ్రహ్మమున కంతటను జేతు లున్న వనదగదా? అన్నిదేశకాలములందును, ఏ మియు తేడా లేకుండ ఈప్రపంచము నంతటను వ్యాపించునని యెరుగుదువుకదా! అట్టి బ్రహ్మమున కంతటను పాదము లున్న వనుటలో దోష మేమి? పైనను, క్రిందను, ప్రక్కలను గూడ ఈజగమును బ్రకాశింపఁజేయు నీపరబ్రహ్మమున కంతటను కన్ను లుండకమానునా? ఈప్రపంచములో పుట్టినదంతయు బ్రహ్మమున కెదుర నగుపడని దేదియు లేదు. అట్టిది అంతటను మొగములు కల దనుట యుక్తమేకదా! అన్ని జ్ఞానేన్ద్రియములకును శిరస్సే

ఆశ్రయ మగునట్లుగా చేతనాచేతనముల కన్నింటికిని పర బ్రహ్మమే ఆశ్రయము. కావున దాని కంతటను తలలున్న వందురు. దూర మందలిదైనను దగ్గరదైనను, ఏశబ్దమైనను ఆబ్రహ్మమునకు వినపడనిది లేదు, కనుక, ఆబ్రహ్మమున కంతటను జెవులున్న వనుటలో నయుక్త మేమియు లేదు. నిప్పు ఇనుపగుండుకన్న వేరైనను దీని నావరించి యుండి దీనికన్న (ఇనుపగుండుకన్న) వేరుగా నట్లే యగుపడునుకదా! అట్లే ఈబ్రహ్మమును వ్యక్తమగు జగత్తుకన్న భిన్న మైనను దీని నావరించియుండును. బైటనున్న బొమ్మ అద్దములోపల నగుపడునట్లు ఆ పరబ్రహ్మమునందే యీజగ మంతయు కనుపడుచుండును. కనుక ఆ బ్రహ్మమును "అవ్యక్తరూపము" అనదగును. ఈ పర బ్రహ్మమున కుండు జ్ఞానము, మనకువలె ఇంద్రియములకు లోపడి కలుగునది కాదు. అట్టి జ్ఞానము కల యితఁడు సర్వజ్ఞుడుకాక మ త్రేమగును. పుట్టుక లేదు. కనుక, అనాది యగును నశింపదు, కనుక అనన్తము, మొదలు-తుద లేనిది కనుక అమధ్యము, (నడుమయు లేనిది.) అంతటను వ్యాపించి యుండును గనుక "సత్" అని యందురు. ఎవరికిని ప్రత్యక్షముకాదు కనుక 'అసత్' అందురు. అతనిని సత్త్వ, రజ, స్తమో గుణములు. మూడునుగూడ బంధింపఁజాలవు. అయినను బంధింపఁ బడినట్లే యుండును. తామరాకులందు నీరు అంటక యున్నట్లుగా లోపల వెలుపలగూడ వ్యాపించి యీబ్రహ్మ మొక్కడే మహాజలరాశియందు నిలచియుండును. అది యెట్లుండు ననగా నీటిలో మునిగిన కడవకు లోపలను వెలుపలను నీ రున్న ట్లుండును. శ్రుతులు జీవాత్మపర మాత్మలు రెంటికిని ఐక్యమును బోధించుచున్నవి. దేహములు అనేకములుగా వేరువేరుగా నుండుటనుబట్టి జీవులు అనేకులుగా దోచుదురు. ఒక పట్టణమునందలి యనేక ద్వారములనుండి మనుజులు బయలుదేరి వచ్చుచుండునట్లుగా బ్రహ్మమునుండి జీవులు బయలువెడలుచుందురు. అదియే సృష్టి యని యందురు. పట్టణపు టనేక ద్వారములనుండి ఆ పట్టణములో నుండు వారు లోనికిఁ బోవునట్లు జీవు లనేక ముఖములుగా సందరును బ్రహ్మయందు ప్రవేశింతురు. అదియే సంహార మని యందురు. ఇన్ద్రియముల జయించిన మహానుభావులు, తమ యాత్మలోనను, కనుబొమల నడుమను, నాభిచక్రము పద్దను, కంఠబిలమునందును, నాలుకచివరను పరబ్రహ్మమును భావింతురు. ఆ భావనలో బ్రహ్మ మిట్లుండును— జ్యోతిర్మండలపునడుమను బంగారుకాన్తితో రెండు భుజములు కలిగి తన తేజస్సులరాశులతో నీలోకము నంతను వెలుంగజేయుచు వ్యాపించుచుండును.

జీవునకును జగత్తునకును నుండు చోటు

ఇట్లు పరబ్రహ్మమును ధ్యానించి ధ్యానించి యా బ్రహ్మము తేజస్సునందు లీన మయిపోదురు. అనఁగా బంగార మె ట్లగ్నిలోపల నంటియుండియు వేరుగా వెలుగొందునో అట్లే యీ మహానుభావులును పరబ్రహ్మ తేజములో లీనమైనను, కౌస్తుభమణి రూపములతో వేరుగా వెలయుదురు. ఆబ్రహ్మ తేజమునందు పిడుకవలె ఈ జగము శ్రీవత్సమురూపమున నుండును. జీవుతోడి కూడికవలన జగమునకు వృద్ధియు నెడబాటువలన క్షీణతయు నేర్పడును.

తత్వములు నిత్యములు

మహదాదు లగు తత్త్వము లన్నియు నిత్యములే, నశింపవు. వానికి వృద్ధియు క్షీణతయు నుండునేగాని పుట్టుకయు చావును లేదు. అవి యన్నియు జగమునందే యుండును. ఇది గోప్యమైన విషయమునుమా!

జగము జీవులకూడిక

శ్రీవత్సమును కౌస్తుభరత్నమును సూర్యచంద్రులవలె కలసియుండును. ప్రకృతియు శ్రీవత్స కౌస్తుభరత్నముల కలయికయందు వికసించి అవి యెడబడినపుడు సంకోచము నందును. వికాసము సృష్టికాలము. సంకోచము గొప్ప ప్రలయకాలము.

చిత్తప్రసాదనము

చిత్తము ప్రసన్న మగునపుడు జ్ఞాన ముదయించును. దానితీరును నుడివెదను. కర్మలను భగవానుని యారాధన రూపమున నొనరించుచో బాహ్యము లగు నుపరాగములు శాంతించి జ్ఞానము నిర్మల మైనది యుదయించును. యోగాంగములగు యమాదులచేత పరమాత్మ పర్యన్తము లయ మొందుట యోగము.

అవధూతమాత పిచ్చమ్మగారు

జనపనేని వేంకట్రాజు బి.ఏ.

అఖండజ్యోతి. సచ్చిదానందమయి. పరాశివశక్తి కపర రూపం. ఆంధ్రదేశంలో నూతనావతారమూర్తి, కృష్ణాజిల్లాలో గుడివాడతాలూకాలో కురుమద్దాలి గ్రామంలో గుంపులు గుంపులై ప్రజలు నిత్యము కొలిచి సేవించికొనే అవధూత మాత. "నీవు దేవాలయాల యినస్పెక్టరివి. బెజవాడ డివిజనులో పనిచేస్తావు కురుమద్దాలికి మూడుమైళ్ళు మాత్రం మంటాడగ్రామం. అక్కడివరకూ అనేకసారులు ప్రయాణం చేశానన్నావు. పిచ్చమగారినే ఎరుగవటయ్యా!" చిన్న ఉపన్యాసం యిచ్చా రొక పండితమహాశయుడు, 1945లో, ఏలూరు పట్టణంలో, ఒకానొక నాటి సాయంత్రం పార్కులో, నాతో యిష్టాగోష్ఠి మాటాడుతూ.

'అరే' అన్నాను. విస్తుపోయాను. ఆశ్చర్యపడ్డాను.... అంత గొప్ప వారా? పిచ్చమ్మగారా? నేనెరుగనే? పేరు కూడ వినలేదే. అన్నాను. అక్కడ గుమిగూడి కూర్చుండి ఖులాసాగా కబుర్లు చెప్పికొనే మిత్రబృందం అందరినీ వరుసగా చూస్తూ.

'ఆశ్చర్యపడకు. ఆంధ్రదేశంలో అవలిజిల్లా లన్నిటినీ ఆక్రమించింది పిచ్చమ్మగారి ప్రతిభ, ఉత్తరహిందూస్థానంలోనూ దక్షిణాదినీ కూడా యామె పేరు మ్రోగింది. తన జిల్లాలో చాలా తక్కువ. తన తాలూకాలో మరీ స్వల్పం, స్వగ్రామంలో పిచ్చమ్మగారి విలువ గ్రహించినవారు నిన్న మొన్నటివరకూ లేనేలేరు. పెఱటిలో మూలిక మందుకు రాదు గా డటయ్యా!' అంటూ నా ఆశ్చర్యభావాన్ని సమర్థించాడు సభలో మరొక మిత్రుడు.

"మన యేలూరు పట్టణంలోనే. రెండు మూడు వేదాంత సభల్లో దర్శన మిచ్చింది.... జా తేంవింటో తెలుసా? ఆది ఆంధ్రులు. బహు బీదకుటుంబ మట. అయితే నేం? ఛాందసాచారసంపన్నులైన బ్రాహ్మణులుకూడా ఆయోగినిని పాదపూజ చేస్తుంటారట. కులభేదతత్వాలు మరిచిపోతారట. పరమ శుద్ధాత్మురాలు. విజ్ఞానమూర్తిగా నేటికాలంలో వెలిగిపోతున్న యోగవిద్యారహస్యవేత్త మళయాళ స్వాముల వారంతటి మహనీయు లా తల్లిని వినయవిధేయ భావంతో సేవిస్తుంటారు. అనేకులు కళ్ళారా చూచారు." అని మరో క్రొత్తపత్రం తిరగవేశాడు మూడవమిత్రుడు, బ్రాహ్మణుడు.

'చాలా మహత్తుగల యోగి నటండీ. మీ బెజవాడకు డగ్గరేగా. బస్సులో వెళితే ప్రక్కబాటెడు. గంటలో పోవచ్చు. చూచి రండి, సాధ్యమైనంత తొందరలో అమూల్యమైన ఆ యమ్మ సచ్చరిత్రావిశేషాలు మాకుకూడా అందజెయ్యండి.' అని మరీమరీ ప్రాధేయపడ్డా డింకొక భక్తమిత్రుడు.

ఒకమాట కంటే ఒకటి చిత్రంగా ఉన్నది నాకు. పిచ్చమ్మగారి సంగతు లింకా వినా లనిపించింది. ముఖ్యంగా ఆమె మహత్తు లేంవిటో తెలిసికోవాలి. ఉత్సాహం మితిమీరింది. కోరిక వెల్లడించాను సభలో. అందరినీ అడిగాను. వివరాలు సరిగా తెలియవన్నారు ప్రతివారు. అనేక మహత్తులున్నాయట మాత్రం అవిడదగ్గర, అన్నారందరూ. ఉత్సాహం పాటులో పడ్డది నాకు. భ్రాంతి మాత్రం హృదయగోళమంతా క్రమ్మికొన్నది. త్వరలో కలిసికోవాలా తల్లిని. భావాలు జల్లుజల్లుగా వచ్చాయి మనోహృదయాల్లోకి. భావపరధ్యానంలో మిత్రుల యితర లోకాభిరామాయణ ప్రశంస లన్నిటిలోనూ మూకీభావంతో ఉన్నాను చాలసేపు. వారి పలుకులకూ ప్రశ్నలకూ ఏకాక్షరశబ్ద సమాధానాలు చెబుతూ సాయంకాలం అందరితోపాటు నేనూ లేచిపోయా నక్కడినుంచి.

మరునటిరోజునే బెజవాడ ప్రయాణం. అదృష్టవశాత్తూ అర్జంటు కాగిత మొకటున్నది మంటాడగ్రామానిది. మంటాడ పోయాం జవానూ నేనూ. పని పూర్తి చేసికొన్నాం. అక్కడినుంచి కురుమద్దాలి నడిచాం. ఆశ్రమం చేరికొన్నాం. ఆశ్రమ ప్రాకరద్వారంలో అడుగు పెట్టాం. ముందు నేను. వెనుక జవాను. ఆశ్రమావరణ పెద్దది. ముందుభాగంలో పూలతోట. వెనుకమూల ఆశ్రమభవనం యెడమవైపున చిన్నది. దానికి కుడిప్రక్క అవరణ ఖాళీ స్థలం. అక్కడ యిరువురు స్త్రీలు. నేలమీద యేమో పని చేస్తున్నారు. వాళ్ళప్రక్కన ఒక స్త్రీవ్యక్తి. చేతిలో కఱ్ఱ భూమిపైన ఆన్చి కఱ్ఱపైన వంగి నిలచింది. పనివాళ్ళవంక చూస్తూ. ఆమేనయ్యా పిచ్చమ్మగారు. జేగూరుగుడ్డ లవిగో అన్నాడు జవాను. అయిదునిమిషా లలాగే చూస్తూ నుంచున్నాం. ఇంతలో అవ్యక్తి లేచి నుంచున్నది. మావంకకు తిరిగింది. కనుబొమలపైన తర్జనీ ముఖచతురంగుళాలూ నిల్చి మావంక తేరి చూచింది....ఎవడవురా నువ్వు? ఎవడవు నువ్వు? బిగ్గరగా మాటాడింది. నడిచి వస్తున్నది నా వంకకు, చేతి గఱ్ఱ చిటుకు చిటుకున యెత్తి నేలమీద వేస్తూ. నేనూ నడిచిపోతున్నా నామె వంకకు నెమ్మదిగా. నా వెనుక జవాను. పదిగజాల దూరం ఆమెకూ నాకూ.... ఎవడవురా నువ్వు? ఎవడవు నువ్వు? అని ప్రశ్నించింది.

మళ్ళా....నమస్కరించాను. మీ దర్శనానికే వచ్చానమ్మా! అన్నాను మెల్లగా....దరిశినం! వారంరోజులు పదిరోజులు పడిగాపులు పడుంటేగాని పిచ్చోడిదరిశినం దైవాలక్కూడా లేదంటారు. ఇట్టి వచ్చావు. ఇట్టె సూశావు. ఎవడవురా నువ్వు? అంటూ చిన్నగా నవ్వింది. తల్లికి పిల్లలమీద దయమ్మా! అన్నాను....తల్లిదయే అవును. తల్లిదయే.... రా....రామరి....వచ్చేవుగా....రా....అంటూ తాను ఆశ్రమానికి త్రోవ తీసింది. వెనుక మేము. ఆశ్రమ ముఖసాల లోకి నడిచింది. అక్కడ చీడీమీద కూర్చున్న దొక ప్రక్క. మేము ఎదుట నుంచున్నాం....కూకోరా. అన్నది. మరొక ప్రక్క క్రింది చీడీమీద నేను కూర్చున్నాను. జవా నొక ప్రక్క నుంచున్నాడు. నన్నామె తేరి పాఱ జూచింది. నే నామె నవలోకించామ.

ఉన్నతమైన శరీరం. రమారమి 80 ఏండ్ల వృద్ధు. అజానబాహువులు. కటిస్థలంమీ దొక జేగుఱు లుంగీ. బోడితల. వక్షస్థలంపైన వల్లెవాటు. ముఖంలో మూర్తీభవించిన బ్రహ్మతేజస్సు. జగచ్ఛానకమైన కనుచూపులు. మోవిపైన ముసిముసి నవ్వులు. మిక్కలి గ్రామ్యభాష. కాని మృదుమధుర గంభీరం. తేటతెల్లం. ఆ నాలుక ఆమె గుండెలకు గుఱుతుబద్ధ. తల్లిదాపులో తనయునికి వలే ఉన్నది నాకా నిమిషంలో.

వీడినెలా గెరుగుదువురా? అన్నది అమ్మ.
అజ్ఞానులం అమ్మా! నిన్ననే తెలిసికొన్నాను.
ఋణంరా, ఋణం....ఏటి నీ సంగతి?
తల్లి యెరుగని దేంవిటమ్మా!
అవును. తల్లి కంతా తెలుసు....చిన్నపాపలవగ్గిర డబ్బుంచదురా అమ్మ.
సంసారులం గదా అమ్మా!
సారం దెలిసి సంసారం సెయ్యాలిరా.
జ్ఞానం లేదుగా అమ్మా!
అ అలు తరవాత కా కాల్కులురా.
ఎటూ త్రోవ తెలియటం లేదు తల్లీ!
రెండు మెట్లెక్కేవురా.

ఈ మాట నా కనలే అర్థంకాలేదు. ముందు గుమాస్తాను. అప్పటికి యినస్పెక్టరును. 1927లో సూర్యజపం నేర్చికొన్నాను. 1942లో వేదాంతోపదేశం స్వీకరించాను. అమ్మమాట నా నౌకరీకి చెందినదో దైవికమో ఆలోచిస్తున్నాను.

పెళ్ళాన్ని అమ్మా! అనాలిరా అన్నది అమ్మ.

ఈ మాటలు నన్ను చకితునిచేశాయి. అప్పటికే నాకు సంతానం బాగా ఉన్నారు. కామం తగ్గించికోవాలని ఉపదేశం గాబోలనుకొన్నాను.

నీ యింటోనే నీ వున్నావురా. పెళ్ళాన్ని గెల్లేకపోతే నువ్వు నువ్వట్రా? అన్నది మాత.

బాల్యం అమ్మా! తేటతెల్లంగా చెబితేగాని తెలియదు.
మళ్ళా కలసికొంటాం గాదట్రా?

ఈ మాట యేంవిటో. మళ్ళీ ఆలోచనలో పడ్డాను.

వల్లకాట్టో పదేళ్లు కాలిపోయాడురా. ఇసికి తిన్నాడురా.
కొండా బూంవీ నిండేలా గేడిశాడురా. అన్నది అమ్మ.

ఈ ఉపదేశం నాకేనా? పరికిస్తున్నాను.

పై సీడీమీద కూకోలేకపాయావంట్రా? అన్నది మళ్లా
తల్లిపాదాలు దగ్గరున్నానుగా అమ్మా!
అవునులే. నా తల సూడు. బోడిదాన్ని.
ఆ బోడి తలలో భావాలు మాకు తెలుస్తాయా అమ్మా?
తలుపు లేసుక్కూకో. ఇంటోనే తిరుగు.
ఏడు. అమ్మను సూత్తావులే. మళ్లా కలుసుకొంటాంగా?

ఈవిధంగా అరగంట మాటలాడింది మాత. కాలంమీరిన మూలాన జ్ఞాపకంలేదు సంభాషణంతా. కొన్ని మిడిమిడిగా అర్థమయాయి. కొన్ని అయోమయం. ఆలోచిస్తున్నాను. ఇంతలో; పొద్దుగూకిందయ్యా!' అన్నాడు జవాను.

అవునురా. ఇంకోసారి పొద్దుపొడుపుని రా అన్నదిఅమ్మ
అలాగే అమ్మా....లేచాను.
బెజవా డెల్తావా?
అవు నమ్మా!
దురగ దగ్గిరేగా నీకు....పో.

నేను లేచాను. నమస్కారం చేశాను మళ్ళా.

తిన్నగా యెల్లు బస్సు లున్నాయి. అదెక్కావంటే
తిన్నగా బెజవా డెల్తావు, పో. అన్నది.
చిత్తం అమ్మా! అన్నాను. రోడ్డు వైపుకు తిరిగాను.
పండట్టి కెళ్లా ఒకటి అన్నది అమ్మ.
మళ్ళా వెనుకకు తిరిగాను.

ఒకటో, రెండో. మిగల ముగ్గి తొక్క నల్లబడిన అరటిపండిచ్చింది. రెండు చేతులతోనూ స్వీకరించాను. నమస్కరించాను. సెల వమ్మా! అన్నాను; పో, అన్నది. నేను నడిచాను. వెనుక వచ్చాడు జవాను. రోడ్డు సమీపించాం. బస్సు వచ్చింది. ఎక్కాం. రెండు గంటల్లో బెజవాడ చేరికొన్నాం.

నన్ను సూడలేదు. పలకరించ లే దయ్యా! అని పది సారు లన్నాడు జవాను త్రోవలో.

ఆ నాటినుంచీ పిచ్చమ్మగారి ప్రశంస వచ్చిన చో టెన్నడూ విడువను. సాధ్యమయినన్ని వివరాలు తెలిసికొంటాను, వేడుకగా. ఆ సంగతులు చెప్పేవారి ననేక ప్రశ్నలతో విసిగిస్తుంటానేమో కూడాను. రైళ్ళలో ప్రయాణం చేస్తుండగానో, పల్లెటూరి భక్త సమావేశ సందర్భాలలోనో

కేవలం కురుమద్దాలి గ్రామంలోనో, పిచ్చమ్మగారి శిష్యులనో, పిచ్చమ్మగారి నెరిగిన వారినో, పిచ్చమ్మగారిని గూర్చి ముచ్చటించడం పరిపాటయి పోయింది నాకు. కాని కొలది వివరాలే లభించినయ్యి మాత్రం. విపరీత వైరాగ్యం కరోరోపవాసదీక్ష విస్తారరుద్రభూసంచారనివాసాలు గుర్తించి గుభరగభర లాడేకాలంనుంచే పిచ్చమ్మగారి విమర్శలు వచ్చేయి. అంతకు పూర్వం పిచ్చమ్మెవరికి కావాలి? అంటరాని ఆది ఆంధ్ర కులంలో జననం. ఊరు పేరు లేని బీద యిల్లు. విద్యాయోగ్యత లంటని నీరసకుటుంబం. పిచ్చమ్మ వివరాలు తెలిసికోవలసిన అవశ్యకత యేంవిటి ? ఎవరికి? ఎందుకు ? సూక్ష్మవివరాలేమీ దొరుకవు. స్వగ్రామస్థులు పరిసర ప్రాంతీయులు ఆప్త బంధువులు పిచ్చమ్మ పూర్వికులచేత కూలినాలి చేయించికొన్న దొరల కుటుంబాల వారు వెతుక్కుంటూ సందేహిస్తూ నిర్నిర్థీతంగా పలికే పల్చపల్చని పలుకులే యీ పవిత్రవ్యక్తి బాల్యచరిత్రాంశాలకు పట్టుగొమ్మలు. ఆ పలుకులే యిక్కడ రేఖామాత్రంగా రూపిస్తున్నాను.

పిచ్చమ్మగారిని దైవంగా నమ్మి ఆమె పూజకు వినియోగించే నిమిత్తం 1954 వ సంవత్సరంలో "శ్రీరామ అవధూత పూజావిధానం" అనే చిన్న పుస్తకం ప్రకాశింపజేశారు కొందరు భక్తులు. అందలి పీఠికలో, "ఇప్పటి 80 ఏండ్ల క్రిందట జనించి" అన్నవాక్యాన్నిబట్టి పిచ్చమ్మగారి జననం 1954 వ సంవత్సరానికి 80 ఏండ్ల పూర్వం అని గ్రాహ్యం. షుమారు 1870 నుండి 1872 సంవత్సరాల్లో జనించి ఉండాలి. ఇదే నిజం అయి ఉంటుందన్నారు గ్రామస్థు లనేకులు....'శ్రీరామ అవధూత' అనే పదం యిప్పు డర్థం కాదేమో పాఠకులకు, బాల్యంలో 'పిచ్చాం' దరిమిలా 'మూలరాముడు' పరిపక్వయోగ కాలంలో 'శ్రీరామావధూత' భక్తులందరూ పవిత్రప్రేమతో పూజించి కొనేప్పుడు 'అవధూతమాత' యివి పిచ్చమ్మగారి సార్థకనామాలు.

కురుమద్దాలిగ్రామం పిచ్చమ్మగారి జన్మస్థానం. వట్టి ముత్తాయి తండ్రి. వీరమ్మ కన్న తల్లి. పోతురాజు అగ్రసోదరుడు. మాలపల్లిలో పూరింట వీరి వాసం. అస్థి దొప్పెడు. కుటుంబపోషణకు చాలనిది. కూలికీ నాలికీ పొలాల్లో రెండు పూటలూ కాయకష్టంచేసి గంజి త్రాగేవాళ్ళు. తలిదండ్రులు దూబానులుకారు. పొదుపుగా జీవిస్తూ వీలయినన్ని డబ్బులు వెనుకవేసికొనేవాళ్ళు. తోటికూలివాళ్ళలో దొఅగానే కనుపించేవాళ్ళు. దొరికినది తినడం తృప్తి పడడం వీరినైజం....పాపం! వయసు ముదిరింది. పిల్లలు లేరు. అదే విచారం. వీరమ్మకు మరీని. తూరితూరికీ కన్నీరు కారిచేది. మూఢభక్తి. మూఢవిశ్వాసం చెట్లకు పుట్లకు మ్రొక్కేది. మాలపల్లిలో రామమందిరంలో సాష్టాంగ ప్రమాణాలు చేసేది పలుమారు. సుద్దులు భారత రామాయణ కథలు భక్తిశ్రద్ధలతో వినేది. భర్తకూడా రానురాను భార్యచేష్టల్లో పాల్గొనక తప్పేదికాదు ..నోములు ఫలించినాయి. అమాయకదంపతుల ప్రార్థన లాలించాడు రాముడు. ఒక కుమార్తెను కన్నది వీరమ్మ యెట్టకేలకు. ముదుసలిదంపతుల ఆనందాని కంతులేదు. అల్లారు ముద్దుగా పెంచికొంటున్నారు శిశువును.

పేరు పెట్టాలి పిల్లకు....తాత తండ్రుల పేరా? దైవాల పేరా?...తలిదండ్రులు చాలా తికమకలు పడ్డారు. అమ్మలక్క లనేక సలహా లిచ్చా రిరుగుపొరుగు వాళ్ళు. ఊహుఁ...నచ్చలేదు. ముఖ్యంగా తల్లికి. ముదికాలంలో లేకలేక కన్నబిడ్డ. ప్రాణప్రాయం. ఆ బిడ్డ బ్రతికి బాగుండాలి. అంతే ఆమెకు కావలిసింది. అందచందాలు కాదు. భాగ్యభోగ్యాలు కాదు. బ్రతికి బాగుండాలి. చాలు. ఏ పిచ్చిపేరైనా సరే. ఏ పిచ్చిదానిలాగా బ్రతికినా సరే. అయితే 'పిచ్చమ్మ' అనే పేరే పెడితేనో? భార్య మాట విన్నాడు ముత్తాయి. ఫకాళించి నవ్వుకొన్నాడు. కానీలే నీ పిచ్చి. నీ కెలా నచ్చితే అలాగే చేదాంలే అన్నాడు. భార్యా భర్త లైక్యభావంతో పేరు పెట్టేరు. పిచ్చమ్మ. పిచ్చాం.

నాటానూటా పెరుగుతున్నది పిచ్చాం. చింకిరి తల. చిరిగిన గుడ్డలు, చీందిడి ముక్కు. ఆటలూ పాటలూ పిచ్చిగా వుండేవి. 'పేరు సగం బలంవే యీరీ! పిచ్చమ్మ పిచ్చిదేనే అనేవాడు ముత్తాయి తేరిపార చూచినప్పుడల్లా మునిముసినవ్వులతో. ఖామందులూ అలాగే అనేవారు. చుట్టపక్కాలూ అంతే. అందరూ అంతే. పిచ్చమ్మ పిచ్చిది కాకపోతుందా ? అయినావరే. బ్రతికి బాగుంటే చాలు. పాపం! తల్లి ప్రేమ. అలాగే పెంచింది. అయిదారేండ్లు వచ్చాయి పిచ్చమ్మకు.

తోడి పిల్లలతో ఆటలాడుతూ ఆడుతూ ఎవరో అడ్డినట్టుగా ఆగిపోయేది పిచ్చమ్మ. పాట పాడుతూ పాడుతూ గొంతు పట్టికొన్నట్టుగా నట్టుకొట్టేది. ఆనందంగా అల్లరి చేస్తూ చేస్తూ హఠాత్తుగా యేడ్చేది. ఎవ్వరూ లేనీ మూలమూలల యెన్నోసారు లేకాంతంగా కనబడేది. ఏఁవిటో ఆలోచిస్తూ కూచోడం యెందరో చూచారు. ఎప్పటి కప్పుడు తలిదండ్రు లడిగేవారు కారణం యేఁవిటని. నా తలలో ఏటో ఓరే. ఏటో సంగీతం అమ్మా! గుండెల్లో ఎవరో గొడవ సేత్తుంటారయ్యా! అని పలుమారు సమాధానం చెప్పేది. పిచ్చమ్మ. ఏంవి టీ పిచ్చిగోల? పిచ్చిదే నట్టా యిది. పిచ్చమ్మ పిచ్చిది. పిచ్చిది పిచ్చమ్మ. కురుమద్దాలిగ్రామం అంతా యీ నామం సార్థకనామం అయిపోయింది. అయితే

మానెలే. బ్రతికి బాగుంటే చాలు పిచ్చమ్మ. కన్నతల్లి కాపాడికొంటున్నది పిచ్చమ్మను.

పిచ్చమ్మకు పది పన్రెండేండ్ల వయసు వచ్చింది. నా అమ్మకు పెండ్లీడు వస్తున్నది. మనం ఉండగానే పెండ్లి చెయ్యాలి. ఒకయింటిది కావాలి. అల్లుడూ కూతురూ కాపురం చేస్తుంటే కమ్మగా చూడాలి పెళ్ళి చెయ్యాలి బేగే. తల్లి అరాటం మితిమీరి పోతున్నది. పిచ్చిదాన్నెవడు పెళ్ళాడతాడు? అయినా తప్పదు. తల్లి ముచ్చట పడుతున్నది. తీర్చాలి. ముత్తాయి సంబంధం కుదిర్చా డొకటి. బాల్యంలోనే పెండ్లి చేశారు పిచ్చమ్మకు. కలిగినంత మట్టుకు సారెచీర లిచ్చారు. కాపురానికి పంపించారు. భర్త పేరేంవిటో గుణశీలా లెలాటివో వివరాలు తెలియవు అత్తవారి యింటి పెరు నీలంవారు. అని మాత్రం తెలుస్తుంది. గుడవాడ తాలూకా. తుమ్మలపల్లి గ్రామం. పిచ్చమ్మ కొక మరిది. ఉమ్మడి కాపురం. చిన్న తాటాకుల యిల్లు. కొన్ని పశువు లుండేయి. కొద్దిగా భూమి ఉండేదేమో. మరది పెండ్లయింది. తోడికోడలు కాపురానికి వచ్చింది. తనకంటే చిన్నది. వంటయింటి పని వానికి. పశువులకాపు పొలంపని పిచ్చమ్మకు. భాగాలు వేసింది పిచ్చమ్మ. తగవులేదు. తాపంలేదు తోడికోడళ్లకు. చల్లగా నడిచిపోతున్నది కాపురం.

గోవుల కాపరి పిచ్చమ్మ. గోవుల తిండి. గోవుల శృంగారం. గోవుల సౌఖ్యం. ఇదే పిచ్చమ్మ శ్రద్ధ. ఇదే పని. మూతులుపట్టి ముద్దాడేది. పొదుగుల వంక తిరిగి పూజించేది. ముఖాలకు పసుపు కుంకుమలు పూసి ఆ రేణువులు తన ముఖానికి శరీరానికి రాచికొనేది పాలు పితికేది. గోవత్సాలను కుడువబెట్టి కూర్చుండి ఆనందించేది చూస్తూ, గోగణంతోకూడా రోజంతా పొలాలు పచ్చిక బయళ్ళూ తిరిగేది. చేతిలో కఱ్ఱ. అది యెప్పుడూ నేల మీదనో, భుజంమీదనో. ఎన్నడూ గోవులమీద పడలేదు. పచ్చిక మేసే గోవులకు ప్రక్కనే పండికొనేది. కొంతసేపు కూర్చునేది. గోవుల వెనుక నడుస్తూ నడుస్తూ తన కడుపు పట్టికొని కన్నులు మూసుకొనేది. ఏంవిటో నాదాలు. అనేకం, తలలో, బ్రహ్మరంధ్రంవద్ద అనేకరకాలు. ఎంతో చిత్రం. వినాలి. భయం, ఆనందం, సుఖం. అడుగడుగునా యీ నాదాలు వినిపించేవి. నడుస్తూగాని కూర్చుండిగాని పండకొనిగాని ఆ నాదా లాలకిస్తుండేది ఆలోకనలో అవళింతలు. వాటితో మైకం, మైకంలో మైమరుపు, దానిలో అచేతన స్థితి. ఎక్కడున్న దక్కడే నిలవడం. ఇంతలో సాయంకాలం. గోవులు తమంతట తామే ఇంటికి పోవడం. భార్యను వెతుక్కొంటూ భర్త రావడం. ఇంటికి తోల్కొని పోవడం. రమారమి నిత్యకృత్యం అయిపోయిందిది....ఏంవి టీ నాదాలు! ఒకటా? రెండా? పది.

అనతికాలంలోనే పిచ్చమ్మ కాడుపిల్ల కలిగింది. అబ్బ! ఎంత ప్రసవవేదన! నరకం చూచింది....బిడ్డ, కన్నబిడ్డ. ముద్దుగా ఉండేది. చాలా సంతోషం...ప్రసవవేదన మాత్రం మరుపురాదు బాబూ! బిడ్డలైతే ఆనందమే. కాని ప్రసవ వేదన యెవరు పడతారు? అంత కష్టం యెందుకు పడాలి? బిడ్డల నెందుకు కనాలి? అడుసు ద్రొక్కనేల? కాలు గడుగనేల?...ఇక వద్దు స్వామీ! బిడ్డలు. ఈ బిడ్డ చాలు...బిడ్డ కలిగిన తదుపరి పిచ్చమ్మ భావా లిలా మారేయి. అసహ్యం. ఉదాసీనత. భయం...ఛీ ఛీ. ఏంటీ సంసారం! భార్యా భర్త లేటి? ఎందు కీ కామాలు క్రీడలు యిలాసాలు. మొదట్లో కించెత్తు సుఖమేగాని మిగతా కాలం అంతా కష్టంగదా. అయితే ఎందుకు సాగనివ్వాలి వాటిని? కాని, వయసులో వున్న భర్త, అనుభవంవల్ల తనకైతే సంగమం చాలా భయం. వికారం. భర్త నెలా గాపేది! తనపై నతని కెందు కంత మోహం? తన కంత స్ఫురద్రూపం యెందు కిచ్చాడు రాముడు? భర్త నాపడం యెలా? వద్దని బ్రతిమాలేది. మూర్ఛించినప్పుడు మొఅటుగా మాట్లాడేది. ప్రశాంత సమయాల్లో చేతనైన చిన్న మాటల్లో సంసారవైరాగ్యం చల్లగా ఉపన్యసించేది. భర్త ఉద్రేకం మీరినప్పు డేడ్చేది. జలజలా కన్నీరు కార్చేది. అయినా అప్పు డప్పుడు తప్పేదికాదు. ఏటి అన్యాయం! ఈ బా దెలా తప్పుద్ది? ఇ ల్లిడిసి పారిపోతే? నచ్చిపోతే బాగుండేదేమో? అమ్మయ్యో! పసిపాప. బిడ్డ నెవరు పెంచుతారు? అదికాదు త్రోవ. అసలు భర్తగారే లేకపోతే? అదెలా సాద్దిం? అగ్గిసాచ్చిగా పెళ్ళాడిన భర్త నిడవటం యెలా? తా నిడిసినా అత డిడవొద్దు? కులపెద్ద తప్పెత్తాడుగా? అయితే ఎలా?....భగవంతుడే ఈ చిక్కు తీర్చాడు. భర్తకు నూకలు సరిపోయినయ్యి. పాపం! యౌవనకాలం—పంచమదశ పొందేడు. ఇలా జరిగిందేటి? తన పాపంవా? అతని కాయువు లేదా? రాంవుడు తన వాక్కు తద్దిం సేశాడా?....ఏడాలా? నవ్వాలా? సామీ! రాంవసెంద్రా! ఎందు కిలా సేశావు? నీ అకరి అలోసినేటి?...పిచ్చమ్మ పరిపరివిధాల యోచించేది. ఆ యోచనలో మైకం. ఆ మైకంలో మైమరుపు... పాపం! చివరకు కురుమద్దాలి తిరిగి వచ్చింది. తోటివా ళ్ళొక నిట్టాటిపాక వేసియిచ్చారు. దానిలో బిడ్డతో యేకాంతవాసం చేస్తున్నది. తోటి కోడలితో ఆస్తిపాస్తులు పంచికోలేదు. అడుగనైనా లేదు. కట్టుబట్టలతోనూ బిడ్డతోనూ వచ్చింది స్వగ్రామం.

కాయకష్టంచేసి తననూ బిడ్డనూ కాపాడుతున్న భర్త విడిచిపోయాడు. పాపం! చిన్నబిడ్డ. దిక్కుమాలిన

పయింది. పోషించే వెలాగ? ఆ పిల్ల ముద్దు ముచ్చట లెలా తీరేది? త్రోవ లేనేలేదా? కాదు...వున్నది. స్థిర సంకల్పం చేసికొన్నది పిచ్చమ్మ. తా నుండగా పిల్లకు లోటురాదు. తనది నిండుయౌవనం. బలిష్ఠమైన శరీరం. పొలంపనులన్నిటిలోనూ ఆరితేరింది తను. కూలినాలి చెయ్యాలి. కష్టపడాలి. పిల్లను పోషించాలి. ఏమైనా బిడ్డకు ముట్టజెప్పాలి...ఈ దృఢసంకల్పంతో పిచ్చమ్మ పనులు చెయ్యడం ప్రారంభించింది. కోతల్లోనూ ఊడు పుల్లోనూ కట్టివేతల్లోనూ కలుపుతీతల్లోనూ పిచ్చమ్మది ముందంజ. మేరలేని పట్టుదల. అంతులేని ఓర్పు. తగిన యుక్తి శక్తులు. బలిష్ఠమైన శరీరం. నిశ్చలమై నిజాయితీ గల యజమాని విశ్వాసం. పిచ్చమ్మ పనులు విస్మయాక రాలు. నలుగురు పనిచేసేది ఒక్కతే. ఉదయంనుంచి సాయంకాలంవరకూ వంచిన నడుం ఎత్తేదికాదు. దొర లిచ్చిన బత్తెపు నూకలేగాని పదిరూక లొకరివి పడిపోయి తనకు కనుపించినా ముట్టేదికాదు. పెన్నిధానాలవద్ద పిచ్చమ్మ కాపుంటే యెవరి గుండెలకూ కలతలేదు. పిచ్చమ్మ పనికి తర్జుమాలేదు. హెచ్చరిక అవసరం లేదు. అదలాయింపుకు తావులేదు. అనతికాలంలో అందరిదొరల ఆదరాభిమానాలకూ గురైంది. ఒక్క చిత్రం. తన జీత బత్యాలు ధాన్యరూపంలోనే తీసికొనేది. నాణె రూపంలో కానీ—డబ్బు ముట్టలేదు. పాపపు డబ్బు. సేత్తో ముట్టుకో రాదు. పొట్టకు ధాన్నం సాలు. ఏంవితెచ్చికోటానికన్నా దాన్నిం పనికిరాకపోదు. అనేది. ఈ నియమం యెన్నడూ విడువలేదు పిచ్చమ్మ. ఏ ఘడియలోనూ రామనామ స్మరణ విడువలేదు...పిచ్చమ్మ పనికితగ్గ ప్రతిపలం వచ్చేది. తాము తినడం, తోడి బీదలకు పెట్టడం. మిగిలితే తన కుమార్తె పెండ్లినాటికి దాచటం. దాపరికం తన అన్న పోతురాజువద్ద. అనాటి కీతడు కొంత తెలివితేటలు గల వాడు. మాటకారి, లౌకికం తెలిసినవారిలో తల త్రిప్పు కొంటున్నాడు. అన్న, తన సొమ్ము దాస్తాడు. అన్యాయం సెయ్యడు. విశ్వసించింది.

కుమార్తె పెండ్లి చేసింది. అత్తవారింటికి పంపింది. వారిద్దరూ కాపురం చేసికొంటున్నారు. తాను మాత్రం ఏకాంతంగా కురుమద్దాలిలో కాపురం. తన భర్త లేడు. ఏకైక పుత్రి జీవితేశ్వర సమాగమం చెందింది. చుట్ట పక్కాలు వేరెవ్వరూ లేరు. ఉన్నవారు రారు. ఏమీ తోచదు. ఉబుసుపోదు. ఏదో బెంగ, ఏదో కలత. సీరామ సెంద్రా! ఏటీ పరితాపం? ఏటీ నమ్మందం? తనకు శాంతి కావాలి. రామనామస్మరణలో తన విచారం కష్టం మరిచిపోవాలి. పిచ్చమ్మ యెప్పుడుచూచినా స్మరణలో ఉండేది. కుమార్తె అత్తింటికి పోయింది. కూలిపను లెక్కువెందుకు? ఎవరికోసం హెచ్చు సంపాదన? అల్లుడు మంచివాడు. కుమార్తెను అణిముత్తెంలా ఆప రిస్తున్నాడు. తన సంపాదన వే రవుసరం లేదు వాళ్ళకి. తన పొట్ట పోసికొంటే చాలు తాను స్వల్పంగా పనిచేస్తే చాలు. అయితే మిగతకాలం అంతా తనదే. రామనామం యెంతైనా చేసికోవచ్చు. అవకాశం ఘడియకూడా పోనీ లేదు పిచ్చమ్మ.

తన కింకెవరూ తినేవారు లేరు. కూతురు, అల్లుడు, ఇంతే. తాను లోగడ కూడబెట్టికొన్న కష్టార్జితం తనకు గాదు. కూతురికి. తల్లిపేరట కుమార్తెకా ధనం వుండాలి. తన డబ్బు అన్న పోతురాజువద్ద ఉన్నది. ఇంకా అతని దగ్గ రెందుకు? కుమార్తెకిచ్చివేయడం మంచిది. అన్న గారి నడిగింది పిచ్చమ్మ. అన్న, ఎంతచేశాడు! కర్చై పోయిందన్నాడు. డబ్బు యివ్వలే నన్నాడు. క్షమాపణ కోరేడు చెల్లెలిని. ఛీఛీ. ఎంత బాధ! చిరతర కష్టార్జితం. కాలిపోయింది. అన్న శీలం అసహ్యకరం! స్త్రీ విత్తం. విధవా విత్తం. అపహరించాడు. లేవన్నాడు. నిజంగా లేకనా? కాదు కాదు. ఇది రాక్షసం...కాని చేసే దేంవిటీ? క్షమించమంటున్నాడు తిడితే లాభం? ఉచ్చుకెక్కిస్తే ఫలం? విచారిస్తే డబ్బు తిరిగి రాదుగా?...కన్న కూతు రికి గ్రుడ్డిగవ్వ యివ్వలేకపోయింది. అంతా దెప్పిపోశారు. అంతా దైవికం. లోకంలో ఎవరికి సాయం సెయ్యగలో ళ్లెవరు? ఎవరి కెవరు? భగమంతుడె పెపంచంలో జీవు లందరికీ పెబువు. రచ్చకుడు...తన కుమార్తె, ఎవరిచ్చారు దాన్ని? భగమంతుడే. దాని మంచిచెడ్డలు చూచికొనే వాడు భగవంతుడే. ఈశ్వరేచ్ఛ కెదు రెవరు? ఊరికొన్నది పిచ్చమ్మ.

కాపురం చేసికొంటున్న రెండు మూడేళ్ళలోనే కాలి పోయింది కుమార్తె సౌభాగ్యం. అల్లు డకస్మాత్తుగా చని పోయాడు. భగవదిచ్ఛ. ఇదేం సొదా? ఈ పడుసు జీవనం యెలా కావాలో? గోలుగోలున యేడ్చింది కూతురు. కన్న తల్లి కడుపు కటకట లాడింది. భర్త లేని అత్తింట యెలా గుంటుంది కూతురు? ఎందుకు? తనతోనే వుంటుంది. తనతోటిపాటే త్రాగుతుంది కలో గంజో. కుమార్తెను తన యింటికి తీసికొని వచ్చింది పిచ్చమ్మ...పాపం! నిండు జవ్వని బొట్టు పోయింది. రూపు చెడింది. పాముకు గడి చిన న్నేళ్ళు గడపాలి. ఐహికవాంఛలు తీరలేదు. ఎలాగ? తల్లితోపాటు దౌర్భాగ్యం అనుభవించగలదా? ఎన్నాళ్లు? కాదు కాదు. 'పెళ్ళి చెయ్యాలి మళ్ళీ. మరొక మగణ్ణి వెతికాడు మేనమామ, పోతురాజు. పెండ్లి ప్రయత్నాలు చెయ్యమన్నాడు చెల్లెలిని. ససేమిరా సహించలేదు పిచ్చమ్మకు. ఈ యెత్తు లన్నీ యెరం. అనరం. మానండి.


అన్నది పిచ్చమ్మ. కన్నతల్లివి. బిడ్డ శుభకార్యం. అవాచ్యా లాడకు. పెండ్లి తప్పదు. ముహూర్తం ఫలానానాడు. కపిలేశ్వరపురం అత్తవారు. కుఱ్ఱవాడు చూపఱి కలవాడు. నవయౌవనుడు. పిల్ల సుఖపడుతుంది. కాదనకు. అన్న ప్రతిపాదించాడు, పట్టుబట్టాడు. ప్రయత్నాలన్నీ చేశాడు. ప్రతిఘటింపలేక పోయింది పిచ్చమ్మ. భగవదిచ్ఛ. పునర్వివాహం జరిగింది కూమార్తెకు.

కాపురా లన్నీ కంటకమయం గాదు. అన్నీ ఆనందపూరితంగాదు. ఆకొన చూచేవి కొన్ని, ఈచివర చూచేవి కొన్ని. మధ్యరకం మాత్ర మపారం. పిచ్చమ్మ కూతురి పునర్వివాహం కేవలం కంటకమయం అయిపోయింది భార్యాభర్తలకు పొత్తు లేదు. పొందు లేదు ఆనందం లేదు. అంతా కన్నీటి మడుగు. నిరంతరం పోట్లాడేవాడు భర్త. కారుకూతలు కూసేవాడు. చితక దన్నేవాడు, మాటిమాటికీ. ఆ యింట్లో ఇతర సభ్యుల కింకేం గౌరవం? కట్టికొన్న భర్త కావంటే అత్తింట స్త్రీ మరెవ్వరి కండ్ల కింపు? దినదిన గండం. భూలోకనరకం అమ్మాయి కా యిల్లు, నిలువ లేకపోయింది. నీళ్ళధార విడిచింది కాపురానికి. బ్రతుకు జీవుడా అన్నది. ఆకస్మాత్తుగా అమ్మవద్దకు వచ్చింది...వివాహం అయింది. ఎదవలా గుండగూడదు పిల్ల. పతి విడిచిన పిల్లకి దురుగతి. పరిత్తితు లెలాగున్నా పసుపు కుంకాలున్న పడితికి బర్తిల్లే నివాస యోగ్గిం. అమ్మ యిల్లు అదమాదమం, అనర్థకం, అనాశారం, అపనిందల కాలవాలం. న్యాయ మెరిగిన తల్లి, కుమార్తెకు బోధించింది. యకోవా మృత్యుర్వా భర్త యింటనే. భావం చెప్పింది ప్రశాంతంగా. తన యింట నుండడం తగ దన్నది. తాను సహించ నన్నది. కుమార్తె గుండె గుభేలుమన్నది. అక్కడ నరకం. అక్కడికి మళ్ళా పోతే ఆత్మహత్య మాత్రమే గతి. తిరిగిరాదు. కన్నీటితో చెప్పింది కన్న కూతురు. నుయ్యి, లేకపోతే గొయ్యి. అక్కడ నేను జీవించలే నమ్మా! అన్నది. పిచ్చమ్మ ముఖంమీద చిరునవ్వు మొలకలెత్తింది. సావధానంగా మాట్లాడింది. రాంవుడు దయ తల్లీ! నీ జీవితం నీసేత లేదు. అడి దయ. అడి యిచ్ఛ. మరణం తప్ప దెవరికీ. నూతిలో పడ్డా గంగాభాగిత్తమ్మని తలుసుకుంటా పడాలి. నారాయణుడిని సారిత్తూ దిగాలి. భగవంతుడి పేరితో సేసిన పని పెతీదీ పయిత్తరం. సిన్నా! భయపడకు. ఎల్లు అన్నది గంభీరంగా. గిఱ్ఱున తిరిగింది కుమార్తె. గంగా భాగీరధీ! నారాయణా! తదేక స్మరణ మొదలుపెట్టింది. చఱచఱా నడిచింది. కపిలేశ్వరపురం గంటలో చేరింది. ఇంట ప్రవేశించింది. భర్త ఇంట లేడు. నిర్జనంగా వున్నది ఇల్లు. పెఱటిలో బావి. బావిగోడ ఎక్కింది. కాళ్ళు కట్టికొన్నది. గభాలున దూకింది కూపంలో. శవం పైకి తేలింది కొద్దిసేపట్లో. అన్నన్నా! ఎంత దుర్ఘటన! ఎంత సాహసం! సాహసం...ఎవరిది? బిడ్డదా? తల్లిదా? బిడ్డను నూతిలో పడుమనే తల్లు లుంటారా? పిశాచమా? తనయకు చావు తప్పదని ముందే యెరుగునా? అందుకే ఆ నిశ్చయ వాక్కులా? చచ్చే బిడ్డకు సన్మార్గమైనా బోధించిందా తల్లి? ముక్తిమార్గం చూపించిందా?

రామరామ! ఏం కర్మం యిది! పిచ్చమ్మ కుటుంబానికి యింత పీడ పట్టికొన్నదే? భర్త పోయాడు, ఆస్తి క్షీణించింది, అల్లుడు గతించాడు, ఏకైక పుత్రికకూడా తుద కెగిరిపోయింది. కష్టాలన్నీ కట్టగట్టికొని వస్తున్నాయి అన్న దొక ముదుసలి అవ్వ. రామ భక్తురాలు కదూ? పాదాలు పట్టిన భక్తురాలి నిలా పాలిస్తున్నారు రాములవా రన్నా డొక మాటకారి వ్యంగంగా. భగవంతుని చేష్ట లిలాగే ఉంటాయి. ఆప్తులైన భక్తుల సంసారాల్లో అటమటలు రేగిస్తుంటాడు అన్నాడు ఒక తంబురాదాసు. సత్యం, పరమేశ్వరుడు పట్టుపట్టి చేస్తున్నా డిదంతా. బంధనాలు తెగిపోతున్నాయి పిచ్చమ్మకు అని రహస్యం చెప్పా డొక వేదాంతి.

పిచ్చమ్మ మాత్రం నేడు నిజంగా పిచ్చిదేమో. ఇంతలో ధారాపాతంగా కన్నీరు, ఇంతలో నవ్వు, ఇంతలో దీర్ఘాలోచన, ఇంతలో మైమరుపు, ఇంతలో వెఱ్ఱిచూపులు, ఇంతలో బోరున యేడ్పు. తిండి లేదు. నిద్ర లేదు. మంచినీళ్ళు మాత్రం మాటిమాటికి త్రాగేది. మాటలాడదు. కదులదు, మెదలదు. పదిరోజులు పొయ్యిమీదకి కుండ ఎక్కలేదు. పొయ్యి మండ లేదు. మందు మ్రింగిన కోతి, మత్తెక్కిన తుమ్మెద, మతిలేని మూగ. చూపఱుల కిదొక విచిత్ర దృశ్యం.

పదకొండవ రోజు పిచ్చమ్మ లేచింది. తన యింట్లో ఓందెలు తెచ్చింది. గుమ్మం ముందునుంచి పోయే కోటమ్మ కిచ్చింది. పొమ్మని సంజ్ఞచేసింది. ఆమె పోయింది. చెంబులు తెచ్చింది మళ్ళా. ఇద్దరు బైరాగుల చేతుల్లో పెట్టింది. పొమ్మని చెయ్యి ఊపింది. చీఱలు రవికెలు మూట మోసుకు వచ్చింది. దూరాన్న నుంచున్న బిచ్చగాండ్రవద్దకు నడిచివెళ్ళింది. వాళ్ళ చేతుల్లో పెట్టింది. తిరిగివచ్చింది. చెవి తమ్మెంట్లు మెడలో కృత్తిగంటు మూడు పగడాల దండ తీసింది. ప్రక్కింటి అమ్మాయి వస్తుంటే ఆమె కిచ్చింది. లోనికి పోయింది. ఇల్లంతా— గుమ్మాలు పెండెలుగూళ్ళు తేరిపాఱ చూచింది. మాటిమాటికీ. దొడ్డిగుమ్మం పంచాదిలో వున్న ధాన్యం మూట యెత్తుకవచ్చింది. ఎదుటి యింటి గుమ్మంలో దించి వచ్చింది. దొడ్లో కోడి పిల్లలు తల్లితో తిరుగుతూ మేస్తు



హహనీ ముక్తికాం తయిందా ?



అమ్మ నవనీత ప్రేమమూర్తి



అవధూతమాత - యోగిని పిచ్చమ్మ

సినోరు ముత్యాలు పోసింది



దేహో దేవాలయః ప్రోక్తః



న్నాయి. బొటబొట కన్నీరు కార్చింది. మరొక ప్రక్క చూచింది. ప్రాత గోనీగుడ్డలు పడివున్నాయి—అక్కడికి పోయింది. లేవనెత్తింది. దుమ్ము దులిపింది. అటు నిటు త్రిప్పి చూచింది. ఆకాశం వంక దృష్టి మార్చింది. నలుదిక్కులూ పరికించింది. నవ్వుకొన్నది. శరీరంమీద తెల్లపంచి తెంపుతెంపులుగా చీల్చింది. వికారంతో భూమి మీదికి విసిరింది. గోన గుడ్డలు కులుకుతూ ధరించికొన్నది, కటిస్థలంమీదనూ చనుగప్పుగానూ. ఇంటివంక చూచింది. ఫకాళించి నవ్వింది. మళ్ళా ఆకాశం వంక చూచింది. చేతులు జోడించి ఫాలంమీద మోపింది. గిరుక్కున తిరిగింది. వంగి గుమ్మంలోనుంచి దూరి చావిట్లోకీ అక్కడి నుంచి వీధి గుమ్మం దాటి రాజవీధిలోకీ వచ్చింది. తల వంచింది. మెల్లగా నడిచిపోయింది. ఘడియలో కంటికి కనబడలేదు. రెండవ ఘడియలో తండతండాలుగా మేఘం, ఉరుములు, మెరుపులు, భోరున వర్షం. ధారాపాతం. నదులూ కాలువలూ యేకమైపోయి యెదురు ప్రవహించాయి.

ఆరడుగుల యెత్తరి. కండరపుష్టిగల పసుపుపచ్చని బలిష్ఠకాయం. ఆపాదమూ విరబోసిన దీర్ఘ శిరోజాలు. ఆజానబాహువులు కేంద్రీకరించిన దివ్య తేజః పూరిత చక్షుర్ద్వయం. గోనీగుడ్డలు కట్టిన కటిస్థానం ఉరః ప్రదేశం. చేతులో ఏ ప్రాతమానవునిదో ప్రాబడ్డ కపాల పాత్ర. మౌనముద్ర. కురుమద్దాలిగ్రామ రుద్రభూమిలో సంచరిస్తున్న దొక విచిత్ర వ్యక్తి. హఠాత్తుగా చూచిన మానవుని గుండె లాగిపోయేంత భయంకరరూపం. రాత్రి లేదు. పగలులేదు. ఎండలేదు. వానలేదు. చలిలేదు. ఎప్పుడూ రుద్రభూసంచారం, నిద్ర అశనం తపస్సు నివాసం పలుమారు కన్నీటి ధారలు. అకస్మికంగా వచ్చిన మనుష్యులకు మాత్రం అగపడేది. చీమ చిటుకుమంటే చెంగు చెంగున పరుగెత్తేది. చేరువ పొదల్లోనో చెట్లల్లోనో గోతుల్లోనో దాగుడుమూతలాడేది. అక్కడికీ జనులు వస్తే దూరాన కాలువగట్టుమీదికి గంతువేసేది. అక్కడా కాదంటే నిర్జనసమయాల్లో బందరు బెజవాడ రోడ్డుమీద ప్రాయకంగా తాండవించేది. మరల రుద్రభూమిలో మనుష్యులు మసలునప్పటికి చేరికొనేది. భూతమో పిశాచో దయ్యమో దైవమో పిచ్చిదో మరేదో! స్త్రీ వ్యక్తి. కాలుతున్న కాష్టాల ప్రక్క పడక, గోతులు త్రవ్వుతూ గొల్లుపెట్టే గుంటనక్కల మధ్య తపోదీక్ష. ఎముకల ప్రోగుల్లో విశ్రాంతి. చేతిలో కపాలంతో నీళ్ళు త్రాగడం. కతిపయ దినాలు కఠోరోపవాసం. అనేకనాళ్ళ కొకసారి యెండుటాకులు పరపరా భక్షించడం. మరొకప్పుడు గండ్రయిసుక కంకరరాళ్ళు ఒండ్రుమన్ను తినడం. అప్పుడప్పుడాయా జనుల కంట బడేవి. దిగంబరిగా తిరగడం చూచారు మరి కొన్ని సంవత్సరాలు పోయిన తరుపరి. రమారమి 20 సంవత్సరాలీవిధంగా చూస్తున్నారు ప్రజలు. కర్ణాకర్ణికగా వింటున్నారు. గభరగభరలుగ గోష్ఠ్యాలాడికొన్నారు. గ్రామస్థుల్లో ధైర్యవంతులు తేరిపార చూచారు. ఈ వ్యక్తి పిచ్చమ్మ అని పేర్కొన్నారు. క్రమక్రమంగా గ్రామమంతా కలియప్రాకిం దీ వార్త. పిచ్చి దన్నారు పలువురు. పోనీమన్నా రనేకులు. మరిచిపోయారు మరి కొందరు. కాని లోకం విచిత్ర విషయాల్లో రహస్యం వెతకడం మానవుల్లో కొందరికి సహజం. పిచ్చమ్మ ప్రస్తుత భీభత్స రుద్రభూవాస సంచారవార్తలు పరిసర గ్రామాల్లోనూ ప్రక్క తాలూకాల్లోలోనూ జిల్లాల్లోనూ క్రమక్రమంగా హిందూదేశ మంతటా ప్రబలిపోయినాయి. కఠోరోపవాసం రుద్రభూమిలో నివాసం. మౌనం. ఇసుక వగైరాలు తినడం. ఏమి విటీ చిత్రం? ఎందు కీమె ఇలా గుంటుంది? ఈమె ఆశయా లేమిటి? అనేక ప్రజల్లో సంచలనం రేగింది. ఆలోచనలు మీరినవి. గుంపులు విమర్శలు వివిధ నిర్ణయాలు తేకెత్తినాయి. చోద్యం చూడ్డానికి దూరదూరాన్నుంచి వస్తున్నారు ప్రజలు. మహాప్రవాహం. వచ్చిన వారంతా ఊరికేపోరు. ధైర్యవంతు లుంటారు కొందరు. కొందరు పిచ్చమ్మ దగ్గిరికి పోయేవారు. అందరికీ కనుపించలే దామె. అందరికీ దొరకలేదు. అందరివద్ద అగలేదు. అందరినీ పలుకరించలేదు. అందరితోనూ మాట్లాడలేదు. పోయిన శత సంఖ్యాకులలో ఒకరికో ఇద్దరికో యెప్పుడో యెలాగో యీ భాగ్యం సంప్రాప్తించేది. ఆమెను గమనించి చూచిన సాధువులు యోగులు భక్తులు నిర్ధారణ చేశారు. పిచ్చిది కాదు. భూతం గాదు. దయ్యం కాదు. పిచ్చమ్మ నవనీత హృదయ. ప్రేమస్వరూపిణి. ప్రకృతికి సన్నిహితురాలు. కఠోర బ్రహ్మనిష్ఠాగరిష్ఠురాలు. మహా తపస్వి. కేవల విరాగి. జీవేశ్వర సంధాన సౌఖ్యానుభవంలో శరీరం సంసారం, విస్మరించిన జ్ఞాన తేజస్సు. శాశ్వత సచ్చిదానందా న్వేషిస్తున్న అవధూతి. పలువురు ప్రమాణపత్రా లిచ్చారు. శ్రీరామభక్తురా లని గ్రహించారు. అనేక చోట్ల చెప్పికొన్నారు. అక్కడినుండి పలుతావుల నుంచి ప్రజలు రావడం పిచ్చమ్మను దర్శించడం నమస్కరించడం మాట్లాడడం ఆమెతో కలిసి సంచరించడం జరిగేది. ఇప్పుడు పిచ్చమ్మ పిచ్చమ్మగా రయింది. పిచ్చమ్మావధూతగారి శ్మశానవాసం నిం డిరువదేళ్ళు నిండించిందిలా.

ఆహహ! అవధూతల ప్రకృతి ప్రత్యేకం.

శ్లో॥ కౌపీనం శతఖండ యుర్జరతరం కంథా పున స్తాదృశీ
నైశ్చిత్యం నిరపేక్ష భైక్ష్య మశనం నిద్రా శ్మశానే వనే

స్వాతంత్రేణ నిరంకుశం విహరణ స్వాంతం
ప్రశాంతం సదా
స్థైర్యం యోగ మహోత్సవేపి చయది త్రైలోక్య
రాజ్యేన కిమ్॥

క॥ కూరలు కాయలు నీళ్ళా
హారముగా గొనుచు నియమ మలవడగ ననం
స్కార శరీరుం డగుట ను
దారత నవధూత వేషధరుడై వరుసన్॥

సీ॥ తలి దండ్రులకు నేను తనయుడనై పుట్టి
తత్వమార్గమ్మును తలుప నైతి
తత్వమార్గం బది తలపున దగులగా
తల్లితో పొందాయె తనయునకును
ఈ పొందు నే పొంది యిహపర లోకంబు
లేలంగ గంటి నే నెఱుకతోడ
తల్లి మగడనైతి దాత దైవము నైతి
దాత ముత్తాతల తండ్రి నైతి

తే॥గీ॥ పరమ సిద్ధాంత వేదాంత పరుడ నైతి
బట్ట బయ లైన యా పరబ్రహ్మ మైతి
భవన పరిపాలి! బుధజన భావ శీలి!
జీవ శివ శక్తి! శ్రీముక్తి! శ్రీపరేశి! ॥

1921 లో ఒకానొకనాడు. అప్పటికి రుద్రభూనంసారం నడుస్తున్నది. అదేమి కళో. పిచ్చమ్మగారు కపిలేశ్వర పురంలో హరిజన వాడలోని శ్రీరామాలయంలో వున్నారు అవ్వుడు కురుమద్దాలి గ్రామవాసిని శ్రీమతి పిన్నమనేని వెంకట నరసమ్మగారు పిచ్చమ్మగారిని కలిసికొన్నారు. సేవించారు. లాలించారు. బ్రతిమాలేరు. కురుమద్దాలిలో తన యింటికి తీసుకువచ్చారు. పాదపూజ చేశారు. పరి చర్యలు చేశారు. పంపించారు. అప్పటినుంచి పిచ్చమ్మ గారికి వెంకట నరసమ్మగారు ప్రియశిష్యురాలు. పిచ్చమ్మ గారి జీవబ్రహ్మైక్యతను గూర్చి లోకానికి చాటిన భక్తురాలు. పిచ్చమ్మగారిపేర ఆశ్రమం కట్టించాలి. పిచ్చమ్మగారిని దేవతగా ఆరాధించికొనే ఏర్పాట్లు చెయ్యాలి. పట్టుపట్టేరు. ప్రచారం చేశారు. విరాళాలు ప్రోగుచేశారు. 1925 నాటికి ఆశ్రమం తయారు చేయించారు. భక్తులతోను శిష్యులతోను కలసి పిచ్చమ్మగారిని కలిసికొన్నారు. ఆశ్ర యించారు. ఆశ్రమవాస స్వీకారాని కంగీకరింప జేశారు. మంగళవాద్యాలతో తీసుకవచ్చారు. ఆశ్రమంలో ప్రవేశ పెట్టారు. అంతటినుండి పిచ్చమ్మగారు ఆశ్రమ వాసిని. అవధూతమాత.

ఆశ్రమవాసకాలంలో పిచ్చమ్మగారి చర్యలు మహత్త రాలు. కొన్నింటిని వినండి. వినోదించండి.

పిచ్చమ్మగారిని చూడవచ్చేవారు ప్రజలు. సేవించే వారు. కీర్తించేవారు. బుచ్చమ్మగా రనే భక్తురా లుండేది. పిచ్చమ్మ రూపం చేష్టలు చూచినప్పుడల్లా పిచ్చమ్మ సామాన్య స్త్రీ గాదు. గొప్పస్థితికి వస్తుంది. భక్తురాలు. అంటూండేది మొదటినుంచి. అవధూత జీవనసమయంలో ముందుగా పిచ్చమ్మగారిని దర్శించి సేవించి పూజించిన జ్ఞాని బుచ్చమ్మగా రనే చెప్పాలి. సంసారులు సాధువులు యోగులు పిన్నలు పెద్దలు స్త్రీలు పురుషులు అనేకులు సేవించేవారు పిచ్చమ్మగారిని. అనేకులు శిష్యులైనారు. శ్రీమతి చల్లపల్లి రాణీవారు, బందరు A. D. M. O. ఉమా పతి మొదలియారుగారు, గుంటూరుజిల్లా రెడ్డిపాలెం ఆశ్రమ వాసి యోగి కాంతయ్యగారు, విజయవాడ న్యాయవాదులు పర్వతం వీరభద్రశర్మగారు, తుమ్మలపల్లి జగన్నాథంగారు, నూజివీడు గవర్నమెంటు ప్లీడరు సుంకర వెంకటప్పగారు, చీరాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయ్యం గారు, కారంచేటి వాస్తవ్యులు కాటూరి జమీందారులు యార్లగడ్డ రంగనాయకులుగారు, బ్రహ్మశ్రీ మళయాళ స్వాములవారు, కొండిభద్ర వీరభద్రాచారిగారు, B.A.L.T. ఉపాధ్యాయులు, దిట్టకవి రామకృష్ణయ్యగారు, ట్యూటర్, పిన్నమనేని వీరయ్యగారు, బెజవాడ సత్యనారాయణశర్మ గారు, ఫుడ్ యినస్పెక్టర్ ఒక నాయుడుగారు, పిన్నమనేని నాగయ్యగారు, గుడిపాటి వెంకటాచలంగారు, ఆంధ్రప్రభ ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావుగారు, గుడివాడ కళాశా లోపన్యాసకులు ఎఱ్ఱోజు మాధవాచార్యులుగారు, గోపీచంద్ కవిగారు, కొప్పర్తి కవులు. ఈ పేరులు మాత్రమే ఇప్పటి వారు చెపుతారు. ఇంకా యెందరెందరో పిచ్చెమ్మగారిని సేవించారు. శిష్యులైనారు. అవధూత కాలంలోగాని తదు పరి ఆశ్రమవాసంలోగాని.

వైవారిలో పిన్నమనేని వీరయ్యగారు కురుమద్దాలి వారే. ప్రథమంలో పిచ్చమ్మగారిని దూషించేవారిలో ప్రథమ గణ్యులు. వీరికి కురుమద్దాలిలో ఒక మిల్లు ఉండేది. దానికి లైసెన్సు తెచ్చికోవడం వీరికి చాల కష్టం అయి పోయింది. జిల్లా ఆరోగ్యశాఖాధికారులను పిలిపించింది పిచ్చమ్మగారు. లైసెన్సు ఇప్పించింది. తాను విరోధిస్తే తనకు సహాయం చేసింది. ఏంవిటీ అకారణ ప్రేమం. ఎంత దయ! వీరయ్యగారి భావం పరిణమించింది. పిచ్చమ్మగారికి శిష్యుడైనాడు. పరిచర్యలు చేశాడు నాటినుంచి.

కొండిభద్ర వీరభద్రాచార్లుగారు పోను పోను సన్యా సాశ్రమం తీసికొని ప్రణవానంద స్వామివా రైనారు. బుచ్చమ్మగారు తదుపరి అనేక శిష్యులకు గుర్విగా పని చేశారు.

దిట్టకవి రామకృష్ణయ్యగారికి అప్పటికి 40 సంవత్సరాలు, భార్యకు 30 సంవత్సరాలు. సంతానము లేదు. పిచ్చమ్మగారు 1943 లో వీరి చేతులు చూచారు. 20 రోజులు ఆశ్రమంలో వాసంచేశారు వీరు. సేవించికొన్నారు. పిచ్చమ్మగారి పంపున సూర్యనమస్కారాలు చేశారు. మరుసటి నెలలో వీరికి సంతాన సూచనలు కలిగినవి.

ఫుడ్ ఇనస్పెక్టరు నాయుడుగారికి ఆశ్రమంలో కుష్ఠు రోగ నివారణమైంది.

సత్యనారాయణ శర్మగారి భార్యకు క్షయరోగం మద్రాసులోకూడా బాగుపడలేదు. ఈ ఆశ్రమంలో బాగుపడింది.

పిన్నమనేని నాగయ్యగారు పిచ్చమ్మగారి ప్రథమ శిష్యుడు. ఈ తల్లితోకూడా దేశసంచారాలు చేసేవారు. ఎవ్వరైనా పిచ్చమ్మగారికి ధనదానం చేస్తే ఆమె తీసికోలేదు. నాగయ్యగారినే తీసుకోమనేది. ఈయన తీసికొనేవారు.

అవధూతమాత జీవకారుణ్యం ముఖ్యంగా రెండు జీవుల విషయంలో ప్రత్యక్షం. ఒక కుక్క. ఒక నాగు....కుక్క ఎక్కడిదో. ఏమి సంబంధమో అవధూతమాతతో. ఆశ్రమానికి వచ్చింది. మాతను కలిసికొన్నది. ఎదుట నిలుచున్నది. తోక ఆడిస్తూంది. చెవులు వంచింది. నాలుక చాస్తూంది. మాత చల్లగా చూచింది. ముసిముసి నవ్వు నవ్వుకొన్నది. ఎవతెవే నువ్వు? ఏం పని? ఎందుకు వచ్చావు? అని ప్రశ్నించింది. ప్రత్యుత్తరం లేదు. నా దగ్గిరేం ఉన్నదే? నన్నాశిరిత్తే సుఖంయేంటి? అన్నది మాత. ప్రత్యుత్తరం లేదు. ఎక్కడికైనా పో, తిండి తిను. అన్నది. సమాధానం లేదు. నా దగ్గిరే ఉంటావేటే? అని ప్రశ్న. శునకం తల ఊపింది. ఊఁఊఁ అని మూలిగింది. ఉండయితే అన్నది మాత. శ్వానం ఆశ్రమవాసి ఆనాటి నుంచీ. అవధూతమాత ఆదరణకు ప్రథమ పాత్రురాలు. పదియేళ్ళున్నది. ఒకరోజున చనిపోయింది. ఈ కుక్క శరీరం కుళ్ళినప్పుడు మాత కళేబరం మానవలోకం ఇడుస్తుంది అన్నది అమ్మ. శ్వాన చర్మం జాగ్రతగా ఉంచారు శిష్యులు. అదేమి చిత్రమో! ఆ చర్మం కుళ్ళదు. ఈగలకు చెదలకు తావీయదు. వాసనరాదు. నశించదు. అమ్మ నిర్యాణంవరకూ అలాగే ఉన్నది చెక్కుచెదరకుండా.

ఆశ్రమం తాచుపాముల మయం. ఈనాటికీ అంతే. 'దూడ లుంటయ్యి. భయం పడకండిరా' అనేది అమ్మ. దూడ లంటే తాచుపాములు అని అమ్మ పరిభాష. ఒకనాడు ఒక సర్పం ఆశ్రమనుంచి బయటపడింది. నూతనాతిథుల్లో ఒక డా పామును కఱ్ఱతో కొట్టేడు. అమ్మ చూచింది. అగు అగు అని అఱిచింది. పరుగెత్తివచ్చింది. తాచుపాము తల పట్టికొన్నది. లేవదీసింది. పాపం! పాము పంచమావస్థకు దగ్గరలో ఉన్నది. కొన ఊపిరి మాత్రం. ఉస్సురని నిట్టూర్చింది అమ్మ. పాము తలను తన నోటివద్దకు చేర్చికొన్నది. ఏదో గొణిగింది. మరుసటి జన్మకైనా మానవుడు కాకపోవులేరా అన్నది. సర్ప శరీరాన్ని ఆశ్రమంలో ఒక మూల ఉంచింది.

అమ్మ చైతన్య స్థితిలో రెండు రోజు లుంటే మూడవ రోజునుంచి సమాధిస్థితి తప్పనిదే. ఈ సమాధి వారం పది రోజులుకూడా నడిచేది. ఆశ్రమంలో ఉన్నప్పుడు సమాధికి ముందు సమాది గదిలోకి వెళ్ళేది. తలుపులు బంధించేది. ఆ గదిలో ఆ చీకటి కోణంలో ఆ పాముల పుట్టలో సమాధి, పరస్థలాల్లో ఉన్నప్పుడుకూడా 'తలుపు వెయ్యి' అనేది. వెంటనే అమ్మ నాలుక ఆకాశ జిహ్వవంక తిరిగేది పాముమెలికలా. అదే కవాటబంధనం. అంతనుండి సమాధి, సమాధిలో అమ్మ శవప్రాయం. నిశ్చైతన్య శరీరంలో ముఖం మాత్రం దేదీప్యమానంగా ఉండేది. అమ్మ సమాధికాలంలో శిష్యులు భక్తులు పడుగాపులు పడి వుండేవారు. ఎవరికి వారు పూజాపునస్కారాదులు చేసికొంటూ తమతమ పనులు నిర్వహించి కొనేవారు. ఏకాంతంగా దూరదేశ యాత్రలు చేస్తూ పొగబండిలో పోతూండగా సమాధికాలం వస్తే అయా స్టేషనుల్లో దిగిపోయేది. మౌనం వహించేది. ఎవరో వచ్చేవారు, ఎక్కడికో తీసికొనిపోయేవారు. దూరదేశాలు. త న్నెవ్వరూ యెరుగని చోట్లు. తాను పలుకదు. అక్కడి భాష రాదు. అక్కడ అమ్మపైన ఆదరభావం యెవరికో? ఎందుకో? సమయాని కెలా వచ్చేవారో? ఎక్కడికి కొనిపోయేవారో? ఎవ్వరూ ఎరుగరు.

వర్షం కురుస్తూండగా అవధూతమాత అప్పు డప్పు డవ్వలికి పోవడం తటస్థించేది. తడిసిపోతారు పోవద్దు. అని తెలియని శిష్యులు ప్రయాణం నివారించేవారు. అమ్మ ప్రయత్నాని కడ్డు లేదు. నిప్పునకు చెద లంటవు. వర్షంలో నడిచిపోయేది. అమ్మ నడిచే చోటల్లోనూ నిలచిన ప్రదేశాల్లోనూ చినుకు లుండవు. అమ్మ వల్లెవాటుపైన తడే కనుపించదు. పలువురి కీ దృశ్యం పరమాశ్చర్యకరం.

రెడ్డిపాలెం ఆశ్రమస్థులు యోగి కాంతయ్యగారు అవధూతమాత ఆశ్రమానికి పలుమారు వచ్చేవారు. అమ్మ రెడ్డిపాలెం ఆశ్రమానికి చాలసారులు పోయేది. ఆశ్రమంలో కాంతయ్యగారి పూజామందిరం అమ్మ విడిది గృహం. ఆ మందిరంలో అనేక తాచుపాము లుండేవి. ఒక సర్పం ఎప్పుడూ అక్కడి శివలింగాన్ని చుట్టికొని ఉండేది. అమ్మ ఆ సర్పాన్ని తట్టిం దొకనాడు. ఏం సుబ్బారాయుడూ! అయ్యో భుజంమీద తీపి పోలే దింకా. కన్నతండ్రి నిప్పుడు కూడా కౌగలించుకొనే ఉన్నావురా? అన్నది.

మొదటిలో పెదతిరుపతి పోయినప్పు డొక చిత్రం. ఎవ్వరినీ అంగీకారం అర్థించలేదు. గర్భాలయంలో ప్రవేశించింది. అడ్డినవారు లేరు మూల విరాట్టు శ్రీ వేంకటేశ్వర స్వామిని చేరికొన్నది. భుజం మీద తట్టింది, ఏంవిరా! ఏంకన్నా; ఇక్కడున్నావ్రా! అన్నయ్యా! అన్నది. భక్తు లందరూ తెల్లబోయి చూస్తున్నారు.

According to Skandhapuranam it is said that Sri. Subrahmanya, after killing the Demon Surapadma, at Tiruchendur retired to this cool-spot for repose. The puranic story details that the Asura monarch Surapadma, obtained the blessings of Siva by which he robbed all the wealth of the Devatalu and made them his slaves. To vanquish this enemy the Devatalu appealed to Siva who created Subrahmanya. In the fight that ensued between the son of the God and the enemy of the gods, the Demon was killed by the sakthi or Velayudham of Subrahmanya, which broke the body of the Surapadma into two-halves. Out of one of them came a peacock while from the other a cock emerged. Subrahmanya out of his infinite compassion, took the former as his vehicle and the other adorned as his banner. The stolen wealth was recovered and was brought to Tiruttani by Subrahmanya. All the hills round about the sacred shrine are now said to represent the fossilised remnants of that Divine wealth and the hill hence acquired the name of "SRI PURNAGIRI" in ancient literature. Since Subrahmanya rested here the place became "KSHANIKACHALAM".

Just on the banks of a small rivulet known as the "Nandiriver" North East of the hill is a small unimposing shrine of Siva referred to as "Veeratteswara" in older works. This was the place where Siva himself was initiated into the mysteries of "Pranavam" by his own son Subrahmanya. This puranic incident is responsible for the shrine here known by

the name "Mooladri" signifying that the moolamantram was imparted to even the Moolapurusha-Siva by Subrahmanya here.

The road from the station leads to the foot of the hills, where stands an ancient tank called "Kumaratheertham". On the south western bank of this tank start the foot steps to the hill shrine. The hill is not very steep and the 365 steps have been recently renovated and Kumbhabishekam was also done in 1948 under the President-ship of Sri Rao Bahadur Dr. M. R. Guruswamy Mudaliar, B.A.M.D., the Executive officer, Sri G. Doraswamy Naidu, being the secretary and Treasurer of the Committee.

Half way up the hill is a small tank on the right hand side and is called the Brahmatheertham with a small shrine having Brahmalingam and Vigneswara. The history of this place—Brahma the creator was rather arrogant in that he paid his respects only to the divine couple, Siva and shakti and ignored the youngster Subrhmanya who was also with them. This infuriated the youthful Lord who cursed Brahma to forget the art of creation. Realising his folly Brahma prayed to Siva for the restoration of his duties which even the latter, was not able to do. It was Subrahmanya who revoked his curse and blessed the creator with his former glory, signifying that both "Siva and Sivakumara" are but one. The hallowed spot represents the place where the curse of Brahma was removed and hence the tank here is callsd 'Brahmatheertham'.

On the top of the hill south of Ratha veedhi near southern entrance there is a small water receptacle known as "Indra Theertham." No one is allowed to step into this tank as the water here is taken exclusively for the daily rituals and abhishekams of the deity. Indra, the God of Gods, worshipped Lord Subrahmanya here using the fragrant, raktotpala flowers that once grew in abundance on the side of this tank. Pleased with his devotion Skanda granted him all the divine gifts like the "Sankha Nidhi" "Padma Nidhi" "Chinthamani" and others. The other telugu name Chengalvatheertham means the tank of Raktotpala flowers and as its water is used exclusively to the deity hence the lord is also called Chengalvaraya swamy.

In this temple there is a big sandal stone-block over which sandal wood stumps are rubbed and sandal paste is prepared for daily worship and used for the deity. The massive appearance of this stone has not diminished eventhough it has been subjected almost to unceasing use. The belief is that this stone was presented by Indra as a streedhana gift to the daughter Deva Sena, one of the two consorts of Sabrahmanya at their marriage. The sandle wood paste is otherwise called as "Sripadarenu" which the pilgrims consider as a very sacred prasadam and they take the same. It is also considered as an efficacious drug for ailments if taken in and in this belief many have been cured from almost incurable ailments.

The existence of Apathsahayavigneswarlu shrine here has a special significance. It signifies the important role that Vigneswara played to help his brother Subrahmanya in getting Valli as his consort. It was in the neighbourhood of this place at Vallimala that Valli born as the daughter of the local hill chieftain. This is a small village called Vallimala which is in Chittoor district. During her last courtship when Valli rejected the amorous approaches of Subrahmanya in the form of an oldman, Vinayaka appeared on the spot as an elephant. Valli became terrified and sought the help of the oldman for safety, who was no one but her beloved Lord Subrahmanya. Hence the Vinayaka

of this shrine is given the name "Apath-sahaya Vigneswarlu" the resolver of obstacles. The marriage festival of Sri Deva Sena the daughter of Indra takes place in Chaithramasam (chitra) tamil name and with his other consort marriage festival of Sri Valliamma in Magamasam (Masi tamil month).

Near the north eastern corner is the famous "Rudhrakshamantapam" which houses the utsavamurthy. The top portion of this vimanam is made up of innumerable Rudhrakshams the sacred saivite bead. On Krithika nakshathram during Ashdamasam every year i.e. in July or August is the most important float festival which is celebrated for three days from krithika nakshathram. Over two lakhs of pilgrims attend this festival. Over 30 thousands of flower kavadies are brought by pilgrims on vows, taken by them and offered on Bharani and Krithika days to the above utsavamurthy. From distant places in groups and clad in uniform kashayam costume the kavadi pilgrims reach the holy shrine walking with great devotion with songs with chorus of "HARO HARA" by hundreds at a time inspirng the devotees and transporting them to holy regions of Lord Subrahmanya on this occasion. There are about 300 choultries where the pilgrims are fed on this occasion. The Ashada krithika otherwise called Audikrithika festival begins this year from 11–8–55 and lasts, till 13–8–55 and float festival also from 11–8–'55 to 13–8–'55.

Tiruttani is one of the most famous Prarthanakshethrams where the innumerable vows of the devotees are carried out most scrupulously. Besides the usual modes of depositing money, silver, gold, jewels, in hundi there are many other peculiar types of vows. The most important of these are the carrying of flower, milk, sugar kavadulu, the tonsuring of head the circumambulation called angapradakshinam and another strange vow called Adidandam - stepping the sacred hill foot by foot. The devasthanam gets about Rs. 40,000/- by way of above offerings, during Ashadakrithika (Audikrithika).

Apart from Ashada krithika (Audikrithika) festival every year monthly krithika nakshathrams are also important festival days when 20,000 pilgrims pay their homage to Lord. The devasthanam get an average income of Rs. 2000/- on these days through tonsuring of head, flower,-kavadi-and entrance fees.

Mahasivarathri is celebrated with 1008 sankhabhishekams to the Lord in the month of February or March and Devasthanam owns 1008 sankhams (conches) for this purpose. In the month of October or November Skandasashti festival connotes the incident connected with the destruction of Surapadma. This festival is a religious one with intense Puja for the deities for six days. On last day of the festival abhishekam is done to utsavamurthy of Sri Shanmugaswamy.

Recently from about the year 1921 the 31st December and 1st January of each year have become important by the attendance of a number of Bhajana parties and nearly 20,000 devotees arrive to worship the Lord at Tiruttani on the new year's day.

Architecturally the temple does not bear high class workmanship though from epigraphical evidence it may be accepted that this shrine was in existence even in early Chola period. The Mukhamandapam was built by Sri Krishnadevarayulu varu and the temple also possesses some rare and old jewels presented by the Rajahs of Karvetnagar and Soora chetty family (Vaisyar). Out of this one of the marvellous jewels is the big hexa-

gonal emerald Pathakam which is used to decorate the deity on important festive occasions.

Besides these certain strange customs observed in this temple. The satari a sacred emblem on which the padukas of the deity are embedded is placed on the heads of Pilgrims and theerthem is given characteristics of Vishnu temples. The Dhanurmasa pooja with thulasi leaves, specially significant of Vishnu is one of the anamolous rituals that one sees here. The Lord Subrahmanya of moolasthanam is a charming image with his bewitching smile, captivates the hearts of every one. The deity himself has acquired a special name " Gnanasakthitharam " The famous poem "Thirumurugartrupadai" (tamil) referred to has numerous references to this particular deity and one of them when translated reads as follows:—

"Gold Velan crowned with garland leaves and flowers,
And fragrant wets with scented sandal paste well smeared swinging quick to the lilt of Kuravi dance,
Plays over all these hills and shows his endless grace."

TIRUTTANI II

By

RAO BAHADUR

THANIGAIMONI. V. S. CHENGALVARAYA PILLAI M.A.,

Retd. Personal Assistant to the Inspector-General of Registration Madras

INTRODUCTION

The ancient Tamil Literature recognised four divisions of land viz:—

(1) The sea and lands adjoining the sea with *VARUNA* as the presiding deity.

(2) The forest and lands adjoining the forest with *THIRUMAL* (Vishnu) as the presiding deity.

(3) The mountains and lands adjoining the mountains with *MURUGA* (Sri Subrahmanya Swamy) as the presiding deity.

(4) The fields and the lands adjoining the fields with *INDRA* as the presiding deity.

Accordingly, on every hill in South India there came to be the temple of Muruga and the collective name of the shrines on the Hills came to be known as "Kunruthoradal".

HISTORICAL FACTS

About the second century, Nakeerar a great Tamil poet who presided over the Tamil sangham in Madhurai composed a poem by name "Thirumurugartuppadai" and he has mentioned therein six places as most sacred to Muruga. These are (1) Thirupparangunram 5 miles from Madhurai. (2) Thiruchendur a sea coast town 30 miles from Tirunelveli. (3) Thiruvavinangudi (Palani) in Madhura district. (4) Thiruveragam (Swamimalai) 5 miles from Kumbakonam. (5) Kunruthoradal—all hill shrines of Muruga and (6) Pazhamudhirsolai (the present Kallalagar koil) 12 miles from Madurai. Tiruttani in the Chittoor district, 51 miles from Madras and 8 miles from Arkonam in the Madras—Bombay, line is the most famous and important shrine of Muruga



amongst the hill shrines. The place is mentioned by the name of *Kazhuneer Kunram* (the hill of Lilies) in the sacred work of Thevaram of Appar Swamigal a poet Saint who lived in the seventh century. Reference to the sacredness of Tiruttani shrine is next to be found in detail in Skandapuranam whose author according to certain well known Tamil Scholars lived in the 11th centuary. Next the shrine is mentioned by Sri Arunagirinadhar who lived in the beginning of the 15th century in his famous songs "Thiruppugazh". He there refers to Tiruttani as the "Life spot" of the world. He refers also to the lily pond, to the large crowds bathing in the Thirukkolam (the sacred tank at the foot of the hill), to the car festival there, and also to the fact that the mere sight of the temple even from a distance would absolve one from all sins. Mention of the place is also found in Cheyyur Murugan Pillai Thamizh a work of the 17th century. The latter half of the 18th century witnessed two Sthala puranams, one by name Thanigai Puranam by Kachiappa Munivar, a very great Tamil poet and the other Thanikachala puranam, a close translation in Tamil verse from the Sanskrit original "Kalhara Mahathmiam" as Tiruttani is also known by the name Kalhara Giri—the mountain of Lilies. The latter Puranam was composed by Kandappa Desigar a student of Kachiappa Munivar and a resident of Tiruttani. In another Tamil work by Kachiappa Munivar mention is made of the Prasadam "Sri Padarenu" (sacred sandal paste) which is even now given in the moolasthanam.

Documentary evidence available in the Civil court at Chittoor shows that prior to 1680 A. D. the pooja right at the Tiruttani temple was vested in a family of Karuneega caste of Kapila Rishi Gothram and that right was transferred to the Brahmins (Gurukkals) at the instance of the Karvetnagar Rajah whose private property the temple was and it is thus about 300 years since Swamy Pooja came to be vested in the Gurukkals.

ARCHAEOLOGICAL FACTS

The publications of the epigraphical department from out of the inscriptions on the walls of Veeratteswaraswamy temple, Arumugaswamy temple and Vijayaraghavaswamy temple on the banks of the Nandi river near Tiruttani Railway station and on the walls of the temple uphill show that the kings of the Chola, Pallava, and Vijayanagaram dynasties had granted lands (1) for the maintenance of these temples and (2) for feeding pilgrims going to and returning from "Sri Venkatam" (Upper Tirupathi) and made gifts of cows and sheep for the supply of ghee for lighting lamps in these temples. There is also a Tamil verse which records the fact that in 890 A. D. in the 18th year of the reign of Aparajitha varma, one Nambi Appi renovated the Veeratteswara temple with rock stones. The stanza runs as follows :—

> 'திருத்து திருத்தணியற் செஞ்சடையீசற்குக்
> கருங்கல்லாற் கற்றளியா நிற்க-விரும்பவே
> நற்கலைகளெல்லாம் நவின்றசீர் நம்பியப்பி
> பொற்பமையச்செய்தான் புரிந்து'.

TIRUTTANI TEMPLES

Besides the main temple uphill the following are the important temples in the place. (1) Sri Veeratteswara temple (2) Arumugaswamy temple (3) Vijayaraghava Perumal temple on the banks of the river Nandi and (4) Saptha Kanniyar koil, south of the town. There are three ranges of the Tiruttani hills which look like a garland placed in the form of a semi-circle as viewed from the

eastern bank of Saravana Theertham; and right on the top of the middle range is the famous Subrahmanya swamy temple which is reached by a flight of 365 steps. Huge crowds turn up on every krithika day once in 27 days, and the Krithigai falling in the month of Adi (Karkadagam) is the most important, when lakhs of devotees gather to witness the floating festival in Kumara Theertham (Saravana Poigai) at the foot of the hills. Of late huge crowds gather on the 31st December of every year to witness the large number of Bhajanas coming from Madras, Conjeevaram and Vellore,

THEERTHAMS

Most important among the Theerthams are:—

1. Kumara theertham or Saravana Poigai at the foot of the eastern side of the hill, widely used by the pilgrims for bath before ascending the hill for worship.
2. Kalharatheertham on the hill to the south of the temple premises, reserved exclusively for the use of the Lord's Thirumanchanam.
3. The Nandhi river a small river to the North of the town;

and

4. The Seven springs called "EDU SONALU" to the south of the town where seven Rishis are stated to have worshipped.

PROPERTIES

Fourteen villages situated in the revenue taluks of Tiruttani and Puthur in the Chittoor district and a number of house properties in the city of Madras are owned by the temple. The temple owns also many valuable jewels of these a hexagonal emerald Pathakam and a Sahasra Bilvadalaharam require special mention.

MANAGEMENT

The management of the temples and endowments is under the control of the Andhra Hindu Religious Endowments Board, an Executive officer appointed by the Board being in charge of the institution.

SANCTITY OF THE TEMPLE

Tiruttani is also mentioned by the name "Cheruttani" in Tamil literature. The name Tiruttani or Cheruttani" in Tamil means the place where Lord Muruga's anger subsided after Soora samharam. Becaue of the Red Lily Pond the flowers of which were utilised for the worship of the Lord, the place is also known as "Chengalvaraya Gudi" in Telugu. In Skandapuranam the place is mentioned as the shrine best liked by Lord Muruga and as a place where a stay of five days would destroy one's sins and lead one to ever-lasting happiness and bliss.

त्वं परं परमं तेजो मङ्गलानां च मङ्गलम् ।
अप्रमेयगुणश्चैव मन्त्राणां मन्त्रगो भवान् ॥

Thou art the supreme Being, the supreme Light, the most auspicious of the auspicious. Thou art the possessor of countless virtues, the secret import of the Mantras.

ĀRĀDHANA

(A RELIGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES
FOR THE TEMPLES
BY THE TEMPLES

(in Andhra State)

"Go deep inside the temple and you will find me there"—MOTHER

PUBLICATION OFFICE:

"ĀRĀDHANA"

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administration) Department (Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (Inland)	Rs. 12/-
PER SINGLE COPY	Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign)	24 Sh.

ఆరాధన

మన్మథ | మాసపత్రిక | అధిక భాద్రపదము

విషయసూచిక

పుట

తెనుగు

ENGLISH



"ఆనందరూప మమృతం య ద్విభాతి"

ఆరాధన

సకృ దేవ ప్రపన్నాయ 'త వాస్మీ'తి చ యాచతే।
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ॥

సంపుటము ౧ మన్మథ - అదిక భాద్రపదము సంచిక ౮

శ్రీకృష్ణదేవుఁడు - తత్త్వవిచారము

"కృష్ణభిక్షు"

[కృష్ణామండలమునందు బందరు - శ్రీకాకుళమురోడ్డుచెంత మొవ్వ యను గ్రామము కలదు. ఇది క్షేత్రజ్ఞు లని విఖ్యాతి గాంచిన మొవ్వవరదయ్యగారి జన్మస్థానమని వదంతి. క్షేత్రజ్ఞుల 'పదములు' సంగీత సాహిత్యముల సర్వాంగీణసమ్మేళనమున విఖ్యాతిఁ బడసియున్నవి. శృంగారరసనాయికాదిలక్షణములై నృత్యపరాయణజనమునకు జీవగఱ్ఱలై భాసించుచున్నవి. అవన్నియు 'మవ్వగోపాలా'ంకితములు.

ఎదుటిమూర్తి మొవ్వగోపాలునిది. ఈయన వేణుగోపాలుఁడు. విగ్రహము పాతపడియున్నను (బహుశః ఇది పల్లవులకాలమునాటిది కాఁబోలు) కమనీయముగ నున్నది. ఈ మూర్తియే క్షేత్రజ్ఞునికవితావిజృంభణ హేతు వందురు.

శ్రావణబహుళాష్టమి శ్రీ గోపాలనామకాపరబ్రహ్మము శ్రీ కృష్ణుని జన్మదిన మగుటచే నీసంచికయందు మొవ్వగోపాలుని చిత్రమును బ్రచురించితిమి. (ఈ ఆలయమునకు సంబంధించిన చిత్రములు కడపటి పుటయందుఁ గానవచ్చును!) కావుననే ప్రథమవ్యాసమున కృష్ణదేవుని గీర్తించునదిగా ప్రచురిత మైనది.]

1. ఉదయము

'శైవా వయం న ఖలు తత్ర విచారణీయమ్ పంచాక్షరీజపపరా నితరాం తథాపి। చేతో మదీయ మతసీకుసుమావభాసమ్ స్మేరాననమ్ భజతి గోపవధూకిశోరమ్॥' మేము శైవులము, అవిషయమున విచారింపవలసిన దేమియు లేదు, దానిలోను కేవలము పంచాక్షరీమంత్ర జపపరాయణులము; అట్లైనను నామనస్సు చిరునవ్వు తోటి మోముగల ఆ యతసీపుష్పవర్ణుని గొల్లయిల్లాలి బిడ్డను సేవించుచున్న దని శ్రీకృష్ణకర్ణామృతకారుఁడు బిల్వమంగళస్వామి అన్నాఁడు.

అయిదువేలేండ్లక్రిందటిమాట. లోకమెల్ల చీకట్లపా లైన యర్ధరాత్రి. యమునానదిచెంగట మధురానగరములో నొకకారాగారము. రక్షకభటులు పురవాసులు, ప్రకృతియే నిదురించుచుండినది. కారుమబ్బులు ఆకాశమును గప్పి యుండినవి. నైశ్శబ్ద్య మెల్లెడల విరాజిల్లుచుండినది. సంకెళ్ళతో నా కారయం దొకమూల దంపతు లిరువురు వాడిన మోములతో నున్నారు.

ఒకతేజము మెరసినది. దిక్కులు ప్రసన్నము లైనవి. మబ్బు తొలగినచోట్ల తారకలు ప్రసన్నకాంతులతో మెరసినవి. నదుల జలములు తేటపడినవి. శ్రోత్రియుల యగ్నులు శుభకరములై వెల్గినవి. మబ్బులు మెల్లమెల్లగా గర్జించినవి. సముద్రములఘోషలు వానికి బదులు పలుకుచున్నవి.

ఈబందీల కెదుట చతుర్భుజుడు శంఖగదాద్యాయుధుఁడు శ్రీవత్సాంకితుఁడు కౌస్తుభాలంకారుఁడు పీతాంబరుఁడు నీలవర్ణుఁడు ఆభరణాంచితుఁడు ఒకదేవుఁడు తోఁచినాఁడు.

ఆదంపతులు దేవకీవసుదేవులు. దేవకియన్నకు కంసుని కాకాశవాణి దేవకియష్టమగర్భము తన్ను చంపు నని చెప్పినది. వాడా దంపతులను ఖైదు చేసి వారికి పుట్టిన బిడ్డ నెల్ల చంపినాడు. ఇది ఎనిమిదవ కాన్పు.

ఆదేవుఁ డనుచున్నాడు. "నేను మీకు ముమ్మారు జనించుదు నని వర మిచ్చితిని. అది మీకు తెలియుట కిట్లు తోఁచితిని. కంసునివల్ల నా కపకారము కల్గునని మీకు

విషయమైనచో నన్ను గోకులమునకు గొంపోయి నందుని బాల్య యశోద శయ్యపై పరుండబెట్టుము. అందున్న బాలికను యోగమాయను తీసుకొనిరమ్ము. వచ్చిపోవుట కేయాతంకము నుండదు" అన్నాడు. వెంటనే ఆవిష్ణుస్వరూప మంతర్హిత మైనది. ఒకచిన్న బిడ్డ వారిచేతులయందున్నాడు.

ఆబాలుడే పరమపురుషుని పూర్ణావతారము. లోకకల్యాణమునకు దుష్టశిక్షణ శిష్టరక్షణలకు లీలామృతము నెల్లరు నాస్వాదింపను ఉపదేశామృతమును అర్జునుడు స్వీకరింపను తనపాదముల స్పర్శకు పులకరించు భూదేవిపై నడుగిడినవాడు—శ్రీకృష్ణుడు.

* * *

ఆనాడు శ్రావణబహుళాష్టమి. ఆపండుగనే శ్రీకృష్ణాష్టమిగా భారతహిందువు లుత్సవము జరుపుకొనుచున్నారు. ఆనాడు శ్రీరోహిణీనక్షత్రము. ఆనక్షత్రమున వైష్ణవులు కృష్ణజయంతిని ఆచరింతురుగదా.

* * *

పదియేడులాశిశువు వ్రేపల్లెలో బృందావనములో పెరిగినాడు. తన్నుచంపవచ్చిన యసురులను మట్టుపెట్టినాడు. 'పూతనాకంసాదిపుణ్యజనహారిణే' కొంచెము త్రిలోకప్రభువుల మని విర్రవీగిన దేవేంద్రాదులకు గర్వోపశమనము చేసినాడు. 'పురుహూతముఖదేవహితకరాయ' తనలీలలచే అశేషజనమును సమ్మోహితులం జేసినాడు. అతనిని గన్నవి చేతనములు నచేతనములును ద్రవించినవి. శ్రీకృష్ణప్రేమయందు మగ్నములైనవి. 'ఖగాః నగాః గావః' పక్షులు చెట్లు కొండలు ఆవులు 'మృగాః' మృగములు 'కేవలేన హి భావేన' కేవల మాయనురాగమహిమచేత, 'గోప్యః' గోపికలు 'యేన్యే మూఢధియః' బుద్ధికౌశలము లేని యితరులును 'నాగాః' సర్పములును 'సిద్ధా మామీయు రంజసా' సులభముగా నన్ను చేరినారు. అని భాగవతము ఏకాదశస్కంధమున కృష్ణవచనము.

అందును యశోదవాత్సల్యము సుదామాదుల సఖ్యము గోపికామలయనురక్తి పుణ్యశ్లోకులగు శుకాదియోగీంద్రులకు కీర్తనీయము లైనవి.

నివృత్తతర్షై రుపగీయమానాత్
భవౌషధాత్ శ్రోత్రమనోభిరామాత్ ।
క ఉత్తమశ్లోకగుణానువాదాత్
పుమాన్ విరజ్యేత వినా (అ) పశుఘ్నాత్ ॥

తృష్ణ లేని ముక్తులు ఆయుత్తమశ్లోకునిగుణములం బాడుచుందురు. భవరోగుల కది ఔషధము; ఊరక యేభావము లేక విన్నవారికిని అది చెవుల కింపు; మనస్సు కమృతము; ఆనందద్వేష్టయగు నిర్భాగ్యుడుదప్ప ఎవడు తత్కీర్తనమందు విరక్తి చెందును? అని శుకులవారితో పరీక్షిత్తు అన్నారు. లీలాశుకులు

'విచిన్వంతా మాత్మవిదః పురాణాః
పరం పుమాంసం నిహితం గుహాయాం ।
వయం యశోదాసుతబాలలీలా
కథాసుధాసింధుషు లోలయామః ॥'

ఆత్మను దెలిసికొను పెద్దలు హృదయగుహయందు దాగియున్న పరమపురుషుని వెదకుదురుగాక; మేమో యశోదచిన్నవానిబాలలీలలను కథామృతసముద్రమునందు ఆడిపోదుము; అన్నారు.

* * *

శిశువు పెరిగినాడు. మధురకు వచ్చినాడు; కంసుని అతనిచే పూర్వనియుక్తులైన చాణూరాదులను హతముచేసి కారాగారమందున్న ఉగ్రసేనుని (కంసునితండ్రిని) వెలికిం దెచ్చి రాజ్యాభిషేకము చేసినాడు. తనతల్లి దండ్రులను చెర విడిపించి పాదములయందు వ్రాలి 'తత్కింతు మర్హథ స్తాత, మాత ర్నౌ పరతంత్రయోః। అకుర్వతోర్వాం శుశ్రూషాం క్లిష్టయో ర్దుర్హృదా భృశమ్॥' 'అమ్మా నాయనా, మమ్ము క్షమించుడు. ఆకంసుడు దుష్టబుద్ధి. వానిచేతిలో మీ రెన్నో కష్టములు పడినారు. మేమో పరతంత్రులమై యుంటిమి. మీకు శుశ్రూష నిన్నిదినములు చేయలేకపోతిమి' అని సామాన్యునివలె కన్నీరు పెట్టుకొన్నాడు.

తాను సర్వలోకేశుడట; చదువవలెనట, ఇదియు నొక విడంబనము. కాశికి పోయి, అన్నగారు బలరామునితోంగూడ సాందీపని యను ఉజ్జయిని బ్రాహ్మణునియొద్ద సకలశాస్త్రములు సకలకళలు దినమున కొక్కటిగా చదివినారు. ఆగురువు ఇట్టివారు తనకు శిష్యు లగుట తన యదృష్ట మనుకొన్నారు. శిష్యులు తన్ను గురుదక్షిణ కోరుకొనమన్నారు. ఆగురువునకు వీరు లోకేశ్వరు లని తోంచినది. ఎన్నడో సముద్రమున మునిగిపోయిన తనకుమారుని తెచ్చియిమ్మన్నాడు. కృష్ణబలరాములు సరే నన్నారు. సముద్రునిదగ్గరకు పోయి అడిగినారు. ఆయన 'నేనుకాదు. శంఖరూపధరుడైన ఒకయసుర గ్రసించినాం' డన్నారు; వానిని చంపి పొట్ట చీల్చిచూచినను గురుపుత్రుడు కాన్పింపలేదు. యమునిదగ్గరకు వెడలిపోయినారు. ఆయన దేవేశ్వరులకు మ్రొక్కి తెచ్చియిచ్చినాడు. ఆగురు బాలకుని తమగురువున కప్పగించి కృతార్థులై యిలు చేరుకొన్నప్పటికి దూరమున ఇటు మగధయందు జరాసంధుడటు కాలయవనుడు తమపై దాడికి సన్నద్ధ మగుచున్నారు; ఈ కారుమేఘములను లక్షింపక బృందావనమున గోపికలను తన వియోగబాధచే తపించుచున్న వారి

దేవాప్తు ఉద్ధవుని బంపినాఁ డాప్రేమమయుఁడు. తన మేనత్త కుమారులైన పాండవులను సరిగ చూడ మని కౌరవేంద్రుఁడు ధృతరాష్ట్రుని కడకు అక్రూరునిఁ బంపినాఁడు.

2. రసరాజ్యము - తెనుగువారు

కృష్ణచరిత్రమున ప్రాయికముగా రసమయకాండ మింత టితో సమాప్త మగుచున్నది. తదుపరి కృష్ణుఁ డుపదేష్ట; భక్తులు తన్ను స్తుతింపఁగా వారి యంతరంగముల లోతులు తరచి చూచి వారివారి కనుగుణములగు తరణో పాయముల నుపదేశించువాఁడు. అయినను రసకాండ పూర్తిగా త్యక్తము కాలేదు. దశమస్కంధో త్తరభాగ మందలి రుక్మిణీనర్మఘట్టము, రాత్రి షోడశసహస్రరాజ కన్యల విరహగీతము, అను రెండుచోట్ల మాధుర్యవాహిని జాలువారుచున్నది. కాని బృందావనకృష్ణుడు రసమయ మూర్తి, తదుపరికృష్ణుడు జ్ఞానమయమూర్తి. ఇట్లనుటచే కృష్ణునం దొకప్పు డొకటిమాత్రమే యున్న దనుట గాదు. ఆయన యానందము ఘనీభవించిన మధురమూర్తియే 'ఆనందఘనః'. ఇతరుల కెట్లు తోఁచుచున్నాఁడో వారియం దేయేరసముల నాయనస్పర్శ బయటికిఁ దెచ్చు చున్నదో దానిని బట్టియే యీ విభాగము. మన దురదృష్ట మున రుక్మిణితోడ సల్లాప మేలకో రసవర్జ్యమై యంత రార్థముల వేదాంతోపదేశమున శుష్కముగా నున్నది. షోడశరాజకన్యల విరహగీతము పరిత్యక్తమయి యున్నది. అది రససిద్ధౌషధము. మచ్చున కొకటి.

'మేఘ, శ్రీమఞ్, త్వ మసి దయితో, యాదవేంద్రస్య
నూనం
శ్రీవత్సాంకం వపురివ భవాఞ్ ధ్యాయతి ప్రేమబద్ధః ।
అత్యుత్కంఠః చపలహృదయః అస్మద్విధః
బాష్పధామః
స్మృత్వా స్మృత్వా విసృజసి ముహుః దుఃఖదః
తత్ప్రసంగః' ॥

ఓయీ శ్రీమంతుఁడా, మేఘా, నీవు నిజముగా యాద వేంద్రునికి ప్రియుడవు గదా! (ఇంద్రునికి మేఘుడు ప్రియుడే గదా. కృష్ణునికి నీలవర్ణమేఘు డిష్టు డెట్లు కాక పోవును) ఆయనను శ్రీవత్సాంకుని మావలె నీవును ప్రేమ బద్ధుడవై ధ్యానించుచున్నావు. (శ్రీవత్సము) ఆ గుర్తుగల కృష్ణుడు నిద్రపోవుచున్నాడు. అది కలవా డింకొకడు లేడు. ప్రెమచేఁ గట్టుపడి నీ వెక్కడకు పోలేవు. మాటలాడ లేవు. ఊరక భావావేగమున మౌనముగ ధ్యానించు చున్నావు. నీకు ఉత్కంఠ మిక్కిలిగా నున్నది. నీ హృద యము వానియందు చపల మైనది (నీకు చపల-అనగా మెరపుతీవ; బంగారు తీగవలె నీ హృదయము మాకు స్పష్ట మగుచున్న దనుట.) అనుకొని అనుకొని మాటికి మాటికి బాష్పధారలు విడుచుచున్నావు. అతని ప్రసం గము దుఃఖద మోయి (అతని మాటలు) విరహమున తలపునకు వచ్చినప్పు డెల్ల బాధించును. అతనిపై యాసక్తియే యిట్టిది.)

* * *

తెనుగు వారి కూర్పత చెప్పలేను. వారికి శృంగారరసాధి దైవముగా సత్యభామ దొరకినది. వా రామెను రససామ్రా జ్యమున కధీశ్వరిని చేసినారు. రసప్రవాహములు పొంగి తెలుగునేలలను మృదుమధురములుగ చేసినవి. అందు మొలక లెత్తినది సంజీవన మైన రాజౌషధము. ఈ పుణ్యము గట్టుకొన్నది సిద్ధేంద్రయోగి. ఆయన భామ కలాపము శృంగారమందలి సూక్ష్మతమైకభేదములను నిష్ఠతో సంగ్రహించినది. కూచిపూడిభాగవతు లీయమృత మును తెనుగు మాగాణముసందుఁ బంచుటకు నియుక్తు లైనారు. ఈ వాహిని తరువాత తంజావూరుదాక ప్రవ హించినది. కాని యిప్పటికి మిగిలియున్నది తెనుగు దేశమునందే.

సిద్ధేంద్రుని ప్రభావమునకుతోఁడు ముక్కుతిమ్మనగారు నీరసమును వ్యాప్తికి తెచ్చినవారే. ఆయన ముద్దుపల్కులు ఆంధ్రచక్రవర్తి కృష్ణదేవరాయని మురిపించినవి. ఆయన పల్కులు కమ్మందనము చక్రవర్తి యంతఃపురమునను జొచ్చి అందలి కలతలను సమరసపరచినదందురు. పారిజాతాపహరణమునందు మొదటి యాశ్వాసము లనుభవింపని వానికి తెనుగు ప్రబంధహృదయము తెలియ దనియే చెప్పవచ్చును. అక్కడి 'భామ'గారు కేవలము తెనుగుభామయే. ఈనాటికిని ఈ భామప్రభావము తెనుగు స్త్రీలపైఁ జూడవచ్చును. కృష్ణుని దక్షిణనాయకత్వముకూడ ఈ రేఖయే 'గిరీశము'గారి కింత ప్రాముఖ్యత నిచ్చిన దన్నను తప్పు లేదేమో; మొత్తముమీద తెనుగువారు తాము వలచినవారు పాదతాడనము చేసినసూరకుందురు; తమ తిరస్కారమునకు (కారణమున్నను లేకపోయినను) పాత్రులైనవారు తమ్ము మెచ్చినను కన్నుమూని లేచి వారి యాదరమును బొగొట్టుకొందురనుట వారి యాధునిక సంఘ జీవనమే ప్రమాణము.—భవతునామ!

* * *

నారాయణతీర్థు లింకొకరు కృష్ణలీలానుభవమున తన్మయత్వము నందినవారు. ఆంధ్రులేకాని వారి రచనల కీవేశమున స్థానము లభించినది కాదు. వారి రచనల ప్రాదుర్భావమే అరవదేశ మందలి వరాహపురియందు. (కొందరు వరాహపురి తిరుమల యందురు గాని చరిత్రకారు లొప్పిన వాదము కాదు.) కాని తరంగములు తమిళదేశ

ము, సభికవ్యాప్తి సంపాదించి తెనుగువారా తరంగకీర్తన లందలి లయవిన్యాసముల నాదరించువారేగాని రసభావ యుక్తముగా నాస్వాదించువారు తక్కువ. అసలే తీర్థుల రచనయందు వేదాంతపుకషాయ మెక్కువ. స్వామిబాహ్య రూపవర్ణనయందు ఆయనగుణవర్ణనమునందు ప్రసక్తి విస్తృతముగఁ గానిపించుచున్నదిగాని భావరసముల తీరులకు సృష్టియుంచినట్లు లేదు. ఈ మాటలకు తెలుఁగు పెద్దలు మమ్ము క్షమింతురుగాక. తీర్థులకు తన్మయత లేదని యనుటకు లేదు. ఆయన కీర్తనల బాడుచుండగా స్వామి ఆయన యెదుట తదనుగుణముగ నృత్యము సేయువారట! ఒకనాఁడు కీర్తనసౌందర్యమునసుభ వించుచు గోపాలమూర్తి తప్పడుగు వేసెనట. తీర్థుల వారికి కోపము వచ్చి తంబురతో నొక్కటి కృష్ణుని బుజ మును వడ్డించిరట. పూజాసమయమున మూర్తిబుజమున కదుము గాంచి 'ఇది యే'మని తీర్థు లడిగిరి. కృష్ణుఁడు కారణము నెరిగించెనట. 'చూడు, నీవుకూడ తాళమున ప్రమాదపడవచ్చునా, ఇఁక నట్లు చేయకు' మని యూరార్చిరట. తెనుగువారీకీర్తనల ననుభవించు విధాన మునే మేము పేర్కొంటిమి. విశ్వనాథునివారి 'వేయిపడ గలయం'దు తరంగకాలక్షేపముప్రశంస యున్నది. ఆంజ నేయులుగారు 'బాలగోపాల' తరంగము నెత్తుకొనిరి. మృదంగమువాని చేయి పడిపోయినది! వాయులీనమువాఁ డెన్నడో విరమించియున్నాఁడనుట ఆ ప్రసక్తియందు గ్రంథకారుల మెచ్చుకోలునకుఁ బరమావధి యయినది. పిండితార్థము:—తరంగములందు రసానుభవము తక్కువ. రసమును నృత్యము చేయు విలాసినులందు పోయవలసి నదియే. స్వోద్భవముగ రస మందు వెలయదు. తరంగ ములును రుక్మిణీకల్యాణముతో ముగియుచున్నవి.

3. రసఘట్టములు

కృష్ణునిశైశవలీలలందు రసవరుక్షము లైనవి బాల క్రీడలు వేణుగానము రాసక్రీడ అను మువంతములు. సర్వమునకును symbolic అంతరార్థమును జెప్పవారి నటుండనిచ్చినను ఈమూటివలని యానంద మాబాల గోపాలము ననుభవించువారే. ఇందును సంస్కృతభాగవ తమునందలి బాలక్రీడాదికమును జదువునపు డనుక్షణము కృష్ణుని భగవత్త్వమే భోగ్య మగుచున్నది గాని అందు శృంగారవాసనలు తెనుగుభాగవతమునందువలె వెగటు గొల్పవు. ఉన్నటు లనువదించిన తెనుగువా రొప్పరని భావించినా డేమో పోతన. భార్యాభర్త లేకతమున నున్న పుడు కృష్ణుడు పాము వైచినాడట. చూ లగుటకు నేమూలముచెప్పు మన్నాడట. తను భర్తగ గైకొన్న సంతానము కల్గుసన్నాడట. ఇట్టి వికారములు లేక సంస్కృతభాగవతమున కేమి లోపము వచ్చినదో తెలియుట లేదు. సోదరభారతబాసలం దీవికారము లున్నట్లు కాన రాదు. ఈ వికారములకు సంతరార్థములు వ్రాయుటకు మనవారి బుద్ధికౌశలము వెనుదీయదు. జనుమంచివా రిన్నింటికి తమ 'కృష్ణావతార తత్త్వము' న నొకలక్షకోటి వ్యాఖ్యానములు చేసినారు. ఒకపాటిసాహితీపరులకును సంస్కృతభాగవతము నభ్యసించివారికిఁగూడ నీయంత రార్థములు స్ఫురింపవు. స్ఫురింపనివి ఉత్తమార్థము లెందో నిగూఢముగ నుంచి బహిరర్థముల జుగుప్సాకరము లుగ తీర్చుట ఆంధ్రకవులసంప్రదాయము కాఁబోలు. అట్లనుకొనుట కెఱ్ఱనగారిహరివంశము అడ్డువచ్చుచున్నది. లలితతమముగ బాలక్రీడను వర్ణించినాడు ప్రబంధపరమే శ్వరుడు.

బాలలీలారసము ననుభవించినవారలలో సూర్‌దాస్ లీలాశుకుల నుత్తమశ్రేణిలోఁ జేర్పవలసియున్నది. సూర్ దాస్ అంధుడు కృష్ణప్రేమచే సర్వవిషయముల నంధుడే యయినాడు. గోపాలకుఁడే అతని కైహికమునకు ఆముష్మి కమున కూతగఱ్ఱ. కనుక తనవాత్సల్యరసమును స్వామిపై నతడభిషేకము చేసినాడట. హిందీసాహిత్యమున నతని శశియని తులసీదాసును సూర్యుడనియందురు. ఎట్లయి నను గ్రుడ్డికవి హోమరు 'ఇలియడు'నకు గ్రుడ్డికవి మిల్టన్ 'పారడైజు లాసు'నకు గ్రుడ్డికవిసూరుని కవిత్వము నకు ప్రపంచమున తారాకాంతి తప్పలేదు. శాశ్వతప్రభ లీనుచుండును. కాని అతని కవిత్వము భారతదేశజను లందరికిని గ్రోలగలది కాలేదు. అతఁడుగాని ఖాఖాఖానాను గాని మనను ద్రవించు కవిత్వమును హిందీయందు నిక్షే పించినారు. లీలాశుకులు తమప్రేమామృతమును సర్వ భారత సాధారణమగు సంస్కృతమునం దుంచుటచే ఆసేతుశీతాచలము ఆయమృతవాణి నిత్యోపభోగ్య మగు చున్నది. లీలాశుకులే పూర్వాశ్రమమున మళయాళ రాజ్యమున భారతనదీతీరముననున్న 'కోదండమంగళ మున కగ్రహారికులు. వారు సన్యాసము గ్రహించిన తర్వాతిదేమో ఈ కర్ణామృతము. ఇది కేవలము శ్రీకృష్ణునికే కర్ణామృతముగాదు. వినునెల్లరకు

> 'ఈశానదేవచరణాభరణేన నీల
> దామోదరస్థిరయశస్తబకోద్గమేన ।
> లీలాశుకేన రచితం తవ దేవ కృష్ణ
> కర్ణామృతం వహతు కల్పశతాంతరేపి ॥

'వహతు' అననేల? ప్రవహించుచునే యున్నది. కావు ననే 'ఇంత కర్ణానంద మేమి' యని చైతన్యమహాప్రభు లీగ్రంథమును దక్షిణదేశమునుండి తమవెంట గొంపోయి రఁట.

గోపాలచరితమును బాలకాది వయోభేదముల నెంచు టయే తప్పు. ఒక్కొక జనునిమనస్సు ననుసరించి ఆయన వానిని తోచుచుండెను.

'మల్లానాం అశనిః, నృణాం నరవరః స్త్రీణాం స్మరో మూర్తిమాన్
గోపానాం స్వజనో, ఽసతాం శాస్తా, స్వపిత్రో శ్శిశుః, ॥
మృత్యుర్భోజపతేః విరాడవిదుషాం తత్త్వం పరం యోగినాం
వృష్ణీనాం పరదేవతేతి విదితః........ ॥

సకలసభాజనుఁడు స్వామి, మల్లులకు పిడుగు(రౌద్రము) నరులకు నరవరుడు (అద్భుతము), స్త్రీలకు మూర్తి దాల్చిన మన్మథుఁడు (శృంగారము) గోపకులకు స్వజనము (హాస్యము) దుర్మార్గులకు శాసకుడు (వీరము) తల్లిదండ్రులకు శిశువు (దయ) అట్లట్లు.

4. వేణుగానము

వేణుగానలీల త్రిలోకసమ్మోహక మయినది. పంచ భూతములలో ఆకాశధర్మము నాదము; సృష్టి కగ్రేసరము. దానిశక్తి అప్రతిహతము. మనసు నది యాకర్షించునట్లే దియు నాకర్షించదు. గోపాలుని వేణువునందలి మోహక శక్తి వేణువునో దానిరంధ్రముల బూరించు మారుతునిదో, లేక గోపాలాధరప్రభావమో గోపీభోగ్యమైన గోపాలాధరము నందలి అమృతము వేణురంధ్రమున బ్రవహించినదో విన్నవారెల్ల, విన శక్తి లేని యచేతనములుకూడ ముగ్ధము లైనవి; దానిశక్తికి గోపిక లనుచున్నారు 'చెలులారా, ఈ వేణువుభాగ్యమేమి! దీనిభాగ్యమునకు (వృక్షజాతిలో చేరినందున తండ్రులగు తరువులను తల్లులవలె నీరు పోసి పెంచిన నీటిమడుగులును పులకరించి యానందా శ్రువుల మధుధారామిషమున దాల్చినవి." లీలాశుకు లందురు "కి మప్యంతస్తోషం దదతి మురళీకేళినినదాః" మురళీనాదము లంతరంగమునకు ఏదో అనిర్వాచ్యమగు సంతుష్టి నిచ్చుచున్నవి" అని వారు తృప్తినొందుదురు. ఆయనకటాక్షములకు మాధుర్యము మురళీనినాదముల ననుసరించుటచేత వచ్చినదట. ఆయనమురళీనినాద ములు తమసమాధిని భంగము చేసినను చాలును వారికి. 'త దేవ లీలామురళీరవామృతం సమాధివిఘ్నాయ కదా ను మే భవేత్' ఆగీతము 'మధుస్ఫీతము' తేనెలు నిండి నది 'కిమపి మధురా చాపలధురా' ఏదో మాధుర్యమం దున్నది. దాని కొక్కక్రమమును లేదు. ఎట్లది ప్రవహిం చునో లీలాశుకులు ఆ వేణువునే స్వామికి తమ దశను విన్నవింపుమని అంతగా దానిని గౌరవించినారు "అయి మురళి కథయ రహసి కర్ణే మద్దశాం నందసూనోః."

మురళీనాదశక్తి లోకము నెట్లు వశీకరించినది భాగ వతము నందలి శ్లోకామృతములు వెల్లడించుచున్నవి. దశమస్కంధమునందు ౩ అధ్యాయమున 'ఆ నాదముచే కొండమీది సకలసత్త్వములును తమ చేష్టల నుడిగినవి. దేవతాస్త్రీలును దానిని విన్నంత నుద్రేకముపాలై వస్త్రబంధ ములనే మరచినారు; మృగశిశువులు తల్లులపాలు త్రావుచు దానిని మాని కన్నులు మూసికొని కన్నీరు పెట్టుకొన్నవట; కన్నులు మూసికొని ఆ గీతమును వినుచున్న వములు బహుశః మును లేమో! నదులు గీతమునకు సాక్కి ప్రవ హించుట మాని ఎదురెక్కి ఆయన పాదస్పర్శమునకై గతులు తిరిగినవి.' శుకు లింత వర్ణనచేసినను వారికి తృప్తికాలేదు. ముప్పదియయిదవ యధ్యాయము (దానిని 'యుగళగీత' యందురు; రెండు శ్లోకము లొక్కటిగావ మును వర్ణించును. అమృతస్యంశము ఆయన వామ బాహువునందు వామకపోలము నుంచి భ్రూచాలనము చేయుచు ఎప్పుడు పూరించునో వేణువును, అపుడు వ్యోమ యానులైన సిద్ధుల వనితలు గుంపులు గుంపులు గూడి వ్రజమునందలి వృషములు మృగములు గోవులు చెట్టుల మీది మయూరములు నదులు వనలతలు తరువులు సరసి నున్న జలవిహంగములు మేఘములు దేవలోకవాసులు ఎట్లెట్లు పరవశము లైనవో, అపారవశ్యమున నెట్లు మేనులు మరచినవో కనులఁ గట్టుచున్నది. పోతనార్యునివాక్కీఘట్ట మున రసప్రవాహము అయ్యును సంస్కృత భాగవత మును, ఈ ఘట్టమును జదువుదుమేని ఆ పారవశ్యమున పతితలగు మనముండము. తెనుగుభాగవతపఠనకాలమున మనముందుము. ఉండి యనుభవింతుము.

5. రా స క్రీ డ

కృష్ణవృత్తాంతమున రాసక్రీడయంత వివాదముల కాస్పదమైన విషయము వేతొండు లేదు. కృష్ణుఁడు గోపి కల ననుభవించెనని గొందఱు. కాదని గొందఱు. అర్థ ములు టీకలు సారస్యములు వివరణములు ఈరెండు వాదములవారును వర్ణింతురు. భాగవతమునం దున్నది ఈమాత్రము. ఇరువురి గోపికలమధ్య నొక్కొక్క కృష్ణుఁడు ఒకచేత నొకరి కంఠమును ఇంకొకచేత నింకొకరి కంఠ మును కౌగిలించినాఁడు. ఆ 10-దశమస్కంధము. ఒకతెకు తాంబూలచర్వితము నిచ్చినాఁడు. ఒకతె యలసి అతని హస్తమును తన స్తనముల నుంచుకొన్నది. శ్లో: 8. 'ఏవం పరిష్వంగ, కరాభిమర్శ స్నిగ్ధేక్షణోద్దామ విలాసహాసైః' శ్లో 27. 'సిషేవ్య ఆత్మన్యవరుద్ధసౌరతః' ఇంద్రియస్ఖలనము చేయక క్రీడించినాడు. అనఁగా పర దారాభిమర్శనమే పరీక్షితునికిఁ దోచి ఈప్రతీపాచరణ మేమి? అని అడుగగా శుకులవారు "ఆదేమి? ఆయన

పరదారాభిమర్శనము చేయుటా పని నెనలేదె" అయనకు ఇతరవిషయముల సమాధానము చెప్పినాఁడు.

రాసక్రీడాపట్టము అయిదధ్యాయములు. దీనికి నక లార్థములు చెప్పుదురు. కొందఱు జరిగినది నృత్యలీల రాసమను మండలాకారనృత్యమే, ఇతరక్రీడలేవియు లే వందురు రాసక్రీడ యన కొందఱికి వివిధశక్తులఁ దన చుట్టు తిప్పుచు తాను మధ్యమున నుండి పరమాత్మ జీవ చక్రమును ద్రిప్పుచుండుట. కొంద ఱాధునికులమతమున కృష్ణుఁడు వ్రజస్త్రీల ననుభోగించినాఁడు. తన యోగశక్తిచే గోపిక లెందరో అన్ని కృష్ణరూపములఁ దాల్చినాఁడు. యోగశక్తిచేననుడు, మాయాశక్తిచే ననుడు. అంగములను పెంచినాఁడు. లేకున్న పదియేడుల బాలకునికి-అప్పటికిఁ గృష్ణుని వయస్సు—కాపురముసేయు గృహిణులను కంఠ ముల చేతుల గౌగిలించు వపుఃపరిణామ మెట్లు కల్గినది? కనుక కృష్ణుఁడు దోషి.

మనమతమున నేతద్వాదులు పాపిష్ఠులు. భగవంతుఁడు కాక మరియెవఁడు తనదేహము నన్ని దేహములుగా చేసి కొనగలఁడు? కృష్ణుఁడు భగవంతుఁడైన చిత్స్వరూపుఁడే. ఏ స్త్రీపురుషయోగమునను అనుభవము చిత్తుదిగాక జడము దగునా? చిత్తుకు 'తన' వారు 'పరులు నున్నారా? కనుక పరదార లనుట యెట్లు పొసగును? పరదారల నంటరా దనుట సామాన్యుల కనఁగా భగవంతునికన్న నితరులకు నిషేధము. విధినిషేధములు కేవలసాత్త్వికులై భగవంతునిఁ జేరుటకుఁగాని భగవంతునికి విధినిషేధము లేమి? ఈ కార్యమున నాయనకు స్వస్థితినుండి చ్యుతి యుండునా!

ఈక్రీడను జెప్పినది శుకులు, అపధూత, చెప్పినది పరీక్షిత్తునకు; మరణోన్ముఖుఁడై ప్రాయోపవేశము చేసి సద్విషయశ్రవణమాత్రమున కడతేరవలె నని యున్నవానికి. ఈ ఆఖ్యానశ్రవణఫలమును శుకులుఁ "భక్తిం హరౌ భగవతి ప్రతిలభ్య కామం హృద్రోగ మాశ్వపహినో త్యచిరేణ ధీరః" ధీరుఁడై భగవంతునియందు భక్తిని పొంది హృదయరోగ మైన కామమును బోగొట్టుకొనుట; ఇందు దోషశం కవలదు.

6. క్రీడారహస్యము

ఈ క్రీడారహస్య మేమి? అదేమో ఆ వ్రజమువారికి తెలియలేదు. పోతనగారు 'తమకు జేయు నను్గ్రహంబు లని యెఱుంగక' అని తేల్చివేసినారు. ప్రాకృతబాల కుడు గాడు శ్రీకృష్ణుఁడు. 'నేను భగవంతుఁడను' అని యడుగడుగున చెప్పినాఁడు; అట్లే యాచరించినవాఁ డాయన కనుక నన్ని లీలలందును యేమో పరమార్థ మున్నది మన మెంత వెదకినను మన మీస్థితికిఁ బోయి కారణజగత్తును శోధించగలమా? మనకుఁ దెలిసిన దుష్ట శిక్షణము గానవచ్చునుగాని నవనీతచౌర్యాదికముల గోపికా వస్త్రాపహరణమున రాసక్రీడావిహారమున నీయన చేసిన శిష్టరక్షణ మేమి? ఈ నిగూఢార్థము మనకుఁ దెలియవలె నన్న నాయనయో శుకులో చెప్పవలెను. చెప్పియు నున్నారు. ఆ ప్రకృతిరహస్యము ఆ పరమపురుషుని కరుణాపర్షరహస్యము శరదృతువర్ణనమునందున్నది. అ-20, శ్లో 42. "శరదర్కాంశుజమ్ తాపమ్ భూతానా ముడుపోఽహరత్ । దేహాభిమానజం బోధం ముకుందో వ్రజయోషితామ్॥" ముకుందుడు వ్రజస్త్రీలకు దేహాభిమానజ మైన బోధమును (అనగా అజ్ఞానమును అహంకారమమ కారాస్పదమును) పోగొట్టినట్లు శరత్సూర్యునికాంతి వేడి మిని భూతములకుఁ బోఁగొట్టెను. ఇదియా రహస్యము! సమన్వయింపుఁడు? నవనీతచౌర్యాదులు మమకారమును ద్రవ్యవిషయమునఁ బోగొట్టనవిగదా! గొల్లవాండ్రకు ప్రాణము వారిద్రవ్యములైన పసువులు గోరసములు, వానికి నష్టము కల్గించును, తాను వారికి ప్రాణాధికుఁడు, తనకై యానష్టమును వా రోర్చుకొందురు. మానవసహజ మైన లోభము నిట్లు వారు తనయందలిప్రేమచేఁ బోగొట్టి నారు. స్త్రీలకు సహజమైనది సిగ్గు; మానరక్షణార్థము ప్రాణత్యాగము చేసినవా రున్నారు. తాను వారివస్త్రముల హరించును; ఆదశలో వారిని రెండుచేతుల నెత్తి నమ స్కరింపుఁ డనును. తనప్రేమచే వా రోర్చుకొందురు. పురుషులకు బలవంతులమను గర్వము హెచ్చు; వారు చేయలేని పనులను తాను చేయును, వారిబలగర్వము డిందినది. భగవద్దర్శనము కావలయు నన్న లౌకికమర్యా దలు సడలవలెను. అప్పటికిఁ గాని సర్వాంగీణమగు శరణాగతి సర్వస్వార్పణము కాదు. భార్యాభర్తలబంధము కారణజగత్తు వరకుండు బంధము. మునిపత్నులకు మొదట తర్వాత గోపికలకు అది తాను తొలగించును. తనకై తనవేణుగీతమును విన్నంతమాత్రమున 'పతి, సుతా, న్వయ, భ్రాతృ, బాంధవా నతివిలంఘ్యంతేఽచ్యు తాగతాః' సమాజధర్మములు ప్రేమపరాకాష్ఠయందు లుప్తము లైనవి. ఆముష్మికముగ తామే భగవత్ప్రియుల మను గర్వము కలుగును. తా నదృశ్యుఁ డైనాఁడు. గోపికలు గీతములఁ బాడవలసివచ్చినది. భగవంతునికి తమయందే కరుణ యను భావము వారికిఁ గలదు. బృందావనమును వదలి కృష్ణుఁడు మధురకుఁ బోయిన తర్వాత మరల నక్కడ యడుగుపెట్టలేదు. వారికి పరి తాప మగ్గల మైనది. ప్రాకృతస్త్రీలవలెనే తమకు నవతు లైన మధురాపురినారీజనమును వారు ఉద్ధవునిముందు శపించినారు. లాభములేకపోయెను. ఎన్నాళ్లకో భగ వంతుఁడు కురుక్షేత్రమున వారికిఁ గనఁబడి ఉపదేశమును చేసినాఁడు. అ-82, శ్లో 45-

" అహం హి సర్వభూతానా మాది రంతో ఽంతరం బహిః ।
భౌతికానాం యథా భూ మిర్జలవాయ్వాది రంగనాః ।
ఏవం భూతాని భూతేషు తథాచాత్మా త్మనా తతః ।
ఉభయం మ య్యథ పరే పశ్యతేదంత దక్షరే॥

నేను సర్వభూతముల కాది అంతమును అంతరము లను. వస్తువులకు పంచభూతములవలె. ఇట్లు భూతము లను (లోకవస్తుజాతమును) పంచభూతములందు. వీని యందు ఆత్మ తానుగా వ్యాపించియున్నది. భూతములు ఆత్మ రెండును అక్షరమునైన నాయం దున్నవి చూడుడు. ఏజ్ఞాని కింతకన్న నెక్కుడు వలయును? ఇది జ్ఞానము కాదు భక్తి యనియు నిర్వచించిన నిర్వచింపనుండు. నష్టము లేదు. తపస్సుచేయని వ్రతములబూనని శాస్త్ర ముల చదువని గోపికల కీయుపదేశ మొసగుట కెంత వారిని దీర్పవలెను.

7. పూర్వగాథలు

కొందరు గోపికలు శ్రీరామావతారకాలమున ఋషు లనియు, కాదు గోలోకమందలి యచ్చర లనియు, కాదు నారాయణఋషిచే శపింపఁబడిన దేవకాంత లనియు కొన్ని కారణములవలన నిందు జన్మించి రనియు గోవులు నట్లే వేదము లనియు గొల్లలు దేవత లనియు పక్షులు బృందా వనముచెట్లు మృగములు కొంతలు నదులందరు పక్వ జీవులనియు పరిపూర్తికిఁగాను కృష్ణావతారమందు బృందా వనమున జన్మించినవా రనియు నందురు. బ్రహ్మ వైవర్త దేవీభాగవతాదిగ్రంథములం దట్లే కలదు. కాని మననమ్మకముల ప్రకారము ఒక్కొకపురాణ మొక్కొక కల్పమునఁ జరిగినది. కనుక అన్నియుఁ దెచ్చి ఈవైవ స్వతమన్వంతర జన్మకి ముడిపెట్ట వలసిన యవసరము కానరాదు ఈ కల్పవృత్తాంతము కృష్ణునిది భాగవతము నందే కలదు. అం దీవరదానాదికముల ప్రస్తావము లేదు. కృష్ణులు ఆ బృందావనవాసులు పూర్వజన్మాదికములఁ జెప్పలేదు దేవకీవసుదేవుల యశోదానందుల పూర్వజన్మ వృత్తాంతములఁ జెప్పియున్నారు. తాను గోపికల నుద్ధరిం చుట ఆ ప్రాతచరిత్రలవలన నని గోపాలప్రభువు చెప్పడు. 'కేవలేన హి భావేన సిద్ధా మా మీయు రంజసా' తీవ్ర భావము ప్రేమ యను దేమైన ననుడు; అది ద్వేషము కావచ్చును, భయము కావచ్చును, తీవ్రభావమున భగ వంతునిదప్ప వేఱు విషయము తెలియకుండు మేని ముక్తి తప్పదు. తన్ను ద్వేషించిన శిశుపాలాదులను అంత్యక్షణ ముల భారతయుద్ధమున తన్నుఁ జూచుచు మరణించిన రాజులకు ముక్తి నిచ్చెను కృష్ణుఁడు.

ప్రాతకథలఁ ద్రవ్వుటలో నొకచి క్కున్నది. కృష్ణభక్తు లలో విభాగములు కల్గినవి. బ్రహ్మవైవర్త ప్రాధాన్యమున గోలోకవాసి కృష్ణునికి రాధకు గోపికలకు సుదామాదిభక్తు లకు ప్రాధాన్య మిచ్చు భక్తులు కొందరు, అందును చైతన్యమహాప్రభుసంప్రదాయమువారు భగవద్విరహ భావ ములకుఁ బ్రాధాన్య మిచ్చువారు; ఇతరులు వల్ల భాదులు పుష్టిమార్గమునకుఁ బ్రాధాన్య మిత్తురు. పుష్టి మార్గమున సారాంశము భగవ దనుభవము. భాగవతభక్తి ఈ రెంటికి నీషద్భిన్నము. భాగవతసారమును శుకులు ఏకాదశస్కంధమును ఉద్ధవగీతాంత్యమని కంఠోక్తిగఁ జెప్పియున్నారు. "య ఏతదానంద సముద్రసంభృతం జ్ఞానామృతం భాగవతాయ భాషితం" ఆనందసముద్రము నుండి జ్ఞానామృతము దీసి దాని కర్తలు భాగవతులు కనుక కృష్ణుడే 'కృష్ణేన యోగీశ్వరసేవితాంఘ్రిణా' యిచ్చినాఁడు 'నిగమకృదుపజహ్రే భృంగవద్వేదసారమ్' వేదములుచేసినవాఁడే వేదసార మిందు చెప్పినాడు. కావున భాగవతసారము తత్కారునిమతము భాగవతత్వము అధి కారము, వారికి భగవంతుఁ డిచ్చునది జ్ఞానము. చైతన్యుల యభిప్రాయ మది కాదు. వారికి భక్తియే ఉపాయమును ప్రాప్యమును, వారిసాధనము మధురభక్తి, దేహాభిమాన నాశము గాదు.

8. మ ధు ర భ క్తి

ప్రాచీన సూత్రగ్రంథములందు భక్తి నిర్వచనమున 'సాత్వస్మిన్ పరమప్రేమరూపా' నారదభక్తిసూత్రము-2. 'యథావ్రజగోపికానామ్' నా॥ భ॥ సూ॥ 21. అని లక్ష ణము లక్ష్య మొసగబడినవి. తర్వాత చైతన్యుల కాలము వఱ కెవరును ఈమార్గమునఁ బ్రసిద్ధులు లేరు. ఈ యయిదువేలేండ్లకాలము భక్తులు కరువైరా?

చైతన్యులు మహాప్రభువు. ఆయనకుఁ గృష్ణుఁడు ప్రియుఁడు ప్రాణములకన్న; తానే రాధిక, కృష్ణుఁడే ప్రాణ నాథుఁడు. కాని ఆయన సంభోగప్రేమ నుపదేశింపలేదు. విరహార్తి ప్రాప్తికన్న మధురతర మని దానినే యుపాసించి నాడు. వారి శిష్యులు రూపసనాతనగోస్వాములు, ఇతరులు బృహద్భాగవతాదుల రచించి సిద్ధాంతము చేసి ఈప్రేమ మార్గమును వ్యాప్తికిఁ దెచ్చినారు. మధురాప్రాంతమున రాజస్థానచంద్రకళ మీరా బృందావనగోపాలుఁడు 'మీరా కే ప్రభూ గిరిధర నాగర' అని స్వామికి తన ప్రేమామృతా భిషేకము నొసగినది. కాని యిందును ప్రణయిని విరహార్తి యే యుజ్జ్వలించినది. నిర్మల చేతస్కులు స్వామిని బొందిన తర్వాత నుందురా? సంభోగశృంగారమును చౌశీతిబంధ ముల కళాస్థానస్పర్శనముల దశవిధచుంబనాదికముల నఖరవక్షతముల వర్ణింతురా? క్షేత్రయవలె; వారి కెప్పుడును మీరా యున్నట్లు "గగనమండలపర్ సేజ పియాకీ— శూలీఊపర్ సేజ హమారీ—కిస్ బిధ్ మీలనా హొయీ"

ఆకాశమండలముపైన స్వామిసెజ్జ (ప్రపంచ) శూలములపై తమసెజ్జ మేళసి మెట్లు సంభవించును. వారియనుభవము స్వప్నాదికములందు కాదు, ఇంద్రియ ప్రపంచమునకు నవతరించునందురా? ఆకాలమునందును సాక్షాత్తు భగవంతునితో తనక్రీడ నభివర్ణించిన కవి లేడు. శ్రీరామకృష్ణపరమహంసయు రాధికాభావమునఁ గృష్ణుని గొంత కాల మారాధించినవాఁడే కాని అందును స్వామితో క్రీడాశృంగారములు పల్లవింపలేదు.

సాత్త్వికభక్తు లున్నఁ గొంచెము రజఃప్రకృతిఁగల వారు నుందురు వారిఁకి చైతన్యసిద్ధాంతము నందిచ్చినది. ప్రేమ కామములు బిన్నములని, మొదటిది స్వాసంచ ప్రయోజనము గావని, ద్వితీయము అట్టిదని, సిద్ధాంతులు విభాగముపెట్టి గోపికలకుఁ గామము అనగా స్వేంద్రియ తృప్తి ఉద్దిష్టము కాదని వారు తాము లేకున్న గృష్ణుడు తల్లడిలిపోవు నేమో! అను నాతురతతోనుండువా రని యొక వాదమును జయలుదేరఁదీసినారు. ఇది యెంతవఱకు నిజమో భాగవతము సాక్ష్యము చెప్పుచున్నది. స్కంధము 10—ఏకవింశాధ్యాయము-శ్లో 9 'దామోదరాధరసుధా మపి గోపిభోగ్యాం' దామోదరుని యధరసుధ గోపికలకే భోగ్యము. 29 అధ్యాయము శ్లో 35 "సించాంగజం త్వదధరామృతపూరకేణ హాసావలోకకలగీతజహృచ్ఛయాగ్నిమ్" మామన్మథాగ్నిని నీయధరామృత ప్రవాహముచే నార్పుము! శ్లో 38. "తీవ్రకామతప్తాత్మనాం" వారి మనస్సులు తీవ్రకామముచే తపించుచున్నవి.40" కాస్త్ర్యంగ తే కలపదాయతవేణుగీత సంమోహితా ర్యచరితాత్ న చలేత్ త్రిలోక్యాం" ఓయీ! నీ వేణురవముచేఁభ్రాంతిపడిన యేస్త్రీ ఆర్యచరితముండి భ్రష్టగాదు? శ్లో 41:—" విధేహి కరపంకజమ్ తప్తస్తనేషు" నీకరపంకజమును తపించుచున్న మాచనుల నుంపుము. ఇవి చాలును. గోపికలకు తమయింద్రియతృప్తి యక్కరలేదట. శ్రీకృష్ణునికి వీరి ననుభవింపకున్నఁ దృప్తి యుండదనియే వీరి భావమఁట.

శుకులు సాక్ష్యమిచ్చుచున్నారు. అ-29, శ్లో॥ "త మేవ పరమాత్మానం జారబుద్ధ్యాపి సంగతాః। జహు ర్గుణమయం దేహం" జారబుద్ధితో సంగమించినను సూక్ష్మదేహము విడిచిరి. కృష్ణుఁడే సాక్ష్యమిచ్చుచున్నాడు. స్కం॥ అ॥ 16- శ్లో 6 మొదలు॥ "కుబ్జా వ్రజే గోప్యః" శ్లో 13. 'మత్కామాః రమణం జారం మత్స్వరూపావిదో ఽబలాః" వారు నాయందుఁ గామము కలవారు. నేను వారికి రమణుఁ డని జారుఁడ నని తలంచిరి. నా స్వరూపము వారికిఁ దెలియదు.

ఇన్నియు ఒక తెగవారికిఁ బ్రమాణములు కావు. ఈ అనుభవపంథ జయదేవుని గీతగోవిందములోఁ బ్రథమతః ఆవిర్భవించినది. 'యది విలాసకలాసు కుతూహలమ్" విలాసకళలందుఁ గుతూహల మున్నచో తన కావ్యము వినవలసినది. మంగళశ్లోకమున ఆయన వర్ణించినది రాధాకృష్ణుల ఏకాంతకేళులను. నిర్వహణమందును పురుషాయితరతి పర్యంతము జయదేవుడు ఆ యాదిమ దంపతులను విడువలేదు. పశ్చిమదిశను దీనికిఁ బుష్టిమార్గ మని పేరు పెట్టి వల్లభాచార్యులు (మన తెనుగువారే లెండి) అనుభవశృంగారప్రధానపంథను లేవఁదీసినారు. కడకు వల్లభపీఠమువారు హైకోర్టులలోను నిందఁబడిరనుట అంతః రెఱిగినదియే. అనుభవపద్ధతిని స్వామిని సేవించుట కాపాలికుల చక్రసాధనలకంటె ఎట్లు బిన్నమో వామాచారమునకు భైరవభైరవీ క్రీడలకు ఎట్లు వేరో పంచమకార సాధనము కెంత దూరమో మాకు తెలిసికొన సాధ్యము గాకున్నది. గురువునకు భార్యను ప్రథమసంగమమున కర్పించుట—భగవద్బుద్ధితోనే లెండి—వల్లభ సంప్రదాయమునఁ గొంతకాల ముండిన దందురు. రామానుజకూటములందు అవికల పండుగ లిత్యాదులు జరుగుచుండినవిగా వినికి అనుభశృంగారపరిణామ మిది.

9. అంతరార్థవాదులు

కొందరు గొప్పవారికి స్త్రీ ఎవరైనను ఏ పురుషునైనను గలసిన దన్నంతనే జీవాత్మ నాయికయై పరమాత్మ యను నాయకుని గలసిన దనిపించును. అట్లుగా నంతరార్థము గ్రహింపవలసినదిగా వారి బోధ. కాని యా క్షేత్రయ పదములందు దాటరాని యాతంకము లీగ్రహణము కడ్డుగా నున్నవి. పెద్దపెరిగినతర్వాత నిన్ను గ్రహింతునని చిన్ననాటే నాయికతో నన్నాడట* నాయకుఁడు. డబ్బియ నవసరము లేనట్లు చేసెద నన్నదఁట నాయిక.† కాని జీవాత్మ పెరుగుట యేమి. విషయపూర్ణ మగుటా? అట్లయినఁగాని పరమాత్మ గ్రహింపఁ డనుట క్రొత్త వేదాంతము. జీవాత్మను గలయుటకు కన్నెరికపుటావి పరమాత్మ యీవలెనా? ఎవరికో? సగుణబ్రహ్మవాదులును విషయ సంపత్తి భగవానుని కరుణకు అర్హత నొసంగు నని యనుట లేదు.

ఈ యర్థము లీపెద్దలు చెప్పుదనుక కేవల మీపదములఁ జదివినంతమాత్రమున మనకు స్ఫురింపవు. సదర్థ

---

* పమ్మిన వేడుకతో భామ నీవు ప్రౌఢైతే కమ్మవిల్తుని కేళి గలసే మన్నది నిజమై.

† అన్నున మావారు వరా లలడుగకుండ జేసేగాని.

ములు గ్రహింపరానట్లు పూడ్చిపెట్ట నేల? భాగవతము చదివినవారికిని గ్రహింపనట్లుగా వ్రాయనేల? ఎల్లరకు సులభగ్రాహ్యముగా జుగుప్సాకరములగు వర్ణనముల నింపనేల?

తెనుగువారు - మధురభక్తి

తెనుగువారియందు ప్రసిద్ధులైన, జనసామాన్యమును ఉద్బోధించిన జనులే తక్కువయేమో? తెనుగుదేశమున రామదాసు, తరిగొండ వేంకమ్మ, క్షేత్రయ్య మొదలైనవారిని వ్రేళ్లపై లెక్కపెట్టవచ్చును. తెనుగువారికి రాము డిష్టదైవము; కృష్ణుడు రసనిర్ణేతయని తోచుచున్నది. క్షేత్రయ తక్క కృష్ణాంకితముగా గ్రంథములను రచించిన భక్తుని చూడలేము. తరిగొండవేంకమ్మ 'పదములో శృంగారసారంబుగా శృంగారాకృతితోడ' వచ్చిన స్వామిని గొల్చినదే. కాని ఆమె యుపాసనా పద్ధతులు మనకుఁ బరిచితములు కావు. ఇక అన్నమయ్యగారు శృంగారపూరంబుగా వేంకటేశుని అలర్మేలుమంగను అధికరించి పదములఁ జెప్పినారు కాని వారి రచన వర్ణనయే. (Descriptive) తాము వారిని శృంగారమధురపద్ధతిలో నుపాసింపలేదు. తానే నాయికగా ఆయన భావించలేదు ఆట్లు బావించుటే మధురభక్తిసార మని తత్త్వవిదులమాట. అట్లుపాసించినవాడు క్షేత్రయ యని ఆ పదములందుఁ దానే నాయికయై మువ్వగోపాలుని అనుభవించి చొక్కిన వాడని కొందఱు చాటుచున్నారు. ఇటీవల అప్పారాయన-పాదకత్వమున నొకటి గిడుగు సీతాపతులసంపాదకత్వమున నొకటి 'క్షేత్రయ్య పదము'లను గ్రంథములు ప్రకటిత మైనవి.

ఈ పదములం దొక చిత్రము గలదు. క్షేత్రయ్య నాయికయే గాక నాయకుఁడు నైనాడు. పురుషవిరహమును వర్ణించుపదములు నందున్నవి తన్ను భగవంతుని అభిన్నులుగా రచించినాడని వాదమేని మధురభక్తి సంప్రదాయమున నట్టిది లేదు. కాక విస్సావారన్నట్లు క్షేత్రయ ఆత్మోదంతమును పదములందుఁ జూతుమేని తేలుసారము. క్షేత్రయ్య మొవ్వపురివాడు. ఒకవారకాంతతో చిన్ననాడె నేస్త మయినది. ఈ తగులమును పెద్దలు మెచ్చమిచేత కాంచి కేగినాడు. అందతనితో అతని ప్రియయుఁ జేరుకొన్నది. కొన్ని పదముల వరదునిపై రచించి పేరుగాంచినాఁడు. తర్వాత నాతని పదములను రాజులు మెచ్చినారు. వారును ఎవరు? తంజావూరు విజయరాఘవుఁడు, తుపాకి కృష్ణనాయకుఁడు, గోలకొండ నవాబు. పదములందు వర్ణితమైనది అనుభవశృంగారము ముఖ్యముగ. 'మువ్వగోపాల' అను పదము అందుండకున్న అది పచ్చిశృంగారము. ఆ వర్ణన లతి జుగుప్సాకరములు. చిన్ననాటి కామకేళులు మొదలు ప్రౌఢపూరుషాయితములవరకందున్నవి. విజ్ఞులకు పాతవారి కందు భక్తి కన్పింపలేదు. శృంగారలక్షణమే అందు తోఁచినది. 'రసమంజరి' యందు నిర్వచితనాయికాలక్షణములకు క్షేత్రయ్యపదముల ద్వారా నొక వ్యాఖ్యాత లక్ష్యముల సంపాదించినాఁడు. ఈ పదములందును భక్తి కొందరికిఁ గనపచ్చుట మన దురదృష్టము. నాయిక యనురక్తి కామభోగతత్పరమే. ఆమె భావములు పచింపరాదు. ఆమెనాయకుఁడు చన్నులు రాకముసుపే నరసము లాడి యింటికి తోడుకపోయి మోవివింపారగించి అలరువిల్తుని కేళి నలవాటుచేసిన సామి. నాయకు డెట్లు తన్ను అనుభవించినది, ఇక్కడ వ్రాసిన సంసారులు నన్ను క్షమింపరు. ఆమె ఆ నాయకునికై ఏమి చేయలేదు? మోవీయలేదా? కౌగిలఁ జేర్పలేదా? గుబ్బల రొమ్ముకుమ్మ లేదా! ఉపరతి గలయలేదా! దీనియందు భక్తిపారవశ్య మఁట. పారవశ్యము లేకేమి? లేకున్న నే నాయికయు నిట్లు ప్రేలదు. మనుష్యకాంతలందును, ఈ పదముల నభినయింప నెంత సిగ్గు విడిచిన నర్తకియు సమ్మతింపదు. ఈ పదములఁ జదివిన దోసము ఒక్కదాననే శమించును మీరాకీ ప్రభు గిరిధర నాగరుని సంకీర్తనచే, ఆ తల్లి ఎంత మధురముగ స్వామిని పాడినది? 'అసు వన మాలా పోకీ' అశ్రుమాలఁ గూర్చినది 'తారా గినగిన నైన బిహానీ' తారాగణగణనమున రాత్రి గడపినది. ఆమె సాధుసంగమున లోకలజ్జ విడచినది 'దాన్ మీరా గిరిధరహేరానీ సో హెూయి, మీరా గిరిధరప్రభువు దాసి యయినది. అమె 'ప్రేమ దివానీ' ప్రేమచే వెఱ్ఱి దయినది. 'మేరే దరద న జానై కోయ్, అమెబాధ నెవ్వడును తెలిసికోలేదు. ఇంతయేల?

'ఘాయలకీ గత్ ఘాయల జానై కోజిన లాగీ హెూయ్'

దెబ్బ తిన్నవానిగతి దెబ్బ తిన్నవాఁ డెఱుఁగును. లేదా ఎవడు కొట్టెనో వాడు. అట్టిదెబ్బ మనల నెవరును కొట్టరైరి! వానికై అమె 'ఖాద్ దయా కులకీ కాన' కులగౌరవమును కూడ త్యజించినది. ఆమెను జూచి రూపగోస్వామి తన గురుత్వాహంకారమును పురుషాహంకారమును వదలెను. ఆమెకు లోకమున నొక్కడే పురుషుఁడు-కృష్ణుడు. ఇతరులు ఎల్లరు స్త్రీలే. ఆమె ప్రభువును యాచించినది.

'అయా మే భగతి కాజ, జగత దేఖ మోహీ
దాసీమీరా గిరిధరప్రభు తారో అబ్ మోహీ,

భక్తికై నేను వచ్చితిని, జగత్తును చూచి భ్రమపడితిని. గిరిధరప్రభూ! నీ దాసి మీర; ఇప్పు డీ భ్రమనుండి తప్పింపుము' అని. అమీరాగీతములే మనలను మోహమునుండి తప్పించి మధురభక్తిస్వరూపమును గుర్తింపఁజేయును గాక!

11. ఆచార్య శ్రీకృష్ణుఁడు

గిరిధరగోపాలుఁడు భవరోగవిషహ్వరుఁడు. బృందావనమువారికి తాను నోట నుపదేశింపక తన ప్రేమపాశముచే వారిని కట్టివైచి దుర్భరమైనవారి గేహశృంఖలలను ద్రెంచి నాఁడు. కాని నోటఁ జెప్పి ఎందరి నుద్ధరించినాఁడు? యమళార్జునభంజనమున గుహ్యకుల కుపదేశించినది శ్రీమదాంధులకు విభ్రంశము తాను చేయు సనుగ్రహము. బ్రహ్మకు తనమాయావైభవదర్శనముచేత - దేవేంద్రునికి 'తం భ్రంశయామి సంపద్భ్యో యస్య వాంఛామ్యనుగ్రహం' అని. గోపబాలికలకు 'న మయ్యావేశితధియాం కామః కామాయ కల్పతే' నన్ను కామరీతి మీరు కోరినను అది బంధకకామము గాదు. యజ్ఞపత్నులకు 'న ప్రీతయే ఽనురాగాయ హ్యంగసంగో ...'' దేహముతో సంగమము ప్రీతినిగాని అనురాగమునుగాని కల్పించదు. 'శ్రవణాత్ దర్శనా ద్ధ్యానాన్మయి భావో ఽనుకీర్తనాత్'' నాయందు భావము కల్గుట శ్రవణము దర్శనము ధ్యానము కీర్తనము అని యుపాయోపదేశము గోపికలకు 'నాహం భజతోఽపి జంతూన్ భజామి' ఏల? "అమీషాం అనువృత్తి వృత్తయే" వారు తన్నే స్మరించుచుండవలెనని. కృష్ణాచార్యత్వము పూర్వలీలయం దల్పమే.

ఉత్తరలీలయందు స్వామి తనతత్త్వమును గొందరి కెఱింగించి ధ్యానపరమున నుండఁ బంపెను. వారిలో ప్రథముఁడు ముచికుందుడు. వేటయం దీయన జంతుహింస చేసినదానికి ఫలము ఈయన బదరికాశ్రమమున తనజీవితశేషమును గడపియు నుత్తరజన్మమునఁగాని కృతార్థుఁడు కాకుండుట. తండ్రి వసుదేవునికి సూక్ష్మముగఁ గొంచెము.

'ఆత్మా హ్యేకః స్వయంజ్యోతి ర్నిత్యో ఽన్యో నిర్గుణో గుణైః।
ఆత్మసృష్టైః తత్కృతేషు దేహేషు బహుధా ఈయతే.

శ్రీకృష్ణోపదిష్టము లైనవి భగవద్గీతము ఉద్ధవగీతము. మొదటిది భారతమున, రెండవది భాగవతైకాదశస్కంధమున నున్నవి. మొదటి దుపదిష్ట మయినది భువనభయంకరభారతాహవక్షోణియందు ఐహిక ధర్మాధర్మవిమూఢుఁడైన యర్జునునికి, రెండవది ఆముష్మికధర్మాపేక్షియైన యుద్ధవునికి; తన కులమునకు కానున్న సర్వనాశనముకు అంతకన్న భావిభగద్విరహమునకు సంతపించువానికి. అర్జునుడు సంఘధర్మబద్ధుడు. ఎదురుగ యుద్ధోద్యుక్తులైన బంధుజనుల జూచునప్పటికి తనకృప యుద్రిక్తయై తాను జచ్చినను మేలే, Rest not evil అను క్రైస్తవధర్మము ముందుకు వచ్చినది. ఇదియే ధర్మమనుచున్నారు. క్రీస్తువునిబట్టి ఈవలియాచార్యులు; కృష్ణుఁ డొప్పలేదు. ఒక జగద్వ్యాపారమునే చూచుచున్నాడు అర్జునుఁడు. దానికాధారమై హేతువులుగా నున్న సూక్ష్మకారణజగత్తుల నతఁడు తిలకించుట లేదు. కావున నతనికి భ్రమ కల్గినది. ఈ భ్రమను భగవంతుఁ డనేకవిధములఁ దీర్చినాఁడు, మొదట జగదనిత్యత్వబోధ చేత, రెండవది ఆత్మనిత్యత్వ బోధచేత; ఈ రెంటివలను సంఘధర్మోపదేశము కాదు. కావున రెండవ మార్గము. ఇది తప్పదు. (కాలోస్మి లోకక్షయకృత్ ప్రవృద్ధః) నేను అనగా నీశ్వరుడను సంకల్పించితిని. నీ వద్దుకొనలేవు. నీవు నిమిత్తమాత్రము. ఈ మాటను దృఢీకరించుటకు విశ్వరూప దర్శనము జరిగినది. కాని దీనివలన సంఘధర్మబోధ యెట్లయినది? ఆవుడు మూడవ మార్గము. నీవు నిమిత్తమాత్రుఁడవు కనుక పుణ్యపాపములు నీకు లేవు. కాదు, నీవే యాత్మవు గనుక నీకు పుణ్యపాపములు లేవు. 'నే నర్జునుఁడనుగదా'! అది భ్రమ. దానిని పోఁగొట్టికొనుము. పోగొట్టుకొనలేనంతవఱకు నామాటమీఁదనైనను నీవు నిలువవలెను; 'సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ.' కాదా నీ వ్యక్తినే విమర్శించుకొని లోననిగూఢమై తాత్కాలికముగ జారిపోయిన క్షత్రియత్వమును బురస్కరించుకొని నిష్కామముగ క్షత్రియధర్మమును నెరవేర్చువచ్చిన భగవానుఁ డేర్పరచిన వర్ణాశ్రమాచారపద్ధతిని తదనంతర బ్రాహ్మణ, సన్యాసిధర్మమునకు నీ వర్హుడ వగుదువు. ఇది బోధ. జగజ్జీవితము తత్త్వప్రాప్తికి సోపానపంక్తి.

ప్రాయికముగ జను లెల్లరికిని అర్జునునికిఁ గల్గిన సందియములే వచ్చుచుండును. కావుననే ఆసందియములను దీర్చు భగవద్గీతయే వా రుపయోగింతురు. వారికి ప్రాప్యము జగద్ధర్ములందు నిస్సంశయస్థితి. ఆగీతను తనకు దోచిన ట్లర్థము చేసికొందురు. (తదనుగుణముగ నడచినను నడువకున్నను) తమయర్థమును ఘోషింతురు. కాని ప్రాగాచార్యులు గీతను ప్రస్థానత్రయమున నొకటిగ గ్రహించినారు, శ్రద్ధాళులై సంస్కృతమును బఠించి ఆచార్యు నడిగి సంశయములఁ దీర్చుకొని తద్వారా తమ వర్తనము దీర్చుకొనువారు. ఈ కాలమున తమకు సంస్కృతము రాదు. కాని గీతా తత్త్వనిర్ణయమున తమదే కడపటిమాట; ఆచరించుట యన నేమి? ఒకరాచరించిరా. అందున్నదని తామైన ననుదాని నాచరింపవలసిన దని లేదు. అందు సర్వము భగవంతునికి నివేదింపు మని యున్నది. 'యజ్జుహోషి యత్కరోషి యదశ్నాసి' తమకు నృత్యము కావలెను. భగవంతుని ముందుమాత్ర మది నిషిద్ధము. తమకు మాంసాహారము వలయును. భగవంతుని కది నిషేధము.

ఉద్ధవులు భాగవతులు. అదియటకే కృష్ణసేవచే పక్వచిత్తులు. యాదవరాజ్య ముఖ్యమంత్రిగా నుండినను కృష్ణదాస్యమును మరవనివారు. కొందరి మతమున వారికే గోపికలు ప్రేమోపదేశము చేసినారట. ఒకరిమతమున కృష్ణునికిని రాధ ప్రేమరహస్యము నుపదేశింపవలసి వచ్చినది. కృష్ణుఁ డట్లు తలంపలేదు. తాను లుప్తమైన ధర్మము లుప్త మగునని ఉద్ధవులకును మైత్రేయులకును తత్త్వగ్రామము నుపదేశించి విదురుని కుపదేశింపుమని చెప్పినాడు తాను చెప్పుధర్మ మధికారులైన భాగవతుల కుపదేశింపఁ దగునది. కావున నీ చరమోపదేశము సంభవించినది. అయిన నీయుద్ధవగీతను సాకల్యముగఁ బరికించువారికి అర్హత ఎట్లును మనోవాక్కాయ కర్మలచే క్రమక్రమముగ లబ్ధ మగునది యని తెలియగలదు. ప్రేమభక్తివిశిష్టమైన బృందావనజీవనసమకాలమున గోపికలకు, చరమోపదేశము కురుక్షేత్రమున నీయనేల? అందును వారికి పరమస్థితి వేరున్న దనియే యుపదేశము. 'పశ్యతాభాంత మక్షరే'. తర్వాత నామార్గమున వారు కృష్ణునిచే శిక్షితలై "అధ్యాత్మవిద్యయా గోప్య ఏవం కృష్ణేనశిక్షితాః। తదనుస్మరణధ్వస్త జీవకోశాఃత మధ్యగః" అనునను తత్త్వస్థితియందు వారు పొందలేదు. పొందుట ప్రాప్యము కాకున్న ప్రేమభక్తి కుదాహరణభూతలగు గోపికలకు కృష్ణుఁడు వే రుపదేశము నేల చేయవలసి వచ్చెనో?

భాగవతకారునికి ఈ ప్రేమభక్తి భక్తులం దుత్తమోత్తమ మని తోచినట్లు లేదు. నందయశోదలకు పూర్వజన్మమున బ్రహ్మ భూమిని జన్మింపుఁడని యాజ్ఞాపించెను. వారన్నారు "జాతయో ర్నౌ మహాదేవే భువి విశ్వేశ్వరే హరౌ। భక్తిః స్యాత్ పరమా లోకే యయాఞ్జో దుర్గతిం తరేత్॥" మాకు హరియందు పరమభక్తి కల్గవలెను. ఆభక్తి అజ్ఞుఁడును తరించునదిగా నుండవలెను. వారిలబ్ధమైన భక్తి వాత్సల్యభక్తి. ప్రేమభక్తి కాదు. శుకుల వారనుచున్నారు.

"తతో భక్తిః భగవతి పుత్రభూతే జనార్దనే।
దంపత్యోః నితరా మాసీ ద్గోపగోపీషు భారత॥"

దానికి శ్రీధరుల వివరణము "గోపగోపీనామపి వస్తుస్వభావాదస్త్యేవ భక్తిః, తయోః పునః నితరాం;" కృష్ణుడు పరమాత్మ అగుటచేతనే గోపగోపికలకు భక్తి, వారి కంతకన్న నెక్కుడు. ప్రేమభక్తికి చాపల్యమున చ్యుతిభయమున్నది. (రాధకును అయిన పరాభవము రాసపంచాధ్యాయియందు వర్ణితమే) వాత్సల్యభక్తి ఉత్తమోత్తమము, చ్యుతిభయమే లేదు. కుసుమహరనాథప్రభు సందేశము నదియే. త న్నత్యంత దీనుఁడగు బిడ్డగా జూచుకొమ్మన్నాడు. 'కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా న భవతి' వాత్సల్యము పుత్రునందు గుణములతోను కభిముఖ్యమును కోరునదిగాదు. క్రీస్తుకూడ 'Lost sheep' మీఁనే (నష్టజీవులయెడలనే) తనకు ప్రేమ యున్నాడు.

ఉద్ధవాచార్యుల విధానము దాస్యభక్తి; వారి కుపదిష్టమైనది, సర్వత్ర బ్రహ్మమయముగా చూడవలయునను జ్ఞానవిధానము కడపటి మాట; "మర్త్యో యదా త్యక్తసమస్తకర్మా నివేదితాత్మా విచికీర్షితోమె। తదామృతత్వం ప్రతిపద్యమానో మయా త్మభూయాయ చ కల్పతేవై॥" అన్నికర్మలు (కర్మఫలమాత్రము గాదు) వదలి మనసును నాయందుంచునో అప్పుడె నేను అతని నుద్ధరింప నెంతును, అతఁడు మోక్షమును పొందువాఁ డగును. నే నతని నాయాత్మగా నైక్యము చేసికొందును' ఈయుపదేశమున ప్రేమ భక్తులే ఎక్కువ. వారికి మోక్ష మక్కర లేదు. ఈ మాటలకు కృష్ణుఁ డే యవకాశ మొసఁగెనో మీరే చూడుఁడు.

12. కృష్ణుఁ డెవ్వఁడు

నిజముగ గృష్ణతత్త్వమును దెలిసిన వా డెవ్వఁడు. బ్రహ్మ వత్సాపహరణఘట్టమున 'కోపి నేశే మహి త్వవసితుం మనసాంతరేణ' నీమహిమను బ్రహ్మనైనను మనస్సులోనుగూడ నిర్ణయించుకో లేకున్నా" ననును. శుకులు "న గతి ర్లక్ష్యతే మర్త్యైః తథా కృష్ణస్యదైవతైః" కృష్ణమార్గమును మనుష్యులు దేవతలును చూడలే రనును. ప్రకృతచర్చ ఫలము చెప్పజాలము.

ఛాందోగ్యోపనిషత్తునందు మనుష్యజీవితమే యజ్ఞమను విద్య ఘోరఅంగిరస్సు దేవకీపుత్రుఁడు కృష్ణునకుఁ జెప్పె నని యున్నది. ఆ కృష్ణుఁడు మనకృష్ణుఁడే యనలేము, వివరములు తెలియవు గావున. వేదమంత్రములందు కృష్ణచర్చ యున్నదని యింతవర కెవ్వరు ప్రపంచించినారు గారు. అథర్వణీయమగు కృష్ణోపనిషత్తు గలదు. దీనియందు మనకు లభించు కృష్ణచరిత్ర యల్పము. రాముని మునులు రుద్రాదిదేవతలు నాలింగనముచేయవలె నని కోరిరట. ఆయన కృష్ణావతారమున గోపికలై తనతో నంగసంగ మొనర్తురులే' అన్నాఁడట. ఈ యుపనిషత్తుప్రకారము నందుఁ డానందమే. యశోద ముక్తికాంత. దేవకి రాజసీ మాయ. వసుదేవుఁడు నిగమము. పదునారువేలస్త్రీలు గోవులు, గోపికలు ఋక్కులు ఉపనిషత్తులు. ఈ యుపనిషదర్థము అంతరార్థముల జాతిది. అథర్వవేదీయమే గోపాలతాపిన్యుపనిష త్తొకటి ఉపాసనాప్రసాదనము. ఇందు పరమాత్మను గోపరూపమునఁ గొల్చుటయే ప్రధానము, మధురాక్షేత్రప్రాశస్త్యమును. అయిన నీయుపాసనయందు దేవి మూలప్రకృతి

రుక్మిణి. సామవేదీయ వాసుదేవోపనిషత్తు ఊర్ధ్వపుండ్ర ధారణతో ముగియును.

ఇఁక మనము భాగవతాదిపురాణముల నాశ్రయింప వలసినదే; బ్రహ్మవైవర్తపురాణమున కృష్ణుఁడు గోలోకవాసి. కారణాంతరముల రాధకు భూలోకజన్మము తప్పనిదాయెను. ఆమెకొఱకు తానును వచ్చెను. గోలోకమునకు సరిగ భూలోకమును వ్రజము బృందావనము గోపికలు తయారైనవి. ఆయీబృందావనవాసులనే చైతన్యసంప్రదాయమువా రారాధించునది. అందు రూపగోస్వామి తృప్తిపడక వ్యాసభాగవతమున రాధాప్రసావము దొరకమిచేఁ గాబోలు బృహద్భాగవతము రచించెను. ఉజ్జ్వలనీలమణ్యాదిగ్రంథములకు నీబ్రహ్మవైవర్తబృహద్భాగవతములే గతి. కాని యీబ్రహ్మవైవర్తము వేరుకల్పమునకు సంబంధించిన దనుట మఱవరాదు. గోలోకకృష్ణుఁడు ద్విభుజుఁడు. ఈ యుపాసనయు ముఖ్యమే కాని మన గీతోపదేష్ట భారతకృష్ణుఁడు భాగవతకృష్ణుఁడు. మన కృష్ణుఁడు చతుర్భుజుఁడు. ఆయన ఉదయించినది చతుర్భుజములతో, అస్తమించినదియు చతుర్భుజములతోనే.

భాగవత మీయన శ్వేతద్వీపపతి నారాయణుఁ డనుచున్నది. ఆనారాయణుఁడు చతుర్భుజుఁడే. బ్రహ్మాదులు ప్రార్థించినది ఆయననే. కడపట వైకుంఠవాసి అష్టభుజనారాయణుఁడు వే రని ఆయన కృష్ణార్జునులను జూచుటకై తనధామమునకు వారిని రప్పించె నను కథ యున్నది. ఇందు వీరు 'కళాఅవతీర్ణౌ' నాకళతో యుదయుంచినా రని యున్నది. అట్లే అవతారఘట్టమునను 'అచ్యుతాంశం' 'అంశేన భగవాన్ విష్ణుః'' 'అంశభాగేన' అనుటకు నరకార్థము అంశము అయిన బలరామునితోఁగూడ అట! ఒకభాగముతో కాదట. ఏల? ''ఋషయో మునయో దేవా మనుపుత్రా మహౌజసః। కలాః సర్వే హరే రేవ కృష్ణస్తు భగవాన్ స్వయం॥'. ఏ భగవంతుఁడో శ్వేతద్వీపపతియే కాబోలు!

పలుచోటుల కృష్ణార్జునులు నరనారాయణాంశజు లని యున్నది. దీని నెట్లు సమన్వయించుటో తెలియదు. బహుశః నరనారాయణఋషులు విష్ణ్వంశజులు కావున వారియంశమున నుద్భవించువారు కృష్ణార్జునులు కావునఁ గాబోలు. నరనారాయణులును అవతారములలోనే లెక్కింపబడియున్నారు. వీ రిరువురు నారాయణుని తెల్లనల్లకేశములనుండి యుద్భవించిరఁట! అనగా సత్త్వ, తామసశక్తులు గాబోలు! అర్జునుఁడు తెల్లనివాఁడనియు నొకప్రథ గలదు.

దేవీభాగవతమున నరనారాయణులు తపస్సు చేయుచుండఁగా విఘ్నార్థము వచ్చిన యచ్చరలకు నారాయణుఁడు వర మిత్తు ననెనఁట. వా రాతనినే భర్తవు కమ్మని కోరిరఁట. వేఱుజన్మమున నట్లు చేయ నంగీకరించి నారాయణుఁ డప్పటికి తప్పించుకొనెను. ఆవేఱుజన్మమే కృష్ణజన్మము. ఈదేవీభాగవతము సారస్వతకల్పవిషయ మనుట చదువరులు మఱువరాదు. ఈ గ్రంథముప్రకారము వైకుంఠవాసి చతుర్భుజనారాయణుఁడు. గోలోకవాసి ద్విభుజకృష్ణుఁడు.

ఈపురాణచర్చవలనఁ దెలునది యొక్కటే. కృష్ణుఁడు నారాయణాంశజుఁడు. అయిన ఆయన యవతారకారణము భూభారావతరణ మని చెప్పబడియున్నది. కావున నవతార మన నేమి? యని చర్చింపఁదగును. (చారిత్రక కృష్ణచర్చను తత్త్వవిచారము గావున వదలితిమి.)

13. అవతారచర్చ

అవతార మన మేమి? చంద్రలోకమునుండి భూలోకమునకు ఏ జీవాత్మ జన్మనాశజన్మాదులముందుఁ బ్రయాణము సేయునో ఆ వ్యక్తి సంసారి; స్వకర్మనిబద్ధుఁడును. ఏదో యీశ్వరుడుకదా చిత్తు ముక్తపురుషుఁడు, లేదేని విశ్వపాలన నియుక్తులైన ఆధికారికపురుషులలో నొకరు స్వేచ్ఛచే లోకానుగ్రహముకొఱ కవతరించినను లేదే నొక పురుషశరీరము నావేశించినను అట్లు సేయుట నవతరించుట యందురు. పైఁ జెప్పినవారు శరీరమును దాల్చుట వారి కామచారత్వమునకుఁ దగియున్నది. వారి యైహికకర్మ వారిని మరల బంధించఁదు.

ఈశ్వరుఁడు యజ్ఞమయుఁడని చెప్పుదురు. గీతయందు ''అధియజ్ఞోహమేవాత్ర దేహే దేహభృతాం వర'' యని కృష్ణుఁడు తన్ను నిర్దేశించుకొన్నాడు. కావున కృష్ణుఁడే ఈశ్వరుఁడని నిర్ణయ మగుచున్నది. యజ్ఞమయుఁ డన? ఈశ్వరార్పితమైన సత్పురుషకర్మరాశియే గదా. ఈశ్వరార్పితముగావున నీ కర్మఫల మే వ్యక్తిని జెందక అక్షరుఁడైన పరమాత్మకే చెందును. కృష్ణుఁడు తాను హిరణ్యగర్భుఁడు గాఁడు. సూత్రాత్మ గాఁడు. పరబ్రహ్మయుఁ గాడని తెల్లమగుచున్నది. కావున నీయన నింకొకరు. యజ్ఞుఁడు సత్పురుషకర్మరాశియై తేజోమయము చిన్మయము గావున లోకానుగ్రహార్థము శరీరమును ధరించు నని పెద్దలు చెప్పుచున్నారు. భాగవతమునం దీకథ సర్వదేవతలు బ్రహ్మముఖముగా పరమాత్మను శరీరము దాల్పుమని ప్రార్థించుటగా చెప్పఁబడినది. బౌద్ధులు నీవాదము నాదరించినారు. వారి బోధిసత్త్వులును అర్హతులును ఇట్లావిర్భవించువారే. సంకల్పమే రూపము దాల్చి వ్యవహారము చేయుట యోగవాసిష్ఠమందు ఎన్నో కథలు చెప్పబడియున్నవి గదా.

నరనారాయణులం దొకఁడు నారాయణఋషి; ముక్త పురుషుఁడు, ఆయనయం దీయుజ్జుఁ డావేశించె నని ఆయ నయే కృష్ణరూపమున నావిర్భవించె నని గొందరి వాక్కు. ఇది సమ్మతమే గాని పురుషోత్తముఁ డావిర్భవించె నను నింకొకవాదము నున్నదిగదా దానినేల యాదరింపరాదు?

పురుషుఁడు తన తేజోంశముచేతనా ఆవిర్భవించెను? అట్లైన 'కృష్ణస్తు భగవాన్ స్వయమ్' అనుట యెట్లు పొసగును? మాయచేతనా? అట్లైన కృష్ణుఁడు మాయా శరీరధారిపురుషోత్తముఁడా? ఆయన లీలాశరీరధారి యను దనుగాని మాయాశరీరి యనుట ఒప్పగునా? కావున యజ్ఞపురుషుఁడా నారాయణఋషి యుపాధి నాశ్రయించి కృష్ణుఁడుగ నవతరించె ననుటయే సమ్మతము.

దీనిచే కృష్ణుని భగవత్త్వమున కేలోటును రాదు. ఈయనయు ఈశ్వరావిశేషుఁడు, సోపాదికుఁడు, సర్వ జ్ఞుఁడు సర్వశక్తుఁడు. కావున నీశ్వరాభిన్నుఁడుగా నీయనను గొలిచినను గీర్తించినను ఫలభేద ముండదు. సిద్ధపురుషుల నుపాసించినను భావనచేత బ్రహ్మదృష్టితోనే యుపాసిం తురు. తామును సిద్ధు లగుదురు. కడకు సిద్ధి పడయు టకు ప్రతీకమునందు బ్రహ్మదృష్టి చాలునని (బ్రహ్మ దృష్టే రుత్కర్షాత్) రామకృష్ణపరమహంసజీవితమే చాటు చున్నదిగదా!

14. రాధా దేవి

ఈచర్చయం దటనట రాధా దేవి నామము వచ్చినది. ఉపనిషత్తునందు రాధిక యారాధ్యగాఁ జెప్పుట లేదు. ఈమెతత్త్వమును విచారింపవలెను.

మేము భూలోకమునందు రాధస్వరూపమును విచారిం చుట లేదు. కృష్ణప్రేయసి యైన రాధ ఎవరో? మాకుఁ దెలియకున్నది. నందునియనుజయు ఇంకొకయనుజ కుమార్తెయు నిద్దరు రాధ లున్నారఁట. ఈరాధ వారియం దెవరో? మాకు విషయము రాధికాదేవి గోలోకవాసిని.

పరమాత్మ పురుషుఁడని యుపాసించువారు కొందఱు; ఆయన చిదంశనే యుపాసించువారు కొందరు. అనఁగా సగుణబ్రహ్మను పురుషుఁడని స్త్రీయనియు నుపాసించు చున్నారు. సగుణబ్రహ్మము ఈశ్వరత్వమును దాల్చి నపు డాయనశక్తి దేవీరూపమును దాల్చినది. ఇపుడు శక్తి శక్తి మంతు లిరువురే యున్నారు. ఆశక్తియే రాధ; ఆశక్తి మంతుఁడే కృష్ణుఁ డని దేవీభాగవతము నుడువుచున్నది. ఆకృష్ణునితర్వాతి రూపములే శివచతుర్భుజనారాయణా దులు. ఆరాధికతర్వాతిరూపములే సరస్వతీ లక్ష్మ్యాదులు. ఆయాదిమదంపతులలోకము గోలోకము. గో = కాంతి కిరణము, గోలోకమన తేజోమయలోకము; వైదికమార్గ మున తపోలోకము. విష్ణ్వాదులలోకములు దానికిఁ గ్రింది లోకములు. శైవమార్గమున నీరాధికయే త్రిపుర.

తాంత్రికులమతము ఇంకొకటి. పరమాత్మ సగుణ బ్రహ్మమైనపుడు శక్తిత్రయమును దాల్చినాఁడు. ఇచ్ఛా జ్ఞానక్రియాశక్తులను ఈశక్తులం దంతర్భూతములైన వెన్నో శక్తులు. అందు హ్లాదినీశక్తి యొకటి. (ఆనందమయి.) ఈశ్వరుఁడు సచ్చిదానందమయుఁడుగదా. ఆయానంద శక్తియే రాధికాశక్తి. ప్రపంచమే భగవానుని రాసోల్లా సము. స్వామి సృష్టి హృదయస్థుఁడై విశ్వమునెల్ల తన చుట్టు స్త్రీపురుషరూపమున నావిర్భవించినదానిని వలయ ముగ ద్రిప్పుచుండును. వలయ మనుఁట నీసంసారము నకుఁ గొన లేదని చెప్పుట. స్త్రీలెల్ల రాధికాంశభవలు. పురుషు లెల్లరు తనయంశమునఁబుట్టినారు. తాను రాసే శ్వరుఁడు. రాధిక రాసేశ్వరి. ఇట్లుగా నీయానందమయి రాసేశ్వరి యానందరాజ్యము నేలుచున్నది. సర్వక్రియా కారిణియై యున్నది. ఆనందమునకుఁ గాకున్న నెవఁడు క్రియకుఁ బూనును? అనుభవమునకు చిత్ వలయును గాన రాధిక చిన్మయి; కావున రాధిక సకలశక్తిసమష్టిరూప. ఆమెయందు ప్రధానము హ్లాదినీత్వము.

ఆరాసలీలయందు యుగళములు మధ్యస్థరాధికాకృష్ణుల కభిముఖులై యుందురు. అట్లభిముఖముగా (పరమాత్మ) ఉన్నపుడే ఆనందము. ఆగోలోకరాసమునే కృష్ణుఁ డిహ లోకమున జూపించినాఁడు. విశేషసమన్వయము విజ్ఞు లూహించుకొనవలెను.

దేవీభాగవతమున రాధిక నింకొకవిధమున వర్ణించినారు. ప్రపంచకల్యాణమునకందయిదుశక్తు లుద్భవించినట్లు వచించినారు. దుర్గ, రాధ, లక్ష్మి, సరస్వతి, సావిత్రి. వీరి యవతారక్రమ మిట్లు. సగుణబ్రహ్మము - ప్రకృతి (ఆమె - త్రిగుణస్వరూప, శక్తిమయి, శ్రీకృష్ణునిచ్ఛాశక్తిచే జనించి సృష్టికర్మకు భేదము పొంది పంచవిధము లయినది.

1. దుర్గ :—నారాయణి. విష్ణుమాయ, పూర్ణబ్రహ్మ స్వరూపిణి, తేజఃస్వరూప, సర్వశక్తిస్వరూప.

2. లక్ష్మి :—సర్వసంపత్స్వరూప. శుద్ధసత్త్వస్వరూప. సర్వప్రాణులందు శోభారూప.

3. సరస్వతి :—సర్వవిద్యాస్వరూప, విషయజ్ఞాన రూప, శుద్ధసత్త్వస్వరూప, తపస్స్వరూప.

4. సావిత్రి :—బ్రహ్మణ్యతేజోరూప, జపరూప, పర బ్రహ్మస్వరూప, పరమానందరూప, శుద్ధసత్త్వస్వరూప;

5. రాధ :—పంచప్రాణస్వరూపిణి, ఆనందరూప, రాసక్రీడాధిదేవి. పరమాహ్లాదరూప, (ఈమెయే వరాహకల్ప ములో వృషభానునిసుతగా నుద్భవించినది.) ఈమె 'నిర్గుణీ చ' కనుక రాధికాతత్త్వము సమష్టిప్రాణ

మయమ అనగా క్రియాకారిత్వము ఆనందరూపత్వము. సృష్టిలేని కాలమున నీమె నిర్గుణ నిరాకారము. ప్రాణమున కున్నధర్మములు రెండు క్రియాకారిత్వము, ఆనందానుభవమే కదా. కావుననే ఈమె ఆనందమయియై ఇహగోలోకమునను (ఇంద్రియలోకము అనఁగా విషయానందరూపమున నిహలోకమునను) కారణ గోలోకమునను రాణిగా నున్నది. ఆయానందమును సంపాదించుటకు కర్మ వలయును. కర్మ ప్రాణవశము. కావున రాధ ప్రాణాధిష్ఠాతృదేవి. ఈమెను గొల్చుక విద్యా విద్యాస్వరూప కర్మ సాధ్యము గాదు; విషయానంద బ్రహ్మానందములు లభించవు. శ్రీకృష్ణునికి=సర్వాకర్షకుని కీమె దేవియగుటయం దాశ్చర్య మేమి? ఈమె శక్తిత్రయ ఇచ్ఛ కామము క్రియా-ప్రాణముచే యత్నము జ్ఞానము - ఆనందజ్ఞానము, చిత్) స్వరూపిణి యనుట ఉచితమే.

15. ఉపసంహారము

'వయం తత్త్వాన్వేషా న్మధుకర హతాః త్వం ఖలుకృతీ' అని శాకుంతలము 'తత్త్వాన్వేషకులై మేము చెడితిమి. తేనె ననుభవించు తేఁటీ, నీవే కృతార్థవు!' కృష్ణ తత్త్వాన్వేషము నిట్టిదే. చేతికి దొరకిన యానందము ననుభవింపక వ్యర్థచర్చలకుఁ బూనుకొంటిమి. రసజ్ఞులకు యశోదాసుతుని మాధుర్యాంబుధి నోలలాడుటే చాలును. ఇతర మెల్ల బ్రహ్మగీతలయందు నుడివినట్లు

"శ్రేయస్సృతిం భక్తి ముదస్య తే విభో క్లిశ్యంతి యే
కేవలబోధలబ్ధయే
తేషా మసౌ క్లేశల ఏవ శిష్యతే నాన్యత్; యథా స్థూల
తుషావఘాతినామ్ ॥"

శ్రేయస్సుప్రవాహమును భక్తిని వదలి కేవల (తత్త్వ) జ్ఞానమునకు కష్టపడువారికి కష్టమే మిగులును. ఇతరము కాదు. వారు ఊకను దంచువారు. అనంతునిగుణముల లెక్కింపను లేము. అవకాశము లేదు. గ్రంథవ్యాప్తియే గాని, అనుభవము హెచ్చుగాదు. కావున గోపాలుని కొన్ని విషయముల భిక్షించి భిక్షుకులము గావున విరమింతుము మే మరుణోదయమున

"ప్రాతః స్మరామి దధిఘోషవినీతనిద్రం
నిద్రావసానరమణీయముఖారవిందం" 'కర్ణామృతము'

పెరుగు చిలుకు చప్పళ్లచే నిద్ర లేచి తత్కాలశోభారమణీయమైన (కృష్ణుని) ముఖతామరసమును స్మరింతును. (అట్లగుఁగాక).

సాయంకాలమున....................

"వనాంతే కుసుమితసమయే సైకతే చంద్రికాయాం
త్రైలోక్యాకర్షణాంగం....................

వందేహం రాసకేళీరతమతిసుభగమ్ వశ్యగోపాలబాలమ్ 'కర్ణామృతము' అడవికొనల తోఁటలందు వెన్నెల నిసుకతిన్నెలందు తిరుగు ముల్లోకముల నాకర్షించు తనువుకలవాని రాసకేళియందు నిరతము మతి నుంచిన సౌందర్యమయునికి వశ్యగోపాలునికి నమస్కారము (చేయుదుము గాక.)

"మమ ప్రయాణాభిముఖే చ వల్లవీ స్తనద్వయీదుర్లలిత స్సబాలకః ॥
శనైశ్శనై శ్శ్వావితవేణునిస్వనః విలాసవేషేణ పురః
ప్రతీయతాత్, (కర్ణామృతము.)

జీవితాంతమున అవ్వలివరికిఁ బ్రయాణము చేయనున్న నా కెదురుగ మెలమెల్లగా వేణునాదమును విన్పించుచు విలాసవేషముతో గోపికలు తమయెదలకు హత్తుకొన్న ఆ బాలకుఁడు తోచునుఁగాక.

'అతిభూమి మభూమి మేవ వా వచసాం వాసితవల్లవీ
స్తనం
మనసా మపరం రసాయనం మధురాద్వైత ముపాస్మహే
మహః ॥ (కర్ణామృతము)

ఒకతేజస్సు కలదు. వాక్కుల కతిభూమి (పూర్ణముగా వర్ణింపలేనిది) కాదా, అభూమి (వాక్కులు దాని నసలు వర్ణింపనే లేవు) అది వల్లవీస్తనముల వసించియుండునది; మనసునకు వేఱుశ్రొత్తరసాయనము. ఆ మధురాద్వైతతేజస్సు నుపాసింతుము.

కృష్ణాయ వాసుదేవాయ దేవకీ నందనాయచ।
నందగోపకుమారాయ గోవిందాయ నమోనమః ॥

మంత్రమీమాంస

(పూర్వతో ఽనువృత్తము)

శ్రీ కళ్యాణానందభారతీయాంతాచార్య స్వాముంవారు

ఉపవీతవంతుడై యాచమనమును జేయవలయును— మలచ్యుతికాలమున దక్షిణకర్ణమునందు యజ్ఞోపవీత ముంచఁబడును. అట్లాని యథాపూర్వము ధరించినచో నుప వీతము గలవాఁ డగును. మలమూత్రవిసర్జనకాలముల కంటె నితరకాలములం దెప్పుడును ఉపవీతిగనే యుండ వలయును. ఉపవీత మనగ వామభుజమునందు ధరిం చుట. ప్రాచీనావీతమన దక్షిణభుజమునందు ధరించుట. నివీతమనగ రెండు భుజములందును ధరించుట యని యజ్ఞోపవీతధారణము కర్మవైచిత్ర్యమునుబట్టి మూడు విధములు. దేవకర్మలందు నుపవీతముగను పితృకర్మ లందు ప్రాచీనావీతముగను మనుష్యకర్మలందు నివీతము గను ధరించుట శాస్త్రవిహితము. ఉపవీతమును ధరించ కుండ నెపుడు నుండఁగూడదు. అట్లుండినచోఁ బ్రత్య వాయము స్మరింపఁబడుచున్నది :—

“ విశిఖోనుపవీతీ యచ్చకరోతి తన్నిరర్థకమ్ ।
స్నానదానాదికం కర్మ అసురమపి భవతి ।
దినమేకమపి యజ్ఞోపవీతేన వినాస్థితశ్చేత్
శూద్రత్వమాప్నోతి ।
మృతశ్చసూకరతాం వ్రజేత్ । కాయస్థమేవ తద్ధార్యం ।
కదాచననోద్ధరేత్। సకృదుద్ధరణేన ప్రాయశ్చిత్తీ భవేదితి॥

దన్తధావనము

పచ్చిదంతకాష్ఠముతో దంతధావనముఁ జేయవలయును. అయ్యది నమముగ నత్వచముగను సుగన్ధ యుక్తముగను కంటకాన్వితముగను నుండవలయును. అయ్యది అశో కము, నేరేడు, మామిడి, వెలగ, వకుళవృక్షములతో సం బంధించినదై యుండవలయును. ఉత్తరేణి—(అపా మార్గము) ప్రశస్తము. అరుణోదయమునకుఁ బూర్వమే దంతధావనముఁ జేయవలయును. సూర్యోదయమునకుఁ బిమ్మట దంతధావనమును జేసినచో మునులు, మంత్ర ములు, వేదములు, దేవతలు, పితరులు పరాఙ్ముఖమును జెందుదురు. దాన ప్రత్యవాయము గల్గును. తూర్పు ముఖ ముగ దంతధావనముఁజేసిన ధైర్యము శరీరారోగ్యముఁ గల్గును. దక్షిణముఖముగఁ గావించినచో రోగి యగును. పశ్చిమముఖమునఁ గావించినచో నిర్ధనుఁడగును. ఉత్తర ముఖుఁడైనచో భోగియగును. గావున దక్షిణ పశ్చిమముఖ ములుగ దంతధావనముఁ జేయరాదు.

అరుణోదయము :—“ సప్తపంచారుణోదయః ” యని చెప్పుటచే సూర్యోదయమునకుఁ బూర్వమందైన నరుణో దయము దంతధావనమునకును స్నానమునకును సర్వ విధముల ప్రశస్తము.

స్నానము :—1. వారుణము, 2. ఆగ్నేయము, 3. వాయవ్యము, 4. బ్రాహ్మము, 5. కాపిలము, 6. దివ్యము, 7. మానసము, అని స్నాన మేడువిధములు, జలావగాహనము వారుణమనఁబడును. భస్మమును బూసి కొనుట యాగ్నేయమనఁబడును. గోరజస్సును బూసి కొనుట వాయవ్యము. “ అపోహిష్ఠామ ” యను మంత్ర ములచేఁ జేయఁబడునది బ్రాహ్మము. తడిబట్టచే శరీరమును లెస్సగాఁ దుడిచికొనుట కాపిలము. అవ్యయానంద చిత్స్వ రూప విష్ణుచిన్తనము మానసము. ఎండతోఁగూడిన వర్షము నందలి స్నానము దివ్యము. ఔషధము సేవించుటయందు గాని, రోగముచే పీడింపఁబడి యున్నపుడుగాని, రాజ చోరాది యుపద్రవములందుగాని మంత్ర స్నానము నాచ రింపవలయును. స్నానములలో వారుణస్నానము నిత్యము. అశక్తియం దితరములును అని యథాసంభవము వ్యవస్థ.

ఇఁక వారుణస్నానము తీర్థస్నానము గృహస్నానమని రెండువిధములు. అందు సింధుసంగమకాసార నదనదుల యందు స్నానము తీర్థస్నానమనఁబడును. అయ్యది ప్రాజాపత్యముతోఁ దుల్యము, మహాపాతక నాశనమును. వాపియందుగాని కూపమందుగాని స్నానము గృహస్నాన మనఁబడును. అయ్యది తత్కాలమునందుఁ జేకొనఁబడిన శీతోదకముచేఁగాని యుష్ణోదకముచేఁగాని చేయనగును. గాని నిలవయుండిన శీతోదకముచే నెంతమాత్రమును జేయఁగూడదు. అట్టి గృహస్నానము వైదికము పౌరాణి కము లౌకికమని మూడు విధములు. ద్విజులకు విధింపఁ బడినది వైదికమనఁబడును, స్త్రీ శూద్రులకు విధింపఁబడి నది పౌరాణికమనఁబడును. తాంత్రికమనిఁగూడ గొంద రిచేఁ జెప్పఁబడును. సర్వప్రాణులచే సౌకర్యముకొఱకుఁ జేయఁబడునది లౌకికస్నాన మనఁబడును. స్నానప్రయో జనము దృష్టమదృష్టమని ద్వివిధము. దేహముయొక్క పరిశుభ్రత, చిత్తముయొక్క నిర్మలత, ఆయాసనివృత్తి యును ప్రత్యక్షముగఁ జూడఁబడుచునే యున్నవి. పాప

క్షయము చిత్తశుద్ధియుకు సదృష్టఫలము. అయ్యాది యము పుష్టియు మొదలుగాఁగల మ స్త్రములయందనము—

స్నానము సర్వకర్మాధికారహేతువని కూడ స్మరింపఁబడుచున్నది—

"స్నానపూర్వాః క్రియాః సర్వాః సిద్ధం ప్రయాన్తిచ।
తస్మాత్స్నానం పురాకుర్యాదేప్యేకం దేహశక్తితః॥" అని.

స్నానమును మౌనముతోఁ జేయవలయును. లేనిచో గొప్ప యనర్థము గలుగునని స్మరింపఁబడుచున్నది—

"మౌనాభావే స్నానం హరతి తేజః" అని.

స్నానాభావమందుఁ బ్రత్యవాయముగూడ నిర్వచింపఁబడుచున్నది—

"జపో హోమో దానం యాగః స్వాధ్యాయః పితృకర్మచ।
స్నానంవినా తత్సర్వం భస్మీభవతి॥" యని.

వస్త్రధారణము—"నదశమఖణ్డం శ్వేతం ధౌతవస్త్ర ద్వయమ్। స్నానే దానే జపే హోమే దేవపూజనేచధార్యమ్॥ రక్తం నీలం మలినం దశాహీనంచ వర్జయేత్" అని వస్త్రధారణవిశేషము వివరింపఁబడుచున్నది.

స్నానవస్త్రనిష్పీడనము

"నిష్పీడనావస్త్ర యేగోత్రిణోఽపుత్రామృతాస్తే సర్వే తృప్తింయాన్తి" యని స్నానవస్త్రనిష్పీడనముచే సదృష్టఫలము గల్గునని స్మరింపఁబడుచున్నది.

తిలకధారణము—జపహోమవైశ్వదేవ దాన దేవార్చన శ్రాద్ధములందు భస్మముచే తిర్యక్త్రిపుండ్రధారణముఁ జేయుటయందు సర్వము నక్షయమగును. గోపీచందన మును ధరించువాఁడు సూర్యరూపమును ధరించును. విభూత్యాది ధారణఫలము స్మరింపఁబడుచున్నది—

"ఫాలే విభూతిమాన్యోసౌ బ్రహ్మవిష్ణుశివాత్మకః।
భూతిదా తు విభూతిః స్యాద్విధినా విధృతా యది॥"
యని.

దేవతాప్రతిమాలగ్నం కుంకుమం చన్దనం వా యస్తు దేహే ధారయతే స ముక్తో భవతీతి విజ్ఞాయతే॥

పవిత్రధారణము—స్నానదానజపహోమ సంధ్యా తర్పణపూజనములందుఁ జేతియందుఁ బవిత్రమును ధరించవలయును. లేనిచో నట్టి కర్మ మాసురభావము పొంది యనర్థహేతువగును గావునఁ బవిత్రమును ధరించవలయును. పవిత్రఫలమిట్లు నిర్వచింపఁబడుచున్నది—

"కుశా దహన్తి పాపాన్యనలస్తూలరాశిమివ।
కుశపూతం తోయం పిబేత్కుశ పూతముపస్పృశేత్॥"
అని.

అయ్యాదిసోమపాన సమమగును. "పవిత్రం వై హిరణ్యం పవిత్రం వైదర్భాః" యని వినఁబడుటచే—"తస్మాత్సువర్ణంధార్యమ్" అని విధి వినఁబడుటచేతను హిరణ్మయమునుగూడ ధరించవలయును.

ప్రాణాయామము—ప్రాణాయామము సర్వకర్మ సాధారణముగా విధింపఁబడుటచే సంధ్యోపాసనమునకుఁగూడ ఆచమనము, సంకల్పమువలెనే యంగముగా నలరారుచున్నది; గావున నిపట సంధ్యోపాసనమునకు నంగముగా విధింపఁబడుచున్నది. అదెట్లనిన—

"ఒద్ధ్వాసనం నియమ్యాసూన్స్మృత్వా ఋష్యాదికంతథా।
సన్మీలితదృశౌమౌనీ ప్రాణాయామం సమభ్యసేత్॥
సంధ్యాత్రయేపి కర్తవ్యం ప్రాణాయామత్రయం ద్విజైః।
ఆసీనస్తుభవేత్సాయం మధ్యాహ్నేస్థిత ఏవవా।
తిష్ఠన్నేవతథా కుర్యాత్ప్రాతఃకాలే సమాహితః॥" అని.

"బద్ధ్వాసనమ్మ"ను ఆసనవిధి సాయంకాల విషయము. ఇచ్చట ఆసనమన స్వస్తికము, పద్మము, వీరము, సిద్ధము లోనగుగాఁగల శరీరధారణ విశేషములు.

ప్రాణాయామత్రయము—స్నానకాలమునందును, దానకాలమునందును, జపకాలమునందును, హోమకాలమునందును నాచరింపవలయును శక్తిలేనిచో నొక్క ప్రాణాయామమునైనను జేయవలయును. ప్రాణాయామత్రయము సంధ్యోపాసనమునకు నంగమని నిర్వచింపఁబడుచున్నది. అట్టి ప్రాణాయామము పూరకము కుంభకము రేచక మను లక్షణముతో నొప్పియున్నది. ముక్కుచే నాకర్షింపఁబడు నుచ్ఛ్వాసమునకుఁ బూరకమని పేరు. ఆకర్షింపఁబడిన వాయువును శరీరమునందు ధారణచేయుట కుంభకమనఁబడును. కుంభకమునకుఁ బిమ్మట నుచ్ఛ్వాసము రేచకమనఁబడును. ప్రప్రథమమున నిడచే వాయువు నాకర్షించి నాసాపుటములను మూసికొని యథాశక్తి కుంభకము గావించి పిమ్మట పింగళచే రేచకమును జేయవలయును—ఇయ్యది యొక ప్రాణాయామమనఁబడును. పిమ్మట పింగళచే వాయువు నాకర్షించి కుంభకమును గావించి యిడచే రేచకమును జేయవలయును. ఇయ్యది రెండవ ప్రాణాయామము. పిమ్మట మఱల నిడచేఁ బూరకమును గావించి కుంభకమును గావించి మఱల పింగళచే రేచకమును జేయవలయును. ఇయ్యది మూడవ ప్రాణాయామము. సాధకుఁడు కుంభకమున మానసికముగ యథోచితమగు మంత్రమును నుచితమగు పర్యాయములు జపించవలయును. అట్టి జపముచే శరీరాంతర్గత పాపములు నశించి శరీరము శుద్ధినొంది యుపాసనార్హతను బడయును. యథోచిత ఫలము లభించును. ఇడయన వామనాడి, పింగళ యన దక్షిణనాడి.

ప్రాణాయామము అగర్భము సగర్భము అని రెండు విధములు. అందు సగర్భము శ్రేష్ఠము. అభిధ్యానముతో

సహిత కుంభకము సగర్భమనియు నభిధ్యానము లేని కుంభక మగర్భమనియుఁ జెప్పఁబడును.

అభిధ్యానమనిన యథోచితమగు మానసజపము జప ప్రకార మధికారిభేదముచే భేదించుచుండును గావున నయ్యది గురుముఖైక వేద్యము. గురూపదేశ రహితముగ నెద్దియో యొకతీరున నెవ్వరో యొకరెద్దియో యొకతీరున వ్రాసిన క్రమమున స్వాయత్తముగ ప్రాణాయామము నెద్దియో యొకతీరున నభ్యసించుట సర్వవిధముల ననర్థావహము.

ప్రాణాయామమువలన గలుగు విశేషమిచట సంక్షేపముగ జిజ్ఞాసువులయొక్క శ్రద్ధాభక్తులకొఱకుఁ బ్రదర్శింపబడుచున్నది.—

వ్యవహారక్షమమగు నీ కరచరణాద్యవయవ విశిష్టమగు శరీరమజ్ఞజనదృష్టిచే సప్తధాతుమయపిండమట్లు భాసింపుచున్నను శాస్త్రదృష్టిచే తగు విద్వదనుభవ దృష్టిచేతను అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ ఆనన్దమయము లను నైదుకోశములతో గూడియున్నట్లు దెలియవచ్చును.

అన్నమయకోశము—సప్తధాతుమయమై శిరస్సు, దక్షిణ పక్షము, ఉత్తరపక్షము ఆత్మ, పుచ్ఛము అను నైదవయవములతో నొప్పుచుఁ బ్రత్యక్షముగ గ్రహింపఁబడుచుండిన స్థూల శరీరమన్నమయ కోశమనఁబడుచున్నది. ఇయ్యది ప్రాణులచే భుజింపఁబడునట్టి యన్నరసముచేఁ గల్గుచుండుటచే దీని కీపేరు గల్గినది.

ప్రాణమయ కోశము — అన్నమయకోశమంతటను నిండియుండి సకలేంద్రియములకును అవయవములకు వ్యవహారయోగ్యమగునట్టి యథోచిత బలమునిచ్చుచుండునట్టి వాయువికారము ప్రాణమయమని చెప్పబడును. ఇయ్యది అన్నమయమువలె ప్రత్యక్షము గాకపోయినను అహర్నిశమును నెడతెగకుండ ఇరువదియొక్క వేయి ఆరువందల యుచ్ఛ్వాసనిశ్వాసరూపమగు వాయుప్రచారలింగముచే ననుమేయించఁబడుచున్నది.

మనోమయకోశము—ప్రాణమయముకంటె విలక్షణమును ప్రాణమయమునంతటను బూర్ణముగ నిండియున్నట్టియు చతుర్వేద స్వరూపముగ నలరారునట్టియు కోశవిశేషము మనోమయ మనఁబడును. ప్రాణాయామ విశేషమును దెలిసికొనుటకు నీ మూడుకోశములయొక్క జ్ఞానము చాలును గావున మిగిలిన కోశముల వివక్ష ప్రకృతమున విరమించబడుచున్నది.

నాడు లను వాయుసంచార విశేషములు —స్థూల శరీరమునందు బహువిధములగు శిరలు ధమనులు మొదలు గాగల నాళములు ప్రత్యక్షముగ దెలియవచ్చుచున్నవి. అటులనే పలువిధములగు నాడులు ప్రాణమయమునందుఁ గూడ గలవుగాని యయ్యవి సామాన్యజనదృష్టికెంతమాత్రమును గోచరములు గాక యోగిజన ప్రత్యక్షసిద్ధములు. దానంజేసి స్థూలదేహమును సర్వవిధముల విశదసముగ జేయగల్గిన భిషగ్జనుల దృష్టికెంతమాత్రమును గోచరములు గావు నయ్యవి శాస్త్రైకవేద్యములును అనుమేయములును. అట్టి నాడులయొక్క విశేషము త్రిశిఖి బ్రాహ్మణోపనిషత్తునందుఁ బుష్కలముగ పరీక్షింపఁబడి యున్నది. అందు ప్రకృతమునకు సుషుమ్నా ఇడా పింగళా యను నాడుల విశేషముమాత్ర మావశ్యకము. అయ్యవి యిట్లు నిర్వచింపఁబడియున్నవి :—

సుషుమ్నా—

> కన్దమధ్యే స్థితా నాడీ సుషుమ్నా సుప్రతిష్ఠితా ।
> పద్మసూత్ర ప్రతీకాశా ఋజురూర్ధ్వ ప్రవర్తినీ ।
> బ్రహ్మణోవివరం యావద్విద్యుదాభా నాభినాళకమ్ ।
> వైష్ణవీ బ్రహ్మనాడీచ నిర్వాణప్రాప్తి పద్ధతిః ॥

ఇడా పింగళా—

> ఇడాపిఙ్గలా చైవతస్యాః సవ్యేతరేస్థితే ।
> ఇడాసముత్థితా కందాద్వామనాసా పుటావధి ।
> పిఙ్గలాచోత్థితా తస్మాద్దక్షనాసా పుటావధి ॥

సుషుమ్నా నాడియొక్క మూలాధారమందు కుండలినీ యను విఖ్యాతినిగాంచిన ప్రాణశక్తియున్నది అయ్యది యిట్లు నిర్వచింపబడియున్నది—"మూలాధారస్థితా బిస తంతు నిభా విద్యుత్ప్రభా ప్రసుప్తభుజగాకారా సార్ధత్రివలయా స్వయంభూలిఙ్గవేష్టినీ శక్తిః" అని ॥

ఈ కుణ్డలినీ శక్తి ప్రాణమయకోశమునకు మూలాధారభూతమగుటచేఁ బ్రాణశక్తియని విబుధులచేఁ జెప్పఁబడుచున్నది. స్థూలమగు నీ యన్నమయ కోశమన్నియో ప్రాణమయ కోశముచే సర్వవిధములఁ జలింపఁజేయబడి వ్యవహారక్షమమగుచుండును. ప్రాణమయ కోశమున నెట్టి వ్యాపారము గల్గునో యందులకుఁ దగు వ్యాపార మన్నమయకోశమునఁ గలుగుచుండును. ప్రాణమయకోశమన్ననో సర్వవిధముల సుషుమ్నచేఁ బ్రచలించుచుండును. సుషుమ్నయన్ననో కుండలిని యనెడి ప్రాణశక్తిచేఁ జలింపుచుండును. కుండలిని యన్ననో మనోమయకోశముచేఁ జలనమునొందుచుండును. కావున మనోమయ కోశమునం దెట్టి సంకల్పము గల్గునో యట్టి చలనము గుండలియందుఁ గల్గును. అద్దానిచేఁ బరంపరయా అన్నమయ కోశము చలించుచు వ్యవహార క్షమమగుచుండును. ప్రాణమయకోశ మీ స్థూలశరీరమునందెంత కాలముండునో యంతకాలము మాత్రమే జీవునియొక్క జీవత్వమును స్థూలశరీరముయొక్క వ్యవహారక్షమత్వ

మును. ప్రాణమయమ స్తమించినచో స్థూలశరీరము మృత కళేబరమని చెప్పఁబడును.

ప్రాణాయామపు టతిశయము—యదోచిత విదిచే నన్నమయమును నిగ్రహించుటకు మున్ముందుఁ బ్రాణమయమును నిగ్రహింపవలయును. ప్రాణమయముయొక్క నిగ్రహమన్నసో కుండలినీ శక్తియొక్క యధీనము గావునఁ గుండలినీ శక్తిని నిరోధింపవలయును. కుండలినీ శక్తియొక్క నిరోధము ప్రాణాయామమువలనఁ గలుగును గావున సర్వకర్మలయొక్క ప్రారంభమునఁ బ్రాణాయామము విదింపఁబడుచున్నది.

"సంధ్యాముపాసీత"

సమస్త వేదములందును లెస్సగాఁ జూడఁబడెడి "లిజ్లోట్తవ్యప్రత్యయఘటిత క్రియాపదములతో నొప్పు వాక్యములు విధులనఁబడును. అట్టి విధులలో "సంధ్యాముపాసీత" యను విధి యగ్రగణ్యమని త్రైవిద్యవృద్ధులచే భావింపఁబడి అత్యాదరముతో ననుసరింపఁబడుచున్నది. ఈ విధియందు "ఉపాసీత" యనునది చోదన యనఁబడును. చోదన యనఁ బ్రేరేపణము, ఆజ్ఞ యని యర్థము. "ఉపాసనంకుర్యాత్" ఉపాసనమును జేయవలయును—అని ప్రకృతి ప్రత్యయములయొక్క యర్థముచేఁ దెలియవచ్చును. ఉపాసనమన నభిధ్యానమని యర్థము. దేని నభిధ్యానము చేయవలయునను నాకాంక్షగలుగ"సంధ్యాం" సంధ్యాదేవత నభిధ్యానముఁ జేయవలయును. ఎట్లు అభిధ్యానముఁ జేయవలయునన్న—గాయత్రీమన్త్రావృత్తి సహితముగ "సోహమస్మీతి" యని సంధ్యాదేవతా విభావనమని చెప్పఁబడును ఇట్టి విభావనము గురుముఖైక వేద్యము. ఇచట సంధ్యాశబ్దము దేవతా వాచకము. అని యిట్టుల నిర్వచింపఁబడి యున్నది—

"బ్రహ్మణోపాస్యతే సంధ్యా విష్ణునా శంకరేణచ।
తస్మాదుపాసయేద్దేవీం శ్రేయస్కామో ద్విజోత్తమః।
యా సంధ్యా సా జగత్సూతే మాయాతీతాతు నిష్కలా।
ఐశ్వరీ కేవలాశక్తిః తత్త్వత్రయ సముద్భవా॥ అని.

ఈ సంధ్యాదేవినే "శ్రీ" యనియు, "మాత"యనియు నఖిలవేదములును బల్కుచు నీ శ్రీయొక్క యుపాసనమే శ్రీవిద్య యని కొనియాడుచు "సామవేదీయమగు "గుణనిక"యను నుపనిషత్తుచే సర్వ విధముల వివరింపఁబడియెను. ఇట్టి గుణనికనే "శ్రీ రహస్యనామ"మని విబుధలోకము సెప్పుచున్నారలు. ఇట్టి గుణనికయందలి—

"గాయత్రీవ్యాహృతిః సంధ్యాద్విజబృందనిషేవితా"యను రహస్యనామము శ్రీవిద్యయొక్క యతిశయమును ముల్లోకములకును బ్రబోధింపుచున్నది.

కాలవాచకము:—సంధ్యాశబ్దము దేవతా వాచకమయ్యును, అట్టి దేవతయొక్క యుపాసనాకాల విశేషమును గూడ బోదింపుచున్నది. అదెట్టులనిన—

"అహోరాత్రస్యచయస్సన్ధిః సూర్యనక్షత్రవర్జితః।
సాతుసంధ్యానమాఖ్యాతా మునిభి స్తత్త్వదర్శిభిః॥ అని.

తంత్రవాచకము—అంతియ కాదు. సంధ్యాశబ్దముచే సంధ్యోపాసనా రూపమగు తంత్రముఁగూడ గ్రహింపఁబడుచున్నది. ఎట్టులన. "సంధ్యాత్రయంతు కర్తవ్యం ద్విజేనాత్మవిదా సదా"యని. ద్విజశబ్దము బ్రాహ్మణక్షత్రియ వైశ్యవర్ణత్రయ సామాన్యద్యోతకము. అట్టులనే విప్ర శబ్దముఁగూడ—

"జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః।
వేదపాఠాద్భవేద్విప్రః బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణః॥ అని

ఇచ్చట "బ్రాహ్మణ"శబ్దముగూడ ద్విజసామాన్య పరమే కాని వర్ణవిశేషపరముగాదు. మఱియొకచో—

"సంధ్యాస్నానం జపోహోమోదేవతా నాంచపూజనమ్।
అతిథ్యం వైశ్వదేవంచ షట్కర్మాణి దినేదినే"యని.

ఇందు ద్విజులకుఁ బ్రతిదినము విధింపఁబడిన యారు కర్మలందు విదింపఁబడియున్న "సంధ్యా"శబ్దము—సంధ్యాతంత్రపరము. సంధ్యాకాలము:—సంధ్యాకాలము సాయంకాలము, ప్రాతఃకాలము, మధ్యాహ్నకాలము, మధ్యరాత్రకాలమని నాల్గువిధములు. దానంజేసి "సంధ్యాముపాసీత" అను విదిచే ప్రతిదినము నాలుగు సంధ్యాకాలములందును సంధ్యాశబ్దవాచ్యమగునట్టి గాయత్రీమంత్ర ప్రతిపాద్యమును చిచ్ఛక్తిరూపమును నగు శ్రీదేవి యనెడి దేవతను దన హృదయమునందు "సోహమస్మీతి" యను భావనముచే గాయత్రీమంత్రావృత్తి పూర్వకముగ ధ్యానము చేయవలయునను నర్థ మప్రతిహతముగఁ దెలియవచ్చెడిని.

సంధ్యోపాసనాఫలము—పైనఁజెప్పఁబడిన న్యాయము ననుసరించి సంధ్యోపాసనము గావించుచుండినచోఁ గల్గు ఫలమిట్లు నిర్వచింపఁబడియున్నది.

"సంధ్యాముపాసతే యేతు సతతం సంశ్రితవ్రతాః।
విధూతపాపాస్తే యాన్తి బ్రహ్మలోకం సనాతనమ్॥

అనియు—

ఏతద్విదిత్వా యస్సన్ధ్యాముపాస్తే సంశ్రితవ్రతః।
దీర్ఘమాయుస్స విన్దేత సర్వ పాపైఃప్రముచ్యతే" యని

యును పూర్ణాయువు దురితనివృత్తి బ్రహ్మలోకావాప్తియును సంధ్యోపాసనవలన గలుగు ఫలములని స్మరింపఁబడియున్నది.

ఇంతియ కాదు. సంధ్యోపాసనము సకలములగు శ్రౌత స్మార్తకర్మాదికమునకు యోగ్యతాహేతువనియు సకల నిత్య

కర్మలలో నగ్రగణ్యమనియు స్మరింపఁబడుచున్నది— అదెట్లనిన—

"సంధ్యాహీనోఽశుచిర్నిత్యమనర్హః సర్వకర్మసు ।
యదన్యత్కురుతేకర్మ నతస్యఫలభాగ్భవేత్ ॥ అని.

అంతియకాదు. సంధ్యోపాసనమును జేయకపోయినచో గొప్ప యనర్థముగూడఁగల్గునని నిర్వచింపఁబడియున్నది—

"సంధ్యా యేన న విజ్ఞాతా సంధ్యా యేనానుపాసితా ।
జీవమానో భవేచ్ఛూద్రోమృతః శ్వానోభిజాయతే ॥ అని.

కావున నభ్యుదయ నిశ్శ్రేయసాభిలాషులగు సకల ద్విజులకును అర్థాత్తు ద్విజసములకును నవశ్యకర్తవ్యమగు నిత్యకర్మానుష్ఠానము.

రెండువిధములగు సంధ్యోపాసనము—అవశ్యాచరణీయమగు సంధ్యోపాసనము వైదికమనియుఁ దాంత్రికమనియు రెండు విధములు. అందు వైదికము వేదాధికారవంతులగు ద్విజులకును ద్విజసములకును మాత్రమే. ఇఁక తాంత్రికమన్ననో వేదాధికారరహితులగు స్త్రీశూద్ర ద్విజబంధువులకని వ్యవస్థ సూతసంహితయందు నిర్వచింపఁబడియున్నది.—

"వైదికీతాంత్రికీ చేతిద్విజేన్ద్రాః తాంత్రికీ తుసా ।
తాంత్రికస్యైవనాన్యస్య వైదికీవైదికస్యహి ॥ యని.

ఇట్లు శ్రుతిస్మృతిశిష్టాచారానురోధముచే ద్విజపురుషులకును ద్విజసమపురుషులకును వైదికసంధ్యయందును ద్విజస్త్రీలకును శూద్రులకును ద్విజబంధువులకుఁ దాంత్రిక సంధ్యయందును సధికారమని యవశ్యముఁ దెలియఁదగిన విశేషము.

స్వశాఖోక్తవిధిః

సంధ్యానుష్ఠానతంత్రము వేదశాఖాభేదముచే భిన్నములుగాఁ దెలియవచ్చుచున్నది. ఏ వేదశాఖయందు నే ద్విజుఁడు జన్మించునో యట్టి శాఖాసూత్రముచే విధింపఁబడిన మంత్రములతో నా శాఖాసంధ్యోపాసనమునే చేయవలయును. వేరొక విధానము నాశ్రయింపఁగూడదు. అట్లుఁ గావించెనో శాఖాభ్రష్టుఁడఁబడి శిష్టులకు దూరుఁడగుచు ననర్థము నొందును. సంధ్యాతంత్ర విశేషమందు శాఖాభేదముచే భేదములు గాన్పించుచున్నను తంత్రసామాన్యమిచట సంక్షేపముగఁ బ్రదర్శింపఁబడుచున్నది. అదెట్టులనిన—(1) ఆచమనము (2) ప్రాణాయామము (3) సంకల్పము అనునవి సాధారణము. (1) మార్జనము (2) ఉదక ప్రాశనము (3) అఘమర్షణము అను మూడును పూర్వాంగము. (1) సంకల్పము మొదలుగాఁ గల్గి యాత్మప్రదక్షిణ మంతముగా గల్గినట్టి అర్ఘ్యప్రదానము (2) సంకల్ప పూర్వక గాయత్రీహృదయాద్యుద్వాసనాంతమగు గాయత్ర్యభిధ్యానము. (3) పిమ్మట వారుణఋక్కులచేఁ గాని సౌరఋక్కులచేఁ గాని యాదిత్యోపస్థానము—ఈ మూడును ప్రధానము. మిగిలినవంతయు నుత్తరాంగము —అని సామాన్యముగ వైదికసంధ్యా తంత్రస్వరూపము. ఇఁక తాంత్రికసంధ్యాస్వరూపమన్ననో సంప్రదాయ గురుముఖైక వేద్యము.

వైదికసంధ్యయందలి విశేషములు మాచే రచింపఁబడిన సంధ్యాకలయందుఁ దెలిసికొననగును.

సూర్యాయార్ఘ్యమ్

"ఏహి సూర్య సహస్రాంశో తేజోరాశే జగత్పతే ।
అనుకంపయ మాం దేవ గృహాణార్ఘ్యం నమోస్తు తే॥"

యని యొక తర్పణము స్మరింపఁబడుచున్నది. అట్టితర్పణముచే భాస్కరుడు ప్రీతినిఁ జెందును. ఆరోగ్యమునకు హేతువగును.

నిత్యహోమః

నిత్యహోమమౌపాసనము అగ్నిహోత్రము అని రెండు విధములు. అందు సాహితాగ్నికి నగ్నిహోత్రమును అనాహితాగ్ని యగు గృహస్థునకు ఔపాసనము అని వస్తుగతి. అట్టి హోమమువలన నగ్నిదేవునకుఁ బ్రీతి గలుగును అగ్ని యన్ననో ద్విజులకు నగ్రణి యగు దేవత "అగ్నిర్దేవో ద్విజాతీనామ్" అని స్మృతి. "అగ్నేయోవై బ్రాహ్మణః" అని శ్రుతి. అగ్నికి యాగమును జేయకుండ నితరమందు శ్రమ జేయువా డనర్థమును బొందును—అని "యోవై స్వాం దేవతామతియజతే ప్రస్వాయై దేవతాయై చ్యవతే నపరాం ప్రాప్నోతి పాపీయాన్భవతి" అని శ్రుతి ఘోషించుచున్నది. "అగ్నిముఖావై దేవాః" అను శ్రుతి వలన నగ్ని సకలదేవతలకును ముఖము గావున నగ్ని ముఖమునవేసి యగ్నినిఁదృప్తినొందించిన సకలదేవతలును దృప్తిఁజెందుదురు. కావునఁ బ్రతిదినము సాయంకాలము నందును ప్రాతఃకాలమునందును సంధ్యోపాసనముతోఁ బాటు అగ్నిహోత్రమునో యౌపాసనమునో యథాధికార మాచరించి తీరవలయును.

"బ్రహ్మయజ్ఞ తర్పణే"

అగ్నిహోత్రమునుగాని యౌపాసనమునుగాని నిర్వర్తించి పిమ్మట బ్రహ్మయజ్ఞమును నద్దాని కంగమగు ఋషితర్పణమును గావింపవలయును. అందులకు విధి "స్వాధ్యాయాన్మా ప్రమదః । స్వాధ్యాయోధ్యేతవ్యః" అని.

బ్రహ్మయజ్ఞఫలము స్వాధ్యాయ బ్రాహ్మణమునందు నిట్లు నిర్వచింపఁబడి యున్నది.—

"యం యం క్రతుమధీతే తేనతేనా స్యేష్టంభవతి ।
అగ్నేర్వాయోరాదిత్యస్యసాయుజ్యంగచ్ఛతి "యని ॥

బ్రహ్మయజ్ఞముచే సకల యాగముల ఫలములును అగ్నివాయ్వాదిత్యుల సాయుజ్యమును గల్గును గావున బ్రహ్మయజ్ఞము మహాఫలప్రదము. దానంజేసి ద్విజు లెల్లరును నిత్యము బ్రహ్మయజ్ఞము నాచరింపవలయును. పిమ్మట మాధ్యాహ్నిక విధి నాచరించి యథోచితముగ విధి ననుసరించి భోజనమును జేయవలయును

"మాధ్యాహ్నిక విధిః"

మాధ్యాహ్నిక సంధ్యోపాసనము, పితృయజ్ఞము, వైశ్వదేవము అతిథిపూజనమును నను నాలుగును మాధ్యాహ్నికమున నాచరింపవలయును. సంధ్యోపాసనము ప్రాతఃకాలిక సంధ్యోపాసనపు ప్రస్తావమున నిరూపింపఁబడినది.

"పితృతర్పణమ్"

పితృదేవతల తృప్తికొఱకుఁ బితృతర్పణమును జేయవలయును. దానంజేసి వంశాభివృద్ధి గలుగునని చెప్పఁబడుచున్నది.

"వైశ్వదేవః"

వైశ్వదేవమను కర్మము అన్నసంస్కారము ద్వారా పురుష సంస్కార హేతువగుచున్నది. పురుష సంస్కార మనగాఁ జిత్తశుద్ధి. సిద్ధమగు నన్నము పంచసూనములను పాపములచే దుష్టమగుచు ననర్థమును గల్గించును. పంచ సూనములనగా (1) కండనీ (2) పేషణీ (3) చుల్లీ (4) ఉదకుంభినీ (5) మజ్జనీ యను పాపములు గృహస్థునకు నిత్యసిద్ధములు. వానిచే స్వర్గము నెంతమాత్రమును బొందనేరడు. గావున నట్టి పాపములు వైశ్వదేవ కర్మానుష్ఠానముచే నశించును. గృహస్థుడు శుద్ధుఁడగును.

"అతిథిపూజనమ్"

అతిథిలక్షణ మిట్లు నిర్వచింపఁబడియున్నది.

"అనమానగ్రామోఽతిథి రేకరాత్రికోధివృక్షసూర్యోపస్థాయా" యని. బ్రాహ్మణునకు బ్రాహ్మణేతరుడన క్షత్రియుడుగాని వైశ్యుఁడుగాని యతిథి గానేరడనుటచేఁ బైలక్షణముతో నెవ్వ బ్రాహ్మణుఁడే యతిథియగును. అట్టి బ్రాహ్మణుఁడు వైశ్వదేవాంతమునకు లభించెనేని యాతని సర్వవిధములఁ బూజింపవలయును. అట్టి పూజనము వలన సర్వధర్మ సంగ్రహము గలుగును. లేనిచోఁ బ్రత్యవాయము వినవచ్చుచున్నది. కాఠకోపనిషత్తునందు: "వైశ్వానరః ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాన్। తస్యైతాగ్ం శాంతింకుర్వన్తిహర వైవస్వతోదకమ్॥ ఆశాప్రతీక్షేసంగతగ్ం సూనృతాం చేష్టాపూర్తే పుత్రపశూగ్ంశ్చ సర్వాన్।ఏతద్వృఙ్క్తే పురుషస్యాల్పమేధసో యస్మిన్ననశ్నన్వసతి బ్రాహ్మణో గృహే" యని॥ బ్రాహ్మణులలోఁ బరివ్రాజకుఁడు శ్రేష్ఠుఁడని చెప్పబడుచున్నాడు. అటులనే బ్రహ్మచారియును—

"యతిశ్చ బ్రహ్మచారీచ పక్వాన్నస్వామినావుభౌ।
తయోరన్నమదత్వాతు భుక్త్వా చాంద్రాయణం చరేత్" అని.

"భోజనమ్"

పూర్వోక్తముగ మాధ్యాహ్నిక విధినాచరించి భోజనమును జేయవలయును. అట్లు భుజించుటచే నపూర్వము వృత్తి చిత్తశుద్ధి గలుగును. చిత్తశుద్ధివలన జ్ఞానమలవడును. జ్ఞానముచే నైహికాముష్మికనిశ్శ్రేయసములఁ బొంద నవకాశము గల్గును.

భోజనమును జేయునపుడు ఎట్టి ముఖముగఁ గూర్చుని భుజించినను యథోచిత ప్రయోజనము గలుగును. ప్రత్యవాయము లేదు—"ఆయుష్యం ప్రాఙ్ముఖో భుఙ్క్తే యశస్యం దక్షిణాముఖః। ప్రత్యఙ్ముఖః శ్రియాభుఙ్క్తే ఋతం భుఙ్క్త ఉదఙ్ముఖః" అని పలబోదక వాక్యములు.

"తాంబూల భక్షణమ్"

భోజనానంతరము ఆచమనమును జేసి తాంబూలమును భక్షింపవలయును—తాంబూలవిధి యిట్లుఁ జరుగుచున్నది—

"ఏకపూగం సుఖారోగ్యం ద్విపూగం నిష్ఫలంభవేత్।
త్రిపూగమిరితంశ్రేష్ఠ మధికం నైవశుష్యతి,
పర్ణమూలే మహావ్యాధిః పర్ణాంతే పాపసమ్భవః।
శిరాబుద్ధి వినాశినీ తస్మాత్తాన్వర్జయేత్॥ అని.

"ప్రతిషేధః"

భోజనానంతరము రాగాదులచేఁ బ్రాప్తమగునట్టి యనర్థద్వయమును "దివాస్వాపంమైథునంచన కుర్వీత" పగటియందు నిద్రయును మైథునమును జేయగూడదు—అని. అట్టి యకృత్యములవలన నాయువును బుణ్యమును నశించును. అర్థాత్తు పాపము సంభవించునని యర్థము. దానివలన నరకము గలుగును.

"సిద్ధాన్తచిన్తనమ్"

"ఆ సుప్తేరామృతేః కాలం నయేద్వేదాన్తచిన్తయా।

దద్యాన్నావసరం కించిత్కామాదీనాం మనాగపి "యను విధియొక్క యనువాదము" ఆసాయం సిద్ధాన్తచిన్తనమ్ కుర్యాత్" అని. ఒకవేళ లౌకికకార్యము లేవియైనయున్నచో నవ్వానిని సాయంకాలపర్యన్తము చక్కఁబెట్టుకొనవలయునని యర్థాత్తు లభ్యమగును. ఏలనన సాయంకాల పర్యంతమును జేయవలసిన శ్రౌతకార్యములుగాని స్మార్తకార్యములుగాని ప్రత్యేకముగ విధింపఁబడి యుండలేదు. తిరుగ

సాయంకాలమునందు నాచరింపఁబడవలసిన కర్మములు చెప్పఁబడియున్నవి.

"సాయంతన కృత్యమ్"

"తత్ర సాయన్తనం సంధ్యాంహోమంచ విదధ్యాత్" అని. విప్రకారము ప్రాతఃకాలమునందు సంధ్యోపాసనము హోమమును విధింపఁబడియున్నవో యాతీరుననే సాయంకాలమునందును విధింపఁబడియున్నవి.

"రాత్రిభోజనమ్"

రాత్రియందు భోజనమైచ్ఛికము. "ద్విరహ్నో మను ష్యాణామ్" అను శ్రుతి; రాత్రియందు క్షుధార్తుడైనచో భుజింపవచ్చును. లేనిచో మానవచ్చును. భోజనమువలె వైశ్వదేవముగూడ నైచ్ఛికము గావున సాయంతన విధు లందు నుపదేశింపఁబడలేదు.

శయనవిధిః

"అథపుష్పానులేపన మిత్యాది సపర్యావిధినేతి" యను వాక్యాంతమున శయనవిధి యుపదేశింపఁబడియున్నది. పుష్పానులేపనమలక్ష్మ పరిహారార్థము. "ప్రాప్తేనిమిత్తే" యన మైథునేచ్ఛ గల్గినచో యని యభిప్రాయము. అయ్యది యిట్లు స్మరింపఁబడియున్నది. "ఋతౌభార్యాముపేయాత్" "సర్వత్రప్రతిషిద్ధవర్జమ్" అను సూత్రములచే విధింపఁబడిన భార్యాసమావేశకాలము సంప్రాప్తమైనచో —"రేతఃపతనకాలమువరకు భార్యతోగూడ శయనమును గావింపవలయును. రేతఃపాతానంతరముగాని యితర కాలములందు విశేషముకొఱకుఁగాని భార్యతోఁగూడ నెంత మాత్రమును గూడి శయనమును గావింపఁగూడదు. అయ్యది యాయుఃక్షీణహేతువును ననారోగ్యహేతువును అగును. సుషుప్తికి బూర్వము విధింపఁబడు భగవద్ధ్యానమునకుఁ గూడఁ బ్రతిబన్ధహేతువగుచు ననర్థమును గలుగఁ జేయును. సపర్యావిధి యన్నది గురుముఖైకవేద్యము. శాస్త్రచోదితమైనదియు కేవలము భగవద్రూపమే యని "ధర్మావిరుద్ధోభూతేషు కామోస్మి భరతర్షభ" యని యుపదే శించియున్నారు.

శయనమున దుదిగా నియమము లిట్లు స్మరింపఁబడి యున్నవి :—

"నోత్తరాభిముఖః స్వప్యాత్ పశ్చిమాభిముఖోనచ।
నచాకాశే ననగ్నోవా నచుచిర్నాసనే క్వచిత్॥
నశీర్ణాయాంతు ఖట్వాయాం శూన్యాగారేనచైవహి।
ప్రాచ్యాందిశి శిరశ్శస్తం యామ్యాయా మథవానృప.
నదైవస్వపతఃపుంసో విపరీతంతు రోగదమితి॥"

అన్యచ్చ:—

"ప్రాక్శిరావాదక్షిణ శిరావేష్టదేవతాం సత్వాస్వపేత్।
వైణవంచండం శయనీయసమీపే నిధాయ ప్రక్షాళిత పాదః కృతరక్షః స్వపేదితి।

అన్యచ్చ :—

"స్వగృహే ప్రాక్శిరాశ్శేతే శ్వాసురేదక్షిణాశిరాః।
ప్రత్యక్శిరాః ప్రవాసేతు నకదాచిదుదక్శిరాః॥ ఇతి.

ఇతి నారాయణస్మృతిః॥

భగవదుపచారములు - తత్ప్రయోజనము

(పూర్వాను వృత్తము)

పండిత, వేదాంతం విప్రనారాయణాచార్యులు

(శ్లో) 'స్వార్థం గృహార్చనం ప్రోక్తం, పరార్థం త్వాలయార్చనమ్' దేవదేవునర్చించుట కాలయాభ్యంతర ప్రవిష్టుడైన పూజకుడు స్వార్థమునకుఁగాక (శ్లో) "లోకా స్సమస్తా స్సుఖినో భవంతు" అను భావముతో నాల యార్చనమందు పాల్గొని జగదీశు నర్చించుచున్నాఁ డను నది విజ్ఞుల కవగతమే. పూజకుఁడు ప్రదక్షిణ, నమస్కార ములతో పునీతుడై రాజరాష్ట్రాభివృద్ధికొరకు పాలకుల యొక్కయు పాలితులయొక్కయు క్షేమముకొరకు తాఁ జేయబోవు నిత్యార్చనముతో భగవానుఁ డనుగ్రహచిత్తుడై లోకోపద్రవములు ఉపశమింపఁజేయుగాక యని త్రికరణ శుద్ధితో భగవానుని నర్థించుచున్నాఁడు (మం. "శామ్యంతు ఘోరాణి శామ్యంతు పాపాని శామ్యంతు ఈతయః। శుభాని వర్ధంతామ్" లోకోపద్రవకరములైన భయంకరభూతములు ఉపశమించుగాక, భగవద్భక్తుల యొక్క సమస్త పాపములు శమించుగాక, లోకానర్థ కరములైన ఈతిబాధలు కలుగకుండుఁగాక, చరాచర ప్రపంచములోని జీవులందరకు క్షేమము లభివృద్ధిఁ జెందుగాక "భగవతో బలేనే" తి దేవం ప్రార్థ

ఘంతి, (మం) భగవతో బలేన భగవతో వీర్యేణ, భగవత స్తేజసా భగవతః కర్మణా భగవతా ఽనుగృహీతో భగవతా ఽనుజ్ఞాతో భగవత్కర్మ కరిష్యామి తి ద్భగవా నను మన్యతామ్ " ॥ పదచ్ఛేదము-భగవతః బలేన భగవతః వీర్యేణ భగవతః తేజసా భగవతః కర్మణా భగవతా అనుగృహీతః భగవతా అనుజ్ఞాతః భగవత్కర్మ కరిష్యామి తత్ భగవాన్ అనుమన్యతామ్

ఈ మంత్రము శ్రీవైఖానసభగవచ్ఛాస్త్రపరిచితము. దీనికీశాస్త్రమందు 'బలమంత్ర'మని పేరు. సంహితాకారులీ మంత్రమును సాత్త్వికత్యాగమందు వినియోగించి యున్నారు. సర్వశేషి యైన శ్రియఃపతి స్వీయములైన దేహేంద్రియాద్యుపకరణములతో తన్ను పూజించుటయే ముఖ్యకర్తవ్య మని స్వనియమ్యుడనైన నన్ను ప్రేరించి నాచే నీ పూజాకార్యమును చేయించుచున్నా డని తలచుట సాత్త్వికత్యాగ మనఁబడుచున్నది. ఈ బలమంత్రమందు భగవచ్ఛబ్దము బహుశో వినియుక్తమైనది "భగోఽస్యాస్తీతి భగవాన్" (శ్లో) "ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశస శ్శ్రియః। జ్ఞానవైరాగ్యయో శ్చైవ షణ్ణాం భగ ఇతీరణా" సమగ్రైశ్వర్యమునకును పరాక్రమమునకును కీర్తికిని యోగాదిరూపములతో నున్న లక్ష్మికిని జ్ఞానమునకును వైరాగ్యమునకును భగమని పేరు. ఈ యారు లక్షణములు కలిగియున్నవాడు భగవంతుడు. షడ్గుణైశ్వర్య సంపన్నుండవై శ్రియఃపతివైన నీయొక్క బలముచేతను పరాక్రమముచేతను తేజస్సుచేతను కర్మముచేతను నా నియమ్యుడైన వీడే కర్మ నాచరించునని తలచబడినవాడైన నిత్యలక్ష్మీ సమేతుండవైన నీచే నాజ్ఞప్తుడనై నీ పూజా కార్యమును చేయుచున్నాను. బ్రహ్మాత్మకమైన ఈ కర్మ నాచరించుటకు భగవాను డనుమతించుగాక యని సాత్త్వికత్యాగము జేసిన పూజకుడు ఉపచారోపసర్జనములైన సమ్మార్జనాది కృత్యముల పరిచారకబృందముచే జేయించి ఉపచారోపక్రమణము జేయుచున్నాడు. ఈయుపచారములు ఉత్తమోత్తమ పక్షమందు మరీచి మహర్షి ముప్పది రెండుగా పరిగణించి యున్నారు. (యథా) ద్విచత్వారింశే పటలే - విమానార్చనకల్పే :-అథార్చనాంగోపచారాన్ వక్ష్యే. ఉపచారో విగ్రహస్యైక కాధౌ౯ భవతః; ఆసన, స్వాగతా, నుమాన, పాద్యా, ఽచమన, పుష్ప, గంధ, ధూప, దీప, అర్ఘ్య, ఆచమన, స్నాన, ప్లోత, వస్త్ర, ఉత్తరీయ, యజ్ఞోపవీత, పాద్య, ఆచమన, పుష్ప, గంధ, ధూప, దీప, ఆచమన, హవిః, పానీయ, ఆచమన, ముఖవాస, బలి, ప్రణామ, ప్రదక్షిణాః, పుష్పాంజలి సహితా, స్తుతి శ్చేతి ద్వాత్రింశదుపచారాః; నృత్త, గేయ, సహితా ఉత్తమోత్తమమ్; ముఖవాసాన్తాః ప్రణామప్రదక్షిణయుతాః నవవింశత్యుపచారాః ఉత్తమమధ్యమమ్; ముఖవాసాంతాః ప్రదక్షిణయుతాః అష్టవింశత్యుపచారాః ఉత్తమాధమమ్; అర్ఘ్యాఽచమనాంతాః ప్రణామప్రదక్షిణయుతాః త్రయోదశోపచారాః మధ్యమోత్తమమ్; అర్ఘ్యాఽచమనాంతాః ఏకాదశోపచారాః మధ్యమమధ్యమమ్; పాద్యాద్యర్ఘ్యాఽచమనాంతాః అష్టోపచారాః మధ్యమాధమం; పుష్పాద్యర్ఘ్యాఽచమనాంతాః షడుపచారాః అధమోత్తమం; పుష్పదానం ప్రణామశ్చ ద్వావుపచారౌ అధమ మధ్యమమ్; ప్రణామ ఏకోపచారః అధమాధమ మితి ॥

ఆసనోపచారము మొదలు స్తుత్యుపచారమువరకు గల ముప్పదిరెండు విగ్రహములతో నర్చించుట ఉత్తమోత్తమ మనియు ఇందు బలిదానము పుష్పాంజలి స్తుతియు నను విగ్రహత్రయమును విడి చేయుట ఉత్తమమధ్యమ మనియు ముఖవాసోపచారాంతముగా ప్రదక్షిణముతో కలసి చేయునట్టి ఇరువదెనిమిది యుపచారములచే నర్చించుట ఉత్తమాధమమనియు ఆసనోపచారము మొదలు స్నానోపచారమునకు ముందువచ్చెడి ఆచమనోపచారమువరకును ప్రదక్షిణప్రణామములతో కలసి త్రయోదశోపచారములతో నర్చించుట మధ్యమోత్తమ మనియు పైజెప్పబడిన ఆచమనోపచారాంతముగా గల ఏకాదశోపచారములతో నర్చించుట మధ్యమమధ్యమ మనియు ఈ ఏకాదశోపచారములలో ఆసన స్వాగతానుమానముల వీడిన మధ్యమాధమ మనియు పుష్ప, గంధ, ధూప, దీపా ఽర్ఘ్యాఽచమనములనెడి షడుపచారములు అధమోత్తమ మనియు పుష్పాంజలిదానము ప్రణామమునను రెండు విగ్రహములతో నర్చించుట అధమమధ్యమ మనియు ప్రణామోపచార మొక్కటియే జేయుట యధమాధమ మనియు పైవాక్యములలోని భావము. "హవిర్హీనే త్రయోదశోపచారానష్టోపచారాన్వా హవిషి లబ్ధే నవవింశత్యుపచారా నష్టవింశత్యుపచారాన్వా కుర్వీత, విమానార్చనార్చనాయామేవ ద్వాత్రింశదుపచారాన్ కుర్యాత్, అథవా షోడశోపచారాన్వా; హవిషి లబ్ధేప-పక్వాన్న ముపలభ్యము కానపుడు పదమూడు ఉపచారములచేతను గాని ఎనిమిది ఉపచారములచేతను గాని పూజింపవలయుననియు పక్వాన్నము లభించినపుడు ఇరువదితొమ్మిది ఉపచారములచేతను గాని ఇరువది యెనిమిది ఉపచారములచేతను గాని పదునారు ఉపచారములచేతను గాని పూజింపవలయుననియు ఆలయార్చనమందు ద్వాత్రింశత్ (ముప్పదిరెండు) ఉపచారములతో పూజించుట ముఖ్యమనియు పైవాక్యముల వలన స్పష్టమగుచున్నది.

ద్వాత్రింశదుపచారములలో ఆసనోపచారము మొదటిది. శ్రీమహాయుక్తుడైన శ్రీనివాసు నాహ్వానించి తా జేయబోవు

సత్కారములు సందుకొనుటకు "ప్రతద్విష్ణుః" "అస్త్వాసనం" అను మంత్రములతో పుష్పములను గాని దర్భలనుగాని పీఠమందుంచి కూర్చుండ ప్రార్థించుటయే ఆసనోపచారము. ఆహూతులుగనో అనాహూతులుగనో సంప్రాప్తులగు పూజ్యులను జూచినపుడు వారికుచితమగు రీతిని ఆసనాదులనొసగి సత్కరించుట లోకధర్మము. లోకపూజ్యుడగు భగవాను నాహ్వానించి పుష్పములతోగాని దర్భలతోగాని మృదువగునట్టి యాసనము కల్పించి కూర్చుండ నియమించుట శ్రేయోదాయకము. "ప్రతద్విష్ణు స్తవతే" ఈ మంత్రము పూర్వము వివరింపబడినది. (మం) "అస్త్వాసనం శుభం లోకే బ్రసీ శుద్ధ స్తపోమయం। తప శ్చాయు స్తథా యోగ మస్తు తే పరమం పదమ్॥" పదవిభాగము = అస్తు ఆసనం శుభం లోకే బ్రసీ శుద్ధః తపోమయమ్, తపః చ ఆయుః తథా యోగం, అస్తు తే పరమం పదమ్,- అర్థము: లోకే = అస్మిన్ లోకే శుభం = మంగళప్రదమ్ తపోమయం = తపసః ఆసనప్రధానత్వాత్తపోమయం మయా దత్తం ఆసనం తే = తవ శుద్ధః = పావనః పావనీ బ్రసీ, అస్తు; తవాఽసనదానేనాస్మాకం తపః = ధర్మార్థం కర్మ, ఆయుః శతవత్సరపరిమితం చాస్తు; కించ పరమం పదం యోగ మస్మాక మస్తు; తాత్పర్యము-వైకుంఠవాసివైన ఓ లక్ష్మీపతీ, నీకీ లోకమందు నాచే కల్పింపబడిన ఈ యాసనము మంగళప్రదమైనట్టిదియు తపోమయమైనట్టిదియునై వ్రతస్థుల యాసనము వలె మెత్తనైనదియు పావనమైనదియు నగుగాక, నీ కాసనోపచారముం జేసిన మాకు నూరు సంవత్సరముల పరమాయువును ధర్మకర్మాసక్తియు ఉత్కృష్టస్థానప్రాప్తియు లభించుగాక! "విశ్వాధికానా" మితి స్వాగతం సమ్ముఖీకరణం"

(మం) విశ్వాధికానాం జననాదికర్త్రే ధాత్రే తపో యజ్ఞసువేదమూర్తే। సుస్వాగతం యత్ర తు తత్ర యస్మాత్తత్తే పదం సూరిభి స్స్వాగతం తే. పదచ్ఛేదము:—విశ్వాధికానామ్ జననాదికర్త్రే ధాత్రే తపోయజ్ఞసువేదమూర్తే సుస్వాగతం యత్ర తు తత్ర యస్మాత్ తత్ తే పదం సూరిభిః స్వాగతం తే. అర్థము:- పూజకస్య పూజాపరిగ్రహణాయాగతం భగవంతం స్వాగతం పృచ్ఛతి; తపశ్చ యజ్ఞశ్చ సువేద స్సామవేదశ్చ మూర్తి రాకృతి ర్యస్య సః తపోయజ్ఞసువేదమూర్తిః "తపశ్చాస్మి తపస్వినాం" "యజ్ఞానాం జపయజ్ఞోస్మి" "వేదానాం సామవేదోస్మీతి" భగవతైవ గీతాయా ముక్తం తస్య సంబుద్ధిః తపోయజ్ఞసువేదమూర్తే, విశ్వస్య = జగతః అధికానాం = అధిపానామిత్యర్థః, బ్రహ్మరుద్రాదీనామ్ జననాదికర్త్రే ధాత్రే పోషకాయ తే = తుభ్యం యత్ర తత్ర తు మయా నిర్మితప్రదేశే సుస్వాగతం = త్వయా సుస్వాగతమితి కానుః; యస్మాత్ = వైకుంఠపదాత్ తే = తవాగమనం తే = తవ తత్ = వైకుంఠపదం సూరిభి స్సనకాదిభి స్స్వాగతం = సుప్రాప్తం ఖలు! పూజకునియొక్క పూజను పరిగ్రహించుటకై ప్రత్యాగతుడైన భగవానుని స్వాగత ప్రశ్నముచే సమ్ముఖుని గావించుకొనుట ఈ మంత్రములోని పరమార్థము. ఇయ్యది ద్వాత్రింశ దుపచారములలో రెండవదియైన స్వాగతోపచారము. స్వాగతమనగా కుశలప్రశ్నల పరామర్శించుట. ఇట్లు పరామర్శించుటచే ప్రత్యాగతులైనవారు పృచ్ఛకునివైపు ముఖము త్రిప్పి సమాధానము చెప్పుదురు తపోరూపివియు జపయజ్ఞ స్వరూపివియు సామవేదస్వరూపివియునై జగన్నిర్వాహకులైన బ్రహ్మరుద్రాదులకు సైతము జననమరణాదులకు కారణభూతుడవై, పోషకుడవై వెలయుచున్న ఓ చిదచిదాత్మస్వరూపీ, నా పిలుపు విని నాచే కల్పింపబడు నీ యాసనాద్యుపచారములందుటకు వేంచేసితిరా? నా భాగ్య మేమని చెప్పుదును! భవదీ యాగమనము శోభనమే కదా! తమరు వైకుంఠలోకమునుండియే వచ్చుచుండిరా! మీ నెలవైన వైకుంఠలోకమునుగూర్చి నిత్యముక్తులైన సనకాదులు వచ్చియుండిరా? యని తాత్పర్యము. "మనోభిమంతే" త్యర్చనాను మానయాచనమ్" (మం) మనోభిమంతా మానవ స్సుధర్మా యత్ మాతరం వచసోమానసేషు। అమోఘమోఘం ప్రతి వేదవేద్య స్వకం జనానా మనుమన్యతా మిదమ్॥ పదచ్ఛేదము:- మనోభిమంతా మానవః సుధర్మా యత్ మాతరం వచనః మానసేషు అమోఘమోఘం ప్రతి వేదవేద్య స్వకం జనానాం అనుమన్యతామ్ ఇదమ్. అర్థము:- సుధర్మా = శోభనధర్మో మానవః = మనుష్యః మానసేషు = మనసి భవేషు కర్మసు మాతరం ప్రతి వచనః = వచనాత్ యద్యథా మనోభిమంతా = మనసి మన్వానో భవతి తథా హేవేదవేద్య వేదైశ్చ సర్వై రహమేవ వేద్య ఇతి గీతాయాం; జనానాం సంబంధి అమోఘమోఘం = సంపూర్ణఫలవత్ (ఐహికాముష్మికప్రదమ్) స్వకమ్ భవదీయమిదం కర్మ (కర్తుం) అనుమాన్యతామ్ ప్రతి గృహ్యతా మిత్యర్థః

"తాత్పర్యము" సత్ప్రవృత్తిగల మానవుడు (బాలుడు) తన మనసునందుదయించిన కోర్కెల విషయమందు తల్లిని గూర్చి (తల్లికి) మాటలవలన నేవిధముగా తెలియచేసికొనుచున్నాడో వేదవేద్యుడవైన ఓ చిదచిదాత్మస్వరూపీ! నీ నియమ్యుడనైన నేను లోకులయొక్క క్షేమమును కాంక్షించి సంపూర్ణఫలదాయకమైన (ఐహికాముష్మికప్రదమైన) నీ పూజాకార్యమును జేయబోవుచు తల్లికి బాలుడు తెలియజేసికొను విధముగా తమకు విన్నవించుచున్నాను. నా జేయు పూజా సత్కారములందుట కనుమతించెదవు

గాక! "త్రీణి పదా" "ఇంద్రోబిమంతేతి" పాదయో ర్జలం సంస్రావయేత్ పాద్యం; "త్రీణి పదా విచక్రమే" ఈ మంత్రము వివరింపబడినది.

(మం) ఇంద్రో బిమంతా మనవో వాయవ శ్చాపస్సమగ్రా అభితో యస్య దద్యాత్। విష్ణో ఇమాః వైష్ణవాం స్తర్ప యామి ప్రసీద దేవాధికతేజసైనమ్॥ పదచ్ఛేదము:— ఇంద్రః అబిమంతా మనవః వాయవః చ అపః సమగ్రాః అభితః యస్య దద్యాత్ విష్ణో ఇమాః వైష్ణవాః తర్ప యామి. ప్రసీద, దేవ అధికతేజసా ఏనం॥ అర్థము:—హే విష్ణో = విశ్వవ్యాపనశీల దేవ, యస్య భవతః అభితః = పాద యో రభితః సమగ్రాః = పద్మవిష్ణుపర్ణశ్యామాకసహితా స్సంపూర్ణా అపః, అబిమంతా ఏతత్కర్మాభిమంతా ఇంద్రః దద్యాత్. అభిమంతారో మనవీశ్చతుర్దశ మనవః దద్యుః వాయవ స్సప్త మరుతః దద్యుః ఇంద్రతులితవిభవానా మేవ భగవత్పూజనం కర్తు ముచితమితి భావః; హే విష్ణో దేవ ఇమాః వైష్ణవాః త్వత్పాదప్రక్షాళనోదకేన తర్పయామి మామధికతేజసా ప్రసీద ఉపలక్షితం కురు "తాత్పర్యము" విశ్వవ్యాపనశీలుడవైన శ్రియఃపతీ; దేవేం ద్రుడును ఇంద్రతులిత విభవులైన చతుర్దశమనువులును సప్తమరుత్తులును సమగ్రమైన (అనగా పద్మములతోను విష్ణుక్రాంతము శ్యామాకము, పచ్చిగరిక మొదలగు ద్రవ్య ములతోను కూడియున్న పవిత్రోదకమును నీ పదపంకేరు హములందుంచి ప్రక్షాళనము గావించెదరు గాక. ఈ నీపాద ప్రక్షాళనోదకమును భాగవతాగ్రగణ్యులును వైష్ణవులును ఐన వారలకిచ్చి సంతృప్తిపరచుటకు నీ యధికాధిక తేజస్సుతో నన్ను పరీక్షించి యనుగ్రహింపుము. ఇయ్యది ద్వాత్రింశదుపచారములలో నాల్గవదియైన పాద్యోపచారము. గృహస్థుడైనవాడు తన గేహమున కరుదెంచిన అతిదికి కాలు గడుగ నీరిచ్చుట లోకవిదితమే. అవ్విధముగనే లోక రక్షణార్థమై లోకేశునర్చించు పూజకుడు భగవాను నాహ్వానించి సమగ్రమైన పాద్యోదకము నర్పించుట యకించిత్కరము. (సశేషము)

ఆగమములు

శ్రీవేదాల తిరువేంగళాచార్యులుగారు, గుంటూరు.

శ్రీవైఖానసాగమము

విఖనసుడను మహర్షి యీ యాగమములను రచించి తన శిష్యులగు కశ్యప, అత్రి, మరీచి భృగువుల కుపదేశించె నని యొకరు. అసలు విఖనసు డనఁగా బ్రహ్మదేవుడు, అతడే వెనుక చెప్పినట్లు జేసె నని మరియొకరు. ఈ నలు వురును నాలుగు పటలములను—సంహితలను—రచించి అగమమును విస్తరింపజేసిరి. లక్ష్మీవిశిష్టాద్వైతభాష్యము పైపటలముల నాధార మొనర్చుకొనియే యెక్కుడుభాగము ప్రవర్తిల్లినది. పైసంహితలనుబట్టి శ్రీనివాసదీక్షితులు మొద లగువారు చాలగ్రంథములను రచించిరి. కాని యీ శాస్త్ర మునకు పాంచరాత్రాగమ మక్కడక్కడ అశ్రయింపక తప్పనిదే యని యిదివరకే చెప్పియుంటిమి.

మతప్రక్రియ

జీవుడు అల్పగుణుడు; బ్రహ్మము అధికగుణుడు. వీ రిరువురకును ఐక్యము "తత్త్వమసీ" త్యాది వాక్యములు తెల్పినవి. అది యెట్లు కుదురు ననగా సోపానన్యాయమున నీ గుణసంపత్తి సమకూడును. సోపానన్యాయమనగా— మొదలుమెట్టెక్కినతరువాత రెండవమెట్టెక్కినట్లుగా క్రమముగా గుణసంపత్తి యేర్పడుట. అసలిది యంతయు అవాస్తవమే. అనగా, వాస్తవమునకు బ్రహ్మము నిర్గుణమే. అనిర్గుణియందు బుద్ధి క్రమముగా నిలువబడుటకై సగుణోపాసనము తెల్పబడినది. మోక్షహేతువుగా నే జ్ఞానము తెల్పబడెనో అట బ్రహ్మము నిర్గుణముగానే తెల్ప బడిన దని వీరి తలంపు. ఉపాధివశమున జీవభేద మేర్ప డును; అని వీరి విశ్వాసము—వైఖానససూత్రములో అహం విష్ణు రితి ధ్యాత్వేతి," "సగుణే బుద్ధిం నివేశ్య పశ్చా న్నిర్గుణే యత్నం కుర్యాత్" అని యిట్టి వాక్యము లున్నవి. వీనినిబట్టి వీరికి బ్రహ్మ నిర్గుణు డగుటయే పర మార్థసత్యమనియు, నతని నొందు నుపాయమే సగుణోపా సన మనియు, ఆ యుపాసనాంగమైన యర్చనమే విఖనస మహర్షి తెల్పెననియు వీరితలంపు. వీరిమతములో మోక్షము రెండురకములు.—సగుణోపాసనవలన సగుణబ్రహ్మలోక ప్రాప్తి—ఇది ఆపేక్షికమోక్షము; నిర్గుణపరబ్రహ్మభావా పత్తి పరమమోక్షము, రెండవది.

పాశుపతాగమము*

ఈ అగమములు చాల యున్నవి. వీనిలో శైవశాక్తమతములు కలిసియేయుండుటవలన వీనిని ప్రత్యేకముగా విభజించుటకు వీలులేదు కనుకనే శైవశాక్తములు తరుచుగా కలిసియుండు నని వెరొకచో నుడివితిమి. ఈ యాగమములలొ వామాచారబోధకములగు నాగమములు కొన్నియు దాక్షిణాత్యా (సౌమ్యా)చారబోధ ములు కొన్నియు నున్నవి. వానినిగూడ విస్పష్టముగా విడదీయుట కష్టము. ప్రకృతము శివ, శక్తి, దేవాలయములందు జరుగు నర్చన సూత, నిశ్వాస, వాతూల, కామికా, కారణ, సంహితల ననుసరించి జరుగుచున్న దని యందురు. కాని చక్కగా వివేచించుచో యేసంహితయు పూర్తిగా ననుసరింపబడదు. ఆ యా సంహితలలో దెలుపబడినవాటిని కొంతకొంత కల్పుకొని యేదోరకముగా నిపు డర్చన జరుగుచున్నది. దీనియందు నిపుణులును, తత్త్వజ్ఞులును మన దేశమున నెక్కుడుగా దొరకుట లేదు. ఈ దేశమునందలి జనుల యభిప్రాయము లెక్కువగా వామాచారముల నామోదింపకపోవుటవలన నాయా సంహితలందలి తీవ్రవామాచారములను వీడి యేదోరకముగా సౌమ్యమగు పద్ధతిలోనే యా యర్చన యిపుడు జరుగుచున్నది.

ఈ యాగమములు-శైవశాక్తాగమములు కామికాగమము మొదలు వాతూలాగమము వరకు గల సంహితలు ఇరువది యెనిమిది యని లెక్కింపబడును. అందు కొన్నింటి పేరుల నిట నిచ్చెదము.

1. కామికము. 2. నిశ్వాసము. 3. కారణము. 4. వాతూలము. 5. స్వాయంభువము. 6. పౌష్కరము. (ఇది పాంచరాత్రాగమములలోని పౌష్కరము కాదు.) 7. మతంగము. 8. పరాగమము. 9 కౌరవము. 10. అచింత్యాగమము. 11. మృగేంద్రసంహిత. 12 సర్వజ్ఞానోత్తరాగమము. 13. దేవికాలోత్తరాగమము 14. శైవాగమము. 15. పాశుపతాగమము (పంచాధ్యాయి) 16. సూతసంహిత. 17. కాపాలాగమము. 18. కాలాముఖాగమము — ఇత్యాదులు.

మొత్తము యిరువదియెనిమిది యాగమములందును ప్రతిపాదింపబడినదానిని నాలుగు మతములుగా గ్రహించిరి. 1. కాపాలము. 2. కాలాముఖము. 3. పాశుపతము. 4. సిద్ధాంతము లేక నయసిద్ధాంతము.

పాశుపతమతమును ప్రవర్తింపజేసినవాడు బ్రహ్మపుత్రుడైన శ్రీకంఠుడు. అనగా పశుపతియైన మహేశ్వరుడు, ఉమాపతియైన రుద్రుడు. ఈ మతమునందు తత్త్వములు మూడు. 1. పశుపతి, 2. పశువులు, 3. పాశము. పశుపతి పరమేశ్వరుడు, పశువులు జీవులు. పాశము ప్రకృతి లేక సంసారము. దీనినుండి విడివడుటకై—మోక్షము నొందుటకై యీ శాస్త్రమును రచించి లోకమున బ్రవర్తింపజేసె నని మహాభారతమందును గణకారిక యందును గలదు. పశుపతి ప్రవర్తింపజేసినదిగనుక ఈమతమును పాశుపత మత మనెదరు. ఈమతమును అనుసరించువారిని మాహేశ్వరులు అందురు. అనగా మహేశ్వరుని భజించువారు అని తాత్పర్యము. వీరు నాల్గు రకములుగా నున్నారు. 1. శైవులు, 2. పాశుపతులు, 3. కారుణిక సిద్ధాంతులు, 4. కాపాలికులు. (కారుణికసిద్ధాంతులకు "కాలాముఖులు" అనియు పేరున్నది. చూ. రామానుజ శ్రీభాష్యము. పాశుపతాధికరణము. అధ్యాయము ౨. పాదము ౨.) వీరందరును ఆచారములందు కొలది భేదములున్నను సిద్ధాంతమునందు పశుపాశవిమోక్షమునకై అయిదువిషయములను మహేశ్వరుడైన పశుపతి తెల్పె నని యంగీకరింతురు. మహేశ్వరుడే వీ రందరికిని ఉపాస్యమగు పరమ దైవతము. కనుకనే వీ రందరును మాహేశ్వరులన బడుదురు.

అయిదు విషయములు ఏవనగా;— 1. కారణము, 2. కార్యము, 3. యోగము, 4. విది, 5. దుఃఖాంతము.

1. కారణము: అనగా "సకారణం కరణాధిపాదిపః." "త మీశ్వరాణాం పరమం మహేశ్వరమ్." అను శ్వేతాశ్వతరవాక్యములనుబట్టి పరమేశ్వరుడే అని భామతీకారుడగు వాచస్పతి తలంపు.

నకులీపాశుపతులు మాత్రము "జ్ఞానేంద్రియము లైదు. కర్మేంద్రియము లైదు. మనస్సు, బుద్ధి, అహంకారము అను మూడు అంతఃకరణములు వెరశి యీపదమూడును కారణములు" అని యందురు.

---

* ఈపాశుపతము—మతము లౌకికవాఙ్మయమునందు శ్రీమద్రామాయణములో తాటకా మారీచ రావణాద్యసురులయందును మహాభారతములో జరాసంధాదులయందును కొలదిగా తెలుపబడినది పతంజలి మహాభాష్యమున శబ్దసందర్భమున కొంచెము నిరూపింపబడినది. దండి దశకుమారచరితము, భవభూతి మాలతీమాధవములందు ప్రస్తావించిరి. కృష్ణమిశ్రుడు ప్రబోధ చంద్రోదయమునందు మూర్తిత్వము కల్పించి పాత్రనుగా వర్ణించినాడు. విద్యారణ్యుడు సర్వదర్శనసంగ్రహమునం దుదహరించెను. ఈయది వారి మత గ్రంథములకు సరిపోవుట లేదు. కారణము మొన్న మొన్నటివరకు పాశుపతగ్రంథములు దొరకకపోవుటయే. ప్రకృతమున 'భాసర్వజ్ఞుడు' వ్రాసిన "గణకారిక" మొదలగు సంస్కృతగ్రంథములు దొరకినవి. వీనినిబట్టియే ఈ మతస్వరూపము నిర్ణయింపబడినది.

2. కార్యము: అనగా ప్రకృతివలన నేర్పడు మహ దహంకారాదులైన ఇరువదిమూడు తత్త్వముల ను కార్యము లని వాచస్పతి మతము. (ప్రకృతివలన మొట్టమొదట మహత్తు పయించినది. దానినుండి అహంకారము (త్రివిధము) అహంకారమునుండి పంచతన్మాత్రలు, పంచ మహాభూతములు, దశేన్ద్రియములు అన్తఃకరణము నను నివి కార్యములు)

నకులిశపాశుపతమతమువారు—పృథివ్యాది పంచభూతములును, రూప, రస, గంధ, స్పర్శ, శబ్దములను నైదు గుణములును కలసి పదియు కార్యము లందురు.

3. యోగము: ఓంకారాదుల ధ్యానము, ధారణ మొదలగునది.

4. విధి: ధర్మసాధకమగు త్రిషవణస్నానము (మూడు పూటలను సమంత్రకమగు స్నాన మొనర్చుట) మొదలు గూఢచర్యవరకున్న అనుష్ఠానము. ఈవిధి రెండురకములు 1. వ్రతము, 2. ద్వారము. 1. మొదటిది వ్రతము—1 భస్మముతో—విభూతితో స్నానము. 2. భస్మశయనము. 3. ఉపహారము. అని మూడు రకములు.

పాశుపతమతము

మొదటివి రెండును అంద రెరిగినవే. మూడవ దగు "ఉపహారము" ఆరు రకములు. 1. హసితము. 2. గీతము, 3. నృత్తము, 4. హుడుక్కారము, 5. నమస్కారము, 6. జపము, వీనిని క్రమముగా వివరింతుము.

1. హసితము :—"హసిత" మనగా పరమేశ్వరు డట్టహాస మొనరించు నని ప్రసిద్ధమే కనుక తత్సారూప్యమే మోక్ష మను వీరును దత్సాధనకై అట్టహాస మొనరింతురు. అనగా పెద్దగా నవ్వుదురు. ఏతావతా హసిత మనగా—అట్టహాసము లేక పెద్దగా నవ్వుట.

2. గీతము :—"గీతము" అనగా సంగీతశాస్త్రప్రకారములతో నిమిత్తము లేకుండ పరమేశ్వరునిగూర్చి పాడుట. ఇవి యుత్తరదేశములలో ఆయా భాషలలో పద్యములు, మంత్రములు, పాటలు మొదలగు తీరుల నుండును. దక్షిణదేశములో అనగా అరవల దేశములలో "తేవారములు" అను పేరుగల విలక్షణములైన పద్యముల రూపమునను గొన్నియెడల పాటలుగాను నుండి, అవి చదువునపుడుగాని పాడునపుడుగాని కొంతమంది నృత్య మొనరించుటయు నుండును.

3. నృత్యము :—"నృత్యము" అనగా భరత శాస్త్రమురీతులు గాకున్నను, ఉద్ధృతనృత్యమును-తాండవమును చేయుట. ఇది గీతముతో కలిపియు, కలుపకను గూడ చేయుదురు. ఇది కొంతకొంత వికారముగా గూడ నుండును.

4. హుడుక్కారము :—"హుడుక్కారము" అనగా—నాలుకతో లోపలిదౌడలను దాడించుచు ఎద్దులు ధ్వని చేయునట్లు ధ్వనిని కల్గించుట.

ఈ చెప్పిన నాల్గింటిని లౌకికు లుండుచోట చేయరాదనియు, వారు లేనిచోటనే చేయవలయు ననియు నకులిశ పాశుపతుల తలంపు. (దీనికే వీరున్నూ శ్రీకంఠులు, అప్పయదీక్షితులు మొదలగువారు గూఢచర్య యనెదరు. కాని కాపాలుల శాస్త్రమునుబట్టి భగాసనస్థునిగా నాత్మను ధ్యానించుట మొదలగు వామాచారములు (కొన్ని నోటితో జెప్పుటకును ఇట వ్రాయుటకునుగూడ యుక్తములు కానంతటి ఘోర జుగుప్సితములు.) గూఢ చర్య యని తెలియవచ్చుచున్నది.)

5. జపము :—"జపము" అనగా పశుపతిమంత్రములను—జప మొనర్చుట. అవి పంచబ్రహ్మ (తత్పురుష, ఈశాన, అఘోర, సద్యోజాత, వామదేవ, అను రూపముల నైదువిధములుగా వారి బ్రహ్మమైన "పశుపతి" యుండు నందురు.) మంత్రములును. ప్రాసాదపంచాక్షరియు ఇత్యాదికములు.

6. నమస్కారము :—"నమస్కారము" అనగా పశుపతికి శాస్త్రీయమగు ప్రణామ మొనర్చుట. ఇది యంతయు వ్రత మని వా రందురు. ఇక రెండవది ద్వారము. దానిని వివరింతుము.

ఈ రెండవదగు ద్వారము ఆరు రకములు. 1. కాయనము, 2 స్పందనము, 3. మందయానము, 4. శృంగారణ. 5. తత్కారణము, 6. తద్భాషణము. వీనిని క్రమముగా వివరింతుము.

1. కాయనము :—"కాయనము" అనగా - నిదుర బోవకుండియు, పోయినట్లుగా నిదురచిహ్నములను ప్రదర్శించుట.

2. స్పన్దనము :—"స్పన్దనము" అనగా వాతవ్యాధి కల్గినవాని యవయవములు వడకునట్లుగా అవయవముల వడకించుట.

3. మందయానము :—"మందయానము" అనగా కుంటివానివలె కాళ్ళు దెబ్బతిన్నట్లుగా నడచుట.

4. శృంగారణ :—"శృంగారణ" యనగా - రూపము యౌవనము బాగుగా కల్గియున్న యొక కాముకురాలిని జూచి తనను కాముకునిగా ప్రదర్శించునట్టి విలాసముల నాచరించుట.

5. తత్కారణము :—"తత్కారణము" అనగా తప్పొప్పుల నెరుగనివానివలె లోకనిందితములగు పనుల నైనను చేయుట.

6. తద్భాషణము :—"తద్భాషణము" అనగా అస్తవిస్తముగాను, తప్పటర్ధములతోను, ఇంకను ఈరకము లైన పద్ధతులతో మాటల నాడుట.

ఈ యారు రకములగు ద్వారములును పశుపతియొక్క ఏకాన్తభక్తులు తప్పక యొనరింపవలసినవి. ఇప్పటికి నాలవవగు విదిని నిరూపించితిమి. ఇక నైదవవగు దుఃఖాన్తమును వివరింతుము. దుఃఖాన్తమనగా మోక్షము ఇది పరమేశ్వరసారూప్యమైనను సాలోక్యమైనను "సాంఖ్య యోగాధిగమ్యతా" అను శ్వేతాశ్వతరశ్రుతినిబట్టి సాంఖ్య యోగములమూలముననే లభించు నని నమ్మి సాంఖ్యము లోని తత్త్వముల నెరిగి యోగమువలన ముందు జెప్ప బోవు లౌకికశక్తులతోబాటు పరమేశ్వరసాక్షాత్కారమునొంది మోక్షము సంపాదింప నగు నని వీరి ప్రక్రియ. (వీరిలోని యోగశక్తి యెంతటి యుపద్రవకరమో బాగుగా గ్రహించుడు.)

ఈ దుఃఖాన్తము—రెండురకములు—మొదటిది అనాత్మకము రెండవది సాత్మకము

1. అనాత్మకము :—"అనాత్మకము" అనగా సకల దుఃఖములును సవాసనగా నశించుట. ఇదియే మోక్షము. ఇందులో గాపాలికు లింతమాత్రమే కాక "పరమేశ్వర రూపము నొంది పార్వతీసంభోగము నొందుట - మోక్షము" అని యందురు. అందువలననే వారిసిద్ధాన్తమునకు సోమ (స+ఉమ) సిద్ధాన్త మనియు పే రున్నది. (చూ. ప్రబోధ చంద్రోదయము.)

2. సాత్మకము :—"సాత్మకము" అనగా ఆత్మశక్తి అతిశయించుట. అది దృక్ఛక్తిసామర్థ్య మను నైశ్వర్యము, క్రియాశక్తిసామర్థ్య మను నైశ్వర్యమునని రెండురకములు. అందు మొదటిది.

1. దృక్ఛక్తి సామర్థ్యము:—ఈ దృక్ఛక్తి యొక టైనను, విషయములనుబట్టి దీని సామర్థ్యము ఐదు విధ ములుగా వ్యవహరింపబడుచుండును.

1. దర్శనము, 2. శ్రవణము, 3. మననము. 4. విజ్ఞా నము, 5. సర్వజ్ఞత్వము. అందులో మొదట పేర్కొన బడిన

1. దర్శనము :—పంచేన్ద్రియములకు గోచరములు కాదగిన వస్తువులు ఎంత సూక్ష్మములైనను, ఏవి యడ్డుగా నున్నను, ఎంత దూరములో నున్నను కనుగొనగల్గు తెలివి. ఇది కళాపూర్ణోదయములో సిద్ధునిలో ప్రదర్శింపబడినది.

2. శ్రవణము :—ఎవ రెంత రహస్యముగా ఏకాల మున, నేభాషలో మాటలాడుకొన్నను వాని నన్నింటిని అనగా నన్నిరకముల శబ్దములను దెలియగల బుద్ధి సామర్థ్యము. ఇదియు కళాపూర్ణోదయములో తెల్పబడినది.

3. మననము :—న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, పూర్వోత్తరమీమాంసాది సకలశాస్త్రములనే కాక సకల కళ లను అనగా నరువదినాల్గు కళలనుగూడ దెలియగల మనశ్శక్తి.

4. విజ్ఞానము :—ఏగ్రంథములనుగాని, ఎట్టి గ్రంథ ములనుగాని వాని యర్థములతోగూడ నేమాత్రము సంశ యము లేకుండ తెలియగల్గుట.

5. సర్వజ్ఞత్వము :—ఈ లోకములు మొదలగువాని లోని అన్నివిషయములను దెలిసియుండుట.

ఇది యైదురకముల దృక్ఛక్తిసామర్థ్యరూపమైన యైశ్వర్యము.

ఇకను క్రియాశక్తిరూపమగు రెండవయైశ్వర్య మెటు వంటిదో గమనింతము. ఈ క్రియాశక్తి వాస్తవమున కొక్క టియేకాని విషయభేదమునుబట్టి మూడువిధములుగా వ్యవ హరింపబడును.

1. మనోజవత్వము 2. కామరూపిత్వము, 3. వికరణ ధర్మత్వము. ఇందులో మనోజవత్వము మొదటిది. మితి లేని వేగముతో నెక్కడికి పడితే అక్కడకు పోగల్గుట. దాని స్వరూపము. రెండవదగు కామరూపిత్వము - లెక్కలే నన్ని శరీరేన్ద్రియములతో తన యిచ్ఛవచ్చిన ట్లుండగల్గుట. తనయిష్టము వచ్చిన రూపముతో నుండగల్గుటయు నిదే. మూడవదగు వికరణధర్మత్వము ఎట్టి దనగా—శరీరేన్ద్రి యములేమియు లేకున్నను తనయిష్టము వచ్చినట్లుగా నిరతిశయమగు నైశ్వర్యముతో నుండగల్గుట.

ఇట్లు కార్యకారణయోగవిధి దుఃఖాన్తముల నైదింటిని వివరించితిమి. ఇకను ప్రధానతత్త్వములైన **1.** పశు, **2.** పాశ, **3.** పశుపతులనుగూర్చి కొంచెము ముచ్చటించు కొందము.

1. పశువులు :—జీవులు - వీరు సహజముగా వివే కము లేక ఆహారనిద్రాభయమైథునములను కృత్యములందు స్వభావప్రవృత్తు లగుదురు. వీరికి విషయము లగు శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములందే అభిలాష యుండును. పశువులకు పచ్చగడ్డి జూపినచో దగ్గిరకు వచ్చుటయు కఱ్ఱ చేత బట్టినచో బరువెత్తిపోవుటయు సలవాటేకదా! అట్లే యీజీవులుకూడ ఎవడైన తమ కేదైన నిష్టముగు జూపి నచో దగ్గరకు జేరుటయు, కత్తి మొదలగువానిని బట్టుకొని జళిపించుచున్నచో బరువెత్తిపోవుటయు యొనర్తురు. పశు

వులవలె వీరు పశుపాలకునగు పరమేశ్వరునిచేత ద్రిప్పబడు చుందురు. అతని పాలనములో నుండుదురు కనుక నీజీవు లందరును పశువు లని పిలువబడవలగుదురని వీరి యభి ప్రాయము (శ్రీశంకరభగవత్పాదులు కూడ తమ యధ్యాస భాష్యములో (1-1-1) "పశ్వాదిభి శ్చావిశేషాత్" అని యిట్టి యభిప్రాయమునే తెల్పిరి.)

2. పాశము :—ఇది యిరువదినాల్గురూపముల నుండు ప్రకృతి. ఇది సంసారరూపమున విస్తరించి యీ జీవులను బంధించును. పశువులు మెడత్రాటితో నెట్లు అస్వతంత్రములై దుఃఖముల నొందునో-బంధింపబడునో, అట్లే యీజీవులుకూడ ఈప్రకృతిచేత బంధింపబడి దుఃఖా దుల నొందుదురు. అందువలననే సంసారమును పాశ మందురుకదా! ఈ సంసారరూపమగు ప్రకృతి జీవులను బంధించును గనుక 'పాశ' మనబడును.

3. పశుపతి :—ఈజీవు లందరకును ప్రభువు. వీరిని తన యిచ్ఛ వచ్చినట్లుగా ఆలమందలను గోపాలకుడువలె సుఖదుఃఖాదులకు లోబడజేయుచు ద్రిప్పి పాలన మొన రింపగలడు. ఇష్టము వచ్చినచో గట్టివేయగలడు. అట్లే యిష్టము వచ్చినచో తాడును విప్పివేయగలడు పరమ స్వతంత్రుడు. పరమైశ్వర్యసంపన్నుడు. అన్ని లోకముల లోని అన్నిపనులకును అతడే నిమిత్తము. అసలు ఈలోక ముల సృష్టియుగూడ నాపశుపతి కెప్పు డెట్లు తోచిన నట్లే యేర్పడినది. అంతేకాని మొదట నాకాశము పిమ్మట దాని నుండి వాయువు" ఇత్యాదిగా నితరులగు వేదాన్తులు చెప్ప క్రమమున జరుగలేదు. సర్వస్వతంత్రుడగు పశుపతి యెప్పు డెట్లు సృష్టింపదలచుకొనిన నట్లే జరిగినది. కను కనే శ్రుతిలో కొన్నిచోటులందు "తస్మా ద్వా ఏతస్మా దాత్మన ఆకాశ స్సంభూతః, ఆకాశా ద్వాయుః" అని యున్నది, మరొకచోట" ఏతస్మా జ్జాయతే ప్రాణః మన స్సర్వేన్ద్రియాణి చ" అని యున్నది. ఇంకను నిట్టితీరున వాక్యము లన్నియు పశుపతి తన యిచ్ఛ వచ్చిన క్రమమున నీప్రపంచసృష్టి నొనరించె నని తెల్పుచున్నవి. ఈపశువులు —జీవులు వీరి కర్మలతో నిమిత్తము లేకుండ తనయిచ్ఛ తోనే ఫల మొనంగును. పశుపాలకుని వ్యవహార మంతె కదా? అయితే జీవులు కర్మ మొనర్చుట నిరర్థకము కాదా? యనరాదు. పరమేశ్వరున కిష్టమైన కర్మము సఫల మగును. అతని కిష్టము గానిది విఫల మగును. పొలము కాపు దున్నినను వాన యనుగ్రహించనిచో నది వ్యర్థమే కాదా! అయినను అందువలన నేమైన దోష ముంన బోవునా? ఈశ్వరు డనుగ్రహించు నను నమ్మకముతోనే ప్రజలు తమపనులందు ప్రవర్తింతురు. వాన కురియు నను నమ్మకమే కదా పొలముకాపును పొలము దున్నించినది. కనుక లోకములో పను లొనరింపకపోవుట సంభవింపదు. ఇట్లే పశువులైన జీవులకందరకును పతి కనుక నా మహాను భావుడు మహేశ్వరుడుమాపతి, పశుపతి యనబడును. (ఈ మతములో మోక్షమునుగూర్చిన యభిప్రాయభేద మిది వరకే తెల్పితిమి.) ఈపశుపతి యీ జీవుల సందరకును తాను జెప్పనరీతిని ప్రవర్తింపజేయుచు మోక్షసౌభాగ్య మొసంగునని యీ మహేశ్వరులకు పాశుపతులకు పూర్ణ విశ్వాసము.

వేషము, ఆచారము, విశ్వాసము

ఈమహేశ్వరుల వేషాచారవిశ్వాసము లిట్లుండును.

వేషము :—చేతులందు రుద్రాక్షకంకణమును తల యందు జటయు కరమునందు కపాలమును ఒడలియం దంతటను భస్మము విభూతి నలదుకొనుటయు, ఏవో యొక దీక్ష (కాపాలవ్రతదీక్ష) మాత్రముననే బ్రాహ్మణ్యము వారికి సిద్ధించుననుట.

ఆచారము :— వీరి యాచారము రెండు పేరుల బిలువబడును. 1. కాలాచారము, 2. శాస్త్రాచారము. కపాలపాత్రమున భుజించుట, శవభస్మమున స్నానము, ఆ భస్మమును తినుట, లగుడమును - లాటీవంటి యొక చిన్నచేతికఱ్ఱను బట్టుట, కల్లుకుండను సమంత్రముగా స్థాపించుట, దానియందు దేవతాఽవాహనాదుల చేసి పూజించుట వీరి యాచారములు. ఈయాచారములు వీరి కైహికాముష్మికఫలముల నొసంగు నని వీరితలంపు. (కాలా ముఖుల ప్రక్రియ యిది) ఇది కాలాచారము. దీనినే వామా చార మందురు. శాస్త్రాచారము సామ్యముగాను వెనుక జెప్పిన యాచారమునకు బూర్తిగా వ్యతిరేకముగాను నుండును.

విశ్వాసము :—"ఆరు ముద్రల తత్త్వము నెరిగి యుండి పరముద్రయందు నేర్పు కలిగి భగాసనమునందు అత్మను ధ్యానించినచో మోక్షము ప్రాప్తించును" అని వీరి విశ్వాసము (కాపాలికుల ప్రక్రియ).

ముద్రికాషట్కము

పైజెప్పిన ఆరుముద్ర లేవనగా - 1. రుద్రాక్షము, కంఠిక (కంఠె) 2. రుచకము, 3. కుండలములు, 4. శిఖామణి, 5. భస్మము, 6. యజ్ఞోపవీతము. ఈయారు ముద్రలును దేహమునం దున్నచో తిరిగి యీ లోకమున జన్మము రాదని వారి నమ్మకము. ఇది యంతయు పాశుపతపంచా ధ్యాయ సూత్రప్రక్రియనుబట్టి వ్రాయబడినది.

ఇకముందు "కామికాగమము" మొదలుకొని వాతూ లమువరకు గల ఇరువదియెనిమిది శైవాగమముల ననుస రించిన యీమత ప్రక్రియను తెల్పుదుము. "పతి, పశువు,

పాశము'' నని మూడే పదార్థములు. స్వాయంభువాగమమున నేడుగాను, పౌష్కరాగమమునను మతంగాగమమున నారుగాను, పరాగమమున నైదుగాను, తెల్పబడినను రౌరవాగమమున దెల్పబడిన యీ మూడింటిలోనే అవి యన్నియు నంతర్భవించును.

ఆ మూడుపదార్థములలో మొట్టమొదటి తత్త్వ మగు పతినిగూర్చి అచిన్త్యాగమ మిట్లు చెప్పుచున్నది—ఈ పతి జ్ఞానానందరూపుడు, పంచేన్ద్రియములకుగాని, అనుమానమునకుగాని, శబ్దప్రమాణమునకుగాని గోచరముగాని వాయానన్దము. ఆశంకరాత్మకమను నాయానన్దము సర్వతః పరమము అనగా నన్ని యానన్దములకన్ననుగూడ చాల గొప్పది. అది ఆత్మానుభవైకవేద్యమే. అనగా తనకు దానే గోచర మగును. మహాప్రకాశమైన గొప్పజ్యోతిస్సు.

ఈచెప్పినది స్వరూపలక్షణము. ఇక తటస్థలక్షణ మేదనగా—సృష్టి, స్థితి, సంహారము, తిరోధానము, అనుగ్రహము అను నైదు కార్యములను నెరవేర్చుట. అని మృగేన్ద్రాగమము తెల్పును.

ఈపతి శాక్తు డనియు, ఉద్యుక్తు డనియు, ప్రవర్తు డనియు, మూడుపేరుల పిలువబడును. ఈ ప్రపంచ మంతయు ప్రలయకాలములో దన యుపాదానకారణము నందు - అనగా మూలకారణమునందు లీనమై యుండు నపుడు కార్యమును నుదయింపజేయు శక్తిమాత్రమే యప్పు డుండునుగాని కార్యమును జేయుట లేదు. కావున నా దశలో ''శాక్తుడు'' అనబడును.

ఈమహానుబావుని శక్తి కార్యము నుదయింపజేయుట కుద్యోగించు నపు డీతడు ''ఉద్యుక్తుడు'' అనబడును.

ఆ శక్తి కార్యమునందు ప్రవర్తించు చుండు నపుడు ఈతడు ప్రవృత్తిశక్తి కల్గియుండును గనుక నపు డితనికి ''ప్రవర్తుడు'' అని పేరు.

ఈపతి కీశక్తి యెప్పుడు నుండును. ఆశక్తి ''చిచ్ఛక్తి'' యనియు, ''పరిగ్రహశక్తి'' యనియు రెండు రకములు. మొదటిదగు చిచ్ఛక్తి కార్యము నుదయించుట కనుకూలముగా దృష్ట మగు దానిని పరామర్శించునపుడు జ్ఞానమను దశ నొందును. అనగా నపు డాశక్తి జ్ఞానమగు ననుట. ఆశక్తి ''పరిగ్రహశక్తి కార్యరూపముగా నగుగాక'' యని సంకల్పించునపుడు ''ఇచ్ఛ'' యగును. కార్యమును గల్గించునపుడు ''కృతి'' యగును. ఇది యంతయు చిచ్ఛక్తియొక్క మూడుతీరులు. ఇక పరిగ్రహశక్తినిగూర్చి తెలుసుకొందము. అది రెండురకములు ''బిందువు'' ''మాయ'' యని. వెనుకజెప్పిన చిచ్ఛక్తి పతికి సూక్ష్మ శరీరము బిందుశక్తి స్థూలశరీరము అని చెప్పబడును.

ఈ బిందుశక్తివలన పరిశుద్ధమగు శబ్దమును, అట్టివె యగు తత్త్వములును నుదయించును; అనగా వాని కన్నింటికిని నిది యుపాదాన (మూల) కారణము. ఈ బిందువునే ''కుండలిని'' యనియు నందురు

''లయాది బేదః ప్రాగుక్తో యదుపాదౌ శివస్య తు। స బిందురితి మన్తవ్యః సైవ కుండలినీ మతా'' యని పౌష్కరాగమము తెల్పును.

ఇట్టి యీబిందుశక్తినుండి శుద్ధమగు శబ్దము ''సూక్ష్మ'' యనునది కల్గును. ఈ సూక్ష్మశబ్దమునుండి ''పశ్యన్తి'' యను శబ్దము పుట్టును దానినుండి ''మధ్యమ'' యను శబ్ద ముదయించును. ఈ శబ్దమునుండి ''వైఖరి'' యను శబ్దము కల్గును.

జ్ఞానమునుమాత్రమే యాశ్రయించియుండునట్టి జాతిమాత్రరూపమైన యర్థమును (meaning) ''సూక్ష్మ'' యను మొదటి శబ్దము తెల్పును. (ఇదియే భర్తృహరి మొదలగు వైయాకరణులు 'పరా' యనెదరు). అక్షరముల రూపమునొంది అర్థవిశేషమును తెల్పుశబ్దము ''పశ్యన్తి'' యనబడును.

బుద్ధిలో నక్షరములు గోచరించి వాని క్రమవిశేషముతో (ప్రాణవృత్తికి గోచరము గాకుండ) నేర్పడు శబ్దము ''మధ్యమ'' యనబడును. ఈ శబ్దము ప్రాణవృత్తి, వాయువ్యాపారముచే వ్యక్తము కాజాలదు.

ఇక నాలవదగు ''వైఖరి'' శబ్దము ప్రాణవృత్తిచే నభివ్యక్త మగును. చెవులకు గోచరమగును. అర్థవిశేషమును బోధింపగల్గును. అని రౌరవాదులగు చాల యాగమములం దున్నది.

ఈతీరుగా బిందుశక్తి స్వరూప మున్నది.

ఇక బిందుశక్తిని గమనింతము—

బిందువుదశ శివతత్త్వ మందురు. శివతత్త్వదశ శక్తితత్త్వము దశ సదాశివతత్త్వము, దీనిదశ ఈశ్వరతత్త్వము. దీని దశ విద్యాతత్త్వము. ఈ యైదనుతత్త్వములు (దశ యనగా—అవస్థ లేక పరిణామము)

ఇంకను కలాత్మకము లగు నివృత్తి మొదలగునవికూడ బిందువు నవస్థలే.

నివృత్తిశ్చ ప్రతిష్ఠా చ విద్యా శాన్తి స్తథైవ చ। శాన్త్యతీతా చ పంచైతా శ్శుద్ధమార్గే పురాత్మకాః'' అని యాగమ వచనము. ఈ యైదును శుద్ధాధ్వయందు నగరములవంటి వనియర్థము; ఇందులో నివృత్తి ఈశ్వరతత్త్వము. ప్రతిష్ఠ సదాశివతత్త్వము, విద్య విద్యాతత్త్వము, శాన్తి శక్తితత్త్వము శాన్త్యతీత, శివతత్త్వము.

ఈ యైదు తత్త్వములలో శివతత్త్వము, 'సూక్ష్మ' శబ్దమునకు అధిష్ఠానము. శక్తితత్త్వము 'పశ్యన్తి' కధిష్ఠానము.

ఈశ్వరతత్త్వము, "మధ్యమ" శబ్దమున కధిష్ఠానము. మంత్రాదులకును, అంతేకాక ఈశ్వరతత్త్వము నారాధించు అనన్తేవాదులకును, ఆపదము నొందిన తనుభువనాదు లేర్పడుటకు గారణము. విద్యాతత్త్వము, 'వైఖరి' శబ్ద మున కధిష్ఠానము అంతేకాక సప్తకోటిమహామంత్రముల కును విద్యారాణులకును తనుభువనాదు లేర్పడుటకు గారణమగును. సదాశివతత్త్వము సామీప్యముక్తి నొందు వారి తనుభువనాదులకు గారణము.

ఈ విషయమంతయు మృగేన్ద్రసంహితయం దిట్లున్నది.

"విద్యారాజ్ఞ్యస్సమాఖ్యాతాః విద్యాయాం రుద్రసంస్తుతాః।
తాసా ముపరి దీప్తశ్రీ ర్దేవో విద్యాధిపః స్థితః ॥
రుద్రా గణా స్సదిక్పాలా శ్శాస్త్రాణి పతయ స్తతః।
సదాశివే పవిత్రాంగా స్సకలాపి పరిచ్ఛదాః॥
దేవ స్సదాశివో బిందౌ నివృత్త్యాది కలేశ్వరః।
నాదే ఉద్యని పదే శక్తౌ సర్వశక్తిమతాంవరః।
యోనిర్విశ్వస్య వాగీశా పతయ శ్శివతత్త్వకాః॥"

పైజెప్పిన శుద్ధాధ్వయందు మలరహితులుమాత్రమే భోగ మనుభవింతురు ఇందువల్లనే ఆభోగమునకు గర్మ కారణము కాజాలదు కర్మాదిరూపమైన మలము నశించి ననే శుద్ధాధ్వయందు ప్రవేశము సంభవించును కనుక అట భోగమునకు గర్మ యేది? ఇట నీవ్యవస్థ ముఖ్యముగా గుర్తింపవలసియున్నది —శివతత్త్వముతో గలసియుండి పతి 'శివుడు' అనబడును. అతడె శక్తితత్త్వముతో గలసియుండి "శక్తుడు" అనబడును. అతడే సదాశివతత్త్వముతో గలిసి యుండి 'సదాశివు' డనబడును. అతడే ఈశ్వరతత్త్వముతో గలసియుండి ఈశ్వరుడనబడును. అతడే విద్యాతత్త్వముతో గూడి "అనన్తేశుడు" "శ్రీకంఠుడు" మొదలగు పేరుల నొందును. ఇందులో వెనుక వెనుక తత్త్వములతో గూడి యున్నట్టి 'పతి' తరువాత, తరువాత తత్త్వములతో గూడి యుండవలసిన పతికి గారణము. (తనతరువాత పతిని కల్గించు ననుట)గా వ్యవహరింపబడును ఆ పతికి సంబం ధించిన చిచ్ఛక్తి శివతత్త్వముతో గలసియున్న రూపమును "శివ" యని పిలుతురు. ఆ చిచ్ఛక్తియే శక్తితత్త్వముతో గూడియున్న రూపమునందు "శక్తి" యను పే రొందును. అదియే సదాశివతత్త్వముతో గూడియున్న రూపమునందు "మనోన్మనీ" యని పేర్కొనబడును. ఆ శక్తికి ఈశ్వరతత్త్వముతో గలసియున్నప్పటి రూపమును "మహేశ్వరి" యందురు. విదాతత్త్వముతో గూడియున్న రూపమును "విద్య" యందురు.

ఇప్పటికి పరిగ్రహశక్తిలోని బిందుశక్తినిగూర్చి తెల్పి తిమి.

ఇక రెండవదగు "మాయా"శక్తినిగూర్చి తెల్పుదుము.

కాలముమొదలు పృథివివరకు గల మువ్పదియొక్క తత్త్వములకును సాక్షాత్తుగానో పరంపరగానో మూలకారణ మైన పతియొక్క పరిగ్రహశక్తి 'మాయ" యనబడును. ఇది "మాయాశక్తి" యనియు బిలువబడును. పతి యొక్క చిచ్ఛక్తి జడము కాకున్నను, పతి మాయాశక్తిని గూడి యీ అశుద్ధమైన జగత్తును సృజింపబోవు వేళ యందు, ఈ యశుద్ధజగమున కుపాదానకారణ మని వ్యవ హరింపబడును. ఇట్లే శుద్ధజగమున కుపాదానమైన బిందు శక్తితో గూడియున్న పతి శుద్ధజగమును నిర్మింపబోవు చుండునపుడు ఈచిచ్ఛక్తి శుద్ధజగత్తున కుపాదానకారణ మనియు వ్యవహరింపబడును. ఈరెండురకముల జగత్తుల కును నుపాదానకారణమైన చిచ్ఛక్తితోగూడి పతి నిమిత్త కారణ మనబడును. ఈమాయాశక్తిరూపముతో బిందు శక్తితోను గలసియున్నరూపమున 'పతి' యుపాదాన మనియు ననబడును.

'శివుడు' మొదలు "శ్రీకంఠుని"వర కుండు పదార్థము లన్నియు 'పతి' పదార్థము; అనగా పతియొక్క దశావిశేష ములే ననుట.

అతీరుననే విద్యాతత్త్వముయొక్క అవస్థ 'ఉమా' తత్త్వము. దాని యవస్థ "లక్ష్మీతత్త్వము." దాని యవస్థ "వాణీతత్త్వము." 'పతి' 'ఉమాతత్త్వము'తో గూడి యున్న రూపమును రుద్రు డందురు. అతని చిచ్ఛక్తికి 'ఉమ' యని పేరు. "లక్ష్మీతత్త్వము"తో గూడియున్న రూపమునకు "విష్ణుడు" అని పేరు. అతని చిచ్ఛక్తికి "లక్ష్మి" యని పేరు. వాణీతత్త్వముతో గూడియున్న పతి రూపమును "బ్రహ్మ" యందురు. అతని చిచ్ఛక్తి 'సర స్వతి' యని పేరుబడినది. ఈ రుద్రవిష్ణుబ్రహ్మలు ముగ్గు రును పతి పదార్థములోనివారే. ఈపతి శివరూపమునందును శక్తిరూపమునందును నిష్కలుడే. 'శివా' రూపయు, "శక్తి" రూపయు నగు చిచ్ఛక్తి నిష్కలయే. "సదాశివు" డను పతి సకలనిష్కలుడు. అట్లే "మనోన్మనీ" యను చిచ్ఛక్తియు సకలనిష్కలయే. ఈశ్వరుడు, శ్రీకంఠుడు రుద్రుడు విష్ణువు చతుర్ముఖుడు అని పేరుగల పతు లంద రను కేవలము సకలులే, వీరు నిష్కలులు కారు. మహే శ్వరి, విద్య, ఉమ, లక్ష్మి, పేరుగల చిచ్ఛక్తు లన్నియు కేవలము సకలులే. నిష్కలులు కారు. (ఈ విషయ మంత యు మృగేన్ద్రసంహిత మొదలగువానిలో విస్తరించి యున్నది. అట జూచుకొన నగును) శుద్ధజగత్తును నిర్మింపబోవునపుడు దాని కనుకూలముగా బిందుశక్తి క్షోభ మొందును ఆ క్షోభము పతియం దున్న చిచ్ఛక్తివలననే బిందుశక్తియందు ఏర్పడగలదు. ఇట్లే మాయాశక్తియు అశుద్ధజగ మేర్పడబోవునపుడు దాని కనుకూలముగా క్షోభ

మెందపవగియుండును. ఆ శోభమునాప పతియం దున్న చిచ్ఛక్తివలననే కల్గునని గ్రహింపవలెను.

ఈ విషయమును పౌష్కరసంహిత యిట్లు తెల్పు చున్నది.

"బిందువేవో యత శ్చంబో శ్శక్తే రేవ ప్రవర్తతే। జ్ఞాన క్రియాత్మికా సాపి నిత్యా నిత్యోదితప్రభా". ఇట శక్తి యన చిచ్ఛక్తి; ఆ చిచ్ఛక్తి జ్ఞానాత్మిక, క్రియాత్మికయుగూడ; అది మాయావాదుల మతమందువలె మిథ్యారూప మైనది కాదు. మిథ్యాత్వము లేనిది. సత్య మైనది. అది పతివలె 'నిత్యోదితప్రభ' అనగా ఎల్లపుడును స్వప్రకాశరూపమై యుండును అని తాత్పర్యము.

ఇప్పటికి మొదట దెల్పిన పతి, పశు, పాశములు మూటిలో పతిపదార్థమును వివరించితిమి. ఇక రెండవ దగు "పశు" పదార్థమును వివరింతుము. పశువు దేహము, ఇన్ద్రియములు మొదలగు జడములకన్న వేరై నిత్యము చిద్రూపుడుగా నుండునది. ఈ పశువులనేకములు, విభువులు. వీరిని అనాదిగా మల మావరించియుండును. అస్వతంత్రులు; కర్తలు కారు; భోక్తలు. కర్త యనగా స్వతంత్రుడు.

మృగేన్ద్రసంహితలో ఈ "పశువును"గూర్చి యిట్లున్నది.

"అథ సా తత్త్వగమనే వ్యుత్పన్నాత్మస్వభావతః।
పరామర్శాత్మకాశ్చైతే గతేః జ్ఞానార్థతా యతః॥
ఆత్మానోవ్యాపినో ఽనన్తాః చిద్రూపాః పశవస్స్మృతాః।
నావ్యాపకోన క్షణికో నైకోవాపి జడాత్మకః।
న కర్తా భిన్నచిద్యోగీపాశాన్తే శివతాం వ్రజేత్॥"

"ఇక్కడ భిన్నచిద్యోగీ" అనగా వేరైన చిత్తు—జ్ఞానము కలవారు. తాను (పశువు) ధర్మి చిద్రూపుడె కనుక తనకంటె వేరైన ధర్మభూతజ్ఞానము కలవాడు, అని యర్థము. ఎట్లు దీపము ప్రకాశైకరూపము ప్రకాశధర్మక ముగానుండునో అట్లే యీపశువును స్వయముగా చిదేక రూపుడును చిద్ధర్మకుడును నని తాత్పర్యము.

ఇక మూడవదగు పాశమునుగూర్చి మాటాడుదము.

పాశ మనగా శివానందము అభివ్యక్త మగుటను నిరోధించునట్టిది. పాశ మైదువిధములు.

1. ఆణవతిరోధాయకము, 2. శక్తి, 3. బిందువు, 4. మాయ, 5. కర్మ.

1. ఆణవమైన తిరోధాయకము.—ఆణవతిరోధాయకము, ఇదొకపాశము. ఆణవ మనగా మలమునకు పేరు. మల మన ద్రవ్యము. ద్రవ్యము ఆత్మకు గల దృక్క్రియాశక్తిని కమ్మివైచును. "మలమునకు అనేకశక్తులు అగ్గికపలె కలవు" అని యాగమము తెల్పుచున్నవి కనుక అది ద్రవ్యము.

2. శక్తి:—అనగా చిచ్ఛక్తి. ఇది మలమును ప్రేరేపించి యాత్మని బంధింపగల్గును గావున పాశము.

3. బిందువు:—
4. మాయ:—
5. కర్మ:—
ఈ మూడున్నూ భోగ్యములను, వాని భోగమును ఆత్మకు సమకూర్చి విషయసుఖములను కలిగించి బంధించును గనుక పాశము లనబడును.

ఇట మాయను 'పాశ' మనుటవలన-దానికి సాక్షాత్తుగాగాని పరంపరాగాగాని మాయయొక్క పరిణామము లైన ముప్పదియొక్క తత్త్వములుకూడ "పాశములు" అనిన ట్లైనది.

'మాయ'యొక్క మొదటి వికారము కాలతత్త్వము. ఇది నియమనమునకు గారణము. నియమన మనగా పని యొనరించి వానికాఫలమును సమకూర్చుట. శ్రావణములో నాటువేసినవానికి దానిఫలమగు ధాన్యమును సమకూర్చునది హేమంత మను కాలమేకదా!

మాయయొక్క రెండవ వికారము నీతి యను తత్త్వము. మూడవ వికారము, కలాతత్త్వము. ఆత్మ కున్న దృక్క్రియారూపమైన చైతన్యమును ఆవరించునట్టి మలమును ఈ కలాతత్త్వము తొలగించును. దాని ఫలమైన చైతన్యము, అజ్ఞత్వము, కర్తృత్వమును ఆత్మకు కల వ్యక్త మొనర్చును. 'అది యతనికే తిరోహిత మొనర్పబడినది' 'తత్తు తస్యైవ తిరోహితం' అని యాగమము తెల్పుచున్నది. మాయయొక్క నాలవ వికారము 'విద్యాతత్త్వము.' కలాతత్త్వముచే చైతన్య ముపోద్బలితమైన వారిని విషయములందు ప్రవర్తింపజేయుట విద్యాతత్త్వపు పని.

అయిదవవికారము రాగము. అనగా విషయానురాగతత్త్వము. దీనివలన ఆత్మ ప్రకృతిని-ఈప్రపంచమును అనుభవించును. ఆరవ వికారము పురుషతత్త్వము. ఇది గుణములు మొదలుకొని పృథివి పర్యన్త ముండు మల (ద్రవ్య)మున కుపాదాన మగును. ఏడవ వికారము ప్రకృతి తత్త్వము.

ఈ ప్రకృతినుండియే సత్త్వరజస్తమస్సులను గుణములును చిత్త మను తత్త్వమును నేర్పడును. విషమముగా నుండుట కున్ముఖములైన సత్త్వరజస్తమోగుణములే దాని (చిత్తము) స్వరూపము. ఈచిత్తతత్త్వమునుండి అనుద్భూతములై రజస్తమస్సులతో నుండు బుద్ధితత్త్వ మేర్పడును. ఆ బుద్ధి అధ్యవసాయిని, అనధ్యవసాయిని యని రెండు రకములు. అనధ్యవసాయిక బుద్ధిలో ఇష్టాపూర్తాదు (యజ్ఞము లొనర్చుట చెఱువులుత్రవ్వించుట మొదలగు

పంచిపను)లవలన గల్గు అపూర్వ ధర్మజ్ఞానము మొద లగు గుణములును, స్మృతిని కలిగించునట్టి సంస్కార ములును ఉండును. ఇకను అధ్యవసాయాత్మిక యగు బుద్ధివృత్తు లివి - ధర్మము, అధర్మము, అనై శ్వర్యము, ఐశ్వర్యము, అణిమాదులగు నెనిమిది సిద్ధులు, కామక్రోధాదులు, సంసారజ్ఞానము, ముక్తిజ్ఞానము, భ్రాన్తి, అజ్ఞానము మొదలైన వన్నియు. బుద్ధితత్త్వమునుండ ఇన్ద్రియముల గల్గించునహంకారతత్త్వ ముదయించును. ఆ యహంకారము, సాత్త్వికము, రాజసము, తామసము లని మూడువిధములు. సాత్త్వికాహంకారమువలన జ్ఞానేన్ద్రి యము లైదును, మనసును, కల్గును; కర్మేన్ద్రియము లైదును రాజసాహంకారమునుండి పుట్టును. భూతాది యని తామసాహంకారమునకు ఇంకొక పేరు. దానినుండి శబ్దాదిపంచతన్మాత్ర లుదయించును. ఆతన్మాత్రలు పంచ భూతము లను తత్త్వమును కల్పించును. పంచభూతము లనగా ఆకాశ, వాయు, తేజో, జల, పృథివు లను నైదు.

మలము దొలగిపోగా శివత్వము ప్రాప్తించుట మోక్షము. "పాశాన్తే శివతాం వ్రజేత్" అని మృగేన్ద్రసంహితలోని వాక్యము నుదాహరించితిమికదా! శివుడు సాక్షాత్కరించి ననే యీమలము నివృత్త మగును.

"అహ మాత్మా శివో హ్యన్యః పరమాత్మేతి యఃస్మృతః। ఏవం యో భావయే న్మోహాత్ న శివత్వ మవాప్నుయాత్॥ యశ్శివ స్సోహ మే వేతి అద్వైతం భావయే త్సదా.॥" ("తా నాత్మ ననియు శివుడు పరమాత్మ యనియు నెవడు భ్రాన్తి వలన నెరుగ దలంచునో వాడు శివుడు కాజాలడు: శివుడే తా నని అద్వైతమునె యెల్లపుడును భావింపవలెను") అను సర్వజ్ఞానోత్తరాగమ వాక్యములవలన శివత్వప్రాప్తియే మోక్ష మనియు శివాద్వైతభావనయే దాని కుపాయ మనియు దెలియవచ్చుచున్నది.

వీరికి వైదికములైన విధానము లేవియు నాచరపాత్ర ములు కావు.

"న స్నానం న జపః పూజా న హోమో నైవ సాధనం।
అగ్నికార్యాదికం చైవ న వై తస్య మహేశ్వరి॥
నియమోఽపి న త స్యాస్తి క్షేత్రతీర్థాదిసేవనం।
నార్చనంపితృకార్యం చ తీర్థయాత్రావ్రతాని చ।.

అని దేవికాలోత్తరాగమము తెల్పును ఇందువలననే

"దీక్షైవ మోచయత్యూర్ధ్వం పరంధామ నయత్యపి" అను నాగమవాక్యమునకు తాత్పర్య మేమనగా జీవశివైక్య సాక్షాత్కారమునకు విరోధముగా నుండు పాపమును తొల గించుట యని గ్రాహ్యము.

కృతజ్ఞతానివేదనము


(సంపాదకుఁడు)

శ్రీ శ్రీ శ్రీ జగద్గురు కల్యాణానంద భారతీ మాంతాచార్య స్వామిపాదులవా రనుగ్రహించి ఆశీఃపూర్వకముగా 'ఆరా ధనా' గ్రంథాలయమున కీ క్రిందిగ్రంథములను పంపి నారు. శ్రీవారి యనుగ్రహమును వినమితశిరస్కులమై గ్రహించుచున్నాము. వారికృపామృతము మాయెడల నిర్లేపసరించునుగాత మని భగవతిని ప్రార్థించుచు ప్రణామముల సర్పించుచున్నారము.

1. 'కౌలావలినిర్ణయ' ప్రభంజనము.
2. 'సౌభాగ్యభాస్కర' కశ్మలము.
3. ప్రంద్రెండవ శ్రీ ముఖపత్రము.
4. శ్రీ దేవీమాహాత్మ్య స్తోత్రచతుష్టయము.
5. శ్రీ దేవీమాహాత్మ్యము-దుర్గాసప్తశతి.
6. బ్రహ్మకళ.
7. వేదాంతమీమాంసామృతము.
8. భగవద్గీతాభాష్యము
9. శ్రీ విద్యోవంతము.
10. పూర్ణమీమాంస.
11. కల్యాణ శ్రీ కల.
12. శ్రీ పీఠము.
13. భారతీసంప్రదాయము.
14. తంత్రజ్యోత్స్న.
15. కృష్ణయజుర్వేద కల్యాణసంహిత.
16. శ్రీ గుణనికా దీధితి. I భాగము.
17. ,, ,, II భాగము.
18. శ్రీ విద్యా శాస్త్రపరంపర.
19. వేదాంత మీమాంసాహృదయములు.
20. కల్యాణసుధ.
21. శ్రీ కళ.

వార్తలు - విశేషములు

శ్రీ సత్యదేవాయనమః



శ్రీ అన్నవరం వీరవేంకట సత్యనారాయణ స్వామివారి వెండి రథము

శ్రీ మద్వీరవేఙ్కట, సత్యనారాయణస్వామివారి 65-వ వర్ధన్తి మహోత్సవము—అన్నవరము.

శ్రీ మన్మథనామ సం॥ర, శ్రావణ శు. ౨, విదియ, గురువారం 21-7-55 తేదీ, ఉదయం 8-0 గంటలక్కు శ్రీరాజా ధర్మకర్తలువారు క్రొత్తగా తయారు చేయించిన, వెండిరథమును (పైన ముద్రించిన చిత్రము) దిగువ నుంచి కొండమీదకు, మేళ తాళములతో తీసుకుని వచ్చి సంప్రోక్షణాదికములు చేసి, కుంభములు, దృష్టిపరిహారములు చేసి, శ్రీ స్వామివారిని వెండిరథమునందు వేంచేపు చేసి, వెండిరథారూఢుడైన శ్రీ స్వామివారిని, స్వస్తివాచకములతో ఆలయముచుట్టూ ముమ్మారు ప్రదక్షిణములు చేయించి, గాయత్రీమణ్డపమున శ్రీ స్వామివారిని, వెండి సింహాసనమున వేంచేపు చేసి వర్ధంత్యుత్సవమునకు సంకల్పము చేసి, వైదికబ్రాహ్మణోత్తములచేత ఆయుస్సూక్త మన్త్రపఠన మొనర్చి, అతివైభవముగా శ్రీ రాజా ధర్మకర్తలు, శ్రీదేవస్థానం అధికారుల సమక్షమున, హోమములు, పూర్ణాహుతులు సమర్పించిరి. అట్టి వైభవమును చూచిన మహాభక్తులయొక్క అదృష్ట మేమని వర్ణింతుము! ఇట్టి ఆనందసమయమున, కృష్ణాజిల్లా గుడివాడవాస్తవ్యులు, శ్రీ గుత్తా కుటుంబరావు గారు సుమారు రు. 4000 లు నాల్గువేలరూపాయలు విలువ గల, ఒక యకరము మాగాణిభూమిని, శ్రీ స్వామివారి కైంకర్యమునిమిత్తం సమర్పించినట్లు తెలియజేసినారు.

తదుపరి శ్రీస్వామివారి సన్నిధిలో, అదే శుభముహూర్త సమయమున శ్రీ రాజా ధర్మకర్తగారి ఆజ్ఞప్రకారం "సాంగకృష్ణ యజుర్వేద పాఠశాల" శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యమనపాఠీగారిచేత, ప్రారంభింపబడినది. చదువుకొను విద్యార్థులకు తగు వేతన మిచ్చి, రెండు పూటలా భోజనసదుపాయములు, వసతులు, కల్పించితిమి, అని శ్రీరాజాధర్మకర్తలు శలవొసంగిరి. శ్రీ స్వామివారి నీరాజన, మన్త్రపుష్పములు, శ్రీ దేవస్థాన వైదికశ్రేష్ఠులచేత మన్త్రపుష్పములు, మారుమ్రోగునట్లు స్వస్తి గావించబడినది. ఆ శుభసమయమున శ్రీరాజాధర్మకర్తగారి హృదయమందు, శ్రీ సత్యదేవుడు ప్రవేశించినట్లు శ్రీ రాజా ధర్మకర్తలవారు శ్రీదేవస్థానం పరివారం యావన్మందికి అర్హతానుసారం వేతనాభివృద్ధి గావించినామని శలవిచ్చిరి.

తదుపరి శ్రీస్వామివారి ప్రసాదములు కాయము విని యోగపర్చి, $12\frac{1}{2}$ గంటలకు, శ్రీస్వామివారికి ఆరగింపు అయిన "మహానివేదన" ప్రసాదమును అఖండవైభవోపేతముగా వేలాది ప్రజలకు అన్నదానమును, సపరివారముగా జరిపించినారు.

రాత్రి 9 గంటలక్కు శ్రీ సత్యనారాయణస్వామివారిని, క్షేత్రపాలకులు శ్రీ సీతారాములవారిని, గ్రామసేవకు క్రిందకు వేంచేపు చేసి, వెండిరథముపై శ్రీసత్యనారాయణ స్వామివారినిన్ని, వెండిగరుడవాహనముపై శ్రీసీతారాముల వారినిన్నీ అధిష్టింపు చేసి, అనేక వివిధమేళ తాళములతో,

ఉపనిషత్పఠనములతో శ్రీ రాజా ధర్మకర్తలు, శ్రీదేవస్థానం పరివారం యావన్మంది కూడా శ్రీస్వామివారి తిరువీథి వుత్సవములు అతివైభవముగా జరిపించిరి. వేలాది ప్రజలు, భక్తులు, ఇటువంటి మహత్తరమైన వుత్సవములో పాల్గొనివుండగా చూచియే తీరవలెను.

ఇట్టి సదవకాశము కల్పించిన శ్రీరాజా ధర్మకర్తలు, దేవాలయాధికారులును, భక్తులును చిరాయు రభివృద్ధిగా ఆచంద్రార్కము శ్రీస్వామివారి సన్నిధిలో వర్ధిల్లునట్లు శ్రీ సత్యనారాయణస్వామివారు నిరంతరమూ వీరినందరిని కాపాడుదురుగాక!

ఈ శుభసమయమున, శ్రీధర్మకర్తలు, శ్రీస్వామివారి శుభాశీస్సులతో పూజా కుంకుమ, ప్రసాదములు, గౌరవ మంత్రులకు, రాష్ట్రాధికారులకు, జిల్లాధికారులకును అంపజేసివున్నారు.

సర్వేజనాస్సుఖినోభవంతు.

ఓం శాన్తిః శ్శాన్తిః శ్శాన్తిః.

శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామి మాధ్యమిక పాఠశాల అన్నవరం

8-8-1955 తేదీ ఉదయం 8 గంటలకు వేదపారాయణ స్వస్తివాచనములతో మంగళవాద్యములతో పాఠశాల ప్రారంభింపబడినది. రాజమహేంద్రవరము నందలి హిందూ దేవాదాయ ధర్మాదాయ పరిపాలనాశాఖకు అసిస్టెంటు కమిషనరువారగు శ్రీ గోపాలకృష్ణయ్యగారు ప్రారంభోత్సవమును జరిపిరి. దేవస్థానం మేనేజరుగారు శ్రీ జన్ను మహంతి సత్యనారాయణరావు పట్నాయక్‌గారు స్వాగత వచనములను పలుకుచు సెకండరీస్కూలులో విద్యనభ్యసించు బాలురు అన్నవరంనుంచి దూరంగా వెళ్ళుటను శ్రమయని తలంచి ఈ పాఠశాల ప్రారంభింపబడినదనియు, శ్రీ స్వామివారి కటాక్షమున అచిరకాలంలోనే ఇది ఉన్నత పాఠశాల కాగలదనియు, నుడివిరి.

శ్రీ గోపాలకృష్ణయ్యగారు "దేవాదాయములు పూర్వము విద్యల యభివృద్ధికి వినియోగింపబడుచుండెడివనియు, రానురాను దేవాదాయము సద్వినియోగపరచుట లేకుండుట చేతనే ఈ పరిపాలనాశాఖ పర్యవేక్షించుచు దేవాదాయములను సద్వినియోగపరచుటకు వలయు సౌకర్యములను కలుగజేయుచున్నదనియు, ప్రజలు ఈ సద్వినియోగమును ఉపయోగమునకు తెచ్చుకొని తమ పిల్లల విద్యాభివృద్ధిని గరపుకొనవలె"నని పలుకుచు పాఠశాలను ప్రారంభించిరి. 33గురు బాలురు 1 వ ఫారంలో చేర్చుకొనబడి పాఠశాల ప్రారంభింపబడెను.

ఈ ప్రారంభోత్సవమునకు అన్నవరమునందలి పుర ప్రముఖులూ, మహాజనులు, చుట్టపట్ల గ్రామములనుండి పిల్లలును, పెద్దలును, వచ్చి ఉత్సవమునందు పాల్గొనిరి. ప్రారంభోత్సవము జయప్రదంగా జగినది. ఉత్సవమునకు వచ్చినవారందరికిని తీర్థప్రసాదములు ఈయబడినవి. మంగళముతో సమాప్తమయ్యెను.

స్వాతంత్ర్యదినోత్సవము - అన్నవరం

15-8-55 తేదీన అన్నవరం దేవస్థానంవారు స్వాతంత్ర్య దినోత్సవమును జయప్రదంగా జరిపించిరి. ఉదయము 7-0 గంటలకు శ్రీ సత్యనారాయణస్వామివారి దేవస్థానం పరిపాలక బృందం మేనేజరు సత్యనారాయణరావుగారి నాయకత్వమున ఊరేగింపు ఉత్సవమును సాగించిరి. మాధ్యమిక పాఠశాలలో పాధ్యాయులు, విద్యార్థులుకూడ ఉత్సవమునందు చేరిరి. స్వస్తివాచనములతోను, మంగళవాయిద్యములతోను జాతిపిత మహాత్మగాంధీ చిత్రమును, జాతీయనాయకులగు శ్రీ రాజేంద్రప్రసాద్, శ్రీ జవహర లాల్ నెహ్రూల చిత్రములను ఊరేగించిరి. ఊరేగింపు ఉత్సవము తరువాతను, దేవస్థాన కార్యాలయమువద్ద జాతీయపతాకవందన మాచరింపబడెను.

భారతదేశ సౌభాగ్య క్షేమములను కోరుచు శ్రీ స్వామివారికి "లక్షపత్రిపూజ" చేయబడెను. పూజానంతరము అందరికిని ప్రసాదము పంచిపెట్టబడెను. సమారాధన, సంతర్పణలు తృప్తిగా అందరికిని చేయబడెను.

"లక్షపత్రిపూజ" సమాప్తముకాగానే శుభసూచకంగా చల్లగ వర్షము కురిసెను. ఉత్సవము అంతయు సుభావహంగా జరిగెను.

శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి "ఆగమపాఠశాల" సింహాచలము.

పై పాఠశాలయొక్క ప్రథమ వార్షికోత్సవము శ్రీమాన్ విజ్ఞాన సుదీమణి, నండూరి వెంకటఅప్పలాచార్యులుగారు, ఆగమ ఇన్‌స్పెక్టర్‌గారి అధ్యక్షతను తే 9-7-55 దీన, శ్రీసింహాచలములో, ఆగమపాఠశాలావరణములో జరిగెను. భగవద్విషయపండితులు శ్రీ కొమాండూరు అప్పలాచార్యులుగారు, యజుర్వేద ఘనపాఠీ శ్రీ గన్నవరపు అప్పలనరసింహావధానిగారు, "పాఠశాలా ప్రయోజనములు" అను విషయము ఉపన్యసించిన తరువాత, హెడ్

పండితులు, శ్రీ నిడమర్తి కందాడై గోవిన్దరాజ శ్రీ భాష్యకారాచార్యులుగారు, పాఠశాల స్థాపనోద్దేశములు, పండితులు—విద్యార్థులు, నడువవలసినరీతులు గురించి ఉపన్యసించిరి. ధర్మకర్తలు, స్థాపకులగు శ్రీ శ్రీ శ్రీ విజయ నగర మహారాజా వారలకు, శ్రీ డిప్యూటీ కమీషనర్ వారలకు కృతజ్ఞతాపూర్వకముగ, పాఠశాల చిరకాలము వర్ధిల్లుగాకయను నంశము, తమ సహజకవిత్వముతో, పాఠశాలాపండితులు శ్రీ రాంభట్ల జగన్నాథశాస్త్రిగారుపన్య సించిన పైని, అధ్యక్షులు పాఠశాలాస్థాపనోద్దేశములు పాఠ శాలా ప్రయోజనములు, విపులముగ విపరించి, విద్యా ధనముకంటె గొప్పధనము లోకములో వేరుగలేదని, ఆ ధనము నంపాదించుట ముఖ్యమనియు విద్యార్థులకు హితోపదేశముచేయుచు, పాఠశాల చిరకాలము ఇతోదిక ముగ అభివృద్ధిజెందుగాక యని భగవంతుని ప్రార్థిం చుచు సమావేశమును ముగించిరి.

ఈ ఆగమ పాఠశాలలో తే 16-6-55 దిన శ్రీ విశిష్టా ద్వైతప్రచారకసంఘ కార్యదర్శిగారు, న్యాయవేదాన్త విద్వాన్ శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యులువారు, భగవద్గీ తలో సకల శాస్త్రములు ఇమిడి యున్నవనునంశము, సప్రమాణముగ నిరూపించుచు నుపన్యసించిరి. శ్రీ సింహా చలస్వామివారి కటాక్షమున, పై సంఘమునకు రూ. 25-0-0 లు విరాళ మివ్వబడెను.

తే 18-6-55 దిన శ్రీ జగదాచార్య సింహాసనాదిపతులు శ్రీ కాంచీప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యులువారు, తమ పవిత్రయాత్రాసందర్భముగ, శ్రీ సింహాచలము పండితబృందముతోను, యాత్రాపరులతోను, విజయం చేసిన సందర్భమున పై పాఠశాలలో "శ్రీ నృసింహావతార వైభవముపు" శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, శ్రీ డి. యల్. నరసింహరాజుగారి కోరిక పైనుపన్యసించిరి. శ్రీ వారికి రూ. 58-0-0 లు. శ్రీ సింహాచల దేవస్థానము తరపున బహుమానము చేయబడెను.

దేవాలయాలయెడ భక్తి ప్రపత్తులు

రాజమండ్రి సభ ప్రచారం చేయాలని అభ్యర్థన

తూర్పుగోదావరిజిల్లా దేవస్థాన ప్రవర్తక సంఘ సమావేశం 25-7-55 తేది సాయంకాలం శ్రీ మార్కండేయస్వామి వారి, ఆలయ మంటపంలో జరిగింది. దానికి దేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ సి. వి. ఎల్. వర ప్రసాదరావుగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో విక్టోరియారాణి ప్రకట నలో భారతదేశంలోని మత విషయాలలో జోక్యం కలుగ చేసుకోము అని చెప్పటంవల్ల ప్రభుత్వాదరణ, తర్వాత తర్వాత అవలంబింపబడిన విద్యావిధానంవల్ల ప్రజాదరణ, దేవాలయాలకు, హిందూ మతానికి లభించకుండా పోయిం దనీ అందుచేత ఇప్పుడు వెంటనే పండిత కేంద్రాలు ఎక్కడి కక్కడ ఏర్పాటయి ప్రజలలో భక్తిభావ ప్రచారం విశేషంగా జరగాలని అన్నారు.

అన్నవరం దేవస్థానం మేనేజరు శ్రీ జన్నుమహంతి సత్య నారాయణగారు తమ స్వాగతోపన్యాసాన్ని చదివారు.

ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ సి. బి. వి. శాస్త్రిగారు సంఘం ఉద్దేశ్యాలను, కార్యక్రమాన్ని వివరించారు.

తర్వాత శ్రీయుతులు ఓరుగంటి నరసింహయోగి, పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి, చిర్రావూరి అనంతపద్మనాభశాస్త్రి, వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి, పుల్య ఉమామహేశ్వరశాస్త్రి, ముత్తంగి అయ్యన్న, ఆత్మస్వరూపానంద, డాక్టర్ తోలేటి కనకరాజు, రాళ్ళబండి సుబ్బారావు, కడియాల వెంకట సీతారామశాస్త్రి, చెరుకువాడ నరసింహంగార్లు ప్రజల్లో మతంయెడ, దైవంయెడ, దేవాలయాలయెడ, భక్తి కలిగే టట్లు ప్రచారం చేయవలసిన అవశ్యకతను గురించి, ఉపన్యసించారు

శ్రీ చల్లా సుబ్రహ్మణ్యంగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

12—8—55 తేదిన తూర్పుగోదావరి జిల్లా రామచంద్ర పురమునందు మహాజనులు సభజరిపి ఈక్రింది నిర్ణయములు గావించిరి.

శ్రీ గౌతమీ పుష్కర ప్రవేశాధికమాస సంక్షేప నిర్ణయము

న్యాయకర్తలు :—శ్రీవెంపటి సుబ్బశాస్త్రి, ఆస్థానవిద్వాన్ కొళ్ళేగాల్ ; శ్రీ గొడవర్తి శఠకోపాచార్య, న్యాయ శిరోమణిః-మహావిద్వాన్,

అధికమాసము :—

మన్మథలో భాద్రపదమాసము అధికమాసము నిజమాసములుకూడా యున్నవి. కర్మానుష్ఠాన విషయ మునకు ఆర్ష సిద్ధాంతములును, ధర్మశాస్త్రములును ప్రమాణములు.

పుష్కరప్రవేశము

పుష్కరము మన్మథలో లేదు. దుర్ముఖి సంవత్స రములో కలుగును.

విశేషములు :

మహానంది దేవాలయము

విమర్శక శిరోమణి శ్రీ కోన వేంకటరాయ శర్మ

"నల్లమల" యందలి పుణ్యతీర్థములలో "మహానంది" యొకటి. కొండను ఆనుకొని నందీశ్వరుని యాలయ మున్నది. దాని క్రిందినుండి జలము పొలాలలోనికి అవిచ్ఛిన్నముగా సర్వకాలములలోను ప్రవహించుచుండును. ఈ కొండనుండి యైదు సెలయేళ్లు సాగి సాగి, ఆలయ అంతర్భాగమందలి శివలింగము క్రిందగ ప్రవహించి, యాలయ ప్రాంగణమునం గల యఱువది యడుగుల విస్తీర్ణముగల సరస్సును జేరి నీరు ఱాతితోఁ జెక్కఁబడిన యొక పెద్ద నందిముఖముగుండ వెలువడును.

ఈ సరస్సులో ప్రతినిత్యము నాల్గున్నఱ యడుగులకుఁ దక్కువ గాకుండ నీ రుండుచుండును. ఈ నిర్మలమైన జలము యాత్రికుల స్నానపానాదులకు హాయినిఁ జేకూర్చుచుండును. ఈ నదీజలాలు ఆప్రాంతపు భూముల సస్యసంభరిత మొనర్చి వనసీమకుఁ గ్రొంగ్రొత్త సౌందర్యమును, శోభను, వెలార్చుచుండును.

దేవాలయపు నాల్గుప్రక్కలం గల మండపములు మనోజ్ఞముగ నుండి వానిపయి నేఁబదియడుగుల యెత్తుగల గోపురశిఖరము లాకస మంటుచున్న ట్లుండును. శివాలయమునకు దక్షిణముగాఁ బార్వతీ దేవ్యాలయ మున్నది. ఈ యాలయపునర్నిర్మాణమున ముఖమండపమును గ్రొత్తఁగా జేర్చబడినది. ఒకదాని ప్రక్క నొకటి కల ఈ యాలయముల రెండింటి నడుమ నెదురుగాఁ గుమారస్వామి యాలయమున్నది.

ఒకమహాపురుషుని యాదేశము ననుసరించి నవనందుల కున్కిపట్టగు 'నందేల' (Nandyal) పురము నేలిన నందనృపతి తన పరిపాలనాకాలమున ఈ యాలయమును గట్టించెనని తెలియనగుచున్నది. ఈ పరిసరప్రాంతములం గల శిలాశాసనాదికము లీయాలయము మిపులఁ బ్రాచీనమైనదని నిరూపించుచున్నవి.

శ్రీకృష్ణదేవరాయల, నరసింహదేవరాయల శాసనములు, ఇచ్చిన బహుమానములు, దీని నొకపుణ్యక్షేత్రముగా నిదర్శించుచున్నవి. క్రీ.శ. 1046వ సంవత్సరమునాఁటి శివనంది శాసనము దీనిం గీర్తించుచుండుటవలనను, ఆలయ శిల్పసంపద, ప్రాకారములు, గర్భగుడికి నెదురుగా నున్న కొలను, పరమశివునకు అభిముఖముగా నున్న నందీశ్వరుని విగ్రహము, శిథిలావస్థయం దున్న యాలయ శిఖరాలు, ఆలయమందలి మఱికొన్ని ప్రాచీన విశేషాలు, — ఈ యాలయప్రాచీనతను ఋజువు సేయుచున్నవి.

నందనృపతి యొకనాఁడు మహాశివుని లక్ష కపిలధేనువుల క్షీరములతో నభిషేకము సేయవలయునన్న యభిలాష మొదవి కపిలధేనువులఁ బ్రోవొనర్పఁగా, నందొకటి మేఁతకై యడవి కేఁగి మరలిరాకుండుటచే, దాని న్వెదకుచుఁ బోయిన కాఁపువాండ్రకు మనోజ్ఞమైన దృశ్య మొకటి యగపించినది.

ఆ కాఁపువాండ్రేగునప్పటి కాధేనువు కొండశిఖరాగ్రముఁజేరి యొక పుట్టలోనికిఁ దన క్షీరములఁ బోయుచుండుటయు, నా క్షీరములఁ గ్రోలుట కా వల్మీకమునుండి యొక బాలుఁడు వచ్చి తృప్తిఁ దీఱఁ గ్రోలుచుండుటయు, జరుగుచుండెను. అవ్విధముగఁ బ్రతిదినము ఆ క్షీరముల నారఁగించు నబ్బాలుని దివ్యమోహనవిగ్రహము పసులకాఁపుల నాశ్చర్యమానసుల నొనర్చినది. కాఁగా, వారు నందనృపాలున కీవిషయమును ఆమూలచూడముగ విన్నవించుకోఁగా మఱునాఁడు నందనృపతి స్వయముగఁ గొండశిఖరమునకుం జని పుట్టకు దగ్గఱగా నున్న నికుంజపుంజమున డాఁగి పరికింప నెప్పటివలె నాకపిలధేనువు అచ్చటికి వచ్చి పుట్టకుఁ బ్రదక్షిణించి తనపాదుగుతోఁ బుట్ట పయిభాగము నావరించుటను జూచి నందనృపతి విస్మయుఁడయి యాబాలుంజూడ నుత్సహించి పొదనుండి వెలికి రాఁగానే యావవ్వడికి ఆవు బెదరి వుట్ట నెక్కఁగా నందగోపాలుఁ డదృశ్యుఁ డయినాఁడు. కాఁగాఁ, బుట్టకూలి యామృత్తుకమీఁద నాయావు గిట్ట అచ్చుగ్రుద్దినట్టు' లయ్యెను. అపుట్టే నేఁటి శివలింగము. ఆ శివలింగముమీఁద నిప్పటికిని ఆ యావు గిట్టను జూడవచ్చును.

కందనోలు (Kurnool) మండలమున దట్టమైన యడవులతో నిండి ప్రాగ్భాగముగా, వరుసగా, నున్న పర్వత పంక్తిని "నల్లమల" అందురు. ఈపర్వతపంక్తియం దనేకశాఖల జలపాతము లున్నవి ఈ ప్రదేశములలో దేవాలయము లేర్పడి భక్తుల నాశ్చర్యచకితుల నొనర్చుచున్నవి. ఈజలపాతములలో ఖనిజ లవణము లుండుట వలనఁ బ్రజలు పుంఖానుపుంఖములుగ వచ్చి స్నానముఁ జేసి హాయిగా నుండుచుండుటఁ గననగును. ఇది తెలుగు ప్రజల యదృష్టము.

పరమపవిత్రమైన ఈ క్షేత్రమునకు నాల్గుమైళ్ల దూరములో "గాజులపల్లె" రైల్వేస్టేషను గలదు. రమారమి యాక్షేత్రము లన్నియు దట్టమైన యడవులచే నావరింపఁబడి జలపాతములవలనను, నదీజలములవలనను, నేత్రానందకరముగ నుండుచుండుట దేశముయొక్క విశిష్టత యనవచ్చును.

కృతజ్ఞతాభివందనాలు

"ఆరాధన" మహాశివరాత్రి పర్వమునందావిర్భవించింది. అంచచంచంగా ఆరు సంచికలను వెలువరించుకుంది. అందరి అభిమానాల్ని అందుకుంది. ఆంధ్ర దేశంలో అణగియున్న శిల్పసంపదను అందరికీ అందించుటకు ఆతురపడుచున్నది. విజ్ఞానమును వెదజల్లుటకు వేగిరపడుచున్నది. చారిత్రకాంశములను చవిచూపుతున్నది. భక్తిని ప్రసరించుటకు ప్రమోదాన్ని పొందుచున్నది. పరిశ్రమను, వ్యయప్రయాసము లధికమని కొంచెమైన గమనించదు. తన సంకల్పమును సాధించాలనియే పట్టుదల. మంచిపనులకు పట్టుపట్టిన పిల్లల మాదిరియేయైనది.

ఉదారులగు ధర్మకర్తలు ముందుకు వచ్చేరు. చేయూత నిచ్చేరు. ముందుకు నడవమన్నారు. సంకల్పం సాధించమన్నారు. వార్లను పేకిస్తుందా? వార్లకు జోహార్లర్పిస్తుంది. ఇంకా చేతులు చాచుతుంది. ముద్దుగా, ముచ్చటగా వరుగెత్తుదామని, ఆసరాకావాలని అడుగుతూంది. అసరా దొరుకుతున్నది. ఇంతవరకు సహాయపడిన ఈ మహాశయులకు నమోవాకాల సర్పిస్తూంది. వారందించిన భూరి విరాళాన్నికూడా ఉద్ఘోషిస్తున్నది.

శ్రీ రాజా, ఐ. వి. గోపాలరావుగారు - ధర్మకర్తలు శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం, అన్నవరం దేవస్థానం తరపున భూరి విరాళము రు. 5000-0-0.

సెబాష్! సంస్థానాలు పాలించిన వంశస్థులు! సంస్థాన మర్యాదను నిలబెట్టేరు. సత్కార్యాల్ని సాధించటానికి సన్నద్ధమైయ్యేరు. సంతోషం! ఇంకా యిలాంటి ఉత్కృష్ట కార్యాలు సాధించడానికి సహాయంగా ఉన్నారు మేనేజరు సత్యనారాయణరావు పట్నాయక్‌గారు. మేధావి, దక్షుడు. ఈయన పరిపాలనా దక్షతతో యింకా యిటువంటి మంచి పనులు సాధించి సంస్థలను స్థాపించండి. మీకు ఆయురారోగ్యైశ్వర్యాలను అన్నవరం స్వామి సమకూరుస్తున్నాడు!

ఇదే "ఆరాధన" ఆశీర్వాదం!!

2. పశ్చిమ గోదావరిజిల్లా తణుకుతాలూకా బల్లిపాడు మదనగోపాలస్వామి దేవస్థానం తరపున ధర్మకర్తలు విరాళము రు. 1000.

3. పశ్చిమగోదావరిజిల్లా నరసాపూరు తాలూకా పాలకొల్లు క్షీరా రామేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తలు విరాళము రు. 1000.

4. చిత్తూరుజిల్లా కాళహస్తి శ్రీ కాళహస్తీశ్వరస్వామి దేవస్థానం విరాళము రు. 1000.

5. కృష్ణాజిల్లా మచిలీపట్టం, బచ్చుపేట శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం విరాళము రు. 1000.

6. పశ్చిమగోదావరి జిల్లా సత్తా రామేశ్వరం శ్రీ రామేశ్వరస్వామి దేవస్థానం విరాళము రు. 500.

7. చిత్తూరుజిల్లా తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం విరాళము రు. 500.

ఆంధ్రదేశంలో సమృద్ధిగల దేవస్థానాలు–ధర్మకర్తలు ఈవిధంగానే ముందుకువచ్చి భూరి విరాళాల్నిచ్చి "ఆరాధన"ను అన్నివిధాలా ముందుకు తీసుకునిపోవాలని కోరుతూ విరాళాల్ని అందించేవారికి మా కృతజ్ఞతను తెలుపుకుంటున్నాం.

శ్రీ గౌరవనీయ మంత్రివర్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు

22-8-55 తేది సాయంకాలం 4-30 గంటలకు

శ్రీ అన్నవరం వీరవేంకటసత్యనారాయణస్వామి

వారి ఆలయసమీపమున పంపానదీతీరమున నూతనముగ నిర్మింపబడిన భక్తులకొరకైన

వసతిగృహమును, స్నాన ఘట్టమును వైభవంగా తెరచిరి.

స్వాగతమ్

రా॥ రి॥ సోమయాజీ. (గర్తపురీ)

స్వాగతమ్! సుస్వాగతమ్! ఆరాధనపత్రికాయై! ఆంధ్ర రాష్ట్రీయధర్మాదాయదేవాదాయశాఖాధ్యక్షాః శ్రీవెంకటరెడ్డి మహాశయాః ఉపాధ్యక్షాః వరప్రసాదరాయమహోదయాశ్చ తత్రాభినందనీయాః. దేవాలయానాం పరిపాలనే ఽధికృతయో రనయో రాస్తికతాయాః అస్థాయాశ్చాలంకారో భవత్యేయ మారమ్భ ఇత్యాస్తికజనైః సమాద్రియతే. సుగృహీతాభిధానా అమాత్యమౌళివతంసభూతాః శ్రీచంద్రమౌళిచరణాః తత్కార్యదర్శినశ్చ భజంతి స్తుతిపాత్రతామ్. భృశమపేక్ష్యతే ఈదృశమాస్తిక్యముఖ్యం పత్రరాజమస్మిన్నవసరే. యథాశాస్త్ర మర్చనాదికం దేవతాగృహేషు న్యూనతయైవ శోభతే. అర్చనాదిష్వధికృతాః పురుషాః స్వీయే ధర్మానుష్ఠానే న ప్రభవా ఇతి న కేషాంచిదపి నిందాపూర్వక మిదం వచః. అపితు యథావస్తుగత్యేవ భవతి. బహవో దేవాలయా ఉత్సన్నతాం ప్రాపితాః స్థానికపరిపాలకానా మౌదాసీన్యేన పారస్పరికసహకృత్యభావేన చ. విద్యన్తే ఽనేకాని దేవతాసదనాని యత్ర నిత్యార్చనాది భగవత్సేవాప్రయుక్తం ప్రభూతం భూమ్యాదిస్వాస్థ్య మకల్ప్యత, భూతపూర్వైః రాజభిః భూస్వామిభిశ్చ. ప్రతిదేవాంగణం దేవతాసన్నిధౌ ప్రచలితాః పరిపోషితాశ్చ, సంస్కృతభాషాభివర్ధిన్యః పాఠశాలాః, యత్ర సాహిత్యాలంకారశాస్త్రీయం వైదుష్య మనుదినం శతశో బోధితాశ్ఛాత్రాః. సంఘనిర్మాణవిధానే దేవతాసంస్థా అపరిహార్యా భవన్తి. జనానా మాధ్యాత్మికక్షేమాయ కల్ప్యంత ఇమాః సంస్థాః. న తావన్మాత్రం తాసాం ప్రయోజనమ్, యథాధ్యాత్మికక్షేమాలయాః తథార్షనంస్కృతే ర్నిలయాస్తాః; యథా సర్వాగమశాస్త్రనికరాః తథా శిల్పవిద్యాప్రకరాః; యథా సర్వశాస్త్రవిజ్ఞానపోషకాః తథా అశేషేణ సర్వధర్మతత్త్వపరిపోషకాః; యథా సదాచారప్రభవాః తథా కాంక్షితార్థానుభవవైభవాః; అహో! విషయస్థాన మాస్తికజనానాం దేవతాదర్శనజిగమిషూణాం యదిమాః సంస్థా ఉత్సన్నప్రాయా బభూవు రితి. ప్రాప్తో ఽయం సమయ స్తాసాం సముద్ధరణార్థమ్; అచిరాదేవ భూతపూర్వాముచ్ఛ్రితాం స్థితిం పునరాక్రమేరంస్తాః సంస్థా ఇతి విశ్వసిమహే. యేన విధినా సర్వే దేవాలయాః పురాణశోభా మధిరోపితా భవేయుః సో ఽవశ్య ముపపాద్య ఆరాధనపత్రికాధికారిభిః. తేషు విద్యన్తే మహాన్తః పురుషాః, రాజనీతికుశలాః వివిధశాస్త్రవిశారదాః పండితాః, సర్వే స్వస్వకార్యనిర్వహణచతురాః; ఈప్సితార్థే ప్రతిభూర్భవతి తేషా మారాధనపత్రికాసాహచర్యమ్. సమాశ్వాసస్థాన మిద మాస్తికజనానాం యజ్జీర్ణదేవసదనానా ముద్ధిధీర్షయా నాచిరాదేవ శ్రీవెంకటేశ్వరసన్నిధౌ ప్రచలితా కాచిత్సభా మంత్రివరచంద్రమౌళిమహాభాగానా మాధిపత్యే ఇతి, తత్ర నిశ్చితం గమితా నిర్ణయాః దేవతానిలయానాం విద్యమానాయాః దుస్థితే ర్నివర్తనక్షమా భవేయు రితి విశ్వసిమ. తదంగత్వేన సంస్కృతోజ్జీవన మపి నిర్ణీత మితి సంతుష్యతేతరాం పండితలోకేన. సుప్రీణాత్వనేన విధానేన స్వేక్షణాపరికల్పితహరిహరాద్యాకార మావిష్టః శ్రీవెంకటేశాదనన్యః పరమేశ్వరః సిద్ధవత్కరోత్వారాధనపత్రికాయాః కృతకృత్యతామ్! ఆశాస్తాం తదధికృతాన్మహాపురుషాన్ సంపూర్ణమనోరథాన్, భవతు భావుకానా మారాధనయోగ్యా భగవదారాధననిమిత్తే య మారాధనపత్రికా!

ఇతి శివమ్!



A side view of the temple in the rock setting



A close up view of the Temple



A full view of all the four storeys of the temple

A lion symbol with its tail, upturned which is a Vishnukundin Emblem



A view of Krishna river from Undava



"UNDAVALLI CAVE TEMPLES"

By

SRI N. RAMESAN, M.A., I.A.S.
(Deputy Secretary to Govt., Home Dept, Kurnool)

The earliest remnants that we have of Andhra art and sculpture are the various Buddhist remains, at places like Bhattiprolu, Ghantasala, Gudivada, Guntupalli, Jaggayyapeta, Goli etc. not to speak of the famous Amaravathi and Nagarjunakonda. These clearly show, that the art of building up a public place of worship over the corporeal relics of an Ācharya, or of a great teacher, was definitely Buddhist in origin. The stūpa of Bhattiprōlu of Guntur District, with a relic casket mentioning the name of King Kubera, and inscribed in Mauryan characters of the 3rd century B.C., is probably the earliest of these. At a later stage, by about the 2nd century A.D., images of teachers also came to be placed and worshipped in the stūpas, chaityās and vihārās. As a necessary corollary of the above, a large monastery for the boarding and lodging of the Bikkus, came to be constructed side by side with these chaityās.

The origin of Andhra art, culture, language, writing, literature, education, sculpture, painting, and architecture, was thus Buddhist. The later Hindu revival, took over this phase, remodelled it to suit the needs of the Brahmanical religion, and developed it on unique and characteristic lines. But all the same, with a little discernment, one can always see, that the rock out of which Andhra culture was hewn, was always Buddhist. There is no precise data, to determine how and why, such a popular movement as Buddhism in Andhra, which has left such undying traces of its glory at Amaravathi and Nagarjunakonda, came to a sudden end. Nor are we in a position to state clearly, the period of time when this change over took place. One popular school of thought is that Sankara, was responsible for the revival of Brahmanical religion and the consequent decline of Buddhism, but there is no historical proof for this. Probably the truth lies in the fact, that Hinduism which is a such a powerful and catholic religion, enveloped in a death like embrace, Buddhism of the later variety, so that Buddhism lost its separate entity. Hīnayāna Buddhism, with its austere and severe reclusiveness, gave place to the more popular Mahāyāna variety, and the introduction of images of gods and goddesses like "Bōdhisatvas", which closely resembled the Hindu deities, hastened this mixture. The development of "Vajrāyanā" tantric mystic rites, helped in the downward path of Buddhism. In the field of metaphysics, the sūnyavāda of the Mādhyamikās, and the mystic rites of the yogāchara school, came to occupy the lofty idealism preached by Siddhartha. All these later developments, led to a laxity in morals among Buddhist monks and nuns. This degeneration, came to closely resemble the lower rites of 'Sākta' worship, with its cult of 'Matsya', 'Madya' 'Māmsa', and 'Maīthunā,' and came to so disgust the popular mind, that people leaned and yearned for a fresh stand point in religion. Great thinkers like Sankarā rose, and resuscitated, the urge to self-realisation, which is the basis of all religion and philosophy, from these disgusting rites, to high and refreshing planes of intellectual asceticism. The fact that Buddhist rites, had so far degenerated in morals

can be gleaned, from the fact, that to this day, all these Buddhist remains are known as "Lanja-dibba" (the mound of the prostitute). To this day, the most ancient mound of Bhattiprolu, not to speak of others, is known only by this name. In fact, one author, derives, the origin, of the Telugu word "Sāni" (meaning a prostitute), from "Swāmini" (a nun). Curiously Jainism had no great support in Andhra, as it had in Tamilnad. Thus, Buddhism, came to be slowly absorbed and swamped out by Hinduism without any intervening period of Jainism, and this was a slow process, which was carried on even to the point of converting the Buddha chaityas to Hindu temples. Buddhism flourished roughly from 3rd century B.C. to 3rd century A.D. in Andhra, and temples later to this, show a gradual development to Hinduism. The earliest known Hindu temple is that of Vishnu at Dalūra (3rd century A.D.), though the name Siva and the word 'Vigrahā', occur in the Battiprolu inscription. Excavations at Mahenja-Daro, have brought to light the figure of Linga, and Siva in a Yoga condition. These are definitely thousands of years before Buddhism, and are the origin of the worship of Siva. However, we can accept as a safe rule, that the post-Buddhist Hindu revival, was based on the "Bhakti-cult", and "Vāsudevā" worship. Slowly the identification of Nārāyana with Vāsudevā, and of Krishnā with both, came into being, and the "Vaishnava" cult, as such, began to develop.

One of the earliest temples of this post Buddhist, Vaishnava cult, is that of Undavalli, in Guntur District. Lord Vishnu is here worshipped as 'Ananta-S'ayanā', and the early puranic legend, is well depicted in the 'Ākrithi' of the 'Vigrahā', with 'Brahma' coming out of the navel. The architecture of the temple also shows this early post-Buddhist reaction and Hinduism very well.

As there was no sudden and violent break from Buddhism and Hinduism, and the process was one of gradual assimilation, and extinction of the one by the other, it would be reasonable to suppose that there should be no deep chasm, or sudden transition from one style of architecture to another. Fergusson's classification of temples into religious denominations, like Buddhist, Hindu, or Jain, is essentially unsound. Sculpture and Architecture are the expressions of the artistic sense of the people, and do not necessarily depend on their religious beliefs. The artisans, the workmen, the 'stapathis', were the same. Their tracing, their tradition, their books, and models were the same. Save for differences in motif, and perhaps in theme, the artist's hand was the same. There cannot, in the very nature of thing, be any sudden and violent transition, from one style of architechture to another. A Buddist "stapathi" still remains the same old "stapathi", with the same old tools, ideas, books and models, even if he became a Vāsudeva worshipper. The differences between Buddhist and Hindu Architecture, are thus only a matter of chronology, and the differences would still have been there, even if Buddhism had not given place to Hinduism in the country. The simultaneous non existence of Temples to Hindu gods, and chaityas of Buddhists belonging to the same period, is due to the fact, that Hinduism, came to be predominantly the religion from 6th century A. D., and the period of fusion of Buddhism with it, was a period, when the stock of Buddhism was very low in the country. In other words, there was no period when both Hinduism and Buddhism were live religions simultan-

eously. Still temples like the Chezerla temple show the traces of this period of transition and are very valuable to us, to study in detail, this feature. Nothing illustrates this period of transition, better than the architecture of the rock-cut cave temples of Mogulrājapuram, and Undavalli, which show a continuation of the Buddhist style of cave temples, but dedicated to Hindu Gods.

Undavalli is 16 miles north east of Guntur and two miles south west of Bezwada. It is situated on the southern banks of the river Krishna and is situated in a picturesque spot, with plenty of water supply and with beautiful scenery all round.

MR. C. V. L. VARA PRASADARAO, B.A., B.L., Deputy Commissioner, Religious Endowments, Andhra State, was born in Visakhapatnam in 1912 and had his early education at the Mrs. A. V. N. College High School, Visakhapatnam. Having passed his Intermediate from the same College in 1930, he joined the Loyola College, Madras, wherefrom he graduated in 1932, taking a Second Class in Telugu and Economics and joined the Law College. He took his B. L. Degree in 1934 and enrolled himself as an Advocate of the Madras High Court in July, 1935. He joined the Bar at Visakhapatnam in the same year as a Junior in the Office of Mr. V. Durgaprasadarao, a Doyen of the Visakhapatnam Bar. He picked up work at an accelerated pace and made a mark in the profession; within a short span of time he was selected as a District Munsiff by the Service Commission in 1941 June at his early age of 29. It is significant, he took up Government job in the interest of Public Service, even though he built up a large clientile by then. Substantial part of his service as a Munsiff was mostly in Guntur District, having been District Munsiff at Guntur, Tenali and Bapatla, extending for a period of 9 years. He was genial by temperament and benevolent in disposition. He was a man of high rectitude and lofty and lovable ideals in Life, which placed him in good stead in the years to pass by. He was promoted as Sub-ordinate Judge in 1951 and posted to Nellore.

As a Judge, his work was characterised by thoroughness. His initial equipment and training at the Bar stood him in good stead and soon, he made a mark as a Judge of outstanding ability and integrity; and it is no exaggeration to say that those who had occasion to know his work as a Judge are unanimous in their opinion that he was one of the best we have in the service. He was appointed as Deputy Commissioner, Religious Endowments, to which Office he was ushered in September 1953. His work in his new capacity as Deputy Commissioner of Religious Endowments is characterised by zeal and enthusiasm, in the manner of amelioration and reorientation of temple administration at great personal sacrifice. Those who were intimately connected with him in his work throughout the State, have nothing but inestimable praise and admiration for the way in which he put himself heart and soul in the job. His immense knowledge of the rituals and the history of the Temples gained by him by systematic study made even the most learned pandits feel that in the Deputy Commissioner they had a man who knew more about temples than any one of them. It is no secret to say that the Hon'ble Minister for Religious Endowments, Hon'ble Sri Chandramouli, discovered in no time that Mr. Prasada Rao is the proper person in whose hands our temples should be placed for a long time to come. But, unfortunately, before that could be done death has snatched him away, so prematurely in Life.

A "HOMAGE"

By

K. RANGANATHA ROW, B.A.B.L.

H. R. & C E. (Adm) Dept. Masulipatam.

Death knows no distinctions. Open it is unkind and cruel. It has proved so in the sad and sudden demise of Sri C. V. L. Varaprasada Rao, our late Deputy Commr. Never for a moment did one imagine that his death was so near that soon after his return from that fateful tour, he would be taken into its fold. He has betrayed us, our hopes and ambitions and left us distinctly poorer by his loss.

His was a life of high aims. Born in 1912, he graduated in 1932 and took his law degree in 1934 he entered the judicial dept. in 1941 and adorned it till September 1953, when his services were lent to this department to serve Gods and so in dependent humanity. He served well with a grit and a force and with the powerful stamp of his personality and endeared himself to one and all with his simple and unaffected manners, gentle disposition and kind treatment. He was always courteous and patient and "courtesy was writ large in his face." He was a rising star "an unblossumed flower plucked away ere it could come out with all its vivid colours."

His love of learning knew no bounds. Himself a scholar his thirst for knowledge was never quenched; he would sit with all humility and listen with rapt attention to any learned discourse of distinguished pandits and scholars. Egoism was absent in him. As he once wrote "realisation of God is only possible when the individual ego is dissolved in the Universal spirit" had truly followed this to its very letter, !

He was masterly in official routine. No paper missed his attention however unimportant it was considered to be. On the Bench, he brought to bear on the disposal of cases, his immense legal learning and practical experience at the bar. His bold and independent decisives had their steadying influence and their value cannot be overestimated. They were extensive and depicted a thorough and detailed examination of facts. His drafting was *superb*. It was clear vivid and forceful. There was no lingering over the choice of words. He never hesitated to ascert himself and did not believe in merely appealing to the sense of sympathy. He was at his best, when, at times, his view point was sought to be ignored, he wrote back with double vigour sticking to his own opinions. He belonged to that category of the 'challenging type.' We, the members, who had the privelege of being in constant touch, feel his loss with much poignancy, because we learnt much from him and would have learnt still more.

His aptitude for the religious side, perhaps, led to his inclusion in this department. His short term of office is marked by his singular devotion to religious institutions with the object of making them centres of learning & places of solace to those resorting to them. In this, he took up from where his worthy predecessor left. The latter began with the simple dictum "Cleanliness is next to Godliness". and he persistently brought home this simple truth to many of our executive authorities of the institutions. The elegant appearances which you see both inside & outside the temples, the clean surroundings, the atmosphere of society, and the Alankarana for the deities are some of the many achievements, which are to his credit. This was a painter to his successor to bring art the many improvements on the religious side of administration.

The first and foremost on which he laid emphasis was the ritual in the temple or the ceremonial worship conducted therein. It is the ritual that plays an important role in worship. It is that which enables the devotee to concentrate his mind on the object of worship. It is that which ultimately brings about a union of the devotee with his ultimate ideal. It is in this that the archakas—the conduct pipe between the worshipper and the worshipped that has to play his vital role in creating such environments. It is the well versed and devoted archaka that keeps up the sanctity of the temple. In this, our late Deputy Commissioner was well equipped with the knowledge of rituals. He knew the various forms of worship and corrected those in whose knowledge was meagre and directed those new archaka entrants for eminent pandits for getting certificates of proficiency. He gave his whole hearted support for the study of Agamas. He put an incentive to the archaka community to study in the Agama Schools opened at Ponnur, Simhachalam and Masulipatam by arranging for the payment of stipends to the boys admitted therein wherever funds permitted, he got arranged religious discourses by learned pandits, kalakshepams by well known Bhagavathars, and Geetha lectures by eminent scholars. A beginning was made in insisting upon all the rich temples to open libraries consisting religious and sacred books for the reading of the devoted public. He was largely responsible for the appointment of religious propagandists and Agama instructers in important centres. In short he did everything possible to see that the House of God pemuated with a religious fervour alround.

And no less are his interests on the secular side. Within the limitations laid down by law, he was very liberal in granting contributions for other poorer temples, hospitals, orphanages schools, needy public institutions and for scholarships to poor students.

He put his heart and soul in what is called the 'Archaka problem or dispute', which is now seen to be on the verge of settlement by the kind hand of the Government to the consolation of one and all. He worked ceaselessly to arrive at first conclusions because it was a thing on which neither the trustees nor the archakas were found to agree. It opened a vista of problems. He was faced with a delicate task of keeping a balance between the needs of the institutions of the claims and in the interests of the archakas. He had to put up with a good deal of worry and several trouble which followed it in order to come to the right conclusion. The earnestness of the Government and the personal interests taken by the Hon'ble Minister for Endowments in finally setling the problems gave him a new vigour in tackling the problem in right earnest. He did what all he could but has not lived long to enjoy the fruition of his labours. His labours, would stand the test of time and be posthumously rewarded.

'Aradhana' was another of his life ambition. It was his pet child for which he dreamt glorious dreams. He got it, fostered it and nurtured it with care. Before it could stand on its legs, he closed his eyes. We rearlly miss his contributions. It behaves his great successor to see to its nourishment and see that it runs a smooth and prosperous way.

This is the short story of the termination of a successful career.
him for ever.

'May his soul rest in peace.'

INDIAN POSTS AND TELEGRAPHS DEPARTMENT

Class Prefix 1 X Code PA

No. 42 C.

Recd. from Poz leb

By Von

Sent at ____ H. ____ M.

To ____

By ____

Office Stamp.

Handed in at (Office of Origin)	Date.	Hour.	Minute.	Service Instructions.	Words.
Andhra Secretariat	15				38

TO

Recd. here at 17 H. 20 M.

Mrs Varaprasada rao
Care hindu religion dept
npm

much distressed hearing sudden demise Varaprasadarao aaa cannot forget his valuable services to temple administration aaa hearty condolences to bereaved family

= Chandramouli
minister rev and endowments

N. B.—The name of the Sender, if telegraphed, should be written after, but separated from the text.

శ్రీ చల్లకొండ వెంకటలక్ష్మీవరప్రసాదరావుగారి నిర్యాణ వార్త

మన్మథనామ సంవత్సర అధిక భాద్రపద బహుళ చతుర్దశీ గురువారం (15-9-55) ఉదయం 10-30 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖకు లేటు డిప్యూటీకమిషనరువారగు శ్రీ వరప్రసాదరావుగారు తమ భౌతిక శరీరమును విడిచి కైవల్యప్రాప్తి నొందిరి. మచిలీపట్నం గవర్నమెంటు ఆసుపత్రిలో చికిత్సనొందుచున్న తమ ప్రేమపాత్రుడగు యజమానుని చూచుటకు అసిస్టెంటు కమిషనరు భాస్కరరావుగారు, ఆఫీసు మేనేజరు కృష్ణారావుగారు, మిగిలిన పరివార బృందము 10 గంటలకు ఆసుపత్రికి వెళ్ళి చూచునప్పటికి శ్రీ వరప్రసాదరావుగారు తమ జీవయాత్ర తుదిక్షణములలో నుండిరి ఇంకేమున్నది? వారి యారోగ్యముకొరకు తహతహపడు బంధువర్గమునకు, మిత్రబృందమునకు, పరివారమునకు నిరాశకల్గినది. అరగంటకే శ్రీ వరప్రసాదరావుగారు జీవయాత్రను ముగించుకొనిరి.

భాస్కరరావుగారు, కృష్ణారావుగారు అత్యంతము దుఃఖోపహతులై ఆఫీసుకు వచ్చిరి. టెలిఫోనులో యీ దుఃఖవార్తను గుంటూరు కమిషనరువారికి తెలియపరిచిరి. కమిషనరుగారగు శ్రీ వెంకటరెడ్డిగారు, ఆఫీసు పరివారము నిశ్చేష్టులైరి. గాని తమ కర్తవ్యమును నెరవేర్చవలెనుగదా! ఆంధ్రదేశమునందలి దేవాదాయ పరిపాలనాశాఖలన్నియు మూయబడినట్లుత్తరువులు టెలిగ్రామ్‌లద్వారా చేయబడినవి. కమిషనరువారి కార్యాలయము, మచిలీపట్నమునందలి కార్యాలయము సంతాపసూచకముగా మూయబడినవి. కమిషనరు శ్రీ వెంకటరెడ్డిగారు శ్రీ ప్రసాదరావుగారి కుటుంబమునకు టెలిగ్రామ్ద్వారా తమ సంతాపసానుభూతులను, తమ పరివారం సంతాపసానుభూతులను తెలియపరచిరి. కర్నూలులో నున్న గౌరవనీయులగు మంత్రిగారికి ఫోనులో యీ వార్త తెలియపరచిరి. మంత్రివర్యులు శ్రీ చంద్రమౌళిగారు అకాలాశనిపాతమువంటి యీ దుర్వార్తను విని సంభ్రమాశ్చర్య చకితులైరి. వారి యావేదనను వెంటనే పత్రికకందజేసిరి. (ఇందు వేరొక చోటను ప్రకటింపబడినది) వారి కుటుంబమునకుపశమనవార్తను టెలిగ్రామ్ద్వారా పంపిరి. (ఈ టెలిగ్రామ్ అదే విధంగా ప్రకటింపబడినది.) ఈ దుర్వార్త బందరుపట్టణమునందు మాత్రమేగాదు—ఆంధ్రదేశమునందలి ముఖ్యపట్టణము లందన్నిటియందును అగ్నిజ్వాలలవలె క్షణములో వ్యాపించిపోయినది.

ప్రసాదరావుగారి వసతిగృహమునకు వారి భౌతికదేహమును కడసారి చూచుటకు మిత్రబృందము, అధికారివర్గము, న్యాయశాఖకు సంబంధించిన ప్లీడర్లు, జడ్జీలు, మున్సిఫ్‌లు, పోలీసుశాఖకు సంబంధించిన D. I. G., D. S. P. మొదలగువారు పురప్రముఖులు ఎడతెరిపిలేక వచ్చి వారి భౌతికకాయమును కడసారి దర్శించిరి. 4 గంటలకు వారి భౌతికకాయమునకు వారి పుత్రుడు యథావిధిగా సంస్కారకర్మ నాచరించిన పిదప, మిత్రవర్గము, పరివారబృందము, అధికారివర్గము, బంధువులు వెంబడిరాగా శ్రీ ప్రసాదరావుగారి భౌతికకాయము సమాధిస్థలమునకు గొనిపోబడి యథావిధిగా కుమారునిచే సంస్కారకర్మ చేయబడి సమాధిచేయబడెను.

వారి నిర్యాణవార్తకు సంతాపసూచకములు ఇందు పొందుపరుపబడినవి:

(1) గౌరవనీయులగు మంత్రివర్యులు, శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు వారి కుటుంబమునకు పంపిన టెలిగ్రాం.

(2) గౌరవనీయులగు మంత్రివర్యులు ఆంధ్రపత్రికకు ఇచ్చిన సంతాప ప్రకటన.

(3) కమిషనరు శ్రీ వెంకటరెడ్డిగారు, ప్రసాదరావుగారి సోదరుడు హనుమంతరావుగారికి పంపిన టెలిగ్రాం.

(4) శ్రీ జన్నుమహంతి సత్యనారాయణరావుగారు, అన్నవరం దేవస్థానం మేనేజరు పంపిన "Sacrifice" అను సంతాపసూచక పత్రము.

(5) మచిలీపట్నం డిప్యూటీ కమిషనరు, అసిస్టెంటు కమిషనరు ఆఫీసువారి సంతాపసభ తీర్మానములు.

(6) ఇతరులు పంపిన సంతాప లేఖలు.

శ్రీ ప్రసాదరావు ఆకస్మికమృతి

శ్రీ చంద్రమౌళి సంతాపం

కర్నూలు, సెప్టెంబరు 15: రెవిన్యూ, దేవాదాయశాఖామంత్రి శ్రీ కల్లూరిచంద్రమౌళి యిలా ప్రకటిస్తున్నారు.

"దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనరు శ్రీ సి. వి. యల్. ప్రసాదరావు నిన్న బందరులో ఆకస్మికంగా మరణించినందుకు చాలా విచారిస్తున్నాను. వారు అనేక సమస్యలను చక్కగా పరిశీలించి అందరికీ తృప్తికరంగా పరిష్కరించారు సమర్థతతో యీ శాఖ నిర్వహించడానికి తోడ్పడ్డారు. అర్చకుల ధర్మకర్తల సామరస్యానికి యీ మధ్య జరిగిన సమావేశంలో వారి కృషి ప్రశంసనీయం. వారి కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతినివ్వాలని ప్రార్థిస్తున్నాను."

The following Telegram was sent by the Commission:

GUNTUR, 15-9-55.

Hanumantharao, District Agricultural Officer, Care, Deputy Commissioner, Endowments, Masulipatam.

myself and staff deeply pained untimely demise Prasadarao
we pray for peace of his soul, offices closed, accept condolences self and family.

VENKATAREDDI, Commissioner.

"SACRIFICE"

The sorrowful news of the sudden demise of Sri C. V. L. Vara Prasada Rao Garu, B.A., B.L., Deputy Commissioner, Hindu Religious and Charitable Endowments (Administration) Department, Andhra State darkened the whole village of Annavaram, with an Electric shock to the members of the Devasthanam. The Devasthanam Office, Middle School, the Hospital, Veda Patasala, The Agricultural and the Engineering Departments, Vrathams, Prasadam, Kesakhandana and all other Religious branches of the establishments of the Devasthanam, were closed; and *15th September, of every year has been declared* HOLIDAY *for the Devasthanam Staff by the Hereditary Trustee of the Devasthanam, Sri Rajah I. V. Gopalarao Bahadur in Venerable and loving Memory of their lost noble and revered parent and patron.* The Electric lighting for the night was put off and all the members of the staff including the Medicial Officer, the Engineer, and the Auditors and all low and high officials of the Devasthanam, Purohits, Poojaries Archakas, Students of Vedapatasala and the Middle School, all gathered and prayed in silence before the Lord Sri Satyanarayana Swamy Varu on the "Ratnagiri" Hill for the eternal peace and the rest for the departed noble soul, who has actually and really sacrificed his life on the altar of his sacred duty by overwork and restless tour with a strenuous effort to improve the condition of the secred Temples in the Andhra State: and neglecting his health and leaving his family and children in utter misery and helpless even without a look at them at the time of his departure.

All the members of the whole Devasthanam Staff, completely drowned in misery, herewith offer their hearty condolences to the bereaved family members and friends, brothers and sisters of the deceased noble soul.

న కర్మణా నప్రజాయ ధనేన। త్యాగేనైకే అమృతత్వ మానశుః

Neither by deed nor by children nor by wealth persons obtain Eternal Bliss; But only very few can obtain the Eternal Bliss by the *Sacrifice.* (Taittiriyopanishad.) Sri C. V. L. Varaprasadarao is a typical example for the Upanishadic quotation.

(The above "Token," was sent by Sri J. Satyanarayana Row, Manager, S. V. V. S. Devasthanam, Annavaram.

RESOLUTIONS.

By the H. R. & C. E. (Adm.) Dept. for the sad demise of Sri C. V. L. Varaprasada Rao.

Resolved that all the members of the H. R. & C. E. (Adm) Department, Masulipatam, express their deep soorow at the sudden and sad demise of Sri C. V. L. Varaprasadarao, the late Deputy Commissioner, H. R. & C. E., (Adm) Department, Andhra, Masulipatam and convey their heart-felt condolences to the bereaved members of the family of the late departed soul, and pray that his sould rest in peace.

(2) Resolved that as an humble token of their deep affection and love towards the late Deputy Commissioner, his portrait be arranged to be unveiled in the office premises and the publication of his life sketch with the Phto be published in "ARADHANA" current number and in other dailies.

(3) The Manager is authorised to convey the 1st resolution, to the bereaved family.

(4) The Assistant Commissioner, H. R. & C. E., Masulipatam and the Manager are empowered to put into effect in a fitting manner the 2nd Resolution.

Passed unanimously at the meeting held on 16-9-'55 in the office Premises of the H. R. & C. E., (Adm) Dept. Masulipatam.

(D. BHASKARA RAO)
16-9-1955.
President of the Meeting.

PARTHASARATHI IYENGAR from Tirumalai writes on 16-9-55.

"Sad news of the demise of SRI C. V. L. VARAPRASADA RAO GARU shocked me much. This is an irrepairable loss to the Dept. May his soul rest in peace.

L. SUNDARARAJA IYENGAR, Executive Officer of Temples, Emani, writes as follows:—

"I am extremely sorry to hear the unexpected and sudden death of our beloved Deputy Commissioner SRI C. V. L. VARAPRASADA RAO.

Please convey my heartfelt condolence to the members of his family.

N. RAMADAS IYENGAR from Nellore writes as follows:—

I know the calamity that has overtaken the office (of the Deputy Commissioner, H. R. & C. E. (Adm.) Dept. I am very sorry. It is a void that cannot be filled. He was so young, energetic, enthusiastic, and indefatigable in his zeal to do his best by the Temples. The display of Him is most sudden and is a very great blow. HIS WILL!

పండిత వేదాంతం' విప్రనారాయణాచార్యులుగా రిట్లు వ్రాయుచున్నారు: 16-9-55 తేదీ ఆంధ్రపత్రికలోని శ్రీ ప్రసాదరావు ఆకస్మికంగా మృతి, అను ప్రకటన చూచి అశన్యుపహతునివలె కర్తవ్యతామూఢత జెందితిని. దేవాదాయ శాఖలోని ఒక తార అస్తమించినది. వారి ఆత్మకు భగవానుడు శాంతిని చేకూర్చుగాక! పవిత్రహృదయులైన ఇట్టివారిని కోల్పోవుట మన యభాగ్యమని తలచుచున్నాను.

గణేశచతుర్థి - బొజ్జదేవర

శ్రీ భాగవతుల కుటుంబరాయ శాస్త్రిగారు

I. భాద్రపదశుద్ధ చతుర్థినాడు. వేద మతానుయాయు లగు భారతీయులందఱును నేదో రూపమున సాధారణ ముగ, విఘ్నవినాయకు నర్చించువారేయై యుందురు. ఈ గాణపత్యారాధనము, చారిత్రక దృష్టితోఁబరిశీలించినను, ఋగ్వేద కాలమునుండి యున్నట్లు తెలియగలదు.— "గణానాంత్వా గణపతింహవామహే" అను ఋగ్వేద సూక్తమే యిందుకు తార్కాణము. భారత దేశమున ప్రసిద్ధములగు షణ్మతములలో గాణాపత్యమతమొకటి. భారతీయులనుదినమర్చించు పంచాయతనములో గణ పతి దైవమొకటి. మన్త్రానుష్ఠానపరులకును, కుండలి నీయోగ సాధకులకును, గణపతి ప్రధమారాధ్య దైవము. సర్వకర్మలయందును, ప్రథమ పూజనము, ప్రథమ తాంబూలమును, విఘ్న వినాయకునికే; పంచభూతము లలో జలతత్వమునకధిపతి యీ బొజ్జదేవరయే: ఇట్లెన్ని విధములఁబరిశీలించినను, శ్రీ గణపతి భారతీయులకు కులదైవమని తెలియఁగలదు.—

ధర్మార్థకామాదిషు పూర్వ పూజ్యో
దేవాసురైః పూజ్యత ఏవ నిత్యమ్।
యస్యార్చనే, నైవ, వినాశమస్తి
తం పూర్వ పూజ్యం ప్రథమం నమామి! (బ్రహ్మ.)

ఈ గణపతిని గురించిన కొన్ని యంశములను మాత్ర మిపుడు పరిశీలింతము.

II. గణపతి :—యననేమి? నిర్గుణోపాసనా దృష్టితోఁబరికించినచో, శ్రీ గజాననుఁడగు గణపతియును సాక్షాన్నిర్గుణ బ్రహ్మమేయని గణపత్యుపనిషత్తు తెలుపు చున్నది.

"ఓం నమస్తే గణపతయే త్వమేవ ప్రత్యక్షం తత్త్వ మసి; త్వమేవ కేవలం కర్తాసి, త్వమేవ కేవలం భర్తాసి త్వమేవ కేవలం ఖల్విదం బ్రహ్మాసి, త్వం సాక్షాదాత్మాసి!

ఇక పురాణ సంప్రదాయమునననుసరించి పరిశీలించినను, గజాననశబ్దవ్యుత్పత్తిననుసరించి "యతో వా ఇమాని భూతాని జాయన్తే, యేనజాతాని జీవన్తి యత్ప్రయన్త్యభి సంవిశన్తీతి" అని తైత్తిరీయో పనిషత్తునందు ప్రతిపాదిత మైన బ్రహ్మలక్షణము సరిపోవుచున్నది.

(1) యస్మాజ్జాతమిదం యత్ర హ్యస్తే గచ్ఛతి మహా మతే। తద్వేదే గజశబ్దాఖ్యం శిరస్తేన గజాననః॥ (ముద్గల పురాణము)

(2) దీనినే శ్రీకంఠశాస్త్ర స్వామివారు "సమాధినా యోగినో గచ్ఛన్తి యత్ర ఇతి గః—తస్మాత్ బింబ ప్రతి బింబ వృత్త్యా ప్రణవాత్మకం జగజ్జాయత ఇతి జః"

(1) దేనినుండి యీ ప్రపంచము పుట్టినదో, దేనియందు లయించుచున్నదో అది అనగా "బ్రహ్మ" గజశబ్దమున కర్థము—అ గజము శిరముగాఁగలవాఁడు, ముఖముగాఁగల వాఁడు గజాననుఁడు;—

(2) సమాధిచే, దేనిని, యోగులు పొందుదురో, (గః) దేనినుండి బింబమునుండి ప్రతి బింబముగల ప్రణవాత్మక మగు జగత్తు పుట్టునో, (జః) అది "గజ"శబ్దమున కర్థము.

ఈ విధముగ గజాననుఁడు, గణపతియనగ నిర్గుణ బ్రహ్మము నకుపాసనా సౌకర్యార్థము కల్పితమైన నామమే కాని, వేరు కాదని తెలియుచున్నది.

గణపతియను శబ్దమునకు, పురాణములలో నింక ననేకార్థములున్నవి; సాధకుఁడాయర్థములను భావన చేయ వలయుననియే మహర్షుల యాశయము.

(1) మనోవాణీమయమగు నామరూపాత్మకమగు ప్రపంచమంతయు గకారస్వరూపము. నామరూపము లేనిది—"అస్తి, భాతి, ప్రియం"—సచ్చిదానందమయ మగు బ్రహ్మము ణకారస్వరూపము—వీనికి స్వామియగు పతఁడు గణేశుఁడు.

(2) అసలు గణపతి, యోగస్వరూపుఁడు—(యోగ మనగా నిచట జ్ఞానమని యర్థమును గ్రహింపవలయును) —ఈ దృష్టితోఁబరిశీలించినపుడు, గకారము సంప్రజ్ఞాత సమాధిని తెల్పును. ణకారము అసంప్రజ్ఞాత సమాధిని తెల్పును. ఈ సమాధులకు ప్రభువును, శాన్తియోగ స్వరూపుఁడును నగుదైవమె గణేశ్వరుఁడు.

(1) "మనోవాణీమయం సర్వం గకారాక్షరసంభవమ్। మనోవాణీ విహీనంచ ణకారం విద్ధిమానద। తయోఃస్వామీ గణేశోయం యోగరూపః ప్రకీర్తితః॥ తం ప్రాప్య బ్రహ్మ భూతాశ్చ, భవంతి సర్వజంతవః॥"

(2) "సంప్రజ్ఞాత సమాధిస్థో గకారః కథ్యతే బుధైః॥ అ సంప్రజ్ఞాతరూపోవై ణకారో వేదవాదిభిః॥ తయోః స్వామీ గణేశోఽయం శాన్తి యోగమయస్సదా॥

(3) గణములనగా సమూహములు—మహత్తత్వాది సమూహములన్నియును గణశబ్దమున కర్థమే; బాహ్య

ములను, అస్త్రములును గణ పస్తువులన్నియు గణ శబ్దముచే నర్థము. బ్రహ్మవాచకములగు అప్పు, ప్రాణ శబ్దములన్నియు గణశబ్దమునకర్థము. ఇట్టి గణముల కీశ్వరుడే గణేశ్వరుడు.

ఇట్టుల, "గణ" శబ్దమునకెంత లెన్నియో యర్థము లున్నవి. ఉపాసనలను చేయునపుడీ యర్థములను భావన చేయవలయును.—

III. గణేశ స్వరూపము:—గణపత్యుపనిషత్తు నందు గణేశ్వరుని స్వరూపమిట్లు వర్ణితమైనది.—ఏకదన్తం చతుర్హస్తం పాశమంకుశధారిణమ్। అభయం వరదం హస్తైర్బిభ్రాణం మూషకధ్వజం। రక్తం లంబోదరం శూర్పకర్ణకం రక్తవాససమ్। రక్త గంధానులిప్తాంగం రక్త పుష్పైస్సుపూజితమ్। భక్తానుకంపినం దేవం జగత్కారణమచ్యుతమ్। ఆవిర్భూతం చ సృష్ట్యాదౌ ప్రకృతేః పురుషాత్పరం। ఏవం ధ్యాయతి యో నిత్యం స యోగీ యోగినాం వరః ॥—

శ్రీ గణనాయకునకు ఒక దన్తము, నాలుగు హస్తము లున్నవి నాలుగు హస్తములలో, పాశము అంకుశము లును, రెండు చేతులలో నుండును. ఒక చేయి "యభయ" ముద్రను, మఱియొక చేయి "వరద" ముద్రను సూచించును. — ధ్వజము పైన మూషక ముండును;-ఎఱ్ఱని పెద్ద పొట్ట-చేటల వంటి చెవులు నుండును. ఎఱ్ఱని వస్త్రములను ధరించును. ఎఱ్ఱని గంధము శరీరమున పూయబడియుండును. ఎఱ్ఱని పుష్పములతో నర్చన చేయుచో నీ దేవునకు సంతుష్టి కలుగును.—ఈ దేవుడు, భక్తులయందనుకంపము కల వాడు.-ప్రకృతికి పురుషునకు నతీతుడు. సృష్ట్యాదియందావిర్భవించినవాడు ఇట్లు గణపతిని ధ్యానించునతడు యోగి శ్రేష్ఠుడగును.—ఈ రూప కల్పనమునకుఁగూడ నాన్తరమగు నర్థముకలదు.

ఏక దన్తము:—మాయ ఏక శబ్దమునకర్థము—ఏక శబ్దాత్మకము మాయకు సంజ్ఞయని భావము.—ఈ మాయ నుండియే ప్రపంచ సృష్టి జరిగినది.—ఈ మాయ కధిష్ఠానము, సత్తాప్రదము; సత్తారూపము మాయాచాలకమును నగునది దన్తమని తెలియవలెను.

"ఏక శబ్దాత్మికామాయా దేహరూపా విలాసినీ
దన్తస్సత్తాత్మకః ప్రోక్తః శబ్దస్తత్ర నసంశయః।
మాయాయాః ధారకోయం వై సత్తామాత్రేణ సంస్థితః
ఏక దన్తో గణేశోవై కథ్యతే వేదవాదిభిః।
నర్వ సత్తాధరంపూర్ణ మేకదన్తం గజాననమ్।
సేవధ్వం భక్తి భావేన భవిష్యతి నదా సుఖమ్"

నాలుగు చేతులు:—ప్రపంచము సృష్టి నాలుగు విధములు—వీని కల్పించని పాలకుడు వినాయకుఁ డగుటచే నాలుగు చేతులున్నవి—

"చతుర్విధం జగత్సర్వం బ్రహ్మ తత్ర తదాత్మకమ్
హస్తాశ్చత్వార ఏవం తే చతుర్భుజ నమోస్తుతే"

స్వర్గమునందు దేవతలను, భూమియందు మానవులను పాతాళమునందు రాక్షసులను నాగులను, స్థాపించుచు తత్త్వములను సంచరింపచేయును. అందుచే నితడు చతుర్భుజుడు.

స్వర్గేషు దేవతాంశ్చాయం పృథివ్యాంచ నరాంస్తథా।
అసురాన్నాగముఖ్యాంశ్చ స్థాపయిష్యతి పాలకః।
తత్వాని పాలయన్విప్ర ప్రాస్తస్మాన్నామ్నా చతుర్భుజః।
చతుర్ణాం వివిధానాంచ స్థాపకోయం ప్రకీర్తితః।

ఒక చేతిలోనున్న పాశము రాగమును, మఱియొక చేతిలో నున్న యంకుశము క్రోధమును తెల్పునని, యితర దేవతా మూర్తుల చిహ్నములకిచ్చిన వివరమునననుసరించి మనము తెలిసికొనవచ్చును. — అభయముద్రయు వరద ముద్రయు, భక్తులకాదైవమిచ్చు అభయమును, అనుగ్రహము నను రెంటికిని సూచకములైయుండును.—

వక్రతుండము—భ్రాంతిని కలుగఁజేయు మాయ వక్రమైనది. ఆ మాయను తన తుండముతో నాశనము చేయుటచే నితడు వక్రతుండుడైనాడు.—

"మాయా భ్రాన్తికరీ జస్తేర్వక్రా సంకథితామునే।
తుండేన తాం నిహన్తి చ తేనాయం వక్రతుండకః॥

ఈ విషయమున మఱియొక భావన కూడకలదు. గణేశుని స్వరూపము వక్రమైనది—అనగా తెలిసికొనుటకు వీలు లేనిది—ఇక వినాయకుడా! వక్రముగనుండు విఘ్నముల కధిపతి—అందుచే నితడు వక్రతుండుడయ్యెను.

వక్రమాత్మముఖం యస్య మస్తకం బ్రహ్మవాచకం
వక్రాఖ్యం యేన విఘ్నేశః తేనాయం వక్రతుండకః॥

మూషక వాహనము:—భక్తుల హృదయములందు దొంగవలె దాగియుండును, సుఖదుఃఖాదిద్వంద్వము లకు ప్రచాలకుఁడగును. "భోక్తారం సర్వతపసాం" అని సర్వ ఫలములకు భోక్తయయ్యును సంబంధము లేకయే దాగియుండును; ఈ భావమునే మూషకము తెల్పును.

(1) "త్వంచ్వం చరసి భక్తానాం
తేషాంహృది సమాస్థితః।
చౌరవత్త్వేన తేఽభూద్వై మూషకోవాహనం ప్రభో"
జగతి బ్రహ్మణి స్థిత్వా భోగాన్ భుంక్షే త్వయోగతః।

జగద్బ్రహ్మవిస్తేన చేష్టితం జ్ఞాయతేనచ
చౌరవత్సకర్తాత్వం తేన తే వాహనం పరం"

(2) మూషకం వాహనాఖ్యంచ
పశ్యన్తి వాహనంపరం। తేన మూషకవాహోఽయం
వేదేషుకథితోఽభవత్। ముష స్తేయే తథా ధాతుః
జ్ఞాతవ్యఃస్పృక్ స్తేయబ్రహ్మ। నామరూపాత్మకం సర్వం
తదా నర్వప్ర్పహ్మవర్తతే। అహంకారయుతాస్తంవై
నజానన్తి విమోహితాః। ఈశ్వరః సర్వభోక్తాచ
చోరవత్తత్ర సంస్థితః। సఏవ మూషకః ప్రోక్తో
మనుజానాం ప్రచాలకః॥

శూర్ప కర్ణుడు:—చేటతో చెరగనిదే బియ్యములోని చిట్టు తవుడుపోదు. చెరిగిన తరువాతనే బియ్యము పచన యోగ్యమగును. అటులే గణపత్యుపాసనము లేనిదే బ్రహ్మ సాక్షాత్కారము కలుగదు. (శూర్పమనగా చేట) శూర్పాకారమగు చెవులు భావమును సూచించును.

రజోయుక్తం యథాధాన్యం రజోహీనం కరోతిచ।
శూర్పం సర్వనరాణాంవై యోగ్యం భోజనకామ్యయా।
తథా మాయావికారేషు యుతం బ్రహ్మ న లభ్యతే।
త్యక్తోపాసనకం యస్యశూర్ప కర్ణస్య సుందరి।
శూర్పకర్ణం సమాశ్రిత్య త్యక్త్వా మలవికారకమ్।
బ్రహ్మైవనరజాతిస్థో భవేత్తేన తథా స్మృతః॥

శూర్పకర్ణునాశ్రయించినచో మాయ తొలగిపోవును. నరుడు బ్రహ్మయగును,—

సిద్ధి బుద్ధులు:— శ్రీ గణేశ్వరునకు, సిద్ధి, బుద్ధి యను నిద్దరు భార్యలు కలరు. అయిదురకములగ నుండు చిత్తవృత్తియే బుద్ధి; వాని సాహాయ్యము నన్నిటి ననుభవించును. సిద్ధియనునది సర్వవిధములగు మోహ ములఁ గలుగఁజేయును; బుద్ధియనునది బ్రహ్మజ్ఞాన మునుఁగూడఁగలుగఁ జేయును. అయిదు చిత్తవృత్తులు పోయినపుడు సాధకుడు బ్రహ్మైక్యమునందును ధర్మార్థ కామాదులను కూర్చునది సిద్ధి. ఈ రెంటికి నీశ్వరుడు గణేశ్వరుడు —కావున సిద్ధి బుద్ధుల రెంటినిచ్చువాడు గణేశ్వరుడు.—

IV. అవతారములు:—గణపత్యవతారములనంత ములుగనున్నను, ప్రధానముగ నెన్నవగిన వెనిమిది గలవు,

1. వక్రతుండుడు—సింహ వాహనుడు, మత్సరా సురుని చంపినాడు.
2. ఏక దన్తుడు—మూషకవాహనుడు, మదాసుర నిహన్త.
3. మహోదరుడు —మూషక వాహనుడు, జ్ఞాన ప్రదుడు మోహాసుర నాశకుడు.
4. గజాననుడు—మూషక వాహనుడు, సాంఖ్యు లకు సిద్ధి ప్రదుడు—లోభాసురసంహర్త.
5. లంబోదరుడు — మూషక వాహనుడు, క్రోధా సుర సంహర్త.
6. వికటుడు—మయూర వాహనుడు, కామాసుర సంహర్త.
7. విఘ్నరాజు-శేష వాహనుడు, మమాసురసంహర్త.
8. ధూమ్రవర్ణుడు —మూషకవాహనుడు, అహంతా సుర సంహర్త.—

V. యుగభేదమున నర్చనాభేదము— ముద్గల పురాణము ననుసరించి, ఒక్కొక యుగమున నొక్కొక రీతిగ గణేశునుపాసింపవలయును. కృత యుగమున సింహారూఢుడు, దశబాహువు తేజోరూపుడు, కశ్యపాత్మ జుడునగు వినాయకుని పూజింపవలెను. త్రేతా యుగము నందు, ఆరు భుజములు కలవాడు, శశివర్ణుడు, శివ పుత్రుడు మయూర వాహనుడునగు మయూరేశ గణపతి నారాధింపవలెను —ద్వాపర యుగమునందు మూష కారూఢుడు, చతుర్భుజుడు, రక్తవర్ణయు గలవాడు, వరేణ్యుని సుతుడగు గజాననుని పూజింపవలెను. కలియుగమునందు ధూమ్ర వర్ణుడును, (లేక తెలుపు) ద్విబాహువును సర్వభావజ్ఞుడునగు గణేశునర్చింపవలెను. కొలది మార్పులతో నీ విషయములనే గణేశ పురాణము క్రింది శ్లోకములో వర్ణించినది.

ధ్యాయే త్సింహగతం వినాయకమముం దిగ్బాహు
మాద్యేయుగే
త్రేతాయాంతు మయూర వాహనమముం
షడ్బాహుకం సిద్ధిదం।
ద్వాపారేతు గజాననం యుగభుజం రక్తాంగరాగం
విభుం
తుర్యేతు ద్విభుజం సితాంగరుచిరం
సర్వార్థదం సర్వదా ॥

VI. పూజా విశేషములు:—చతుర్థి తిది గణేశుని దగ్గరకు వచ్చి నన్ను "త్వదేక నిలయనుగాఁజేయుము" అని ప్రార్థించినది.—గణాధిపతి వరమిచ్చినాడు. "శుద్ధ చతుర్థినాడుపవాసముండి నన్ను పూజించి మరునాడు పారణముఁజేయువారికి చతుర్విధ పురుషార్థములనిత్తును. ఆనాడు నాతో గూడిన నిన్నెవరు పూజింపరో వారి వ్రతము లన్నియును నిష్ఫలములగును"—శుక్ల చతుర్థి దినమున మధ్యాహ్న కాలమున గణేశ వ్రతము చేయవలయును.

కృష్ణ చతుర్థిని గూడ విఘ్నగణపతి వరమిచ్చినాడు. "కృష్ణ పక్షమున చవితినాడెవరు తనను ప్రార్థనములు సల్పుచుందురో వారికి కష్టములన్నియును తొలగిపోవును. అందువలననే దీనికి సంకష్టహర చతుర్థియని పేరు వచ్చెను. ఆనాడు చంద్రోదయ కాలమున పూజ చేయుట మంచిది, ఉపవాసముండవలయును ; మఱునాడు పారణ చేయవలయును.

పుష్ప విశేషములు:—దూర్వయును గరికెలును, శమి పత్రములును, మందార పుష్పములును గణేశ్వరునకు ప్రియతమమైనవి ; తులసి పనికిరాదు. 21 సంఖ్యకును గణపతి వైభవమునకును సన్నిహిత సంబంధము గలదు ; అందువలననే దూర్వలచే నిరువదియొక పర్యాయములు పూజించు సంప్రదాయము నేటికిని కలదు.

ఇట్లు, తమ బుద్ధిబలమునకనుసరించి, సాధకులగువారు విఘ్నేశ్వరుని జపము చేయుచు నుపాసించినచో విఘ్న వినాశనమును, సర్వసిద్ధులను జ్ఞానమాలికయను ముక్తియును కలుగునని సిద్ధాంతము తెలుపుచున్నవి.

నమస్తేస్తు లంబోదరాయైకదంష్ట్రాయ
విఘ్నవినాశనే శివసుతాయ శ్రీ వరప్రద
మూర్తయే నమోనమః.

(విషయములు చాల వఱకు ముద్గల పురాణోక్త గణేశస్తోత్ర కదంబమునుండి సేకరింపబడినవి)

గణేశావతారము

అమ్ముల విశ్వనాథ భాగవతార్

1

చ॥ గణుడను వాడు భర్గు వర గర్వమునన్ కపిలార్యు దివ్యస
న్మణి గొనిపోవ నమ్ముని క్రమంబున నిన్ వినుతింప భూరిబా
హుబలను కాంతులీను వరశక్తివిగా మదిదోచి దైత్యు మా
రణ మొనరించి వెల్గిన పరాత్పర! మ్రొక్కెదనో గణాధిపా!

2

సింధూరుండనువాడు పూర్వ మమరశ్రేణిన్ వెత న్ముంప త
ద్బృంవంబెల్ల మహాభయుండవగు నిన్వేడంగ శ్రీ గౌరికా
నందంబెర్పడు నుద్భవించి తొలి విజ్ఞానాత్ముడై శంభుచే
బ్రమంపం గల్గు గజాను రాఖ్యు మన శీర్షంబున్ రహించాల్చినా
సింధూరుండును మోగజాసన నినున్ సేవింతు నస్వాంతమున్.

3


సీ॥ అతి గర్వియై యింద్రు డభినందన ప్రభు
యాగంబు మాన్ప విఘ్నాసురు దను
వాని బంపంగ నభ్యాపఘల కోర్వకా
రాజు పెక్కురు నిన్ను ప్రణుతి సలుప
పుష్పిక గర్భసంభూతుడవై చతు
ర్భుజములు గజ ముఖంబునం జెలంగి
పిదప పార్శ్వుని చేత పంపంగ బడియట
సౌరభి ముని శాప శక్తి వలన
మూషకంబైన గంధర్వు మూపునందు
నెక్కి విఘ్నాసురుని బల్మినిలను గూల్చి
యతని కోరిక విఘ్నరా జాఖ్య దనరు
భక్త పరిపాల నిన్నునే బ్రస్తుతింతు.

4

శా॥ క్రూరుండౌ త్రిపురాసురుండునుమ భర్గుండాన పెక్కేడులోం
కారంబున్ పఠియింప సంత మహదాకారంబునన్ దోచి "నా
పేరున్ విన్మ గణేశుడన్ నదము నీ వెంటన్ బ్రకాశింతు" నం
చారాకాసిని గూల జేసెన గణేశా! నిన్ను సేవించెదన్

5

నీ మహనీయ శక్తి గననేర్తు మటయ్య వినాయకా! సుర
స్తోమము బ్రహ్మ విష్ణు హర శూరులె నిన్ మును ముందు గొల్చిన
త్కామిత సిద్ధిగొందు రనగా - మము బోంట్లమ దెంత? గాననో
స్వామి! దయార్ద్ర దృష్టిన నిశంబుమముందరి జేర్చి బ్రోవవే.



శ్రీ విద్యాశంకర పదపూజిత ప్రకాశిత శృంగేరి విరూపాక్ష శ్రీ పీఠాధిపతి,

జగద్గురు శ్రీ కళ్యాణానందభారతీ మహంతాచార్యస్వామి

మఠాధిపతులు

జగద్గురు శ్రీ కల్యాణానందభారతీ స్వాములవారి జీవితచరిత్ర—ఓరుగంటి నీలకంఠ శాస్త్రి

నారాయణసమారంభాం వ్యాసశంకర మధ్యమామ్।
కల్యాణానందపర్యన్తాం వందే గురుపరంపరామ్॥

దక్షిణదేశమునఁ గావేరీతటంబునందు "వెలంగమాను" అను నొకగ్రామ మున్నది. నేఁటికాలపరిస్థితులచే ఈనాఁడు ఆగ్రామ మంత ప్రసిద్ధము కాకపోయినను చోళవంశజులు రాజ్య మేలు సమయమున అయ్యది శ్రోత్రియపుంగవులతో విరాజిల్లుచు 'వేదభూమి' యని వాసి కెక్కెను. నామ మాత్రమున రాజు దానికి ప్రభువు అయినను నిజాచారపరి పూర్ణులగు నందలి విప్రులు ఏనాడును ప్రభువును బూజ్య భావముతోఁ జూడలేదు. అయ్యది తనకు ఆశీస్సు అని రాజు తలంచువాఁడు.

ఇట్లుండగా ఒకనాడా ప్రభువు ఆ గ్రామమునందలి వైదిక గ్రామమునకు గ్రామణియు భార్గవగోత్రజుఁడును అగు పెనువజ్ఝలను నతనిఁజేరి తనకు వైదిక సంస్కార ములను జేయఁవేడగా అతండును ప్రభువు ద్విజేతరుం డగుటగాంచి యద్దానికి ఇయ్యకొనక అట్టి జనపదంబున నున్నచో ఏకీడు మూడునో యని సాటి వంశంబులతోఁ గూడ సాగ్నిహోత్రుడై క్రమముగ గోదావరీమండలము చేరెను. అప్పుడు ఆతనిని వెలంగమానునుండి పదమూడు గోత్రములవారు సాగ్నులై అనుసరించిరి. వారల నందఱను గని ఆపిటి రాజగు వత్సవాయి వంశస్థుఁడు వారి చరణనిధానముచే దన్ను ధన్యునిగాఁ దలచుకొనుచు ఆ బృందమునకుఁ బ్రధానుఁడగు పెనువజ్ఝలుగారిని వేఁడి తన రాజ్యమున వారల నెట్టైన నిలుపఁదలచినట్లును దాను వారలకొక యగ్రహారమును నెలకొల్పఁ దలఁచినట్లును విన్నవించి ర్యాలి యనునొక గ్రామమున నంతయు నేర్పఱ చెనేకాని అయ్యది సదాచార సంపన్నము కాకపోయెను. అంత గౌశికా తీరమునందలి యొక ప్రదేశమున నూతన ముగ నొక యగ్రహారమును నిర్మించి యందు బ్రాహ్మణు లకు వలయు సాధనంబుల నేర్పఱచెను. నాఁటినుండియు అయ్యది "పేరూరు" (పెరియఊరు) నాఁబరగుచుండెను. వైదిక శిరోమణులగు దాక్షిణాత్య ద్రావిడులకు ఆంధ్రదేశ మున నయ్యదియే ప్రథమ ప్రభవమగుటచే నేఁడు అచ్చ టచ్చటఁ జెదరియున్న ద్రవిడుల కందఱకు నదియే మూలాధారమై యొప్పెను.

అట్టి పేరూరు గ్రామమునకు నిధానంబగు పెనువజ్ఝలు గారికి సాంగోపాంగముగ వేదము నధ్యయనము చేసిన యైదుగురు పుత్రులు శంకరునికి బంచముఖములట్లు వెలయుచుండిరి. వారిలో జ్యేష్ఠపుత్రుని వంశమునందలి వాఁడగు లక్ష్మణశాస్త్రి యను నాతడు తీర్థయాత్రాభిలాషతోఁ దూర్పుదేశమునకు రాఁగా అచటి పండితు లాతని సద్యశ మును అంతకుమున్నె ఎఱింగిన వారగుటచే ఆతని సర్వ విధముల నాదరించి క్రమముగా విజయనగర భూపాలు నితోఁ బరిచయము గావించిరి. రాజాతని వైదుష్యమును లెస్సగా గ్రహించి ఆతని నెట్లైనఁ దన యాస్థానమున నిలుప రింపఁగోరి ఆతనికి బవిత్రంబగు గోస్తనీ సాగరసంగమ ప్రదే శంబునఁ గల సంగమవలస-(నంగివలస) అను గ్రామ మును నెలవుగాఁజేసి జపయాత్రకు దగువసతులను సమ గ్రముగ నొసఁగెను. నాఁడుమొదలు వారి కుటుంబము అచటనే నిలిచిపోయెను. ఆతని పుత్రుఁడగు వీరేశ్వర శాస్త్రియుఁ బౌత్రుఁడగు లక్ష్మణశాస్త్రియుఁ దమ పూర్వుల వలెనే సక్రమముగ వేదశాస్త్రములను అధ్యయనముగావించి ఆస్థానవిద్వత్స్థానంబులను అలంకరించిరి. లక్ష్మణశాస్త్రి తనయుఁడగు వీరేశ్వరశాస్త్రి దాను వేదాభ్యాసముగావించియు వర్తకమునందు అభిరుచిగలవాఁడై సమీపమునందలి భీమునిపట్టణమను సాగరతీరమున వర్తకంబున కను కూలంబులగు గృహంబులను నిర్మించి వర్తకమును నడుపుచుండెను. ఆతని పుత్రుఁడగు లక్ష్మణశాస్త్రియు ఆపారమగు సముద్ర వ్యాపారమును నిర్వహించుటకు ఎక్కువకాలము భీమునిపట్టణముననే గడుపవలసి వచ్చు చుండెను. ఆయన పుత్రులగు సోమయాజి, వీరేశ్వరశాస్త్రి, సర్వేశ్వరశాస్త్రి, అరుణాచలశాస్త్రి అను నల్వురిలో వీరేశ్వర శాస్త్రి మహామేధావియై గ్రామమునందలి వ్యవహారనిర్ణయ మునకుఁ దానే సమర్థుఁ డనిపించుకొని వైదిక లౌకికము లందుఁ బెద్దపేరు మోసెను. ఈతని సమయముననే వీరి వంశమునఁ గామేశ్వరి ఇష్టదేవతయై వెలసెను. కావుననే తనకుఁ గల్గిన పుత్రుల కిర్వురకును 'కామేశ్వరశాస్త్రి' యనియే యభిధానమును గావించి భేదమునకు మాత్రము 'చిన్న' 'పెద్ద' యను నుపపదంబులతో వ్యవహరింప దొడఁగెను.

ఇది యిట్లుండఁ బేరూరనున్న చాలమంది ద్రవిడులు రాజాస్థానములందు గౌరవములనందుచుఁ గ్రమముగాఁ దూర్పుదేశమున వ్యాపించి అగ్రహారముల సంపాదించి గౌరవపాత్రులగుచు అందే నివసించుచుండిరి. అట్టివారి సంఘ మిప్పటికిని 'పేరూరు ద్రవిడ' పదముచేఁ బేర్కొనఁబడుచుండును. అట్లు తూర్పుదిశకువచ్చి విజయ

నగరాస్థాన ప్రభువులచే సమ్మానింపఁబడిన పండితము లలో విజయనగర సమీపగ్రామ మగు నేకతాళాగ్రహారము సంపలి (ఒంపత్తాడ అగ్రహారము) యత్రిగోత్రజులగు 'తాతా'వారి వంశమొక్కటి గలదు. ఇందు వేదమూర్తులు నాఁడపటు సూర్యనారాయణావధానిగారు ఛాత్రతతికి ఆమ్నాయాధ్యయనము గావించుచుఁ జుట్టుప్రక్కలకెల్ల పేటలెరి యామ్నాయవేత్తయని కీర్తిపొందెను. ఇట్టి వేద పురుషునకుఁ జంద్ర సూర్యరూపమగు పరమేశ్వరుని నేత్రద్వయముపలె అమ్నాయపారగులగు నప్పావధాని గారును తమ కూలంకష సకలశాస్త్రపాండిత్యప్రతిభచే జిజ్ఞాసుహృదయాధిరూఢతమిస్రమును అపనయించుచుఁ దమ విద్యావంశపాదప సుమగంధము భారతదేశము నందంతటను వ్యాపింప నొకకడ విద్యామూర్తియు వేఱొక డక వ్యవహారమూర్తియు నగుచు వెలుఁగొందు వైయా కరణసార్వభౌమ, కళాప్రపూర్ణ, మహామహోపాధ్యాయ, సుబ్బరాయశాస్త్రిగారును ఉదయించిరి. శ్రీ భూదేవులవలె నొప్పు నన్నపూర్ణా పార్వతీదేవులు వీరి తోఁబుట్టువులు.

పైఁ జెప్పఁబడిన వీరేశ్వరశాస్త్రిగారు తమ కామేశ్వరు లకు ఉపనయనము మాత్రము గావించి పసితనముననె కాలగతి నొందుటచే వారిద్దఱును విజయనగరమున దమ మేనమామ యింటఁ బెరిగిరి. క్రమముగా పెదకామేశ్వర శాస్త్రిగారు వైద్యమునునేర్చి భిషగ్వరులై తమ స్వగ్రామ మగు బమునిపట్టణమునకు వెడలిపోయిరి. ద్వితీయులగు చినకామేశ్వరశాస్త్రిగారికి మేనమామ తగు సంబంధమును జూడఁదలఁచి ఏకతాళాగ్రహారమునఁగల సూర్యనారాయ ణావధానిగారి ద్వితీయపుత్రికయగు సౌభాగ్యవతి పార్వతీ దేవి అనుకూలయగు కన్యకయని ఆమె నిచ్చి వివాహ మొనర్చిరి. చినకామేశ్వరశాస్త్రిగారును 'మెట్రిక్యులేషను' పరీక్షయందు ఉత్తీర్ణులై విశాఖపట్టణ మండలమునందలి చోడవరమను గ్రామమున మాధ్యమిక పాఠశాలకుఁ బ్రధానో పాధ్యాయులుగాఁ బ్రవేశించిరి.

కొంతకాలమునకుఁ బార్వతీకామేశ్వరుల గర్భమునఁ గామేశ్వరముఖాలోకకల్పిత శ్రీ గణేశునివలెఁ గారణజన్ము లగు శ్రీ జగద్గురువులు చిత్రభానువత్సర వైశాఖ శుద్ధాష్టమీ జయవాసరంబు నుదయంబున మిధునలగ్నమునందుఁ బుష్యమీ నక్షత్రమున ఏకతాళాగ్రహారమునఁ దమ మాతా మహ గృహంబున అవతరించిరి.

అప్పటి గ్రహకూటమిట్లున్నది :—అశ్విని చతుర్థమున రవి ; పుష్యమితృతీయమునఁ జంద్రుఁడు ; పునర్వసు చతుర్థమునఁ గుజుఁడు ; అశ్విని తృతీయమున బుధుఁడు ; రోహిణి ప్రథమమున గురువు ; కృత్తిక ద్వితీయమున శుక్రుఁడు ; భరణి ద్వితీయమున శని, అనూరాధ తృతీయ మున రాహువు ; రోహిణీ ప్రథమమునఁ గేతువు, జనన కాల మహాదశాశేషము 7 సం॥ 6 మా॥ 29 దిన ములు. పుట్టుకతోడనే తేజస్వియగు పుత్రునిఁజూచి జననీజనకులు సుహృద్బంధువర్గమును అపారమగు ముదమునొందిరి. బిడ్డనికి యథావిధి సంస్కారములఁగావించి తమ యిష్ట దైవంబగు కామేశ్వరీదేవిఁగొల్చు ఆ పవిత్రాఖ్యచేతనే కామేశ్వరశర్మయని పిలువఁబొచ్చిరి. తమకు ఇద్దఱు పుత్రికలతోపాటు ఒక్కరుడె బిడ్డండు కలుగుటంజేసి తల్లి దండ్రులల్లారుముద్దుగా బాలునిఁ బెంచుచుండిరి. కుమా రునికి ఐదవయేఁడు రాఁగానే తండ్రియే తనయొద్ద అక్షరా భ్యాసముగావించి క్రమముగా సంస్కృతాంధ్రభాషలను ఉర్దూభాషనుగూడఁ జెప్పఁదొడఁగెను. బాలుఁడు పాఠశాల యందుఁ బ్రవేశించి తోడబాలురకన్న మిన్న యనిపించు కొనుచుండెను. బడినుండి రాఁగానే జనకునియొద్ద నీతిని, ధర్మమును, మతమును బోధించు ననేక కథలను శ్రద్ధతో వినుచుండెను. పూర్వవాసనాబలము ఎట్టిదోకాని అందు శంకరచరితమన్న బాలుఁడమితోత్సాహముగని పరవశుఁ డగుచుండెను వేదాధ్యయనమునఁ దనకు అతి వేలంబగు నుత్సాహమున్నను పితృనియోగానుసారియై తాను ఎట్లో ఆంగ్లమునే చదువవలసివచ్చెను. కాని యేసెని విశ్రాన్తి దినములు వచ్చినచో అందుఁ బ్రత్యేకముగ మాతామహ గృహంబునకువచ్చి అటసామాన్యమగు వేదభాగములను జదువుచుఁ గ్రమముగా అవ్వానిని సేకరించెను.

నాఁటి ద్రావిడశాఖా మర్యాదననుసరించి బాలునికి వివాహవయస్సు దాఁటిపోవుచున్నదే యని బంధువర్గము త్వరసేయఁ జినకామేశ్వరశాస్త్రిగారు తమ ముద్దుబిడ్డనికి విజయవత్సర మాఘ బహుళవిదియా సోమవాసరంబునఁ దమ బంధువులలో నొక శ్రోత్రియకుటుంబమునకుఁ జెందిన యొక కన్యనిచ్చి శుభముహూర్తంబున ఏకతాళా గ్రహారముననే వివాహమును గావించిరి.

కాలగతి ననుసరించి జరుగుపనులకుఁగూడఁ గార్య కారణభావము కల్పించుట లోకసహజమైయున్నది. వివాహమునాటి పంచమదివసముననే పార్వతీదేవి కైలాస గిరికేగెను. ఇట్టి ఘోరవిపత్తు తటస్థించుటచే బంధు మిత్రాదులు చకితులైరి. ఇఁక నేమున్నది? వీతిహోత్రు నికి ఆజ్యాహుతి అయినది. ముక్కుపచ్చ లారని అపసి బాలకుని అదృశ్యమంతయు ఒక్కసారి భయాశ్చర్య సంభ్రాన్తునిగాఁజేసినది. బాల్యమునుండియు ప్రపంచతత్త్వ విచారపరుఁడగు మన కామేశ్వరునకు ఆనాఁటి దృశ్యము అస్థిగతమై హృద్గతభావములకు మఱింత దోహదము నిచ్చెను. అదిమొదలు ఆతఁడు పరవేదన్యాసహిష్ణులై ఒరులు శిరోవేదనను అనుభవించుచున్నను జూడఁజాలక

తొలఁగిపోవుచుండెను. క్రమముగా ఇట్టి సంఘటనముచే నిరంతర తత్త్వవిచారము హెచ్చి ఆతనికి గార్హస్థ్యమందు నిస్పృహభావమే యేర్పడఁజొచ్చెను.

ఇట్టి విషమపరిస్థితులలో జనకుఁడు దమ్ము భీముని పట్టణములోనే పెదతండ్రిగారియొద్ద నుంచుటచే మన కామేశ్వరులు అటనే నాల్గువత్సరంబులుండి ప్రారంభ విద్యయందుఁ గృతార్థులైరి. అట్టిసమయముననే భీముని పట్టణమునఁ బెదకామేశ్వరశాస్త్రిగారు పేరుమోసిన వైద్యు లగుటచే వారియింట ఒకమూల ఔషధనిర్మాణము, వేఱొక చోట రోగనిదానచర్చయు జరుగుచుండ మేధావులగు మన బాలకామేశ్వరులు ఔషధనిర్మాణమునను దద్వినియోగము నను రోగనిదానమునను మంచి ప్రావీణ్యము సంపా దించిరి.

ఆనాఁడు భీమునిపట్టణమునందుఁ గ్రీస్తుమతబోధకులు సనాతనమతమును దూషించుచుండుటచే అద్దానిని సహింపక వారి బైబిలునందలి యసంగతములను విమ ర్శింపనెంచి చిన్నతనముననే వారు బైబిలు చదువ నారంభించిరి.

అనన్తరము 1896 వ అంకు భీమునిపట్టణముననే యుండి అచటి చదువు పూర్తిచేసి ప్రారంభించిన యాంగ్ల విద్యను బూర్తిసేయుటకు సమీపమునఁగల విజయనగర మునకు వారు వెడలఁదలఁచిరి. అదియుఁగాక తన మనమునందెన్నియో దినములనుండి చదువ నుత్సాహ పడు వేదవేదాంగములన్నియు అటఁ బ్రచారములోఁగలవని వారికి బాగుగాఁ దెలియును. కావున భీమునిపట్టణము నుండి విజయనగరముఁ దమ పెదతల్లిగారింటికిఁజని 1897-వ వత్సరమున హైస్కూలు తరగతియందుఁ బ్రవేశించిరి.

తీవ్రమగు బాలకామేశ్వరుల విద్యాసంపాదనాభినివేశ మును అనాటి విజయనగర పరిస్థితులు మఱింత ఉత్తే జింపఁజేసినవి. నగరమును ఏలు రాజు సకల వైదికధర్మ తత్పరుఁడును సకలకలాతత్త్వజ్ఞుఁడును రసజ్ఞ సార్వ భౌముఁడును పండితాభిమానియునగు నానందగజపతీం ద్రుఁడు. పురమునందుఁగల రెండుమూడు పేటలు కేవ లము సకలవిద్యలయందు దిగ్దంతులగు ద్రవిడశిరో మణులచేతను దక్కుంగల విద్వద్వితానముతోడను అలం కరింపఁబడినవి.

ఇట్టి మహోత్కృష్టసమయాన నిశితబుద్ధి విభవముతో ఒప్పు మన కామేశ్వరులు ఉత్సాహసంపత్సమేతులై విజయ నగరమునకు విద్యాసంజిఘృక్షచే ఏతెంచిరని నుడివితిని గదా! పైని బేర్కొనఁబడిన విద్యానగర వైభవమునకు అంతకును ద్రవిడభూసురులే కారణభూతులగుటచేతను, అచ్చారు తమకు అత్యంతసన్నిహిత బంధువులు అగుట చేతను, సుముహూర్తమున ఆయాయి వేదభాగంబులను శాస్త్రంబులను వారియొద్దఁ బ్రారంభముసేసిరి. శాస్త్ర పాఠముతోడఁ బ్రపంచతత్త్వ విమర్శనము నుగ్గాపాఁ జేయు చుండుటచేఁ గ్రమముగా సంసారవిషయములందు హేయభావ మేర్పడఁజొచ్చెను మిత్రసంఘముతో నెంత పకారులు చేసినను సరియగు సమయమునందుఁ దమ యాత్మతత్త్వవిచారమునకు నిత్యకర్మానుష్ఠానమునకును హాజరు కావలసినదే!

ఇట్లు కృత్యంబులను యథావిధి నడుపుకొనుచుఁ గ్రమ ముగా 1901-వ సంవత్సరమున 'మెట్రిక్యులేషన్' పరీక్ష కాగానే పొంగిపొరలు వైరాగ్యసంపదతోఁగూడి సంన్యాస గ్రహణోత్సాహమున వారణాసిపురంబునకు వెడలిపోయిరి. కాని అచటిమస్కరుల కుహనామాత్ర పరత్వమును బిక్షా కదంబక గవేషణంబును గాంచినంతనే, భాగీరథీస్నాన విశ్వేశ్వర దర్శన ప్రభావముచేతను గాఁబోలు తనకు విద్యావైభవము చాలదని తోఁచి యిట్టిసమయమున సంన్యా సము తీసికొనఁదగదని ఆ ప్రయత్నమునుండి అప్పుడు విరమించి విద్యార్జనమునకుఁ దమ నికేతనమే సర్వవిధ ముల ననుకూలమైనదని యెంచి విజయనగరము రాఁగానే తమ 'మెట్రిక్యులేషన్' పరీక్ష సఫలమైనట్లు సుహృద్వర్గము తెలిపెను.

విశ్రాంతి దినములు తీరినవెంటనే F. A. (ఎఫ్. ఎ.) తరగతియందుఁ బ్రవేశించి నగరమున గొప్ప యుపాస కులుగాఁ బేరెన్నికగన్న రాణి మహగ్ని చిన్నసింహచయ నులవారి నాశ్రయించి యొక మంత్రదీక్షఁ బొందిరి. అయ్యదియే మన బాలకామేశ్వరులకు ఉపాసనమునందుఁ బ్రథమప్రవేశము. క్రమముగా B. A. (బి. ఎ.) తరగతికి వచ్చునరికి శ్రీ విద్యోపాసనావిషయములను గురువులనుండి గ్రహించుచుఁ బూర్వమునే యారంభించిన యుపనిషత్తు లను సేకరించి వేదాన్తగ్రంథములను జదువనెంచిరి. అందుఁబొలుత గీతను సవిమర్శంబుగఁ జదివి ఆకాల మున నూతనప్రతిష్ఠితంబగు రాజమహేంద్రవర హిందూ సమాజగీతాపరీక్షలో వారు ప్రథములుగా ఉత్తీర్ణులై ప్రథమ పారితోషికమును బొందిరి. అప్పుడు వారు సమా ధానపత్రములపై వ్రాసిన సమాధానములు ఎంతయో నవి మర్శంబుగను సాధారణ పురుషబుద్ధులకు అగోచరం బులుగను స్వతంత్రభావోపేతములుగను ఉన్నవని పరీ క్షాధికారులవలనఁ గ్రమముగాఁ దెలిసినది. ఇట్లు దాము బహుమతులను బడయుటయేగాక కోరిన తోడిఛాత్రులకెల్ల గీతల నుపదేశించుచు వారలను అపరీక్షకుఁ బంపుచు నెందఱకో పారితోషికముల నిప్పించిరి. ఈవిధమున

ఒకప్పుడు ఇతరులకు గీతలను ఉపదేశించుచును, గలాశాలయందలి పాఠములను వేఱొకప్పుడు చదువుకొనుచును ఉదయముననే ఉపనిషత్తులను అధ్యయనముగావించుచునే యవకాశము లభించినపుడెల్ల తమ మాతులసన్నిధిని ఉపనిషత్సూత్రభాష్యంబులను శాంతిచేసిరి. ఇట్లే జ్యోతిర్విద్యను గావ్యనాటకాదులను ఆయా పండితులయొద్దఁ జదువుచుండిరి

మతవిషయమునఁ జూచినచో అది మిక్కిలి గడ్డుకాలము. అందునను విజయనగరము సకల కళలకు ఆకరమగుటచే అందఱును దమదమ మతములను అచటఁ బ్రతిష్ఠింపఁజేసి ఎక్కువ ప్రతిష్ఠను బొందఁ గోరుచుండిరి. కావుననే బ్రహ్మసమాజ ప్రబోధములను, దయానందుని యార్యసమాజ విజ్ఞానములను, అన్నీభిశాంతమ్మ దివ్యజ్ఞాన విఖ్యాతియు అట నెలగొల్పుట కెంపటెందఱో ఎన్నియో ఉపన్యాసంబుల నొనంగుచుండెడివారు. అట్టితఱి బాలకామేశ్వరులు వారలకుఁ బ్రతివాదిగ ఉపన్యాస వేదికలపై సాక్షాత్కరించి అవ్వారి మతములను యుక్తియుక్తముగ ఖండించి వైదికమత ప్రాశస్త్యమును నిలుపఁబెట్టుచుండిరి. ఇట్టి సంఘటనమువలనఁ గ్రమముగా ఆయా మతబోధకులు విజయనగరమునకు రావెఱచుచుండిరి. ఇట్లు ఒకవైపు మతవిషయమున మిగుల సేవ చేయుచున్నను దమ తరగతి యందుఁ దమ 'గ్రూపు' అగు రసాయన శాస్త్రమునఁ బరిశోధనముల నన్నింటిని సక్రమముగఁ జేయుచు ఉపాధ్యాయులచే మెప్పుపడుచు 1905 సంవత్సరమున బి.ఏ పరీక్షయందు ఉత్తీర్ణులైరి. తమ వెంటఁ దిరుగు చాత్రావళికిని మిత్రబృందమునకుఁగూడ దమ గుడు సన్నిదినే ఏదియో యొక మంత్రమును జెప్పించుచు ఉపాసనాశక్తి గల్గించుచుండుటచే ఉపాసనమునందు బాలకామేశ్వరుల కుండు శ్రద్ధ గని శ్రీచయనులుగారు వారికిఁ బ్రతి దినమునను రాత్రియందును మంత్రశాస్త్ర రహస్యంబుల నుపదేశించుచుఁ బూర్ణదీక్షితులగాఁ జేసిరి. దానఁ దమకుఁ గొంతతురీయాశ్రమాధికారము కల్గినదని లోలోన సంతసించి బి.ఏ పరీక్షయం దుత్తీర్ణులైన వెంటనే తమ బంధువుల ప్రోత్సాహమున అయూరనే ఒక ఉపాధ్యాయ పదవిన ధిష్ఠించిరి. కాని భృతకాధ్యాపకత్వమునకు మిక్కిలి వగ నొందుచుఁ దమ మనోరథ సిద్ధికి అనువగు సమయము కొఱకు వేచుచుండిరి.

ఇది యిట్లుండ మహాగ్ని చిన్నృసింహమూర్తులు తమ ధర్మపత్నీ వియోగముచే అతివేలంబగు వైరాగ్య సంపద నొంది సచ్చిదానంద భారతులకడ యథావిధి సంన్యాసమును గ్రహియించి బోధానంద భారతులు నా నొప్పుచుఁ గ్రమముగా క్రీ. శ. 1906 సంవత్సరమున శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీపీఠమునకు అధిపతులైరి. పరిస్థితులు తమకు అనుకూలములుగా నున్నవని సంతసించి బాలకామేశ్వరులు 14-8-1907 దివసంబున దమ కోరికను శీఘ్రకాలమున నెరవేర్చుకొనుటకు విజయనగరము నుండి అప్పటికిఁ బీఠము విజయముచేసియున్న గోదావరి మండలాంతర్గతంబగు అమలాపురమునకు ఏగిరి. ప్రియాతిథివాసి యిట్లు హఠాత్తుగా వచ్చుట శ్రీ బోధానంద భారతీంద్రులను జకితులనుగాఁ జేసెను. ఆనాఁటి రేయి ఏకాంతముగా బాలకామేశ్వరులు గురువులకడఁజేరి తమ హృదయమును వారికి విప్పిచెప్పిరి కాని బోధానందులు అప్పటికేమియు మాఱుపలుకక రాత్రి అతిక్రమించుచుండుటచే శిష్యునిఁ బరుండఁబంపిరి.

కొద్ది దినములనుండి బోధానందులు వ్యాధిపీడితులైయుండిరి. మూడవదినము మఱింత తీవ్రరూపము దాల్చెను. తమ జాతకానుసారముగ అవ్యాధి మారక సమయమగుటచే వారు అందులకు సన్నద్ధులై మధ్యాహ్నము మూడుగంటలకు గ్రామమునందలి యున్నతోద్యోగుల రావించి మరణశాసనము నొకదానిని వ్రాయించిరి. తమ యనంతరము పీఠాధిపత్యము వహింపగల వారెవ్వరని వారలడుగఁ బార్శ్వవర్తులగు మన బాలకామేశ్వరులను వారు చూపిరి. దాన వారలందఱు నివ్వెఱపోఁగాఁ గని భారతీంద్రులు మీ పరిషదనుజ్ఞ అయిననేకాని మేమీతనికి సంన్యాసమీఁ దలంపలేదు. మా యనంతరము గురువు లెవ్వరను విషయమును నిర్ణయింపవలయు బాధ్యత మీదే యగుటచే ఈతని యధికారము మీరు పరీక్షింపవలయునని నుడివిరి. వెంటనే యా నిండు సభలోని ప్రధానులగు నున్నతోద్యోగులందఱు వివిధంబులగు ప్రశ్నంబులఁ గురుపింపఁగా బాలకామేశ్వరు లద్దానిపై రెండు గంటలు దీర్ఘోపన్యాసముగావించి వారి సందేహములను బాపిరి. దానితో వారలందఱు బాలకామేశ్వరుల జ్ఞానమున కచ్చెరువునొంది వారి యోగ్యతను జగద్గురువులకు నివేదించి బాలకామేశ్వరులఁ బ్రశంసించుచుఁ దమతమ నెలవులకేగిరి.

మఱునటి దినమున సమీపమునందలి పేరూరున కీవార్త తెలుపనందలి వైదికబృంద మంతయు వచ్చెను. ప్లవంగ శ్రావణ శుద్ధ చతుర్దశీ గురువాసరంబున (22-8-1908) యథాశాస్త్రంబుగఁ బారివ్రాజ్యంబును స్వీకరించి మన బాలకామేశ్వరులు కల్యాణానందభారతి యను పవిత్రతమంబగు నభిధానంబుతోఁ దృతీయంబగు జన్మంబు నందిరి.

బోధానంద భారతీంద్రుల యారోగ్యముకూడ సరియగు త్రోవఁబడుచుండెను. అంతఁ జాతుర్మాస్య దీక్ష భాద్రపద

పౌర్ణమినాఁటికి బూర్తికాఁగా బీఠముతోఁగూడ వారు నవరాత్రములకుఁ బేరూరు విజయంచేసిరి. నవరాత్రానంతరము బాలభారతీంద్రులు తామింకను శాస్త్రవిషయ జిజ్ఞాసువులై యుండుటచేతను పేరూరునందు సకల శాస్త్రంబులందును, శ్రౌతస్మార్త విషయంబులందును, జగమెఱిఁగిన పండితులుండుటచేతను పేరూరి విద్వద్బృందముయొక్క సప్రశ్రయంబగు ప్రార్థనపై నటనిలువ గురువులఁ గోర వారద్దాని కంగీకరించిరి. అంతఁ దామున్నంతకాలమును ఆ యూరి నుండు జమిందారులగు జిల్లెళ్ళ భానోజీరావుగారు తమ గృహముననే శ్రీవారిని బిక్షసేయ వేఁడఁగా నందులకు ఇయ్యకొనిరి.

ఇట్లు 1907 సంవత్సరము మొదలు 1919 వ సంవత్సరము వఱకు మధ్య మధ్య నెటకేని స్వల్పకాలము విజయయాత్ర చేసినను బ్రధానముగాఁ బేరూరనే నివసించి సకల శాస్త్రసారంబులను బాలభారతీంద్రులు చూఱగొనిరి. భారతీంద్రుల ప్రతిభావైభవము ఉపన్యాసాదులందుఁ గనివిని యుండుటచేఁ గొందఱు విద్యారతులు తమతమ గ్రామములయందు నివసింప వేడుటచే శ్రీవారు 1919, 20, 21, 22, 23 సంవత్సరముల యందు బెజవాడ, గుంటూరు, తెనాలి, బాపట్ల ప్రభృతి స్థానములయందే పర్యటనము చేయవలసివచ్చెను.

ఒకనాడు గుంటూరుపురమున ఛాత్రగణమునకు వేదాన్తోపదేశముచేయు సమయమున హఠాత్తుగా బోధానంద భారతీంద్రులు అటకు విజయముచేసి సమర్థుఁడగు కుమారుఁడు ఉండగా గురువు రాజ్యభారము వహింపవలను పడదనుచు మేము వృద్ధులమగుటచే ఈ భారమింక వహియింపలేమని రుధిరోద్గారి మార్గశీర్షశుద్ధ పూర్ణిమయందు (23-12-1923) శుభముహూర్తమున శ్రోత్రియ సందోహములు, రాజకీయోన్నతోద్యోగి సమవాయము న్యాయవాది కదంబకము తక్కుఁగల చాతుర్వర్ణ్య బృందమును సంపూర్ణ చేతోమోదము నొందుచుండ శ్రీ కల్యాణానందభారతులను, వ్యాఖ్యాన సింహాసనము జగద్గురు పీఠంబునునగు శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీ పీఠంబునఁ బట్టాభిషిక్తులుగా నొనర్చి చతుర్వర్ణ చక్ర మహోదయకరంబగు శ్రీ విద్యారణ్య భారతీంద్ర ప్రతిష్ఠిత శ్రీ చక్రరాజము నొసగిఁ ధర్మరాజ్య పరిపాలనాధికారులుగ నొనర్చిరి నాఁటినుండి కుమార భారతీంద్రులు ఆవిష్కృత జగద్గురువులైరి.

వైదిక సామ్రాజ్యమునకు సంకటసమయము సమీపింపఁ బెచ్చుపెరిగిన మచ్చరంబుతోడ ద్వైత విశిష్టాద్వైత మతంబులు ఈ యౌపనిషదంబగు నద్వైతంబును దూఱ నారంభించినవి. ద్వైతాది పీఠస్థుల మాట కాలవశమునఁ జలామణి యగుటచేతను బ్రతిఘటింప నిల్వఁగల సాహసాదికము పీఠాధిపతులకు లేకపోవుటచేతను, ఇంతమాత్రముననే మేరుమహీధర స్థిరంబగు నద్వైతంబునకు ఏమి ఛిన్నంబైనదను విపశ్చిదుపేక్షాభావముచేతను ఆ యవైదిక వాదములు వృద్ధిపొందినవి.

అట్టి సమయాన భారతీంద్రులు పీఠము నొక పరిచిత దేశమున స్థాపించి తాము క్రమముగా భారతదేశమున దిగ్విజయయాత్ర సేయనెంచిరి. కావున బీఠమునకు నింత వరకుఁ బరిచితంబులగు గోదావరీ విశాఖపట్టణ మండలములలో నెందైనను బీఠమును స్థాపింపఁదలఁచిరి. కాని ఆనాఁడు గుంటూరు శిష్యస్తోమమునందుఁ బ్రధానులగు శ్రీ పొన్నాడ రామకోటి సాగర్వాలా రుస్తుంసింగుగారలు ఎట్లైన శ్రీ పీఠమును గుంటూరునందే యుంచి ఆ కీర్తి గుంటూరుకే రావింపవలయునని వేఁడుచు అద్దానికి అనుకూలంబులగు నివేశనంబుల నేర్పఱచిరి. జగద్గురువులును దాన గుంటూరినే వైదిక సామ్రాజ్యకేంద్రస్థానముగ నేర్పరచి వ్యవహరింప గడంగిరి.

శ్రీవారి ధర్మప్రబోధములచేతను బీఠచరిత ప్రఖ్యాపనముచేతను శిష్యకోటికి దాని చరితము వెల్లడియగుటచే బీఠప్రతిష్ఠకు అనువగు పరిస్థితులేర్పడినవని తలఁచి తగు సౌధముల నిర్మింపఁజేయుటకు గుంటూరువచ్చి తొలుత 10-5-32 తేదినాడు విద్యాశంకర తీర్థరాజ ప్రతిష్ఠగావించి 12-5-32 తేదీకి సరియగు అంగీరస వత్సర వైశాఖ శుద్ధ సప్తమీ గురువాసరంబున ఉదయము 9-8 గంటలకు మిథునలగ్నమున లోకకల్యాణ ప్రదాయినియగు శ్రీ మహాకామేశ్వర్యంబా రాజరాజేశ్వరీ ప్రతాపభారతీ పరాభట్టారికను వైదికాగమోక్త విధానంబున మహావైభవముతోఁ బ్రతిష్ఠ గావించిరి.

అంత గుంటూరు పురములోని శ్రోత్రియపుంగవులగు కొందఱు న్యాయవాదులేతెంచి ప్రస్థానత్రయమును దమ సన్నిధిని బరించి తరింపవలయునని వేఁడఁగా దాము సర్వవిధముల దాని కంగీకరించి 5-7-32 తేదీకి సరియగు అంగీరస వత్సరాషాఢ శుద్ధ ద్వితీయా జయవాసరమున నుదయము 6-30 గంటల వేళయందు సుమారు నలువదియేఁబదిమంది వివేకులగు శిష్యబృందమునకుఁ బ్రస్థానత్రయమును దైత్తిరీయభాష్యముతోఁ బ్రారంభించి క్రమముగా ఐతరేయ ముండకములను 28-9-32 నాఁటికి శాన్తిచేసిరి.

ఇంతలోఁ దాము సంకల్పించిన భవననిర్మాణము సంపూర్ణమగుచు వెంటనే యద్దానికి శ్రీ సదనమను నాఖ్య గావించి 30-9-32 తేదీకి సరియగు భాద్రపద బహుళామావాస్యా భృగువాసరముననందు బ్రవేశము గావించిరి.

అనంతరము మఱల శ్రీసపసమునఁగల విశాలమగు సంతర్భాగమున మామూలు శిష్యవర్గమునకు ఛాందోగ్యోప నిషత్ప్రవచనమును 2-10-32 తేది యందుఁజేయ మొద లిడి క్రమముగా అద్దానిని గూడ ముగించిరి.

పైని చెప్పఁబడిన యుపనిషద్భాష్యంబుల శాన్తిగావిం చిన యనంతరము 24-2-32 తేదియందు శాంకరశారీరక మీమాంసా భాష్యరాజంబును యథావిధి నారంభించిరి.

ఇట్లు 5-7-32 తేదియందు ఏముహూర్తంబున నెంత శిష్యబృందముతోఁ బ్రస్థానత్రయ ప్రవచనమును శ్రీవారు ప్రారంభించిరో ప్రతిదినమును ఆవేళకే అంతటి శిష్య బృందముతోడనే అవిచ్ఛిన్నంబుగ మహావైభవంబుతోఁ బ్రవచనంబును గావించుచు 29-9-34 తేది నాఁటికిఁ బ్రస్థానత్రయశాన్తి సమగ్రముగ నొనర్చిరి. అంత తమ సన్నిధానమున ఆద్యన్తము సక్రమముగ అధ్యయనమును జేసిన ఛాత్రతతి విజ్ఞానమునకు మెచ్చి యొక్క సభను గావించి అందువారలకు 'వేదాన్తపారీణ' యను నొక బిరుద మును అనుగ్రహించిరి.

గుంటూర నిట్లు శ్రీవారిచే ఆనితరసాధారణముగా సర్వ విధముల ధర్మబోధ చేయఁబడుటవలన అచట సనాతన ధర్మాసక్తులు చాలమంది వెలసిరి. కావున ఆంధ్రదేశము లోని సనాతనులంచఱు 'అఖిలాంధ్ర దేశీయ సనాతనసభ'ను గుంటూరునందే జరుప నిశ్చయించి అద్దానికి శ్రీవారినే ప్రారంభకులుగానుండ వేఁడఁగా శ్రీవారద్దానిని జయప్రద ముగ నెరవేర్చిరి.

ఇట్లు మన భాగధేయములకొలఁది మన భారతీంద్రులు మనలకు సాహాయ్యమున మిత్రులై వాత్సల్యమున జనకులై ధర్మశాసనములఁ బ్రభువులై బోధనంబుల నొజ్జలై ఉప దేశంబుల నాచార్యులై అధర్మవర్తనంబుల విరోధులై క్రీడాదుల గ్రీడియై సార్వాత్మ్య భావము నొంది గ్రహీతృ భేదమునఁ దమరూపనానాత్వమును బ్రకటించుచుఁ బాత్రభేదమునఁ దమ యుపదేశామృతమును గ్రోలఁ జేయుచు భారతదేశమునందలి చాతుర్వర్ణ్యంబును దమ ధర్మరూపంబగు క్రీగంటి చూపుతో నేలుచుండ శిష్యవర్గం బున ఇఁక అశుభంబునకుఁ దావెక్కడిది? ఈ కారణ జన్ములగు శ్రీ భారతీమూర్తుల యుపదేశ గీతంబుల శ్రోత్ర పేయంబులుగ వినుచు వారి దివ్యరూపమును గాంచుచు వారి పాదసేవనము సేయుచుఁ దరించు భాగ్యము మన బోఁటి భారతీయ శిష్యకోటికి అనవరతము అచిత్స్వరూపిణీ యగు ప్రతాపభారతీ పరా భట్టారిక అనుగ్రహించు గావుత!

ధర్మసంస్థాపనముకొఱకై అవతరించిన శ్రీ భారతీం ద్రులు తమ వాఙ్ముఖములచే లోకమునకు ధర్మబోధ సేయుచు అద్దానిని స్థిరీకరింపఁదలఁచిరి. కావున భారత దేశమున సామాన్య వ్యవహారమును సర్వత్రగనుచున్న సంస్కృతాంధ్రాంగ్లములయందు గ్రంథములవ్రాసి ప్రక టించియున్నారు. వీనియందు అనేకగ్రంథములు అపూర్వ ములగు విషయములతో నొప్పుచుఁ బ్రకృతకాలమున వైదిక మార్గానువర్తులకును దదభిమానులకును ధర్మవిచారమునఁ గల్గు సందేహములనన్నిటిని సశాస్త్రీయముగను సయుక్తిక ముగను బాపఁజాలినవై భారతదేశమునందలి యాచార ప్రాశస్త్యమును మతప్రాశస్త్యమును ఖండాంతరవాసులకు సైతము బోధింపఁజాలినవగుచున్నవి. శ్రీవారు మ్లేచ్ఛభాష యగు నాంగ్లమునందుఁ గొన్ని గ్రంథములను వ్రాయుట కియ్యదిగూడ నొకకారణమై యొప్పుచున్నది. అట్టి యసర్వ ములగు గ్రంథరత్నములలో ముఖ్యములను నిటఁ బ్రద ర్శించుచున్నాము.

సంస్కృతగ్రంథములు

౧. పూర్ణమీమాంసాదర్శనమ్ (సవృత్తికమ్).
౨. బ్రహ్మసూత్ర సంజీవినీ.
౩. శారీరకమీమాంసా సంగ్రహః.
౪. కల్యాణసంహితా.
౫. కల్యాణస్మృతిః.
౬. కల్యాణగీతా; రహస్యగీతా.
౭. అక్షరదర్శనమ్.
౮. ప్రాయశ్చిత్త పశునిర్ణయః.
౯. ప్రమాణనిర్ణయః.
౧౦. కల్పరత్నం (క) దర్శపూర్ణమాసౌ, (గ) అగ్ని హోత్రప్రశ్నః.
౧౧. ఆపస్తంబీయ గృహ్యరత్నమ్.
౧౨. మధ్వమత విధ్వంసినీ (దశదూషణీ)
౧౩. అహంకారధ్వంసినీ.
౧౪. మధ్వమతోన్మూలినీ.
౧౫. సంధ్యాకలా.
౧౬. తన్త్రజ్యోత్స్నా.
౧౭. కల్యాణీ (లలితాసహస్రనామ వ్యాఖ్యా)
౧౮. కల్యాణశ్రీకలా (లలితా రహస్యనామవ్యాఖ్యా)
౧౯. శ్రీకలాదర్శనమ్.
౨౦. శ్రీవిద్యాదర్శనమ్.
౨౧. శ్రీమాతృకాదర్శనమ్.
౨౨. శ్రీచక్రదర్శనమ్.
౨౩. శ్రీయాగసూత్రమ్.
౨౪. కల్యాణ శ్రీచక్రపరిలేఖనమ్.
౨౫. మహారుద్రయాగత్రయమ్.
౨౬. శ్రీనిత్యకల్యాణమ్.
౨౭. శ్రీమాత్రర్చనమ్.

౨౮. సర్వదేవప్రతిష్ఠావిధిః.
౨౯. కామేశ్వరార్చనావిధిః.
౩౦. సంతానగోపాలోపాసనావిధిః.
౩౧. పార్థివలింగ పూజావిధిః.
౩౨. శ్రీరామతారకోపాసనావిధిః.
౩౩. లఘు సూర్యనమస్కారవిధిః.
౩౪. సూర్యోపాసనావిధిః.
౩౫. చండీసప్తశతీ పారాయణవిధిః.
౩౬. రశ్మిమాలావిధిః.
౩౭. సంన్యాసదీక్షావిధిః.
౩౮. భారతీసంప్రదాయోపాసనావిధిః.
౩౯. గణపత్యుపాసనావిధిః.
౪౦. వనదుర్గోపాసనావిధిః.
౪౧. విష్ణూపాసనావిధిః.
౪౨. శూలినీ దుర్గోపాసనావిధిః.
౪౩. క్రియామయ దీక్షావిధిః.
౪౪. శ్రీయాగానుక్రమణికా (పూర్ణా, లఘుశ్చ)
౪౫. వాజసనేయ స్మార్త నిత్యకర్మానుష్ఠానవిధిః.
౪౬. తైత్తిరీయ సంధ్యాసూత్రమ్.
౪౭. కాణ్వసంధ్యాసూత్రమ్.
౪౮. ఉగ్రరథశాన్తిః.
౪౯. ఆపస్తంబీయ దర్శపూర్ణమాస వ్యాఖ్యాన టీకా సంజీవని.
౫౦. శ్రీగుణనికా దీధితిః.

ఆంధ్ర గ్రంథములు

౧. గీతామృత తరంగిణి.
౨. కల్యాణసుధ.
౩. వేదాన్త మీమాంసాశాస్త్ర హృదయము.
౪. భగవద్గీతాతత్త్వ నిర్ణయము.
౫. గీతాహృదయము.
౬. ఆత్మతత్త్వము.
౭. శ్రుతిధర్మ సంగ్రహము.
౮. వైదికధర్మ చరిత్రము.
౯. భారతవర్షీయ ధర్మసంగ్రహ చరితము.
౧౦. ఆపస్తంబీయ గృహ్యసూత్రమీమాంస.
౧౧. భారతీ సాంప్రదాయము.
౧౨. సంన్యాస సాంప్రదాయములు.
౧౩. మధ్వమత భంజినీ శూలికా.
౧౪. మాలవీయ దుర్వాద నిర్వాపణము.
౧౫. వర్ణవ్యవస్థ.
౧౬. అపరోక్షానుభూతి టీకా తాత్పర్యములు.
౧౭. ఆత్మబోధ.
౧౮. అనుభూతి ప్రకాశిక.
౧౯. అంతర్యామి బ్రాహ్మణము.
౨౦. శ్రీకృష్ణకథా గాంభీర్యము.
౨౧. శ్రీవిద్య.
౨౨. కామకల.
౨౩. మాతృభాష.
౨౪. వర్ణాశ్రమ ధర్మము (మహోపదేశము)
౨౫. ఛాందోగ్యోపనిషత్తాత్పర్యము.
౨౬. కేనోపనిషత్తాత్పర్యము.
౨౭. వివాహధర్మము.
౨౮. వైదికధర్మము.
౨౯. సప్తర్షిమండలము - పూర్వఫల్గుని.
౩౦. ప్రాయశ్చిత్త పశునిర్ణయము.
౩౧. సూర్యసిద్ధాన్తమే సుదర్శనము.
౩౨. శ్రీవిద్యోదన్తము.

ENGLISH

1. Theosophy Unveiled.
2. At the feet of the Mahatma.
3. Theosophy and Truth.
4. Mndern Ignorance.
5. Logical sequence of Euclid's Elements.
6. Purnamimamsa with Commentary.
7. Epochs of Bharata Varsha.
8. Gitamritabindu.
9. Manavarahasyam.
10. Human Variety.
11. Untouchability.
12. The Values of II (Pi).
13. Kamakala and Magic squares.
14. The development of Races and Nations. (Mathematical Representation)
15. Varnasrama Dharma.
16. Vaidika Dharma.
17. Manusmruti sarah.
18. Constitution of Aryavarta.
19. Constitutionalism of Bharata Varsha.
20. Sovereign Democratic Republic of Bharata varsha.
21. The Citizen of India.

ఆగమశాస్త్రములు - దేవాలయములు - వాని ప్రయోజనము

"జ్యోతిషవిద్వాన్" "ఆగమవిశారద"
తంగిరాల సుబ్రహ్మణ్య శాస్త్రి

ఆగమశాస్త్రములు

భారతీయ విజ్ఞానభాండాగారమున దేవాలయములు ప్రముఖస్థానము వహించినవనుట సర్వవేదశాస్త్ర పురాణేతిహాస సమ్మతము. సృష్టికర్త యగు పరమేశ్వరుడు తన ముఖోద్భూతములగు వేదములద్వారా యీ విశ్వమును సృజించి సర్వమానవులకు భోగ మోక్ష సాధనభూతమగు ఆగమశాస్త్రమును తదుక్తజప పూజా హోమాదులద్వారా ఐహికాముష్మికఫలరూపమైన సగుణభక్తిని ప్రసాదించెను.

ప్రపంచమునందు పూర్వార్జితకర్మ పాశబద్ధ జీవులు ఉత్పత్తిమరణప్రవాహరూపసంసారసముద్రమును తరించుటకు మార్గవిహీనులై బాధ నొందుట జూచి పరశివుడు ద్వివిధభక్తిలక్షణమగు ఆగమశాస్త్రమును జగదంబ యగు శాంకరిద్వారా లోకమునకు ఉపదేశించెను—

ఆగతం శివవక్త్రాబ్జా ద్గతం తు గిరిజాశ్రుతౌ।
మతం పశుపతిశ్చైవ తదాగమ మిహోచ్యతే॥

ఇట్లు ఆగమశాస్త్రములు నిర్గుణ, సగుణభక్తిలక్షణమై శివ, విష్ణు, శక్త్యాది భేదములతో వేదసారమై అసంఖ్యాకములై వెలయుచున్నవి.

కామికే॥ ద్వివిధం భక్తిరూపం స్యాత్ సగుణం నిర్గుణం తథా।
సర్వభూతాంతరస్థం చ స్వయం జ్యోతిస్స్వరూపకం॥
చిద్రూపం నిర్మలం శాన్తం పరబ్రహ్మేతి చోచ్యతే।
ఇతి నిశ్చిత్య మనసా పూజయేచ్ఛివ మవ్యయం॥
సాధకో భక్తిభావేన స భక్తి ర్నిర్గుణః స్మృతః।
శిలామృద్దారుచిత్రేషు దేవ మావాహ్య పూజయేత్।
సా పూజా సగుణా ప్రోక్తా సర్వకామఫలప్రదా॥

ఇట్లు ఆగమశాస్త్రములు భోగ, మోక్ష సాధనమైన ద్వివిధ భక్తిలక్షణములై వెలయుచున్నవి.

"ఆగమోక్తేన విధినా కలౌ దేవాన్ యజే త్సుధీః।
కలా వాగమ ముల్లంఘ్య యోన్యమార్గే ప్రవర్తతే॥
న తస్య గతి రస్తీతి సత్యం సత్యం న సంశయః॥"

అను మహానిర్వాణతంత్రవచనమువల్ల కలియుగమందు దేవార్చనాదులు ఆగమోక్తరీత్యా జరుపుటయే ప్రశస్తమనీ అన్యమార్గములు ఆచరణీయములు గావనియు తెలియుచున్నది.

ఆగమశాస్త్రములు విష్ణు, శక్త్యాదిభేదముల గాక శైవాగమములు కామికాదిభేదములతో అసంఖ్యాకమై క్రియా, యోగ, తత్వ, చర్యా భేదములతో చతుర్విధములై కర్షణాది ప్రతిష్ఠాంతవిధి ప్రతిపాదకములై శివస్వరూపములై వెలయుచున్నవి.

కామికాగమతంత్రావతార సందర్భమున యిట్లు చెప్పబడినది:

కామికం పాదకమలం యోగజం గుల్ఫ ముచ్యతే।
చిత్యం పాదాంగుళీరూపం, కారణం జంఘయో ర్ద్వయం॥
త్వరితం జానుయుగ్మం చ దీప్త మూరుద్వయం విభోః।
బీజం సూక్ష్మాగమం విద్యాత్, సహస్రం తుకటీతటం॥
పృష్ఠభాగోంఽశుమాంశ్చస్యాత్ నాభి స్స్యాత్సుప్రభేదకం।
విజయం జఠరం ప్రాహుః విశ్వాసంహృదయాత్మకం॥
స్వాయంభువం స్తనద్వంద్వం అనలం లోచనత్రయం।
వీరాగమం కంఠదేశో రౌరవం శ్రవణం తథా॥
మకుటం మకుటం తంత్రం బాహువో ర్విమలాగమం,
చంద్రజ్ఞాన మురశ్శంభో ర్బింబం వదనపంకజం॥
జిహ్వాప్రోద్గత మీశస్య లలితం గండయో ర్ద్వయం।
సిద్ధం లలాటఫలకం వితానం కుండలద్వయం॥
యజ్ఞోపవీతం శర్వోక్తం హారస్పృక్పారమేశ్వరం।
కిరణం రత్నభూషస్య వాతూలం వసనాత్మకం।
ఏవం తంత్రకళారూపం ఈశ్వరస్య విచింతయేత్॥

ఇట్లు శివరూపమై సర్వదేవతాతత్వబోధకములై కర్షణాది ప్రతిష్ఠాంత తంత్రప్రతిపాదకములై ఆలయమండపగోపురాది లక్షణవిశిష్టమై సకలమంత్రజప పూజాహోమతర్పణ దేవతాన్యాస విధివిలసితములై దేవతామూర్తి నిర్మాణ తత్తదాయుధ, వర్ణ కేతు, వాహన లక్షణసంపన్నమై దేవారాధన యోగ్య వస్తు, పాత్ర, యాగోపకరణ, విధివిహితమై నిత్యోత్సవాది సర్వోత్సవవిధి నిరూపణక్షమమై నిత్య నైమిత్తిక కామ్య పూజాలక్షణోపేతమై విధివిహితయాగఫల ప్రశంసా,

విదిరహితదోష నిరూపణ, ప్రాయశ్చిత్తరూపకర్మ ప్రతిపాదకమై జీవలక్షణ, ఈశ్వరలక్షణ వివిధభక్తి నిరూపణపూర్వక జీవేశ్వరసంయోగాద్య బేదప్రతిపాదకమై భోగ మోక్షఫల ప్రధానములై యలరారుచున్నవి.

ప్రపంచమం దుత్పన్నమైన చతుర్విధజీవులు విరాడ్రూపుడగు పరమేశ్వరునికంటె బిన్నులు గారని శృతిప్రమాణమగుటచే స్థూలబ్రహ్మాండ మంతయూ పరమేశ్వరుని రూపమే. అయిననూ కర్మవాసనాబద్ధులగు జీవులు అహంకారాదులచే తమ స్వరూపమును తెలియనేరక సుఖదుఃఖాదులతో ఈ షణత్రయాదులవల్ల బాధపడుచున్నారు. అట్టి జీవులకు భగవత్స్వరూపమును భోధించుటకై నిర్గుణబ్రహ్మకు రూపకల్పన చేసి తద్రూపధారణ పూజ్య పూజక భావములద్వారా భక్తి గలిగించి భక్తిద్వారా జ్ఞానమును ప్రసాదించి జీవేశ్వరులకు అభేదమును సూచించి మోక్షమును పొందించుటయె ఆగమశాస్త్రములలోని ముఖ్య విషయము.

శిలామృద్దారుచిత్రేషు దేవతాబుద్ధికల్పితాః।
అకల్పితం స్వయంజ్యోతి రాత్మనో దేవతా చ నః।

హిరణ్యగర్భ ఇత్యాదా వేకత్వం ప్రతిపాద్యచ॥ ఇట్లు ఆత్మ స్వప్రకాశమై స్వయంజ్యోతియై సర్వవ్యాప్తమై అఖండమై సర్వజ్ఞానసంపన్నమైనప్పటికినీ "విరాట్ హిరణ్యగర్భాది రూపాంతరములను ప్రకృతిసంయోగమువలన "తదైక్షత బహు స్యాం ప్రజాయేయ" "తత్సృష్ట్వా తదేవా నుప్రావిశత్' " ఇత్యాదిశృతులవల్ల నానాత్మక ప్రపంచరూపుడై సాక్షీమాత్రుడై సర్వభూతములయందూ చిద్రూపుడై యున్న భగవంతుని మంత్రసంస్కార విశేషముచే చిత్రములయందు (శిలా, మృద్దారు, లోహ, రత్న, క్షణికాదులయందు) మంత్రశక్తి పాతముచేతనున్నూ కళా విశేషన్యాసములచేతనున్నూ భావనచేసి తత్తద్దేవతామూర్తులకు వర్ణ, రూప, నామాదులచే మంత్ర, యంత్ర తంత్ర విధులతో అర్చించి భగవదనుగ్రహమును పొందుటయె ఆగమశాస్త్ర ప్రయోజనము.

2. దే వా ల య ము లు

దేవానామాలయం యస్మాత్తస్మాద్దేవాలయం విదుః॥ దేవతలకు నివాసయోగ్యములు గనుక దేవాలయములు అని పిలువబడుచున్నవి. దేవాలయములు సాత్వికాదిభేదములతో దేశభేదమై తంత్రభేధములతో అలరారుచున్నవి. నాగరము, ద్రావిడము, వేసరము, అను మూడు విధములుగా, సాత్విక, రాజస, తామసాది భేదములతో ఆర్యావర్త, మధ్యబారత, దక్షిణభారతములలో పిలువబడుచున్నవి. దేవాలయములు హర్మ్య, మండపాది భేదములుగా అంగ, ఉపాంగములై, అంతరాలయ, శుకనాసిక, అగ్రమండప, ముఖమండప, సభామండప, ఆస్థానమండప, నృత్యమండప, అర్ధమండప, భద్రమండప స్నానమండప, స్నపనమండప, యాగమండప, అలంకరణమండప, హవిఃపాకమండప, ద్రవ్యమండప, ధనమండప, ధాన్యమండప, వస్త్రమండప, వాహనమండప, నందిమండప, ధ్వజమండప, కళ్యాణమండప, మలయమండప, నక్షత్రమండప, శయనమండప, పుష్పమండప, అధ్యయనమండప, చతుర్ద్వారమండప, కపిలమండప, వీణామండప, దీపమండప, వివిధవాద్యమండపాది ముప్పదిరెండు మండపములతో ముప్పదిమూడవదియై అంగియై యొప్పు హర్మ్యము ఆగమశాస్త్రములలో చెప్పబడియున్నవి. ఇట్లు శిల్పశాస్త్రోక్త లక్షణములై భగవద్గుణచిత్రవిలసితములై పరమేశ్వరుని నిత్య, నైమిత్తిక, కామ్య, పూజా, నిత్యోత్సవ, బ్రహ్మోత్సవాది సకలకైంకర్యములకుగాను దేవాలయములు ప్రకాశింపుచున్నవి.

భగవంతుడు స్థూలసూక్ష్మ కారణములను త్రివిధరూపములతో (అనగా పంచభూతాదులతో గూడిన బ్రహాండము స్థూలరూపముగాను, మనోమయాది సూక్ష్మరూపముగాను, చిద్రూపము కారణరూపముగాను) ప్రకాశించుటను సూచించుటకుగాను దేవాలయమున్నూ ఆగమశాస్త్రములయందు మూడు విధములుగా విభాగింపబడినది.

స్థూలరూపం విమానం తు సూక్ష్మరూపం సదాశివః
కారణం మంత్రరూపం తు త్రివిధం ఆలయస్య తు॥

ఇట్లు భగవంతునకు యెట్లు బ్రహ్మాండము స్థూలరూపమో అట్లె దేవునకు విమానము స్థూలరూపముగాను భగవంతునకు మనోమయాదులు యెట్లు సూక్ష్మరూపమో అట్లె దేవునకు మూర్తి సూక్ష్మరూపము. భగవంతునకు చిద్రూపము యెట్లు కారణమో అట్లె దేవునకు ఆచార్యప్రయుక్తమంత్ర శక్తి కారణరూపముగాను చెప్పబడుచున్నది. గాన సాధకునకు యీ త్రివిధరూపములకు అవినాభావమును శాస్త్రము బోధింపుచున్నది. అట్లె వ్యష్టిలో దేహము స్థూలరూపమనిన్నీ మనోబుధ్యాదులు సూక్ష్మరూపమని జీవుడు కారణరూపమనిన్నీ సాధకునకు తెలియుటకై ఆగమశాస్త్రములు నవవిధములగు అవినాభావమును (దేహమునకు - దేవాలయమునకు - బ్రహ్మాండమునకు) స్థూలసూక్ష్మకారణముల ద్వారా తెలియజేయుచున్నవి - ఏట్లనగా! బ్రహ్మాండము స్థూలస్థూలముగాను. దేవాలయము స్థూలసూక్ష్మముగానున్నూ, దేహము స్థూలకారణముగానున్నూ, మనోమయాదులు సూక్ష్మస్థూలముగానున్నూ సదాశివాదిమూర్తులు సూక్ష్మసూక్ష్మముగానున్నూ మంత్రములు సూక్ష్మకారణముగానున్నూ చిద్రూపము కారణకారణముగాను మంత్రశ

కారణస్థూలముగాను. జీవుడు కారణసూక్ష్మముగాను అవినా భావము తెలియుచున్నది—

దేహదేవాలయములకు అభేదమును ఆగమశాస్త్రములు యీక్రిందివిధముగా తెలియపరచియున్నవి—

> పాదౌ పాదశిలా స్తస్య జంఘా పాదోర్ధ్వ ముచ్యతె
> గర్భ శ్చైవోదరం జ్ఞేయం కటిశ్చ కటిమెఖలా ॥
> స్తంభాశ్చ బాహవో జ్ఞేయా జిహ్వా ఘంటా ప్రకీర్తితా.।
> దీపః ప్రాణోఽస్య విజ్ఞెయో హ్యపానో జలనిర్గమః॥
> బ్రహ్మస్థానం యదేతచ్చ తన్నాభిః పరికీర్తితా,।
> హృత్పద్మం పిండికా జ్ఞెయా ప్రతిమా పూరుష స్మృతః।
> పాదచార స్త్వహంకారో జ్యోతి స్తచ్చక్షు రుచ్యతె.।
> తదూర్ధ్వం ప్రకృతి స్తస్య ప్రతిమా ఽత్మా స్మృతో బుధైః.।
> తలకుంభా ధదో ద్వారం తస్య ప్రజననం స్మృతం.।
> శుకనాసో భవె న్నాసః గవాక్షః కర్ణ ఉచ్యతె.॥
> కపోతపాలీ స్కంధో ఽస్య గ్రీవా చామలసారికా.।
> కలశస్తు శిరో జ్ఞెయం మజ్జా క్షీప్తరసం హి తత్॥
> మెదశ్చైవ సుధాం విద్యాత్ప్రలేపో మాంస ముచ్యతె।
> అస్థీని చ శిలా స్తస్య ధ్వజాః కేశాః ప్రకీర్తితాః॥
> ఏవం పురుషరూపం తం ధ్యాత్వా చ మనసా సుధీః।
> ప్రాసాదం పూజయె త్పశ్చా ద్గంధపుష్పాక్షతాదిభిః॥

ఇట్లు ఆగమశాస్త్రములయందు దేహదేవాలయములకు అవినాభావము చెప్పఒడియున్నది. బ్రహ్మాండదేవతలకు దేవాలయదేవతలకు దేహదేవతలకుకూడా యిట్లే అవినా భావము చెప్పబడినది. బ్రహ్మాండదేవతలు ముప్పది ముగ్గురు (వసువులు 8. రుద్రులు. 11. ఆదిత్యులు 12. ఇంద్రుడు ప్రజాపతి-మొత్తం 33 రు.) అట్లే దేవాలయదేవ తలు గూడా 33 గురు మాత్రమే (విమానదేవత-1 మండప దేవతలు—32 మొత్తం 33 గురు) అట్లే శరీరదేవతలు గూడా ముప్పది ముగ్గురే. ఈప్రకారము బ్రహ్మాండ, దేహ, దేవాలయములయొక్క అభేదమును తెలిసి పూజించిన సాధకునకు పరమేశ్వరస్వరూపము చక్కగా తెలియుననిన్నీ జ్ఞానము గలిగి ముక్తుడగుననీ దేవాలయములద్వారా ఆగ మశాస్త్రములు బోధించు చున్నవి—

'దీవ్యంత' ఇతి దేవాః అను నిరుక్తప్రకారము దేవతలు ప్రకాశము గలవారనిన్నీ దివ్యులనిన్నీ అనగా ద్యులోక మందు గలవారని స్వప్నము లేనివారని తరుణవయస్కు లని వెముకలు మాంసము మొదలగు వస్తువులు లేనివారని కాంతులు గలవారనీ వేదమంత్రములలో వివరింపబడి యున్నది—

("అస్వప్నయ స్తరణయః॥ 'అనస్థాః పూతాః॥ ఇత్యాదిశృతులు) కావున దేవతలు కాంతిరూపులు గనుక స్వప్రకాశ స్వభావుడగు భగవంతునియొక్క అంశలుగాని వేరుగావు. భగవంతుని కాంతికిరణములలో కొన్ని కిరణ ములు మాత్రము ప్రజాపతిరూపమై సంవత్సరకాలరూప ముగా ప్రకాశింపుచున్నవి. అవియే 360 కిరణములు అట్టి ప్రజాపతి అగ్ని, సోమ, సూర్య, రూపములను పొంది బ్రహ్మ, విష్ణు, శివులై, సృష్టి, స్థితి, లయకారకులై కాంతులు గల్గి ప్రకాశింపుచున్నారు. ఇందులో 108 కిరణములతో అగ్నిరూపుడు బ్రహ్మ సృష్టియున్నూ 116 కిరణములతో సూర్యరూపుడు విష్ణువు స్థితియున్నూ 136 కిరణములతో సోమరూపుడు శివుడు సంహారమున్నూ భూర్భువస్సువర్లోక ములకు కర్తలై ప్రజాపతిరూప బ్రహ్మాండమును పాలింపు చున్నారు. అట్లే దేవాలయములో స్థాపించబడు లింగ రూపుడగు మూర్తి గూడా కూర్మశిలారూపమున బ్రహ్మ యున్నూ బ్రహ్మశిలారూపమున విష్ణువున్నూ పిండికా రూపమున శివుడున్నూ త్రిమూర్త్యాత్మకుడై ప్రజాపతి రూపమున లింగమై భగవంతుడు గలడని భావనాత్మక అర్చనాదులవల్ల భగవత్సన్నిధి పొందుదురని ఆగమశాస్త్ర ములు బోధించుచున్నవి—

గనుక బ్రహ్మాండము సర్వదేవతాత్మకము గనుక సర్వ దేవతలను బ్రహ్మాండరూపకుంభమందు ఆవాహనచేసి కుంభగతప్రకాశాత్మక దైవశక్తిని మంత్రశక్తిపాతము వల్ల బింబమందు ప్రతిష్ఠించిన బింబము సర్వదేవతాత్మకమై తేజోవంతమై సాధకునకు సకలాభీష్టముల నొసగి సాయు జ్యాదులను ప్రసాదించునని ఆగమశాస్త్రములలో దేవా ర్చనాపసరములను నిరూపించుచూ దేవాలయములకు అగ్రస్థానము నొసగియున్నవి—

> కలాం కలాం గృహీత్వా వై వేదానాం విశ్వకర్మణా।
> నిర్మితోయం సురై ర్యస్మా త్కలశ స్తెన ఉచ్యతె ॥

విశ్వకర్మయగు పరమేశ్వరుడు వేదమందలి దేవరూపము లగు కళలను గ్రహించి కలశమును తయారుచేయుటవలన కలశమే దేహము. కలశమే దేవాలయము కలశమే బ్రహ్మాం డము. కనుక కలశమందు దేవుని పూజించుట దేహ మందు గల దేవుని పూజించుటయె యగునని ఆగమ గ్రంథములయందు దేవతాభావము గోచరించుచున్నది.

లోకమునందు రాజు రాజ్యపరిపాలనాసౌకర్యము కొరకు లోహాదిముద్రలయందు తన అధికారపాతము ద్వారా ప్రజలకు యెట్లు సర్వకార్యోపయోగము గావించునో అట్లే బ్రహ్మాండకర్తయగు పరమేశ్వరుడు శిలామూర్తులయందు తనచే నిర్మితమైన ఆగమశాస్త్రములలో చెప్పబడిన మంత్ర శక్తి సన్నికర్షద్వారా ఆలయములందున్నూ మూర్తులయం

దున్నా సన్నిహితుడై భక్తులగు సాధకులకు కోరిన కోరికల నొసగుచున్నాడు. ఆస్తికులు, విద్వాంసులు ప్రామాణ్య బుద్ధి గల మానవులు శాస్త్రములలో గల శక్తిపాతరహస్య మును గుర్తించి జప, పూజా, హోమ, అర్చనాదుల ద్వారా భగవంతుని సాన్నిధ్యమును చేరుదురు. నాస్తికులు వేద నిందకులు అగు మానవులు తమ జన్మార్జిత ప్రారబ్ధముచే భగవచ్ఛాస్త్రములలోని రహస్యములు గుర్తింప నేరక భగ వదారాధనావిముఖులై ఐహికాముష్మిక సుఖములను గోల్పోయి నరకాదిలోకములయందు పతనమగుదురు.—

3. ప్రయోజనములు

మానవునకు ముఖ్యావసరములు అనిష్టపరిహారమున్నూ ఇష్టప్రాప్తియు. అనిష్టరూపమగు దుఃఖమును పోగొట్టు కొని ఇష్టరూపమగు కామ్యములను గోరని మానవులు లోకమందుండుట యరుదు. అనేక జన్మపరంపరా ప్రాప్త మగు పాపమువలన మానవునకు దుఃఖము గల్గును. ఆదుఃఖమును పోగొట్టుకొనుటకు భగవదర్చాదులు అవస రమై యున్నవి.

పూర్వజన్మకృతం పాపం వ్యాధిరూపేణ పీడ్యతే
తచ్ఛాంతి రౌషధై ర్దానై ర్జప, హోమ, సురార్చనైః॥

అనుటచే దుఃఖనివృత్తికై దైవోపాసనము అవసరమనుట నిర్వివాదము. కావున ఆగమశాస్త్రములు మానవులకు దుఃఖ నివృత్తికి సుఖప్రాప్తికి దేవమందిర నిర్మాణపూజాదులు చెప్పబడియున్నవి. ఇట్లు శాస్త్రములు విధిముఖము ననేగాక నిషేధముఖమున గూడా చెప్పబడియున్నవి.

శివాలయవిహీనే చ గ్రామనాశం భవే ద్ధ్రువం।
తస్మా చ్ఛివస్య లింగస్య స్థాపయే ద్గ్రామవర్ధనః॥
విష్ణుం వా శంకరం వాపి గ్రామే వా పట్టణేపివా।
పంచమూర్తిప్రకారేణ ప్రతిష్ఠాప్యార్చయేద్విధిః॥

ఇట్లు చెప్పుటవలన గ్రామరక్షార్థము సర్వజనసుఖార్థము గ్రామ, యజమాన, ఆచార్య, అర్చక, పరిచారక, స్వస్తి వాచక, వాద్య, వాహక, నిర్వాహక, పరీక్షకాది, దశవిధపరి చారకాభివృద్ధినిమిత్తము దేశోపద్రవాది, దోషపరిహారార్థము అనావృష్టి, దుర్భిక్ష, రాష్ట్రభంగాది, భౌతికదోషశాస్త్యర్థము జ్వరమార్యాది రోగోపద్రవనివారణార్థము పంచమూర్తి ప్రకారముగా దేవాలయములను నిర్మించి విహిత అర్చ నాదులవల్ల సర్వసౌఖ్యములు పొందునిమిత్తము దేవాలయ ములు అవసరమై యున్నవి. ఇట్లు సర్వజనసౌఖ్యజన కములైన మందిరములు నిర్మించి భక్తులు నిత్యోత్సవాదుల ద్వారా భగవత్సేవాదులొనరించి జ్ఞానవంతులై భగవద్ధామ మును పొందుటయే ఆగమశాస్త్రముల యొక్కయు దేవాలయములయొక్కయు పరమప్రయోజనములు.—

సవ ఇత్యుచ్యతే దుఃఖ ముద్ధృత స్స సవస్స్మృతః।
యస్మా త్తదుత్సవో వై ఉత్సవ స్త్రివిధ స్మృతః॥

సవమనగా దుఃఖము అందుండి ఉద్ధరింపబడు గాన ఉత్సవమని చెప్పబడుచున్నది. ఆఉత్సవములు సాత్త్విక, రాజస, తామసాది, భేదములతో త్రివిధములుగా చెప్పబడి నవి. లోకకళ్యాణము నిమిత్తము ప్రతివత్సరము భగ వత్ప్రియార్థము బ్రహ్మోత్సవములు ఆచరించిన పరమేశ్వ రునియొక్క సాయుజ్యాదిలోకములను పొందుటయే ఉత్స వముల యొక్క ప్రయోజనము.—

హిందూమతసంప్రదాయములలో అగ్రస్థానమును పొందిన దేవాలయములు మతాభివృద్ధికి ధర్మప్రచారము నకు కేంద్రస్థానములు. సనాతనవిద్యాలయములు ఆల యములందుండి విద్యార్థులకు విద్యాబోధనతోబాటు ధర్మ, భక్తి, జ్ఞాన, యోగము, మొదలగు ధార్మికవిషయములను పండితప్రకాండులు బోధించుచుండెడివారు.

అనాదికాలమునుండియూ హిందూమతము భారతీయ విజ్ఞానము సత్యాహింసలనే ప్రధానలక్ష్యములతో ఆధ్యాత్మిక జ్ఞాన సంపత్తికాలంబమై అలరారుచున్నది. వేదచోదిత కర్మలు (యజ్ఞానుష్ఠానములు) ఉపనిషత్తులలోని జ్ఞానము యీమతమునకు ముఖ్యవిషయములు; వీనిద్వారా ఆధ్యా త్మికశక్తిని బొంది జ్ఞానముచే ముక్తిగాంచుటయే హిందూ మతపరమలక్ష్యము.—

భారతీయశబ్దములోనే యీవిషయము గోచరమగు చున్నది. శృతులలో "అగ్నిమిచ్ఛధ్వం భారతాః, "భాయాం రతాః భారతాః" అను వ్యుత్పత్తితో "భా దీప్తౌ" అను ధాతువువల్ల భారతీయులు జ్ఞానరతులు ఆధ్యాత్మనిర తులు అనియున్నూ " ఓ భారతీయుడా! స్వాధిష్ఠానాగ్నిని ప్రజ్వలింపజేయుము; తద్వారా బ్రహ్మమునుజేరు " మని తెలుపుచున్నది.—

కనుక మానవుని చరమలక్ష్యమగు ముక్తిని బొందుటకు ఆధ్యాత్మికజ్ఞానము అవసరము గాన సగుణరూపములగు బ్రహ్మాండ దేహ దేవాలయములకు ఏకత్వము సాధించి ఆధ్యాత్మికజ్ఞానమును బొంది ముక్తిగాంచుటకై ఆగమ శాస్త్రములలో మందిరనిర్మాణములున్నూ అర్చనాదు లున్నూ బోధింపబడియున్నది, ఈశాస్త్రరహస్యములను గుర్తించి ప్రవర్తించిన మానవులు ఐహిక, ఆముష్మిక, భోగములను మోక్షమును పొందుటయే యీశాస్త్రములకు ప్రయోజనము.

ఆంధ్రప్రభుత్వము, విశేషతః, మంత్రివర్యులు శ్రీ చంద్రమౌళిగారు ఆంధ్రదేశమునందలి దేవాలయముల నుద్ధరించి ప్రయోజనములచే సఫలములు గావించెదరని యాశించెదను. " ఇతి శివమ్ "

హేమచూడోపాఖ్యానము

(పూర్వసంచిక తరువాయి)

"కృష్ణభిక్షు"

తెలిసినవ్యక్తి భార్య, తెలియనివాడు భర్త—భార్య మాటలకు చాల అశ్చర్యపడి నవ్వుచు హేమచూడుడు భార్య నడుగుచున్నాడు. "ప్రియా! నీమాట నాకు గగనకుసుమ ప్రాయముగా నిరాధారముగా తోచుచున్నది. నాకు తెలిసినంతవరకు నిన్ను గన్నది ఒక అప్సరస, పెంచినది ఒక ఋషి. యౌవన మిప్పుడిప్పుడే నిన్ను స్పృశించుచున్నది. తారుణ్యశ్రీ నిండను లేదు. మఱి చెప్పినది వేలయేండ్ల మాటలు. దయ్యము పట్టినవారి పల్కువలె నున్నది ఈ యసంగతపుమాటలచేత నా కెట్లు నిజము తెలియగలదు? చెప్పుము. ఆ నీసఖి యెవ్వరు? అది యెం దున్నది? మీరు బద్ధుని జేసిన దానికొడు కెవ్వరు? వా డెందున్నాడు? వాడేలిన యాపురము లెందున్నవి? ఇదెల్ల చెప్పుము—ఉండుగాక! ఈ కథచేత నా కేమి? నీ సఖినిగాని నీవు చెప్పు ఆ తల్లినిగాని నేను చూడలేదు. మాతల్లిని నన్ను చూడ మంటివి. నిత్యము మాతల్లిని అంతఃపురమున చూచుచునే యుంటినిగదా! ఆమెతప్ప వేరుభార్య మా తండ్రికి లేదు. గొడ్రాలిబిడ్డను ఎట్లు చూచుట? ఒక నటుడు విదూషకవేషము వేసి అనుచున్నాడు. "ప్రతిబింబమను రథమును వంధ్యాపుత్రుడు యెక్కినాడు· శుక్తిరజతనిర్మితమైన నగలను ధరించు నరునిశృంగముతో నిర్మించిన ఆయుధములను ధరించి, గగనకాననమున యుద్ధము చేసి, భవిష్యద్రాజును చంపి, గంధర్వ నగరమును గెలిచి, మరుమరీచికానదిలో స్నానమాడి, స్వప్నకాంతలతో క్రీడించుచున్నాడు." నీపలుకును అన్ని విధముల నిట్లే యున్నది" ఆ చతుర ప్రియునితో ననుచున్నది. "నేను నీతో నపార్థకవచనమును చెప్పుదునా? అందులోను నావంటివారివచనములు అసత్యములు, నిరాలంబములు అగునా? తపస్సును నాశనమునుచేయు నసత్యవాక్కు ఏకారణమున తపస్విజనమునందు కలుగును? జిజ్ఞాసువునకు వేత్త సత్యమును చెప్పక అసత్యమును చెప్పెనేని వానికి ఊర్ధ్వలోకము లేదు; అధోలోకమును లేదు. సుఖసాధనమును వేరు లేదుగదా!

రాజకుమారా! నేను చెప్పుదానిని సావధానముగ వినుము. జను లెన్ని యన్నను పుట్టుగ్రుడ్డికి దృష్టి రాదు. మూఢబుద్ధి హితునివాక్యములనుగూడ అసత్యములనియే తలంచును. జిజ్ఞాసువైన నీకు నేను అబద్ధమును చెప్పుదునా? పోనీ, నే నన్నది అసత్యమే యగుగాక! అది అసత్యమని విమర్శించి నిశ్చయించుకొనుము. నేర్పరి జనుడు ఏకాంశమును పరీక్షించి దానిచే సర్వమును సరి యని గ్రహించును. నిదర్శనమును చూడుము. మునుపు నీకు విషయము లన్నియు సుఖసాధనములుగా నుండినవి. ఎంతో కాలమైన తరువాత నామాటలచే విషయములు సుఖసాధనములు కాకపోయినవి. ఎందువలన? ఇతరుల కింకను సుఖసాధనములుగానే యున్నవిగదా! ఈ యొక్క నిదర్శనము నీకు చాలదా?

నేను నుడువుదానిని సరళనిర్మలబుద్ధితో వినుము. ఆప్తులవాక్యములను నమ్మకపోవుటయే లోకమున పెద్ద శత్రు వగును. నమ్మినవానిని అశ్రద్ధయే సన్మతమై వత్సలయగు తల్లి బిడ్డలనువలె అన్నివిధముల పెనుభయము నుండి రక్షించును. సందేహము లేదు. ఆప్తులను నమ్మని మూఢుని సంపద, సుఖము, యశస్సు, సర్వము త్యజించును. శ్రద్ధారహితుఁ డన్నింటను హీనుఁడే యగును. శ్రద్ధయే జగద్ధాత్రి. అదియే జీవనము. తల్లిని నమ్మని బాలు డెట్లు జీవించును? పెండ్లమును నమ్మని తరుణు డెట్లు సుఖపడును? బిడ్డలను నమ్మని ముసలివానికి యేమి సుఖము? నమ్మని కర్షకు డేల దున్నును? నమ్మకములేని చోట ఇచ్చుట పుచ్చుకొనుట అను వ్యవహారమే జరుగదు. శ్రద్ధలేని యోగము కలిగిన జగత్స్థితియే నాశ మగును. 'ఒకదానిఫలము ఒక్కటియే' అగుటచేతనే లోకప్రవృత్తి, అని అందువా, 'ఒకదానిఫలము ఒకటి' అను సూత్రమును మాత్రము దృఢముగా నేల నమ్మవలయును? కావున ఏదో యొకస్థితియందు నమ్మకమే శరణము; గావున కారణ కార్యవాదియు విశ్వాసవాదియే. ఆ విశ్వాసమే లేనిచో లోకము ఊపిరియాడక తప్పక నశించును. గనుక దృఢమైన విశ్వాసముతో ఎక్కువగా సుఖపడుము. "అట్లు కాదు, తనకన్న హీనులను నమ్మరాదు" అని తలంతువేని వినుము. ఇట్టి సిద్ధాంతమును ఒకవిధమైన నమ్మకమేగదా! అవిశ్వాసమునుకూడ విడిచెదవేని ఇంక నీ కెట్లు ప్రవృత్తి సాధ్యము?"

మిక్కిలినేర్పుతో వాదించుచున్న ప్రియవచనములను విని హేమచూడుఁడు మరల అనుచున్నాడు. "ప్రియా! నమ్మనే వలసినపుడు శ్రేయోఽర్థి శ్రేయస్సు కల్గునట్లు సజ్జనులనే నమ్మదగును, అసజ్జనులను నమ్మరాదు. అన్యథా యొనరించిన లోపల పదను కలిగి కుటిలమైన గాల ముండఁగా, బయటికి కనవచ్చు నెరను చూచి మోన

పోయిన మీనములకువలె నాశనము వచ్చును. కావున ఎక్కడనేని సజ్జనులనే నమ్మవలసినది. దుష్టులను నమ్మిన వారు ఊరున నున్నను నశింతురు. సజ్జనులను నమ్మిన వారు అడవి నున్నను బాగుపడుదురు. నాకు నీవే నిదర్శనము. కనుక ఆనమ్ముటయు ప్రసిద్ధినిబట్టియే. వేఱువిధిని కాదు. ఇక ఈప్రశ్న 'ప్రవృత్తి యెట్లు సాధ్యము' అనుట ఎట్లు పొసగును ?''

దానికి హేమలేఖ బదులు చెప్పుచున్నది. ''రాజకుమారా! ఇప్పుడు నీ వంటివే 'ప్రశ్నయెట్లు పొసగును' అని; ఆ విషయముననే చెప్పెదను. వీడు సజ్జనుడు, వీడు కాడు అను నిర్ణయమెట్లు? 'ప్రమాణమువలన లక్షణము తెలియును' అని యందువేని అక్కడను వినుము. ప్రమాణమునందు నమ్మకము లేకపోయిన? ప్రమాణము ఎక్కడనో ఒకచోట బొరబడుచున్నదిగదా, కనుక నమ్మకము లేకుండుటకు కారణ మేమో చూడుము. ఎట్లును ప్రమాణమును బట్టియే లోకము వర్తించుచున్నది. ఆ ప్రకారమే నేనును చెప్పుచున్నాను. ఎంతకును తర్కించుచునే యుండువాడు, అసలే తర్కింపనివాడును, ఏ విధముననను ఈ లోకముననుగాని పరలోకమునగాని శ్రేయస్సును పొందడు. తర్కరహితునకైనను దీర్ఘకాలమునకైన ఒకప్పుడైన శ్రేయస్సు లభించునేమోకాని తెగని తర్కము వానికి ఎటులును శ్రేయస్సు లేనేలేదు.

మునుపు గోదావరీతీరమున సహ్యగిరియందు కౌశికుడను సద్బుద్ధి సర్వలోకమును తెలిసిన శాంతుడు నివసించుచుండెను. నూర్లకొలది శిష్యు లాయన నాశ్రయించి యుండిరి; ఒకప్పుడు గురు వెందో పోయియుండినాడు. శిష్యులు లోకస్థితినే నిర్ణయింప బూనినారు. తమ తమ బుద్ధుల కనుగుణముగా ఒకరితో ఒకరు వాగ్వాదము చేసికొనుచుండిరి. అపుడక్కడికి వివాదనిపుణుడు, తర్కైకనిష్ఠుడు, విశ్వాస రహితుడు, మహాబుధుడు, ప్రజ్ఞాశాలి శుంగు డను బ్రాహ్మణుడొకడు విచ్చేసెను. అందరును ప్రమాణము నాశ్రయించి సత్యము నెరుగవలయు నను చుండగా తన బుద్ధికౌశలమున అత డావాదమును ఖండించెను. ఆయన ఆక్షేపణ విని, 'ఓ బ్రాహ్మణులారా! మీ మార్గమున సత్యము సిద్ధింపదు. ఏమన, 'ప్రమాణముచేత గ్రహింపబడినది సత్యము' అనియంటిరి. ఆ ప్రమాణము దోషయుతమైనచో యథాగ్రహణము సాధ్యము కాదుగదా! కనుక ఆ ప్రమాణము నిర్దోషమని మొదటనే నిశ్చయించుకోవలసియున్నది. ఆ నిశ్చయ మెట్లు కలుగును? మీ మతమున ప్రమాణాంతరముచేత; ఆ ప్రమాణాంతరము సాధువని నిర్ణయ మెట్లు? ఇంకొక ప్రమాణముచేత; దాని ప్రామాణ్యమును ఇట్లే చింత్యముగానే యున్నది; కనుక ప్రమాణము లన్నిటికిని అనవస్థాదోషము గలదు. కనుక 'ప్రమాణముచేత సత్యగ్రహణము సాధ్యము కాదు'' అని నిర్ణయము. కనుక సిద్ధాంత మేమి? 'ప్రమాణము లేదు. దానివల్ల సత్తాజ్ఞానము (ప్రమితము) లేదు. ప్రమాతయు లేడు.' కనుక స్థితినిగురించి ఏమి తెలియుచున్నది? స్థితి యనునది ఆశ్రయము లేని వివిధ వికల్పాత్మకము. అనఁగా స్వయము శూన్యత. మరి ఆ శూన్యతకు ప్రమాణము? ప్రమాణము సిద్ధించదు. కనుక శూన్యతయు సిద్ధించదు. 'కనుక ఏదియైనను శూన్యమే; ఏదియైనను శూన్యము కాదు; అనునది నిర్ణయము' ఈ శుంగవచనములను విని ఆ నిశ్చయాభాసమును విని కొందరు ద్విజాధములు శూన్యవాదులైరి. తన్నిష్ఠచేత శూన్యమునే పొందిరి. ఆ శిష్యులలో సారహృదయులైన వారు శుంగవాదమును కౌశికునివలన శోధించుకొని హృదయసమాధానమును బడసిరి. గనుక పిండితార్థము:- ''అంతులేని తర్కమును సర్వాత్మనా విడువవలెను. ఎప్పుడును సదాగమముల నున్న సత్తర్కములను స్వీకరించవలెను. అట్టివాఁడు శ్రేయస్సును పొందును.''

హేమచూడునికి చాల ఆశ్చర్యమైనది. ఆ ధీరాశయతో అనెను. ''ఇంతటి విదుషివి'' అని మునె్నరుగను. నీవు ధన్యవు. నిన్నుఁ బడసి నేనును ధన్యుఁడను. మఱి 'నమ్మకముచేత జ్ఞానసిద్ధి, సర్వశ్రేయము' అనుచున్నావు గదా! దేనిని నమ్మవలెనో, దేనిని నమ్మకూడదో! ఆగమములు అనంతములు; విరుద్ధార్థములు; భిన్నమతముల వారు ఆచార్యులు, వ్యాఖ్యాతలును; గనుక మతములందు ఎన్నో భేదములు కలవు. తన బుద్ధియా, ఒకచోటను స్థిరపడునది కాదు. తన కభిమత మేమో అదియే మంచిదని తోచును. ఇతరము హానిప్రదమనియు తోచును. కనుక దేనిని కొనతగును, దేనిని కొనరాదు, అని వ్యవస్థ యెట్లు? ఈ వాదమున కంతము లేదు. ఇది అంతయు లేని అనర్థము. ఎవడోగాని దీని నవలంబింపడు. తత్త్వమును శూన్యమని అన్నవాడును అశూన్యమన్న యితరుని దూషించుచున్నాడు. కాని దాని నేల నమ్మరాదు. దానికిని ఒక ఆగమమున్నదిగదా! కనుక నాకు వివరించి చెప్పుము. ఇది నీ వాలోచించని విషయమ్ముగా నుండదు.''

(సశేషము)

తంత్రాలోకము

(పూర్వతోఽనువృత్తము)

జమ్ములమడక మాధవరామశర్మ

ఇంతవరకు చెప్పిన విధమున ప్రతిబింబన మార్గము విశదము. శబ్దమునకును ప్రతిబింబ మున్నది. దానికి ప్రతిశ్రుత్క మని పేరు. ప్రతిసంక్రమణమున శ్రవణ మున్నది కావున "ప్రతి సదృశం శ్రవణం ప్రతిశ్రుత్" సదృశశ్రవణ ముండుటచే నది ప్రతిశ్రుత్తనుట సంగతము. శబ్ద మభివ్యక్తము కాకున్న ప్రతిబింబాత్మతను పొందదు. సముచ్చరితమై యభివ్యక్తమై ప్రతిబింబిత మగును. శ్రుతమగును. ప్రథమక్షణమున వ్యక్త మగును. రెండవక్షణమున ప్రతిబింబితమై శ్రుత మగును. శబ్ద మెప్పుడు నుచ్చారిత ప్రధ్వంసి. ఉచ్చరింపగనె నశించును. బింబముతో సమానమయినను ప్రతిబింబాత్మతావసరమున ప్రతీతము కాదు. ప్రతిబింబకాలమున గూడ బింబ ముండును. ఇది యట్లుండదు. కాన నిది రూప ప్రతిబింబ జాతీయము కాదు. అభివ్యక్తి శ్రవణములు రెండు నిందు సమకాలికములు. ఆభాసమె సర్వవస్తువ్యవస్థాపకము. అదిలేక "ఇది యున్నది. ఇది లేదు" అను నిశ్చయమె కుదురదు. బింబప్రతిబింబము లేకకాలమున నున్నను సమకాలమున ప్రతీతములు కానే కావు.

శబ్దము నిర్మలాకాశమున ప్రతిబింబించును. ఎచ్చటనో యది యభివ్యక్తమై నభమున ప్రతిబింబనము పొందును. సానందస్పర్శధామమునందు సుందరస్పర్శము ప్రతిబింబించును.. కంఠము హృదయము తాలుతలము సానందస్థానము. అందే స్పర్శనైర్మల్యము సంక్రమించును. మిథునోపభోగ సముచితస్పర్శము నచట ప్రతిసంక్రాంత మగుటచే ధాతునిష్యందసుఖ మనుభవమున భాసించును. ఆనందాతిశయకారి యగుటచే నది సుందరస్పర్శము. దుఃఖాదులు గలిగించు అసుందర స్పర్శములు నున్నవి. జఠరము, కూర్మనాడి, కంఠము మొదలగు దుఃఖమయము లయిన యాధారములందు ప్రతిసంక్రాంతమయిన స్పర్శ మూర్ఛాదులను గలుగజేయును. ఈ రూపశబ్దస్పర్శాదు లన్నియు పరస్థములు పరానుభూయమానములై యయి యాస్థలములందు ప్రతిసంక్రమించుట సర్వత్ర సమానము, స్మర్యమాణస్పర్శము ఉత్ప్రేక్ష్యమాణస్పర్శము నిట్లె సంక్రమించుట సాధకుల యనుభవము. ఇట్లె ఘ్రాణాంతరమున గంధము సంక్రమించును. నిర్మలరస గుణసహితము రసనేంద్రియాధిష్ఠానమయిన దంతోదకమున రసము సంక్రమించును.

శ్లో॥ యథా చ రూపం ప్రతిబింబితం దృశోః
న చక్షుషాన్యేన వినా హి లక్ష్యతే ।
తథా రసస్పర్శనసారభాదికం
న లక్ష్యతే ఽక్షేణ వినా స్థితం త్వపి ॥

అంతట ప్రతిబింబస్థితి యవభాససారము. అవభాసనము నాయావస్తువుల గుర్తింపగల యింద్రియముల నంతఃకరణ మనుగ్రహింప వలయును. అద్దము దగ్గరలో నున్నను చక్షురాదీంద్రియము లంతఃకరణాధిష్ఠితములు కాకున్న ముఖాదులు ప్రతిబింబింపవు. మన కంటిలోని రూపముకూడ ఇతరులచక్షురింద్రియములేక గోచరింపదు. కంటిదగ్గరనే యున్నను కాటుక కన్పడదు. వేరొక కన్ను చూడవలె నది కన్పడవలెను. దాని తత్త్వ మది. ఇట్లె రసాదులును ఎంతగా నవి సంక్రమించినను తన యింద్రియవ్యాపారము లేకున్న నిర్భాసింపవు, కావున నంతఃకరణాధిష్ఠాన మావశ్యక మని తేలినది. అది లేకున్న కన్నెంత తెఱచినను ఏమియు గోచరింపదు. స్మర్యమాణ స్పర్శయు సుఖ మిచ్చును గాని నిరంతరప్రవృత్తి యుండ దందున ఆ సుఖము సత్యము కాదు. స్మృతివికల్పోల్లేఖము పొందిన స్పర్శము స్పర్శక్షేత్రమునందు సంక్రాంతమై యసత్యసుఖ మాభాసింప జేయును. స్పర్శక్షేత్రము లెన్నియో యున్నను కొన్ని నాడీసంతతులె యాధారము లగును. కొందరకు కొన్నియె స్పర్శాధారము లగును. నపుంసకులకు కపోలమె స్పర్శధామము, కాగా నిక ప్రకృత మవధరింపుడు.

తేన సంవిత్తిమకురే విశ్వ మాత్మాన మర్పయన్ ।
నాథస్య వదతే ఽముష్య విమలాం విశ్వరూపతాం ॥

ఈ మహావిశ్వము సంవిన్ముకురమం దాత్మరూపము సంక్రమింప జేయుచున్నది. సంవిన్నాథునకు విశ్వరూపత్వ మాపాదించుచున్నది. సంవిదతిరిక్తముగా విశ్వమునకు స్ఫురణము లేదు. నిఖిల మీజగము సంవిదీశ్వరైకరూప మని పిండార్థము. విశ్వజగము ప్రకాశశివునందు ప్రతిబింబించి ప్రకాశమానత్వాది తద్ధర్మ మాశ్రయించును. విశ్వము ప్రకాశరూపముననె యుండి ప్రకాశమానత స్వీకరించును. ఈ వేద్యజాత మంతయు ప్రకాశపరమేశ్వరునకు శరీరభూతమె. రూపాద్యాత్మకమయిన నిఖిలవిశ్వము ఒకే సంవిత్తునందు సంక్రమించు ననియు గ్రాహ్యము.

సంవిదాత్మక మయిన బోధము స్వచ్ఛ స్వచ్ఛందము. స్వచ్ఛ స్ఫటికమున సర్వము సర్వత్ర సంక్రమించునట్లు సంవిత్తునం దన్నియు సంక్రమించును బోధ మత్యంత స్వచ్ఛము. తన ప్రకాశమున నది యన్యాపేక్షము కాదు.

అత్యంతస్వచ్ఛతా సా యత్ స్వాకృత్యనవభాసనః

తనయాకృతి యేమాత్ర మవభాసింపకుండుట యత్యంత స్వచ్ఛత యని సమయసంకేతము. స్ఫటికాదు లేవిధము గను నయనగ్రాహ్యము లగును గావున నింతగా స్వచ్ఛములు కావు. స్వచ్ఛమే యన్యప్రతిబింబము స్వీకరించును. ఏదేని స్ఫుటవేద్య మన్నచో నది యంతగా సస్వచ్ఛము. సంవిన్నాథుని విమలత్వమె విమలత్వము. విశ్వము సంవిత్ప్రతిబింబిత మయినను బాహ్యప్రతిబింబముకన్న విశేషము కలదు. బాహ్యబింబము ప్రతిబింబము సమర్పించును. బింబమే ప్రతిబింబ మయినచో నిఁక బింబ మేది? బింబ మని యభిషేకించుట కేదేని కారణ మభిమానించిన నదియు ప్రతిబింబమే యగును.

తస్యైవ ప్రతిబింబత్వే కిం బింబ మవశిష్యతాం

అంతట ప్రతిబింబసామ్రాజ్య మిట్లే యున్నది. స్వసంవిదస్త్రమె యిందు రక్షణము. లోకమందలి బింబప్రతిబింబములం ఓట్టిది లేదు. విశ్వము సంవిత్ప్రతిబింబిత మంటిమి. ఇందు బింబ మేది? దేని బింబ మనిన నదియు ప్రతిబింబమె యగును. సంవిన్నాథు డొక్కడె మిగులును. బింబము లేక ప్రతిబింబ మెట్లందురుకాబోలు! మే మేమి చేయుదుము? "న హి దృష్టేఽనుపపన్నం నామ." ఇది యిట్లే యున్నది. ఇం దనుపపన్న మేమి యున్నది? మేము కన్పడుదాని కప్పిపెట్టము. దృశ్యమానవిశ్వము ప్రతిబింబమా? బింబమా? సంవిత్సంక్రాంత మగుట ప్రతిబింబ మందుమా? అయిన బింబ మేది? బింబలక్షణము లేనందున బింబ మనరాదు. ఈ విశ్వభువనము బోధప్రతిబింబ మనియె యంటిమి. దర్పణముకన్న ముఖము వేరు. బోధముకన్న భువనము వే అగునా? కాదే! భువనమునకు ప్రతిబింబలక్షణ మున్నది. బింబ లక్షణము లేదు. నిర్నిమిత్తముగా భువనము బింబ మందురా? అనుడు! దోష మే మున్నదిలే? వివాద మే మున్నదిలె! ఇ దేమి భారమా? వస్తువునందే విద్వాంసుల కభినివేశము. బింబము లేకున్నను నిమిత్తాంతరమున ప్రతిబింబము కలుగవచ్చునా? ప్రియుడు దేశాంతర మేగినాడు. ఇంకను రాలేదు. ఆమెమనసు కలవరపడినది. భావనలో దిగినది. బయలు చూచినది. అద్దము చూచినది. స్మరణ ప్రభావమున ప్రియుడు భాసించినాడు. ఇట బింబ మేది? లేకున్నను ప్రతిబింబము కలిగినది. ఇట్లె ప్రియుడు దూరమునుండియు స్మరించి స్మరించి యద్దమున దయితాకృతిని సంక్రమింప జేసికొనినాడు. సంవిచారూఢము చక్కగ గోచరించును. సంవిద్విచ్ఛేదము కలిగిన జాడ్యమె పట్టును. ఏమియు స్ఫురింపదు. సర్వ మిది యంధ మగును. కాన నిమిత్తాంతరమున సంక్రమణము కుదురవచ్చును. నిమిత్త మే మందుము?

అతో నిమిత్తం దేవస్య శక్తయః సంతు తాదృశే.॥

విశ్వప్రతిబింబనమందు చిద్దేవుని జ్ఞానక్రియాదిశక్తులు నిమిత్తము లవుగావుత. ఇట్టిపక్షమున నేమియు దోషము వాటిల్లదు. జ్ఞానక్రియాదిశక్తులును స్వాతంత్ర్యశక్తి పరమార్థములు. ఆ దేవుని నిజైశ్వర్యమాత్రముననె విశ్వాధారధారిత్వ ముపపన్న మగును. ఈ పిండార్థమునె ప్రత్యభిజ్ఞాపరమార్థులు పలికిరి. భావమండల మిట్లు స్వాత్మపర్శితము.

ఇత్థం విశ్వ మిదం నాథే భైరవీయ చిదంబరే

ఈచెప్పినవిధమున చిత్ప్రకాశు డయిన సంవిన్నాథునందే విశ్వ మిట్లు భానము పొందినది. ఇంచన్యప్రసాద మేమియు లేదు. అదియె యున్న నింక స్వాతంత్ర్య మెక్కడిది? స్వాతంత్ర్య మన్నది విమర్శస్వభావము. అది ప్రకాశ పరమేశ్వరుని ముఖ్యస్వభావము. నిర్విమర్శప్రకాశము సంభవింపదు. ఉపపన్నమును కాదు. ఇదియె జడములకన్న నిందలి విశేషము.

అంతర్విభాతి సకలం జగదాత్మనీహ
యద్వ ద్విచిత్రరచనా ముకురాంతరాలే ।
బోధః పున ర్నిజవిమర్శనసారవృత్త్యా
విశ్వం పరామృశతి నో ముకుర స్తథాను.॥

అద్దములో చిత్రప్రతిభావమువలె నాత్మలో నీ సకలజగ మవభాసించుచున్నది. అ సంవిదాత్మ నిజవిమర్శనసారమున విశ్వము పరామర్శించును. అద్ద మిట్లు కాజాలదు. ఈ యామర్శ మన్నది కేవలము మానంప్రదాయసంకేతసారసిద్ధము కాదు. ఇది పరావాగ్రూపము. స్వరసోదితము. చిత్తునందు నాంతరీయకము." అని యంద రుద్ఘోషింపగలరు. ఆ విశ్వనాథుని యనన్యాపేక్షిత యనునది ప్రతిభాదేవి.

తాం పరాం ప్రతిభాం దేవీం సంగిరంతే హ్యనుత్తరాం

అది పరారూపము, ప్రతిభాత్మకము, దివ్యత్స్వభావము, అనుత్తరము, నిరతిశయ స్వాతంత్ర్యైశ్వర్య చమత్కారమయి, అనంతశక్తిచక్రోల్లేఖశోభిత.

ఇక నీ చిద్గగనవిలాస మవధరింపుడు! ఇందు విశ్వము ద్విధా యవభాసించును. ఒకటి వాచ్యాత్మావభాసము; రెండు వాచకాత్మావభాసము. ప్రధానముగ ప్రకాశశివుడె వాచ్యాత్మ విశ్వరూపుడుగ స్ఫురించును. విమర్శమామర్శ

స్వభావమున నుదీయమాస మగును. దేవు డకులస్వరూ పుడు. దేవి కులస్వరూప. అది పరాశక్తి. దేవుడు దేవిని వీడియుండడు. ప్రకాశ పరమేశ్వరు డొక్కడే పరతత్త్వము. అతడు పరపరామర్శాత్మకుడు, పూర్ణుడు, శివు డని శక్తి యని ప్రతినియతములయిన వ్యపదేశములు లేనివాడు, అనాఖ్యుడు, అనుత్తరుడు, అతడు స్వస్వాతంత్ర్యమున విశ్వ మవభాసింపజేయ దలచి మొదట తనయందు శివ శక్తిరూపత్వ మవభాసింపజేయును. పరాపర ఫలప్రద మయిన యనుత్తరనాథుని రశ్మిచక్రమహస్సు శివశక్తి విఖ్యాతము. కావున రుద్రుడుకాని రుద్రశక్తిగాని యమన స్కమున లయించును.

"యత్రోదిత మిదం చిత్రం
విశ్వం య త్రాస్త మేతి చ।
త త్కులం విద్ధి! సర్వజ్ఞ!
శివశక్తి వివర్జితం"

అని యంతర్వేపనము సంవిద్విదు లావేదించిరి. కుల మన్న సంవిదాత్మ శివశక్తి వివర్జితము. అందే యీ చిత్ర విశ్వ ముదయించును. అందె లయించును. సూక్ష్మపరా కుండలినీశక్తి శివునితో సంఘట్టము పొంది సముత్థిత మగును. ఇచ్ఛాజ్ఞానక్రియారూపము పొందును. రౌద్రీత్వ మున్ముద్రిత మొనరించును. అంబికాత్వ మవలంబిం చును. జ్యేష్ఠాత్వ మదిష్ఠించును. శివుడు శక్తిరహితుడు కాడు; శక్తి శివవర్జిత కాదు. వీని పరస్పరౌన్ముఖ్యరూప మయిన యామలరూపము విశ్వసర్గమున హేతువు. ఇంతకు నిది సారప్రసరము. శివు డకులశబ్దమున శక్తి కౌలికీశబ్ద మున వ్యపదేశము పొందును. వారి సంఘట్టము సమ్య క్చలనము. అదె స్పందము. వీరిద్ద రిప్పటి కనుత్తర రూపులె. ఇది "అ" వర్ణసృష్టినిదానము. ఈ శివశక్తుల సంఘట్టమున ద్వితీయవర్ణము "ఆ" ఉదయించును. ఇక ఇచ్ఛాద్యాత్మకమయిన విశ్వసర్గ మావిర్భవించినది. సర్గారంభమున సంఘట్ట మపేక్షిత మనుట సర్వప్రసిద్ధము. విశ్వసర్గమునందు శివశక్తుల రూపములు వేఱు వేఱుగా విచ్ఛిన్నములుగా నుండును. విశ్వోత్తీర్ణుడు శివుడు. విశ్వ మయ శక్తి. యామలరూప ముభయసమరసస్వభావము. అది విశ్వమయ మయినను విశ్వోత్తీర్ణము పూర్ణరూప మును. అందుననె యిది పరమోపేయ మని శాస్త్రము లన్నియు నవినవి.

పరాపరాత్పరం తత్త్వం సైషా దేవీ నిగద్యతే।
తత్సారం,తచ్చ హృదయం, సవిసర్గః పరఃప్రభుః॥

విశ్వోత్తీర్ణమయిన శైవరూపము పరము. విశ్వమయ మయిన శాక్తరూప మపరము. ఇది పరాపరములకన్న పరము, పూర్ణము. ఇది సార మిది హృదయము శ్రీ సారభట్టారకులు శ్రీహృదయనయరహస్యవిదు లిదె నిశ్చ యించిరి. ఇట్టి సంఘట్టమున చిదంశమునకు ప్రాధాన్య మున్నది. ఇక నీవిశ్వము సృజింపవలెనని పరప్రమాతకు పరామర్శ ముదయించును. పరామర్శము ప్రత్యవమర్శ నము. అదియె ఇచ్ఛాశక్తి సమనంతరసర్వశక్తుల కిది ప్రభవనిమిత్తము. అనంతశక్తివ్రాత మిందు గర్భీకృతమై యున్నది. అందుచే నీ ఇచ్ఛాశక్తి సర్వోత్కర్షయోగిని. ఇదియె మూడవ వర్ణోత్పత్తి. "ఇ" వర్ణము ఇచ్ఛాశక్తి. ఇందు చిద్ధర్మవిభవ మున్నది. ఆమోదజృంభ యున్నది. విశ్వసర్గప్రవర్తనములో మొదటిస్పందము కలిగి బహి రౌన్ముఖ్యమాత్రరూపమున నుండుటచే స్రష్టవ్యానారూషి తము ఇంకను సృజింపవలసినవాని రంజనము సంస్కా రము రాలేదు. ఇక ఇచ్ఛాశక్తి యాయా ఈషణీయవిషయ ముల యారూషణమున ప్రక్షోభము పొందును. అది యాశక్తి యాత్మప్రయత్నము. ఆత్మ ప్రయత్నరూపమును పొంది బాహిరమై వెలువడి ఈశ్వరత్వము భజించును. అప్పుడు "ఈ" వర్ణ ముదయించును. ఇదియె సారార్ధము. ఇచ్ఛాశక్తి ప్రక్షుబ్ధయై ఈశిత్రి యగును. అప్పుడు బహీ రూపమున దేవీస్వరూపములు ప్రస్ఫురించును. అనంత శక్తిరూపమున బహిరవభానము పొందుట ఐశ్వర్య మన వలెను. ఇప్పు డనంతశక్తు లుల్లానము పొందునవి యయి నను వాని బేదము స్ఫుటము కానందున శైవాద్వైశిక ములు. తమతమ స్వరూపము నవి యవభాసింపజేయు వ్యాపారమున శోభించును. ఇవి శివమార్గము నిర్దేశింప గలవు. ముక్తిమార్గము నివి నిరోదింపవు. ఘోరాదిశక్తులు నిరోధకములు. ఇవి యఘోరాదిశక్తులు. ఇచ్ఛాశక్తి కిట్టి ఈశిత్రిస్వభావమున "ఈ"వర్ణ ముదయించును.

స్వాత్మప్రత్యవమర్శో యః ప్రాగభూ దేకవీరకః।
జ్ఞాతవ్యవిశ్వోన్మేషాత్మా జ్ఞానశక్తితయా స్థితః॥

పరామర్శ మొకటి యున్న దంటిమికదా! అది యేక వీరకము. పరామర్శము ప్రక్షోభము పొందకపూర్వ మంతకు వేఱయిన విమృశ్య మేమియు లేనందున స్వాత్మమాత్ర నిష్ఠము. విశిష్టముగా తెలియదగిన విశ్వము తెలియుటకై లో జ్ఞానశక్తిగా స్పందింపగా నొక "ఉన్మేష" మాద్యపరి స్పంద ముదయించును. ఇది పంచమబీజనిర్ణయము. 'ఉ' వర్ణ మిట్లవతరించినది. ఈ జ్ఞానశక్తి పరాపరాదేవీ స్వభావ, ఘోరమాతృమండలి నిది సృజించును. ఈ దేవీ మండలి మిశ్రకర్మఫలాసక్తి కలిగించును. ముక్తిమార్గము నిరోధించును. అందుననె ఘోర యనుట. ఇంక నిది శుద్ధాశుద్ధమార్గైకదీపిక. కాని ఘోరతర్యాదులవలె అధోధః

ప్రతిని కాదు. ఇచ్ఛాశక్తిలోవలె జ్ఞానశక్తియందును ద్వైవ మున్నది. జ్ఞేయాధిక్యమున జ్ఞేయానాధిక్యమున నిభేదములు కలుగును. జ్ఞానముకన్న జ్ఞేయాంశ ముద్రిక్తమై ప్రస్ఫుటమై క్షోభము పొందునేని రూపరూపితముగా భావభావితముగా చిత్రాకారము దరించును. అప్పుడు జ్ఞేయమె యధిక మయి నట్లు గుర్తించునది. అప్పుడు జ్ఞానము జ్ఞానమాత్రరూప మున సంకోచము పొంది యపూర్ణతాభాసనము కల దగును. ఇదియే ఊనతాభాసనము. ఇది షష్ఠవర్ణోదయము. "ఊ" ఆవిర్భవించినది.

రూఢం తజ్జ్ఞేయవర్గస్య స్థితిప్రారంభ ఉచ్యతే।
రూఢి రేషా విబోధాబ్ధే శ్చిత్రాకారపరిగ్రహః॥

ఈ సంవిత్సంకోచము సంజాతాంకురము కాగా ప్రరో హము కలిగిన దని రూఢమయిన దని తెలియవచ్చును. అట్లు రూఢమై జ్ఞేయవర్గమునకు స్థితి ప్రారంభ మగును. ఇది స్థితిప్రారంభమె కాని, సాక్షాత్స్థితి కాదు. ఇందు క్రియా శక్తి యింతవఱ కేమియు లేదు. ఈ రూఢి యన్నది విబో ధాబ్ధి చిత్రాకారము స్వీకరించుట. ఇంతియె మహార్థము. ప్రరోహ మని వేరు లేమ. జ్ఞానాతిరిక్తముగ జ్ఞేయ మన్న దే మున్నది? జ్ఞానమె యాయాభాసాత్మకమై స్ఫురించును. సంవిత్సాగరము చిత్రాకారము ధరించుట హేతువుగా నిది కల్గినది. ఈ యంశ మయోగులు గుర్తింపజాలరు. యోగులు గుర్తింతురు. క్రియాశక్త్యాత్మకమయిన స్థూల భేదము వారు తెలియగలరు ఇట్లు పరవిమర్శముఖ్యముగా నిట్లు పరామర్శషట్కము కలిగినది. ఇక పరస్పరము సంఘట్టము పొందగా నిఖిలపరామర్శ ముదయించును. వర్ణసంతతిలో సంతట నీ స్వరషట్కమె మూలము.

అ—అనుత్తర శివశక్తి స్పందము
ఆ—శివశక్తుల ఆనందసంఘట్టము
ఇ—పరప్రమాతృప్రత్యవమర్శనము. ఇచ్ఛాశక్తి
ఈ—ఇచ్ఛాశక్తి ఈశ్వరీరూపము
ఉ—జ్ఞానశక్తి పరామర్శముయొక్క ఉన్మేషము
ఊ—జ్ఞానముయొక్క ఊనతాభాసనము

విశ్వము పరమేశ్వర ప్రకాశమున భాసించు నని మొదటి మాట. బింబప్రతిబింబధర్మ మని యెంతయో చెప్పితిమి కాని యిందు బింబము లేదు. లేకున్న నేమి? బింబ వాచోయుక్తి యేలలే! పరమేశ్వరశక్తియె విశ్వభావ హేతువు. విశ్వప్రతిబింబము ధరించినందున పరశివుడు విశ్వాత్మకుడు. విశ్వము సంవిన్మయము. చైతన్యవ్యక్తిస్థాన ము. విశ్వాత్మకమయిన పరమేశ్వరస్వరూప మనామృష్టము కాదు. చిత్స్వభావమున స్వరూపామర్శమున్నది. ఈ యా మర్శము సాంకేతికము కాదు. పరనాద గర్భము. చిత్పరా మర్శ మెంతగా విశ్వవ్యవస్థాపక మగునో పరమేశ్వర శక్తి కలాప మంతగా నామర్శించును. పరమేశ్వరుని యాశక్తులు మూడు ముఖ్యములు. అనుత్తరము—ఇచ్ఛ—ఉన్మేష మని. ఆది "అ-ఇ-ఉ" అనెడు పరామర్శత్రయము. ఈ త్రితయ మున సర్వశక్తిప్రపంచ మావిర్భవించును.

అనుత్తరమందలి విశ్రాంతి ఆనందము
ఇచ్ఛయందలి విశ్రాంతి ఈశనము
ఉన్మేషమందలి విశ్రాంతి ఊర్మి

ఈపరామర్శత్రయమె "ఆ - ఈ - ఊ". ఇందు మొదటి పరామర్శత్రయము ప్రకాశభాగసార మగుట సూర్యాత్మక మని, చరమపరామర్శత్రయము విశ్రాంతిస్వభావాహ్లాద ప్రాధాన్యమున సోమాత్మక మని గ్రహింపవలెను. ఊర్మి యనునది క్రియాశక్తిప్రారంభము. ఇంతవఱకు క్రియా శక్త్యంశము జ్ఞానశక్తిప్రధాన మగుటవలన కర్మాంశమున కింకను అనుప్రవేశము లేదు. కర్మానుప్రవేశమున గలుగు విశ్వచిత్రచరిత్ర మిక చర్చింతుము. (సశేషము)

అఖండదీపము - దాని ఆవశ్యకత్వ లక్షణము

పండిత వేదాంతం విప్రనారాయణాచార్యులు
కృష్ణా జిల్లా రెలిజియస్ యిన్‌స్పెక్టర్, బందరు, నిజాంపేట.

అజస్రదీపము ప్రతిదేవాలయమందును ఉండితీరవలెనను నియమము ఆగమశాస్త్రవిహితమా? లేకలౌకికమా? అనునది ప్రకృతాంశము; అజస్రదీపమనగా ఎల్లపుడుప్రకాశించునదని యర్థము. (శ్లో, నిత్యా నవరతాజస్రమితికోశకారాః) దీనికే అఖండదీపమనియు అనిర్వాణదీపమనియు నామాంతరములు. ఆలయములందు అజస్రము దీపమును బ్రకాశింప జేయుటకు భగవచ్ఛాస్త్రసంహితా కారులందరును అంగీకరించియుండిరి. అట్లంగీకరించుటకు విగ్రహారాధనప్రవర్తకులును శ్రీవైఖానసకల్పసూత్రకారులును అగు శ్రీవిఖనోమునీంద్రులు 'సగుణే బ్రహ్మణి బుద్ధింని వేశ్య పశ్చాన్నిర్గుణంబ్రహ్మశ్రిత్య మోక్షేనిత్యంయత్నంకుర్యాత్' అనిచెప్పియుండుటయే ముఖ్యకారణమని తలచవచ్చును; అనగా సాకార పరబ్రహ్మమందు బుద్ధిని నిలిపి చిత్తస్థైర్యము కలిగిన పిదప నిరాకారబ్రహ్మమును (మాంసచక్షుర్గోచరుడుగాక దివ్యచిన్మయరూపముతో వెలుగొందువానిని) ఉపాసించుచు మోక్షమును సాధించవలెననుట సగుణనిర్గుణశబ్దముల కర్థాంతరములు చెప్పదగి యున్నను, ప్రకృతమందు సగుణబ్రహ్మమనగా భౌతికవికృతములైన శిలా దారు లోహాదులతో నిర్మింపబడి మాదృశులకు మాంసచక్షుర్గోచరమగు అర్చావతార దివ్యమంగళవిగ్రహరూపమనియు నిర్గుణబ్రహ్మమనగా (శ్లో) తేజస్తేజస్వినామహమ్, అనిగీతలోచెప్పినట్లు అతిహితతేజస్వియై (శ్లో) ధ్యేయస్సదాసవితృమండలమధ్యవర్తీ నారాయణస్సరసిజాసనసన్నివిష్టః. కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ హారీహిరణ్మయ వపుర్ధృతశంఖచక్రః॥ అనిచెప్పబడుచున్న అప్రాకృత దివ్యచిన్మయ విగ్రహరూపముతో మాదృశులకు మాంసచక్షుర్గోచరుడుగాక తేజస్తత్త్వమైనదీప జ్వాలయందవ భాసించుచున్న పరబ్రహ్మ మనియు చెప్పదగియున్నది. శ్రీవైఖానస భగవచ్ఛాస్త్ర సంహితాకారులు విగ్రహారాధనమువలన కలుగుప్రయోజనమును విశదీకరింపుచు (గ) "సదీర్ఘాయుశ్శ్రీపుత్ర దారగృహక్షేత్రా రామయశస్సంపదశ్చ ఇహలోకేచిరమనుభూయ దేహావసానే సద్యశ్శంఖచక్రధరః శ్యామలాంగః చతుర్భుజోభూత్వాగగనే గరుడారూఢః సర్వదేవతానమస్కృతః రవిమండలంభిత్వా తస్యోపరి చంద్రమండలం ధ్యాయన్ గతిమార్గేణ సర్వాన్ లోకానతీత్య సత్యలోకేప్రతిష్ఠితం అనాదిజగద్బీజం అశేషవిశేషం నిత్యానందం అమృతరసపానవత్సర్వదాతృప్తికరం పునరావృత్తిరహితం శాశ్వతం పరంజ్యోతిః ప్రవిశతి" అనిచెప్పి యున్నారు. పరంజ్యోతిప్రవేశమనగా శేషశేషిభావముచెందుట. అఖండదీపము నిర్గుణపరబ్రహ్మ రూపమగుటచే సాకార పరబ్రహ్మోపాసన మందొకమెట్టెక్కిన మానవుడు మాంసచక్షుర్గోచరుడుగాని నిర్గుణపరబ్రహ్మమునుపాసించుటకనువగు నట్లు సాకారపరబ్రహ్మము యొక్క సన్నిధానమందు నిరాకార పరబ్రహ్మరూపమైన అఖండదీపమునుగూడ బ్రతిష్ఠించునట్లు శాస్త్రకారులు చెప్పియుండిరి. అజస్రదీపము యొక్క యాథార్థ్యమవగతము జేసికొనలేని మానవులకు దానియందలిశ్రద్ధా భక్తులతిశయించుటకుగాను (శ్లో) అహోరాత్రమనిర్వాణం దీపమారోపయేన్నరః॥సర్వపాపవిశుద్ధాత్మా విష్ణులోకేమహీయతే॥ సర్వకాలంచ చక్షుష్మాన్ మేధావీదీపదోనరః। సువర్ణమణిముక్తాఢ్యం మనోజ్ఞమతిశోభనమ్। దీపమాలాకులందివ్యం విమానమదిరోహతి। తస్మాదాయతనే విష్ణోర్దద్యాద్దీపం ప్రయత్నతః॥ సాకారపరబ్రహ్మము యొక్క సన్నిధానమందు రాత్రింబవలును ఎడతెగకబ్రకాశించు దీపమును ప్రకాశింపజేయుటచే ఐహికమందు మేధావియై వృద్ధాప్యమందుకూడ దృష్టిలోపము లేక మనగలడనియు ఆముష్మికమందు సమస్తపాపములచే విడువబడినవాడై మణిముక్తాలంకృతమై ప్రకాశవంతమైన దివ్య విమానమునెక్కి విష్ణులోకము జేరగలడనియు అఖండదీపదాన ఫలమునుచెప్పియుండిరి. నాస్తికులగువారు అజస్రదీప పాత్రమందు తైలము పోయక దీపోపశమనము జేయుదురేమోనని తలచి (శ్లో) తంచదత్వాఽన్నహీ నోపినచ తైల వియోజనమ్ కుర్వీత దీపహర్తాచమూకోంధో జాయతేజడః ॥ అజస్రముగా సంకల్పించి ప్రకాశింప జేసినదీపమును నేయిగాని నూనెగాని బోయక దీపోపశమనమగునట్లు చేసినచో ఉత్తరజన్మమందు మూగవాడుగను గ్రుడ్డివాడుగను మత్తుడుగను జన్మించి క్లేశమనుభవించుననియు తనకుదినుట కన్నములేకున్నను దీపపాత్రయందు నూనెలేకుండినట్లు చేయగూడదనియు దీపోపశమనఫలమును కఠినముగాజెప్పియుండిరి. ఇదియునుంగాక (శ్లో) సర్వేషామేవదేవానాం దీపః ప్రియతమోభవేత్। సంధ్యాదీపవిహీనేతు శ్రీదైవత్యంసవైష్ణవమ్। అగ్నేయంచసకృద్ధుత్వా దీపాంశ్చద్విగుణందదేత్। అజస్రదీపవిచ్ఛేదేశతమష్టోత్తరం యజేత్ (తా) దేవతలందరకు దీపము (ప్రకాశము) చాలాప్రీతికరమైనది కనుక సంధ్యాకాలములందు (భూతబేతాళ గణములు, సంచరించువేళ) దేవతాసన్నిధిని దీపదానము చేయతగియున్నది; ప్రాలుమాలికచేగాని మరపుచేగాని సంధ్యా

కాలములందు దేవతాసన్నిధిని దీపదానము జేయకున్నచో శ్రీదైవత్యమును అతోదేవాదిషడ్వైష్ణవ మంత్రములను అగ్నేయ దైవత్యమును నిత్యాగ్నిహోత్రమందు హోమముచేసి ఒక దీపమునకు రెండు దీపములు వెలిగించవలెను. అజస్రదీపమే విచ్ఛేదమగుచో ఈపైజెప్పిన భాగములను నూటయెనిమిది పర్యాయములు హోమముజేసి ప్రతిదినము ప్రకాశించు జ్వాలా ప్రమాణమునకన్న రెట్టింపుజ్వాలతో ప్రకాశించునట్లు చేయదగియున్నది. ఇట్లుగాజెప్పియుండుటజూడ మహాప్రతిష్ఠా కాలమునకు ముందుగాజేయబడు అంకురార్పణదినమందు అజస్రముగా సంకల్పించి చేయబడినదీపము ఆలయార్చనము జరుగుచున్నంతకాలము సురక్షితముగా సంరక్షించవలసినదని మహర్షులనిశ్చితాభిప్రాయము. ఈఅజస్రదీపము ద్రవ్యభేదము తోను లక్షణభేదముతోను ఉత్తమము మధ్యమము అదమము అనిమూడువిధములు యథా (శ్లో) ఉత్తమందీపదానంతు కాపిలేనఘృతేనవై । శ్వేతపంకజనాళోద్థైః సూత్రైః కృత్వాతువర్తికామ్। అష్టాంగుళోచ్ఛ్రియ జ్వాలోదీప ఉత్తమఉచ్యతే॥ (తా) తెల్లదామరతూడులలోని దారములతో వత్తినిజేసి కపిలధేనువు యొక్కనేతితో మానాంగుళమున నెనిమిదంగులముల ఎత్తున ప్రకాశించు జ్వాలగలదీపము ఉత్తమమనియు (శ్లో) ఉక్తపంకజనాళోద్థైః సూత్రైః కృత్వాతువర్తికామ్। షడంగుళోచ్ఛ్రియజ్వాలో మధ్యమోగవ్యసర్పిషా ॥ (తా) పైజెప్పబడినదారములతో చేయబడిన వత్తినివేసి ఆవునేయిపోసి మానాంగుళమున ఆరంగుళముల ఎత్తుజ్వాలాప్రకాశ ముండునట్లు ప్రకాశింపచేయబడు దీపము మధ్యమమనియు (శ్లో) తైలేనకల్పితోదీపః పిచువర్తికయుతోఽధమః। త్రియంగుళోచ్ఛ్రయజ్వాలో ద్వ్యంగుళోచ్ఛ్రయఏవవా ॥ (తా) ప్రత్తితోచేయ బడిన వత్తినివేశి తిలతైలమునుబోసి మూడంగుళముల ఎత్తున గాని రెండంగుళముల ఎత్తునగాని జ్వాలాప్రకాశముండు నట్లుచేయబడుదీపము అధమమనియు చెప్పబడుచున్నది. మహారాజశ్రీ సి. వి. యల్. వరప్రసాదరావుగారు హిందూమత దేవాదాయశాఖా డిప్యూటీకమిషనరుగా వచ్చినతరువాత ప్రతిదేవాలయమందును అజస్రదీపము ముఖ్యముగా ఉండితీర వలెనను శాస్త్రవాదమును బహిరంగపరచి తత్తదాలయపరిపాలకులకు తమ తమ దేవాలయములలో అఖండదీపముప్రకా శింపచేయునట్లు ఉత్తరువులు జారిజేసియుండిరి. బుద్ధిమంతులగు దేవాలయపాలకులు కొందరు వారియాజ్ఞను పాలిం చుచు శాస్త్రకారులచే నధమపక్షముగా అంగీకరింపబడిన పిచువర్తికయుతతిలతైలదీపములు ప్రకాశింపజేయ ప్రారం భించిరి; అవియును శాస్త్రములోజెప్పినటుల మూడంగుళముల ఎత్తుజ్వాలతోగాని రెండంగుళముల యెత్తుజ్వాలతోగాని ప్రకాశింపక మిణుకు మిణుకు మనుచు నుండుటకు కారణము ఆరాధకులలోపమో అలయపరిపాలకులలోపమో తెలియ కున్నది. మూడంగుళముల ఎత్తులతోప్రకాశించు దీపమున కొకయహోరాత్రమునకు ముప్పదితులముల నూనెకావలసి యుండునని తలచబడుచున్నది. ఆలయపరిపాలకులు పై జెప్పినపరిమితి ప్రకారము ద్రవ్యమిచ్చుచుండినచో అట్లుగా మిణుకు మిణుకులాడు చుండుటకు కారకులు ఆరాధకులేయనియు పైపరిమితిప్రకారము ద్రవ్యమీయకున్నయెడల ఈలోప మాచరించువారు ఆలయపాలకులనియు మనమూహించవచ్చును. (శ్లో) ధర్మోరక్షతి రక్షితః ॥శాస్త్రోదితధర్మమును కాపాడుట వలన ఇహపరసుఖములు లభించును; గాన ఆలయపరిపాలకులును ఆరాధకులును అజస్రదీపసంరక్షణ మందెవరిలోప మున్న వారుసరిదిద్దుకొనుచు ప్రతిదేవాలయమందును అజస్రదీపము అజస్రము మూడంగుళముల ఎత్తుజ్వాలతో ప్రకాశించు నటుజేసి ధర్మసంత్రాణము జేసెదరుగాక.

ధర్మోరక్షతి రక్షితః

ఇతిశమ్.

ఆ హ్వా న ము

కృష్ణాజిల్లా దేవాలయముల ధర్మకర్తల మహాసభ తే 1—10—55 దీన విజయవాడ రామమోహన గ్రంథాలయ భవనమున జరపబడును. గాన కృష్ణజిల్లాలోని ధర్మకర్తలు అందరు దయచేసి సభల జయప్రదము గావింప ప్రార్థితులు.

ఇట్లు,
విన్నవించు భవదీయుడు,
లింగంనేని - పెదకుటుంబరావు,
కన్వీనరు.

తే. 30—8—55
మకాం - బందరు

స మీ క్ష

1. పుష్కర నిర్ణయము :—ఈ విషయమునుగూర్చి శ్రీ గౌతమీవిద్యాపీఠము రాజమహేంద్రవరమువారు ప్రచురించిన చిఱుపుస్తకము మాకార్యాలయము చేరినది. పండితవాదము లెట్లున్నను ప్రజలను ఈవిరుద్ధాభిప్రాయములు సంశయగ్రస్తులఁ జేయు ననుటకు సందేహము లేదు. ఈ గ్రంథమున చాల ఆక్షేపణలకు సమాధానములు శాస్త్రోక్తమున నిచ్చియున్నారు. 1. గడచిన పుష్కర మయి పన్నెండుయేండ్లు కాలేదు అనుసంశయము చర్చితము. 2. గురున కతిచారమా యను విషయమునుగూత సాకల్యముగఁ బరిశీలించియున్నారు. 3. అన్నివైరుధ్యముల కాస్పదమగు అయ నాంశనిర్ణయము. ఈ యన్నియంశముల నిర్ణయమునకు సరియగు పండిత పరిషత్తును పుష్పగిరిపీఠమువారు సమకూర్చి యుండిన బాగుండెడిది. తదభావమున గవర్నమెంటువారే సమకూర్చుట బాగు. రెండుపక్షము లున్నప్పుడు ఈ వత్సరమే పుష్కరమను నిర్ణయము వారి కనుకూలముగ ప్రభుత్వము ఏర్పాట్లు చేయుట వాంఛనీయము.

2. మల్లేశ్వర విజ్ఞప్తి :—కర్త: చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు. 101 పేజీలు ⅛ డెమ్మిసైజు. వెల రు. 1–4–0 ప్రాప్తిస్థానము: వేంకటేశ్వర పబ్లికేషన్ - కడియం (పోస్టు.) తూర్పుగోదావరి జిల్లా.

తెనుగున నాత్మచరిత్రకు సంబంధించి రచితములైన గ్రంథములు అల్పసంఖ్యాకములే. లక్ష్మణకవి రావణ దమ్మీయము, జగ్గకవి చంద్రరేఖావిలాపము ఈజాతివి. పోయిన శతాబ్ది కొసను ఇట్టి గ్రంథములు బహుళములైనవి. వీనికి మార్గదర్శకములు శ్రీ తిరుపతి - వెంకటేశ్వర కొప్పరపు కవుల వాదములలో నుద్భవించిన పుస్తకములు కాబోలు.

ఈగ్రంథము నట్టిదే. కీర్తిశేషులు ఆస్థానకవులు అనేకబిరుదాంకితులు చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు, కొందరు తమ్ము అనేకబాధలు పెట్టగా నూరియం దున్న దేవాలయమున నవాచ్యములు చేయగా తన్నివృత్తికై ఈగ్రంథమును రచించిన ట్లందున్నది. విషయము శ్రేష్ఠమని శాశ్వతముగ నిలుచు కవితకు పాత్ర మనిగాని చెప్పలేము. కీర్తిశేషుల ఆత్మవిశ్వా సము ధారాశుద్ధి తమ శాపానుగ్రహశక్తులపై గల నమ్మిక ఈపద్యములందుఁ దాండవించుచున్నవి. ఉత్తరకాలమున కిట్టి గ్రంథములవలన నానందాదు లొదవునను నమ్మకము లేకున్నను శ్రీవారి చరిత్రయం దీ యధ్యాయము విస్మృతము గాకుండాజేయుటకు మాత్ర మిది యుపకరించును.

శ్రీ నడిమింటి సర్వమంగళేశ్వర శాస్త్రిగారి జీవిత చరిత్రము :—కర్త, శ్రీ నడిమింటి పతంజలిశాస్త్రి గారు బి. ఏ బి. యల్. అడ్వొకేటు, పార్వతీపురము. ⅛ డెమి. పే 76లు. వెల రు 1—4—0.

ఈ కాలమున పుట్టినజాతిని పుట్టినకులమును పుట్టినవంశమును తక్కువ చేసికొని అవమానమును భావనచేయుట సామాన్యము అట్లుగాక పూర్వుల పాండిత్యపు భావముల గ్రహించి రెంటియందు పూజ్య భావముతో వారి యుత్కర్షను. గి_ర్తించుట అపూర్వము, సంతోషదాయకము. పతంజలి శాస్త్రిగారు తమ ముత్తాతగా రగు సర్వమంగళేశ్వరశాస్త్రి జీవిత ఘట్టములను తేటతెనుగున శ్రమ కోర్చి రచించిరి.

సర్వమంగళేశ్వర శాస్త్రిగారు వ్యాకరణమున సాహిత్యమున మంత్ర శాస్త్రమున సాటి లేనివారు. సద్యఃస్ఫురణ చతురోక్తులందు వారికి వారే సాటి. వారి కథల నిప్పటికిని విశాఖ శ్రీకాకుల మండలముల చెప్పుకొందురని వినికిడి. ఆ కథలయందుఁ గొన్నిటిని ఈ గ్రంథము శాశ్వతముచేయుచున్నది. ఇంకను లిఖింపవలసినవి యెన్నియో యున్నట్లున్నది.

శాపానుగ్రహశక్తులు పూర్వుల కున్నవని అధునికులు నమ్మరు. అట్లే దేవతాశక్తులనుగూడ జగన్నాథ దేవాలయ ప్రసాద నిరాకరణఫలమగు శాస్త్రిగారి యందత్వము దేవతా విషయమున నాధునిక భ్రమను పోగొట్టుచున్నది. వారు మయూర కవి సూర్యశతకమును రచించి యారోగ్యమును బడసినట్లు జగన్నాథాష్టకముచే గన్నులను బడయుట అద్భుతము లైనను జరిగినవే. అప్పుడపుడు శాపాలాపనము చేసినవారైనను సర్వమంగళ శాస్త్రిగారు సర్వమంగళులురే

ఈ గ్రంథము నింకను పెంచి విశేషముల నింకను సమృద్ధిగా నిందు ప్రచురించిన బాగని మాకుఁ దోఁచుచున్నది.

కృతజ్ఞతా నివేదనము

శ్రీతిరుమల తిరుపతి దేవస్థానంవారు వారి ప్రచురణ గ్రంథముల నుచితముగా "ఆరాధన" పత్రికా కార్యాలయ మునం దుపయోగమునకై దయచేయించిరి. వారికి మా కృతజ్ఞతా వందనములు.

శ్రీరామశరణ్ కుందుర్తి వేంకటనరసయ్యగారు యీక్రింది గ్రంథము లుచితముగా "ఆరాధన" పత్రికా కార్యా లయమునకు దయచేయించినారు. వారికి మా అభివందనములు.

1. శ్రీరామనామ ప్రభావము.
2. పరమార్థ తత్త్వము.
3. సంకీర్తన మీమాంస.
4. కలిసంతరణోపనిషత్తు. (హరినామ ప్రభావము.)
5. భగవత్ప్రాప్తి-ఉపాయములు.
6. మహాసంకీర్తన.
7. అర్థపంచకము.
8. భగవన్నామ ప్రభావము.
9. శ్రీరామ పూజావిధానము.
10. శ్రీరామ మంత్రానుష్ఠానము.
11. భారతీయదర్శనము-(ప్రథమ ఖండము.)
12. నరసదాసు కీర్తనలు-(శ్రీరామ భజనకీర్తనలు.)

వార్తలు

గౌరవనీయ మంత్రివర్యులు శ్రీ చంద్రమౌళిగారి ఉభయగోదావరీమండల పర్యటనము

19-8-55 తేదీ రాత్రి శ్రీ మంత్రివర్యులు రాజమహేంద్రవరమునకు విచ్చేసిరి. 20-8-55 తేదీన ఉదయం ధర్మకర్తలు-అర్చకులు-ఉభయుల సమష్టిసమావేశమున కధ్యక్షతవహించి ఉభయులను సమరసతతో వ్యవహరించి దేవాలయాస్తుల తగాదాలను పరిష్కరించుకొని కోర్టులకు పోవద్దని రాజీతో వ్యవహరింపమని యమూల్యమగు సలహాలనొసంగిరి. ఈ ఉభయుల సమావేశము రోజంతయు కొనసాగి చివరకు రాత్రి 2 గంటలకు ఉభయులు మంత్రివర్యుల సలహా ప్రకారం అంగీకారమునకు వచ్చి రాజీషరతులకు అంగీకరించిరి. (రాజీనామాషరతులు వేరుగా ప్రకటింపబడినవి.)

ధర్మకర్తల తరపున దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు అర్చకులతరపున డాక్టరు హరిగారు రాజీనామాషరతుల పత్రంపైన సంతకములుచేసిరి. 21-8-55 తేదీ ఉదయం శ్రీ మంత్రివర్యులు శ్రీ ద్రాక్షారామభీమేశ్వర స్వామిని సేవించుకొని తాళ్ళరేవుమీదుగా సాయంకాలమునకు కాకినాడకు విచ్చేసిరి.

సాయంకాలం కాకినాడ పి. ఆర్. కాలేజీ విద్యార్థుల సభలో నుపన్యసించుచు ఆర్షమతమును, భారతీయనాగరికతను, సంస్కృతిని జాతీయతను విద్యార్థు లలవరచుకొనవలెనని యుపన్యసించిరి. పిదప కాలేజీయందే పండితపరిషత్సమావేశమునకు అధ్యక్షతవహించి పండితులు వైదికవిజ్ఞానమును ప్రజాబాహుళ్యమున కందజేయుటకు పాటుపడి ఆర్షసంప్రదాయమును, భారతీయధర్మమును కాపాడవలెనని యుపన్యసించిరి. 22-8-55 ఉదయం కాకినాడ నుండి పిఠాపురంమీదుగా అన్నవరం విచ్చేసిరి. అచట శ్రీ వీరవేంకటసత్యనారాయణస్వామివారి పూజలు తమ గోత్రనామములతో స్వయంగా జరిపించుకొనిరి. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణమంటపమునందు పండితసమావేశమున కధ్యక్షతవహించి సభను జయప్రదముగా నిర్వహించిరి. సాయంకాలం అన్నవరం దేవస్థానంవారిచే నూతనముగా నిర్మింపబడిన వసతిగృహమును తెరచిరి. (ఫోటో కవరుపేజీయందు చూడసగును) తరువాతను పంపానదీతీరమున యాత్రికుల స్నానార్థము నిర్మింపబడిన స్నానఘట్టమును తెరచిరి.

5-9-55 తేదీన శ్రీ మంత్రివర్యులు అంతర్వేది వెంచేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని సేవించిరి. అచట రైతులు-అర్చకులను సమావేశపరచి దేవాలయ భూములసొత్తును అన్యులు అనుభవించుట తగదని సలహాయిచ్చి దేవునికి రాగభోగాదులకు, ఉత్సవములకు, దేవాలయనిర్వహణమునకు దాతలు యిచ్చిన ఆస్తులు అక్రమంగా యితరులనుభవించుట న్యాయముకాదని సలహాయిచ్చుచు రైతులకును, అర్చకులకును నష్టములేకుండునట్లు దేవాలయనిర్వహణ సక్రమముగ నిర్వహింపబడునట్లును సమకూర్చుకొను అంగీకారముతో వ్యవహరింపమని సలహాయిచ్చిరి. రైతులు, అర్చకులు అట్లు అంగీకరింపనియెడల పూర్తిగా నష్టపోయెదరని హెచ్చరించిరి.

6-9-55 తేదీన తణుకునందు పండితసమావేశము నేర్పరచిరి. పండితుల విజ్ఞానమును ప్రజాబాహుళ్యమున కందజేసి Socialistic State లో ధనము విషయమై తారతమ్యము విపరీతంగా నుండక అందరికిని సమానమగు స్వత్వములు కలుగజేయుటకు ప్రభుత్వం, ప్రజలు యెట్లు ప్రయత్నించుచుండిరో అట్లే విజ్ఞానధనులగు పండితులుకూడ తమ విజ్ఞానధనమును దాచిపెట్టుకొనియుండక అందరికిని పంచిపెట్టిననాడే నిజమైన భారతీయుల ధర్మమును నిర్వర్తించినవారగుదురనియు, దేవాలయములు పూర్వపు ఔన్నత్యమునకు రావలెనన్న పండితులు ప్రజాసామాన్యమునందు భక్తి ప్రచారమునొనర్పవలెననియు, పూర్వపు ఋషులవలె కాలానుగుణముగ పండితులు నేటి సమాజమునకు వలయు విజ్ఞానమును వెదజల్లుటకు ముందుకురావలెననియు తమ మృదుమధుర శైలిలో గంభీరముగా నుపన్యసించిరి.

గు రుః

విభాగో నిర్వచనం చ

గురుర్బ్రహ్మ గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షా త్పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ॥

లోకే జన్మవతాం నరాణాం సామాన్యేన ద్వివిధంజన్మ ; శరీరతః విద్యాతశ్చ । శారీరజన్మనో మాతాపితరౌ కారణం, విద్యాజన్మనస్తు గురుః ; ద్వయోరపి జన్మనోః విద్యాజన్మ ఉత్తమం దుర్లభం చ, అతః తత్కారణభూతో గురురపి సర్వోత్తమః ॥ విద్యాపి ద్వివిధా ఆధిలౌకికీ ఆధ్యాత్మికేతి । ఆధ్యాత్మికవిద్యా నిగూఢా దుర్గ్రాహ్యా ; తత్ర గురుః అత్యంతం ఆవశ్యకః । తదనుగ్రహేణ వినా ఆధ్యాత్మిక జ్ఞానం ముముక్షుః అధిగంతుం న ప్రభవతి. అతః గురుః జిజ్ఞాసుభిః సర్వదా సంసేవ్యః.

the technique of young Rajendra, to consolidate his victory. Restoring order like this, and having reinstated his own uncle, against whom he fought, as viceroy, he smashed the western chalukyan invasion, with a safe rear, thus avoiding a battle on two fronts. This brilliant strategy of Rajendra yielded rich dividends and laid deep the foundations, for his later glory as a most illustrious chola monarch. Viewing this military capacity for leadership displayed by Rajendra, one is reminded by the following principle of military strategy enunciated by Eisenhower in the world war II. "Against divided hostile forces, more than one leader of the past has successfully employed mobility and surprise to concentrate, his own forces first against one isolated portion of the enemy and, after defeating it, turned with overwhelming power to the destruction of the second. Never before, however, had this simple method of war been applied on a scale broader than continental in scope. But the conception was first as correct globally as it was locally". Rajendra's compaigning and military leadership will constitute a glorious page in the military history of South India, if ever one comes to be written. Rajendra was not only an exceptionally competent warrior, but he was a greater diplomat and administrator also. He knew the difficulty of ruling over a sullen and alien people, from a distant seat of empire, and therefore he evolved a scheme of sending his relatives as nominal viceroys, and employing the local chieftains as generals and viceroys and investing them with real power. This had the double advantage of ensuring the loyalty of these chiefs to the emperor, to whom they owned their position, and at the same time the loyalty of the people was else ensured as effective power was weilded by their own chieftains. This was an original innovation of Rajendra, and this afforded a splendid opportunity for the rise of the Velnadu chieftains, who started as the chiefs and ministers of the chola viceroys. As time went on, even the nominal viceroys were discontinued and the chieftains were locally free, but bound by a faithful tie of loyalty to the emperor. This is fully proved by the fact that almost all the Velnati chieftains refer to the chola suzerain, in very affectionate terms. Moreover, when the later invasions of western chalukyas came, these solidly stood by the cholas and ensured peace in the country. The far sight and sagacity of Rajendra is proved by the fact that this system worked well till an equally great empire viz. the Kakathiyas rose to power. Many of the chieftains were so loyal to their chiefs, that they called themselves after their masters like 'Rajendra-Choda Gonka' etc. Thus was born the Velnadu chieftains. Their main chronology as gleaned from various inscriptions (per e.g. Ep. Ind. IV 35 ; Ep. Ind. IV 270) is as following:

Malla I
|
Eriyavarman
|
Kudyavarman I
|
Malla II
|
Kudyavarman II
|
Erraya
|
Nanni Raja
|
Malla — Panda — Vedura I — Ganda — Gonka I (1076 A.D.–1106 A.D.)

Ganda → Vedura II

Vedura II, Gonka I →
Choda I (1109–1136 A.D.)
|
Gonka II (1136–1161 A.D.)
|
Choda II
|
Gonka III
|
Prithviswara

Of these, Gonka I, Choda I, Gonka II, and Choda II, who all assumed in addition

to their own names, Chola appellations also, were the most illustrious. The Davuluru inscription is of Gonka II and being in 1132 A.D., is in the early years of his reign. His father Choda I, assumed several titles like 'Velnati-Rajendra chola', 'Kulottunga-Rajendra-chodaraja', 'Rajendra-chola-Gangayarajan' etc. etc. Since choda I reigned till 1036 A.D., and as this is an inscription of Gonka II, in 1132 A.D., it must be assumed that the son was also associated in the management of the kingdom during the later part of the father's name.

The inscription of Davuluru is in the classic style and we learn that the velnati chiefs traced their descent from the fourth-caste chaturvarnya. This is a unique instance of mighty kings who did not claim descent from the Kshatriyas. Apart from this, the many 'Birudas' to the king, speak to his greatness, while at the same time, one can see that the loyalty to the cholas is also kept up.

There is another inscription in the northern face of the same pillar in the Davuluru temple. It states that Rajendra-choda's, servant "Kommaya-Nayaka" the headman of "Kurumgallu" in "Kandravati", consecrated the image of Gokeswara in Davuluru and built a temple and "mandapa" for it. As this is in Saka 1063 or 1141 A.D. *ie.* 9 years later than the previous one, it must be assumed that the earlier "prathistha" must have been a family modest affair, while the latter must have been made with extra additions to the temple like a mantapa etc. This incidentally shows that headman of villages, were taking the lead in construction and preservation of temples, and they did it as part of their duties. This inscription is in 33 lines and is as following:—

(1) — రాజేంద్ర చోడ నృపాల
(2) ఉచ్చైర మాత్యపదవీ
(3) రాకామ్ళ గాంక్క ఇవ
(4) మాత్య కొమ్మస్సభాతి శరదంశ [రదభ్ర]
(5) కీతిఃః॥ రాశీకృతం కిన్నుహరస్యహాసంశ
(6) రద్ధసౌపుం ఘన తాంగ్గతాకిం ఆహొస్విదస్త్రై
(7) పనబోవి తాస మిస్మతక్కరం బసయుజ్జనానా
(8) ం। ఆ దౌస్వకారి తమహేశ్వరమంది రస్యపశ్చా
(9) దచీకరదలం కరణాయ సోయంచణ్డే శమణ్ట
(10) పముఖణ్డిత చణ్డతే జారామతుః పుష్కరమః
(11) గాంకమితే శకాబ్దె॥ శ్రీ డావులూరి అర్ధు
(12) మనాయకుని కొడుకు గొమ్మ యునాకుణ్ణ
(13) శ్రీ గోంకేశ్వర దేవరం బ్రతిష్టించ్చి గుడియు
మణ్డ
(14) పంబునుం గట్టించ్చె॥ ఆసీద్రాజేంద్ర చోడః
పర
(15) బలమధనో గోంకభూపాల పుత్రోయత్థగ్గో
(16) త్కృత్త విద్విట్కరినరతురగప్రోచ్చలద్భి
శ్శిరోభిః
(17) కణ్ఠష్వస్యైన్య సక్తైరధ పురుషమృగాః కేచిదా
(18) జౌ మయూరాః కేచిద్భ్రాత్వావి చిత్రంద్విరదసవ
(19) దనాః కే చిదు జ్జ్వం భయంతే॥ భూ భ్యాష
ణోయావ
(20) నికం డ్రవాటీ కుటుంగలు గ్రామ విబుధ్యః
భూవతస్యై
(21) ష్టభృత్యస్యనృపాల కస్యధీర స్సతామాత్తుమ
నాయ
(22) కోయః వధూ బభూ వా స్య వి శాల కీ తేః
పతివ్రతా
(23) చార విభూషితాంగ్గీ సత్పుత్రరత్నైజ్వల తాంబ్ర
(24) పత్నీః పురందరస్యేవపులో మపుత్రీ॥ల
(25) మద్వంశజాః పరమహీ పతివంశ జావాపాపా
(26) దపేతమనసా బువి భావి భూపాః యొపాలయ
(27) ం తుమమధమ్మః మిదం సమస్తం తేషామ్మ
యావిర
(28) చితోంజలి రెషమూర్ధ్నిః॥ స్వదత్తాంపర
దత్తాంవా
(29) చితోంజలి రెషమూర్ధ్నిః॥ స్వదత్తాం పర
దత్తాంవా
(30) ఙివిష్టాయాం జాయతే క్రిమిః॥ ౨ అయ్తాంబి
(31) కా సద్గుణ హారలేఖాద యాసముల్లాసి తప్ర
(32) గ్మయుణాక వీంద్రకల్ప క్షితిజాతశాఖామ
(33) నోభవాంభోధిమ్రిగాంక్కలేఖా

There is a third inscription in the western face of the pillar in Davuluru temple and it states that "Aytama", wife of "Aytama Nayaka", who was the Raddi of "Karungallu" in Ivani-Kandravadu" and Davuluru in Velnandu, and a trusted servant of Velnati—Rajendra-choda, gave in Saka 1065 or 1143 A.D. 55 sheep for a perpetual lamp in the temple of Gokesvara at Davuluru. One can note with interest that each chieftain takes pride about calling himself the servant of his master. Such was the loyalty of those days. This inscription is in 17 lines as follows:—

(1) చిత్రపుంఖరస పుష్కరగాజైస్వమ్మి
(2) తేశకసమేవిషువేసాడావులూ౯వ
(3) సతత్సశివౌలేద్దీ౯ పికామదిశదారవి
(4) తారం ॥ స్వస్తిశకవష౯ంబులు ౧౦ [౬] ౫
(5) నేంటివిషువు సంక్రాంతి నిమిత్తముచ
(6) శ్రీమన్మహామణ్డ లేశ్వర వెలనాంటి రాజే
(7) ంద్రచోడరాజున కిష్ట భృత్యుండైన యీ
(8) పనికంద్రవాడిలోని కఱుంగంటికి వెలి
(9) నాంటిలోని డావులూరికి రడ్డియైన అయ్త
(10) మనాయకునకుం గులాంగనయైన ఆయ్త
(11) మాంబిక డావులూరి శ్రీ గోకేశ్వర దేవరకు
(12) నఖండవత్తి౯ దీపమున కిచ్చిన గొఱయలు
(13) ౫౫ వీని జేకొని తెనాలి నక్కనావేబోయిని
(14) కొడుక్కులు చెవ్వబోయుండును కామబొయిణ్డును
(15) ంవముపుత్రాను పౌత్రికమా చంద్రాక౯ము నిత్య
(16) మానెండు నేయి గోకేశ్వరదేవరదీపంబునకు
(17) ంబోయుం గలవారు ॥

Thus Davuluru temple with its velnati inscriptions, stand as a beaconlight .to guide us in the political history of these troubled days. There are a number of inscriptions of this line of kings in the unimportant of villages in Tenali Taluk, like Kollur, Zampani, Peravali, Moparru etc. and of these are systematically studied, an authoritative pattern of the Velnadu chieftains will come to light.

TEMPLES V

(The greataess of Sathari)

By

"YATHARTHAVADI"

भरताय परं नमोऽस्तु तस्मै प्रथमोदाहरणाय भक्तिभाजां ।
यदुपज्ञमशेषत: पृथिव्यां विदधे राघवपादुकाप्रभाव: ॥

"Let us first bow to Bharata, the foremost example of a *Bhakta*, by whom was made known to the world, the greatness of the *Rama Paduka*."

Bharata went into the forest with all his followers in search of Rama. The first individual to meet was Guha. It was a meeting of two great *Bhaktas*. Valmiki gives us a magnificient picture of this meeting in Ayodhyakanda sarga—86. ......In this, he gives a sample of a conversation between two *Bhaktas* about the *Lord*. Guha narrates to all about his meeting with Rama, Lakshmana and Sita in his abode; how Rama received him, how Rama and Sita (the devine pair) slept on the ground, how Lakshmana kept awake and refused to sleep, saying "when the Lord is lying on the ground, how can I accept a bed to sleep?" 'etc.

This conversation reminds us of the Bhagavat-Gita sloka 9—Chapter X:—

"मच्चित्ता मद्गतप्राणा बोधयन्त: परस्परम् ।
कथयन्तश्च मां नित्यं तुष्यन्ति च रमन्ति च ॥"

"Those whose minds are fixed on *Me* who have placed their life-breaths at *My*

feet when they meet, that is the limit of their joy. They talk about *Me* endlessly, enjoy, reveal and drown themselves into extacies." Valmiki himself enjoys the conversation between Bharata and Guha and as though to advise the readers to read through the chapter carefully, he opens the chapter, thus." आचचक्षे च सद्भावं राघवस्य महात्मनः । भरतायाप्रमेयाय गुहो गहनगोचरः ॥ It was a talk between two great men about a *Mahatma*. The author attempts at evaluation of the *Bhakti* levels of Bharata and Guha He calls Guha as *Gahanagochara* (गगनगोचर:) meaning apparently, 'one that knows the paths in the forest, but really " one who can penetrate the impenetrable." As for Bharata, he finds that no word could express satisfactorily his level of *Bhakti* and says, "भरतात अप्रमेयाय" The immeasurable Bharata". Bharata, the foremost of *Bhaktas* now comes in contact with another *Bhakta* who knows to dive deep into *Bhagavad Bhakti*. Apart from knowing all about Rama which he already knew, did he get any further secrets of *Bhakti Sastra* from Guha? Yes, he discovered a new truth and made it known to the world. After narrating how Rama spent the night with him, Guha led Bharata to a secret spot near his abode, in the forest. Bharata had never seen such a picturesque place elsewhere: *Santi* (शान्ति) is the one word with which the place could be described. Bharata entered the area feeling all the time, that they were disturbing the peace that was prevalent even by their mere walking into it. He was spell bound. He felt his *Jiva* (जीव) was entering the body of Rama himself. Guha led him to the mid region where stood a small '*Parnasala*' (पर्णशाला). "Was this the living place of any great Maharshi?"— Bharata asked. "No, it is a temple." replied Guha. "Is it the site of an old temple gone into delapidation?" questioned Bharata. "No, it is a newly constructed one which can never go into delapidation." Guha led him carefully with held-up breath into the 'Sala'. Bharata could not see any '*Vigraha*' (विग्रह) there. But he found an elevated ground inside, on which fine emarald like grass had been evenly spread. Bharata was impatient and called out "Where is the God?" Guha replied calmly, "Look carefully on the grass". Bharata looked and suddenly his sight was obscured by the torrential flow of tears from his eyes. There he saw the imprint of Rama and Sita as they slept on the grass bed. Every minute impressionable detail of Rama's body and Sita's ornaments, stuck up in various places, was visible. It loooked as though they were actually sleeping. It was too much for Bharata to control. He cried and wept, "Oh this is how my *Lord* and *Devi* slept on grass on account of my sin." Torrential flow of tears flowed on the ground nearby. Guha was overjoyed with the *Bhakti* of Bharata. He said to him, "I spread this grassbed only to get an imprint of the acutal bodies of the *Lord* and *Devi*, which could not be got otherwise. This is the first *Archarupa* of Rama and Sita. I am the first sculptor and architect of this temple for Rama. I have obtained what I wanted for my Aradhana. But the temple required to be consecrated and established with *Abhishekam* and Oh Bharata! the *abhishekam* is since completed with your thears of love and devotion to-day. May, therefore, peace reign here and in our hearts for ever". So saying, Guha led Bharata out of the temple and showed him the way to reach Rama.

On the way to Chitrakuta, Vasishta took the hands of Bharata and asked

him if he had any alternative plan, in case Rama could not be brought back to the kingdom. Bharata replied, "The only alternative is my "PRAYOPAVESAM" (प्रायोपवेशं)". He suddenly fell at the Guru's feet and implored him,. Saying, "My sire, cannot my father's commands be fulfilled, by an exchange of the boons between us? Let Rama be in *Rajyam* and myself be in forest for fourteen years in his place. Is there no means for this?" Even Vasishta was moved by this innocent *bhakti* of Bharata, and he took the opportunity to impart him the knowledge with which he could maintain his balance. He said, "My dear Bharata! you have reached the smmit of *Bhakti* but you are not able to keep your balance without a hold. The Lord will surely come back after fourteen years and be with you for ever, and till then, you should follow the secret of Guha, which you have seen in his '*Parnasala*'." Bharata replied "Respected Guru!, Rama gave his imprints to Guha, on the grass bed and he is doing *Aradhana* to the *Archa* that he obtained and is happy. How can I get a similar *Archa*? First of all, where am I to find Rama in this impenetrable forest? Oh! there is no hope for me." and began to weep like a child. Vasishta said, "My dear child, Rama will grant all your boons soon. Calm thyself." They walked further.

Bharadwaja showed Bharata the way to Chitrakuta where Rama was living. Bharata reached Rama's feet at the Asrama with all his followers and begged him to return to the kingdom. Everything exactly happened as Vasistha predicted. Rama would not return. Then Bharata fell at his feet and cried. Rama lifted him and said, "Your *bhakti* is supreme. I am going to confer a boon on you, which nobody has received in all the three worlds. I gave the imprints of my body (i.e., my *Archa*) to Guha. I shall give you the imprints of my feet on my *Paduka*. In the presence of the *Paduka*, you will never feel that you are away from me. Do *Aradhana* to my *Paduka* till I return and join you." So saying, he stood on the golden *Padukas*, which Vasishta had brought and getting down, handed them over to Bharata.

Bharata returned with the *Paduka* on his head and established them at Nandigram. That was the first *Archa* for the Lord's feet. It removed the *Avidya* (अविद्या) or 'शठ' of the people who worshipped it and hence-forth came to be called (SATHARI)—शठारि.

In every temple, this SATHARI (शठारि) is offered *puja* along with the *Vigraha* and it is placed on the head of everybody who goes to worship in the temple.

When the '*Sathari*' is placed on our heads, do we not feel like Bharatas and become '*BHAKTASAMRATS*' when our heads are adorned with the crown of the Lord's *Padukas*? This is '*PADUKA PATTABHISHEKAM*'. To achieve this, should be the aim of '*ARADHANA*'

(to be continued)

Note:—

'Sathari' is also known as 'Sathakopam' and 'Sathagopuram' in its multilated form.

APPENDIX

TERMS OF COMPROMISE ENTERED AT THE CONFERENCE HELD BETWEEN THE REPRESENTATIVES OF THE ARCHAKAS AND THE TRUSTEES ASSOCIATIONS ON 20-8-1955 AT RAJAHMUNDRY.

The aforesaid conference took place at the Municipal hall, Rajahmundry, in the presence of Sri K. Chandramouli, the Hon'ble Minister for Endowments.

The same was also attended to by the Commissioner, the Deputy Commissioner, the Assistant Commissioners of Guntur, Masulipatam, Eluru, Rajahmundry, and Vizianagaram. About 100 Archakas and 30 Trustees attended the conference. The Trustees were also assisted by Sri T. Rangareddi, B.A., B.L., Government Pleader, Guntur. Sri Pallamraju and Sri A. Bapineedu, M,L.As. of East and West Godavari Districts also assisted in the deliberations.

Following are the terms tentatively agreed between the Archakas and the Trustees subject to the approval and final orders of the Government.

(1) The terms agreed hereunder shall apply to the following 2 categories of temples:—

(a) Temples in respect of which litigation is pending in Civil Courts between the Trustees and the Archakas for possession of temple lands.

(b) Temples in respect of which no such litigation is pending and no compromise is so far entered either throngh Court or otherwise and the lands are still in the possession of hereditary Archakas and have yet to be taken possession of by the Trustees.

Provided in respect of the temples failing under catogories (a) and (b) stated above the income from the lands exceeds Rs. 750/- in wet areas and Rs. 360/- in dry areas the terms shall apply in respect of temples falling below the incomes shown above, it is felt that it is too meagre to permit any portion thereof to be set apart to the temple while at the time the archaka is able to make both ends meet, from out of the uscruft of the lands. Hence it is felt desirable, that the archaka, as a catter of administrative convenience, is felt in possession of those lands so long as he renders regular worship and Dhupa Deeparadhana.

(2) The lands of the temple, mentioned hereunder, either alloted to the temple or to the archaka shall vest in the temple and archaka shall acknowledge the title of the temple in all of them.

(3) Since, from a long time, the archakas are in possession of the temple lands notwithstanding the title is vested with the diety, and also as pointed out in series of decisions, they clung to the temples and to the land notwithstanding the fact, in days of Yore, cultivation is not an economic proposition, it is felt desirable, that at least, some proportion of the lands belonging to the deity should be left in their possession, as a matter of convenient arrangement, without vesting in them, any proprietory rights therein, in lieu of remuneration, so long they render regular service, to the satisfaction of the trustees. The lands thus alloted either cultivated by the archakas personally or be leased out by the archakas in the presence of the departmental officers and all the lease rules as provided in the Act or the rules framed thereunder shall also be applied to them. In the lands thus alloted the archakas shall not mortgage, given as security, alienate or partition the same in to the parcels: In the case more than one person in an archaka family renders service, the head of the family is responsible to see that the rest of the family members doing archakatvam get their due and proper share of the income or produce. Proportions agreed here under shall be alloted taking into consideration the quality and the fertility of the soil, nature of the lands, contiguity and water facitilities.

(4) For the purpose of fixing ratio of the lands to be alloted to the archakas vis-a-vis the total area belonging to the temple, the temples were sub-divided into the following groups depending on the total income realised from the lands, as per the existing prices and they are not intended to disturbed on more fluctuation in prices.

(i) Lands falling between Rs. 360/- and Rs. 2,000/- in dry areas and Rs. 750/- to Rs. 2,000/- in wet areas;		
Proportion to be left in possession of archaka;	3/5	Padtharam should also be borne by the Archaka.
do temple;	2/5	
(ii) Lands falling between Rs. 2,000/- to Rs. 6,000/- both in wet and dry areas.		
Proportion to be left in possession of archakas;	3/10	do
do temple,	7/10	do
(4) Temples getting more than Rs. 10000/- The archakas shall not be alloted lands fetching an income of more than Rs. 3000/-		do

All the rest should be in possession of the temple. By Padtharam, it is meant Nitya Dhupa Deepa Naivedyam, Akhanda Deeparadhana, and

(5) In alloting the lands to the archakas under the respective categories as stated above care should be taken to see that the archaka in the next higher group does not get less than the extent, fixed for the previous lower group, as the maximum to be alloted to the archaka.

(6) (A) Where on account of disability such as minority, lunacy, sex (being woman) or owing to illness or owing to any personal inconvenience of a temporary character, a hereditary archaka is not able to perofrm the duties of archakatvam in any temple by himself personally it shall be competent to him or her to have the said duties performed by a suitable Deputy.

(B) Where a person is unable to actually render the service because he is carrying on a different occupation or profession, he shall not be ordinarily entitled to appoint a deputy, but as a special case he may be permitted by the Government to do so.

(C) The Deputy to be appointed under those clauses above shall obtain a certificate from an Agama Pandit recognised by the Government when only shall be entitled to render service in the place of archaka or his heir as the case may be and not otherwise.

(D) The terms "Government" mentioned in the above clauses shall be deemed to include Commissioner or Deputy Commissioner, Hindu Religious and Charitable Endowments as the case may be when the Government are pleased to delegate their powers to the latter (i.e.) Commissioner or Deputy Commissioner.

(5) Contribution and Audit fees payable on the temple lands should be borne by the temple and the archakas in the same proportion as stated above.

(6) Costs in pending litigation, or in those suites already decreed, and mene profits are left over for determination at a future date.

(7) Other terms, if any, have also be considered at a future date.

(8)

(9) Suitable safeguards should be provided regarding the lands alloted to the archakas, after obtaining Legal advice, to ensure reversion to the temple where the archaka is removed from service.

(Sd) DUGGIRALA BALARAMKRISHNAIAH, 22-8-1955. *President, Trustees Association.*

P. R. HARI, 22-8-55. *For Archakas Association.*

(True Copy)

ĀRĀDHANA

(A RELIGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES

FOR THE TEMPLES

BY THE TEMPLES

(in Andhra State)

* * * * * *

PUBLICATION OFFICE :

"ĀRĀDHANA"

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administration) Department
(Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (Inland)	Rs. 12/-
PER SINGLE COPY	Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign)	24 Sh.

ఆరాధన

మన్మథ | మాసపత్రిక | ఆశ్వయుజము

విషయసూచిక

పుట

తెనుగు

సంస్కృతము

CONTENTS

PAGE

ENGLISH



శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి. పెనుగొండ

★

హేతుః సమస్తజగతాం త్రిగుణాపి దోషై। ర్న జ్ఞాయసే హరిహరాదిభి రప్యపారా।
సర్వాశ్రయాఖిల మిదం జగ దంశభూత। మవ్యాకృతా హి పరమం ప్రకృతి స్త్వ మాద్యా॥

"ఆనందరూప మమృతం య ద్విభాతి"

ఆరాధన

సకృ దేవ ప్రపన్నాయ 'త వాస్మీ 'తి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ ॥

సంపుటము ౧ | మన్మథ - ఆశ్వయుజము | సంచిక ౯

వాసవీ కన్యకాపరమేశ్వరి

ఎందు కా యభిప్రాయము కలుగునో కాని జనులకు గృహస్థస్థితి తక్కువ యని పెండ్లి కాని బ్రహ్మచర్యస్థితి యెక్కువ యని నమ్మకము కలదు. అందులోను కన్యక పరమపావని యని వివాహిత కొన్ని కార్యములందుమాత్రము గణనీయ యని, బహుశః కామునికి చోటు కలదు గనుక కాబోలు. జగన్మాత యగు పరదేవతకును పరమేశ్వర సంయుక్తి కొఱత తెచ్చునా? కాని దేవ్యారాధకులలో కన్యకాపూజ కెక్కుడు గౌరవము కలదు. దుర్గానవరాత్రములలో దినదినమును కన్యకాపూజ విధింపబడియున్నది. ఒక్కొక దినమున పూజింపబడవలయు కన్యవయస్సును నిశ్చయింపబడియే యున్నది.

కన్యపూజ దేశముసం దంతటను వ్యాపించియున్నను కన్యాకుమారి యందలి మూర్తి కన్నింటికన్న ప్రాధాన్యము. సిద్ధాంత మెట్లున్నను అక్కడిమూర్తిని జూచినవెంటనే అస్పృష్టపావనకళలతో షోడశవర్షప్రాయమగు కన్యకామూర్తి మనసునం దేమో నిర్వచింపరాని పూజ్యభావము కల్పించకమానదు.

తెనుగుదేశమునను కన్యకాపరమేశ్వరిపూజ సర్వవ్యాప్తమే. అందును విశేషముగ ఆమె వైశ్యుల కులదైవతము. ఆమె వారియింట యావిర్భవించినది. అప్పు డామె నామము వాసవి. తండ్రిపేరు కుసుమశ్రేష్ఠి. జన్మస్థానము వెంగిదేశమందలి పెనుగొండపురము. అప్పటి రాజవంశము తూర్పుచాళుక్యవంశము. వా రందరికి విష్ణువర్ధను లని యొక బిరుదనామము. వారి రాజధాని రాజమహేంద్రపురము.

ఒక దుర్ముహూర్తమున నా రాజు వాసవికన్యను జూచినాడు; భ్రమపడినాడు; మోహించినాడు; తన కిమ్మని కుసుమశ్రేష్ఠిని కోరెను. ఈనాడువలెనే ఆనాడును వైశ్యులకు ధర్మనిరతి యెక్కువ. కులమువా రెల్ల సభ కూడి అన్యవర్ణమువానికి పిల్ల నీయకూడదన్నారు. రాజు దౌర్జన్యము నుపయోగించు నేమో! ఉపయోగించినచో అగ్నిప్రవేశమైన చేయవలెనే గాని రాజుకోరిక కీయకొన రాదని కులపెద్దలు తీర్మానించికొనిరి. రాజున కెఱుకపరచినారు.

అనుకొన్నట్లే రాజు సైన్యములతో బలాత్కారము చేయుటకు వచ్చినాడు. డెబ్బదిమూడు గోత్రములవారు గ్రామము విడిచి పలాయనము చేసినారు. రాజు తరుము కొన్నాడు. ఇక పలాయనము లాభము లే దని అగ్నిప్రవేశమున కందరు పూనుకొన్నారు.

వాసవికి తా నెవరో తేటపడినది. తాను దేవియవతారము గదా. తన కులమువారికి ప్రత్యక్ష మైనది. తనకై త్యాగమునకు బూనుకొన్న కుటుంబములవారి కిలవేల్పై సర్వసమృద్ధులను ఒసంగుదు నని వరమిచ్చినది. కులకన్యకాపావనత్వము చెరుపబూనుకొన్న రాజునకు శాప మిచ్చినది. డెబ్బదిమూడు గోత్రములవారు అగ్నిప్రవేశము చేసినారు. వారే ఆర్యవైశ్యులు.

కన్యకావరప్రభావముచేత త్యాగమహిమచే జనులు రేగి రాజసైన్యములను చిదుకగొట్టినారు. విష్ణువర్ధను డా యగ్నిలో నశించిపోయినాడు.

శ్రీ వాసవాంబాపూజ వైశ్యులకు ప్రథమకర్తవ్యము.

పెనుగొండ వారికి పుణ్యక్షేత్రము. ఆర్యవైశ్యమహాసభవారు వాసవీపురాణాదుల రచింపజేసినారు. భగవంతం గుప్తగా రిది యథార్థచారిత్ర కోదంత మని శాసనాదుల జూపించినారు. ఇంకను పరిశోధనలు జరుగుచున్నవి. జనప్రవాదమునకన్న బలపత్తరప్రమాణ మెంతో కలదు. ఆర్యవైశ్యసభవారికి వ్రాసిన పడయగలరు.

పెనుగొండయందలి శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి యాలయచిత్రమును శ్రీ కన్యకాచిత్రమును నిందు బ్రచురించుచున్నాము.

శ్రీ శారదా నవరాత్ర మహోత్సవము

శ్రీ విద్యాశంకర పదమాఽఽవేశ ప్రకాశిత జగద్గురు
శ్రీ కల్యాణానంద భారతీ మహాంతాచార్య స్వాములవారు — గుంటూరు

శ్రీ దుర్గాదేవ్యారాధనము

శ్రుతిః :- తా మగ్నివర్ణాం తపసా జ్వలన్తీం వైరోచనీమ్ కర్మఫలేషు జుష్టాం। దుర్గాం దేవీం శరణ మహం ప్రపద్యే సుతరసి తరసే నమః॥

శ్లో॥ ప్రథమం శైలపుత్రీతి ద్వితీయం బ్రహ్మచారిణీ।
తృతీయం చంద్రఘణ్టేతి కూష్మాణ్డేతి చతుర్థకమ్॥
పఞ్చమం స్కందమాతేతి షష్ఠం కాత్యాయనీతి చ।
సప్తమం కాలరాత్రిశ్చ మహాగౌరీతి చాష్టమమ్॥
నవమం సిద్ధిదా ప్రోక్తా నవదుర్గాః ప్రకీర్తితాః।
ఉక్తా న్యేతాని నామాని బ్రహ్మణైవ మహాత్మనా॥
సర్వమంగలమాంగల్యే శివే సర్వార్థసాధికే।
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోఽస్తు తే॥

ఆసేతుశీతనగవ్యాప్తమగు నార్యావర్తమనెడి భారత వర్షమున ననాదికాలమునుండి నేటివఱకును వైదికధర్మాను వర్తులగుఁ జాతుర్వర్ణ్యముల వారిచేతను ప్రతివత్సరము నందు నాశ్వయుజ శుక్ల ప్రతిపత్తుమొదలు విజయదశమి వఱకును ననగా పాడ్యమి మొదలు నవమితోఁ గూడిన దివసములందు శరన్నవరాత్రమహోత్సవము లేక శారదా నవరాత్రమహోత్సవమని సుప్రసిద్ధముగ నందఱచేఁ బ్రస్తుతింపఁబడునట్టి మహోత్సవము ప్రాజ్ఞులందఱచేతను నాచరింపఁబడుచుండుట నెల్లఱకు సర్వవిధములఁ దెలిసిన విషయమే. ఇట్టి మహోత్సవమును శ్రీయాగమనియు దేవీయాగమనియు చండీయాగమనియు నంబాయజ్ఞమనియు బవిత్రనామములచే సామాన్యముగఁ జెప్పుకొనుచుందురు వాస్తవముగఁ జెప్పినచో నీ మహోత్సవమును శ్రీదుర్గాదేవియాగమనికాని శ్రీదుర్గాదేవ్యారాధనమనికాని చెప్పవలయును. అనగా నీ మహోత్సవ మొక యాగమనియు నద్దానిచే శ్రీదుర్గాదేవి యారాధింపఁబడుననియు సుస్పష్టముగఁ దెలియవచ్చెడిని. యాగమన్నను యజ్ఞమన్నను ఆరాధనమన్నను మూడునామములు నొకే విధానమును సూచించు పదములే. అట్టి విధానముచే శ్రీదేవి సంతుష్టినిఁ జెంది యజ్వయగు సాధకుఁడను నుపాసకునకు నభీష్టఫలము నొసంగును. అట్టి ఫలవిశేషము లాయాగము నాచరించువానియొక్క కామమనఁ గోరిక ననుసరించి యుండు. కామభేదముచే యాగవిశేషమునందుఁ గొన్ని విశేషములుండుటచే యాగమనునది సర్వసామాన్యమగు విధానమైనను అందు కామనావైచిత్ర్యముచే నచ్చటచ్చట విశేషములందు విశేషముగనుండు చుండును. అట్టి విశేషములు శాస్త్రైకసమధిగమ్యములన శాస్త్రముచే నుపదేశింపఁబడినవేయై యుండవలయును గాని పురుషబుద్ధిచే నిచ్చవచ్చినటులఁ గల్పితమంత్రములు గాకూడదు. అట్టి పురుషబుద్ధిప్రకల్పితము లజ్ఞదృష్టికెంతవినోదముగఁ దెలియవచ్చుచున్నను నభీష్టసిద్ధికి ప్రతిబంధకములే యగునని నిస్సందియముగఁ జెప్పనగును. కావున నిచట శాస్త్రైకసమధిగమ్యములగు విషయములే సంక్షేపముగ నుదాహరింపఁబడును. అద్దాని వలన సకలజనులును నీమహోత్సవుటతిశయము తెలిసికొని ప్రయోజనమును బడయుఁగలరు.

నవరాత్ర మనెడి శబ్దపు టర్థము

నవరాత్రమనఁగాఁ బవిత్రమైన దివసము అన రోజు అని యర్థము. నవరాత్రశబ్దము "నవ" "రాత్ర" అను రెండు శబ్దములతోఁగూడిన సమాసపదము. ఇందు "నవ" యనునది సంఖ్యావాచకము— తొమ్మిది యను నర్థముతో నొప్పునది. రాత్రమనగా రాత్రి యన పగటికంటె విలక్షణమగు స్వభావముతో నొప్పు గాలవిశేషము. 'పగలు' 'రాత్రి' లేదా 'అహసు' 'రాత్రి' యని విరుద్ధధర్మములతో నొప్పు గాలవిశేషబోధకము, 'దివసము' 'దినము' అను పదములు అహోరాత్రములనువానితో నొప్పునవని యర్థము. 'నవరాత్ర' మన్ననో యందలి నవశబ్దమునకుఁ దొమ్మిది యనిగాని, 'రాత్ర' శబ్దమునకు రాత్రి యని గాని యర్థ మెంతమాత్రమును జెప్ప వీలులేక నర్థాంతరముతో నొప్పు పదముగా నలరారుచున్నది. "దిక్సంఖ్యే సంజ్ఞాయామ్" అను పాణిని సూత్రముచే దిగ్వాచక శబ్దముతోఁ గాని సంఖ్యావాచకశబ్దముతోఁ గాని సమాసము చేయఁబడిన నామవాచక మొక సంజ్ఞాపదముగా నొప్పునట్టి లాక్షణిక పదమని చెప్పఁబడును. అటుల నీ నవరాత్ర మనుపదము సంజ్ఞావాచక మగుచు లాక్షణికపదమని చెప్పఁబడుచు 'పరమ పవిత్ర దినము' అను నర్థముతో నలరారుచున్నటుల వ్యాకరణవిద్వాంసులు సుకరముగ గ్రహింపగలరు.

నవరాత్ర మహోత్సవము

నవరాత్ర మహోత్సవమనఁ బవిత్రదివసములయందుఁ జేయఁబడు మహోత్సవమని యర్థము. ప్రస్తుతమున శ్రీశారదా నవరాత్ర మహోత్సవ మనిన శరత్కాలము

నందు శ్రీ శారదాదేవియొక్క యారాధన విశేషముతో నొప్పు పవిత్ర దివసములతో నొప్పు మహోత్సవ మని మర్థము. అట్టి పవిత్రదివసములు ఎన్ని యనిన— ఆశ్వయుజ శుక్ల ప్రతిపత్తు మొదలుకొని యెనిమిదిగాని తొమ్మిది గాని పది గాని లేక పదునాలుగు గాని పదునైదు గాని పదియారు గాని కావచ్చును. అదెట్టులనిన ప్రతిపత్తున మహోత్సవమును ప్రారంభము సేసి నవమియందు ముగించువారలకు తిథులయొక్క సమ వృద్ధి హ్రాసములను బట్టి తొమ్మిది గాని పది గాని యెనిమిది గాని దివసములు గావచ్చును. అటులనే పూర్ణిమయందు ముగించువారలకు పదునైదు గాని పదారు గాని పదునాలుగు గాని కావచ్చును. ప్రకృతపు మన్మథ సంవత్సరమున చతుర్థీ (చవితి) తిది యొక్క వృద్ధిచే నసగా—బుధవార గురువారములు రెండును చతుర్థీ తిథి ప్రయుక్తములే యగుటచే నవమితోఁ గూడిన నవరాత్రములు పదియును—పూర్ణిమతోఁగూడిన నవరాత్రములు పదునారును అగుచున్నవి. కావున నవరాత్రములన తొమ్మిదిరాత్రులని కాని తొమ్మిది దివసము లని కాని యర్థ మెంతమాత్రమును జెప్పగూడదు. అటుఁ జెప్పుట యజ్ఞానిజన విలసితము.

మహోత్సవ విశేషములు

ప్రస్తుతమున నాశ్వయుజమునందు జరుపఁబడు మహోత్సవములు సామాన్యముగ శ్రీ దుర్గా దేవీ మహోత్సవములని చెప్పఁబడుచున్నవి. విశేషించి చెప్పినచో నొకప్పుడు శ్రీదేవీ మహోత్సవములు, దుర్గాదేవీ మహోత్సవములు అని చెప్పఁబడవచ్చును. శ్రీదేవి, దుర్గాదేవి యను విశేషములకు 'శారద' యను సామాన్యవ్యవహారముండుట వలన శారదా నవరాత్రము లనియు జెప్పఁబడుచున్నవి. శారదానవరాత్రములను నామముచే శరత్కాలము శారదాదేవతయుఁ గూడ సూచింపఁ బడుటచే నానామము సర్వసామాన్యముగ వాడఁబడుచున్నది.

ఇటులనే వసంత నవరాత్ర మహోత్సవ మని చైత్ర శుక్ల ప్రతిపత్తు మొదలుకొని శ్రీరామనవమితోఁ గూడిన దివసములందు నొక నవరాత్రమహోత్సవము సామాన్యముగా జరుపఁ బడుచుండును. అయ్యదిఁ గూడ పూర్ణిమతోఁ గూడిన దివసములందు విశేషముగను జరుపఁ బడును. అటులనే వైశాఖ మాసమునందుఁ గూడ శుక్ల ప్రతిపత్తు మొదలుగాఁ గల్గి పూర్ణిమతోఁ గూడిన దివసములందు బ్రహ్మర్షి నవరాత్రములు జరుపఁ బడుచుండును. అటులనే శ్రావణ పూర్ణిమ మొదలు కృష్ణాష్టమితోఁ గూడిన దివసములందు హయగ్రీవ నవరాత్రము - లొనరించఁ బడును. అటులనే భాద్రపద శుక్ల చతుర్థి మొదలు పూర్ణిమ వఱకును గణపతి నవరాత్ర మహోత్సవము జరుపఁ బడును. శ్రీకృష్ణాష్టమి మొదలు అమావాస్య వఱకు శ్రీకృష్ణనవరాత్రములు.

ఇట్లు నవరాత్రములను పవిత్రదివసములు పలువిధముల దెలియవచ్చుచున్నను వసంతఋతువునందలి శ్రీరామనవరాత్రములు, బ్రహ్మర్షినవరాత్రములు, శరదృతువునందలి శారదానవరాత్రములు సుప్రసిద్ధములై యున్నవి. అందు శారదానవరాత్రము లన్ననో యెక్కడ నతిశయముతో బ్రాహ్మణ శ్రేష్ఠులచేతను రాజాధిరాజ మహారాజులగు క్షత్రియుల చేతను బరమప్రామాణ్యముచే నాచరింపఁ బడుచున్నవి. అర్థాత్తు వైశ్యులచేతను, అధికార పదవుల నొందిన శూద్రప్రభువులచేతను గూడ నాచరింపఁ బడుచున్నవి. అవ్వాని విశేషము జిజ్ఞాసువుల యుపయోగమునకై సామాన్యముగను విశేషముగను సంక్షేపముగ వివరింపఁబడుచున్నది.

ఆరాధింపఁబడు దేవతావిశేషము

శారదా నవరాత్రములందు నర్చనీయమగు దేవతావిశేషము శారద యని సామాన్యముగ నిర్వచింపఁబడుచున్నను శ్రీదేవి యనియు దుర్గాదేవి యనియు విశేష నామములచేఁ బేర్కొనఁబడి విశేషారాధనములతో నొప్పారుచున్నది. దుర్గాదేవిని మహామాయా యనియు, శివా యనియుఁ జండిక యనియు మూడు పవిత్రనామములచే బుధులు వ్యవహరింపుచుందురు.—'శ్రీమహామాయా శివా చండిక' యను నామము దేవతావిశేషము యొక్క నిరతిశయఖ్యాపకము. ఇఁక శ్రీదేవి యన్ననో 'శ్రీగుణనిక' యను శ్రీరహస్యనామములచే బోధింపఁబడుచు భక్తుల యొక్క ప్రేమాతిశయముచే సుకరముగ శ్రీ లలితాంబిక యనియు, మహాకామేశ్వరి యనియు రాజరాజేశ్వరి యనియు, ప్రతాపభారతి యనియుఁ జెప్పఁబడుచు "భారతి" యను నామముచే సుప్రసిద్ధముగఁ బేర్కొనఁబడుచున్నది. ఈ శ్రీదుర్గాదేవీ మాహాత్మ్యాతిశయమును ప్రతిపాదించు గ్రంథరాజము శ్రీదేవీభాగవతమను పురాణరాజము - గ్రంథవిస్తరభీతిచేఁ జదువుటకును గాని తెలిసికొనుటకుఁ గాని యవకాశము లేని మందప్రజ్ఞులకు "శ్రీదేవీ మాహాత్మ్యము', 'శ్రీ లలితోపాఖ్యానము' అను రెండు గ్రంథములు ప్రయోజనకరములు. అందు శ్రీదేవీ మాహాత్మ్య మగ్రగణ్యము. ఈ గ్రంథరాజమునకు శ్రీదేవీ సప్తశతి యనియు శ్రీచండీ సప్తశతి యనియుఁ గూడ ప్రసిద్ధి గలదు. 'శ్రీగుణనిక' యను శ్రీరహస్య నామమునకు శ్రీలలితా సహస్రనామస్తోత్రమను వ్యవహారము నెల్లరకును దెలిసిన విషయమే. శ్రీ దేవీరహస్యనామస్తోత్రమును శ్రీ దేవీమహాత్మ్యమును, శ్రీ సప్తశతీస్తోత్రమును, శ్రీ శారదా

నవరాత్రారాధనమునందు నగ్రస్థానమును వహించి పరమ ప్రమాణములుగ నలరారు చున్నవి.

ఆరాధనా విశేషములు

శ్రీ శారదా నవరాత్రములందు జరుపఁబడు యుత్తమ మహోత్సవము (౧) శ్రీయాగము, (౨) దేవీయజ్ఞ మను పేర్లతోఁ బరగు రెండు విధానములతో నొప్పుచున్నది. సర్వ సామాన్యముగ రెండును అంబాయజ్ఞములే యని చెప్పఁ బడును. కాని శ్రీయాగమునకు శ్రీలలితాంబా యాగ మనియు దేవీయజ్ఞమునకు శ్రీచండికాంబా యాగము (చండీయాగము) అనియు విశేష వ్యవహారము. అవ్వాని క్రమవిశేష మొకింత సంక్షేపముగఁ బ్రదర్శింపఁ బడు చున్నది.

శ్రీయాగము - శ్రీలలితాంబా యాగము.

శ్రీయాగమునకు శ్రీచక్రార్చనము లేక శ్రీచక్రారాధనము అని సామాన్యపు వ్యవహారము. ఇట్టి యాగమునకు జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ మాంతాచార్య స్వాముల వారిచే రచింపఁబడి ప్రకటింపఁబడి శ్రీవిద్యోపాసకులందుఁ బ్రామాణ్యభావముతో నలరారుచున్న "శ్రీయాగసూత్ర" మను గ్రంథరాజము పరమప్రమాణము. శ్రీచక్రార్చన మన నర్థగాంభీర్యము చక్ర శబ్దార్థ విశేషముచేఁ బరగుచున్నది. చక్ర మన సమూహ మని సామాన్యార్థము. శ్రీచక్రమన శ్రీసమూహమని యర్థము. శ్రీశబ్దమునకు (౧) దేవత (౨) ఉపాసకులు (3) కుమారి (౪) సువాసిని (౫) విప్రుఁడన వేదమూర్తి యగు బ్రాహ్మణుఁడు. (౬) యంత్ర విశేషము (౭) గురువు (౮) సామయికుఁడు అను నెని మిది యర్థములు, సర్వసామాన్యముగ గ్రహింపఁబడు చున్నవి. అట్టి యర్థములకుఁ జక్రపదమును జేర్చినచో నా యాయి సమూహము లని యెనిమిది విశేషములు దెలియ వచ్చుచున్నవి. ఇట్టి యెనిమిది విశేషముల యొక్క యర్చనమన నారాధనము. చోదితమగు విధిప్రకారమునఁ గల్పోక్తముగ నాచరించుటయే శ్రీచక్రార్చన మనఁబడును. ప్రకృతమున నిర్వచింపఁబడినట్టి యెనిమిది విశేషములను సంగ్రహముగ వివరింపఁ బడుచున్నవి.

౧. **శ్రీదేవత :** శ్రీదేవత యను దేవతావిశేషపు టతిశయము త్రిగుణనిక యను రహస్యనామస్తోత్రముచే సహస్రముఖముల నిర్వచింపఁబడి యున్నది. అందు శ్రీ। మాతా। శ్రీ। మహా। రాజ్ఞీ। శ్రీమత్సింహాసనా। ఈశ్వరీ। చిదగ్నికుండ సంభూతా। దేవకార్య సముద్యతా యను మొట్టమొదటి తొమ్మిది నామములచే నుపదేశింపఁబడి నట్టిది పరబ్రహ్మస్వరూపిణి లేక పరబ్రహ్మశక్తి యను పరదేవత యని తెలియవచ్చెడిని. ఇయ్యదియే యాపరి దృశ్యమానమగు జగత్తు యొక్క సృష్టిస్థితిలయకారణ మగు మహామాయాశక్తి. ఈమెయొక్క పవిత్రతమంబగు నామము "శివకామేశ్వరాఙ్కస్థా శివా స్వాధీనవల్లభా" యను గీతమునందలి "శివా" యను నామముచే నుప దేశింపఁబడుచున్నది. అటులనే "అపర్ణా చణ్డికా చణ్డ ముణ్డాసురనిషూదినీ" యను గీతమున "చణ్డికా" యను నామముచే నుపదేశింపఁబడుచున్నది. అటులనే "మహామాయా మహాసత్త్వా మహాశక్తి ర్మహారతిః" అను గీతముచే 'మహామాయ' యనియు 'మహాశక్తి' యనియు నిర్వచింపఁబడుచున్న 'మహామాయ' యే పరబ్రహ్మ యొక్క మాయ యనియు, 'మహాశక్తి' యన పర బ్రహ్మయొక్కశక్తి యనియు నర్థవిశేషము ఈ పరదే వతయొక్క యతిశయవిశేషఖ్యాపనమునకై "శ్రీ దేవీ భాగవతము" ప్రవర్తింపుచున్నది. వేయేల! ఈ పర దెవతయొక్క పుష్కలమగు ననుగ్రహమును భక్తులగు సాధకులు సర్వవిధములఁ బడయ "శ్రీ దేవీసప్తశతి" యను ప్రసిద్ధిని గాంచియున్న మూడు చరిత్రములతోఁ గూడిన తొమ్మిది యధ్యాయముల గ్రంథరాజము ముల్లోక ములందును బ్రకాశింపుచున్నది. ఇట్టి పరదేవతాస్వరూ పము "సహస్రశీర్షవదనా సహస్రాక్షీ సహస్రపాత్" అను గీతముచేతను, "సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్ర పాత్ సభూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాఙ్గులమ్" అను శ్రుతిచేతను నుపదేశింపఁబడు 'సకలలోకవ్యాప్త' మగు రూపముతో నొప్పుచుండుట వలన సకలదేవతాస మూహరూపమే యగుచు 'శ్రీచక్ర'మని బుధులచేఁ గొని యాడఁబడుచున్నది.

౨. **ఉపాసకులు :** ఉపాసకులన శ్రీవిద్యోపాసకు లను సార్థకనామముచే నొప్పారు ద్విజశ్రేష్ఠులు. పురుషులు స్త్రీలును గూడ. అట్టివారలు (1) దీక్షితులు, (2) పూర్ణ దీక్షితులు, (3) ఆచార్యపురుషులు అని మూడు విధ ములు. అందు నాచార్యపురుషులు, యతులు తదితరు లగు బ్రహ్మచారులు, గృహస్థులు వానప్రస్థులని నాలుగు విధ ములు. స్త్రీ లన్ననో దీక్షితలు, పూర్ణదీక్షితలని రెండువిధములు స్త్రీలకు నుపదేశాధికారము లేదుఁ గావున నాచార్యస్త్రీ లను స్త్రీగణమునకు నవకాశము లేదు. ఉపదేశాధికారము స్త్రీలకు నెట్టుల నిషిద్ధమో యటులనే తురీయాశ్రమము గూడను సర్వవిధముల నిషిద్ధమే. అనుపనీతునకుఁ గర్మ యందెట్టి యధికారము లేనటులనే యవివాహితలకుఁ గూడ నెట్టి యధికారము లేకపోవుటచే ననుపనీతులగు పురుషులకును నవివాహితలగు స్త్రీలకును శ్రీవిద్యయం దెంతమాత్రము నధికారము లేదు. ఇఁక శూద్రులును ద్విజబంధువులును స్త్రీసమములుగ ధర్మప్రవర్తకులచే నిర్ణ

చింపఁ బడుటచే శూద్రులు గూడ దీక్షితులు పూర్ణాభిషిక్తులు రెండు విధములగు నధికారమునకు నర్హులు. అయ్యది యును స్త్రీలవలెనే వివాహానంతరమే కలుగును. అయ్యదియు సచ్ఛాస్త్రవిషయము. శ్రీవిద్యోపాసకుడు శాస్త్రదృష్టిచే శ్రీవిద్యాస్వరూపమే కావున శ్రీవిద్యోపాసక సమూహము గూడ శ్రీచక్రశబ్దముచే సూచింపఁబడు నని శిష్టులగు బుధుల సమ్మతి.

3. కుమారి: కుమారి యని బాల యని గూడ వ్యవహారము. బాల లేక కుమారి యన రెండు సంవత్సరముల వయస్సుతోఁ గూడిన బాలిక మొదలు పది సంవత్సరముల వయస్సుతోఁ గూడిన బాలికవరకుఁ గల తొమ్మిది విధములగు బాలికలును శ్రీదేవీస్వరూపులే యని "బంధూక కుసుమ ప్రఖ్యా బాలా లీలావినోదినీ" యను గీతముచే నుపదేశింపఁబడుచున్నది. ఇట్టి తొమ్మిది విధములగు బాలికలకును ప్రత్యేక ప్రత్యేకముగాఁ బవిత్ర నామము లర్చన యందలి వినియోగమున కిట్లుపదేశింపఁ బడియున్నవి—అదెట్లనిన.

(1) ద్వివర్ష—కౌమారీ (2) త్రివర్ష—త్రిపురా (3) చతుర్వర్ష—కల్యాణీ (4) పఞ్చవర్ష—కామాక్షీ (5) షష్ఠవర్ష—కాళీ (6) సప్తవర్ష—చణ్డికా (7) అష్టవర్ష—శామ్భవీ (8) నవవర్ష—సుభద్రా (9) దశవర్ష—దుర్గా ఇచట కౌమారి మొదలుగాఁ గల్గి సుభద్ర యంతముగాఁ గల తొమ్మిది దేవతలును ప్రత్యేక ప్రత్యేకముగా 'నవదుర్గ' లనియే చెప్పఁబడుచు 'నవదుర్గ' లెందరని ప్రశ్నింపఁ దొమ్మండుగు రని చెప్పఁబడుదురు. ఇచట 'నవదుర్గా' శబ్దము గూడ 'నవరాత్ర' శబ్దమట్లు సంజ్ఞా వాచకమే. అట్టి యభిప్రాయము సువిదితము గాగ నీ నవదుర్గ లను ప్రత్యేకముగా నావాహనముఁ జేయునప్పు డుపయోగింపఁ బడు సామాన్యమంత్రమును బరిశీలించి నచో సువ్యక్తమగును. అదెద్ది యన.

"మంత్రాక్షరమయీం లక్ష్మీం మాతృకారూపధారిణీం,
నవదుర్గాత్మికాం సాక్షా త్కన్యా మావాహయా మ్యహమ్"

అని. ఇట్టి సామాన్య మంత్రముతోఁ గూడ నొక్కొక మంత్రము ప్రత్యేక ప్రత్యేకముగ నుపయోగింపఁ బడును. అట్టి మంత్రములు ప్రత్యేకముగాఁ గలవు. గ్రంథవిస్తర భీతిచే విరమింపఁ బడినది.

4. సువాసిని: దీక్షిత యగు సువాసిని గూడ దీక్షితుని వలె శ్రీదేవియొక్క ప్రత్యక్ష స్వరూపయే యని "సుమఙ్గలీ సుఖకరీ సువేషాఢ్యా సువాసినీ" యను గీతముచే నుపదేశింపఁ బడుచున్నది. అట్టి సువాసినుల నర్చించుటచే శ్రీదేవిని పూజించుటే యని "సువాసిన్యర్చనప్రీతా శోభనా శుద్ధమానసా" యను గీతముచే నుపదేశింపఁ బడుచున్నది. శ్రీ దుర్గాదేవి యాగమున సువాసిన్యర్చన మగ్రగణ్యముగా విధింపఁ బడుచున్నది. అటులనే సువాసిన్యర్చనము చూత నవశ్యకర్తవ్యముగా నుపదేశింపఁ బడుచున్నది. శిష్టాచారకోవిదులకు నిది యొక వింత గాదు.

5. విప్రుఁడు: విప్రుఁడు గూడ శ్రీదేవీస్వరూపమే యని "విప్రప్రియా విప్రరూపా విశ్వభ్రమణకారిణీ" యను గీతముచే నుపదేశింపఁ బడుచున్నది.

6. యంత్రవిశేషము: "శ్రీచక్రరాజనిలయా శ్రీమత్త్రిపురసున్దరీ" యను గీతముచేఁ ద్రిపురసుందరి యగు శ్రీదేవి శ్రీచక్రరాజము నిలయము నివాసస్థానముగాఁ గల్గియున్నదని వినవచ్చుచున్నది. ఇదివఱకు 'శ్రీచక్ర' మను పదమునకు సామాన్యములగు నర్థములు ఎనిమిది యని నిర్వచింపఁబడినది. అందు యంత్రవిశేషమని చెప్పఁబడిన విశేషము 'రాజ' శబ్ద విశేషముచే నవగత మగుచు, అట్టి శ్రీచక్రరాజము—"బిందుత్రికోణవసుకోణ దశారయుగ్మమన్వస్ర నాగదళషోడశారం వృత్తత్రయం ధరణీ సదన త్రయమ్చ శ్రీచక్రమేత దుదితం పరదేవతాయాః" అను శిష్టోక్తివలనఁ దెలియవచ్చెడు యంత్రరాజమని సుప్రసిద్ధముగ నెల్లరకును దెసిన విషయమే. ఈ శ్రీచక్రరాజమే శ్రీయాగమునందు సర్వవిధముల ప్రధానవిశేషముగా నొప్పుచు నగ్రగణ్యముగా నలరారుచున్నది. శ్రీచక్రరాజార్చనమే శ్రీయాగమని యొక విశేషముగఁ జెప్ప నక్కరలేదు. సకలజనవిదితము.

7. గురువు: శ్రీవిద్యోపదేష్టలగు గురువులు సాక్షాత్తు శ్రీదేవీ స్వరూపులే యని—"సమ్ప్రదాయేశ్వరీ సాధ్వీ గురుమండలరూపిణీ" యను గీతముచే నుపదేశింపఁ బడుచున్నది.

8. సామయికుఁడు: గురు మంత్ర దేవతలకుఁ గల నవినాభావ సంబంధము సమయ మనఁబడును. అట్టి గురు మంత్ర దేవతలను దనతోఁ దుల్యముగాఁ గలవాఁడు సామయికుఁ డనఁబడును. అట్టి సామయికుఁడు సర్వ విధములఁ దనతోఁ దుల్యమగు నాత్మతో నొప్పుచుండుటచేఁ దనతో పాటు సామయికుఁడు గూడ శ్రీదేవీస్వరూపుడే. కావున సామయికుల సమూహము గూడ శ్రీచక్ర స్వరూపమే.

ఇట్టి ఎనిమిది శ్రీచక్రములతో నొప్పు యాగవిశేషము శ్రీయాగమని బుధులచేఁ జెప్పఁబడుచున్నది.

ప్రకృతమునందు నిర్వచింపఁబడిన శ్రీయాగసూత్ర విధానము సర్వజనసామాన్యము గాక విశేషవిధానముగ నలరారుచున్నది. రెండవది యగు చండికాంబా-

పూజయేత్ ॥ యద్వా స్వస్థానే ఏవ వా దేవతాయాస్తాం ప్రతిమాం పోభయం వా ప్రత్యేకశః సంస్థాప్య, పూజయే ద్యథావిభవం యథాశక్త్యు పచారైః ॥ అథాఖణ్డదీపం ప్రతి ష్ఠాపయే న్నవా ॥ ఇతి ప్రథమదివసే విశేషకృత్యమ్ ॥ తత్ర దేవతాపూజా నిత్యైవ ॥ దేవతాపూజానన్తరం ప్రత్యహం కుమారీపూజా కర్తవ్యా ॥

కు మా రీ పూ జా

ద్వివర్ష కన్యా మారభ్య దశవర్షావధి కుమారీణాం క్రమేణ చ॥ కుమారికా త్రిమూర్తిః కల్యాణీ రోహిణీ కాళీ చణ్డికా శామ్భవీ దుర్గా భద్రేతి నామాని ॥ ఏకైకవృద్ధ్యా ప్రత్యహ మేకా వా కుమారీ పూజ్యా। ప్రత్యహం కుమారీణాం నవకపూజా బ్యుష్చ్యయ హేతురితి విజ్ఞాయతే ॥

అథ చణ్డీపారాయణవిధిః

అథ ప్రాఙ్ముఖ ఉదఙ్ముఖో వా స్వాసనే ఉపవిశ్య। శ్రౌతాచమనం కృత్వా తత్త్వాచమనం కృత్వా। దేశకాల నామగోత్రాదికం స్మృత్వా। "మమ శ్రీ మహామాయా శివా చణ్డికా పరదేవతాప్రసాదేన సర్వాభీష్టఫలసిద్ధ్యర్థం— శ్రీ మహామాయా శివా చణ్డికా నవార్ణమంత్రాష్టోత్తరశతజప కవచార్గల పూర్వకం శ్రీ చణ్డీ సప్తశతీస్తోత్ర మాలా మహా మన్త్ర పారాయణం యథా శక్తి కరిష్యే॥ ఇదిసంకల్ప్య— శిఖా మాబధ్య। భూతా నుత్సార్య। భైరవానుజ్ఞాం గృహీత్వా। త్రివిధవిఘ్నా నుత్సార్య దిగ్బంధనం కుర్యాత్ ॥ అథ భూతశుద్ధిప్రాణ ప్రతిష్ఠాపనే గురూపదిష్టమార్గేణ కృత్వా న్తర్మాతృకాన్యాసం బహిర్మాతృకాన్యాసం చ కుర్యాత్ ॥ అథ ఋష్యాదిన్యాసపురఃసరం— శ్రీ మహామాయా శివా చణ్డికా పరదేవతానవార్ణమంత్రజప మష్టోత్తరశతం కృత్వా— దేవతాయై సమర్ప్య— శ్రీసప్తశతీస్తోత్ర మాలా మహామ న్త్రస్య ఋష్యాదిన్యాసం కృత్వా దేవీం యథోక్తవిధానేన ధ్యాత్వా—శాపవిమోచనోత్కీలనే కుర్యాత్ ॥ అథ కవచార్గ లయోః పఠనం కుర్యాత్ ॥ అథ మార్కండేయ ఉవాచ— సావర్ణిః సూర్యతనయో యో మనుః కథ్యతే ఽష్టమః। నిశామయ తదుత్పత్తిం విస్తరా ద్గదతో మమ" ఇతి మంత్ర మారభ్య— "ఏవం దేవ్యా వరం లబ్ధ్వా సురథః క్షత్రియ ర్షభః। సూర్యా జ్జన్మ సమాసాద్య సావర్ణి ర్భవితా మనుః" ఇతి మన్త్రాన్తం గ్రన్థం మన్త్రార్థ మనుస్మర న్నేకవారం ద్వివారం త్రివారం వాథోయద్దిష్టం వా వారాణి పఠేత్ ॥

సప్తశతీవాచనే నియమాః ॥—హస్తే పుస్తకం న ధార యేత్। స్వయం బ్రాహ్మణభిన్నేన చ లిఖితం విఫలమ్। అధ్యాయం ప్రాప్య విరమే న్న తు మధ్యే కదాచన। కృతే విరామే మధ్యే తు అధ్యాయాది పఠే త్పునః। గ్రన్థార్థం బుధ్యమానః స్పష్టాక్షరం నాతిశీఘ్రం నాతిమన్దం రసభావ స్వరసంయుతం వాచయేత్ ॥ అత్రాచారా ద్వేపపారాయణ మపి కార్యమ్ ॥

అథ నవమ్యాం హోమాది

అథ నవమ్యాం పూజాం విధాయ హోమః కార్యః ॥ అథ బలిదానమ్ ॥ బ్రాహ్మణేన తు పశు మాంస మద్యాది బలిదానే బ్రాహ్మణ్యాద్భ్రష్టతే త్యుక్తం పూర్వమేవ ॥

శస్త్రాశ్వాదిపూజా ॥—

ప్రతిపదాది యాపదష్టమీ లోహాభిసారికం కర్మ రాజ్ఞాం విహితమ్ ॥

అథ పారణావిసర్జనయోః కాలః ॥ తత్ర విసర్జనం దశమ్యాం కార్యం। యద్దినే విసర్జనం తత్రైవ నియమత్యా గస్యౌచిత్యాత్ విసర్జనో త్తరం తద్దినే ఏవ పారణం కార్యమ్.

అపరాజితా శమీపూజనాది

తత్ర విజయదశమ్యాం అపరాజితాపూజనం సీమో ల్లంఘనం శమీపూజనం దేశాన్తరయాత్రార్థినాం ప్రస్థానం చ విహితమ్ ॥

ఆశ్వినస్య శుక్లాం దశమీ మేకాదశీం పూర్ణమాసీం వారభ్య ముహూర్తావశిష్టాయాం రాత్రౌ తీర్థాదౌ గత్వా ప్రత్యహం మాసపర్యన్తం కార్తికస్నానం కార్యమితి నవరా త్రోత్సవవిధిః ॥

సప్తశతీపాఠగ్రన్థవిశేషములు

నవరాత్రోత్సవమునందు సప్తశతీమాలామన్త్రస్తోత్రగ్రంథ ములు ప్రకృతమునందుఁ బలుతావులందుఁ బలువిధము లుగ నన్యోన్యాప్రామాణ్యములుగ నలరారుచున్నవి. దానం జేసి యేగ్రంథము ప్రమాణము ఎద్దాని నాశ్రయింపవలయు నను నది యెల్లవారలకును నియతముగ గమనీయవిష యమే. అట్టి గ్రంథములలో నెద్దియో యొక గ్రంథ మును దురభిమానముతో గ్రహించి వ్యవహరించు నహం కారగ్రస్తుఁడు "అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా విన శ్యతి। నాయం లోకోస్తి న పరో న సుఖం సంశయా త్మనః" అను గీతాచార్య శాపము ననుసరించి వర్తించు దుష్టోపాసనములు సర్వథా భ్రంశముఁ జెంది నశించుట కించుకేనియు సందియము లేదు. కావున ప్రాజ్ఞులు నిర్దుష్టమగు విధానమును సర్వవిధములఁ దెలిసికొని నిర్దు ష్టమును పరమప్రమాణము నగు "శ్రీదేవీమాహాత్మ్యము దుర్గాసప్తశతీ" యను గ్రంథరాజము జగద్గురు శ్రీ కల్యా ణానందభారతీ మాంతాచార్యస్వాములవారిచే నుపదేశింపఁ బడి శ్రీవేదాన్తపారీణ వ్యాకరణవిద్యాప్రవీణ శ్రీటిరుగంటి నీలకణ్ఠశాస్త్రిచేఁ బ్రకటింపఁజేయఁబడి యున్నది. అద్దానిని

ప్రాజ్ఞులు గ్రహించి ప్రయోజనము నొంది యైహికాముష్మి కనిశ్శ్రేయసప్రయోజనములఁ బడయుదురుగాక!

దేవతాప్రతిమ

పైన కల్పమునందు "వారుణకలశము" నందు దేవతాయంత్రమును గాని ప్రతిమను గాని లేక రెండిటిని గాని ప్రతిష్ఠించికాని లేక ప్రత్యేకముగాఁ గాని సంస్థాపనమును జేసి ప్రతిదినమును బూజింపవలయునని నిర్వచింపఁబడినది. అట్లు బూజింపవలసిన ప్రతిమావిశేష మేతీరున నిర్మింపఁబడవలయు ననునది సర్వవిధముల సంశయగ్రస్తమే యగుచున్నదన నొకవింత యెంతమాత్రమును గాదు. అట్టి ప్రతిమావిశేష మొక్కతీరునఁ జెప్పఁబడకుండ మూఁడు విధములగు మూఁడు విగ్రహములు నిర్వచింపఁబడుచున్నవి. అందలి విశేషములన్నియు నేయే తెరంగులఁ బరగుచున్నను ఎల్లరకును బండితపామర సామాన్యముగఁ దెలియవచ్చెడి విభేదము హస్తసంఖ్య యందు, నసఁ జేతుల సంఖ్యయందు. అదెయ్యది యన— (1) అష్టభుజ యన నెనిమిది భుజములతో నొప్పునది. (2) దశభుజ యన పదిభుజములతో నొప్పునది. (3) అష్టాదశభుజ యనఁ బదునెనిమిది భుజములతో నొప్పునది. భుజములతోఁ బాటు హస్తములందలి యాయుధ విశేషములయొక్క సంఖ్యయొక్కయు విశేషము అర్ధసిద్ధమును పఱీక్షితమును గూడ. కాని యీ మూఁడు విధములగు భిన్నవిగ్రహములకు పవిత్రతమమగు శ్రీదేవీమాహాత్మ్యమునందు నించుకేనియును గతి లేదు. ఆ తీరుననే యా విగ్రహములకు వాచకములగు నామములకుఁ గూడ నని చెప్పినచో గ్రంథద్రష్టలు విశ్వసింపక పోరు. అట్టి విషయ వైషమ్యము నటుంచి శ్రేయస్కాములకుఁ బూజనీయ విగ్రహవిశేషమును దెలిసికొనగలుగు గ్రంథవిశేషము నుదాహరింప నున్నారము. అయ్యదెద్దియన - రెండవ యధ్యాయమున పండ్రెండవ శ్లోకము మొదలు ముప్పదియవ శ్లోకమువరకుఁ గల పందొమ్మిది శ్లోకములు లేక మంత్రములు. అవ్వానియందుఁ దెలియవచ్చెడి విగ్రహవిశేషము చతుర్భుజ యని, యన నాలుగు భుజములతో నలరారుచున్న దివ్యశరీరమని ప్రాజ్ఞులు దెలిసికొందురుగాక! దేవతా యంత్ర విశేషములు॥—పూజయందు యంత్రమును బూజింప వలయుననియు జెప్పఁబడినఁ సంగతియే. అట్టి యంత్రస్వరూపమునందుఁగూడ విప్రతిపత్తులు గలవు. కారణము మృగ్యము. నియతమగు స్వరూపముతో నొప్పు యంత్రరాజమును గుర్తెరుంగకయో గుర్తెరింగినచో నద్దానియందుఁ బ్రామాణ్యము లేక పోవుటయో కారణమని చెప్పఁబడవలయును. అట్లు గ్రహించక వేరొకదానినిఁ బూజ్యభావముతో గ్రహించుటకుఁ గారణము పాపండభావము దక్క వేరొండు గానేరదు.

పూజ్యతమమగు యంత్రరాజము

"శ్రీ చక్రరాజనిలయా శ్రీమత్త్రిపురసున్దరీ" యను గీతముచే శ్రీచక్రరాజ మనునది యంత్రరాజమని నిర్వచింపఁబడినది గదా! 'ఆరాధన' పత్రిక రెండవ సంచిక యందు భారతీతత్త్వమను వ్యాసాంతమున "తత్ర బిన్దు త్ర్యష్ట దళ దశ మన్వస్ర నాగస్వరదళవృత్తత్రయ భూపురాత్మకం హి శ్రీచక్రమితి విజ్ఞాయతే" యని సంక్షేపముగ నుపదేశింపబడియున్నది—అని నిర్వచింపఁబడియున్నది. అద్దాని కనుబంధముగను ప్రకృతమున కనువుగను శ్రీచక్రస్వరూప మొకింత ప్రదర్శింపఁబడుచున్నది. ఇది వఱకు యంత్రవిశేష మను శీర్షికతో వ్రాయఁబడిన విశేషమందు "బిందు త్రికోణ" యను శ్లోకముచే శ్రీచక్రస్వరూపము నిర్వచింపఁబడినది. ప్రకృతము చక్రముయొక్క రేఖలచే భావితమగు విశేష మొకింత నిర్వచింపఁబడును. విశేషవిజ్ఞానము మాచే రచింపఁబడిన "బ్రహ్మకళ" యందలి యారవకలవలన గ్రహించునది.

"భావవ్యంజకం రేఖారూపం చక్రం" అను చక్రలక్షణముచే నభీష్టభావమును బోధించు రేఖలయొక్క సముదాయములేక స్వరూపము చక్ర మనియు యంత్ర మనియును జెప్పఁబడును. ఇట్టి భావము వ్యావహారికము పారమార్థిక మని రెండువిధములు. వ్యావహారికమన్ననో భూములు గ్రామములు, ఇండ్లు, త్రోవలు మొదలగు లౌకికవ్యవహా[రి]కమ వస్తువిశేష జ్ఞాపకములు. పారమార్థిక మన్ననో శ్రుతి[స్]మృతి ప్రసిద్ధములగు నాయతనములు, కుండములు శాలలు, వేదికలు, దేవతాస్వరూపములు మొదలగు వా[స్తు]విశేషములను బోధింపునవి. అట్టి రేఖావిశేషముల చక్కని నియమములతోడను విశేషములతోడను నొప్పుచ గణితశాస్త్ర ప్రసిద్ధములుగా నలరారుచున్నవి. అయ్యె[వి] త్రికోణములు చతురశ్రములు లోనుగాఁగల కోణవిశే[ష]ములుగాను బిందువులు వృత్తములు లోనుగాఁగల కో[ణ]రహితములగు విశేషములుగను బలువిధముల నలరార[ు]చున్నవి. అట్టి రేఖల సముదాయస్వరూపము చక్ర మన బడును. ప్రకృతము దేవతాస్వరూప జ్ఞాపక చక్రము లిచ[ట] గ్రహింపఁబడి శ్రీచక్ర విశేషరహస్య ముపదేశింపఁబడ[ు]చున్నది —చక్రములయొక్క వాచకములు వ్యావహారి[క] పారమార్థికములందు నొకే తీరున నున్నట్లు దోచుచున్న[ను] వాచ్యములందు సర్వవిధముల వైలక్షణ్యముతో నొప్పి యుండును. ప్రకృతమునఁ బారమార్థిక వాచ్యవాచ[క] భావముతో సర్వవిధముల ప్రయోజనము గావున న[మ]నిర్ణయముచే నీ శ్రీచక్రమును వ్యక్తీకరించెదము. శ్రీచ[క్ర]

మునఁ దెలియవచ్చెడి చక్రములయొక్క సంకేతపదములు—(1) బిందువు (2) త్రికోణము (3) వసుకోణము (4) దశారమన దశకోణము (5) దశకోణము (6) మన్వస్రమన చతుర్దశకోణము (7) వసుదళము (8) షోడశదళము (9) వృత్తత్రయము (10) భూపురత్రయము."

శ్రీచక్రము నవావరణ యుతము

ఇచట నవావరణమను పదము నవరాత్రశబ్దమట్లు సంజ్ఞావాచకమగుచు శ్రీచక్రమునందు నావరణలను సంకేతముతోఁ బరగు ప్రతి యావరణమునకును సామాన్యనామమే యగుచు "దేవతా సమూహ" మను పవిత్రపు టర్థముతో నొప్పుచున్నది. ఇయ్యది మంత్రశాస్త్ర సంకేతము, దేవతా స్వరూప ప్రతీకములగు చక్రము లన్నిటియందు నర్చనాకాలమునఁ బ్రధానదేవతార్చనము ఆవరణదేవతార్చనమని సుప్రసిద్ధముగఁ దెలియవచ్చుచున్నది. అట్టి విశేషముఫలన నావరణమన దేవతాసమూహమని యర్థము, గాని చుట్టు గోడలుగ భావింపఁబడు సరిహద్దు సూచకము లెంతమాత్రమును గావు అట్టి సరిహద్దులను సూచింపు నావరణ చక్రముల ట్లీచక్రము లెంతమాత్రము నుండక మహద్వైలక్షణ్యముతో నొప్పుచు దేవతాస్థాన సూచకము లగుచున్నవి. ప్రధానదేవతాస్థానముగఁ బ్రతి చక్రపుమధ్య నొకే బిందువు ప్రదర్శింపబడియుండుట సర్వచక్రములకును సమానన్యాయమే. ఇక ఆవరణదేవతలను సూచింపు చక్రములకుఁ గోణములని ప్రత్యేక సంకేతము. అట్టి 'కోణ' మను నామముతో నొప్పారు చక్రములు (1) త్రికోణము (2) వసుకోణము (3) దశకోణము (4) రెండవ దశకోణము (5) చతుర్దశకోణము—అను యైదు చక్రములు గలవు. ఇట్టి కోణవ్యవస్థ చక్రవిశేషమును బట్టి కూడ నత్యంత విలక్షణముగ నుండును. అనగా భూపురచక్రము నందొక తీరునను మేరుప్రస్తార చక్రమునకు వేరొక తీరునను బరగుచున్నది. ఇట్టి భూపుర మేరుప్రస్తార విభేద మొక్క శ్రీచక్రరాజమునకే శిష్టాచారమునఁ బుష్కల ప్రచారము దెలియవచ్చుచున్నది. తదితరముల కన్నిటికిని మేరుప్రస్తార ప్రశంస యించుకేనియు దెలియరాదు. చక్రము లన్నియు భూపురాత్మకములే. ఒకవేళ నెచ్చోట నెయ్యది యైనఁ గన్పట్టినచో నయ్యది సర్వవిధముల నెవ్వడేని యొక యాధునిక పురుషబుద్ధి కల్పితమై స్వర్ణకారుని యొక్క కాని లోహకారుని యొక్క కాని కృత్రిమకల్పనమే యగుచుఁ బ్రమాణపదవి నెంతమాత్రము నొందదు. శ్రీచక్ర పరిలేఖనము భూపురవిషయము సర్వసామాన్య విషయ మెంతమాత్రము గాక సత్సంప్రదాయసిద్ధమగు నాచార్యోపదేశమూలకము గావలయును. అటులనే మేరు ప్రసార మును. కావున ప్రాజ్ఞులు గడు జాగ్రత్తతో మెలఁగవలయును.

శ్రీచక్రరాజమునందలి చక్రవిశేషములు

శ్రీచక్రరాజమునందలి బిందువు మొదలుగాఁగల చక్రవిశేషములయొక్క విశేష మొకింత నిర్వచింపఁబడుచున్నది.

(1) బిందువు:— అనునది సర్వచక్రములకును గిరీటమట్లు నలరారుచుండును. అద్దానికి సజాతీయమైన చక్రము చక్రములలో రెండవది తెలియఁబడదు. ఇది ప్రధాన దేవతయగు శ్రీదేవీస్థానమని సుప్రసిద్ధము. ప్రధాన దేవతయగు శ్రీదేవి యావరణదేవత గాకపోవుటచేతను అయ్యది కోణరూపముగాఁగాని తద్భిన్నమగు దళరూపముగాఁగాని యుండక పోవుటచే బిందువు ఆవరణమను సంకేతమున కెంతమాత్రమును నర్హతను గల్గియుండదు. గావున బిందువు నావరణ మనుటయు నట్టి యావరణములతోఁ గలపి లెక్కించుటయును మూఢజన ప్రకల్పనా విశేషమే యగుచు వాస్తవ మెంతమాత్రమును గాదు.

(2) వృత్తత్రయము:— వృత్తత్రయమును గూర్చి యత్యద్భుతములగు విప్రతిపత్తులు గలవు. వృత్తత్రయమన మూడు వృత్తములు. అయ్యవి "మన్వస్ర నాగదళ షోడశారం" అను వాక్యమునకు బిమ్మటఁ దెలియవచ్చుటచే మన్వస్రమునకు బిమ్మట మూడువృత్తము లొకదానివెనుక వేరొకటి నిలచి మూడు నొక చక్రవిశేషమనియు నయ్యది గూడ నొక యావరణ విశేషమే యనియు నట్లు పరిలేఖనముఁజేసి విపరీతవాదములకుఁ గడంగుచున్నారు. అట్లు వారలచే దలంపఁబడు వృత్తత్రయమున నెట్టి యావరణ దేవతలును బేర్కొనబడి యుండలేదు. ఎవ్వరిచేతను నేటి పఱకు నట్టి యావరణదేవతలు పూజింపబడుట లేదు. ఇది యటులుండ పరిలేఖన విశేషమును గమనించినచో నచట నొక వృత్తమును లిఖించుటకు దగు నొక్కభాగము దక్క తదితరములగు రెండువృత్తములను లిఖించుటకు నవమము గావలసిన నైదుభాగలైన నుండి తీరవలయును అట్టి భాగల కించుకేనియు నవకాశము లేదు గావున నచటి వృత్తత్రయ కల్పన మనంగతము, అజ్ఞజన విలసితమును. అట్టులైనచో వృత్తత్రయము నెందు గన వలయు ననఁ జెప్పఁబడుచున్నది. (1) మన్వస్రమునకును నాగదళమునకును నడుమ నొకవృత్తము (2) నాగదళమునకును షోడశదళమునకు నడుమ వేరొకవృత్తము. (3) అటులనే షోడశదళమునకును భూపురత్రయమునకును నడుమన మఱియొక వృత్తమును జొప్పించి వృత్తత్రయమను పదము బరిగణించినచోఁ బ్రత్యవాయము గలుగదు. అట్లు

గాక షోడశదళమునకును భూపురత్రయమునకును ప్రత్యే కముగా నొకవృత్తత్రయము నుద్దేశించినచోఁ బడవలసిన పాట్లు భగవంతునకుఁ దెలియవలయును, అట్టి పాట్ల కింతవఱకును గతి గలుగలేదు. కావున వృత్తత్రయమన షోడశదళమునకును భూపురత్రయమునకును నడుమ నొకవృత్తమునే గ్రహించిన సర్వవిధముల సమంజస మగును. ఇట్టి వృత్తత్రయమునం దెట్టి యావరణదేవతలు నుపదేశింపబడి యుండలేదు గావున నీ మూడు వృత్తములు నెంతమాత్ర మావరణలందుఁ బరిగ్రహింపఁబడవు. అటు లనే బిందువు నావరణము గాదని నిర్వచింపఁబడినది. కాని యావరణములుగాఁ బరిగణింపఁ బడని బిందువు నకును వృత్తత్రయమునకు నొక నవినాభావసంబన్ధ ముండుటచే నాలుగుఁగూడ సమిష్టిగ నొకే చక్రమని పరిగ ణింపఁబడవచ్చును. గణితశాస్త్ర మర్యాదచేఁ బ్రతివృత్త మునకు నట్టనడుమ నొక బిందువుండి తీరవలయును. ప్రకృతమున దెలియవచ్చెడి వృత్తత్రయమునకుఁ బ్రత్యేక ప్రత్యేకముగా నొక్కొక బిందువుండుటకు నవకాశము లేక మూడింటికి నొకే బిందువు దెలియఁబడుట వలన నీ బిందువుతో గూడిన మూడు వృత్తములు నొకే చక్ర మగుచు శ్రీదేవికి నిలయమగుటం జేసి శ్రీదేవీస్వరూపము నందుఁ దెలియవచ్చెడి సకలదేవతలకును నిలయమగుచు తదితర చక్రముల కన్నిటికిని నదిష్ఠానముగ నీ బిందు యుత వృత్తత్రయ మదిష్ఠానభావమును బొందుచు నత్య ద్భుతమైన భావనావిశేషముతో నలరారుచున్నది.

వృత్తత్రయభావనా విశేషపలము

వృత్తత్రయభావనా విశేష సంగ్రహము నిట్లు గ్రహించు నది. అయ్యది శివకామేశ్వరస్వరూపము. శివకామేశ్వరుఁడే యంతర్యామియగు మహేశ్వరుఁడు. వృత్తత్రయమందలి పరిధిత్రయ మన్ననో యావరణశక్తి స్వరూపద్యోతకము. అందు మొదటిపరిధి సదాశివస్వరూపద్యోతకము. రెండవది లోక-తారాస్వరూపద్యోతకము. మూడవది యుభయాత్మక మగు దహర స్వరూప బోధకము. బిన్దువన్ననో యాకృతి ద్యోతకము. బిన్దువృత్తత్రయ మధ్యరూపమన్ననో యజ్ఞ మను సఙ్కేతముతో నొప్పుచున్నది. అట్టి యజ్ఞమే సర్వ శక్తులకు నధిష్ఠానరూపము—

తద్భిన్నభావనావిశేషము

అధిష్ఠానముకంటె భిన్నముగఁ దెలియ వచ్చునదంత యును అధ్యస్తగుణస్వరూపమని యుపదేశింపఁబడు చున్నది. అట్లు దెలియవచ్చుచున్నది. అధ్యస్త గుణ స్వరూపమంతయును శివాశక్తి శివశక్తి యను రెండు శక్తులయొక్క స్వరూపమే. ఊర్ధ్వాగ్రత్రి కోణరూపము శివశక్తి యనియుఁ దద్విపరీతము శివాశక్తి యనియు గ్రహింపనగును. కోణరూపమంతయును శివాశక్తియే యనియుఁ దద్భిన్నము శివశక్తియనియుఁ గొందరు సెప్పు దురు. ఇయ్యది సామాన్యభావనావిశేషము. విశేషభావనా విశేషము గ్రంథవిస్తరభీతిచే విరమింపఁబడినది. ఇక్కడ ప్రదర్శింపఁబడిన భావనావిశేషము సర్వవేదాన్త సంసిద్ధ మగు సిద్ధాన్తజ్ఞాపకము.

శ్రీచక్రార్చనా విధానము

శ్రీచక్రార్చనావిధానము పిడుగునకును బియ్యమునకును నొకేమన్త్ర మనుసటుల జాతి, కుల, గోత్ర, స్త్రీ, పుం వివ క్షత యించుకేనియు లేకుండ సర్వులకు నొకే విధాన మనుట యజ్ఞజనవిలసితము. మూర్ఖప్రలాపితము. అధికారి భేదముచేతను నిత్యనైమిత్తిక భేదముచేతను మహాత్మ్య సందర్భముచేతను శ్రీచక్రార్చనము పలుతెఱంగులఁ బరగు చున్నది. అట్టి విశేష ప్రయుక్తమగు విధానము మాచే రచింపఁబడిన "శ్రీయాగసూత్ర"మను గ్రంథరాజమువలన సద్గురుముఖమున నేర్చికొని గ్రహించి యాచరింపవలసిన విషయము.

నిషిద్ధగ్రంథము

కౌలదీక్షను బడసిన ద్విపాత్తు లందరును జాతి, వర్ణ, కుల, గోత్ర, స్త్రీ, పుం, వివక్షత లేకుండ పౌరసత్వముతో నొప్పు భారతనరులందరును పౌరులే—సిటిజనులు— యనునట్లు గౌలికులే యనియును వార లందరకును "పరశురామకల్పసూత్ర" మను గ్రంథము ననుసరించి —కౌలికచండాలుఁడుగ శిష్టులచే బహిష్కరింపఁబడిన జగన్నాథపణ్డితవిరచితమగు "నిత్యోత్సవ" మను గ్రంథముచేఁ దెలియవచ్చెడి విధానము నాచరించవల యునను విషయము ఐహికాముష్మికనిఃశ్రేయసములకు సర్వవిధముల హానికరము. వేయేల! వారలందరు ప్రకృతమునఁ బవిత్రముగాఁ గ్రహింపఁబడుచున్న "మద్య పాన నిషేధచట్టము" వలన (Prohibition Act) సర్వ విధముల శిక్షింపఁబడుటకు నెంతమాత్రమును బ్రతిబన్ధము గానరాదు. పరశురామకల్పసూత్ర మన్ననో "పంచమ కారము" లని వాడుకలోఁ జెప్పఁబడు (1) మద్యము (2) మాంసము (3) ముద్ర (4) మైథునము అను వాటి యందు నిరంతరమగ్నుఁడగు దుష్టమ్లేచ్ఛసదృశుఁడగు కౌలికచండాలుఁ డెవ్వడో రచియించి పరశురాముని పేరుఁ బెట్టి యజ్ఞులను భ్రమింపఁ జేయఁదలచెను. అట్టి తలంపు సర్వవిధములఁ గొందరియందు బౌద్ధాదుల తలంపులట్లుం బ్రచారమునకు గడంగియున్నవి. ప్రాజ్ఞులును వైదిక ధర్మనిష్ఠులునగుఁ

చండాలురను సంఘబహిష్కృతులుగా గ్రహించి యట్టి వారలతో సహవాస, సహభోజన, సంసర్గాది, వ్యవహారము లందు నెట్టి సంబన్ధమును లేకుండ చరింపుచు నైహికా ముష్మికనిశ్శ్రేయసములఁ బడయుదురు గాక!

నవావరణార్చనము

ప్రతి సాధకుసకును దా నొనరించు నభీష్టదేవతాపూజన మునందుఁ బ్రధానదేవతాపూజనముతోఁబాటు పరివారదే వతాపూజనముఁగూడ దెలియవచ్చుచున్నది. అట్టి పరి వారదేవతలు దేవతాభేదముచే భేదములుగా నలరు చుండును. సాధకుఁ డొకప్పుడు ప్రధానదేవతాపూజన మును జేసి యావరణదేవతాపూజనము నైచ్ఛికముగఁ జేసినఁ జేయవచ్చును. లేక విరమించవచ్చును. నైమిత్తి కములందు నవశ్యముఁ జేయుచుండును. అటులనే హోమకాలమునందును గూడ ప్రధానదేవతాహోమ ముతోబాటు ఆవరణదేవతాహోమమునుగూడ నవశ్యముఁ జేయును. అటులనే శ్రీచక్రార్చనముగూడ నిత్యార్చనము ఆవరణార్చన మని రెండు తెఱంగుల వ్యవహరింపఁబడు చున్నది. అట్టి యావరణార్చనము నవావరణార్చన మని సామాన్యముగ వ్యవహరింపఁబడుచున్నది, గాని యాచ రణమునందు బెక్కులు విప్రతిపత్తులు గలవు. విలయన శ్రీచక్రాధీశ్వరియొక్క యర్చనయందుఁ బ్రత్యేకముగఁ బూజింపఁబడు పరివారదేవతలు పలుతెఱంగుల విభజిం పఁబడియున్నారు. అదెట్లన.

పరివారదేవతలు :

(1) తిథినిత్యలు (2) గురుమండలము (3) ఆమ్నా యదేవతలు (4) పఞ్చపఞ్చికలు (5) విద్యాస్థానములు (6) అష్టవిధచక్రాధిష్ఠానదేవతలు. ఇందీ యష్టవిధచక్రాధిష్ఠా నదేవత లష్టవిధసంకేతములతోఁ బ్రత్యేక ప్రత్యేకములుగ చక్రము స్థానసంఖ్యతో నొప్పారుచున్నారు. అవెవ్వి యనః

చక్రము	నామము	దేవతాసంఖ్య.
(1) త్రికోణము	- సర్వసిద్ధిప్రదము	- ఎనిమిది (౮)
(2) వసుకోణము	- సర్వరోగహరము	- తొమ్మిది (౯)
(3) దశారము	- సర్వరక్షాకరము	- పదునొకండు (౧౧)
(4) బహిర్దశారము	- సర్వార్థసాధకము	- పదునొకండు (౧౧)
(5) మన్వస్రము	- సర్వసౌభాగ్యప్రదము	- పదునైదు (౧౫)
(6) వసుదళము	- సర్వసంక్షోభణచక్రము	- తొమ్మిది (౯)
(7) షోడశదళము	- సర్వాశాపరిపూరకము	- పదునేడు (౧౭)
(8) భూపురత్రయము	- త్రైలోక్యమోహనచక్రము	- ఇరువదితొమ్మిది. (౨౯)

పై యెనిమిది చక్రములందలి దేవతాగణములకుఁ బ్రత్యేక ప్రత్యేక సంకేతము లుపదేశింపఁబడియున్నవి— అవె ట్లనిన.

చక్రము	దేవతలసంకేతములు	
(1) త్రికోణము	— అతిరహస్యయోగినులు	— ౯
(2) వసుకోణము	— రహస్యయోగినులు	— ౮
(3) దశారము	— నిగర్భయోగినులు	— ౧౧
(4) బహిర్దశారము	— గర్భయోగినులు	— ౧౧
(5) మన్వస్రము	— సంప్రదాయయోగినులు	— ౧౫
(6) నాగదళము	— గుప్తతరయోగినులు	— ౮
(7) షోడశదళము	— గుప్తయోగినులు	— ౧౬
(8) భూపురము	— ప్రకటయోగినులు	— ౨౮

అజ్ఞతచేఁ గొందరీ యెనిమిది విధములగు పరివారదేవ తలే యావరణదేవతలనియు నీదేవతల యర్చనమాత్రమే యావరణార్చనమనియు నిందు నెనిమిది యావరణములె తెలియవచ్చుటచే నిద్దానిని నవావరణార్చన మనుట యెట్లు? వేఱొక యావరణమెందుఁ గలదు? అ దెద్ది? యని విప్రతి పత్తుల పాల్పడుటయు, నితరపరివారదేవతలయందు విప్రతిపత్తులను జెందుచు మూర్ఖతచే నపవాదములకు బాల్పడుచున్నారలు. ఇట్టివారలు సర్వవిధముల భాస్కర రాయుఁడు జగన్నాథపణ్డితుడు మొదలుగాఁగల కౌళిక చండాలురను ప్రవర్తకులుగా దలంచుటచేతనే వీరలు సర్వానర్థములకుఁ బాల్పడుచున్నారలు—పాపము శాంతిం చును గాక!

వేయేల! ప్రాజ్ఞులు మాచే రచింపఁబడిన " కల్యాణ శ్రీకలా " యను గ్రంథమువలన సకలవిషయములను సమగ్రముగ గ్రహింపఁగలరను నిశ్చయముతో నీవ్యాసము నుపసంహరించుచున్నాము.

ఇతి నారాయణస్మృతిః ॥

నానాత్వమునం దైక్యసిద్ధి

కాంచనపల్లి కనకాంబ విద్వాన్

"స్వస్వరూపానుసంధానం భక్తి రి త్యభిదీయతే" తనయొక్క స్వరూపము ననుసంధానము చేయుట భక్తి యనబడును. తా ననగా నెవడు? ఆత్మ కావున ఆత్మారాము నవలోకించుటయే భక్తి. ఈశ్వరుడు తపస్సు చేయుటను కూడ కాళిదాసు వర్ణించునపుడు "ఆత్మాన మాత్మ న్యవలోకయంతమ్" అని చెప్పియున్నాడు. మలినప్రకృతియైన మనస్సు శుద్ధప్రకృతియైన ఆత్మయందు లీనము కాగ కేవల మాత్మమూర్తిగ నిలచుటయే భక్తి. భక్తి చేయునపుడు చేయువాని మనస్సువేరే, చేయించుకొనువాని మనస్సు వేరుగ నుండిన నది భక్తి యనిపించుకొనదు. చేయువాడు చేయించుకొనువాడు ఒకటి గావలెను. అనగా చేయువాడే చేయించుకొనువాడు కావలెను. ఈశ్వరునకు పూజ చేయునెడ మనము శ్రద్ధతో నేయే సమయముల కేయే యుపచారము లవసరమో ఆయా పనుల చేయుచున్నాము. అప్పుడా ఈశ్వరుడే పూజచేయువాడు కానియెడల నాయా సమయములందు అయ్యవి ఎట్లు చేయగలడు? తనకు తాను చేసికొనవలసిన పనులను ఇతరుల నడుగడుగదా. తన మనస్సు తన కెట్లు తెలియునో భక్తిచేయు నీశ్వరుని మనస్సును అట్లు తెలియవలయును. తా నీశ్వరుడైనగాని ఈశ్వరభక్తి చేయలేడు. విష్ణుమూర్తి సదా శివుని ధ్యానము చేయుచుండును. కావుననే తిక్కన సోమయాజి మొదలగు బుధులు శివకేశవుల నేకమూర్తిగా, అనగా హరిహరనాథునిగ కొనియాడుచున్నారు. వా రిద్దరు నొకరి విషయమై యొకరు భక్తిచేయుచుండుటచే నేకాకారులగుచున్నారు. వా రిద్దరి విషయమై మాత్రమే కాదు. భక్తులు వరుసగా ఈశ్వరుని యెడ సామీప్య సాలోక్య సారూప్య, సాయుజ్యముల నందుచున్నారు. ఉదా :—

శ్రీ కాళహస్తీశ్వరుడు భక్తుల రూపము దాల్చినాడు. శ్రీ = సాలెపురుగు, కాళము = పాము, హస్తి = ఏనుగు, ఈ మూడును కాళహస్తిలో మోక్షము పొందినవి. శ్రీ కాళహస్తీశ్వర లింగమునందు నిప్పటికిని ఆ భక్తుల చిహ్నము కాననగును. కన్నప్ప భక్తితో నిచ్చిన కన్నుగూడ లింగమునందు గలదు. ఇక్కడ ఈశ్వరుడే భక్తుల సారూప్యము నందినాడు.

భర్త కుపచారము చేయు భార్య అర్ధాంగి యని పిలువబడుచున్నది. భర్త కేయే సమయములందు ఏమి యవసరమో గుర్తెరిగి భార్య చేయుచున్నది. దానివలననే వారొండొరులం బేర్లలతో బిలుచుకొనరు. ఒకరి మన స్సొకరికి పూర్ణముగ తెలిసినపుడు పిలుచుట చేయించుకొనుట యేల? అనవసరము. భర్త కుపచారము చేయునపుడు భార్య, భర్త యగుచున్నది. ఇద్దరు ఏకము కానపు డొకరి మనస్సు ఒకరికి తెలియదు. భార్యాభర్త లిద్దరు ఏక మని చెప్పుటకు ఈశ్వరుడు, శక్తి ఏకాకారము దాల్చియున్నారు. ఈశ్వరుని పని యంతయు శక్తి చేయుచున్నది. కాకున్న సృష్టి స్థితి లయముల చేయుట శక్తి కేల? ఈశ్వరునకు భక్తి చేయు ప్రమదగణము శక్తి, ఈశ్వరుడు అందఱు గలసినప్పుడే సాంబు డగుచున్నాడు. ఇంతమంది గాన బడుచున్నను వా రంద రొనర్చు కార్య మొక్కటియే, కావున వారందరును ఏకరూపముగ నెంచబడుచున్నారు.

ఇట్లే గురువునకు భక్తు లనేకులు వేర్వేరుగ నుపచారము చేయుచున్నను పని యొక్కటియే ఒక్కొక్కనికి గురువునకు చేయు నుపచారము లన్నియు తెలిసియుండవలెను. లేకున్న నందరు కలిసి యతని కుపచారము చేయలేరు.

సంగీతసభయం దొకడు ఫిడేలు, ఒకడు హార్మోనియము, మరియొకడు మద్దెల, ఇంకొకడు సన్నాయి మరియొక్కడు తాళము వేయుచుండ, నింకొక్కడు పాట పాడుచుండును. ఇందఱకును ఒకేపాట తెలిసియుండవలెను. లేకున్న రసాభాస మగును. ఒకడు పాట పాడునపుడు ఆ పాటయంతయు నైన తరువాత తాళమువాడు తాళమువేసి మద్దెలవాడు మద్దెల వాయించిన నేమి బాగుండును? అప్పుడు సభయందు పాడు పాట సభవారందరకు తెలిసిననే యది రాణించును. ఇట్లే భగవంతునకుగాని గురువునకుగాని సేవచేయు భక్తు లందఱును సేవచేయించుకొనువాని మన స్సెరిగి యుండవలెను. అనగా నందరును సేవ చేయించుకొనువానితో నేకము కావలెను. కార్యకర్తలు చేయు పనులు వేర్వేరుగ నున్నను కార్య మొక్కటియే యగుచున్నది. మద్దెలవాడు పాడలేక పోవచ్చును, ఫిడేలువాడు తాళము వేయలేక పోవచ్చును. కాని పాట మాత్ర మందఱికి తెలిసియుండవలెను. పాట యొక్కటి మాత్రము నేర్చుకొనకపోయినను అన్ని పాటలు తెలిసిన వాడైన, సంగీతసభవారిలో చేరినపుడు వా రే పాటపాడినను, దానినే ఈ సర్వజ్ఞు డనుసరించును. ఒకడు ఫిడేలు వాయించినపుడు కొంతసేపు దానితో నాడును. పాట చాలించి కొంతసేపు ఫిడేలు మాత్రము వాయించు

చుండును. అప్పుడుకూడ వాడు పాట పైకి వినబడిన స్థాయినను పాడుచునే యున్నాఁడు. పనులు భేదమైనను పర్యవసానమొకటే,

రెండు రోకళ్ళతో పోటు వేయునపుడు ఒకతె పోటు వేసినపుడు మరియొకతె రోకలిని పైకెత్తుచున్నది. ఆ పైకెత్తుట మఱల పోటువేయుటకే గదా? రోకలి పైకెత్తినను, రోటిలో నుంచినను అంతయు పోటువేయుటగానే మనము చెప్పుచున్నాము. ఆమె ధ్యానము రోటిమీదనె రెండు సమయములయందు నుండును

కాన భక్తి చేయునపుడు ఒక డొక పనిచేసినట్లును మరియొక డింకొక్కపని చేసినట్లు కనపడునే కాని అంతయు కలిసి భక్తి యనిపించుకొనును.

దుర్గోపాసనాతిశయము

శ్రీ గౌరి నరసింహశాస్త్రి

ఌ

నారాయణసమారంభాం వ్యాసశంకరమధ్యమామ్।
కల్యాణానందపర్యంతాం వందే గురుపరంపరామ్॥

వేదమాతకును దుర్గాదేవికిని అవినాభావసంబంధమున్నది. శ్రుతియందు పరమప్రామాణ్యము విజృంభించిన కాలములలో దుర్గోపాసనము బహుళప్రచారమంది యుండెను. అట్టి కాలములలో జనము లిహలోకభోగము లందుచు స్వర్గాపవర్గసాధకులై యుండిరి. నేటికాలమున దుర్గోపాసన ఉత్తరదేశములో విశేషముగానున్నను అది వేదవిరోధుల సంపర్కముచే అపమార్గములు త్రొక్కియున్నది. అంతకంటె వైదికనిష్ఠ కొంచెమెక్కువగా నిలిచియున్న దక్షిణభారతములో దాని నిజస్వరూపము చక్కగా భాసింపకుండుటచే, దుర్గోపాసనమన్న నొకానొక భయము ప్రవేశించినది. కావున దేశమంతటను అవైదికమార్గములనుండి దుర్గోపాసనము నుద్ధరించి దక్షిణమార్గమును ప్రవర్తింపజేయుట వైదిక మతాభిమానుల ప్రథమకర్తవ్యమై యున్నది. దీనిని బహుకాలము క్రిందటనే గుర్తించి శ్రీజగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ మహాస్వాములవారు అనేక గ్రంథములు రచించి శ్రీవిద్యా పరిషత్తును స్థాపించి సూక్ష్మములగు ననేక విషయముల నుపదేశించి శిష్యప్రశిష్యసంతతి నభివృద్ధిచేయుచు లోకోద్ధరణకు దీక్ష వహించి యున్నారు. శ్రీగురువుల కరుణాకటాక్షలేశమే నన్నీ ప్రయత్నమునకు పురికొల్పినది.

ఏ స్మార్తకర్మ ప్రారంభింపబోయిన ముందు విఘ్నేశ్వరపూజ నిర్వర్తించుట అందరు నెరిగినదియే. ఆ విఘ్నేశ్వరపూజకంటెకూడ ముందీ మంత్రములు నేటికిని పఠించుచున్నాము.

"దేవీం వాచ మజనయంత దేవా స్తాం విశ్వ
రూపాః పశవోవదంతి సా నో మంద్రేష
మూర్జం దుహానా ధేను ర్వా గస్మా నుప సుష్టుతైతు॥

* * *

"య శ్శివే నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగలా
తయో స్సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగలమ్॥

* * *

"సర్వమంగలమాంగల్యే శివే సర్వార్థసాధికే
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తు తే"

ఈ అనుక్రమణము అనూచానముగా పెద్దలనోట వచ్చుచున్నదే కాని ఒకరు కల్పించినది కాదు. ఈ మంత్రములు దుర్గోపాసనలో అగ్రగణ్యము లని నేడు పలువురు గుర్తింపలేకుండుట ఆశ్చర్యకరము.

తైత్తిరీయోపనిషత్తులో నారాయణీయ మను ప్రసిద్ధ నామము గల చతుర్థప్రశ్నలో ఈ సందర్భములో నీక్రింది మంత్రములు గమనింపదగినవి.

"కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి
తన్నో దుర్గిః ప్రచోదయాత్॥

* * *

"జాతవేదసే సునవామ సోమ మరాతీయతో
నిదహాతి వేదః, స నః పర్ష దతిదుర్గాణి విశ్వా
నావేవ సింధుం దురితా త్యగ్నిః॥

"తా మగ్నివర్ణాం తపసా జ్వలంతీం వైరోచనీం
కర్మఫలేషు జుష్టామ్, దుర్గాం దేవీం శరణ
మహం ప్రపద్యే సుతరసి తరసే నమః"॥

ఈ మంత్రములలో మొదటిది మూడవది స్పష్టముగా దుర్గామంత్రములే. శ్రీ విద్యారణ్యులు తమ భాష్యములో నవి రెండును వనదుర్గాదేవతామంత్రములని నిర్దేశించి యున్నారు. మూడవదానికి అవ్యవధానముగా ముందున్న 'జాతవేదసే' ఇత్యాది మంత్రమును తర్వాత నున్న "అగ్నే, త్వం పారయా" ఇత్యాదిగాగల ఆ అనువాకములోని

నాలుగు మంత్రములును అగ్నిపరముగా కనబడుచున్నను దుర్గామంత్రములుగనే భావింపవచ్చును. ఏమైనను ఈ మంత్రములవలన దుర్గాదేవి మహత్త్వ మొక్కించుక గోచరించును. ఈ దుర్గాదేవత అగ్నివలె జ్వలించుచు శత్రుతాపన మొనర్చునది; స్వయంప్రకాశమాన మైనది. కర్మఫలములు కోరువారిచే నుపాసింపబడినదిదే. సంసారమునుండి తరింపజేయునదికూడ నిదియే. ఈ దుర్గకే కాత్యాయని కన్యకుమారి అను నామాంతరములు కలవు.

దుర్గాదేవి యవతారమునుగూర్చి కేనోపనిషత్తులో మనోహరమగు నొక యాఖ్యాయిక కలదు. అసురులను జయించిన దేవత లొకచో గూడి ఎవరికి వారు తామే జయమునకు కారణుల మని ప్రగల్భములు పలుకుచు సర్వకారణశక్తిని మరచిపోగా, నది వారియెదుట ముందు ముక్కుమొగము లేని తేజఃపుంజమూర్తియైన యక్షరూపముగా నావిర్భవించి దేవముఖ్యులను పరాభవించినది. ఇంద్రపురస్సరముగా దేవత లాయక్షము నుపాసింపగా కొంతకాలమున కది వారికి హైమవతీరూపముతో ప్రత్యక్షమై అనుగ్రహించినది. దానినే శ్రుతి 'తస్మి న్నేవాకాశే స్త్రియ మాజగామ, బహు శోభమానా ముమాం హైమవతీం' అని పలుకుచున్నది, ఈ యాఖ్యానమునే శ్రీదేవీ భాగవతము ద్వాదశస్కంధములో ఎనిమిదవ అధ్యాయములో కావ్యస్వరూపమున ననువదించి యున్నది.

నారాయణీయమునుండి ఉదాహరించిన కన్యకుమారి శబ్దముతో కేనోపనిషత్తునందలి ఉమాహైమవతీ శబ్దములు జోడించి ధ్యానము చేసినవారికి కర్మభూమియైన ఈ భరతఖండమంతయు దుర్గాదేవీ స్వరూపముగా భాసింపకపోదు. ఈ దేశమునకు దక్షిణాగ్రమందు పూర్వదక్షిణపశ్చిమ సముద్ర జలములచే నిత్యము నభిషేకింప బడుచున్న కన్యకుమారి దుర్గాదేవాలయము క్షేత్రము నేటికిని ప్రత్యక్షముగా నుండి ఎవ్వరికిని ఎన్నటికిని చెరుప సాధ్యముకాని సీమా చిహ్నముగా నున్నది. అట్లే ఉత్తరాగ్రమున హిమవత్పర్వత రాజము జానిల్లుచు తన యుత్సంగములో వాత్సల్యముతో ఉమను హైమవతిని భీమాదికములగు ననేక రూపములతో ప్రతిష్ఠించుకొని యున్నది.

ఈ రెండు సీమా చిహ్నములమధ్య నెన్నియో దుర్గా క్షేత్రము లున్నవి. ఉత్తరభాగమునను న్న క్షేత్రములకన్నిటిలో కాశికాపురి విశాలాక్షియు దక్షిణ క్షేత్రములకు శ్రీశైల భ్రమరాంబికయు కేంద్రస్థానయములు, పశ్చిమ భారతమున బృందావన క్షేత్రములోని రాధాదుర్గయు పూర్వ భాగమున జగన్నాథ సమీపమున భువనేశ్వరియు వెలసిరి. ఇట్టిది మనస్సులో భావించియే శ్రీ విద్యాశంకర భగవత్పాదులు జగద్గురువై దిగ్విజయ మొనర్చి వైదికనిష్ఠ సుప్రతిష్ఠిత మొనర్చి పతమహంస సామ్రాజ్యము తద్గుప్తికై నెలకొల్ప నెంచి ద్వారకయందు బదరికాశ్రమమున జగన్నాథ క్షేత్రమున శృంగగిరిని నాలుగు జగద్గురు పీఠములలో భారతీ దుర్గను ప్రతిష్ఠించిరి. శ్రీ దేవీ భాగవతము సప్తమస్కంధమున ముప్పదియవ యధ్యాయములో ప్రధానమైన దుర్గాక్షేత్రముల నూటయెనిమిదింటిని పేర్కొనుచు చివరకు, ' వేదవదన మందది గాయత్రిగను, శివసన్నిధిని పార్వతిగను, దేవలోకములో ఇంద్రాణిగాను, బ్రహ్మముఖములందు సరస్వతిగను, సూర్య బింబమున ప్రభగా, మాతలలో వైష్ణవిగా, సతులలో అరుంధతిగా, సర్వశరీరుల చిత్తములందును బ్రహ్మకలా స్వరూపముగను ప్రతిష్ఠింప బడియున్న'దని యద్భుతముగా వర్ణించియున్నది.

ఇంతేకాదు. భరత దేశములో పూర్వరాజులే నగరము నిర్మించినను ముందుగా ఆ నగరలక్ష్మిని, నగరదుర్గను ప్రతిష్ఠించు నాచారముండెను. అట్లే ఏ కొత్తగ్రామము నిర్మించినను గ్రామశక్తిని గ్రామరక్షణకై ప్రతిష్ఠించు నాచారము మనదేశములో ననాదిగా వచ్చుచున్నది. పుర దుర్గలు పురవాసులను గ్రామదుర్గలు గ్రామీణులను కాపాడుచుండును. అదేవిధముగా వనమున గాపాడునది వనదుర్గ, పర్వతములందు కాపాడునది పర్వతదుర్గ. గంగమొదలు కావేరివరకు నదులన్నియు నదీదుర్గలు. సరస్సులును దుర్గలే.

మరియొక విషయము గమనించినచో నిది విస్పష్టతరము కాగలదు. కోటయను పదములకు దుర్గమునకు దుర్గము అనునది పర్యాయపదముగదా। ఏకోట కట్టినను ముందక్కడ కోటశక్తిని ప్రతిష్ఠించుట వృద్ధాచారము. ఆ కోటశక్తికి నిత్యము పూజలును సంవత్సరమున కొకసారియైన విశేషపూజలును జరుగుచుండెను. అధునికు లిప్పుడది మరచినను, పాడువడిపోయిన కోటలలో నివసించువారు తాము కోటశక్తిని చూచి భయపడితిమని పలువురు చెప్పుచుండుట అట్టి ప్రదేశముల కేగినవారికి విదితమే. శత్రువులబారినుండి రక్షించుటచేతనేకాక అందు ప్రతిష్ఠింపబడిన దుర్గాదేవత కారణమునగూడ కోటలకు దుర్గములను నన్వర్థనామము వచ్చినది.

పురములు గ్రామములు వనములు పర్వతములే కాదు. మన గృహములే దుర్గాక్షేత్రములు. గృహప్రవేశ మొనర్చునపుడు గణపతి నర్చించి పుణ్యాహవాచన మొనర్చి వాస్తుపూజ నవగ్రహ పూజ నిర్వర్తించి నూతన గృహములో తూర్పుభాగమున పూర్ణకలశద్వయము ప్రతిష్ఠించి గృహదేవతా పూజ గావింతుము. ఆ వెంటనే అగ్ని ప్రతిష్ఠాపనము జరుగును గృహదేవతయే గృహదుర్గ. దాని ప్రత్యక్ష

స్వరూపమే అగ్ని. దానికే సంధ్యావేళల దీపారాధన మొనర్చి నమస్కరింతుము

ఎన్ని విధముల మనము విస్మరించుటకు యత్నించినను మనయం దనుగ్రహబుద్ధితో దుర్గాదేవత మనలను వదలక కటాక్షించుచు అనేక రూపములతో కొట్టవచ్చినట్లు ప్రత్యక్ష మవుచున్నది. ఆసేతు హిమాచల మధ్యస్థ మగు ఈ పుణ్య భూమిలో జను లుపాసించు దేవత దుర్గ. అందులో గ్రామీణు లని నాగరకులని వనవాసులని పురివాసులని, పేదలని ధన వంతులని, సేవకులని మహాప్రభువులని, స్త్రీలని పురుషులని తారతమ్యము లేదు. అందరకును దుర్గాదేవి ఆరాధ్యయే. ఎప్పటికిని వివాహమునకు పూర్వము వధువు విధిగా గౌరీ పూజ చేయుట యాచారము కదా! రుక్మిణీ కల్యాణ కథ విన్నవారికి దుర్గను పూజించుటకు రుక్మిణి పురి వెలుపడి వచ్చుట ఎరిగినదే కదా! రఘువంశ కావ్యములో పదు నారవ సర్గలో కుశస్థలములో నున్న కుశునికి సాకేతపురాధి దేవత అర్ధరాత్రమున ప్రత్యక్షమై అతనిని మరల కులరాజ ధానిని ప్రవేశింపుమని ఆదేశించినది ఈ సందర్భమును గుర్తునకు తెచ్చుకొనదగును.

౨

ఈ విధముగా భరత దేశమం దంతటను సర్వకాలము లందును దుర్గాదేవత ప్రధానముగా పూజింపబడుటకు కారణమేమి? భరతఖండములో ధర్మమంతటికి మూలము శ్రుతి కదా! అది స్వతఃప్రమాణ మని పెద్ద లంగీకరించిన విషయము. అందులో పై నుదాహరించిన మంత్రములే కాక శ్రీసూక్తము మొదలగు మంత్రము లెన్నో దుర్గాపర మైనవి కలవు. అయితే ఒక్క దేవీపరములైన మంత్రములే కాక మరి ఎందరో ఇతర దేవతలను ప్రతిపాదించు మంత్రము లున్నవి కదా యని ప్రశ్నించుట సహజమే. కాని ఒక్క విషయము గమనించినచో ఆ శంక నివృత్తి నందగలదు.

వేదాధ్యయనమున కధికారము ఉపనయనదీక్షతో నారం భించుచున్నది గదా! ఉపనీతునికి ముందు గాయత్రీ మంత్ర ముపదేశించి నిత్యము ముప్పూటలు సంధ్యావంద నము చేయించి ఆ పిమ్మట సమస్తవేదములు ఉపదేశించు చున్నారు. సంధ్యోపాసనము ప్రధానముగా గాయత్రీ మంత్రానుష్ఠానమే కదా! అందులో గాయత్రిని ఆవాహన చేయుచు గాయత్రితోపాటు సావిత్రిని సరస్వతిని ఛందస్సు లను శ్రీ దేవతను ఆవాహనచేయుచున్నాడు. తర్వాత గాయత్రికి ఉద్వాసన చెప్పుచు ఆమెను వరదానశీలయైన వేదమాతనుగా కీర్తించుచున్నాడు. కాబట్టి వేదమాతయే గాయత్రి. ఉపాసనలలోనెల్ల ప్రథమమైనది ప్రధానమైనది ఉత్తమమైనది గాయత్ర్యుపాసనమే దానికి దేవత, సవిత, ముఖ మగ్ని, శిరస్సు బ్రహ్మ, హృదయము విష్ణువు, శిఖ రుద్రుడు, యోని పృథివి. మరియు నది త్రిపద. మూడు సంధ్యలలో మూడు రూపములతో నుండినది. సద్యోజాతాది పంచబ్రహ్మమంత్రములే శిరస్సులుగా గలది. ఇట్టి గాయత్రి నుపాసించుట భరతఖండములో అనాది గదా!

గాయత్రితోడనే ద్విజులకు అగ్నిహోత్రార్చనము వచ్చు చున్నది. దాని రూపము గనుకనే దుర్గను తరుచుగా అగ్ని వర్ణము కలదిగాను తేజస్స్వరూపమున నావిర్భవించునట్లును వర్ణింపబడినది. శ్రీదేవీభాగవతము గాయత్రి నారాధిం చుట నిత్యవిధి యని చెప్పి చెప్పి మరల తుదకు ద్వాదశ స్కంధములో నిట్లు చెప్పుచున్నది. "సత్యయుగ మం దందరు గాయత్రీ జపతత్పరులును తారహృల్లేఖల జపించువారునై యుండిరి. విష్ణూపాసనము నిత్యము కాదు. శివోపాసనము నిత్యము కాదు. ఒక్క గాయత్రి ఉపాసనముతప్ప తక్కిన దేవతల ఉపాసనలు నిత్యములు కావు. గాయత్రి నుపాసింపనిచో ద్విజుడు ద్విజత్వమునే కోల్పోవును. అట్టి ద్విజత్వహాని మరియే యితర మంత్ర ము పాసింపకున్నను కలుగదు. మనువుకూడ ఇతరములు చేసినను చేయకున్నను గాయత్రిమాత్ర మనుష్ఠింపవలెనని శాసించినాడు. గాయత్రిని వదలి విష్ణూపాసనము శివోపాస నము చేయువారు నరకమే పొందుదురు. ఇట్లుద్ఘోషించి గాయత్రీమంత్రాధిక్యతను ప్రతిపాదించు నాఖ్యాయిక చెప్పి శ్రీదేవీ భాగవతము ఉపసంహార మొనర్చినది.

గాయత్రి యనగా గానముచేయువానిని త్రాణము చేయు నదని యర్థము. దుర్గ యనగా భక్తులను కష్టములనుండి రక్షించునది యని యర్థము. ఈ రెండును ఒక్కదేవత నామములే. దుర్గాప్రతిపాదకములైన మంత్రములన్నియు గాయత్రీ మంత్రభేదములే. కావుననే ఉపాసనా రహస్యము లన్నియు నిక్షేపింపబడియున్న సామవేదీయోపనిషత్తగు లలితారహస్యనామస్తోత్రములో ఆ దేవత ఒకచోట 'గాయత్రీ వ్యాహృతి స్సంధ్యా ద్విజబృంద నిషేవితా' అనియు, మరి యొకచో 'దుర్లభా దుర్గమా దుర్గా దుఃఖహంత్రీ సుఖప్రదా' అనియు, ఇంకొకయెడ 'సర్వశక్తిమయీ సర్వమంగలా సద్గతిప్రదా సర్వేశ్వరీ సర్వమయీ సర్వమంత్రస్వరూపిణీ సర్వయంత్రాత్మికా సర్వతంత్రరూపా' అనియు, వేరొక యెడ 'అపర్ణా చండికా చండముండాసురనిషూదినీ' అనియు ఇత్యాదిగా బహువిధముల కీర్తింపబడినది.

వేదమంత్రాధికారము నొసంగు గాయత్రీ మంత్రము పురుషులగు ద్విజులచేతనే అనుష్ఠింపదగినదని పెద్దల నిర్ణయము. మరి స్త్రీలను ద్విజేతరులను తరింపజేయు గాయత్రి యేది? ద్విజపురుషులనేకాక ద్విజేతరులను స్త్రీలను అందరను తరింపజేయుటకు శ్రుతి విధించిన సాధన

ములే దుర్గామంత్రములు. ఇట్లుంపర సన్నివిధముల రక్షింపగల గాయత్రి దేవతా స్వరూపములే దుర్గాదేవీ మూర్తులు. రహస్యనామ మందువల్లనే దానిని 'ఆ బాల గోపవిదితా' అని కీర్తించినది. నగరములలో గ్రామములలో గృహములలో ఆయతనములలో వనములలో గిరులలో ప్రతిష్ఠించిన దుర్గామూర్తులే కాదు; భరతఖండమే మహా దుర్గామూర్తి; భరతమాత; భారతీదుర్గ!

3

దుర్గోపాసన ఇప్పటికి కొంతకాలమునుండి వెనుకపట్టిన మాట నిజమే. వేదాధ్యయనమే అస్థితిలోనున్నది గదా! ఈ ఉపాసన కేవలము వేదములో గూఢముగా దాగి యున్నది కాదు. వేదముల తర్వాత పంచమ వేదమని విశేషపూజ్యత నందుచున్న మహాభారతము చూచినను ఈ ఉపాసనాతిశయము. కాన్పించును. పాండవులే గడ్డు పని సాధింపవలసివచ్చినను ముందుగా నుపాసించినది దుర్గాదేవతనే.

వారు సాధించిన గడ్డుపనులలో గడ్డైనది అజ్ఞాతవాస వత్సర పరిసమాప్తి. విరాటనగరమును సమీపించుచు తమ అజ్ఞాతవాససమయము నిర్విఘ్నముగా పూర్తియగు టకు ధర్మరాజు ప్రార్థించినది దుర్గాదేవినే. ఆ స్తోత్రము చదివినవారికి దుర్గాసప్తశతిలోని స్తోత్రములు స్పష్టముగా స్ఫురించును.

"విరాటనగరం రమ్యం గచ్ఛమానో యుధిష్ఠిరః
అస్తువన్ మనసాదేవీం దుర్గాం త్రిభువనేశ్వరీమ్ ॥
యశోదాగర్భసంభూతాం నారాయణవరప్రియాం
నందగోపకులేజాతాం మంగల్యాం కులవర్ధనీమ్ ॥

*   *   *

భారావతరణే పుణ్యే యే స్మరంతి సదాశివామ్
తాన్వై తారయతే పాపాత్ పంకే గా మివ దుర్బలామ్॥
స్తోతుం ప్రచక్రమే భూయో వివిధైః స్తోత్రసంభవైః
ఆమంత్ర్య దర్శనాకాంక్షీ రాజా దేవీం సహానుజః ॥
నమోస్తువరదే కృష్ణే కుమారి బ్రహ్మచారిణి
బాలార్కసదృశాకారే పూర్ణచంద్రనిభాననే ॥
త్రైలోక్యం రక్షణార్థాయ మహిషాసురనాశిని
ప్రసన్నా మే సురశ్రేష్ఠే దయాం కురు శివా భవ॥
జయా త్వం విజయాచైవ సంగ్రామేచ జయప్రదా
మమాపి విజయం దేహి వరదా త్వంచ సాంప్రతమ్ ।

*   *   *

దుర్గాత్తారయసే దుర్గే త త్త్వం దుర్గా స్మృతా జనైః
కాంతారే ష్వవపన్నానాం మగ్నానాంచ మహార్ణవే॥
దస్యుభిర్వా నిరుద్ధానాం త్వం గతిః పరమా నృణామ్
త్వం కీర్తిః శ్రీ ర్ధృతిస్సిద్ధిః హ్రీ ర్విద్యా సంతతి ర్మతిః
సంధ్యారాత్రిః ప్రభా నిద్రాజ్యోత్స్నా కాంతిః క్షమాదయా
నృణాంచ బంధనం మోహం పుత్రనాశం ధనక్షయమ్
వ్యాధిం మృత్యుభయం చైవ పూజితా నాశయిష్యసి."

దుర్గాదేవి ప్రత్యక్షమై అన్నవాక్యాలలో క్రిందివి ఉన్నవి.

"అటవ్యాం దుర్గకాంతారే సాగరే గహనే గిరే
యే స్మరిష్యంతి మాం రాజన్ యదాహం భవతా స్మృతా।
న తేషాం దుర్లభం కించిత్ అస్మిన్‌లోకే భవిష్యతి।
రక్షాం కృత్వాచ పాండూనాం తత్రై వాంతరధీయత।

ఆ పిమ్మట వారు సాధించినది మహాభారత యుద్ధములో విజయము. యుద్ధభూమిలో ప్రవేశించిన వెంటనే శ్రీకృష్ణ భగవానుడు అర్జునునితో నిట్లనెను:

"శుచి ర్భూత్వా మహాబాహో సంగ్రామాభిముఖః స్థితః
పరాజయాయ శత్రూణాం దుర్గాస్తోత్ర ముదీరయ"

వెంటనే అర్జునుడు రథముపైనుండి దిగి దుర్గాస్తోత్ర మొనర్చెను:

"నమ స్తే సిద్ధసేనాని ఆర్యే మందారవాసిని
కుమారి కాలి కాపాలి కపిలే కృష్ణపింగలే ॥
భద్రకాలి నమ స్తుభ్యం మహాకాలి నమోస్తు తే
చండి చండే నమ స్తుభ్యం తారిణీ వరవర్ణినీ॥
గోపేంద్ర స్యానుజే జ్యేష్ఠే నంద గోపకులోద్భవే
మహిషా సృక్ప్రియే నిత్యం కౌశికీ పీతవాసిని॥
వేదశ్రుతి మహాపుణ్యే బ్రహ్మణ్యే జాతవేదసి ।
త్వం బ్రహ్మవిద్యా విద్యానాం, మహానిద్రాచ దేహినామ్।
స్వాహాకారః స్వధాచైవ కలా కాష్ఠా సరస్వతీ
సావిత్రీ వేదమాతా చ తథా వేదాంత ఉచ్యతే॥
జయో భవతు మే నిత్యం త్వత్ప్రసాదా ద్రణాజిరే।
త్వంజృంభనీ మోహినీచ మాయా హ్రీః శ్రీ స్తథైవచ
తుష్టిః పుష్టిః ధృతి ర్దీప్తిః చంద్రాదిత్య వివర్ధినీ
భూతి ర్భూతిమతాం సంఖ్యే వక్ష్యసే సిద్ధచారణైః॥"

ఈ స్తోత్రముచే అర్జునుని భక్తి ఎరిగి దుర్గాదేవి గోవిం దుని ముందు నిలిచి అర్జునునికి ప్రత్యక్షమై శీఘ్రముగా జయింతువని ఆశీర్వదించి అదృశ్య యయ్యెను.

మహాభారతముననే కాక భారతపరాంశమగు హరివంశ మందును దుర్గామహత్త్వము స్తోత్రము కలవు. తిక్కన సోమయాజివలె వదలక ఎఱ్ఱయ అభాగములు తెలిగించి నాడు గనుక ఎఱ్ఱకవి వాక్కులలో నవి ప్రదర్శింతును. శ్రీమహావిష్ణువు అవతరించుటకు ముందు యోగమాయతో నిట్లనెను:

"నా మేనితోఁ దుల్యమై మేను నవమేఘ
కాంతి నొప్పార సంకర్షణునకు
నెనయైన వదన పూర్ణేందుండు శోభిల్ల
నెనిమిది బాహువు లెసఁగి శార్ఙ

చక్రగదాఖడ్గ జలరుహ మధుపాత్ర
ముసలశూలముల నుల్లసితములుగ
నుజ్జ్వలహార కేయూరాది దివ్య భూ
షణ గంధమాల్యవిస్తారలిల
నీలకౌశేయవసనవై నిఖిల సిద్ధ
గణము పూజింప దివి కేగఁగలవు నిన్ను
నెదురువచ్చి తోడ్కొనిపోయి యింద్రుఁ డెలమి
నాదిశక్తిగ నభిషేక మాచరించు॥

"నీవు నాకు సకౌశికునకుం జెలియలవై కౌశికి యను పేరం బ్రసిద్ధివహించి వింధ్యాచలంబు నివాసంబుగా నుండి శుంభనిశుంభులను దైత్యుల వధియించి లోకహితం బొనర్చెదవు శ్రీ యు ధృ తి యుఁ శాం తి యు హ్రీయు విద్యయు సన్మతియు మతియు సంధ్యయు రాత్రియుఁ బ్రభయుఁ గాంతియు నిద్రయుఁ గాలరాత్రియు నను నామంబులు నీకు వాచకంబులుగా మహామునులుం గీర్తింతు రార్తులై కొలుచువారికి దారిద్ర్య బంధన వధప్రముఖంబులగు సుఖదుఃఖంబు లపనయించి యాయురారోగ్య ధనధాన్య పశు పుత్రభృత్యాదికంబులగు కల్యాణంబులు గరుణింపుము"

పిమ్మట యోగమాయను కంసుడు రాతితో నడుచుటకై పూని యెత్తిన నెత్తనఁ బ్రిదిలి చపలి కెగసి యయ్యుగ్రమూర్తి యద్భుతాకారయై యందుండి

తనచేతి పానపాత్రం
బున నెలికెడి దివ్యమధువు ముదమున నాస్వా
దన మొనరించి మదోద్ధత
నినదంబునఁ బలుచ నవ్వి నిష్ఠురభంగిన్॥

కంసునితో నాతని జంపు శత్రు వున్నాడనియు తాను మృత్యుమూర్తియై యాతని ప్రాణములు రుధిరములు నెక్క పూఁపున గ్రోలుదుననుచు నదృశ్య యయ్యెను.

ఈ సందర్భమున దుర్గా సప్తశతిలో మహిషాసురమర్దనమునకు ముందు భగవతి,

"ఉవాచ తం మదోద్ధూతముఖరాగాకులాక్షరమ్ ।
గర్జగర్జ క్షణం మూఢ మధు యావత్పిబా మ్యహమ్॥

అన్న మాటలు జ్ఞప్తికి తెచ్చుకొన్నచో రెండు విషయములు స్పష్టమగును. ఈ ఇద్దరు ఒకే దేవత అవతారభేదములని; ఆమె చేతిలోనిది 'దివ్యమధువు' కల సుధాపాత్రమే కాని సప్తశతి అపపాఠములలోనున్న సురాపాత్రము కాదనియు స్పష్టము. దేవత ఒకటే యనుటకు సప్తశతిలో శుంభనిశుంభవధానంతరము శ్రీ దేవి ప్రత్యక్షవచనములే ఉన్నవి.

"వైవస్వతే ఽంతరే ప్రాప్తే ష్టావింశతితమే యుగే
శుంభోనిశుంభశ్చైవాన్యా వుత్పత్స్యేతే మహాసురౌ ॥
నందగోపగృహే జాతా యశోదాగర్భసంభవా
తత స్తౌ నాశయిష్యామి వింధ్యాచల నివాసినీ॥

అనిరుద్ధుడు బాణుని నాగపాశములచే బద్ధుడై యుండి ఆర్యాస్తోత్ర మొనర్చి పాశవిముక్తు డయ్యెను. అందులోనుండి యీ భాగములు ఉదాహరించిన జాలును:

"నందుని కూర్మి నందన యనంగ యశోదకృశోదరంబు జెందం దగ నావహించి ప్రకటంబుగ విష్ణునితోడఁబుట్టువై సుందరి గోకులైకనవశోభనయై జనియించి యే జగద్వందిత యొప్పె నాయసురదారణి నాదిమశక్తిఁ గొల్చెదన్. తనువులందెల్ల నెలసి చేతనయనంగ....

లక్ష్మి సరస్వతి లజ్జఁగీర్తి...సావిత్రిఁ దుష్టి శాంతి, దైవమాత భక్తప్రియదలఁతు భక్తి....దుర్గ దుర్జయ....శివ వజ్రపాణి భగిని....శుంభ నిశుంభవ్యాపర్దిని....ఎల్లపెక్కెల్ల రూపములెల్ల నీవ వరదాయిని మహిషాసురపరిమర్దని వైదికాద్రి బ్రహ్మణి శివసుందరి నారాయణి యచలేశ్వరి కన్యక యనఁగ నీదు సంజ్ఞలు తల్లీ"!

ఇక ఆదికావ్యమగు వాల్మీకి రామాయణములో దుర్గాపూజ ఉన్నదా అని కొందరికి సందేహము కలుగవచ్చును. అందులో సీతాదేవియే ఆదిశక్తి యని సమాధాన మిచ్చి మిన్నకుండ నవసరము లేదు. శ్రీరామునికి వనవాసమునకు బోవుచుండ సర్వరక్ష యొనర్చి కౌసల్య తుద కిట్లు మంగళ మొనర్చినది.

"య న్మంగలం సహస్రాక్షే సర్వదేవనమస్కృతే
వృత్రనాశే సమభవత్ త త్తే భవతు మంగలమ్॥
య న్మంగలం సుపర్ణస్య వినతా కల్పయత్ పురా
అమృతం ప్రార్ధయానస్య త త్తే భవతు మంగలమ్"॥
అమృతోత్పాదనే దైత్యాన్ ఘ్నతో వజ్రధరస్య యత్
అదితి ర్మంగలం ప్రాదాత్ త త్తే భవతు మంగలమ్॥
త్రీ న్విక్రమాన్ ప్రక్రమతో విష్ణో రమిత తేజసః
యదాసీ న్మంగలం రామ త త్తే భవతు మంగలమ్॥
ఋతవ స్సాగరా ద్వీపా వేదా లోకా దిశశ్చ తే
మంగలాని మహాబాహో దిశంతు శుభమంగలాః॥

ఈ విధముగా సర్వమంగలా దుర్గనే కౌసల్య యావాహన మొనర్చినది. రామాయణపాఠక్రమములో పెద్ద లీ మంగల శ్లోకములు పఠించుచుండుట సంప్రదాయము గదా! వృత్రవధమందు అమృతాహరణమందు క్షీరసాగర మథనమందు త్రివిక్రమ క్రమమునందు ముందుగా స్తుతింపబడి నది సర్వమంగలా దేవతయే యనియు దీనిచే సూచింపబడుచున్నది. నేటికిని ప్రయాణ సమయముల సర్వమంగలా మంత్రస్మరణ మొనర్చుట వృద్ధాచారము.

౪

పురాణ పురుషులే కాక, నేటివారు చారిత్రక పురుషులని భావించుచున్న మహానుభావు లందరు దుర్గోపాసకులే. వారిలో అగ్రగణ్యులు శ్రీ విద్యాశంకర భగవత్పాదులు. వారి ఆశ్రమ నామమే భారతి. వారు ప్రతిష్ఠించిన పీఠము లన్నియు భారతీ పీఠములే. వారి శిష్యపరంపర భారతీ నామము ధరించి ప్రత్యక్ష దుర్గామూర్తులుగా విలసిల్లు చున్నారు. శ్రీ విద్యాశంకరులు దిగ్విజయము చేయు నప్పుడే వక్రమార్గములు పట్టిన దుర్గోపాసనము వైదిక మార్గమునకు త్రిప్పినట్లు స్థలపురాణము లెన్నో చెప్పు చున్నవి. అట్టివానిలోనిదే బెజవాడలోని కనక దుర్గ. ఆ దుర్గ రాత్రుల పురవీధుల సంచరించుచు నెదురు పడిన నరులను భక్షించుచుండెడి దనియు శ్రీ విద్యాశంకరులు బంధించి శాంతమూర్తి నొనర్చిరనియు నైతిహ్యము కలదు.

శ్రీ విద్యాశంకర పరంపరలో ప్రత్యేకముగా నెన్నదగిన మహానుభావుడు శ్రీ విద్యారణ్యులు. వారి యిష్టదైవము వనదుర్గ. తన యిష్ట దేవతనే నగర రక్షణకు ప్రతిష్ఠించి శ్రీ విద్యానగరము నాతడు ప్రతిష్ఠ చేసెను. ఆ దుర్గకు పూజ జరిగిన న్నాళ్లు శ్రీ విద్యానగర రాజ్యమునకు చ్యుతి రాలేదు.

మహాకవి కాళిదాసు దుర్గాభక్తుడు. చాళుక్య ప్రభువులు తమ వంశకర్త 'నందాం భగవతీం ధ్యాయన్' సామ్రాజ్య చిహ్నములు పడసెనని శాసనములలో వ్రాయించుకొనిరి. వైదిక నిష్ఠతో తెలుగు దేశము పాలించి మన కాంధ్ర మహా భారతము ప్రసాదింప జేసిన రాజరాజ నరేంద్రుడు చీప మార్యుడను బ్రాహ్మణున కిచ్చిన దానశాసనములో తాను 'చండీ ప్రసాద లబ్ధ సామ్రాజ్యధౌరేయుడ' నని చెప్పు కొన్నాడు. ఈ మధ్యకాలములో వైదిక ధర్మరక్షణకు పూను కొన్న శివాజీ మహారాజు దుర్గాభవానీ భక్తుడు.

వైదికధర్మమును ప్రతిఘటించిన బౌద్ధులు జైనులు ఇత్యాదు లుపాసించినదియు తారాది దుర్గామూర్తిభేదము లనే. వారివలననే దుర్గాపూజ అపమార్గములు పట్టినది. మనకి ప్రస్తుతము లభించు తంత్రగ్రంథముల ప్రతులలో వారల సంపర్కము విశేషముగా కనబడుచున్నది. వానిలో నీరక్షీరములు వేరుచేయగలిగిన పరమహంస రూపులగు కల్యాణపాదులను మన మాశ్రయింపవలసి యున్నది.

అన్నిటికంటె నాశ్చర్యకరమగు విషయమీ మధ్య 'హిందూ' పత్రిక బయల్పరచినది. వైదికమతద్వేషి యని యాంగ్లేయ చరిత్రకారులు చిత్రించిన టిప్పుసుల్తాను తనకు యుద్ధములో జయముకొరకై శతచండీయాగము చేయింపవేడుచు శ్రీ శృంగేరిపీఠాధిపతులకు పంపిన యుత్త రము లా పత్రిక ప్రకటించినది.

దుర్గా దేవతాతిశయమునకు చెరుపరాని గుర్తు ఎప్పటికి ఉన్నది. మన పండుగలలో గొప్పపండుగ ఏది? దీనికుత్తర మిచ్చుటకు ఆలోచింప నక్కరలేదు. శరన్నవరాత్రములు, దుర్గాష్టమి, మహానవమి మిగిలిన మూడు నవరాత్రములు మరచినను మనము ఇంకను శరన్నవరాత్రములు మరవ లేదు. గడలు పట్టుకొని ఊరేగు పిల్లల తండములును వారి ఉపాధ్యాయులును మనల మరవనేరరు.

దుర్గా స్వరూపము లనంతములు. ఐనను వానిలో ప్రధా నముగా చండీదుర్గ వనదుర్గ శూలినీదుర్గ యను మూడు దుర్గామంత్రములు విశేషప్రచారము నొందియున్నవి. దుర్గోపాసనల కన్నిటికిని మూలముగా చండీ నవార్ణమంత్ర మును తత్సంబంధమైన దుర్గాసప్తశతీమాలా మంత్రమును గ్రహింపవచ్చును. శివపంచాక్షరియు దాని మాలామంత్ర మగు శతరుద్రీయమును ఎట్లు అనంతఫలప్రదములో, అట్లే ఇవియు అనంతఫల ప్రదములు. ఇవి రెండును శివా శివశక్తి ప్రతిపాదకములగు మహోపాసనలు.

ఈ శరన్నవరాత్రములలో దుర్గాదేవి నారాధించి పిమ్మట దుర్గాసప్తశతి విశేషములు విచారింతము.



శ్రీ శృంగేరి శారదాదేవి

శబ్దాత్మికా సువిమలర్గ్యజుషాం నిధాన ముద్గీథరమ్యపదపాఠవతాం చ సామ్నాం
దేవీ త్రయీ భగవతీ భవభావనాయ వార్తా చ సర్వజగతాం పరమార్తిహంత్రీ.



బ్రహ్మీభూత శ్రీశ్రీశ్రీ జగద్గురు
చంద్రశేఖర భారతీస్వాములవారు
శృంగేరి పీఠాధిపతులు

బ్రహ్మీభూత

జగద్గురు శ్రీ చంద్రశేఖరభారతీ పూజ్యపాదులు

శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకరభారతీస్వాములు—గాయత్రి పీఠాధిపతి—బందరు

[ప్రొయిసవత్సరము మహాలయ అమావాస్యనాడు శృంగగిరి పెద్దలను పేరున దక్షిణమునం దెల్ల పరిచితులగు శృంగెరి పీఠాధిపతులు నీటియందు కాలు జారి పడుట యొక నెపముగ స్వేచ్ఛగా దేహత్యాగము చేసినారు. దివ్యపురుషులుగా ప్రఖ్యాతి గాంచిన వారి జీవిత కథనము సంగ్రహముగా నిట్లు రచించినవారు, వారి శిష్యులు, బందరు గాయత్రీ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతీ స్వాములవారు. ఈ వ్యాసము నిందు ప్రచురించుకొనుట కనుమతి నిచ్చిన శ్రీ కృష్ణాపత్రికాధిపతులకు కృతజ్ఞులము:-

నం ఆరాధన]

జగద్గురువులగు నాదిశంకరభగవత్పాదులు శృంగేరిలో స్థాపించిన శారదాపీఠము నధిష్ఠించిన జగద్గురుమాలలో శ్రీ చంద్రశేఖరభారతీ పూజ్యపాదులు ఒక రత్నమువంటివా రనిన నతిశయోక్తి కానేరదు

ఈ మహాపురుషులు ఆంధ్ర ములికినాటి బ్రాహ్మణోత్తములు. వీరి జన్మస్థానము శృంగేరి మహాక్షేత్రము. వీరి పితామహులు సుబ్బశాస్త్రిగారు. శృంగేరి పీఠములో ఆస్థాన పండితులు. వీరి వంశము పాండిత్యమునకు యోగ్యతకు నిలయము. ఆ సుబ్బశాస్త్రిగారికి గోపాలశాస్త్రిగారను పుత్రరత్న ముదయించగా ఆ గోపాలశాస్త్రిగారికిని వారి సతీమణి మహాలక్ష్మీదేవికిని ఈ జగత్కల్యాణమూర్తులు నందన (1892) ఆశ్వయుజ కృష్ణ ఏకాదశీ పవిత్రదినమున అవతరించిరి.

వీరి తల్లిదండ్రులకు వీరి పుట్టుకకు పూర్వము పదముగ్గురు సంతానము పుట్టి నష్టమైనందున ఈ శిశువును అప్పుడు పీఠకార్యనిర్వాహకులుగ నుండిన శ్రీకంఠశాస్త్రిగారికి ఒప్పగించగా వారియింట వీరి శైశవము బాల్యము గడచెను. ఒకనాడు శ్రీకంఠశాస్త్రిగారితో ఈ బాలుండు—అప్పుడు వీరిపేరు నరసింహశాస్త్రి— అప్పటి జగద్గురువు శృంగేరి పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీస్వాములవారి సన్నిధికి వెడలెను. ఈ బాలుని చూడగానే జగద్గురువుల దివ్యచక్షుస్సులకు ఈయన భావి భాగ్యోదయ మంతయు గోచరించినది. అప్పుడే ఈబాలుని తమ శిష్యునిగా జేసికొని తమయనంతర మీయనను పీఠాధిపతిగ చేయవలెనను సంకల్పము వారికి కలిగినది. వారు ఈ బాలునికి తమ మఠములోని శ్రీసద్విద్యా పాఠశాలలో విద్యాభ్యాసమును గావించి అక్కడ సాహిత్య, వ్యాకరణ, తర్కశాస్త్రములను జదివించిరి, ఈ బాలుడు ఏకసంధాగ్రాహి. ఆచిరకాలములో ఆ శాస్త్రపారములను ఈయన పూర్తి చేసెను. అంతట వీరిని బెంగుళూరులో నున్న తమ మఠశాస్త్రకళాశాలలో పూర్వ - ఉత్తర - మీమాంసా శాస్త్రముల అధ్యయనమునకుఁ బ్రవేశపెట్టిరి. ఆ రెండు శాస్త్రములలోఁగూడ ఈయన నిష్ణాతుండయి సర్వవిద్యాపారంగతు డగునప్పటికి 20వ సంవత్సరము వచ్చినది.

అట్టి స్థితిలో ఆ జగద్గురువులు శ్రీ నృసింహభారతీ స్వాములవారు తమ కవసాన కాలము సమీపించినది గుర్తెరింగిరి. అంత ఈ బాలుని సర్వజ్ఞునిగను జగద్గురు పీఠాలంకారముగాను చేయుమని శ్రీ శారదాదేవిని ప్రార్థించుచు ఒక స్తోత్రమును రచించిరి. తమతరువాత తామీ బాలుడే పీఠాధిపతి కావలెనని సంకల్పించి యున్నామని మైసూరు మహారాజుగారికి కూడ తెలియపరచిరి. బెంగుళూరు నుండి ఈయనను తీసికొనివచ్చుటకు ఒకని పంపిరి.

వీరి తల్లికిమాత్ర మిది యిష్టము లేదు. పదుముగ్గురు సంతానము నష్టమైనపిదప ఈబిడ్డ కలిగి వృద్ధిలోనికి వచ్చినందున వీరి తల్లికి వీరియందు మమకార మధికము. కావున నీయన సన్యసించుట ఆమెకు సమ్మతము గాదు. ఈయనద్వారా వంశాభివృద్ధి కావలె నని ఆమె యపేక్షించినది. తల్లియనుజ్ఞ లేనిదే సన్యసించుట కధికారము లేదు. అంతట నీయన తమ తల్లితో "అమ్మా పదుముగ్గురు సంతానమును యమధర్మరాజున కర్పించితివే; ఈ నా యొక్కని జగద్గురు పీఠమున కర్పించలేవా. నన్ను పీఠమున కర్పించినను నీవు జీవించియున్నంతవరకు నన్ను చూచుచునే యుండవచ్చును. తరువాత నీకును ఉత్తమగతి కలుగు"నని వినయవిధేయతలతో మాతృభక్తితో ఒప్పించిరి. అంతట వీరిని శృంగేరికి రావించి ఆశ్రమ స్వీకారము చేయించి పీఠాధిపతిగా చేసిరి.

1912 లో వీరు పీఠాధిపతు లయి 'చంద్రశేఖరభారతి' అను యోగపట్టమును బొందిరి. తరువాత అద్భుతమైన తపస్సును గావించి మంత్ర శాస్త్రములో నిష్ణాతు లయి, సిద్ధపురుషులును సర్వజ్ఞులు నయి జీవన్ముక్తులుగ విరాజిల్లిరి. శిష్యుల ప్రార్థన ననుసరించి 1924 సంవత్సరములో దక్షిణదేశ సంచారమునకు బయలుదేరి నాల్గువత్సరములు సంచారము గావించిరి. ఆ నాల్గు సంవత్సరముల

లోను వీరు శిష్యుల ననుగ్రహించుటకై ప్రదర్శించిన యోగలీల లద్భుతములు. ఎంతోమంది పరమనాస్తికులు వీరి దర్శనముచేతను వీరితోడి సంభాషణచేతను ఆస్తికులుగ మారిరి. ఆస్తికులు ఆస్తికోత్తములైరి. దర్శనా దేవ సాధవః అను నార్యోక్తిచొప్పున వీరి దర్శనముచేతనే సర్వ పాపములు నశించును. అంతేకాక సర్వసంశయములు నివారణ మగును. వీరిది దివ్యచక్షుస్సు అగుటచేత వీరికి మన భౌతిక దేహమే కాక మన యంతఃకరణముకూడ గోచరించును. అందుచే వీరి సన్నిధిలో నెట్టి కాపట్యమును దాగియుంశనేరదు. దేవతావిగ్రహమును చూచి సంతమాత్రముననే అర్చకుఁడా విగ్రహమునకు నివేదన పెట్టినది లేనిది వీరు గ్రహింపగలుగుచుండిరి. వీరి కంటికి విగ్రహములు శిలలుగావు. తేజోవంతములైన దేవతలుగా భాసించును. తుంగానది నీటిప్రవాహముగాఁగాక దేవతగా గోచరించును. 1924 సంవత్సరములో తుంగానదిప్రవాహము మిక్కుటమై శృంగేరిగ్రామము లోనికి ఇండ్లలోనికి నీరు రాగా జనమందరు వీరిని అపత్తు నివారణ చేయఁ బ్రార్థించిరి. వీరు నదీతీరమునకు వచ్చి ఆ నదీదేవతను ప్రార్థించి పూజించినారు. అందరి కన్నుల యెదుటనే ఆ నదీప్రవాహమంతయు తగ్గిపోయినది. ఒకసారి ప్రచండ మారుతము జనులను క్షోభ పెట్టినది వీరు ప్రజల ప్రార్థనపై హనుమంతుని యాలయమునకు వెళ్ళి ప్రార్థింపఁగా ఆ ప్రచండవాయు వంతట నాగిపోయినది. ఒక వత్సరము వర్షము లేక ప్రజలు బాధ పడుచుండఁగా వారి మొరల నాలకించి ఋశ్యశృంగ లింగమును బ్రార్థించి యభిషేకము చేయించగా వెంటనే వర్షము వచ్చినది. వీరి యనుగ్రహముచేత డాక్టరులు బ్రతుకరని చెప్పిన రోగులు అనేకులు రోగనిర్ముక్తులైరి. పుత్రులు పుట్టనివారికి పుత్రులు కలిగిరి. నష్టసంతానులు జీవత్పుత్రులైరి. మూగవారు వాచాలురైరి. ఇట్టివి వీరి యద్భుత లీల లెన్నో యున్నవి.

వీరిబోధనాశక్తి యద్భుతము వీరియొద్ద తర్కవేదాంత శాస్త్రముల నధ్యయనము చేసినవారు పలువురు పండితోత్తములై విరాజిల్లుచున్నారు. వీరిగురుభక్తి నిరుపమానము. వీరిగురువర్యులకు శృంగేరిలో బ్రహ్మాండమైన దేవాలయము కట్టించిరి. కాలడిలోను మైసూరులోను నంజనగుడ్‌లోను బెంగళూరులోను వేదశాస్త్రపాఠశాలలను విద్యార్థులకు భోజనవసతిగృహములను శంకరమఠములను మున్నగువానిని నిర్మాణము చేయించిరి. జగద్గురుత్వము వీరిలో సార్థక మయినది. వీరిశిష్యులలో స్మార్తులేకాక వైష్ణవులు, మధ్వులు పారసీకులు, జైనులు ముసల్మానులు, పాశ్చాత్యులు, అన్నిమతములవారును కలరు. వీరు వినయమూర్తులు, వైరాగ్యమూర్తులు, జ్ఞానమూర్తులు, ప్రేమమూర్తులు. నడచునపుడు కాలిక్రింద నేజీవము పడకుండునట్లును వినయముచేతను క్రిందభూమిని చూచుచునే నడచెడరు ప్రపంచములోని నానాత్వములో బ్రహ్మ యొక్క ఏకత్వమును దర్శించు మహాత్ములు. గీతలోని స్థితప్రజ్ఞలక్షణములుగల మహాపురుషులు.

ఇట్టినివృత్తిమహాలక్షణసంపన్నులగుటచేత లౌకిక వృత్తిని పీఠపాలనము చేయుటకు ప్రవృత్తి లేని వారైరి. అందుచేత యోగ్యుడగు నొకబాలునికి ఆశ్రమ మిచ్చి శిష్యునిగఁ దయారుచేసి శాస్త్రముల బోధించి పీఠమును వారికి 1932 లోనే స్వాధీనము చేసిరి. అప్పటినుండి వీరు చాలవర కంతర్ముఖస్థితిలోనే యున్నారు; ఎప్పుడోకాని బహిర్ముఖులు కారు. బహిర్ముఖులైరని తెలియఁగనే ఆస్తికులు వారిదర్శనమునకు వచ్చెదరు.

వీరిషష్ట్యబ్దపూర్తికి శిష్యులు రెండులక్షల ద్రవ్యమును సేకరింపఁగా తమపేరున నట్టియుత్సవము చేయుటకు వీరంగీకరింపక, లోకకల్యాణార్థమై చండీయాగము చేయుఁడని వీ రుపదేశించిరి. ఆప్రకారము గీత 1953 ఏప్రియల్ నెలలో లోకక్షేమమునకై శృంగేరిలో గొప్పచండీయాగము జరిగినది.

వీరిని దర్శించుటకు మైసూరులోని యున్నతోద్యోగులందరు వచ్చుట పరిపాటి. మంత్రులు జడ్జీలు మాత్రమే కాక రాజకుటుంబమునందలివారును. ఇతరదేశముల నుండియు నెందరో ప్రముఖులు వచ్చెదరు. 1953 లో ఇండియా వైస్‌ప్రెసిడెంటు రాధాకృష్ణనుగారును 1954 సంవత్సరము ఆగస్టుమాసములో భారతదేశాధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాదుగారును వీరిదర్శనము చేసి వీరియాశీస్సులను పొందిరి. శ్రీరాజేంద్రప్రసాదుగారు వెళ్లిన కాలము వర్షాకాలము; శృంగేరిలో ఆకాలమున వర్షము రాత్రింబవళ్లు తెరపిలేకుండ కురియుచుండును; ప్రసాదుగారు శ్వాసకాసవ్యాధిగ్రస్తులు. అకాలములో స్వామివారిని దర్శించుట ప్రసాదుగారికి సాధ్యము కాదేమోయని తమ సంకల్పశక్తిచేత వర్షము నాపవలసినదిగా శ్రీమంత్రేశ్వరశర్మ మున్నగువారు శ్రీవారిని ప్రార్థించిరి. అంతట శ్రీవారిసంకల్పబలముచే శ్రీప్రసాదుగారు శృంగేరికి వచ్చిన ఉదయము 10 గంటలుమొదలు వారు తిరిగిబయలుదేరిన సాయంకాలము అయిదుగంటల వరకు వర్షము రాలేదు సరిగదా సూర్యరశ్మికూడ వచ్చి శ్రీరాజేంద్రులయభీష్టము నెరవేరినది.

సర్వదా లోకకల్యాణమును కోరునట్టియు లోక మంతటిచేతను పూజింపబడుచుండునట్టియు జీవన్ముక్తులగునట్టియు నీమహాపురుషులు గతమహాలయామావాస్య ఆదివారము 26-9-54 తేదిని భౌతికదేహమును వీడి విదేహముక్తులైరి.

బెజవాడ—కృష్ణానది—దుర్గాక్షేత్రము

ఇది పరాశక్తియైన కనకదుర్గకు స్థానమైనందున "కనకపురి లేక కనకవాడ" యనియు, మహిషాసుర విజయము నకు స్థాన మగుటచే "విజయవాడ" యనియు, మరిన్ని సహ్యాద్రినుండి శ్రీ కృష్ణవేణి తెచ్చిన యోషధులు నాటబడిన పురి యగుటచే 'బీజవాటిక" యనియు పిలువబడ జొచ్చెను. 'బీ జ వా టి క' శబ్దముయొక్క అపభ్రంశ రూపమే, యిప్పటి "బెజవాడ" యై యుండనోపును.

కృ ష్ణా న ది :— ఈ పట్టణమునకు ద క్షి ణ ది శ ను (పడమర నుండి తూర్పుగా) కృ ష్ణా న ది ప్రవహించు చున్నది.

శ్లో॥ గోదావరీ భీమరథి కృష్ణవేణ్యాదికా స్తథా ।
సహ్యపాదోద్భవా సద్య స్స్మృతాః పాపభయాపహాః ॥

అను విష్ణుపురాణోక్తవచనములనుబట్టి, స హ్యా ద్రి యందు బుట్టిన కృష్ణవేణ్యాదినదులు పాపభయములను తొలగించు స్వభావము గలవి యని తెలియుచున్నది. మరియు, గంగా గోదావర్యాది నదు లన్నియు సృష్టికాలమున బ్రహ్మదేవునిచే సృష్టింపబడినవనియు, అవి పాపహరము లనియు, కాని, కృష్ణానది శ్రీమన్నారాయణునిచే స్వయముగా కల్పింపబడెననియు, సదాశివుడు స్వశరీరము నుండి వేణీనదిని కల్పించెననియు, ఆ రెండును కలిసి 'కృష్ణవేణి' యను పేరున లోకమున ప్రసిద్ధి నొందెననియు, ఆ వెనుక, బ్రహ్మ నానాతీర్థములను కల్పించెననియు, ఆ కారణమున యీ పుణ్యనది పాపహరమేగాక విశేష పుణ్యమని పురాణములు తెలుపుచున్నవి. సహ్యాద్రియొక్క ఉత్తర శృంగమునకు బ్రహ్మనగమని పేరు. అచట బ్రహ్మ శ్రీమన్నారాయణునిగూర్చి తప మాచరించెను.

కృష్ణానది సహ్యాద్రియందు మహాబలేశ్వరముయొవద్ద పుట్టి, సతారా పట్టణమున కైదుమైళ్లు దూరమున వేణీ నదితో కలియుచున్నది. అటనుండి యేకముఖమై కృష్ణవేణి యను పేర ప్రవహించుచున్నది.

శ్లో ॥ "కృష్ణా విష్ణుతను స్సాక్షా ద్వేణీ దేవో మహేశ్వరః !
తయోః సంగమో యత్ర కోటి తీర్థ స్సమ స్స్మృతః॥

అని ప్రమాణముకలదు. ఈ కృష్ణవేణియందు విశాలా, తుంగభద్ర, భీమాద్యు పనదులు మరి కొన్నికలియు చున్నవి. ఈ నదిని మహా భారతమునందు 'సదానిరామయాం కృష్ణాం మందగాం మందగామినీం' అని వ్యాసులవారు స్తుతించియున్నారు.

పైజెప్పిన భీమనదియే పండరీ క్షేత్రమున చంద్ర భాగయను పేర పిలువబడుచున్నది. స్వచ్ఛత్వము, రుచ్యత్వము, దీపనత్వము, పచనత్వము నను నవి నదీజల గుణము లని వైద్యశాస్త్రము చెప్పుచున్నది.

కృష్ణానదికి సహ్యాద్రియే ముఖము (మహా బలేశ్వరము); నరహరిపురము (నర్సోవాడా) హృదయము ; ఆంధ్రదేశమున శ్రీశైలము మొదలు శ్రీకాకుళము వరకు నాభి ; పెదకళ్లేపల్లి, హంసలదీవి మొలగు ప్రాంతము పాదయుగళము. దీని కిరు పార్శ్వములయందు ననేక తీర్థములు గలవు. వాని నామములు మహాత్మ్యములు అనంతములు నప్రమేయములునై యున్నది. అందు విష్ణు, అమలక, రుద్ర, బ్రహ్మ, వేణీసంగమ, కకుద్మినీ, నిర్ఝర, విహంగమ, భైరవ, వాసుకి, పౌలస్త్య, మార్కండేయ, విశాలాది సంగమకుబ్జేశ్వర, మహాఘహరీ, సప్తసాగరమూర్తి దర్శన, కౌశికీ, సప్తకులోద్ధార, కులతారక,భారత, ముని, మధు, కంక, శూరదర్పహర, జంబూశతలింగ, క్రౌంచ, యజ్ఞవాట, ఆదిత్యహృదయ, అష్టతీర్థ సంగమ, స్కందపుర, అనంత, సూర్య సప్తకోటి, ఋణాపహరణ, మలాపహరి, లింగతతీ, జాతిస్మర, విష్ణుచాయా, సప్తర్షి, శ్రీశైలస్థ పాతాళగంగ, ముక్తిక్షేత్ర (ముక్త్యాల), వేదాద్రి, అమరేశ్వర, దుర్గ, ఉభయ రామేశ్వర, (అయిలూరు, చిలుమూరు), సర కోత్తారక (సడకుదురు), శుక్లతీర్థ (వెల్లటూరు), అగస్త్య. వ్యాఘ్రపురి (పెదపులివెర్రు), మోర్తోట, అనగావేణీ సాగర సంగమ, సుబ్రహ్మణ్య (మోపిదేవి), క్రోశతీర్థ (కోసూరు), టేకువన (టేకుపల్లి), కదళీ పురతీర్థ (పెదకళ్లేపల్లి), హంసలదీవి (కృష్ణాసాగర సంగమము అను-తీర్థములు ప్రశస్తములై యున్నవి.

తీర్థము లన్నిటిలో ముమ్మందు ప్రశంసింపదగినది మహాబలేశ్వరము (కృష్ణవేణీముఖము); కృష్ణానది జన్మించిన స్థలమున కిది యనతిదూరమున కలదు. పూర్వము రావణాసురుడు ఈశ్వరునిగూర్చి తప మాచరించి, ఆత్మలింగమును సంపాదించి లంకకు గొనిపోవుచుండగా, మధ్యలో యీ స్థలమున నా లింగము నిలిచిపోయెను. దీని వివరములు యీ గ్రంథములో మహాబలేశ్వర క్షేత్ర మహాత్మ్యమున చూడనగును. రావణుని బలాతిశయ ప్రభావముచే నా లింగము గోకర్ణాకృతిని ధరించెను. నాటి నుండి యీశ్వరుడు గోకర్ణేశ్వరుడన బరగెను. ఈ క్షేత్రము (గో క ర్ణ క్షే త్ర ము) నందు బ్రహ్మహత్యాదోషయుక్తులును, చండాలురును క్షే త్ర ప్ర భా వ ము న సర్వపాపవిముక్తులై ఉత్తమ జన్మము లొందుదురని దత్తపురాణాదిగ్రంథములు తెలుపుచున్నవి.

కృష్ణవేణీ హృదయము: - సరహరి పురము (సర్పవాడా), గాణుగా పురము, కురుగడ్డ, మొదలగు ప్రదేశము బ్రహ్మ, విష్ణు, శివాంశలవలన, అత్రి అనసూయలయందుదయించిన దత్తాత్రేయులు, అనంతర మా దత్తాత్రేయావతారమూర్తులగు శ్రీపాద యతులు శ్రీ నృసింహ సరస్వతీయతీంద్రులు మొదలగువారు సంచరించిన పుణ్యభూములు. కృష్ణవేణికి నాభిదేశము శ్రీశైలము. (శ్రీశైలక్షేత్ర మహాత్మ్యమును చూడవలెను.)

శ్రీ దుర్గా క్షేత్రము

బెజవాడ పట్టణమునకు సమీపమున పశ్చిమదిశను కొన్ని కొండల పంక్తి కలదు. అందు దుర్గాలయమున్న కొండకు ఇంద్రకీలాద్రి యందురు. ఈ పర్వతము సదిష్ఠించియున్న నింద్రకీలుడను ఋషి. ఇతడు పూర్వకల్పమున కృష్ణవేణియందు ప్రతిదినము స్నానము చేయుచు, నా నది కుత్తర భాగమున తప మాచరించెను. పార్వతీ పరమేశ్వరు లాతనితపమునకు మెచ్చివర మడుగుమనిరి. వల్లె యని, తాను పార్వతీపరమేశ్వరుల కాసనముగ నుండు భాగ్య మిమ్మని ప్రార్థించెను మహిషాసుర సంహారానంతరము దేవర్షి సిద్ధసాధ్యాదిబృందములయొక్క ప్రార్థనమున కొడంబడి, పరదేవత మహిషాసురుని సంహరించుటకు ధరించిన స్వరూపముతో నింద్రకీలునకు పూర్వమిచ్చిన వరములను సఫలత నొందించుట కీపర్వత హృదయపీఠమం దావిర్భవించెను.

[సశేషము]

ధర్మస్య తత్త్వం నిహితం గుహాయామ్

భారతీయ నాగరకతాయాః ప్రధానహేతుః భారతీయైః ధర్మస్వరూపం సమ్యగవబుధ్య యథాక్రమం తదాచరణమేవ ॥

ధర్మశబ్దస్య కేచన మత మితి, అన్యే ఆచార ఇతి, అపరేతు శీలమితి, పరేతు నీతినియమ ఇతి ప్రాదేశిక మర్థం వదంతి. వస్తుత స్తు "ధారణా ద్ధర్మ" ఇత్యాహుర్ధర్మో ధారయతి ప్రజాః" ఇత్యనేన ధర్మః ప్రజాః పశుభ్యోరక్షతి ఇతి మానవాన్ రక్షితుం సమర్థః, సార్వజనీనః, సార్వకాలికశ్చ ఇతి జ్ఞాయతే.

ధర్మాచరణస్య సాధనాని ఏవ ముచ్యంతే

"ధృతిఃక్షమా దమో௨స్తేయం శౌచ మింద్రియనిగ్రహః ధీ ర్విద్యా సత్య మక్రోధో దశకం ధర్మలక్షణమ్" ఇతి,

"విహితక్రియయా సాధ్యో ధర్మః పుంసాం గుణో మతః" ఇతి, సౌమ్యతా, అపరూపతాపితా, అనసూయతా, మృదుతా, అపారుష్యం, మైత్రతా, ప్రియవాదిత్వం, కృతజ్ఞతా, శరణ్యతా, కారుణ్యం, ప్రశాంతిశ్చ "ఇతిచ."

ఏవమాదీని ధర్మసాధనాని ఆచరన్ మానవః, ధర్మేణ సుశిక్షితః, సువ్యవస్థితశ్చ స్వయం భవతి. తేన ఆత్మానం ఆత్మజ్ఞతయా ఉపకుర్వన్ శాంతి, సహస, ఉపకారాది గుణైః స్వీయా నప్యుపకురుతే, యథా యథా చ ధర్మాచరణే ఉత్కృష్టోభవతి తథా తథా స్వస్య, స్వకులస్య స్వజాతే రపి ఉపకారకో భవతి, స్వయం చ నిగూఢం ధర్మతత్త్వం విజ్ఞాయ, బాహ్యాభ్యంతరరూపం ద్వివిధ మపి ధర్మం మనసా, శరీరేణచ ఆచరన్ అభ్యుదయం, నిశ్శ్రేయసం చాధిగచ్ఛతి.

ధర్మస్య విపులతయా ప్రాచీనైః తత్తదనురోధేన "రాజధర్మాః, మాణవకధర్మాః, కింతు సార్వజనీనః, సార్వకాలికశ్చ సార్వత్రికో ధర్మః సత్యాహింసారూపః సర్వేషామపి సాధారణః సర్వైరపి ఆచరణీయ ఏవ, పరంతు వ్యక్తేః, సంఘస్య జాతేశ్చ అవశ్యకాని ధర్మసాధనాని, తత్తత్కాలానురోధేన సంస్కృత్య విద్వద్భిస్తైస్తైస్సాలభ్యేన ఆచరితుం యోగ్యాని నిర్వచనీయాని, తదైవ పండితైః సామాన్యమానవైశ్చ సమం ధర్మమవలంబితుం శక్యతే, తత్ఫలంచాను భోక్తుం.

అతః యదా ప్రాచీనా మునయః ప్రజాహితైకకాంక్షిణః ధర్మస్వరూపం తత్తద్దేశకాలానుసారేణ వివిచ్య నిరవోచన్ ఏవం ఆధునికాః విద్వాంసో௨పి ప్రజాహితం, దేశహితంచ కాంక్షంతః ధర్మనిర్వహణాదేవ అద్యాపి భారతదేశస్య సర్వోత్కృష్టత్వమిత్యవగచ్ఛంతః, ధర్మసాధనాని సర్వమానవాచరణ సులభాని, సుగ్రహాణిచ విధాయ, ఆత్మనాం హృదయవైశాల్యం, భారతీయానాం ధర్మతత్పరత్వంచ ప్రకటయేయు రిత్యాశాస్మహే.

"ధర్మఏవ హతో హంతి ధర్మో రక్షతి రక్షితః ।
తస్మా ద్ధర్మో న హంతవ్యో మా నో ధర్మో హతో௨వధీత్॥"

"ఇతి శమ్"

విశేషములు

కీర్తిశేషులగు శ్రీ. సి. వి. యల్ వరప్రసాదరావుగారి స్మృతినిగూర్చి పలువురు తమసంతాపమును దెల్పియున్నారు. ఆవార్తలందుఁ గొన్నింటి ప్రకటించుచున్నాము.

1. శ్రీ సింహాచల దేవస్థానాగమ పాఠశాలలో 17-9-55 సభ జరిగినది. ఎక్జిక్యూటిక్ఆఫీసరు శ్రీ డి. యల్. నరసింహరాజుగా రధ్యక్షులు. తీర్మానము :—"శ్రీహిందూ దేవాదాయ, ధర్మాదాయశాఖ డిప్యూటికమీషనరువారగు శ్రీ. సి. వి. యల్. వరప్రసాదరావుగారి యకాలమరణమునకు తమసంతాపమును వెలిబుచ్చుచు వారిగుణగణమును గొనియాడుచు వా రాంధ్రదేశదేవాలయాభివృద్ధికై చేసిన సేవను ఆరాధనపత్రికను స్థాపించుటద్వారా చేయుచుండిన విజ్ఞానసేవను కీర్తించుచు శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామివారి "ఆగమపాఠశాలా" స్థాపనకు వారు చేసిన దోహదమును గుర్తించుచు వారియాత్మశాంతికి స్వామివారిని ప్రార్థించుచు వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుటకు తీర్మానించడమైనది.

2. తే 18-9-55 ది పెనుగొండ ఆర్యవైశ్యయువజన సంఘము వారి కార్యవర్గసమావేశము:—అధ్యక్షులు శ్రీ సూలి లక్ష్మీనారాయణ జమీందారుగారు.

"హిందూదేవాదాయధర్మాదాయ డిప్యూటికమీషనరు శ్రీ. సి. వి. యల్. వి. ప్రసాదరావుగారు ఉద్యోగములో ప్రవేశించిన లగాయతు అమితమైన శ్రమతో మిక్కిలిచాతుర్యముగా శాఖకు ఎక్కువ సేవ చేయుచు దేవాలయములు అతివైభవముగా వృద్ధిపరచు సమయములో అకాలమరణము పొందినందులకు వారియాత్మకు శాంతి కలుగునుగాక యని శ్రీవాసవాంబను ప్రార్థించుచు వారికుటుంబమునకు సానుభూతి తెలుపుటకు తీర్మానించడ మయినది."

తుదికలయిక

కె. ఎ. పి. చౌదరి

కాలచక్రమున బడి ధర్మము నలుగుచున్నప్పుడు మహాపురుషు లుద్భవించి ప్రాచీన అర్వాచీన ధర్మములకు మేలు కలయిక చేకూర్తురను మన యార్షధర్మము ముమ్మాటికి సత్యము. అట్టి దైవమతస్థాపననిర్వహణమును మనేక్కాయ కర్మల సేవించి తరించినవారు కీర్తిశేషులయిన శ్రీ చల్లకొండ వెంకట లక్ష్మీ వరప్రసాదరావుగారు.

శ్రీ ప్రసాదరావుగా రున్నతోద్యోగమునఁ బ్రవేశించినప్పటి నుండి యాంధ్రదేశమున గల్గు దేవాలయముల నత్యంతాభివృద్ధికి దెచ్చుటయేగాక ధర్మకర్తలకు, పూజారులకు దమలో దమకున్న విభేదములను సహనభావముతో జక్కదిద్దిరి దేవాలయముల సక్రమమైన మార్గముల పెంపొందించిరి. నిత్యార్చనలయందు ధర్మకర్తలను, దిగువ యుద్యోగివర్గమును, అర్చకుల నప్రమత్తులగా నొనర్చిరి. పొట్టకు బట్టకు గాక సేవాధర్మమునకు నిలువెల్ల వ్యయించు పుణ్యామూర్తులలో వీరి కగ్ర తాంబూల మొసగి పూజించుట నిరాక్షేపణీయమగు కార్యమని వారి నెరిగినవారి కెల్లరకు విదితమే.

అనవరతము చిరునవ్వు గురియించు ముఖములో నెప్పట్టునను తళుకుబెళుకులు గాన్పింపవు. హృదయమున నున్న సత్యధర్మములు మాత్రమే స్వచ్ఛములై కాన్పించును అట్టి పవిత్రమూర్తితో నా తుదికలయిక నాటి ప్రసంగము ఆ మధుర స్మృతులు హృదయమును హత్తుకొని క్షణక్షణమును గ్రొత్త రేపుచున్నవి.

మొట్టమొదటిగా నన్ను జూచి "ఆరాధన" పత్రిక శాశ్వతముగా సాగుటకు ముఖ్య దేవస్థానములవారి సహాయము కావలెను. అందులకు ముద్రణవ్యయమును అన్నవరము దేవాలయమువారు; సిబ్బందిఖర్చు నంతయు సింహాచల దేవాలయమువారు భరించెదరుగనుక మీ పొన్నూరు శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానమువారు కాగితమునకు కావలసిన ద్రవ్యమునుమాత్ర మొసగు డనిరి. పత్రికాముఖమున నీ ధర్మముల నెల్లర కందుబాటొనర్చు వీరి యూహ లెంత పవిత్రములైనవి. మా భావదేవునిచరిత్ర వెల్లడి యగునట్లు ప్రతిమలతోగూడిన కళ్యాణమండపమును; హిందూమత గ్రంథాలయ నిర్మాణమునకై శాశ్వత భవనమును గల్పింప ప్రోత్సహించిరి. దేవాలయావరణము లోపలిభాగముల బాగుపరచి నూతన శిల్ప కళాఖండముల నుంప శ్రీవారు మా కెంతయో యండదండలుగా నుండిరి.

క్రమశిక్షణతో నభ్యసించు విద్యార్థులు లేకుండుటచే ఆగమ పాఠశాల నడుప మా కసంతృప్తిగ నున్నను ధర్మ

యుగ ప్రారంభము సమీపముస నున్నదని మందస్మిత ముతో సమాధానపరచి సడుపుట కుద్యమింపచేసిరి. భజం త్రీలకు మంగళవాద్యముల నేర్పించి సుస్వరములతో త్రికాలముల దేవాలయముల సేవింప నొక పాఠశాలను మా దేవాలయమున నెలకొల్ప నూచించిరి. ఉత్సవము లలో కవుల, గాయకుల, శిల్పుల, తత్వవేత్తల రావించి వారి యమూల్యములైన యుపన్యాసముల ప్రజల కెల్లర కెరుకపరుప నుబలాటపడుచుందురు.

ఇట్టి పవిత్రాశయములుగల మా వరప్రసాదరావుగారు శతాయుష్మంతులై దైవసేవ, దానివలన మానవసేవ చేయ నోచుకొనని యాంధ్రులు దురదృష్టవంతులు. 1953 సెప్టెంబరు నాల్గవ తేది యీ యుద్యోగముచేరినాడు. కల గిన తొలి కలయిక సరిగా రెండు సంవత్సరములకు (1955 సెప్టెంబరు మూడవతేది) నా తుదికలయిక యైనది. అజన్మాంతము మరపునకు రాని సన్నివేశములు మాత్రము శ్రీవారి మూర్తిని నా కగుపరుపగలవు. శ్రీ వర ప్రసాదరావుగారి కుటుంబమునకు నా హృదయపూర్వక సానుభూతి.

వారియాత్మకు భగవానుడు శాంతిని జేకూర్చుగాక—

ఓమ్ తత్సత్.

విషాదపంచకము

శ్రీమాన్, కవిరాజశిరోమణీ, పండిత. డీవి. నరసింహా చార్యులు, అష్టావధాని.

అవనిగడ్డ

1. సీ॥ జననమా? యాంధ్రదేశసులలా మామణీ
సీమంతవైశాఖ - సీమయందు
వంశమా? సత్కళా - వర్ధిష్ణులొప్పారు
చలికొండ నామంబు - సార్థకంబు
విద్యయా? ఆంగ్లా-ంధ్ర - విమలగీర్వాణముల్
బీ. యె. బీ యెల్‌శాఖ - పేరు వడసి
ఉద్యోగమా? ముక్తి - సద్యోగ సంపత్తి
దేవాలయంబులు - దైవసేవ.
గీ॥ వృత్తియా? భక్తి, చిత్తని - వృత్తిశక్తి
నిండు సహవాసమా? దండి - పండితాళి
చెలగి, చరితార్థ మెటుఁగాదొ? జీవితంబు
సరసగుణధుర్య, సీ. వి. ప్ర - సాదవర్య॥

2. సీ॥ అమరేంద్రు డేమైన - యాహ్వాన మంపెనా?
సురలోకమున నిన్నుఁ - జూడఁగోరి
సత్యలోకమునుండి - చారులఁ బంపిరే?
బ్రహ్మవేత్తలు మిమ్ము - బ్రస్తుతింప
కైలాసపతి మీకు - కబు రంపెనా యేమి?
సవతి భార్యలపోరు - సంధిసేయ,
వైకుంఠనాథుఁడే - వార్త సంపించెనా?
సత్వగుణంబునుఁ - జాటుకొరకు.
గీ॥ కాకయున్నను నిట్టు ల - కాలమరణ
మంద నేలను? వయ సది - వంద లేక,
మమ్ము విడనాడి పోయితే - మాన్యచరిత?
భక్తగుణమోద - సీ. వి. యల్ - వరప్రసాద!॥

3. సీ॥ ప్రాబల్యు కల్కని - వానమ్ము వదనమ్ము
శమదమాదిరసార్ద్ర - సరణిఁ దోప,
ఆవేశ లక్ష్మిని - త్యక్రీడ హృదయమ్ము
సమహిత తత్వార - సమ్ములొలుక
సత్యాదృఢత్వసం - స్థానాధిపతి వాక్కు
చవులూర నమృతవ-ర్షములఁ గురియ.
సదమల తేజస్సు - సౌంధ్యరజోరోచి
సభలలో వింతతే - జములఁ బర్వ
గీ॥ కరుణ నర్చకులకు, ధర్మ - కర్తలకును
జెలగు వైరముల్ మాన్పి, రా-జీలు సేయ
విమల బోధలు వీనుల - విందుఁ గాఁగ
వినెడి భాగ్యంబు మా కింక - విఫల మయ్యె॥

4. సీ॥ సాధించితివిగదా! సంస్కృతంబున నిరా
ఘాటమౌ సాహితీ - పాటవంబు
ఆర్జించితివిగదా! అఖిలశాస్త్రాలలో
అర్థవిద్యాసుర - హస్యమెల్ల
పాలించితివిగదా! పరమపవిత్రమౌ
దేవాలయంబులఁ - దీర్చి దిద్ది,
బోధించితివిగదా! బుధులు మెచ్చెడు రీతి
నాగమార్గంబుల - నమలమతిని,

గీ॥ వేదవిద్యల నభివృద్ధి - వేడ్క సేయ
పాఠశాలలు, పెట్టితి - భక్తితోడ
శిల్పకళలను మరి నెల - కొల్పితీవు,
సాధుజనగేయ - సీ. వి. ప్ర - సాదరాయ॥

5. సీ॥ చల్లని హృదయంబు - సరసగం భీరంబు
చలికొండ వంశంబు - చక్రసాక్షి.
వాంఛితార్థములెల్ల - వలనొప్పఁ దీర్పంగ
వరప్రసాదను పేరు - వఱలుసాక్షి
ధర్మాభిరక్షణ - తత్పరుం డనుటకు
దేవాలయంబులే - దివ్యసాక్షి
లలితకళోపాస - లాలసుం డనుటకు
"ఆరాధనంబె" మా - కరయ సాక్షి

గీ॥ సాధువర్తన పటుదౌట - సర్వసాక్షి
బ్రహ్మ విదుడవు నీ వన - ప్రజలె సాక్షి
చతురగుణ కీర్తి - సీ. వి. ప్ర సాదమూర్తి
కోరి యాత్మకు శాంతి చే - కూరుఁగాత॥

శ్రీ శ్రీ శ్రీ

It is a truism to say that a temple is as important and as exciting to an archaeologist, as to a devotee. The latter derives spirtual solace from the very atmosphere of the temple, and the more ancient it is, the deeper does he derive his joy. The archaeologist too derives his fill, not in the spiritual but in the material domain, as temple pillars, more than anything else, constitute our only known traces of our ancient kings, and their civilisations. Nowhere else in the word, has temple paleography yielded such a rich harvest as in India. It is perhaps a subconscious streak of vanity in human beings that they desire their names to be read by posterity long after they are dead and gone. This desire to engrave one's name, one's family, pedigree and exploits, in stone, is probably subconsciously motivated by that pathetic desire of every human being to become immortal, if not in spirit, at least in stone. It would be an interesting point for research, when and where exactly this streak in humanity developed, which still subsists with us, in the many tablets of foundation stones and opening ceremonies, that fill our social life. Substitute a song by a gay and flowered girl before a mike, for a rich deep and sonorous vedic recitation; substitute a huge flowery garland for a sacrifice of a goat or a fowl; a long speech for a long invocation; loud clapping for the beat of drums; a huge crowed in varied colours, to an austere set of devotees; and the inevitable stone tablet carrying the name of mortal man into immortal time. is the same. Humanity is the same and human streaks are the same. One sometimes wonders, from the standpoint of absolute progress, whether humanity has really made any progress from the caveman days!

Whatever be the motives and passions of these engravers on stone, they atleast did a yeoman service to posterity, in that they left clues behind them, that enable us to reconstruct the past with fair accuracy. Our knowledge of Indian history would not be anything that it is today, but for the inscriptions of "Devanam Priya," as Asoka called himself, spread all over India, from Himalayas, to Yerragudi in Kurnool District. The single Allahabad Pillar inscription of the Guptas, has given more room for thought to many scholars, than a thousand books and treatises of later days. The value of these stone inscriptions lies in the fact, that they are not later writings about an earlier king, in which case, imagination wonld play a great part, but contemporaneous records, setting down the events, as and when they occurred, and when the first impressions were still fresh. It is this that makes them more or less authentic, and gives an amount of historical value to these, that we cannot attribute to statements made in literature for e.g., where the poet's imagination might have taken long flights of fancy. And it is a curious trait of our country, that great or small, every one went to the temple, and attributed his good luck to the deity, or invoked his bles-

was a strong and marked one in our country, till recent times, when impact of western civilisation, has cut us from our moorings, however desirable or undesirable they may be, without substituting anything in its place, with the result that we are in a kind of spiritual 'Trisanku-Swarga,' a race whom neither ancient India claims, nor modern materialism wants. This trait of temple-worship, coupled with the desire to engrave on stone, produced the remarkable collection of temple paleography, which is so unique and rare in our country. This source, more than anything else has contributed immensely to our reconstruction of our ancient heritage. It should not however be mistakenly misconstrued, that only big and famous temples attracted these ancients. However insignificant and however remote a village temple may be, still a grant of land or gold was invariably made, and engraved on stone, so that all may see the public document of donation to the temple, (and incidentally the donor and his family also!) and see that the donation was not misspent. It has sometimes happened, that due to changes of political vicissitudes succeeding kings sometimes altered or made other arrangements, and these will be reflected appropriately in the temple inscriptions. Sometimes it may happen that political passions are raised to such a height of fury that the succeeding king makes a systematic attempt to completely swamp out the name of his predecessor. In such cases, he cancels the earlier grant, and records his own grants so that the temple and its property and service are not affected. Small and remote villages, however, might have escaped the course of his wrath, and still preserve, in their walls and columns, mute testimony, to the madness of man, called war and conquest. Such rare and neglected inscriptions, are a source of joy and thrill to the archaeologist and the historian, and the value of these untampered inscriptions is very high. Sometimes temples bear in their inscriptions witness to a complete course of a dynasty, each succeeding king making his own addition in the same temple. A classic example of this, is the Sreekurmam temple, whose pillared mantapas, give us in stone, an authentic and complete history of the late Ganga line, till they were merged with the Gajapathis. It is perhaps a measure of human evanescence, that a single mantapa of a temple, bears witness to a reign of a dynasty of kings, thrice as long as the much-vaunted British regime! There are many such temples in Andhra and Kolluru is a remote village, whose temple inscriptions fall under this category.

Kolluru is an important village 12 miles west of Repalle and about 10 miles from Tenali of Guntur District. There is a good motorable road to the village, and Kolluru is more or less midway between Tenali and Repalle. This delta tract of Guntur Dt., which is now the richest and most valuable of all taluks, also has the honour of housing a number of historically important temples, as at, Valivēru, Vemuru, Moparru, Davuluru, Duggirala etc-etc. Kolluru has both Siva and Vishnu temples, but it is the Anantabhōgēswara Temple, that is the most important, and which contains no less than thirteen inscriptions, ranging from the time of the Imperial Cholas to the Kakatiyas. The most important and the most rare of all these inscriptions is that of the time of king Thribhuvanamallādeva or Vikramaditya VI, the western Chalukyan king. The importance of this inscription lies in the fact that the western Chalukyan invasion and conquest of

Andhra, was a phyrric one, which tested many a loyalty, and which proved a graveyard to many a vaunted heroism, and on account of the confused nature of the battles and campaignings of this period, an exact and clear account of this rise and fall of western Chalukyan influence has not yet come to be written. The Kolluru inscription gives us, a valuable insight into the confused history of those times.

There is nothing particularly worth mentioning about the architechture of the Anantabhōgēswara temple. It is a small temple, built strictly according to the accepted Chola style of temple archi techture. The Vimana of the temple, and its general layout bear testimony to this. There is a small prākāra, and pillared mantapas also. The temple is kept clean and neat, and though not a centre of large pilgrimage, still attracts enough devotees to keep it young. One refrehing feature of the Anantabhōgēswarālayā is, that it is not a converted chaitya, as is usually the case with all ancient Andhra temples. This itself shows, apart from the peculiar Chola style of architechture, that it came to be constructed in the 10th or 11th century A. D. or so.

One of the earliest inscriptions of the temple of Kolluru, is in the 18th regnal year of the Chola king Rajarāja. This inscription is found on a pillar in the temple. This inscription of eight lines is as follows.

1. స్వస్తి శ్రీ శకవషన్ంబులు........రాజ -
2. రాజదేవర విజయరాజ్య సంవత్సరంబు -
3. లు ౧౮ శ్రాహిచైత్ర శుద్ధ౯సోమవారానకొల్లూ -
4. రి [అన]ంతీశ్వర మహాదేవరకు నిందలి [సా]ని
5. కొ[డుక్] బొమ్మన తమ తండ్రి మావిసెట్టికి
6. తల్లి కొసనసానికి ధమ్ముశ్వు కనగడం వత్తిదీ -
7. పమునకు పెట్టిన రూకమాడలు ౭ప వీనింజేకొని
8. యిందలి మానులు సానులు నడపంగలవారు.

This shows that one "Bommana", who was the son of "Māvisetti", and "Kosana-Sāni", gave seven "rūka-mādās," as an endowment, for a perpetual lamp (akhanda Deepa) to the temple of Anamtiswara-mahādeva at Kolluru. The date of the incription is slightly damaged but the archaeological Dept., who have published this inscription, have identified the digits as 1087 Saka *ie* 1165 A. D., the other details given viz., "Chaitra Suddha౯", and "Soma-Vārā," can be astronomically worked out as falling on Monday, March 22 of 1165 A. D. Consequently the Rajarāja that is mentioned here, must be the later Rajarāja II of the Imperial Cholas, and who was the son of Kulottunga II. Deducting 18 from 1165, we arrive at 1147 A. D., as the year of accession of this king, which accords well with other evidence. Thus the temple exist from the middle of the 12th century and is nearly 800 years old. This is on the basis of this dated inscription only. However as already sated there is a far more important western Chalukyan incription in the same temple, and also may others of the time of Kulottunga Chola I and II which take the age of the temple at least a century earlier and allowing one century more for the temple to develop some sanctity, we can definitely conclude that the Anantabhogeswara temple of Kolluru is at least a thousand years old. This thought, that in many remote villages, temples, of more than 1000 years of age, are still standing, and very much alive, is bound to affect any sensitive soul, rather remarkably. What sublime depths of spiritual life must this institution of temple have touched, if it could survive the onslaughts of time and man for a thousand years! And by what invisible hooks of steel must it have fastened itself to generation after generation, of thinking

and active beings? Can it be, that our seers, in their wisdom, conceived of the temple, as an immortal symbol, of the immortal soul of man and dedicated a God in it just as man has his God in the centre of his own being? Who can say? The very sublimity and grandeur of this thought, that a small temple could stand, proud and erect for a 1000 years, with its enigmatic face, smiling inscrutably at the passing fantasy that we call life, strikes one forcibly. At least it did strike me, when I first visited the temple, in the most prosaic of all fashions Viz. leading a batch of miserable Harijans into it, to celebrate a Harijan day, while I was Collector of Guntur!

The next and important inscription of Kolluru temple, is of the time of King Thribhuvanamalladeva, or Vikramaditya VI, of the western Chalukyan line of kings. This inscription of 43 lines is also on a pillar of the same temple. unfortunately the inscription is not fully visible. Even upto the 43rd line, one has to glean through only with difficulty. The rest of the inscription seems to have been lost, and the archaeological reports. and S. I. I. Vol. X, which has published this inscription, also state that the rest is lost. It is unfortunate but probably a little of pruning may bring fresh lines to light. However the value of the epigraph is not totally lost, as the last imprecatory verses of the "Vyasa-Gita" are well known. The inscription ends with the word "बहुभि:" One feels like continuing it "बहुभि: वसुधा दत्ता बहुभि: च अनुपालिता ect. etc. The only pity is, that the inscriber's full pedigree etc. might have been lost. The inscription is as follows:

First face

1. స్వస్తి సమస్త భువనాశ్రయ శీమత్పృధ్వీవల్లభ[మ]-
2. హారాజాధిరాజ పరమేశ్వర పర[మ] భట్టారక[స]
3. త్యాగ్ర శయాకులతిలక చాళుకాంభరణ శ్రీ -
4. త్రి భువనమల్లో దేవ శ్చక్రవత్తిన్ విజితాశేష
5. ....ల్లబ్ధప్రదిన ముత్తరో అత్తరాభివృద్ధి -
6. ప్రవర్ధన్ మానరాజ్యసుఖ మాచంద్రతారకమను -
7. భవ కల్యాణపురే. తా నేకసహస్రాంసు
8. ....బ్రహ్మాండ హిరణ్యగభన్ తులాపూపన్.

Second face

9. ....క్రతాపా[దా]నోభయ. ముా. ఘృతధేనుతిల. న.......
10. ....[బా]నేధేను స. పవ్వన్త తిలపవ్వన్తిల....
11. ....వ్వన్త....మహాదానైః ప్రతిదినం
12. యుమానాః పవిత్రీక్రితవపు స్సోయంకులక్ర -
13. మాగతమా [గమ] త్థన్ం సంగ్రామలబ్ధ మనంత [వి]ష్వ
14. ....సౌయ్యాన్సార మాజ్ఞపయంతి
15. ....శ్చక్రవత్తిన్। తత....శ్రీ....
16 ....దణ్డదణ్డాధీశః వేంగిమ[ను]
17. ....పాలః పాలయత్ని[ని] జప్రతాప....
18. [బా]హ్వత్తేజో విశాలీకృత....దిశాచక్ర....

Third face

19. ....యోన్సా వేంగిధరిత్రమలయ.
20. ....తపాలశ్చమూపః.......
21. ....
22. ....గుణవానుటిమ....
23. ....యెస్యపితా
24. ....బిజ్జశ్చమూపతిః....
25. ....
26. ....
27. ....మన్త్రిప్రవరమనంత పాల దండనాధ
28. ....వనమల్లదేవశ్చక్రవత్తిన్....
29. ....
30. ....వెలనాణ్డునామ.......
31. ....
32. ....

Fourth face

33. ఒజీవిమాగ్గన్విషయే ముల్కలపా -
34. డునామగ్రామం భగవతే శ్రీఅనం -
35. తీశ్వర దేవస్య ప్రాదాత్ ॥ స్వద.......
36. రదత్తావ్వాయోహరీతి వసు....
37. ష్టిం వరుషసహస్రాణి విష్టాయాం జా -
38. యతేక్రిమిః ॥ గా మీకాంరత్నికామేకాం
39. భూమీరప్యేకమంగులం హర [న్నర] -
40. కమవాపోతి యావదా.......

41. వం। [1] శత్రుణాపి క్రితో ధమ్మన్ః పాలనీయో
42. మనీషిభిః శత్రురేవహి శత్రు[2]స్యా
43. [ద్ధ]మ్మన్శత్రున[న్] కస్యచిత్॥ బహుభి

The inscription refers to the gift of a village of "Mulkalapadu" in the province of "Ojivi" to god Ananteswara. The donor's name is unfortunately lost, as the inscription has been badly mutilated. The beginning verses refer to the Chalukya king Thribhuvanamalladeva, who was ruling at Kalyanapura, and is thus a valuable record regarding to provenance of western Chalukya rule in Andhra.

The phenomenal rise to power of the Cholas is the dominant note in the political history of the south in the 10th, 11th, and 12th centuries A.D. The whole country south of Tungabadra, was consolidated and held as one state for more than two centuries. Andhra or 'Vengi' as it was then called, was closely allied to the Cholas, as the Eastern Chalukyan dynasty, founded bv Kubja-Vishhuvardhana "began to draw closer and closer to the Cholas by marriage alliances, until at last, in 1070, one ruler occupied both the Chola and the Vengi thrones". The proverbial enemies of the Cholas were the western Chalukyas of Kalyani. One can even say that the hostility can be traced from the time of the Pallavas of Kanchi, and the Chalukyas of Badami. Only the eastern branch of the Chalukyas, became now a close ally of the Cholas, who inherited the land of the Pallavas, and the result was that the war against western Chalukyas was intensified. One of the most memorable and valiant fighters of the western Chalukyan line was the king Vikramaditya VI who ruled between 1076—1126 A.D. Though he married a daughter of Virarajendra, he still had to continue a running fight with that remarkable warrior, Rajendra II (Chalukya), who later ascended the throne as the illustrious Kulottunga I. Kulottunga was a brilliant strategist and at one stroke laid claim to both Vengi, and Chola thrones, as he was the product of generations of Chola and Chalukya alliance, and by a series of clever moves, he attained his ambition. Till then Vikramaditya VI, was proving himself a perpetual thorn. Kulottunga, brilliant strategist, that he was, bided his time, and safeguarded his rear by consolidating firmly his position both on the Vengi and Chola thrones and then began to deal with Vikramaditya. The preparations for war on both sides went on, and the decisive battle was fought at 'Nangili' in Kolar District, where Vikramaditya was finally defeated and Kulottunga made himself master of Gangavadi. This decisive blow by Kulottunga set at rest the western Chalukyan problem, so long as Kulottunga was in effective control of the situation. In 1118 A.D. Kulottunga died or gave up his reign, and the prince 'Vikrama Chola' who was the viceroy at Vengi, left for his home in south. The great mistake that was done by him was that he did not consolidate the Vengi province, which comprised the entire sea-board of Andhra, but left in a hurry. His trip to the south, was in the nature of a successful military withdrawal, than anything else. The result was that Andhra hung in political chaos. Mallapadeva's inscription at Pittapuram mentions "Vengi Anayika Abhavath." The country was held together only by the loyalty of the local chieftains, like the Velnadu Chodas etc.

It was in this unsettled time that Vikramaditya struck once more, to have vengeance on his age old enemy Kulottunga. This able warrior, made a double-forked thrust, himself taking the field against the main Chola armies, and deputing his ablest general "Mahapradhani

Anantapala", to march on Vengi. This was successful but short-lived. The Chola prince Vikrama Chola, was able to rally his forces, and with the loyal assistance, of the telugu local chieftains, who did not swerve from their loyalty, was finally able to thrust the Western Chalukyan incursion completely by 1133. A great battle was fought on the banks of the Godawari and the Western Chalukyan power was finally broken. The brief establishment of western Chalukyan hegemony in Andhra, has not yet been clearly set down. Such glimpses as in the Kolluru Temple, help us to show the extent to which this incursion went.

This mutually destructive war between the Cholas and western Chalukyas, so depleted the power and strength of both, the smaller and subordinate powers, showing vigour and strength, broke off and proclaimed their independence as for e. g. the Pandyas in the extreme south, the Hoysalas in Mysore, and the Yadavas and Kakatiyas in Deccan. Thereafter the political history of Andhra is inextricably involved with that of the Kakatiyas, who ruled from "Ekasilanagara" (or modern Warangal). The extension of Kakatiya hegemony to Andhra is well attested by another inscription of Kolluru temple, in the pillar of Anathabhogeswara-swami temple.

The inscription is in eight lines and is unfortunately incomplete, as it has been mutilated. The inscription runs as follows.

1. స్వస్తి శ్రీ శకవషన్ంబులు ౧౨౦౧ అగు నేంటి
2. సోమగ్రహణనిమిత్తంబున శ్రీమ -
3. తునరేంద్రీశ్వరదేవర నిత్యదీపానకు
4. శ్రీమన్మహామండలేశ్వరకాకతీ -
5. య్యరుద్రదేవమహారాజులకు -
6. ం బుణ్యముగాను శ్రీకృష్ణవెణ్ణాన -
7. దీతీరంబున కొల్లూరి అడ్డవట్టసుం -
8. ఖమువలన మం[చి]రాజు....

This states that a certain portion of a tax of the village "addavatta-sunkamu", of Kolluru, should be assigned to the temple of Narendreswara of the village, for the 'punya' or merit of the Kakatiya Rudra Deva Maharaja. The inscription is in Saka 1201 or 1279 A. D., and by that time Kakatiya rule was firmly established. Incidentally we may note that 'Benna' or 'Krishna-Benna', which is a very ancient name for Krishna river still continues till the 13th century. It is not quite clear what the "addavatta" tax is.

This Narendreswara temple is also referred to in another inscription of Kolluru, found on a pillar. The inscription is of 9 lines and is as follows.

1. స్వస్తి శ్రీ శకవషన్ంబులు....గునేంటిచైత్ర
2. [శు]ద్ధ ౧౧ బుధవారమున విషువుసంక్రాంత్తిని -
3. మిత్తమునం గొల్లూరి శ్రీనరేంద్రేశ్వరమహా
4. దేవరకుం గాపనాయకుని బంటు బోయి
5. [జ]ల్వాయ తమ తండ్రి కాపనబోయినికి త -
6. ల్లివిజ్ఞానిక ధ్ధమ్మున్వుగానఖండ వత్తిన్
7. [దీ]పమునకుంబెట్టిన రాజ నారా[య]ణ గద్యలు
8. [వీ]నింజేకొని యిందు లమానులు సానులునడ -
9. పంగలవారు.

This states that one "Boyi Jilvaya" servant of "Kapa-Nayaka" gave five "Rajanarayanagadyas" to Narendreswara temple at Kolluru. Unfortunately some kindly soul has so thoroughly mutilated the year of the inscription that just the date of the inscription is illegible. However we can by the paleography of the inscriptions, conclude that it must be a later record probably the "Kapa-Nayaka" is one of the Musunuru chieftains, who played so notable a part in the later history of Andhras.

The "Rajanarayana-gadyanas" seem to have been accepted tender and in vogue for a long time. There is another inscription in the Kolluru temple, of

very neatly chiselled nine lines of the time of Kulottunga Chola II. as follows:

1. స్వస్తిశ్రీ శకవషన్ములు ౧౦[౬౨] శ్రీకు -
2. లోత్తుంగ్గ చోడదేవర దివ్యరాజ్య సంవ -
3. త్సరములు [౮] నేంటి భాద్రప[ద] శుద్ధ౫ సో -
4. మవారమున దకిణాయ సంక్రాన్తి ౨ నిమిత్త -
5. మున గొల్లూరి శ్రీయనన్తీశ్వరమహాదేవరకు
6. గొసనాసాని కూంత్తు ఱు యిందులసాని [పె] -
7. [డు]దమయా చంద్రాక్క్రన్ మఖండవత్తి [౯]నే -
8. పమునకుం బెట్టిన రాజనారా -
9. యన గ౫

This states that 'Indulasani Pedudama', who was the daughter of "Kosanasani" made a gift of five "Rajanarayana-Gadyanas" for a perpetual lamp in the temple of Anantiswara of Kolluru in Saka 1062 (1140 A. D.), or in the 8th regnal year of Kulottunga Chola II. The fact that 'Sanis' so openly and proudly mention their names and pedigree need not trouble us much. They were as much the temple servants as the priests and their social status was definitely very high.

That this "Rajanarayana-gadyna" was also known as "Rajanarayana-Nishkas" (probably the sanskrit translation) is evident to us from another sadly mutilated inscription of Kolluru temple, running to seven lines, and which is as follows:

1. శ్రీ రాజనారాయణ నిష్క్రపంచకం దీపాత్థన్ మాచంద్ర
2. ....వైష్ణ [వై] దామాంబికా కందుకసన్నుతానం పూ[ర్వన్]
3. ....శాకాబ్దేనంద్దా బాణాంబర
4. ....ణితే చైత్రశుద్ధ[ద్వి]తియ్యా సంక్రాంతే మేష నామ్ని
5. ....బుధదివసే పుణ్యాదామాభిధానా జ ంబానంద
6. ....భువననాతకొల్లూయ్యాన్ నంతేశ్వరాయ ప్రాధ
7. ....మనుపమాఖణ్ణ వత్తిన్ ప్రచండ్డే

This refers to a gift of a certain "Damamba" of five "Rajanarayana Nishkas" for a perpetual lamp or Akanda Deepa. The inscription is in Sanskrit, and following the usual method of symbolical Hindu Numerology, the year of the inscription can be fixed as S. 1059 or 1137 A. D.

The earliest in point of chronology, is the inscription, probably the only one, of the time of Kulottunga Chola I, the redoubtable Rajendra II (Chalukya), who kept Western Chalukyan Vikramaditya VI at bay, for so long. This inscription too is much mutilated and is as follows:

1. స్వస్తిశ్రీ శకవషన్౧........
2. [లోత్తు]ంగ్గ చోడదేవర........జ్య
3. [సం] వత్సరంబులు౯ చైత్ర బహుల....
4. ....రము విషువు సంక్రాంత్తి
5. ....శ్రీయనంతీ........
6. ....వరకు పెగ్గడ చిమ్మప....
7. ....దన తండ్రి గేతనకు ధ....
8. ....వత్తిన్ దీపమునకుం బే....
9. నగద్య౫ ....

This is in Saka 1000 (1078 A. D.), and the 9th regnal year of Kulottunga Chola and states that a certain "Peggada Chimmapa" gave five gadyas for the perpetual lamp. Obviously a gadya is equal in value to a Rajanarayana-gadyana.

The other inscriptions of Kolluru are not very important and the temple which is a flourishing one, is still a live intstitution well worth a visit. A temple which has seen and carries still the message of Chola supremacy, western Chalukyan incursion, and Kakatiya hegemony is certainly a national symbol that should be preserved well.

ĀRĀDHANA

(A RELIGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES
FOR THE TEMPLES
BY THE TEMPLES

(in Andhra State)

* * * * * *

PUBLICATION OFFICE:

"ĀRĀDHANA"

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administration) Department
(Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (Inland) Rs. 12/-
PER SINGLE COPY Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign) 24 Sh.

ఆరాధన

మన్మథ — మాసపత్రిక — కార్తీకము

విషయసూచిక


పుట

తెనుగు

CONTENTS

PAGE

ENGLISH



శ్రీ వేంకటేశ్వర స్వామి - మూలవిరాట్ - ద్వారకాతిరుమల.

" ఆనందరూప మమృతం య ద్విభాతి "

ఆరాధన

సకృ దేవ ప్రపన్నాయ 'త వాస్మీ 'తి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్ర్వతం మమ ॥

సంపుటము ౧ | మన్మథ - కార్తీకము | సంచిక ౧౦

శ్రీ వేంకటనాథుడు

ద్వారకాతిరుపతి

శ్లో॥ " భజే దేవదేవం భజే వాసుదేవం భజే లోకనాథం భజే మాననాథమ్ ।
భజే సత్ప్రకాశం భజే వేంకటేశం భజేఽహం భజేఽహం భజేఽహం భజేఽహమ్ ॥ "

అని ద్వారకుడను బ్రాహ్మణుడు తన యచంచలభక్తిచే ప్రసన్నుడై సాక్షాత్కరించిన శ్రీహరిని స్తుతించెను.

పశ్చిమగోదావరీ మండలమున ఏలూరునకు పశ్చిమముగా యిరువది మైళ్ళ దూరమునందు గలదు— ఈ ద్వారకాతిరుమలక్షేత్రము- ఏలూరునుండి 10 మైళ్ళు మోటారు రోడ్డున పోవుటతోడనే యచటి మార్గమున కిరువైపులనూ దట్టమగు చెట్లు మార్గమున బోవువారి కించుకేనియు శ్రమ కలుగకుండ నిబిడమగు నీడల నిచ్చుచుండును. మార్గమున కుత్తరవైపున కనుచూపుమేర ఆకాశము నంటుచున్న తాళీవనములు, వనముల మధ్యను విశాలమగు పచ్చిక బయళ్ళు, పచ్చికబయళ్ళయందు పశువుల మందలు- చూపరుల కానందము గొల్పుచు, దివ్యక్షేత్రమునందలి స్వామిని సేవించుటకు బోవు యాత్రికుల మనంబుల తత్పరత నొందింపజాలినట్లుండు నా దృశ్యము. సమీపించినకొలది యెదుట ను ధనురాకృతి గల పర్వతపంక్తి. ఈ వరుసలో నొకవైపున పర్వతమునందు క్షేత్రపాలకుడగు మల్లికార్జునుని ఆలయము, రెండవవైపు పర్వతము నానుకొనియే యున్నది. శ్రీవేంకటనాథుని యాలయము. ఇందలి మూర్తి స్వయంవ్యక్తమై భక్తుడగు ద్వారకుడను బ్రాహ్మణుని యనుగ్రహించుటకై యావిర్భవించుటచే యీ క్షేత్రమునకు ద్వారకాతిరుపతి యని పేరు.

వైకుంఠవాసి యగు శ్రీ మహావిష్ణువు భూదేవిననుగ్రహించుటకు కృతయుగమునందు శేషాచలము (తిరుపతి) యందును, త్రేతాయుగమునందు ద్వారకాతిరుపతి యగు అనంతాచలమందును, ద్వాపరమునందు నౌపురి (వాడపల్లి) యందును కలియుగమునందు గరుడాచలము (ఉపమాక) నందును యవతరించి భక్తుల నుద్ధరించెనని యీ క్రింది బ్రహ్మపురాణ శ్లోకములవలన తెలియుచున్నది.

కృష్ణా గోదావరీ మధ్యే ద్వారకేతిచవిశ్రుతా । పురీరమ్యతరైర్ధర్మైః రాజతేచనగావృతా ।
తత్సమీపె మహాన్శైలోఽనంతనామ్నా ప్రకాశతే । తస్మిన్ గిరివరే రమ్యే రమయాసహసంతతం ।
సుందరేణ స్వరూపేణ స్థాస్యామి శ్రేయసే నృణామ్ । నౌపురీచ సువిఖ్యాతా గౌతమీతీరసంశ్రితా ।
తత్రాప్యావిర్భవిష్యామి తత్రత్యానాం హితాయవై । కళింగే జలధితరే గరుడాచల సంశ్రయః ।
తస్యాం పుర్యాం విరించేఽస్మిన్భవిష్యామి కలౌయుగే । నౌపురీద్వాపరే వ్యక్తిస్త్రేతాయాం ద్వారకాపురీ ।

ఏవమాదిషుదేశేషుస్థాస్యామి జగతాంపతే । అస్మద్వాసాయ భోగీంద్రః శైలరూపోభవిష్యతి ।
అనంతనామ్నితచ్ఛైలే ద్వారకాపురసంశ్రితః । విశేషేణభవిష్యామి పురుషార్థప్రదోనృణామ్ ॥

అని బ్రహ్మపురాణ శ్లోకములని ప్రతీతి.

ఆదిశేషుడు తపంబొనరించి తనయందెప్పుడును శివకేశవులుండునట్లు వరము కోరుకొనగా పర్వతరూపమును ధరించిన ఆదిశేషువు ఫణమునందు విష్ణువు, పుచ్ఛమునందు శివుడు తమ స్థానమును స్థిరపరచుకొని యుండెదమని వరమొసంగిరనియు, అట్లే శేషాచలము (తిరుపతి) అనంతాచలము - ద్వారకా తిర్మపతి క్షేత్రములందు శ్రీ మహావిష్ణువు, శివుడు యావిర్భవించిరనియు యైతిహ్యము. త్రేతాయుగమునందు ఈ ద్వారకా తిరుపతి క్షేత్రమునందలి మహావిష్ణువును సేవించి అజుడు (దశరదుని తండ్రి) ఇందుమతీ స్వయంవరమునందు పరరాజులను జయించెననికూడ ప్రాచీనగాథ.

ఇట్లు త్రేతాయుగమునందు వెలసిన శ్రీమహావిష్ణువు కళామాత్రా వశిష్టుడై నేటి కలియుగమువరకును ఇచటనే నిగూఢముగ యుండెనట.

పరమభాగవతోత్తముడగు ద్వారకుడు తిరుపతియందలి వేంకటనాధుని అనేకపర్యాయములు సేవించుచు తృప్తి నొందక నొకానొక గ్రీష్మకాలమున తిరిగి స్వామిసేవకై తనసతితోకూడ పయనమయ్యెను. గ్రీష్మతాపముచే మార్గమధ్యమున సొమ్మసిలి మూర్ఛపోయెను. అతని సతి యెచటనైన నీరు దొరకునా యని వెదకుచుండ శ్రీవైష్ణవ వేషధారియై శ్రీమహా విష్ణువు ఆ నిర్జల ప్రదేశమున జలపూర్ణమగు పాత్రతో కనబడెను. అంత జలపానముచే నా విప్రునకు తెలివి వచ్చెను. వెంటనే యా దంపతులు ఆశ్చర్యము నొంది అతని నెవరని ప్రశ్నించిరి. కాని కొంత తడవునకు అట్టి గ్రీష్మకాలమున ఆ నిర్జల ప్రదేశమున భక్తపరాయణుడగు శ్రీహరిగాక యింకెవ్వ రట్లు రాగలరని తెలివితెచ్చుకొని యాతని సాష్టాంగముగ ప్రణమిల్లిరి. అంత వైష్ణవవేషధారి శంఖచక్రగదాధరుడై శ్రీ మహావిష్ణురూపమున యా దంపతులకు సాక్షాత్కరించి వారి భక్తికి సంతసించి వరము కోరమనెను. అంత నావిప్రుడు సర్వదా శ్రీహరి సేవ తనకు లభించునట్లు తన స్వస్థానమగు ద్వారకయం దావిర్భవింపవలెనని వరము కోరెను. "అట్లే యగుగాక" యని శ్రీమన్నారాయణుడు వరమొసంగి ద్వారకా పురి సమీపమునందున్న పర్వతమునందు గరుత్మంతుడు అధిరోహించు వృక్షము క్రింద తన యర్చారూప ముండునని యానతిచ్చెను. అంత నా విప్రు డమితానందముతో తనపురి కేతెంచి వృత్తాంతము నంతను పురజనుల కెరింగించెను. పురజనులతోగూడ పర్వతమునకేగి నిరీక్షించుచుండగ గరుత్మంతుడు ఒక కుంకుడుచెట్టుమీద వ్రాలెను. ఆ చెట్టు యిప్పటికిని కలదు. ఆ చెట్టుక్రింద త్రవ్వగా దివ్యమంగళమూర్తియగు శ్రీ వేంకటనాధుని యర్చారూపము ప్రత్యక్ష మయ్యెను. పాదములు మాత్రము కనబడనందున యింకను త్రవ్వి విఫలుడై నిస్పృహజెందగా తనకు మహాభక్తుడగు బలిచక్రవర్తి పూజచేయుటకై తన పాదములు పాతాళమునందుండునుగాన వాటికొరకు ప్రయత్నించవలదని శ్రీహరి యానతిచ్చి అట్లే అర్చారూపియై యీ ద్వారకా తిరుమల క్షేత్రమునం దావిర్భవించెను. అది మొదలు భక్తుల కోర్కెలను తీర్చుచు ద్వారకాతిరుమల క్షేత్రమునందు శ్రీ వేంకటనాధుడై విలసిల్లుచుండెను.

ముఖచిత్రమునందలి మూర్తి శ్రీ వేంకటనాధుని మూలవిరాడ్రూపము- ఈ మూర్తి భూమిలోనుండునట్లే చిత్రమున గననగును.

శ్లో॥ మామవ సకలజనాంత
ర్యామిన్ సనకాది సన్నుతామలధామన్ ।
స్వామిన్ భక్తావనసుప్రేమన్
పతగాధిరాడ్వరేణ్యాలలామన్ ॥ ఇతిశమ్ ॥

బ్రహ్మీభూత

శ్రీజగద్గురు శ్రీకళ్యాణానందభారతీ మాంతాచార్య స్వాములవారు

సంపాదకుడు

శ్రీవారు సెప్టెంబరు 28 తేదిని శుక్రవార ముదయము పదునొకండుగంటలకు హఠాత్తుగహృద్రోగముచేత విదేహ కైవల్యము వడసిరి అని పాఠకమహాశయులకు విన్నవించు కొనుచున్నాము.

'ఆరాధన'కిది పెద్దదెబ్బ; శ్రీవరప్రసాదరావుగారు కీర్తి శేషులయిన మరుసటినెలయందే వీరిని ఆరాధన కోల్పోవుట చాలిదురదృష్టము. పత్రిక ప్రారంభించినదాది స్వాములవారు దానికి పోషకులయి దానినెట్లు నిర్వహింప వలయునో సూచన లొసంగుచు దానికి వన్నెచిన్నెలు ఎట్లు సంకలింపవలయునో తెలియఁజెప్పుచు దానికి ప్రతిసంచిక యందును తాము ప్రచురించుచుండిన యమూల్య వ్యాసములచే నలంకారములఁ గల్పించుచు సర్వవిధముల దానికి ఆధార స్తంభసదృశులుగ నున్నవారు. తామే గాక తమశిష్యపరంపరనుగూడ (ముఖ్యముగ దర్శనాచార్య జమ్మలమడక మాధవరామశర్మగారు, నోరి నరసింహ శాస్త్రులుగారు, ఓరుగంటి నరసింహయోగిగారు) తమ యాదేశముచేనీపత్రికకు సాహాయ్యము నొనర్చునటుల గావించిరి. వరుసవరుసగ నిట్టివిపత్పరంపరలెదుర్కొను చున్నది—ఆరాధన— భవిష్యత్తు ఎట్లుండునో తెలియదు. అయినను ఆస్తికమహాశయులగు శ్రీవారి శిష్యులు తమ గురువుల యాదేశప్రకారము ఉత్సాహముతో నీపత్రిక శ్రీవారిచే తమకు న్యాసముగా నీయబడిన దని దీని పోషణ కుద్యమింప వెనుదీయ రనియే మాయాశ.

శ్రీవారి కైవల్యము ఆంధ్రదేశమున నొక తీరని శూన్యతను గల్పించినది. శ్రీవారు ఒకయపూర్వవ్యక్తివిశేషము. అటు ప్రాచీనసంప్రదాయమును జక్కగ నెరిగినవారు, ఇటు ఆంగ్లవిద్యానిష్ణాతు లగుటచేత నాధునికప్రపంచ మును తెలిసికొన్నవారు. కనుక అటు సంప్రదాయ స్థితులగు సనాతనధర్మ్మలకును ఆంగ్లసంస్కారమయులగు నాధునికసంశయాళువులకును శంకలను దీర్చువారై యిరువురికి గురుస్థానమున వెలయుచుండిరి.

శ్రీవారిపాండిత్య మద్భుతావహము; వారు పూర్వోత్తర మీమాంసలందు, మంత్రశాస్త్రమున, జ్యోతిషమున పండిత శిరోమణులు. ఆంగ్లమున రసాయనశాస్త్రపట్టభద్రులు. వారిగురుపరంపర విశిష్టమైనది. వారిసాక్షాద్గురువులు బోధానందయతీంద్రులు జ్యోతిషమును పూనాలో ప్రాక్పశ్చిమగణితశాస్త్రయుతముగ పఠించినవారు. ఆకాలమున లోకమాన్యతిలకుగారి సతీర్థ్యులు; గణితశాస్త్రమూలమున నద్వైతవేదాంతసూత్రములను ఋజువు చేయుటలో వారి ప్రజ్ఞ యనన్యసామాన్యము. ఈవిషయమున శ్రీకల్యాణానందులు తమగురువులకుఁ దీసిపోవువారుగారు. అద్వైతమతిగహనము, గణితశాస్త్రము సట్లే. అయినను రెంటిని మేళవించి అల్పప్రజ్ఞులకును వారు తెలియుగలవిధమున క్లిష్టవిషయముల బోధించుచుండుటను గాంచినవారికి విస్మయము గలుగును. గణితశాస్త్రమూలమున శ్రీస్వాముల వారు ఆధునికుల వేదకాలనిర్ణయాదులు పంచాంగ సంస్కారాదులు ఎంత ప్రమాదభరితములో అనేక పర్యాయములునిరూపించియున్నారు.

శ్రీవారిబోధ తృతీయపంథ. సంప్రదాయమునకుఁ దప్పియుండకపోయినను వారిమార్గ మపూర్వమై స్వోపజ్ఞములగు నూత్నాంశములతో విరాజిల్లుచుండెడిది. శ్రీశంకర భగవత్పాదు లొక్కరినే (తదనుసారమువిద్యారణ్యులను) వారు సర్వథా ప్రమాణముగ సంగీకరించియుండిరి. ఇతరవ్యాఖ్యాతృజనమును వారు సాధారణులగనే భావించువారు. ఇతరసంప్రదాయముల ఖండించుటలో అద్వైతమును నిలబెట్టుటలో వారికిఁగల యుత్సాహము ఒకవిశేషము. ఈకార్యమునందు వారి కుండిన దీక్ష వారి నెందరిని విముఖులను జేసినను లెక్కించినవారు గారు. ఇప్పటికినివిద్వాంసులకు ఉత్తరాదిమఠస్వాములవారితో వారు జరపిన వాగ్యుద్ధములు స్మరణయందుండనే యున్నవి.

ఈయుద్ధములలో శ్రీవారి వాక్కుపరుషముగ నున్నను ఆ పారుష్యము వాక్పర్యంతమే. ఎన్నడును హృదయమును చేరినది గాదు. 'నిండు మనంబు, నవనీతసమానము, పల్కు దారుణాఖండలశస్త్రతుల్యము, జగన్నుతవిప్రుల యందు.' అన్న నన్నయగారి వాక్యమునకు వీ రుదాహరణ భూతులు.

తమవాదమును నిలబెట్టుకొనుటకై వారు రచించిన గ్రంథజాల మపారము. సంస్కృతమున నింగ్లీషున తెనుగున శతాధికగ్రంథముల వారు రచించియున్నారు. ఈ పత్రిక 55 సెప్టెంబరుసంచికయందు వారురచించిన గ్రంథనామము లిచ్చియున్నాము. వారు తడవిన

విషయములే వారివైదుష్యమెంత విశాలమో తెలియ పరుపఁగలదు.

వా రనర్గళముగ వాక్ప్రవాహమును సభలయందు వెల్వరచువారు. సంస్కృతమునందు తెనుగునందు నింగ్లీషునందును వా రమోఘముగ నుపన్యసింపశక్తులై యుండిరి. మద్రాసున జరిగిన సనాతనధర్మసభయందు శ్రీశ్యామసుందరచక్రవర్తిగా రధ్యక్షులుగ శ్రీవారు అంగ్లేయ మున ప్రారంభోపన్యాసమును గావించిరి. రెండుమూడు గంటలు గంగాప్రవాహమువలె వారివాక్కు విజృంభించి నది. ఆయుపన్యాసమును విన్నవారెల్ల సమ్మోహితు లైరి. విశిష్టాద్వైతాదిసంప్రదాయముల ముఖ్యులును సభకు విచ్చేసియుండిరి. వారి దితరసంప్రదాయమైనను గుణజ్ఞులు శ్రీవారిని ప్రశంసింపక ఉండజాలకపోయిరి. శ్రీవారిని అందరు వేనోళ్ల శ్లాఘించిరి. శ్రీవారిని కొందరు వైష్ణవగృహస్థు లిండ్లకు తోడ్కొనిపోయి బిక్షల గావించి రనుట ఆయుపన్యాసప్రభావమును జాటును.

శ్రీవా రాంధ్రలోకమునకే గాక సర్వభారతావనికిని గావించిన మహత్తరసేవ యింకొకటి గలదు. అధునిక సంస్కారులకు దేవీపూజలన్న అగమములన్న తంత్రము లన్న నసహ్యాము. వారినాసికలకు తంత్రసంప్రదాయ వాసనలు గిట్టవు. వారినీతిశాస్త్రులు ఈనీత్యతీతోపాసనల నేవగించుకొనువారు. వారికి తంత్రోపాసనలందు దక్షిణా చారము వామాచారము అను రెండుపక్షములున్న విష యము మనస్సున కెక్కదు. అశాస్త్రములను వారు చదు వరు, చదివినవారిని గలసి తద్విజ్ఞానము నార్జింపరు, ఆర్జించి తన్మార్గమున నుపాస్తి చేయరు. చేసి సిద్ధిని బడయరు. ఇట్లుండియు కరోరోక్తులతో వానిని నిందించు టకు వారినాలుక వెనుకాడదు. ఇట్లయ్యునుతాము హేతు వావ విజ్ఞులమని సత్యానిత్యుల మని గర్వింతురు.

శ్రీస్వాములవా రీతంత్రోద్ధరణమునకుఁ బూనుకొనిరి. శంకరమతానుయాయు లగుటచే వారిది దక్షిణాచారము. స్వాములవారి కితరమతములపొడ గిట్టదని వచించి యున్నాము. తంత్రగ్రంథములందు శ్రీవిద్యా వామా చారుల (కౌలమార్గుల)బోధనలందు వికృతరూపమును దాల్చిన దని వారిదృఢాభిప్రాయము. భాస్కరాదులు విపరీతవ్యాఖ్యానముల నిర్మించిరని శ్రీవారు వారివాదము లను కౌలమార్గమును నిర్మూలించుటకు శతధా ఉపయోగించిరి. శ్రీదేవతానామార్థరహస్యవివరణరూప మగు 'శ్రీగుణనిక' యను గ్రంథమున శ్రీవారు పరిశుద్ధ మగు దక్షిణాచారస్థాపనమునకు ఎంత పరిశ్రమించినది తెలియఁగలదు. వామాచారము నువారు నిరసించిరని అమార్గము సర్వథా త్యాజ్య మని గాదు. వేదమార్గా నుయాయులగు ద్విజులకు అది అనుపాదేయ మని శ్రీవారి నిశ్చయము.

'రామకృష్ణప్రభ' 55 అక్టోబరుసంచికయందు శ్రీరామ కృష్ణపరమహంస భైరవీబ్రాహ్మణిని గురువుగఁ జేకొని సర్వవిధతాంత్రికసాధనల నవలంబించిరని తెలియఁగలదు. వామమార్గమునందును ఉపాదేయవిషయ మేదో ఉండకున్న నామహామహుడు అమార్గము ననుసరించియుండునా! పంచమకారము లన్ననో శిరోవేదన జెందుట సత్యమార్గా న్వేషణగాదు; భావోద్రేకముల పాలగువారికి వివేక శాంతము లుండవు; నిష్పక్షపాతమగు నిర్ణయశక్తియుఁ గలుగదు. ఈశ్వరుఁడు సత్వగుణమాత్రుడని ఉపాసింప వచ్చును; త్రిగుణమయుఁ డనియు నుపాసింపవచ్చును. అయన విధినిషేధముల కవ్వలివిషయము. ఉపాసకుని యధికారతారతమ్యము ననుసరించి ఉపాసన వివిధము కాఁగలదు. పరమార్ధవిషయములందు నావేశము మేలు గాదు; ఆలోచన యవలంబనీయము. "యదన్నం పురుషశ్చాత్తి తదన్నాఃతస్య దేవతాః" అని అర్యులు నిర్ణ యించియున్నారు. వీరభావోపాసన అల్పసంఖ్యాకులకే ఉద్దేశింపఁబడినది. శ్రీవారు దీక్ష పూనినది దక్షిణాచారోద్ధరణ మునకు. ఉపాసనలు మృగ్యము లగుచున్న ఈకాలమున విశుద్ధసంప్రదాయము నొకదానినిస్థాపించుట, అనుకూలు రగు శిష్యులకు అయుపాసనము నేర్పరించి నేర్పించి సంప్రదాయమును చిరస్థాయిగఁ జేయుట శ్రీవారికి చేత నయినది; కాని ఇతరులకు సాధ్యమగు విషయము గాదు. కొన్నియేండ్లకుముందు వారు శిష్యులతో ననుచుండిరి.

"శ్రీశంకరభగవత్పాదులు శ్రీదేవినామావళికి భాష్య మును వ్రాయ సంకల్పించిరి. శిష్యు నాగ్రంథమును చె మ్మనిరి. అతడును అగ్రంథమును దెచ్చెను. శంకరు లును కట్టవిప్పి చూచునప్పటి కాగ్రంథము దేవీనామ గ్రంథముకాదు. విష్ణుసహస్రనామావళిగా నున్నది. 'పొరపా' టని శిష్యుడు గ్రంథమును యథాస్థానమునఁ జేర్చి పరీక్షించి సరి యగు గ్రంథమునే తెచ్చెనుగాని శంకరులు చూచునప్పటికి మరల విష్ణుసహస్రనామములే యయి యుండినది. ఎన్నిమారులు తెచ్చినను శంకరుల చేతికి వచ్చునప్పటికి గ్రంథ మేమో విష్ణుసహస్రనామములే యగుచుండెడిది. ఈలీలను జూచి శంకరులు దాము శ్రీదేవీ నామావళికి వ్యాఖ్యానముచేయుట దేవి కిష్టము గాదనియు తమకు విష్ణుసహస్రనామవ్యాఖ్యానమే దేవ్యాదిష్టకృత్య మనియుఁ దలచి అట్లు చేసిరి. దేవీనామములకు భాష్య మును సమంజసముగ నింతవర కన్యులు కావింపలేదు. భగవంతు డీకార్యమును నాకుగా నిల్పియుంచినాఁడు. 'శ్రీగుణని'కాగ్రంథరచనముచే నాకర్తవ్యమును నేను నెర

వేర్చితిని. ఈనిధిని మీచేతుల నుంచితిని, దీనిని రక్షింప వలసినవారు మీరు." ఈవాక్యములచే దక్షిణాచార స్థాపనమున శ్రీవారికిఁగల ప్రగాఢదీక్ష సువ్యక్త మగు చున్నది.

శ్రీవా రొసర్చిస యింకొకమహత్తరవిషయము కలదు. సనాతనమతమున మూడుసంప్రదాయములకును సంప్రదాయము నుద్ధరించి శిష్యులకు బోధ చేసి యనుగ్రహింప మఠము లున్నవి. మొదటినుండియు నాంధ్రులకు చిర పరిచిత మైన పీఠములు పుష్పగిరిపీఠము హంపివిరూపాక్ష పీఠము. శ్రీశృంగేరిశ్రీవిరూపాక్షపీఠము. మొదటిపీఠము కలికాలవశమున 'నున్నది' అనుకొనవలసినది కాని శిష్యుల ననుగ్రహించు దశయందు లేదు; హంపివారికి నైజాముదేశము రంగ మైనది; తీరాంధ్రులకు నిట్టిదశలో శ్రీశృంగేరిశ్రీవిరూపాక్షపరస్థులు శుద్ధభారతీసంప్రదాయము వారు అగు శ్రీస్వాములవా రొకముప్పదియేండ్లనుండి బోధ లచే శిష్యగణము ననుగ్రహించు గురువులై విరాజిల్లిరి. ఇతరులనువలె ప్రశ్న వేసి వేదించుటకు శ్రీవారు పృచ్ఛకుల కంటె విశేషముగనే ఆంగ్లవిద్యాపారంగతు లగుటవలస సులభులు గారు. ఎంత కొంటెప్రశ్నయైనను ఉచితమైన ఉత్తరము చెప్పి అడుగువారిని నోరు మూయించువారు. నిరవధికమగుపాండిత్యము, ప్రతిభ, ప్రతివాదిముఖపిధాస మగు యుక్తి నైపుణి, చాతుర్యము, నిర్భీకత మున్నగు గుణగణములచే విరాజిల్లువారు శ్రీవారు. అందువలన యుక్తినే ఆశ్రయించు పెద్దలు లౌకికులు న్యాయవాదులు మున్నగువా రెందరో శ్రీవారికి శిష్యులై వారినాశ్రయించి వారివలన ప్రస్థానత్రయమును జదివి కృతార్థు లైనారు. లౌకికులుపరమార్థమార్గము నాశ్రయించునట్లు చేయ గల్గుట శ్రీవారిప్రతిభను వేనోళ్లఁ జాటుచున్నది. క్షణక్షణ భిన్నమార్గులగు వ్యవహారులకుఁగూడ సనాతనధర్మ మొకటియే అవలంబనీయ మని నచ్చఁజెప్పి జగద్గురుత్వము సార్థకము చేసికొన్న మహనీయమూర్తి శ్రీస్వాముల వారు.

ఆంధ్రదేశమున నిట్టిమహనీయులు ఒక్కొక్కరు రాలి పోవుచున్నారు. దెందుకూరినరసింహశాస్త్రులవారు, శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రులవారు, తాతాసుబ్బరాయుడుశాస్త్రులు గారు ఇట్టిదిగ్గజములు, 'నివేశః శైలానాం త దిదమితి బుద్ధిం ద్రఢయతి' యన్న భవభూతివాక్యమునకు లక్ష్య ములై ఇట్టివా రుండఁబట్టియే పూర్వకాలముజగద్గురువులు నిట్టివారు అని యూహించుటకేని వీలుండినది. శ్రీచంద్ర శేఖరభారతీస్వాములను జూచి ప్రాచ్యగురువుల యంత ర్ముఖత్వము శాంతము పరవాదాదిశక్తి ఊహ్యము లగు చుండినవి. కామకోటిచంద్రశేఖరేంద్రసరస్వతులను జూచు వారికి శ్రీవారి కర్మానుష్ఠానాదికము తపస్సమాధుల కడ్డు రా దని తెలిసి కర్మ జ్ఞానమున కెట్లంగమో వ్యక్త మగు చున్నది. శ్రీకల్యాణానందుజూచిన వారివావపటిష్ఠతచే జగద్గురువుల సంప్రదాయస్థాపనాచాతుర్యము పొడకట్టు చుండెడిది.

ఒక్కొకజ్యోతి కన్నుల కదృశ్య మగుచున్నది. భావ్యా కాశమున అంధకారచ్ఛాయ లలమికొనుచున్నవి. సంప్ర దాయసనాతనజగద్గురువాణీనాదములు దిశాంతములకు సాగిపోయి విరలీకృతములై శ్రవోగోచరములు కాకపోవు చున్నవి. కలికలుషప్రభావపరుషమారుతములే వీచు చున్నవి. కాలగర్భమున నే మున్నదో ఎవ్వఁ డెఱుగును? దేవారాధనము దేవ్యారాధానము సాగునో, ముగియునో? అమృత నిష్కళ మగు జ్యోతి అమృత నిష్కళగానే మిగులునో సాకారసగుణపుష్కలకళాయుతమై వెన్నెలల విరజిమ్మునో, ధర్మసౌరభముల ప్రసరించునో?

'దిక్కాలాద్యనవచ్ఛిన్నా నన్తచిన్మాత్రమూర్తయే।స్వాను భూత్యేకమానాయ నమ శ్శాన్తాయ తేజసే ॥

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః.

శ్రుతిః॥ వేదాంతవిజ్ఞాన సునిశ్చితార్థాః

సన్యాసయోగాద్యతయః శుద్ధసత్త్వాః ।

తే బ్రహ్మలోకేతు పరాంతకాలే

పరామృతాత్పరిముచ్యంతిసర్వే ॥

॥ఓమిత్యేతత్॥

బెజవాడ - కృష్ణానదీ క్షేత్రము - కనకదుర్గ

(గతసంచిక తరువాయి)

ఇచటనే దుర్గమాసురుని సంహరించుటచే నీమెను దుర్గయనియు పిలుతురు. మొదటనిచట యీశ్వరాలయము వేరుగలేదు. ద్వాపరాంతమున వేరుగ నీశ్వరాలయము ప్రతిష్ఠించియుండవచ్చును. పాండవమధ్యముండగు నర్జు నుండు తీర్థయాత్రసలిపినప్పుడీ క్షేత్రమును దర్శించెను. అప్పుడిచ్చట నొక మల్లయుద్ధ విశారదుడుండి యర్జునునితో బోరుటకుద్యమించెను. అర్జునుడు తాను మల్లయుద్ధమును తెలియనివాడగుటచే భీతినొంది, పరమేశ్వరు నారాధించి, యీశ్వరానుగ్రహమున నాయుద్ధమున గెలుపొందెను. తనకు గెలుపిచ్చినవాడు మల్లులకు ప్రభువైన మల్లేశ్వరుడే యని అర్జునుడు యీశ్వరుని మల్లేశ్వరుడనిపిలిచెను.

అర్జునుడు పాశుపతాస్త్రమును సంపాదించుటకై, పర మేశ్వరునిగూర్చి తపమాచరించుటకు హిమవత్పర్వతము నకు త్తరముననున్న ఇంద్రకీలగిరికి పోయెనని మహాభార తమునందు కలదు. అది బదరికాశ్రమమునకు పోవు దారిలో కీర్తినగర్, శ్రీనగర్‌లకు సమీపమున బిల్వకేదార మను ప్రదేశముననున్నది. అయితే, బెజవాడలో కొండయు నింద్రకీలగిరియని పిలువబడుటచే, నిచటనే అర్జునుడు పాశుపతాస్త్రమును సంపాదించెనని కొంద రూహించు చున్నారు.

ఒకప్పుడు రాఘవవర్మయను రాజిచట రాజ్యముచేయు కాలమున, రాజకుమారుడొక తిలమాతకుని కుమారుని చంపెను. అంత రాజుతన కుమారుని ఘోరకృత్యమును విని మోమాటములేక న్యాయశాస్త్రముననుసరించి నేరమునకు శాస్త్రోక్తదండమును విధించెను. రాజుయొక్క ధర్మనిరతికిమెచ్చి పరమేశ్వరి దర్శనమిచ్చి యాతిల మాతకపుత్రుని బ్రతికించి తాను దర్శనమిచ్చుటకు గురుతుగ చినుకుకు చిన్నమువంతున కనకవర్షమును కురిపించెనట. నాటినుండియు నీపురి 'కనకపురి' యనియు, ఈశ్వరి 'కనకదుర్గ' యనియు పిలువబడు చుండెను. ఈ విషయమిప్పుడు భ్రమరాంబా మల్లేశ్వరాల యమున పదిలపరుపబడిన యొక శాసనము చెప్పు చున్నది.

దుర్గ స్వయంవ్యక్త మూర్తియై, పామరులకు పాషాణా కృతితో కాన్పించినను, ఉత్తమసాధకులకు స్వర్ణాకృతితో కన్పించును. మరియు, దుర్గ యిచట "అరిశంఖఖేట శూలకపాలాంకుశమౌర్వీసాయకాజ్ఞదధతీం। సింహస్థా మగ్నినిభాందుర్గాందేవీం ప్రపద్య ఇహశరణమ్॥" అను సూక్తి నుడివినరీతిగా ఎనిమిది బాహువులతో యెనిమిది యాయుధములుకలిగి, సింహమునధిష్ఠించి, మహిషాసు రోత్తమాంగమును శూలముతో పొడుచుచున్నటుల కన్పించును ఈమె యొకప్పుడు భయంకర వీక్షణము లతో చూచుటకు వలనుపడనిస్థితియందుండ గనిపెట్టి జగద్గురు శ్రీ శంకరభగవత్పూజ్య పాదాచార్యులవారు దృష్టి సంస్కారముగావించి సర్వులకు సేవింప నర్హురాలగు శాంతమూర్తిని గావించిరని యైతిహ్యముకలదు. ఈ యాల యమునగల నాగరాలంకృతయన్త్రము వీరిచే నుద్ధరింప బడి ప్రతిష్ఠింపబడి యుండునని పెద్దలను కొనుచుందురు.

ఇచ్చట దేవీయాలయము దక్షిణ భాగమునను, ఈశ్వ రాలయము వామ భాగముననుండుటచే, నిదిశక్తి ప్రధాన క్షేత్రమని చెప్పుదురు.

దుర్గకు వామభాగమున గర్భాలయమున నొక మిగుల మనోహరమైన గణపతి విగ్రహముకలదు. ఈమె సన్నిధి యందు కొన్ని యపూర్వయంత్రములుకలవు. అవి యీ యాలయముయొక్క ప్రాచీనతను స్పష్టపరుపగలవు. దుర్గాలయమునకు పశ్చిమమున నొక చిన్న సరస్సున్నది. అందు మధ్యభాగమున నొక చిన్న గుంటగలదు. ఆ గుంటయందు ప్రతినిత్యమూ దేవ్యారాధనమునకు వలయు మాత్రముదక మూరుచుండును. అందొక గుర్తు ప్రదేశ మున యస్త్రమొకటి స్థాపితమైయున్నది.

పదియేడవ శతాబ్దమున హైదరాబాదు నవాబువద్ద దివానులుగనున్న "అక్కన్న, మాదన్న" లను బ్రాహ్మణ సోదరులీ దేవీదర్శనమునకై యిచ్చటికివచ్చి, కృష్ణానదిలో స్నానముచేసి, దేవీపూజాదులొనరించి, బ్రాహ్మణాదుల కన్నమిడినట్లు చరిత్రలు చెప్పుచున్నవి. వారుండెడి స్థలము లిప్పటికిని "అక్కన్న, మాదన్న చావడు"లను పేరుతో ప్రసిద్ధిగనున్నవి.

ఇంద్రకీలగిరికి దక్షిణ శిఖరప్రాంతమున అర్జునుడు తప మాచరించిన స్థలమని చెప్పబడు చిన్న కట్టడమొకటి యిప్పటికిని కాన్పించుచున్నది.

శ్రీకృష్ణవేణి యీ కొండలమధ్య బహుస్వల్పద్వారమున ప్రవహించుచుండెడిదట. తనపతియగు సముద్రునిం జేరనుత్సాహముతో బోవ నవకాశము చాలనందున, పార్వతీ పరమేశ్వరుల బ్రార్థింప, బెజవాడ—సీతానగరములకు మధ్యనుండు కొండభాగమును పరాశక్తి యెత్తి కొంత దూరముగ పడవైచెనట. ఆభాగమే యిప్పు "డెన మలకు

దురు” అని పిలువబడు గ్రామముగ కృష్ణాతీరమున కలదు.

బ్రాహ్మణవీధిలో మల్లేశ్వరాలయమున కెక్కుమెట్ల సమీపమున జమ్మిదొడ్డియను నొకస్థలముకలదు. అందొక మంటపముకలదు. ఆ మంటపస్తంభములయందును, పరిసరశిలలయందును నలువదియారు శాసనములను చూచితినని “హెయాంగ్ట్సియాంగు” అను చీనాదేశపు బౌద్ధయాత్రికుడు తనయాత్రా చరిత్రయందు వ్రాసియున్నాడు. ఈ శాసనమున దుర్గాక్షేత్రవిశేషముల ననేకములను వర్ణించియున్నవి.

పూర్వ మీదేవతకు నరబలులిచ్చు యాచారముండెడి దని చరిత్రలు తెలుపుచున్నవి.

ఈమధ్య హిందూరాజుల పాలన మంతరించి దేశము విదేశీయుల పరమైన వెనుక కొంతకాల మీక్షేత్రము పూజ పురస్కారములు సరిగాలేక దేవాలయములు నామావశిష్టములై కొండ యెక్కుటకు సరియైనదారి లేక పాదలతోను, ముండ్లతోను, దుష్టజంతువులతోను నిండియుండగా, రమారమి నలువది సంవత్సరముల క్రిందట శ్రీ పరదేవతారాధకులును, శ్రీ విద్యాసర్వజ్ఞులును, యతివరేణ్యులునగు శ్రీ పరమహంస శ్రీ పరమశివేంద్ర సరస్వతీ స్వాములవారు (జ్ఞానానంద స్వాములవారు) విశేష శ్రమకోర్చి, ఉదారవంతులగు నగరవాసుల యాదరమునను, దుర్గాదేవి ప్రేరణవల్లను, తాముమాత్రము నిమిత్తమాత్రులుగ నిలబడి దేవాలయమునకిరుప్రక్కలను రాతితో చక్కని సోపానములు కట్టించి, ముఖమంటపములను, కళ్యాణమంటపమును కట్టించి, ఆలయములచుట్టును నేలకు నాపరాళ్లు పరిపించి, యింకా స్వామి ఆలయముపై విమానమును, యాత్రికులకు వసతిగృహములను, వేద, శాస్త్ర పాఠశాలలకు గృహములను, యతులు నివసించుటకు మఠమును కట్టించి, ఆ మఠమునందు శ్రీజగద్గురు శంకరాచార్యుల మూర్తిని ప్రతిష్ఠించి, మొత్తము సుమారు రెండులక్షల రూపాయిల కైంకర్యములు చేయించి, యిప్పటికి సుమారు 16 సం॥ల క్రిందట యిచ్చటనే సిద్ధినొంది సమాధిస్థితులైరి. అంతకుముందు కొండ యెక్కుటకైనను వెఱచుచుండెడి స్థితిలో, యిప్పుడు ప్రతిదినమున్ను దుర్గాదేవి దర్శనార్థము మ్రొక్కుబడులు చెల్లించుకొనుటకును పట్టణమందలి భక్తవరులే గాక, కాశీరామేశ్వర యాత్రలకు పోయివచ్చు యాత్రికులందరును, విధిగానిచ్చటదిగి, కృష్ణానదిలో స్నానమాచరించి, కొండయెక్కి దేవిదర్శనము చేసుకొని పోవుచుందురు.

కృష్ణానదికి ఆవలవైపుననున్న సీతానగరమునకు రెండుమైళ్ల దూరములో “ఉండవల్లి గుహలు” కలవు. అందొకప్పుడు అనంత పద్మనాభస్వామి మహదైశ్వర్యముతో గూడిన యుత్సవములనుభవించెను. అనంతరమది బౌద్ధులవశమై కొంతకాలము బౌద్ధసన్యాసులుండు మఠముగనుండెను. ఇప్పుడది పాడుపడియున్నది.

ఓం తత్సత్

హరికథా లక్షణము

పండిత హరిదాసహంస పాతూరి మధుసూదనరావుగారు - భట్టిప్రోలు

హరికథలనే పేరుతో తౌర్యత్రికకళ ఈ కాలమున మిక్కిలి ప్రచారములోనున్నది. కొందఱీ కళను ఆధునిక ప్రవృత్తమని భావించు చున్నారు. ఇది వైదిక యుగమునుండియు నున్నదను విషయము నేటి వాఙ్మయములో విస్మృతమైనది. నృత్యగాన వచన వాద్యములు దీనికి అవయవములు. నృత్యగీత వాద్యములు తౌర్యములనబడును. త్రికమనగా మూడు అనియర్థము కనుకనే ఈ కళకు తౌర్యత్రికము లక్షణము. ఆంధ్రదేశమున ఈకళను బ్రవర్తింపఁజేసి ఆచార్యుఁడైన ఆదిభట్టనారాయణదాసుగారు వారు రచించిన “శ్రీ హరికథాఽమృతమ్” అను సంస్కృతగేయ కావ్యోపోద్ఘాతమున “తస్మాద్విద్వాన్ నైవ వదేత్ నైవ నృత్యేత్, దానకామా అస్మై ప్రజాభవంతి” ఇత్యాదికములైన పెక్కు శ్రుతిస్మృతి వాక్యములతో వైదికయుగమునాటిదిగా పేర్కొని తామాకళను ఉపాసించుటకుఁ గారణము అది సర్వజన తారణోపాయ మనియు భక్తిభావము ఆవశ్యకమనియు ఉద్ఘాటించినారు. “హరి” అనుశబ్దము శివకేశవ భేదము లేకుండ సమన్వయించఁదగినది కనుక ఈకళ “హరికథ” యనఁబడుట సార్థకమైనది. ఇది పారమార్థిక విషయ ప్రధానమైనది అగుటచే దీని ప్రచారమునకుఁ దగిన స్థానము దేవాలయము.

దేవాలయము

ప్రతిరోజునూ ఉభయ సంధ్యా సమయములలో శుచులై శుభమును సంకల్పించి నియమముగా ఇష్టదేవతను ధ్యానించుటయు మనః సమాధానము నందుటయు శ్రుతి తాత్పర్యము. ఈ ఆచారమునకు వీలైన పవిత్ర ప్రదేశము దేవాలయము. అనేక పూర్వసంస్కార పరిణామ ప్రాప్తములు మానవ శరీరములు. సంస్కారముల ననుసరించి ప్రవృత్తి యేర్పడును. ఫలాపేక్ష ననుసరించి దేవదర్శనాపేక్ష. ఎవరికే దేవునియందు భక్తి భావ మేర్పడునో వారాదేవాలయమునకే ఆరాధనాపేక్షతో వెళ్ళుదురు. ఆయాదేవాలయములందు ఆయాఉపాసకులకు ఇష్టమైన సాధనములునూ దృశ్యములునూ అమర్చబడి యుండుట ఆగమములు ఆలయ నిర్మాణ విషయమున నుద్ఘాటించినవి. దేవారాధకుల సంశయములు తీర్చుటకును అచటనుండి ఉత్సవాది కార్యక్రమము నిర్వర్తింపఁ జేయుటకును స్థానాచార్యులను పేరుతో నొకరుండుట విదితము. ఆలయమునకు వచ్చు ఉపాసకులకు బోధించుటకు నిగమాగమ పురాణేతిహాస జ్ఞానులుండుట అత్యవసరము. శ్రోతలకు విషయము శ్రావ్యముగా నుండ వలయును గదా! కనుకనే తౌర్యత్రిక కళ ప్రజానీకము ప్రబోధావసర ఖ్యాతినందినది. ఇట్టి కళ దేవాలయముల యందుగాక ఈ కాలమున గ్రామవీధులలో ప్రదర్శిత మగుటచే అనేక సంస్కారములు అనేక చిత్తవృత్తులు కలిగి వ్యవహార కలుషితములైన హృదయములలో పారమార్థిక దృష్టికి మాంద్యమేర్పడు చున్నది. ఏదేవుని గూర్చిన విషయము ఆదేవాలయములో నియమబద్ధముగా నుండెనేని శ్రోతలు కూడ ఆయానియమముల ననుసరించిన కృతార్థులగుదురు. క్రమబద్ధముగాక వక్తలేమి చెప్పినను శ్రోతలు వినుటయూ, కేవల శ్రోతృప్రియముగ వక్తలు ప్రహసనములు ప్రదర్శించుటయూ, సంఘము వైజ్ఞానికముగా పతనమగును. ఆలయములలో విగ్రహములు బాగుండుననియో శిల్పము బాగుండుననియో మాత్రమే భావించుటకన్న "ఆదియొక పవిత్ర ప్రదేశమనియూ, మహిమ మూర్తీభవించియుండుననియూ, దుష్టులకు ఇది భయంకరమనియూ, ఇత్యాది లక్ష్యభావము కలుగునట్లు యాత్రికులకు బోధించి ప్రజానీకమును మునుముందు దేవాలయములద్వారా ఉద్ధరింపచేయుటే ఆగమముల యుద్దేశము. అట్టి పవిత్రభావములు కూర్చుటకే కవిపండిత కథకగాయకులకు ఈనాముల నొసగి మున్నుపోషించిరి. ప్రజాసామాన్యమునకు బోధింప తగినది హరికథలనబడు సంగీతకథ ఇపుడు మిక్కిలి ప్రచారమున నున్నది.

హరికథ ఎట్లుండవలెను ?

ఈ విషయము ముఖ్యముగా ఆలోచించ వలసివచ్చినది. ఇపుడు లాక్షణికముగా లేదనుటకన్న ఎట్లుండ వలెనో నిర్ణయమైనపుడు ఆలక్షణము ననుసరించుట కళోపాసకునకు సన్మార్గము. హరికథకు నాయకుడు ఇష్టదైవము. మహిమ విషయము. వేదశాస్త్రతత్వ జిజ్ఞాసువు అధికారి. దేవతోపానన ద్వారా ఐహికాముష్మిక సౌఖ్యము ఫలము. గాన నృత్యవాద్య ప్రవచనము సాధనము. దీనికి ప్రప్రదమాచార్యుఁడు సర్వశాస్త్రపారంగతుఁడైన నారదమహర్షి యనవచ్చును.

శ్లో॥ దేవదత్తా మిమాం వీణాం స్వరబ్రహ్మ విభూషితాం।
మూర్ఛయిత్వా హరికథాం గాయమానశ్చరామ్యహం॥
భాగవతమ్. స్కం. అధ్యా। 6 శ్లో. 33

అనుచూ సమాధానించుట గమనింప తగును. కవి పండితగాయకులై మధుర బోధనా విధానమున నారితేరి హరికథ చెప్పువారు నారదాంశ సంభవులనుట అతిశయోక్తి కాదు. నారద మహర్షిచే ఉపదిష్టుడైన వాల్మీకిమహర్షి శ్రీమద్రామాయణము రచించి కుశలవులచే గానము చేయించుటచే కుశలవులు ప్రముఖకథకులైనారు. కవిత్వము నందునూ గానము నందునూ సిద్ధులైనవారు తాళలయలెఱిఁగి యతిప్రస్తారములు గమనించి అనుష్టుప్ మొదలు అన్ని వృత్తములునూ సర్వజన శ్రావ్యముగా గానముచేయగలరు. లయగ్రాహి భుజంగప్రయాత మందాక్రాంతా ద్యనేక వృత్తములు గేయములుగా నుపయుక్తములగుట స్పష్టమేకదా! కవనము గానము శాస్త్రపరిచయము కలిగి యుండుట సమర్థకథకలక్షణము.

గానమువలన ప్రయోజనము

సామాన్యముగా ఇంద్రియ గోచరముకాని భగవత్తత్త్వము ననుభవించుటకు తక్కిన కళలకన్న గానకళ సన్నిహిత సాధనము. కనుకనే

శ్లో॥ గీతి జ్ఞానేన యోగస్స్యాత్ యోగాదేవ శివైక్యతా।
కేవలం లౌకికం గానం నకుర్యాన్మోహతోఽపివా॥
(సూతసంహిత)

అని చెప్పబడినది. గానమునకు విక్షేపదశ లయదశయని రెండు విధములు. ప్రథమదశయందు స్వరప్రస్తారములు రాగఆలాపనాచాతుర్యము ప్రదర్శితమగును. లయదశయందు లక్ష్యనిష్ఠద్వారా ఆత్మానందానుభూతి కలుగును. లక్ష్యములేక ప్రవృత్తిలేదు. గానమునకు లక్ష్యము దైవమైనపుడు తదైక్యానుభవమునే యోగమనియు తత్ఫలము "శివైక్యత" అనియూ చెప్పబడినది. దేవాంకితముకాని గానము లౌకికము. దీనివలన ప్రాపం

చిక విషయసుఖమాత్రఫలముతో ఉపాసకునకు శక్తి క్షీణించును. కనుకనే భ్రాంతి సమయమున కూడ లౌకిక గానము "నకుర్యాన్మోహతోఽపివా" అని నిషేధింపబడినది. ఈ విషయము మనసున నుంచుకొనియే గానవైద్యాదులు స్మృతులందు నిషేధింబడినవి అనగా అప్రశస్తఫలము నిచ్చునటువంటివన్నీ భగవల్లక్ష్యముగాని కళలన్నియూ నిషేధింప తగినవని తాత్పర్యము. కనుక శ్రేయోదాయకముగా కళను గుర్తించుట వలన ఫలము

" అతో గీతప్రపంచస్య శ్రుత్యాదేస్తత్వ దర్శనాత్ ।
అపిస్యా త్సచ్చిదానంద రూపిణః పరమాత్మనః ।
ప్రాప్తిః ప్రభాప్రవృత్తస్య మణిలాభో యధాభవేత్ ॥"
(యాజ్ఞవల్క్య)

తా. గీతమునకు సంబంధించిన విషయములు శ్రుతులు మొదలైనవి. వాటి తత్వమునవగతము చేసికొనుట వలన సచ్చిదానంద రూపమగు పరమాత్మను పొందుట యను ఫలము కలుగును. దీపకాంతిలో తిరిగే వానికి రత్నము (అప్రయత్నంగా) లభించినట్లే ఆత్మప్రాప్తి కలుగును. అను మహర్షిబోధ యెవరు పూర్వపక్షము చేయగలరు? ఒకప్పుడు నారదుడు సనత్కుమారుని దరికేగి అధ్యయనము చేయింపుమని వేడగా ఋగాది వేదములు, పురాణేతిహాస, వ్యాకరణ, కల్ప, గణిత, దైవ, నిధి, తర్క, నీతి, నిరుక్త, భూత తంత్ర, ధనుశ్శాస్త్ర, జ్యోతిష, శిక్ష కల్ప, గారుడ, ముఖ్యవిద్యలన్నియు నేర్చితినని చివరకు "దేవజన విద్యాం ఏత ద్భగవోధ్యేతి" అన్నారు. "నృత్య గీతవాద్య శిల్పాది విజ్ఞానాని" అని శంకర భాష్యంపిమ్మట నారదుఁడు తన్మహర్షిచే బోధితుడై ఆత్మానందము ననుభవించెను. కనుక తత్వవేత్తకు గానము సన్నిహిత సాధనము. హరికథకు నిది ప్రత్యేకమగునొక అంగము. గై=శబ్దే, యను వ్యుత్పత్తిచే గానమన బడునది ధ్వని విశేషము. "సరిగమపధని" యను సంకేతములకు లక్ష్యమైన సప్తస్వరశ్రుతులు ఉదాత్తానుదాత్త స్వరిత భేదముచే మంత్రములందు ఉపయుక్తములు. చిరకాలము తపము చేయు మహర్షులకు ఇవిశ్రుతములైనవి కనుక శ్రుతులను పేరు కలిగినది. ఎవరికేది శ్రుతమో అశ్రుతికాయన ఋషి. సప్తశ్రుతులకు క్రమముగా అగ్నివేశ, కశ్యప, గౌతమ, అంగిరస, భార్గవ, కౌశిక, వశిష్ఠులు ఋషులు.

మంత్రముల యందలి ఉదాత్తము – ని, గ, అనుదాత్తము = రి, ధ స్వరితము = స, మ, ప అనుధ్వనులు కలవి యనుటకు

ఉదాత్తే నిషాద గాంధారే అనుదాత్త ఋషభధైవతా ।
స్వరిత ప్రభవాహ్యేతే షడ్జ మధ్యమ పంచమాః ॥
పాణిని "శిక్ష"

ఇట్లనుటచే ఋషులు గానానుభవానందులనుట నిస్సంశయము. ఇట్టిగానము స(షడ్జ) మ (మధ్యమ) ప్రత్యాహారము చేయుట వలన సామశ్రుతులైనవి. దీనినే సామవేదమనుట సార్ధకము. మానవున కేకోర్కెయో, దానికేది ఫలింప చేయతగిన మంత్రమో దానినే శ్రుతులలో ఏవేళల గానము చేయవలెనో, ఆమంత్రమున కధిష్ఠాన దేవత యెవరో ఆదేవతకు ప్రియమగు రాగతాళ నృత్యము లెవ్వియో తెలిసి విధిగా ఆచరించుట వైదికగానము.

నృత్యము

"నృతీ = గాత్రవిక్షేపే" యను వ్యుత్పత్తిచే నృత్యమనగా భావానుకూలముగా శిరోముఖహస్త పాదాదిచలనమని తాత్పర్యము. హరికథకునకిది ముఖ్యావసరము. తాళలయానుసారముగా గేయభావము చూపించుచూ చేయబడునదియు నృత్యమనబడును. పాదవిన్యాసమును గూర్చి తండు మహర్షిచే చెప్ప బడినది కనుక తాండవమని పేరువచ్చెను. ఆగమములలో ఇట్టి నృత్య విశేషములునూ దేవతాప్రియములుగా కామికాగమములో చెప్ప బడినవి. విష్ణుప్రియమైనవి—విష్ణుక్రాంత నృత్యము ఘూర్జరీ రాగము, త్రిపుట తాళము—ఇంద్రునకు—సర్వ మంగళనృత్యం, కేదార గౌళరాగము, త్రిపుట తాళము; ఇట్లుగ్రహించి హరికథ చెప్పునపుడు ఆయాదేవతలకు ప్రియమైన రాగతాళ నృత్యములు గ్రహించి ప్రయోగించుటచే శాస్త్రీయమైన హరికథ యనబడును. అశ్వమేధము జరుగునెడ మార్జాలీయ స్థానమున స్త్రీలు నృత్యము చేయుట విధిగాజరుగును.

వీణాది వాద్యములు

ఇవి తంత్రీ సుషిరానద్ధాది భేదములచే అనేకవిధములు. ఇవియే వీణావంశీ మృదంగాదికములు. వీణమొదలైనవి స్వరప్రస్తారాను రంజక రాగ గేయములు లయానుసారము నినదింప చేయుటకు ఉపయుక్తములు. భేరీమృదంగాదికములు కొట్టబడుటచేతనూ మర్దింవబడుటచేతను వివిధ నాదోత్పాదకమై గేయభావముల నుద్దీపింప జేయును. వాల్మీకి రామాయణమున రావణాంతః పురవర్ణనా సంవర్భమున ఇరువది నాలుగు విధములుగా వీణ పేర్కొన బడినది. ఇప్పటి ఫిడేలు అను తంత్రీ వాద్యము పేరును బట్టి పాశ్చాత్య వాద్యమని కొందఱు భావించు చున్నారు. దీనిని హ్రస్వవీణ యనుట సమంజసము. వీణయన్నపుడు ఇపుడున్న మెట్లుకలిగిన నిర్దిష్టరూపమే స్ఫురణకు వచ్చును. అశ్వమేధ కాండ సావిత్రీష్టిలో

"అపవా ఏతస్మాచ్ఛ్రీ రాష్ట్రం క్రామతి యోఽశ్వమేధేన యజతే బ్రాహ్మణో వీణాగాధినౌగా యతః । శ్రియావా ఏత ద్రూపం యద్వీణా శ్రియమే వాస్మిన్ యద్ధత్తే ।

(భాష్యం)--వీణాయాం శ్రీరూపత్వం లోకే ప్రసిద్ధం దరిద్రోపి యథాశ్రియం ప్రాప్నోతి తదాని మస్య సుఖార్థం గాయకై ర్వీణా వాద్యతే

ఇత్యాదికములచే వీణావాద్యము సంపత్ప్రాప్తి సాధనముగా రేబవళ్ళు బ్రాహ్మణ క్షత్రియులు యథావిధిగా మ్రోయింతురు. ఇట్టి వీణావంశీ మృదంగాది వాద్యములు హరికథలం దనువాదనోపయుక్తములు.

ప్రవచనము

వేదములందు అనేక వాక్యములు దేవతాస్తోత్ర రూపకముగను విధులు నిషేధములు కథలు మొదలగు ననేక విధములుగా నున్నవి. పురాణములునూ సంహితలునూ అనువాదములే. ఋగ్వేదము నుండి అనేక వచన రూపమును సామమునుండి గానమునూ, యజుర్వేదము నుండి అభినయమునూ, అధర్వణము నుండి రసమునూ గ్రహించి బ్రహ్మ నాట్యశాస్త్రమును సృష్టించినట్లు

"జగ్రాహ పాఠ్యం ఋగ్వేదా త్సామభ్యో గీతమేవచ।
యజుర్వేదా దభినయాన్ రసానాథర్వణాదపి ॥
నాట్య "అధ్యా। శ్లో 17"

ఇట్లు సృష్టింపబడిన నాట్యశాస్త్రము ప్రప్రథమమున ఏకైక పురుషుని వల్లనే ప్రయుక్తమయ్యెను. నారదమహర్షి బ్రహ్మసభలో త్రిపుర సంహార కథను గానము చేయుట మొదలగు పురాణ వాక్యములు పరిచితములేకదా! సత్యనారాయణ వ్రతాదికము లందు గానవాద్య నృత్యములచే భగవంతుని కథలను చెప్పుకొనుచు రాత్రి మేలుకొను నియమము సామాన్యముగ నందరకు తెలిసినదే. ఏకపాత్ర ప్రయుక్తమగు హరికథ (సంగీత కథ)కు ఆహార్యము లేదు. దశవిధ రూపకములలో నిది "భాణరూపక" మని కొందరు భ్రాంతి పడుచున్నారు. భాణమున నీచుడు నాయకుడు. ఇందు షడైశ్వర్యపూర్ణుడైన భగవంతుడు నాయకుడు. లక్ష్మణరావుగారిచే కూర్పబడిన ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమునందు "హరికథ పీష్వాల కాలమున నొక హాస్యకవి నుండి యారంభమైన" దనుట అనాలోచితమే యన వచ్చును. భగవత్కథా విధానము గానవాద్య నృత్యములతో వైదిక యుగము నాటి నుండియు నున్నదే!

ముగింపు

ఇట్టి కళయొక్కటే యననేల? వైదిక యుగము నాటి వాఙ్మయము శిల్పములు రెండు వేల సంవత్సరముల నుండియు పరపరిపాలకులచే హరింప బడి క్రీ.శ. 1947 సం॥ము నుండిదేశము స్వతంత్రమై స్మరణమాత్ర యోగ్యములైనవి. వైకల్యము చెందిన అనేక శిల్పములు బయట పడవేయుదని భూగర్భములో మూల్గు చున్నవి. వీటి సముద్ధరణమునకు పూనుకొన్న దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఉన్నతోద్యోగులునూ ప్రశంసనీయులు. తిరుపతిలో హరికథకులకు శిక్షణ తరగతి పెట్టునట్లు పూర్వము ప్రకటించియూ ఉపేక్షింప బడిన హేతువేమో తెలియదు. హరికథనము మిక్కలి ప్రజానీకములో ప్రచార శాఖకు సంబంధించి అభ్యున్నతి హేతువైనది. కళలన్నియు నిప్పటికిని భారతదేశమున గురుశిష్య పరంపరాగతమై నిలిచి యుండుట ఋషిపుంగవుల ఆశీర్వచన భాగ్యముకదా!

ఓం తత్సత్

తంజావూరు దేవాలయములు

విద్వాన్ కాంచనపల్లి కనకాంబగారు - విజయవాడ

మన దేశములో నాయా స్థలములందలి గుళ్లు, గోపురములు, దేవాలయములు, భవనములబట్టియు అందలి శిల్పములు చిత్రములనుబట్టియు గొప్ప పట్టణములని యందుము. ఇతర దేశములలో, పార్లమెంటు భవనములు, ఉద్యానవనములు, రాజభవనములు శిల్పములు మొదలగునవి యున్న పట్టణములకు గొప్పపేరున్నది.

నేర్పరులైన శిల్పులు పూర్వము ఎంతెంత పనులు చేసినారనుకున్నారు? మనుష్యులు మృగములు మొదలగువానియొక్క యాకారములను రాతితో చెక్కుట, కొయ్యమీద చెక్కుట, మంటితో తయారుచేయుట, లోహములను కరిగి ఆయా ఆకారములుగా పోతపోయుట మొదలగువానిని శిల్పవిద్య యందురు. దీనినే "ఆర్కిటెక్చర్" అని ఇంగ్లీషులో నందురు. స్థాపత్యవిద్య యనునది యిదియే. ఒక శతాబ్దములో నున్న మనుష్యులు కొంతకాలమేగాని మరియొక శతాబ్దమువరకు బ్రతికి యుండరుగదా! దేశములోనున్న శిల్పములు, దేవాలగా

ములు, మొదలగునవి, వందలకొలది సంవత్సరములు పరిపూర్ణాకారములతోగాని, కొంత శిథిలమైగాని, నిలిచి యుండి ఆ దేశముయొక్క గొప్పదనమును జాటు చుండును.

చాల పురాతన శిల్పములు కట్టడములు గలవి పాశ్చాత్యదేశములలో, గ్రీసు, ఇటలీ, దేశములు మధ్య ప్రాచ్యదేశములలో భారతదేశము అని మిక్కిలి కీర్తి వహించుచున్నవి. అందు మన భారతదేశములో, వింధ్య పర్వతమునకు పైభాగము, దక్షిణ హిందూస్థానమనియు, దిగువభాగము దక్షిణ హిందూస్థానమనియు లేక దక్కన్ అని వ్యవహరించెదరు. ఉత్తర హిందూస్థానములో ఆగ్రా లోని తాజమహల్, అమృతసరములోని సిక్కుమతస్థుల బంగారుదేవాలయము, సౌరాష్ట్రములోని సోమనాథదేవాల యము, ఢిల్లీ, ఢూస్పీపట్టణములలో గల కోటలు రాజ భవనములు మొదలగునవి ప్రపంచములో పేరుగాంచిన కట్టడములు. కాని గుళ్లు, గోపురములు, శిలావిగ్రహములు కంచు రాగి మొదలగు లోహవిగ్రహములు, మొదలగు వాని విషయములోగాని, దక్షిణదేశము గొప్పదని చూచు వారికి తోపకపోదు. కొన్ని కొన్ని మంటపాదులను గాంచి నప్పుడు అవి దేవతానిర్మాణములో యనిపించును.

అట్టి దక్షిణదేశములోనున్న తంజావూరు దేవాలయము ఉనుగురించి, కొంత తెలిసికొందము. ఇది చెన్నరాజ ధానిలో తంజావూరు జిల్లాకు ముఖ్యపట్టణము. ఇది కావేరీనదీకాలువల నీటిపారుదల గలదియై సస్యసమృద్ధి యైనది. ఫలవృక్షములతో నిండిన తోటలు, దొడ్లుకలదియై మిక్కిలి భాగ్యవంతమయినది. ఇచ్చటికి చెన్నపట్టణము 220 మైళ్ళు. ఈ తంజావూరును రాజధానిగా చేసికొని చోళరాజులు, తరువాత విజయనగరమునకు, సామంతు లైన నాయకరాజులు పాలించిరి. వారి తరువాత 1656–1675 మధ్యకాలమున నీ పట్టణమును మహారాష్ట్ర ప్రభువులు పాలించిరి. 1855 లో బ్రిటీషువారివశ మయినది.

తంజావూరు ప్రాచీనకాలమునుండియు దక్షిణదేశమున గొప్ప రాజధానిగ నుండి సకల కళలకు విద్యలకు స్థాన మయి విలసిల్లినది. ఇందు ప్రాచీన నాగరికతా చిహ్న ములు అయిన హిందూదేవాలయముల ప్రాముఖ్యత గమ నింపదగినది. ఇచ్చట గల పెరియకోయిల్, బృహదీశ్వ రాలయము జగద్విఖ్యాతిగన్నది. వీరచోళుడను రాజు ఈ దేవాలయమును నిర్మించెను. అందు ఒకే రాతితో చెక్కబడిన పెద్ద నందిగూడ స్థాపించెను బృహదీశ్వ రాలయముయొక్క విమానమును, ఈ నందిని జూచుటకు నేటికిని దేశదేశములనుండి జనులు వచ్చుచుందురు.

బృహదీశ్వరుడు పేరునకు తగినట్లే యుండును. పాను వట్టం డయామీటరు (అనగా మధ్యకొలత) 30 అడుగులు. ఇక నందలి లింగము ఎత్తు 14 అడుగులు. దాని డయా మీటరు మధ్యకొలత 5 అడుగులుండును. ఎత్తుపీటమీద ఈ లింగము స్థాపించబడియున్నది. రెండంతస్థుల మేడ మీదికి వెళ్ళి లింగమున కభిషేకము చేయవలెను. అమ రావతిలోకూడ మేడ ఎక్కి అభిషేకము చేయవలెను గదా! గుంటూరు సమీపములో నున్నవారు దీనిని చూచి యుందురు. ఈ బృహదీశ్వరాలయములో నున్న నంది చాల పెద్దది. ప్రపంచములో నింతపెద్ద నంది ఎచ్చటను లేదందురు. అది ఒకే శిల. ఆ నంది మనవైపు చూచు చున్నట్లే యుండును.

ఇచటి అమ్మవారు కామాక్షి. మూలవిరాట్టు కామాక్షి బంగారువిగ్రహము. కనకమయమగు మూలవిరాట్టు ఇంకెక్కడను లేదు. 1½ అడుగుల యెత్తు. చాల మనో హరముగ నుండును. ఆ అమ్మవారికి ఒక భక్తుడు నూరు కోట్ల కుంకుమార్చన సంకల్పించి దినమునకు పదివేల చొప్పున నిప్పటికికూడ జరుపుచున్నాడు.

ఈ దేవాలయమునకు రెండు ప్రాకారాలున్నవి. రెండవ ప్రాకారమధ్యలో నున్న గుడిమీద విమానము హిందూ దేవాలయములన్నిటిలో మిక్కిలి గొప్పది. ఇది 96 అడు గుల చదరముగల పునాదిమీద 208 అడుగుల యెత్తుగా కట్టబడినది. ఈ విమానము మీద శిఖరము ఒక నల్లశానం బండతో చెక్కిచేయబడినది. ఈ పెద్దబండను ఆ శిఖరము పైకి నెక్కించుటకు 5 మైళ్ళ దూరమునుండి గుడి విమా నము చివరివరకు ఏటవాలైన రోడ్డును ముందు ఏర్పాటు చేసి ఆ రోడ్డుమీదుగా నా బండను కూలీలచేత దొల్లించు కొని వచ్చి శిఖరముమీద పెట్టిరని చెప్పుకొందురు. మూలస్థానేశ్వరుని గోపురము నీడ ఎచ్చటను పడదు. సూర్యునిగతి ననుసరించి ఉదయము ఒకప్రక్క, సాయం కాల మొకప్రక్క నీడపడుట సహజముగదా! ఈ గోపురపు నీడ గోపురమునందే యిమిడియుండును.

ఇది చాల చిత్రమైనది, చూడదగినది. ఈ శివాలయ గోపురప్రాకారము మిక్కిలి ప్రాచీనమైనదిగా గనబడు చున్నది. దీనిని 1330లో కాంచీపుర రాజొకడు నిర్మించె నందురు. ఈ గోపురమునకు, దేవాలయమునకును మధ్య ప్రసిద్ధమైన పెద్ద రాతినంది యున్నది. ఇది 16 అడుగుల పొడుగు 12 అడుగుల ఎత్తు ఉండును. 400 మైళ్ళ దూరమునుండి ఈ పెద్ద రాతిని తెప్పించి నందిగా చెక్క బడినదట. దీనికి ప్రతిదినము తైలముతో అభిషేకము చేయుదురు. అందువలన నది మెరయుచు కంచువిగ్ర హమాయన్నట్లుండును.

ఇచ్చట గమనింపదగిన చిత్రమొకటి యున్నది. గోపురమునకు పైన విష్ణువిగ్రహములు, ప్రాకారములోపల శివుని విగ్రహములును నుండుట; పెద్ద గోపురమునకు ఉత్తరముగా సుబ్రహ్మణ్యదేవాలయమున్నది. బృహదీశ్వరాలయము కట్టిన శిల్పికుమారుడే ఈ దేవాలయము కట్టెనందురు. ఇందులోకూడ చక్కని శిల్పచాతుర్యము కనబడుచున్నది. ఈ గుడియొక్క సోమసూత్రమునుండి బయటికి వచ్చు అభిషేకజలమును యాత్రికులు పుచ్చుకుందురు. ఈ తంజావూరులో సరస్వతీమహలులో గల పుస్తక భాండాగారము చాల ముఖ్యమైనది. అనేక సంస్కృతాంధ్రగ్రంథముల వ్రాతప్రతులిచ్చట లభించి అచ్చువేయబడి ప్రకటింపబడినవి.

తంజావూరి పట్టణమున అరవవారి తరువాత తెలుగువారే ఎక్కువగా కనిపించుచున్నారు. ఈ ప్రాముఖ్యమే ఇచ్చటి సరస్వతీమహలుసందలి పుస్తకముల విషయమునకు గలదు. ఇచ్చట సంస్కృతము తరువాత తెలుగు భాషయందే ఎక్కువ గ్రంథములు గలవు.

సంగీత సాహిత్యములకు తంజావూరు ఉనికిపట్టు. కొండపల్లి బొమ్మలలో తంజావూరు బోగంమేళంసెట్టు ఇప్పటికిని కొని సంక్రాంతి బొమ్మలకొలువులో మన బాలికలు పెట్టుకొనుచున్నారు. తంజావూరు నాగరికత ఆసేతు హిమాచలము ప్రసిద్ధము.

ఓమితి శివమ్

(ఆల్ ఇండియా రేడియోవారి సౌజన్యముచే ప్రచురితము)

ఉపాసనా రహస్యము

జ్యోతిష విద్వాన్, ఆగమవిశారద తంగిరాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు - వెల్లటూరు

(1)

భారతదేశము ధర్మప్రధానక్షేత్రమని సృష్ట్యాదినుండియూ సర్వవాది సమ్మతము. అట్టి ధర్మము నిగమాగమరూపమగు వేదమై వెలయుచున్నది.

"వేదప్రణిహితోధర్మః అధర్మస్తద్విపర్యయః" అనుటవలన వేదచోదితమైనదే ధర్మము, విరుద్ధమైనది అధర్మమని తెలియుచున్నది. వేదము మంత్ర బ్రాహ్మణ ఉపనిషద్రూపమై కర్మ, ఉపాసన, జ్ఞానప్రతిపాదకమై లౌకిక అలౌకిక పారమార్థిక విషయములకు నిలయమై అపౌరుషేయమై సర్వవిద్యలకు మూలభూతమై యలరారుచున్నది.

అట్టి వేదము పరా, అపరా, అను ద్వివిధ భేదములతో కర్మ, జ్ఞానములకు కారణమై యున్నది, "ద్వేవిద్యే వేదితవ్యేచ పరాచైవాఽపరాతథా" అను శృతివలన అపరారూపము ఋగ్యజుస్సామాఽథర్వణములను చతుర్విధ భేదములతో మంత్ర బ్రాహ్మణాత్మకమై కర్మకాండము బోధించునదిగనూ పరారూపము ఉపనిషదాత్మకమై ఉపాసనాకాండమను అవాంతరభేదముతో జ్ఞానకాండము బోధించుచూ ధర్మజ్ఞానములకు పదునాల్గు విద్యలకు మూలమై యున్నది.

పురాణ న్యాయ మీమాంసా ధర్మశాస్త్రాంగ మిశ్రితాః
వేదాః స్థానాని విద్యానాం ధర్మస్యచ చతుర్దశ ॥

అట్టి మంత్ర బ్రాహ్మణ ఉభయాత్మక అపరారూపమగు వేదము అనిష్టరూపమగు మృత్యువును పోగొట్టుకొని యిష్టరూపమగు స్వర్గాది సుఖమును బొందుటకు సాధనమగు అగ్నిహోత్రాది సహస్ర వత్సర సత్రయాగాంత కర్మలను బోధించి తత్కర్మాచరణముద్వారా కామచార కామవాద కామభక్షణ మొదలగు స్వేచ్ఛాచార రూప జనన మరణ దుఃఖ సంసార సముద్రమును తరించి బహు కాలిక సౌఖ్య ప్రతిపాదకమగు స్వర్గమును బొందించునదియై యున్నది. ఇట్టి కర్మకాండమును బోధించు సూత్రములను అపస్తంబాది మహర్షులు కల్పమను వేదాంగముగా వ్రాసి యున్నారు. యీ సూత్రములలో నిర్ణయించు కర్మలలో కలుగు పరస్పరభేదములను చర్చించి వేదవాక్యములకు ఏకత్వము సాధించి జైమినిమహర్షి పూర్వమీమాంసా శాస్త్రమును రచించెను.

ఇట్లు వేదచోదితకర్మలు ఆచరించుటవలస పురుషునకు అనేక జన్మపరంపరలలో ప్రాప్తమైన పాపము క్షయమై పరమేశ్వరుని అనుగ్రహము పొందుటయున్నూ జన్మతః ప్రాప్తమగు దేహమే దేవుడుగాడనియూ దేహమందుగల జీవుడు వేరనియూ అట్టి జీవుడు కించిజ్జ్ఞుడనియూ అసంఖ్యాక బ్రహ్మాండ నిర్మాణకర్తయగు పరమేశ్వరు డొక్కడున్నాడనియూ ఆతడు సర్వజ్ఞుడనియూ ఆ సర్వజ్ఞుడగు పరమేశ్వరుని ప్రీత్యర్థము కర్మలుచేశిన ఆ కర్మఫలముచే పరమేశ్వరుని అనుగ్రహము పొందుటకు వీలగుననియూ ఆతని యనుగ్రహమువలన సర్వ కోరికలు పొందగలుగుననియూ అందుచే పరమేశ్వరుడు సేవ్యుడనియూ జీవుడు

సేవకుడనియూ సేవ్యసేవకభావములచే భగవదనుగ్రహము పొందుటయే కర్మసిద్ధాంతమునకు ముఖ్యాంశమని మీమాంసా శాస్త్రము బోధించుచున్నది.

ఇట్లు కర్మానుష్ఠానమువలన చిత్తశుద్ధిగలిగి కర్మఫలముచే దేవలోకములనుపొంది పుణ్యవిశేషములచే సౌఖ్యములనుపొంది "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి" అనుటవలన తిరిగి జన్మలనుపొంది తిరిగి కర్మానుష్ఠానములను జేయుచూ ఎన్నటికీ మోక్షమును పొందలేక మోక్షము గోరువారికి పరారూపమగు వేదము ఉపనిషదాత్మక జ్ఞానకాండమును బోధించుచున్నది—

ఉపనిషత్తులలో బోధింపబడిన బ్రహ్మవస్తువు సర్వవ్యాప్తమగుటవలననూ స్వప్రకాశమగుటవలననూ నిర్గుణమగుటవలననూ నిరవయవమగుటవలననూ సత్తామాత్రమగుటవలననూ సజాతీయ విజాతీయాది భేదములు లేకపోవుటవలననూ అద్వయమగుటవలననూ అట్టి వస్తువును సేవ్య సేవకభావముచేగాని రాగద్వేషములతోగూడిన కర్మఫలముచేగాని పొందుటకు శక్యము గానందువలన చిత్తశుద్ధిచే గల్గిన మోక్షేచ్ఛవల్ల నిరపేక్షజ్ఞానముబొంది బ్రహ్మసాక్షాత్కారమునకై సద్గురువు నాశ్రయించి వేదాన్తవాక్యశ్రవణముచేసి తదర్థమనన నిదిధ్యాసలచే జీవుడు బ్రహ్మముకంటె వేరుగాడనియూ అజ్ఞానముచే అన్యధర్మములను తనయందు చూచుటవలన జీవుడు కర్తృత్వ భోక్తృత్వములతో సుఖదుఃఖములను పొందుచున్నాడు గాని జీవునకు సుఖదుఃఖములు లేవు, సాక్షిమాత్రుడు చిద్రూపుడనియూ బ్రహ్మముకంటె వేరుగాడనియూ తెలుసుకొని నిరపేక్ష జ్ఞానముచే అద్వయానందమును పొందుటకు వేదము పరారూపమగు జ్ఞానకాండమును బోధింపుచున్నది. ఇట్టి జ్ఞానకాండమును వేదవ్యాసులు "ఉత్తరమీమాంస" యను పేరుతో సూత్రములను రచించగా 'ఉత్తర మీమాంస' యను పేరుతో శంకరభగవత్పాదులు భాష్యమును రచించియున్నారు.

ఇట్లు వేదములు స్వర్గాఽపవర్గరూపములగు కర్మజ్ఞానములను ధర్మమును ప్రతిపాదించుచూ సృష్ట్యాదినుండియూ సజాతీయ జాత్యాలంబనము కల్గి ప్రకాశింపుచున్నవి. అట్లు వేదములు దుర్జ్ఞేయములై గంభీరార్థకములై సర్వజనజ్ఞేయములు గాకపోవుటవలన వానిని తెలుసుకొనుటకుగాను మహర్షులు వేదాంగములను వేదార్థోప బృంహితములగు పురాణేతిహాసములను ధర్మశాస్త్రములను దార్శనికములను మొదలగు పదునాల్గు విద్యలను రచించి వాని సహాయముచే వేదార్థములను తెలియునట్లు అనుగ్రహించియున్నారు.

ఇట్లు కృత త్రేతా ద్వాపర యుగములు చనగా రాబోవు కలియుగము మిగులపాపభూయిష్ఠమై అల్పప్రజ్ఞాది దోషయుక్తులగు జీవులు బహుధన, కాయక్లేశ, విధినియమ సాధ్యమగు కర్మముల చేయుటకు శక్తులు గారనిన్నీ దీర్ఘకాలాభ్యాససాధ్య చిత్తశుద్ధిపూర్వక నిర్విశేష జ్ఞానసంపాదనము అసాధ్యమనియూ, పరశివుడు జ్ఞానకాండాంతర్గతమగు ఉపాసనాకాండమును వేదప్రామాణ్యమగు ఆగమశాస్త్రములద్వారా ప్రసాదించెను.

తపః పూర్వం కృతయుగే త్రేతాయాం యజ్ఞమేవచ।
ద్వాపరే దానమిత్యాహుః కలౌభక్తి ర్గరీయసీ॥

అను మనుస్మృతి ప్రమాణముచే కలియుగమందు భక్తికన్న భగవంతుని అనుగ్రహము పొందుటకు వేరుమార్గములు ఉపయోగింపవు—ఘోరమగు కలియుగమును గురించి శివునిగూర్చి పార్వతీ ప్రశ్నము—

ఆయాతే పాపిని కలౌ సర్వధర్మ విలోపిని।
దురాచారే దుష్ప్రపంచే దుష్టకర్మ ప్రవర్తకే।
సవేదాః ప్రభవత్తత్ర స్మృతీనాం స్మరణం కుతః।
నానేతిహాస యుక్తానాం నానామార్గ ప్రదర్శినాం।
బహులానాం పురాణానాం వినాశో భవితావిభో।
తదాలోకా భవిష్యంతి ధర్మకర్మ బహిర్ముఖాః।
జాయన్తేచ మ్రియంతెచ తేషాం మోక్షేన విద్యతే।
కెనోపాయేన దేవేశ ముచ్యతే వద మే ప్రభో—

ఇతి ప్రశ్నే—శివోక్తిః

శృణుదేవి ప్రవక్ష్యామీత్యారభ్య॥
ఆగమోక్తేన విధినాకలౌ దేవాన్ యజేత్సుధీః।
కలావాగమ ముల్లంఘ్య యోన్యమార్గే ప్రవర్తతె।
నతస్య గతిరస్తీతి సత్యం సత్యంన సంశయః।
కలౌ తంత్రోదితా మంత్రాః సిద్ధాస్తూర్ణ ఫలప్రదాః।
శస్తాః కర్మసు సర్వేషు జపయజ్ఞ క్రియాదిషు।
నిర్వీర్యాః శ్రౌతజాతీయాః విషహీనోరగాఇవ॥

అనుటవలన కలియుగమందు భగవదనుగ్రహము పొందుటకు ఆగమశాస్త్రములలో చెప్పబడిన భక్తిమార్గముకన్న విశేషమైన మార్గము లేదని తెలియుచున్నది.

ఇట్లు శివప్రణీతములగు శాస్త్రములలోని ఉపాసన భక్తిని విచారించి నారదాదిమహర్షులు సకలజనోపయోగముగా భక్తిశాస్త్రమును నవవిధములుగా విభాగించి సూత్రగ్రంథములను రచించి లోకమునకు అనుగ్రహించియుండిరి.

(2)

సచ్చిదానందరూపుడగు బ్రహ్మ నిర్వికల్పుడు నిష్కలంకుడు నిరంజనుడు శుద్ధుడు నిరవయవుడు నిస్సంగుడు స్వప్రకాశుడు సత్తామాత్రుడు అద్వయుడు అగు పరమేశ్వరునివలన అనాదియగు ప్రకృతియను శక్తి ఆవిర్భవించి శబ్దరూపమై శబ్ద బ్రహ్మమని చెప్పబడుచున్నది.

అనాదినిధనా శక్తిః వాగుత్సృష్టా స్వయంభువా ।
శబ్దబ్రహ్మేతి తం ప్రాహుః సర్వాగమవిశారదాః ॥
ఇట్టి శక్తితో నిర్గుణుడగు శివుడు సగుణుడై సర్వకర్తయై పంచకృత్యస్వరూపుడై జగన్మయుడై సగుణరూపుడై యున్నాడు.

నిత్యః సర్వగతస్సూక్ష్మః సదానందో నిరామయః ।
వికార రహితస్సాక్షీ శివో జ్ఞేయ స్సనాతనః ॥
తచ్ఛక్తిభూతః సర్వేశోఽభిన్నో బ్రహ్మాది మూర్తిభిః ।
కర్తా భోక్తాచ సంహర్తా సకలస్స జగన్మయః ॥
అని నిర్గుణ, సగుణ లక్షణములు శాస్త్రములు బోధించు చున్నవి.

శివాభిన్నమగు శక్తివలన నాదము నాదమువలన బిందువు, నాదబిందువుల సంయోగమువలన సృష్టికి కారణమగు బీజము కల్గినవి. ఈ ప్రకృతిరూపమగు నాదబిందు బీజములను మూడున్నూ ఇచ్ఛాజ్ఞాన క్రియా శక్తులై సోమసూర్యాగ్ని రూపములై ప్రకాశింపుచున్నవి.

ఇట్లు సకలుడగు సదాశివునివలన పంచకృత్యములకు కారణములగు నివృత్తి, ప్రతిష్ఠా, విద్యా, శాన్తి, శాన్త్యతీతలను పంచకళలు ఉద్భవించెను. ఈ పంచకళలవలన సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహాఖ్యలగు పంచ కృత్యములకు అధిపతులై బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివులు పుట్టిరి. ఈ పంచబ్రహ్మలు పంచశక్తులగు ఇచ్ఛా, జ్ఞాన, క్రియా, చిచ్ఛక్తి, ఆనందశక్తులతో పంచ కృత్యములు నిర్వహించుచున్నారు.

సృష్టి—జగత్తును పుట్టించుట
స్థితి—పుట్టించిన జగత్తును రక్షించుట
లయము—పెంచిన జగమును నాశముచేయుట
తిరోధానము — ప్రపంచమును అణువులతోగూడా నాశమొనర్చి తిరిగి సృష్టివరకూ బీజరూపముగా నుంచుట.
అనుగ్రహము—బీజరూపముగానున్న జగమును తిరిగి సృష్టించుటకు అనుగ్రహించుట

ఈ తిరోధాన అనుగ్రహములే బంధమోక్షములేగూడ చెప్పబడును. అనగా యీశ్వరుని మాయవలన బంధము గలిగిన జీవునకు సదాశివుని అనుగ్రహమువలన మోక్షము గల్గును.

సకలుడగు సదాశివుని మూర్ధ్నవలన యీశానుడు, ముఖమువలన తత్పురుషుడు, హృదయమువలన అఘోరుడు, గుహ్యమువలన వామదేవుడు, పాదములవలన సద్యోజాతుడు, పంచభూతస్వరూపులై పంచ బ్రహ్మలు పుట్టిరి. ఈ పంచబ్రహ్మలను ముఖములతో పరమేశ్వరుడు పంచభూతములగు పృథివీ, జల, అగ్ని, వాయు, ఆకాశ రూపబ్రహ్మాండరూపుడై పంచముఖ పరమేశ్వరు డాయెను.

ఇట్టి సకలునివలన షడధ్వములు, అనగా కళాధ్వము, తత్త్వాధ్వము, భువనాధ్వము, వర్ణాధ్వము, పదాధ్వము, మంత్రాధ్వములను షడధ్వములు శివశక్త్యాత్మకమై శక్త్యాత్మక విమర్శబిందువువలన వర్ణ, పద, మంత్రములను మూడు అధ్వములున్నూ శివాత్మక ప్రకాశ బిందువువలన కళా, తత్త్వ, భువనములను మూడు అధ్వములున్నూ ఉద్భవించెను. ఇట్లు షడధ్వములవలన పంచాశత్తత్త్వములతో అన్యోన్య సంయోగమువలన సమస్త భువనములు శివ, శాక్త, విష్ణు, సౌర, గాణాపత్య బౌద్ధములను షణ్మతములకు మూలములగు సర్వమంత్రములున్నూ సర్వవిద్యలున్నూ ప్రణవమంత్రమునుండి ఆవిర్భవించి అండాండ, బ్రహ్మాండ, సమష్టి రూపమై వెలయుచున్నది.

పంచముఖుడగు పరమేశ్వరుని ముఖములనుండి పరా రూపమగు శబ్దబ్రహ్మము పశ్యంతీ, మధ్యమా, వైఖరీ రూపములనుపొంది సమస్త వేదశాస్త్ర పురాణ ఆగమ మీమాంసాది సకల వాఙ్మయరూపమై వెలువడెను.

కారణబిందువునుండి పుట్టిన శబ్దబ్రహ్మరవము అవ్యక్తమై స్వాత్మయందుండి పరారూపమునూ, ఆరవమే నాభిపర్యంతమువచ్చి వాయురూపమునుపొంది అభివ్యక్తమై విమర్శరూపాత్మకమై మనస్సుతోకూడి సామాన్య శబ్దముతో ప్రకాశకార్యబిందుమయమై పశ్యంతీరూపమునూ ఆ శబ్ద బ్రహ్మమే వాయురూపముతో హృదయమువరకూ వచ్చి నిశ్చయాత్మకమైన బుద్ధితో కలసి విశేషస్పంద ప్రకాశరూపమగు నాదముకలదియై మధ్యమారూపమున్నూ ఆశబ్దబ్రహ్మమే వదనమువరకూ వాయురూపముతో వచ్చి కంఠమందు గల వర్ణరూపమును (అక్షర) పొంది స్పష్టముగా శ్రవణేంద్రియమునకు తెలియునట్లు ప్రకాశ రూపాత్మక బీజరూపమై వైఖరీరూపమును పొంది ముఖమునుండి వెలువడుచున్నది.

శృతి ॥ చత్వారి వాక్పరిమితా పదాని
తాని విదుర్బ్రాహ్మణా యే మనీషిణః ।
గుహాత్రీణి నిహితానేంగయంతి
తురీయం వాచో మనుష్యా వదంతి "ఇతి"

ఇట్లు శబ్దబ్రహ్మము నాదరూపమై ఆధారాది షట్చక్రములనుండి అకారాది క్షకారాంత పంచాశద్వర్ణాత్మకమై పంచాశత్తత్త్వరూపమునుబొంది బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివ, అధిష్ఠానములగు పంచాశత్కళలతో సోమ, సూర్య, అగ్ని ఖండములతో కాలరూపమగు ప్రజాపతి నామక సంవత్సరమై భూర్భువస్సువర్లోకములకు స్థానమైన బ్రహ్మాండరూపమునుపొంది తత్త్వాత్మకమై పిండాండ బ్రహ్మాండాత్మకమగు చరాచర రూపమై వెలయుచున్నది.

పిండాండమగు దేహమునందు అధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, అజ్ఞా, సహస్రారములను ఆరుచక్రములు వెన్నెముకయగు వీణాదండమును అంటి యున్నవనుట యోగశాస్త్ర ప్రమాణము. ఇట్లు ఆధార చక్రమునుండి సహస్రారచక్రమువరకూ ఆధారభూతమై ఆధారచక్రమున ముఖమునూ సహస్రారమున తోకయూ గలిగి సర్పమువలె ప్రకాశింపుచు, సర్వదా నిద్రావస్థను పొంది కుండలినీశక్తి ప్రకాశింపుచున్నది.

భుజంగాకార రూపేణ మూలాధారం సమాశ్రితా।
శక్తిః కుండలినీ నామ బిసతంతు నిభాఽశుభా॥ "ఇతి వామకేశ్వరతంత్రే"

ఇట్టి కుండలినీశక్తి సోమ, సూర్యాగ్ని, త్రిఖండాత్మక దేహమందుగల భూతరూపములగు చక్రములలో వామ, దక్షిణ మార్గములగు ఇడా పింగళా నాడులలో పరిభ్ర మించుచూ అకారాది పంచాశ ద్వర్ణరూపమునుపొంది పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీలను చతుర్విధభేద ములతో బయలు వెడలుచున్నది.

1. ఆధార చక్రము—నాలుగు దళములు—పృథి వీతత్వం—వ, శ, ష, స, 56 కిరణములు—

2. స్వాధిష్ఠాన చక్రము—అరు దళములు—ఉదక తత్వం—బ, భ, మ, య, ర, ల, 52 కిరణములు

1 (అగ్ని ఖండం, పది కళలు, 108 కిరణములు—)

3. మణిపూరక చక్రము—పది దళములు—అగ్ని తత్వం—డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ— 62 కిరణములు—

4. అనాహత చక్రము—పన్నెండు దళములు— వాయుతత్వం—క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ,—54 కిరణములు

2 (సూర్యఖండం, 12 కళలు, 116 కిరణములు—)

5. విశుద్ధి చక్రము — పదునారుదళములు—ఆకాశ తత్వం — అ. ఆ. ఇ. ఈ. ఉ. ఊ. ఋ. ౠ. ఌ. ౡ. ఏ. ఐ. ఓ. ఔ. అం. అః. 72 కిరణములు

6. అజ్ఞా చక్రము—రెండు దళములు—మనస్తత్వం- హం, క్షం, 64 కిరణములు

3 (సోమఖండం, 16 కళలు, 136 కిరణములు—)

ఇట్లు త్రిఖండాత్మక బ్రహ్మాండము, దేహమను పిం డాండమూ నాదబిందు కళాత్మకమై వెలయుచున్నది. ఈ త్రిఖండములలో ప్రథమఖండమగు అగ్నిఖండమునం స్వాధిష్ఠానమందు అధిదేవతయగు అగ్ని తన ఖండసమష్టి కిరణములగు 108తో బీజములగు పది అక్షరములనుండి వెలువడిన, ధూమార్చి, ఉష్మా, జ్వలినీ, జ్వాలినీ, విస్ఫు లింగినీ, సుశ్రీ, సురూపా, కపిలా, హవ్యవాహ, కవ్యవాహలను పది కళలతో (దేహమందుగల నాభినుండి క్రిందిభాగ మును) ఆవరించి వేసవికాలమును కలుగజేయుచున్నాడు-

ద్వితీయఖండమగు సౌరఖండములో అనాహతమందు అధిదేవతయగు సూర్యుడు తనఖండ బీజములగు యిరు వదిరెండు బీజములతో వెలువడిన, తపినీ, తాపినీ, ధూమ్రా, మరీచీ, జ్వాలినీ, రుచిః, సుషుమ్నా, భోగదా, విశ్వా, బోధినీ, ధారిణీ, క్షమా, అను పన్నెండు కళలతో తన ఖండసమష్టి 116 కిరణములతో తన ఖండమును ఆవరించి (దేహమందు నాభినుండి హృదయమువరకూ) వర్షాకాలమును గలుగజేయుచున్నాడు—

తృతీయఖండమగు సోమఖండములో ఆజ్ఞాచక్రమందు అధిదేవతయగు సోముడు తనఖండ బీజములగు పదు నెనిమిది అక్షరములతో వెలువడిన అమృతా, మానదా, పూషా, తుష్టి, పుష్టి, రతి, ధృతి, శశినీ, చంద్రికా, కాన్తి, జ్యోత్స్నా, శ్రీ, ప్రీతి, అంగదా, పూర్ణా, పూర్ణామృత అను పదునారు కళలతో తనఖండ సమష్టి 137 కిరణములతో తనఖండమును ఆవరించి (దేహమందు హృదయమునుండి నేత్రములవరకూ) చలికాలమును కలుగచేయుచున్నాడు-

ఇట్లు ప్రథమఖండమందు గల అగ్నిస్థానము రుద్ర గ్రంథిస్థానము, సంహారాత్మకము—జగద్దహన నామకమగు అగ్ని రుద్రరూపమును పొంది బ్రహ్మాండమును (పిండాండ మునుగూడా) దహింపజేయును అనగా సంహారము జేయును.

ద్వితీయఖండమందుగల సూర్యస్థానము విష్ణుగ్రంథి స్థానము, స్థిత్యాత్మకము - సంవర్తాత్మక వాయువువల్ల ప్రేరేపింపడిన మేఘములచే వర్షింపజేసి సూర్యరూపుడు విష్ణువు రక్షణజేయును.

తృతీయఖండమందుగల సోమస్థానము బ్రహ్మగ్రంథి స్థానము. సృష్ట్యాత్మకము - జ్యోత్స్నానామక అమృత స్రావమువలన సోమరూపుడగు బ్రహ్మ సృష్టిచేసి బ్రహ్మాండ మును (పిండాండమును) గూడా ఆనందింపచేయు చున్నాడు. (సశేషము)

భోగేశ్వర క్షేత్రము

కొలనుకొండ

సంపాదకుడు

శ్రీ భోగేశ్వర మహిమ!

శ్రీ కరంబయిశుభ శ్రీలచేదనరు మా కొలనుకొండ
గ్రామంబు నందొప్ప।
ఘనమైన కొండపై గల సమస్థలిని పానుపొందు
మందిరంబున దీప్తినున్న।
భోగేశ్వరుడు మహాభోగదాయకుడు యోగివందితుడు
సద్యోజాతభవుడు।
సగుణ నిర్గుణరూప సచ్చిదాత్మకుడు నిగమాంత
వేద్యుండు నిఖిలకారణుడు!
సర్వశక్తియుతుండు సాధుపాలకుడు పార్వతీసహితుడై
భద్రపీఠమున!
నందీశగణపతుల్ నతిజేసికొలువ బృందారకుల
దృశ్యతంది సేవింప।
పసజబాదులకైన వర్ణింపరాని ఘనతరానంద
చిద్ఘన దీప్తినాగ।
భాసిల్లుచున్నాడు భవపాశములను కోసివేయగజాలు
కోవిదుండతడు।
తాపత్రయాగ్ని సంతప్త మానవుల కాపాడి రక్షింపగల
మహామహుడు।
ముక్తసంగులకు సన్ముక్తిదాయకుడు భక్తుల పాలిటి
పారిజాతంబు।
శరణాగత త్రాణ బిరుదాంకితుండు వరదుడవ్యయుడు
జీవనదాత సుమ్మి।
చేరి సేవించిన చెందు సౌఖ్యంబు సూరిజనుల్
రండు సుఖదమీపదము।
అని పెద్దలాడగా వినియుంటజేసి పనిబూని సేవింప
జనితి నాగిరికి।
మార్గమధ్యంబున మనలుచున్నట్టి భర్గు విశ్వేశ్వరు
ప్రస్తుతి జేసి।
అన్నపూర్ణకు భక్తినంజలి వట్టిపన్నుగా శిఖరాన
నున్న భోగేశు।
పార్వతీనాథుని భవవిమోచకుని సర్వేశు సర్వాత్మ
సాధు సన్నుతుని,
పాదాంతికము జేరి ప్రణుతిగావించి తాదాత్మ్య
భావాన తన్మయనైతి,
"అస్తమించెను సూర్యుడమ్మరో యింక న్వస్థలే లె"
మ్మన్న జనవాక్య మొకటి।
వినవచ్చి యదటున గనుపిచ్చుచూడ ఘనమైన చీకటి
గనవచ్చె నంత।
అబలలం దుండరాదనెడు వాక్యములు విబుధులు
పలుకగా వినియుంట జేసి।
డెందమా దేవాంఘ్రియందె బంధించి వందనం
బొసరించి వచ్చినా నమ్మ।
అలద్వాపరమునాటి దాలింగమనుచు కలికిసా్కంధము
నందు గలదని వింటి।
అంతర్గతంబులై యష్టకోణములు వింతగాచెన్నొందు
విధము నేగంటి।
నిగనిగలాడెటి నీలంపుకాంతి జగమెల్ల
నింపగాజాలి నట్లుండె!
కడుపురాతన మంతు గానగారాదు నడుము నిడుప
కొలువ నలవియేకాదు!
భూమమైయొప్పునా భోగేశుపదము కామించి సేవింప
గతిజూపు నమ్మ।
తానుగా వెలసిన దైవంబటంచు పూని వచింతురా
భోగేశు మహిమ।
ఏమని వర్ణింపనే నేర్తు నమ్మ ధీమంతులకుగాని
తెలియరాదమ్మ।
తామసభావంబు తరలించి వేగ కామినీమణులార
కదలిరారమ్మ।
అలసింపక పర్వతాగ్రంబుజేరి బాలేందు శేఖరు
పదసీమ నిలిచి,
కరములు శిరముపై గదియించి మ్రొక్కి శరణంచు
వేడిన కరుణించు నమ్మ।
పదపదంబున శాంతి గదుర నాదేవు గదిసి సేవించిన
కైవల్య మబ్బు।
కామితార్థులకు తత్కామంబులిచ్చి కామధేనువువోలె
కాపాడగలడు।
ఆదిమధ్యాంతంబు లరయగాలేని వేదమూల
మతండనాది దేవుండు!
కాదు లేదను ఖేద వాదంబువీడి పోదమురారమ్మ
భోగేశు గొలువ।
ఘనత నావవేశుగనిన మాత్రమున తను మనస్తాపముల్
తాను గావొలగు
చిత్తమ్ముతత్ పదాయత్తంబుజేసి సత్తుచిత్తనియెడి
సౌఖ్యాబ్ధి తేలి

1903-4 ఆ ప్రాంతంలోనే మేజస్ట్రేట్ రావులపర్తి చలపతిరావుగారు కొలనుకొండకు మకాముగా వచ్చి శివ దర్శనం కానిది భోజనంచేయనన్న నియమం కలవా రవడంవల్ల చెక్కడు మెట్లతో వున్న కొండ యెక్కి భోగేశ్వరస్వామిని సేవించి "ఈ కొండకు మెట్లుకట్టడమంటే కైలాసానికి మెట్లు కట్టడమే. నేను మొదటిమెట్టుకు చందా యిస్తాను. మిగతావన్నీ చందావేసి వారి వారి పేరుతో మీరు కట్టించండి. తిరిగి నేనిక్కడికి మకాముగా వచ్చేలోపల కొన్ని మెట్లన్నా తయారుకావాలి." అని అగ్రహారీకులందరినీ హెచ్చరించి చెప్పి స్వామిని సేవించివచ్చారట. ఆవెంటనే చిన్న వెంకటశాస్త్రిగారు మెట్లు కట్టించడానికి ఆరంభించారు. మూడువంతులవి అయ్యే సరికి వారి జీవితం ముగింపుకావడంవల్ల బొమ్మకంటి విశ్వనాథశాస్త్రిగారు పూనుకొని కొదువ పూర్తిచేశారు. ఈ విధంగా భోగేశ్వరాలయ పునర్నిర్మాణం జరిగింది.

ప్రభువు అగ్రహారం ఇవ్వడంలో తరు, జల, పాషాణ సహితంగా సమర్పించడంవల్ల 1894-5 ఆ ప్రాంతాల నుండీ కొండ తూర్పుభాగం తప్ప తదితర భాగాలలో అక్కడక్కడ రాళ్ళు తొలిచి అగ్రహారీకులు ఉపయో గించుకుంటూ వచ్చారు. ఆవెనుక పి. డబ్లియూ వారూ, రైల్వేవారూ అగ్రహారీకులను ఆదలించి స్వామి నివసించే కొండలో పశ్చిమభాగం చాలావరకు గవర్నమెంటు ఉప యోగం నిమిత్తం లాక్కొని, క్వారీలు పెట్టి విక్రయం క్రిందకు దింపారు. క్రమేపీ వారూ వీరూ అంతా వేలం పాటలు పెట్టడం, కంట్రాక్టర్లు ధనం కుమ్మరించి వ్యాపారం హెచ్చించడం సహజమైపోయింది. తత్ఫలితంగా గుడి వెనుక కొండ చాలా దూరం నేలమట్టమయింది. 1949-50 మధ్యన ఆ నేలమట్టంలో గుంటలుపెట్టి రాళ్ళూ కంకరా తీస్తుంటే అగ్రహారీకుల భాగంలో కొంత సుల్మా బయటపడడమేకాక పి-డబ్లియు. వారి సరిహద్దు లలో ఉత్తర దక్షిణ దిక్కులందు కొన్ని సమాధులు బయటపడ్డవి. అవి పెద్ద పెద్ద నల్లరాతి బండలతో కట్టబడి వుండడమేకాక వాటిలో చిన్ని చిన్ని ఇనపసామాన్లూ, దడసరమైన కుండలూ మూకుళ్ళూ వున్నవి. ఈ సమా చారాలు గవర్నమెంటుకు తెలిసి వారితరపున అప్పుడు పురాతనశాఖా పరిశోధకులుగా విశాఖపట్టణంలో నివసిస్తూ వున్న రామచంద్రయ్యరుగారూ డాక్టర్ ఆర్. సుబ్రహ్మణ్యం గారూ ఇక్కడికి వచ్చి చూచి సమాధుల్లో దొరికిన సామాన్లు కొన్ని ఢిల్లీప్రభుత్వానికి పంపితే వారవి పరిశీ లించి "ఇవి షుమారు మూడువేల అయిదువందల సంవత్సరాలకు ముందు చేయబడినవనీ ఆ కాలంలో అక్కడ మహాయోధులు నివసించే పట్టణం వుండి వుంటుందనీ, ఆ సమాధులు ఆ యోధులవేననీ రిపోర్టిచ్చారు. ఆ రిపోర్టు ననుసరించి రామచంద్రయ్యరు గారూ, సుబ్రహ్మణ్యంగారూ చాలాసార్లిక్కడికి వచ్చి చూచి ఈ భోగేశ్వరక్షేత్రం ఆ యోధులకాలానికి పూర్వమే వున్న అనాదిక్షేత్రమేనని నిర్ణయించి ఈ క్షేత్రాన్ని పునరుద్ధారణ చేయవలెనన్న సందేశం ఇచ్చారు

అప్పటి ఆ పరిశోధనా సందర్భంలోనే చారిత్రక పరి శోధకులైన ప్రొఫెసర్ రామమూర్తిగారిక్కడికి వచ్చి చూచి "కృష్ణానదీతీరంలో భోగేశ్వరక్షేత్రం వున్నదనీ, అది గొప్ప మహిమగలదనీ" స్కాందపురాణంలో తాను చదివినట్లు చెపుతూ "ఆ క్షేత్రం ఈ కొలనుకొండ భోగేశ్వర క్షేత్రమేననీ, ఆ కాలంలో కృష్ణానది ఈ కొండప్రక్కనే ప్రవహిస్తూ వుండివుంటుందనీ నిర్ధారణచేస్తూ ఈ క్షేత్రాన్ని పునరుద్ధారణ చేయవలెనని ఒక వ్యాసం వ్రాసి భారతిలో ప్రకటించారు. ఇప్పుడీ కొండకు కృష్ణానది కరకట్ట మూడు మైళ్ళ దూరంలో వున్నది. ఇవి పురాతనశాఖా చారిత్రక పరిశోధన నిర్ణయ ప్రామాణిక విషయాలు

ఇటీవల భోగేశ్వరాలయ గర్భగృహంలో చెదలుపట్ట కుండా వుండడానికని 1954-నవంబరు 24-వ తేదీన సిమెంటు చేయించుటకు తలపెట్టి ఆ లింగం అడుగు భాగం అంతుచిక్కదన్న వదంతి ఎంత నిజమో చూతా మన్న కుతూహలంతో అంతా కుళ్ళగించేసరికి అంగుళం లోతున లింగంచుట్టూ ఎనిమిది కోణాలు గోచరించినవి. ఆ కోణాలమధ్యన అష్టదళపద్మంలో వున్నట్లున్నది భోగేశ్వరలింగం. దాని నానుకొని వున్న చెదలుపుట్టలు అణగకొట్టేసరికి లోపల లోయవలె ఒక కన్నం ఏర్పడ్డది. లింగానికి అడుగుమట్టం అంతు చిక్కతుందేమోనని ఆ లోయలో చేయి దూర్చి చూస్తే అంతు చిక్కలేదు సరిగదా అమరావతీ ద్రాక్షారామాది లింగాలకువలెనే లోవరుసన స్థూపాకారంగా గోచరించింది. గజన్నర పొడుగుగల కఱ్ఱబద్ద దూరిస్తే ఇంకా పోతుందేగాని అంతు గోచ రించదు. ఆ దేవరహస్యం అభేద్యమని తోచి పరిశీలన విరమించి సిమెంటుచేయించారేగాని ఆ దృశ్యం సదా కళ్లకుకట్టినట్లే వున్నది.

చాలాకాలంగా ఇక్కడ రాతిది బండీ ఇరుసుచక్రం వంటిది ఒకటి ఉన్నది. ఇది ఏమని? ఏ వృద్ధులనడిగినా "పూర్వం భోగేశ్వరస్వామికి ప్రభకట్టేందుకుగాను రాతిది బండీ వుండేదట. శిథిలమైన ఆ బండీచక్రమే యిది" అని అనేవాళ్ళు. ఉట్టి పుక్కిటిపురాణాలేనని అప్పు డను కున్నారు. పై విషయాలన్నీ పరిశీలించినవెనుక ఆ వదంతి నిజమే అయివుంటుందని తోస్తున్నది. ఒకానొక కాలంలో కోటప్పకొండ కోటేశ్వరునకువలెనే ఈ భోగేశ్వరునకున

ప్రభలుకట్టి ఉత్సవాలు జరిపేవుంటారన్నమాట సత్యమని చెప్పక తప్పదు. ఈలాంటి చారిత్రాత్మకమైన యీ పుణ్యక్షేత్రం అజ్ఞాతమైవుండడమేకాక యిరిగేషన్‌వల్ల గ్రామం దేవతామాన్య సహితంగా సస్యసమృద్ధమైవున్న యీ కాలంలో దేవాలయాలు గోపురప్రాకారమండపాదులతో విరాజిల్లవలసిందిపోయి వార్షికోత్సవాదులైనా లేకుండా జీర్ణావస్థలో వుండడం శోచనీయం.

ఇన్నాళ్ళనుండీ ఇంత దూరం కొండ తొలుస్తూవున్నప్పటికీ ఏ ఒక్కరికైనా అపాయంగానీ అపకారంగానీ రాకుండా కాపాడుతూ జీవనప్రవాహతయై ప్రజారక్షకుడైవున్న ఈ బోగేశ్వరుని మహిమ విజ్ఞులు విమర్శనాదృష్టితో గ్రహించి స్కాందపురాణాంతర్గతమైన ఈ క్షేత్రచరిత్రను వెలిపరచి జీర్ణాలయోద్ధరణకై ప్రజలను ప్రబోధించి క్షేత్రమును ప్రసిద్ధికి తెత్తురుగాకయని మనవి.

శ్రీకాకుళము - ఆంధ్ర విష్ణువు

కవిరాజ శిరోమణి, దీవి నరసింహాచార్యులుగారు

1. ఆంధ్రము

ఆంధ్రసామ్రాజ్యమునకు శ్రీకాకుళము ప్రథమరాజధానీ నగరము. ఇది కృష్ణామండలములోని దివితాలూకాలోఁ గలదు. ఆంధ్రవిష్ణువునుగురించి వ్రాయుటకుముందు, ఆంధ్రదేశమునుఁగూర్చి కొంత తెలుపవలసియున్నది. అఖండభూమండలమునకు నాంధ్రదేశము మధ్యభాగము. అందు శ్రీకాకుళము సెంటరు (centre). అనగా కేంద్ర స్థానము. ప్రాచీనకాలమున ఋషులచే పలుకఁబడిన పురాణేతిహాసములవల్లను, మనభూగోళఖగోళశాస్త్రముల వల్లను నీయంశము నిర్ధారణ యగుచున్నది. ఎవరిదేశము నువారు, యెవరిమతమునువారు తక్కృష్టమైన దని చెప్పకొనుట, లోకసహజము. కాని యిట్లతిశయోక్తిగాఁగాక, సత్యబోధకై వచించుచుంటిని. బ్రహ్మాండములు, బ్రహ్మాదులే, భగవత్సృష్టిలోని వైనపుడు, దీని కివిశిష్టత యేమి ? అనుసందియము కలుగవచ్చును. అన్నియు భగవత్సృష్టిలోని వైనను, కొన్నిటియందు భగవంతుని శక్తి పరిమితముగను, మరికొన్నిటియందపరిమితముగ నుండును. అట్టిజీవులుగాని, భూతగణముగాని నావిభూతిస్వరూపము లని గీతలలో విశ్వరూపసందర్శనాధ్యాయమున భగవంతుఁడుపదేశించెను. భూలోకమును, నందు భారతవర్షమును నత్యంతమును తక్కృష్టతమము లనియు, నిందల్పతపమున నధికఫలము నిచ్చుశక్తి కలదనియు, తేజోమయములగు స్వర్గాదిలోకములుభోగ్యస్థానములుగాని, యందెట్టియధ్వరాదు లొనర్చుటకు తగుసాధనసంపత్తి లేనందున, నట్టిక్రతువుల నీలోకముననేఁ జేయవలసియుండుటవలన, ప్రతిజీవుఁడును నీలోకమునఁ బుట్టినఁగాని, స్వర్గాదిలోకములకు నేగఁజాల డనియు, నందువలన నీదేశముభువరాది యూర్ధ్వలోకములకు ద్వార మనియు, పూర్వమీమాంస శాస్త్రమును పురాణములును ఘోషించుచున్నవి. విష్ణుపురాణము తృతీయాధ్యాయములో

> "కర్మభూమి రియం, స్వర్గ మపవర్గం చ గచ్ఛతామ్
> అత స్సంప్రాప్యతే స్వర్గో హ్యతో ముక్తిం ప్రయాంతి చ
> ఇత స్స్వర్గ శ్చ మోక్ష శ్చ మధ్య శ్చాంత శ్చ గమ్యతే"

అని కలదు.

ఇట్టిభారతవర్షమున మన "ఆంధ్ర"దేశ మగ్రస్థానమలంకరించినది. అన్నిదేశములు మనకు పూజనీయములే యైనను మనదేశస్వరూపమహిమాదులను తెలుసుకొనుట మన కవశ్య మనుసరణీయము.

యుగయుగములనుండి జరుగుచున్న ప్రళయములందుపంచభూతముల ప్రకోపాదులవలన కలుగు పరిణామములలో, కొన్నిదేశములు మున్నీటిలో మునుఁగుటయు, కొన్నిద్వీపములు ఖండఖండములుగా తేలుటయు జరుగుచుండును. అందువలన నేటిసరిహద్దులకును, పరిమాణములకును సరిపడకపోవచ్చును. అంతమాత్రమున పురాణము లసత్యములు కానేరవు. నేఁడు "ఆంధ్ర"శబ్దము భాషాపరముగను, జాతిపరముగను, దేశపరముగఁగూడ వాడఁబడుచున్నది.

2. ఆంధ్రము—భాషాపరము

ఆంధ్రభాష కడు ప్రాచీన మైనది. ఇది హిమాలయోత్తర భాగమునుండి యార్యులు దక్షిణదిశకు వచ్చుటకుఁ బూర్వముననే యుండినదిగాఁ గన్పట్టుచున్నది. మరియు వ్యాకృతి టిప్పణకారుఁడు,

"త్రిలింగభాషాయాః కో ధాతుః, కః ప్రత్యయః
కిం ప్రాతిపదిక మితి భగవతా భాష్యకారేణ ఆక్షేపః
కృతః"

అనిన్ని, "ఏషా త్రిలింగభాషా సంస్కృతభాషాతు ల్యేతి ప్రసిద్ధయా చ పూర్వ మేవ। ఏక శ్శబ్ద స్సుష్ఠుప్రయుక్తః. స్వర్గలోకే కామధు గ్భవతి"

అని పతంజలి మహర్షియు, పలికిన వాక్యములవలన, పతంజలికాలమునాఁటికే "ఆంధ్రభాష" యున్నట్లును, దీనికి లక్షణము లెవ్వియు లేనట్టును, కాని యిది సంస్కృతభాషాసదృశగా భావింపఁబడుచు ప్రయోగములో నున్నట్లు తెలియుచున్నది. ఇదిఁగాక,

"పూర్వ మే వాంధ్రభాషోత్పత్తి ర్భగవద్భిః
కణ్వపుష్పదంత
సోమచంద్రరావణనిర్జరాచార్యైభిః మహర్షిభిః భగ
వతా వాల్మీకినా చ ప్రోక్తా"

అనుటవలన నాంధ్రభాష వాల్మీకిమహర్షికిం బూర్వము నుండియు నున్న దనుటకు సందియము లేదు. ఇంతేగాక

"ఆంధ్రసంస్కృతభాషాభ్యాం కవిత్వ మృషితాప్రదం"
అని కాణ్వస్మృతియందును.

"త్రిమూర్తీనాం సంస్కృతాంధ్రప్రాకృతాస్తు
ప్రియంకరాః"

అని అథర్వశిఖోపనిషత్తునందును చెప్పఁబడియున్నట్లు శ్రీయుతులు కొణిదెన బాలకృష్ణయ్యగారు "ఆంధ్రసారస్వతము"లో వ్రాసియుండిరి. ఈవిషయమునే రక్తాక్షి వత్సర వైశాఖబహుళత్రయోదశి శనివారం "ఆంధ్రసారస్వతానుంబధము"లో, "భాషావిమర్శన" మను వ్యాసములో, శ్రీ వెం. కుటుంబయ్యశాస్త్రిగారు, విమర్శించి యున్నారు. అనగా బ్రహ్మవిష్ణుమహేశ్వరులకు సంస్కృతాంధ్రపాకృతములు ప్రియమును గూర్చున వని యర్థము. ఇందువలన నీభాష యుపనిషత్తులకాలమునాటికే యుండి, సంస్కృతప్రాకృతతుల్యముగఁ జూడఁబడుచుండె నని తెలియుచున్నది. అయినను, ఆర్యు లీదేశమునకు పచ్చుటకుఁ బూర్వముననే యున్న ఆంధ్రభాషను నార్యులు గౌరవించి తమస్వభాషయగు గీర్వాణమునందలి పదములఁ గొన్నిఁటిని దీనిలోఁజేర్చి ఆంధ్రభాషను వెలయించిరి. పదపడి మహామహులగుకణ్వహేమచంద్రాదుల సంస్కారమునుఁ గాంచి, నన్నెచోడ, నన్నయ తిక్కనాది మహాకవివరుల జిహ్వాగ్రముల నటించి, దేశభాషలం దనమానయై విలసిల్లుచున్నది. నన్నయభట్టుకు పూర్వమేనన్నెచోడుని కుమారసంభవమున నున్న,

క॥ మును మార్గకవిత దేశం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుంగు, నిలిపి రంధ్రవిషయమునఁ
జన నత్యాశ్రయునిఁదొట్టి చాళుక్యనృపుల్ ॥

అను పద్యమువలన, నన్నయభట్టారకుని కాలముననే యొకరిద్దఱు తెలుఁగుకవు లుండుటవలనను, నిక్కవియే ప్రథమాంధ్రకవి కా దని తోచుచున్నది. కాని తెనుఁగున కియ్యనఘుఁడు పరమోపకారమునుఁ జేసియున్నాడు. తెలుఁగుభాష సంస్కృతప్రాకృతములకు వికృతి అని తన నన్నయభట్టీయవ్యాకరణములో

"అద్యః ప్రకృతిః ప్రకృతి శ్చాద్యే ఏషా తయో ర్భవే
ద్వికృతిః"

అని నిర్వచించియున్నారు. వెండియు,

"సారమతిం గవీంద్రులు ప్ర - సన్నకథావివిధార్థ
యుక్తితో
నారసి మేలు నా నితరు - లక్షరరమ్యత నాదరింప నా
నారుచిరార్థసూక్తినిది - నన్నయభట్టు తెలుంగునన్
మహా
భారతసంహితారచన - బంధురు డయ్యె జగద్ధి
తంబుగన్"

అను "నన్నయ" విషయము జగద్విఖ్యాతమై యున్నది. కవిత్రయమున రెండవవాఁ డగు "తిక్కనసోమయాజి" కవిత్వము పరమశ్లాఘ్యమై పండితపామరజనాహ్లాదకరమై యలరారుచున్నది. నిజమగు యాంధ్రకవి యన నీతఁడె యనవలసి యున్నది. ఇక్కవి నిర్వచనోత్తరరామాయణమును, భారతమునఁ బదేనుపర్వములును విరచించెను. ఉత్తరరామాయణశైలి కొంచెము కఠిన మైనది. భారతము ద్రాక్షాపాకమునఁ గడుహృద్యముగ నుండును. మఱియుఁ దిక్కనకవి, కవిత్వమన,

క॥ లలితపదహృద్యపద్యం
బులన కథార్థంబు ఘటితపూర్వాపరమై
యలఁతియలతిఁతునియలుగఁ గా
హల నందించిన విధంబు నమరఁగవలయున్ ॥

అని నిర్వచనోత్తరరామాయణమునఁ జెప్పికొనినవిధముననే రచించియున్నాడు. నన్నయభట్టారకుని కృపకుం బాత్రమై, మరల క్రమక్రమమున యాంధ్రకవితాలత, కవిబ్రహ్మయగు తిక్కనకాలమున తొంటి వికాసము నంది యాంధ్రులకు నుత్తమగ్రంథరూపఫలములఁ బ్రసాదించెను.

ఎఱ్ఱాప్రగడయు భారతారణ్యపర్వశేషమును, నృసింహపురాణమును, హరివంశమును, రామాయణమును రచించి ఆంధ్రభాషాయోష నలంకరించెను. ఈకవిశిరోమణియు, నన్నయతిక్కనలయందతిశయమగు భక్తిఁ గలవాఁడై, వారిరువురంబోలి తానును కవిత్వమునుఁ జెప్పి యున్నాఁడు. ఇత డతులితశివభక్తియుక్తుఁడై "శంభు

వాసుఁ" డనియు, చక్రనిగ్రంధముల నొనర్చి తనదేశభాష నుద్ధరించుటచే "ప్రబంధపరమేశ్వరుఁడ"నియు బిరుదుల నందెను. ఇటు లనవద్యకవితాసామ్రాజ్యపట్టభద్రు లగు నీకవిత్రయము రచించిన గ్రంథము లన్నిఁటియందును భారతము ఆంధ్రకవిత్వలక్షణము లన్నిఁటికిని లక్ష్యగ్రంధమై, సంస్కృతవాఙ్మయమునఁ బంచమవేదాఖ్యనొందియున్నను, ఆంధ్రభాషకుఁ బ్రథమవేదమై, సమస్తధర్మములకునుఁ బుట్టినిల్లయి, భాషాభివృద్ధి నందఁగోరు వారికిఁ బఠనయోగ్యమై విరాజిల్లుచున్నది. ఈఆంధ్రమహాభారతరచనముతోనే తెలుఁగుభాషకు, ఆంధ్రత్వము పూర్తిగ సిద్ధించినది. క్రీ॥శ॥ మూడవశతాబ్దములో పల్లవుల శాసనములందు "ఆంధ్ర" శబ్దప్రయోగము కలదు. క్రీ॥శ॥ పదునారవశతాబ్దిలోఁ గల "కాకునూరు అప్పకవి" తనలక్షణగ్రంథమున

"త్రిలింగనివాసమై తనరుకతన నాంధ్రదేశంబుఁ
దా త్రిలింగాఖ్య మయ్యెఁ
దెలుఁ గనుచుఁ దద్భవము, దానివలనఁ గలిగె
వెనుకఁ గొందఱు దానినే తెనుఁగు నంద్రు"

అని వ్రాసియుండిరి. కనుక ఆంధ్రము గ్రాంధికము, తెలుఁగు దేశభాష. అనగా వ్యవహారభాష. ఇందువలన రెంటి కభేదము తెలియుచున్నది—

3. ఆంధ్రులు—జాతిపరము

ఆంధ్రులనుగురించి చరిత్రకారులు పలుతీరుల వ్రాసియుండిరి. తొలుత నీదేశము సాంద్రతరారణ్యములచే గాఢాంధకారబంధురమై "అంధ" ప్రాయముగ నుండుటచే దీనికి "అంధ" దేశ మని పేరు కలిగినదనియు, నందు వసించువారు "అంధుల"ని, పిలువఁబడి, రానురాను, ఆంధ్రులై యుండవచ్చు నని అభిప్రాయపడిరి. కాని యిది సమంజసము కాదు. "అంధ" "ఆంధ్ర" "ఆంధ్ర" శబ్దములు, సంస్కృతవాఙ్మయములోను, యాంధ్రవాఙ్మయములోనుఁ గూడఁ గలవు. చరిత్ర పరిశోధకులగు శ్రీ చిలుకూరివీరభద్రరావుగారు "ఆంధ్రుల చరిత్ర"లో మూడవప్రకరణమున "యిప్పుడు ఆంధ్రదేశ మనిపిలుచుచున్న భూభాగము పూర్వము దండకారణ్యములోని దనిచెప్పఁబడినంతమాత్రమున నాకాలమున నాంధ్రదేశముగాని, యాంధ్రులుగాని యిచ్చట లే రని యూహింపరాదు. ఆంధ్రులు ప్రాచీనులుగాని నవీనులుఁ గారు. విశ్వామిత్రశాపమునుఁ బొందిన వారిసంతతివారే దస్యులలో నధికభాగముగా చేర్పబడి రని తెలుపఁబడినది. వారు వింధ్యపర్వతప్రాంత భూములయందు నివసించియుండెడివారని తెలియుచున్నది" అని వ్రాసిరి. తొలుత నాంధ్రుల ప్రశంస ఋగ్వేదీయైతరేయబ్రాహ్మణము సప్తమపంచకము, తృతీయాధ్యాయము, 8వ ఖండలో, "తస్య హ విశ్వామిత్ర స్యైకశతం పుత్రా ఆసుః- పంచాశదేవ జ్యాయాంసో మధుఛందసః- పంచాశ త్కనీయాంస స్తద్యే జ్యాయాంసో- న తే కుశలం మేనిరె తా ననువ్యాజహారాంతాన్వః- ప్రజా భక్షీ ష్టేతి-త ఏ తేంధ్రాః పుండ్రాః శబరాః పుళిందాః మూతిబాః ఇత్యుదంత్యా ఒహవో భవంతి" అని కలదు. దీనికి సాయనాచార్యులవారు.

"మధుచ్ఛందో నామకః- కశ్చి త్పుత్రో మధ్యమ స్తతోపి జ్యేష్ఠా కనిష్ఠాశ్చ ప్రత్యేకం పంచాశత్సంఖ్యాకం .... త ఏతే శప్తా స్సంతో ఉంధ్రత్వాది పంచవిధ జాతివిశేషా భవంతి" అని భాష్యమును వ్రాసిరి.

హరిశ్చంద్రుఁడు వరుణప్రేరితమున జలోదరవ్యాధిపీడితుఁడై వరుణప్రీతికొరకు యజ్ఞమును సేయుచు, నందు "శునశ్శేపుని" యజ్ఞపశువుగ యూపస్తంభమున బంధింప నాతఁడు దేవతలం బ్రార్థించి తృప్తులం జేయవారు వానిని విడిపించి రనియు, నీవిషయమును నాయధ్వరమందు హోతగా నున్న విశ్వామిత్రుఁడుఁ గాంచి, వానితపశ్శక్తికి మెచ్చి తన యంకమునఁ జేర్చుకొని తననూటొక్కపుత్రులతో నాతనిపుత్రత్వమును నంగీకరింపుడని యాజ్ఞాపింప, మధ్యముఁడైన మధుఛందుని ప్రేరణమున జ్యేష్ఠు లేబదుగురు తండ్రియాజ్ఞ నుల్లంఘించినందున, వారి నార్యజనపదాంతమున వసించుచు ప్రజలను సేవింవు డని శపించినట్లునువారే ఆంధ్రాదిజాతులైరని పైయైతిహ్యమునఁ గలదు. ఈ "శునశ్శేపుడు" అజీగర్తుని కుమారుఁడు. ఈ శునశ్శేపోపాఖ్యానమే శ్రీమద్రామాయణము బాలకాండమున, శునశ్శేపుడు "ఋచీకమహర్షి" కుమారుఁ డనియు, నీయజ్ఞమును "నంబరీషుఁడొ"నరించినట్లును, "పితా జ్యేష్ఠ మవిక్రేయం మాతా చాహ కనీయసం విక్రీతం మధ్యమం మన్యే రాజన్పుత్రం నయస్వ మామ్" అనిరాజుతో శునశ్శేపుడు చెప్పినట్లు కలదు. పైబ్రాహ్మణమున "ఏ తేంధ్రాః" అనుటవల్ల "అంధ్రశబ్దమే సాధువని "ఆంధ్రము" కాదని శ్రీమాన్ ప్రాఫెసరు పుట్టపర్తి శ్రీనివాసాచార్యులువారు, ఎం.ఏ "ఆంధ్ర సర్వస్వము"లో వ్రాసియుండిరి. మరియు విశ్వామిత్రునిచే శపింపఁబడినవా రైనను, "పూర్వం వర్షసహస్రం తు పృథివ్యామనువత్స్యథ" అనుటచే వారికి శాపకాలము సహస్రవర్షములుమాత్రమే. నేటికిని ఆంధ్రులలో అవరవర్ణులు పెక్కండ్రు గ్రామవాసులుగను, (యెరుకుల, యానాది, బంద, మొండి, జాతులు) కొంద రరణ్యవాసులుగను (కోయ, చెంచు, వ్యాధ, కిరాతజాతులు) కలరు. ఇట్లన్నిదేశములందును నుందురు. గృహ్యసూత్రకారులగు బోధాయన అపస్తంబుల

నాటికె ఆంధ్రులకు నీచత్వము లేదు. అని లింగ్విస్టిక్ సర్వే ఆప్ ఇండియా (Lingwistick Survey of India) అను గ్రంథములో వ్రాయబడియున్నది. "ఆంధ్రసూత్ర కారులు- బోదాయన ఆపస్తంబులు" అను వ్యాసమున "ఆంధ్రులు బహుప్రాచీనులు. భారతదేశపు నాగరికతలో నేమి! భరతఖండపు సర్వంకషకృషిలో నేమి! ఆంధ్రులు నిర్వహించినది విశేషాంశముకాని స్వల్పమాత్రము కాదు. మొదట కిరాతజాతులలో పరిగణింపఁబడినను, వేద వాఙ్మయమున, ఆంధ్రునకుఁ గలస్థానము గొప్పది. ఆకాలపు ఆంధ్రులు తత్వవివేచనమునందును, విజ్ఞానమునందును, కళలయందును, బాహుబలము నందును, శౌర్యధైర్యములయందును ఆర్థికవాణిజ్యవ్యవ స్థలయందును, ఒకరికి తీసిపోని దిట్ట లని చరిత్ర వేనోళ్ల పొగడుచు చున్నది. ప్రాచీనాంధ్ర నాగరికతా స్వరూపము చక్కగా తెలుసుకొనుటకు, మనము ప్రాచీనాంధ్ర ఋషిసత్తములైన, బోధాయన ఆపస్తంబులు చేసిన మహత్కార్యముల కొన్నింటిని స్మరింపవలెను. బోధాయనుఁడు ఆంధ్రఋషులలో చాల ప్రాచీనుఁడు. ఆపస్తంబుడు ఆంధ్రనాగరికతా ప్రపంచమున నఖండ తేజముతో నిరుపమానముగా వెలుఁగు చున్న దివ్యజ్యోతి" అని శ్రీగొబ్బూరి వెంకటానందరాఘవరావుగారు బహుధాన్య సంవత్సర ఆంధ్రసంచికలో వివరించిరి. ఇందువలన, బోధాయన ఆపస్తంబులే ఆంధ్రు లని స్పష్టపడు చున్నది. చీనాదేశపురాయబారి యగు "హియాన్ త్సాంగు" (Hunyandsoug) క్రీ॥ శ 7 శతాబ్దములో కోసలనుండి దక్షిణమునకు 900 మైళ్లు ప్రయాణించి, అప్పటికే కృష్ణాగోదావరీ తీరముల "ఆంధ్రుల"ను ఆర్యజాతి కల దని వ్రాసియుండిరి. క్రీ॥శ॥ 6 వ శతాబ్దములో నున్న అశోకుని పితామహుఁడును, మౌర్యవంశస్థాపకుఁడు నగు చంద్రగుప్తుని యాస్థానమందున్న గ్రీషు రాయబారి "మెగస్థనీస్" (Megasthanes) ఆంధ్రులు ఆర్యులే, వారి ఆచారవిజ్ఞానము లనాదిగ నుండెను. వారి కప్పటికే ముప్పది దుర్గములును, నొకవెయ్యి యేనుగులును, రెండువేల అశ్వదళమును, యొకలక్ష కాల్బలమును కలిగియుండి రనిన్ని, ఆంధ్రసామ్రాజ్యము మహోన్నత దశయం దున్నట్లును, వారే వింధ్యవరకు పాలించి రని వ్రాసియుండిరి. క్రీ॥శ 300 సంవత్సరములకు పూర్వమే, ఆంధ్రులు కృష్ణాగోదావరీమధ్య భూమిని కృష్ణాతీరమున నున్న శ్రీకాకుళమును రాజధానిగాఁ జేసుకొని పాలించి రని "విన్‌సెంటుస్మిత్తు" "Winsent smith" గారు వ్రాసియుండిరి. ఆంధ్రరాజైన "హాలుడు" తన భార్య కొరకు "బృహత్కథ" ను వ్రాయించెను. అది పైశాచీ భాషలోఁ గలదు. దానిని రచించిన 'గుణాఢ్యపండితుఁడు' ఆంధ్రుడు. బాణకవి కాదంబరిలో "ఆంధ్రులను శబరులను" పేర్కొనియున్నాడు. క్రీ॥పూ॥ 170 ప్రాంతముల మగధదేశచక్రవర్తి అయిన పుష్యమిత్రపుత్రుఁడు "అగ్నిమిత్రున"కును, ఆంధ్రుఁడైన "యజ్ఞసేనున"కును గొప్ప సమరము జరిగినట్లు మాళవికాగ్నిమిత్రములో వర్ణింపఁబడినది. ఇంకిట్లు ఆంధ్రులు ఆదిమవాసు లనియు, నార్షాచారప్రవర్తకులనియు, పరమ పవిత్రు లనియు, ప్రభువు లనియు ననేక ప్రమాణములుఁ గలవు.

శ్రీమద్రామాయణము, కిష్కింధకాండలో,

"తథైవాంధ్రాంశ్చ పుండ్రాంశ్చ
చోళ్యాన్, పాండ్యాన్ సకేరళాన్"

అనిన్ని, మహాభారతము, సభాపర్వము 31వ అధ్యాయమున 71వ శ్లోకము, సహదేవకృతదక్షిణదిగ్విజయ సందర్భములో

"తథాంగ వంగౌ సహ పుండ్రకేణ.
పాండ్రోడ్ర రాజ్ఞా చ సహాంధ్రకేణ."

అనియు,

"పాండ్యాంశ్చ ద్రవిడాంశ్చైవ సహితాం శ్చోడ్రకేరళైః
ఆంధ్రాం స్తాలవనాం శ్చైవ కళింగా నుష్ట్రకర్ణికాన్॥

అనిన్ని, కర్ణపర్వములో,

"ఆంధ్రకుంతల్యాన్ దాక్షిణాత్యాం శ్చ భోజాంశ్చ
శూర్యాన్ సంగ్రామకర్కశాన్"

అనియు కలదు.

ఇందువలన తొలుతనుండియు నాంధ్రులు పరాక్రమ వంతులని, ప్రభువు లని, యుద్ధమునందు జయింప శక్యముఁగాని సంగ్రామకర్కశు లని ప్రశంసింపఁబడిరని తెలుచున్నది. మరియు శ్రీమద్భాగవతము, నవమ స్కంధము 23 అధ్యాయములో "ఇక్ష్వాకు" వంశ వృక్షమున,

"అంగ వంగ కళింగాద్యాః
సుహ్మ పుండ్రాంధ్ర సంజ్ఞికాః
జజ్ఞిరే దీర్ఘతపసో బలేః క్షేత్రే మహీక్షితః"

అని, అంగ, వంగ, కళింగ, సుహ్మ, పుండ్ర, ఆంధ్రు లను వారు ప్రభువులుగనే వర్ణింపఁబడిరి.-

ఆంధ్రుడు పృథువు కుమారుఁడైన వృషదశ్వుని తనయుఁడు. ఇతని కుమారుఁడు యవనాశ్వుఁడు. ఇతని కాంధ్రుడు. ఆంధ్రుని కుమారుఁడు శ్రావస్తికుఁడు ఇతని పేరుతోనే "శ్రావస్తి" నగరము నిర్మింపఁబడినదని,

"శశాదస్య తు దాయాదః - కకుస్థో నామ వీర్యవాన్
ఇంద్రస్య వృషభూత స్య - కకుస్థో జాయతే పుః
పూరఃమాడీవకె యుదే - కకుస సేన నసు ১তঃ

అనేన తు కకుస్థస్య పృథు రాజేనస స్మృతః
పృషదశ్వః పృథోః పుత్ర - స్తస్మా దంధ్ర స్తు వీర్యవాన్
అంధ్రస్తు యవనాశ్వస్తు - శ్రావస్త స్తస్య చాత్మజః.
జజ్ఞె శ్రావస్తకో రాజా - శ్రావస్తీ యేన నిర్మితా''

అని వాయుపురాణము 88 అధ్యాయము 24 శ్లోకము నుండి కలదు. ఇట్లె మత్స్యపురాణము 276 అధ్యాయములో "ఆంధ్రులు" ఉత్తములుగ ప్రశంసింపఁబడిరి. ఆంధ్రులు ఆర్యావర్తమునకు తూర్పుదక్షిణములఁ గల వని పురాణములలో నున్నట్లు శ్రీవేమూరివిశ్వనాథశర్మ బి.ఎ. గారు ఆంధ్ర ఉగాదిసంచికలలో వ్రాసియుండిరి.

'అంధుడు = బృహస్పతి అన్నయైన ఉతథ్యునకు మమత యందుఁ బుట్టినపుత్రుఁడు. ఇతనికి దీర్ఘతమసుఁ డని నామాంతరము కలదు.

ఆంధ్రుఁడు = ఇక్ష్వాకువంశములోని వికుక్షికి నారవతరము వాఁడు. ఇతడు "అంధుడను" చక్రవర్తి

ఆంధ్రుఁడు = పృథువుకుమారుఁ డైన పృషదశ్వుని తన యుండు, ఇతని కుమారుఁడు యవనాశ్వుఁడు,

ఆంధ్రుఁడు = చంద్రవంశమున యయాతి పుత్రుఁడైన "అనువు" అను రాజవంశమునందుఁ బుట్టినవాఁడు. బలికుమారులారుగురిలో చిన్నవాఁడు.

ఆంధ్రుఁడు = యవనాశ్వతనూజుఁ డని "ఆంధ్రమహీపతి" మనుమఁడని బ్రహ్మవిష్ణు పురాణములలో కలదు.''

అని "ఆంధ్రవిజ్ఞానసర్వస్వము 154 పేజిలో, శ్రీ. కె. వి. లక్ష్మణరావుపంతులు ఎం. ఎ. గారు నిర్వచించి వ్రాసియుండిరి. "అంధ"వన మని "జేత" వన మని, నేటికిని యుత్తరకోసలమున "శ్రావస్తి" కి పరిసరములఁ గలవు.

సంస్కృతవాఙ్మయమున నిఘంటువైన "వ్యాకరణ శబ్దస్తోమమహానిధి" 74 పేజీలో, "అన్ధ్ర" శబ్దము దేశభేదముగను, జాతిభేదముగఁగూడ వర్తించు నని,

"అన్ధ్రః = దేశభేదే తత్రస్థలోకే జాతిబేదేచ" అని నిరూపింపబడినది. ఇంకను శ్రీతేకుమళ్లరాజగోపాలరావుపంతులు ఎం. ఎ. గారు "ఆంధ్రులు ఆర్యులు కారా" అను వ్యాసమున దుర్మతిసం॥ర, ఆంధ్రఉగాదిసంచికలో "ఆంధ్రులు ఆర్యులే. ఆంధ్రము ఆర్యభాషయే, సంస్కృతాంధ్రములు సోదరభాష లని" విమర్శించి నిర్ణయించియుండిరి. చివర కాంధ్రులు, ఉత్తరమున మగధవరకును, దక్షిణమున మధురవరకును కూడ పాలించినట్లు పదియవశతాబ్దమునాటి పలుశాసనములును, పెక్కుచరిత్రములును కనుపించుచున్నవి. ఇంతవర కేల? ఈ దేశము, యీజాతి పరమపవిత్రమైనది; కనుకనే క్రీ॥శ॥ 15 శతాబ్దములో నున్న షట్శాస్త్రపండితులును, షట్కర్మనిరతులునైన "అప్పయదీక్షితులు వారు," తాను దాక్షిణాత్యు డయ్యు ఆంధ్రదేశ, జాత్యుత్కృష్టతలను గురించి యిది విజ్ఞాన మూర్తులకు వేదకర్మనిరతులకు నివాసయోగ్యమైనదని అల్పతపస్సుల కివి యమర వనియు,

"ఆంధ్రత్వ మాంధ్రభాషాచ ఆంధ్రదేశవ్యవస్థితిః
తత్రాపి యాజుషశాఖా నాఽల్పస్య తపసః ఫలమ్''

అని వక్కాణించిరి. ఇందువలన నాంధ్రత్వమే, యాంధ్రభాషయే, ఆంధ్రదేశనివాసమే, మహాతపఃఫల మని సూచించుచున్నది. "ఆంధ్రదేశవ్యవస్థితిః" అను దానికి "ప్రాభాకరపరిశ్రమః" అనికూడ పాఠాంతరముఁ గలదు. ఇందువలన నీదేశము పూర్వమీమాంసమతమున కాటపట్టైనదని తెలియుచున్నది. ఈఅప్పయదీక్షితుఁడు, ఆంధ్రుఁ డని స్వదేశాభిమానముతో చెప్పె ననుకొందురెమో! అప్పయదీక్షితుఁడు ఆంధ్రుఁడుకాడు. ద్రావిడశాఖీయుఁడు, దాక్షిణాత్యుఁడు. ఉత్తరార్కాటుజిల్లాలోని "అడయపలము" గ్రామనివాసి. వక్షస్థలాచార్యుని మనుమఁడు. రంగరాజాధ్వరికుమారుఁడు. గొప్పఅద్వైతమతవాది. శ్రీకృష్ణదేవ రాయల యాస్థానమున పండితుఁడుగనుండినట్లు కొన్ని కథలు కలవు. వీరు యవసానకాలమున చిదంబరములో నివసించి, చిదంబరములోనే సిద్ధినిఁబొందిరి. చిదంబరమునుఁగూర్చి వారిచివరకాలమున,

"చిదంబర మిదం పురం ప్రథితమేవ పుణ్యస్థలం
వయాంసి మమ సప్తతె రుపరి నైవ బోగేస్పృహా''

అని చెప్పిరి కాన ఆంధ్రు లుత్కృష్టులని వేద, ధర్మ, కర్మ నిరతు లని సిద్ధాంత మగుచున్నది.

4. ఆంధ్రము - దేశపరము

ఆంధ్రులుఁగూడ తొలుత ఆర్యావర్తవాసులే ననియు, వారు ప్రత్యేకశాఖ అనియు, వారే సముద్రతీరమునుండి, యిక్కడకువచ్చి కృష్ణాగోదావరీతీరముల నివాస మేర్పరుచుకొన్నందువల్ల దీనికి "ఆంధ్ర"దేశ మని పేరు కలిగినదనువాదముకూడ నొకటి కలదు—కాని పైనఁ జెప్పఁబడినట్లు, యీదేశము దట్టమైన యడవులచే గాఢాంధకార బంధురమై, యంధప్రాయముగ నుండి, "అంధ"దేశ మని పేరుఁ బొంది, కాలాంతరమున "ఆంధ్ర" మైన దనుటకు తగిన యాధారములు కానరావు. అయినను యీదేశ మనాది యనుటకు ప్రబలప్రమాణము లనేకములు కలవు. శ్రీమద్రామాయణమునందు, అరణ్యకాండలో దేశప్రశంసనుఁగూర్చి "అథ దేశవిశేషాః తా స్విమే కురుపాంచాలాసాళ్వాశ్చైవ జాంగలాః" అని ప్రారంభించి "అథాపరే జనపదా దక్షిణాపథవాసినః .... నైసర్గికా కుంతలా ఆంధ్రాఉద్ధవానలకాలికాః - పాండ్యాశ్చ కేరళాశ్చైవ చోళాఃకుల్యా స్తథైవ చ .... ఏతే జనపదా స్సర్వే వింధ్య

పృష్ఠనివాసః" అని విమర్శకాగ్రేసర, రామాయణరత్నాకర, పండిత, ములుకుట్ల సరసింహావధానులుగారు, "రామాయణసారోద్ధారము" 64 పేజీలో భూవిన్యాసప్రకరణమున ప్రమాణముల నుదహరించిరి. ఇందు అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కాంభోజ, సౌవీర, సౌరాష్ట్ర మహారాష్ట్ర, మాగధ, మాళవ, నేపాళ, కేరళ, చోళ, పాంచాల, గౌడ, మళయాళ, సింహళ, ద్రవిడ, కర్ణాట, లాట, కటక, పర్వాట, పానాట, నాట, పాండ్య, పుళింద, ఆంధ్ర, హూణ, దశార్ణ, భోజ, కుక్కురవ, కురవ, గాంధార, విదర్భ, విదేహ, బాహ్లిక, బర్బర, కేకయ, కోసల, కుంతల, కిరాత, శక, శూరసేన, సేవన, టెంకణ, కొంకణ, మత్స్య, మద్ర, పార్శ్వఘూర్జర, యవన, జలంధర, సాళ్వ, చేది, సింధు, అను 55 దేశములుగాక, యింక పురాణ ప్రసిద్ధములైన ఆర్తక, అరట్ట, ఉత్కళ, ఔదుంబర, కచ, కరీషక, కురు, జాంగల, కుశస్థలి, తామ్రలిప్తక, దరద, నిషధ, మలజ, మేఖల, వాత్స్య, అవర్తక, అశ్వక్రాంత, రోమక, పటచ్చర, పశుశీల, క్రౌంచ, సైనిక, కుక్కుట, ఆశ్వీయ, ప్రవీయ, తామస, మారక, మారట, ఆరణ్యక, తురుష్క, రథక్రాంత, హైభ, ఋష, శంఖతురుష్క, పారస్పర, పహసవ, గాంధార, బ్రహ్మదేశ, ఉపమలక, తలహ, దుర్గ, కేకయ, మాహిషిక, కన్యాకుబ్జ, పాటలీపుత్ర, చంపావత్స, బర్బర, అసిక్రాంత, అవంతిక మున్నగు యేబదిదేశములను పేర్కొనిరి. ఇంక కిష్కింధాకాండ 41 సర్గలో సుగ్రీవుఁడు సీతను వెతుకుటకు, హనుమంతునితో, దక్షిణమున

"తతో గోదావరీం రమ్యాం కృష్ణవేణీం మహానదీం" అని ప్రారంభించి, "తథైవ ఆంధ్రాంశ్చ పుండ్రాంశ్చ చోళ్యా నకేరళ్యా" అని వర్ణించి చెప్పెను. అందు తూర్పున, బ్రహ్మమాల, విదేహ, మాళవ, కాశి, కోసల, మగధ, పుండ్ర, వంగదేశములును, దక్షిణమున, ఉత్కళ, దశార్ణ, అశ్వవంతి, అవంతి, విదర్భ, వంగ, కళింగ, కౌశికి, ఆంధ్ర, పుండ్ర, చోళ, పాండ్య, కేరళాది దేశములను పశ్చిమమున సురాష్ట్ర, బాహ్లీక, శూర, భమ, అంగ, దేశములను, ఉత్తరమున హిమవంత, మ్లేచ్ఛ, పుళింద మద్ర, కాంబోజ, యవన, శూరసేన, శక మున్నగు దేశములును వర్ణింపఁబడినవి.

మరియు నిట్లు శ్రీరామలక్ష్మణులు అయోధ్యనుండి విశ్వామిత్రుని యాగసంరక్షణార్థము, మిథిలానగరమునకుఁ బోవుమార్గములోను, భగీరథుఁడు గంగను భూలోకమునకుఁ దెచ్చుసందర్భములోను, భరతుడు గిరివ్రజము నుండి అయోధ్యకు వచ్చు మార్గములోను, శ్రీరామచంద్ర పరమాత్మ వనప్రవాసగమనమునందును, పలుదేశములు వర్ణింపఁబడినవి. ఇంక నీదేశప్రశంస శ్రీమన్మహాభారతములో, భీష్మపర్వమున జంబూఖండవినిర్మాణపర్వమున నవమాధ్యాయమునందు,

"అత ఊర్ధ్వం జనపదా న్నిబోధత" అని ప్రారంభించి,

"ఉద్దేశమాత్రో మయా దేశా స్సంకీర్తితా విభో" అని చెప్పబడియుండెను. దీనికి ఆంధ్రమహాభారతము భీష్మపర్వము ప్రథమాశ్వాసములో,

పాంచాల	శూరసేన	పాండ్య	బహ్లిక
పాండ్య	సుధేష్ణ	ఆభీర	బహుదాన
బర్బర	సుహ్మ	సౌవీర	కిరాత
వత్స	కురు	సౌరాష్ట్ర	కేకయ
మత్స్య	కరూశ	మహారాష్ట్ర	అశ్మంతక
మగధ	కాశి	విదేహ	కాశ్మీర
మళయాళ	కోసల	విదర్భ	గాంధార
కళింగ	యవన	ద్రవిళ	కాంభోజ
కుళింగ	యుగంధర	దశార్ణ	కేరళ
కుకురు	ఆంధ్ర	కర్ణాట	మాళవ
కొంకణ	సింధు	గౌళ	నేపాళ
టెంకణ	చేది	అంగ	ఘూర్జర
త్రిగర్త	చోళ	వంగ	కుంతల
సాముద్ర	పుళింద	మరాట	అవంతి
సాళ్వ	పుండ్రక	లాట	అనుపాది

జనపదంబులు సమస్తవస్తుసంపత్సంపాదనంబు లయిన గుణవిశేషణంబుల వెలసి, పురుషార్థంబు లగు ధర్మార్థకామంబులకుం గారణంబులై కమనీయంబు లగు చుండు" నని కలదు. ఇట్లె సభాపర్వము ప్రథమాశ్వాసములో 284 వచనములో "అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కాంభోజ, గౌడ, ఆంధ్ర, సింహళ, కేరళ, కుంతల, ద్రవిడ, మరు, యవనపతులును" ద్వితీయాశ్వాసము 113 వ వచనములో "కాశ్మీర, కాంబోజ, గాంధార, మద్ర, ద్రవిడ, మగధ, మాళవ, కళింగ, అంగ, వంగ, బంగాళ, గౌడ, ఆంధ్ర, కేరళ, కోసలాది మహీపతులును" అని దేశాధీశులు వర్ణింపఁబడిరి. ఇందాంధ్రదేశము కలదు.

(సశేషము.)

వార్తలు

సంస్కృత విశ్వపరిషచ్చతుర్థసమావేశము - తిరుపతి

నవంబరు తే 11, 12, దీలలో తిరుపతి క్షేత్రమందు సంస్కృతవిశ్వపరిషత్తు నాలుగో సమావేశం యేర్పాటైంది. ఈ పరిషత్తు 1951 సంవత్సరంలో సోమనాథ దేవాలయాన్ని స్వర్గీయ సర్దార్ పటేల్ పునరుద్ధరించేటప్పుడు స్థాపింపబడింది. రెండవది కాశీలో, మూడవది నాగపూరులో, సమావేశాలు జరిగేయి. మూడింటికంటెకూడా చాలా వైభవంగా యీనాలుగో సమావేశం జరిగింది.

సమావేశానికి శ్రీ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతవహించారు. ఆంధ్రగవర్నరు శ్రీ త్రివేదీగారు సమావేశాన్ని ప్రారంభింపమని డాక్టర్ శ్రీ రాజేంద్రప్రసాదుగార్ని సంస్కృతభాషలోనే మాట్లాడి ప్రార్థించేరు.

శ్రీ రాజేంద్రప్రసాద్‌గారికి వేదస్వస్తివాచసంతోను, పూర్ణకలశలతోను స్వాగతం యివ్వబడింది. చక్కగా అలంకరింపబడిన బ్రహ్మాండమైనపందిరిలో ఎత్తైనవేదికమీద కూర్చున్నారు, శ్రీ రాజేంద్రప్రసాద్ దంపతులు.

సభకు సుమారు 5000 మంది వచ్చారు. ఇందులో అనేకదేశములనుండి వచ్చిన ప్రతినిధులు 1300 మంది.

వేదికమీద, ఆంధ్రగవర్నరు, ఉత్తరప్రదేశగవర్నరు, బొంబాయిగవర్నరు, ఆంధ్ర, హైదరాబాద్‌ల ముఖ్యమంత్రులు, ఇతర ఆంధ్రమంత్రులు, లోక్‌సభఉపాధ్యక్షులు అనంతశయనయ్యంగారు ఆసీనులయ్యారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు, ఆంధ్రప్రభుత్వపు దేవాదాయశాఖామంత్రి, శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు స్వాగతోపన్యాసం చేసేరు. ఆంధ్రదేశం వెనుకటినుండి సంస్కృతభాషకు చేసిన సేవనుగ్గడించేరు. ఇప్పుడుకూడ ఆంధ్రదేశంలో సంస్కృతభాష యేవిధంగా ఉద్ధరింపబడుతుందో సూచించారు.

తరువాత, మున్షీగారు-ఉత్తరప్రదేశగవర్నరు-సంస్కృతవిశ్వపరిషదధ్యక్షులు సంస్కృతంలోనే పరిషల్లక్ష్యములు వివరించేరు-కార్యదర్శిధవేగారు ఆంగ్లంలో ఉపన్యసింపగా శ్రీ వేంకటేశ్వరదీక్షితార్‌గారు సంస్కృతంలో అనువదించారు.

తరువాత అధ్యక్షులు డాక్టరు శ్రీ రాజేంద్రప్రసాద్‌గారు తమ యుపన్యాసాన్ని హిందీలోవచించారు. శ్రీవేంకటేశ్వర దీక్షితార్‌గారు సంస్కృతంలో అనువదించారు - రాష్ట్రపతి ఉపన్యాసంలో సంస్కృతభాషలోనుండే మాధుర్యం-గొప్పతనం - సంస్కృతి-నాగరకత - వీటన్నిటిని ఉగ్గడించారు - సంస్కృతభాష పునరుద్ధరింపబడాలన్నారు - ఆంధ్రప్రభుత్వం ప్రయత్నాన్ని అభినందించారు.

మరునాడు సభకు, శ్రీ మున్షీగారధ్యక్షతవహించారు. ముగ్గురు గవర్నర్లుకలసి తయారుచేసిన తీర్మానాల్ని శ్రీ హరికృష్ణమెహతాబ్ సభలో ప్రతిపాదించారు - తీర్మానం సంస్కృతభాషా పునరుద్ధరణం యేవిధంగా జరగాలి, అందుకు వలయు సాధనలు-వీటన్నిటిని వివరించేవిధంగా నుంది-అనంతశయనం అయ్యంగారు తీర్మానాన్ని బలపరచుచూ తమ మృదుమధుర గంభీరధోరణిలో చక్కగా ఉపన్యసించారు.

అస్సాం, బెంగాల్, పంజాబ్, కాశ్మీర్, మైసూర్, ఉత్కళ్, మద్రాస్, అన్నామలై, తిరువాంకూరు, మొదలగు ప్రదేశములనుండివచ్చిన ప్రతినిధులు, ఆంధ్రదేశమునుండి వచ్చిన అనేకమంది ప్రతినిధులు తీర్మానం బలపరుస్తూ సంస్కృతంలోనే ఉపన్యసించారు - తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

అంతట కొండ తన తొంటి ఫణిరూపముం దాల్చి వేయి పడగలతో ఆ బ్రహ్మాదిదేవతల యెదురనే దేవుని శరణుజొచ్చి 'శ్రీముష్ణ వేంకటాచల తోతాద్ర్యాదులందు నీకు ఎట్టి ప్రీతి కలదో, అట్టి ప్రీతి నాయందును ఉంచి, రమతో కూడ నాకు సాన్నిధ్యము అనుగ్రహించి, నా తలపై నీ పాద ముంపవలసినది' అని ప్రార్థించెను. 'అట్లే కానిమ్ము. అయినను అది యిప్పుడు కాదు. కాలాంతరమున' అనెను.

"... . ...
అత స్త్వద్రూపశైలేస్మిన్నాధాస్యే ప్రీతి ముత్తమ
....
అనంతం పద్మనాభం త్వాం ప్రాహు స్తల్పగిరిం తథా
త్వన్నామ్నా చ మహాభాగ లోకే ప్రఖ్యాతి మేష్యతి."

మఱి తొలుత వీరు ఒకరు క్రీడాశైలము గమ్మని ఒకరు వినవారే గదా. ఆ జ్ఞప్తి, దాని యెచ్చరిక ఇటుగాని, అటుగాని యగపడదు. మఱియు ఈ కొండ బ్రహ్మలోకమున కెగయుటయు, అది మార్గముగా జనులు పుణ్యకర్మలతో పనిలేకుండ పుణ్యలోకముల కెగయుటయు, బొందితోనె! ఎట్లున్నది యీ కథ! మఱియు, 'ఇఁక ముందు కాశ్యపుఁడు నీపై నా సాన్నిధ్యముం గోరును. అప్పుడు ఆతని కోర్కిం దీర్చుటగా నీ కోర్కిం దీర్చెదను లే' అని 'వాయిదా' యు వేసెను.

"మ హాత్ర కాశ్యపమునిః సాన్నిధ్యం ప్రార్థయిష్యతి
తదా ప్రభృతి శై లేస్మిఞ్ ………
……… కరిష్యే నిత్యసన్నిధిం"

'నాకు అర్చగా ఆడుకొనవలయు నని కోరిక, నీవు నాకు క్రీడాశైలమవు కమ్ము' అని తాను పంపఁగావచ్చిన యనంతునియు అట్లుపంపిన తనయు నా యారంభము ఎట్లు పరిణమించినది, కాశ్యప ముని తపో యజ్ఞ ప్రార్థనా ఫలము కావలసి నట్లుగా! 'ఇట్టిది దేవుని లీలావైచిత్రి' అని సమాధానము కాఁబోలు.

మఱియు పినాకిని పొడమిన కథ తల్పగిరి పురాణమున నున్న తెలుంగునకును పినాకిని పురాణ మున నున్న తెలుంగునకును ఏమియు సంబంధము లేకయున్నది. తల్పగిరికథలో:— అనంతుఁడు అట్లు కెళికొండ యైనాఁడు. దానికి పడమట పుణ్యనది పినాకిని కలదు. శతశృంగగిరి చెంత ఐదు పుణ్య గిరులు కలవు. అందు 'విష్ణుగిరి' అనున దొకటి. త్రిపురారి ఒకప్పుడు తన విల్లగు పినాకమును ఎక్కు వెట్టఁ గోరి దాని కొనను ఆ కొండపై ఊనినాఁ డఁట అంతట అది ఆ కొండను పగుల్చుకొని, 'డస్సి' పాతాళమువఱకు పోయి అట భూమిని మోచుచున్న పాము తలకు తగిలిన దఁట. ఆ పడిన బొక్క సందు చూచుకొని, అదియే సందని యెంచి, భోగవతి నేల మీఁదికి ఎగసి ఆ త్రిపు రారిని ప్రార్థించిన దఁట. 'నేను వేలకొలఁది యేండ్లుగా భాగీరథితో సామ్యము బొంది భూమిపై పాఱవలయు నని తపస్సు చేయుచుంటిని గదా' అని. అందులకు కరుణించి హరుఁడు అనెనఁట- 'అట్లే కానిమ్ము; నీవు నా పినాకముచే త్రాఁకబడితివి గాన పినాకిని వగుదువు. కాశ్యపుని యనుగ్రహింపను నీ చెంత కొండమీఁదికి హరి రాఁగలఁడు. అప్పుడు ఆయన సాన్నిధ్యమువలన నీకు 'గంగాతిశాయిత' కలుగును పో' అని. ఇది యెట్టి కథ! త్రిపథగయొక్క మూఁడు పాయలకును మహిమం దారతమ్యము గలదా? భాగీరథి భోగవతికంటెను ఎక్కువయా? మఱి తక్కువయుం గాదా?


" ఆవిధ్యత్ పృథివీం పార్థః పార్శ్వే భీష్మస్య దక్షిణే
ఉత్పపాత తతో ధారా వారిణో విమలా శుభా
శీత స్యామృత కల్పస్య దివ్య గంధ రసస్య చ
అతర్పయ త్తతః పార్థః శీతయా జలధారయా."

(మహాభారతము — భీష్మ.)


"అతండు....మార్గణంబు... మహీతలంబు గాడనేసిన భాసురచ్ఛాయం బగు తోయంబు ధారారూపంబున దివ్యగంధ రసోపేతంబయి యెగ సిన......ఆ జలంబుల నమ్మహాత్ముఁ దృప్తుఁ జేసె నర్జునుండు." అని మహాభారతమున భాగీరథి కుమారుఁడు భీష్ముని వృత్తము. మూఁడు దారులం బోయి మూఁడు లోకములం బావనము సేయుచున్న యా విష్ణుపాదోద్భవ స్రోతస్సు గాదా, ఈ పాతాళగంగయు? ఇ దేమి యల్లిక ఈ పురాణము!

మఱి పినాకినీ పురాణమున నన్నయో ఒకచోట ఇట్లు గలదు—

" .. మహాదేవః పినాకం ధను రాదదే
శరాఞ్ వవర్ష దేవేశో లోహాక్షే దానవోత్తమే
…………………
తతః శఙ్కరదేవోఽసౌ...
…………………
శిరశ్చ కరఖడ్గేన ఛిత్వా....
పఠుం చకార....
పినాకం ధను రాదాయ ప్రతస్థే స్వర్గతిం ప్రతి
మధ్యే దృష్ట్వా మహాశైలం పఞ్చశృఙ్గం...
……… తదే తత్ర మహాగిరేః



శ్రీ తల్పగిరి — రంగనాథస్వామి ఆలయము — నెల్లూరు



శ్రీ తల్పగిరి
రంగనాథస్వామి
ఉత్సవవిగ్రహము



శ్రీ తల్పగిరి
రంగనాథస్వామి
ఆలయదృశ్యము
నెల్లూరు

జటా విసృజ్య పిఙ్గాభాః స్నానం నందిసరోవరే
చకార , ...
జటాజూటాసు నద్యశ్చ పఞ్చోత్పన్నా శ్చ పఞ్చసు
శిఖరేషు చ శైలస్య ... ...
పినాకినీ చ పాపఘ్నీ తథా చిత్రమతీ శుభా
తథా స్వర్ణముఖీ నామ పిఙ్గలా హి తథైవ చ"

ఒకప్పుడు మహాదేవుఁడు పినాకము చేతం గొని లోహితుఁడను నసురునిపై బాణవర్షము కురిసి అంతట కత్తి దూసి వానితల నఱికి వాని నొక్క పశువుం జేసెను. చేసి తాను మరల పినాకముం గొని దేవలోకమునకుందరలి దారిలో పంచశృంగ మహాగిరిం జూచి కుతూహలితుండై, అందు నంది సరోవరమున స్నానము సేయఁగా ఆ జటాజూటము విప్పగా ఆ యైదు శిఖరములమీఁదికి వ్యాపింపగా, అందొక్కొక్క శిఖరమునుండి ఒక్కొక్క నదిగా ఐదు నదులు పుట్టినవి. అందొకటి ఈ పినాకిని.

ఆ పినాకినీపురాణమునందే మఱి యొండెడ ఇట్లు గలదు. పినాకిని తొలుత శుద్ధ ద్రావిడ దేశమున నుండెనట. అందొకపరి అగస్త్యుఁడు స్నానముసేయఁగా ఆయనను అలలచే పడఁద్రోసినదఁట. అంతట ఆయన కోపపడి, నీవు దుర్గంధవయి పోవుదువుగాక యని శపించెనఁట. అంతట నది ఆయనను బతిమాలుకొన్నది, అనుగ్రహింపు సామీ అని. అంతట శాపమోక్షమును సెలవిచ్చినాఁడు. గౌతముఁడు భూప్రదక్షిణము చేసి యీ మలయగిరికి రాఁగలఁడు. అపుడు ఆయనను సేవింపుము, విశుద్ధ వగుదువు అని. అంతట ఉత్తరమున పైన చెప్పినట్లు నందిముఖమునం బుట్టినదఁట. దేవతలు 'నీవు నంది కక్కుడు, ఎంగిలి' అన్నారఁట. సజ్జను లెవ్వరు తన్ను తాఁకుట లేదు. అంతట కేశవుంగూర్చి తపస్సు చేసి అచట పవిత్రతం గన్నది. అంతట ఆ కేశవుని పాదముల మహిమచేతనే దక్షిణమునకు మలయగిరి గౌతమాశ్రమముచెంతకు వచ్చినది. అచట గౌతమ స్నానమువలన తొంటి యగస్త్య శాప దోషముం దీర్చుకొన్నది. అంతట నొకప్పుడు అక్కడ కఱవు రాఁగా గౌతముఁడు లేచి గోదావరికిఁ బోయినాఁడు. పినాకినియు (ఆ దక్షిణమును బొత్తిగా మాని) ఉత్తరముననే తన చోటికి వచ్చి చేరినది. పుణ్యకథయట! తలయుం దోఁకయు లేని నట్టి జల్పితము.

మఱియు తల్పగిరిపురాణమున మార్గశీర్ష పూర్ణిమనాఁడు చంద్రోదయమైన కొంచెము సేపటికి గంగాతీర్థము పినాకినిలోనికి వచ్చి ముహూర్తకాలము అందుండు నఁట.

"తపో మాసి తిథౌ పౌర్ణమాస్యాం వై హిమరోచిషి
కిఞ్చి దభ్యుదితే ప్రత్యఙ్ముఖస్య మమ సన్నిధౌ
గఙ్గాప్రభృతి తీర్థాని పుణ్యా న్యాయాంతి సేవితుం
ముహూర్తం తు పినాకిన్యా మత్ర తిష్ఠంతి ...."

పినాకినీ పురాణమున నన్ననో మకరమాస మందు అనఁగా మాఘమున గంగ పినాకినిం జేరి అయిదు దినా లుండు నఁట.

"నదీభి రావృతా గఙ్గా మకరస్థే దివాకరే
సమాయాతి మహాపుణ్యా పినాకిన్యాం నృపోత్తమ
... ...
మాఘమాసే మహానద్యాం మకరస్థే దివాకరే
దినాని పఞ్చ సా నద్యాం పినాకిన్యాం తు తిష్ఠతి"

ఈ గంగాగమనప్రస్తావ మెందులకు, ఇంతలో ఈ యన్యోన్య విరోధ మెందులకు, స్కాందములోని దన్నను బ్రహ్మాండములోని దన్నను, ఈ రెండు పురాణశకలములుం జూడ ఒక్కనోట ఒక్కగుక్కలో చెప్పినదిగానే తోఁచునే!

ఐనను అట్లు గాదు కాంబోలు ' పినాకిని ' ముందు రచితము; ' తల్పగిరి ' తరువాత రచితము మను యెంచఁదగిన యవకాశములు ఇంచుక చూపట్టును.

నదులయు, సముద్రములయు, పాయలు తీరములు కాలక్రమమున కారణవిశేషములచేత ఇటు నటు జరిగిపోవుచుండును. భూగోళశాస్త్రకారులును చరిత్ర నిర్మాతలును దీనిని పరికించి నిర్దేశించి యున్నారు. పంజాబు సింధువులయందును యమునా గంగలయందును ఇంకను ఎల్లనదుల యందును చరిత్రమున దీనిని ఎక్కువగా కనిపట్టి యున్నారు. ఆ నదిమీఁద నా పట్టణ ముండెనన్న యొక నాటి మాట మఱియొక నాఁడు చెల్లక వచ్చినది. నేఁడు సరయువు ఎక్కడనో, అయోధ్య మఱి యెక్కడనో! శోణ ఎక్కడనో, కుసుమ పురము మఱి యెక్కడనో! విశ్వజేత ఆలీసాండరు దాఁటిన చరించిన జీలము చీనాబు మొదలగు నదులయు వాని తీరదేశములయు పట్టణములయు విన్యాసమునకు ఆచూకి వెదకి కనిపట్టవలసి యున్నది. నలువది యేండ్ల నాఁడు నేను కాలేజిలో నున్నప్పటి మదరాసు ' బీచి ' కిని నేటి ' బీచి ' కిని నడుమ తెలియరంత భేదము కలిగిపోయినది. 'పురా యత్ర స్రోతః పులిన మధునా తత్ర సరితాం' భవభూతి. అట్లు పినాకిని నెల్లూరున ఇప్పటివలె ఉత్తరవాహినిగా, వంకతో కాకుండ, కేవలము పూర్వవాహినిగా రంగనాయకులపేటకు దక్షిణముగా నట్టనడుమం బాఱుచుండె నని ' వృద్ధ పినాకిని ' యనుటం బోని మైశిష్ట్యములు గలవు. ఇప్పటి రంగనాయకుల చిత్రకూట ప్రాంతము మునువు ఏటియడుగు అను సంప్రదాయము గలదు. జక్కన (క్రీ. 1410) తెలుఁగు మహాకవి విక్రమార్క చరిత్రమున నొక్కకథలో చెప్పుచున్నాఁడు.

" ...... సిరుల నొప్పారు విక్రమసింహపురము
... ... "

" యమృత సాగర విభుని యర్ధాంగలక్ష్మి,
యిందుధరు నిల్లుపుట్టిన యిల్లు గాఁగ "

" నెగడెడు పినాకినీ తటినీ వధూటి
పట్టణాంతరసీమఁ జూపట్టుటయును "

" అక్కామినీరత్నంబు కేలు మొగిచి
ఫాలభాగంబునం గదియించి "

" జయకారం బొనరించె నంబరమణీ-
సాధర్మ్య సంపన్నకున్
నయనానంద నవారవింద మకరంద-
శ్రేణికా స్విన్నకున్
నియత స్నాన నిరంత రాగత-
జ నానీక క్రమాసన్నకున్
జయ జాగ్ర జ్జలపక్షి పక్ష పటలీ-
సంఛన్నకున్ బెన్నకున్ " అని.

ఇందలి కవితా వైభవమును అటుంచినను, పినాకినికి పట్టణాంతరసీమ జూపట్టుటను ఇందుధరు నిల్లు పుట్టినిల్లగుటయుం జెప్పుట పరికింపఁదగును. 'ఇందుధరు నిల్లు!' పెన్నపుట్టుకం గూర్చిపురాణము లనంబడునవి అట్లుండ అప్పటి ప్రసిద్ధి, జన విశ్వాసము ఇట్లుండెను. ఐనను ఆ యిల్లు 'కైలాసము' గదా. అ దెక్కడ, ఇ దెక్కడ? 'ఇందుధరు నిల్లు' 'ఇందుధరు విల్లు' అనుటకుం బ్రామాదిక పాఠము గానోపును; అది గదా పినాకము. పినాకినీ పురాణమున ఈ యుత్తరవాహినీ ప్రస్తావము లేదు. ఇఁకను ఆ వంకలో తల్పగిరియు అందుతల్పగిరీశుఁడును, లేరని వేర చెప్పవలయునో? తల్పగిరిపురాణమున నన్ననో—

" యతః స్పృష్టా పినాకేన త త్త్వం భవ పినాకినీ
దిశః ప్రతీచ్యా స్తల్పాద్రేః ప్రయా హ్యుత్తరవాహినీ

> కాశ్యపస్య మునే స్తత్ర హరి ర్వాతిచిరా త్ప్రభుః
> యాయజూకస్య విధివ త్పుర ఆవిర్భవిష్యతి
> ....
> యత్ర తల్పగిరిః క్షోణ్యా మనల్పతర వైభవః
> ప్రతీచిభాగే ఽ స్యైయ మద్రే రుత్తరవాహినీ
> పినాకినీ ప్రవహతి స దైవ వసుధాతలే."

అని ఆ తల్పగిరికి పడమటియందే అటు ఉత్తర వాహినిగా ప్రవహింపవమ్మా— అని యన్నాడట భోగవతితో హరుఁడు. "అట్లు పుడమిలో సదా ఆ కొండకు పడమటినుండి ఉత్తరవాహినిగా వంక తిరిగి పినాకిని ప్రవహించుచుండును" అనియు చెప్పఁబడియున్నది. కావున 'తల్పగిరి' పురాణము ఈ యుత్తరంపుఁ బాయ పడ్డ పిదప రచితమైన దని ఊహింపఁదగును.

నారదోపదేశముచేత కాశ్యపుఁడు తపఃసిద్ధిం గోరి గంధపుఁగొండనుండి తల్పాద్రికై తరలినాఁడు. దారిలో వామనాశ్రమ వామనుని, సుందరబాహువును, శ్రీరంగమండలి నిధిని, శేషాద్రిమీఁది యేణాంకధరుని, కాంచిలో వరదుని అచటి వేగవతిని, వేంకటభూధరము మీఁది దేవేశుని, కాళహస్తి మహాలింగమును వరుసగా సేవించుచు వచ్చి,

> "హేమలిప్త లస త్పట్ట ధ్వజస్తంభ సుశోభితమ్
> శృఙ్గ సఙ్ఘాత కథిత విజయం తల్పభూధరం
> స ముహుర్ముహు రుత్పశ్య స్సుస్మిల త్పులకాఙ్కురః
> అవింద తామితానంద మవచో గోచ రోదయమ్
> తస్య ప్రతీచీ దిగ్భాగే ప్రవహన్తీం పినాకినీం."

ఇట రెండు విషయములు తెలుతం బ్రష్టవ్యములు గలవు. ఒకటి:— కాశ్యపుఁడు దారిలో సేవించిన యొకటొకటియు 'తల్పగిరి'కి 'అబ్బ'యు 'తాత'యు ననందగినట్టివి. వీనిం గాదని నారదుఁడు అంత దూరగతమును చెప్పనేల? కాశ్యపుఁడు దానిం జెవిం బెట్టనేల? ఉభయులకును మతి పోయినదా? పౌరాణికుఁడు నారదోక్తిగా ఇన్ని క్షేత్రములను కాశ్యపునిచే సేవింపించినాఁడు! రెండు:— అట్లు చేరవచ్చిన కాశ్యపునికి తల్పగిరి శిఖరములు బంగారుపూఁతి సరిగగుడ్డల జండాల పళపళతో కన్పించినవఁట. ఉత్తరవాహిని పినాకినియు, చూచినమాత్రనే, ఆతని పాపములం గడిగివైచినదఁట! 'అదిగో భద్రాద్రి, గౌతమి యిదిగో చూడండి!' అను రామదాసు కీర్తనను స్మృతికి ఎలయించుచున్నది! మఱి నిజముగా అచట ఆ భద్రగిరియు ఈ గౌతమియు అపుడును ఇపుడును కానవచ్చుచున్నవి. ఇచటనో, నది పినాకిని యుండునుగాక; కొండ యేది? నాఁడు దేవుఁడు నేలమీఁదం గ్రొవ్వి బ్రహ్మలోకముం గవ్విన తల్పగిరిగానిని పాతాళముక్రిందికి త్రొక్కి-వైచినాఁ డన్నారే. అది మొదలుకొని కొండలేదు, ఇపు డగపడుచుండు ఆ రవంత బొంతరాతి చట్టు మాత్రమే శేషించిన దనియే వర్ణనలు సాగించిన కొంత వస్తుస్థితికి అనురూపముగానైనను ఉండెడిది. కొండ లేనిచోట ఇట్లు కొండం జెప్ప నేల? ఇది మఱియు తార్కాణ కాదా, ఇది 'బార్బర్సు బ్రిడ్జి' మర్యాదగా నైన 'పళ్ళికొండ'లోని కొండయే యనుటకును, ఆపాటి యనురూపత సైతము లేదనుటకును? మఱియు వేంకటాద్రియే శేషరూపము; దానిమీఁద శ్రీనివాసుఁడు, అంతియ. సత్త్వోన్మేషశాలులకు దేవుని నిర్హేతుక కటాక్షము పొలసినవారికి 'వేంకట'ము శేషుఁడుగా దర్శనమొసంగె నన్న కథలుం గలవు. మదరాసు 'గవర్నరు' 'మన్రో' దొరకు సైతము -పున్నెము అట్లు పండి అట్టి సేవాభాగ్యము కలిగె నని విని

యున్నాఁడను. ఇటను శేషుఁడే తల్పము, తల్పమే శేషుఁడు. అట్లుండ,

"ఇతి చరణనతస్య కాశ్యపర్షే—
రఖిల వరాంశ్చ వితీర్య హృష్టచిత్తః
శిరసి ఫణిగిరేః ఫణీంద్ర శాయీ
విలసతి శౌరి రహీంద్ర భోగ మఞ్చే."

మఱియు,

"శ్రియః కాన్తోఽనన్తో నిరవధిక నిర్దోష విభవో
భవాధ్వ శ్రాన్తానాం దిశతు జగతాం శాశ్వత పదం
పదం యః స్వం త్యక్త్వా శయన శిఖరీ కృత్య భుజగం
స హానన్తే నావతర దగతికా న్పాతు మవనౌ."

"ఫణిగిరి శిరమున శ్రీమన్నారాయణుఁడు ఫణివరు మంచమున విలసిల్లుచున్నాఁడు" అనుట యెట్లున్నది ? "శ్రీకాంతుఁడగు ననంతుఁడు తన పదమును విడిచి, (తన) (యనంత) భుజగమును పడుకకొండగా చేసికొని, (మరల) ఆ యనంత భుజగముతోడనే సంసారులం గడతేర్ప దిగివచ్చి నాఁడు" అనుట ఇది యెట్లున్నది! 'శయనశిఖరీ కృత్య భుజగమ్' అన్నందులకు అనురూపముగా ఆ బొంతరాతినేల మీఁదనే స్వామిని పొరలించి యుండరాదా. "అనంతుఁడు (స్వామి) అనంతుని (శేషునితో) తో అనంతుని (శేషుని) మీఁదికి వచ్చినాఁడు." బళి!! 'శ్రియఃకాంత' మొదలగు నిది తల్పగిరీశునికి నేఁడు సొంతమైనది, అనితర సాధారణమైనది, అర్చకులు స్వామికి నలుగుపెట్టి నపు డెల్ల 'స్వం' కు తప్పుగా 'సం' ఉంచి పఠించు నిత్యస్తోత్ర శ్లోకము. ఇట్లు ఈ పురాణశకలములు విశేషముగా తల్పాద్రిది అబ్బాయి కడపట 'ఆన్సరు' చూచి లోపల 'లెక్కను' దిద్దుకొన్న భంగికిం జెంది, 'స్టెప్పు'లలో తప్పి పోయి దొంగ 'సరి' యాన్సరు వేసిపెట్టిన తెఱంగుం దలంపించు చున్నది.

మఱియు ఈ పురాణమున తల్పగిరినాథుని విమాననామము గాని ఆవిర్భవించిన దిన నక్షత్ర ములు గాని చెప్పఁబడలేదు.

అహో ఈ 'నెల్లూరు' 'మేలి వడ్ల యూరు' ఎట్టి భాగ్యము గలిగియుండెను! 'చిత్తిర మేళి' 'విన్నగరున' 'తిరుప్పార్కడలి'లో 'పళ్ళికొండ పెరుమాళు' కు తాను నిత్యావాసము! 'పెరు మాళు' అఱవమున దేవునిమాత్రమునకు వాచక మైనను, ఆంధ్రమున ఈ దొరకు అసాధారణ వాచకమై 'పెన్న దాటిన పెరుమాళ్ళ సేవ' యను నాభాణమునకుం బ్రభవము! నిజముగా ఆ క్షీరా బ్ధియు ఆ పళ్ళి శయ్యానారాయణుఁడును అవతరి ల్లిన స్థలపురాణము ఉన్న అది యెట్టి వేదముగాను ఉపనిషత్తుగాను ఉండియుండునో! తొంటి యాంధ్రులే కానీ, పల్లవులే కానీ, చాళుక్యులే కానీ, చోళులే కానీ, ఎవరు నిర్మించినను స్వామిని ఊరికిం గా దని, తిరుమొగమును అటు నవలికి ఏటివంకకు ఏటియుడుగులో నిసుకమెడారివంకకుం ద్రిప్పుదురా ? నెల్లూరున తత్ప్రాంతమున తొంటిరాజులు ఇరుగు పొరుగువారు పొలిమేరకో ఎందులకో జగడమాడుకొని ఈ నదిని ఈ దేవుని ఊరిమొగమై యున్నవారిని సాక్షులుగా పేర్కొని వారి సమ్ముఖమున అసత్య మాడఁగా కినిసి, ఛీ, మీ మొగము చూడఁ జనదు అని ఇరువురను ఎడసిపోయి అటుమొగ మైనా రని జనుల పుక్కిటి కథలును గలవు. 'జన్నవాడ'లో తన తోఁబుట్టువును 'కామాక్షిం' జూచుచు అటు మొగమై యున్నాఁ డనువారుం గలరు. ఇట్టి జనవాదము లేల ? ఈ యున్న వినిజమగు స్థలపురాణములు గావు. మఱి నిజము ఎట్టి దగునో ? 'తిరుప్పార్కడల్' 'పళ్ళికొండ పెరుమాళ్' — ఈ గుట్టు

నెటెంగి సేవకుం దఱియువారికి 'పెరుమాళ్ళ'కు వెనుక పాలకడలి తరగల నురుగుల యాభోగమున శేషు పడగల మణిదీపముల వెన్నెలలో శేష మంచమున 'నాకరిమాణిక్యము మధుసూదనుఁడు' కన్నుల మిఱుమిట్లు గొలుపుచున్నాఁడు. దివ్య స్థలాదర్శ మను గ్రంథమున నూటయెనిమిది దివ్య దేశములం బేర్కొనుచో 'వడనాట్టు తిరుప్పతిగళ్' 'ఉత్తరదేశ దివ్యస్థలములు' అను లెక్కలో తిరు ప్పార్కడల్ అని యొకటి చెప్పఁబడియున్నది.

'ఖ్యాతం క్షీరాబ్ధినాథం కలశజలధిజా—
భూమి సంవాహితాఙ్ఘ్రిమ్
తీర్థం దివ్యం సుధాఖ్యం కలశభవ—
దిశం వీక్షమాణం సురేడ్యమ్
అష్టాఙ్గాఖ్యే విమానే ధవళ మృదుతరే—
శేషభోగే శయానమ్
ప్రాదుర్భూతం విభూత్యై శ్రుతివిమలహృదాం—
విశ్వరూపం ప్రపద్యే.

ఆ యుత్తరక్షీరాబ్ధికి ఈ దక్షిణక్షీరాబ్ధి అన్నయో తమ్ముఁడో యగును.

ఇట్టిది ఈ తల్పగిరి తత్త్వము. మఱి యిందు రంగనాథుఁ డెటువలె నెలకొన్నాఁడు, ఆ క్షీరాబ్ధి నాథుఁ డెటుపోయినాఁడు? క్రీస్తు శకము 1822వ సంవత్సరముదైన యొక కోర్టుదావా యర్జీలో ఇట్లు పాఠము కలదు:— "నెల్లూరులో చేరిన రంగనాయకుల పేట రంగస్థళం స్వామివారి సన్నిధిలో బహుదినములనుంచి రెండవ తీర్థము వేదపారాయణ 'తొడక్కము' నకు తమ పెద్దలు బాధ్యులుగా ఉంటూ వచ్చినారననిన్నీ, తరువాత తురకల ప్రభుత్వము అయినందున తీర్థప్రసాదములు మొదలైనవి నిలిచిపోయినవనిన్నీ, అటుపిమ్మట హుగ్గిళ్ళ వెంకాజిపంతులువారు ప్రభుత్వము చేసే దినములలో ఈ స్థళము పూర్వోత్తరము విచా రించి, తీర్థ ప్రసాద పరిగ్రహము చేయించి, ఈ స్థల మునకు పూర్వమునుంచి బాధ్యులై యుండు తమ తండ్రిని వింజమూరువారిని పిలిపించి మొదటి తీర్థము వింజమూరువారికిని, రెండవ తీర్థము వేద పారాయణము తొడక్కము తమ తండ్రికి ఏర్పఱిచి

. . . .

తమ తండ్రిపేరనున్నూ తమలో భాగరి యైన నేలటూరు కృష్ణమాచార్యుల పేరనున్నూ పుత్ర పౌత్ర పారంపరిగా అనుభవించులాగున విరోధి సంవత్సర వైశాఖ పూర్ణిమనాఁడు దస్తావీజు వ్రాసియిచ్చినారు" అని. ఈ విరోధిసంవత్సర మునకు సరియగు క్రీస్తుశకంపు లెక్క 1769 అగును. ఇందు 1769-వ సంవత్సరమున రెండవ తీర్థము మర్యాదకు ఇట్లు ఇరువురు భాగస్థు లున్నారు. తీర్థము మొదట సమర్పించి నపుడు ఆ గౌరవమునకు ప్రతిగ్రహీత, దేవళమును నాఁడు దివ్యదేశము చేయ నంగీకరించి అట్లు తీర్థ ప్రసాద ములు గ్రహించి 'పెరుమాళ్ళ'కు మంగళాశాస నము చేసినాయన ఒక్కఁడే 'వంశమహత్తరుఁడు' కానోపును. కావున 'ఆ తొలి యాచార్య పురుషుఁడు' నుగృహీతనాముఁడు శ్రీనివాసా చార్యులు, ఈ భాగస్థులకు తాతగారికిం దాత గారు; కావున వారికి ఈ దేవళమున ఈ మర్యాద సమర్పించినది 1650-80 (?) అనఁగా పదునేడవ శతాబ్ది యుత్తరార్ధము కానోపును. అప్పటికి హైందవరాజ్యమే, అది యెట్టిదో రెడ్లదో, నాయళ్ళదో, పాళెగాండ్రదో ఉన్నను, అటు తర్వాత దేవళమునకు ఆ తురకల దెబ్బ తగిలిన దని యూహింపఁదగును. ఆ దెబ్బ యెంతటిదనఁగా దేవుని విగ్రహములే అమాంతముగా అపహరింపఁ బడునంతటిది; మఱి యేదేది యెట్లు నాశనము

చేయఁబడి యుండదు! పెరుమాళ్ళ సాన్నిధ్యము సర్వథా ఖిలమాయెను అనంతరము క్రమముగా పదునెనిమిదవ శతాబ్ది మధ్యమునుండి 'కుంఫిణీ' (English East India Company) వారి బలము దళముకొని తురకలు, వారికి లొంగిపోఁగా దేవళము సురల తలయెత్తఁజొచ్చెను. దేశపు సొంత జన మగు తెలుఁగుల ప్రాచుర్య ప్రాకట్యములు మెఱయఁ గనెను. అట్లు సర్వఖిలమై నూఱు నూటయేఁబది యేఁడ్ల యనంతరము మొలకెత్తి నపుడు ఆ 'శయ్యయైన క్షీరాబ్ధి' 'అ తిరు ప్పాఱ్కడల్' జనుల దృష్టిలో ఎండిపోయి మొగుడుదిగుడై నది. ఏటి రేవు, పరున్న దేవుఁడు మొదలగు నవి శ్రీరంగపట్టణ శ్రీరంగాదులను సమాన సన్నివేశము గలవానిని తలంపునకు తేఁగా ఆ వల్లికొండ నాథుఁడు శ్రీరంగనాథుఁడై క్షేత్రము 'రంగస్థలము'ను ఆయెను. (?) ఆ కోర్టు కాగితములోని (1222) పాఠము 'రంగస్థలము స్వామివారు' అని. 'తల్పగిరి'కిని 'రంగస్థల'మునకును ఎంత విరోధము! ఒకటి పవ్వళించు చోటు ఒకటి నాట్య మాడు చోటు. ఆ రంగధామమున ధ్రువమూర్తి శేషు పాఁపపాన్పునం బవ్వళించి శ్రీభూములచే పాద సంవాహనము పొందుచున్నను ఉత్సవమూర్తి నిలువంబడియు, ఆయనకు ఇరుకేవల శ్రీయు, భూమియు ఆసీనులై యున్నారు. 'ఉభయనాచ్చిమార్ల'కు ఈయాసీనస్థితి 'కోలము' మఱి యే దివ్యదేశమునను అగపడదు. ఒక గొప్ప భగవద్విషయ కాలక్షేపపరులు, పలువురం గాలక్షేపము సేయించువారు నెల్లూరి శ్రీ తిరుమల పింజమూరు రఘునాథాచార్యులవారు, ఒక్క శ్రీరంగ క్షేత్ర యాత్రా ప్రత్యాగతునితో ఇట్లు అనతిచ్చి రని విందును — 'మఱి శ్రీరంగమున

ఉత్సవమూర్తిని చక్కఁగా నిపుణముగా సేవించితివా? రంగనాథుఁ డనఁగా రంగమున నాథుఁడు నాట్యకుశలుఁడు తన యిరుకేవల నున్న తన ప్రియురాండ్రు చూచుచుండ, వారు మెచ్చుకొనునట్లుగా అందు విస్రబ్ధముగా కోమల సరస నాట్యము ఆడుచున్నాఁడు. ఆ నటరాజు చిందులు గంతులు గావు స్వామి పాదములు సేవించితివా? రవంత వ్యత్యస్తముగా ఒకటి యించుక ముందునకును, ఒకటి యించుక వెనుకకును ఉన్నది. పరకాయించి చూచిననే కాని ఆ వ్యత్యాసము ఎఱుంగరాదు. అది నృత్యసరణి 'కోలము' అని. లీలాపరాయణుఁ డగు పరమపురుషునికి ఈవిశ్వము లీలారంగము, 'శ్రీరంగము' అని సామాన్యముగాఁ జెప్పుటయుం గలదు. ఈ నెల్లూరి 'తెచ్చుకోలు' రంగస్థలమున ఆ సూక్ష్మ మేడ, ఈ స్థూలము కానోపును, తాత్పర్యము. వైదికమార్గమును లౌకికమార్గమును, పురాణపద్ధతిని నవీనపద్ధతిని సమన్వయము సేయు నిదానీంతన మేధావులు "మధురా పురీ నిలయే మణివలయే ... పాండ్య రాజతనయే ... శ్రీ మీనాక్షి" అని దీక్షితుల వారు పాడి సాక్కినట్లు మధురమీనాక్షి పాండ్య రాజు కూఁతురే కదా. విల్లిపుత్తూరి గోదాదేవియు 'పట్టరభిరాళ్ కోద'యే గదా. అట్లే ఆ రంగనాథుఁడు ఆ దేశమున నొక కాలంపు రాజు, రంగనాయకుఁడు'. అట్లే 'తిరువేంగడము లోని స్వామియు ఆ దేశమున ఒక కాలంపు రాజు 'వేంకటనాయకుఁడు'. అట్లే మ తెం దెందో మ తెందరో, మఱి యీ యుత్ప్రేక్ష రాజు దేవుఁ డగుటయో, దేవుఁడు రా జగుటయో. ఎట్లేని యగుంగాక. అట్లే 'భిక్షువుఁ గృష్ణయ్య' 'ఆషాఢారాధన'లో శివుఁడుం గుమారుఁడును తొంటి

ద్రవిడదొరలు, ద్రవిడులం గాచియు బ్రోచియు వారికి దేవత లై పోవుటయు కాక, ఆర్యులచేతను పూజచే పరిగ్రహింపఁబడి వేద వేదాంతముల లోనికిం బ్రాఁకినారు అనుట చరిత్ర మార్గము కానోపు నని యూహించినాఁడు. అదియునుం గాక, ఏ రాజు దేవతం బ్రతిష్ఠింపించునో ఆ రాజు ఆ దేవతను తన 'నాథుఁడ'ని పేర్కొనుటయు గలుగును. అట్లని యన్. రామేశంగారును, మేధావులు, పరిశోధకులు, గ్రాహ్యవాక్కులు ఆ 'యాషాఢారాధన'లోనే మాచర్ల దేవళముల యుపన్యాసమున ఆదిత్యమహారాజు నెలకొల్పిన యాదిత్యేశ్వ రాలయమునకు 'చాగిబేట' యను రాజు భూదానము చేసెనను ప్రస్తావమున ఆ దైవత నామముంగూర్చి యిట్లు పలుకుట గలదు. "The Deity being called Adityeswara need not bother us much, as it is quite common to name the deity as the Iswara of the founder of the temple". ప్రకృత దేవకులము గోడలమీఁది శాసనములలో ప్రసక్తులగు చోళప్రభువులలో త్రిభువనేశ్వరులుగా తమ్ముగ్గడించుకొన్నవారు ముగ్వురు 'రాజరాజ చోడదేవుఁడు', 'కులోత్తుంగ చోళదేవుఁడు', మధురాంతక పొత్తపి చోళుఁ డనియు, రాజ గండగోపాలుఁ డనియు పేరులు గలిగి 'రంగనాథుఁడ'ని వ్యవహారముం గన్నవాఁడును. ఈ రంగనాథుని శాసనముల కాలము సూటిగా చెప్పఁబడియున్నది- క్రీస్తు 1296-1301. ఆతని రాజ్యము 1291 మొదలు 1305 వఱకు కాఁబోలును. ఈయందఱిలోను అర్వాచీనుఁడు కడగొట్టు ఆ రంగనాథ వ్యవహారముం బడసిన ఈతఁడే. ఆతనికే రాజ గండగోపాలుఁ డనునది అసలుపేరో బిరుదో గలదు. రంగనాయకులపేటలో పినాకినిలో 'గండగోపాలుని మడుగు' అని చిరప్రసిద్ధముగా హ్రదము గలదు, ఏటేట పలువురం బలిగొనునది. మొన్న మొన్నటివఱకు ఇండ్లలో కుటుంబములలో పెద్దలనోట కోపమునకైన శాపోక్తిలోను, విసుకునకైన నిర్వేదోక్తిలోను 'గండగోపాలు మడుగులో దూఁకరా, దూకి చావరా, దూకుదునా' అను నిట్టి ప్రలాపములు రూఢమై యున్నవి. ఏ కారణముచేతనో (?) ఏటి మడుగునకు తన యీ గండగోపాల నామమును సంక్రమింపఁజేసిన జనవాక్కు ఆ 'రంగనాథనామమును' ఆతని వ్యవహారనామమును అట్లట్లు 'పళ్ళికొండ పెరుమాళు'నకును సంక్రమింపఁ జేసి యుండునా, తన జ్ఞప్తియందు పొత్తుకొనియుండునా, ఆ తురకల దెబ్బ తగిలినప్పుడును తరువాత మరల కుంభిణీ రాజ్యము మొలకెత్తినప్పుడును, శుద్ధ యఱవను ఆ పళ్ళికొండాయనను మఱచి రంగనాథునే స్మరించునట్లు?

ఇట్లు ఐతిహ్యము గలదు:— తురకల మొఱకు చేతల ప్రకారముగా దేశముం బాడువెట్టి యాదలి విగ్రహములును అపహృతములై తద్రాజధాని యగు నుదయగిరియందు పాఱవైవఁబడి యుండినవి. ఇప్పటికి ఇంచుమించుగా ఆ 200-యేండ్లక్రిందట దేవళము జీర్ణోద్ధరణ పునఃప్రతిష్ఠలు సంకల్పింపఁబడినప్పుడు తదంగముగా ఆ విగ్రహములు మరల నుదయగిరినుండి సంపాదించి తేఁబడినవి. వానిని బలిజెకులమువారు 'కంబె' యను కుటుంబము వారొకరు నిదుర భోజనము లెఱుఁగని యేకప్రయాణమున ఒక్కటే మజిలీగా తలపై మోచి వేంచేయించుకొని వచ్చి దేవళముం జేర్చిరి. తదీయులు ఇపుడును నవాబుపేటలో నుండువారు, ఆనిమిత్తముననే నేటికిని

దేవళమున కొన్ని మర్యాదలు పొందుచు, నియతముగా తిరుణాళ్ళలో తలంబ్రాల యుత్సవమునకు 'ఉభయ' కర్తలుగా నున్నారు అని.

క్షీరాబ్ధి యనియు, శయ్యా నారాయణుఁ డనియు తిరుప్పాఱ్కడల్ అనియు పళ్ళికొండ పెరుమాళనియు ననకున్న నేమి? తల్పగిరి యనియు పినాకిని యుత్తరవాహిని తీరమనియు అందు తల్పగిరి నాథుఁ డనియు కేశవుఁ డనియు నా పౌరాణికులు చెప్పిన పేరులు వ్యవహారముం గనకున్న నేమి? "పదం యః సం (?) త్యక్త్వా శయనశిఖరీ కృత్య భుజగమ్" అని యర్చకులు తప్పే పఠించి స్తుతించిన నేమి? ఆ "రంగస్థలము" (రంగధామమును) పోయి నేఁడు క్షేత్రమునకు 'తల్పగిరి' యనియు దేవునికి "శ్రీ రంగనాథుఁ" డనియు వ్యవహారము రూఢి యెక్కి- వేరులు పాఱి, సర్కారునను తిరమై దిగంతములు విశ్రమించి భక్తుల నాశ్రయించుచు వర పరంపరను శ్రేయఃసందోహమును కురియుచున్నది. విశ్వాసమును చిత్తసంగతియు ప్రధానము.

"న కాష్ఠే విద్యతే దేవో, న పాషాణే న మృణ్మయే,
భావే హి విద్యతే దేవ స్తస్మా ద్భావో హి కారణమ్
మన్త్రే తీర్థే ద్విజే దేవే దైవజ్ఞే భేషజే గురౌ
యాదృశీ భావనా యత్ర సిద్ధి ర్భవతి తాదృశీ"

కొయ్యలో గాని, రాతిలో గాని, మట్టివికారములో గాని దేవుఁడు లేఁడు. దేవుఁడు భావనలో నుండును. కావున భావము సిద్ధికారణము. మంత్రమందును, తీర్థమందును, బ్రాహ్మణునియందును, జ్యోతిషికునియందును, వైద్యునందును, గురువునందును భావన యెట్టిదిగా నుండునో సిద్ధి అట్టిదిగా నుండును. అంతకన్నను దేవళములకును అందలి దేవతలకుం గూడ 'అదృష్ట' మున్నది. దాని విలాసము ఎఱుంగరానిదియు, దాఁటరానిదియు. అట్లే గదా, ఆ 'పళ్ళికొండ పెరుమాళ్ళు' అట్లు 'మన్వంతర మూర్తి', నందె దీపము మొదలు భోగము, మండపము గోపురములకు సమర్పణలఁ గొన్నవాఁడు. ఈ 'రంగనాథుని' 'కోలమునను' ఇట్లు విరాజిల్లుచుండఁగా మూఁడు నెల్లూరు 'గోపాలుఁడు', అంత పెద్ద పుట్టు సాహుకా రయ్యు, చేత వేణువుం గొనియు, మఱి యెట్లున్నాఁడు!

ఉపాసనా రహస్యము

(గత సంచిక తరువాయి)

ఇట్లు సకలుడగు పరమేశ్వరుడు తనశక్తితో త్రిఖండాత్మకము త్రిమూర్త్యాత్మకము త్రికాలాత్మకము మూడువందల అరువది కిరణములతో (దినములు) సంవత్సరరూప ప్రజాపతియై అనేక బ్రహ్మాండములనూ చతుర్విధ జీవులను సృష్టించి రక్షించుచూ అసంఖ్యాక కిరణములతో ప్రకాశమానమై జ్యోత్స్నామయమగు సహస్రార చక్రమందుగల బిందుస్థానమగు సుధాసింధు మధ్య భాగమున సౌదామినీయను షోడశ కళారూపమైన పరాశక్తితోకూడి పంచదశ తిథిరూపములగు కళలకు శక్తులగు కామేశ్వరీ మొదలగు నిత్యలకు నాథుడై సమస్త కార్యములకు సాక్షిమాత్రుడై ఆత్మరూపుడై వెలయుచున్నాడు. అట్టి పరమేశ్వరుని పూర్వజన్మ కర్మవాసనాబద్ధజీవులు భగవంతునివలన నిర్మితములగు ఆగమశాస్త్రములలోని వివిధమంత్ర యంత్ర జప హోమార్చనా విధులవల్ల అంతర్యాగ బహిర్యాగములతో సామయిక మతానుసారము అర్చించి చిత్తశుద్ధి గలిగి కుండలినీ శక్తి చాలనముచే దేహములోని షట్చక్రములను ఛేదనముచేసి షడ్విధైక్య సంధానమహిమవల్ల శివశక్తి సంపుటమును గ్రహించి ఆత్మ సాక్షాత్కారమునుపొంది ముక్తి గాంచుటకై ఉపాసనము అవసరమైయున్నది.

(3)

భగవంతుని అంశమగు చైతన్యమే అనాది అవిద్యాకృతమైన ఉపాధి సంబంధము వలన జీవుడై కర్తృత్వ భోక్తృత్వములతో సంచిత ప్రారబ్ధ ఆగామి కర్మలకు తాను కర్తయై జనన మరణ రూప సంసారమందు సుఖదుఃఖములను పొందుచున్నాడు. అట్టి జీవుని యీ సంసార దుఃఖరూప సముద్రమునుండి ఉద్ధరించుటకు భగవంతునకుదక్క అన్యులకు సాధ్యముగాదు. పరమేశ్వరునివలన ఉత్పన్నమై సర్వదా భగవంతుని ఆజ్ఞానువర్తియగు మాయాకార్యమైన యీ సంసార సముద్రమును భగవంతునియందు అనన్యమైన భక్తిచేగాక యీ మాయను తరించి పరమేశ్వరుని అనుగ్రహము పొందుటకు అవకాశములేదు. గీతావాక్యం —

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే ॥

అను గీతాప్రమాణముచే మాయామయమైన సంసారదుఃఖమును పోగొట్టుకొనుటకు భగవంతుని ఉపాసనము అవసరము. ఉపాసనమనగా ఉప సమీపే ఆసనం ఇత్యుపాసనం అనగా యెల్లప్పుడు భగవంతునికి సమీపములో నుండుట. అట్టి ఉపాసనము స్థూల సూక్ష్మ భేదములచే ద్వివిధమైయున్నది. సగుణోపాసనము నిర్గుణోపాసనము-

ద్వివిధం భక్తిరూపం స్యాత్సగుణం నిర్గుణం తథా
సర్వభూతాంతరస్థం చ స్వయం జ్యోతిస్వరూపకం
నిర్గుణం నిర్మలం శాంతం పరబ్రహ్మేతి చోచ్యతే
ఇతి నిశ్చిత్య మనసా పూజయేచ్ఛివ మవ్యయం
సాధకో భక్తిభావేన సభక్తిర్నిర్గుణ స్స్మృతః
శిలామృద్దారుచిత్రేషు దేవ మావాహ్య పూజయేత్
సా పూజా సగుణా ప్రోక్తా సర్వకామఫలప్రదా ॥

అనుటవలన భగవంతుని సహచరియగు మాయామయమైన బ్రహ్మాండమంతయూ భగవంతుని కంటె వేరుగాదు. "తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్" అనుటవలన స్థూల బ్రహ్మాండమంతయూ

భగవంతునిరూపమే కనుక స్థూల సూక్ష్మములను తెలిసి సమస్తమునూ పరమేశ్వరుని రూపమనే అభేదముతో ధ్యానముచేయుటయే నిర్గుణ భక్తి యనియూ ఆంతర పూజయనియూ, రాయి, మట్టి, కొయ్య మొదలగు ధాతువులయందు భగవంతుని రూపమును కల్పనచేసి శక్తి పాతముద్వారా ఆ మూర్తులను ద్రవ్యభేదములతో అర్చించుటే సగుణభక్తి బాహ్యపూజ యనియూ తెలియుచున్నది.

ఇట్లు నిర్గుణుడగు శివుడు సకలుడై బ్రహ్మాండ పిండాండములను సృష్టించి వానికంటె తాను వేరుగాక నిర్గుణరూపముగనూ సగుణరూపముగనూ బ్రహ్మాండరూపముగనూ పిండాండరూపముగనూ అద్వయుడై యున్నట్లు సాధకునకు తెలియుటకై స్థూల సూక్ష్మాది భేదము కల్పించి స్థూలము ద్వారా సూక్ష్మమును తెలిసి జ్ఞానమునుబొంది ముక్తిగాంచుటకై స్థూలరూపమగు శక్తియొక్కయూ సూక్ష్మరూపమగు శివునియొక్కయూ అభేదమై శివశక్త్యాత్మకమైన శ్రీచక్రమును నిర్మించి యీ చక్రముద్వారా దేహ, బ్రహ్మాండ, మంత్ర, దేవతా, చక్రములకు అవినాభావమును సాధించి తాదాత్మ్యమువల్ల అద్వయజ్ఞానము కలిగించి జ్ఞానముద్వారా మోక్షమును పొందించుటకు సామయిక మతమగు నిర్గుణోపాసనమును ఆగమ శాస్త్రములు బోధించుచున్నవి. ఇట్లు సూక్ష్మమై రహస్య ప్రతిపాదకమైన యీ అవినాభావమును సుకరముగా తెలియుటకుగాను ఉపాసనమునకు స్థూల సూక్ష్మాంగములను శాస్త్రము నిర్ణయించి యున్నది.

ఉపాసనా స్థూలాంగములు:— న్యాస, జప, పూజా, హోమ, తర్పణ, అభిషేక సంపాత పాతము మొదలగునవి.

న్యాసమనగా దేవతా విశేషములనుబట్టి ఆయుధ వర్ణములను తెలుపు ధ్యానవిశేషము. జపమనగా తత్తద్దేవతామంత్ర ఉచ్చారణపూర్వక దేవతాధ్యానము. ఈ జపము త్రివిధము - వాచికము — ఉపాంశు — మానసికము అని భేదములు. వాచికమనగా ఉచ్చారణాత్మకము, ఉపాంశువనగా నెమ్మదిగా (అస్పష్టముగా) ఉచ్చరించుట. మానసికమనగా మంత్రమును మననముచేయుచూ దేవతను ధ్యానించుట. ఇట్లు పూర్వ పూర్వముకన్న ఉత్తరోత్తరము శ్రేష్ఠము. మంత్రమునకు ముఖ్యాంగములు-ఋషి, ఛందస్సు, దేవత, బీజ, శక్తి, కీలక, వినియోగ, కరన్యాస, అంగన్యాసము మొదలగునవి కూడా కలవు - పూజయనగా పూర్వజన్మమునచేసిన పాపమునూ జన్మమృత్యువులతో కూడిన సంసారమునూ పోగొట్టి సంపూర్ణఫలమును యిచ్చునదిగాన పూజయని చెప్పబడుచున్నది. పూజాంగములు — పాత్ర — వస్తు జాతములుగాక ఉపచారములు 64_32_16_5_1 యీ ప్రకారము చెప్పబడియున్నవి. సామాన్యోపచారములు - 16. హోమము అనగా దేవతను ఉద్దేశించి ఆజ్యాది హవిస్సులను అగ్నిముఖముగా వేల్చుట. హోమాంగములు — కుండ, మండప, స్రుక్, పాత్ర, హవిస్సులు. తర్పణము అనగా తత్త్వాత్మకుడై పరివారసహితుడగు దేవునకు ఆనందమునుకూర్చుట. అభిషేకమనగా, అహంభావమును భయమును పోగొట్టి దేహమును పులకింపజేసే ఆనందమును గలిగించునది. సంపాత పాతమనగా శిలాదిమూర్తులయందు మంత్రశక్తిని సమీకరించి దేవత్వమును గలుగజేయుట. ఇవియే ఉపాసనమునకు స్థూలరూపములు. వీనిని గురించి ముందు విపులముగా తెలియజేయబడును.

యీ స్థూలమగు ఉపాసనాంగములవల్ల దేవతా భావము చక్కగా తెలిసి సూక్ష్మమగు నిర్గుణవస్తువును తెలుసుకొనుటకు వీలుగలుగును.

ఉపాసనమునకు సూక్ష్మాంగములు :—

మనస్సుచేత తెలుసుకొనతగు విశ్వాత్మకమైన ఆత్మరూపే దేవుడు. ఆత్మకు దేహకల్పనము చేయుటే న్యాసము. కల్పించిన దేవునియందు అనగా ఆత్మయందు యింద్రియములనూ మనస్సునూ ఉంచి తన్మయము చెందుటయే జపము. (తద్రూపభావనము చేయుట) తన్మయుడై అప్రమత్తతతో నుండుటయే పూజాదికము. ఇతరమగు చింతలను ఆత్మయందు నశింపచేయుటయే హోమము. ఎల్లప్పుడూ దేవతాభావము పొంది ఆనందించుటయే తర్పణము. భగవంతుని స్వరూప వివేచనమువల్ల తాదాత్మ్యమును పొంది ఆత్మాశ్రయమే అభిషేకము. ఈ ప్రకారము దేహమందు అన్తర్యాగము చేయుటయే నిర్గుణమగు ఉపాసనమునకు సూక్ష్మాంగములు.

ప్రపంచమందుత్పన్నమగు జీవులు అనాది మలము వలన పశువులని పిలువబడుచున్నారు.

అనాదిమలసంఛన్నో మాయాకర్మావృతో విభుః
శరీరశివతత్త్వజ్ఞో భేదైకరసికో లఘుః
సర్వదా కర్మ కర్తా చ స్వకర్మఫలభోజకః
నిత్యం విషయసంరక్తః సకలః పశు రుచ్యతే ॥

అనుటవలన అట్టి పశువులు అవిద్యవలన ఆణ్వీక, మాయిక, కార్మికములను త్రివిధమలములతో — ఆణ్వీకమల మనగా ఒక్కటేయగు చైతన్యమైన ఆత్మయందు అనేకమైన భేదములను [illegible]చుటయున్నూ అనాత్మయగు దేహమందు ఆత్మను చూచుటయూ అను రెండుదోషములు ఆణ్వీక మలమనబడును. (2) మాయికమలమనగా బ్రహ్మాండసృష్టికి కారణమగు తత్త్వములలో మాయాతత్త్వమూ ఆ తత్త్వమునందు పుట్టిన మిగిలిన తత్త్వములయొక్క మలము మాయికమలమనబడును. (3) కార్మికమలమనగా విహిత నిషిద్ధాత్మకపుణ్య పాపరూప అదృష్టఫలమగు కర్మలయొక్క మలము కార్మికమలమనబడును. యీ మలములతో యేర్పడిన అవిద్యా, అస్మితా, రాగ ద్వేష అభినివేశములనబడు పంచక్లేశములనే పాశములతో బద్ధుడగు జీవుడు (అవిద్య అనగా ఆత్మ అనాత్మ వివేకభావము లేకపోవుటయే అవిద్య. అనాత్మయగు దేహమందు ఆత్మయను విపర్యాసము అస్మితా. అనాత్మయగు దేహముయొక్క భోగము కొరకు ప్రక్చందన వనితాభిలాషము రాగము. అభిలషించిన వస్తువులు దొరకకపోవుట వలన కలుగుభావము ద్వేషము. అనాత్మయగు దేహము అస్థిరమని తెలిసికూడా అనాత్మయగు దేహముమీద భ్రాంతిత్యాగము చేయలేక పోవుటయే అభినివేశము) శక్తియొక్క అనుగ్రహము లేనిదే ముక్తుడుగాడు. గనుక

శక్త్యా యయా స శంభుర్భుక్తౌ ముక్తౌ చ పశుగణస్యాస్య।
తామేనాం చిద్రూపామాద్యాం సర్వాత్మనాస్మి నతః ॥

అను అభియుక్తివలన శక్తి అనుగ్రహము అవసరముగనుక ఆగమశాస్త్రములయందు శక్త్యుపాసనము ముఖ్యముగా చెప్పబడియున్నది.

ఇట్లు శక్త్యుపాసనము సర్వదేవతాసమన్వయ రూపమై సర్వతత్త్వబోధకమై కర్మజ్ఞానములకు ఏకత్వప్రతిపాదకమై సర్వశ్రుతిసమ్మతమై (జీవ బ్రహ్మలకు అభేదప్రతిపాదనము) శివశక్తులకు ఏకత్వమును బోధించునదై యున్నది. ఈ శక్త్యుపాసనములో ముఖ్యమగుశక్తి అనేక రూపభేదములతో తంత్రపురాణశ్రుతులలో అనేకవిధ

ములుగా ఉపాసనాసౌలభ్యము కొరకు ధ్యాన విశేషముతో రాధా, సీతా, కాళీ, లక్ష్మి, సరస్వతి లలితా మొదలగు నామములచే చెప్పబడి యున్నది. ఈ శక్తులను గూర్చి విపులముగా తెలియగోరువారు దేవీభాగవత బ్రహ్మాండ బ్రహ్మవైవర్తాది పురాణములయందు తెలుసుకొనవచ్చును.

పరమకారుణికుడగు పరమేశ్వరుడు పాశబద్ధులగు జీవులను ముక్తులుగజేయుటకుగాను వారివారి సాధనారూపము ననుసరించి ఉపాసనాభేదములను తంత్రరూపములుగా రచించియున్నాడు. ఈ భేదములు కౌళమని, వామమని, మిశ్రమని, సమయమని బాహ్య అంతర భేదములతో వ్యవహ్రియమాణములగుచున్నవి. ఈ మార్గములలో సాధకులు తమతమ అర్హతానుసారము అంతర్బాహ్యములగు ఉపాసనాభేదములతో అర్చించి శ్రీదేవి యొక్క సార్ష్టి సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యము లను పంచవిధ ముక్తులను పొందుచున్నారు. వీనియొక్క భేదములను ముందు తెలుపబడును.

ఉపాసనము బాహ్యము అంతరము రెండు విధములని పూర్వమే చెప్పబడినది. నిర్గుణుడగు పరమేశ్వరుని ఉపాసించుట అంతరమనియూ బాహ్యమనగా మంత్రములద్వారా మండల చక్ర బింబ కలశయంత్రాదులయందు దేవుని సంపాత పాతముచే అర్చించుట.

చిన్మయస్యాఽప్రమేయస్య నిష్కలస్యాఽశరీరిణః ।
సాధకానాం హితార్థాయ బ్రహ్మణో రూపకల్పనా ॥

అనుటవలన సర్వవ్యాప్తమై చిన్మయమై అశరీరమై నిష్కలమైన బ్రహ్మవస్తువు స్థూలోపాధికి గోచరము గాదు గనుక సాధకునకు లక్ష్యముగల్గి అర్చించుటకు గాను రూపమును కల్పించి పూజించుటయే బాహ్యపూజయని తెలియుచున్నది. అంతరపూజ ఐహిక ఆముష్మిక ఫలప్రదముగను బాహ్యపూజ ఐహికమాత్రఫలముగను శాస్త్రములు నిర్ణయించియున్నవి. ఇట్లు కల్పితమూర్తులయందు దేవతాభావమును ఉంచి పూజించి తాను దేవతాభావమును పొంది క్రమముగా సాధనవల్ల తనకు దేవునకు అవినాభావమును సాధించి మోక్షమును పొందుటయే ఉపాసనారహస్యము.

(4)

ఇట్లు పైన చెప్పినప్రకారము నిర్గుణవస్తువును తెలియుట కష్టముగాన ముందుగా బాహ్యమగు రూపాదులయందు దేవతాభావమును నిరూపించి ఆ దేవతలకు ఆత్మకు ఐక్యతను బోధించి అంతరోపాసనము చేయుటకుగాను శివశక్త్యాత్మకమగు శ్రీచక్రము శాస్త్రములలో నిర్మింపబడియున్నది. శ్రీచక్రము శివాత్మకముగను శక్త్యాత్మకముగనూ ఉభయాత్మకమని తెలియుటకు శివచక్రములు నాల్గున్నూ శక్తిచక్రములు అయిదున్నూ కలసి తొమ్మిది చక్రములతో ఏర్పడియున్నది.

చతుర్భిశ్శివచక్రైశ్చ శక్తిచక్రైశ్చ పంచభిః ।
శివశక్త్యాత్మకం జ్ఞేయం శ్రీచక్రం శివయోర్వపుః ॥

అనుటవలన మూలప్రకృతి రూపములగు నవ ధాతువులు నవచక్రాత్మకములై నవచక్రములూ శివశక్త్యాత్మకములై నవధాతునిర్మితదేహముకంటె శ్రీచక్రము వేరుగాదని తెలుపుటకై దేహచక్రము లకు ఏకత్వమును బోధించుటకు శ్రీచక్రము నిర్మింపబడియున్నది. దేహము శివశక్త్యాత్మకమగు నవ ధాతు నిర్మితమేగాని వేరుగాదు. తత్త్వరూపమగు దేహము పంచాశత్తత్త్వములయొక్క సంయోగ

మగుటవలననూ తత్త్వములు శివశక్త్యాత్మకములు అగుటవలననూ దేహము శివశక్త్యాత్మకము.

త్వగసృఙ్మాంసమేదోస్థిధాతవశ్శక్తిమూలకాః
మజ్జాశుక్రప్రాణజీవధాతవశ్శివమూలకాః ।
నవధాతురయం దేహో నవయోనిసముద్భవః
దశమీ ధాతురేకైవ పరాశక్తిస్తదీశ్వరీ ॥

అనుటవలన దేహము నవయోన్యాత్మకము శ్రీ చక్రము నవయోన్యాత్మకము; యోనిఅనగా కారణ మనుటవలన నవధాతువులు దేహమునకు కారణములు నవధాతువులవల్ల పరిణామము పొందిన నవచక్రములు శ్రీ చక్రమునకు కారణము. ఇట్లే,

ఏవం బ్రహ్మాండముత్పన్నం తద్వద్బ్రహ్మాండముద్భవౌ
పంచభూతాని శాక్తాని మాయాదీని శివస్య తు ।
మాయా చ శుద్ధవిద్యా చ మహేశ్వర సదాశివౌ
పంచవింశతితత్త్వాని తత్రైవాంతర్భవంతి తే
శివశక్త్యాత్మకం విద్ధి జగదేతచ్చరాచరం ॥

అనుటవలన పంచవింశతి తత్త్వములచే యేర్పడినది బ్రహ్మాండము. తత్త్వములు శివశక్త్యాత్మకములు అగుటవలన జగతుఅంతయూ శివశక్త్యాత్మకమని తెలియుచున్నది. చరమనగా అండాండరూపముగు దేహము, అచరమనగా బ్రహ్మాండమనియూ గోచర మగుచున్నది. తత్త్వములనగా శక్తితత్త్వములు యిరువదివకటియున్నూ శివతత్త్వములు నాల్గున్నూ కలశి యిరువదిఅయిదు తత్త్వములు. శక్తితత్త్వ ములు వరుసగా పృథివీ, ఆప, తేజ, వాయు, ఆకాశ శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ, శ్రోత్ర, త్వక్, చక్షు జిహ్వా, ఘ్రాణ, వాక్, పాణి, పాద, పాయు, ఉపస్థ మనస్తత్త్వములు యిరువదివకటి, శివతత్త్వములు వరుసగా మాయా శుద్ధవిద్యా మహేశ్వర సదా శివ అనునాలుగున్నూ మొత్తము యిరువది అయిదు అనితెలియుచున్నది. ఇట్లు బ్రహ్మాండ దేహ చక్రములకు సామానాధికరణ్యము వలన ఏకత్వమును శాస్త్రము బోధించుచున్నది. ఇక దేహమునకు చక్రమునకు ఏకత్వమును విచా రింతము.

పైన చెప్పిన చక్రగతమగు నవచక్రములలో శక్తిచక్రములు త్రికోణచక్రము అష్టకోణచక్రము అన్తర్దశారచక్రము బహిర్దశారచక్రము చతుర్ద శారచక్రము యీ అయిదుశక్తిచక్రములు బిందు అష్టదళ షోడశదళ భూపురత్రయములు శివ చక్రములుగాను చెప్పబడినవి. ఇందులో శక్తి చక్రములగు త్రికోణఅష్టకోణ దశారద్వయ చతుర్ద శారములు వరుసగా దేహములో మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధిచక్రము లుగా పరిణామము పొందియున్నవి. శివచక్రముల లోని చతుష్కోణచక్రము ఆజ్ఞాచక్రముగా పరిణా మము పొందియున్నది. మిగిలిన శివచక్రములగు బిందు అష్టదళ షోడశదళ చక్రములు శక్తిచక్రము లగు త్రికోణమందు బిందువు అష్టకోణచక్రమందు అష్టదళచక్రమున్నూ దశారచక్రద్వయమునందు షోడశదళచక్రమున్నూ చతుర్దశారచక్రమందు చతుష్కోణ చక్రమున్నూ అంతర్భూతమై శివశక్తి మేళనాత్మకమై దేహమందు స్వాధిష్ఠానచక్రమందు మణిపూరక అనాహత చక్రములయందూ విశుద్ధి చక్రమందునూ అంతర్భూతముగానున్నవి. ఇట్లు శివశక్తిచక్రములకు దేహమందుగల చక్రములకూ అవినాభావమును సాధించి పూజించుటచే శక్తి శివులయొక్క తాదాత్మ్యము తెలియుననిభావము. శ్రీ చక్రమందు త్రికోణము శక్తి యనియున్నూ త్రికోణమందుగల బిందువు శివుడనిన్నీ చక్రపూజ శివశక్తులయొక్క పూజ అనియు ఉపాసనమందు శ్రీ చక్రపూజ ముఖ్యమైయున్నది. ఈ చక్ర పూజామార్గములలో అవాంతరభేదములు చాల

గలవు. కౌళమనియూ వామమనియూ సమయ మనియూ వేరువేరుగా గలవు. కౌళములో పూర్వ కౌళమనియూ ఉత్తరకౌళమనియూ రెండు భేద ములు గలవు. కౌళమార్గమనగా ఆధారమందు గల కుండలినీశక్తియే కులమని చెప్పబడును. ఆధారచక్రమే త్రికోణచక్రముగా త్రికోణమందు బిందువు శివరూపము గాన త్రికోణపూజారతులు కౌళులు అని చెప్పబడుదురు "ఆధారేబిందు స్తిష్ఠతి" అనుటవలన కౌళమార్గరతులు శ్రీచక్ర మందుగల నవచక్రములలోని త్రికోణచక్రమందు బిందువును పూజించుట పూర్వకౌళమనిన్నీ స్త్రీ యొక్క ప్రత్యక్షయోనిరూపమగు త్రికోణచక్ర మును పూజించుట ఉత్తరకౌళమనియూ భేదము. ఇట్లు పూజించుటవలన కులస్థానమగు ఆధార కుండమందు బిందురూపమగు కుండలినీశక్తి ఉద్ధా నముగలుగుటయే కౌళులకు మోక్షముగనుక కౌళులు క్షణముక్తులని గూడా చెప్పబడుచున్నారు. యీ ద్వివిధమగు పూజ బాహ్యమే.

వామాచారమనగా శ్రీచక్రాధిదేవతలగు యోగినీరూపముల సమష్టి దేవతయగు శక్తిని పంచమకారములతో (అనగా మద్యము, మాం సము, మత్స్యము, ముద్రా, మైథునము) పూజిం చుట. యిదియూ బాహ్యమేయగును. శ్రీచక్ర మందలి చక్రదేవతలగు యోగినీ విశేషములు ముందు తెలుపబడును. ఈ మార్గములన్నియూ అవైదికములగుటవలననూ ఐహికసౌఖ్యప్రద ములగుట వలననూ వైదికులకు అనాదరణీయములవి యైయున్నవి.

ఆద్యాచార్యులగు శంకరమతమును అనుస రించి శుభాగమపంచకమురీత్యా ఆంతరపూజ యున్నూ ఐహికాముష్మికఫలప్రదమున్నూ అగు సమయమతము వైదికమగుటవలన సమ యాచారమును విచారింతము. (సశేషము)

వార్తలు — విశేషములు :—

దేవాలయములు — సంస్కృత భాషాభివృద్ధి

శ్రీ తిరుపతి దివ్యక్షేత్రమునందు గౌరవనీయ మంత్రివర్యులగు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి యాధిపత్యమున గత మే నెల 26, 27 తేదీలలో జరిగిన పండితపరిషత్సభల కనుబంధముగ శ్రీ ఆంధ్రప్రభుత్వపు దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వ శాఖ 9-11-55 తేదీగల జి. ఓ. యమ్. యస్. 2236 ప్రకారం కమిటీ నిర్ణయింపబడినది. అందు ఈ క్రిందివారు సభ్యులు:-

1. శ్రీ పరవస్తు వేంకటరామానుజస్వామిగారు — తిరుపతి.
2. శ్రీ వేదాంతం జగన్నాథాచార్యులుగారు — అప్పికట్ల.
3. శ్రీ ఆర్. పార్థసారథి అయ్యంగారు — తిరుపతి.
4. శ్రీ యస్. టి. జి. వరదాచార్యులుగారు — చిట్టిగూడూరు — మచిలీపట్నం.
5. శ్రీ యస్. సుబ్రహ్మణ్య దీక్షితులుగారు — పుంగనూరు (చిత్తూరు జిల్లా)
6. శ్రీ నాగలింగం వేంకటేశ్వరశాస్త్రిగారు — అమృతలూరు — తెనాలి.
7. శ్రీ నండూరి అప్పలాచార్యులుగారు — సింహాచలం.
8. శ్రీ భాగవతుల అన్నపూర్ణయ్య శాస్త్రిగారు — తెనాలి.
9. ఓరియంటల్ స్కూళ్ళ ఇన్స్పెక్టరుగారు.

ఈ కమిటీకి శ్రీ, పరవస్తు వేంకటరామానుజస్వామిగారు అధ్యక్షులుగా, నియమింపబడిరి.

శ్రీ సిద్ధేశ్వర పీఠాధిపతులు, శ్రీ గాయత్రీ పీఠాధిపతులు సలహాసభ్యులుగా నియమింపబడిరి. దేవాదాయ ధర్మాదాయ పరిపాలనాశాఖ డిప్యూటీ కమీషనరువారు కార్యదర్శిగాను, ఆరాధన పత్రికా సంపాదకులు ఓరుగంటి వేంకట కృష్ణయ్యగారు కరస్పాండెంటుగాను నియమింపబడిరి.

ఈ క్రింది అంశములను విచారించుటకు ఈ కమిటీ నియమింపబడినది.

(1) దేవాలయములవలన సంస్కృతభాషాభివృద్ధి.
(2) దేవాలయముల ద్వారా హిందూధర్మ ప్రచారము.
(3) దేవాలయములయందలి అర్చకులకు శిక్షణము.
(4) అర్చనావిధానమునకు వలయు గ్రంథములను, పాఠ్యప్రణాళికను సిద్ధపరచుట.
(5) అర్చకులకును, దేవాలయములను తనిఖీ చేయు డిపార్టుమెంటు ఉద్యోగులకును వలయు యోగ్యతలను నిర్ణయించుట.

పై విషయములను చర్చించుటకు గవర్నమెంటువారి ఉత్తరువున తిరుపతియందు అధ్యక్షులుగు శ్రీ పరవస్తు వెంకట రామానుజస్వామిగారి నివాసభవనమునందు 19_12_55 తేదీన సమావేశ మేర్పరుపబడెను. సమావేశమునకు ఈ క్రింది సభ్యులుమాత్రము హాజరైరి

1. శ్రీ పరవస్తు వెంకటరామానుజస్వామిగారు.
2. శ్రీ యస్. టి. జి. వరదాచార్యులుగారు
3. శ్రీ ఆర్. పార్థసారథి ఆయ్యంగారు.
4 శ్రీ యస్ సుబ్రహ్మణ్యదీక్షితులుగారు

సమావేశమునందు దేవాలయములద్వారా సంస్కృతభాషాప్రోత్సాహమునకు వలయు విధానములను చర్చించిరి.

దేవాలయముల ద్వారా హిందూధర్మ ప్రచారమును చేయుట — ఆగమ పాఠశాలలు నెలకొల్పుట మున్నగు విషయములను చర్చించిరి.

శ్రీ వేదాంతం జగన్నాథాచార్యులుగారు అర్చనాపద్ధతికి వలయు గ్రంథములు - పాఠ్యప్రణాళికను నిర్ణయించుట మరియొక సమావేశమునందు జరుపవలెనని కోరుటచే అట్లు చేయబడెను. సమావేశమునకందరు రానందున అన్ని అంశములను మాత్రము చర్చించి, తీర్మానములు నిర్ణయించుటకు సమావేశము వాయిదా వేయబడెను.

తరువాతి సమావేశము జనవరి 10_వ తేదీ ప్రాంతమున సింహాచలమునందు జరుపుటకు నిర్ణయింపబడెను.

"A PAGEANT OF INDIAN PHILOSOPHY"

By

Sri N. RAMESAN, M.A., I.A.S.
(Deputy Secretary, Home Department).

(Continued from previous Issue)

Chapter VI

"The Upanishads; their general characteristics"

The Upanishads, as we saw earlier, are the last part of the Vedas and form part of "Vedanta", which means literally the "end" or "*anta*" of the Vedas. It is an accident, though a happy one, that the Sanskrit word "anta", also means, the summit or the acme of a teaching, and the Upanishads, which embody the best in the thought of ancient India, came to be regarded as the last word on the teachings of the Vedas. It is difficult to clearly make out, how exactly the word "upanishad" was derived. Sankara, in his introduction to his commentary on "Katha-upanishad", defines the word "upanishad" as follows:

"सदेः धातोः विशरणगत्यवसादनार्थस्य उपनिपूर्वस्य क्विप् प्रत्ययान्तस्य रूपमिदं 'उपनिषत्' इति। उपनिषच्छब्देन च व्याचिख्यासितग्रन्थप्रतिपाद्यवेद्यवस्तुविषया विद्या उच्यते।

"The word Upanishad is derived from the root षद् to loosen, to reach or to destroy, with उप and नि as prefixes and क्विप् as termination. The word means knowledge or 'vidya' of the entity, which is to be known, and which is to be the subject matter of this treatise."

Other commentators have interpreted it differently as "sitting" (sad) "near by" (upa) 'devotedly" (ni). Happily the word "upanishad" occurs in the body of the upanishads themselves, and in the context, the most probable meaning, that can be given to it, is that it is a "secret knowledge." The knowledge that they profess to teach, was not something that can be had casually, but only by dint of hard study and meditation, and hence the knowledge was kept a closed book, to be revealed by the knower, to the student, only after the latter has proved his worthiness, by austerity, devotion, service, and deep cogitation. That this is the most probable view of the matter will be evident when we consider the fact, that the upanishads, are not a set body of books, preaching any particular doctrine. It is not a book say like the Bible or the Quran, which have a certain unity of purpose, a cohesion of ideas, pointing out to a fixed goal. The upanishads are not any well thought out and preplanned books or treatises, by a single author, developing a particular doctrine. They are rather in the nature of memory aids to a teacher, who instructs personally, a disciple in the knowledge of the self. The greatest emphasis has always been laid, in India, in acquiring knowledge from a preceptor, or Guru. The idea of either learning a doctrine from books, or preaching them solely through a written book, has been foreign to Indian thinking. Knowledge has always been imparted only by oral tradition from a Guru or (Achārya) to a student or (Anthēvāsi). Propagation for the general public was done by public

debates only. In accordance with this tradition, the upanishads are not conceived as any formulated doctrines, but rather as suggestive phrases, thrown here and there, without any visible and cohesive link between one thought and another. The Guru was expected to supply the missing links. Moreover the upanishads, purporting to teach the science of self, transcend the three modes of waking, dreaming, and sound sleep, and suggest a cosmic consciousness or "Turīyā" state. This state which transcends our categories of description, and is beyond time, space, and causation, cannot by its very nature, be grasped, as an intellectual perception, by the use of reason. The ultimate experience, is not that can be logically deduced or proved, but has to be realised by insight and intuition. To develop this power of intuition, the student is taken, step by step, by the process of reason only, to as far as human thought can reach, and then told to meditate upon the ultimate which is beyond even the farthest point to which human intellect and reason can take him. As a result of this meditation, called "nididhyāsana," the student, transcends reason, and intuits the reality. Intuition thus is not a negation of reason, but rather its fulfilment. This technique is called "Arundhati Nyāya". The teacher points to the "Arundhati" star in the heavens, with his fingers. The student, if he is to see the star, must closely follow the teacher's hand, right from the shoulder to the finger tip, and then take a "Jump" from the finger tip into the void, in the same direction, if he is to see the star. The hand pointing at the star is the intellect pointing at the possibility of an Absolute, viz. the star. The student has first, to see the concrete hand, i.e. should first intellectually satisfy himself, and then take a 'Jump" to see the star and intuit the reality. The upanishads, being merely practical guides for students to know the real, give certain suggestive and mystic passages or even words as for e.g. "Tajjala", or "Tat Tvam Asi" or the *pranava* "Om", and ask the student to meditate on these words, as an effective method of intuiting the reality. The text of the upanishads, being thus, not conceived, as a rigorous set of rules expounding a particular dogma, but being rather, a practical guide, under the personal instructions of a guru, to help a student, contains, many passages, whose meaning is very difficult to grasp, and many ideas which seem to be incoherent with each other. These were intended to be supplemented by the personal instructions of the teachers without which the text would not be quite whole. Hence these texts were thought of as a "rahasyam", not to be freely bruited about, and it is in this sense of something secret. That the word "upanishad" is used in the "upanishad" itself.

The upanishads are the end of the vedas, and each veda has its own set of upanishads. The tradition is that originally there were 108 or even more number of upanishads. But Sankara accepts only about a dozen of these as wholly authentic, and has commented on them. The minor upanishads contain many details of meditation and the 'Siddhis' or occult powers that one can attain by following those methods. For purposes of tracing the development of the thought and philosophy of India, a study of first ten upanishads will suffice. The following table compiled by Swami Sharvananda will give a broad idea of the entire body of Vedic scripture, available to us.

Samhita	*Brahmana*	*Āranyaka*	*Upanishad*
1. Rig veda	(1) Aitareya	1. Aitareya	(1) Aitareya
	(2) Koushitaki	2. Koushitaki	(2) Koushitaki
	(3) Paingi		
	(4) Shattayana		
2. Krishna Yajurveda	(5) Taittiriya	3. Taittiriya	(3) Taittiriya
	(6) Ballavi		(4) Katha
	(7) Satyayani		(5) Swetasvatara
	(8) Maitrayani		(6) Narayana
	(9) Katha		
3. Shukla Yajurveda	(10) Shatapatha	1. Shatapatha	(7) Isha
			(8) Brihadaranyaka
			(9) Jabala
4. Samaveda	(11) Sama vidhana		
	(12) Mantra	Nil	(10) Kena
	(13) Arsheya		(11) Chandogya
	(14) Vansha		
	(15) Daivatadhyāya		
	(16) Talavakara		
	(17) Tandya		
	(18) Samhitopanishad Brahmana		
5. Atharvaveda	(19) Gopatha Brahmana	5. Mundaka	
		6. Manduka	Nil
		7. Prasna	

Thus these forty-two books quoted about exhaust the vedic scriptures.

Many of the upanishads are pre-buddhist *i.e.*, before 6th century B.C., though their exact dates cannot be fixed. Some of them are post-buddhist and belong to 300 or 200 B.C. The style of the upanishads is very elliptic and suggestive Some are in prose and some in poetry and some in a combination of both. But reading the upanishads as they are, one cannot fail to respond to a throb and thrill of mighty minds, working on the eternal verities and problems of life. Apart from the loftiness of thought enshrined in these memorable records of man's first attempt to solve the riddle of the self and the universe, the very style suggests, a pulsating life and vigour beneath the surface, which can only be felt by a sympathetic soul, brought up in Indian tradition and culture. It is a great pity that we know nothing of the authors of the upanishads. Those mystic seers were more interested in the matter that they taught, than in themselves. And even while recording their compositions, they chose to foist them on Gods like India, Yama, etc., than on themselves. Still we do get very human glimpses of tense situation and exciting drama in the upanishads. Yajnavalkya in the Brihadāranyaka upanishad, being dis-

gusted with ephemeral pleasures, decides to quit and wants to devide his all, among his two wives Maitreyi and Kātyāyani. To one he gives his wealth, and to the other his wisdom. He expounds his knowledge of wisdom and reality, by way of answers to the questions of his wives. The characters are vividly brought before our eyes in this famous dialogue. Similarly in the great assembly of King Janaka, Yajnavalkya, stands up, as a giant among pygmies, and offers debate to a host of learned pundits and purohits. To each he gives according to his lights and silences the questions of such mighty thinkers as, Ārthabhāga, Bhujyu, Ushasta, Kahōla, Uddālaka etc., etc., in Janaka's court, by his knowledge and skill. Here the very picture of the court hall, the eager listeners, the pretentious pundits, and the really wise Yagnavalkya, are vividly delineated Similarly who can fail to appreciate the tense drama in the Katha upanishad, when Vājasrava, performing a mighty sacrifice where he had to renounce his all, is pestered by his son 'Nachikētas', who went on asking his father, to whom he was going to sacrifice the son. In a fit of temper, the father burst forth "To death do I sacrifice thee." Having said it, he felt the remorse at once, but his word having been given, the son is borne on to the abode of Yama, god of death. There he had to wait for three days and to atone for this discourtesy shown to a guest, Yama offers him three boons, one for each of the three days. Who can fail to be touched, by the filial duty and devotion of Young Nachikētas, who stands before the god of death, and asks as a first boon.

"शान्तसङ्कल्पः सुमनाः यथा स्यात्, वीतमन्युः गौतमो माभि मृत्यो" (Katha ; I—10)

"O god of death! As the first of three boons I choose that Gautama (my father) may be cheerful, and free from anxiety and may have his anger pacified.'

Or the scene changes to a peaceful Tapovana of a Guru. Some disciples approach the master and ask to be instructed as in the "Prasna upanishad". Details of the names and countries of persons are minutely given. Here the master is said to be "Pippala" and six disciples approach him, with 'Samith' or firewood, in their hands, as a mark of respect and ask to be instructed,

"सुकेशा च भारद्वाजः, शैब्यश्च सत्यकाम, सौर्यायणी च गार्ग्यः, कौशल्यश्चाश्वलायनः, भार्गवो वैदर्भिः, कबन्धी कात्यायनः, ते हैते ब्रह्मपराः ब्रह्मनिष्ठाः, परं ब्रह्मान्वेषमाणाः "एष ह वै तत्सर्वं वक्ष्यति" इति, ते ह, समित्पाणयः, भगवन्तं पिप्पलादमुपसन्नाः'
(Prasna ; 1—1)

"Sukesas, son of Bharadvaja ; Satyakāma son of Sibi (Saibya) ; the grandson of Surya who belonged to the Garga Gotra ; Kousalya the son of Aswala ; Bhargava from Vidarbha (वैदर्भि) Kabandin the son of Katyayana ; All these persons were devoted to the Supreme Brahman were steadfast in their search for Brahman, and were anxious to know the truth of Brahman. With fuel in hand, they approached 'Pippala' the master, thinking, "Here is he, who knows all this".

The details given above are so graphic that we cannot doubt that they were historical persons. Similarly in Chandogya upanishad, we have a human situation, when the son 'Swetakethu' arrives back after a course of study. His father 'Uddālaka', who thinks that his son, has got only intellectual knowledge and not that intuitive vision of Brahman, which alone constitutes real

The attention of all the Assistant Commissioners H. R. & C. E., and the Deputy Commissioner, Masulipatam is invited to the G. O. Ms. No. 1251 Law Endowments Department dated 25-11-54 copies of which have already been sent to them and they are requested not to allow trustees to advance loans to institutions under any circumstances without the previous sanction of the Commissioner in all cases of loans, advances, and to issue instructions to all the executive authorities of religious institutions in their respective jurisdiction.

They are also further informed that loans of all catagories must immediately referred to Commissioner in future for sanction and that loans allowed or sanctioned without the prior sanction of the Commissioner shall be invalid.

K. RAMAKRISHNAPPA
For Commissioner
21—4—55.

Va. 20/4
To the Deputy Commissioner, H.R. & C.E., Masulipatam.
To all the Assistant Commissioners, Andhra State.
To all Adminstration clerks.

Proceedings of the Commissioner, Hindu Religious and Charirable Endowments (Administration) Department, Andhra, Guntur,

Present :—Sri R. VENKATA REDDY, B.A., B.L., Commissioner.

ORDER No. 223 dated 4—11—55.

Sub:—Hindu Religious and Charitable Endowments (Administration) Department Establishment—refixation of jurisdiction of certain Assistant Commissioner's office—Orders—Issued.

Ref:— G. O. Ms. No. 215 Law (Endowments) Dated 22—2—55.

2. G.O. Ms. No. 2131 Education and Endowments Dated 22—10—55.

In exercise of the powers vested in him under section 11 (1) of the Madras Hindu Religious and Charitable Endowments Act 1951 (Madras Act XIX) of 1951) the Commissioner, Hindu Religious and Charitable Endowments (Administration) Department, devides the jurisdiction of the following Assistant Commissioner's as indicated in the Annexure below :

ANNEXURE

S. No.	Head quarters of the Asst. Commr.	Jurisdiction.
1.	Guntur.	Sattenapalli, Guntur, Tenali, Repalle Taluks of Guntur District,
2.	Ongole.	Bapatla, Ongole, Narasaraopet, Venukonda and Palnad taluks of Guntur District.

S. No.	Head quarters of the Asst. Commr.	Jurisdiction.
3.	Nellore.	... Nellore and Cuddapah Districts.
4.	Anantapur.	... Anantapur and Chittoor Districts.

R. VENKATA REDDY,
Commissioner.

Forwarded (By Order)

K. RAMAKRISHNAPPA,
Personal Assistant.

NN. 4/11. 5—11—55

1. To All the Assistant Commissioners with two copies for publication on the notice board.
2. The Deputy Commissioner, Masulipatam. do.
3. The Special Officer, Masulipatam.
4. The Secretary to Government of Andhra Education and Endowments Department, with covering letter.
5. The Superintendent, Government Press, Kurnool for publication in the Andhra Gazettee with a covering letter.

Office of the Commissioner, H. R. and C. E.,
Andhra, Guntur.

Memo No. A1/9453/55. dated 18—10—55

Sub:—H. R. and C. E., Religious Institutions—Andhra State - using of political Symbols on prabhas-avoidence –instructions

Ref:--Govt. M. No. 6476/55. dated 15-4-55.

It is brought to the notice of this office that in certain religious institutions the Executive authorities indulge in decorating the prabhas and temple cars with flags representing political emblem resulting in breach of peace and clash among the political parties. In fact in a temple in Kurnool District as the prabha was decorated with tricoloured festoons there was some obstruction for the procession and the trustee has to seek police aid.

All the Asst. Commissioners, H. R. and C. E,, are requested to instruct the Executive Officers of the temples in their respective jurisdiction not to use any political symbols in future either in temple cars or prabhas so that passions of political parties may not be roused in the village.

(Sd) K. ANANTACHARI,
For Commissioner.

To all the the Asst. Commissioners, in Andhra State.
To the Deputy Commissioner, H. R. and C. E., Masulipatam.

ĀRĀDHANA

(A RELIGIOUS MONTHLY MAGAZINE)

Anent THE TEMPLES
FOR THE TEMPLES
BY THE TEMPLES

(in Andhra State)

" Go deep inside the temple and you will find me there "—MOTHER

PUBLICATION OFFICE :

" ĀRĀDHANA "

OFFICE OF THE DEPUTY COMMISSIONER

Hindu Religious & Charitable Endowments (Administration) Department
(Andhra)

MASULIPATAM

ANNUAL SUBSCRIPTION (Inland)	Rs. 12/-
PER SINGLE COPY	Re. 1/-
ANNUAL SUBSCRIPTION (Foreign)	24 Sh.

ఆ రా ధ న

మన్మథ | మా స ప త్రి క | పౌషము

విషయసూచిక | పుట

తెనుగు

ARADHANA

JANUARY 1956

CONTENTS

PAGE

ENGLISH



మంగళగిరి శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారు

"ఆనందరూప మమృతం య ద్విభాతి"

ఆరాధన

సకృదేవ ప్రపన్నాయ 'తవాస్మీ' తి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ ॥

సంపుటము ౧ | మన్మథ - పౌషము | సంచిక ౧౨

ముఖ చిత్రము

మంగళగిరి

శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారు

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవాలయము గుంటూరు మండలమునందుత్తరమున కృష్ణ వేణీనదికి దక్షిణ ప్రాంతమున కలదు. ఈ క్షేత్రము చాల పురాతనమైనదియు, అతిపవిత్రమైనదియు, మిక్కిలి మాహాత్మ్యముకలదిగను చెప్పబడును. సరియగు కాలమును నిర్ణయించుటకు ఆధారములు కనబడవు. క్షేత్ర మాహాత్మ్యమును గురించి స్థల పురాణమునందలి గాథ ఈ క్రింద నుదహరింపబడినది.

(సహాయ సంపాదకుడు)

మంగళగిరి క్షేత్ర మాహాత్మ్యము

మంగళగిరి క్షేత్రమాహాత్మ్యము బ్రహ్మవైవర్త పురాణమునందు భవానీశంకరగీతారూపమున వివరింపబడియున్నది, ఈక్షేత్రము వింధ్యపర్వతమునకు దక్షిణమున కృష్ణవేణీనదీతీరమునగల వైష్ణవాశ్రమములోనిది. ఉదయాద్రి (Eastern Ghats) లోనిదే యీ మంగళగిరి.

ఈ భూలోకమునగల స్వయంవ్యక్తస్థలములలో ముఖ్యమైనవి ఎనిమిది గలవు. వీనినే అష్టమహాక్షేత్రములు లేక అష్టతిరుపతులందురు. మంగళగిరియందలి నృసింహమూర్తి స్వయంవ్యక్తము, చాలా పవిత్రమైనది. ఇది కృత, త్రేతా, ద్వాపర, కలియుగాది నాల్గుయుగములనుండియు గలదు.

మంగళగిరి కొండ గజాకృతిగ నున్నది. పూర్వము 'పారియాత్ర' యను పర్వతరాజునకు భక్తశిఖామణియైన హ్రస్వశృంగియను వికృతాకారముగల తనయుండు కలిగినను తన తనయుని వికృతాకారమునకు రాజు చాలా విచారించుచుండగా హ్రస్వశృంగి దేశదేశముల తిరిగి కృష్ణవేణీనదికి దక్షిణమునయున్న యీ వైష్ణవక్షేత్రమునకుచేరి మూడు సంవత్సరములు తపస్సుచేయగా విష్ణుదూతలు హ్రస్వశృంగితో "నీవు శ్రీ నృసింహమూర్తి నిత్యసంన్నిధానమున యుండుమని చెప్పిరి. హ్రస్వశృంగి తన్ను వెదకుచూ వచ్చిన తండ్రికి తెలియకుండుటకై వెంటనే గజాకారమును పొంది విష్ణువును ప్రార్థించుచుండెను. తన తండ్రి తనను యింటికి రమ్మని కోరినను హ్రస్వశృంగి నిరాకరించి గజాకారమును విడువక శ్రీనృసింహస్వామి సంనిహితుడై యుండెను. అందుచే మంగళాద్రి పర్వత శ్రేష్ఠమైనది. తదనంతరము "నముచి" యను రాక్షసుడు మంగళాద్రిపై ఘోరతపంబాచరించి బ్రహ్మచేతను తనకు ఎవ్వరిచేనైనను చావులేకుండా వరములను బడసెను.

అపుడు నముచి తన తపస్సును చాలించి లోకములను బాధింపజొచ్చెను. దేవతలు విష్ణువును ప్రార్థించగా ఏ ఆకారములేకుండా దిగ్రూపమును బొందియున్న నముచిమీద శ్రీ మహావిష్ణువు సముద్రపు నురుగుతోకప్పి తన సుదర్శనమును ప్రయోగించెను. నముచి మంగళాద్రియందుగల గుహలో ప్రవేశించెను. ఆ గుహయందే శ్రీ విష్ణుదేవుడుండుటవల్ల సుదర్శనము సముద్రపునురుగుచే కప్పబడిరాగా శ్రీ మహావిష్ణువు తన శ్వాసాగ్నిచే నముచిని సంహరించెను. నముచిని చంపగా కలిగిన రక్తప్రవాహము "రక్తకుల్య" యను పేరుతో పర్వతపు క్రింది భాగమున గలదు. నముచిని చంపిన భయంకరాకృతితో శ్రీ మహావిష్ణువు శ్రీనృసింహమూర్తియై అర్చా రూపంబున మంగళాద్రియందుండెను. ఆ భయంకరమూర్తిని ప్రసన్నునింజేయుటకు దేవతలు ప్రార్థించగా శ్రీనృసింహమూర్తి అమృతము తెమ్మనియు, భక్తులతో తానచ్చట నారగించెదననియు చెప్పెను. అంతట దేవతలు అమృతమును తెచ్చిరి. శ్రీనృసింహస్వామి లక్ష్మీసమేతుడై ఆయమృతకలశములో సగము తానార గించి మిగిలిన సగమును తన భక్తులకు యిచ్చెను. అప్పుడు శ్రీస్వామివారు దేవాదిభక్తులతో కృతయుగమున అమృతమును, త్రేతాయుగమున నేతిని, ద్వాపరయుగమున పాలును, కలియుగమున పటికబెల్లము బెల్లము పానకములను, తాను సగమారగించి మిగిలిన సగమును భక్తులకు నిచ్చెదనని చెప్పెను. అప్పటి నుండియు అదేవిధముగా యుగధర్మానుసారముగా జరుగుచున్నది. శ్రీనృసింహస్వామి నిశ్వాసాగ్నిచే దగ్ధ మైనదికాన మంగళగిరికి "తోతాద్రి" యను పేరువచ్చినది.

విష్ణుదాసుడను బ్రాహ్మణుడును, హరిదాసుడను రాజును, యీపర్వతమును దర్శించి పూజించి ముక్తినొందిరి. కాన యీపర్వతమునకు దర్శాద్రియను పేరుకూడా కలిగెను.

అనేక పాపములుచేసి పాపాత్ములయిన భూలోకపు జనులు తమ పాపనివారణోపాయమును గురించి యమధర్మరాజును ప్రార్థించగా తోతాద్రియందు వేంచేసియున్న నృసింహదేవుని ధ్యానించి శుభమును పొంది ముక్తిని పొందిరి. గాన యీపర్వతమునకు మంగళాద్రియను పేరువచ్చెను.

దిగువసన్నిధి

కొండక్రింది నృసింహస్వామి ప్రతిష్ఠ పాండవుల అగ్రజుడగు యుధిష్ఠిరునిచే గావింపబడెనని బ్రహ్మ వైవర్త పురాణమునందే చెప్పబడినది. విజయవాడనందుగల ఇంద్రకీలాద్రి పర్వతముపై నర్జునుఁడు తపంబొన రించుటచే పాండవులకు యీ వైష్ణవ ఆశ్రమము చిరపరిచితమే. ధర్మరాజు శ్రీమన్నారాయణుండైన శ్రీకృష్ణప్రేరితుండై భీమునిచే తీసికొనిరాబడిన గండకీశిలను నృహసింహమూర్తిగా శిల్పి చిత్రించగా వైష్ణవా శ్రమవాసుల సహాయమున ధర్మరాజు తన తమ్మునితోను, భార్య ద్రౌపదితోడను, శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి అర్చాబింబమును మంగళాద్రి దక్షిణభాగమున ప్రతిష్ఠచేయించెను.

ఈ దేవాలయమునకు తూర్పువైపుగల పెద్దగాలిగోపురము 18వ శతాబ్దమున యీ ప్రాంతము నేలిన శ్రీరాజావాసిరెడ్డి వెంకటాద్రి ప్రభువుచే కట్టించబడినది. తూరుపుగోపురపు శిఖరములను శ్రీస్వామివారియు, అమ్మవారియు, విమానగోపురములపైశిఖరములకును బంగారుగిల్టు మహాభక్తులగు వెంకటాద్రినాయుడు గారిచే ఏర్పాటుచేయబడినది. వారి జీవితకాలమువరకు వారే యీ దేవాలయమును పరిపాలించిరి.

శ్రీరామచంద్రమూర్తి యవతారసమాప్తి కాలమున ఆంజనేయుడు మొదలగు మహాభక్తులు తమ్మగూడా తోడ్కొని పోవలసినదని యడుగగా శ్రీరామచంద్రమూర్తివారికి మంగళాద్రియందు అంతకు పూర్వమే నెలకొనియున్న నృసింహమూర్తిని సేవింపుడని యుపదేశించెను. అంతట ఆంజనేయుడు ఎప్పటికి భూలోకముననుండునట్లు శ్రీరాములవారిచేత వరములబొంది మంగళాద్రియందు క్షేత్రపాలకుడుగా నుండెను,

పై విషయములు దేవస్థానమునందలి (Ready Referencer) నుండి సేకరించబడినవి. (స॥ సం॥)

భగవదుపచారములు, తత్ప్రయోజనములు

పండిత వేదాంతం విప్రనారాయణాచార్యులు

కృష్ణాజిల్లా రెలిజియస్ యిన్ స్పెక్టర్, మచిలీపట్టణము.

భగవదుపచారములు ముప్పదిరెండు చేయుపక్షమందు ఆచమనోపచారము ఐదుపర్యాయములు చేయవలసియున్నది. ఈ వివరింపబోవు ఆచమనోపచారము ద్వాత్రింశదుపచారములలో నైదవదై యున్నది. ఆచమనమనగా ఆచమ్యతే-ఉదకమత్రేత్యాచమనం, దీనియందు, ఉదకపానము చేయబడును గాన దీనికి ఆచమనమని పేరు. ప్రత్యాగతుడైన అతిథికి కాలుగడగ నీరిచ్చిన పిదప దాహాతీర్థ మొసంగుట లోక విదితమే (ఖ) యోగేయోగే శన్నోదేవీరిత్యాచమనీయం దద్యాత్ (మం) యోగేయోగే తవస్తరం వాజేవాజే హవామహే। సఖాయ ఇంద్రమూతయే॥ (పదచ్ఛేదము) యోగే, యోగే, తవస్తరం, వాజే, వాజే, హవామహే, సఖాయః, ఇంద్రం, ఊతయే॥వజతీతివాజః వజగతౌ తస్మిన్ వాజే వాజే, యుజ్యతే అనుష్ఠీయత ఇతి యోగః కర్మ, తస్మిన్ యోగే యోగే ప్రవర్తమానే కర్మణి కర్మణీత్యర్థః తవస్తరం బలవత్తరం ఇందతి ఐశ్వర్యంగచ్ఛతీతి ఇంద్రః తం తస్య సఖాయః వయం హవామహే=ఆహ్వయామః (తా) జరుపబడు ప్రతి వైదికకర్మయును ఐశ్వర్యవంతుల సహాయములేక నడచుట దుర్ఘటము; కనుక త్రిలోకాధిపతియు మహాబలవంతుడును అగు దేవేంద్రుని సహాయముకోరి చెలికాండ్లమైన మేము ఆయన నాహ్వానించుచున్నాము. (మం) శంనోదేవీ రభిష్టయ ఆపో భవంతు పీతయే। శంయోరభిస్రవంతునః (పదచ్ఛేదము) శం నః దేవీః అభిష్టయే ఆపః భవంతు పీతయే శం యోః అభిస్రవంతు నః; ఆపోదేవ్యః నః=అస్మాకం అభీష్టయే పీతయే అభీష్టాయ పానాయ శం సుఖహేతవోభవంతు నః=అస్మాకం శం సుఖం యథా భవతి తథా యోః=దుఃఖవియోగోయథాభవతి తథా అభిస్రవంతు=అర్చావతారరూపిణః భగవతః శరీరాంతర్భాగే సర్వతః ప్రవహంతు॥ దేహాప్యాయనములైన జలములు స్వేచ్ఛగా త్రాగుటకొరకు ఉపయుక్తములై మాకు సుఖకరమగునట్లును దుఃఖరహితమగునట్లును భగవంతుని దివ్యమంగళ విగ్రహమందు ప్రవహించుగాక! ముప్పదిరెండు ఉపచారములలో ఆరవ ఉపచారము పుష్పదానము. తద్విష్ణోః పరమ మిమాస్సుమనస ఇతి పుష్పాణి దద్యాత్। తద్విష్ణోః పరమంపదం అను మంత్రము లోగడ వ్రాయబడినది. (మం) ఇమాస్సుమనస శ్రేష్ఠాదివ్యపుష్పాధివాసితాః। పూతా బ్రహ్మపవిత్రేణ పూతాస్సూర్యస్య రశ్మిభిః॥ పదచ్ఛేదము; ఇమాః సుమనసః శ్రేష్ఠాః దివ్యపుష్పాధివాసితాః పూతాః బ్రహ్మపవిత్రేణ పూతాః సూర్యస్య రశ్మిభిః; ఇమాః=భవత్పూజార్థం పరికల్పితాః శ్రేష్ఠాః సుమనసః = అర్చనార్హపుష్పాణి, దివ్యపుష్పైః= పారిజాతాదిభిస్సుమనోభిః అధివాసితాః కించ బ్రహ్మపవిత్రేణ = బ్రహ్మగ్రంథియుతకూర్చేన పూతాః = ప్రోక్షణాదిభిః పవిత్రీకృతాః సూర్యస్య రశ్మిభిః కిరణైశ్చ పూతాః.

(తా) భగవానుడా! నిన్ను పూజించుటకై సేకరించిన ఈ పుష్పములు సూర్య కిరణములచేతను బ్రహ్మగ్రంథియుత కూర్చముచేతను పవిత్రీకరింపబడినవై పారిజాతాది దివ్యసుమములతో మేళవించబడినవి. అట్టి ఈ పుష్పములను పరిగ్రహించి (శ్లో) స్రజం దత్వా సుమనసాం యః ప్రయచ్ఛతి విష్ణవే। స భుక్త్వా విపులాన్ భోగాన్ నాకపృష్ఠే విరాజతే॥ ఇత్యాద్యాగమ శాస్త్ర విహితఫలమును మా కనుగ్రహింపుము: అని భావము. ముప్పదిరెండు ఉపచారములలో నేడవ యుపచారము గంధదానము (ఖం) తద్విప్రాస ఇమే గంధా ఇతి లలాటే గంధేన ఊర్ధ్వాగ్రమాలిప్య (మం) తద్విప్రాసః...వివృతంచైతత్ పూర్వమ్.

(మం) ఇమే గంధాస్సురభినో దివ్యగంధాధివాసితాః।
పూతా బ్రహ్మపవిత్రేణ పూతాః సూర్యస్య రశ్మిభిః॥

(పదచ్ఛేదము) ఇమే గంధాః సురభినః దివ్య గంధాధివాసితాః పూతాః బ్రహ్మపవిత్రేణ పూతాః సూర్యస్య రశ్మిభిః ఇమే=భవత్పూజార్థం పరికల్పితాః సురభినః = పరిమళయుక్తా గంధాః దివ్యగంధైః కస్తూరీ మలయజ చందనాదిభిరధి వాసితాః కించ బ్రహ్మగంధియుత కూర్చేన ప్రోక్షితాః సూర్యకిర ణైశ్చ పవిత్రీ కృతాః (తా) ఓ భగవానుడా ! నీపూజ కొరకు సేకరించిన ఈ గంధద్రవ్యము మహాపరిమళ యుక్తమైన మలయజ చందనాదులతో మేళవించబడి బ్రహ్మగ్రంధియుత కూర్చముతో ప్రోక్షణముజేసియు సూర్యకిరణములతో తపింపజేసియు పవిత్రీకరింపబడి నది. ఇట్టి గంధ ద్రవ్యమును స్వీకరించి (శ్లో) గంధ ద్రవ్యప్రదానేన సుగంధిర్జాయతే భృశం। అని చెప్పుచున్న ఆగమశాస్త్ర విహితఫలమును మాకు ప్రసాదింపుమని భావము. ముప్పదిరెండు ఉపచార ములలో ఎనిమిదవ ఉపచారము ధూపదానము (ఖం) పరోమాత్రయా బృహస్పతిరిమే ధూపా ఇతి చతు ర్ణిభి ధూపం దద్యాత్ । (మం) పరోమాత్రయా తనువా వృధాన నతేమహిత్వ మన్వశ్నువంతి । ఉభేతే విద్మ రజసీ పృథివ్యా విష్ణోదేవత్వం పరమస్య విత్సే ॥ పదచ్ఛేదము, పరః మాత్రయా తనువా వృధాన న తే మహిత్వం అన్వశ్నువంతి ఉభే తే విద్మః రజసీ పృథివ్యా విష్ణో దేవ త్వం పరమస్య విత్సే ॥ మాత్ర యా=మాతుం యోగ్యయా ఉత్తమం దశతాల మిత్యాద్యుక్త విధయా తనువా=అర్చావతార శరీ రేణ వృధాన=ఏధమాన హేవిష్ణోదేవ త్వం=భవాన్ పరః=సర్వోత్కృష్టోసి పరమస్య = సర్వోత్కృష్టస్య తే=తవ మహిత్వం = మహిమానం త్వం విత్సే=త్వ మేవ జానాసి, అన్యే=బ్రహ్మ రుద్రాదయోదేవాః కోపి నాన్వశ్నువంతి త్వన్మహిమాన మనుగంతుం న సమర్థా భవంతీత్యర్థః పృథివ్యాసాకం తే=తవ రజసీ=రంజకస్థానే ఉభే విద్మః=పరత్వరూపస్యాంత రిక్షం అర్చావతారిణః పృథివీతి వయం జానీమః ॥

(తా) దశతాలమాత్రప్రమాణశరీరముతో అర్చా రూపివిగా అవతరించిన ఓ విష్ణుదేవుడా! నీవు సర్వోత్కృష్టుడవు; నీ మహిమ ననుగమింపలేరు; పరత్వ రూపియు అర్చారూపియునైన నీకు అంతరిక్షమును భూమియు అను రెండు క్రీడాస్థానములున్నట్లు మేము తెలిసికొనుచున్నాము. (మం) బృహస్పతిర్దేవానా మిమం యజ్ఞం బృహతో మే దధాతు । బృహస్పతి ర్వీతయే (పదచ్ఛేదము) బృహస్పతిః దేవానాం ఇమం యజ్ఞం బృహతః మే దధాతు బృహస్పతిః వీతయే ; బృహతాం=దేవానాం పతిః=పాలకః బృహస్పతిః చతుర్ముఖ ఇత్యర్థః బృహతాం=దేవానాం పతిః పాలకః బృహస్పతిః భగవాన్ పరబ్రహ్మేతస్య బృహ స్పతేః=వేదమంత్రపాలకస్యపరబ్రహ్మణః వీతయే= ప్రకాశనాయ ఇమం=విగ్రహారాధనరూపం యజ్ఞం దేవానాం దత్తవాన్ బృహతః=వృద్ధికాంక్షిణః మే= మమాపి ఇమం యజ్ఞం స ఏవ దధాతు॥ తా॥ దేవతా ప్రభువైన బ్రహ్మదేవుడు ఈ విగ్రహారాధన మనెడి యజ్ఞమును వేదవేద్యుడైన పరబ్రహ్మము యొక్క రూపప్రకాశముకొరకు దేవతలకుపదేశించెను. ఆ చతుర్ముఖుడే పారలౌకికాభివృద్ధిని కాంక్షించు చున్న నాకును, విగ్రహారాధన యజ్ఞము నుపదేశించు గాక ! (మం) ఇమే ధూపాస్సురభినో దివ్యధూపాధి వాసితాః । పూతాబ్రహ్మపవిత్రేణ పూతాస్సూర్యస్య రశ్మిభిః॥ పదచ్ఛేదము॥ ఇమే ధూపాః సురభినః దివ్య ధూపాధివాసితాః పూతాః బ్రహ్మపవిత్రేణ పూతాః సూర్యస్య రశ్మిభిః ఇమే=గుగ్గుల్వగరుకోష్ఠ చందనా దయః సురభినో ధూపాః దివ్యధూపైః అధివాసితాః కించ బ్రహ్మపవిత్రేణ=బ్రహ్మగంధియుత కూర్చేన పూతాః సూర్యస్య రశ్మిభిః కిరణైశ్చ పూతాఃపవిత్రీ కృతాః సూర్యకిరణప్రతాపినాం వస్తూనాంపారి శుధ్యం ధర్మశాస్త్రేష్వవగంతవ్యం. (తా) మహా మహిమవంతుడవైన ఓ భగవానుడా ! నిన్ను పూజించు టకై సేకరించి పవిత్రీకరించిన ఈ ధూపద్రవ్యముల ధూపమాఘ్రాణించి (శ్లో) ధూపద్రవ్యప్రదానేన స్వస్థానం స్వర్గిణాం భవేదిత్యాది ఆగమశాస్త్ర విహిత ఫలమును మాకనుగ్రహింపుమని భావము.

దీపోపచారము తొమ్మిదవది, (ఖం) విష్ణోః కర్మాణి, శుభ్రాజ్యోతిరితి, పార్శ్వయోర్దీపం దర్శ యేత్.

(మం) విష్ణోః కర్మాణి పశ్యత యతోవ్రతాని పస్పశే, ఇంద్రస్యయుజ్యస్సఖా, (పదము) విష్ణోః,

కర్మాణి, పశ్యత, యతః, వ్రతాని, పస్పశే, ఇంద్రస్య, యుజ్యః, సఖా ; హేకర్మసాక్షిణో దేవాః, కర్మాణి= అస్మాభిః క్రియమాణాని, సర్వాణి లౌకిక వైదికాని, విష్ణోః=విశ్వవ్యాపన శీలాత్ భగవతః, ఉత్పన్నాని ఖల్వితి శేషః, కర్మ బ్రహ్మోద్భవం విద్ధీత్యుక్తత్వాత్, ఇందతి ఐశ్వర్యం ప్రాప్నోతీతీంద్రః, తస్య, యుజ్యః= యోగ్యస్సఖా, స విష్ణుః యతః=యస్మాత్కారణాత్, వ్రతాని=అస్మదీయలౌకిక వైదికకర్మాణి, పస్పశే = స్పృష్టవాన్, తతస్తం, దీపోపచారేణ, ఉపచరామః, కర్మసాక్షిణోయూయం పశ్యత, (తా) కర్మసాక్షు లైన దేవతలారా, మాచే చేయబడుచున్న సకల లౌకికవైదిక వ్యాపారము విశ్వవ్యాపకుడైన పర బ్రహ్మమునుండి పుట్టినవి. ఐశ్వర్యవంతులకు పరమ మిత్రుడైన జగన్నిర్వాహకుడు అస్మదీయములైన, సకలలౌకిక వైదికవ్యాపారములను నడుపుచున్న కారణముచే నాయనను దీపోపచారముచే నుపచరించు చున్నాము. కర్మసాక్షులైన మీరు చూచుచుండెదరు గాక ! యని భావము. (మం) శుభ్రాజ్యోతిశ్చదేవా నాం తేజశ్చసతతప్రభః। ప్రభాస్కరో మహాతేజా దీపోయం ప్రతిగృహ్యతామ్, (పదము) శుభ్రా, జ్యోతిః దేవానాం, తేజః, చ, సతతప్రభః ప్రభాస్కరః, మహాతేజాః, దీపః, అయం ప్రతిగృహ్యతామ్, తేజః= తేజోరూపదేవదేవ, దేవానాం = శుభ్రా=శుద్ధా, జ్యోతిః=దీప్తిః, ప్రియతమా ఖల్వితి శేషః, అతః, సతతాప్రభాయస్యసః, సతతప్రభః ప్రభాఃకరోతీతి ప్రభాస్కరః, మహత్తేజోయస్యసః మహాతేజాః, అయం, దీపః, ప్రతిగృహ్యతామ్=స్వీక్రియతామ్ తేజోరూపివైన దేవదేవా, స్వచ్ఛమైన ప్రకాశము దేవతలకు ప్రియతమమైనది కదా ! మిక్కిలి తేజస్సు కలిగి, అవిచ్ఛిన్న కాంతులతో బ్రకాశించుచున్న, ఈ దీపమును నీవు గ్రహించి (శ్లో) సకృద్దదాతియో మర్త్యఃప్రదీపం కేశవస్యతు। జాతిస్మరత్వం ప్రజ్ఞాంచ ప్రాకాశ్యం సర్వవస్తుషు॥ అవ్యాహతేంద్రియత్వం చ సమాప్నోతి న సంశయః। సర్వకాలం చ చక్షుష్మాః మేధావీ దీపదో నరః॥ సువర్ణ మణిముక్తాఢ్యం మనోజ్ఞమతి శోభనమ్। దీపమాలాకులం దివ్యం విమాన మధిరోహతి॥ అని చెప్పబడుచున్న, దీపదానఫలమును మాకనుగ్రహింపుమని భావము. అర్ఘ్యోపచారము పదియవది (ఖం) త్రిర్దేవ ఇంద్రియాణీత్యర్ఘ్యం దద్యాత్ (మం) త్రిర్దేవః పృథివీమేష ఏతాంవిచక్రమే శతర్చసం మహిత్వా, ప్రవిష్ణురస్తుతవసస్తవీయా న్త్వేషగ్ం హ్యస్యస్థవిరస్యనామ, (పదము) త్రిః, దేవః, పృథివీం, ఏషః, ఏతామ్, విచక్రమే, శతర్చసమ్, మహిత్వా, ప్ర, విష్ణుః అస్తు, తవసః, తవీయాన్, త్వేషం, హి, అస్య, స్థవిరస్య, నామ; తవసస్తవీయాన్ = మహతో మహీయాన్, ఏష విష్ణుర్దేవః, శతర్చసం=శతవిధగతి యుక్తామ్, ఏతామ్ పృథివీం, పృథివ్యుపలక్షితాని స్వర్గమర్త్యపాతాళానీత్యర్థః మహిత్వా=స్వమహి మ్నా, త్రిః ప్రవిచక్రమే హి=ప్రకర్షేణాక్రాంతవాః ఖలు, స్థవిరస్య=అత్యంతం ప్రవృద్ధస్య, అస్య= విష్ణోర్నామ, త్వేషం=ప్రసిద్ధమస్తు (తా) పలువిధ గతులతో కూడియున్న స్వర్గమర్త్య పాతాళములను, మహామహిమవంతుడై, మూడడుగులతో నాక్రమించి అత్యంత ప్రవృద్ధుడైన, విష్ణుదేవునిపేరు, ప్రసిద్ధినొందు గాక ! పురుషపుంగవుడైన ఆ విష్ణుదేవునకు అర్ఘ్యా దానము చేయుచున్నానని భావము, (మం) ఇంద్రి యాణి శతక్రతో, యా తేజనేషు పంచసు, ఇంద్రతాని త ఆ వృణే, (పదము) ఇంద్రియాణి, శతక్రతో, యాః, తేజనేషు, పంచసు, ఇంద్ర, తాని, తే, ఆవృణే, హేశతక్రతో=ఇంద్ర, తే=తవ సంబంధిషు, తేజ నేషు=తేజస్విషు, పంచసు, ఇంద్రియేషు, యాః= యానీంద్రియాణి, (స్త్రీత్వంఛాందసం,) తేజనాని. తాని, భగవతః, అర్ఘ్యదానాయ, అహమావృణే. (తా) నూరుక్రతువులాచరించి, మహదైశ్వర్యమందిన దేవేంద్రా, చిదచిదాత్మస్వరూపియైన సర్వేశ్వరున కర్ఘ్యదాన మిచ్చుటకై తేజోవంతులైన, నీపంచేం ద్రియపాటవమును, నాకను గ్రహింపుమని భావము, ఏకాదశోపచారము, పునరాచమన దానము, (ఖం) యోగేయోగేశన్నో దేవీరిత్యాచమనం దద్యాత్, (మం) యోగేయోగే, శన్నో దేవీః, ఈ మంత్రములకు అర్థము వ్రాయబడినది.

పంద్రెండవ యుపచారము స్నపనము ; బింబశుద్ధి కొరకు చేయబడు శుద్ధస్నపనము స్నానోపచారము ; పర్యంకాసనమందలి కౌతుకబేరమును స్నానపీఠ

మందు వేంచేపుచేసి మూర్ధాదిగా సుగంధతైలమును బూసి, చింతపండు, ఇసుక, శీకాయపొడి, గడ్డికాల్చిన మసి, ఉసిరికాయ, మొదలగు- ఆయాబింబశోధన కను గుణమగునట్టి ద్రవ్యములతో నలిగిడి, శుద్ధోదకముతో శోధనము చేయవలసి యున్నది. పర్యంకాసనముచేయ బడనట్టి స్థానములందు, ఈ నిత్యస్నపనమంతయు, సాల గ్రామమూర్తికి చేయబడుచుండుట గమనీయాంశము. పర్యంకాసనముఁ చేయబడుచున్న స్థానములందు బింబ శుద్ధిరహితముగా బింబము నర్చాపీఠమందు వేంచేపు చేయుట ధర్మవిరుద్ధము. [నా పర్యవేక్షణలో ఈదురా చారమును చూచి ప్రశ్నించగా, దేవాలయాధికారులు స్నపన నిమిత్తముగా మాకు ద్రవ్యమీయని కారణముచే, మేము చేయజాలకున్నామని సమాధానము చెప్పి నారు. ముఖ్యముగా ఇదియే కారణమగుచో ఇకమీదట దేవాలయాధికారులు బింబశుద్ధికొరకు కాతగిన ద్రవ్య మును బోర్డువారి వలన శాంక్షనుపొంది అర్చనాంగ ములలో ముఖ్యమగు బింబశుద్ధిని చేయించి ధర్మ సంత్రాణము చేయగలందులకు కోరబడుచున్నారు. ఇదియునుంగాక, అన్ని ఆలయములందును విష్ణు పంచక దినములలోని ప్రతి ఏకాదశికొకమారైనను, ఆలయగత సర్వబేరములను పాత్రపరిచ్ఛదాదులను పరిశుభ్రపరచుటకు, కాతగియున్న ద్రవ్యముల నిప్పించి పరిశుభ్రపరపించి విగ్రహారాధన ధర్మమును కాపాడ గలందులకు కోరబడుచున్నారు. (శ్లో) ధర్మోహ్యధర్మం గ్రసతే, ధర్మో రక్షతి వై ప్రజాః। ధర్మ ఏవ హతో హన్యాత్, ధర్మోరక్షతి రక్షితః॥ ధర్మ వర్తనులు సుఖ మందుదురు, ధర్మము ప్రజారక్షకమైనట్టిది, ధర్మము అధర్మమును నశింపజేయును. ధర్మమును రక్షించినచో మనల కాపాడగల సామర్థ్యము, ధర్మమునకు కలుగు చున్నది. అట్లే ధర్మమును నశింపజేయువారిని నశింప జేయు సామర్థ్యముకూడ ఆ ధర్మమే కలిగియున్నదని ఇందలి పరమార్థము.]

బింబశుద్ధికి పిమ్మట ఉపచారక్రమమందు చేయబడు స్నపనోపచారము ప్రోక్షణమాత్రముగా చేయవలసిన దని శాస్త్రకారులు చెప్పియున్నారు. అప్పుడును సాల గ్రామమూర్తికి శుద్ధస్నపనమార్గ మనుకరించి స్నపనము చేయబడుచునేయున్నది. పర్యంకాసనముచేయబడనట్టి స్థానములందును పర్యంకాసనముచేయబడుచున్న స్థాన ములందును కూడ స్నపనోపచారము సాలగ్రామ మూర్తికి జరుపబడుచుండుట పూర్వాచార్యపరిక్షుణ్ణ సాంప్రదాయము (ఋం) వారీశ్చతస్ర ఇతి పురుష సూక్తేనచ వారిణా సంస్నాప్య (మం) వారీశ్చతస్రస్స దృశః కవీనాం పత్యుః ప్రత్యావరితాఽక్షురఞ్చ, భూయోభూత్యైభువనస్యపుష్ట్యై స్నాయీత యస్సం గతం స్నాపయామి, (పదము) వారీః, చతస్రః, సదృశః, కవీనాం, పత్యుః, ప్రత్యావరిత, అక్షురన్, చ, భూయః, భూత్యై, భువనస్య, పుష్ట్యై, స్నాయీత, యః, సంగతం, స్నాపయామి, సదృశః=అన్యోన్య సమాః చతస్రః=ప్రాగ్దక్షిణ పశ్చిమోత్తర స్థితిత్వేన, చతస్రత్వం గతాః, వారీః=తోయాని, అర్థాత్సము ద్రాంతస్థాని సర్వాణి తోయానీత్యర్థః, (వారిశబ్దస్య స్త్రీత్వం ఛాందసం,) అక్షురణ్=అవికుర్వణ్, ప్రత్యా వరిత=స్వమహిమ్నాసమావృత, దేవదేవ భువనస్య= చతుర్దశభువనాత్మకస్య, కవీనాం = ప్రజాపతీనాం, పత్యుస్తవ, భూయోభూత్యై = మహదైశ్వర్యాయ, పుష్ట్యై=శరీరకాంత్యై, స్నాయీత, స్నానంకుర్యాత్, హేదేవాః, మదీయమాహ్వానం శ్రుత్వా యశ్చదేవః సంగతః పూజాగ్రహణాయ సమ్యక్ప్రాప్తః, తం, స్నాపయామి, భవంతః పశ్యంత్వితి శేషః.

(తా) మహామహిమవంతుడవై సముద్రోదకముల వ్యాపించియున్న దేవదేవా! బ్రహ్మాదులకు నియంతవైన నీవును, ఆతిథ్యమందుటకు స్నానముచేయవలెను. కర్మ సాక్షులైన దేవతలారా, నాపిలుపువిని, నాచేయు సత్కారములందుటకు విచ్చేసిన దేవదేవుని, స్నానోప చారమున ఉపచరించుచున్నాను (చూడుడని భావము) పురుషసూక్త భాష్యము విద్యారణ్యులు మొదలగు వారు వ్రాసియుండిరి. పదమూడవ ఉపచారము ప్లోతము (ఋం) మిత్రస్సువర్ణ ఇతిప్లోతేన విమృజ్య (మం) మిత్రస్సువర్ణశ్చంద్ర ఇన్ద్రోధరుద్రస్త్వష్టావిష్ణు స్సవితా గోపతిస్త్వమ్। త్వంవిష్ణుభూతానితు త్రాసి దైత్యాన్త్వయావృతం జగదుత్భైన గర్భః॥ (పదము) మిత్రః సువర్ణః చంద్రః ఇన్ద్రః అధ రుద్రః త్వష్టా

విష్ణుః సవితా గోపతిః త్వం విష్ణుః భూతాని తు త్రాసి దైత్యాః త్వయా ఆవృతం జగత్ ఉల్బేన గర్భః॥ హేవిష్ణో, మిత్రాది సకలదేవతాస్వరూపీ=త్వమేవ విశ్వవ్యాపనశీలస్త్వం, దైత్యాః=నియంతా, భూతాని =స్థావరజంగమాదీని, తుత్రాసి=పాలయసి, ఉల్బేన= జరాయుణా, ఆవృతో గర్భఇవ, త్వయాసర్వమిదం జగదావృతం ॥

సకల దేవతాస్వరూపివైన దేవదేవా, విశ్వవ్యాపన శీలుడవైన నీవు నియంతవై, చరాచరభూతముల నన్నిటిని రక్షించుచున్నావు, మాయచే గర్భమావరించబడియున్నటుల విరాడ్రూపివైన నీచే సమస్త జగత్తును ఆవరించబడియున్నది. ఇట్టి మహామహిమ వంతుడవైన నీకు స్తోత్రోపచారముచేయ నేనెంత వాడను! (సశేషము)

కృష్ణా మండలమునందలి

వడాలి శ్రీ జగన్నాధస్వామివారి స్థలపురాణము

అడివి సాంబశివరాయ నందగిరి వెంకటప్పారాయ కవులు "శివవేంకట కవులు" అను పేరుతో రచించి 1914 సం॥లో ముద్రించిన "జగన్నాథీయము" అను కావ్యమందు వడాలి శ్రీ జగన్నాధక్షేత్రమహిమ, స్థల పురాణము వర్ణింపబడినది.

ఈ దేవాలయము షుమారు 200 సం॥రముల క్రిందటనొక స్వాములవారిచే నిర్మింపబడినట్లు కన్పించు చున్నది. స్వాములవారి పేరు శ్రీ సచ్చిదానంద అవధూత స్వాములవారని కొన్నిచోట్లను "జగన్నాథీయము" నందు శ్రీ పురుషోత్తమానందావధూత స్వాములవారనియు పేర్కొనబడినది. ఉత్కళదేశమందలి జగత్ప్రసిద్ధిగాంచిన పూరీ జగన్నాధక్షేత్రమునకున్నూ, యీ జగ న్నాధక్షేత్రమునకున్నూ సంబంధమున్నట్లు క్షేత్ర నామమునుబట్టియు యీ దేవాలయమునందు ప్రతిష్ఠింపబడియున్న బలరామ కృష్ణ సుభద్రా విగ్రహములకు పూరీక్షేత్రమునందలి విగ్రహములతోగల సామ్యమునుబట్టియు గన్పించును.

ఇంద్రద్యుమ్న మహారాజు పూరీక్షేత్రమునందు శ్రీ జగన్నాధస్వామివారి దేవాలయమును నిర్మించి బలరామ కృష్ణ సుభద్రల దారుమయ ప్రతిమలను తయారుచేయించి బ్రహ్మదేవునిచే బ్రతిష్ఠ చేయింప దలచి బ్రహ్మలోకమున కేగగా బ్రహ్మ ఇప్పటికే వేల యేండ్లు భూలోకమున గతించెననియు, అచ్చటి ప్రజలు విగ్రహములను బ్రతిష్ఠించి పూజించుచుండిరనియు చెప్పగా రాజు భూలోకమునకు తిరిగివచ్చి తనచే బ్రతిష్ఠ గావింపబడనందుకు చాలా విషణ్ణుడై జగన్నాధ స్వామిని ప్రార్థించగా స్వామివారు కలియుగంబున అవధూతవై స్వామిని ఇంకొక క్షేత్రమునందు తనను ప్రతిష్ఠించగలవని యనుగ్రహించెననియు అందుచే నా యింద్రద్యుమ్న మహారాజే పురుషోత్తమానందావ ధూత స్వాములవారుగా జన్మించి వడాలిలో శ్రీ జగ న్నాధస్వామివారిని బ్రతిష్ఠించెననియు "జగన్నాథీయము"నందు చెప్పబడుచున్నది. అది ఎట్లున్ననూ పూరీక్షేత్రము ననుకరింపజేయుటకే యీ క్షేత్రము నందు బలరామ కృష్ణ సుభద్రల విగ్రహములను సరిగా పూరీక్షేత్రమునందలి విగ్రహములవలెనే తయారు చేయించి ప్రతిష్ఠింపబడినట్లు విశదమగుచున్నది.

ఈ దేవాలయము నిర్మించిన స్వాములవారు పూర్వాశ్రమమున కర్లపాలెము నారాయణ సోమయాజి యను పాకహవిస్సోమయజ్ఞకర్తయగు నియోగి బ్రాహ్మణుడై యున్నట్లును పూర్వ వాసనా వశంబున స్వామినిగూర్చి తపంబాచరించి సన్న్యసించి యవ ధూతయై శ్రీ జగన్నాధస్వామిని వడాలియందు ప్రతి ష్ఠించెను. వడాలి గ్రామము ప్రథమములో "సన్న పాడు" అని పిలువంబడెను. ఈ ప్రతిష్ఠకు పూర్వము ఇప్పటి దేవాలయమునకు సమీపమునందుండెడి రావి

చెట్టునందు శ్రీ జగన్నాథస్వామి ఆవిష్కరింపబడి యుండెననియు నచ్చటి "వ్యాధాళి" ఎరుకలు మొదలగు వారు ఆ రావిచెట్టునే పూజించుచుండెడివారనియు స్వాములవారు ఆ యెరుకల సాహాయ్యముచే దేవాలయమును నిర్మించి అంగలూరు గ్రామములోని అమృతేశ్వర స్వామివారి ఆలయ సమీపమునంగల యొక చెట్టును ఈశ్వరాజ్ఞానుసారము ఛేదించి అందు శ్రీ బలరామ కృష్ణ సుభద్రల మూర్తులను చేయించి వాటిని ఆలయములో ప్రతిష్ఠించిరని ప్రతీతి. ఆ పిమ్మట స్వాములవారు దేవాలయ పోషణకై ఏర్పాటు చేయదలంచి అచ్చటి బ్రాహ్మణులతో గలసి కృష్ణానదీ స్నానమునకు పోయి కృష్ణలో మునిగి తమ యోగ బలంబున హైదరాబాదులోని జాముద్దౌలా నవాబు గారి యాస్థానమున వెలసిరనియు ఆశ్చర్యచకితుడైన నవాబుగారివలన "సన్నపాడు" ను జగన్నాథస్వామి వారికి జాగీరుగా ఫరమానా సంపాదించి వెంటనే కృష్ణలో మునిగినచోట లేచి ఫరమానాను తన వెంట వచ్చిన బ్రాహ్మణులకు చూపించెననియు నేటికిని ప్రతీతి యున్నది. ఆ గ్రామమునందలి బ్రాహ్మణులు వారణాశినుండి వచ్చినవారగుటచే వారణాశివారని పిలువబడుచుండిరి. స్వాములవారు అగ్రహారములో సగము భాగము స్వామివారియొద్ద స్వస్తి వేదపారాయణ, హరికీర్తన సహస్రనామ పారాయణ నౌకరీకి బ్రాహ్మణులకు ఒసంగి సన్నపాటికి దక్షిణపుదిక్కున దేవాలయమునకు వుత్తరముగా వారలకు అగ్రహారము నిర్మించెనని జగన్నాధీయమున గలదు. మానవులు వడాలి శ్రీ జగన్నాథస్వామిని సేవించి పూరీ జగన్నాథ స్వామిని సేవించిన ఫలము బడయగలరని విశ్వసింపబడుచున్నది. ప్రథమములో జగన్నాథుడు డా "వ్యాధాళి" చే పూజింపబడియుండుటచే నా నామము క్రమముగా మారి చివరకు "వడాలి" అయినట్లు జగన్నాధీయకర్తలు అభిప్రాయపడుచున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో విచారణీయము.

(స॥ సం॥)

శ్రీకాకుళము - ఆంధ్ర విష్ణువు

(గతసంచిక తరువాయి)

శ్రీమాన్ కవిరాజ శిరోమణి, పండిత దీవి నరసింహచార్యులు, అష్టావధాని, అవనిగడ్డ.

మార్కండేయ పురాణమునందు 54 అధ్యాయమునందు

"అ థాపరే జనపదా దక్షిణాపథవాసినః
పాండ్యాశ్చ కేరళాశ్చైవచోళాః కుంత్యా స్తథైవచ
శైలుషా మూషికాశ్చైవ కుమారావన వాసకాః
మహారాష్ట్ర మాహిషికాః కళింగాశ్చైవ సర్వశః
ఆభీరాః సహవైశ్చిక్యా ఆటవ్యాశ్శబరాశ్చయే
పుళిందావింధ్యమాలేయా వైదర్భాదండకైస్సహ
పౌరికామౌళికాశ్చైవ అశ్మకాభోగవర్ధనాః
నైపికాః కుంతలాఆంధ్రా ఉద్భిదావనదారకాః
దాక్షిణాత్యాస్త్వమీదేశా అపరాస్తాన్ని బోధత"

అని కలదు. ఇట్లె వాయుపురాణము 45 అధ్యాయములో

"పౌనికామౌనికాశ్చైవ—అశ్మాకాభోగవర్ధనాః
నైర్ణికాః కుంతలా ఆంధ్రాఉద్భిదానీలహావికాః
దాక్షిణాత్యాశ్చవై దేశా అపరాస్తాన్ని బోధత ॥"

అనిన్నీ వర్ణింపంబడినవి. దీనిని ఆంధ్రమార్కండేయ పురాణము చతుర్థాశ్వాసము 181 వచనము (141 పేజీ) లో

"ఆమధ్య దేశంబునకు నుదీచ్యంబులై, భార్గవ పురంబును, బాహ్లిక, వాటధాన, ఆభీర, గాంధార, సింధు, సౌవీర, మద్ర, కేకయ, కాంభోజ, దరద, బర్బర, చీన, కాశ్మీర, హూణాదులును, ప్రాచ్య

బులై, యంతర్గిరి, మలప, మలవర్తిక, ప్రాగ్జ్యోతిప, విదేహ, తామ్రలిప్తక, మల్ల, మాగధులును, దాక్షిణాత్యంబులై, పాండ్య, కేరళ, చోళ, కుల్య, మహారాష్ట్ర, మహిష, కళింగ, విదర్భ, కుంతల, ఆంధ్రాదులును, ప్రతీచ్యంబులై, సూర్పారక, పుళింద, సారస్వత, సౌరాష్ట్ర, అవంత్యాది జనపదంబులును, అభిరమ్యంబులగు" నని కలదు. ఇందును ఆంధ్రదేశంబు పేర్కొనంబడినది. ఇట్లే, భాగవతము నవమ 23 అధ్యాయములో

"అంగ వంగ కళింగాద్యాః సుహ్మపుండ్రాంధ్ర సంజ్ఞికాః"

అని శ్రీశుకులు వారానతిచ్చిరి. బలికుమారులైన అంగవంగాదులచే పాలింపంబడిన దేశములు వారి నామములచే వ్యవహరింపంబడుచున్నటుల, ఆంధ్ర భాగవతము (2 సంపుటము) (150 పుట) నవము స్కంధము 683 వచనములో

"అంగ, వంగ కళింగ సింహ పుండ్ర ఆంధ్రులను పేరులుంగల వారార్వురు కుమారులు పుట్టిరి. వారు తూర్పుదేశంబునకు, తమతమ నామధేయంబు నిడి యేలిరి"

అని వ్రాయంబడియున్నది. ఈ విషయమునే, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు, 'ఆంధ్ర పురాణము' లో

"బలిసుతుండాంధ్రుడేలుట వలన దీని
కాంధ్రరాష్ట్రమనంగ విఖ్యాతి వెలసె
ననివచించు భాగవతాది సుకృతుల" ని అనువదించిరి. ఇంకను విష్ణు, మత్స్యపురాణములలో నీయాంధ్రదేశప్రశంస కలదు.

వెండియు, వరాహమిహిరాచార్యుండు "బృహత్సంహిత" అను భూగోళశాస్త్రము నందు 14-వ అధ్యాయము 8 శ్లోకము, కూర్మ విభాగమున నాంధ్రదేశమును గురించి.

"ఆగ్నేయాందిశి దేశ్యాజనపదాంశ్చాహ—ఆగ్నేయాందిశి కోసల, కళింగ వంగోపవంగ జఠరాంగాః—శౌలిక విదర్భవత్స అంధ్రచేదికాశ్చోర్ధ్వకంఠాశ్చ" అని వాచస్పత్యమున ప్రశంసించెను. దీనికి "భట్టోత్పల" కృత వృత్తిలో,

"ఆగ్నేయాం పూర్వదక్షిణస్యాం దిశి—దేశ ప్రవిభాగః తద్యథా—కోసలాజనాః కళింగాః—వంగాః ఉపవంగాః —జఠరాంగాః —శూలికాః —విదర్భా—వత్సాః—ఆంధ్రాః—చేదికాః —ఊర్ధ్వ కంఠాశ్చ" అని వివరించిరి. కల్పసూత్రకారులును తమ గృహ్యాసూత్రములలో మహాసంకల్పమున నీ దేశనామములనుచ్చరించి యుండిరి—దేశచరిత్రలలో, ఆదిశంకరులకు పూర్వమే బౌద్ధజైనమతములను ఖండించి, కర్మమతస్థాపకులైన కుమారిల భట్టను, "భట్టపాదాచార్యులవారు" జన్మించిన స్థలము, ఆంధ్ర ఉత్కళ దేశముల మధ్యకలదని,

"ఆంధ్రోత్కలానాం సంయోగె పవిత్రె జయమంగలె"

అని "జినవిజయ"మను గ్రంథమునంగలదు. ఈ ఆంధ్రదేశమును బౌద్ధులు గోదావరీనదికి "మంజీర" అనుయుపనది కలియుటచే "మంజీరదేశము"అని కూడ వ్యవహరించుచూ వచ్చిరి. శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు జులయి వాణిలో "మహాభారతము—చరిత్ర" అను వ్యాసములో నీ దేశవిన్యాసమును గూర్చి పూర్ణముగ పరామర్శించి ప్రకటించియుండిరి. ఇందువలన "ఆంధ్ర" శబ్దము తొలుత దేశపరముగనే పరివ్యవసితమైనదని స్పష్టమగుచున్నది. ఆంధ్రమొక ప్రసిద్ధదేశము. ఇందువసించు వారాంధ్రులు వారి భాష "ఆంధ్రము"—

"అంధ" శబ్దము దేశపరముగ నన్వయించునప్పుడు, "గుడ్డి" అను యర్థమిచ్చు సంస్కృతశబ్దము కాదనిన్నీ, "ఆంధ్ర" అను వికృతికి ప్రకృతరూపమనిన్నీ, యిందువలన "అంధ"మే, "ఆంధ్రమైనదనిన్నీ, యింక నిట్టి ప్రయోగములు, ప్రకృతి భాషయందు చాల కలవనిన్నీ, "అంభష్ఠ సూత్రము" అనుదానికి "అంబష్ఠసుత్తము" "శాలివాహనరాష్ట్రము" అనుదానికి "సాతవనరట్టము" అను పాకృతప్రయోగముల నుదహరించుచు, నీ దేశము "అంధు" డను ప్రభువుచే పాలింపఁబడుటవలనఁ గాని, దశరథుని సమకాలికుఁడైన "అంధు" డను, వైశ్యబుషి యీ దేశమున సంచరించుటవలనఁ గాని, యీ దేశమునకు

"అంధ" దేశమని కూడ ప్రథమమున పేరుగలిగి యుండ వచ్చునని, శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు "పాకృతశాసనావళి" యను గ్రంథపీఠికలో వ్రాసి యుండిరి.

ఈ భూమండలమును ఆదిశేషువు తన సహస్రఫణ ములతో ధరించుచున్నటుల సర్వతంత్ర ప్రసిద్ధము. మంత్రద్రష్టలగు మహాఋషులు తమ గృహ్యాసూత్రము లందు, "మహానాళాయమాన ఫణిరాజస్య శేషస్య సహస్ర ఫణామండల మండితె" అని మహాసంకల్ప ములను పలికియుండిరి. మరియు, "లక్ష్మీవంతొౌన జానంతి ప్రాయశఃపర వేదనాం. శేషెహిభూభరక్రాంతె శేతెనారాయణస్సుఖమ్

అనుయార్ష కవి లక్ష్మీధరపండిత ప్రయోగము కలదు. కనుక,

"ధరతీతిధరః—అనంతేన — ధరః=అనంతధరః" లేక, "అనంతేన—ధార్యత ఇతి = అనంతధరః" అనిన్నీ "అనంతేన—ధ్రియత, ఇతి = అనంతధ్రః" అనిన్నీ రూపములు కలిగినవి. అనగా అనంతుని (ఆదిశేషుని) చేత యీభూమండలము ధరింపబడుచున్నది. కనుక, 'అనంతధర, అనంతధ్ర' దేశములని పేరులు కలిగిన వనియు ఆ అనంతుని సహస్రశిరములు భూమం డలమున కెంతవరకు, ఆనియున్నవో, నంతవరకు "అనంతధర" దేశమను సంజ్ఞచే నొప్పారి, దానికే 'ఆంధ్రదేశ' మను సంగ్రహరూప మేర్పడినదనియు, యీ రూపము పృషోదరాది గణములోచేరి సాధువైన దని బ్రహ్మశ్రీ వ్యాకరణాచార్య, వేమూరి నృసింహ శాస్త్రులవారు వ్రాసియుండిరి. అందువల్లనే తచ్చి హ్నము (Symbol)గా "ఆర్చి" (Arch) అనంత నామకపర్వతము (శేషశైలము)ను తిరుపతినుండి శ్రీశైలపర్యంతము (బ్యాలెన్సు) balance కొఱకు భగవానుఁడు సృష్టించియున్నాడు. అందువలన దానికి 'వెంకటాచలము, శేషశైలము' అనుపేర్లు కలిగి నట్లును, ఆశైలమునకు తిరుపతిలోగల సప్తపర్వత ములు, సప్తశిరస్సులనియు, శ్రీశైలము పుచ్ఛమనియు పురాణ ప్రసిద్ధి; ఇందువలన కూడ అనగా "అనంత" నామక పర్వతమును ధరించుచున్నందువల్ల, 'ధరతీతి-ధరః- అనంతం-ధరః=అనంతధరః" లేక, "అనంతం-ధ్రియతఇతి=అనంతధ్రః" అను రూపములే యేర్పడు చున్నవి. "మహీధరః - మహీధ్రః, కుధరః-కుధ్రః" శబ్దములవలె వ్యుత్పత్తి కుదురుచున్నది. వీటిసంగ్రహ రూపము "అంధ్రః" అగును. "పదఏవపాదః" వలె "అంధ్రఏవ ఆంధ్రః" అయినది. బ్రహ్మాండపురాణ ములో నిట్లు

"అనంతంధారయత్యేష దేశశ్శైలాకృతింతతః ।
అనంతధ్రస్స ఏవాంధ్రః-పరోక్షేణేంద్రవత్సు స్మృతః"

అని కలదు. శైలరూపముననుండు అనంతుని నీదేశము ధరించియున్న కతమున దీనికి "అనంతధ్రదేశమ"ను పేరుకలిగెను. అదియే "ఆంధ్రదేశ" మని చెప్పఁబడు చున్నది. ఇంద్రుడు తొలుత, "ఇదంద్రుఁడ"ని పేరుఁ బొంది, పరోక్షప్రియులగు దేవతలవలన "ఇంద్రుఁడ"ని పేర్కొనఁబడినట్లు.

"తస్మాదిదంద్రోవాయ ఇదంద్రోహవై నామ-
తమిదంద్రం సంతమింద్ర ఇత్యాచక్షతె
పరోక్షేణ పరోక్షప్రియా ఇవహి దేవాః"

అని ఐతరేయ బ్రాహ్మణం తృతీయ ఖండమునఁగలదు. ఇట్లె "అనంతధ్ర" పదము "ప్రాతిశాఖ్య" చేత కూడ సాధువైనదని, విద్యారణ్యాపంచానన, విక్రాల రామచంద్రాచార్యులవారు "ఆమ్నాయ ప్రవచన మ"ను గ్రంథమున వ్రాసియుండిరి

శ్రీవైకుంఠనికేతనము (లీలావిభూతి)నుంచి, భక్త జన సౌలభ్యముకొరకు, అర్చారూపముగ నవతరించు శ్రీమన్నారాయణునకు, పర్యంకముగనుండు శేషుఁడు సేవనిమిత్తము, శ్రీస్వామి యధిష్ఠానముకొరకు శైల రూపమైనట్లును, నానివాసముకొరకు శైలరూపము నందుమని భగవానులానతిచ్చినట్లును "అస్మద్వాసాయ భోగేంద్ర శైలరూపోభవిష్యతి" అని బ్రహ్మపురాణ మునఁగలదు. కృష్ణాగోదావరీ మధ్యస్థమైన ద్వారకా పురి (ద్వారకా తిరుపతి)కి కూడ "అనంతపర్వతమ" నియే, పేరైనట్లు,

"తత్సమీపేమహాన్ శైలోఽనంతనామ్నాప్రకాశతే" అను బ్రహ్మపురాణ వచనమే ప్రమాణము. "వైకుంఠ వాసియగు శ్రీమహావిష్ణువు భూదేవి ననుగ్రహించుటకు కృతయుగమునందు శేషాచలము (తిరుపతి)యందును

త్రేతాయుగమునందు ద్వారకా తిరుపతియగు అనంతా చలమందును" అవతరించిరను విషయము. "ఆరాధన" సంపుటము ౧-సంచిక ౧౦-లో సంపాదకీయమైన "ద్వారకా తిరుపతి" అను వ్యాసమున జూడ నగు. దీనికి మఱియొక చక్కని వ్యుత్పత్తిఁగలదు.

"అం-ధరః = అంధరః, లేక. అం-ధ్రియత ఇతి-అంధ్రః॥ అని రూపనిష్పత్తి. అనగా "అక్షరాణామ కారోస్మి" అను గీతాసూక్తిననుసరించి, అకారవాచ్యుఁడైన విష్ణువును ధరించినది. కనుక "అంధ్రదేశ" మను పేరు అన్వర్థమైనది. ఈ విషయము బ్రహ్మాండ పురాణాంతర్గతమగు క్షేత్రమహాత్మ్యము నూట మూడవ అధ్యాయములో,

"అకారవాచ్యేనచయద్విష్ణునాధ్రి యతేసదా
అథాంధ్రోభూదయం దేశః-తదీశోప్యాంధ్రనాయకః"

అని ప్రతిపాదింపఁబడినది. అనగా అకారవాచ్యుఁడైన విష్ణువుచేత సదాధరియింపఁబడి యుండుటచే దీనికి "ఆంధ్ర" దేశమని పేరుకలిగినట్లు కలదు. మరియు నా ప్రకరణముననే,

"అమంగీకారమాచష్టే - ధృఞ్ధాతుర్ధారణార్థకః।
అమిత్యధ్రియతాఽయం య-ద్విష్ణునాంధ్రస్తదుచ్యతే"

అని కలదు. అనగా బ్రహ్మాదులందరు నిచటతపస్సుఁ జేయ, విష్ణువు ప్రత్యక్షముకాగా నిత్యము తాము సేవించుటకై శ్రీమన్నారాయణుని నిచటనేవేంచేసి యుండవలసినదిగా ప్రార్థింపనందుల కంగీకారసూచకమైన "అమ్" పలికిరట, మరియునిచటనే యవతరించుటవలనను, ధారణార్థకమైన "ధృ" ధాతువు వలనను "ఆంధ్రః" అనియు, "ఆం = ఆకారరూపం మాం-ధ్రియతఇతి = ఆంధ్రః", అనియు ప్రత్యక్షముగ రూపసిద్ధి కలుగుచున్నది.

అనగా "యతోవాచో నివర్తంతె, అప్రాప్యమనసాసహ" అను ఉపనిషద్వాక్యమువలన, అవాఙ్మానసగోచరుడైనను, భావమాత్రగోచరుఁడగు నారాయణుఁడు కనుక, భావనారాయణుఁడని నిర్వచనము. అట్టి భావనామాత్రుడైన, నారాయణుఁడు ఆకారము (రూపము)ను ధరించి, అర్చారూపుఁడైనట్లు "ఆకారరూపంమాంధ్రియతె" అని బ్రహ్మవైవర్త పురాణాంతర్గత గోష్ఠీపుర మాహాత్మ్యమున వర్ణింపఁబడినది. గోష్ఠీపురమనగా పొన్నూరు భావనారాయణ క్షేత్రము. ఇందువలన "ఆంధ్ర" శబ్దమునకు విష్ణు ధరపరముగ విగ్రహ మేర్పడుచున్నది. మరియు నిందొక్క విశేషముఁగలదు. లాటమరాటాది దేశము లన్నియు నర్థములేని పేరులతో వ్యవహరింపఁబడుట చేత, నిరీశ్వరదేశములనియు, ఆంధ్రదేశమొక్కటే, భగవంతుని ధరించుటచేతను, నిరాకారుఁడై, భావనారూపుఁడగు పరమాత్మసాకారుఁడై, "ఆంధ్ర విష్ణువ" నుపేర నర్చారూపుఁడై, శ్రీకాకుళమునందు (భూమండలములకు కేంద్ర బిందు) స్థానమందు, వెలయుటచే నీ యాంధ్రశబ్దము సార్థకమైనదని, "అనల్ప జల్పితాకల్పిత కల్పవల్లి"లో

"నిరీశ్వరాఅఖిలాదేశాః-ఆంధ్రస్త్వేకోస్తి సేశ్వరః
యత్రాస్తిభగవాన్ దేవః - ఆంధ్రవిష్ణుసమాఖ్యయా"

అని శ్రీదాను శ్రీరామపండితులువారు సిద్ధాంతీకరించిరి. ఇందుకు పాఠాంతరము "సర్వేనిరీశ్వరాదేశాః" అని తాము పూర్వాచార్యులవలన వినినట్లు మధ్వశ్రీ, కవిశేఖర, పళ్లెపూర్ణప్రజ్ఞా చార్యులవారు యీ శ్లోకమునే చదివిచెప్పిరి. ఈ పాఠమేసుష్ఠువైనను, పై పాఠము ఆర్షకవి ప్రయోగమగుటచే నంగీకరించ తగినది.

ఆంధ్రదేశము - తెలుఁగుదేశము

వేదమునందును, ఆదికావ్యమగు శ్రీమద్రామాయణమునందు కూడ నీ "ఆంధ్రదేశము ప్రశంసింపఁబడుటచే నిది వేదయుగమునుండియు సుప్రసిద్ధమైన నాగరికతకాలవాలమైయున్నట్లు తెలియుచున్నది. దీని సరిహద్దులనుఁగూర్చి, శబ్దకల్పద్రుమమునంగన్పడు "శక్తిసంగమతంత్రము"న "జగన్నాథాదూర్ధ్వభాగమర్వాక్ శ్రీభ్రమరాంబికాత్-తావదంధ్రాభిదోదేశః" అని నిర్ణయించిరి.

ఇందువలన నేటికళింగ (ఉత్కల) దేశములుఁగూడ నాఁడును ఆంధ్రదేశాంతర్గతములే, అని తెలియుచున్నది. అనగా ఆనాడు యాంధ్రదేశము, జగన్నాథమునుండి శ్రీశైలపర్యంతము వ్యాప్తమైయున్నదని యర్థము. "తతశ్చసదక్షిణాందిశ మాససాద

యత్ర మలయ మేకలకుంతల కేరళపాలమంజర మహారాష్ట్ర గంగకళింగాదయోజనపదాః" కావ్యమీమాంస-పేజీ 9. (గైక్వాడ్)

"Southern India comprised, the whole of the peninsula from Nasik on the east to Cape Kumari (comerin) on the south in including the Modern districts of Birar and Telingana Maharastra and Konkan with the separate states of Hyderabad, Mysore, and Travancore or very nearly, the whole of the peninsula to the south of the Norbada and Mahanadi rivers."

(Cunningham's "The Ancient geography of India P. P. 11-12)

ఇందువలన పూర్వమే దక్షిణాపథములోని దేశములైన కొంకణ, కన్నడ, తెలంగాణా దేశములుకూడ కలిపి నర్మదానది పర్యంతమునొక్క ఆంధ్రరాష్ట్రముగనే పరిగణింబడినది. కనుక ఒకప్రాచీన మహాకవి కళింగప్రభువునుఁగూర్చి,

"ఆయుర్దాన మహోత్సవస్స వినతక్షోణీభృతాం మూర్తిమాన్
విశ్వాసో, నయనోత్సవోమృగదృశాం, కీర్తేఃప్రకాశః పరః
ఆనందఃకవితాకృతిస్సు మనసాంవీర శ్రీయోజీవితం,
ధర్మస్యైవనికేతనం విజయతేవీరః కళింగేశ్వరః"

అని యుగ్గడించెను. మహాకవికాళిదాసు తనరఘువంశమున రఘుమహారాజుగారి దండయాత్ర వర్ణించు సందర్భమున తొలుత తూర్పుదిక్కునకు బయలుదేరెనని వర్ణించెను.

"సయయౌప్రథమం ప్రాచీంతుల్యః ప్రాచీనబర్హిషా
అహితానినిలోద్ధూతైస్తర్జయన్నివకేతుభిః"
(రఘువంశము 4వ సర్గ)

తూర్పుదేశమందలి దిగ్విజయమును సూక్ష్మముగ కాళిదాసు

"త్యాజితైఃఫలముత్ఖాతైః భగ్నైశ్చబహుధా నృపైః"

అని మాత్రమే వర్ణించెను. ఇందువలన ఆ రాజులను విడిచిపెట్టెననియు,

"వంగానుత్ఖాయతరసా నేతా నౌసాధనోద్యతాన్
నిచఖానజయస్తంభాన్ గంగాస్రోతోన్తరేషుసః"
(రఘువంశము. 4వ సర్గ

వంగప్రభువులను శీఘ్రముగ జయించి గంగానదియొడ్డున జయస్తంభముల నాటెననియు, మరియ నాసర్గలోనె,

"ఉత్కలాదర్శితపథః కలింగాభిముఖోయయౌ"

అనుటచే, నుత్కలరాజులోడిపోయి, కళింగరాజ్యమునకు మార్గదర్శకులైరని తెలుచున్నది. ఇంక కళింగరాజు (ఆంధ్రప్రభువు)ను జయించుటకు,

"స ప్రతాపంమహేంద్రస్యమూర్ధ్ని తీక్ష్ణంన్యవేశయత్
అంకుశంద్విరదస్యేవ యన్తాగంభీరవేదినః" అనియు,
"ప్రతిజగ్రాహ కాలింగస్తమస్త్రైర్గజసాధనః
పక్షచ్ఛేదోద్యతంశక్రం శిలావర్షీవపర్వతః"

అను వర్ణనమునుఁబట్టి కళింగప్రభు ప్రతాపమును, రఘుమహారాజు పడినకష్టమును తెల్లమగుచున్నది. తరువాత రఘువుపాండ్యదేశమునకుఁ బోయెను. ఈ మధ్యదేశములు వర్ణింపఁబడలేదు. ఇందువలన ఆంధ్రప్రభువులు పౌరుషవంతులని తెలుచున్నది. ఈ విషయమునే, విద్యానాథుఁడు తనయలంకారశాస్త్రమున త్రిలింగదేశాధీశ్వరుఁడగు ప్రతాపరుద్రుని దండయాత్రలను వర్ణించుసందర్భమున,

"అనంతరంసేనాగ్రగై రేవపౌరస్త్యాన్ క్షుద్రక్షత్రియాన్
విజిత్యసార్వపథీ సేనాటోపేనపటీయసి తస్మిన్ మహతి బలేప్రచలతి"

ద్వితీయా

"యుద్ధాయసమసవ్యాన్త కళింగాఃస్ఫుటపౌరుషాః
మాద్యద్ద్విపఘటోద్దామ సంభ్రమాడంబ రోద్ధతాః
తైస్సార్ధమాంధ్ర చమూపతీనాంపరాక్రమధనే
మహత్యాయోధనే"

అని వర్ణించెను. ఇంకను తనవిజయయాత్రయందు,

రేరేమూర్జర జర్జరోఽసి ? సమరేలంపాక కింకంపసె ?
వంగత్వంగసికిం ? ముధాబలరజః కాణోసికింకొంకణ ?
హూణప్రాణపరాయణోభవ ! మహారాష్ట్రాపరాష్ట్రా స్యమీ
యోద్ధారోవయమిత్యరీసఖిభవ స్త్వంధ్రక్షమాభృద్భటాః ॥

అని సర్వదేశాధీశులను "రే, రే" అనియు, "అంగా

సంగర ధీరవః" అని "కృతయశోభంగాః" అని హీనులుగ పరిగణించెను.

మరియు ప్రతాపరుద్రుని పట్టాభిషేక సమయమున, నాహ్వానింపఁబడిన రాజులనందరిని, వారికింతగు యాసనములంజూపించుచు అర్హస్థానములను నిర్ణయించునట్లు యీ క్రింది శ్లోకమువలన తెలియుచున్నది.

"కాళింగాఽత్రనిషీద, కొంకణపతేదూరే భవాంగేశ్వర,
ప్రాంతం సంశయ, మాలవేంద్రశనకైః స్వోపాయనం ప్రాపయ
పాండ్యాగ్రేభవ, సేవనక్షితిపతే పశ్చాద్భవాద్యైవవః
స్వామీ కాకతి వీరరుద్రనృపతిః సర్వాన్ క్రమాదీక్షతే."

అని ప్రతీహారి పలికెను—ఇందువలన విస్తీర్ణమునందీ యాంధ్ర దేశము గంజాము మండలముమొదలు చిత్తూరు మండలాంతమువరకును సముద్రతీరమందునుత్తర దక్షిణములుగను, పశ్చిమమున నిజాం రాజ్యముతోకూడి మహారాష్ట్ర దేశపర్యంతము వ్యాపించియున్నట్లు పై ప్రమాణములవలనను, అచ్చటి శిలా శాసనములు, నాణెములు, బౌద్ధస్తూపములు మున్నగు వాటినిఁబట్టియు తెలియుచున్నది. అప్పుడును తొలు దొలుత కృష్ణా, గోదావరీ తీరములంగల శ్రీకాకుళము, ధాన్యకటకము, అమరావతి, పెదవేగి, దెందులూరు ఓరుగల్లు మున్నగుపట్టణములను రాజధానులుగఁజేసుకొని తమ రాజ్యమును మగధవరకును, దక్షిణమున తంజావూరు, మధురవరకును విస్తరింపఁజేసినట్లు దేశచరిత్ర సాధనములవల్ల తెలియుచున్నది. దీనికి తెలుఁగుదేశమనియు నామాంతరము. ఇంక యీ తెనుఁగు శబ్దమునుగూర్చి విచారింతము. తెనుఁగు శబ్దమునుగురించి పలువురు పలువిధముల అభిప్రాయపడుచున్నారు. తెలుఁగుశబ్దము త్రిలింగభవమని కొందరు, త్రికళింగభవమని కొందరు, తిలగుమీద జన్యమని కొందరు, తిలసహితభూమియగుటచే "తిలగు" "దేశమైనదని మరికొందరు, అసలు "తెలుగు" శబ్దమే అనాది. దీనికి విద్యానాధుని కాలమున "త్రిలింగ" మని సంస్కృత రూపమును కల్పించెనని కొందరు నుడువుచున్నారు. ఆంధ్ర విష్ణువు

"శ్రీశైలభీమకాళేశ మహేంద్రగిరి సంయుతం
ప్రాకారం సుమహత్కృత్వా త్రీణిద్వారాణి చాకరోత్
త్రిలింగరూపేణాఽవసత్తద్ద్వారేషు గుహైర్వృతః
తత్కాలప్రభృతి క్షేత్రం త్రిలింగమితివిశ్రుతమ్."

అని బ్రహ్మాండపురాణ వచనానుసారముగా శ్రీశైల, ద్రాక్షారామ కాళేశ్వరములను మహేంద్రగిరితోకలిపి గొప్ప ప్రాకారములను నిర్మించి దానికి మూడు ద్వారములు కట్టించుటవలన దీనికి "త్రిలింగ" మను సంజ్ఞ యేర్పడినట్లు తెలియుచున్నది. మరియు సంగమతంత్రమున,

"శ్రీశైలంతు సమారభ్య చోళేశాన్మధ్యభాగత.
త్రైలింగ దేశో దేవేశి-ధ్యానాధ్యయనతత్పరః"

అని త్రిలింగదేశము నిర్దేశింపఁబడియున్నది. విద్యానాధ మహోపాధ్యాయుఁడు రచించిన ప్రతాపరుద్రకల్యాణ నాటకమున పంచమాంకమునందు, 44 శ్లోకములో యిట్లు కలదు.

"యైర్దేశస్త్రిభిరేషయాతిమహతీంఖ్యాతింత్రిలింగాఖ్యయా
యేషాంకాకతిరాజకీర్తివిభవైఃకైలాసశైలాఃకృతాః।
తేదేవాః ప్రసరత్ప్రసాదమధురా శ్రీశైలకాళేశ్వరః
ద్రాక్షారామనివాసినః ప్రతిదినం త్వచ్ఛ్రేయసేజాగ్రతు॥"

దీనికి మహామహోపాధ్యాయ మల్లినాధసూరి తనూజుండగు కుమారస్వామి సోమయాజి,

"త్రయోలింగరూపాః శ్రీశైలనాధాదయో దేవా యస్మిన్
దేశేసత్రిలింగోఽంధ్రదేశ ఇత్యర్థః"

అని వ్యాఖ్యానించెను. కనుక, ఆంధ్రదేశమునందు యీ మూడు లింగములు వెలసియుండుటవలన త్రిలింగమను సంకేతమేర్పడెను. కాని యీ త్రిలింగ క్షేత్ర మధ్యస్తమైన దేశము మాత్రమే ఆంధ్రదేశము కాదు. కాకునూరి అప్పకవి.

"శ్రీక్షితిధర కాళేశ ద్రాక్షారామంబులనఁగదనరారునీ
త్రిక్షేత్రంబుల లింగము లీక్షితినిఁద్రిలింగసంజ్ఞ నెన్నిక కెక్కు
తత్త్రిలింగనివాసమై తనరుకతనఁ నాంధ్రదేశంబుఁదాత్రి
లింగాఖ్యమయ్యెఁ దెలుఁగనుచుఁదద్భవము దానివలనఁ
గలిగె వెనుకఁగొందఱుదానినే తెనుఁగునంద్రు"

అని వ్రాసిరి. దీనివలన నీతఁడును త్రిలింగ సంజ్ఞావిష యమున విద్యానాథునే యనుకరించునట్లు కన్పించు చున్నది. కాని యుభయులును, ద్రాక్షారామమని వ్రాసిరి. దానిని "దాక్షారామ" మని సవరింతు మన్ననాతని శ్లోకమునకును, నీతని పద్యమునకుఁ గూడ ఛందోభంగము కలుగుచున్నది. ఈ ప్రాంతముల ద్రాక్షారామము లేనాడునులేవు. "దక్ష సంబంధత్వా ద్దాక్షారామ ఇతితన్నామ" అని పూర్వులు సరసముగా సమర్థించి సమన్వయించిరి. ఇంక త్రిలింగ శబ్దమునకు "తెలుఁగు" శబ్దము తద్భవమనిలాక్షణికులంగీక రింపరు. కనుక తెలుఁగు త్రిలింగ శబ్దభవమా? అను విషయము విచారణీయము. సంగమతంత్ర రచనా కాలమున "తైలంగ" శబ్ద వ్యవహారము ప్రసిద్ధిగ నుండెను. (సశేషము)

సమీక్ష

సంపాదకుడు

1. శ్రీ సౌందర్యలహరి :— శ్రీశంకరభగవత్పాదరచిత మైన గ్రంథమున కాంధ్రపద్యానువాదము. వివరణ విశేష సహితము. కర్త శ్రియానందనాథులను దీక్షానామధేయముగల ఈశ్వర సత్యనారాయణశర్మగారు. శ్రీకాకుళము నివాసులు. డెమ్మిసైజు ఎనుబదినాల్గు పుటలు వెల అ. 12 లు. ప్రాప్తిస్థానము, గ్రంథకర్త, శ్రీకాకుళము.

ఈ యనువాదము కవితాపిపాసువులకు వివరణ విశేషణములు మంత్రతంత్ర విశేష జిజ్ఞాసువునకు కల్పవృక్షములు. గ్రంథకర్త పడిన శ్రమ అనల్పము. అన్వర్థనామధేయము సౌందర్యలహరి.

భక్తిమార్గమున స్తవనము మొదటిమెట్టు మననసాధనము. దానిచేనపరోక్షజ్ఞానము పరంపరాక్రమమున ప్రాప్తించును. అంతరోపాసనము ప్రాయికముగా లక్ష్యమూర్తి స్తవనముతోనే ప్రార్థించుటతోనే ఆరంభించి తర్వాత శ్రవణ మనన నిదిధ్యాసక్రమమున చరితార్థమగును.

శంకరులు సర్వజ్ఞులు, వారివాణి సర్వతోముఖము. అనువాదకులు తక్కల్పులే. తెనుగున నీ శాస్త్రపరిచితి కలవారు బహుసంఖ్యాకులు లేరు. కారణములు ఇవి గుప్తవిద్యలగుటయు వీనిని సాధించుటకు పూర్వాంగముగా క్లేశసాధ్యములగు నియమబాహుళ్యమును. శాస్త్రమును సాధింపకపోయినను శాస్త్రజ్ఞులు చెప్పినదానిని గ్రహించునంత శక్తి నాస్తికులు సంపాదింపకున్న గత్యంతరము లేదు. ప్రస్తుతకాలమున ప్రతిమాపూజన మొక్కటియే ఉపాసనా మార్గమున మనకున్నది. దాని నుపేక్షించుట క్షమింపరాని దోషము.

పద్యముల మాధుర్యమునఁ జొక్కఁగోరువారు 'మెరసెడి తీగ' "విరవిర మారుపేర నిను విల్చిన" "అలరెతి ముచ్చ కస్తురిగ" మున్నగునవి చూడనగును అనుటయేగాని ప్రారంభించినవారు గ్రంథాంతముపరకును జదివిగాని గ్రంథమును వీడ రనుట మావిశ్వాసము. ఈగ్రంథమును జదువుట మహాఫలదము.

ఆనందలహరియం దవగాహనములు
సౌందర్యలహరిలో సంప్లావనములు
నిచ్చునత్ఫలమున కెన యింత కాదు
దివిజగంగాస్రవంతీస్నానఫలము.

శ్రియానందనాథులకు మానమోవాకములు.

2. శ్రీభీమేశ్వరనుతి :— శ్రీకాకుళపురమున నున్న శ్రీభీమేశ్వరుని నుతికర్త పైనఁ జెప్పిన శ్రియానంద నాథులే క్రవున్ 8 సైజు వెల అ. 8 లు. ప్రాప్తిస్థానము గ్రంథకర్తయే పే. 25 లు.

ఈనుతి శివాష్టోత్తరశతనామ పరమార్థబోధః మగుటయే యిందలి విశేషము. అర్థజ్ఞానము మున్న నామస్మరణ జపములు మహాసిద్ధిదాయకములు. పరమార్థవివృతి లోకానుగ్రహమున కావింపఁబడినది. శివనామములను పౌరాణి కార్థములుగాక బ్రహ్మపరముగా సమన్వయించుట కెంతటి పాండితి అనుభవము చాతుర్యము వలయును. దేశికోత్తంసు లగు శ్రియానందనాథులకు మాసాష్టాంగప్రణామములు. 'స్వయం తీర్ణః పరాం స్తారయతి'. ప్రతి వైష్ణవేతర దేవాలయ ములను నీరెండుగ్రంథము లుంచుకొనుట ముఖ్యము.

3. సమ్మేళనసంచిక :—గుంటూరు సంస్కృతభాషా ప్రచారిణీ సభవారు విశ్వసంస్కృత పరిషత్తువారి తిరుపతి చతుర్థవార్షికోత్సవ సందర్భమున ప్రచురించిన యమూల్యవ్యాస పేటిక. సంస్కృతాంధ్ర శ్లోక వ్యాసపరంపరతో రాజిల్లుచు ప్రకాశకుల యొద్ద రు. 3 లకే లభ్యముగా నున్నది. రాజకీయ సంస్కృతరంగములందు పేరు మోసిన నాయకుల చిత్రములు దీనికి భూషణములుగా నున్నవి. రాయలునైన దాదాపు నూటపాతిక పేజీల దివ్యగ్రంథము.

ప్రకాశకులు చిత్తూరు సంస్కృత ప్రచారిణీసభకు శాఖ, ఈసభ చిన్నతనమునుండి బాలురకు సంస్కృతమునందు పరీక్షల నేర్పరచి సులభపాఠ్యావళి నేర్పించి బోధకవర్గమును నలుగడలకు పంపి ప్రచారమును చేయుచున్నారు. భారతీయుడు సంస్కృతమును నేర్వకుండుట సిగ్గుచేటు. సంస్కృతప్రచారిణీవర్గమునకు మాయభినందనముల దెల్పు చున్నాము. ఈసంచికలో కాశీకృష్ణాచార్య వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి జటావల్లభుల పురుషోత్తమాది మహా విద్వాంసులు చక్కనివ్యాసములు వ్రాసియున్నారు. గ్రంథమును జదువుటయే సంస్కృతసేవకు మనము చేయఁదగు ప్రథమ ప్రయత్నము.

కావుననే శ్రీఆంధ్రరాష్ట్ర మతధర్మాదాయపరిపాలనాశాఖ కమీషనరుగారగు శ్రీరెడ్డి వేంకటరెడ్డిగారు ఈగ్రంథమును దేవాలయకార్యనిర్వాహకాదివర్గము తప్పక కొనవలసిన గ్రంథముగా నానతిచ్చియున్నారు.

విషయసమగ్రముగ నింతగ్రంథము సంస్కృతభాషలోను తెలుగులోను వ్యాసరత్నముల గలిగియున్నది మనకు దొరకుట మహాభాగ్యము. ఎల్లరు నీయుద్యమమునకుఁ బ్రోత్సాహము నిత్తురుగాక.

4. శ్రీయాజ్ఞవల్క్య చరిత్రము :—కర్త ఘట్టు ప్రభువు. పద్యకావ్యము. సంపాదకులు శ్రీ లింగంగుంట వేంకటసుబ్బయ్యగారు, నాలుగవలైను, పదునేడవ క్రాసురోడ్, బ్రాడీపేట గుంటూరు-2. క్రవును 1/8 సైజు, పేజీలు 126. వెల రు. 1.

తెనుగు బ్రాహ్మణసంఘములో శుక్లయజుర్వేదు లని ప్రథమశాఖవా రని యాజ్ఞవల్క్యు లని ఒకశాఖ కలదు. దాని కాదిపురుషుడు యాజ్ఞవల్క్యమహర్షి. ఆయన తాను సూర్యునివలన నూత్నముగ పొందిన నీశుక్లయజుర్వేద మును పదునైదుశాఖలుగ విభజించి ప్రథమశాఖను కణ్వుని కుపదేశించుటచే నీశాఖను కాణ్వశాఖ యనియు నందురు. యాజ్ఞవల్క్యమహర్షి ఉపనిషత్తులకాలమునుండి సనాతన ధర్మవాఙ్మయమునం దెల్లెడలప్రకాశించు ననర్ఘరత్నము. ఆతనిచరిత్రము పద్యాకృతిగా శ్రీశైల మల్లికార్జునభక్తుఁడు ఘట్టుప్రభుడు కుచేలోపాఖ్యానకర్త రచించెను. ఈయన నెల్లూరివాడని రెండువందలయేబదియేండ్లక్రిందవా డని తెలియుచున్నది.

ఈచరిత్రమునగల స్తుతులు అన్నిశాఖలవారికి పారాయణయోగ్యములుగా నున్నవి. ఈయుత్తమగ్రంథమును వెలుపరచుట శ్రీలింగంగుంట వేంకటసుబ్బయ్యగారు చేయుచున్న సారస్వతసేవలో ఏకదేశమాత్రము. నిడదవోలు వేంకటరావుగారి యమూల్యావతారిక చదువఁదగిన గ్రంథభూషణము.

కాణ్వశాఖోద్భవులైన పెద్దల సూచిక యిందుండుటచే దీనిని జదువుట పితృయజ్ఞతుల్యము కాగలదు.

గ్రంథవిషయమున బృహదారణ్యకోపనిషత్ప్రతిపాదితము నగుటచే దీనిని విద్యాశాఖాధికారులు తమ Dis No, 1814155 d 8-6-55 నందిది అన్ని స్కూళ్ల కాలేజీల, పబ్లిక్ లైబ్రరీలయం దుంచదగిన గ్రంథ మని ఉత్తరు విచ్చి యున్నారు. అట్లే అన్ని దేవాలయములయం దుంచదగినదని శ్రీ హిందూమత ధర్మాదాయపరిపాలనశాఖ కమీషనరు గారు తమ Memo No. 24562155-1 Gl. d 3-11-55 నందుల దెల్పియున్నా రని తెలియుచున్నది. అందరును ప్రకాశ కుల బ్రోత్సహింపవలయు నని మాయభిప్రాయము.

5. వాణీశతకం :—కర్త : అల్లంరాజు లక్ష్మీపతి. క్రవును ⅛ సైజు. పే 20 లు. ఖరీదు అ. 4 లు. ప్రాప్తిస్థానము అల్లంరాజు వేంకటరాయుడు, రామారావు పేట, పెద్దాపురం.

లలితమైన పదబంధముతో నిష్టదేవత యైన వాణి పరముగు కవి రచించిన కంద పద్యముల సంపుటి. ధారాళమైన కవిత. తియ్యని తలపులు, మాటలు, ఈ కవి యితోధికముగా నీదృశమైన కావ్యముల నిర్మించుఁగాక యని మాయాశ.

6. నిత్యపూజావిధానము :—క్రవును ⅛ సైజున పే 42 ల గ్రంథము.

పబ్లిషర్సు :—వసంతా ఇన్‌స్టిట్యూటు, దివ్యజ్ఞానసమాజభవనము, గుడివాడ.

1925లో దివ్యజ్ఞానసమాజస్వర్ణోత్సవము సందర్భములో జిడ్డు కృష్ణమూర్తిగారికి హిందూమతమున సమష్టి పూజావిధానమును నెలకొల్పు తలంపు కల్గెను. స్వయము కృష్ణజీగారు కర్మకాండ కంత సుముఖులు గారు. సమష్టిపూజ యన ఒకేలక్ష్యము నుద్దేశించి పలువురు కలిసిచేయు సాధన. వ్యష్టిపూజాసమయమునందుకన్న సమష్టి పూజాసమయమున అనేకరెట్లు అధికముగ దివ్యశక్తు లాకర్షింప బడి వారియెడ కేంద్రీకృతము లగును. సూక్ష్మతరలోకద్రవ్యములును కేంద్రీకృతములై ఘనభావమున నుపాసకులఁ జుట్టుముట్టి వారి యుపాధులను పావనములుగ జేసి ప్రాణాదిసూక్ష్మ దీపముల శుద్ధములుగ చేయునని ద్రష్టలైన మహర్షుల యభిప్రాయము.

హిందూసంఘమున నింతవరకు పూజ యన్నది పురోహితాధీనమై యుండగా కృష్ణజీగారి యాశయము ననుసరించి శ్రీ అల్లాడి మహాదేవశాస్త్రిగారు ఋగ్వేదాదులనుండి మంత్రముల గ్రహించి యీ 'నిత్యపూజావిధానము' ననుగ్రహించిరి.

ఈపూజావిధానమున వ్యక్త్యుపాధిని పావనము చేయుటకు అందరు మంత్రపూతముగ జలమును సేవింతురు. ఉపాసనాక్రమము నిది సంకల్పము, తీర్థగ్రహణము. దేవతాహ్వానము, భూతోచ్చాటనము. దిగ్బంధము ధూపనివేదనము. పవమాన ప్రజాపతి ఇంద్రదేవతాస్తుతి. అగ్నిదేవతాహ్వానము, అగ్నిప్రతిష్ఠాపనము. హోమము మిత్రదేవతాస్తుతి అద్దేవతాహ్వానము ప్రోక్షణము. తేజోదేవతాహ్వానము హారతి, ధ్యానము మంత్రపుష్పము నైవేద్యము దిగ్విమోకము ఆశీర్వాదము.

ప్రతిమంత్రమున కర్థమును తాత్పర్యము నిందు వ్రాసియున్నారు. కనుక నుపాసకులకు తాము చేయు కర్మ కర్థమును గ్రహించి చేయుట కానుకూల్యము నీగ్రంథము కల్పించుచున్నది.

ఈ పూజను కృష్ణజీ పురోహితులుగ నుండి అడయారునందు జరిపినపుడు భూరాదిలోకముల నేమి జరుగుచున్నది లెడ్బీటరుగారు పరిశోధించిరి. ఆయుదంతముల వర్ణనము లిందు పొందుపరచియున్నారు.

థియసాఫికలు సొసైటీవారు హిందూసంఘమునకుఁ జేసిన పూజలలో నీగ్రంథమును ప్రచురించుటయు నొక్కటి అని చెప్పదగియున్నది.

వార్తలు

మచిలీపట్నం-దేవాదాయధర్మాదాయ పరిపాలనాశాఖ అసిస్టెంటు కమీషనరువారగు శ్రీ కె. కృష్ణారావు గారు తాత్కాలికముగ డిప్యూటీ కమీషనరు అడిషినల్ ఛార్జి పనిచేయుటకు నియమింపబడిరి.

"A PAGEANT OF INDIAN PHILOSOPHY"

By

Sri N. RAMESAN M.A., I.A.S.,

Dy Secretary to Government, Home Department, KURNOOL.

Chapter VII

The philosophy of the Upanishads

We have seen how the Upanishads are the very end or acme of the teachings of Vedas. Their general characteristics have already been examined in the previous chapter. We shall now proceed to study broadly the basic teachings of the Upanishads proper.

